# అపోస్తలుడైన పౌలు

# రోమీయులకు వ్రాసిన పత్రిక

## విషయసూచిక


i ............................................ ఈ వ్యాఖ్యానములో వాడబడిన అబ్రివేషన్స్.
ii ..................................... రచయిత కలం నుండి ఒక మాట: ఈ వ్యాఖ్యానం ఎలా సహాయపడుతుంది.?
iii .................... సులభ బైబిలు పఠనానికి మంచి మార్గదర్శిని, శోధింపబడిన సత్యానికి వ్యక్తిగత పరిశోధన


**వ్యాఖ్యానము**
**రోమియులకు వ్రాసిన పత్రిక పరిచయం**


| | | |
|---|---|---|
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 1 | 10 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 2 | 44 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 3 | 59 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 4 | 76 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 5 | 87 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 6 | 104 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 7 | 116 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 8 | 131 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 9 | 159 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 10 | 177 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 11 | 187 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 12 | 199 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 13 | 215 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 14 | 232 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 15 | 245 |
| రోమీయులకు వ్రాసిన పత్రిక | : 16 | 259 |

| | | |
|---|---|---|
| అనుబంధము 1 | సంగ్రహ నిర్వచనము | 273 |
| అనుబంధము 2 | టెక్స్చువల్ క్రిటిసిజమ్ | 283 |
| అనుబంధము 3 | అపూర్వ పదముల నిఘంటువు | 287 |
| అనుబంధము 4 | సిద్ధాంత పరమైన వివరణ | 296 |


**రోమీయులకు వ్రాసిన పత్రికలోని ప్రత్యేక అంశముల విషయసూచిక**


పంపుట (అపోస్తలో) 1 : 1 .................................................................. 12
ఆకాలము నాటి సంఘ పరిస్థితులు 1 : 2 .................................................. 13
దేవుని కుమారుడు 1 : 3 .................................................................... 14
శరీరము(సార్క్స్) 1 : 3 ...................................................................... 16
దేవుని పేర్లు 1 : 4 ........................................................................... 17
పిలువబడినవారు 1 : 6 ......................................................................... 23
పరిశుద్ధులు 1 : 6 ............................................................................. 24
తండ్రి 1 : 7 ..................................................................................... 25
నీతి 1 : 17 ...................................................................................... 29
పౌలు రచనలలో సత్యము 1 : 18 .......................................................... 34
నాశనము చేయు , పాడుచేయు, అపవిత్రపర్చు (పత్తీరీ ) 1 : 23 ......................... 37
హృదయము 1 : 24 ............................................................................ 38
ఎల్లప్పుడు(గ్రీకు భాషీయము) 1 : 25 ......................................................... 39
ఆమేన్ 1 : 25 .................................................................................. 39

స్వలింగ సంపర్కము 1 : 26-27........................................................ 40
పౌలు హుపర్ మిశ్రమపదాలు ఉపయోగించుట 1 : 30 .................................... 42
మారు మనస్సు, 2 : 4 ..................................................................... 44
వంశానుక్రమము 2 : 11 .................................................................... 47
అతిశయించుట 2 : 17 ..................................................................... 50
పరిక్షీంచుటకు గ్రీకు పదములు మరియు దాని ఉపయోగములు 2 : 18 .................. 55
నిరర్ధకము (కాటరాగియో) 3 : 3 .......................................................... 61
మహిమ 3 : 23 ............................................................................... 68
ఒక వ్యక్తి యొక్క రక్షణ గూర్చి క్రొత్త నిబంధన ఆధారములు 3 : 24 ........................ 69
ప్రాయశ్చిత్త మరణము/విమోచనము3 : 24 ................................................. 69
విశ్వాసము/నమ్మకము4 : 5 ............................................................... 79
ముద్ర 4 : 11 ................................................................................. 82
అభయము 4 : 16 ........................................................................... 84
సమాధానము 5 : 1 ......................................................................... 90
శ్రమలు 5 : 3 ............................................................................... 93
దేవుని రాజ్యములో పరిపాలన 5 : 17,18 ................................................ 100
బాప్తిస్మము : 6:3-4 ........................................................................ 107
పవిత్రీకరణము 6 : 4 ..................................................................... 108
దేవుని స్వరూపము (టుపోస్) 6 :17 ....................................................... 113
పౌలు దేవునికి, స్తుతి, ప్రార్థన మరియు కృతజ్ఞతలు చెల్లించుట 7 : 25 ..................... 129
యేసు మరియు ఆత్మ 8 : 9 ............................................................... 138
త్రిత్యము 8 : 11 ............................................................................. 140
విశ్వాసుల స్వాస్థ్యము 8 : 17 ............................................................ 144
ప్రకృతి సంబంధమైన వనరులు 8 : 19 .................................................. 146
నిరీక్షణ 8 : 25 ............................................................................. 149
స్థిరముగా ఉండవలసిన ఆవశ్యకత 8 : 25 ................................................ 150
ఆత్మయొక్క వ్యక్తిత్వము 8 : 26 ........................................................... 152
జ్యేష్ఠ కుమారుడు 8 : 29 .................................................................. 155
ఎన్నికముందుగా నిర్ణయింపబడుట మరియు వేదాంతసమతుల్యత ఆవశ్యకత 8: 33 156
అర్చీ 8 : 38 ................................................................................. 159
విజ్ఞాపన ప్రార్థన 9 : 3 .................................................................... 170
శాపము (అనతిమ) 9 : 3 ................................................................... 179
నిబంధన 9 : 4 .............................................................................. 183
మూలరాయి 9 : 33 .......................................................................... 184
లోబడుట 10 :3 ............................................................................. 185
రక్షణకొరకు వాడిన గ్రీకు క్రియా కాలములు 10 : 4 ...................................... 186
ఒప్పుకోలు 10 : 6 .......................................................................... 184
ప్రభువు యొక్క నామము 10 : 9 .......................................................... 185
నజరేయుడైన యేసు 10 : 13 .............................................................. 186
మర్మము 11 : 25 ........................................................................... 198
పరిశుద్ధత 12 : 1 ........................................................................... 203
ఈ యుగము మరియు రాబోవు యుగము 12 : 2 ....................................... 205
నూతన పరచబడుట (అనకాయనోసెస్)12 : 2 ............................................. 206
దేవుని చిత్తము 12 : 2 .................................................................... 206
క్రొత్తనిబంధన ప్రవచనము 12 : 6 ........................................................ 209

సిద్ధమనసు, జాగ్రత్త(హప్లోటిస్) 12 :8 ........................................................ 212
కొయ్‌నోనియ 12 : 13 ........................................................ 215
మానవ ప్రభుత్వము 13 :1 ........................................................ 220
మోషే ధర్మశాస్త్రమును గూర్చి పౌలు దృక్పథాలు 13 : 9 ................................ 225
నిర్గమ కాండముపై సూచనలు 20,13,15,17 .......................................... 226
బలహీనత 14 : 1 ........................................................ 237
క్రైస్తవులు ఒకరికొకరు తీర్పు చేయవచ్చునా? 14 : 13 ................................ 241
దేవుని రాజ్యము 14 : 17 ........................................................ 243
క్షేమాభివృద్ధి 15 : 2 ........................................................ 250
విస్తారము (పెరిస్సివో) 15 : 13 ........................................................ 253
క్రైస్తవులు మరియు ఆకలి 15 : 26 ........................................................ 258
దేవుని చిత్తములో స్త్రీలు 16 : 1 ........................................................ 264
సంఘము (ఎకీషియా) 16 : 1 ........................................................ 267
వ్యక్తిగత దుష్టత్వము 16 : 20 ........................................................ 271
నిత్యత్వము 16 : 26 ........................................................ 275

## వ్యాఖ్యానములో ఉపయోగింపబడిన అబ్రివేషన్స్

| | |
|---|---|
| ఏబి | యాంకర్ బైబిలు కామెంటరీలు, ప్రచురణ విలియం ఫాక్స్‌వెల్ ఆల్‌బ్రైట్, మరియు డేవిడ్ నోయెల్ ఫ్రీడ్ మన్ |
| ఏబిడి | యాంకర్ బైబిలు డిక్షనరీ (6 సంచికలు) ప్రచురణ డేవిడ్‌నోయెల్ ఫ్రీడ్‌మన్ |
| ఏకెఓటి | అనలిటికల్ కీ టు ద ఓల్డ్ టెస్ట్‌మెంట్, రచన జాన్ జోసఫ్ ఓవెన్స్ |
| ఏఎన్ఈటి | ఏన్షియంట్ నియర్ ఈస్టర్న్ టెక్ట్స్, రచన జేమ్స్ పి. ప్రిచ్చార్డ్ |
| బిడిబి | ఎ హీబ్రూ అండ్ ఇంగ్లీష్ లెక్సికన్ ఆఫ్ ద ఓల్డ్ టెస్ట్‌మెంట్ రచన:బ్రౌన్ ఎస్.ఆర్ డ్రైవర్ అండ్ సి.ఎ. బ్రిగ్స్ |
| బిహెచ్ఎస్ | బిబ్లియా హెబ్రాయ్‌కా స్టట్టగర్టెన్షియా జిబిఎస్. 1997 |
| ఐడిబి | ద ఇంటర్‌ప్రెటర్స్ డిక్షనరీ ఆఫ్ ద బైబిల్ (4 సంచికలు) ప్రచురణ జార్జి ఎ.భట్రిక్ |
| ఐఎస్‌బిఈ | ఇంటర్‌నేషనల్ స్టాండర్డ్ ఎన్‌సైక్లోపైడిమా (5 సంచికలు) ప్రచురణ : జేమ్స్ ఓర్ |
| జె బి | జెరూషలేము బైబిలు |
| జెపిఎస్ఓఏ | హోలీ స్క్రిప్చర్స్ ఎకార్డింగ్ టు ద మెజోరిటిక్ టెక్స్ట్ : ఎ న్యూ ట్రాన్స్ లేషన్ (ద జ్యూయిష్ పబ్లికేషన్ సొసైటీ ఆఫ్ అమెరికా). |
| కెబి | ద హీబ్రూ అండ్ అరమెయిక్ లెక్సికన్ ఆఫ్ ద ఓల్డ్ టెస్ట్‌మెంట్ రచన: కోహిలర్ అండ్ వాల్డర్, భౌమ్‌గార్డ్‌నర్. |
| ఎల్ఎమ్ | ద హోలీ బైబిలు ప్రమ్ ద ఏన్షియంట్ నియర్ ఈస్టర్న్ మేనుస్క్రిప్ట్స్ (ద ఫెషిట్టా), రచన: జార్జి ఎమ్. లామ్స్. |
| ఎల్ఎక్స్ఎక్స్ | స్లెప్టాజింటు (గ్రీకు - ఇంగ్లీషు), : జాందర్వేన్ 1970 |
| ఎమ్ఒఎఫ్ | ఎ న్యూ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ద బైబిలు, రచన: జేమ్స్ మోఫ్ఫత్ |
| ఎమ్‌టి | మెజోరిటిక్ హీబ్రూ టెక్ట్స్ |
| ఎన్ఎబి | న్యూ అమెరికన్ బైబిలు టెక్ట్స్ |
| ఎన్ఎఎస్‌బి | న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలు |
| ఎన్ఈబి | న్యూ ఇంగ్లీష్ బైబిలు |

ఎన్ఈటి నెట్ బైబిలు, న్యూ ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్, సెకంట్ బీటా ఎడిషన్

ఎన్ఐడిఓటిటిఈ న్యూ ఇంటర్‌నేషనల్ డిక్షనరీ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్ తియాలజీ అండ్ ఎక్సీజిస్ (5 సంచికలు) విల్లెమ్ ఎ. వాన్‌గెమరెన్.

ఎన్ఆర్ఎస్వి న్యూ రివైజ్డ్ స్టాండర్డ్ బైబిలు

ఎన్ఐవి న్యూ ఇంటర్‌నేషనల్ వెర్షన్

ఎన్జెబి న్యూ జెరూషలెమ్ బైబిలు

ఓటీపిజి ఓల్డ్ టెస్టమోట్ పార్సింగ్ గైడ్, రచన: టాడ్ ఎస్.బేల్, విలియమ్, ఎ.బేంక్స్ అండ్ కోలిన్ స్మిత్.

ఆర్ఈబి రివైజ్డ్ ఇంగ్లీష్ బైబిలు

ఆర్ఎస్వి రివైజ్డ్ స్టాండర్డ్ వెర్షన్

ఎస్ఈపిటి ద సెప్టుజింటు (ఆంగ్లము), : జాందర్వేన్ 1970

టిఈవి టుడేస్ ఇంగ్లీష్ వెర్షన్ ఫ్రమ్ యునైటెడ్ బైబిలు సొసైటీస్

వైఎల్‌టి యంగ్స్ లిటరల్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ద హోలీ బైబిలు, రచన: రాబ్టర్ యంగ్

జడ్పిబిఈ జాందర్వేన్ పిక్టోరియల్ బైబిలు ఎన్‌సైక్లోపైడియ (5సంచికలు) ప్రచురణ: మెర్రిల్ సి.టెన్నీ

## రోమా పత్రిక పరిచయము

### తొలిపలుకులు

ఎ రోమా పత్రిక క్రమ పద్ధతిలో అమర్చబడిన, సిద్ధాంతపరమైన తర్కవాదములతో కూడిన పౌలు పత్రిక. ఇది అప్పటి రోము పట్టణ పరిస్థితుల వలన ప్రభావితమైన పత్రిక. గనుక ఇది ఒక కాలానికి, పరిస్థితులకు సంబంధించిన పత్రిక. ఏదో ఒక కార్యము పౌలు ఈ పత్రిక వ్రాయుటకు కారణమైంది. ఏమైనప్పటికీ ఇది పౌలు వ్రాసిన పత్రికలలో మధ్యస్థముగా ఉన్న పత్రిక. ఈ పత్రికలో ఆనాడు సంఘములో ఉన్న సమస్యను (విశ్వాసులైన యూదులకును, అన్యుల అదికారానికి మధ్య ఉన్న అసూయ) సువార్త వివరముగా ప్రకటించుట ద్వారాను, దాని ప్రభావము వారి జీవితాలపై ఉండుట ద్వారాను ఎదుర్కొన్నాడు.(14;1 - 15:13 చూడుము)

బి 1. రోమీయులలోపౌలు సువార్తను ప్రకటించుట అన్ని కాలములలోని సంఘజీవితాన్ని ప్రభావితం చేయుచున్నది.

2. రోమా పత్రిక 13:13-14 చదువుట ద్వారా అగస్టీన్ చక్రవర్తి క్రీ.శ 386 సం॥లో క్రైస్తవుడయ్యెను.

3. రోమా పత్రిక 1:17 ను కీర్తన 31:1 తో పోల్చుట ద్వారా క్రీ.శ 1513సం॥లో రక్షణను గురించిన మార్టన్ లూదర్ ఆలోచన ఆశ్చర్యకరమైన రీతిలో మారిపోయింది.

4.లూదర్ రోమా పత్రిక పరిచయ వాక్యాల ఆధారంగా ప్రసంగించినపుడు లండన్‌లో మెనోనైట్ సమావేశంలో ఉన్న జాన్ వెస్లీ క్రీ.శ 1738 సం॥లో మారు మనస్సు పొందాడు.

సి. రోమా పత్రిక తెలుసుకొనుటయనగా క్రైస్తవ్యాన్ని గురించి తెలుసుకొనుటయే.రోమా పత్రిక యేసుక్రీస్తు జీవితాన్ని ఆయన బోధనల రూపమును అన్ని కాలాలలోని సంఘాన్ని బలమైన సత్యము లోనికి మారుస్తుంది.రోమా పత్రిక క్రొత్త నిబంధన గ్రంధములోకెల్ల ప్రధానమైనదియు, పరిశుద్దమైన సువార్తయునైయున్నదని మార్టన్ లూదర్ అభిప్రాయం.

### రచయిత:

పౌలు పత్రిక రచయిత అనునది ఖండితము.పౌలు శుభములు తెలియపర్చు ప్రత్యేక విధానము 1:1 లో చూడగలము. శరీరము లో ముల్లును కల్గి ఉండుట వలన అతనికి చూపు సరిగా లేదు గనుక వ్యక్తిగతముగా అతడు వ్రాసియుండడను విషయం సార్వత్రికంగా అంగీకారం, గనుక ఒక లేఖని (తెర్తియు)చేత వ్రాయించాడు.(16:22 చూడుము.)

### కాలము:

ఎ	బహుశా క్రీ.శ 56-58 మధ్యకాలంలో వ్రాసియుండవచ్చును. క్రొత్త నిబంధనలోని పుస్తకాలలో రోమా పత్రిక యొక్క తేదీ మాత్రమే ఖండితముగా చెప్పగలము. రోమా 15:17 తో ప్రారంభమయ్యే భాగాన్ని అ॥కా 20: 2 తో ప్రారంభమయ్యే భాగంతో పోల్చి చూచుట వలన ఈ విషయాన్ని రూఢి పర్చగలము. పౌలు మూడవ సువార్త దండయాత్ర చివరి కాలంలో, ఆయన యెరూషలేమునకు వెడలిపోవుటకు మునుపు కొరింథు పట్టణంలో ఈ పత్రిక వ్రాయబడంది.

బి.	పౌలు రచనలలోని వృత్తాంతము చిన్న చిన్న మార్పులతో మరియు ముర్రీ హరిస్ కాలవృత్తాంతములకు సమముగా ఉంటుంది.

| **పుస్తకము పేరు** | **కాలము** | **వ్రాసిన స్థలము** | **అ॥కాతో సంబంధము** |
|---|---|---|---|
| 1. గలతీయులకు వ్రాసిన పత్రిక | 48 | సిరియ అంతియొకయ | 14:28;15:2 |
| 2. థెస్సలోనికయులకు వ్రాసిన మొదటి పత్రిక | 50 | కొరింథు | 18:5 |
| 3. థెస్సలోనికయులకు వ్రాసిన రెండవ పత్రిక | 50 | కొరింథు | 18:5 |
| 4. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక | 55 | ఎఫెసి | 19:20 |
| 5. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక | 56 | మాసిదోనియ | 20:2 |
| 6. రోమీయులకు వ్రాసిన పత్రిక | 57 | కొరింథు | 20:3 |
| 7-10 చెఱ పత్రికలు | | | |
| కొలొస్సియులకు వ్రాసిన పత్రిక | 60 | కి పూర్వము | |
| ఎఫేసియులకు వ్రాసిన పత్రిక | 60 | కి పూర్వము | |
| ఫిలేమోనుకు వ్రాసిన పత్రిక | 60 | కి పూర్వము | |
| ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక | 62-63 | కి తరువాత | |
| 11-13 నాల్గవ సువార్త దండమాత్రకాలంలో | | | |
| తిమోతికి వ్రాసిన యెడల పత్రిక | 63 (లేదా తరువాత) | మాసిదోనియా | |
| తీతుకు వ్రాసిన పత్రిక | 63 లేదా 64 కు పూర్వము | ఎఫేసీ | |
| తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక | 68 | రోము | |

**ఎవరికి వ్రాయబడింది.**

ఈ పత్రిక తన గమ్యం రోము పట్టణం అని చెప్తుంది. రోము పట్టణంలో సంఘం ఎవరు స్థాపించారో మనకు తెలియదు.

ఎ.	బహుశా మెరూషలేము దర్శించిన రోమీయులు యెరూషలేములో మారు మనస్సు పొంది తిరిగివచ్చిన తరువాత సంఘమును స్థాపించియుండవచ్చును.(అ॥కా 2:10 చూడుము)

బి.	స్తెఫను మరణము తరువాత శ్రమల కారణంగా యెరూషలేము నుండి రోము పట్టణము పారిపోయిన శిష్యులు స్థాపించియుండవచ్చును (అ॥కా 8:4)

సి.	పౌలు మూడవ దండయాత్రలో మారు మనస్సు పొందిన వారిలో ఎవరైనా రోము వెళ్ళి సంఘాన్ని స్థాపించి యుండవచ్చును. పౌలు ఎప్పుడూ ఈ సంఘాన్ని దర్శించి యుండలేదు. కానీ దర్శించవలెనని ఆశకలిగి యుండెడివాడు.(అ॥కా19:21) రోము పట్టణంలో ఆయనకు అనేకమంది స్నేహితులున్నారు. (రోమా16 చూడుము)

పౌలు తన యెరూషలేము ప్రయాణము ముగించిన తరువాత, స్పెయిన్ వెళ్ళుసమయంలో మార్గమధ్యములో ఉండిన రోము పట్టణాన్ని ఒక ''ప్రేమ కానుక'' తో దర్శించవలెనని కోరిక కలిగి యుండినట్లు మనకు స్పష్టమగుచున్నది. (రోమా: 15:28) పౌలు తూర్పు మధ్యధరా ప్రాంతములో తనసేవా పరిచర్య ముగిసియున్నదని తలంచాడు. నూతన ప్రాంతాలను వెతికాడు. (15:20 -23,28) ఈ పత్రికను గ్రీసు నుండి రోము పట్టణానికి తీసుకు వెళ్ళింది ఫోబే అను పరిచారకురాలు. ఆమె ఆ మార్గములో ప్రయాణిస్తూ ఆ పత్రికను అక్కడ చేర్చింది,

(రోమా16:1). కొరింథు పట్టణంలోని మారుమూల సందులలో నివసించే, గుడారములు చేసుకొని జీవించే యూదుడు మొదటి శతాబ్దంలో వ్రాసిన ఈ పత్రిక ఎందుకు విలువైనదిగా పరిగణంపబడింది. మార్టిన్ లూథర్, క్రొత్త నిబంధన గ్రంథములో ప్రాముఖ్యమైన పుస్తకంగానూ, పవిత్రమైన సువార్త గాను దీనిని పిలిచాడు. ఈ పుస్తకం యొక్క విలువ అన్యుజనులకు అపోస్తలుగా ఉండుటకు పిలువబడిన, తర్షీఘవాడైన పౌలు మారుమనస్సు పొందిన బోధకుడు సువార్తకు లోతైన వివరణ ఇచ్చుట కనుగొనగలము. పౌలు పత్రికలలో ఎక్కువగా ఈ పత్రిక రోమీయులతో కాక అక్కడ పరిస్థితులతో అలంకరించాడు. ఇది అపోస్తుల విశ్వాసప్రయాణమును ఒక క్రమపద్ధతిలో అమర్చుటయే.

తోటి క్రైస్తవుడుగా విశ్వాసమును వివరించటానికి ఈ దినాలలో అనేక సాంకేతిక పదములు వాడబడుట గమనించావా? (నీతి మంతులుగా తీర్చబడుట, ఆరోపించబడుట, దత్త స్వీకారము, పవిత్రీకరణ) ఈ పదములన్నీ రోము పత్రిక నుండి వచ్చినవే గలతీములకు వ్రాసిన పత్రికలో ఉన్న సత్యము యొక్క వేదాంతపరమైన వివరణయే రోమా. పత్రిక మనము ఏకముగా కూడి మన జీవితములో ఈ దినములకైన ఆయన చిత్తమును కనుగొన ప్రయత్నం చేయుచుండగా ఈ పత్రికను మీ కొఱకు దేవుడు తెరచునట్లు ప్రార్థించండి.

**ఉద్దేశ్యము:**

ఎ. సువార్త దండయాత్ర నిమిత్తము స్పెయిన్ వెళ్ళు చుండగా సహాయముకొరకై వేడుకొనుట. తూర్పు మధ్యదరా ప్రాంతములో తన అపోస్తలత్యము ముగిసిపోవుట గమనించాడు. (15:20-23,28 చూడుము)

బి. రోమా పట్టణములోని యూదాక్రైస్తవులకునూ అన్యులనుండి క్రైస్తవులుగా మారిన వారికిని మధ్యగల సమస్యకు జవాబిచ్చుటకు వ్రాశాడు బహుశా దీని ఫలితంగానే రోము పట్టణం నుండి యూదులు వెళ్ళగొట్టబడుట, మరలా వారు తిరిగి వచ్చుట సంభవించింది. ఆ సమయంలోనే యూదు క్రైస్తవుల న్యాయకత్వం అన్యుక్రైస్తవుల నాయకత్వంగా మారింది.

సి. రోమా సంఘానికి తనను పరిచయం చేసుకొనుటకు వ్రాయబడింది. యెరూషలేములో ఉన్న నమ్మకమైన క్రైస్తవులనుండి, (అ॥కా 15వ అధ్యయంలో వున్న యెరూషలేము సమావేశము) నమ్మకమైన యూదులనుండి, (గలతీ, 2 కొరింథీ , 3,10-13 లో ప్రస్తావించబడిన యూదా మతాన్ని అనుసరించువారు) మరియు అన్యుల తాత్విక ఆలోచన కలిపి చెరప ప్రయత్నించేవారు(నాస్తిసిజమ్)

డి. యేసుక్రీస్తు బోధలను ఏదో క్రొత్తమతబోధగా తలంచి పౌలును క్రొత్త మతాలు కల్పించువాడుగా పరిగణించి దూషించేవారు. పాత నిబంధన, యేసుక్రీస్తు బోధలు (సువార్తలు) ఉపయోగిస్తూ సువార్త ఎంత సత్యమైనదో చూపిస్తూ తనను తాను రక్షించుకొనుటకు ఒక క్రమపద్ధతిలో ఉపయోగించుకొనిన తన మార్గమే రోమా పత్రిక.

**విషయసూచిక:**

**ఎ. ఉపోద్ఘాతము (1:1-17)**

1. వందన సమర్పణ (1:1-7)

   ఎ. రచయిత (1-5)

   బి.గమ్యం (6-7ఎ)

   సి.శుభములు (7బి)

2. సందర్భము (1:8-15)

3. అంశము (1:16-17)

**బి. దైవ సంబంధమైన "నీతి" కి కావలసిన అర్హతలు (1:18-3:20)**

1.అన్య ప్రపంచము బలహీనపడుట (1:18-32)

2.యూదుల, అన్య హితోపదేశకుల కపట బోధలు (2:1-16)

3.యూదులకు న్యాయతీర్పు (2:17-3:8)

4. ప్రపంచానికి కలుగబోవు దండన (3:9-20)

**సి. దైవ సంబంధమైన "నీతి" అనగా నేమి(3:21-8:39)**

1.విశ్వాసము వలన మాత్రమే నీతిమంతులుగా తీర్చబడుట(3:21-31)

2.నీతిమంతులుగా మారుటకు ఆధారము: దేవుని వాగ్ధానము (4:1-25)

ఎ. అబ్రహము విశ్వాసమును కాపాడుకొనుట (4:1-5)

బి. దావీదు (4:6-8)

సి. అబ్రహముకు దేవుడిచ్చిన వాగ్ధానము (4:13-25)

3. నీతిమంతులుగా మార్చబడుట (5:1-21)

ఎ. విశేషమైన కార్యము:అనర్హమైన ప్రేమ, అసంపూర్ణమైన ఆనందము (5:1-5)

బి. విశేషమైన ఆధారము: దేవుని ఆశ్చర్యకరమైన ప్రేమ (5:6-11)

సి. అబ్రహముకు, సున్నతికి ఉండిన సంబంధము (4:9-12)

డి. ఆదాము/క్రీస్తు మధ్యపోలిక : ఆదాము యొక్క అపరాదము, దేవుని ఏర్పాటు (5:12-21)

4. వ్యక్తిగత నీతి నుండి దైవసంబంధమైన నీతిలోనికి మార్చబడాలి. (6:1-7:25)

ఎ. పాపము నుండి విడుదల (6:1-14)

1. నియమింపబడిన ఆక్షేపణ (6:1-2)

2. బాప్తిస్మము యొక్క భావము (6:3-14)

బి. సాతానుకు దాసుడవా? దేవునికి దాసుడవా? నిర్ణయ నీది (6:15-23)

సి. మానవుడు ధర్మశాస్త్రమునకు బద్ధుడగుట (7:1-6)

డి. ధర్మశాస్త్రము మంచిదే అయితే పాపము మంచిని దూరం చేస్తుంది. (7:7-14)

ఈ. విశ్వాసి అంతరంగములో మంచికి, చెడుకు మధ్య జరుగు నిత్యపోరాటము (7:15-25)

5. దేవుని నీతి వలన కలిగి, మనకు కనిపించే ఫలితాలు (8:1-39)

ఎ. ఆత్మ సంబంధమైన జీవితము (8:1-17)

బి. సృష్టి దాస్యము నుండి విడిపింపబడుట (8:18-25)

సి.ఆత్మయొక్క నిత్య సహాయము (8:28-30)

డి. విశ్వాసము ద్వారానే రక్షణ పొందుట ద్వారా న్యాయ సంబంధమైన గెలుపు పొందుట (8:31-39)

**డి. సర్వమానవాళి విషయంలో దేవుని సంకల్పం (9:1-11:32)**

1.ఇశ్రాలమేలీయుల ఎన్నిక (9:1-33)

ఎ. విశ్వాసమునకు నిజమైన వారసులు (9:11-13)

బి.దేవుని సార్వభౌమాధికారము (9:14-26)

సి. అన్యులతో సహా సర్వమానవాళి కొఱకైన దేవుని సంపూర్ణ ప్రణాళిక (9:27-33)

2.ఇశ్రామేలీయుల రక్షణ (10:1-21)

ఎ. దేవుని నీతి × మానవుని నీతి (10:1-13)

బి.దేవుని కృపను ప్రకటించుటకు వార్తాహరుల ఆవశ్యకత , ప్రపంచీకరణ కొరకైన పిలుపు (10:14-18)

సి. ఇశ్రాయేలీయులు అపనమ్మకత్వములో కొనసాగుట (10:19-21)

3.ఇశ్రాయేలీయులు తప్పిపోవుట (11:1-36)

ఎ. యూదులలో మిగిలిన వారు (11:1-10)

బి. యూదుల పౌరుషము (11:11-24)

సి. ఇశ్రాయేలీయుల తాత్కాలికమైన గ్రుడ్డితనము(11:25-32)

డి. పౌలు దేవుని ఘనపరచుట (11:33-36)

**ఈ. దైవ సంబంధమైన నీతి వలన కలుగు ఫలితము (12:1-15:13)**

1. సమర్పించుకొనుటకు పిలుపు (12:1-2)
2. అనుగ్రహింపబడిన కృపావరములు ఉపయోగించు విధానము (12:3-8)
3. విశ్వాసి ఇతర విశ్వాసులతో మెలగవలసిన విధానము (12:9-21)
4. అధికారులతో మెలగవలసిన విధానము(13:1-7)
5. పొరుగువారి విషయంలో ఎలా మెలగాలి (13:8-10)
6. ప్రభువు విషయంలో ఎలా మెలగాలి (13:11-14)
7. ఇతర సంఘ సభ్యుల విషయంలో ఎలా ఉండాలి (14:1-12)
8. ఇతరులపై మన ప్రభావం ఏ విధంగా ఉండాలి (14:13-23)
9. క్రీస్తుని పోలిన వారముగా ఇతరుల విషయంలో ఎలా మెలగాలి (15:1-13)

**ఎఫ్. ముగింపు (15:14-33)**

1. పౌలు వ్యక్తిగత ప్రణాళికలు (15:14-29)
2. ప్రార్థనా విన్నపములు (15:30-33)

**జి. చివరి మాటలు (16:1-27)**

1.వందనములు (16:1-24)

2.ఆశీర్వాదములు (16:25-27)

**పఠనా చక్రము ఒకటి (పేజి 8 చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శి వాఖ్యానము.

అనగా బైబిలును గురించిన మీ వ్యక్తిగత వాఖ్యానానికి మీరే బాధ్యులు. మనలో ప్రతీ ఒక్కరు మనకు కలిగిన వెలుగులో మనము నడవవలెను. ఈ అనువాదములో మీరు, మీ బైబిలు మరియు పరిశుద్ధాత్మ మాత్రమే ప్రాముఖ్యం. నిన్ను విమర్శించు అవకాశము వ్యాఖ్యాన కర్తకు ఇవ్వకూడదు.

బైబిలు సంబందమైన ఈ పుస్తకాన్ని ఒకే ప్రయత్నంలో చదువుము. మీ పుస్తకంలోని ముఖ్య అంశాన్ని వివరించుము.

1. పుస్తకం ముఖ్య అంశము
2. పుస్తకం ఏ రకం సాహిత్యంలో వ్రాయబడింది.

**అధ్యయన చక్రము రెండు (పేజి 8 చూడుము)**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వాఖ్యానము.

అనగా బైబిలును గురించిన మీ వాఖ్యానానికి మీరే బాధ్యులు. ఈ అనువాదములో మీరు, మీ బైబిలు మరియు పరిశుద్ధాత్మ మాత్రమే ప్రాముఖ్యం. నిన్ను విమర్శించు అవకాశం వ్యాఖ్యానకర్తకు ఇవ్వకూడదు.

ఈ పుస్తకం మొత్తాన్ని ఒకే ప్రయత్నంలో చదివి ముగించండి.ముఖ్య విషయాలను గుర్తించండి. మరియు గుర్తించిన విషయాలను ఒక్క మాటలో వివరించండి.

1. మొదటి భాగములోని విషయము
2. రెండవ భాగములోని విషయము
3. మూడవ భాగములోని విషయము
4. నాల్గవ భాగములోని విషయము
5. ఇతర విషయములు

**రోమా పత్రిక - I**

| ఆధునిక తర్జుమా పేరాగ్రాఫ్ భాగములు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్** | **ఎన్.కె.జె.వి** | **ఎన్.ఆర్.ఎస్.వి** | **టి.ఇ.వి** | **జె.బి** |
| వందన సమర్పణ | శుభములు వందన సమర్పణ | వందన సమర్పణ | వందన సమర్పణ | వందనములు చెప్పుట |
| 1:1-7 | 1:1-7 | 1:1-6 | 1:1 | 1:1-2 |
| | | | 1:2-6 | |
| | | | | 1:3-7 |
| | | 1:7ఎ | 1:7ఎ | |
| | | 1:7బి | 1:7బి | |
| రోము పట్టణాన్ని దర్శించాలనే పౌలు అభిలాష | రోము పట్టణాన్ని దర్శించాలనే పౌలు ఆశ | కృతజ్ఞతలు తెలియజేయుట | కృతజ్ఞతలు చెప్తూ ప్రార్థన | కృతజ్ఞతలు ప్రార్థన |
| 1:8-15 | 1:8-15 | 1:8-12 | 1:8-12 | 1:8-15 |
| | | | 1:13-15 | |
| సువార్త యొక్క శక్తి | నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించును | పత్రిక యొక్క అంశము | సువార్త యొక్క శక్తి | అంశము వివరించబడుట |
| 1:16-17 | 1:16-17 | 1:16-17 | 1:16-17 | 1:16-17 |
| మానవాళి యొక్క పాపము | అవినీతిమంతుల పై దేవుని ఉగ్రత | పాపముపై దేవుని తీర్పు | మానవాళి పాపము | అన్యులపై దేవుని కోపము |
| 1:18-23 | 1:18-32 | 1:18-23 | 1:18-23 | 1:18-25 |
| 1:24-32 | | 1:24-25 | 1:24-25 | |
| | | 1:26-27 | 1:26-27 | 1:26-27 |
| | | 1:28-32 | 1:28-32 | 1:28-32 |

**పఠనా చక్రము మూడు (పేజి 8 చూడుము)**

**పేరాగ్రాఫ్ స్థాయిలో రచయిత అభిప్రాయము అనుసరించుట.**

ఇది ఒక అధ్యయన మార్గదర్శక వాఖ్యానము. అనగా బైబిలును గురించిన మీ వాఖ్యానానికి మీరే బాధ్యులు. మనలో ప్రతీ ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడవాలి. ఈ అనువాదములో మీరు, మీ బైబిలు మరియు పరిశుద్ధాత్మ మాత్రమే ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము వ్యాఖ్యానకర్తకు ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నంలో అధ్యాయం అంతము చదువుము విషయాలను గుర్తించుము. నీవు గమనించిన విషయాలను ఇవ్వబడిన ఆధునికి తర్జుమాలతో పోల్చిచూడుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట దేవుని చేత ప్రేరేపించబడినది కాదు, అయినప్పటికినీ వ్యాఖ్యానానికి కేంద్రమైన వాఖ్యానకర్త అభిప్రాయాన్ని అనుసరించుటకు ఆధారము. ప్రతీ పేరాగ్రాఫ్ ఒకే ఒక్కఅంశాన్ని కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. ఇతరములు.

ఎ. వచనములు. 1-7 పత్రికకు ఉపోద్ఘాతము పౌలు పత్రికలలో ఇది అతి పొడవైన ఉపోద్ఘాతము. పౌలు అతనిని గూర్చియూ, అతని వేదాంతాన్ని గూర్చియు అతనిని ఎరుగని సంఘానికి , ఒక వేళ తెలిసినా అంతయు తనయొక్క పాత జీవితాన్ని గురించి ఎరిగిన వార్కి తెలియజేయుటకు ప్రయత్నించుచున్నాము.

బి. వ.8-12 వరకు కృతజ్ఞతలు తెల్పుచూ ఆరంబించు ప్రార్థన. ఈ విధమైన పత్రికారంభ లక్షణాలు గ్రీకు పత్రికలలోనూ, పౌలు పత్రికలలోనూ చూడగలము.

సి. వ 16-17 పుస్తకము యొక్క అంశము తెలియుచున్నది.

డి. వ.18 నుండి 3:20 వరకూ మొదటి భాగమును పౌలు సువార్తలోని మొదటి విషయము; అందరూ తప్పిపోయారు గనుక రక్షింపబడాలి.(ఆది.3)

1. అన్యమతస్థుల దుర్నీతి
2. నీతిమంతులైన అన్యమతస్థులు
3. యూదులు

ఇ. రోమా 1:18-3:20 ఆదికాండము 3వ ఆధ్యాయాన్ని జ్ఞాపకం చేస్తుంది.(నిజానికి బోధకులు పాపము ఆరంభానికి ఈ అధ్యాయం పరిగణలోనికి తీసుకొనరు. వారు 6వ అధ్యయనాన్ని ఆధారం చేసుకొంటారు.) మానవాళి స్వరూపము విషయంలో దేవుని పోలికగా సృష్టింపబడ్డారు.(ఆది 1:26-27). అయినప్పటికినీ మానవాళి జ్ఞానమును, శక్తి మరియు శ్రేష్టతను వాగ్ధానముగా కోరుకొన్నారు. దీని ద్వారా మానవుడు తానే దేవుడయ్యాడు. (నాస్థిక మానవతావాదము).

ఈ సమస్య ఉత్పన్నతను అంగీకరించాడు, బహుశా రూపకల్పన చేసియుండవచ్చును. దేవుని స్వరూపములో ఉండుట బాధ్యత. న్యాయముగా చెప్పాలంటే ఉత్తరవాది, ఫలితం విషయంలో స్వచిత్తం లేదు. దేవుడు తన చిత్తమును బట్టియు, మానవుని కోరికనుబట్టియు మానవాళిని తనకు దూరం చేసాడు. (నిబంధనాబంధము) కలుగబోయే దాన్ని దృష్టిలో ఉంచుకొనే తమ చిత్తము చేయునట్లు వారిని అంగీకరించాడు. ఆయన వేదనపడ్డాడు. (ఆది 6:5-7) అయితే మానవులు హక్కులు, బాధ్యతలు కలిగి ఉండుటతోపాటు నీతి నియమాలను స్థాపించవలసిన సాధనాలు, వారికి అధికారమిచ్చాడు. (1:24,26,28 చూడుము) అని పదే పదేచెప్పబడే మాట వారికివ్వబడిన స్వేచ్ఛను గుర్తించుటయేగానీ, దేవుడు ఇష్టపూర్వకముగా వారిని తిరస్కరించుట కాదు. ఇది దేవునికి ఇష్టము కాదు. లోకము ఈ విధంగా ఉండాలనేది దేవుని అభిప్రాయము కాదు.(ఆది 3:22; 6:5-7; 11-13)

ఎఫ్ 1:18-3:20 యొక్క వేదాంతపరమైన సారాంశము 3:21 -31 లో చూడగలము. ఇది సువార్త లోని మొట్టమొదటి 'శుభవార్త' మానవులందరూ పాపము చేసారు, దేవుని నుండి క్షమాపణ అవసరమైయున్నది గనుక దేవుడు తన కృపలో దేవునిలో ఐక్యమగుటకు అవకాశమిచ్చాడు. (ఏదేను అనుభవము)

జి. పౌలు యొక్క సువార్త ప్రచురణలోని మొదటి పాఠ్య భాగములో సాతానును ఏ విధమైన బాధ్యతగలవానిగా చేయకుండా మానవుడు తన తిరుగుబాటుకు, పాపమునకు తానే బాధ్యుడని చెప్పే విషయాన్ని గమనించాలి. (రోమా 1:18-3:20)ఈ భాగము ఆది 3 యొక్క వేదాంతమును జ్ఞాపకం చేస్తుంది. బోధకుని ప్రమేయం లేదు. పతనమైన మానవునికి సాతానుననుసరించే అవకాశం ఇవ్వలేదు.(ఆది 3:13) దేవుని నిందించే అవకాశం ఇవ్వలేదు.(3:12), మానవులు దేవుని స్వరూపములో సృష్టింపబడిరి.(1:26)వారికి అధికారము, బలము, ఏదైనా ఇష్టపడే స్వచిత్తము కలిగి ఉన్నారు. ఆదాయములో అందరూ ఏకముగా గానీ, వ్యక్తిత్వంగా గాని చేసే పాపమునకు గానీ వారే బాధ్యులు.(3:23)

**ఎన్ఎఎస్బి(ప్రస్తుత తర్జుమా), పాఠ్యభాగము 1:1-6**

1:1 పౌలు కాలంలోని అనేక మంది రెండు పేర్లు కలిగి ఉండేవారు.ఒకటి రోము దేశానికి సంబంధించినది (అ॥కా 13:9) పౌలు యొక్క యుదా దేశానికి సంబంధించిన పేరు సౌలు. ప్రాచీన కాలములోని రాజైన సౌలు వలె ఇతడు బెంజామీను గోత్రమునకు చెందినవాడు (రోమా 11:1; ఫిలిప్పీ 3:5). గ్రీకు శైలిలో ఇతని రోముదేశపు పేరు పౌలు (పౌలాస్), అనగా కొంచెమైన "అల్పమైన" అని అర్థము. ఈ విధంగా కూడా చెప్పవచ్చును.

1. పౌలు యొక్క గొప్పతనాన్ని గురించి 2వ శతాబ్దములో వ్రాయబడిన అప్రమాణిక గ్రంథమైన **"ద యాక్ట్స్ ఆఫ్ పౌలు"** అను గ్రంథములలో "థెస్సలోనిక" ను గురించి వ్రాసిన పౌలు అండ్ తెక్లా లో వ్రాయబడినది.
2. అతిని దృష్టికి అపోస్తలులందరికంటే తాను తక్కువ వాడు, ఎందుకనగా అతడు సంఘమును హింసించాడు. (I కొరి 15:9; ఎఫేసీ, 3:8; I తిమో1:15)
3. కేవలము తన పుట్టుక సమయంలో తల్లిదండ్రులు ఆ పేరు పెట్టిరి.

☐ **"దాసుడు" ఎన్కెజెవి, ఎన్ఆర్ఎస్వి, టిఇవి అండ్ జెబి లు "సేవకుడు"** అని తర్జుమా చేయుట జరిగింది. బహుశా ఇది 1. యేసుప్రభువు అని చెప్పుట అయివుంటుంది. లేదా 2.పాత నిబంధనలో వాడబడినట్లు గౌరవప్రధమైన ఒక పదవియై ఉంటుంది. (సంఖ్యా 12:7 యెహో 1:1 లో యెహోషు ; యెహో24:29లో యెహోషువ; కీర్తనలలోను యెషయా 42:1,19; 52:13 దావీదు.)

☐ "అపోస్తలుడుగా ఉండుటకు పిలవబడినవాడు" ఇది పౌలు ఆలోచన కాదు, దేవుని కోరిక. (అ॥కా 9:15; గలతి 1:15; ఎఫీసీ 3:7) పౌలు ( I కొరి 1:1; II కొరి 1:1; గలతి 1:1; ఎఫీసీ 1:1; కొలొస్సీ 1:1; తిమో1:1; తీతు 1:1)లో తన ఆత్మసంబంధమైన అర్హతలను అధికారాన్ని తాను ఎన్నడు చూడని ఈ సంఘానికి తెలియచేయుచున్నాడు. (ప్రత్యేక అంశము: పిలువబడెను 1:6 చూడుము)

" అపోస్తలుడు" అనుమాటకు, మొదటి శతాబ్దములో యూదా సమాజంలో అధికారికంగా పంపబడిన "రాయబారి" అని అర్థము. ( కొరి 17:7-9 క్రొత్త నిబంధన గ్రంథములో ఈ పథము రెండు విధములుగా వాడబడింది. 1) 12 మంది ప్రత్యేకమైన శిష్యులు , పౌలు 2) సంఘమునకు నిరంతరము ఉండుటకై దేవుడు పంపిన ఆత్మీయ వరము II కొరి 12:28-29; ఎఫీ.4:11).

☐ **ప్రత్యేకాంశము : పంపబడుట (అపోస్తల్లో)**

"పంపబడుట" అనుమాటకు వాడబడే సాదారణ గ్రీకు పదము (అపోస్తల్లో). ఈ పదము వేదాంతపరంగా అనేక విధములుగా వాడబడింది.

ఎ. ఒక వ్యక్తిని పిలిచి అధికారికంగా మరొకరికి బదులుగా పంపబడినవాడు అను భావము వచ్చే విధంగా రబ్బీ (బోదకులు)లు వాడేవారు. ఇది ఇంగ్లీషు "అంబాసిడర్" కు సమానము ( II కొ 5:20)

బి. సువార్తలలో ఈ మాట యేసుక్రీస్తు దేవుని చేత పంపబడెను అని తెలియజేయుటకు వాడబడింది. మెస్సయ్య దేవుని చేత పంపబడెనని తెల్పుటకు వాడబడింది.మత్తయి 10:40;15:24; మార్కు 9:37; లూకా 9:48; మరియు ముఖ్యంగా యోహాను 4:34; 5:24,30,36,37,38; 6:29, 38,39,40,57; 7:29; 8:42; 10:36; 11:42; 17:3,8,18,21,23,25; 20:21) యేసుక్రీస్తు శిష్యులను పంపిన సందర్భములోనూ వాడబడింది. (యెహోను 17:18; 20:21)

సి. క్రొత్త నిబంధనలో శిష్యులకు వాడబడింది.

1. 12 మంది ముఖ్యమైన శిష్యులకు వాడబడింది. (లూకా6:13; అకా॥1:21,22)

2. అపోస్తులుల సహాయకారులకు, సహ పనివారికి వాడబడింది.

ఎ. బర్నబా (అ.కా 14:4,14 చూడుము)

బి. ఆండ్రోనికస్,యూనియస్ (కెజెవి, యూనియ, రోమా 16:7 చూడుము)

సి. అపోల్లో ( I కొరి 4:6-9 చూడుము)

డి. యేసు సహోదరుడైన యాకోబు (గల. 1:19 చూడుము)

ఇ. సిల్వాను, తిమోతి ( I థెస్స 2:6 చూడుము)

ఎఫ్.బహుశా తీతు ( II కొరి 8:23 చూడుము)

జి. బహుశా ఎఫఫ్రొధితు (ఫిలి. 2:25 చూడుము)

3. సంఘములో నిరంతరము నిలుచు వరము ( I కొరి 12:28-29; ఎఫె.4:11 చూడుము)

డి. పంపబడుటయనునది పౌలుకు దేవుడిచ్చిన అధికారముగా తలంచి క్రీస్తుకు బదులుగా పంపబడిన వాడుగా తాను రచించిన చాలా పత్రికలలోఈ పేరు తనకొఅకు వాడుకొన్నాడు. (రోమా1:1; I కొరి 1:1; II కొరి 1:1; గలతి1:1; ఎఫ్1:1; కొలో1:1; I తిమో1:1; II తిమో 1:1;తీతు1:1;

☐ ప్రత్యేకింపబడుట . ఇది పర్ఫెక్ట్ పాసివ్ పార్టిసిపిల్ .

దీని భావము ముందుగానే దేవుడు పౌలును ప్రత్యేక పర్చుకొన్నాడు. (యిర్మియా 1:5 యరియు గల. 1:5) మరియు ఇప్పుడును అతడు అదే స్థితిలోయున్నాడు. ఇది పరిసయ్యుడు అనుమాటకు అరమికభాషలో వాడబడే ఒక పదము పరిసయ్యులు యూరో సామ్రాజ్యములో శాస్త్రీయ/న్యాయ సంబంధమైన కార్యకలాపములు చూచుటకు ప్రత్యేకింపబడినవారు. (దమస్కులో ప్రభువును ఎదుర్కొనక పూర్వముకూడా పౌలు ప్రత్యేకింపబడియుండెను (ఫిలి 3:5)అయితే ఇప్పుడు సువార్తకొరకు ప్రత్యేకింపబడియున్నాడు. ఇది హెబ్రీ భాషలోని హోలీ అనుమాటకు సంబంధించిన పదము. దీని భావము "దేవుని ఉపయోగము నిమిత్తము ప్రత్యేకింపబడినవాడు". (నిర్గమ 19:6; I పేతు 2:5) పరిశుద్ధుడు, పవిత్రీకరణ, ప్రత్యేకింపబడుటయ అను పదములన్నియూ 'హోలీ' (హగియోస్) అను గ్రీకుమూల పదము నుండి వచ్చినవే.

☐ దేవుని సువార్త నిమిత్తము. ఈ సందర్భములో విభర్త్యర్థమైన అవ్యయములకు (వ.5) పౌలు 'పిలువబడిన' కారణము (వ. 1బి) మరియు ప్రత్యేక పరచబడుటను (వ.1సి) చూపించుచున్నది.

'గాస్పెల్' అను మిశ్రమపదము 'గుడ్' మరియు "మెసేజ్" (ఏంజిలోన్) అను పదముల నుండి వచ్చినది. ఈ మిశ్రమ పదము దేవుని యొక్క వాగ్దానమైన మెసయ్యను గూర్చిన క్రొత్త నిబంధన సిద్ధాంతములను బయలు పర్చుటకు వాడబడిన పదమైయున్నది. యిర్మీ 31:31-34; యెహేజ్కేలు 36:22-32) (వ.3-4) ఇది దేవుని సువార్త, పౌలుసువార్త కాదు (15:16 మార్కు 1:14) II కొరి 11:7 I థెస్స 2:2, 8, 9 I పేతురు 4:17) పౌలు క్రొత్త వాటిని కల్పించేవాడో లేక క్రొత్త సంస్కృతిని పాటించేవాడో కాడో గానీ తాను గ్రహించిన సత్యమును చాటించువాడు.(1 కొరి 1:18-25 చూడుము.)

**1:2 "పరిశుద్ధ లేఖనములయందు తన ప్రవక్తల ద్వారా ముందు వాగ్దానము చేసెను"**. ఇది ఏదో ఒక సమయంలో గతకాలంలో జరిగినట్లు సూచిస్తుంది. సువార్త అనేది దేవుని నిత్య ప్రణాళిక, ఉద్దేశ్యపూర్యకమైనదే గానీ ఏదో తనంతట అదే ఏదోవిధంగా దేవుని దృష్టికి వచ్చింది, కాదు. (ఆది.3:15, యెష 53, కీర్త 118; మార్కు 10:45;లూకా2:22; అ.కా2:23; 3:18; 4:28; తీతు 1:2) అపోస్తలులు కార్యములలోని ప్రసంగములు యేసును పాత నిబంధన గ్రంథములలోని వాగ్దానముల, ప్రవచనముల నెరవేర్పుగా చూపిస్తున్నాయి.

### ప్రత్యేకాంశము: ఆది సంఘము యొక్క ప్రసంగాలలో యేసు జీవిత చరిత్ర

1. మెసయ్య అనబడే యేసు రాకతో పాత నిబంధన గ్రంథములలో దేవుడు చేసిన వాగ్దానములు నెరవేరినవి. అ.కా: 2:30; 3:19,24; 10:43; 26:6-7, 22; రోమా 1:2-4; I తిమో 3:16; హెబ్రీ 1:1-2; I పేతు 1:10-12 2 పే 1:18-19).

2. యేసు బాప్తిస్మ సమయంలో మెస్సయ్యగా దేవుని చేత అభిషేకింపబడెను.(అ.10:38)

3. యేసు బాప్తిస్మము తరువాత గలిలియలో సువార్త ప్రకటన ఆరంభించుట.(అ.కా 10:37)

4. దేవుని శక్తితో మంచిని చేయుట, అద్భుత కార్యముల చేయుట ఆయన పరిచర్య స్వభావముగా గుర్తించబడినది. (మార్కు 10:45; అ.కా॥2:22, 10:38)

5. దేవుని చిత్తప్రకారము యేసు శిలువమరణం పొందాడు. (మార్కు 10:45; యెహోను 3:16; అ.కా 2:23; 3:13-15,18; 4:11; 10:39; 26:23 రోమా 8:34; I కొరి 1:17-18; 15:3; గల 1:4 ; హెబ్రీ 1:3; I పే 1:2, 19; 3:18; యెహోను 4:10)

6. ఆయన సమాధినుండి లేచి తన శిష్యులకగుపడెను. (అ.కా 2:24, 31:32; 3:15, 26, ; 10:40-41; 17:31; 26:23;రోమా 8:34;10:9; I కొరి 15:4-7,12; I థెస్స 1:10; తిమో 3:16 ; I పేతురు 1:2; 3:18,21)

7. యేసును దేవుడు హెచ్చించెను మరియు ప్రభువు గా అధికారము ఇవ్వబడెను (అ.కా. 2:25-29, 33-36; 3:13; 10:36; రోమా 8:34; 10:9; I తిమో 3:16; హబ్రీ 1:3; I పేతు 3:22)

8. దైవ సంబంధమైన సమాజమును స్థాపించుటకు దేవుడు తన పరిశుద్ధత్మాను పంపెను.(అ.కా 1:8; 2:14-18; 38-39; 10:44-47; I పేతు 1:22 )

9. న్యాయతీర్పు జరిగించుటకునూ,సమస్తమును దేవునితో ఐక్యపర్చుటకును యేసు తిరిగి వచ్చును. (అ.కా 3:20-21; 10:42; 17:31; I కొరి 15:20-28 I థెస్స 1:10 )

10. సువార్తను వినిన వారందరూ మారు మనస్సు పొంది బాప్తిస్మము పొందవలెను.(అ.కా 2:21,38; 3:19; 10:43; 47:48; 17:30; 26:20; రోమా 1:17:10:9; I పే 3:21)

పైన పేర్కొనిన విషయాలు ఆరంభసంఘము యొక్క ప్రసంగాలకు ప్రాముఖ్యమైనవిగా ఉన్నవి. కొంతమంది క్రొత్త నిబంధన రచయితలు కొన్ని సందర్భాలలో పైన ప్రస్తావించిన విషయాలలో కొన్ని విడిచి పెట్టుట జరిగింది.మార్కు సువార్తికుడు యేసుక్రీస్తు జీవితాన్ని గురించి వివరించుటలలో పేతురు అనుసరించిన విధానాన్నే అనుసరించాడు.

మార్కు పేతురు ప్రసంగించిన ప్రసంగాలనే, అతడు రోము పట్టణంలో ప్రసంగించిన క్రమంలోనే సువార్తను వ్రాసియున్నాడు. మత్తయి, లూకాలు, మార్కు వెంబడించిన క్రమాన్నే ఆధారంగా ఉపయోగించారు.

**1:3 "ఆయన కుమారుని గూర్చియు"** సువార్తలోని ప్రాముఖ్యమైన విషయము ఒక వ్యక్తి, నజరేయుడైన యేసు, కన్యయైన మరియు కుమారుడు. పాత నిబంధన గ్రంథములో దేశము (ప్రజలు), రాజు, మెసయ్య కుమారుడుగా పిలవబడిరి. (II సమూ.7:14; హోషే 11:1, కీర్త 2:7; మత్త 2:15) పాత నిబంధన గ్రంథములో దేవుడు తన సేవకుల ద్వారాను, ప్రవక్తల ద్వారాను మాట్లాడెను. యేసు దేవుని సేవకుడు కాడు. ఆయన దేవుని కుటుంబసభ్యుడు.(హెబ్రీ 1:1-2; 3:6; 5:8; 7:28) ఆశ్యర్యమేమంటే ఈ పుస్తకమంతటిలో ఈ ఒక్క సందర్భములో మాత్రమే క్రీస్తు సిద్ధాంతము గూర్చి మాట్లాడాడు. రోమా పత్రిక సంపూర్ణమైన, క్రమపద్ధతిలో అమర్చబడిన వేదాంత సారాంశము కాదు.

## ప్రత్యేకాంశము : దేవుని కుమారుడు

యేసుకి క్రొత్త నిబంధనలో ఇవ్వబడిన ముఖ్యమైన పేర్లలో ఇది ఒకటి. దీనికి నిశ్చయముగా దేవుడు అనే అర్థము వస్తుంది. దీనితో పాటు యేసు "కుమారుడు" "నా కుమారుడు" అను మాటలతోనూ ఆలాగుననే దేవుడు "తండ్రి" గానూ పిలవబడిరి. క్రొత్త నిబంధన గ్రంథములో ఆ విధంగా 124 పర్యాయములు వాడబడింది. చివరికి యేసు తనకు తానే యిచ్చుకున్న "మనుష్యకుమారుడు" అను పేరులో కూడా దేవుడు అను బావమున్నది. దాని.7:13-14.

పాత నిబంధన గ్రంథములో "కుమారుడు" అను బిరుదు నాలుగు ప్రత్యేకమైన విధములుగా వాడబడింది.

1. దేవదూతలు (సహజంగా బహువచనంలో (ఆది 6:2; యోబు1:6; 2:1) )
2. ఇశ్రాయేలీయుల రాజు (2.సమూ.7:14; కీర్త.2:7; 86:26-27)
3. ఇశ్రాయేలు రాజ్యము (నిర్గమ.4:22-23; ద్వితి.14:1; హోషే.11:1, మలాకి)
4. ఇశ్రాయేలీముల న్యాయాదిపతులు (కీర్త.82.6)

ఇది యేసుకు సంబంధముండిన రెండవ మాదిరి. ఈ విధంగా వాడబడిన వాటిలో "దావీదు కుమారుడు" "దేవుని కుమారుడు" అనునది సమూయేలు 7; కీర్త మరియు 2:89 లకు సంబంధించినది. పాత నిబందనలో దేవుని కుమారుడు అనునది మెస్సయ్యకు వాడబడలేదు. కానీ అభిషేకము పొందిన ఇశ్రాయులు రాజా కాబోయే రాజుగా మాత్రమే మెస్సయ్యను ప్రస్తావించబడినప్పుడే వాడబడింది. ఏమైనప్పటికినీ **మృత సముద్రపు చుట్టలు లో** మెస్సయ్యకు ఈ బిరుదు వాడబడుట సాధారణం (డిక్షనరీ ఆఫ్ జీసస్ అండ్ ద గోస్పెల్స్, పే.770లో ప్రత్యేక ఉదాహరణలు చూడుము.) మరియు యూదుల రెండు భవిష్యత్ కార్యాలను గూర్చి వ్రాసిన పుస్తకములు (2.ఎస్, దాస్ 7:28; 13:32,37,52;14:9మరియు 1.ఇనోక్ 105:2) లో "దేవుని కుమారుడు" క్రొత్తనిబంధనలలో యేసుకు వాడబడిన బిరుదుల ద్వారా ఏఏ రకములు వాడబడినవో

సంగ్రహించవచ్చు.

1. ఆయన ముందుగానే ఉనికి కలిగియుండుట (యెహో 1:1-18)

2. ఆయన మాత్రమే ప్రత్యేకముగా కన్యకకు పుట్టిన విధము (మత్త1:23, లూకా1:31-35)

3. తన బాప్తిస్మము (మత్త 3:17; మార్కు 1:11; లూకా 3:22) పరలోకమునుండి దేవుని స్వరము కీర్తన . 2 లో వున్న రాజును, యెష.53లో ఉన్న శ్రమాసేవకుని ఐక్యపర్చుచున్నది.

4. ఆయన ఎదుర్కొనిన సాతాను శోధన. (మత్త4:1-11, మార్కు 1:12,13; లూకా 4:1-13, ఆయన తన కుమారత్యమును అనుమానించే విధంగా సాతాను శోదించాడు. కనీసం ఏదో విధంగా దేవుని ఉద్ధేశ్యము నెరవేరకుండా చేయాలని, సిలువద్వారా కూడా)

5. ఎ) ఆయనను అంగీకరించనివారు ఆయన గూర్చి యిచ్చిన సాక్ష్యము దయ్యములు (మార్కు 1:23-25;

బి) లూకా 4:31-37; మార్కు 3:11-12) అవిశ్వాసులు (మత్త 27:43; మార్కు .14:61; యోహాను.19:7)

6. ఆయన శిష్యులు ఆయనను గూర్చి సాక్ష్యమిచ్చుట.

మత్త 14:33; 16:16

యోహాను 1:34,49; 6:69; 11:27

7. యేసుని గూర్చి ఆయనే సాక్ష్యమిచ్చుట

మత్త 11:25-27

యోహాను 10:36

8. తాను దేవుని  కుటుంబ సభ్యుడను విషయమునకు సాదృశ్యముగా తండ్రి అని ప్రస్తావించుట.

ఎ. దేవునికి “అబ్బా” “తండ్రి” అనుమాటను వాడుట.

1. మార్కు 14:36

2. రోమా 8:15

3. గలతి 4:6

బి. మళ్ళీ తండ్రీ అని పిలుచుట (పతీర్) దైవముతో తనకున్న సంబంధాన్ని వివరించుటకే.

పాత నిబంధన అవగాహన ఉన్నవారికి దేవుని కుమారుడు అను బిరుదు గొప్ప వేదాంతపరమైన బావము గలదిగా ఉంటుంది. అన్యులయెదుట ఈ మాట ఉపయోగించుట భయం.  ఎందుకంటే వారి మత చరిత్రలో వారి దేవుళ్ళు స్త్రేలతో శయనించుట ద్వారా వారికి పుట్టే పిల్లలు, రాక్షసులు, అతికాయులుగా ఉంటారు.

☐ “దావీదు సంతానముగా పుట్టినవాడు” ఇది 2 .సమూ 7వ అధ్యయనకు సంబంధముకలదిగా ఉన్నది. మెస్సయ్య దావీదు సంతానమునకు చెందిన వాడు . (యెషయా .9:7; 11:1,10; యిర్మి.23:5; 30:9; 33:15) యూదాగోత్రమునుండి వచ్చినవాడు (ఆది.49:4-12; యెషయా.65:9) మత్తయి సువార్తతో అనేక పర్యాయములు ఈ బిరుదుతో ప్రస్తావింపబడెను.(9:27; 12:23; 15:22; 20:30). ఇదే రాబోవు చుండిన రక్షకుని గురించిన నిరీక్షణను బలపర్చింది.

పౌలు ఈ విషయాన్ని నొక్కి చెప్పకపోవుట ఆశ్చర్యకరం. ఇక్కడ మరియు II తిమో 2:8లో మాత్రమే పౌలు ఈ బిరుదు వాడి యున్నాడు. బహుశా ఈ రెండు సందర్భాలు ఆది సంఘములోని మత సంభందమైన సూత్రములలోనుండి తీసుకొనియుండవచ్చును.

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి.** | **శరీరమును బట్టి** |
| **టి.ఇ.వి** | **ఆయన మానవీయతను బట్టి** |
| **జెబి** | **ఆయన మానవ లక్షణమును బట్టి** |

ఇది మొదటి శతాబ్ధంలో నిర్ణయింపబడిన మతాచార రాజ్యములో తిరస్కరించబడిన యేసుచేత సాక్ష్యము పొందిన యేసు మానవీయత మరియు ప్రవచన నెరవేర్పు.

(యెహో. 1:1-4; 4:1-3). శరీరము అను మాట తరచుగా వ్యతిరేక ఉద్దేశ్యముతో పౌలు ఉపయోగించలేదని ఈ వచనం వివరిస్తుంది. (2:28;9:3). అయినప్పటికీ సాధారణంగా పౌలు శరీరమును ఆత్మకు వ్యతిరేకముగా ఉపయోగించి యున్నాడు. (6:19;7:5;18:25;8:3-9,12,13; I కొరి 5:5; II కొరి 1:17,11,18; గల 3:3,5:13:16,17-19,24; 6:8; ఎఫే 2:3; కొలో 2:11,13,18,23;

ఈ వ్యాకరణ నిర్మాణము 'కాటా'(దానిని బట్టి) మరియు ద్వితియావిభక్తి 4వ వచనంలో సమాంతరము చేయబడింది. యేసు మానవుడు (శరీరమును బట్టి వ.3) మరియు దేవుడు (ఆత్మనుబట్టి వ.4), క్రీస్తు అవతారమును గూర్చిన సిద్ధాంతము ప్రాముఖ్యమైనది.(I యెహో 4:1-3) ఇది యేసు తనంతట తానుగా కోరుకొనిన బిరుదు, 'మనుష్య కుమారడు' (కీర్త.8:4; యెహె.2:1(మానవుడు) దాని.7:13 (దేవుడు))

**ప్రత్యేకాంశము: శరీరము (సార్క్స్)**

మానవ జ్ఞానము లేక లోకసంబంధమైన విలువలు (I కొరి1:20;2:6-8;3:18). పౌలు శరీరము అనుమాట(సార్క్స్)ను అనేక విధములుగా ఉపయోగించెను.

1. మానవ శరీరము (రోమా 2:28; I కొరి5:5; 7:28)
2. మానవ సంతానము (తండ్రి-కుమారుడు రోమా 1:3;4:1; I కొరి 10: 18)
3. సంపూర్ణముగా మానవుడు (I కొరి 1:26,29)
4. ఆది 3 లో మానవుడు పతనమైనందుకు మానవ బలహీనత (రోమా 6:19; 7:18)

**1:4 "ప్రకటించెను" ఇది అనిశ్చితమైన, కదలని స్థితి. (ఆవోరిస్ట్ పాసివ్ పార్టిసిపుల్)**

యేసు నిశ్చయముగా నియమించాడు. దీని భావము "దేవుని కుమారుడుగా ఉండుటకు దాని ప్రారంభం బెత్లెహేము గానీ, యేసు దేవుని కంటె తక్కువ వాడని కాదు. ప్రత్యేకాంశము:త్రిత్వము చూడుము. 8:11

☐ **"దేవుని కుమారుడుగా ఉండుటకు"** క్రొత్త నిబంధన రచయితలు తరచుగా యేసును దేవుని కుమారుడు అను బిరుదుతో సంబోధించారు. (మత్త.4:3) ఎందుకనగా గ్రీకు కల్పనాకథలలో కన్యకగర్భమును దరించి కుమారుని కనుట జరిగిందని వ్రాయబడింది. ఈ విషయము సహజంగా అసమానమైన ఒక్కటేయైనది. (మోనోగనిస్). (యెహోను.1:18;3:16, I యెహో.4:9) గనుక దీని భాగము యేసు, ఒకే ఒక్కడైన నిజమైన దేవుని కుమారుడు.

క్రొత్త నిబంధన గ్రంధము తండ్రియైన దేవునికి, కుమారుడైన యేసుకు సంబంధించి రెండుస్థంభములు కలిగి ఉన్నది. 1) ఆ రెండూ సమానమైనవి యెహె 1:1; 5:18; 10:30; 14:9; 20:28; II కొరి.4:4; ఫిలి.2:6; కొలో.1:15; హెబ్రీ.1:3) మరియు (2) వారు ఇద్దరు వేర్వేరు వ్యక్తులు (మార్కు 10:18; 14:36; 15:34;)

☐ **"పునరుద్ధానము ద్వారా "** తండ్రియైన దేవుడు యేసును మరణము నుండి లేపుట ద్వారా ఆయన జీవితమును, సందేశాన్ని స్థిరపరచాడు. (4:24; 6:4,9; 8:11) యేసు దైవత్వము (యెహ 1:1-14, కోలో 1:15-19 ఫిలి.2:6-11) మరియు యేసు పునరుద్ధానము (4:25; I కొరి 15) క్రైస్తవ్యానికి రెండు స్థంభములు

☐ ఈ వచనం యేసు తన మాదిరి కరమైన విధేయతా జీవితం జీవించుట ద్వారా బహుమతి పొందాడని, ఘనపరచబడినాడని నొక్కి చెప్పే దత్త స్వీకారాన్ని గూర్చిన తప్పుడు మతసంబంధ ఆలోచనకు వాదించుటకు తరచుగా ఉపయోగింపబడుతుంది. మత భ్రష్టులు యేసు ఎల్లప్పుడూ దైవంకాదని దేవుడు ఆయనను మరణము నుండి లేపినందున దేవుడైయున్నాడని ఖండితముగా చెప్తారు. (తర్క శాస్త్రఆదారంగా). ఇది నిజంగా అసత్యమైనప్పటికీ, చాలా లేఖనబాగాలు (యోహాను/మరియు 17) స్పష్టముగా చెప్పున్నప్పటికీ, అద్భుతంగా యేసు పునరుద్ధాన సమయంలో ఆయనకు బహుకరించబడింది. దైవము ఎలా బహుమతి పొందింది అనేది వివరించుటకు కష్టమే అయిన్పటికీ అదే జరిగింది. తండ్రితోపాటు నిత్యమహిమలో యేసు భాగస్వామియైనప్పటికినీ, దేవుడు తనకు అప్పగించిన విమోచనా కార్యాన్ని నెరవేర్చుట ద్వారా తన స్థితి బలపర్చబడింది. నజరేయుడైన యేసు పునరుథ్థానము, క్రీస్తు జీవితము, మాదిరి, భోద మరియు బలియాగములకు దేవుని ఒప్పుకోలు; నిత్యత్వము విషయంలో దైవము, సంపూర్ణ మానవుడు, నమ్మకమైన రక్షకుడు, లేపబడినవాడు,బహుమతిపొందినవాడు, ఒక్కడేయైన కుమారుడు!

**అనుబంధము మూడు దత్త స్వీకారము (చూడుము).**

**ఎన్ఏఎన్బి, ఎన్కెజెవి " పరిశుద్ధమైన ఆత్మనుబట్టి"**

| | |
|---|---|
| **ఎన్ఆర్ఎన్వి** | **"పరిశుద్ధమైన ఆత్మను బట్టి"** |
| **టిఈవి** | **"ఆయన యొక్క దైవ సంబంధమైన పరిశుద్ధతకు"** |
| **జెబి** | **"ఆత్మ ప్రకారము ఆత్మయొక్క పరిశుద్ధతో"** |

కొన్ని తర్జుమాలలో **"ఎన్"** పెద్దఅక్షరము వేయబడింది. దాని భావము పరిశుద్ధాత్మ. చిన్న **"ఎన్"** అక్షరము అచ్చువేయబడితే యేసు ఆత్మ అని భావము. తండ్రియైన దేవుడు ఆత్మయై యుండినట్లు కుమారుడైన యేసు ఆత్మయైయున్నాడు. ఆదిమ హెబ్రీ గ్రీకు గ్రంధములలో పెద్ద **"ఎన్"** అక్షరము వాడబడలేదు, వ్యాకరణ గుర్తులు వాడబడలేదు మరియు అధ్యాయములు, వచనములు విభాగింపబడలేదు గనుక ఇవి అన్నియు సాంప్రదాయంగా వచ్చిన విషయములు లేదా తర్జుమా చేసేవారి వ్యాఖ్యానములే.

3,4 వచనాలను మూడు రకములుగా పరిశీలన చేయవచ్చు.

1. యేసు యొక్క రెండు స్వభావములకు (మానవీయత, దైవత్వము) ఆధారంగా చూడవచ్చును.

2. ఆయన భూమిమీద జీవించిన జీవితంలో ఆయన యొక్క మానవీయ లక్షణాలు మరియు పునరుత్థానమునకు ఆధారముగా చూడవచ్చును.

3. యేసుక్రీస్తు మన ప్రభువు అను విషయానికి సమానమైనదిగా చూడవచ్చును.

☐ "యేసు" అరామిక పదము. "యేసు" అనునది హెబ్రీ భాషలోని "యెహో వా " అనుమాటకు సమానము. ఇది ఒక మిశ్రమ పదము. "యెహోవా మరియు రక్షణ" దీని భావము. "యెహోవా రక్షించును" "యెహోవా విడిపించును" లేదా "యెహోవాయే రక్షణ" అను భావము కూడా వచ్చును. దీని భావము మత్త 1:21,25 లో చూడవచ్చును.

☐ **"క్రీస్తు"** ఇది హెబ్రీ పదమైన "మెస్సయ్య" కు గ్రీకు తర్జుమా. దీని భావము "అభిషేకింపబడినవాడు". పాత నిబంధన గ్రందములో అనేక మంది నాయకులు (ప్రవక్తలు, యాజకులు మరియు రాజులు) దేవుని యొక్క చిత్తమునకు, ఏర్పాటును తెలియజేయుటకు అభిషేకింపబడ్డారు. యేసు ఈ మూడు విధాలైన పనులకు అభిషేకము పొందియున్నాడు.(హెబ్రీ 1:2-3).

నీతి యుక్తమైన నూతన యుగాన్ని ఆరంభించుటకు ప్రత్యేకముగా అభిషేకింపబడిన ఒకనిని దేవుడు పంపుతాడని పాత నిబంధన ప్రవచించింది. యేసు దేవుని యొక్క ప్రత్యేకమైన సేవకుడు, కుమారుడు మరియు మెస్సయ్య.

☐ **"ప్రభువు"** దేవుని పేరును వ్యర్థముగా పలుకుతామేమో అను ఉద్దేశ్యముతో ధర్మశాస్త్రమును చదువునపుడు బోధకులు "యెహోవా" అను పేరుకు బదులుగా "అధోనాయ్" అని సంబోధించేవారు. ఎందుకనగా బడరిబడిక పేరైన "యెహోవా" పరిశుద్ధమైనది (నిర్గమ.20:7; ద్వితి.5:11) గనుక 10 ఆజ్ఞలలో ఒక ఆజ్ఞను తొలగిపోయినవారగుదురు. క్రొత్తనిబంధన రచయితలు యేసును "ప్రభువు"(కురియోస్) అని వేదాంతపరమైన సందర్భాలలో పిలిచినప్పుడు వారు యేసు దైవత్యమును రూఢీ పర్చుచున్నారు. (అ.కా.2:36; రోము.10:9-13; ఫిలి. 2:6-11).

## ప్రత్యేకాంశము: దేవుని పేర్లు

### ఎ ఏల్

1. అనేకమంది వేదాంతపండితులు "బలమైన" "శక్తివంతమైన" అనే అర్థము వచ్చే ఏల్ అనుమాట అక్కాడియన్ మూలపదము నుండి వచ్చియుండునని విశ్వసించినప్పటికినీ, పురాతన కాలంలో వారు దైవమునకు వాడబడిన మాటకు భావము అస్పష్టము. (ఆది 17:1; సంఖ్యా 23:19; ద్వితి.7:21; కీర్త.50:1)

2. కనానీయుల సర్వదేశసభలో "ఏల్" ముఖ్యదేవుడు (రాస్‌శర్మ ప్రతులు)

3. పరిశుద్ధ లేఖనాలలో ఏల్ అనుపదము ఇతర పదాలతో కలుపబడలేదు. ఈ సంయోగములు దేవుని గుణ లక్షణాలను వివరించుటకు మార్గదర్శికములైనవి.

ఎ) ఏల్- ఎలియాన్ (ఉన్నతమైన దేవుడు) ఆది. 14:18-22; ద్వితి.32:8; యెషయా .14:14.

బి) ఏల్ - రోయ్ (దేవుడు చూచువాడు, లేదా దేవుడు తనను తాను బహిర్గతము చేయువాడు) ఆది.16:13.

సి) ఏల్ - షద్దాయ్ (సర్వశక్తివంతమైన లేదా కరుణగలవాడు లేదా కోట) ఆది.17:1; 35:11; 43:14; 49:25; నిర్గ.6:3).

డి) ఏల్ - ఓలామ్ ('శాశ్వతమైన దేవుడు') ఆది.21:33 ఇది వేదాంతపరంగా దేవుడు దావీదుతో చేసిన వాగ్ధానానికి సంబందించినదై యున్నది. ( 2.సమూ7:13,16 ).

ఈ) ఏల్- బెరిత్ 'ఒడంబడిక చేసుకొన్న దేవుడు' న్యాయ.9:46.

4. ఏల్ ఈ క్రింది వాటితో పోలిక చేయబడింది.

ఎ) యెహోవా కీర్త.85:8; యెష.42:5.

బి) ఎలోహిమ్ ఆది.46:3 యోబు5:8; నేను దేవుడను, నేను నీ తండ్రియైన దేవుడను.

సి) షద్ధాయ్.ఆది.49:25.

డి) "రోషము". నిర్గ 34:14; ద్వితి.4:24;5:9;6:15.

ఈ) "దయ" ద్వితి.4:31; నెహె.9:31; "నమ్మకమైన" ద్వితి 7:9; 32:4.

ఎఫ్) "భయంకరమైన మహాదేవుడు" ద్వితి.7:21;10:17; నెహ.1:5; 9:32;దాని 9:4.

జి) "అనంత జ్ఞాని" 1సమూ.2:3.

హెచ్) "నా బలమైన దుర్గము" 2 సమూ.22:33.

ఐ) "పగతీర్చుకొను దేవుడు" 2సమూ.22:48.

జె) "పరిశుద్ధుడు" యెష.5:16.

కె) "బలవంతుడగు దేవుడు" యెష.10:21.

ఎల్) "నా రక్షణ" యెష 12:2.

ఎమ్) "శక్తి సంపన్నుడు" యిర్మి 32:18.

ఎన్) "ప్రాయశ్చిత్తము" యిర్మి 51 : 56.

5. పాత నిబంధన గ్రంధములో దేవునికి వాడబడిన పేరుల సంయోగము యెహోషువ 22:22 లో చూడగలము. (ఏల్, ఎలోహిమ్,యెహోవా మళ్ళీ మళ్ళీ ప్రస్తావించబడినది).

**బి. ఎలియోన్**

1. దాని అసలు భావము "ఉన్నతమైన", "హెచ్చించబడిన", " పైకెత్తబడిన " (ఆది.40:17; I రాజ.9:8; 2రా.18:17; నెహె.3:25; యిర్మి.20:2; 36:10; కీర్త.18:3).

2. కొన్ని ఇతర పేర్లకు సమానముగా వాడబడింది.

ఎ. ఎలోహిమ్. కీర్త.47:1-2; 73:11; 107:11

బి. యెహోవా, ఆది.14:22; 2.సమూ.22:14

సి. ఏల్-షద్ధాయ్ కీర్త 91:1,9.

డి. ఏల్ .సంఖ్యా.24:16

ఈ. ఏలా -తరచుగా దానియేలు గ్రంధములో వాడబడింది. 2-6 ఎజ్రా 4-7; అరామిక్ "ఇల్లెర్" (ఉన్నతమైన దేవుడు)తో కలిసి వాడబడింది. దాని.3:26; 4:2; 5:18,21.

3. తరచుగా ఇశ్రాయేలీయులు కాని వారి వలన వాడబడింది.

ఎ. మెల్కీసెదేకు ఆది.14:18-22

బి. బాలాము సంఖ్యా24:16

సి. దేశములను గూర్చిమాట్లాడుచుండినపుడు, మోషే ద్వితి 32:8

డి. అన్యులకు వ్రాయుచుండినపుడు క్రొత్త నింబంధన రచయితలు వాడారు. దానికి  సమానమైన భావము వచ్చు "హుప్‌సిస్టర్స్" అను పదము కూడా వాడబడింది. (1:32, 35,76; 6:35; 8:28; అ.కా.7:48; 16:17)

ఈ. ఎలోహిమ్ (బహువచనము) ఎలోయాహ్ (ఏకవచనము) పద్యభాగములో ముఖ్యంగా వాడబడింది.

యేసు క్రీస్తు సువార్త (మంచివార్త) ఏదనగా పతనమైన మానవాళి దేవుని సహవాసములోనికి తీసుకొని రాబడెను. పౌలు చేసిన వ్యత్యాసమైన ప్రకటన ఏదనగా దేవుడు యేసు క్రీస్తు ద్వారా దోషనివారణ చేసెను. ఇది తండ్రిప్రేమ, దయ మరియు కృప ద్వారాను, కుమరుని జీవితము, మరియు పునరుర్థానము ద్వారాను, పరిశుద్ధాత్మ తమ యొద్దకు ఆకర్షించి తమ యొద్దకు లాగుకొనుట ద్వారా సంపూర్తి చేయబడెను. నీతి మంతులుగా తీర్చుట అనునది దేవుని యొక్క కార్యము. ఇది దైవలక్షణములు కలిగియుండుట ద్వారా ఇవ్వబడుతుంది. (అగస్టీన్ ఆలోచన రోమన్ కేతలిక్ సంఘము మారు మనస్సు పొందిన జీవితము ప్రేమ మరియు సమ్మకత్వము అవసరమని ఒక్కానించుట మీదను 'ప్రొటెస్టెంటి' పునరుద్ధానము యొక్క ఉద్ధేశ్యపరమైన ఉచితముగా సువార్త ఇవ్వబడుట అనుదానిని ప్రభావితం చేస్తుంది). ప్రొటెస్టెంటి సంఘమునకు "దేవుని యొక్క నీతి" అను పదము  విశేషమైన కార్యము. (అనగా పతనమైన మానవాళిని దేవుడు అంగీకరించునట్లు చేయు కార్యమైయుండగా స్థితి సంబంధమైన పవిత్రీకరణ) కేతలిక్ సంఘమునకు పదార్థ సంబంధమైన కార్యము. దీని భావము దేవుని పోలిక లోనికి రూపాంతరము చెందు కార్యము. (అనుభవ సంబంధమైన అభివృద్ధితో కూడిన పవిత్రీకరణము). నిజానికి ఇది  ఈ రెండుమిళితమైన కార్యము.

1. ఈ మాట పాత నిబంధన గ్రంథమునకు వెలుపల కనుగొనలేము.

2. ఇది ఇశ్రాయేలీయుల దేవుడని చెప్పవచ్చును, లేదా ఇతర రాజ్యముల దేవుడని చెప్పవచ్చును. (నిర్గమ 12:12; 20:3) అబ్రహాము కుటుంబం బహు దేవతా ఆరాధికులు (యెహో.24:2)

3. ఇది ఇశ్రాయేలీయుల న్యాయాధిపతులను గురించి చెప్పవచ్చును. (నిర్గమ 21:6, కీర్త 82:6)

4. ఎలోహిమ్ అను బిరుదు ఇతర ఆత్మలకు కూడా వాడబడింది. (దేవదూతల, దెయ్యములు) ద్వితీ 32:8 (సెప్టాజెంట్); కీర్త 8:5; యోబు 1:6; 38:7; ఇది న్యాయాదిపతులైన మనుష్యులకు కూడా వాడబడింది. (నిర్గమ 21:6; కీర్త 82:6);

5. బైబిలులో దేవునికి వాడబడిన మొదటి పేరు (ఆది 1:1). ఇది ఆది 2:4 వరకు ప్రత్యేకముగా వాడబడింది. అక్కడ యెహోవా అను పేరుతో ఏకమైంది. వేదాంతపరంగా ఇది దేవునికి సృష్టికర్తగాను, సంరక్షకునిగాను మరియు భూమి మీద అందరికీ జీవమిచ్చువానిగాను ప్రస్తావించబడెను. (కీర్త.104)

ఇది ఏల్ అను మాటకు పర్యాయపదంగా వాడబడింది. (ద్వితీ. 32:15-19). అంతేగాక "యోహావాకు" కీర్త 14 (ఎలోహిమ్)కు సమాంతముగాను, కీర్తన 53 (యోహోవా) సమమైనదిగాను (దేవుని పేర్లు మార్పుతో తప్ప)  వాడబడింది.

6. బహువచనం వాడబడినప్పటికినీ ఇతర దేవుళ్ళు వాడుకొనినప్పటికినీ, ముఖ్యముగా ఇశ్రాయేలీయుల దేవునికి ఉపయోగించబడింది. కానీ ఇది ఏక దేవతారాధనకు వాడబడినట్లు ఏకవచనం వాడబడింది.

7. ఇశ్రాయేలీయులు కానివారు తమ దేవుళ్ళకు ఈ పేరు వాడబడుట మనము చూడగలము.

ఎ) మెల్కిసెదేకు, ఆది 14:18-22

బి) బాలాము,  సంఖ్యా 24:2

సి) దేశముల విషయములో మోషే. ద్వితీ 32:8

8. సర్వసాధారణంగా ఏక దేవతా ఆరాధికుల దేవుడు పేరు బహువచనంలో ఉండుట అసహజం. దీనిలో స్పష్టత లేనప్పటికినీ క్రింద కొన్ని సిద్ధాంతములు ఇవ్వబడినవి.

ఎ) హెబ్రీ భాషలో అనేక పేర్లు బహువచనంలో ఉన్నవి. సహజంగా ఇవి ముఖ్యత్వమును వివరించుటకు ఉపయోగిస్తారు. తరువాత కాలంలో అభివృద్ధి చెందిన హెబ్రీ భాష వ్యాకరణంలో బహువచనానికి ఉన్న గొప్పతనానికి సంబంధించినది అయింది. దీనిద్వారా విషయం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ప్రాముఖ్యమైనదిగా గుర్తించబడుతుంది.

బి) ఇది పరలోకములో దేవునితో కలువబోయే దూతల సమూహానికి వాడబడింది. ఒకే దేవుని అధికారాన్ని ఇది తెలియజేస్తుంది. (1 రా 22:19-23; యోబు 1:6; కీర్త 82:1; 89:5,7).

సి) క్రొత్త నిబంధనలో వాడబడిన త్రిత్వములో ఏకత్వము, ముగ్గురై యున్న "ఒక దేవుడు"ను గుర్తు చేస్తుంది. ఆది 1:1

ప్రకారము దేవుడు సృష్టికర్త. ఆది 1:2 దేవుని ఆత్మ జలములపై అల్లాడుతుంది. క్రొత్త నిబంధనలో చూచిన యెడల యేసు దేవుడు మరియు సృష్టికార్యములో తండ్రి యొక్క గుమాస్తా (యోహా 1:3, 10; రోమా 11:36; 1 కొరి 8:6; కొలొస్సీ 1:15; హెబ్రీ 1:2; 2:10).

డి) యోహోవా:

1. ఇది దేవుడు, ఒడంబడిక చేయు దేవుడు అను విషయాన్ని గుర్తు చేస్తుంది. దేవుడు రక్షకుడు, విమోచకుడు, మానవుడు చేసిన ఒడంబడికను మరచిపోతాడు. దేవుడు తాను మాట్లాడిన మాటలోను, వాగ్దానములోను ఒడంబడిక విషయంలోను నమ్మకస్తుడు. (కీర్త 103). ఈ పేరు మొట్టమొదటగా ఆది 24లో ఎలోహిమ్‌తో కూడా ప్రస్తావించబడింది. ఆది 1-2 అధ్యాయాలలో సృష్టిని గురించిన రెండు కథలు లేవు. రెండు పర్యాయములు వివరించబడింది. 1) దేవుడు సర్వమును సృష్టించిన వాడుగా భౌతికంగా 2) దేవుడు ప్రత్యేకమైన మానవ సృష్టికర్తగా వివరించబడియున్నాడు. ఆది 2:4 మానవాళి సృష్టింపబడిన ఉద్దేశ్యము, వారికివ్వబడిన ఆధిక్యతను గూర్చిన విశేష ప్రత్యక్షతతోను, పాపస్వభావము వారికివ్వబడిన ప్రత్యేక స్థానమును బట్టి వారు చేసిన తిరుగుబాటును గురించి చెప్తుంది.

2. ఆది 4:26 ఇలా చెప్తుంది. మానవులు దేవునిని ప్రభువు (యోహోవా) అని పిలుచుట ప్రారంభించారు. ఏది ఏమైనప్పటికినీ, ఆదిలో దేవుని జనాంగమునకు (పితరులు, వారి కుటుంబాలు) దేవుని పేరు ఎల్-షద్దామ్ అని మాత్రమే తెలుసు. యోహోవా అను పేరు నిర్గమ 3:13-16లో ఒక్క పర్యాయం మాత్రమే వివరించబడింది. ప్రత్యేకంగా వ.14 లో మోషే వ్రాసిన గ్రంథాలలో మామూలుగా దాని భావము చెప్పబడిందేగానీ, శబ్ద లక్షణాలను ఉపయోగించి దాని భావాన్ని వివరించలేదు. (ఆది 17:5; 27:36; 29:13-35) ఈ పేరు యొక్క భావాన్ని గూర్చిన వివిధ పద్ధతులు ఈ క్రింది పేర్కొనబడినవి. (ఐ బి డి వాల్యూమ్-2, పే 409-11)

ఎ) అరబిక మూలపదము నుండి "ఉద్రేకమైన ప్రేమను చూపించుటకు"

బి) అరబిక మూలపదము నుండి వీచుట, ఊదుట (యోహోవా 'వాయు' దేవుడు)

సి) ఉగ్రాటిక్ మూలపదము నుండి 'మాట్లాడువాడు'

డి) పైనిషియన్ వ్రాతల నుండి ఒక కార్యమునకు కర్తవంటివాడు

ఇ) హెబ్రీ వ్యాకరణంలో 'ఖల్' రూపము నుండి 'ఉన్నవాడు' "ప్రత్యక్షపరచుకొనువాడు" (భవిష్యత్ కాలములో ఉండబోవువాడు")

ఎఫ్) హెబ్రీ వ్యాకరణంలో "హిఫిల్" రూపము నుండి: ఉండుటకు కారణమైనవాడు, "ఉండునట్లు చేసినవాడు"

జి) హెబ్రీ మూలపదము నుండి "జీవించువాడు" (ఆది 3:20), నిత్యము జీవించువాడు, "జీవించుచున్న ఒకే ఒక్కడు"

హెచ్) నిర్గమ 3:13-16లో అసంపూర్ణమైన స్థితిని సంపూర్ణమైన స్థితిగా ప్రదర్శించుటకు వాడబడిన ఒక క్రీడ నుండి తీయబడినది. "నేనేమైయున్నానో అదేయై యుంటున్నాను", లేదా నేను ఏమైయున్నానో అదే యుండనారంభించాను. (జె.వాష్ వాట్స్, ఏ సర్వే ఆఫ్ సింటెక్స్ ఇన్ ద ఓల్డ్ టెస్ట్‌మెంట్, పే. 67).

"యోహోవా" పూర్తి పేరును సూచించే పదం. తరచుగా పొట్టిపదంగా వాడబడింది. బహుశా ఇది మూలపదమై యుంటుంది.

1) యాహ్ (ఉదా: హల్లెలూయ - 'య')

2) యాహు (పేర్లు ఉదా: యెషయా)

3) యో (పేర్లు ఉదా: యోవేలు)

3. యూదా మతంలో తరువాత కాలంలో ఈ పేరు పరిశుద్ధమైనదిగా పరిగణింపబడింది. అందును బట్టి దానిని ఉచ్చరించి ఆజ్ఞను మీరిన వారగుటకు భయపడిరి. (నిర్గమ 20:7. ద్వితీ 5:11, 6:13). గనుక దీనికి బదులుగా వారు 'కర్త', 'యజమానుడు', 'భర్త', 'ప్రభువు' - (అదోన్, అదోనాయ్) 'నా ప్రభువు' అను బిరుదులు వాడియున్నారు. వారు దైవలేఖన గ్రంథాన్ని చదువుచుండినపుడు "యోహోవా" అను మాట దగ్గరకు వచ్చినప్పుడు యోహోవా అని చదువుటకు బదులు "ప్రభువు" అని అర్థము వచ్చేమాట "లార్డ్"ను వాడి చదివేవారు. దీనిని బట్టి ఇంగ్లీషు తర్జుమాలో యోహోవాకు బదులు "లార్డ్" అను మాట వాడియున్నారు.,

4. “ఏల్” వలెనే “ యాహ్వే” కూడా ఇశ్రాయేలీయుల వాగ్దాన దేవుని లక్షణాలు వివరింపబడుటకు వీలుగా ఇతర బిరుదులు దీనితో కలిపి ఉచ్చరించేవారు. ఈ విధమైనవి అనేకములున్నవి. కొన్ని ఇక్కడ ఇవ్వబడినవి.

ఎ) యెహోవా ఈరే (యెహోవా సమకూర్చువాడు) ఆది 22:14.

బి) యెహోవా రాపా (రాఫేకా) యెహోవా స్వస్థపరచువాడు. నిర్గమ 15:26

సి) యెహోవా నిస్సీ (యెహోవా ధ్వజము) నిర్గమ 17:15

డి) యెహోవా మకద్దిష్కమ్ (యెహోవా పరిశుద్ధపర్చువాడు) నిర్గమ 31:13

ఇ) యెహోవా షాలోమ్ (యెహోవా సమాధానము) న్యాయా 6:24

ఎఫ్) యెహోవా సబావోత్ (యెహోవా సైన్యములకధిపతి తరచుగా ప్రవచన గ్రంథాలలో) 1 సమూ 1:3, 11; 4:4; 15:2;

జి) యెహోవారోయి (యెహోవా నాకాపరి) కీర్త 23:1

హెచ్) యెహోవా సిద్కేను (యెహోవా నీతి) యిర్మియా 23:6

ఐ) యెహోవా షమ్మా (యెహోవా జీవించువాడు) యెహె 48:35

**1.5 “మేము”** ఇతర పత్రికలలో ప్రస్తావించినట్లు పౌలు ఈ పత్రికలో ఎవరి పేరును తనతో కలిపి ప్రస్తావించలేదు. ఈ వాక్యము దమస్కు పోవు మార్గములో అతడు మారుమనస్సు పొందిన విధమును, అతని ఎన్నికను వివరిస్తుంది. (అ.కా.9). “మేము” అను మాట రచనాసంబంధమైన ప్రయోజనము నిమిత్తమే వాడబడింది.

☐ ‘మేము కృపయు, అపోస్తలత్వమును పొందితిమి” మేము యేసుక్రీస్తులో రక్షణ పొందుట మాత్రమే గాక దానికి అతుకబడితిమి, అన్యులకు సువార్త ప్రకటించుటకు అపోస్తలులుగా పిలువబడితిమి. “దమస్కు మార్గములో ఇది ఆకస్మికంగా జరిగిన కార్యము (అ.కా.9) ఇది అర్హతను బట్టి కాదు, కేవలం కృపవలన మాత్రమే.

☐ “విధేయులగునట్లు పిలువబడుట” పిలువబడిన ఉద్దేశ్యమును వివరించుటకు వ్రాసిన సందర్భములో *eis* అనుమాట వాడుట రెండవ పర్యాయము (వ.1) యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా మానవాళి తాము కోల్పోయిన దేవుని స్వరూపములోనికి తిరిగి వచ్చునట్లు చేయునది సువార్త. దీని ద్వారానే దేవుని అనాద సంకల్పము నెరవేరుతుంది. ప్రజలలో దేవుని స్వభావము ప్రదర్శింపబడును (వ.7)

**ఎన్.ఎ.ఎస్.బి., జె.బి.- “విశ్వాస విధేయత”**

**ఎన్.కె. జె.వి. - “విశ్వాసమునకు విధేయులగుట కొరకు”**

**ఎన్.ఆర్.ఎస్.వి. - “విశ్వాసమునకు విధేయులగునట్లు చేయుట”**

**టి.ఇ.వి. - “విశ్వాసముంచి, విధేయులగునట్లు”**

కీలకమైన పదము “విశ్వాసము” రోమా పత్రికలో వాడుట ఇది మొదటి పర్యాయం. ఈ అధ్యాయంలో, అలాగుననే ఈ పుస్తకములో మూడు వ్యత్యాసమైన విధములలో ఈ మాట వాడబడింది.

1. వ.5 యేసుక్రీస్తును గురించిన కొన్నిసత్యముల సముదాయము లేదా సిద్ధాంతముల సముదాయముగా వాడబడింది. అ.కా. 6:7; 13:8; 14:22; 16:5; రోమా 14:1; 16:26; గల. 1:23; 6:10; యూదా 3:20).

2. వ.8: యేసు నందు వ్యక్తిగతమైన నమ్మకముంచుటను గురించి వాడబడింది. ఇంగ్లీషు పదములైన “బిలీవ్”, “ఫెయిత్”, మరియు “ట్రస్ట్”లు ఒక గ్రీకు పదము నుండి వచ్చినవే. (పిస్టిస్/పిస్టియు). సువార్త వ్యక్తిగతమైనది మరియు సిద్ధాంతపరమైనది. (వ.16; యోహాను 1:12; 3:16).

3. వ.17. పాత నిబంధనలో వాడబడిన భావముతో కూడా వాడబడింది. నమ్మకత్వము, “యథార్థత”, “ఆధారపడియుండుట” ఇది. హెబ్రీ 2:4 యొక్క భావము. పాత నిబందన గ్రంథములో విశ్వాసమును గురించిన సిద్ధాంతము అభివృద్ధి కాలేదు. ఒకదాని వెంబడి మరియొకటి విశ్వాస జీవితాలను ప్రదర్శించింది. (అబ్రహాము ఆది 15:6); సంపూర్ణ విశ్వాసము కాదు, సమస్యలతో కూడిన విశ్వాసము (హెబ్రీ 11). నిరీక్షణ అనునది మానవాళి యొక్క సామర్ధ్యములోను, వారు చేసే క్రియలలో లేదు గాని దేవుని యొక్క లక్షణములో మాత్రమే ఉన్నది. దేవుడు మాత్రమే

నమ్మదగినవాడు.

రక్షణ కార్యము అనబడే కార్యములు వరుస క్రమములో ఈ క్రింద ఇవ్వబడినవి.

ఎ) మారుమనస్సు (2:4; మార్కు 1:15; లూకా 13:3, 5; అ.కా. 3:16, 19; 20:21).

బి) విశ్వాసము / నమ్మకము (1:16, యోహాను 1:12; 3:16; అ.కా. 16:31; బాప్తిస్మము అనునది బహిరంగ ఒప్పుకోలు).

సి) విధేయత (2:13; 2.కొరి. 9:13; 10:5; 1 పేతు 1:2, 22).

డి) స్థిరత్వము (2:7; లూకా 18:1; 2 కొరి 4:1, 16; గల 6:9; 2 థెస్స 3:13).

ఇది నూతన ఒడంబడికకు షరతులు. క్రీస్తులో దేవుడిచ్చు బహుమతిని పొందాలి, పొందుతూ ఉండాలి. (వ.16; యోహాను 1:12).

| | |
|---|---|
| **ఎన్ఎఎస్బి** | **"ఆయన నామము కొఱకు"** |
| **ఎన్కెజెవి** | **"ఆయన నామము కొఱకు"** |
| **ఎన్ఆర్ఎస్వి** | **"ఆయన నామము కొఱకు"** |
| **టిఇవి** | **"క్రీస్తు నామము కొఱకు"** |
| **ఎన్జెబి** | **"ఆయన నామఘనత కొఱకు"** |

**ప్రత్యేకాంశము చూడుము: 10:9**

| | |
|---|---|
| **ఎన్ఎఎస్బి, ఎన్ఆర్ఎస్వి** | **"అన్యుల మధ్యలో"** |
| **ఎన్కెజెవి** | **"సమస్త జనుల మధ్యలో"** |
| **టిఇవి** | **"సమస్త దేశముల జనులు"** |
| **జెబి** | **"సమస్త అన్యదేశాలకు"** |

ఈ సువార్త అందరికీ సంబంధించినది. ఆది 3:15లోని విమోచనను గూర్చిన దేవుని వాగ్దానము సర్వమానవాళికి సంబంధించినది. మానవాళికి బదులుగా జరిగిన క్రీస్తు ప్రాయశ్చిత్త మరణము సర్వమానవాళికి సంభందించినది. (యోహాను 3:16; 4:42; ఎఫెస్సీ 2.11-3:13; 1 తిమోతి 2:4; 4:10; తీతు 2:11; 2 పేతురు 3:9). పౌలు తనయొక్క పిలుపు అన్యులకు సువార్త ప్రకటించుటకు అని గుర్తించాడు. (అ.కా. 9:15, 22:21; 26:17; రోమా 11:13; 15:16; గల 1:16; 2:29; ఎఫెస్సీ 3:2, 8; 1 తిమో 2:7; 2 తిమో 4:17)

**ప్రత్యేకాంశము:- సువార్త సంబంధమైన పక్షపాతము:**

సువార్త విషయంలో పక్షపాతము కలవాడినని నేను ఒప్పుకోవాలి. నేను అనుసరించే వేదాంత క్రమము కాల్విన్ సిద్ధాంతమో మరియొక నూతన సిద్ధాంతమో కాదు గానీ సువార్త ప్రకటిపమని యేసు ఇచ్చిన గొప్ప ఆజ్ఞ. దేవుని పోలికలోను, స్వరూపములోనూ సృష్టించబడిన మానవాళి రక్షణను గూర్చి దేవునికొక ప్రణాళిక వున్నదని నేను విశ్వసించుచున్నాను. ఉదా: ఆది 3:15; 12:3; నిర్గ 19:5, 6; యిర్మి 31:31-34; యోహే. 18;36:22-39; అ.కా. 2:23; 3:18; 4:28; 13:29; రోమా 3:9-18, 19-20, 21-37: ఆయన స్వరూపమందును, ఆయన పోలిక చొప్పున సృష్టింపబడిన వారికి, (ఆది. 1:26-27), నిబంధనలు క్రీస్తులో ఐక్యపర్చబడినది. గల 3:28-29; కొలొ 3:11). యేసు దేవుని మర్మమై యుండి ఇప్పుడు ప్రత్యక్షపరచబడియున్నాడు. (ఎఫె 2:11-3:13).

సువార్తను గూర్చి నాకుండిన పూర్వజ్ఞానము దైవ లేఖనాలను గూర్చిన నా వాఖ్యమునకు వన్నె తెచ్చింది. (యోనా). దాని ఆధారంతోనే లేఖన భాగములన్నియు చదివి యున్నాను. ఖండితముగా పూర్వచరిత్ర, ('ప్రతీ వాఖ్యానకర్త ఈ విధమైన పూర్వాలోచన కలిగియున్నారు) గానీ దైవ లేఖనముల ద్వారా తెలియచేయబడిన ముంగుర్తు.

"1:6" "మీరును". దేవుని కృప విషయంలో పౌలు మహా ఉన్నతమైన ఉదాహరణ. (సంఘమును హింసించినవాడు) కానీ దైవ లేఖనాన్ని చదువు వారు కూడా ఎదురు చూడకుండా అర్హత లేకపోయినను కృపను పొందినవారికి ఉదాహరణ.

- ఎన్ఎఎస్‌బి, ఎన్‌కెజెవి "యేసు క్రీస్తు వారుగా పిలుబడినవారు"
  ఎన్ఆర్ఎస్‌వి "యేసు క్రీస్తు వారుగా ఉండుటకు పిలుబడినవారు"
  టిఇవి "యేసు క్రీస్తు వారుగా ఉండుటకు దేవుడు పిలిచినవారు"
  జెబి "ఆయన పిలుపు చేత, క్రీస్తు వారుగా ఉండిరి"
  బహూశా ఇది.

1. "సంఘము"పై ఆడుకొనే ఒక అక్షరాల ఆట. దీని భావమేమనగా "వెలుపలికి పిలువబడినవారు లేక " సమకూర్చబడినవారు."

2. ఇది దైవ సంబంధమైన ఎన్నికకు గుర్తు (రోమా 8:29-30; 9:1; ఎఫెసీ 1:4-11; 3:21; 4:1-4)

3. ఈ వాక్యమును రివైజ్డ్ ఇంగ్లీషు తర్జుమా "మీరు దేవుని పిలుపును వినినవారు" మరియు "యేసుక్రీస్తువారు". అని తర్జుమా చేసింది ఇది, ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి, మరియు జెబి తర్జుమాలపై ప్రభావం చూపింది. ఈ క్రింద ఉండిన అంశమును చూడుము.

**ప్రత్యేకాంశము : "పిలువబడిన వారు":**

దేవుడు పిలుచుటకు, ఎన్నికక చేయుటకు, విశ్వాసులను తన యొద్దకు ఆకర్షించుకొనుటకు శ్రద్ధ వహిస్తాడు. (యోహా 6:44, 65; 15:16; 1 కొరి 1:12; ఎఫె 1:4-5, 11; పిలుపు అను పదము వివిధ రకాల వేదాంత పరమైన ఆలోచనలతో వాడబడింది.

ఎ. క్రీస్తు చేసి ముగించిన పుణ్య కార్యము వలన, కృప ద్వారా రక్షణ పొందుటకు పాపులు పిలువబడిరి. ఆత్మ వారు నీతిమంతులని సాక్ష్యమిచ్చింది. (ఉదా: "క్లీటోస్, రోమా 1:6-7; 9:24); ఇది వేదాంతపరంగా 1 కొరి 1:1-2 మరియు 2 తిమో 1:9; 2 పే 1:10 కి సమానము.

బి) రక్షింపబడునట్లు పాపులు యేసుని ప్రభువని ఒప్పుకొందురు (ఎపికలియో, అ.కా.2:21; 22:16; రో. 10:9-13). ఇది యూదులు ఆరాధనలో వాడే ఒక ప్రత్యేకమైన పదము.

సి) విశ్వాసులు క్రీస్తును పోలి నడుచుకొనునట్లు పిలువబడిరి. (క్లీసిస్. 1 కొరి 1:26; 7:20; ఎఫె 4:1; ఫిలి 3:14; 2 థెస్స 1:11; 2 తిమో 1:9)

డి) విశ్వాసులు సువార్త సంబంధమైన కార్యక్రమములు జరిగించుటకు పిలువబడిరి. (అ.కా. 13:2; 1 కొరి 12:4-7; ఎఫె 4:1).

**ఎన్ఎఎస్‌బి: (ప్రస్తుత తర్జుమా) లో తీయబడిన లేఖన భాగము 1:7.**

రోమా పట్టణములో ప్రభువును ప్రేమించు వారందరికీ, పరిశుద్ధులుగా పిలుబడిన వారికి, మన తండ్రియైన దేవుని నుండియు ప్రభువైన యేసు క్రీస్తు నుండియు కృపా,సమాధానములు కలుగును గాక.

- **1:7 "దేవునికి ప్రియమైన వారు"** ఇది తరచుగా యేసుకు వాడబడింది. (మత్త 3:17; 17:5). ఇప్పుడది రోమా సంఘమునకు వాడబడింది. తన కుమారుని యందు విశ్వాసముంచిన వారిపట్ల దేవుని ప్రేమను ఇది కనుపరస్తుంది. ఈ విధముగా ఒకరికి వాడిన బిరుదును మరియొకరికి వాడుట ఎఫె 1:20 యేసుక్రీస్తుకు బదులుగా దేవుని యొక్క పని మరియు ఎఫె 2:5,6 విశ్వాసులకు బదులుగా దేవుడు చేసిన పని.

- **"రోమ్ పట్టణములో"** ఈ సంఘమును పౌలు స్థాపించలేదు. ఎవరు స్థాపించారు అనేది ఎవరికి తెలియదు. రోమా పత్రిక ఎవరో స్థాపించిన ఒక సంఘానికి పౌలును పరిచయం చేసిన పత్రిక. రోమా పత్రిక పౌలు ప్రకటించిన సువార్త యొక్క పరిపక్వస్థితి. పత్రిక అంతటిలో యూదులకు అన్యులలో నుండి వచ్చిన విశ్వాసులకు మధ్యలో ఉండిన సమస్యను ప్రస్తావించుచుండినప్పటికినీ ఆ కాలంలోని అక్కడి పరిస్థితుల యొక్క ప్రభావము ఈ పుస్తకముపై చాలా తక్కువగా కనిపిస్తుంటుంది.

□ ఎన్.ఎ.ఎస్.బి "పరిశుద్ధులుగా పిలువబడెను".

ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి, జె.బి "పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడెను"

టి.ఇ.వి "తన స్వకీయ జనముగా ఉండుటకు పిలువబడెను"

**"పరిశుద్ధులు"** అను మాట సంఘంలోని విశ్వాసుల స్థితిని తెలియజేయుటకును, వారి పాపరహిత స్థితిని తెలియజేయుటకును ఉపయోగించబడినది. క్రీస్తు లోనికి రూపాంతరం చెందు విషయంలో వారి యొక్క పరిపక్వతను కూడా తెలియజేయుచున్నది. ఫిలి 4:21లో మినహా, ఈ పదము బహువచనంగానే వాడబడినది. ఏమైనప్పటికినీ, ఈ వచనంలో కూడా ఈ పదము ఒక సముదాయానికి సంబంధించి వాడబడినది. క్రైస్తవుడిగా ఉండుట అనగా ఒక సముదాయంలో ఉండుట, ఒక కుటుంబంగా ఉండుట, ఒక శరీరంలోని అవయవములుగా ఉండుట.

పౌలు అపోస్తులుడుగా ఉండుటకు పిలువబడెనని ఒకటవ వచనం చెప్పుచున్నది. విశ్వాసులు యేసుక్రీస్తు వారుగా ఉండుటకు పిలువబడిరి. వ.6. విశ్వాసులు పరిశుద్ధులు అని కూడా పిలువబడిరి. వ.7. ఈ పిలుపు అనునది దేవుడు ముందుగానే నిర్ణయించిన సత్యాన్ని కొత్తనిబంధన విధానంలో చెప్పుట. పతనమైన వారెవ్వరును దేవుని యొద్దకు పిలువబడలేదు. (3-9-13. యెషయా 53:6; 1 పే 2:25) దేవుడే ఎల్లప్పుడును పనిని మొదట ఆరంభిస్తాడు. (యోహాను 6:44; 65; 15:16) ఆయనే ఒడంబడికను మన యొద్దకు తీసుకొని వచ్చెను. రక్షణ విషయంలోను ఇదే జరిగినది. మనము నీతిమంతులమని ఆరోపించెను లేదా చట్టపరంగా అర్హతను కలిగించెను మరియు కార్యసిద్ధి కలుగజేయు ఆత్మ కూడా దయచేసెను. మరియు మన క్రైస్తవ జీవితాలు ఆశీర్వాదకరముగా ఉండునట్లు అనుగ్రహించెను. (1కొరి 12:7, 11) ఈక్రింది ప్రత్యేక అంశము చూడుము. 1

**ప్రత్యేకాంశము: పరిశుద్ధులు:**

పరిశుద్ధులు అను మాట హెబ్రీ భాషలోని "కాదాష్" అను పదము గ్రీకు పదమునకు సమానం. దీని భావము ఒక వ్యక్తిని, వస్తువును,స్థలమును యోహోవా కొరకు నియమించుట. ఆంగ్ల భాషాపరమైన ఒక ఉద్దేశ్యము "పరిశుద్ధులు"కు సమానం. యోహోవా తన స్వభావమును బట్టి (నిత్యమైన, ఎవరి చేతను నిర్మింపబడని) మానవులకు వ్యత్యాసమైనవాడు, మరియు ప్రవర్తనను బట్టి కూడా వ్యత్యాసం కలిగినవాడు. (నీతి విషయమైన సంపూర్ణత) యోహోవా విషయంలో కొలవదగిన వాటికి న్యాయ తీర్పు చేయదగిన వాటన్నిటికీ ఆయన కొలమానము. ఆయన మహనీయుడు, పరిశుద్ధుడు మరియు ప్రత్యేకమైనవాడు.

దేవుడు మనుషులను సహవాసం నిమిత్తం సృష్టించెను, కాని పతనం (ఆది 3) పరిశుద్ధుడైన దేవునికి పాపం చేసిన మానవాళికి మధ్యలో నీతి సంబంధమైన అడ్డుగోడ ఏర్పడింది. దేవుడు వారిని తిరిగి తన యొద్దకు చేర్చుకొనవలెనని నిర్ణయించెను. దేవుడు తన ప్రజలను పరిశుద్ధులుగా ఉండమని ఆహ్వానించెను. (లేవి 11:44; 19:2; 20:7, 26; 21:8) యోహోవాతో విశ్వాస సంబంధమైన సహవాసం కలిగియుండుట ద్వారా తన ప్రజలు దేవుడు చేసిన ఒడంబడికను బట్టి వారు పరిశుద్ధులగుదురు మరియు పరిశుద్ధులుగా ఉండుటకు వారు పిలువబడిరి. (మత్త 5:48)

పరిశుద్ధులుగా జీవించుట సాధ్యమే. ఎందుకనగా యేసుక్రీస్తు యొక్క జీవితము మరియు పని వలనను విశ్వాసుల మనస్సులోను, హృదయంలోను పరిశుద్ధాత్మ నివాసం ఉండుట ద్వారాను వారు అంగీకరింపబడిరి మరియు వారి పాపములు క్షమింపబడెను. ఇది విరుద్ధమైన పరిస్థితిని ఉత్పన్నం చేయును.

1. పరిశుద్ధులుగా ఉండుట ఎందుకనగా యేసు పరిశుద్ధుడిగా ఆరోపింపబడుట వలన
2. పరిశుద్ధులుగా ఉండుటకు పిలువబడిరి. ఎందుకనగా పరిశుద్ధాత్మ వారితో నివసించుటను బట్టి.

విశ్వాసులు "పరిశుద్ధులు" (హాగియోయ్) ఎందుకనగా మన జీవితములలో 1) దేవుని యొక్క పరిశుద్ధమైన చిత్తము నిలిచియుండుటను బట్టి (తండ్రి); 2) పరిశుద్ధ దేవుని కుమారుడు (యేసు) చేసిన పని మరియు పరిశుద్ధాత్మ యొక్క ప్రసన్నత.

క్రొత్త నిబంధన గ్రంథం ఎల్లప్పుడును పరిశుద్ధులు అను మాట బహువచనంలోనే వాడబడినది. (ఫిలి 4:12; మినహా ఇక్కడ కూడా సందర్భము బహువచనమే). రక్షింపబడుటయనగా, కుటుంబంలో ఒక సభ్యుడగుట, శరీరంలో లేదా ఒక కట్టడంలో భాగమగుట. బైబిల్ సంబంధమైన విశ్వాసము వ్యక్తిగతమైన సమ్మతి చొప్పున ఆరంభమౌతుంది. కాని తరువాత సముదాయ సంబంధమైన విషయమౌతుంది. సంఘ క్షేమము నిమిత్తము (క్రీస్తు శరీరం) ఆరోగ్యము, అభివృద్ధి నిమిత్తము మనలో ప్రతి ఒక్కరికి వరములు ఇవ్వబడినవి (1 కొరి 12:7). పరిచర్య చేయు నిమిత్తము మనము రక్షింపబడితిమి.

పరిశుద్ధత అనునది కుటుంబం యొక్క లక్షణము.

☐ **"దేవుని నుండి కృపా సమాధానములు కలుగును గాక"**. ఇది పౌలు పత్రికలలో ఆరంభ శుభములు తెలియజేయు విధానము. ఆచారపరమైన "శుభములు" తెలియజేయు లక్షణము. ఆచారపరమైన గ్రీకు పదము "శుభములు" (చెరియిన్) మరియు కేవలం క్రైస్తవులు మాత్రమే ఉపయోగించి "కృప" (చెరిస్) అను పదములతో ఆడే ఒక ఆట. బహుశ పౌలు పత్రికను ప్రారంభించే ఈ గ్రీకు పద్ధతిని హెబ్రీ పత్రికలు ఆరంభించే షాలోమ్ "సమాధానము"ను జతపరచి ఉండవచ్చును. ఇది కేవలం ఒక ఆలోచన మాత్రమే. వేదాంతపరంగా కృప అను పదము సమాధానము అను పదమునకు ముందు వాడబడుట గమనింపవలెను.

"తండ్రియైన దేవుని నుండియు కుమారుడైన యేసుక్రీస్తు నుండియు" పౌలు ఈ రెండు పేర్లకును ఒకే విభక్త్యర్థకమైన అవ్యయమును ఉపయోగించెను. (1 కొరి 1:3; గల 1:3; ఎఫె 1:2; ఫిలి 1:2; 2థెస్స 1:2; 1తిమో 1:1, 2తిమో 1:2; తీతు 1:4) ఇది త్రిత్వములోని ఈ ఇద్దరు వ్యక్తులను వ్యాకరణ పరంగా పౌలు కలపు విధానము. ఇది యేసుక్రీస్తు యొక్క దైవత్వమును దేవునితో కలిగిన సమానత్వమును తెలియజేయుచున్నది.

### ప్రత్యేకాంశము: తండ్రి:

పాత నిబంధన గ్రంథము తండ్రియైన దేవుడు అని ప్రస్తావించుట అన్యోన్యత కలిగిఉండు కుటుంబ సంబంధమైన వ్యక్తి అని తెలియజేయుటయై యున్నది.

1. "ఇశ్రాయేలీయులు" దేవుని యొక్క కుమారుడు అని తరచుగా ప్రస్తావించబడింది. (హోషేయ 11:1; మలాకి 3:17)

2. ద్వితీయోపదేశ కాండం ఆరంభంలో దేవుడు తండ్రిగా సంబంధం కలిగియుండినట్లు ప్రస్తావించబడింది. (ద్వితీ 1:31)

3. ద్వితీ.32 లో ఇశ్రీయేలీయులు దేవుని పిల్లలుగాను, దేవుడు వారి తండ్రిగాను ప్రస్తావించబడింది.

4. ఈ సంబంధం కీర్తన 103:13లో చెప్పబడింది. కీర్తన 68:5లో వివరించబడింది. (తండ్రి లేని వారికి తండ్రి)

5. ప్రవచన గ్రంథాలలో ఇది సర్వసాధారణము. (యెష 1:2; 63:8 కుమారునిగా ఇశ్రాయేలీయులు, తండ్రిగా దేవుడు, 63:16; 64:8, యిర్మి 3:4, 19; 31:9)

యేసు అరబిక్ భాషలో "పాటిర్" అను పదం వాడెను. దీని భావము గ్రీకు భాషలో తండ్రి అను మాటకు సమానం. అరమిక భాషలో, 'అబ్బ' అను పదమును కూడా సూచిస్తుంది. (14:36) కుటుంబ సంబంధమైన పదము "డాడి", "పాప" అను మాటలు యేసుతో తండ్రికి గల అన్యోన్య సంబంధమును తెలియజేయుట; వారికి దేవునితో ఉన్న సంబంధమును రూఢిపర్చుచున్నది. తండ్రి అను పదము పాత నిబంధనలో యెహోవా అను బిరుదుకు ప్రతిగా వాడబడింది. కాని యేసు దీనిని ఉపయోగించి ప్రసిద్ధి చేసెను. ఇది దేవునితో మనకు గల నూతన సంబంధమును యేసు ద్వారా బయలుపరచబడిన ఒక గొప్ప ప్రత్యక్షత.

### ఎన్ఎఎన్బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 1:8-15

[8]మీ విశ్వాసము సర్వలోకమున ప్రచురము చేయబడుచుండుటను బట్టి, మొదట మీ యందరి నిమిత్తము
యేసుక్రీస్తు ద్వారా నా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. [9,10]ఇప్పుడెలాగైనను ఆటంకము లేకుండ మీ యొద్దకు
వచ్చుటకు దేవుని చిత్తము వలన నాకు వీలు కలుగునేమో అని, నా ప్రార్థనల యందు ఎల్లప్పుడు ఆయనను
బతిమాలుకొనుచు, మిమ్ములను గూర్చి యెడతెగక జ్ఞాపకము చేసికొనుచున్నాను. ఇందుకు ఆయన కుమారుని సువార్త
విషయమై నేను నా ఆత్మయందు సేవించుచున్న దేవుడే నాకు సాక్షి. [11]మీరు స్థిరపడవలెనని అనగా మీకును, నాకును
కలిగిన విశ్వాసము చేత అనగా మనము ఒకరి విశ్వాసము చేత ఒకరము ఆదరణ పొందవలెనని, [12]ఆత్మ సంబంధమైన
కృపావరమేదైనను మీకిచ్చుటకు మిమ్మును చూడవలెనని మిగుల ఆపేక్షించుచున్నాను. సహోదరులారా, నేను ఇతరులైన
అన్యజనులలో ఫలం పొందినట్లు మీలో కూడా ఫలమేదైనను పొందవలెనని అనేక పర్యాయములు మీయొద్దకు
రానుద్దేశించితిని, గాని ఇది వరకు ఆటంకపరచబడితిని; ఇది మీకు తెలియకుండుట నాకిష్టము లేదు। [14]గ్రీసు దేశస్థులకును,
గ్రీసు దేశస్థులు కాని వారికిని, జ్ఞానులకును, మూఢులకును నేను ఋణస్తుడను। [15]కాగా నావలననైనంత మట్టుకు
రోమాలోని మీకును సువార్త ప్రకటించుటకు సిద్ధముగా ఉన్నాను।

1:8 **"మొదట"** ఈ సందర్భములో "మొదట" అను మాటకు "ఆరంభం నుండి" లేదా "నేను ఆరంభింపవలెను"

(జె.బి. ఫిలిప్స్ తర్జుమా)

☐ **"యేసు క్రీస్తు ద్వారా నా తండ్రికి వందనములు తెలియజేయుచున్నాను"** పౌలు సాధారణంగా తన ప్రార్థనా విన్నపములు యేసుక్రీస్తు ద్వారా దేవునికి తెలియజేయును. దేవునిని సమీపించుటకు ఒకే ఒక మార్గము యేసు. **ప్రత్యేకాంశము చూడుము**.

పౌలు యొక్క స్తుతి ప్రార్థనలు మరియు కృతజ్ఞతార్పణలు. 7:25.

☐ **"మీ అందరికి"** 7వ వచనంలో వలె ఇక్కడ ఉపయోగింపబడిన మీరందరు అను మాటకు భావము బహుశ అసూయ మరియు నీరో చక్రవర్తి చేసిన శాసనమును బట్టి రోమ్ దేశం పారిపోయి వచ్చిన యూదా అధికారులకును దీనిని బట్టి క్రైస్తవులుగా మారి కొంతకాలం అధికారులుగా ఉండిన అన్య క్రైస్తవ అధికారులు అని భావము. రోమా 9-11 ఈ విషయాలనే ప్రస్తావిస్తుంది.

ఈ విషయం రోమ్‌లో ఉన్న "బలహీనులనబడిన వారికి" మరియు "బలవంతులనబడిన వారికి" కూడా వ్రాసి ఉండవచ్చును. రోమా 14:1 - 15:13. దేవుడు రోమ్‌లో ఉన్న సంఘమంతటిని ప్రేమించుచున్నాడు. వారిని సమానమైన ప్రేమతో ప్రేమించుచున్నాడు.

"మీ విశ్వాసము సర్వలోకమున ప్రచారము చేయబడుచుండుటను బట్టి" రోమా పత్రిక ముందుగా చెప్పబడిన సత్యమును గూర్చియే మరలా చెప్పుచున్నది. ఖండితముగా ఇది రోమ్ దేశమును గురించి నొక్కి ఒక్కాణించి చెప్పుటయే. (1 థెస్స 1:8).

1:9 "దేవుడే నాకు సాక్షి". పౌలు దేవుని నామములో ప్రమాణం చేయుచున్నాడు. (9:1 2 కొరి 1:23; 10-11, 31; 12:9, గలతీ 1:20; 1 థెస 2:5) ఇది యూదా ఆచారములో పౌలు యొక్క నిజాయితీని నిరూపించుకొను విధానము.

**"నా ఆత్మయందు"** మానవ ఆత్మకు "న్యూమ" అను గ్రీకుపదము వాడబడుటకు మంచి ఉదాహరణ. (8:5, 10, 16; 12:11) ఇది మానవ జీవితమునకు సంబంధించి వాడబడినది. (అనగా జీవాత్మ, హెబ్రీ భాషలో "రువాహ్" ఆది 2:7).

1:10 "నా ప్రార్థనలో ఎల్లప్పుడును వేడుకొనుచున్నాను" ఇతర సంఘముల నిమిత్తం ప్రార్థించుచుండినట్లు పౌలు ఈ సంఘమును స్థాపించలేదు. అయినప్పటికిని ఎల్లప్పుడును వారి నిమిత్తం ప్రార్థించుచుండెను. (2 కొరి 11:28).

**ప్రత్యేకాంశము చూడుము**:

9:3. యెడతెగని ప్రార్థన. ఏది ఏమైనప్పటికిని రోమా 16వ అధ్యాయంలో వివరముగా తెలియజేయుచుండినట్లు రోమా సంఘంలో పౌలుకు అనేకమంది స్నేహితులును, తోటిపనివారును ఉండిరి.

**"అయితే"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. రచయిత ఉద్దేశ్యం ప్రకారం ఇది సత్యమని భావము. లేదా రచనా సంబంధమైన ప్రయోజనము నిమిత్తము వాడబడెను. పౌలు స్పెయిన్ దేశము వెళ్లుచూ మార్గంలో రోమ్ పట్టణమును దర్శించవలెనని ప్రణాళిక వేసుకొనెను. (15:22-24) అనేక దినములు అక్కడ నివశించవలెనని ఆలోచన లేదు. ఇతరులు పరిచర్య చేయని ప్రదేశములు పౌలు కోరుకొనెను. (15:20 2 కొరింధి 10:15, 16) పౌలు ఈ పత్రిక వ్రాయుటకు గల ఉద్దేశ్యములలో స్పెయిన్ దేశంలో పరిచర్యకు అవసరమైన నిధుల కొరకైన ప్రార్థన ఒకటి కావచ్చును. (15:24).

☐ "దేవుని చిత్తం వలన మీయొద్దకు వచ్చుట నాకు కలుగునేమో". ఇది 13వ వచనము మరియు 15:32వ వచనమునకును సమానం. పౌలు తన యొక్క జీవితము మరియు ప్రయాణ ప్రణాళికలు తన ఆధీనంలో లేవని దేవుని ఆధీనంలోనే ఉన్నవని తలంచేవాడు. (అపో 18:21; 1కొరి 4:19, 16:7).

**ప్రత్యేకాంశము చూడుము:12:2**

☐ 1:11 "మిమ్మును చూడవలెనని మిగుల ఆపేక్షించుచున్నాను" ఇది 15:23కు సమానం. పౌలు చాలాకాలం నుండి రోమ్‌లోని విశ్వాసులను కలుసుకొనవలెనని ఆపేక్షించుచుండెను. (అపో 19:21) .

☐ **"ఆత్మసంబంధమైన కృపావరమేదైనను మీకివ్వవలెనని మిగుల ఆపేక్షించుచున్నాను"** (11:29; 15:27) అన్యులకు అపోస్తులుడుగా పిలువబడినవాడు పౌలు ఒక్కడే. వచనం 15.

☐ **"మీరు స్థిరపడవలెనని"** దీనికి గ్రీకు భాషలో అనిశ్చితమైన నిశ్చేష్టమైన ద్వాత్వార్థపదమైన "హిస్టీమి" అను పదం

వాడబడింది. ప్రత్యేకాంశము పరిశీలించుము 5:2.

1:12 **"ఇది క్రైస్తవ సహవాసం యొక్క ఉద్దేశ్యము"**. విశ్వాసులు పరిచర్య చేయు ఒక సమూహంగా కూడుకొనుటకు వరములు నిర్దేశించబడినవి. అందరి ప్రయోజనం కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడియున్నది. 1 కొరి 12:7. వరములన్నియు సంఘ పరిచర్య కొరకైనవి. రక్షణ పొందిన వారందరికి ఆత్మ బహుమతిగా వాగ్దానం చేయబడును. (1 కొరి 12:11) విశ్వాసులందరును పిలువబడిన, వరములివ్వబడిన సంపూర్ణ సేవకులు. ఎఫె 4:11-12. పౌలు అపోస్తులలులకు ఇవ్వబడిన అధికారమును గురించి ఆయన ఉద్దేశ్యమును తెలియజేస్తున్నాడు. మరియు సమాజంతో ఉండవలసిన అన్యోన్యత గూర్చి తెలియజేయుచున్నాడు. విశ్వాసులకు ఇతర విశ్వాసి యొక్క అవసరం ఉన్నది.

1:13 **"సహోదరులారా ఇది మీకు తెలియకుండుట నాకిష్టం లేదు."** పౌలు ముఖ్యమైన విషయములు చెప్పునపుడు ఉపయోగించు మాట ఇది. (11:25, 1 కొరి 10:1; 12:1; 2 కొరి 1:8; 1 థెస్స 4:13) ఇది రచనాపరమైన ఉపయోగం నిమిత్తం యేసుకు "ఆమెన్, ఆమెన్" అని ప్రస్తావించుటకు సమానం.

☐ "మరియు ఇదివరకు ఆటంకపరచబడితిని కాని" ఇది "నిశ్చేష్ఠమైన క్రియ" ఈ విధమైన వాక్యము సాతాను రాయబారిగా ప్రస్తావించబడిన 1 థెస 2:18లో చూడగలము. పౌలు యొక్క జీవితం దేవునిచేత నడిపింపబడినదియు, సాతాను వలన భంగపరచబడినదిగా నమ్మెను. నిజానికి ఈ రెండు సత్యమే (యోబు 1-2; దాని 10) 15:22లో ఈ వాక్యము వాడుట, పౌలు యొక్క సువార్త దండయాత్రలో తూర్పు మధ్యధరా ప్రాంతంలో అడ్డగింపబడుట మరియు పరిచర్య పూర్తికాకుండా ముగింపబడుట తెలియజేయుచున్నది.

☐ **"మీలో కూడా ఫలమేదైనను పొందవలెనని"** ఈ సందర్భములో ఫలము అనగా మారుమనస్సు పొందిన సభ్యులు. కాని యోహాను 15:1-8 మరియు గలతీ 5:22లో ఇది క్రైస్తవుల ఆత్మీయ అభివృద్ధిని సూచించుచున్నది. మత్తయి 7లో "మీ ఫలములను బట్టి మిమ్మును తెలుసుకొందరురు" కాని నిజానికి దీని భావం ఫలము కాదు దీనికి సమానమైన అర్థము బహుశ ఫిలి 1:22 కావచ్చు. ఇక్కడ పౌలు వ్యవసాయ సంబంధమైన ఒక ఉదాహరణను ఉపయోగించుచున్నాడు.

**1:14 "నేను ఋణస్థుడను"** పౌలు రోమా పత్రికలో అనేక పర్యాయాలు ఈ పదం వాడియున్నాడు.

1. పౌలు అన్యజనులకు సువార్త ప్రకటించుటకు ఋణస్థుడై యున్నాడు. (ఈ వచనములో)
2. తన "శరీరమునకు" ఋణస్థుడై యుండలేదు. 8:12
3. ఈ అన్యుల మధ్యలో కట్టబడిన సంఘము, యెరూషలేములో ఉన్న తల్లి సంఘమునకు సహాయము చేయుటకు ఋణస్థురాలై యున్నది. 15:27.

☐ "గ్రీకు దేశస్థులకును" ఇది మధ్యధరా సముద్రపు చుట్టుప్రక్కల ప్రాంతంలో ఉండిన నాగరికులను, వ్యవసాయం చేయువారిని సూచించుచున్నది. మహా అలెగ్జాండర్ మరియు అతని అనుచరులు ప్రపంచమంతటిని హెల్లెనీయుల సాంప్రదాయములను పాటించువారినిగా చేసిరి. రోమీయులు ఈ సాంప్రదాయమును పారద్రోలి గ్రీకు సాంప్రదాయములకు ప్రాధాన్యతనిచ్చిరి.

☐ "అడవి మనుష్యులకు" ఈ పదము (ఒనోమాటో పోయియా) ఈ పదమునకు అర్థము అజ్ఞాని లేదా సరియైన సాంప్రదాయాలు పాటించని తెగలవారు. సాధారణంగా వీరు ఉత్తర ప్రాంతంలో నివసించేవారు. ఇది గ్రీకు మాట్లాడని ప్రజలకు ఉపయోగింపబడింది. వారి భాష గ్రీకులకు మరియు రోమీయులకు "బార్ బార్ బార్" అన్నట్లు ఉంటుంది.

☐ "జ్ఞానులకును - మూఢులకును" ఇది గ్రీకులో అడవి మనుష్యులు అను మాటకు సమానంగా ఉంటుంది. బహుశ రెండునూ ఒకటి కాకపోవచ్చు. బహుశ ఇది అన్ని తెగలకు సంబంధించిన ప్రజలను గూర్చియు విడివిడిగా వ్యక్తులను గూర్చియు చెప్పబడి ఉండవచ్చు.

**ఎన్ఎఎస్బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 1:16-17.**

[16]సువార్తను గూర్చి నేను సిగ్గుపడువాడను కాను. ఏలయనగా నమ్ము ప్రతివానికినీ, మొదట యూదునికి, గ్రీసు దేశస్థునికి కూడా రక్షణ కలుగజేయుటకు అది దేవుని శక్తియై యున్నది. [17]ఎందుకనగా నీతిమంతుడు విశ్వాస మూలముగా జీవించునని వ్రాయబడిన ప్రకారం విశ్వాసమూలముగా అంతకంతకు విశ్వాసము కలుగునట్లు దేవుని నీతి దానియందు బయలుపరచబడుచున్నది.

1:16-17. వచనములు 16, 17 పుస్తకము యొక్క అంశమును తెలియజేయుచున్నవి. 3:21-3లో ఈ అంశము వివరించి సంగ్రహించబడినది.

1:16 **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి "సువార్తను గూర్చి సిగ్గుపడువాడను కాను"**

**ఎన్.కె.జె.వి "క్రీస్తు సువార్తను గూర్చి సిగ్గుపడువాడను కాను"**

**టి.ఇ.వి "సువార్త నందు నాకు సంపూర్ణమైన విశ్వాసమున్నది"**

**జె.బి "శుభవార్తను బట్టి సిగ్గుపడువాడను కాను"**

ఇక్కడ పౌలు మార్కు 8:38, లూకా 9:26లో ఉండిన యేసు మాటలను ప్రస్తావించుచున్నాడు. పౌలు సువార్తలోని సత్యమును బట్టి కాని, దానివలన వచ్చే హింసలను బట్టి కాని సిగ్గుపడువాడను కాను (2 తిమో 1:12, 16, 18) అని చెప్పుచున్నాడు.

1 కొరి 1:23లో యూదులు సువార్తను బట్టి సిగ్గుపడిరి. ఎందుకనగా అది యేసయ్య శ్రమలను గూర్చి చెప్పుచున్నది. మరియు గ్రీకులు దీనిని బట్టి సిగ్గుపడిరి. ఎందుకనగా ఈ సువార్త శరీరం యొక్క పునరుత్థానం గురించి చెప్పుచున్నది.

☐ **"రక్షణ"** పాత నిబంధన గ్రంథంలో హెబ్రీ పదము (యాషో) ముఖ్యంగా శరీర సంబంధమైన విడుదల అని అర్థము. (యాకోబు 5:15), కాని క్రొత్త నిబంధనలో గ్రీకు పదము (సోజో) ముఖ్యముగా ఆత్మ సంబంధమైన విడుదలను గూర్చి చెప్పుచున్నది. (1 కొరి 1:18, 21) రాబర్ట్ బి.గర్డిల్ స్టోన్ రాసిన సినానిమ్స్ ఆఫ్ ది ఓల్డ్ టెస్టమెంట్ పేజి 124-126)

**ఎన్.ఎ.ఎస్.బి "నమ్ము ప్రతివానికి"**

**ఎన్.కె.జె.వి "నమ్ము ప్రతివానికి"**

**ఎన్.ఆర్.ఎస్.వి "విశ్వాసము కలిగిన ప్రతివానికి"**

**టి.ఇ.వి "విశ్వసించిన వారందరు"**

**జె.బి "విశ్వాసము కలిగిన వారందరు"**

సువార్త మానవాళికందరికి. షరతులలో ఒకటి విశ్వాసముంచుట (అపో 16:30, 31), రెండవది మారుమనస్సు పొందుట (మార్కు 1:15, అపో 3:16, 19, 20, 21) ఒడంబడిక ద్వారా దేవుడు మానవులతో సంధి చేసుకొనెను. ఈ విధముగా మానవులను ఎదుర్కొనుటకు దేవుడే మొదటి ప్రయత్నం చేయును. (యోహాను 6:44, 45) అయితే ఇక్కడ పరస్పరమైన షరతులు అనేకము కలవు. 1:5లో ఉన్న సూచనను పరిశీలించుము.

విశ్వాసము అను పదమునకు వాడబడిన గ్రీకు పదమునకు ఆంగ్లములోని "ఫెయిత్" లేదా "ట్రస్టు" అను పదములు కూడా వాడబడినవి. వీటి భావము నమ్మకము లేదా విశ్వాసము. ఈ పదములకు వాడబడిన గ్రీకు పదమునకు ఇతర ఏ పదమునకు లేని భావములు ఉన్నవి. ఇది వర్తమాన అసమాపక క్రియలో ఉండినట్లు గమనించగలరు. రక్షణకు సంబంధించిన విశ్వాసము నిత్యము విశ్వాసి జీవితంలో కొనసాగే విశ్వాసము. (1 కొరి 1:18; 15:2; 2 కొరి 2:15; 1 థెస 4:14)

ఈ గ్రీకు పదమునకు సంబంధమున్న హెబ్రీ పదమునకు భావము విశ్వాసము అనగా అచంచలమైన శరీరం, అనగా ఒక వ్యక్తి తన పాదములకు దూరముగా ఉండుట, కనుక ఇతడు తేలికగా కదలలేదు. దీనికి వ్యతిరేకమైన పాత నిబంధన ఉదాహరణ నా పాదములు జిగట గల దొంగ ఊబిలో ఉండెను. (కీర్తన 40:2), "నా పాదములు జారిపోయెను" (కీర్తన 73:2) దీనికి సంబంధించిన హెబ్రీ పదాలు "ఎమున్, ఎమునాహ్, అమన్" అను పదములు. ఒక వ్యక్తి నమ్మదగినవాడు, యదార్థవంతుడు, ఆధారపడదగినవాడు అని చెప్పుటకు ఉదాహరణముగా వాడబడెను. రక్షింపదగిన విశ్వాసము పతనమైన మానవుడు నమ్మకమైన వాడిగా ఉండునట్లు చేయలేదు కాని దేవుడే ఆ విధముగా మానవాళిని మార్చగలడు. విశ్వాసుల యొక్క నిరీక్షణ వారి శక్తి సామర్థ్యాలపై ఆధారపడి యుండదు గాని దేవుని యొక్క స్వభావము పైనను, వాగ్దానముల పైనను నిలిచియుండును. ఇది ఆయన యొక్క నమ్మకత్వము, విశ్వాసము మరియు వాగ్దానములు.

**"మొదట యూదులకు"** దీనికి కారణము 2:9-10 మరియు 3 లో క్లుప్తంగా వివరించబడి. 9-11 అధ్యాయాలలో పూర్తిగా విశదీకరింపబడింది. ఇది మత్తయి 10:6, 15:25, మార్కు 7:27లో యేసు చెప్పిన మాటలను పోలియున్నవి.

బహుశ ఇది యూదు విశ్వాసులకును రోమా సంఘములో ఉన్న అన్యులకు సంబంధించినది కావచ్చును.

**1:17 "దేవుని నీతి"** ఈ సందర్భములో ఈ వాక్యము 1) దేవుని లక్షణమును మరియు 2) ఆ లక్షణమును పాపియైన మానవునికి ఆయన ఎలా ఇవ్వగలడు అను విషయమును గుర్తు చేస్తుంది. జెరూషలేము బైబిల్ తర్జుమా ఈ విధముగా చెప్పుచున్నది. "దేవుని యొక్క నీతిని ఇది బయలుపరుస్తున్నది" ఇది విశ్వాసుల నీతియుక్తమైన జీవిత విధానమును గురించి చెప్పుచున్నప్పటికినీ ముఖ్యముగా ఇది న్యాయాధిపతియైన దేవుని యెదుట నిలుబడుటకు కావలసిన అర్హతలను గూర్చి చెప్పుచున్నది. పతనమైన, పాపముతో నిండిపోయిన మానవాళి "పునరోద్ధరణ కాలం నుండి నీతిమంతుడిగా ఆరోపింపబడుట "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట"గా పరిగణింపబడెను. (2 కొరి 5:21, ఫిలి 3:9) ఈ వచనమే మార్టిన్ లూథర్ యొక్క జీవితాన్ని, అతని యొక్క వేదాంతమును మార్చివేసింది. ఏమైనప్పటికినీ నీతిమంతుడిగా తీర్చబడుట పవిత్రీకరించబడుటకును, క్రీస్తును పోలినవారిగా మారుటకును, లేదా దేవుని యొక్క యదార్థత అను లక్షణమును కలిగి యుండుటకును (రోమా 8:28, 29; ఎఫె 1:5; 2:10, గలతీ 4:19). నీతి అనునది కేవలము ఒక చట్టపరమైన ఆజ్ఞ కాదు. కాని పరిశుద్ధ జీవితమును జీవించుటకు ఒక పిలుపు, మానవుని జీవితములో దేవుని యొక్క స్వరూపమును తిరిగి తెచ్చుటకు (2 కొరి 5:21) పిలుపు.

## ప్రత్యేకాంశము: నీతి

నీతి అనునది బైబిల్ కాలేజి విద్యార్థి విపులముగా ధ్యానం చేయవలసిన ఒక ముఖ్యమైన అంశము.

పాత నిబంధనలో దేవుని యొక్క లక్షణము నీతి, న్యాయములుగా వివరింపబడింది. మెసపుటోమియాకు సంబంధించిన ఈ పదము "రివర్ రీడ్" అను పదము నుండి వచ్చినది. అడ్డముగా వేయబడిన కంచెగాని, నిదానముగా ఉన్నదా లేదా అని కొలుచుటకు ఉపయోగించే ఒక పరికరము. భావగర్భితముగా ఉన్న దేవుని యొక్క లక్షణములు తెలియజేయుటకు దేవుడు ఈ పదమును వాడెను. ఆయన సరియైన త్రాసు (పరిపాలకుడు), ఆయన ద్వారా సమస్తమును కొలువబడును. ఈ అంశము దేవుని యొక్క నీతిని, న్యాయ పరిపాలన చేయుటకు ఆయనకు గల అర్హతను రూఢి పరచుచున్నది.

మానవుడు దేవుని యొక్క స్వరూపములో సృజింపబడెను. (ఆది 1:26-27; 5:1,3; 9:6) మానవుడు దేవునితో సహవాసము కలిగియుండుటకు సృష్టింపబడియుండెను. సృష్టి అనునది దేవునికి ఒక ఘట్టము. మరియు మానవాళి యొక్క ప్రవేశం. సృష్టిలో ఉన్నతమైన మానవాళి దేవునిని తెలుసుకొనవలెననియు, ఆయనను ప్రేమించవలెననియు, ఆయనను సేవించవలెననియు మరియు ఆయన పోలి ఉండవలెననియు ఆయన కోరుకొనెను. మానవుని యొక్క యదార్థత పరీక్షింపబడెను. (ఆది 3) ఆ పరీక్షలో మొదటి జంట ఓడిపోయెను. దీనిని బట్టి దేవునికి మానవాళికి మధ్య నుండిన సహవాసము చెడిపోయెను. (ఆది 3, రోమా 5:12-21).

దేవుడు ఇవి సరిచేయవలెననియు, ఆ సహవాసమును తిరిగి కట్టువలెననియు వాగ్దానము చేసెను. (ఆది. 3:15) ఈ కార్యము తన యొక్క స్వచిత్తం వలనను తన సొంత కుమారుని ద్వారాను నెరవేర్చెను. ఈ సహవాసమును తిరిగి సంపాదించుకొనగలిగిన సామర్థ్యం మానవులకు లేదు. (రోమా 1:18-3:20).

పతనము తర్వాత దేవుడు మానవుని యొక్క సహవాసమును పునరుద్ధరించుటకు తీసుకొనిన మొదటి మెట్టు ఒడంబడిక అను అంశము. ఇది దేవుని యొక్క పిలుపుపైనను, మానవుని యొక్క మారుమనస్సు, విశ్వాసము మరియు విధేయతతో కూడిన స్పందన పైనను ఆధారపడి యున్న దేవుని ఒడంబడిక. మానవ పతనమును బట్టి దేవుని పిలుపునకు ఏవిధముగా స్పందించగలమో గ్రహించగల సామర్థ్యం లేనివారైరి. (రోమా 3:21-31; గలతీ 3). ఒడంబడికను మరచిపోయిన మానవాళిని తన సహవాసములోనికి తిరిగి తెచ్చుకొనుటకు దేవుడే మొదటి ప్రయత్నము చేయవలెను. ఈ కార్యమును ఈ క్రింది వాటి ద్వారా చేసెను.

1. క్రీస్తు చేసిన పని ద్వారా మానవులను నీతిమంతులుగా తీర్చెను. (న్యాయశాస్త్ర సంబంధమైన నీతి)

2. క్రీస్తు యొక్క పని ద్వారా మానవాళికి ఉచితముగా ఇచ్చెను. (ఆరోపింపబడిన నీతి)

3. నీతిని స్థాపించునట్లును, ఆత్మను వారి హృదయమున నివశింపచేయుట (నీతిశాస్త్ర సంబంధమైన నీతి).

4. క్రీస్తు విశ్వాసులలో ఏదేను తోటలో మానవుడు కోల్పోయిన సహవాసమునకు తిరిగి తెచ్చుట ద్వారా దేవుని స్వరూపములోనికి మార్చుట. (ఆది 1:26-27) (సహవాస సంబంధమైన నీతి).

అయినప్పటికి దేవుడు ఒడంబడిక సంబంధమైన బంధమును మానవాళి నుండి కోరుకొనెను. దేవుడు తీర్పుతీర్చును

(ఉచితముగా ఇచ్చును) మరియు సమకూర్చును, అయితే మానవులు తగిన విధముగా స్పందించవలెను మరియు ఈ క్రింది వాటి విషయంలో స్పందించుచు ఉండవలెను.

1. మారుమనస్సు
2. విశ్వాసము
3. విధేయతతో కూడిన జీవిత విధానము.
4. రక్షణలో కొనసాగుట.

గనుక నీతి అనునది ఒడంబడికతో కూడినదియు, దేవునికిని, దేవుని ఉన్నత సృష్టియైన మానవునికిని పరస్పర క్రియాశీలక కార్యమైయున్నది. ఇది దేవుని యొక్క స్వభావము పైనను క్రీస్తు ఒనర్చిన కార్యముపైనను పరిశుద్ధాత్మ బలపరచుట మీదను ఆధారపడి ఉన్నది. దీనికి ప్రతీ వ్యక్తి వ్యక్తిగతముగా నిత్యము క్రమమైన రీతిలో స్పందించవలెను.

ఈ విధానమే "విశ్వాసము ద్వారా రక్షణ" అని పిలువబడినది. ఈ విధానము సువార్తలలో బయలు పర్చబడినది. కానీ ఈ మాటలలో కాదు. ముఖ్యముగా ఇది గ్రీకు పదము. "నీతి" వివిధ పద్దతులలో నూరు పర్యాయములు పౌలు ద్వారానే ఉపయోగింపబడినది.

పౌలు, తర్ఫీదు పొందిన వాడైయుండి, (డికాయియోసుని) అను పదమును సెప్టుజింటులో హెబ్రీ భాషలో వాడునట్లు (సాదోక్) అను పదమును వాడెను. ఇది గ్రీకు సాహిత్యము నుండి వాడలేదు. గ్రీకు రచనలలో ఈ పదము దైవత్వము మరియు సామాజికత కలిగిన వాడిగా ఉన్న ఒక వ్యక్తిని గురించి చెప్పుటకు ఈ పదమును వాడుదురు. హెబ్రీ భాషలో ఒడంబడిక చేసుకొనుటకు ఉపయోగించే క్రమములో మాత్రమే ఈ విధమైన ఆలోచనలను ఉపయోగిస్తారు. యెహోవా నీతిమంతుడు, న్యాయవంతుడు, విలువలు కలిగిన వాడు. తన ప్రజలు కూడా ఆ లక్షణములను కలిగియుండాలి ఎదురుచూచి యున్నాడు. విమోచన పొందిన మానవాళి నూతన సృష్టిగా మారుతుంది. ఈ నూతనత్వం అనేది దైవ సంబంధమైన జీవిత విధానము కలిగి ఉండునట్లు నడిపిస్తుంది. రోమాన్ కేతలిక్ సంఘము నీతిమంతులుగా తీర్చబడుట పైన దృష్టి పెడుతుంది.) ఇశ్రాయేలీయులు దేవుని చేత పరిపాలింపబడుట వలన సామాజిక విలువలకు దైవ చిత్తానికి సరియైన భేదమును గురించిన అవగాహన లేదు. ఈ వ్యత్యాసము హెబ్రీ గ్రీకు భాషలలో వాడబడిన పదములు ఆంగ్లములో "జస్టిస్" (సమాజ సంబంధమైన) మరియు "రైచ్చియస్" (మత సంబంధమైన) అని తర్జుమా చేయుట ద్వారా తెలియపరచబడింది.

యేసు క్రీస్తు సువార్త (మంచి వార్త) ఏదనగా పతనమైన మానవాళి దేవుని సహవాసములోనికి తీసుకొని రాబడెను. పౌలు చేసిన వ్యత్యాసమైన ప్రకటన ఏదనగా దేవుడు యేసుక్రీస్తు ద్వారా దోష నివారణ చేసెను. ఇది తండ్రి ప్రేమ, దయ మరియు కృప ద్వారాను, కుమారుని జీవితము, మరణము, పునరుద్ధానము ద్వారాను, పరిశుద్ధాత్మ తన యొద్దకు ఆకర్షించి తన యొద్దకు లాగుకొనుట ద్వారా సంపూర్తి చేయబడెను. నీతిమంతులుగా తీర్చుట అనునది దేవుని యొక్క కార్యము. అయితే ఇది దైవ లక్షణములు కలిగి యుండుట ద్వారా ఇవ్వబడుతుంది. (అగస్టిన్ ఆలోచన రోమన్ కేతలిక్ సంఘము మారు మనసుంస పొందిన జీవితము ప్రేమ మరియు నమ్మకత్వము అవసరమని ఒక్కానించుట మీదను ప్రొటస్టెంట్స్ పునరుద్ధానము యొక్క వేదాంత పరమైన ఉద్దేశ్యమైన ఉచితముగా సువార్త ఇవ్వబడుట అనుదానిని ప్రభావితం చేస్తుంది). ప్రొటెస్టెంటివ్ సంఘమునకు "దేవుని యొక్క నీతి" అను పదము విశేషమైన కార్యము. (అనగా పతనమైన మానవాళిని దేవుడు అంగీకరించునట్లు చేయు కార్యమై యుండగ (స్థితి సంబంధమైన పవిత్రీకరణ)) కేతలిక్ సంఘమునకు పదార్థ సంబంధమైన కార్యము, దీని భావము దేవుని పోలికలోనికి రూపాంతరము చెందు కార్యము (అనుభవ సంబంధమైన అభివృద్ధితో కూడిన పవిత్రీకరణము) నిజానికి ఇది ఈ రెండు మిళితమైన కార్యము.

నా ఉద్దేశ్యములో బైబిలు అంతయు, ఆది.4: నుండి ప్రకటన 20 వరకు, దేవుడు ఏదేను తోట సహవాసమును తిరిగి నిర్మించు కార్యక్రమముల పట్టికయైయున్నది. బైబిలు భూలోకంలో దేవునికిని మానవునికి గల సహవాసంతో ఆరంభమై (ఆది 1:2) భూసంబంధమైన సహవాసంతో ముగుస్తుంది.(ప్రకటన 21:22) దేవుని యొక్క స్వరూపము, ఉద్దేశ్యము నెరవేర్చబడినది.

పై సంభాషణలు సాధనము చేయుటకు క్రింద ఇవ్వబడిన ప్రత్యేకమైన పాఠ్యభాగములను పరిశీలించుము. (క్రొన్ని గ్రీకు పదముల సముదాయము ఉదహరించబడినది)

**1. దేవుడు నీతిమంతుడు (తరచుగా దేవుడు న్యాయాధిపతిగా పిలువబడెను)**

ఎ. రోమీయులకు వ్రాసిన పత్రిక 3:26

బి. థెస్సలోనికయులకు వ్రాసిన రెండవ పత్రిక 1:5,6

సి. తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 4:8

డి. ప్రకటన గ్రంథము 16:5

**2. దేవుడు నీతిమంతుడు**

ఎ. అపోస్తులుల కార్యములు 3:14, 7:52, 22:14 (మెస్సయ్య అను బిరుదు)

బి. మత్తయి సువార్త 27:19

సి. యోహాను వ్రాసిన మొదటి పత్రిక 2:1, 29, 3:7

**3. తన సృష్టిని గూర్చిన దేవుని చిత్తము నీతియై యున్నది**

ఎ. లేవీ కాండము 19:2

బి. మత్తయి సువార్త 5:48 (5:17-20 చూడుము)

**4. దేవుడు సమకూర్చుటకును ఉత్పత్తి చేయుటకును ఉపయోగించు పద్ధతి నీతి.**

ఎ. రోమీయులకు వ్రాసిన పత్రిక 3:21-31

బి. రోమీయులకు వ్రాసిన పత్రిక 4

సి. రోమీయులకు వ్రాసిన పత్రిక 5:6-11

డి. గలతీయులకు వ్రాసిన పత్రిక 3:6-14

ఈ. దేవుని వలన ఇవ్వబడెను.

1. రోమీయులకు వ్రాసిన పత్రిక 3:24; 6:23

2. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 1:30

3. ఎఫెసీయులకు వ్రాసిన మొదటి పత్రిక 2:8,9

ఎఫ్. విశ్వాసము ద్వారా పొందుకొనెను.

1.రోమీయులకు వ్రాసిన పత్రిక 1:17, 3:22,26, 4:3,5,13 9:30 10:4,6,10

2. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 5:21

**జి. దేవుని కుమారుడు చేసిన క్రియల మూలమున**

1. రోమీయులకు వ్రాసిన పత్రిక 5:21-31

2. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 5:21

3. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 2:6-11

**5. దేవుని చిత్తము ఏదనగా ఆయనను వెంబడించువారు నీతిమంతులుగా ఉండుట.**

ఎ. మత్తయి సువార్త 5:3-48, 7:24-27

బి. రోమీయులకు వ్రాసిన పత్రిక 2:13 5:1-5 6:1-23

సి. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 6:14

డి. తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 6:11

ఈ. తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 2:22 3:16

ఎఫ్. యెహను వ్రాసిన మొదటి పత్రిక 3:7

జి. పేతురు వ్రాసిన మొదటి పత్రిక 2:24

**6. దేవుడు నీతిని ఆధారముగా చేసుకొని లోకమునకు న్యాయ తీర్పు చేయును.**

ఎ. అపోస్తులుల కార్యములు 17:31

బి. తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 4:8

నీతి అనునది దేవుని యొక్క స్వభావము. ఉచితముగా క్రీస్తుద్వారా పాపులైన మానవులకు ఇవ్వబడెను. అది ఏదనగా

1. దేవుని న్యాయవిధి.
2. దేవుడు ఇచ్చు బహుమానము.
3. క్రీస్తు యొక్క కార్యము.

ఒక క్రమ పద్ధతిలో అంతకంతకు నీతిమంతుడుగా మారవలెను. ఇది బలముతోనూ, స్థిరమైన మనస్సుతోనూ సాధించవలెను. ఇది ఆయన రెండవ రాకడలో సంపూర్తియగును. రక్షణ పొందుట ద్వారా మనము పోగొట్టుకొనిన దేవుని సహవాసమును తిరిగి పొందగలము. అయితే నీతిలో అంతకంతకు, ముఖ్యముగా దేవునిని చూడగలిగే స్థితికి చేరుట, మరణ సమయంలోనూ, ఆయన రాకడ సమయంలోనూ జరుగును.

ఇది డిక్షనరీ ఆఫ్ పాల్ అండ్ హిజ్ లెటర్స్, ఐవిపి నుండి సేకరించిన ఒక ఉదాహరణ. కాల్విన్ లూథర్ కంటే ఎక్కుకగా జ్ఞాన సంబంధమగు విషయమైన దేవుని నీతి అను ఆలోచనను బలపర్చెను. లూదర్‌కు దేవుని నీతి మానవుడు నిర్దోషి అని తీర్పు తీర్చుటను గూర్చినదై యున్నది. కాల్విన్ దేవుని నుండి నీతి మానవునికి సంక్రమించును లేదా మానవునికి ఇవ్వబడుటను నొక్కి ఒక్కానించెను. (పేజీ 834) నా ఉద్ధేశ్యము ప్రకారము విశ్వాసి యొక్క సహవాసము మూడు విధములు.

1. సువార్త అనగా ఒక వ్యక్తి (తూర్పు ప్రాంతపు సంఘం మరియు కాల్విన్ ఉద్ధేశ్యము)
2. సువార్త అనగా సత్యము (అగస్టీన్ మరియు లూథర్)
3. సువార్త అనగా మారుమనస్సు పొందిన జీవితం.(కేతలిక్ సంఘం ఉద్దేశం)

ఇవన్నియు సత్యమే మరియు ఆరోగ్యకరమైన సరియైన బైబిలు ఆధారిత క్రైస్తవ్యము నిమిత్తము వీటన్నింటిని ఒక చోట సమకూర్చవలెను. దీనిలో ఏ ఒక్క దానిని ఎక్కువ చేసినను అదే విధముగా తక్కువ చేసినను సమస్యలు ఉత్పన్నమగును.

మనము యేసును ఆహ్వానింపవలెను.

మనము సువార్తను నమ్మవలెను.

మనము క్రీస్తు పోలిక లోనికి మార్చబడవలెను.

| | | | |
|---|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి** | : | **"విశ్వాసము నుండి విశ్వాసమునకు"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | : | **"విశ్వాసము ద్వారా విశ్వాసమునకు"** |
| | **టి.ఇ.వి** | : | **"అది విశ్వాసము ద్వారానే జరుగును, ఆరంభం నుండి అంతము వరకు"** |
| | **జె.బి** | : | **"విశ్వాసము విశ్వాసములోనికి ఎలా నడిపించునో అది తెలియచేయును."** |

ఈ వాక్యము రెండు విభక్త్యార్థకమైన అవ్యయములు కలిగి యున్నది, 'ek' మరియు 'eis'. ఇవి అభివృద్ధి, లేదా మార్పు చెందుటను సూచించుచున్నది. ఇదే విధముగా నిర్మాణమును పౌలు II కొరింథీ 2:16 లోను మరియు బిచీళి మరియు eis II కొరి. 3:18లోను ఉపయోగించెను. క్రైస్తవ్యము అనగా సరియైన ప్రవర్తన కలిగి ఉండుటకు మంచి జీవిత విధానమును కలిగి ఉండునట్లు ఎదురు చూచుటను అని చెప్పుటకు ఈ మాటకు ఉపయోగించెను.

ఈ వాక్యమును అనేక విధములుగా తర్జుమా చేయవచ్చును. విలియమ్స్ కొత్త నిబంధన ఈ విధంగా తర్జుమా చేసెను."సంపూర్ణమైన విశ్వాసము లోనికి నడిపించు విశ్వాస సంబంధమైన మార్గము" దీనిలో ఉన్న ముఖ్యమైన వేదాంత పరమైన విషయములేవనగా.......

1. విశ్వాసము దేవుని నుండి కలుగును. (బయలుపరచబడెను)

2. మానవులు దానికి తగిన విధముగా స్పందింపవలెను.మరియు స్పందించుచూ ఉండవలెను.

3. విశ్వాసము దైవసంబంధమైన జీవితం జీవించుటకు నడిపించును.

ఒక విషయం మాత్రం వాస్తవం, క్రీస్తు నందు విశ్వాసమమనది ప్రాముఖ్యమైనది. (5:1 ఫిలి3:9 చూడుము.) దేవుడు ఉచితముగా ఇచ్చు రక్షణ విశ్వాసమునకు విధేయులగుట అను షరతులో కూడి యున్నది.(మార్కు 1:15 యోహాను 1:12; 3:16, అ.కా. 3:16;19; 20:21)

☐ **ఎన్.ఎ.ఎస్.బి** **"నీతిమంతుడైన మనుష్యుడు విశ్వాసము వలన జీవించును".**

**ఎన్.కె.జె.వి** **"నీతిమంతుడు విశ్వాసమూలముగా జీవించును".**

**ఎన్.ఆర్.ఎస్.వి** **"ఎవడు నీతిమంతుడై యుండునో వాడు విశ్వాసమూలముగా జీవించును."**

**జె.బి** **"నీతిమంతుడైన మనుష్యుడు విశ్వాసము ద్వారా జీవమును కనుగొనును".**

ఇది హబక్కూకు 2:4 నుండి తీసుకొనిన ఉదాహరణ. కాని ఇది మెజారిటిక్ టెక్స్ట్ నుండి కానీ సెప్టుజింటు నుండి కానీ తీసుకోనినది కాదు. పాత నిబంధన గ్రంథంలో ఫెయిత్ అను మాటకు విశాలమైన ఉదాహరణలతో కూడిన భావము విశ్వాసము, నమ్మకత్వము, యదార్థత. విశ్వాసము దేవుని నమ్మకత్వముపై ఆధారపడి ఉన్నది. (3:5,21,22,25,26) అయినప్పటికీ దేవుని యొక్క ఉచిత కృపపైన మానవులు నమ్మకముంచియున్నారని అనుటకు ఆధారము వారి విశ్వాసమే. అదే పాత నిబంధన పాఠ్యభాగము గల. 3:11 హెబ్రీ 10:38 లోను ఉదహరించిబడింది. తదుపరి పాఠ్యభాగము, రోమా. 1:18-3:20 దేవుని నీతికి వ్యతిరేకమైన వాటిని బయలు పరుస్తుంది. ఈ వాక్యములోని చివరి భాగము వ్యాఖ్యానకర్తలు ఏవిధముగా వ్యాఖ్యానించారో తెలుసుకొనటకు ఈ క్రింది పట్టిక మనకు ఉపయోగ కరము.

**1. వాగన్** : "విశ్వాసముతో ఆరంభమై విశ్వాసముతో ముగియును"

**2. హాడ్జ్** : "విశ్వాసము వలన మాత్రమే"

**3. బారెట్** : "దేని ఆధారము వలన జరగదు కాని విశ్వాసము వలన జరుగును"

**4. నాక్స్** : "విశ్వాసము ప్రథమం మరియు అంతిమం"

**5. స్టాగ్** : "నీతిమంతుడు విశ్వాసములవలన బ్రతుకును"

### ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము: 1:18-23

18దుర్నీతీ చేత సత్యమును అడ్డగించు మనుషుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీత మీదను దేవుని కోపము పరలోకమునుండి బయలుపరచబడుచున్నది.! 19ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైనదేదో అది వారి మధ్య విశదమైయున్నది. దేవుడు అది వారికి విశదపరచెను! ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు, దేవత్వమును, 20జగదుత్పత్తి మొదలుకొని సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నవి గనుక వారు నిరుత్తరులై యున్నారు. 21మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమ పరచలేదు. కృతజ్ఞతా స్తుతులు చెల్లింపనులేదు గాని తమ వాదములయందు వ్యర్థులైరి ! వారి అవివేక హృదయము అంధకార మయమాయెను. 22తాము జ్ఞానుల మని చెప్పుకొనుచూ బుద్ధిహీనులైరి. 23వారుఅక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువుల యొక్కయు, పురుగుల యొక్కయు ప్రతిమాస్వరూపములుగా మార్చిరి.

**1:18 "వారికి"** గర్ అనుపదము వచనములలో ఉన్న అంశములో ఎన్ని పర్యాయాలు వాడబడినదో గమనించండి. 16-17 మూడు పర్యాయములు, మరియు ఇప్పుడు పౌలు ప్రకటించిన సువార్తలోని మొదటి విషయాన్ని పరిచయం చేస్తుంది (1:18 -3:31) ఇది రక్షణ విషయంలో దేవుని యొక్క శక్తిని గురించి విభేదముగా మాట్లాడుచున్నది.

☐ **"దేవుని యొక్క ఉగ్రత "** వ. 18-23 పౌలు కాలములోని అన్య ప్రపంచం గురించి తెలియచేయుచున్నది. అన్య దేశాన్ని గురించిన పౌలు ఉద్దేశ్యములు యుదా సాహిత్యములో చూడగలము. (విజడమ్ ఆఫ్ సాలోమాను 13:1 - మరియు లెటర్ ఆఫ్ అగస్టీన్ 134-138) మరియు గ్రీకు రోమా నీతి సంబంధమైన రచనలలో కూడా చూడగలము.దేవుని యొక్క ప్రేమను గూర్చి చెప్పుచున్న బైబిలు దేవుని ఉగ్రతను గూర్చి కూడా మాట్లాడుచున్నది. (వ. 23-32; 2:5,8; 3:5; 4:15; 5:9; 9:22; 12:19; 13:4-5)

దేవుని యొక్క కోపము మరియు ప్రేమ మానవ సంబంధమైన లక్షణములు కలిగి యుండు దేవునికి కూడా

వున్నవి. ఇవి ఒక సత్యమును బయలు పరచుచున్నవి. అదేమనగా దేవుడు ఒక మార్గమును కలిగియున్నాడు. ఆ మార్గములోనే విశ్వాసులు స్పంధించి దేవుని యొక్క చిత్తమును ఇష్టపూర్వకముగా వ్యతిరేకించని యెడల (క్రీస్తును గురించిన సువార్త) దానికి ఫలితము ప్రస్తుతము మరియు భవిష్యత్తులోను కలుగును (2:5 చూడుము). అయినప్పటికినీ దేవుడు పగపట్టు వాడుగా చూపకూడదు. న్యాయతీర్పు చేయుట అనునది తప్పని సరిగా చేయు పనికాదు(యెషయా 28:21). ప్రేమ ఆయన లక్షణము. ద్వితి5:9-5:10 7:9 పోల్చిచూచినప్పుడు ఆయన న్యాయం మరియు దయ ఉన్నవి. అయిన్పటికినీ ప్రతి ఒక్కరు దేవునికి లెక్క ఒప్పగింపవలెను.(ప్రసంగి 12:13:14 గల. 6:7) క్రైస్తవులు కూడా తప్పని సరిగా లెక్క అప్పగించవలెను. (14:10-12) II కొరి 5:10).

☐ **"బయలు పరచబడెను"** సువార్త సత్యమును బయలు పరచిన విధముననే (వ.17) దేవుని ఉగ్రత కూడా బయలు పరచెను. మానవుడు కనుగొనిన కార్యము కాదు లేదా తర్కము కాదు.

☐ **"సత్యమును అడ్డగించు వారు"** ఇది స్వచిత్తమైన మానవుని తిరస్కారము, అజ్ఞానము కాదు అని తెలియచేస్తుంది. (వ.లు 21,32; యోహాను 3:15-21). ఈ వాక్యము యొక్క భావము 1) సత్యమును వారెరుగుదురు కాని తిరస్కరించిరి;2)వారి జీవిత విధానం వారు సత్యమును తిరస్కరించిన విషయం తెలియచేయుచున్నది. లేదా 3) వారి యొక్క జీవితము వారి మాటలు దేవుని సత్యమును ఇతరులు గ్రహించకుండా అడ్డగించినది.

### ప్రత్యేకాంశము: పౌలు రచనలలో "సత్యము"

పౌలు ఉపయోగించిన ఈ పదము మరియు దీనికి సంబంధించిన ఇతర పదములు పాత నిబంధనలోని 'ఎమెట్'కు సమానమైనది పదము, దాని భావము నమ్మకత్వము లేదా విశ్వాసము. యూదుల రచనలలో సత్యము అనునది అపనమ్మకత్వమునకు వ్యతిరేక పదముగా వాడబడినది. బహుశ దీనికి సమానమైనది "డెడ్ సీ స్క్రోల్స్" లోని " కృతజ్ఞాతార్పణ గీతములు" ఇవి ప్రత్యక్ష పరచబడిన సిద్ధాతంతములకు ఉపయోగింపబడినది.

ఎసెన్స్ అను సమాజం యొక్క సభ్యులు " విశ్వాసమునకు సాక్షులు" అయిరి.

పౌలు ఈ పదమును యేసుక్రీస్తు యొక్క సువార్తను సూచించు విధమైన పదముగా వాడెను.

1. రోమీయులకు వ్రాసిన పత్రిక 1:8,25; 2:8,20; 3:7; 15:8;
2. కొరింథీయులకు వ్రాసిన మొదటి పత్రిక 13:6
3. కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రిక 4:2; 6:7; 11:10; 13:8
4. గలతీయులకు వ్రాసిన పత్రిక 2:5,14; 5:7
5. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 1:13; 6:14
6. కోలస్సీయులకు వ్రాసిన పత్రిక 1:5,6
7. థెస్సలోనికయులకు వ్రాసిన రెండవ పత్రిక 2:10, 12, 13
8. తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 2:4; 3:15; 4:3; 6:5
9. తిమోతికి వ్రాసిన రెండవ పత్రిక 2:15,18,25; 3:7,8; 4:4;
10. తీతుకు వ్రాసిన పత్రిక 1:1, 14

పౌలు తాను మాట్లాడుచున్న మాట స్పష్టముగా వివరించుటకు ఈ పదములను వాడెను.

1. అపొస్తులలు కార్యములు 26:25
2. రోమీయులకు వ్రాసిన పత్రిక 9:1
3. కొరింథీయులకు రాసిన రెండవ పత్రిక 7:14; 12:6
4. ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక 4:25
5. ఫిలిప్పీయులకు వ్రాసిన పత్రిక 1:18

6. తిమోతికి వ్రాసిన మొదటి పత్రిక 2:7

పౌలు తన ఆలోచనలను వివరించుటకు కూడా ఈ పదములను వాడెను. కొరి 5:8 మరియు జీవిత విధానము (క్రైస్తవులందరికి) వివరించుటకు ఎఫె 4:24 , 5:9 ఫిలిప్పి 4:8 కొన్ని సందర్భములలో ఇది ఇతరుల నిమిత్తం కొరకు ఉపయోగించెను.

1. దేవుడు, రోమా 3:4 (యెహాను 3:33; 17:17 చూడుము)
2. యేసు, ఎఫె. 4:2 (యెహాను 14: 6 చూడుము)
3. అపోస్తులుల సాక్షము, తీతు 1: 13
4. పౌలు, కొరింధి 6:8

పౌలు మాత్రమే గలతీ 4:16 ఎఫె. 4:15 లో క్రియా రూపంలో (అలీతియు యొ) ఈ పదమును వాడెను. ఇది ఇక్కడ సువార్తను గురించి చెప్పుచున్నది. దీనిని గూర్చిన మిగతా సమాచారమునకు కాలింగ్ బ్రౌన్ రచించిన " ద న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూటెస్టమెంట్ థియాలజి " మూడవ భాగం పేజి 784 -902.

**1:19 "ఎందుకనగా దేవుని గూర్చి తెలియశక్యమైనదేదో అది వారి మధ్య విశదమై యున్నది. దేవుడు అది వారికి విశదపరచెను"** మానవులందరూ సృష్టి ద్వారాను (వ.20 యోబు 12: 7-10 కీర్తిన 19:1-6) ( ప్రకృతి ద్వారాను)12-15 (లేఖనాలద్వారాను) ఆలాగుననే జ్ఞానము ద్వారాను. వేదాంతములో దీనిని సాధారణ ప్రత్యక్షత అని అంటారు. ఇది సంపూర్ణమైనది కాదు. కానీ దేవుని ప్రత్యక్షత లేని వారికి ప్రత్యేకమైన ప్రత్యక్షత లేఖనాల ద్వారాను ముఖ్యముగా యేస్తుక్రీస్తు ద్వారాను కలుగుటకు ఆధారమై యున్నది. (కొల.1:15; 2:9) ("తెలియబడుట" అను మాట క్రొత్త నిబంధనలో రెండు విధములుగా ఉన్నది.) 1) దీని పాత నిబంధన ఆలోచనయైన వ్యక్తిగత సంబంధ బాంధవ్యము (అది 4:1 యిర్మియా 1:5) మరియు 2) గ్రీకు ఆలోచన ప్రకారము వ్యక్తిని గురించిన సత్యములు (వ.21). సువార్త అనునది ఆహ్వానించుటకు ఒక వ్యక్తియై యున్నది, మరియు అంగీకరించునట్లును, విశ్వసించునట్లును వ్యక్తిని గూర్చిన సమాచారమై యున్నది. ఈ వ్యాకములో ఈ రెండవ రకమైన విధానముగా వాడబడింది.

**1:20** ఈ వచనము దేవుని యొక్క మూడు సులక్షణాలను ప్రస్తావిస్తుంది.

1. దేవుని అగోచరమైన సులక్షణములు (ఆయన స్వభావము కొల. 1:15 I తిమో 1:17 హెబ్రీ 11:27 చూడుము)
2. ఆయన నిత్యమైన శక్తి (ప్రకృతి సంబంధమైన సృష్టిలో కనబడుతుంది)
3. ఆయన దైవ స్వభావం. (ఆయన క్రియల సృష్టి యొక్క క్రియలు)

□ **"జగదుత్పత్తి మొదలు కొని"** విభక్త్యార్థకరమైన అవ్యయమైన అపోస్తలో అను పదము అనిత్యమైన స్థితిని తెలియచేయుచున్నది. ఇదే విధమైన వాక్యము మార్కు 10:6; 13:19, II పేతు 3:4. అగోచరమైన దేవుడు ఇప్పుడు 1) ప్రకృతి సిద్ధమైన సృష్టిలోను (ఈ వచనము) 2.) లేఖనాలు కీర్తన 19,119; మరియు 3) చివరగా యేసులో (యెహను 14:9).

□ **"దైవ స్వభావము "** గ్రీకు సాహిత్యములోని తియొటీస్ అను పదము " దైవ సంబంధమైన గొప్పతనముగా " తర్జుమా చేయవచ్చును. ఇది ముఖ్యముగా యేసుక్రీస్తులో చూడగలము. ఆయన మాత్రమే దైవస్వరూపమును కలిగియున్నాడు.(II కొరి 4:4; హెబ్రీ 1:3) ఆయన మానవ రూపంలో ఉన్న దేవుని సంపూర్ణ ప్రత్యక్షత (కొలసి 1:19, 2:9); సువార్తను గురించిన అద్భుతమైన సత్యము ఏదనగా పతనమైన మానవాళి యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా క్రీస్తు స్వరూపమును ధరించుకొనగలరు. (హెబ్రీ 12:10; I యోహాను 3:2) మానవాళికి దేవుని స్వరూపము తిరిగి ఇవ్వబడినది. (ఆది 1:26,27) థియోస్, పేతురు 1:3,4)

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి** | **"సృష్టింపబడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడుచున్నది"** |
| **ఎన్.కె.జెవి** | **"తేటగా తెలియుచున్నది సృషింపబడిన వాటిని చూచుటవలన అర్థమౌతున్నది"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"సృష్టింపబడినవి చూచుటవలన అర్థమౌచున్నవి తెలియుచున్నవి"** |
| **టి.ఇ.వి** | **"తేటగా చూడబడుచున్నవి; దేవుడు చేసినవి చూచుట ద్వారా తెలియబడుచున్నవి"** |

ఎన్.జె.బి. నోయియో "సృష్టించబడిన వాటిని గురించి ఆలోచించుట వలన తేటపడుచున్నది". మత్తయి 15:17 మరియు కతోరఓ అనుపదముల కలయిక సంపూర్ణ జ్ఞానమును సూచించుచున్నది. దేవుడు రెండు పుస్తకములను వ్రాసి యున్నాడు. 1.ప్రకృతి 2. దైవలేఖనము. ఈ రెండును మానవ జ్ఞానమునకు అతీతమైనవికావు. మరియు మానవ స్పందనను కోరుతుంది.(జ్ఞానము 13:1-9)

**"కనుక వారు నిరుత్తరులై యున్నారు"**. ఇది నిజానికి న్యాయ సంబంధమైన సంరక్షణ లేని స్థితి. ఈ గ్రీకు పదము (ఎ ప్లస్ అపోలోజియోమై) కొత్త నిబంధనలో ఇక్కడ, 2:1లో, మాత్రమే ఉపయోగించబడింది. అ.కా. 1:18-3:20 వరకు గల వేదాంతపరమైన ఉద్దేశ్యము ఏమనగా మానవాళి తన ఆత్మీయ స్థితిని పోగొట్టుకొనుట చూపిస్తున్నదని జ్ఞాపకముంచుకొనవలెను. మానవులు తమకు కలిగిన జ్ఞానమునకు ఉత్తరవాదులు. దేవుడు మానవులను, వారు తెలుసుకొనిన విషయములకును తెలుసుకొనగలిగిన విషయములకును మాత్రమే ఉత్తరవాదులను చేస్తాడు.

**1:21 "వారు దేవుని యెరిగియుండియు"** మానవులు మతసంబంధమైన విషయాలలో ఎదుగుదలలేని వారిగా యుండిరి. లోక సంబంధమైన విషయాలలో ఎదుగుచున్నారు. ఆది.3 నుండి కూడా మానవాళి దిగజారిపోతూనే ఉన్నది. వారి జీవితములలో చీకటి విస్తరిస్తూనే ఉన్నది.

☐ "వారు ఆయనను దేవునిగా మహిమపరచలేదు, కృతజ్ఞతలు చెల్లింపనులేదు". ఇది వ.23, 24లో ఉన్న అన్యుల విగ్రహారాధన సంబంధమైన అగోర కర్మము (యిర్మీయా 2:9-13).

☐ "వారు తమ వాదముల యందు వ్యర్థులైరి. వారి అవివేక హృదయము అంధకారమాయెను" క్రొత్త నిబంధన గ్రంథము. వాలఫ్ యమ్ మోర్లి చేసిన క్రొత్త నిబంధన తర్జుమాలో "వారు వ్యర్థమైన ఆలోచనల యందు నిమగ్నమైరి, మరియు వారి అవివేక హృదయము అంధకారమైనది". మానవ మత సంబంధమైన నియమములు వారి ఆత్మసంబంధమైన తిరుగుబాటుకు, గర్వముతో కూడిన జీవితానికి గురుతులైనవి. (వ.22; కొల. 2:16-23).

ఈ రెండు క్రియా పదములను ఆవోరిస్ట్ పాసివ్ ఇండికేటివ్స్ అంటారు.

దేవుడు వారి హృదయములను మూసి వేసినందున లేదా వెలుగును వారు తిరస్కరించినందున వారి హృదయము కఠినపరచబడినందున, నిశ్చేష్టమైన స్థితి తెలియజేయు ఈ రెండు క్రియలు వారి అవివేకమునకు సరియైన స్పందనను సూచించుచున్నావా? (10:12-16; 2 రాజు 17:15; యిర్మీయా 2:5; ఎఫె. 4:17-19)?

☐ **"హృదయము"** పాత నిబంధన ఉద్దేశ్యం ప్రకారం హృదయమనగా మనిషి యావత్తు అని అర్థము. ఏది ఏమైనప్పటికిని, ఇది తరచుగా మనిషి యొక్క ఆలోచన అనుభూతిని తెలియజేసే విదానము.

**1:27 లో ఉన్నత ప్రత్యేకాంశమును చూడుము.**

| | |
|---|---|
| **☐1:22. ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి** | **"జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి".** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"జ్ఞానులమని వాదించుచు అవివేకులైరి"** |
| **టి.ఇ.వి** | **"మేము జ్ఞానులమని వారు చెప్పుదురు కాని వారు అవివేకులు".** |
| **జె.బి** | **"మేము పండితులమని ఎంతగా తమను గూర్చి తాము చెప్పుకొందురో అంతగా తెలివితక్కువ వారుగా మారుదురు".** |

☐ గ్రీకు పదము "తెలివితక్కువ వారు" అను పదము నుండి ఆంగ్లములోని అతి తెలివితక్కువ వారు అను పదము వచ్చినది. ఇక్కడ సమస్య ఏదనగా మానవాళి యొక్క గర్వమును, వారి జ్ఞానం నందు వారికుండిన నమ్మకము. (1 కొరి 1:18-31; కొల 2:8-23). ఇది ఆదికాండము 3లోని మానవ జ్ఞానము దేవుని నుండి మానవుని దూరం చేసిన విషయమును జ్ఞాపకము చేయుచున్నది. దీని భావము మానవజ్ఞానము తప్పిదమైనదని కాదుగాని అది సంపూర్ణమైనది కాదు.

1:23. దేవుడు మానవులను తన పోలికలో సృజించెను, ఇష్టపూర్వకముగా వారు అవివేకులైరి. దేవుని మహిమను ఈ క్రింది విధములైన ప్రతిమా స్వరూపములుగా మార్చిరి. (ఆది 1:26, 27; 5:1-3; 9:6)

1. చతుష్పాద జంతువులు (ఐగుప్తు)
2. ప్రకృతి శక్తులు (పర్షియా)
3. మానవ స్వరూపములోని విగ్రహములు. దేవుని పిల్లలు కూడా ఈ కార్యములు చేసిరి. (గ్రీకు, రోమ్) (ద్వితీ

4:15-24)

**పాత పాపము యొక్క క్రొత్త రూపములు**

1. ప్రకృతి సంబంధశాస్త్రము (భూదేవి):
2. ఆధునిక కాలము నాటి క్రొత్త మతాలు (భావగర్భితమైన శాస్త్రము, ఆత్మను గూర్చిన శాస్త్రము, గూఢమైన భావములు)
3. నాస్తిక మానవీయత (మార్క్సిజం, ఉటోపియనిజం, ప్రోగ్రస్సివ్ ఐడియాలిజం మరియు రాజకీయంపైనను, విద్యపైనను, ధృఢమైన విశ్వాసము)
4. సర్వవ్యాధులు నివారించదగిన మందులు (ఆరోగ్యము మరియు దీర్ఘాయువు)
5. విద్య.

☐ "మహిమ" 1:23 లోని ప్రత్యేకాంశము చూడుము.

☐ "క్షయమగు మనిషి" ఈ క్రింది ఇవ్వబడిన ప్రత్యేకాంశమును చూడుము.

**ప్రత్యేకాంశము:- పాడుచేయు, నాశనము, చెడిపోయిన (ప్తియ్‌రో).**

ఈ పదము (ప్తియ్‌రో)నకు మూలభావము నాశనము చేయు, పాడుచేయు, చెడగొట్టు. ఇది ఈ క్రింది విధముగా ఉపయోగించవచ్చు.

1. ఆర్థికసంబంధమైన నాశనము (2 కొరి. 7:2)
2. శరీర సంబంధమైన నాశనము (1 కొరి. 3:17)
3. నీతివిలువలు కల్మషపరచుట (రోమా. 1:23, 8:21, 1కొరి 15:33, 42, 50; గల. 6:8; ప్రకటన 19:2)
4. కామసంబంధముగా చెరచబడుట (2 కొరి. 11:3)
5. నిత్యనాశనము (2 పేతురు 2:12,19)
6. నాశనము చేయు మానవ ఆచారములు (కొల. 2:22; 1 కొరి. 3:17)

తరచుగా ఈ మాట వ్యతిరేకమైన ఉద్దేశ్యమును తెలియజేయు సందర్భములో వాడబడింది. (రోమా 1:23; 1 కొరి 9:25; 15:50,53) మన ప్రకృతి సంబంధమైన శరీరంలో మరియు పరలోక సంబంధమైన నిత్యము నిలుచు ఆత్మ శరీరములకు మధ్య గల వ్యతిరేక పోలికలను గమనించుము.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | క్షయమైన | × | అక్షయమైన | (1 కొరి 15:42, 50) |
| 2. | ఘనహీనమైన | × | ఘనమైన | (1 కొరి 15:43) |
| 3. | బలహీనమైన | × | బలమైన | (1 కొరి 15:43) |
| 4. | ప్రకృతి సంబంధమైన శరీరం | × | ఆత్మ సంబంధమైన శరీరం | (1కొరి 15:44) |
| 5. | మొదటి ఆదాము | × | కడపటి ఆదాము | (1 కొరి 15:45) |
| 6. | భూ సంబంధమైన స్వరూపము | × | పరలోక సంబంధమైన స్వరూపము | (1 కొరి 15:49) |

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా): పాఠ్యాంశము 1:24-25: [24]దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను. ఈ హేతువు చేత వారు తమ శరీరములను పరస్పరము అవమానపరచుకొనిరి. [25]వారు దేవుని సత్యమును, అసత్యమునకు మార్చి సృష్టికర్తకు ప్రతిగా సృష్టమును పూజించి సేవించిరి. ఆయన యుగయుగముల వరకు స్తోత్రార్హుడై యున్నాడు. ఆమెన్.**

**1:24, 26, 28 "దేవుడు వారిని అప్పగించెను"** ఇది దేవుడు ఇచ్చిన న్యాయ తీర్పులలో దారుణమైనది, బహుభయంకరమైనది, ఘోరమైనది. దేవుడు ఈ విధముగా చెప్పుచున్నాడు. వారు తమ స్వకీయ ఆలోచనలను బట్టి నడుచుకొనునట్లు నేను వారిని విడిచిపెట్టితిని. (కీర్తన 81:12; హోషే. 4:17; అ.కా. 7:42: 23-32 వరకు దేవుడు అన్య జనాంగాన్ని విడిచిపెట్టిన విధముగా (అనిత్యమైన ఉగ్రత) మరియు మత సంబంధమైన (మనలను) తిరస్కారమును

గూర్చి ప్రస్తావించుచున్నది! అన్యమత తత్వము అనునది కామ సంబంధమైన మూర్ఖత్వము మరియు సామాజిక అణచివేతకు గుర్తుగా వున్నది.

**1:24 "హృదయములు" ఈ క్రింది ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము : హృదయము**

'సెప్టుజింటు' లోను మరియు క్రొత్త నిబంధన గ్రంథములోను వాడబడిన కార్డియా అను గ్రీకు పదము (leb) అను 'హెబ్రీ' పదమును జ్ఞాపకము చేయుచున్నది. ఇది వివిధ రకములుగా ఉపయోగించబడినది. (Bauer, Arndt, Gingich & Danker, A Greek and English Lexicon పేజీ 403-404).

1. శరీర సంబంధమైన జీవితమునకు కేంద్రముగా, ఒక వ్యక్తికి ఉదాహరణగా (అపో 14:17; 2 కొరి 3:2, 3; యాకోబు 5:5)

2. ఆత్మ సంబంధమైన జీవితమునకు కేంద్రముగా (నీతి విలువలు).

ఎ) దేవుడు హృదయమును ఎరిగినవాడు (లూకా 16:15; రోమా 8:27; 1 కొరి 14:25; 1 థెస్స 2:4; ప్రకటన 2:23)

బి) మానవాళి యొక్క ఆత్మీయ జీవితమునకు ఉపయోగింపబడినది. (మత్తయి 15:18-19; 18:35; రోమా 6:17; 1 తిమో 1:5; 2 తిమో 2:22; 1 పే. 1:22).

3. మానవ ఆలోచనకు కేంద్రముగా ఉపయోగింపబడినది. (వివేకము, మత్తయి 13:15; 24:28; అపో 7:23; 16:14; 28:27; రోమా 1:21; 10:6; 16:18; 1 కొరి 4:6; ఎఫెసీ 1:18; 4:18; యాకోబు 1:26; 2 పేతురు 1:19; ప్రకటన 18:7; హృదయము మనస్సుకు పర్యాయ పదముగా వాడబడినది. 2కొరి 3:14, 15 మరియు ఫిలిప్పీ 4:7).

4. స్వచిత్తమునకు కేంద్రముగా ఉపయోగించబడినది. (స్వచిత్తము అపో 5:4; 11:23; 1 కొరి 4:5; 7:37; 2కొరి 9:7).

5. భావాలకు కేంద్రముగా ఉపయోగించబడినది. (మత్తయి 5:28; అపో 2:26, 37; 7:54; 21:13; రోమా 1:24; 2కొరి 2:4; 7:3; ఎఫెసీ 6:22; ఫిలి 1:7)

6. ఆత్మ కార్యముల యొక్క ప్రత్యేక స్థానము తెలియజేయుటకు ఉపయోగింపబడిన (రోమా 5:5; 2కొరి 1:22; గల. 4:6 (అనగా మన హృదయములలో క్రీస్తు. ఎఫె. 3:17)

7. ఇక్కడ హృదయమనునది ఒక వ్యక్తిని పూర్తిగా సూచించుటకు ఉదాహరణముగా ఉపయోగించ బడినది. (మత్తయి 22:37; ద్వితీ 6:5 ను ఉదాహరించుచున్నది) ఆలోచనలు, అభిప్రాయములు మరియు హృదయానికి ఆపాదించబడిన క్రియలు ఆ వ్యక్తి ఎటువంటివాడో తెలియజేయుచున్నవి. పాత నిబంధన ఆశ్చర్యకరమైన రీతిలో ఉపయోగించిన కొన్నిపదములు కలిగియున్నది.

ఎ) ఆది 6:6; 8:21 "దేవుడు తన హృదయంలో సంతాపం నొంది నొచ్చుకొనెను" (హోషేయ 11:8, 9 చూడుము)

బి) ద్వితీ 4:29; 6:25 "నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ ఆత్మతోను"

సి) ద్వితీ 10:16 "సున్నతి పొందని హృదయము" మరియు రోమా 2:29"

డి) యెహెజ్కేలు 18:31, 32 "ఒక నూతన హృదయము"

ఇ) యెహెజ్కేలు 36:26 "నూతన హృదయము × రాతి హృదయము"

**1:25 "సత్యమును అసత్యముగా మార్చి"** ఇది వివిధ రకములుగా అర్థం చేసుకొనవచ్చును. (1)తమను తాము దేవుళ్ళగా ఎంచుకొనుట (2 థెస్స 2:4, 11); 2) సమస్తము సృష్టించిన యెహోవాకు బదులుగా (వ. 18-23) వారు చేసిన వాటిని వారే పూజించుట - విగ్రహములు (యెషయా 44:20; యిర్మియా 13:25; 16:19) సువార్త సత్యమును మానవుడు ఖండితముగా త్రోసిపుచ్చుట (యోహాను 14:17; 1 యోహాను 2:21, 27) ప్రస్తుత సందర్భములో 2 సరియైనదిగా కనబడుచున్నది.

- ☐ "పూజించిరి మరియు సేవించిరి" మానవాళి నిత్యము దేవుళ్ళను కలిగియున్నది. మానవులందరూ ఎవరో ఒకరు ఉన్నారని, ఒక సత్యము ఉన్నదని లేదా వారికంటే ఎక్కువైనది ఏదో ఒకటి ఉన్నదని తలంచుచున్నాడు.
- ☐ " యుగముల వరకు ఆయన స్తోత్రార్హుడై యున్నాడు, ఆమేన్" పౌలు ఆయన యొక్క లక్షణములలో ఒక్కటైన

యూదుల ఆశీర్వాద వచనములు పలుకుచున్నాడు. (రోమా 9:5; 2 కొరి 11:31) పౌలు తరచుగా ఆయన ఏమి వ్రాయుచున్నాడో దానినే ప్రార్థించుచున్నాడు. (9:5; 11:36; 15:33; 16:27).

☐ "యుగముల వరకు" ఈ క్రింది ఇవ్వబడిన ప్రత్యేకాంశము చూడుము.

## ప్రత్యేకాంశము:- ఎల్లప్పుడు

యుగయుగముల వరకు (గ్రీకు భాషీయము) ఒక గ్రీకు భాషీయ వాక్యము "యుగముల వరకు" (లూకా 1:33; రోమా 1:25; 11:36; 16:27; గలతీ 1:5 1తిమోతి 1:17) ఇది హెబ్రీ పదమైన "ఓలమ్"ను జ్ఞాపకము చేయుచున్నది. రాబర్ట్ బి గ్రిడ్జ్‌స్టోన్, సినానిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్టిమెంట్ పేజి. 319-321 వరకు చూడుము. దీనికి సంబంధించిన ఇతర వాక్యములు "ఎల్లప్పుడు" (మత్తయి 21:19 , (మార్కు 11:14) (లూకా 1:55), (యోహాను 6:58); 8:35; 12:34, 13:8; 14:16; 2 కొరి 9:9) మరియు "తరతరములకు" (ఎఫెసీ 3:21) బహుశా గ్రీకు భాషీయ పదాలైన వీటి మధ్య బేధమేమియు లేనట్లు కనబడుచున్నది. (యుగములకు) తరములు అనుమాట "రబ్బీ"లు ఉపయోగించు వాక్యరణ "ది ప్లూరల్ ఆఫ్ మెజిస్టీ"లో ఉపయోగించు ఒక బహువచనం కావచ్చును లేదా అనేక తరములను గురించి చెప్పునపుడు యూదులు ఉపయోగించు ఒక అంశం కావచ్చును. లేదా "అజ్ఞానయుగము", "చెడ్డ తరము" "రాబోవు తరము" లేదా "నీతిమంతుల తరము" కావచ్చును.

☐ "ఆమెన్" ఈ క్రింది ప్రత్యేకాంశమును చూడుము.

## ప్రత్యేకాంశము : ఆమేన్

**I.** పాత నిబంధన గ్రంథము:-

ఎ) ఆమేన్ అను పదము హెబ్రీ భాషలో సత్యము (ఎమెత్) లేదా యధార్ధత (ఎమున్, ఎమునా) మరియు విశ్వాసము లేదా నమ్మకత్వము.

బి) దీని శబ్ద లక్షణములు వ్యక్తి యొక్క నిలకడైన స్థితి నుండి కలిగినది. దీనికి వ్యతిరేకమైన పదము అనిశ్చితమైన జారిపోయే (ద్వితి 28:64-67; 38:16; కీర్తన 40:2; 73:18; యిర్మియా 23:12) లేదా 'కాలుజారె' (కీర్తన 73:2) ఈ విధముగా మాటకు మాటగా ఉండేట్లు భాషాంతరము చేసిన మాటల నుండి ఉదాహరణపరమైన విశ్వాసము, నమ్మకత్వము, యదార్థత, ఆధారపడదగిన మొదలగు మాటలు వచ్చినవి. (ఆది 15:16 హబక్కుకు 2:4)

సి) ప్రత్యేకముగా ఉపయోగింపబడిన మాటలు:

1. స్తంభము — 2 రాజులు 18:16 (1తిమోతి 3:15)
2. అభయము — నిర్గమ 17:12
3. ధైర్యము — నిర్గమ 17:12
4. నిలకడైన — యెషయా 33:6; 34:5-7
5. సత్యము — 1 రాజులు 10:6; 17:24; 22:16; సామె 12:22
6. స్థిరమైన — 2 దిన 20:20 యెషయా 7:9
7. నమ్మదగిన (టోరా) — కీర్తన 119:43, 142, 151, 168

డి) పాత నిబంధన గ్రంథములో క్రియా రూపకమైన విశ్వాసమును తెలియజేయుటకు రెండు ఇతర హెబ్రీ పదములు వాడబడినవి.

1) చతక్, నమ్మకత్వము,

2) యూర, భయము, గౌరవము, ఆరాధన (ఆది 22:12)

ఇ) విశ్వాసము, నమ్మకత్వము అను ఉద్దేశ్యమును తెలియజేయు మాటల నుండి మరియొక వ్యక్తిని గూర్చి విశ్వసింపదగిన వాడు, నమ్మదగిన వాడు అని రూఢిపరచుటను తెలియ జేయుటకు ఆరాధనలో వాడబడినది. (ద్వితీ 27:15-26; నెహెమ్యా 8:6; కీర్తన 41:13; 72:19; 89:52; 106:48)

ఎఫ్) ఈ పదమునకు వేదాంత పరమైన మూలము మానవాళి యొక్క నమ్మకత్వము / నమ్మతగిన స్థితి కాదు గాని

యెహోవా యొక్క నమ్మకత్వము / నమ్మతగిన స్థితి (నిర్గ 34:6; ద్వితీ 32:4; కీర్తన 108:4; 115:1; 117:2; 138:2) పతనమైన మానవుని యొక్క ఒకే ఒక్క నిరీక్షణ దయ కలిగిన నమ్మకమైన యెహోవా యొక్క యదార్థమైన ఒడంబడిక మరియు ఆయన వాగ్ధానములు.

యెహోవాను ఎరిగిన వారందరును యెహోవా వలె ఉండవలెను (హబక్కుకు 2:4) బైబిల్ ఒక చరిత్ర మరియు మానవులలో ఆయన స్వరూపమును తిరిగి తీసుకొని వచ్చుటకు దేవుడు చేసిన కార్యముల పట్టిక. (ఆది 1:26, 27) రక్షణ దేవునితో సన్నిహిత సంబంధమును ఏర్పరచుకొనునట్లు మానవులకు సామర్ధ్యము కలిగించును. దీనికొరకే మనము సృష్టింపబడియున్నాము.

**II.** క్రొత్త నిబందన గ్రంథము:-

ఎ) ఆమేన్ అను పదము యొక్క వాడకము చెప్పబడిన మాట నమ్మదగినది అని రూఢిపరచుటకు ఆరాధన ముగింపులో వాడుట క్రొత్త నిబంధనలో సర్వసాధారణంగా జరిగినది. (1 కొరి 14:16; 2కొరి 1:20; ప్రక. 1:7; 5:14; 7:12)

బి) క్రొత్త నిబంధనలో ప్రార్ధనాంతములో ఈ పదము వాడుట సర్వసాధారణము. (రోమా 1:25; 9:5; 11:36; 16:27; గలతీ 1:5; 6:18; ఎఫె. 3:21; ఫిలి. 4:20; 2 థెస్స 3:18; 1 తిమో. 1:17; 6:16; 2 తిమో. 4:18)

సి) ప్రాముఖ్యమైన విషయాలను పరిచయం చేయుటకు యేసుక్రీస్తు మాత్రమే ఈ పదము వాడెను. (యోహానులో తరచుగా ఒకే సందర్భములో రెండు పర్యాములు వాడెను). (లూకా 4:24; 12:37; 18:17, 29; 21:32; 23:43)

సి) యేసుక్రీస్తుకు ఒక బిరుదుగా వాడబడినది. ప్రకటన 3:14. (యెషయా 65:16లో యెహోవాకు వాడబడిన బిరుదుయై యుండవచ్చు)

డి) నమ్మకత్వము, విశ్వాసము అను తలంపు గ్రీకు పదమైన పిస్టోర్, పిస్టిస్ అను గ్రీకు పదముల ద్వారా వివరించబడినది. ఇదే ఆంగ్లములో ట్రస్ట్, ఫెయిత్, బిలీవ్ అని తర్జుమా చేయబడినవి.

## ఎన్ఎఎస్‌బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యాంశము: 1:26-27

[26]అందువలన దేవుడు తుచ్ఛమైన అభిలాషలకు వారిని అప్పగించెను. వారి స్త్రీలు సహితము స్వాభావికమైన ధర్మమును విడిచి స్వాభావిక విరుద్ధమైన ధర్మమును అనుసరించిరి. [27]అటువలె పురుషులు కూడా స్త్రీ యొక్క స్వాభావికమైన ధర్మను విడిచి, పురుషులతో పురుషులు అవాచ్యమైనది చేయుచు, తమ తప్పిదమునకు తగిన ప్రతిఫలమును పొందుచు ఒకరియెడల ఒకరు కామతప్తులైరి.

**1:26-27** స్వలింగ సంపర్కం అనునది సృష్టి విషయములో దేవుని యొక్క ఆజ్ఞ నుండి తప్పిపోయి జీవించుటకు ఒక ఆధారమై యున్నది, (ఫలించుడి) ఇది పాపమును, ముఖ్యమైన సామాజిక సమస్యయై యున్నది. 1) పాత నిబంధన గ్రంథములో (లేవి 18:22, 20:13; ద్వితీ 23:18); 2) గ్రీకు-రోమా ప్రపంచంలో (1కొరి 6:9; 1 తిమోతి 1:10); మరియు 3) మనము జీవించుచున్న కాలములో.

స్వలింగ సంపర్కం అనునది పతనమైన జీవితానికి ఒక ఉదాహరణగా గుర్తింపబడినది. ఎందుకనగా ఆది 1-3 అధ్యాయములలో మానవుడు ఏవిధముగా జీవించవలెనో అనునది వివరించబడినది. మానవులు దేవుని యొక్క స్వరూపంలో నిర్మింపబడిరి. (ఆది 1:26-27; 5:1-3; 9:6) స్త్రీనిగాను, పురుషునిగాను సృజింపబడిరి. (ఆది 1:27) దేవుని యొక్క ఆజ్ఞ ఏదనగా ఫలించుడి మరియు అభివృద్ధి చెందుడి (ఆది 1:28; 9:1, 7). మానవుని యొక్క పతనము (ఆది 3) దేవుని యొక్క ప్రణాళికను, చిత్తమును భంగపరచినది. స్వలింగ సంపర్కం అనునది ఆజ్ఞ మీరినాడనుటకు స్పష్టమైన ఆధారము. అయినప్పటికినీ ఈ సందర్భములో ప్రస్తావించబడిన పాపములలో ఇది ఒక్కటి మాత్రమే కాదని తెలుసుకొనవలెను. (వచనములు 29-31) మానవులు చేయు పాపము లన్నియు మానవులు దేవునికి దూరమైపోవుటను చూపించుచున్నవి మరియు వారికి కలుగు శిక్షను తెలియజేయుచున్నవి. ప్రతివిధమైన పాపము ముఖ్యముగా జీవిత విధానానికి సంబంధించిన పాపము దేవుని దృష్టికి అసహ్యము.

## ప్రత్యేకాంశము : స్వలింగ సంపర్కము:

మానవ జీవిన విధానానికి స్వలింగ సంపర్కము ప్రత్యామ్నాయ విధానముగా అంగీకరించాలని ఆధునిక సమాజం ఒత్తిడి చేయుచున్నది. ఇది జీవితాన్ని నాశనము చేయు విధానమని దేవుడు సృష్టించిన సృష్టి విషయంలో దేవుని చిత్తానికి తగినది కాదని బైబిలు ఖండించుచున్నది.

1. ఇది ఫలించండి, అభివృద్ధి చెందుడి అను ఆది-1లోని ఆజ్ఞను మీరుచున్నది.

2. ఇది అన్యజాతి ఆరాధన మరియు వారి సామాజిక విధానము యొక్క లక్షణములు (లేవి 18:22; 20:13; రోమా 1:26, 27; మరియు యూదా 7)

3. ఇది స్వచిత్తమును కేంద్రముగా చేసుకొనిన స్వతంత్ర ఆలోచనను తెలియజేయుచున్నది. I కొరి. 6:9-10.

అయినప్పటికినీ ఈ అంశమును ముగించుటకు ముందు తిరుగుబాటుదారులైన మానవుల పట్ల దేవుని యొక్క ప్రేమ మరియు క్షమాపణను గురించిన నా ఆలోచన. క్రైస్తవులకు ఈ పాపము విషయములో మరి ముఖ్యముగా అందరము పాపులమే అని స్పష్టమైన వివరణ ఉండినందున దాని విషయంలో హేయముగాను, గర్వముగాను ఉండు అధికారము ఎవరికిని లేదు. ప్రార్థన ఆసక్తి, సాక్ష్యము మరియు దయ అనునవి ప్రచండమైన దండన విధించుట కన్న గొప్ప కార్యములు చేయగలవు. దేవుని వాక్యమునకు ఆయన ఆత్మకు అవకాశమును ఇచ్చిన యెడల అవి ఈ పాపమును ఖండించును. కామ సంబంధమైన ప్రతి పాపము, ఇది ఒకటి మాత్రమే కాక, దేవుని దృష్టికి అసహ్యమైనవి మరియు ఇవి న్యాయతీర్పుకు నడుపును. శరీర కోరికలు అనేవి (కామవాంఛ) మానవుని యొక్క క్షేమకరమైన ఆనందమయమైన సామాజిక శ్రేయస్సు నిమిత్తము దేవుడిచ్చిన బహుమతి. అయితే ఇది బహు శక్తివంతమైనది, దేవుడిచ్చిన ప్రేరేపణ కాని తిరుగుబాటుకు స్వచిత్తమును కేంద్రముగా చేసుకొని ప్రవర్తించుటకును సుఖభోగములను కోరుకొనుటకును ఏది ఏమైనను అత్యధికమైన లాభము తనకు కలుగునట్లు ప్రవర్తించునట్లు నడిపించును. (రోమా8:1-8; గలతీ 6:7-8)

**ఎన్ఎఎస్‌బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యాంశము : 1:28-32.**

[28]మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లకపోయిరి. గనుక దేవుడు భ్రష్ట మనస్సుకు వారిని అప్పగించెను. చేయరాని కార్యములు చేయుటకు సమస్తమైన [29]దుర్నీతి చేతను, లోభము చేతను, ఈర్ష్య చేతను, నిండుకొని మత్సరము, నరహత్య, కలహము, కపటము, వైరమనువాటిలో నిండుకొనినవారై కొండెగాండ్రును [30]అపవాధకులును దేవద్వేషులును హింసకులును, అహంకారులును, బింకములాడు వారును, చెడ్డవాటిని కల్పించువారును, తల్లిదండ్రులకు [31]అవిధేయులును, అవివేకులును, మాట తప్పువారును, అనురాగ రహితులును నిర్దయులునైరి. ఇట్టి కార్యములు అభ్యసించువారు మరణమునకు తగినవారు అను [32]దేవుని న్యాయవిధిని వారు బాగుగా ఎరిగి యుండియు వాటిని చేయుచున్నారు. ఇది మాత్రమే కాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు.

1:28-31 గ్రీకులో ఇది అంతయు ఒకే వాక్యము. ఇది తిరుగుబాటుచే పడిపోయిన మానవుల స్వాతంత్ర్యమునకు చిహ్నము. (రోమా 13:13; 1కొరి 5:11; 6:9; గల. 5:19-21; ఎఫె. 5:5; 1తిమో 1:10; ప్రకటన 2:8)

మానవుని యొక్క పాపము స్వతంత్రులుగా ఉనికిని కలిగిఉండుటకు ప్రయత్నించుట. నరకము ఆ ఉనికిని శాశ్వతం చేసింది. స్వాతంత్ర్యము అనునది శోకభరితమైనది. మానవులు దేవుని అవసరతను కలిగి యున్నారు, తప్పిపోయి ఉన్నారు, అల్పమైనవాడు మరియు ఆయన లేకుండా దేనిని సాధించలేడు. నిత్య నరకములోని అతి భయంకరమైన పరిస్థితి ఏదనగా దేవుని యొక్క ప్రసన్నతతో కూడిన సహవాసము లేని స్థితి.

**ప్రత్యేకాంశము:** క్రొత్త నిబంధనలోని సద్గుణములు మరియు దోషములు. క్రొత్త నిబందన గ్రంథమందు సద్గుణములు, దోషములు అనునవి సర్వసాధారణం. తరచుగా ఇవి "రబ్బీ"లు హెల్లెనీయుల పట్టికలలో కూడా కనిపించును. క్రొత్త నిబంధనలో ఈ రెండును ఒకదానికొకటి వ్యతిరేకముగా ప్రస్తావించిన సందర్భములు కలవు.

| దోషములు | సద్గుణములు |
|---|---|
| 1. పౌలురోమా 1:28-32 | -- |
| రోమా 13:13 | రోమా 2:9-21 |
| I కొరి 5:9-11 | -- |
| I కొరి 6:10 | I కొరి 6:6-9 |
| II కొరి 12:20 | II కొరి 6:4-10 |

| | | |
|---|---|---|
| | గలతీ 5:19-21 | గల. 5:22-23 |
| | ఎఫె. 4:25-32 | -- |
| | ఎఫె. 5:3-5 | -- |
| | -- | ఫిలి. 4:8-9 |
| | కొల. 3:5, 8 | కొల. 3:12-14 |
| | I తిమో. 1:9-10 | -- |
| | I తిమో. 6:4-5 | -- |
| | II తిమో. 2:22ఎ 23 | 2 తిమో. 2:22బి, 24 |
| | తీతు . 1:7; 3:3 | తీతు. 1:8-9; 3:1-2 |
| 2. యాకోబు | యాకోబు 3:15-16 | యాకోబు 3:17-18 |
| 3. పేతురు. | I పే. 4:3 | I పే. 4:7-11 |
| | II పే. 1:9 | II పే. 1:5-8 |
| 4 యోహాను | ప్రకటన 21:8 | -- |
| | ప్రకటన 22:15 | 3-- |

**1:29 "భ్రష్టమనస్సు"** పడిపోయిన మానవులు తనను తాను పూజించుకొనుటను స్వాతంత్ర్యముగా తలంచిరి. "ఏదైనను మరియు ప్రతి ఒక్కటియు "నాకే సొంతం". నిశ్చేష్ట స్థితి యొక్క గుమస్తా 1:24, 26, 28లో దేవుడిగా ఆశీనుడాయెను. అయితే ఆది 1-3తో ఈ సందర్భములో ఉన్న సంబంధములో ఇది మానవుని యొక్క జ్ఞానాధారమైన కోరిక మరియు ఇష్టము సమస్యకు కారణమైనది. మానవులు తమ సొంత కోరికలకును మరియు తమ వ్యక్తిగత స్వాతంత్ర్యములను బట్టియు బాధను ఫలితముగా అనుభవించుటకు దేవుడు తాను సృజించిన మానవులను విడిచిపెట్టెను.

- "నిండుకొనినవారై" ఇది ఖచ్చితమైన కర్మణ్యర్థక అసమాపక క్రియ. మానవులు దేనితో నిండుకొని యున్నారో, దానిపై ఆధారపడి యుండు లక్షణమును కలిగి యున్నారు. రబ్బీలు ప్రతి మానవ హృధయము నల్ల (పాపబరితమైన యడ్జర్) కుక్క మరియు తెల్ల (మంచి యడ్జర్) కుక్క వీనిలో ఏది ఎక్కువ పోషించబడుతుందో అది బహు పెద్దగా ఉంటుంది.

1:29-31 ఇవి ఫలితములు మరియు దేవుడు లేని జీవితమునకు సూచనలు. ఇవి బైబిలు యొక్క దేవునిని తిరస్కరించుటకు కోరుకొను వ్యక్తులకు చిహ్నముగా ఉన్నవి. ఇది పౌలు ఇచ్చిన పాపముల పట్టికలలో ఒక పట్టిక. (I కొరి 5:11; 6:9; IIకొరి 12:20; గల. 5:19-21; ఎఫె. 4:31; 5:3-4; కొల. 3:5-9)

**1:30 "అహంకారులు" ఈ క్రింది ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము:** పౌలు **"హూపర్"** మిశ్రమ పదములు వాడిన విధము. పౌలు గ్రీకు విభక్త్యార్థమైన "హ్యూపర్" వాడుట ద్వారా కొత్త పదములను కనిపెట్టుట యందు ప్రత్యేక ఆసక్తి కలిగి యున్నాడు. హ్యూపర్ అనగా "పైన" లేదా "మీద" వీటిని షష్టి విభక్తి (వల్ల, తో, చేత)తో వాడినపుడు దాని భావము "దాని తరుపున" లేదా "దానితో" అను భావము వచ్చును. "పెరి" వలె (II కొరి 2:23; II థెస్స 2:1) వలె చుట్టూ లేదా గురించి అను భావము కూడా వచ్చును. ఇది ద్వితీయ విభక్తిగా వాడినపుడు దీని భావము "పైన", "మీద" "ఆవల" అను భావము వచ్చును. (A.T. Robertson, A grammer of the New Testament in the light of Historical research పే. 625-633 చూడుము). పౌలు ఈ పదములను ఉచ్చరించాలని తలంచినపుడు అతడు విభక్త్యర్థకమైన మిశ్రమ పదములను ఉపయోగించే వాడు. ఈ క్రింద ఇవ్వబడినవి పౌలు మిశ్రమ పదాలలో ఉపయోగించిన ప్రత్యేక విభక్త్యర్థకమైన పదములు.

ఎ. హాపక్స్ లిగోమినన్ (క్రొత్త నిబంధనలో ఒకే ఒక పర్యాయము వాడబడింది.)

1. హూపిరక్మోస్, వయసు మించిపోవుట, I కొరి. 7:36
2. హూపిరాక్సనో, బహుగా అభివృద్ధి పొందుట, II థెస్స. 1:3

3. హూపిర్‌బయినో, అతిక్రమించుట, I థెస్స. 4:6

4. హూపిరికియినా, ఆవల, II కొరి. 10:16

5. హూపిరిక్టియినా, దాటి వెళ్లుట, II కొరి. 10:14

6. హూపరింటుగ్‌కానో, బ్రతిమాలుకొనుట, రోమా 8:26

7. హూపిర్నికావో, అత్యధిక విజయము, రోమా 8:37

8. హూపిర్‌ప్లియోనాజో, అత్యధికముగా విస్తరించుట, I తిమోతి1:14

9. హూపిరు ప్సో, అత్యధికముగా హెచ్చించుట, ఫిలి. 2:9

10. హూపిర్ ప్రొనియో, ఎక్కువ వానిగా ఎంచుకొనుట, రోమా 12:3

బి. "పౌలు వ్రాతలలో మాత్రమే ఉపయోగించబడిన పదములు.

1. హూపిరయ్‌రొమయ్, తనను తాను హెచ్చించుకొనుట, II కొరి. 12:7; II థెస్స. 2:4

2. హూపిర్ బల్లొన్టోస్, విశేషముగా; II కొరి. 11:23; (ఇక్కడ క్రియా విశేషణము కాని 2 కొరింథి 3:10; 9:14; ఎఫెసీ 1:19; 2:7; 3:19లో క్రియ)

3. హూపిర్ బోలే, శక్తికి మించిన, బలాధిక్యము, రోమా 7:13; I కొరింథి 12:31; II కొరి. 1:8; 4:7, 17; 22:7; గల. 1:13;

4. హూపిరిక్పెరిసావు, లెక్కకు మంచి, అత్యధికముగా, ఎఫె. 3:20, II థెస్స 3:10; 5:13;

5. హూపిర్లియన్, శ్రేష్టమైన లేదా ఉన్నతమైన II కొరి. 11:5; 12:11;

6. హూపిరోకి, ఔన్నత్యము, శ్రేష్టమైన I కొరి. 2:1; I తిమో. 2:2;

7. హూపిర్ పెరిస్సియో, బహు విస్తారము, రోమా 5:20 (మధ్య భాగ భావము విస్తారమైన, పొంగిపొర్లుట II కొరి. 7:4)

సి. పౌలు ఉపయోగించిన పదములు మరియు అప్పుడప్పుడు ఇతర క్రొత్త నిబంధ రచయితలు వాడిన పదములు.

1. హూపిరనో, అందరికంటె, అన్నింటికంటే హెచ్చుగా, ఎఫె. 1:21; 4:10 మరియు హెబ్రీ 9:5

2. హూపిరికో, శ్రేష్టమైన, ఉన్నతమైన, రోమా 13:1; ఫిలి. 2:3; 3:8; 4:7; I పే. 2:13;

3. హూపిరీ ఫనాస్, అహంకారము, గర్వము, రోమా 1:30; II తిమో 3:2; మరియు లూకా. 1:51; యాకోబు 4:6; I పే. 5:5.

పౌలు గొప్ప ఉద్రేకము కలిగిన వ్యక్తి. వ్యక్తులు గాని, క్రియలు గాని మంచివియైన యెడల అవి అతని దృష్టికి చాలా మంచిది, చెడ్డవియైన యెడల అవి చాలా చెడ్డవి. ఈ విభక్త్యర్థమైన పదము, పాపమును గూర్చియు, అతని వ్యక్తిత్వమును గూర్చియు, క్రీస్తును గూర్చియు పౌలుకు కలిగిన సర్వోన్నతమైన ఆలోచనలను తెలియజెప్పుటకు దారితీసినవి.

**1.32 "ఇట్టి కార్యములను అభ్యసించువారు మరణమునకు తగినవారు".** ఈ మాటలు మోషే ధర్మశాస్త్రమును గుర్తు చేయుచున్నవి. ఇది రోమా 6:16, 21, 23; 8:6, 13లో వివరించబడింది. మరణము దేవుని చిత్తమునకును, దేవుడిచ్చు జీవమునకును విరుద్ధము (యెహె 18:32; 1తిమో 2:4; 2పేతురు 3:9)

☐ ఇది మాత్రమే గాక వాటిని అభ్యసించు వారితో సంతోషముగా సమ్మతించుచున్నారు. వ్యసనము సహవాసమును కోరుతుంది. పతనమైన మానవుడు ఇతరుల పాపములను సాకుగా ఉపయోగిస్తాడు, "ప్రతి వాడును ఈలాగుననే చేయుచుండెను". వారి పాపములను బట్టి వారి యొక్క జీవిత విధానమును గుర్తించవచ్చును.

## చర్చింపదగిన ప్రశ్నలు:

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిల్ మరియు పరిశుద్ధాత్మ దేవుడు ఈ వ్యాఖ్యానమునకు ప్రాముఖ్యమైన వ్యక్తులు. ఇతరులు మిమ్ములను విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

ఈ పుస్తకములోని ఈ భాగములో వున్న ముఖ్యమైన విషయాలను గూర్చి ఆలోచింపజేయుటకు ఈ చర్చింపదగిన ప్రశ్నలు మీకు యివ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గానీ ఇవే ఆలోచనలు కావు.

1. పౌలు రోమా సంఘమునకు ఈ పత్రిక ఎందుకు వ్రాసెను?
2. రోమా పత్రిక క్రైస్తవులకు ఎందువలన ముఖ్యమైన వేదాంతపరమైన పుస్తకము?
3. 1:18-3:20 వరకు మీ సొంత విషయ సూచికను వ్రాయుము.
4. సువార్త ఎన్నడును విననివారు క్రీస్తును విశ్వసించనందున విడిచి పెట్టబడుదురా?
5. సాధారణ ప్రత్యక్షత మరియు ప్రత్యేక ప్రత్యక్షతకు మధ్య బేధమును వివరింపుము?
6. దేవుడు లేకుండా మానవ జీవితములు ఏవిధంగా ఉండునో వివరింపుము?
7. వచనములు 24-27 స్వలింగ సంపర్కమును గూర్చి చెప్పుచున్నవా?

**రోమా పత్రిక 2**

| ప్రస్తుత తర్జుమా యొక్క పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్.[4]<br>నీతి యుక్తమైన దేవుని న్యాయ తీర్పు | ఎన్.కె.జె.వి<br>దేవుని నీతి యుక్త మైన తీర్పు | ఎన్.ఆర్.ఎస్.వి<br>న్యాయ తీర్పులో యూదులు | టి.ఇ.వి<br>దేవుని న్యాయ తీర్పు | జె.బి<br>యూదులకు ఉగ్రత నుండి మినహాయింపు |
| 2:1-6 | 2:1-16 | 2:1-11 | 2:1-16 | 2:1-11 |
| యూదులు మరియు ధర్మశాస్త్రము | యూదులు అన్యుల వలె దోషులు | న్యాయ తీర్పుకు మూలము | యూదులు మరియు ధర్మశాస్త్రం | ధర్మశాస్త్రం వారిని రక్షింపలేదు |
| | | 2:12-16 | | 2:12-16 |
| 2:17-3:8 | 2:17-24 | 2:17-24 | 2:17-24 | 2:17-24 |
| | సున్నతి లేని వారు | సున్నతి లేని వారు | సున్నతి వారిని రక్షింపలేదు | సున్నతి వారిని రక్షింపలేదు |
| | 25:25-29 | 2:25-29 | 2:25-29 | 2:25-29 |

**అధ్యయన చక్రము మూడు (పే 8 చూడుము)**

**పేరాగ్రాఫ్ స్థాయిలో ప్రథమ రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.**

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిల్‌ను గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిల్, పరిశుద్ధాత్మ దేవుడు ఈ వ్యాఖ్యానమునకు ప్రాముఖ్యమైన వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

అధ్యాయమును ఒకే ఒక్క ప్రయత్నంలో చదువుము. విషయాలను కనుగొనుము. నీవు గుర్తించిన విషయమును పై తర్జుమాలతో సరిచూడుము. విభాగింపబడుట దైవావేశము వలన జరిగినది కాదు. కాని ప్రథమ రచయిత యొక్క హృదయాన్ని గ్రహించుటకు ఇది తాళము వంటిది.

1. మొదటి విభాగము
2. రెండవ విభాగము
3. మూడవ విభాగము

**4. ఇతరములు**

**రోమా 2:1-3:20ను గూర్చిన కాలానుగుణ ఆలోచనలు.**

ఎ. రెండు, మూడు అధ్యాయములు 1:18లో ఆరంభమైన పాఠ్యభాగమును ముగిస్తుంది. ఈ భాగము ఈ క్రింది విషయాలను ప్రస్తావించుచున్నది.

1. మానవాళి దేవుని సహవాసము నుండి వెడలిపోవుట;

2. పాపము విషయములో దేవుని న్యాయతీర్పు.

3.క్రీస్తు నందు వ్యక్తిగతముగా విశ్వాసముంచి, మారుమనస్సు పొందుట ద్వారా మానవుడు దేవుని నీతిని కోరుకొనుట.

బి. రెండవ అధ్యాయములో దేవుని న్యాయతీర్పును గూర్చిన 7 నియమాలు కలవు.

1. వ.2 సత్యమును గురించి

2. వచనము 5. స్వతహాగా ఆర్జించిన దోషము.

3. వచనము 6 మరియు 7 క్రియలననుసరించి

4. వచనము 11. మనుషులను గౌరవించేవారు.

6. వచనము 13. జీవన విధానము.

7. వచనము 16. మనుష్యుల హృదయాంతరంగంలోని రహస్యములు.

8. వచనము 17-89 ప్రత్యేకమైఎన జనముల సమూహములు లేవు.

సి. 2:1-17 వచనములు ఎవరికి వ్రాయబడినవి అను విషయమై వ్యాఖ్యాన కర్తల మధ్య వాగ్వానము కలదు. ది.2-12-1929 యూదులను గురించి మాట్లాడుచున్నదనునది ఖండితము. 1-17 ఇద్దరి నిమిత్తం, సెనేక అను సామాజిక విలువలు కలిగిన అన్యమతస్తులను గురించి మరియు యూదు రాజ్యం (మోషే ధర్మశాస్త్రము) గూర్చి మాట్లాడుచున్నది.

డి. 1:18-21 పౌలు మానవులు సృష్టిని పరిశీలించుట వలన దేవుని తెలుసుకొనగలరని రూఢిపర్చు చున్నాడు. 2:14-15లో పౌలు మనుష్యులందరునూ దేవుడు ఇచ్చిన జ్ఞానమును అంతరంగంలో కలిగియున్నారని రూఢి పర్చుచున్నాడు. ఈ రెండు సాక్ష్యములు, సృష్టి మరియు జ్ఞానము దేవుడు మానవులను శిక్షించుటకు ఆధారములు, పాత నిబంధన మరియు సువార్తను వినుటకు అవకాశం లేని వారికి కూడా ఇది వర్తిస్తుంది. మానవులు దీనికి బాధ్యులు ఎందుకనగా వారికి కలిగిన గొప్ప వెలుగునకు తగినవిధముగా వారు జీవించలేదు.

## భాషీయం మరియు వాక్యము పఠనము

### ఎన్ఎఎస్బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 2:1-11

[1]కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైననూ సరే నిరుత్తరుడవై యున్నావు, మీలో తీర్పు తీర్చు ప్రతివాడును,
దేని విషయంలో ఎదుటివానికి తీర్పు తీర్చుచున్నావో, దాని విషయంలో నీవే నేరస్తుడవని తీర్పు తీర్చుచున్నావు; ఏలయనగా
తీర్పు తీర్చు నీవును, అట్టి కార్యములనే చేయుచున్నావు. [2]అట్టి కార్యములు చేయువారి మీద దేవుని తీర్పు సత్యమును
అనుసరించినదే అని యెరుగుదుము. [3]అట్టి కార్యములు చేయువారికి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవు దేవుని తీర్పు
తప్పించుకొందువని అనుకొందువా? [4]లేదా, దేవుని అనుగ్రహము మారుమనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నదని
యెరుగక, ఆయన అనుగ్రహైశ్వర్యమును, సహనమును, దీర్ఘశాంతమును తృణీకరించుదువా? [5]నీ కాఠిన్యమును
మార్పుపొందని నీ హృదయమును అనుసరించి, ఉగ్రత దినమందు, అనగా దేవుని న్యాయమైన తీర్పు బయలుపరచబడు
దినమందు నీకు నీవే ఉగ్రతను సమకూర్చుకొనుచున్నావు. [6]ఆయన ప్రతివానికి వాని వాని క్రియల చొప్పున ప్రతిఫలమిచ్చును.
[7]సత్క్రియను ఓపికగా చేయుచూ, మహిమను ఘనతను అక్షయతను వెదుకువారికి నిత్య జీవమునిచ్చును. [8,9]అయితే
భేదములు పుట్టించి సత్యమునకు లోబడక దుర్నీతికి లోబడువారి మీదికి దేవుని ఉగ్రతయు, రౌద్రమును వచ్చును.
దుష్కార్యము చేయు ప్రతి మనుష్యుని ఆత్మకు మొదటి యూదునికి గ్రీసు దేశస్తునికి కూడా శ్రమయు వేదనయు కలుగును.
[10]సత్క్రియ చేయు ప్రతివానికి, మొదట యూదునికి గ్రీసు దేశస్తునికి కూడా మహిమయు, ఘనతయు సమాధానము
కలుగును. [11]దేవునికి పక్షపాతము లేదు.

**2.1 ఎన్.ఎ.ఎస్.బి "కాబట్టి తీర్పు తీర్చు మనుష్యుడా, నీవెవడవైననూ సరే నిరత్తురుడవై యున్నావు"**

**ఎన్.కె.జె.వి "కాబట్టి తీర్పు తీర్చు ఓ మనుష్యుడా, నీవెవడవైనను సరే నిరత్తురుడవై యున్నావు".**

**ఎన్.ఆర్.ఎస్.వి "నీవు ఇతరులకు తీర్పు తీర్చిన యెడల, నీవెవడవైననూ సరే నిరత్తురుడవై యున్నావు."**

**టి.ఇ.వి. "నీకు క్షమాపణ ఏ మాత్రమును లేదు, నీవెవడవైనను సరే ఇతరులకు తీర్పు తీర్చు మనుష్యుడా!"**

**జె.బి. "నీవెవడవైనను సరే, నీవు ఇతరులకు తీర్చిన యెడల నిరత్తురడవై యున్నావు."**

వివరంగా చెప్పాలంటే ఇక్కడ చట్టపరమైన కాపుదల లేదు (1:20). మొట్టమొదట ఇది దాని ప్రాముఖ్యతను హెచ్చించుటకు గ్రీకు వాక్యములో ఉంచబడినది. 1-6 స్వనీతిపరులైన యూదా శాస్త్రులను మరియు గ్రీకు నీతి శాస్త్రమును భోదించు వారిని గూర్చి చెప్పుచుండినట్లు కన్పించుచున్నది. ఇతరులకు న్యాయ తీర్పు చేయుట ద్వారా వారికి వారే దండన విధించుకొన్నారు.

**2:2 "మనమెరుగుదుము"** ఇది క్రైస్తవులను చూచించుచుండినట్లు కన్పడు చుండినప్పటికినీ ఇది తోటి యూదులను సూచిస్తున్న ఒక సర్వనామము. వ.2-4లో పౌలు సాధారణంగా ఉపయోగించు సాంకేతిక విధానమైన ప్రశ్న, జవాబు పద్ధతి, "దూషణము" నకు వచ్చియున్నాడు. ఇది ఒక ఆక్షేపణమునుపయోగించుట ద్వారా సత్యమును తెలియజేయుట. గ్రీకు తత్వ శాస్త్రజ్ఞులతో సహా హబక్కూక్కు, మలాకి, మరియు "రబ్బీ"లు ఉపయోగించారు.

"మన మెరుగుదుము" అను మాట రోమా పత్రికలో అనేక పర్యాయములు వాడబడింది. (2:2; 3:19; 7:14; 8:22, 28). మొదటి అధ్యాయములో కనబడుచున్న దుర్నీతి పరులైన అన్యులవలె కాక తన భాధను వినుచున్న వారికి కొంత దేవుని గూర్చిన కొంత జ్ఞానమున్నదని ఆరోపించుచున్నాడు.

☐ **"దేవుని న్యాయతీర్పు"** దేవుని న్యాయ తీర్పును గూర్చిన సత్యము విషయంలో బైబిలు చాలా ఖండితముగా మాటలాడుచున్నది. ప్రతి మానవుడు దేవుడు తనకిచ్చిన జీవితం విషయంలో దేవునికి లెక్క ఒప్పజెప్పవలెను. (వ. 5-9; మత్త. 25:31-46; ప్రక. 20:11-15). క్రైస్తవులు సహా క్రీస్తు ఎదుట నిలువబడవలెను. (14:10-12; I కొరి 5:10)

**2:3** వ్యాకరణ రూపములోనున్న పౌలు అలంకార సంబంధమైన ప్రశ్న "లేదు" అను జవాబును ఎదురు చూపింది.

☐ **"నీవు అనుకొందువా"?** ఇది గ్రీకు క్రియ లాగిజోమాయ్. పౌలు తరచుగా ఉపయోగిస్తాడు. (రోమా. 2:3, 26: 3:28; 4:3, 4, 5, 6, 8, 9, 11, 22,23, 24, 6:11; 8:18, 36; 9:8; 14:14; గల. 3:6; మరియు 10 పర్యాయములు 1, 2 కొరి, పత్రికలోను, రెండు పర్యాయములు ఫిలిప్పి పత్రికలోను ప్రస్తావించబడింది.) 4:3 మరియు 8:18లోని నోట్స్ చూడుము.

☐ **"ఓ మనుష్యుడా"** వ.1లో ఉన్న భాషీయమునకు సమానము. 9:2లో ఇది యూదులను సూచించుచున్నది.

2:4 ఇది కూడ గ్రీకు భాషలో ఒక ప్రశ్న.

☐ **"ఆయన మహా అనుగ్రహైశ్చర్యమును, సహనమును, దీర్ఘశాంతమును"**

మానవులు దేవుని కృప, దయ, సహనమును పొరపాటుగా అర్థము చేసుకొని మారు మనస్సు పొందుటకు బదులుగా పాపము చేయుటకు అవకాశము కొఱకు వెదుకుచున్నారు. (2 పే. 3:9)

పౌలు తరచుగా దేవునికి ఆరోపించదగిన లక్షణాలను, ఐశ్వర్యముగా పోల్చుచున్నాడు. 9:23; 11:33; కోలొ. 1:27; ఎఫే. 1:7; 18; 2:4, 7; 3:8; 16; ఫిలి. 4:19).

☐ **"మారు మనస్సు పొందుటకు నిన్ను ప్రేరేపించుచున్నది"** దేవుని చేసుకొనిన విశ్వాసము - ఒడంబడిక సంబంధమైన సహవాసమునకు మారు మనస్సు చాలా ప్రాముఖ్యమైనది. (మత్త. 3:2; 4:17; మార్కు.1:15; 6:2; లూకా. 13:3,5; అ.కా.2:38; 3:16,19; 20:21). మారు మనస్సు అను మాటకు వాడబడిన హెబ్రీ పదమునకు భావము "క్రియలలో మార్పు, అయితే గ్రీకు పదము యొక్క భావము మారు మనస్సులో మార్పు". మారు మనస్సు అనగా ఒక వ్యక్తి తనను కేంద్రముగా చేసుకొని జీవించు జీవితము నుండి దేవుడెరిగిన, దేవుని చేత నడిపింపబడు జీవితమును జీవించుటకు ఇష్టపడుట. దీని భావము వ్యక్తిగత చిత్తము నుండి బానిసత్వము నుండి తిరుగుట. సాధారణంగా ఇది నూతన వైఖరి, ప్రస్తుత ప్రపంచీకరణ వైపుకు దృష్టి మళ్ళించుట, నూతన యజమాని వైపు తిరుగుట. మారు మనస్సు అనునది దేవుని స్వరూపములో సృష్టించబడిన మానవుల పట్ల దేవుని చిత్తము. (యెహేస్కేలు

18:21, 23, 32 మరియు 2పే.3:9)

మారు మనస్సు అను పదానికి నిబంధనలో వాడబడిన గ్రీకు పదాలు 2 కొరి. 7:8-12 (1) లూపియో, "శోకము" లేక "విచారము" వ.8 (రెండు పర్యాయములు) వ.9 (మూడు పర్యాయములు) వ.10 (రెండు పర్యాయములు) 11; (2) "మిటామిలోమాయె", "చింత" లేక "భద్రత" లేని, వ.8 (రెండు పర్యాయములు) 9; మరియు (3) మిటానోయియా, "మారు మనస్సు, లేక "మనసుకు వ్యతిరేకం". దీనికి వ్యతిరేకం అబద్ధపు మారు మనస్సు (మిటామిలోమాయె) (యూదా ఇస్కరియోతు, మత్త.27:3; ఏశావు.హెబ్రీ 12:16-17) వ్యతిరేకం నిజమైన మారు మనస్సు.

మారు మనస్సు అనునది వేదాంత పరంగా ఈ క్రింది వాటితో జోడించబడింది. (1) క్రొత్త నిబంధన షరతులపై యేసు ప్రసంగము. (మత్త. 4:17; మార్కు. 1:15; లూకా.13:3, 5). (2) అ.కా గ్రంథములోని అపోస్తలుల ప్రసంగము. (కెరిగ్మా, అ.కా 3:16, 19; 20:21). (3) దేవుని సార్వభౌమత్వము బహుమతిగా ఇచ్చుట. (అ.కా. 5:31; 11:18 మరియు 2 తిమో) మరియు (4) నాశనము (2పే. 3:9) మారు మనస్సు ఇష్టా అయిష్టాల మీద ఆధారపడి ఎన్నుకొనునది కాదు.

## ప్రత్యేకాంశము: మారు మనస్సు

మారు మనస్సు (విశ్వాసముతో సహితము) ఒడంబడిక కాపాడబడుటకు, పాత క్రొత్త నిబంధనల ఫలితము పొందుటకు అవసరము. (1రా. 8:47; 8:48, యెహె. 14:6; 18:30; యోవేలు. 2:12-13; జెక. 1:3-4).

1. బాప్తిస్మమిచ్చు యోహాను (మత్త. 3:2; మార్కు 1:4; లూకా. 3:3, 8).

2. యేసు (మత్త. 4:17; మారు. 1:15; 2:17; లూకా. 5:32; 13:3,5; 15:7; 17:3).

3. పేతురు (అ.కా. 2:38; 3:9; 8:22; 11:18; 2పే. 3:9).

4. పౌలు (అ.కా. 13:24; 17:30; 20:21; 26:20; రోమా. 2:4, 2కొరి. 2:9-10).

అయితే మారు మనస్సు అనగానేమి? అనగా దుఃఖ పడుటయా? కొంత కాలము పాపము చేయక మానుటయా? ఈ ఆలోచనను గూర్చిన వివిధ రకాలైన ఉద్దేశ్యములను తెలుసుకొనుటకు సరియైన అధ్యాయము 2కొరి. 7:8-11. ఇక్కడ ఒక దానితో మరియొక దానికి సంబంధము కలిగియుండియు, వ్యత్యాసమైనవియూనైన మూడు గ్రీకు పదములు వాడబడినవి.

1. "దుఃఖము" (లుపీ, వ.8 (రెండు పర్యాయములు), వ. 9 (మూడు పర్యాయములు) వ. 10 (రెండు పర్యాయములు) వ.11.) అనగా శోకము లేక వ్యాకులము మరియు వేదాంత పరంగా తటస్థంగా ఉండే స్థితిని తెలియజేయు రీతిలో వాడబడింది.

2. **"మారు మనస్సు"** (మితానోయియో) వ. 9,10 చూడుము ఇది వేరొక మనస్సు అను పదముల మిశ్రమ పదము. దీని భావము నూతన మనస్సు, నూతన ఆలోచన, జీవితమును గూర్చియు, దేవుని గూర్చియు నూతన ఉద్దేశ్యము. ఇది నిజమైన మారు మనస్సు.

3. **"పశ్చాత్తాపము"** (మితామిలోమాయ్) వ.8 (రెండు పర్యాయములు) ఇది వేరొక మనస్సు మరియు భద్రత అను పదముల మిశ్రమము. యూదా ఇస్కరియోతు విషయములోను మత్తయి 27:3 మరియు ఏశావు విషయములోను, హెబ్రీ 12:16-17లో ఈ పదము వాడబడింది. ఇది వారి క్రియలను బట్టి కాక వారి క్రియల ఫలితమును బట్టి విచారించుట అను భావము ఇస్తుంది.

మారు మనస్సు మరియు విశ్వాసము అనునవి ఒడంబడిక నిలుచుటకు కార్యములై ఉన్నవి. (మార్కు.1:5 అ.కా.2:38, 41 3:16, 19; 20:21). కొన్ని వాక్యములు దేవుడు మారు మనస్సును ఇచ్చునను భావమునిచ్చుచున్నవి. (అ.కా. 5:31, 11:18, 2తిమో. 2:25). కాని అనేక ఇతర వాక్యములు దేవుడు ఉచితముగా ఇచ్చు రక్షణ పొందుటకు ఒడంబడికకు ఆధారమైన మానవ స్పందన అని తెలియజేయుచున్నవి. దీని పూర్తి భావమును తెలుసుకొనుటకు హెబ్రీ మరియు గ్రీకు భాషలలో వాడబడిన పదముల భావమును జ్ఞాపకముంచుకొనవలసిన ఆవశ్యకత ఉన్నది. హెబ్రీ భాషలో ఈ పదము యొక్క భావము "క్రియలలో మార్పు". గ్రీకు భాష ప్రకారము "మనస్సులో మార్పు. మార్పు పొందిన వ్యక్తి నూతన మనస్సు, నూతన హృదయం పొందును. అతడు వ్యత్యాసమైన రీతిలో ఆలోచించును, జీవించును. దీనిలో "నాకేమి లాభము" అని ఆలోచింపక ఇప్పుడు "దేవుని యొక్క చిత్తమేమి?" అని ఆలోచించును. మారు మనస్సు పూర్తిగా పాపరహితుడగుటకు వాడిపోవుట అనునది కేవలము ఒక యాధృచ్ఛికముగా కలుగు భావము కాదు.

కాని విశ్వాసిని నానాటికి పరిశుద్ధునిగా రూపాంతరము చెందించు పరిశుద్ధునితో నూతన సహవాసము.

**2:5-9** ఈ వచనములు (1) పతనమైపోయిన మానవుని మొండితనము మరియు (2) దేవుని యొక్క ఉగ్రత మరియు న్యాయ తీర్పు.

**2:5 "మొండితనము"** ఇశ్రాయేలీయులు ఇట్టి వారుగా ఈ క్రింది వచనములలో ప్రస్తావించబడిరి. నిర్గ. 32:9; 33:3,5; 34:9 ద్వితి. 9:6, 13, 27.

- ☐ **"హృదయము" 1:24లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము.**

- ☐ **"ఉగ్రత కాలమందు"** పాత నిబంధన గ్రంథములో ఇది ప్రభు దినముగా పిలువబడినవి. (యోవేలు, ఆమోసు చూడుము). ఇది న్యాయ తీర్పు జరిగే దినమును గురించిన తలంపు లేక విశ్వాసుల పునరుద్ధాన దినము. మానవుడు దేవుడు బహుమతిగా ఇచ్చిన జీవితమును గూర్చి లెక్క ఒప్పచెప్పవలెను. (మత్త. 25:31-46 ప్రక. 20:11-15).

ఇది పాపులు తమకు తామే ("నీవు మరియు నీ కొరకు") ఉగ్రతను పోగుచేసుకొన్నారను విషయము గమనించుము. దేవుడు ఏదో ఒక దినమున వారు పోగుచేసుకొనిన ఉగ్రత సంపూర్ణమగుటకును ఆధారముగా ఉండుటకును అంగీకరించును.

దేవుని వివరించుటకు ఉపయోగించు మానవ సంబంధమైన పదములకు సంబంధముండిన పదమైన ఉగ్రత దేవునికి ఇవ్వబడింది! దేవుడు నిత్యుడు, పరిశుద్ధుడు మరియు ఆత్మయైయున్నాడు. మానవులు అనిత్యులు, పాప భరితమైన వారు మరియు శారీరకమైన వారు. దేవుడు స్వాభావికముగా ఆగ్రహము కలిగిన వారి వలె కోపపడు వాడు కాదు. బైబిల్‌లు ఆయనను పాపులను ప్రేమించువారిగాను, వారు మారుమనస్సు పొందవలెనని కోరువాడు గాను చూపిస్తుంది. అయితే మానవుల తిరుగుబాటునకు తగిన విధంగా వ్యతిరేకత ప్రణాళిక బద్దముగా కలిగిన వారని తెలియచేయుచున్నది. దేవుడు స్వయంభవుడు; స్వయంగా పాపమును స్వీకరించును మరియు మన పాపముల విషయంలో మనమే భాద్యులము.

దేవుని ఉగ్రతను గూర్చి వేరొక ఆలోచన బైబిల్‌లో ఇది అశాశ్వతమైనదియు మరియు అంత్య కాలమునకు సంబంధించినదియునై యున్నది. (1:24, 26, 28 అనిత్యమైన), భవిష్యత్‌కు సంబంధించిన (2:5-8) ప్రభు దినము (న్యాయ తీర్పు చేయు దినము) అనునది ఇశ్రాయేలు ప్రవక్తలు వారి కాలములో మారు మనస్సు పొందుడని వారికిచ్చిన ఒక హెచ్చరిక కనుక వారి భవిష్యత్ ఆశీర్వాద కరముగా ఉంటుంది, న్యాయ తీర్పు ఉండదు. (ద్వితి. 27-28). పాత ఆధారము చేసుకొని కడవరి కాలములో వారి భవిష్యత్ పైన దృష్టి పెట్టేవారు.

**2:6** ఇది కీర్తన 62:12 నుండి తీసుకొనిన ఒక ఉదాహరణ మానవులు వారి క్రియలకు వారే భాద్యులనియు వాటికి దేవునికి లెక్క ఒప్ప చెప్పవలసిన భాద్యత ఉన్నదనునది సార్వత్రిక నియమము (యోబు. 34:11, సామె 24:12). ప్రసంగి 12:14 యిర్మి 17:10; 32:19 మత్త. 16:27 25:31-46 రోమా 2:6; 14:12 1 కొరి. 3:8 గల. 6:7-110 2తిమో.4:14; 1పే. 1:17 ప్రక. 2:23, 20:12 22:12) విశ్వాసులు కూడా వారి జీవితమును గూర్చియు క్రీస్తును వారు సేవించిన విధానమును గూర్చి లెక్క ఒప్పచెప్పవలెను. (2కొరి. 5:10) విశ్వాసులు వారి క్రియల వలన రక్షింపబడలేదు కాని క్రియలు చేయునిమిత్తం రక్షింపబడిరి. (ఎఫెసీ 2:8-10 (ముఖ్యముగా 2:14-26); యాకోబు మరియు 1 యోహాను).

**2:7 "ఎవరో వారికి"** 7వ లో చెప్పబడిన వారికి 8వ చెప్పబడిన వారికి వ్యత్యాసమున్నది. ("అయితే ఎవరో వారికి")

| | |
|---|---|
| ☐ **"ఎన్.ఎ.ఎస్.బి.** | **"ఎవరు సత్‌క్రియను నిలకడగా చేయుచు మహిమకు, ఘనతను అక్షయతను వెదకుదురో వారికి; నిత్య జీవము".** |
| **ఎన్.కె.జె.వి.** | **"నిత్య జీవము ఓపికతో మంచి కార్యములకు చేయుచు మహిమను, ఘనతయు, అక్షయతను వెదకు వారికి"** |
| **ఎన్ఆర్ఎస్‌వి.** | **"ఎవరు ఓపికతో సత్ కార్యములు చేయుచు మహిమను ఘనతను, అక్షయతను వెదుకుదురో వారికి, ఆయన నిత్యజీవము ఇచ్చును".** |
| **టి.ఇ.వి.** | **"కొందరు మంచి కార్యములు చేయుచు ఉందురు మరియు మహిమను, ఘనతను, అక్షయతను వెదుకుదురు; వారికి దేవుడు నిత్యజీవము నిచ్చును"** |
| **జె.బి.** | **"ఎవరు కీర్తి మరియు ఘనతను అక్షయతను వెదకుచు నిత్యము మంచి కార్యములు లేదా సత్ క్రియలు చేయుదురో వారికి నిత్యజీవమిచ్చును.** |

ఇది కొర్నేలి వంటి ప్రజలను సూచిస్తుంది. (అ.పో.10:34, 35) ఈ పాఠ్యభాగము నీతి సంబంధ క్రియలను గూర్చి చెప్పుచున్నది. (మానవ ప్రయత్నము వలన సంపాదించు నీతి), అయితే ఇది రోమా పత్రిక యందలి ముఖ్యమైన అంశమునకు వ్యతిరేకంగా నిలుచును. వ. 1-16గాని వ. 1-11గాని ఒక పేరాగ్రాఫ్ అను విషయమును జ్ఞాపకముంచుకొనుము. వేదాంతపరమైన విషయము ఏదనగా దేవుడు వ్యక్తులను గౌరవించేవారు కాదు. (వ.11) మరియు అందరును పాపం చేసిరి (వ.12) ప్రజలు వారికి కలిగిన వెలుగుకు తగిన విధముగా, జీవించిన యెడల (అన్యులకైన సాధారణ ప్రత్యక్షత, యూదుల కొరకైన ప్రత్యేక ప్రత్యక్షత 10:5 చూడుము) అప్పుడు వారు దేవుడికి అనుకూలమైన వారగుదురు. ఏమైనప్పటికిని, 3:9, 18, 23 యొక్క సారాంశము ఎవరును ఎప్పుడును కలిగి యుండలేదు, పొందను లేరు! విశ్వాసి యొక్క మార్పు పొందిన దైవ సంబంధమైన జీవితము అతని నిశ్చయతకు ఆరంభ విశ్వాస స్పందనకు సాదృశ్యము గాను, గురుతుగా ఉండును. మార్పు పొందిక జీవితము హృదయంలో దేవుని ఆత్మ నివసించుచున్నాడనుటకు ఆధారం (వ. 10, 13 మత్త 7; ఎఫెసీ 2:8-10 యాకోబు 2:14-26 1 యోహాను).

**ప్రత్యేకాంశము చూడుము: స్థిరపడబడవలసిన అవస్యకత 8:25**

☐ **"నిత్యజీవము"** ఇది యోహాను రచనలలోని వాక్య లక్షణము మరియు మితముగా సమదృక్పథ సువార్తలలో మాత్రమే వాడబడినది. పౌలు ఈ వాక్యమును దానియేలు 12:2 నుండి తీసుకొని ఉండవచ్చును (తీతు. 1:2: 3:7), అక్కడ నూతన యుగ సంబంధమైన జీవితము, దేవుని సహవాసములో జీవితము పునరుద్ధాన సంబంధమైన జీవితము సూచించుచున్నది. మొట్టమొదటగా దీనిని గల.6:8 లో ఉపయోగించెను. రోమా పత్రికలోని సిద్ధాంత సంబంధమైన భాగములో ఇది ఒక సాధారణ అంశము (2:7; 5:21; 6:22, 23) ఇది కాపరి పత్రికలలో అనేక పర్యాయములు కనబడును (1 తిమో. 1:16; తీతు. 1:2; 3:7).

| | |
|---|---|
| **2:8 ఎన్.ఎ.ఎస్.బి.** | **"సొంత సుఖమును ఆశించువారు"** |
| **ఎన్.కె.జె.వి., ఎన్.ఆర్.ఎస్.వి.** | **"స్వార్థమును కలిగినవారు"** |
| **టి.ఇ.వి.** | **"ఇతరులు స్వార్థపరులు"** |
| **ఎన్.జె.బి.** | **"అసూయపరులైన వారు"** |

ఈ పదమునకు అసలైన భావము "కిరాయికి పని" (తోబిత్ 2:11 చూడుము). లోవా మరియు నిడ, గ్రీకు ఇంగ్లీషు నిఘంటువు, వాల్యూమ్ 2, పేజీ 104లో ఈ పదము యొక్క రెండు విధములైన ఉపయోగములు పొందుపరచబడినవి.

1. **"స్వార్థపూరితమైన కోరిక"** : రోమా 2:8ని ఉపయోగిస్తూ "ఇతరులకంటే ముఖ్యుడిగా ఉండాలని కోరుతూ" ఈ సందర్భమునకు సరిపోవునదిగా గుర్తించెను.

2. **"విరోధము"**, ఫిలిప్పీ 1:17ను ఉపయోగిస్తూ తర్జుమా సౌకర్యము నిమిత్తము "పోటీ"గా గుర్తించెను (2 కొరిం 12:20, గలతీ 5:20, ఫిలిప్పీ : 2:3, యాకోబు 3:14,16).

**"సత్యమునకు లోబడక"** : సత్యము (అలెతియ) అను పదము హెబ్రీ భాషలో సత్యము, నమ్మకత్వము అను భావము వచ్చునట్లు వాడబడెను. ఈ సందర్భములో ఇది నీతి విలువలను గూర్చినదైయున్నది. జ్ఞాన సంబంధమైనది కాదు. ప్రత్యకాంశము చూడుము. 1:18లో ఉన్న పౌలు రచనలలోని సత్యము

**2:9 "ప్రతి మనుష్యుని ఆత్మకు"** పౌలు "పస్" అను గ్రీకు పదమును ఉపయోగించెను. ఇది "అందరూ" లేదా "ప్రతి ఒక్కరు" అని తర్జుమా చేయబడెను. తరచుగా రోమా పత్రిక ఆరంభ అధ్యాయములలో చెడు వార్త (మానవులు తప్పిపోవుట, పక్షపాతము లేని న్యాయ తీర్పు) మరియు శుభవార్త (దేవుని ఉచిత రక్షణ, మారు మనస్సు పొంది విశ్వాసముంచిన వారికి క్రీస్తులో సంపూర్ణ క్షమాపణ అందరికి అను భావమును తెలియచేయుచుండెను.)

ఈ సందర్భములో సార్వత్రిక న్యాయ తీర్పు మరియు దాని ద్వారా కలుగు ఫలితమును ఖండితముగా సూచించుచున్నది. ఈ సత్యము నీతిమంతుల మరియు దుష్టుల పునరుత్థానమును కోరుచున్నది. (దానియేలు 12:2, యోహాను 5:28-29, అపొ॥ 24:15).

వ 6-11. అయితే అప్పుడు 8,9వ న్యాయ తీర్పు లేదా దోషులను సూచించుటకు మూలమైన వచనములు.

**2:9-10 : "మొదట యూదులు".** ఇది ప్రాధాన్యత తెలియచేయుటకు మరలా ప్రస్తావించబడినది. మొదట యూదులకు అవకాశము ఎందుకనగా వారు దేవుని ప్రత్యక్షతను పొంది యున్నారు. (1:16 మత్తయి 10:6, 15:24, యోహాను 4:22, అపొ॥ 2:36, 13:46). అయితే న్యాయ తీర్పులో కూడా వారు మొదట నిలుతురు (9-11 చూడుము). ఎందుకనగా వారికి

దేవుని వాగ్ధానం ఉన్నది (9:4-5 చూడుము).

**2:11**

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** | **"దేవునికి పక్షపాతం లేదు"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"దేవుడు పక్షపాతం చూపడు"** |
| **టి.ఇ.వి.** | **"దేవుడు ఒకే ప్రమాణంతో తీర్పు చేయును"** |
| **ఎన్.జె.బి.** | **"దేవునికి స్వాభిమానం అనునది లేదు"** |

నిజానికి ఖచ్చితముగా చెప్పవలెననిన దీని భావము "ముఖము పైకెత్తుట". ఇది పాత నిబంధనలోని న్యాయ శాస్త్ర సంబంధమైన ఉదాహరణ (లేవీ. 19:15, ద్వితీ॥ 10:17, 2దిన 19:7, అపొ॥ 10:34, గలతీ 2:6, ఎఫెసీ 6:9, కొల 3:25, 1పేతురు 1:17). ఎవరికి న్యాయ తీర్పు జరిగించుచుండెనో ముందుగా ఎరిగినయెడల దాని విషయంలో పక్షపాతం చూపుటకు అవకాశం ఉండును. కనుక న్యాయాధిపతిగా తన యెదుట నిలువబడిన వానియొక్క ముఖమును పైకెత్తుటకుకాదు.

**ప్రత్యేకాంశము : వంశానుక్రమము**

**1. పరిచయం :**

(ఎ). తాను నివశించే సమాజంలో పతనమైపోయిన మానవులున్నారనునది సార్వత్రిక అంగీకారము. ఇది మానవాళి యొక్క స్వార్థపూరిత ఆలోచన. ఇతరుల లేని, ప్రమేయం లేకుండా తాను మాత్రమే మేలు పొందాలని ఆలోచిస్తున్నారు. వంశ వ్యవస్థ అనునది అనేక మార్గాలలో ఇది అధునాత విపరీత ఆలోచన, జాతి, మతం అనునది (తెగ) ప్రాచీన కాలం నాటి ఉద్దేశము. (బి) జాతీయత అనునది బాబేలు గోపురం వద్ద ఆరంభమైనది (ఆది 11). ఇది నిజానికి వంశముల ఆరంభానికి కారణమైన నోవాహు ముగ్గురు కుమారులకు సంబంధించినది (ఆది 10). ఏది ఏమైనను మానవులందరూ ఒకే మూలము నుండి వచ్చినారనునది స్పష్టము (ఆది 1-3, అపొ 17:24-26). (సి) వంశము అనునది అనేక పూర్వాలోచనలలో ఒకటి. కొన్ని ఇతరములు (1) విద్యా సంబంధమైన పనికిమాలిన ఆలోచనలు (2) సామాజిక ఆర్థిక సంబంధమైన దురహంకారములు (3) స్వనీతి సంబంధమైన మత నియమములు (4) మూర్ఖమైన రాజకీయ నేర్పరితనం.

**2. బైబిల్ సంబంధమైన మూల పదార్థం**

1. మానవులు స్త్రీ మరియు పురుషుడు దేవుని యొక్క స్వరూపములోను, పోలికలోను సృజింపబడిరి. అందునుబట్టి వీరు ప్రత్యేకమైన వారు. అంతేకాక ఇది వారియొక్క వ్యక్తిగత సామర్థ్యము మరియు గౌరవమును తెలియచేస్తుంది. ఆది 1:27, యోహాను 3:16.

2. ఆది 1:11-25 - వారు తమకిష్టము వచ్చినట్లు అను పదము 10 సార్లు వాడబడినది. ఇది వంశసంబంధమైన ఏర్పాటు వాదమును తెలియ చేయుచున్నది. ఏమైనప్పటికిని ఇది జంతువులకు, మొక్కలకు మాత్రమే కానీ మానవులకు మాత్రం కాదని ఈ సందర్భం తెలియచేయుచున్నది.

3. ఆది 9:18-27 - ఇది వంశ సంబంధమైన ప్రభుత్వమును తెలియ చేయుచున్నది. దేవుడు కనానును శపించలేదను విషయమును జ్ఞాపకముంచుకొనవలెను. ఈ ప్రమాణమును/శాపమును దేవుడు స్థిర పరచాడని పరిశుద్ధ గ్రంథము ఎన్నడూ నమోదు చేయలేదు. ఒకవేళ ఆయన చేసియున్ననూ ఇది నల్లజాతిపై ప్రభావం చూపదు. కానాను, పాలస్తీనాను స్వాధీనపరచుకొనిన వారికి మూలపురుషుడు మరియు ఐగుప్తు గోడపై వున్న కళలులో ఉన్నవారు నల్లవారు కారని చూపిస్తున్నాయి.

4. యెహోషువా 9:23 - ఒక జాతి వేరే జాతివారికి సేవ చేస్తుందని నిరూపించుటకు ఇది వాడబడెను. ఎలాగైతేనేమి ఈ సందర్భములో యూదుల వలె గిబియోనీయులు అదే జాతి సంతతివారై యున్నారు.

5. ఎజ్రా 9-10 మరియు నెహెమ్యా 13 - ఇది తరచుగా జాతి విధానంలో వాడబడెను. కానీ ఈ సందర్భము వివాహాలు ఖండింపబడింది జాతిని బట్టికాదని (వారును అదే నోవహు కుమారుని నుండి వచ్చినవారు ఆది 10), కాని మతపరమైన కారణాల బట్టియేనని చూపుతుంది.

బి.క్రొత్త నిబంధన

1. సువార్తలు

ఎ) యూదులకు మరియు సమరయులకు మధ్యనున్న ద్వేషాన్ని యేసు అనేక నిదర్శనాలలో ఉపయోగించెను. అది జాతి వివక్ష ద్వేషం సరియైనది కాదని చూపుతుంది.

(1) మంచి సమరయుని ఉపమానం (లూకా 10: 25-37)

(2) బావి వద్ద స్త్రీ (యోహాను 4)

(3) కృతజ్ఞుడైన కుష్ఠువాడు (లూకా 17:7-19)

బి)సువార్త మానవాళి అందరికి

(1) యోహాను 3:16

(2) లూకా 24:46-57

(3) హెబ్రీ 2:9

(4) ప్రకటన 14:6

సి)రాజ్యము మానవాళినందరిని కలుపుకొనును

(5) లూకా 13:29

(6) ప్రకటన 5

2. అపొస్తలలు కార్యములు

ఎ.దేవుని సార్వత్రిక ప్రేమ మరియు సువార్త యొక్క సార్వత్రికమైన సందేశంపై అపొ॥కా॥ 10వ అధ్యాయము ఒక నిర్ధిష్టమైన భాగము.

బి.అపొ॥కా॥ 11వ అధ్యాయములో పేతురు అతని కార్యముల నిమిత్తమై ఎదుర్కొనబడు మరియు అపొ॥కా॥ 15లో యెరుషలేము నియమావళి సభ్యులు కలుసుకుని ఒక పరిష్కారానికి వచ్చేవరకు ఈ సమస్య పరిష్కరింపబడలేదు. మొదటి శతాబ్దపు యూదులకు మరియు అన్యులకు మధ్య సంఘర్షణ చాలా తీవ్రమైనది.

3. పౌలు

సి. క్రీస్తులో అడ్డుగోడలు లేవు.

(1) గలతీ 3:26-28

(2)ఎఫెసీ 2:11-22

(3)కొలస్సీ 3:11

డి. దేవుడు వ్యక్తులను బట్టి గౌరవించువాడు కాదు.

(1) రోమా 2:11

(2)ఎఫెసీ 6:9

4. పేతురు మరియు యాకోబు

ఎ. దేవుడు వ్యక్తులను బట్టి గౌరవించువాడు కాదు.

బి. దేవుడు పక్షపాతం చూపించడు గనుక ఆయన ప్రజలు చూపించకూడదు. యాకోబు 2:1

5. యోహాను

ఎ. విశ్వాసుల బాధ్యతపై బలమైన వాగ్మూలాలలో ఒకటి 1యోహాను 4:20లో కనుగొనగలము.

**III..** ముగింపు

ఎ. జాతివివక్షత విషయంలో ఏరకమైన అనాలోచిత భావం దేవుని పిల్లలకు సరియైనది కాదు. 1964లో న్యూమెక్సికోలోని గ్లోరియెటలో క్రైస్తవ జీవిత ఆదేశము కొరకు హెన్లీ బార్నెట్టె పలికిన మాట ఇక్కడ ఇవ్వబడెను.

"జాతి వివక్షత అనునది సత్య విరుద్ధమైనది. ఎందుకనగా అది బైబిల్‌కు మరియు క్రైస్తవ్యానికి సంబంధించినది కాదు. ఇది శాస్త్రపరమైనది కాదని ప్రస్తావించకూడదు''.

బి. క్రైస్తవులు క్రీస్తును పోలిన వారి ప్రేమను, క్షమాపణను మరియు అవగాహనను నశించుపోతున్న లోకమునకు చూపించుటకు ఈ సమస్య అవకాశమిస్తుంది. ఈ విషయంలో క్రైస్తవుల తిరస్కృతి పరిణితి లేని స్థితిని చూపిస్తుంది మరియు విశ్వాసుల విశ్వాసము, నమ్మకము మరియు ఎదుగుదలల అభివృద్ధిని తగ్గించుటకు దుష్టుడైన వానికి ఒక అవకాశము వంటిది. నశించిపోయిన ప్రజలు క్రీస్తు యొద్దకు రావడానికి ఇది ఒక అడ్డుగోడవలె పని చేస్తుంది.

సి. నేనేమి చేయగలను? ("జాతి సంబంధాలు" అను పేరుగలిగిన క్రైస్తవ జీవిత ఆదేశమను కరపత్రము నుండి ఈ భాగము తీయబడెను.)

**"వ్యక్తిగత స్థాయి పై"**

-- జాతి వివక్షతతో కలిసివున్న సమస్యలను పరిష్కరించడంలో నీ వ్యక్తిగత బాధ్యతను అంగీకరించుము.

-- ఇతర జాతి వారితో కలిసి ప్రార్థించుట, బైబిల్ ధ్యానము మరియు సహవాసముల ద్వారా నీ జీవితములో జాతి వివక్ష అనాలోచనలను వదిలించుకొనుటకు ప్రయాసపడుము.

-- జాతి ద్వేషం సవాలు చేయునప్పుడు వాటిని రేకెత్తించేవారు వున్నచోట ప్రత్యేకించి, జాతిని గుర్చిన నీ ధృఢ నమ్మకాలను కనపరచుము.

**"కుటుంబ జీవితంలో"**

-- ఇతర జాతులపై మంచి దృక్పథాలను అభివృద్ధి పరచుటలో కూటము ప్రభావ ప్రాముఖ్యతను గుర్తించుము.

-- ఇంటి బయట జాతి విషయాలను గూర్చి తలిదండ్రులు మరియు పిల్లలు వినిన దానిని బట్టి వారితో మాట్లాడుటను బట్టి క్రైస్తవ దృక్పథాలను అభివృద్ధి చేయుటకు వెదకుము.

-- ఇతర జాతివారితో సంబంధం కలిగియుండుటకు తల్లిదండ్రులు ఒక క్రైస్తవ మాదిరిని ఏర్పాటు చేయుటకు జాగ్రత్తపడాలి.

-- జాతి వివక్ష విధానాలు దాటి కుటుంబ స్నేహాలను తయారు చేయుటకు అవకాశాలను వెదకాలి.

**"నీ సంఘంలో"**

-- జాతికి సంబంధించిన లేఖన సత్యాన్ని బోధించి ప్రసంగించుట చేత సంఘ సమాజాన్ని సమాజమంతటికి ఒక మాదిరిని ఏర్పాటు చేయుటకు పురికొల్పబడుతుంది.

-- సంఘము ద్వారా ఆరాధన, సహవాసము మరియు ప్రార్థనా విధానాలు అందరికీ చెందునట్లు చూడుము. క్రొత్త నిబంధన సంఘము కూడా ఏవిధమైన అడ్డుగోడలను ఆచరించలేదు (ఎఫెసీ 2:11-22, గలతీ 3:26-29).

**"అనుదిన జీవితంలో"**

-- లోకములోని అన్ని జాతి బేధములను జయించుటకు పనిచేసే వారికి సహాయపడుము.

-- సమాన హక్కులను, అవకాశాలను కాపాడే అన్నిరకాల సమాజ సంస్థల ద్వారా పని చేయుము. జాతి వివక్షత సమస్య ఎదుర్కొనబడాలి గానీ ప్రజలు కాదని గుర్తించుకొనుము. అవగాహనను ప్రోత్సహించుట మన గురియై యున్నది. చెడును సృష్టించుట కాదు.

-- ఇది జ్ఞానమైనదిగా అగుపడినయెడల జాతి సంబంధాలను పెంచుటలో ప్రత్యేకమైన పనుల కొరకు మరియు సార్వత్రిక ప్రజా విద్య కొరకు సమాజంలో సంబంధాల దృక్పథం ప్రారంభించు వుద్దేశ్యంతో సంబంధిత పౌరులతో ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయుము.

-- జాతి న్యాయములను వృద్ధి చేయు చట్టములు జారీచేసే విషయములో మరియు రాజకీయ లాభాల కొరకు అనాలోచనలను వృద్ధిచేయు వారిని అడ్డుకొనుటకు చట్టమును మరియు చట్టసభలను బలపర్చుము.

-- భేదాలు లేకుండా అమలు చేయుటకు చర్యలు అమలు చేయు అధికారులను పొగడుము.

-- హింస నుండి త్రప్పుకుని మరియు బేధాలను వృద్ధి చేయు వారి చేతుల్లో చట్ట నిర్మాణముల సాధ్యాలు కాకుండ జాగ్రత్తపడునట్లు ఒక క్రైస్తవ పౌరునిగా ప్రతిదానిని సాధ్యపరుస్తూ చట్ట గౌరవమును వృద్ధి చేయుము.

-- మానవ సంబంధాలన్నింటిలో క్రీస్తు మనస్సును మరియు స్వభావమును మాదిరిగా చేయుము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) లేఖన భాగం 2: 12-26**

**12.ధర్మశాస్త్రము లేక పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు; ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రాను సారంగా తీర్పునొందుదురు.।**

**13. ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు గాని ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే నీతిమంతులుగా ఎంచబడుదురు.। 14. ధర్మశాస్త్రం లేని అన్యజనులు స్వాభావికంగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలనుచేసిన పక్షమున, వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టన్నారు.। 15. అట్టివారి మనస్సాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒకదాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రానుసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు.। 16. దేవుడు నా సువార్త ప్రకారము యేసు క్రీస్తు ద్వారా మనుష్యుల రహస్యములను విమర్శించు దినమందు (ఈలాగు జరుగును)**

**2:12 "ధర్మశాస్త్రము లేక పాపము చేసినవారందరు"** పాత నిబంధన లేక సువార్త మానవాళి అందరికి తెలియపరచకపోయినను దేవుడు వారినందరిని బాధ్యులను చేయును. ప్రజలందరు సృష్టి నుండి దేవుని గూర్చిన జ్ఞానాన్ని (19-20, కీర్తనలు 19:1-6) మరియు ఒక స్వాభావికమైన నైతిక జ్ఞానాన్ని (2:4-15) కల్గియున్నారు. అందరును వారు కల్గియున్న వెలుగును ఇష్టపూర్వకంగా అతిక్రమించుటయే విషాదము. (1:21-23, 3:9, 19, 23, 11:32, గలతీ 3:22)

**"ధర్మశాస్త్రము" :** "ధర్మశాస్త్రమను" పదముతో ఆర్టికల్ లేదు. ఈ వ్యాకరణ నిర్మాణము సాధారణంగా నామవాచకపు స్వభావమును నొక్కి చెప్పుచున్నది. ఎలాగైతేనేమి రోమా పత్రికలో పౌలు ధర్మశాస్త్రమును వివిధ వేరువేరు విషయాలకు సూచించాడు. 1. రోమా ధర్మశాస్త్రము, 2. మోషే ధర్మ శాస్త్రము లేక 3. సామాన్య పద్ధతిలో మానవుల సంఘపు విలువల అంశము. ఏదో సందర్భము తెలియపరచాలి కానీ ఆర్టికల్ కాదు. మానవులందరి హృదయాలలో దేవునిని గూర్చిన ఆయన స్వభావ సిద్ధమైన ప్రత్యక్షతన గూర్చిన కొంత జ్ఞానం కల్గియుండాలని ఈ సందర్భము తెల్పుచున్నది (15వ).

**2:13 ధర్మశాస్త్రము వినువారు దేవుని దృష్టికి నీతిమంతులు కారు**

యూదామత బోధ వాడుకలో వినువారు అను పదాన్ని తోరా యొక్క మత బోధ ఆశ్రమ విద్యార్థుల యొక్క ఒక ప్రత్యేక విధానాన్ని కల్గి యున్నది. క్రొత్త నిబంధన వ్రాసినవారు కొయినే గ్రీకులో వ్రాసిన హెబ్రీ రచయితలు. అందుచేత ఆ పద విశ్లేషణ సబ్జెక్ట్‌తో ప్రారంభం కావాలి కానీ గ్రీకు నిఘంటువుతో కాదు.

**న్యాయము లేక తీర్పు తీర్చబడుట (దాని అన్ని రూపాలలో కైకే)** అను ఈ పదము పౌలు వేదాంతానికి ఒక కీలకమైన పదము (3:4, 20, 24, 26, 28, 30, 4:2,5, 5:1,9, 6:7, 8:30,33). "న్యాయము", "న్యాయతీర్పు", "తీర్పు తీర్చబడుట" "సరియైన" మరియు నీతి అను అన్ని పదాలు "డికాయోస్" అను గ్రీకు పదము నుండి వచ్చినవి. నీతి అను ప్రత్యేక అంశము చూడుము : 1:7లో హెబ్రూలో (సడాగ్) అను పదము పొడవైన నిలువైన కొలమానము చూపుచున్నది.

(15 నుండి 20 అడుగులు) సూచిస్తుంది. అది గోడలు, కంచెలు, కట్టడాలను కొలుచుటకు ఉపయోగిస్తారు. దేవుని యొక్క తీర్పు విలువను తెల్పుటకు అలంకార రూప ఉపయోగమాయెను. పాత రచనలలో ఆ పదముకు రెండు ఆలోచనలుండెను. 1. క్రీస్తులో విశ్వాసము ద్వారా దేవుని స్వంత నీతి పాప మానవాళికి ఒక ఉచిత వరముగా ఇవ్వబడెను. ఇవి తరచుగా ఆపాదించబడిన నీతి లేక న్యాయ స్వభావ నీతిని పిలువబడుతుంది. విశ్వాసము చేత నీతిమంతునిగా చేయుట అను పౌలు ప్రసిద్ధి అంశమునకు ఇది మూలము. 2. దేవుని స్వారూప్యములోనికి (ఆది 1:26-27) లేక వేరే విధానంలో పెట్టుటకు, క్రీస్తు స్వారూప్యములోనికి వచ్చుటకు పాప మానవాళిని పునరుద్ధరించు దేవుని కార్యమైయున్నది. (మత్తయి 7:24, లూకా 8:21, 11:28, యోహాను 13:17, యాకోబు 1:22-23,24) ల వలె ఈ వచనం విశ్వాసులు వినేవారుగా మాత్రమే కాక జీవించువారుగా వుండాలని కోరుకొనుచున్నది. ఆపాదించబడిన నీతి జీవితంలో ఫలితాన్ని ఇవ్వాలి. దేవుడు పాపులను క్షమించి, వారిని మారుస్తున్నాడు. పౌలు ఉపయోగించిన విధానము రక్త సంబంధమును, నైతికమైనదియునైయున్నది. మానవులకు క్రొత్త నిబంధన, ఒక చట్ట సంబంధమైన స్థానాన్ని ఇస్తుంది. కానీ దైవిక జీవిత విధానాన్ని కోరుకుంటుంది. అది ఉచితమైనది. కానీ ఖరీదైనది.

**"ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువారే"**

ఒక నూతన విధేయత జీవన విధానాన్ని దేవుడు కోరుకొనుచున్నారని లేవీ 18:5 మత్తయి 7:24-27, లూకా 8:21, 11:28, యోహాను 13:17, యాకోబు 1:22-27, 2:14-28,) అనేక విధాలుగా ఈ అంశము వినువాడు చేయాలి అను అర్థమిచ్చు "క్షమ" అను హెబ్రూ పదమును అనుకరిస్తుంది. (ద్వితీయో 5:1, 6:4, 20:3, 27:9, 9:10)

**2:14**

**ఎ.ఎన్.బి. ధర్మశాస్త్రము లేని అన్యజనులు ధర్మశాస్త్ర సంబంధ క్రియలను సహజసిద్ధంగా చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను తమకు తామే ధర్మశాస్త్రమై యున్నారు.**

**ఎన్.కె.జె.వి. ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికంగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను తమకు తామే ధర్మశాస్త్రమై యున్నారు.**

**ఎన్.ఆర్.ఎస్.వి. అన్యజనులు ధర్మశాస్త్రము కలిగియుండునప్పుడు సహజంగా ధర్మశాస్త్ర సంబంధమైన అవసరతలను కల్గియున్నవారు ధర్మశాస్త్రము కల్గిలేకపోయిన తమకు తామే ధర్మశాస్త్రమై యున్నారు.**

**టి.ఇ.వి. ధర్మశాస్త్రము లేని అన్యజనులు వారి స్వచిత్తమును బట్టి ధర్మశాస్త్రము ఆజ్ఞాపించిన దానిని చేస్తున్నారు. వారికి ధర్మశాస్త్రము లేకపోయినను తమకు తామే ధర్మశాస్త్రమై యున్నారు.**

**జె.బి. ఉదాహరణకు ధర్మశాస్త్రమును ఎప్పుడు వినని అన్యజనులు ధర్మశాస్త్రము ఆజ్ఞాపించిన వాటిని**

**చేయుట హేతువుచేత నడిపించబడ్డారు. వాస్తవానికి ధర్మశాస్త్రము కల్గియుండకపోయినను వారికి వారే ధర్మశాస్త్రమైనట్లు చెప్పబడ్డారు.**

అన్ని సంస్కృతులు ఒక ఆంతరంగిక నైతిక ధర్మశాస్త్రాన్ని, ఒక సాంఘిక ప్రమాణము కల్గి యున్నారు. వారు వారికి కల్గియున్న వెలుగు విషయమై బాధ్యులైయున్నారు. వారి సంస్కృతి వెలుగులో వారు నివశించినను దేవునితో సరైనవారిని సూచించుటను ఈ వచనం అర్థమివ్వడం లేదు కానీ వారియొక్క స్వాభావసిద్ధమైన దేవుని జ్ఞానమునకు బాధ్యులను అర్థమిస్తుంది.

**2:15 "అట్టివారి మనసాక్షి కూడా సాక్ష్యమిచ్చుచుండగను వారి తలంపులు ఒకదానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పులేదని చెప్పుచుండగను"** ఇది ఒక ఆంతరంగిక నైతిక స్వరము కాని ఆత్మచేత వెలిగింపబడిన లేఖనము మాత్రమే నమ్మదగినది. పతనమగుట మన మనసాక్షి మీద ప్రభావము చూపెను. ఎలాగైతేనేమి, సృష్టి (1:18-20) మరియు ఆంతరంగిక, నైతిక ధర్మశాస్త్రము (2:14-15)లు కొంతమంది మనుష్యులు కలిగియున్న సంపూర్తి దేవుని జ్ఞానమైనది. మనసాక్షి (సినైడెసిస్ అను గ్రీకు పదమునకు సమానమైన హెబ్రూ పదము లేదు. తప్పు ఒప్పుల ఆంతరంగిక నైతిక గ్రీకు వంశము తరచుగా నిగ్రహ తత్వవేత్తల చేత చర్చించబడింది. తార్సులో పౌలు యొక్క ప్రాథమిక విద్యనుండి అతడు గ్రీకు తత్వవేత్తలతో పరిచయమున్నవాడు (అపొస్త 17:28) కవీశ్వరుల మాటలను ప్రస్తావించాడు. మొదటి కొరింథీ 15:33లో మినిండర్, మరియు తీతుకు 1:12, ఎఫిమెండిస్ అతని సొంత పట్టణము గ్రీకు అలంకార శాస్త్రానికి మరియు తత్వ శాస్త్రానికి సంబంధించిన ప్రముఖమైన పాఠశాలను కల్గియున్నది.

**2:16 "దినమందు"** 2:5లో నోట్స్ చూడుము.

**"నా సువార్త ప్రకారము"** ఈ సందర్భము యేసుక్రీస్తు ప్రత్యక్షతను గూర్చిన పౌలు ప్రసంగాన్ని సూచిస్తుంది. 'నా' అను సర్వనామము పౌలుకు ఇవ్వబడిన సువార్త పరిచారము నిమిత్తమైన అతని అవగాహనను ప్రతిక్షేపిస్తుంది (16:25, 1 కొరింథీ 15:1, గలతీ 1:11, 1తిమోతి 1:11, 2తిమోతి 2:8) ఇది అతనికి ప్రత్యేకమైనది కాదు కానీ అన్యులకు అపొస్తలునివలె రోమా, గ్రీకు ప్రపంచంలో యేసును గూర్చిన సువార్తను వ్యాప్తి చెందించుటకు ఒక గొప్ప బాధ్యతగా భావించాడు.

**"దేవుడు.. మనుష్యుల రహస్యములను విమర్శించును".** దేవునికి ప్రజలందరి హృదయాలు తెలుసు (1సమూ 2:7, 16:7, 1రాజు 8:39, 1 దిన 28:9, 2దిన 6:30, కీర్త 7:9, 44:21, 139:1-6, సామె 15:11, 21:2, యిర్మియా 11:20, 17:10, 20:12, లూకా 15:16, అపొ॥కా॥ 1:24, 15:8, రోమా 8:27, ప్రకటన 2:23) కుమారుని కార్యాచణ ద్వారా తండ్రి మానవుల ఆలోచన మరియు క్రియలు న్యాయసభ సమీక్షలోనికి తెచ్చును (మత్తయి 25:31-46, ప్రకటన 20:11-15)

**"యేసుక్రీస్తు ద్వారా"** యేసు ఒక తీర్పరిగా ప్రవర్తించుటకు రాలేదు (యోహా 3:17-31) తండ్రియైన దేవునికి బయల్పరచుటకును, ఒక ప్రత్యామ్నాయ మరణము మరణించుటకును మరియు విశ్వాసులు అనుసరించుటకు ఒక మాదిరిని ఇచ్చుటకును ఆయన వచ్చెను. ప్రజలు యేసును తరస్కరించినప్పుడు వారికి వారే తీర్పు తీర్చుకొనుచున్నారు.

అయినప్పటికినీ తీర్పులో తండ్రియొక్క ప్రతినిధిగా యేసు వ్యవహరిస్తాడని క్రొత్త నిబంధన బోధిస్తుంది. (యోహా 5:22,27, అపొ॥కా॥ 10:42, 17:31, తిమో 4:1) యేసు తీర్పరిగా మరియు / లేక రక్షకునిగా అనువాటి మధ్య సంఘర్షణను యోహాను సువార్తలో చూడగలము (3:17-21 వర్సెస్ 9:39)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) లేఖనభాగం 2:17-24**

**17.నీవు యూదుడవని పేరు పెట్టుకుని ధర్మశాస్త్రమును ఆశ్రయించి దేవునియందు అతిశయించుచున్నావు కావా?। 18 ఆయన చిత్తమెరిగి ధర్మశాస్త్రమందు ఉపదేశము పొందినవాడవై శ్రేష్ఠమైనవాటిని మెచ్చుకొనుచున్నావు కావా?। 19 జ్ఞాన సత్యస్వరూపమైన ధర్మశాస్త్ర గలవాడైయుండి... నేను గ్రుడ్డివారికి త్రోవ చూపువాడను। 20. చీకటిలో వుండువారికి వెలుగును, బుద్ధిహీనులకు శిక్షకుడను, బాలురకు ఉపాధ్యాయుడనై యున్నానని నీయంతట నీవే ధైర్యము వహించుకొనుచున్నావు కావా?। 21 ఎదుటివానికి బోధించుకొనవా? దొంగిలవద్దని ప్రకటించు నీవు దొంగిలెదవా?। 22 వ్యభిచరింపవద్దని చెప్పు నీవు వ్యభిచరించెదవా? విగ్రహములను అసహ్యించుకొను నీవు గుళ్ళను దోచెదవా?। 23. ధర్మశాస్త్రమునందు అతిశయించు నీవు ధర్మశాస్త్రము మీరుట వలన దేవుని అవమాన పరచెదవా?। 24. వ్రాయబడిన ప్రకారము మిమ్మును బట్టియే గదా దేవుని నామము అన్యజనుల మధ్యను దూషింపబడుచున్నది.**

**2:17 "అయితే"** ఇది గ్రంథకర్త ఆలోచన దృక్పథం నుండి లేక ఆయన సాహిత్య పరమైన ఉద్దేశాల కొరకు నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యమై యుండి ఆ షరతు 20వ వరకు కొనసాగింది. కానీ ముగింపు

లేదు. అందువలన యేసు చేయబోవు సత్య భావ నిర్ధారణలుగా టి.ఇ.వి. వాటిని తర్జుమా చేసెను. యూదులు వారి వంశావళిలో, సంప్రదాయాలలో మరియు రక్షణనందించు ప్రదర్శనలలో నమ్మకముంచుతున్నారు (మత్త 3:9, యోహా 8:33,37,39).

**"దేవునియందు అతిశయించుచున్నావు"** అనేకమంది యూదులు (1) వారియొక్క జాతి వంశావళిపై మరియు (2) దేవుని చేత అంగీకరించబడుటకు ఆధారమైన మోషే ధర్మశాస్త్ర ఆధారమైన వారి ప్రదర్శనపై నమ్మకముంచినారు. ఎలాగైతేనేమి, వారియొక్క స్వార్థ స్వనీతి చట్టబద్ధత వారిని దేవుని నుండి వేరుపరచెను (మత్తయి 5:20, గలతీ 3) ఏమి దుఃఖపరమైన హేళన!

1 కొరింథీలో పౌలు అతిశయపు ఆలోచనను బలపరిచాడు. ఒక అహంకార ఇశ్రాయేలీయుని మరియు ఒక అహంకార గ్రీకు మేధావిని పౌలు ఎదుర్కొన్ననూ ఏ శరీరియు దేవుని ముందు మహిమ పరచబడదు అనునది తీర్మానమై యున్నది (ఎఫెసీ 2:8,9 లేక దానిని అనాగరికముగా పెట్టుటకు దేవుడు నిన్ను సాధించినప్పుడు ఆయన ఒక మంచి వ్యవహారాన్ని పొందుకోలేదు).

**ప్రత్యేక అంశము : అతిశయించుట**

కౌచా హోమయ్, కౌచేమ, మరియు కౌచెసిస్ గ్రీకు పదములు పౌలు చేత ముప్పది ఐదు సార్లు వాడబడెను మరియు రెండుసార్లు మాత్రమే క్రొత్త నిబంధనలోని మిగిలిన పుస్తకాలలో వాడబడినా (రెండునూ యాకోబు పత్రికలోనే) దాని ఆధిపత్య ప్రభావపు ఉపయోగము 1 మరియు 2 కొరింథీ పత్రికలలో నుండెను.

అతిశయించుటకు సంబంధించిన రెండు సత్యాలు వున్నవి.

-- ఏ శరీరియూ దేవుని యెదుట అతిశయించకూడదు / మహిమ పరచబడకూడదు (1 కొరింథీ 1:29, ఎఫెసీ 2:9).

-- విశ్వాసులు ప్రభువు నందు అతిశయించాలి (1 కొరింథీ 1:31, 2 కొరింథీ 10:17, యిర్మీయా 9:23,24లలో ఒక ఉదాహరణ)

అందువలన అతిశయించుటకు / మహిమ పరచబడుటకు తగిన స్థితి మరియు తగని స్థితి కలదు (గర్వము)

**1. తగినవి**

ఎ. మహిమా నిరీక్షణా (రోమా 4:2)

బి. యేసు క్రీస్తు ద్వారా దేవునియందు (రోమా 5:11)

సి. ప్రభువైన యేసుక్రీస్తు సిలువయందు (1కొరింథీ 1:17-18, గలతీ 6:14, పౌలు ముఖ్యమైన అంశము)

డి. పౌలు వీటియందు అతిశయించుచున్నాడు.

1. ఫలితాన్ని ఆశించని అతని పరిచర్య (1కొరింథీ 9:15, 10, 2కొరింథీ 10:12)
2. క్రీస్తు నుండి అతనికి కలిగిన అధికారము (2కొరింథీ 10:8,12)
3. యితరుల ప్రయాస ఫలము నిమిత్తమై అతిశయించకుండుట (2కొరింథీ 10:15, కొరింథీలో కొందరివలె)
4. అతని జాతి వారసత్వం (కొరింథీలో ఇతరులు చేస్తున్నట్లు, 2 కొరింథీ 11:17, 12:1,5,6)
5. అతని సంఘాలు

   ఎ) కొరింథు (2కొరింథీ 7:4,14, 8:24, 9:2, 11:10)

   బి) థెస్సలోనీక (2థెస్సలోనీక 1:4)
6. దేవుని ఆదరణ మరియు విడుదలలో అతని నమ్మకము (2 కొరింథీ 1:12)

**2. తగనివి**

ఎ. యూదా వారసత్వం విషయంలో (రోమా 2:17,,23, 3:27, గలతి 6:13)

బి. కొరింథీ సంఘంలో కొంతమంది

1. మనుష్యులయందు (1కొరింథీ 3:21)
2. జ్ఞానమందు (1కొరింథీ 4:7)
3. స్వేచ్ఛ విషయములో (1కొరింథీ 5:6) అతిశయించుచున్నారు.

**2.18 "మెప్పు"** అందనున్న పరీక్షించుకొనుటకై ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశము : "పరీక్షించుట" కొరకు గ్రీకు పదాల మరియు వాటి యొక్క నిగూఢ అర్థాలు.**

ఒక వ్యక్తిని ఒక ఉద్దేశ్యం కొరకు పరీక్షించు భావం కలిగిన రెండు గ్రీకు పదములున్నవి.

**1. డొకైమాజో, డొకిమియాన్, డొకిమాసియా**

ఇది అగ్నిచేత ఒక వస్తువుయొక్క వాస్తవికతను పరీక్షించుటకు వాడే ఒక లోహమును తయారుచేయు పదమైయుంది. (అలంకార రూపముగా, ఒకనిని) కాలుస్తూ మడ్డిని తొలగించుట చేత అగ్ని నిజమైన లోహమును అందిస్తుంది (శుద్ధి చేయుట). ఇతరులను పరీక్షించుటకు దేవునికి మరియు/లేక మనుష్యులకు శారీరక విధానము ఒక శక్తివంతమైన స్వభావము ఆయెను. అంగీకారము కొరకు అనుకూల దృక్పథ కోణంతో మాత్రమే ఈ పదం వాడబడెను.

పరీక్షించుటకు క్రొత్త నిబంధనలో వాడబడెను.

ఎ. యెడ్లు, లూకా 14:19

బి. మనలను మనము, 1కొరింథీ 11:28

సి. మన విశ్వాసము, యాకోబు 1:3

డి. దేవునిని కూడాను, హెబ్రీ 3:9

ఈ పరీక్షల ఫలితాలు ఆమోదించవలసినదిగా గ్రహించితి (రోమా 1:28, 14:22, 16:10, 2కొరింథీ 10:18, 13:3, ఫిలిప్పీ 2:27, 1పేతురు 1:7). అందుచేత ఆ పదము ఒక వ్యక్తి పరీక్షించబడి ఈ క్రిందనివ్వబడిన లక్షణాలు కలవాడుగా నిర్ధారింపబడెను.

ఎ. యోగ్యముగా

బి. మంచివానిగా

సి. నిజమైనవానిగా

డి. విలువైన వానిగా

ఇ. గౌరవనీయునిగా నిరూపించబడుతున్నాడను దృక్పథాన్ని తెలియచేస్తుంది.

2. పీరాజొ, పీరాస్మోస్

ఈ పదము తప్పును కనుగొనుటకు లేక తిరస్కరించు ఉద్దేశ్యముతో పెట్టు పరీక్షల నిగూఢ భావాన్ని కలిగియుంది. ఇది తరచుగా అరణ్యములోని యేసు శోధనకు సంబంధించబడి ఉపయోగింపబడింది.

ఎ. యేసును చిక్కించుకొనుటకు చేసిన ప్రయత్నమును ఇది తెలియచేస్తుంది (మత్తయి 4:1, 16:1, 19:3, 22:18,35, మార్కు 1:13, లూకా 4:2, 10:25, హెబ్రీ 2:18).

బి. (పీరాజొ) అను పదము మత్తయి 4:3, 1థెస్స 3:5లో సాతానుకు పేరుగా వాడబడెను.

సి. దేవునిని శోధింపకూడదని యేసుచేత వాడబడిన పదం అది. (ఎక్ పీరాజో, దాని యొక్క పద సముదాయరూపంలో) (మత్తయి 4:7, లూకా 4:12, 1కొరింథీ 10:9ను కూడా చూడుము.

డి. విశ్వాసుల శోధనలు మరియు శ్రమల మధ్యవున్న సంబంధాన్ని తెలుపుటకు ఇది వాడబడెను. (1కొరింథీ 7:5, 10:9,13, గలతీ 6:1, 1థెస్స 3:5, హెబ్రీ 2:18, యాకోబు 1:2,13,14, 1పేతురు 4:12, 2పేతురు 2:9).

**"ధర్మశాస్త్రము"** 17వ వచనమును అనుసరించిన వచనాలు యూదా ప్రజలకు సంబంధించినవి. అందుచేత "ధర్మశాస్త్రము" అను పదము ఈ సందర్భంలో మోషే ధర్మ శాస్త్రమును సూచిస్తుంది. ఇది 25వ వచనం చేత నిర్ధారించబడింది, అది సున్నతిని గూర్చి మాట్లాడుచున్నది.

**2:18-20** యూదా నాయకులు వారి మార్గము సరియైన మార్గమని, దేవుని కొరకైన ఏకైక మార్గమని నమ్ముతారు. (ఒక యూదా తెగ). మత సంబంధమైన సంగతులను గూర్చి వారు నిజమైన బోధకులను నమ్మకాన్ని కలిగియున్నారు. ధన్యత బాధ్యతను తీసుకొనివస్తుంది. (లూకా 12:48).

వారి నమ్మకమునకు సమాన పద సమూదాయాలను గమనించుము.

1. గ్రుడ్డివారికి త్రోవ చూపువాడును - 19వ
2. చీకటిలో ఉండువారికి వెలుగును - 20వ
3. బుద్ధిహీనులకు శిక్షకుడును - 20వ
4. బాలురకు ఉపాధ్యాయుడును - 20వ
5. జ్ఞానసత్య స్వరూపమైన ధర్మశాస్త్రము గలవాడును - 19వ.

**2:21-24** ఎవరైనా ఒకరు వ్యక్తిగత విధేయతను నమ్మితే, ఆ విధేయత సంపూర్ణం కావలసియుంది (మత్త 5:20, 48, ద్వితీయో 27:26 నుండి చెప్పబడిన గలతీ 3:10 మరియు యాకోబు 2:10). పతనమైన మానవాళికి ఇది అసాధ్యము. 21-23 వచనములలో పౌలు అతని యూదా పాఠకులకు /శ్రోతలకు ఐదు అతిశయోక్తితో కూడిన ప్రశ్నలడుగుచున్నాడు.

**2:22** 22-23 వచనాలలో పౌలు దేనిని సూచిస్తున్నాడో తెలుసుకోవడం కష్టం. ఆ వివరణ పౌలు రోజుల్లోని యూదులకు సరిపోలేదు కనుక మత్తయి 5:20-48లో ధర్మశాస్త్రమునకు యేసు ఎలాంటి అర్థానిచ్చాడో అలాగుననే ఈ పాపములు ఆత్మీయ విధానంలో వాడబడెను. క్రొత్త నిబంధన వేదాంత పుస్తకములో జార్జిలాడ్ ఇలా చెప్పుచున్నాడు. "వారితోటి సృష్టిపై న్యాయాధిపతులవలె, ప్రభువుల వలె, వారిని వారే హెచ్చించుకోవడం చేత దేవునికి చెందవలసిన ఘనతను దొంగిలిస్తున్నారని, ఆత్మీయ వ్యభిచారం చేస్తున్నారని, మరియు దేవునికి మాత్రమే చెందవలసిన భక్తిని మలినము చేస్తున్నట్లు పౌలు సూచిస్తున్నాడు.

**2:22 ''విగ్రహములను అసహ్యించుకొను''** తీవ్రమైన దుర్వాసన వస్తుంది కనుక దేనినుండైనా వెనుదిరుగమని ఈ పదము అర్థమిస్తుంది.

**''నీవు గుళ్ళను దోచెదవా''** చారిత్రాత్మకంగా దేనికి సంబంధించిందో అనిశ్చమైనది కానీ ఇది ఒక విగ్రహారాధనకు సంబంధించినదైనట్టుంది.

2:24 - సెప్టుజింటులోని యెషయా 52:5లో నుండి తీసుకొనిన వాక్యమిది. నిబంధనను గైకొనుట వలన ఇశ్రాయేలీయులకు దేవుని ఆశీర్వాదము (ద్వితీయ 27-28) లోకమునకు ఒక సాక్షిగా వుండాలను అర్థమిస్తుంది. అయినప్పటికినీ ఇశ్రాయేలీయులు ఎన్నడూ నిబంధనను గైకొనలేదు. అందువలన లోకము దేవుని తీర్పును మాత్రమే చూసింది. (యెహె 36:22-32). ప్రజలందరిని యెహోవా వద్దకు తీసుకొని వచ్చుటకు ఇశ్రాయేలు యాజకుల రాజ్యమైయుండాలి. (నిర్గమ 19:5-6) (ఆది 12:3, ఎఫె. 2:11, 3:13) ప్రత్యేకాంశము చూడుము. 1:5లో బాబ్ యొక్క సువార్తీకరణ పూర్వాభిప్రాయములు

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం 2:25-29**

**25. నీవు ధర్మశాస్త్రమును అనుసరించి ప్రవర్తించువాడవైతివా, సున్నతి ప్రయోజనకరమగు గానీ ధర్మశాస్త్రమును అతిక్రమించువాడవైతివా, నీ సున్నతి సున్నతి కాకపోవును.। 26 కాబట్టి సున్నతి లేనివాడు ధర్మశాస్త్రపు నీతి విధులను గైకొనిన పక్షమున అతడు సున్నతి లేని వాడై యుండియు సున్నతి గలవాడుగా ఎంచబడునుగదా?। 27 మరియు స్వభావమును బట్టి సున్నతిలేని వాడు ధర్మశాస్త్రమును నెరవేర్చినయెడల, లేఖనమునుసున్నతియు గలవాడవై ధర్మశాస్త్రమును అతిక్రమించు నీకు తీర్పు తీర్చడా?। 28. బాహ్యమునకు యూదుడైనవాడు యూదుడు కాదు; శరీరమందు బాహ్యమైన సున్నతి సున్నతికాదు। 29. అయితే అంతరంగమందు యూదుడైనవాడే యూదుడు మరియు సున్నతి హృదయ సంబంధమైన ఆత్మ యందు జరుగునదే గానీ లేఖనము వలన కలుగునది కాదు. అట్టివానికి మెప్పు మనుష్యుల వలన కలుగదు దేవుని వలననే కలుగును.**

**2:25 "సున్నతి"** పౌలు ఇంకను తీవ్రమైన విమర్శను ఉపయోగించుచున్నాడు. మనము కనీసము సున్నతి పొందామను అభిప్రాయమును ఎవరైనా ఒకడు లేవనెత్తును (ఆది 17:10-11). మనము అబ్రహాము వంశములో వున్నాము. సంతోషిస్తున్న యూదుల నిరీక్షణను పౌలు సున్నితంగా, ధైర్యంగా పడగొట్టాడు (మత్తయి 3:7-10, యోహాను 8:31-59).

ఫిలిష్తీయులు తప్ప ఇశ్రాయేలు పొరుగువారందరూ సున్నతి పొందినారు. అది దానికదే సూచనయైయున్న కార్యము కాదు. అది స్వీకరించువాని విశ్వాస కొనసాగింపు (26-27వ). అన్ని మతాల ఆచారాల నిజమిది. మత ప్రజలు ఎక్కువగా దేవుని యొక్క నిబంధన, ఆశీర్వాదాలు కోరుకుంటారు, కానీ బాధ్యతలు లేకుండా.

**ఈ:25-26 "యెడల.. యెడల.. యెడల"** ఇవి మూడు. మూడవ తరగతి షరతుతో కూడిన పద సముదాయాలు. ఇవి సాధ్యమయ్యే భవిష్యత్తు కార్యమును సూచిస్తుంది. 2వ అధ్యాయములోని పౌలు వాదనలో విధేయత (ద్వితీయో 27-30) మూలమైయుంది కానీ 3:21-31లో కాదు.

**2:26-27** కొంత మంది అన్యులు వారు కలిగియున్న వెలుగునకు స్పందించారను నిరీక్షణను ఈ వచనాలు పట్టుకుని యున్నవి. దీనికి అపొ॥కా॥ 10లోని కొర్నేలికి మాత్రమే సాధ్యమైన లేఖన ఉదాహరణ. అయినను అతడు ఈ వచనానికి పూర్తిగా సరిపోడు. ఎందుకనగా అతడు దేవునికి భయపడువాడు మరియు స్థానిక సమాజ మందిరములో ఆరాధించేవాడు.

వాస్తవికతలో ఈ వచనాలు యూదుల రక్షణ అవసరతను గూర్చి పౌలు వాదమునకు నిర్దిష్ట అంశము. రోమా 3:23 మనుష్యులందరూ క్రీస్తు లేకుండా ఆత్మీయంగా పోగొట్టబడ్డారనుటకు సంక్షిప్తతయై యున్నది. సృష్టి నుండి మరియు ఒక ఆంతరంగిక నైతిక జ్ఞానము నుండి అన్యులు కలిగియున్న వెలుగుననుసరించి జీవించినవారెవరైనా వుంటే క్రీస్తుకు తగిన విధంగా స్పందించడానికై వారి కోసం దేవుడు ఒక అవకాశాన్ని అందిస్తాడు - ఎలాగోలా, ఏదోక మార్గములో, ఏదో

సమయములో.

**2:28-29 "యూదుడు కాడు...యూదుడు"** ఇది చర్చించుకొనుటకు అత్యంత ప్రాధాన్యమైనది. ఎందుకనగా మత వ్యవస్థ యొక్క ఆధునిక వేదాంత అభివృద్ధిని బట్టి మరియు క్రొత్త నిబంధన దేవుని ప్రజల్లో నుండి పాత నిబంధన దేవుని ప్రజలను వేరు చేయుటకు లేక ప్రాధాన్యత కల్పించుటకు అది చేస్తున్న ప్రయత్నాన్ని బట్టి ఒకే నిబంధన ఉండి మరియు ఒకటే ప్రజలున్నారు. (రోమా 9:6, గలతీ : 3:7-9,29, 6:16, 1పేతురు 3:6) క్రొత్త నిబంధన పాతదాని నెరవేర్పును, అభివృద్ధియై యున్నది. విశ్వాసము చేతనే ఎల్లప్పుడూ దేవుని ప్రజలయ్యారు కానీ వంశమును బట్టి కాదు. వారు "హృదయాను సారమైన ప్రజలు", మతాను సారమైన లేక జాత్యాను సారమైన ప్రజలు కారు. విశ్వాసము మూలము, కానీ తండ్రి కాదు. నిబంధన మనస్సు గురుతు కానీ, నిబంధన సూచన కాదు.

**"శరీరమందు"** 1:3లోని ప్రత్యేక అంశమును చూడుము.

**2:29** సున్నతికి నిబంధన సూచన (ఆది 17:14) దేవుని పట్ల ఒకని ఒప్పుకోలునకు పాత నిబంధనలో ఒక అలంకార రూపముగానుండెను. అది అనేక రీతులుగా అలంకార రూపముగా అభివృద్ధి చెందినది. (1) హృదయమునకు సున్నతి (ద్వితీయో 10:16, యిర్మియా 4:4), (2) చెవికి సున్నతి (యిర్మియా 6:10) మరియు (3) పెదవికి సున్నతి (నిర్గమ 6:12,30) ధర్మశాస్త్రము ఎన్నడూ వెలుపటి శాసనముగా ఉండుటకు కాదుగానీ, ఒక జీవితం మార్పు చెందు విధి. ప్రత్యేక అంశము చూడుము. 13:9లో ధర్మశాస్త్రముపై పౌలు దృక్పథం.

**ఎన్.ఎ.ఎస్.బి. "హృదయ సంబంధమైనదై ఆత్మయందు జరుగునదే గానీ అక్షరము వలన కలుగునది కాదు".**

**ఎన్.కె.జె.వి. "హృదయ సంబంధమైనదై ఆత్మలో జరుగునది, మరియు అక్షరములలో కాదు"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "హృదయమునకు సంబంధించిన సంగతి - ఆత్మ సంబంధమైనది మరియు సాహిత్యపరమైనది కాదు"**

**టి.ఇ.వి. "దేవుని ఆత్మ యొక్క పని, వ్రాయబడిన ధర్మశాస్త్రపు పని కాదా"**

**జె.బి. "హృదయములో - అక్షర సంబంధమైనది కాదు గానీ, ఆత్మ సంబంధమైనది."**

ఈ పద సముదాయము గ్రీకులో సందిగ్ధమైనది. కొంతమంది అనువాదకులు దీనిని ఆత్మకు మరియు అక్షరమునకు మధ్య పోటీగా సూచిస్తారు. (ఎన్.ఆర్.ఎస్.వి. ఇరవైయవల శతాబ్దపు క్రొత్త నిబంధన, నాక్స్ తర్జుమా, పెషి యొక్క జార్జ్ ఎ. లామ్సా తర్జుమా, విలియమ్స్ తర్జుమా మరియు న్యూబార్క్లే సంపుటి, ఇతర అనువాదకులు పరిశుద్ధాత్మకును (7:6, 2కొరింథీ 3:6, ఒకే విధమైన నిర్ధారణకు సంభవిస్తుంది) మరియు వ్రాయబడిన లేఖనానికి మధ్య భేదమును చూస్తారు (ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి., ఎన్.ఇ.బి., ఎన్.ఐ.వి. మరియు టి.ఇ.వి.).

ధర్మశాస్త్రమునకు వేరుగా కొంతమంది అన్యులు దేవుని సంతోష పెట్టవచ్చు అను సత్యమును గూర్చి పౌలు చర్చిస్తూ వున్నాడు. ఇదే నిజమైతే శారీరకంగా మాత్రమే సున్నతి పొందినవారికంటే ఎక్కువ మంది దేవుని పిల్లలు కలుపబడ్డారు (గలతీ). దేవుని కుటుంబము జాతి పరమైన యూదుల కంటే విశాలమైనది.( ఆది 3:15, 12:3, నిర్గమ 19:5), యోబు, మిల్కిసెదెకు, యిత్రో, కాలేబు, రాహబు మరియు రూతులు యూదా జాతివారు కారు. ఎఫ్రాయీము మరియు మనష్షే గోత్రీకులు సగం ఐగుప్తీయులు (ఆది 41:50-52)

### చర్చించుకొను ప్రశ్నలు

పరిశుద్ధ గ్రంథమును గూర్చిన నీ స్వంత అవగాహనలో నీకు నీవే బాధ్యుడవను అర్థమిచ్చు అధ్యాయన సూచక వ్యాఖ్యానమిది. మనలో ప్రతి ఒక్కరం మనం కలిగియున్న వెలుగులో నడవాలి. నీవు, పరిశుద్ధ గ్రంథము మరియు పరిశుద్ధాత్ముడు అనువదించుటలో ప్రాధాన్యత కలవారు. నిన్ను విమర్శించు అవకాశము ఒక వ్యాఖ్యాతకు వదులకూడదు.

ఈ పుస్తక భాగములోని పెద్ద భాగములను నీవు ఆలోచించుటకు ఈ చర్చించుకొను ప్రశ్నలు సహాయాన్ని అందించును. అది ఆలోచనను రేకెత్తించేవి గాని ఆలోచనలు కావు.

1. యూదుల అవిశ్వాసము దేవుని వాగ్ధానముపై ఎలాంటి ప్రభావము చూపెను (3:3-4)
2. యూదుడైనందుకు దేవుని యెదుట ఏమైనా ప్రయోజనముందా (3:1-8)?
3. తీవ్ర విమర్శ అంటే ఏమిటి?
4. 5-8 వచనములలో తీవ్రంగా విమర్శించుకొనవలసిన అంశమేది?
5. క్రియలకు వేరుగా విశ్వాసము ద్వారా కృప చేతనే నీతి వంతునిగా తీర్చబడితే ఒకని జీవితము ఎలా లెక్కింపబడుతుంది (3:8)?

6. పూర్తిగా పతనమగుట యొక్క వేదాంత అంశము ఏమిటి (3:10-18)?

7. మోషే ధర్మశాస్త్రము లేక సాధారణ ధర్మశాస్త్రముల ఉద్దేశమేమిటి (8:20, గలతీ 3:24-25)?

8. మానవులు పోగొట్టుకున్న స్థితిని వివరించే 1-3 అధ్యాయాలలో సాతాను ఎందుకు ప్రస్తావించబడలేదు?

9. పాత నిబంధన వాగ్ధానాలు షరతులతో కూడినవా లేక షరతులు లేనివా?

10. (1) యూదుడు కానివాడు మరియు (2) యూదుడు జీవితంలో మోషే ధర్మశాస్త్ర ఉద్దేశమేమిటి?

11. 1:18, 3:20లోని పౌలు వాదములను నీ స్వంత వాక్యములలో పేరా తరువాత పేరాగా వ్రాసుకొనుము.

## రోమా - 3

## రోమా పత్రిక - 3వ అధ్యాయము

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.[4]** | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| యూదులు మరియు ధర్మశాస్త్రము | దేవుని తీర్పు | యూదుల ఆధిక్యతలు | యూదులు మరియు ధర్మశాస్త్రము (2:17-3:8) | దేవుని వాగ్దానాలు వారిని రక్షించవు |
| 3:1-8 | 3:1-8 | 3:1-8 | 3:1-4 | 3:1-8 |
| | | | 3:5-6 | |
| | | | 3:7-8 | |
| నీతిమంతుడు లేడు | అందరును పాపము చేశారు | అందరూ నేరస్థులు | ఏ మనిషి నీతిమంతుడు కాడు | అందరు నేరస్థులు |
| 3:9-20 | 3:9-20 | 3:9-18 | 3:9-18 | 3:9-18 |
| | | 3:19-20 | 3:19-20 | 3:19-20 |
| విశ్వాసము ద్వారా నీతి | విశ్వాసము ద్వారా దేవుని నీతి | నిజమైన నీతి | దేవుడు మనుష్యులను నీతిగా పెట్టాడు | దేవుని న్యాయ ప్రత్యక్షత |
| 3:21-26 | 3:21-26 | 3:21-26 | 3:21-26 | 3:21-26 |
| | అతిశయము తొలగింపబడుట | అతిశయము తొలగింపబడెను | | విశ్వాసము చేయునది |
| 3:27-31 | 3:27-31 | 3:27-31 | 3:27-31 | 3:27-31 |

**పఠనా చక్రము మూడు (పే. VIII చూడుము)**

**పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు గ్రంథకర్త మనోభావాన్ని అనుసరించుము.**

పరిశుద్ధ గ్రంథాన్ని గూర్చిన నీ స్వంత తర్జుమాలో నీకు నీవే బాధ్యుడవను అర్థమిచ్చు అధ్యయన సూచిక వ్యాఖ్యానమిది. మనలో ప్రతి ఒక్కరం మనం కలిగి యున్న వెలుగులో నడవాలి. నీవు, పరిశుద్ధ గ్రంథము మరియు పరిశుద్ధాత్ముడు అర్థం చెప్పుటలో ప్రాధాన్యత కలవారు. నీవు దీనిని వ్యాఖ్యాతకు వదులకూడదు.

ఒకే ప్రయత్నములో ఈ అధ్యాయమును చదువుము. పైనున్న ఐదు తర్జుమాలతో నీ పాఠ్యాంశపు విభజనలను పోల్చుము. పేరాలుగా చేయడం ప్రేరేపించబడినది కాదు కానీ అనువాదమునకు కేంద్రమైన అసలు గ్రంథకర్త మనోభావాన్ని అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతి పేరా ఒకే ఒక పాఠ్యాంశమును కలిగియున్నది.

1. మొదటి పేరా
2. రెండవ పేరా
3. మూడవ పేరా
4. మొదలగున్నవి.

**సందర్భానుసారమైన ఆలోచనలు.**

ఎ. 1-8 వచనములు ఒక సంబంధిత విషయము, కానీ పౌలు తర్కము అనుసరించుట కష్టము. ఎందుకనగా దూషణ అని పిలువబడే సాహిత్యపరమైన పరిజ్ఞానాన్ని ఉపయోగించాడు. (ఊహించబడిన వ్యతిరేకత)

బి. రెండవ అధ్యాయము 17-29 కొంతమంది ఎలా స్పందిస్తారోనని పౌలు ఆశపడుచున్నట్లు కనబడుచున్నది. అందుచేత వారి వాదనలకు అతడు జవాబిచ్చుచున్నాడు. (కార్లే, వాన్, రోమా, 37-39 పేజీలు).

1. మొదటి ప్రశ్న: నిజముగా యూదులకు ఆధిక్యత లేదా? (1-2 వచనములు)

2. రెండవ ప్రశ్న: కొంతమంది యూదులు అవిశ్వాసులు అయినందుకు దేవుని వాక్యము విఫలమాయెనా? (3-4 వచనములు)

3. మూడవ ప్రశ్న: ఒకవేళ దేవుడు తన స్వభావమును బయలుపర్చుకొనుటకు యూదులను వినియోగించుకొనియుండిన యెడల ఇప్పటికినీ దేవుని స్వభావమును ఇతరులకు బయలుపర్చు విషయంలో న్యాయపరంగా వారు బాధ్యులా? (వ. 5-9)

సి. ఈ ముగింపు 2:11 ను జ్ఞాపకం చేయుచున్నది. దేవునిలో ఏవిధమైన ఆశ్రిత పక్షపాతము లేదు. మనుష్యులందరును వారు కలిగియున్నటువంటి వెలుగు నుండి వేరుగా జీవించుటలో జవాబుదారులై యున్నారు. (సామాన్య ప్రత్యక్షత మరియు / లేక ప్రత్యేకమైన ప్రత్యక్షత)

డి. 9-18 వచనములు పాత నిబంధన వాక్యముల ఒక పట్టిక, అవి యూదుల పాపమును వర్ణిస్తున్నాయి.

ఇ. 19-20 వచనములు పాత నిబంధన ఉద్దేశమును మరియు ఇశ్రాయేలీయుల ఆత్మీయ స్థితిని సంక్షిప్తపరుస్తున్నాయి. (గలతీ 3)

ఎఫ్. 21-31 వచనములు 1:18, 3:20 యొక్క సంక్షిప్తము. అని సువార్త యొక్క మొదటి వేదాంత కోణమై ఉన్నది.

(పేజీ 2లో క్లుప్త ప్రధానాంశములు చూడుము)

**పదము మరియు వాక్యము అధ్యయనము.**

1. అట్లయితే యూదునికి కలిగిన ఆధిక్యమేమి? సున్నతి వలన ప్రయోజనమేమి? 2. ప్రతి విషయమందు అధికమే. మొదటిది దేవోక్తులు యూదుల పరము చేయబడెను. 3. కొందరు అవిశ్వాసులైననేమి? వారు అవిశ్వాసులైనందున దేవుడు నమ్మతగినవాడు కాకపోవునా? అట్లనరాదు. 4. నీ మాటలలో నీవు నీతిమంతుడవుగా తీర్చబడునట్లు నీవు వ్యాజ్యమాడునప్పుడు గెలుచునట్లును అని వ్రాయబడిన ప్రకారము ప్రతి మనుష్యుడు అబద్ధికుడగును గానీ దేవుడు సత్యవంతుడు కాక తీరడు. 5. మన దుర్నీతి దేవుని నీతికి ప్రసిద్ధి కలుగజేసిన యెడల ఏమందుము? ఉగ్రతను చూపించు దేవుడు అన్యాయస్థుడగునా? నేను మనుష్య రీతిగా మాటలాడుచున్నాను. 6. అట్లనరాదు. అట్లయిన పక్షమున దేవుడు లోకమునకు ఎట్లు తీర్పు తీర్చును? 7. దేవునికి మహిమ కలుగునట్లు నా అసత్యము వలన దేవుని సత్యము ప్రబలించినయెడల నేనికను పాపినైనట్లు తీర్పు పొందనేల? 8. మేలు కలుగుటకు కీడు చేయుదమని మేము చెప్పుచున్నామని, కొందరు మమ్మును దూషించి చెప్పు ప్రకారము మేమెందుకు చెప్పరాదు? అట్టివారికి కలుగు శిక్షావిధి న్యాయమే.

**3:1 "యూదునికి కలిగిన ఆధిక్యత"** పౌలు సందేశమును తెలియపరచుటకు తీవ్ర విమర్శ యొక్క సాహిత్య పరిజ్ఞానము లేక ఒక ఊహించబడిన వ్యతిరేకిని ఉపయోగించి అతడు కొనసాగించుచున్నాడు. యూదా ప్రజల ఆధిక్యతల పట్టిక కొరకు 3:2 మరియు 9:4,5లను చూడుము.

**3:2 "మొదటిది"** 1:8లో పౌలు "మొదట" అను మాటను ఉపయోగించుకున్నాడు. కానీ రెండవ అంశాన్ని ప్రస్తావించలేదు. ఇక్కడను అదే చేశాడు. పౌలు వ్యాకరణ నిర్మాణాలు తరచూ అసంపూర్ణమైనవి. అతని రచనలు తీవ్రమైనవి, చెప్పబడుతున్నట్లున్నవి.

**"దేవోక్తులు యూదుల పరము చేయబడును"**. దేవుని ప్రత్యక్షతను కలిగివుండడం ఒక ఘననీయమైన బాధ్యత. అలాగుననే ఒక అద్భుతమైన ధన్యత (9:4,5). వారు దేవుని వరముల విషయంలో పరిచారకులు. (అరోయిస్ట్ పాసివ్ 1థెస్స 2:4).

లోగియన్ (దేవోక్తులు) అను పదము దేవుని నుండి వచ్చు వాక్యముగా యూదుల తర్జుమాలో వాడబడెను. (సంఖ్యా 24:4,16, ద్వితీయో: 33:9, కీర్తనలు 119:67, యెషయా 5:24, 28:13). క్రొత్త నిబంధనలో ఇదే విధానంలో సమన్వయంగా ఉపయోగించబడెను (అపొ॥కా॥ 7:38, హెబ్రీ 5:12, 1పేతురు 4:11).

**3:3 "అయినందున"** గ్రంథకర్త కోణంలో నుండి లేక అతని సాహిత్య ఉద్దేశముల కొరకు నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతుతో కూడిన పద సముదాయము ఇది. 5 మరియు 7 వచనాలు కూడా మొదటి తరగతి షరతుతో కూడిన పద సముదాయాలు.

**ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "కొంతమంది విశ్వసించలేదు"**

**ఎన్.ఆర్.ఎస్.వి., జె.బి. "కొందరు అవిశ్వాసులైరి"**

**టి.ఇ.వి. "కొందరు అవిశ్వాసులైతేనేమి"**

ఇశ్రాయేలీయుల వ్యక్తిగత (1) అవిశ్వాసమును లేక యెహోవాలోని (2) వ్యక్తిగత విశ్వాసము కొదువను ఇది సూచిస్తుంది. షరతులు లేని దేవుని వాగ్ధానములకు (పతనమైన మానవాళి విమోచన) మరియు మానవుని స్పదంన యొక్క షరతుతో కూడిన ఉత్తరవునకు ఆలోచన శక్తికి సంబంధించుట కష్టము. ఇంకను ఇది ఒక లేఖన విపరీతార్థమై ఉన్నది (3:4-5). దేవుని ప్రజలు నమ్మకమైన వారు కాకపోయినను ఆయన నమ్మతగినవాడు (హోషయా 1:3).

**"నిరర్థకం" క్రింది ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము : నిరర్థకము (కాటరాగియో).**

ఇది (కాటార్గియో) పౌలుకు ఇష్టమైన పదములలో ఒకటి. అతడు కనీసం దీనిని ఇరువదియైదు పర్యాయములు వాడెను. కానీ ఇది చాలా విశాలమైన భాషా శాస్త్రపు స్థాయిని కలిగివుంది.

ఎ. దానియొక్క ప్రాథమిక మాటల చరిత్ర శాస్త్రపు మూలము ఆర్గోస్ నుండి వచ్చినది. దాని అర్థం

1. ఉత్సాహము లేని
2. బద్దకము
3. వాడబడనిది
4. పనికిరానిది
5. పని చేయనిది

బి. కాటాతో పదముల సంయోగము క్రింది వాటిని కనపరచుటకు కనబడెను.

1. ఉత్సాహము లేకపోవుట
2. పనికిరానితనం
3. తొలగింప బడినది
4. దూరము చేయబడినది
5. సంపూర్తిగా పనిచేయకపోవుట

సి. ఫలరహితమైన ఒక చెట్టును పనికిరానిదిగా వర్ణించుటకు లూకా సువార్తలో ఒకసారి ఇది వాడబడెను (లూకా 13:17).

డి. పౌలు దీనిని రెండు ప్రాథమిక విధానాలలో అలంకార రూపక్రమములో వాడెను.

1. మానవాళికి వైరములైన వాటిని పనికి రానివిగా చేయుచున్నాడు.

ఎ. మానవాళి పాప స్వభావము - రోమా 6:6

బి. వారసుడిని గూర్చిన దేవుని వాగ్ధానమునకు కలిగివున్న సంబంధంలో మోషే ధర్మశాస్త్రం - రోమా 4:14, గలతీ 3:17, 5:4,11, ఎఫెస్సీ 2:15.

సి. ఆత్మీయ ఆధిపత్యాలు - 1కొరింథీ 15:24

డి. ధర్మవిరోధి 2థెస్స 2:8

ఇ. శారీరక మరణము 1కొరింథీ 15:26, 2తిమోతి 1:16 (హెబ్రీ 2:14).

2. దేవుడు పాత (నిబంధన, యుగము) దాని కొరకు మార్పు చేస్తున్నాడు.

ఎ. మోషే ధర్మశాస్త్రమునకు సంబంధించిన విషయాలు - రోమా 3:3,31, 4:4, 2కొరింథీ 3:7,11,13,14.

బి. ధర్మశాస్త్రం వాడిన వివాహ సాదృశ్యము - రోమా 7:2,6

సి. ఈ యుగపు విషయాలు - 1కొరింథీ 13:8,10,11

డి. ఈ శరీరం - 2కొరింథీ 6:13

ఇ. ఈ యుగపు నాయకులు 1 కొరింథీ 1:28, 2:6

ఈ పదము అనేక రీతులుగా తర్జుమా చేయబడెను గానీ దానియొక్క ముఖ్య అర్థము ఒక దానిని పనికిరానిదిగా చేయుట, శక్తిహీనమైన మరియు ఎందుకు పనికిరానిదిగా చేయుట, పని చేయనిదిగా చేయుట. శక్తి లేనిదిగా చేయుటయై ఉన్నది. కానీ ఉనికిలో లేకుండా చేయుట, లేక నాశనం చేయుట లేక సర్వనాశనం చేయుట అనునవి అవసరం లేదు.

| | |
|---|---|
| **3:4 ఎన్.ఎ.ఎస్.బి.** | **"అట్లనరాదు!"** |
| **ఎన్.కె.జె.వి., టి.ఇ.వి.** | **"ఖచ్చితముగా కాదు!"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"ఏ ఆధారము లేకుండా!"** |
| **జె.బి.** | **"అది అహేతుకమైనది".** |

ఇది కోరికను కనపరచు స్థితి యొక్క అరుదైన వాడుక. ఇది ఒక కోరికను లేక ఒక విన్నపాన్ని కనపరుస్తుంది. మరియు "అట్లనరాదు"గా తర్జుమా చేయబడాలి. నమ్మశక్యము కాని అవిశ్వాసపు ఈ పదసముదాయము పౌలు తీవ్ర విమర్శ యొక్క సాహిత్య పరిజ్ఞానమును బట్టి అతనిచేత తరచుగా వాడబడెను (3:4,6,31, 6:2,15, 7:7,13, 9:14, 11:1, 1కొరింథీ 6:15, గలతీ 2:17, 3:21, 6:14). ఒక ఊహించు సమర్థింపును ఖండితంగా తృణీకరించుటకు ఇది అతని విధానమైయున్నది.

ఊహించు వ్యతిరేకి ప్రశ్నలను మరియు వాక్యములను వాంగ్మూలమును పౌలు అతని సాహిత్య విధానములలో తిరస్కరించుటను గమనించుము.

1. "అట్లనరాదు" 4,6 వచనములు
2. "ప్రతి మనుష్యుడును అబద్ధికుడు అగును గాని దేవుడు సత్యవంతుడు కాకమానదు" 4వ
3. "(నేను మనుష్యరీతిగా మాటలాడుచున్నాను)" 5వ
4. "(కొందరు మమ్మును దూషించి చెప్పు ప్రకారము మేమెందుకు చెప్పరాదు)" 8వ

**"ప్రతి మనుష్యుడు అబద్ధికుడగును గాని దేవుడు సత్యవంతుడు కాకమానడు".** ఇది ఒక వర్తమాన మధ్యమ ఆవశ్యక స్థితి. ఈ నిర్మాణము కొనసాగుతున్న పాత్యాంశపు స్థితిపై కేంద్రీకరించబడింది. దేవుడు నమ్మదగినవాడు మరియు సత్యవంతుడు. మనుష్యులు అపనమ్మకస్తులు మరియు అబద్ధికులు. ఇది కీర్తన 116:11కు ఒక ఉదాహరణయై వున్నది. మరియు 32:2, 40:8లో యోబు నేర్చుకోవలసిన దానితో సమానముగా ఉన్నది.

ఈ అధ్యాయములోని సార్వత్రిక పాపపు అంశమును, పస్ (అందరు, ప్రతిఒక్కరు) పౌలు చేత వర్ణించబడిన ఉపయోగమును గమనించుము (4,9,12,20,23,24లో) కానీ అందరికీ విశ్వ వ్యాప్తమైన రక్షణ కానుకను బట్టి కూడా దేవునికి స్తోత్రం (3:22).

**"వ్రాయబడిన ప్రకారము"** సాహిత్యపరంగా "ఇది వ్రాయబడెను మరియు కొనసాగుచుండెను". ఇది ఒక వర్తమాన కాల తటస్థ స్థితిని సూచిస్తుంది. దైవ ప్రేరిత లేఖనమును నొక్కి చెప్పుటకు వాడబడిన పరిజ్ఞాన జాతీయమాయెను (మత్తయి 5:17-19). యూదా తర్జుమాలోని (ఎల్ఎక్స్ఎక్స్) కీర్తన 51:4 నుండి తీసుకొనబడిన వాక్యము.

**3:5-6** ఈ వచనములలో పౌలు చేస్తున్న వాదన లోకమును చేరుటకు దేవుని సాధనములుగా ఇశ్రాయేలీయుల వారిని ప్రత్యేక రీతిగా ఎన్నుకొనుటకును సూచిస్తున్నాయి. (ఆది 12:3, నిర్గమ 19:5-6). పాత నిబంధనలో "ఎన్నుకొనుట" పరిచర్య చేయుటను సూచిస్తుంది. కానీ ప్రత్యేక ధన్యతను కాదు. దేవుడు వారితో ఒక నిబంధనను చేసెను.

ఆయన నమ్మకమైనవాడు. వారు అవిశ్వాసులు (నెహెమ్యా 9). అవిశ్వాసులైన ఇశ్రాయేలు వారికి దేవుడు తీర్పు తీర్చాడను సత్యము ఆయన నీతికి సాక్ష్యాధార మైయున్నది.

ఇశ్రాయేలు అన్యులను చేరుకొనుటకు సాధనమై యున్నది. వారు విఫలమయ్యారు (3:24)! విశ్వ వ్యాప్తమైన దేవుని రక్షణ ఉద్దేశమైన ఇశ్రాయేలీయుల వైఫల్యము చేత ప్రభావితం చేయబడలేదు (ఆది 3:15). వాస్తవ విషయానికి వస్తే ఆయన, నిజమైన నిబంధనకు దేవుని నమ్మకత్వము రోమా 9:11 స్థిర పరచబడెను. అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు తిరస్కరింపబడ్డారు కానీ విశ్వసించిన ఇశ్రాయేలీయులు దేవుని విమోచన ప్రణాళికలో పతాక స్థాయికి చేరుకుంటారు.

5-6 వచనములలోని పౌలు తీవ్ర విమర్శ 7-8లో సమము చేయబడెను.

**3:5 "యెడల"** గ్రంథకర్త కోణంలో నుండి లేక అతని సాహిత్య ఉద్దేశముల కొరకు నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతుతో కూడిన పద సముదాయము ఇది. 5 మరియు 7 వచనములు కూడా మొదటి తరగతి షరతుతో కూడిన పద సముదాయాలు.

**"మన దుర్నీతి దేవుని నీతికి ప్రసిద్ధి కలుగజేసిన యెడల"** మన అను సర్వనామము యూదులందరిని సామూహిక పద్ధతిలో సూచిస్తుంది. 1:17లోని ప్రత్యేక అంశమును చూడుము.

ఏమందుము పౌలు తీవ్ర విమర్శ ఉపయోగించుచున్నారు. (3:5, 7:7, 8:31, 9:14,39). ఊహించు వ్యతిరేకిని ఉపయోగించడాన్ని బట్టి పౌలు అతని ప్రదర్శనను స్పష్టం చేయుచున్నాడు (మలాకీ 1:2,6,7,12,13, 2:14,17 (రెండుసార్లు) 3:7,13,14).

**ఎన్.ఎ.ఎస్.బి. "నేను మనుష్యరీతిగా మాట్లాడుతున్నాను"**

**ఎన్.కె.జె.వి. "నేను మనుష్యుల వలె మాట్లాడుతున్నాను"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "నేను మనుష్యరీతిగా మాట్లాడుతున్నాను".**

**టి.ఇ.వి. "నేను ఇక్కడ మనుష్యులు మాట్లాడుతున్నట్లు మాట్లాడుతున్నాను".**

**జె.బి. "ఒక మనుష్యుని సాదృశ్యమును ఉపయోగించుటకు".**

తరచుగా పౌలు ఆయన వేదాంత వాదనలో మానవ తర్కమును ఉపయోగించుచున్నాడు (6:19, 1కొరింథీ 9:8, గలతీ 3:15). ఇక్కడ ఇది ఊహించు వ్యతిరేకి యొక్క వాదములను తిరస్కరించు విధానంలో పని చేయుచున్నది.

3:7-8 5 మరియు 7 వచనముల మధ్య ఒక స్పష్టమైన సమతుల్యతవున్నది. పౌలు, పౌలు యొక్క సాహిత్య పరిజ్ఞానము ఒక ఐహిక వ్యతిరేకిని ఉపయోగించుచున్నాడు (3:5,7, 7:7, 8:31, 9:14,30) లేక (2) విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట అను అతని ప్రసంగమునకు వ్యతిరేకంగా వచ్చిన విమర్శలకు ప్రతిస్పందిస్తున్నాడు (8వ వచనము).

పౌలు వివరంగా వివరించుట లేక జవాబిచ్చుట లేదు కానీ బలవంతంగా దూషణను ఖండించుచున్నాడు. విశ్వాసము చేత ఉచితముగా పొందదగిన "నీతిమంతులుగా చేయబడుట"కు వ్యతిరేకత ధర్మశాస్త్ర రహిత లేక అవిశ్వాసము ఎక్కువగుటకు నడిపించుట సాధ్యము. ఉచిత కృప నూతనాత్మ ద్వారా మరియు కృతజ్ఞతా జీవితం ద్వారా క్రీస్తు స్వారూప్యంలోనికి నడిపిస్తుందని పౌలు నమ్మాడు! అందరును, యూదులు, గ్రీకు నీతి బోధకులు మరియు పౌలు మారు మనస్సు పొందిన వారి జీవితము యొక్క బాహ్య సంబంధమైన నీతి కోరుకొని యున్నారు. కానీ అది ఒక బాహ్య చట్ట శాసనమును నిర్ధారించుట ద్వారా రాలేదు, కానీ ఒక నూతన హృదయం ద్వారా వచ్చెను (యిర్మియా 31:31-34, యెహెజ్కేలు 36:22-36)

**3:7 "యెడల"** గ్రంథకర్త కోణంలో నుండి లేక అతని సాహిత్య ఉద్దేశముల కొరకు నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతుతో కూడిన పద సముదాయము ఇది (3 మరియు 5 వచనములు కూడా).

**"ప్రబలుట"** 15:13లోని ప్రత్యేక అంశమును చూడుము.

**"దేవుని మహిమ"** 3:23లోని అధ్యాయమును చూడుము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) లేఖనభాగము 3:9-18**

**9. అలాగైన ఏమందుము? మేము వారికంటే శ్రేష్ఠులమా? ఎంతమాత్రమును కాము. యూదులేమి హెల్లేనీయులేమి అందరును పాపమునకు లోనైయున్నారని యింతకు ముందు దోషారోపణ చేసియున్నాము. 10. ఇందుకు (ప్రమాణముగా) వ్రాయబడినదేమనగా- 11. నీతిమంతుడు లేడు ఒక్కడును లేడు గ్రహించువాడెవడును లేడు. దేవుని వెదుకువాడెవడును లేడు. 12. అందరును త్రోవ తప్పి యేకముగా పనికిమాలినవారైరి. మేలు చేయువాడు లేడు. ఒక్కడైనను లేడు. 13. వారి గొంతుకు తెరచిన సమాధి; తమ నాలుకతో మోసము చేయుదురు; వారి పెదవుల క్రింద సర్ప విషమున్నది. 14. వారి నోటి నిండ శపించుటయు పగయు ఉన్నవి. 15. రక్తము చిందించుటకు వారి పాదములు పరుగెత్తుచున్నవి. 16. నాశనమును కష్టమును వారి మార్గములలో ఉన్నవి. 17. శాంతి మార్గము వారెరుగరు. 18. "వారి దృష్టి యెదుట దేవుని భయములేదు".**

**3:9 "మేము వారికంటె శ్రేష్టులమా".** ఈ అంశములోని వ్యాకరణము నిర్దిష్టమైనది. మానవాళి అందరును దేవుని కృప అవసరతలో ఉన్నారను సత్యము ఈ భాగములో ముఖ్యమైనది అని స్పష్టమైనది (3:9,11,19,23; 11:32; గలతీ 3:22). ఏలాగయితేనేమి ఇది యూదులకు సూచిస్తుందో లేదో యనునది అనిశ్చయమైనది. (పౌలు మరియు అతని సమీప బంధువు, టి.ఇ.వి., ఆర్.ఎస్.వి.) లేక క్రైస్తవులు (దేవుని కృపకు వేరుగా పౌలు మరియు తోటి విశ్వాసులు) యూదులు కొంత ఆధిక్యత కలిగి వున్నారు (1-2, 9:4-5). కానీ ఈ ఆధిక్యతలు వారిని మరింత ఎక్కువ బాధ్యత కలవారిగా చేస్తుంది. మానవులందరూ ఆత్మపరంగా పోగొట్టబడినవారై దేవుని కృప అవసరతలో ఉన్నారు.

"మంచిది" అను పదము తక్కువమంది పండితుల చేత మధ్యమ రూపమునకు బదులుగా కర్మణ రూపంలో అర్ధము

చేసుకొనిరి. దానినిబట్టి తర్జుమాలో "చేత శ్రేష్ఠమైనది" ఆయెను.

రోమా పత్రిక, పౌలు పత్రికల్లో చాలా స్థానికమైన తటస్థత కలిగినది అని అంటారు. పౌలు పత్రికలు ఎక్కువగా స్థానిక అవసరతను లేక క్లిష్ట పరిస్థితులను (సందర్భానుసారమైన పత్రము) సూచించేవి. ఏలాగైతేనేమి నమ్మిన యూదా నాయకులకు మరియు నమ్మిన అన్యజన నాయకులకు మధ్య ఈర్ష్య ఈ అధ్యాయమునకు మరియు 9:11 అధ్యాయముల వంటి వాక్య భాగముల నేపథ్యమై ఉండవచ్చు.

**పాపమునకు లోనైయున్న,** పాపమును పతనమైన మానవాళిపై ఒక క్రూరమైన రాజుగా పౌలు అభివర్ణిస్తున్నాడు (6:16-23)

**3:10-18 "వ్రాయబడినదియేమనగా".** ఈ పద సముదాయము నాల్గవ వచనములో కూడా కనిపిస్తుంది. ఈ క్రింది పాత నిబంధన వాక్యముల పట్టిక మానవ శరీర ఉదాహరణ ద్వారా మానవుల పతనమైన స్థితిని గూర్చి నొక్కి చెప్పుటకు ఉపయోగింపబడినవి. (1) 10-12వ, ప్రసంగి 7:20 లేక కీర్తనలు 14:1-3; (2)వ. 13, కీర్తన 5:9 లేక 140:3; (3)వ 14. కీర్తన 10:7; (4)వ. 15-17, యెషయా 59:7-8 మరియు సామెతలు 1:16, మరియు (5)వ 18, కీర్తన 36:1. పౌలు యెషయా 53:6ను ఉపయోగించకపోవుట ఆశ్చర్యముగానున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 3:19-20.**

**19. ప్రతి నోరు మూయబడునట్లును, సర్వలోకము దేవుని యెదుట శిక్షకు పాత్ర యగునట్లును, ధర్మశాస్త్రము చెప్పుచున్న వాటినన్నింటిని ధర్మశాస్త్రముకు లోనైన వారితో చెప్పుచున్నదని యెరుగుదుము. 20. ఏలయనగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు. ధర్మశాస్త్రము వలన పాపమనగా ఎట్టిదో తెలియబడుచున్నది.**

**3:19 "యెరుగుదుము" 2:2లోని అధ్యయనము చూడుము.**

**"ధర్మశాస్త్రము"** 10-18 వచనాలలో ప్రస్తావించబడిన భాగమును బట్టి ఈ సందర్భములో ఈ భాగము మొత్తం పాత నిబంధనను సూచిస్తుంది. 9వ వచనములో పాపమును అభివర్ణించినట్లు పౌలు ధర్మశాస్త్రమును అభివర్ణించుచున్నాడు (6:16-23).

**"ధర్మశాస్త్రమునకు లోనైనవారితో"** ఇది ప్రత్యేకంగా యూదులను మరియు మారిన అన్యులను సూచిస్తుంది. అనేక పాత నిబంధన వాక్యములు యూదులకు సూచించబడినవని చెప్పబడెను.

**ఎన్.ఎ.ఎస్.బి. "ప్రతినోరు మూయబడినట్లును సర్వలోకము దేవునికి జవాబుదారులగునట్లు"**

**ఎన్.కె.జె.వి. "ప్రతి నోరు మూయబడునట్లు సర్వలోకము దేవుని యందు దోషి ఆయెను"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ప్రతినోరు మౌనంగా ఉండునట్లు సర్వలోకము దేవుని శిక్షకు పాత్రమాయెను"**

**టి.ఇ.వి. "మానవులందరి సాకులను ఆపుటకును మరియు సర్వలోకమును దేవుని తీర్పులోనికి తెచ్చునట్లును"**

**జె.బి. "కాని ప్రతి ఒక్కరను మౌనంగా ఉండి సర్వలోకము దేవుని తీర్పునకు సిద్ధమవ్వాలి"**

ఇది 1:18, 3:20 లో అధ్యాయము యొక్క పెద్ద అంశము. ఇది 3:23లో క్లుప్తీకరించబడెను.

**"ప్రతినోరు"** 19-20 వచనాలలో అనేక పద సముదాయాలు మానవాళినందరిని సూచిస్తున్నాయి.

1. "ప్రతి నోరు" 19వ
2. "సర్వలోకము" 19వ
3. "ఏ మనుష్యుడును" 20వ

**3:20 "ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏ మనుష్యుడును ఆయన దృష్టికి నీతిమంతుడని తీర్చబడడు".**

ఇది కీర్తన 143:2ను సూచిస్తుంది. అయితే దీనికి వాక్యము కలుపబడినది. పౌలు వ్రాసిన సువార్తల యొక్క ముఖ్య రూపము (గలతీ 2:16, 3:11). పౌలు మత సంబంధమైన దురభిమానం విషయంలో బలహీనుడనియు, హృదయంలో సమాధానం కలిగియుండు విషయంలో బలహీనుడనియు ఆయన ఎరుగును.

**ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.ఆర్.ఎస్.వి. "ధర్మశాస్త్రము వలన పాపమును గూర్చిన జ్ఞానము కలిగెను"**

| | |
|---|---|
| **ఎన్.కె.జె.వి.** | **"ధర్మశాస్త్రము ద్వారా పాపమును గూర్చిన జ్ఞానము కలిగెను".** |
| **టి.ఇ.వి.** | **"ధర్మశాస్త్రము చేసినదేమనగా మానవుడు పాపియని తెలియచేసెను".** |
| **జె.బి.** | **"ధర్మశాస్త్రము చేసిన కార్యమేదనగా పాపమనగానేమో తెలిపెను".** |

ఇది పాత నిబంధన ఉద్దేశములలో ఒకటి. 13:9లో ఉన్న ప్రత్యేక అంశమును చూడుము. ఎన్నటికినీ పతనమైపోయిన మానవునికి రక్షణ తీసుకొని వచ్చుటయని భావము కాదు. దీని ఉద్దేశ్యమేమనిన పాప స్వభావమును బయలుపరచుట మరియు మానవులను దేవునియొక్క దయలోనికి నడిపించుట (4:15, 5:13,20, 7:7, గలతీ 3:19-22, 23-29).

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ దేవుడు, ఈ వ్యాఖ్యానమునకు ప్రాముఖ్యమైన వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

ఈ పుస్తకములోని ఈ భాగములో వున్న ముఖ్యమైన విషయాలను గూర్చి ఆలోచింపచేయుటకు ఈ విమర్శనాత్మక ప్రశ్నలు మీకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన ఇచ్చుటకే గానీ ఇవే ఆలోచనలు కావు.

1. యూదుల అపనమ్మకత్వము దేవుని వాగ్ధానములపై ఏవిధమైన ప్రభావము చూపించినది? (3:3-4)
2. యూదులకు యూదులైనందున దేవుని వద్ద ప్రయోజనమున్నదా? (3:1-8)
3. వచనములు 5-8లో సూచించబడిన ఆక్షేపణము (దూషణము) అవసరత ఏమున్నది?
4. నీతిమంతులుగా తీర్చబడినది క్రియలమూలముగా కాక విశ్వాసమూలముగా కృప ద్వారానేయైతే ఒక వ్యక్తి యొక్క జీవితము ఏవిధంగా లెక్కించబడుతుంది.
5. సంపూర్ణ దుష్టత్వమును గూర్చిన వేదాంతపరమైన (క్వాలిన్) తలంపును వివరించుము (3:10-18).
6. మోషే ధర్మశాస్త్రము లేదా సాధారణముగా ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశమేమి (3:20, గలతీ 3:24-25)?
7. మానవుడు తప్పిపోవు విషయములతో ప్రమేయమున్న సాతాను గూర్చి 1-3 అధ్యాయములలో ఎందుకు ప్రస్తావించబడలేదు?

**రోమా పత్రిక 3:21-31 కాలానుగుణ ఆలోచనలు.**

ఎ. రోమా 3:21-31

1. 1:18 - 3:20 యొక్క సందర్భానుసార సారాంశము
2. 1:16-17 యొక్క వర్ణన
3. 4-8 (ముఖ్యముగా 3:28) అధ్యాయముల పరిచయము.

బి. విశ్వాసము మూలముననే రక్షణయను సందర్భానుసార సారాంశమును మతోద్దారకుల ద్వారా వర్ణింపబడినది.

1. "మార్టిన్ లూథర్" ప్రాముఖ్యమైన గుర్తుగాను, పత్రికకు, బైబిలు మొత్తానికి కేంద్ర బిందువుగాను అభివర్ణించెను.
2. "జాన్ కాల్విన్‌కు" బైబిలులో యేసు క్రీస్తులో దేవుని నీతియని అత్యధికముగా చెప్పబడని భావమే లేదు" అని అభివర్ణించెను.

సి. ఇది క్రైస్తవుల వేదాంతసారము. ఈ సందర్భాన్ని మన్నన చేసుకొనుటయనగా క్రైస్తవ్యాన్ని చేసుకొనుటయే. యోహాను 3:16 ఒక వచనంలోనే సువార్తయైయున్నట్లు ఇది రెండు పేరాగ్రాఫ్‌లలోనే సువార్త సారాంశము. ఇది పౌలు సువార్త సమర్పణకు ఆత్మ మరియు ప్రాణము.

ఇక్కడ తాత్పర్యమును చెప్పు మూడు మూల ప్రశ్నల కలవు.

1. "ధర్మశాస్త్రము" అను మాటకు భావము ఏమైయున్నది?
2. "దేవుని నీతి"యను వాక్యమునకు భావము ఏమైయున్నది?
3. "విశ్వాసము" "నమ్మకము" అను మాటల భావము ఏమైయున్నది?

డి. వచనం 22లో "అందరు" "బహుమతి"యను మాటను బట్టి నేను దేవునికి వందనములు చెప్పుచున్నాను. (5:15, 17, 6:23) చూడుము.

**పదము మరియు వాక్యము పఠనము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 3:21-26**

**21.ఇట్లుండగా మోషే ధర్మశాస్త్రమునకు వేరుగా నీతి బయలుపడుచున్నది. 22.దానికి మోషే ధర్మశాస్త్రమును, ప్రవక్తలును సాక్ష్యమిచ్చుచున్నారు. అది క్రీస్తు యేసునందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియై యున్నది. ఏ భేదమును లేదు.23. అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు. 24.కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే క్రీస్తు యేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు. పూర్వము చేయబడిన పాపములను దేవుడు తన ఓరిమివలన ఉపేక్షించినందున.25. ఆయన తన నీతిని కనపరచవలెనని క్రీస్తుయేసు రక్తమునందలి విశ్వాసము ద్వారా ఆయనను కరుణాధారముగా బయలుపరచెను.26. దేవుడిప్పటి కాలము నందు తన నీతిని కనబరచు నిమిత్తము, తాను నీతిమంతుడగు యేసు నందు విశ్వాసము గలవానిని నీతిమంతునిగా తీర్చువాడునై యుండుటకు ఆలాగుచేసెను.**

**3:21 - "అయితే ప్రస్తుత కాలమందు"** పౌలు పాత "ఒడంబడిక"కు "నూతన ఒడంబడిక" అప్పటి "తిరుగుబాటు దారులైన ప్రజలకు" ఇప్పటి "నీతిమంతులైన యుగానికి" మధ్య వ్యత్యాసాన్ని చూపించుచున్నాడు. అప్పుడు ఇది "ప్రస్తుత కాలములో"నకు సమానము. (వ. 26, 'అయితే ప్రస్తుత కాలమందు' 6:22, 7:6 చూడుము).

**"ధర్మశాస్త్రమునకు వేరుగా"** ఈ ఆరంభ అధ్యాయములలో పౌలు మోషే ధర్మశాస్త్రము ఎన్.ఎ.ఎస్.బి. లేదా సాధారణ ధర్మశాస్త్రము (ఎన్.ఆర్.ఎస్.వి., ఎన్.జె.బి., ఎన్.ఐ.వి.) గూర్చి చెప్పుచున్నాడోయనునది తేల్చిచెప్పుట అసాధ్యము. ఈ సందర్భములో ఈ వివాదానికి యూదుల ధర్మశాస్త్రము సరిపడుతుంది. మానవులందరూ బాహ్యముగానో అంతరంగములోనో నీతి నియమాలను, సామాజిక సంబంధమైన నిబంధనలను త్రోసి పుచ్చుచున్నారు. తప్పిపోయిన మానవులుగా మన సమస్య ఏదనగా మన స్వార్థపూరిత, స్వంత కోరికలను కేంద్రముగా చేసుకుని జీవించుటయేగానీ వేరువిధములైన నియమ నిబంధనలు అవసరము లేదు (ఆది. 3 చూడుము).

**ఎన్.ఎ.ఎస్.బి. "దేవుని నీతి"**
**ఎన్.కె.జె.వి., ఎన్.ఆర్.ఎస్.వి. "దేవుని నీతి"**
**టి.ఇ.వి. "ప్రజలను ఆయనను పోలిన నీతిమంతులను చేసుకొను మార్గము"**
**ఎన్.జె.బి. "దేవుని రక్షించు న్యాయము".**

నీతియను మాటతో కూడ యిది ఖచ్చితము అని తెలియచేసే పదము. (డెఫినిట్ ఆర్టికల్) వాడబడలేదు. ఇది దేవుని లక్షణాన్ని బయలుపరచుట లేదు కానీ దేవుడు క్షమించు విధానమును పాపులను అంగీకరించు విధానమును తెలియచేయుచున్నది.

ఈ వాక్యము 1:16-17లో వేదాంతపరమైన అంశములో ఉపయోగింపబడింది. శిలువ వేయబడిన యేసు క్రీస్తులో యాంత్రికము విశ్వాసమను విషయాన్ని ఇది బయలుపరచుచున్నది (వ. 22,24-26).

నిజానికి ఈ పదము (డికాయియోసానీ) మరియు దీని నుండి ఉత్పన్నమయ్యే కొన్ని ఇతర పదములు (2:23లో ఉన్న గుర్తు చూడుము) వాడుటను బట్టి ఈ సందర్భములో దాని ప్రాముఖ్యము తెలియచేయుచున్నది. (1:17, 3:5,21,22,25,26, 4:3,5,6,9,11,13,22, 5:17,21, 6:13,16,18,19,20, 8:10, 9:28,30,31,, 10:3,4,5,6,10,17). ఈ గ్రీకు పదము పాత నిబంధన నిర్మాణ ఉదాహరణయైన (ట్సాదక్) "ప్రమాణము" లేదా "కొలమాన బెత్తము" నుండి వచ్చినది. ఈ ప్రమాణము దేవుడే. ఈ పదము పతనమైపోయిన మానవునికి క్రీస్తు ద్వారా ఉచితముగా ఇవ్వబడిన దేవుని స్వభావమును సూచించుచున్నది (2కొరింథీ 5:21). వారి అవసరతను గుర్తించి వినయముతో గర్వముగా తనను తానే కేంద్రముగా చేసుకున్న మానవుడు ముఖ్యముగా శాస్త్రీయముగా మతానికి ప్రాధాన్యతనిచ్చే మానవుడు దేవుని యొక్క బహుమతిని అంగీకరించియున్నాడు, అంగీకరించుచున్నాడు. **1:17లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము.**

**"బయలు పడుచున్నది"**. ఈ వాక్యము 1:17కు సమానము. అయినప్పటికీ వాడబడిన క్రియ వేరు. ఇక్కడ వాడబడిన క్రియ ఈ విధంగా తర్జుమా చేయబడవచ్చును. "బయలు పరచబడెను మరియు విశదముగా బయలు పరచబడుచూ ఉన్నది". ఇది సంపూర్ణమైన నిశ్చేష్టమైన స్థితిని సూచించుచున్నది. అయితే 1:17లో ఉన్న పర్యాయ పదము ప్రస్తుతాన్ని నిశ్చేష్టమైన స్థితిని సూచించే పర్యాయపదము వాడబడింది. దేవుడు సువార్తను పాత నిబంధనలోను (అధ్యా. 4) మరియు యేసుక్రీస్తులోను తేటతెల్లముగా బయలుపరచెను.

**"మోషే ధర్మశాస్త్రమును, శాస్త్రులునుసాక్ష్యమిచ్చుచున్నారు"**. ఇది హెబ్రీ బైబిలులోని మూడు భాగములలోని (ధర్మశాస్త్రము, ప్రవక్తలు, చరిత్ర గ్రంథాలు) రెండు భాగములను సూచించుచున్నవి. ఈ రెండు భాగములు బైబిలు మొత్తాన్ని సూచించుటకు ఉపయోగించబడినవి. ఇది **"సువార్త"** పాత నిబంధనలో ప్రకటింపబడినదని వివరముగా తెలియచేయబడుచున్నది (లూకా 24:27, అపొ॥కా॥ 10:43). ఇది "కాలక్రమేణా పుట్టిన ఆలోచన కాదు". ప్రణాళిక లేదా చివరి క్షణంలో గబాలున ఏర్పాటు చేయబడిన కార్యక్రమం కాదు (1:2 చూడుము).

**3:22 - "యేసుక్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా".** ఇది నిజముగా యేసుక్రీస్తు విశ్వాసము ద్వారా. ఇది ఒక సూచనపరమైన నిర్మాణము. ఇది గలతీ 2:16లోను, ఫిలిప్పీ 3:9లోను అదే విధమైన రూపంలో రోమా 3:26, గలతీ 2:16,20, 3:22 నందు కూడా తిరిగి ఉపయోగించబడింది. దీని భావము (1) విశ్వాసము లేదా యేసు యొక్క విశ్వాసము (విశేషమైన షష్ఠి విభక్తి) లేదా (2) యేసు మన విశ్వాసమునకు కర్త (విశేషమైన షష్ఠి విభక్తి). ఇదే విధమైన వ్యాకరణ నిర్మాణము గలతీ 2:16లో చూడగలము. ఇది 2వ ఉద్దేశము సరియైనదని గుర్తించడమైనది.

ఇది దేవుడు మానవులను నీతిమంతులుగా ఆరోపించు కార్యరూపమును సూచించుచున్నది. క్రీస్తు యొక్కనీతి ఒక వ్యక్తి నిత్య జీవితములో దేవుడు క్రీస్తు ద్వారా అనుగ్రహించు బహుమతి పొందుట జరిగించింది (4:5, 6:23). ఇది విశ్వాసము ద్వారా / నమ్మకము ద్వారా అంగీకరించబడవలెను (ఎఫెసీ 2:18,9). మరియు దానికి తగినట్లుగా అనుదినము జీవించవలెను (ఎఫెసీ 2:10 చూడుము).

**"అందరికీ"** సువార్త సర్వమానవాళికి ,(వ. 24, యెషయా 53:6, యెహె. 18:23, యోహాను 3:16-17, 1తిమోతి 2:4, 4:10, తీతు 2:11, 2పేతురు 3:9, 1యోహాను 4:14). యెంత గొప్ప సత్యము. ఇది బైబిలు సత్యమైన ఎన్నికకు సమానమైయుండవలెను. దేవుని యొక్క ఎన్నిక ఇస్లామీయులు భావించినట్లు ఒక నిశ్చయత కాదు. లేదా విశేషమైన కాల్విన్ సిద్ధాంతమగు వారు × వీరు అను భావము కాదు. ఇది ఒక ఒడంబడిక అను భావము. పాత నిబంధన గ్రంథములో ఎన్నిక అనునది సేవించుట కొరకు. ఇది ఒక ఆధిక్యత కాదు! పతనమైపోయిన మానవునికి దేవుడు విడుదల వాగ్దానం చేసెను. ఆది. కాం. 3:15. ఇశ్రాయేలు ద్వారా దేవుడు మానవాళినంతటిని ఆహ్వానించెను. (ఆది కాం. 12:3, నిర్గమ 19:5-6) అగస్టీను మరియు కాల్విన్ ద్వారా వేదాంత పరంగా నొక్కి వక్కాణించబడిన ముందుగా నిర్ణయించబడుట అను సిద్ధాంతమును ఎఫెసీ మరియు రోమా 9 అధ్యాయములు బలపరచుచున్నవి.

దేవుడు విశ్వాసులను రక్షణ కొరకు మాత్రమే (నీతిమంతులుగా తీర్చుట) నిర్ణయింపలేదు గానీ పవిత్రీకరించుటకు కూడా నిర్ణయించెను. ఎఫెసీ 1:4, కొలస్సీ 1:12. ఇది (1) క్రీస్తులో మన స్థానమునకును (2కొరింథీ 5:21) లేదా (2) దేవుడు తన యొక్క లక్షణములు తన పిల్లలలో పునరుత్పత్తి చేయుటకును (రోమా 8:28,29, గలతీ 4:19, ఎఫెసీ 2:10) తన పిల్లల పట్ల దేవుని చిత్తము ప్రస్తుత కాలములో వారు క్రీస్తును పోలియుండుటయు, ఒక దినమున ఆయన రాజ్యములో ఉండుట. దేవుడు ముందుగా కొందరిని నియమించుట ఆధిక్యత కలిగించుటకు కాదు గానీ పరిశుద్ధులుగా ఉంచుటకు మాత్రమే! దేవుని యొక్క పిలుపు నిర్ణయింపబడిన కొందరికి మాత్రమే కాదు ఆదాము సంతతి వారందరికిని. దేవుని యొక్క స్వభావమును ధరించుకొనుటకు పిలువబడెను (1థెస్స 5:3, 2థెస్స 2:13). ముందుగా నిర్ణయింపబడుట అను దానిని పరిశుద్ధంగా జీవించుటకు అను నియమం నుండి వేదాంతపరంగా బాడుగకు తీసుకొనిన విధానమును అనుసరించిన యెడల మానవ వేదాంతపరమైన క్రమము శోకభరితమైనదిగా ఉంటుంది. తరచుగా మన వేదాంత పరమైన ఆలోచనలు బైబిలు వాక్యాల ఉద్దేశమును నాశనము చేస్తూ ఉంటాయి.

ప్రత్యేకాంశము చూడుము : ఎన్నిక / ముందుగా నిర్ణయించబడుట మరియు వేదాంత పరమైన సమతుల్యత యొక్క ఆవశ్యకత 8:33లో.

**"నమ్మువారందరికి"** యేసు మానవులందరి కొరకు మరణించెను. అందరు రక్షింపబడుట సాధ్యము. యేసు యొక్క నీతి మానవులకు చెందునట్లు. ఇది మానవుల యొక్క సమ్మతియై యున్నది (వర్తమాన అసమాపక క్రియ) (1:16; యోహాను 1:12, 3:16, 20:31, రోమా 10:9-13, 1. యోహాను 5:13). నీతి ఆరోపించబడుటకు బైబిలు రెండు గురుతులను ఇచ్చియున్నది. విశ్వాసము మరియు మారుమనస్సు (మార్కు 1:15, అపొ॥కా॥ 3:16,19, 20:31 మరియు 1:5లో ఉన్న సూచనను చూడుము). ఈ పాఠ్యభాగము అందరికి రక్షణ సాధ్యము అని స్పష్టముగా చెప్పుచున్నది. కానీ అందరూ రక్షించబడుదురు అని చెప్పుట లేదు.

**"యూదుడని గ్రీసు దేశస్తుడని భేదము లేదు"**. మానవులు (యూదులు, అన్యులు) రక్షింపబడుటకు ఒకే ఒక్క మార్గమున్నది. ఒకే ఒక్కరి ద్వారా రక్షింపబడుదురు (యోహాను 10:1-2,7, 11:25, 14:6). ఎవరైనను మరియు ప్రతి ఒక్కరు

యేసు క్రీస్తునందు విశ్వాసముంచుట ద్వారా మాత్రమే రక్షణ పొందుదురు (1:16, 4:11,16, 10:4,12; గలతీ 3:28, కొలస్సీ 3:11).

**3:23-26** ఇది గ్రీకులో ఒక వాక్యము.

**3:23ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి.**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"అందరు పాపము చేసి తప్పిపోయిరి"**

**టి.ఇ.వి .** **"మనుష్యులందరును పాపము చేసిరి మరియు దూరముగా వెడలిపోయిరి"**

**జె.బి.** **"పాపము చేసిరి మరియు పోగొట్టుకొనిరి"**

ఇది 1:18, 3:20 వరకు గల భాగము యొక్క సారాంశము. ప్రతిఒక్కరు క్రీస్తు ద్వారా రక్షింపబడవలసిన ఆవశ్యకత ఉన్నది (3:9,19, 11:32, గలతీ 3:22, యెషయా 53:6). "పాపము చేసిరి" అనునది అనిశ్చితమైన క్రియారూపపకమునకు సూచనగా ఉండగా "పోగొట్టుకొనిరి" అనునది వర్తమాన తటస్థ స్థితికి సూచనగా ఉన్నది. బహుశా ఈ వాక్యము మానవులలో సామూహిక పతనానికి (5:12-21 చూడుము) మరియు మానవులు వారి తిరుగుబాటు కార్యములు చేయుచునే యుండుటను సూచించుచున్నది. అధునిక ఇంగ్లీష్ తర్జుమాదారులు ఈ విషయముపై ప్రత్యేకముగా స్పందించుట లేదు.

ఈ వచనము వేదాంత పరంగా 21వ వచనానికి మరియు 24వ వచనానికి సంబంధం సూటిగా లేదు.

**"దేవుని మహిమ"** పాత నిబంధనలో సాధారణముగా "మహిమ" అను పదమునకు వాడబడిన హెబ్రీ పదము (కబద్), సహజముగా వ్యాపార సంబంధమైన పదము (రెండు కొలబద్దలను సూచిస్తుంది). దీని భావము "భారముగా ఉండుట" భారముగా వుండునది, విలువైనది లేదా నికరమైన సామర్థ్యము కలది. తరచుగా దీనికి ప్రకాశమానమైన అను మాటను దేవుని యొక్క గొప్పతనమును తెలియచేయుటకు కలుపుదురు (నిర్గమ 19:16-18, 24:17, యెషయా 60:1,2). ఆయన మాత్రమే అర్హుడు మరియు ఘనపరచదగినవాడు. ఆయన పతనమైపోయిన మానవులను ఆకర్షించుకొనగలిగిన ప్రకాశమైనమైన కాంతి గలవాడు (నిర్గమ 33:17-23, యెషయా 6:5). క్రీస్తు ద్వారా మాత్రమే దేవునిని సంపూర్ణముగా తెలిసికొనగలము. (యిర్మియా 1:14, మత్తయి 17:2, హెబ్రి 1:3, యాకోబు 2:1).

**"మహిమ"** అను పదము సందిగ్ధమైన పదము (1) ఇది బహుశా "దేవుని నీతి"కి సమానము (వ.21); (2) ఇది బహుశా దేవుని అంగీకారమునకు గురుతు కావచ్చును (యోహాను 12:43 చూడుము). (3) ఇది మానవుడు ఏ దేవుని స్వరూపమందు సృష్టింపబడి యున్నాడో ఆ దేవుని స్వరూపమునకు గురుతు కావచ్చును (ఆది కాం. 1:26, 27; 5:1, 9:6), అయితే తిరుగుబాటు వలన ఆ స్వరూపము తరువాత చెరిగిపోయెను (ఆది కాం. 3:1-22), కానీ క్రీస్తు ద్వారా అది తిరిగి ఇవ్వబడెను (2కొరింథీ 3:18). ఈ పదము మొట్టమొదటి సారిగా పాత నిబంధనలో యెహోవా ప్రసన్నత తన ప్రజలతో ఉండిన సందర్భంలో ఉపయోగించబడింది. ఇప్పటికిని అదియే గుర్తియై యున్నది (నిర్గమ 16:7,10, లేవీ 9:23, సంఖ్యా 14:10).

## ప్రత్యేకాంశము : మహిమ

బైబిలు తలంపు "మహిమ"ను వివరించుట బహు కష్టతరము. విశ్వాసుల మహిమ సువార్తను అర్థము చేసుకొనుటయు మరియు దేవునిలో కలుగునదియునైయున్నది గానీ వారిలో లేదు (1:29-31, యిర్మియా 9:23,24).

పాత నిబంధనలో సాధారణముగా "మహిమ" అను పదమునకు వాడబడిన హెబ్రీ పదము (కబద్) సహజముగా వ్యాపార సంబంధమైన పదము (రెండు కొలబద్దలను సూచిస్తుంది). దీని భావము (భారముగా ఉండుట) భారముగా ఉండునది, విలువైనది లేదా నికరమైన సామర్థ్యము గలది. తరచుగా దీనికి ప్రకాశమైన అను మాటను దేవుని యొక్క గొప్పతనమును తెలియచేయుటకు కలుపుదురు (నిర్గమ 19:16-18, 24:17, యెషయా 60:1,2). ఆయన మాత్రమే అర్హుడు మరియు ఘనపరచదగినవాడు. ఆయన పతనమైపోయిన మానవులను ఆకర్షించుకొనగలిగిన ప్రకాశమానమైన కాంతి గలవాడు (నిర్గమ 33:17-23; యెషయా 6:5). క్రీస్తు ద్వారా మాత్రమే యెహోవాను సంపూర్ణముగా తెలుసుకొనగలము (యిర్మియా 1:14, మత్తయి 17:2, హెబ్రీ 1:3, యాకోబు 2:1).

"మహిమ" అను పదము సందిగ్ధమైన పదము (1) ఇది బహుశా దేవుని నీతికి సమానము. (2) ఇది పరిశుద్ధతకు దేవుని సంపూర్ణతకు గురుతుగా చెప్పవచ్చును. లేదా (3) ఇది మానవుడు ఏ దేవుని స్వరూపమందు సృష్టింపబడి యున్నాడో ఆ దేవుని స్వరూపమునకు గురుతు కావచ్చును (ఆది కాం. 1:26-27, 5:1, 9:6), అయితే తిరుగుబాటు వలన తరువాత ఆ రూపము చెరిగిపోయెను (ఆది కాం. 3:1-22). ఇది మొదటిగా ఇశ్రాయేలు ప్రజలు అరణ్యములో తిరుగులాడుచుండిన కాలంలో యెహోవా ప్రసన్నత వారితో ఉండిన కాలంలో వాడబడింది (నిర్గమ 16:7,10; లేవీ 9:23; సంఖ్యా 14:10).

**3:24 "ఆయన కృప చేతనే ఉచితముగా నీతిమంతులని తీర్చబడిరి"**. ఇది వర్తమాన కాలమును గూర్చిన నిశ్చేష్టమైన అసమాపక క్రియ. ఇక్కడే సువార్త ఆరంభమైనది - నీతిమత్వమునిచ్చు దేవుని కృప (5:15-17, 6:23). గ్రీకు పదము

"నీతిమంతునిగా తీర్చుట" (ఒకాయి యూ) నీతికి వాడబడిన (డెకోయోసునీ) అను పదమూలము నుండి వచ్చినది. దేవుడే నిత్యము ప్రథమముగా ప్రయత్నము ఆరంభించును (యోహాను 6:44,65 చూడుము).

వ. 24,25లో రక్షణను వివరించుటకు మూడు ఉదాహరణములు వాడబడినవి. (1) "నీతిమంతులుగా తీర్చబడిరి" అనునది న్యాయశాస్త్ర సంబంధమైన పదము. దీని భావము "అపరాధ రుసుము విధించలేదు" లేదా "నిర్దోషియని ప్రకటించుట". (2) "విమోచనము" దీని భావము బానిసల సంతనుండి విడిపించుట అనగా అపరాధ రుసుము చెల్లించి తిరిగి కొనుట లేదా విడిపించుట. (3) "ప్రాయశ్చిత్తము" ఇది బల్యర్పణకు సంబంధించిన క్రమము నుండి తీసుకొనినది మరియు దీని భావము కప్పుట లేక పరిహరించుట. ఇది ప్రాయశ్చిత్త దినమున బల్యర్పణ రక్తము చిందించు స్థలమైన నిబంధన మందసము యొక్క మూతను సూచించుచున్నది (లేవీ 16; హెబ్రీ 9:5).

**ప్రత్యేకాంశము : ఒక వ్యక్తి యొక్క రక్షణకు క్రొత్త నింబంధన ఆధారములు. ఇది ఈ క్రింది వాటిపై ఆధారపడి యున్నది.**

1. తండ్రి స్వభావము (యోహాను 3:16 చూడుము), కుమారుని పని (2కొరింథీ 5:21 చూడుము) మరియు పరిశుద్ధాత్మ పరిచర్య (రోమా 8:14-16) మానవునిపై ఆధారపడి యుండలేదు.

2. ఇది ఒక బహుమతి (రోమా 3:24, 6:23, ఎఫెసీ 2:5, 8-9).

3. ఇది ఒక నూతన జీవితము, నూతన ప్రపంచ ఉద్దేశ్యము (యాకోబు మరియు 1యోహాను).

4. ఇది జ్ఞానము (సువార్త) సహవాసము (విశ్వాసంలో మరియు యేసుతో) మరియు నూతన జీవిత విధానము (ఆత్మచేత నడిపింపబడుట, క్రీస్తును పోలియుండుట), అను మూడును, దీనిలో ఏ ఒక్కదానివలనైనను సాధ్యము కాదు.

**"బహుమానము"** పౌలు ఈ తలంపును అనేక పర్యాయములు వివిధ పదములతో ఉపయోగించెను.

1. డోరియన్, సహాయక క్రియ, "ఉచితముగా"

2. డోరియా, నామవాచకము, "ఉచిత బహుమానము"

3. డోరోన్, నామవాచకము, "బహుమానము" (ఎఫెసీ 2:8 చూడుము)

4. కరిస్మ, నామవాచకము, "ఉచిత రుణము" లేదా ఉచిత అనుగ్రహము (1:11; 5:15,16, 6:23; 11:29; 12:6).

5. కరిసోమాయ్, క్రియ, "ఉచిత అనుగ్రహముగా యిచ్చుట" (8:32 చూడుము).

6. కరిస్, నామవాచకము, "ఉచిత అనుగ్రహము" లేదా "ఉచిత బహుమతి" (4:4,16, 11:5,6; ఎఫెసి 2:5,8)

**"క్రీస్తుయేసు నందలి విమోచనము ద్వారా"** మన రక్షణకు యంత్రము యేసు ప్రత్యామ్నాయ మరణము మరియు పునరుత్థానము. బైబిలు యొక్క చూపు ఎంత చెల్లించబడింది, ఎవరు చెల్లించినారు అనుదానిపై లేదు (అగస్టీన్) గాని నిరపరాధి బలియగుట ద్వారా మానవులు పాపదోషము నుండి మరియు శిక్ష నుండి విడిపింపబడిరి అనుదానిపై వున్నది (యోహాను 1:29,36, 2కొరింథీ 5:21, 1పేతురు 1:19). ఈ వచనము ఆదికాం. 3:15 యొక్క బహుమూల్యతను కూడా చూపించుచున్నది. యేసు శాపమును భరించెను (గలతీ 3:13 చూడుము) మరియు పతనమైపోయిన మానవునికి బదులుగా మరణించెను (2కొరింథీ 5:21 చూడుము). రక్షణ ఉచితము కావచ్చునుగాని వెల తక్కువైనది కాదు.

**ప్రత్యేకాంశము: ప్రాయశ్చిత్త మరణము / విమోచనము**

**I.** పాత నిబంధన గ్రంథము

ఎ. ముఖ్యముగా ఇక్కడ ఈ తలంపును తెలియచేయు న్యాయశాస్త్ర సంబంధమైన రెండు హెబ్రీ పదములు కలవు.

1. గాల్, దీని భావము పైకము చెల్లించుట ద్వారా "విడిపించుట" అని అర్థము. గోఎల్ అను పదము యొక్క రూపము మధ్యవర్తి, సాధారణంగా ఒక కుటుంబ సభ్యుడు అను తలంపును చేర్చుతుంది. వస్తువులను, జంతువులను, భూమిని (లేవీ 25,27) లేక బంధువులను (రూతు 4:15, యెషయా 22:29) విడిపించుటకు అధికారము కలిగించు సామాజిక అంశము. వేదాంతపరంగా ఐగుప్తు నుంచి ఇశ్రాయేలీయులను యెహోవా విడిపించును అనుదానికి బదిలీ చేయబడినది (నిర్గమ 6:6, 15:13, కీర్తన 74:2, 77:15, యిర్మియా 31:11). "ఆయన విమోచకుడయ్యెను" (యోబు 19:25, కీర్తన 19:14, 78:35, సామె 23:1, యెషయా 41:14, 43:14, 44:6,24, 47:4, 48:17, 49:7,26, 54:5,8, 59:20, 60:16, 63:16, యిర్మియా 50:34 చూడుము).

2. పదహ్, సాధారణంగా దీనికి "విడిపించుట" అని భావము.

ఎ. తొలి సంతానము విడిపించబడుట, నిర్గమ 13:13,14 మరియు సంఖ్యా 18:15-17.

బి. శరీర సంబంధమైన విడుదల ఆత్మ సంబంధమైన విడుదలను విభేదించును కీర్తన 49:7,8,15.

సి. యెహోవా ఇశ్రాయేలీయులను వారి పాపము నుండియు, తిరుగుబాటు నుండియు విడిపించును, కీర్తన 130:7-8.

డి. వేదాంత పరమైన తలంపు దానికి సంబంధమగు మూడు విషయములతో కూడియున్నది.

1. అవసరమున్నది, బంధకము, ఒప్పందమును రద్దు చేయుట, చెరసాలలో బంధింపబడినట్లుగా.

ఎ. భౌతికమైన

బి. సామాజికమైన

సి. ఆత్మీయమైన (కీర్తన 130:8).

2. విడుదల, విమోచన మరియు తిరిగి చేర్చుకొనుటకు వెల చెల్లించవలెను.

ఎ. రాజ్యముగా, ఇశ్రాయేలు (ద్వితీ 7:8 చూడుము)

బి. వ్యక్తిగతముగా (యోబు 19:25-27, 33:28 చూడుము)

3. మధ్యవర్తిగా మరియు ఉపకారిగా ఒకరు పని చేయవలెను. గాల్ నందు ఒకరు అనగా ఒక కుటుంబ సభ్యుడు లేదా బంధువు (అనగా గోఎల్)

4. యెహోవా తరచుగా తనను తాను కుటుంబ సభ్యునిగా తెలియచేసుకొనెను.

ఎ. తండ్రి

బి. భర్త

సి. సమీప బంధువు

యెహోవా వ్యక్తిగత ఏజెన్సీ ద్వారా విమోచన కార్యము జరిగించెను; పైకము చెల్లించబడెను, విమోచనను సాధించెను.

**II.** క్రొత్త నిబంధన గ్రంధము

ఎ. ఈ వేదాంత పరమైన తలంపును తెలియపరచుటకు అనేక పదములు వాడబడినవి.

1. అగొరజో (1కొరింథీ 6:20, 7:23, 2పేతురు 2:1, ప్రకటన 5:9, 14:34 చూడుము). ఇది ఏదో ఒకదాని నిమిత్తము పైకము చెల్లించుట అని తెలియచేయు వ్యాపార సంబంధమైన పదము. మనము మన జీవితములను స్వాధీనపరచుకోలేని, రక్తము ద్వారా కొనబడిన ప్రజలము. మనము క్రీస్తుకు సంబంధించినవారము.

2. ఎక్సాగొరజో (గలతీ 3:13, 4:5, ఎఫెసీ 5:16, కొలస్సీ 4:5 చూడుము). ఇది కూడా వ్యాపార సంబంధమైన పదము. ఇది మనకు బదులుగా యేసు పొందిన ప్రాయశ్చిత్త మరణమును తెలుపుచున్నది. యేసు ధర్మశాస్త్ర ఆధారమైన క్రియల సంబంధమైన శాపమును భరించెను (మోషే ధర్మశాస్త్రము). ఇది పాపభరితమైన మానవులు పూర్తి చేయలేదు. ఆయన మనందరి కొరకు శాపమును భరించెను (ద్వితీ 21:23 చూడుము). యేసులో దేవుని నీతి మరియు ప్రేమ సంపూర్ణ క్షమాపణలోనికి, సంపూర్ణ అంగీకారములోనికి, సంపూర్ణ కార్యాచరణలోనికి ప్రవేశించింది.

3. లుయో, "విడిపించబడుట".

ఎ. లుట్రాన్, "పైకము చెల్లించుట" (మత్తయి 20:28, మార్కు 10:45). ఈ మాటలు యేసు తన రాకకొరకైన ఉద్దేశమును నెరవేర్చుటకును తాను రుణపడియుండని పాప పరిహారము చెల్లించుట ద్వారా లోక రక్షకునిగా ఉంచుటను గూర్చి తన నోటి ద్వారా తానుపయోగించిన బలమైన మాటలు (యోహాను 1:29 చూడుము).

బి. లుట్రూ, "విడిపించుట".

(1)ఇశ్రాయేలీయులను విడిపించుటకు, లూకా 24:21.

(2) ప్రజలను విడిపించుటకును వారిని పరిశుద్ధపరచుటకును అతడు తనను తాను సమర్పించుకొనెను. తీతు 2:14.

(3) దోషము లేని ప్రత్యామ్నాయముగా ఉండుట. 1పేతురు 1:18-19).

సి. లుట్రోసిస్, "విముక్తి, విడుదల, లేదా విమోచన".

(1)యేసుక్రీస్తును గూర్చి జెకర్యా ప్రవచనము, లూకా 1:68.

(2) యేసును గూర్చి అన్నా దేవునికి స్తుతి చెల్లించుట, లూకా 2:38.

(3) యేసు మేలైన బలిగా ఒకే పర్యాయము బలియగుట, హెబ్రీ 9:12.

4. అపొలిట్రోసిస్

ఎ.రెండవ రాకడలో విముక్తి (అపొ॥కా॥ 3:19-21 చూడుము)

(1) లూకా. 21:28

(2) రోమా. 8:23

(3) ఎఫె. 1:14, 4:30

(4) హెబ్రి. 9:15

బి.యేసుక్రీస్తు మరణంలో విముక్తి

(1) రోమా. 3:24

(2) 1 కొరి. 1:30

(3) ఎఫె. 1:7

(4) కొల. 1:14

5. అన్టిలిట్రోన్ (1తిమోతి 2:6). శిలువ మీద యేసు మరణించిన ప్రత్యామ్నాయ మరణము నుండి విడుదలను జత కలిపే ఈ పాఠ్యభాగము ప్రాముఖ్యమైనది. (తీతు 2:14లో వలె) ఆయన ఒక్కడైన మరియు అర్హత కలిగిన ఒకే ఒక్క బలి; అందరికొరకు మరణించినవాడు (యోహాను 1:29, 3:16,17, 4:42, 1తిమో 2:4, 4:10; తీతు 2:11, 2పేతు 3:9, 1యోహాను 2:2, 4:14).

బి. క్రొత్త నిబంధన గ్రంథములో ఈ భావమునిచ్చు వేదాంతపరమైన తలంపు

1. మానవుడు పాపమునకు దాసుడాయెను (యోహాను 8:34, రోమా 3:10-18; 6:23).

2. మానవుడు పాపమునకు దాసుడను విషయము పాత నిబంధన గ్రంథములోని మోషే ధర్మశాస్త్రము (గలతీ 3) మరియు కొండమీద యేసు చేసిన ప్రసంగం (మత్త 5-7) బయలు పరచెను. మానవుల క్రియలు మరణమునకు కారణమాయెను (కొలస్సీ 2:14).

3. దోషములేని దేవుని గొర్రెపిల్లయైన యేసు ఈ లోకమునకు వచ్చి మన స్థానములో మరణించెను (యోహాను 1:29; 2కొరింథీ 5:21). మనము దేవుని సేవించునట్లు పాపము నుండి కొనబడియున్నాము (రోమా 6).

4. మన తరపున పనిచేసిన యెహోవా మరియు యేసు ఒకరికొకరు సమీప బంధువులని భావము. ఇది కుటుంబ సంబంధమైన బంధమును కొనసాగించుచున్నది (అనగా తండ్రి, భర్త, కుమారుడు, సహోదరుడు, సమీప బంధువు).

5. విముక్తియనగా సాతానుకు అపరాధము చెల్లించుట కాదు (మధ్యయుగ వేదాంతము) కానీ దేవుని ప్రేమ మరియు దేవుని ఏర్పాటుల వలన దేవుని వాక్యముతోను, దేవుని నీతితోను సమాధానపరచబడుట. సిలువనొద్ద సమాధానము తిరిగి స్థాపించబడింది, మానవుల తిరుగుబాటు క్షమించబడింది. దేవునితో అన్యోన్య సహవాసము కలిగియుండుట ద్వారా మానవునిలో దేవుని స్వరూపము సంపూర్ణముగా పనిచేయుట ఆరంభమైంది.

6. విమోచన అనునది భవిష్యత్‌కు సంబంధించిన కార్యక్రమమను ఆలోచన కూడా వచ్చుచున్నది (రోమా 8:23, ఎఫె. 1:14, 4:30). మన శరీరములు పునరుత్థానము చెందుటయు మరియు త్రియేక దేవునితో ఐక్యపరచబడుటయు కూడా జరుగును.

**3 :25 ఎన్ఎఎస్‌బి "దేవుడు ఎవరిని బయలుపరచెను"**

**ఎన్‌కెజెవి "దేవుడు ఎవరిని ఏర్పరచెను"**

**ఎన్ఆర్ఎస్‌వి "దేవుడు ఎవరిని ముందుగా పంపెను"**

**టిఇవి "దేవుడు ఎవరిని ఇచ్చెనో"**

**జెబి "దేవుని చేత ఎవరు నియమింపబడెనో"**

ఇది అనిశ్చయమైన తటస్థ స్థితికి సూచన. దీని భావము దేవుడు తన హృదయమును తానే మరియు క్రీస్తు మరణము యొక్క ఉద్దేశమును బయలుపరచెను (ఎఫె 1:9). యేసుక్రీస్తు బలి అర్పణ దేవుని నిత్య విమోచన ప్రణాళికలో ప్రమేయం కలిగియున్నది (యెషయా 53:10, ప్రకటన 13:8). 9:11లో ఉన్న సూచనను చూడుము.

గ్రీకు పదము ఎన్‌డిక్నుమయ్ (ఎండీక్సిస్ 3:25,26) రోమా పత్రికలో అనేక పర్యాయములు ఉపయోగించబడనవి (2:15, 9:17,23, ఎల్ఎక్స్ఎక్స్ 9:16) దీనియొక్క భావము ప్రదర్శించుట, బహిరంగపరచుట అని అర్థము. మానవులు

దేవుని విమోచన ఉద్దేశాన్ని ప్రణాళికను, నీతిమత్వమును అర్థం చేసుకొనవలసినదని దేవుని కోరిక. ఈ సందర్భము ఈ క్రింది వాటిని గూర్చి బైబిల్ ఆధారితమైన ప్రపంచ ఉద్దేశమును తెలియ చేయుచున్నది.

1. దేవుని స్వరూపమును గూర్చి
2. క్రీస్తు యొక్క పనిని గూర్చి
3. మానవుల యొక్క అవసరతను గూర్చి
4. విమోచన ఉద్దేశమును గూర్చి

దేవుడు మనము వీటిని అర్థం చేసుకొనవలెనని కోరుచున్నాడు. క్రైస్తవ్యమును సరిగా అర్థం చేసుకొనుటకు ఈ సందర్భం చాలా ప్రాముఖ్యమైనది. కొన్ని పదములు సందిగ్ధమైనవిగా ఉండును. లేదా అనేక విధములుగా అర్థం చేసుకొనవచ్చును. అయితే ఆ మొత్తాన్ని గూర్చిన ఆలోచన బహు స్పష్టమైనదిగాను తేటతెల్లము గాను ఉన్నది. ఈ సందర్భము క్రొత్త నిబంధనకు వేదాంత పరమైన ఉత్తర ధృవము (నక్షత్రము).

| | |
|---|---|
| **ఎన్ఎఎస్బి** | **"యేసుక్రీస్తు రక్తములో కరుణాధారముగా"** |
| **ఎన్కెజెవి** | **"యేసుక్రీస్తు రక్తము ద్వారా కరుణాధారమగునట్లు"** |
| **ఎన్ఆర్ఎస్బి** | **"యేసురక్తము ద్వారా ప్రాయశ్చిత్త బలి అగునట్లు"** |
| **టిఇవి** | **"గనుక ఆయన రక్తము ద్వారా ఆయన మానవుల పాపములు పరిహరించబడుటకు మార్గమగును"** |
| **జెబి** | **"మానవులు దేవునితో ఐక్యపరచబడునట్లు తన జీవితమును బలి అర్పించుట"** |

గ్రీకు-రోమా ప్రపంచము ఈ మాటను విడిపోయిన దేవునితో అపరాధరుసుము చెల్లించుట ద్వారా, సెప్టుజంట్లో ఉద్దేశించినట్లు కాక, ఏ దేవునియొద్ద నుండి వెడలిపోవునో ఆ దేవునితో ఐక్యము చేయబడు సందర్భంలో ఉపయోగించుదురు. ఈ పదమును సెప్టుజెంట్లోను హెబ్రీ 9:5లకు కరుణా పీఠము అనియూ అను మాటను తర్జుమా చేయుటకు ఉపయోగించిరి.

ఇది దేశముల తరపున ప్రాయశ్చిత్తము సంపాదించు స్థలమైన అతి పరిశుద్ధ స్థలములో ఉండే నిబంధన మందసము యొక్క మూత. ఈ పదము పాపము విషయంలో దేవుని యొక్క వైపరీత్యమును తగ్గించు విధముగా వాడబడకూడదు కానీ పాపుల విషయములో దేవుని విమోచనార్థమైన అనుకూల ఉద్దేశము తెలియపరచేదిగా ఉండవలెను. జేమ్స్ స్టివార్ట్ రచించిన "ఎ మాన్ ఇన్ క్రైస్ట్" పేజీ 214-224లో ఒక మంచి సంభాషణను చూడగలము. ఈ కార్యమును సాధించుటకు ఒక మార్గమేదనగా ఈ పదమును ఈ విధముగా తర్జుమా చేయుట. దీనివలన క్రీస్తులో దేవుని పనియైన "ప్రాయశ్చిత్త బలి" లేదా "ప్రాయశ్చిత్తార్థమైన శక్తి" కనపరుస్తుంది.

"ఆయన రక్తములో" అనునది వేరొకరికి బదులుగా బలియైపోయే నిర్దోషమైన దేవుని గొర్రెపిల్లను గూర్చి చెప్పుటకు హెబ్రీయులు ఉపయోగించు ఒక పద్ధతి (యోహాను 1:29). దీనిని సంపూర్ణంగా అర్థం చేసుకొనుటకు లేవీ 1-7 చాలా ప్రాముఖ్యమైనది. అలాగుననే 16 అ॥లో వున్న ప్రాయశ్చిత్తము కూడా ప్రాముఖ్యమైనది. రక్తము అనునది దోషులైన వారి తరపున పాపములేని జీవితమును సమర్పించుటను సూచించుచున్నది (యెషయా 52:13 నుండి 53:12)

**"విశ్వాసము ద్వారా"** ఇది ఎవరికైనా యాంత్రికము మరియు వేరొకరికి బదులుగా ఉండిన యేసు మరణము. ప్రతి ఒక్కరి యొక్క వ్యక్తిగత లాభము నిమిత్తము.

ఈ వాక్యము 5వ శతాబ్ధం నుండి 12వ శతాబ్ధం వరకు (క్రిసోస్టమ్ వారు ఉపయోగించిన గ్రీకు ప్రతి కూడా) అమలులో ఉన్న ప్రాచీన అన్షియల్ ప్రతి ఎ(2127)లో ఈ మాట విడిచిపెట్టడమైనది. ఇది ఇతర అన్ని గ్రీకు ప్రతులలో చేర్చబడినది. కొన్నింటిలో విశ్వాసము అను మాటతో స్పష్టమైన సమయమును తెలియచేయు డెఫినెట్ ఆర్టికల్ను ఉపయోగించిరి. కొందరు ఈ విధముగా ఉపయోగించ లేదు అయినప్పటికినీ అది భావమును ప్రభావితం చేయలేదు. యుబిఎస్ (కొద్దిపాటు అపనమ్మకముతో) దీనిని బి గా గుర్తించినది.

**"ఆయన తన నీతిని కనపరచవలెనని"** దేవుడు తన ప్రవర్తనలోను, మాటలలోను సత్యవంతుడై యుండవలెను (మలాకీ 3:6). పాత నిబంధన గ్రంథములో పాపము చేయువాడు మరణింపబడవలెనని వ్రాయబడినది. (యోహా 18:4,20 చూడుము). దేవుడు దోషిని నిర్దోషిగా ఎంచనని చెప్పెను. (నిర్గోమ 23:7). పతనమైన మానవుని నిమిత్తమైన దేవుని ప్రేమ బహు ఉన్నతమైనది. ఆయన మానవరూపిగా వచ్చుటకు ఇష్టపడి, ధర్మశాస్త్రమును నెరవేర్చి, పతనమైన మానవుని స్థానములో మరణించెను. ప్రేమ మరియు న్యాయము యేసులో కలుసుకొనెను (వ 26).

**ఎన్ఎఎస్బి, ఎన్కెజెవి, ఎన్ఆర్ఎస్వి "పూర్వం చేయబడిన పాపములను ఆయన ఉపేక్షించెను"**

**టిఇవి** **"పూర్వము ఆయన ఓరిమి కలిగినవాడు మరియు ప్రజల పాపములను ఆయన ఉపేక్షించెను"**

**ఎన్‌జెబి** **"పూర్వ కాలములో, పాపములు ఉపేక్షించబడినపుడు".**

**"ఉపేక్షించెను"** అను పదము గ్రీకులో "పరెసిస్". క్రొత్త నిబంధనలో ఇక్కడ వాడబడినది. సెప్తుజెంట్‌లో ఎక్కడనూ వాడబడలేదు. గ్రీకు సంఘ పితరులు మరియు జెరోమ్ దీని గ్రీకు సాహిత్యపరమైన భావము "రుణములు క్షమింపబడుట"ను తీసుకొనెను (మౌల్టన్ మరియు మిల్లిగన్ పేజీ 493). అయినప్పటికినీ "పరీమి" అను క్రియ దేని నుండి వచ్చియున్నదో దాని భావము "ప్రక్కగా పోనిచ్చుటకు" లేదా "సడలించుటకు" (లూకా 11:42).

కాబట్టి ప్రశ్న ఏదనగా క్రీస్తు భవిష్యత్‌లో చేయబోయే కార్యమును చూసి దేవుడు వారి పాపములను క్షమించెనా లేదా ఈ పాపమును గూర్చిన సమస్యను యేసుక్రీస్తు తన మరణము ద్వారా సంధించునని ఎరిగి వాటిని చూసీ చూడనట్లు వదిలివేసెనా? ఫలితము ఒక్కటే మానవపాపము పూర్వపాపము, ప్రస్తుత పాపము, భవిష్యత్ పాపము క్రీస్తు బలి అర్పణ ద్వారా సంధించబడును.

ఇది క్రీస్తు పని కొరకు ఎదురుచూస్తూ గతంలో చేసిన దేవుని కృపా కార్యము (అపా॥కా॥ 17:30, రోమా 4:15, 5:13). ఆలాగుననే ప్రస్తుత మరియు భవిష్యత్‌లో జరుగు కార్యముల కొరకు దేవుడు పాపమును సాధారణమైన విషయముగా తలంచలేదు మరియు తలంచుచూ ఉండలేదు. కానీ యేసుక్రీస్తు యొక్క బలి అర్పణను దేవునితో నిత్య సహవాసమునకు అడ్డుగా మానవుల తిరుగుబాటు ధోరణికిని అంతిమ పరిష్కారము అంగీకరించెను.

**3:26 వ**. 25లో ఉన్న నీతి అను పదము శబ్ద లక్షణము ప్రకారము "న్యాయము" 26లో ఉన్న "న్యాయాధిపతి" అను పదములకు సంబంధించినదిగా ఉన్నది. దేవుని యొక్క స్వభావము క్రీస్తు నందలి విశ్వాసము ద్వారా విశ్వాసుల జీవితాలలో కనబడవలెనని దేవుడు కోరెను. యేసు మన నీతి ఆయెను (2కొరింథీ 5:21 చూడుము). అయితే విశ్వాసులు కూడా ఆయన నీతి అనుసరించువారై యుండవలెను. ఆయనను పోలి నడుచుకొనవలెను. (రోమా 8:29). 1:17లో ఉన్న ప్రత్యేకాంశము పరిశీలించుము.

**ఎన్ఎఎస్‌బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము:- 3:27-30**

**[27]కాబట్టి అతిశయ కారణం ఎక్కడ అది కొట్టివేయబడెను, ఎట్టి కార్యమును బట్టి అది కొట్టివేయబడెను? క్రియా న్యాయమును బట్టియా? కాదు, విశ్వాసమును బట్టియా? కాక ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మానుషులు నీతిమంతులుగా తీర్చబడుచున్నారని యెంచుచున్నాము. దేవుడు యూదులకు మాత్రమే దేవుడా? అన్యజనులకు దేవుడు కాడా? అవును. అన్యజనులకును దేవుడే. దేవుడు ఒక్కడే గనుక ఆయన సున్నతి గలవారిని, విశ్వాస మూలముగాను, సున్నతి లేని వారిని విశ్వాసము ద్వారాను నీతిమంతులుగాను తీర్చును.**

**3:27 "అతిశయ కారణమెక్కడ"** అతిశయము అను మాటతో ఆర్టికల్ ఉపయోగించుట యూదుల గర్వమును సూచిస్తుంది (2:17,23). సువార్త అణకువగలదిగా ఉన్నది. పతనమైపోయిన మానవులు (యూదులు, అన్యులు) వారికి వారే సహాయము చేసుకొనలేదు (ఎఫె 2:8,9 చూడుము). ప్రత్యేకాంశము చూడుము 2:17లో అతిశయము.

**"అది కొట్టివేయబడెను"** ఈ పదము (ఎక్ (బయట) మరియు క్లియో (మూయుట)) అను పదము ఇక్కడ మరియు గలతీ 4:17 వాడబడెను. దీని భావము "బయటకు నెట్టివేయబడుట".

**"విశ్వాసమును బట్టియో"** యిర్మియా 31:31-34లో ఉన్న దేవుని నూతన నిబంధన మనము చేయు కార్యములపై ఆధారపడియుండలేదు. కానీ ఆయన దయా గుణము నందును మరియు వాగ్దానములనందును నమ్మకము/విశ్వాసము (పిస్టిస్) ఉంచుట వలననే పాత మరియు క్రొత్త నిబంధనలు పతనమైపోయిన మానవుని దేవుని స్వభావము (నీతిమంతునిగా)లోనికి మార్చుటకే నియమింపబడి యున్నది. పాతది బాహ్య సంబంధమైన ధర్మశాస్త్రము, నూతన నిబంధన, నూతన హృదయం ద్వారా యెహెజ్కేలు 36:26,27 గురి మాత్రం ఒక్కటే.

**3:28 "ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు లేకుండా విశ్వాసము వలననే మనుషులు నీతిమంతులుగా తీర్చబడుచున్నామని మనము యెంచుచున్నాము".** ఇది 3:21-26లో ఉన్న భాగము యొక్క సారాంశము మరియు 4-8 అ॥లకు ముంగుర్తుగా ఉన్నది. (2తిమోతి 1:9, తీతు 3:5) రక్షణ యేసుక్రీస్తు చేసి ముగించిన క్రియలయందు విశ్వాసముంచుట ద్వారా కలుగు ఉచిత బహుమానము (3:24, 5:15,17, 6:23, ఎఫె 2:8-9). అయినప్పటికినీ పరిపక్వత "సమస్తమై యుండెను" విధేయతతో కూడిన జీవితము, సేవించుట మరియు ఆరాధనయై యున్నది (గలతీ 5:6, ఎఫెసీ 2:10, ఫిలిప్పీ 2:12 మరియు 1:5లో ఉన్న సూచనను చూడుము)

**3:29** దేవుని యొక్క ఉద్దేశము ఆయన స్వరూపములో సృష్టించబడిన మానవులందరి విడుదలను గూర్చినదై యున్నది. ఆది 11:26, 5:1, 9:6, 3:15లో ఉన్న విమోచనార్థమైన వాగ్దానము అందరి నిమిత్తమై యున్నది. సర్వమానవాళిని ఏర్పరచుకొను నిమిత్తము అబ్రహామును ఏర్పరచుకొనెను (ఆది 12:31, నిర్గ 19:4-6, యోహాను 3:16).

ఈ వచనము 3:9వలె, రోమా సంఘములో విశ్వాసులైన యూదా నాయకులకును, నీరో చక్రవర్తి శాసనము చేసిన కాలములో రోమ్ విడిచి వెళ్ళిపోయిన వారు, మరియు ఆ కారణాన యూదా న్యాయాధిపతుల స్థానంలో నాయకులైన అన్య విశ్వాసులకు మధ్య ఉండిన సమస్యను జ్ఞాపకము చేయుచున్నది. అ॥ 9-11 కూడా ఇదే సమస్యను తెలియచేయుచున్నది.

| | |
|---|---|
| **3:30 ఎన్ఎఎస్‌బి** | **"నిజముగా దేవుడు ఒక్కడే కనుక"** |
| **ఎన్‌కెజెవి** | **"దేవుడు ఒక్కడే ఉన్నాడు కనుక"** |
| **ఎన్ఆర్ఎస్‌వి** | **"దేవుడు ఒక్కడే కనుక"** |
| **టిఇవి** | **"దేవుడు ఒక్కడే"** |
| **జెబి** | **"ఒకే ఒక్క దేవుడు ఉన్నాడు కనుక"** |

ఇది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యము. ఇది రచయిత ఉద్దేశం ప్రకారం నిజమని తలంచడమైనది లేదా తన రచన ప్రయోజనముల నిమిత్తమే. ఏక దేవతారాధన నిజమైనయెడల ఇది నిజమే. అప్పుడు ఆయన అందరికి దేవుడై యున్నాడు (నిర్గమ 8:10, 9:14, ద్వితీ 4:35,39, 6:4, 1సమూ 2:2, 2సమూ 7:22, 22:32, 1రాజులు 8:23, కీర్తన 86:8,10, యెషయా 43:11, 44:6,8, 45:6-7,14,18,21-22, 46:5,9, యిర్మీయా 2:11, 5:7, 10:6, 16:20).

**"ఆయన సున్నతి గలవారిని విశ్వాస మూలముగా నీతిమంతులుగా తీర్చును"**. గ్రీకు పదము నీతిమంతులుగా తీర్చుట అనునది నీతి అను మూలపదం నుండి వచ్చినది. 1:17లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము. దేవునికి అనుకూలమైన వారిగా ఉండుటకు ఒకే ఒక్క మార్గం ఉన్నది (రోమా 9:30-32 చూడుము). రక్షణకు అవసరమైన రెండు కార్యములేవనగా విశ్వాసముంచుట మరియు మారుమనస్సు పొందుట (మార్కు 1:15, అపొ॥ 3:16,19, 20:21, 1:5లో సూచనను చూడుము). ఇది యూదులకును, గ్రీకులకును ఆవశ్యకమైయున్నది.

**"విశ్వాసమూలముగాను... విశ్వాసము ద్వారాను"** ఈ రెండు వాక్యముల మధ్య స్పష్టమైన పోలికలున్నవి. విభక్త్యార్థమైన అవ్యయములు ఎక్ మరియు డైయ అనునవి ఇక్కడ పర్యాయ పదములుగా ఉపయోగించబడినవి. వాటి మధ్య బేధమున్నదను ఆలోచన లేదు.

**ఎన్ఎఎస్‌బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 3:31**

**విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్థకము చేయుచున్నామా? అట్లనరాదు; ధర్మశాస్త్రము స్థిరపరచుచున్నాము.**

| | | |
|---|---|---|
| **3:31** | **ఎన్ఎఎస్‌బి** | **"మనము విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్థకము చేయుచున్నామా?"** |
| | **ఎన్‌కెజెవి** | **"మనము విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును విసర్జించుచున్నామా?"** |
| | **ఎన్ఆర్ఎస్‌వి** | **"మనము విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నాశనము చేయుచున్నామా?"** |
| | **టిఇవి** | **"ఈ విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమునకు దూరముగా జరిగిపోతున్నామని భావమా?"** |
| | **జెబి** | **"ఈ విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరుపయోగము చేయుచున్నామని భావమా?"** |

**క్రొత్త** నిబంధన **పాత** నిబంధనను రెండు విధములుగా చూపించుచున్నది.

1. ఇది దైవావేశము వలన కలిగినది. దేవుని వలన ఇవ్వబడిన ప్రత్యక్షత గనుక ఎన్నటికినీ కొట్టివేయబడదు (మత్తయి 5:17-19, రోమా 7:12,14,16).

2. ఇది పాతబడిపోయినది కనుక అదృశ్యమైనది (హెబ్రీ 8:13).

పౌలు నిరర్థకము అను మాట కనీసం 25 సార్లు వాడియుండెను. ఇది "నిరర్థకము చేయుట", "శూన్యము చేయుట", "శక్తిహీనముగా చేయుట", ప్రభావము లేనిదిగా చేయుట అని తర్జుమా చేయబడినది. 3:3లోని ప్రత్యేకాంశము చూడుము. పౌలుకు ధర్మశాస్త్రమనునది చెర (గల. 3:23) శిక్షకుడు (3:24) కానీ నిత్యజీవము ఇచ్చునది కాదు (గలతీ 2:16,19, 3:19). ఇది మానవులకు దండన విధించుటకు ఆధారం (గలతీ 3:13, కొల 2:14). మోషే ధర్మశాస్త్రము ప్రత్యక్షతగాను "మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షము"వలె నీతి విషయమైన పరీక్షగా పని చేయుచున్నది.

ధర్మశాస్త్రమును గూర్చి పౌలు ఏమి చెప్పుచున్నాడనునది సందిగ్ధముగా కనబడుచున్నది.

1. యూదా మతము యొక్క నీతి సంబంధమైన క్రియల క్రమము.

2. క్రీస్తులో అన్యవిశ్వాసుల రక్షణను నడిపించే ఒక ఘట్టము (గలతీ పట్టణములోని యూదులు).

3. మానవులందరూ తప్పిపోయే ఒక ప్రమాణం (రోమా 1:18-3:20, 7:7-25, గలతీ 3:1-29).

**"మేము ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము"** దీనికి ముందు వున్న వాక్యపు వెలుగులో చూచిన యెడల ఈ వాక్యభావము ఏమై ఉంటుంది. అది ఈ విధముగా సూచించవచ్చును. ధర్మశాస్త్రము రక్షణకు మార్గమై ఉండలేదు. కానీ అది నిత్యము అనుసరించవలసిన నీతి విలువల సంబంధమైన మార్గదర్శినియై యున్నది.

2. ఇది విశ్వాసము ద్వారానే రక్షణ అను సిద్ధాంతమును గూర్చి సాక్ష్యమిచ్చుచున్నది 3:21, 4:3 (ఆది 15:6, కీర్తన 31:1-2, 10-11).

3. ధర్మశాస్త్రము యొక్క బలహీనత క్రీస్తు మరణము ద్వారా తృప్తి పరచబడింది. 8:3-4 (మానవుల తిరుగుబాటు, రోమా 7, గలతీ 3 చూడుము).

4. ప్రత్యక్షత యొక్క ఉద్దేశమేమనగా మానవునిలో దేవుని స్వరూపమును తీసుకుని వచ్చుట.

ధర్మశాస్త్రము న్యాయసంబంధమైన నీతి తరువాత నిజమైన నీతికి లేదా క్రీస్తు స్వరూపమునకు మార్చబడుటకు మార్గదర్శి యగును. ప్రత్యేకాంశము చూడుము. మోషే ధర్మశాస్త్రం గురించి పౌలు ఉద్దేశములు 13:9.

ఆయాసకరమైన విరుద్ధమేమనగా దేవుని నీతిని స్థాపించుటలో ధర్మశాస్త్రము తప్పిపోయినది. అయితే నిరర్థకము చేయబడుట ద్వారా దేవుని కృపయందు విశ్వాసముంచుట ద్వారా, క్రైస్తవులు నీతి యుక్తమైన జీవితము దైవ సంబంధమైన జీవితము జీవించుచున్నారు. ధర్మశాస్త్రము యొక్క గురి నెరవేర్చబడినది. అయితే మానవుల క్రియలను బట్టి కాదుగానీ క్రీస్తునందు దేవుడు కృపను బహుమానముగా ఇచ్చుట ద్వారా! "స్థాపించుట" కొరకు ప్రత్యేకాంశము చూడుము : 5:2లో స్థిరముగా.

**చర్చింపదగిన ప్రశ్నలు :**

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరూ మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ దేవుడు ఈ వాక్యభాగమునకు ప్రాముఖ్యమైన వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

ఈ పుస్తకములోని ఈ భాగములో ఉన్న ముఖ్యమైన విషయాలను గూర్చి ఆలోచింపచేయుటకు ఈ చర్చించుకొను ప్రశ్నలు మీకు ఇవ్వబడినవి. ఇది ఆలోచన ఇచ్చుటకే కానీ ఇవే ఆలోచనలు కావు.

1. మీ సొంత మాటలలో 3:21-31 విషయ సూచిక తయారుచేయుము.
2. దేవుడు ఎందుకు పూర్వము చేసిన పాపములను ఉపేక్షించెను (25వ)?
3. పాత నిబంధన కాలంలోని విశ్వాసి పాపము నుండి ఏవిధంగా రక్షింపబడెను (3:25)?
4. ఎలా యేసునందలి విశ్వాసమును ధర్మశాస్త్రము ఋజువు పరుస్తుంది (3:31)?

## రోమా పత్రిక - 4

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.[4]** | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| అబ్రహాము యొక్క మాదిరి | అబ్రహాము విశ్వాస మూలమున నీతిమంతుడిగా తీర్చబడెను. | అబ్రహాము విశ్వాస మూలమున నీతి మంతుడిగా తీర్చబడెను | అబ్రహాము యొక్క మాదిరి | అబ్రహాము విశ్వాస మూలమున నీతిమంతుడిగా తీర్చబడెను. |
| 4:1-12 | 4:1-4 | 4:1-8 | 4:1-8 | 4:1-8 |
| | దావీదు ఇదే సత్యమును ఆచరించెను. | | | సున్నతికి పూర్వమే నీతిమంతులుగా తీర్చబడెను. |
| | 4:5-8 | | | |
| | అబ్రహాము ఘనత పొందుటకు పూర్వమే నీతిమంతుడిగా తీర్చబడెను | | | |
| | 4 : 9-12 | 4:9-12 | 4:9-12 | 4:9-12 |
| వాగ్దానము విశ్వాసము ద్వారా నెరవేరెను. | విశ్వాసము ద్వారా వాగ్ధానము బహుకరింపబడును. | అబ్రహాము యొక్క నిజమైన వారసుడు | దేవుని వాగ్ధానము పొందెను. | ధర్మశాస్త్రమునకు విధేయుడగుట వలన నీతిమంతుడిగా తీర్చబడలేదు. |
| 4:13-25 | 4:13-25 | 4:13-15 | 4:13-15 | 4:13-17 |
| | | 4:16-25 | 4:16-25 | అబ్రహాము విశ్వాసం |
| | | | | క్రైస్తవుల విశ్వాసమునకు మాదిరి 4:18-25 |

**పఠనా చక్రము మూడు (పేజీ viii చూడుము).**

### పేరాగ్రాఫ్ స్థాయిలో అసలు రచయిత యొక్క ఉద్దేశమును అనుసరించుట.

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలు గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతిఒక్కరూ మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ దేవుడు వ్యాఖ్యానమునకు ప్రముఖ వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశమివ్వకూడదు.

ఒకే ప్రయత్నంలో అధ్యాయం అంతటిని చదువుము. విషయములను గుర్తించుము. మీ విషయములను విభాగములో పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో పోల్చుము. విభజించుట దైవావేశము వలన కలిగినది కాదు. అయితే అసలు రచయిత యొక్క ఉద్దేశమును హృదయమును వ్యాఖ్యానము యొక్క ముఖ్యత్వమును అనుసరించుటకు ఇవి మూలమైయున్నవి. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయాన్ని కలిగివున్నాయి.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**కాలానుగుణ ఆలోచనలు :**

ఎ. 3:21-31లో పౌలు చెప్పిన వేదాంతము ధర్మశాస్త్రము యొక్క ప్రమేయం లేకుండా పతనమైపోయిన మానవుడు దేవునియొక్క ఉచిత బహుమానం ద్వారా దేవునికి అనుకూలమైన వాడాయెను అనుమాట స్థిరపరచెను. పాత నిబంధనలోని అబ్రహామును, దావీదును ఉదహరించుట ద్వారా ఇది కల్పన కాదు అని (3:21 చూడుము) నిరూపించుటకు ప్రయత్నించెను

(వ. 6-8 చూడుము).

బి. రోమా పత్రిక 4 అ॥లో విశ్వాసము ద్వారానే నీతిమంతులుగా తీర్చబడుట అను సిద్ధాంతమును మోషే ధర్మశాస్త్రము నుండి తీసుకోబడిన ఆధారములను పొందుపరచెను. ఆది-ద్వితీ. ఇది 3:21-31లో యూదునికి, మోషే ధర్మశాస్త్రం నుండి తీయబడిన ఈ గుర్తుకు గొప్ప వేదాంతపరమైన విలువ ఉన్నది, ముఖ్యముగా యూదా ప్రజలకు తండ్రిగా గుర్తింపబడిన అబ్రహాము విషయంలో గొప్ప విలువ ఉన్నది. దావీదు రాబోవు యేసయ్యకు సాదృశ్యంగా చూపబడెను (2సమూ 7). రోమా సంఘములో యూదు విశ్వాసులకును, అన్య విశ్వాసులకును మధ్య ఉన్న సమస్యను సంభాషించుట ఒక ప్రత్యేకమైన సందర్భము. యూదా క్రైస్తవులు నీరో ద్వారా బయటకు పోవునట్లు చేయుటకు అవకాశమున్నది (నీరో యూదా మతాచారములను రద్దు చేసెను). ఈ మధ్యకాలంలో యూదా న్యాయాధిపతుల స్థానంలో అన్య క్రైస్తవులు న్యాయాధిపతులైరి. రోమ్ విడిచిపోయిన యూదా క్రైస్తవులు తిరిగి వచ్చిన పిదప ఎవరు నాయకత్వం వహించాలి అను విషయం వివాదమునకు కారణమైనది.

సి. పతనమైపోయిన మానవుడు వారికి కలిగిన వెలుగు ద్వారా దేవుని యందు విశ్వాసముంచుట వలనను మారుమనస్సు పొందుటవలనను రక్షించబడెను అను విషయం 4 అ॥ చూపించుచున్నది (ఆది 15:6, రోమా 4:3). అనేక మార్గాలలో ఈ నూతన ఒడంబడిక (సువార్త) పాత ఒడంబడికకు బొత్తిగా వ్యత్యాసమైనది కాదు (యిర్మీయా 31:31-34, యెహెజ్కేలు 36:22-38).

డి. విశ్వాసము ద్వారా ఇశ్రాయేలీయులకు మాత్రమే కాదు, గానీ ఇది అందరికొరకైన మార్గము. పౌలు ఇక్కడ గలతీ 3 అ॥లో ఆరంభించిన, అబ్రహామును ఉపయోగించిన వేదాంతపరమైన వివాదమును పొడిగిస్తున్నాడు మరియు విశదీకరించుచున్నాడు.

**పదము మరియు వాక్య ధ్యానము.**

**ఎన్ఎఎన్బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము:- 4:1-8.**

**[1]కాబట్టి శరీరము విషయమై మన మూల పురుషుడగు అబ్రహామునకేమి దొరికెనని అందుము। [2]అబ్రహాము క్రియల మూలముగా నీతిమంతుడని తీర్చబడిన యెడల అతనికి అతిశయకారణము కలుగునుగాని అది దేవుని యెదుట కలుగదు। [3]లేఖనమేమి చెప్పుచున్నది? అబ్రహాము దేవుని నమ్మెను. అది అతనికి నీతిగా ఎంచబడెను। [4]పని చేయువానికి జీతము ఋణమేగానీ దానముగా ఎంచబడదు। [5]పని చేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది। [6]ఆ ప్రకారమే క్రియలు లేకుండా దేవుడెవనిని నీతిమంతుడుగా ఎంచునో ఆ మనుష్యుడు ధన్యుడని దావీదు కూడా చెప్పుచున్నాడు. [7]ఏలాగనగా - తన అతిక్రమములకు పరిహారమునొందినవారు తన పాపమునకు ప్రాయశ్చిత్తము నొందినవాడు. ధన్యుడు! [8]ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడినవాడు ధన్యుడు.**

**4:1 "మన మూలపురుషుడైన అబ్రహామునకు ఏమి దొరికెనని అందుము"**. అబ్రహాము అను పేరునకు అర్థము "జనములకు తండ్రి" (వ. 16-18 చూడుము). అతని పూర్వపు పేరు అబ్రాము అనగా "ఘనమైన తండ్రి".

ఇక్కడ ఉపయోగించబడిన సాహిత్యపరమైన మాట దూషణము (4:1, 6:1, 7:7, 8:31, 9:14,30 చూడుము). ఇక్కడ అబ్రహాముకు ఉదాహరణగా ఉపయోగించుటకు కారణము (1) ఎందుకనగా యూదులు అబ్రహాము సంతానమని చెప్పుకొనుటయందు గర్వపడుదురు (మత్తయి 3:9, యోహాను 8:33,37,39 చూడుము). (2) ఎందుకనగా అతనియొక్క వ్యక్తిగత విశ్వాసము ఒడంబడిక యొక్క నియమమునకు ఉదాహరణగా ఉంది. (3) అతని విశ్వాసము మోషే ధర్మశాస్త్రము ఇచ్చుటను జ్ఞాపకం చేయుచున్నాడు. (నిర్గమ. 19, 20). 4. అబద్ధపు బోధకుల చేత ఉపయోగింపబడియున్నాడు (యూదా విశ్వాసులు, గలతీయులు చూడుము).

**"శరీరము"** 1:3లోని ప్రత్యేకాంశము చూడుమ.

**4:2 "అయితే"** ఇది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యము (ఎ.టి.రాబర్ట్సన్ వర్డ్, పిక్చర్ సంపుటి 4, పేజీ 350).రచయిత యొక్క ఉద్దేశ ప్రకారం ఇది నిజమని చెప్పబడినది లేదా అతని రచన ప్రయోగం నిమిత్తము. ఇది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యము. నిజానికి సరికాదు కానీ ఒక మంచి వేదాంత పరమైన సూత్రముగా పనిచేస్తుంది.

జోసఫ్ .ఎ. ఫిజ్మేయర్ ది ఎంకర్ బైబిల్, సంపుటి 33, పేజీ 372లో ఈ విధముగా చెప్పుచున్నది. ఇది బహుశ మొదటి భాగము రెండవ తరగతి షరతుతో కూడినదిగాను రెండవది మొదటి తరగతి షరతుతో కూడిన మిశ్రమ షరతుతో కూడిన వాక్యము కావచ్చును (ఇది సత్యమునకు విరుద్ధము).

**"క్రియల మూలమున నీతిమంతుడని తీర్చబడుట")**. ఇది విశ్వాసము వలన నీతిమంతుడిగా తీర్చబడుట

అను సిద్ధాంతమునకు విరోధము. మానవ ప్రయత్నం వలన (4:4) రక్షణ సాధ్యమైన యెడల క్రీస్తు పరిచర్య అవసరమై ఉండేది కాదు. ఏది ఏమైనప్పటికిని నిబంధన సంబంధమైన క్రియలు నెరవేర్చుటకు మానవుని యొక్క సామర్ధ్యము చాలదని పాతనిబంధన గ్రంథం చెప్పుచున్నది. గనుక పాత నిబంధన గ్రంథము శాపముగా మారినది మరియు మరణము శాసించబడినది (గలతీ 3:3, కొలస్సీ 2:14).

అబ్రహాము మోషే ధర్మశాస్త్రమునకు పూర్వమే ఉన్నాడని యూదా పండితులకు తెలియును. అయితే ఆయన ముందుగానే గ్రహించియున్నాడనియు, దాని ప్రకారం జీవించి యున్నాడనియు వారు నమ్మిరి (ప్రసంగి 4:2, జుబ్లీస్ 6:19, 15:1-2).

**"అతనికి అతిశయ కారణము ఉన్నది"** ఈ అంశము పౌలు రచనలలో తరచుగా కనిపించును. పరిశయ్యుడిగా తన పూర్వ చరిత్ర ఈ విషయమును ఆలోచించువానిగా చేసుకొనెను (3:27, 1కొరింథీ 1:29, ఎఫె 2:8-9 చూడుము). ప్రత్యేకాంశము చూడుమ. అతిశయము 2:17.

**4:3 ఎన్ఎఎస్బి, ఎన్కెజెవి**

| | |
|---|---|
| **ఎన్ఆర్ఎస్బి, టిఇవి** | **"అబ్రహాము దేవుని నమ్మెను"** |
| **జెబి** | **"అబ్రహాము దేవునియందు విశ్వాసముంచెను"** |

ఇది ఆది 15:6వ. నుండి తీసుకొనిన ఉదాహరణ. ఈ అధ్యాయములో పౌలు మూడు పర్యాయాలు దీనిని వాడెను (4:3, 9:22). ఇది రక్షణను గూర్చిన పౌలు యొక్క వేదాం తపరమైన వివేచనకు దీని ఆవశ్యకతను తెలియచేయుచున్నది. పాత నిబంధనలో విశ్వాసమను మాటకు యదార్ధత, భక్తి, నమ్మకత్వము మరియు దేవుని యొక్క స్వభావ వర్ణన. మన స్వభావ వర్ణన కాదు. ఇది హెబ్రీ పదము (ఎమున్, ఎమునహ్) నుండి వచ్చినది. దీని భావము "నిశ్చయమైన" లేదా "స్థిరమైన" రక్షణ గూర్చిన విశ్వాసమనునది మనస్సు సంబంధమైన సమ్మతి (కొన్ని రకముల సత్యములు) ఇచ్చు విషయమైన సమర్పణ (తీర్మానం) విలువలతో కూడిన జీవితము (జీవిత విధానము) మరియు ప్రాముఖ్యముగా బాంధవ్యము (పొరుగు వ్యక్తిని ఆహ్వానించుట).

అబ్రహాము యొక్క నమ్మకము రాబోవు యేసయ్య నందు కాదు కానీ తనకు ఒక కుమారుడు కలుగుననియు, వారసులు కలుగురని దేవుడు చేసిన వాగ్ధానమునందే అని నొక్కి చెప్పవలెను (ఆది. 12:2; 15:2-5; 17:4-8; 18:14) దేవునియందు విశ్వాసముంచుట ద్వారా బదులిచ్చాడు. ఈ వాగ్ధానము విషయంలో అబ్రహామునకు కొన్ని అనుమానములు, సమస్యలు ఉన్నవి. నిజముగా చెప్పవలెనంటే ఈ వాగ్ధానం నెరవేర్చుటకు 13 సం॥రాల కాలం పట్టినది. అయినప్పటికినీ ఇతని అసంపూర్ణమైన విశ్వాసం దేవుని చేత అంగీకరించబడినది. మానవులు దోషులైనప్పటికినీ వారి విశ్వాసము ఆవగింజంత ఉండినప్పటికినీ వారు దేవుని వైపు తిరుగుచూ దేవుని వాగ్ధానముల యందు విశ్వాసముంచుటను బట్టి వారితో పనిచేయుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు. మత్తయి 17:20)

**4:3,4,5,6,8,9,10,22,23,24**

| | |
|---|---|
| **ఎన్ఎఎస్బి, ఎన్ఆర్ఎస్వి** | **"అది అతనికి ఎంచబడెను"** |
| **ఎన్కెజెవి** | **"అది అతనికి ఎంచబడెను"** |
| **టిఇవి** | **"దేవుడతనిని అంగీకరించెను"** |
| **జెబి** | **"ఈ విశ్వాసము ఎంచబడినది"** |

**ఇది దేవుని వాగ్ధానమునందు అబ్రహాము యొక్క విశ్వాసము చూపుచున్నది.**

"ఎంచబడుట" (లోగిజోమియా) అనునది జమ లెక్కలకు సంబంధించిన పదమై యున్నది. దీని భావము ఆరోపించబడిన లేదా ఒకని ఖాతాలో జమ చేయబడుట (సెప్టుజింటు ఆది. 5:6, లేవీ 7:18, 17:4 చూడుము). ఇదే సత్యము. 2 కొరింథీ 5:21, గలతీ 3:6లో తెలియపరచబడినది. పౌలు ఆది 15:6 మరియు కీర్తన 32:2ను జతచేసి యుండవచ్చు. ఎందుకనగా ఈ రెండును జమ లెక్కలకు సంబంధించిన "ఎంచబడును" అను మాటను ఉపయోగించెను. ఈ విధముగా ఒక పాఠ్యభాగముతో మరియొక పాఠ్యభాగము కలుపుటకు "రబ్బీ"లు ఉపయోగించే ఒక నియమము.

సెప్టుజింటులో పాత నిబంధన పదమును వాడుట లెక్కలు కట్టే రీతి తెలిపే పదమైన వ్యాపార సంబంధమైన పదమని కాదు. బహుశ ఇది దానియేలు 7:10, 12:1లో ఉన్న గ్రంధములు అను మాటకు సంబంధించినదై యుండవచ్చును. ఇక్కడ ఉదహరించబడిన పుస్తకములు ఏవనగా..

1. కార్యముల గ్రంథము లేదా జ్ఞాపకములు (కీర్తన 56:8, 139:16, యెషయా 65:6, మలాకీ 3:16, ప్రకటన 20:12,13 చూడుము).

2. జీవ గ్రంథము (నిర్గమ 32:32, కీర్తన 69:28, యెషయా 4:3, దానియేలు 12:1, లూకా 10:20, ఫిలప్పీ 4:3, హెబ్రీ 12:23, ప్రకటన 3:5; 13:18; 17:8; 20:15; 21:27 చూడుము).

**4:3,5,6,9,10,11,13,22,25 "నీతిమంతుడిగా తీర్చబడుట"**. ఇది పాత నిబంధన పదమైన కొలమానము (ట్సాదక్) అను మాటను జ్ఞాపకము చేయుచున్నది. దేవుని యొక్క స్వభావమును కొలుచుటకు ఉపయోగించు ఒక నిర్మాణ సంబంధమైన ఉదాహరణ. దేవుడు మంచివాడు మరియు మానవులందరు కుటిలమైన వారు. క్రొత్త నిబంధన బహుశా దేవుని స్వభావముతో కూడిన జీవితమును జీవించుటకు నడిపించు న్యాయశాస్త్ర సంబంధమైన విధానంలో వాడబడియుండవచ్చును. ప్రతి క్రైస్తవుని గూర్చిన దేవుని గురి ఏదనగా వారు ఆయన స్వభావమును ధరించుకొనవలెను. మరొక విధముగా చెప్పినయెడల క్రీస్తు పోలికలోనికి మార్చబడవలెను (8:28-29, గలతీ 4:19 చూడుము).

**4:5** విశ్వాసము యొక్క సారము ఏదనగా కడ వరకు సొంత ప్రయత్నముల మీదను యోగ్యత మీదను నమ్మికయుంచకుండా తనను తాను బయలు పరచుకొనే దేవునికి ప్రత్యుత్తరమిచ్చుట. ఒక పర్యాయము మనము రక్షించబడి యున్నాము. ఆత్మ నింపుదలను పొందియున్నాము గనుక మన జీవిత విధానము ప్రాముఖ్యము కాదు, అనుభవము యివ్వదు. క్రైస్తవుని యొక్క విధి మనము మరణించిన పిదప పరలోకమునకు వెళ్ళుట మాత్రమే కాదు గానీ ప్రస్తుతము క్రీస్తు పోలికలోనికి మార్చబడవలెను. మనము మన క్రియల వలన రక్షించబడలేదు, నీతిమంతులుగా తీర్చబడలేదు, మంచి స్థితి ఇవ్వబడలేదు. కానీ మనము మంచి కార్యములు చేయునట్లు విమోచింపబడితిమి (ఎఫెసీ 2:8-9 మరియు 10; యాకోబు మరియు 1 యోహాను) మార్పు చెందిన మరియు మార్పు చెందుతూ ఉన్న జీవితము ఒక వ్యక్తి రక్షించబడెననుటకు ఆధారం. నీతిమంతులుగా తీర్చబడుట, పవిత్రీకరించుటను ఉత్పత్తి చేయవలెను!

**"విశ్వాసము/నమ్మకము" క్రింద ఇవ్వబడిన ప్రత్యేకాంశము చూడుము.**

ప్రత్యేకాంశము : విశ్వాసము (పిస్టిస్ (నామవాచకం), పిస్టియుయో (క్రియ) పిస్టోస్ (క్రియా విశేషణము).

ఎ. ఇది బైబిల్‌లో చాలా ప్రాముఖ్యమైన పదము (హెబ్రీ 11:1, 6 చూడుము). ఇది యేసుక్రీస్తు ఆరంభ ప్రసంగములలో ప్రస్తావించిన విషయము (మార్కు 1:15 చూడుము). ఇక్కడ కనీసం నిబంధన నెరవేర్చుటకు కావలసిన రెండూ ఉన్నవి. మారుమనస్సు, విశ్వాసం (1:15 అపొ॥ 3:16; 20:21).

బి. దాని శబ్ద లక్షణములు 1. పాత నిబంధనలో విశ్వాసమను పదమునకు భావము యదార్థత, భక్తి లేదా నమ్మకత్వము మరియు దేవుని యొక్క స్వభావ వర్ణన. మన స్వభావ వర్ణన కాదు.

2. ఇది హెబ్రీ పదము (ఎమున్, ఎమునా) నుండి వచ్చినది. దీని భావము "నిశ్చయముగా లేదా స్థిరముగా" రక్షించు విశ్వాసము అనునది మనస్సంబంధమైన సమ్మతి (నిర్ణయించబడిన సత్యములు). నీతియుక్తమైన జీవితము (జీవిత విధానము) మరియు ప్రాముఖ్యముగా  బాంధవ్యము (ఒక వ్యక్తిని ఆహ్వానించుట) మరియు ఆ వ్యక్తితో చేసే స్వేచ్ఛాయుతమైన ఒప్పందము.

సి. పాత నిబంధనలో వాడబడిన విధానము.

అబ్రహాము యొక్క నమ్మకము రాబోవు యేసయ్య నందు కాదుకానీ తనకు ఒక కుమారుడు కలుగుననియు వారసులు కలుగుదురనియు దేవుడు చేసిన వాగ్దానము నందే అని నొక్కి చెప్పవలెను. (ఆది 12:2, 15:2-5, 17:4-8, 18:14). దేవునియందు విశ్వాసముంచుట ద్వారా అబ్రహాము దీనికి బదులు పలికెను. అప్పటికిని ఈ వాగ్దానము విషయంలో అబ్రహాముకు కొన్ని అనుమానాలు, సమస్యలు ఉన్నవి. నిజముగా చెప్పవలెనంటే ఈ వాగ్దానము నెరవేర్పుకు 13 సం॥రాల కాలం పట్టినది. అయినప్పటికీ ఇతని అసంపూర్ణమైన విశ్వాసం దేవుని చేత అంగీకరించబడింది. మానవులు దోషులైనప్పటికీ వారి విశ్వాసము ఆవగింజంత ఉండినప్పటికినీ వారు దేవుని వైపు తిరుగుచు దేవుని వాగ్దానములయందు విశ్వాసముంచుటను బట్టి వారితో పనిచేయుటకు దేవుడు ఇష్టపడుచున్నాడు (మత్తయి 17:20).

డి. కొత్త నిబంధనలో వాడబడిన విధానము.

"విశ్వాసము" "నమ్మిక" అని కూడా తర్జుమా చేయదగిన విశ్వాసముంచెను అనుపదము గ్రీకు పదమైన (పిస్టియుయో) నుండి తీసుకొనబడినది. ఉదాహరణకు ఇది క్రియగా తరచుగా వాడబడెను కానీ నామవాచకముగా వాడబడలేదు. యోహాను 2:23-25 లో యేసుని నజరేయుడైన యేసయ్యగా ఒప్పుకొనుటలో అనిశ్చయత కనిపించుచున్నది. ఈ విధముగా విశ్వాసము అను పదము వాడబడుటకు ఉదాహరణలు యోహాను 8:31-59 మరియు అపొ॥ 8:13, 18-24లో కలవు. నిజమైన బైబిల్ సంబంధమైన విశ్వాసము, ఆరంభ ప్రత్యుత్తరము కంటే గొప్పది. పిదప ఒక క్రమమైన పద్ధతిలో విశ్వాసిగా మారుట జరుగవలెను (మత్తయి 13:20, 20-22, 31:32).

ఇ. విభాక్త్యార్థమైన అవ్యయములలో ఇది ఉపయోగించిన విధానం.

1. ఎయిస్  అనగా “లోనికి” ఈ ప్రత్యేకమైన నిర్మాణము విశ్వాసులు వారి విశ్వాసమును / నమ్మికను క్రీస్తునందు ఉంచుటను నొక్కి చెప్పుచున్నది.

ఎ. ఆయన నామములోనికి (యోహాను 1:12, 2:23, 3:18, 1యోహాను 5:13).

బి. ఆయన లోనికి (యోహాను 2:11, 3:15,18, 4:39, 6:40, 7:5,31,39,48, 8:30, 9:36, 10:42, 11:45,48; 17:32,42, మత్తయి 8:6, అపొ॥ 10:43, ఫిలిప్పీ 1:29, 1పేతురు 1:8).

సి. నా లోనికి (యోహాను 6:35; 7:38; 11:25,26; 12:44,46, 14: 1,12, 16:9, 17:20).

డి. ఆయన కుమారునిలోనికి (యోహాను 3:36, 9:35; 1యోహాను 5:10).

ఇ. యేసు లోనికి (యోహాను 12:11, అపొ॥ 19:4, గలతీ 2:16).

ఎఫ్.    వెలుగులోనికి (యోహాను 12:36).

జి. దేవునిలోనికి (యోహాను 14:1).

2. en అనగా యోహాను 3:15, మార్కు 1:15 అపొ॥ 5:14వలె “లో”.

3. epi అనగా “లోపల” లేదా “మీద” అని భావము (మత్తయి 27:42, అపొ॥ 9:42, 11:17, 16:31, 22:19 రోమా 4:5,24, 9:33, 10:11, 1తిమోతి 1:16, 1పేతురు 2:6).

4. విభక్త్యార్థకమైన అవ్యయము లేకుండా “డేటివ్ కేస్” గా ఉపయోగించబడినది (గలతీ 3:6, అపొ॥కా॥ 18:8, 27:25, 1యోహాను 3:23, 5:10).

5. హోటి అనగా “దానిని నమ్ముము”, దేనిని నమ్మవలెనో తెలియచేస్తుంది.

ఎ. యేసు దేవుని పరిశుద్ధుడు (యోహాను 6:69).

బి. యేసు నేనే ఆయనను అని చెప్పినవాడు (యోహాను 8:24)

సి. యేసు తండ్రిలో ఉన్నాడు, తండ్రి యేసులో ఉన్నాడు (యోహాను 10:38)

డి. యేసు మెస్సయ్య (యోహాను 11:27; 20:31)

ఇ. యేసు దేవుని కుమారుడు (యోహాను 11:27; 20:31)

ఎఫ్. యేసు దేవునిచేత పంపబడెను (యోహాను 11:42; 17:8,21)

జి. యేసు దేవునితో ఉన్నవాడు (యోహాను 14:10-11)

హెచ్.   యేసు తండ్రియొద్ద నుండి వచ్చి యున్నాడు (యోహాను 16:27,30)

ఐ. యేసు తనను తాను తండ్రికి కలిగిన పేరుతో “నేనే” తెలియపరచుకొని యున్నాడు (యోహాను 8:24, 13:19)

జె. మేమాయనతో కూడ జీవింతుము (రోమా 6:8)

కె. యేసు మరణించి తిరిగిలేచెను (1థెస్స 4:14)

**ఎన్ఎఎస్బి, ఎన్కెజెవి   “అతని విశ్వాసము”**

**ఎన్ఆర్ఎస్వి   “అట్టి విశ్వాసము”**

**టిఇవి, ఎన్జెవి   “అది ఈ విశ్వాసమే”**

అబ్రహాము విశ్వాసము తనకు నీతిగా ఎంచబడినది. ఇది అబ్రహాము క్రియలపైన ఆధారపడలేదు, ఆయన ప్రవర్తన మీద ఆధారపడి యున్నది.

“యెంచబడెను” అను పదము సెప్టుజెంటులోని ‘ఫీనెహాసు’లో 106:31లో వాడబడింది. ఇది సంఖ్యా 25:11-13. ఈ విషయంలో యెంచబడుట అనునది ఫీనెహాసు క్రియల మీద ఆధారపడి యున్నది, కానీ అబ్రహాము విషయంలో అలా కాదు. ఆది 15:61.

**“భక్తిహీనుని నీతిమంతునిగా తీర్పు తీర్చువానియందు విశ్వాసముంచువానికి వాని విశ్వాసము నీతిగా ఎంచబడుచున్నది”**. ఇదినిశ్చయము. వ.3లో ఉన్న అబ్రహాముకు స్పష్టముగా సమానమైనది (ఆది. 15:16). నీతియను దేవుని బహుమానము, మానవుని గొప్పతనము కాదు.  1:17లోని ప్రత్యేక అంశమును చూడుము.

అబ్రహాము సంపూర్ణ వ్యక్తిత్వము కలిగినవాడు కాదు.  అయినప్పటికినీ తన విశ్వాసము వలన దేవుని వంటివాడయ్యాడు,

ఆలాగుననే దావీదు కూడా పాపియైయున్నాడు. (కీర్తన 32 మరియు 51 చూడుము). దేవుడు ప్రేమించును మరియు పతనమైపోయి (ఆది. 3) ఆయన యందు విశ్వాసముంచిన మానవులతోను (పాత నిబంధన) మరియు ఆయన కుమారునితోను కొత్త నిబంధన పనిచేయును.

**4:6 "క్రియలు లేకుండా"**. పౌలు పాత నిబంధన వాక్యమునకు ముందు ఈ వాక్యమును పెట్టుట ద్వారా దీనిని నొక్కి చెప్పెను (కీర్తన 32:1-2). దేవుని కృపను బట్టి మానవుడు దేవుని దృష్టికి నీతిమంతుడయ్యెను. క్రీస్తు మధ్యవర్తిత్వము ద్వారా వ్యక్తిగత విశ్వాసమును బట్టి, వారి మత సంబంధమైన కార్యములు చేయుటవలన కాదు.

**4:7-8**. ఇది కీర్తన 31:1-2 నుండి తీసుకొనిన ఉదాహరణ. వ. 7లో ఉన్న రెండు క్రియలు "పరిహారమునొందినవాడు", "ప్రాయశ్చిత్తమునొందినవాడు" అనునవి 'అవోరిస్ట్ పాసివ్'. దేవుడు ఊహించిన గుమస్తా వ.8 బలమైన రెండు వ్యతిరేక ఆలోచనలు కలిగియున్నది. "ఏ పరిస్థితులలోనైనను" ఆరోపింపబడెను, ఎంచబడెను, లెక్కించబడెను. ఈ ఉదాహరణలోని మూడు క్రియలు గుర్తించుము. ప్రతి ఒక్కటియు దోషము లేని స్థితిని తెలియచేయుచున్నది.

**4:7 "ఎవరు పాపములకు ప్రాయశ్చిత్తము పొందెనో".** ఇది కీర్తన 32:1 నుండి తీసుకొనిన ఉదాహరణ. ఇశ్రాయేలీయుల మతములోని బల్యర్పణ విషయములో కప్పుకొనుట ముఖ్యమైన అంశము. దేవుడు పాపమును కప్పుట ద్వారా తన దృష్టి నుండి దానిని తీసివేయును (బ్రౌన్, డైవర్, బ్రిగ్స్ పే. 491). ఇదే విధమైన తలంపుకు, వేరే హెబ్రీ పథము "కప్పుట" (కేసర్) ప్రాయశ్చిత్తము చేయు దినమున జరిగే సంస్కార కార్యములకు వాడబడినప్పటికినీ రక్తము కరుణాపీటము మీద చిందినప్పుడు ఇశ్రాయేలీయుల పాపములు క్రప్పబడును. దీనికి సంబంధించిన బైబిలు ఉదాహరణ ఒకని పాపములు తుడుచుట లేదా చెరుపుట.

**4:8. "ప్రభువు చేత నిర్దోషియని ఎంచబడినవాడు ధన్యుడు".** ఇది కీర్తన 32:2 నుండి తీసుకొనిన ఉదాహరణ. ఇది వ్యతిరేఖ భావముతో "యెంచుట", "ఆరోపించుట" లేదా "వేరొకని ఖాతాలో జమచేయుట" అను భావముతో వాడబడినది. దేవుడు ఆరోపింపబడిన పాపమును విశ్వాసుల ఆత్మ సంబంధమైన బ్యాంకు "ఖాతా"లో వేయడు. ఆయన నీతిమంతుడిగా ఆరోపిస్తాడు. ఇది మానవుని గొప్పతనము, సాధించిన కార్యముల మీద లేదా సామర్ధ్యము మీద ఆధారపడదు గానీ దేవుని దయాగుణము, బహుమానము మరియు విధించుటపై ఆధారపడి యుంటుంది.

**(ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 4:9-12.**

9 ఈ ధన్యవచనము సున్నతి గలవానిని గూర్చి చెప్పబడినదా? సున్నతి లేని వానిని గూర్చి చెప్పబడినదా? అబ్రహాము విశ్వాసమతనికి నీతి అని యెంచబడెననుచున్నాము గదా? మంచిది. 10. అది ఏ స్థితియందు ఎంచబడెను? సున్నతి కలిగియుండినప్పుడా? సున్నతి లేనప్పుడా. మరియు సున్నతి లేనివారైననూ, నమ్మినవారికందరికీ అతడు తండ్రియగుట వలన వారికి నీతి ఆరోపించుటకై, అతడు సున్నతి పొందక మునుపు, తనకు కలిగిన విశ్వాసము వలనైన నీతికి ముద్రగా, 11. సున్నతి అను గురుతు పొందెను. మరియు సున్నతి గలవారికి తండ్రియగుటకు అనగా సున్నతి మాత్రము పొందినవారు గాక, మన తండ్రియైన అబ్రహాము సున్నతి పొందక మునుపు అతనికి కలిగిని విశ్వాసము యొక్క అడుగుజాడలను బట్టి నడుచుకొనినవారికి తండ్రియగుటకు, అతడు ఆ గురుతు పొందెను.

**4:9-12**. బహుశా యూదు క్రైస్తవులు రక్షణ పొందుటకు సున్నతి అవసరమని వాదించుటను బట్టి సున్నతిని గురించిన వివాదమును జోడించియుండవచ్చును (గలతీ పత్రిక మరియు అ.పొ. 15లో ఉన్న యెరుషలేము కౌన్సిల్ చూడుము)

పౌలు "రబ్బీ"ల వ్యాఖ్యాన ఛందస్సు శిక్షణ పొందియుండ వచ్చును. ఆది. 15:6 మరియు కీర్త, 32:2లో ఒకే క్రియా పదము వాడబడినది పౌలుకు తెలియును (హెబ్రీ మరియు గ్రీకు). వేదాంతపరమైన ప్రయోజనము నిమిత్తము ఈ రెండునూ కలుపబడి యున్నవి.

**4:9** వ.9 "లేదు" అను జవాబును ఎదురుచూస్తుంది. దేవుడు ప్రజలందరినీ అంగీకరించుచున్నాడు. అన్యులతోసహా, విశ్వాసమును బట్టి. ఆది 15:6 మరియొక పర్యాయము ఉదహరించబడుతుంది. అబ్రహాము జనములకు తండ్రి. సున్నతి పొందుటకు పూర్వము నీతిమంతుడిగా ఎంచబడెను.

**4:10-11 "సున్నతి అను గురుతు నీతికి ముద్రగాపొందెను"**. అబ్రహాము పిలువబడిన, నీతిమంతుడుగా తీర్చబడిన తరువాత నిబంధన గురుతుగా దేవుడతనికి సున్నతి అనుగ్రహించెను (ఆది. 17:9-14). ఆగియన్ ద్వీపకల్పము నుండి వచ్చిన, గ్రీకు సంతతివారైన ఫిలిష్తీయులు మినహా చిన్న ఆసియా ప్రాంతములో ఉన్న ప్రజలందరూ సున్నతి పొందియున్నారు. సున్నతి అనునది యౌవన దశనుండి కౌమార దశకు చేరుటకు జరిగించు ఒక క్రియయై యున్నది. యూదుల జీవితంలో నిబంధన జనులలో సభ్యుడగుటకు మత సంబంధమైన ఒక గుర్తుగా ఉండి పుట్టిన తరువాత ఎనిమిదవ దినమున నెరవేర్చు కార్యము.

ఈ వచనములో "గురుతు" మరియు "ముద్ర" అనునవి సమానమైనవి మరియు రెండునూ అబ్రహాము విశ్వాసమునకు

సంబంధించివి. సున్నతి అనునది దేవునియందు విశ్వాసమును ప్రదర్శించువారిలో కనిపించే గురుతు. జెనిటివ్ ఫ్రేజ్ 'విశ్వాస మూలమున నీతిమంతులుగా తీర్చబడుట'. వ. 13లో మరలా ప్రస్తావించబడినది. దేవునికి కలిగిన నీతిని కలిగినవాడు అని ప్రకటించుటకు మూలము సున్నతి కాదు కానీ విశ్వాసము.

**4:11. "సున్నతి లేనివారైనను, నమ్మినవారికందరికీ అతడు తండ్రియగునట్లు"** రోమా పత్రిక, గలతీ పత్రిక వ్రాసిన పిదప వ్రాయబడింది. ఈ క్రిందివాటి యందు యూదులు నమ్మికయుంచు అభిప్రాయము విషయంలో పౌలు చాలా సున్నితమైన ఆలోచన కలిగి యున్నాడు. (1) వారి వంశపారంపర్యమునందు (మత్త 3:9, యోహాను 8:33, 37, 39). మరియు (2) మోషే ధర్మశాస్త్రమును ప్రస్తుత కాలమునకనుగుణంగా వ్యాఖ్యానించుటవలన ఉత్పన్నమయ్యే కార్యములు నెరవేర్చుట (పెద్దలు నిర్ణయించిన ఆచారములు లేదా తరువాత వ్రాయబడిన తాల్మూద్ అని పిలువబడిన పెద్దల ఆచారములు). గనుక అబ్రహామును విశ్వాసము ద్వారా నమ్మిన వారందరికీ ఉదాహరణగా ఉపయోగించెను (సున్నతి లేకపోయినను దేవునియందు విశ్వాసముంచిన వారికందరికీ తండ్రి).

**"ముద్ర" ఈ క్రింది ప్రత్యేకాంశము చూడుము.**

ప్రత్యేక అంశము "ముద్ర".

దేవుని ముద్ర (ప్రకటన 9:4 లోను మరియు 14:1లోను మరియు బహుశా 22:4లో ప్రస్తావించబడినదని తోచుచున్నది. సాతాను ముద్ర 13:16లోను 20:4లో ప్రస్తావించబడింది. -ముద్ర అనునది ప్రాచీన కాలంలో ఈ క్రిందివాటిని చూపించుటకైనదై యున్నది.

1. సత్యము (యోహాను 3:33).
2. యాజమాన్యము (యోహాను 6:27, 2తిమో 2:19; ప్రకటన 7:2-3).
3. కావలి లేదా కాపుదల (ఆది. 4:15, మత్తయి 27:66, రోమా 15:28; 2 కొరింథీ 1:22, ఎఫె 1:13, 4:30).
4. దేవుని బహుమానమును గూర్చిన వాగ్దానము యొక్క వాస్తవ్యతను సూచించుటకు గుర్తుగాఉన్నది. (రోమా 4:11 మరియు 1కొరింథీ 9:2).

ఈ ముద్ర యొక్క ఉద్దేశము దేవుని ఉగ్రత వారి మీదికి రాకుండునట్లు దేవుని పిల్లలను గుర్తు పట్టుటకు. సాతాను ముద్ర దేవుని ఉగ్రతకైయున్న ప్రజలను గుర్తించును.

ప్రకటన గ్రంధములోని ఉపద్రవము (త్లిప్సిస్) నిత్యము అవిశ్వాసము విశ్వాసులను హింసించుట అయితే ఉగ్రత / కోపము (అనగా ఓర్జీ లేదా తుమోస్) అనునది మారుమనస్సు పొంది విశ్వాసములో యేసు వైపుకు తిరుగునట్లు దేవుని న్యాయ తీర్పు అవిశ్వాసమైన వారిమీదకు వచ్చును. ఈ విధమైన అనుకూలమగు న్యాయ తీర్పును గూర్చి ద్వితీ. 27-28లో ఉన్న నిబంధన సంబంధమైన శాపములు / ఆశీర్వాదములలో చూగలము.

"జీవించుచున్న దేవుడు" అను వాక్యము యెహోవా అను పేరు మీద ఆడే ఒక మాటల ఆట. నిర్గమ 3:14, కీర్తన 42:2, 84:2, మత్తయి 16:16). ఇదే విధమైన మాటల ఆట తరచుగా బైబిలు సంబంధమగు ప్రమాణములలో చూడగలము. "దేవుని జీవము తోడు".

**4:12 "అడుగుజాడలను బట్టి నడచుకొనుట".** ఇది మిలటరీకి సంబంధించిన పదము (స్టొయ్‌కియో). సైనికులు ఒకేవరుసలో నడుచుట (అపొ 21:24, గలతీ 5:25, 6:16, ఫిలి 3:16) పౌలు ఈ వచనంలో విశ్వాసముంచిన యూదులను గూర్చి మాటలాడుతున్నాడు (సున్నతి పొందిన వారికి తండ్రి). అబ్రహాము దేవునియందును, ఆయన వాగ్దానములయందును విశ్వాసము కలిగినవారందరికినీ తండ్రియైయున్నాడు.

రెండు ఆర్టికల్స్ వాడినందున (టోయిస్) ఈ రెండవ ఉద్దేశము "అడుగు జాడలను బట్టి నడచుకొనుట" జీవిత విధానమును గూర్చిన విశ్వాసము. (వర్తమాన మధ్యవర్తి (వాగ్మూలకు ఇచ్చేవాడు) అసమాపక క్రియ). మరియు కేవలము ఒకే ఒక్కసారి విశ్వాసముంచుట కాదు అను విషయమును జోడిస్తుంది. రక్షణ అనేది కేవలము ఒక తీర్మానము లేదా ఒక క్షణములో కలుగు స్వసంకల్పం కాదు గానీ ఇది నిత్యము నిలిచి వుండు బంధుత్వము.

**ఎన్ఎఎస్‌బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 4:13-15.**

అతడు లోకమునకు వారసుడగునను వాగ్దానము అబ్రహామునకైనను అతని సంతానమునకైనను ధర్మశాస్త్రమూలముగా కలుగలేదు గానీ ధర్మశాస్త్ర సంబంధులు వారసులైన యెడల విశ్వాసము వ్యర్థమగును. వాగ్దానము నిరర్థకమగును. ఏలయనగా ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును; ధర్మశాస్త్రము లేని యెడల అతిక్రమమును లేకపోవును.

**4:13 "అబ్రహాముకు లేదా అతని వారసులకు వాగ్దానము".** దేవుడు అబ్రహాముకు భూమి మరియు విత్తనము వాగ్దానము చేసెను (ఆది. 12:1-3, 15:1-6; 17:1-8; 22:17,18). అయితే ఇక్కడ విత్తనము పెట్టింది (మెస్సయ్య అయిన యేసు) (గలతీ 3:16,19 చూడుము). అయితే ఇక్కడ విత్తనము విశ్వాసులైన ప్రజలను చూపిస్తుంది (గలతీ 3:29 చూడుము) దేవుని వాగ్దానములు విశ్వాసులందరి విశ్వాసమునకు ఆధారము. (గల. 3:14, 17, 18, 19, 21, 22, 29; 4:28; హెబ్రీ.

5:13-18).

**"అతడు లోకమునకు వారసుడగును"**. ఈ సార్వత్రిక సర్వమానవాళిని గూర్చిన ఈ మాటలు ఆది 12:3, 18:8, 22:18 మరియు నిర్గమ 19:5,6 ల వెలుగులో చాలా ప్రాముఖ్యమైనది. మానవులందరిని పిలుచునట్లు దేవుడు అబ్రహామును పిలిచెను (ఆది. 1:26, 27, 3:15 చూడుము)! అబ్రహాము అతని వారసులు ప్రపంచం మొత్తానికి ప్రత్యక్షతకు మార్గముగా ఉండవలెను. భూలోకంలో "దేవుని రాజ్యము"ను గూర్చి చెప్పుటకు ఇది మరియొక మార్గము (మత్తయి 6:10 చూడుము).

**"ధర్మశాస్త్ర మూలముగా కాక"** మోషే ధర్మశాస్త్రము ఇంకను బయలుపరచబడలేదు. ఈ వాక్యము మొట్టమొదటగా దాని ప్రాముఖ్యతను వివరించుటకు గ్రీకు వాక్యములో వాడబడినది. మానవ ప్రయత్నమునకు దేవుని కృపకు మధ్య వ్యత్యాసమును గూర్చి చెప్పుటకు ఈ మాట చాలా ముఖ్యమైనది (3:21-31 చూడుము). కృప ధర్మశాస్త్రమును రక్షణకు మార్గము అను విషయాన్ని చెల్లనిదిగా చేసింది (హెబ్రీ 8:7,13 చూడుము). ప్రత్యేకాంశము చూడుము 13:9లో ఉన్న మోషే ధర్మశాస్త్రమును గూర్చిన పౌలు ఉద్దేశములు.

**4:14 "అయితే"** ఇది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యము. రచయిత ఉద్దేశము ప్రకారం ఇది సత్యమని ఆరోపించినది లేదా ఇతని రచన ప్రయోజనము కొరకు. పౌలు అతని యొక్క మాటలు తర్క సంబంధముగా వాదించుటకు ఈ ఆశ్చర్యకరమైన మాటను వాడెను. అలంకార శాస్త్ర సంబంధముగా నొక్కి చెప్పుటకు ఉపయోగించిన మొదటి తరగతి షరతు మంచి ఉదాహరణ. ఈ మాట సత్యమని అతడు నమ్మలేదు. ఇది స్పష్టమైన మోసమని చూపుటకు ఈ విధముగా చెప్పెను. (వ.2)

వంశమును బట్టి యూదులైనవారు బాహ్యముగా కనిపించు సున్నతి అను గుర్తు మూలమున ప్రపంచ వారసులుగా ఉందురు కానీ ఎవరు దేవుని చిత్తము నందు, ఆయన మాటల యందు విశ్వాసము కలిగి యున్నారో వారే దేవుని వారసులు. శరీర సంబంధమైన సున్నతి నిజమైన గుర్తుకాదు గానీ విశ్వాసము (2:28-29 చూడుము).

| | | |
|---|---|---|
| □ | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి** | **"విశ్వాసము వ్యర్థమగును"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"విశ్వాసము నిరర్థకమగును"** |
| | **టి.ఇ.వి** | **"మనుషుల విశ్వాసము నిరర్థకమగును"** |
| | **జె.బి** | **"విశ్వాసము ప్రయోజనము లేనిదగును"** |

ఇది (కెనూ యొక్క) ఖచ్చితమైన నిశ్చేష్టమైన స్థితిని నొక్కి చెబుతున్నది. ఈ పదము యొక్క భావము "పునాది లేనిదని చూపుట." కనీసం వట్టిది అని చూపుట. (1కొరింథీ 1:17). ఈ పదము అపొస్తలుడైన పౌలు ద్వారా ఇక్కడ చూపబడిన వాటిలో ఉపయోగించబడినది. 1కొరింథీ 1:17; 9:15, 2కొరింథీ 9:3, ఫిలిప్పీ 2:7.

| | | |
|---|---|---|
| □ | **ఎన్.ఎ.ఎస్.బి** | **"వాగ్ధానము నిరర్థకమాయెను"** |
| | **ఎన్.కె.జె.వి** | **"వాగ్ధానము ప్రయోజనము లేనిదిగా చేయబడెను"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"వాగ్ధానము శూన్యమైనదాయెను"** |
| | **టి.ఇ.వి** | **"దేవునియొక్క వాగ్ధానము విలువ లేనిదాయెను"** |
| | **జె.బి** | **"వాగ్ధానము విలువలేనిదాయెను"** |

ఇది ఖచ్చితమైన నిశ్చేష్టమైన సూచన. ఇది బలమైన క్రియ, భావము "ఖాళీ చేయుట"కు మరియు కొట్టివేయుటకు "గమ్యము చేర్చుటకు" మరియు కనీసం నాశనం చేయుటకు, పాడు చేయుటకు, ఈ పదము పౌలు ద్వారా 3:3,31, 6:6, 7:2,6, 1కొరింథీ 2:6, 13:18, 15:24,26, 2కొరింథీ 3:7, గలతీ 5:4, 2థెస్స 2:8లో కూడా వాడబడినది. ఈ వచనంలో స్పష్టమైన సమతుల్యత ఉన్నది. రక్షణకు రెండు మార్గములు లేవు. క్రొత్త నిబంధనయైన కృప పాత నిబంధన యొక్క క్రియలను నిరర్థకము మరియు నిష్ప్రయోజనం చేసినది. ప్రత్యేకాంశము చూడుము: 3:3లో "నిరర్థకము".

**4:15 - "మోషే ధర్మశాస్త్రము.. ధర్మశాస్త్రము"** ఈ పదము మొదట ఉపయోగించినప్పుడు గ్రీకు ఆర్టికల్ ఉన్నది. రెండవ పర్యాయము అలాకాదు. ఆర్టికల్ ఉన్నదా లేదా అని చూచుట చాలా ప్రమాదకరం. అయితే ఈ సందర్భములో పౌలు ఇది వాడడం లేదు. రెండు ఉద్దేశాలతో అనునది సూచిస్తుంది. (1) యూదులు వారి అనుదిన జీవితంలో ఉపయోగించు నియమాలతో సహా మోషే ధర్మశాస్త్రమును కొందరు తమ రక్షణ విషయంలో నమ్ముదురు మరియు (2) మామూలుగానే ధర్మశాస్త్రమును నమ్ముదురు. ఈ విధమైన విశాలమైన ఉద్దేశము కొంతమంది దీనిని విశ్వసించు లేదా హిత సంబంధమైన నియమ నిబంధనలు లేదా మత సంబంధమైన సంస్కారం కాదిది. వారిని స్వనీతి పరులుగా చేసి వారి క్రియల వలన దేవుని చేత అంగీకరించబడుటకు కారణమని అనుకొందురు.

□ **"మోషే ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును"** ఇది ఆశ్చర్యాన్ని కలిగించే మాట. (3:20, గలతీ 3:10-13, కొలస్సీ 2:14 చూడుము). మోషే ధర్మశాస్త్రము ఎప్పుడూ రక్షణకు మార్గముగా ఎంచ బడలేదు. (గలతీ 3:23-29 చూడుము). ప్రతి

యూదునికీ గ్రహించుటకు, అంగీకరించుటకు ఇది బహు కష్టమైన సత్యము (న్యాయ శాస్త్ర సంబంధమైన) అయితే పౌలు యొక్క వాదము 13:9లో ప్రత్యేకాంశము చూడుము).

☐ **"ధర్మశాస్త్రము లేనియెడల అతిక్రమము లేకపోవును."** మానవులు తమకు కలిగిన వెలుగు విషయములో దేవుడు వారినే బాధ్యులుగా చేసి యున్నాడు. సాధారణ ప్రత్యక్షతకు వారే లెక్క ఒప్పచెప్పవలెను (1:19-20; 2:14-15 చూడుము).

సత్యము ఇక్కడ పౌలు వాదములో ఒక అడుగు ముందుకు వేసింది. మోషే ధర్మశాస్త్రము వారికి పూర్తిగా బయలుపరచబడక మునుపు మానవుల అతిక్రమములను పట్టించుకొనలేదు 3:20,25, 4:15; 5:13,20, 7:5,7-8, అపొ॥ 17:30; 1కొరింథీ 15:56 చూడుము).

**ఎన్ఎఎస్బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : రోమా 4:16-25:** 16 ఈ హేతువు చేతను ఆ వాగ్దానమును యావత్సంతతికి
అనగా ధర్మశాస్త్రము గలవారికి మాత్రమే కాక, అబ్రహామునకున్నట్టి విశ్వాసము గలవారికి కూడా ధృడము కావాలని,
కృపననుసరించినదై యుండునట్లు, అది విశ్వాసమూలమైనదాయెను। [17]తాను విశ్వసించిన దేవుని యెదుట, అనగా
మృతులను సజీవులకును అతడు మనకందరికీ తండ్రియై యున్నాడు. ఇందును గూర్చి - 17. [18](నిన్ను అనేక జనములకు
తండ్రినిగా నియమించితిని అని వ్రాయబడియున్నది). నీ సంతానము ఈలాగు ఉండునని చెప్పిన దానిని బట్టి తాననేక
జనములకు తండ్రియగునట్లు నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతను నిరీక్షణ కలిగి నమ్మెను. [19]మరియు అతడు
విశ్వాసమునందు బలహీనుడు కాక, రమారమి నూరేండ్ల వయస్సుగల వాడైయుండి, అప్పటికి తన శరీరము మృత
తుల్యమైనట్టును, శారా గర్భమును మృత తుల్యమైనట్టును ఆలోచించెను గాని। [20]అవిశ్వాసము వలన దేవుని వాగ్దానమును
గూర్చి సందేహింపక। [21]దేవుని మహిమపరచి, ఆయన వాగ్దానము చేసిన దానిని నెరవేర్చుటకు సమర్థుడని రూఢీగా విశ్వసించి,
విశ్వాసము వలన బలమునొందెను। [22]అందుచేత అది అతనికి నీతిగా ఎంచబడెను। [23]అది అతనికి ఎంచబడెనని అతని
నిమిత్తము మాత్రమే కాదుగాని। [24]మన ప్రభువైన యేసును మృతులలో నుండి లేపిన వాని యందు విశ్వాసముంచిన
మనకును ఎంచబడునని మన నిమిత్తము కూడా వ్రాయబడెను। [25]ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి,
మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను.

**4:16** ఇది వ.14 పౌలు యొక్క వాదమునకు ఒక సుందరమైన సారాంశం.

(1) మానవులు విశ్వాసము ద్వారా బదులు ఇవ్వాలి.

(2) దేవుని కృపా వాగ్దానమునకు బదులివ్వాలి.

(3) వాగ్దానము విశ్వాసమును కాపాడుకొను అబ్రహాము వారసులందరికి వాస్తవము మరియు

(4) అబ్రహాము విశ్వాసము కలిగియున్న వారందరికీ ఒక ఉదాహరణ.

☐ **"అభయము"** ఈ క్రింది ప్రత్యేకాంశము చూడుము (గ్యారంటీ)

**ప్రత్యేకాంశము : "అభయము" (గ్యారంటి)**

ఇది గ్రీకు పదము బిబయోస్. ఇది మూడు రీతులుగా ఉపయోగించబడింది.

1. ఏది నిజమైనదో, ఏది వాస్తవమైనదో లేదా దేనిపై ఆధార పడవచ్చునో (రోమా 4:16, 2కొరింథీ : 1:7, హెబ్రీ 2:20; 3:6,14, 6:19; 2పేతురు 1:10,19).

2. ఒక పద్ధతిలో నమ్మకత్వమును ప్రదర్శించుటకు, లేదా స్థాపించుటకు (రోమా 15:8, హెబ్రీ 2:2) లోవ్ మరియు నిడ, గ్రీక్-ఇంగ్లీష్ లెక్సికన్ ఆఫ్ ది న్యూ టెస్టమెంట్ వాల్యూమ్ 1 పేజి 340, 377, 670 చూడుము.

3. పప్పిరి ప్రతులలో న్యాయపరమైన అభయము (గ్యారంటి)కి ఉపయోగించు శాస్త్రీయమైన పదముగా ఉపయోగించబడింది (మౌల్టన్ మరియు మిల్లిగన్, ద ఒకాబ్లరీ ఆఫ్ ద గ్రీక్ న్యూ టెస్టమెంట్ పేజీ 107-108 చూడుము).

ఇది 14వ వచనంలో విపరీతమైన ధోరణిలో ఉపయోగించబడింది. దేవుని యొక్క వాగ్దానములు నిజమైనవి.

☐ **"యావత్సంతతికి... అందరికి"** ఇవి విశ్వాసులందరిని సూచించుచున్నది. (యూదులు మరియు అన్యులు)

**4:17-23** "పౌలు మరియొక పర్యాయము అబ్రహాము ప్రాధాన్యతను వివరించుటకు ఉపయోగించెను". (1-) దేవుని మొదటి యత్నమైన కృపా వాగ్దానములు (ఒడంబడిక); (2) మానవునికి మొదటి ప్రయత్నముగా విశ్వాసము అవసరము మరియు విశ్వాస సంబంధమైన స్పందనగా విశ్వాసంలో కొనసాగుట (ఒడంబడిక). (1:5లో ఉన్న సూచనను చూడుము). ఒడంబడికలు అనునవి ఇద్దరి వ్యక్తుల మధ్యలో జరిగించవలసిన క్రియలు.

**4:17 "ముందుగా రాయబడినట్లు, నిన్ను అనేక జనములకు తండ్రినిగా నియమించితిని"**. ఇది ఆది 17:5 నుండి తీసుకొనిన ఉదాహరణ.

సెప్టుజింటులో అన్యులు అని వ్రాయబడినది దేవుని పిల్లలందరికి వర్తింప చేయవలెనని కోరుకొనెను (ఆది. 3:15 చూడుము). కేవలము అబ్రహాము కుమారులకు కాదు. అబ్రాము యొక్క క్రొత్త పేరు అబ్రహామునకు భావము "జనములకు తండ్రి". దీనినిబట్టి శరీర సంబంధమైన వారసులే కాక విశ్వాస సంబంధమైన వారసులు కూడా చేర్చబడియున్నారని మనకు

అర్థమగుచున్నది.

☐ **"మృతులను సజీవులుగా చేయగలిగిన వాడు".** ఈ సందర్భంలో ఇది అబ్రహాము శారాలలో తిరిగి ఉత్పత్తి చేయబడిన కామ సంబంధమైన శక్తిని సూచించుచున్నది (19వ. చూడుము).

☐ **"లేనివాటిని ఉన్నట్లుగా పిలుచువాడు".** ఈ సందర్భములో ఇది శారా ఇస్సాకును గర్భంలో కలిగి ఉన్నదానిని సూచిస్తుంది. అయితే ప్రాముఖ్యమైన విశ్వాసమును గూర్చిన ఉద్దేశమును తెలియచేస్తుంది (హెబ్రీ 11:1 చూడుము).

| | | |
|---|---|---|
| **4:18** | **ఎన్.ఎ.ఎస్.బి** | **"నిరీక్షణకు ఆధారము లేనప్పుడు అతడు నమ్మెను"** |
| | **ఎన్.కె.జె.వి** | **"నిరీక్షించడానికి అవకాశం లేనివాడు నిరీక్షణ కలిగి నమ్మెను"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"నిరీక్షించుటకు అవకాశం లేదని నమ్మి అతడు నిరీక్షించెను"** |
| | **టి.ఇ.వి** | **"అబ్రహాము నమ్మెను, నిరీక్షించెను, కనీసం నిరీక్షించుటకు అవకాశం లేని సందర్భములో"** |
| | **ఎన్.జె.బి** | **"నిరీక్షించుటకు అవకాశం లేకపోయినప్పటికినీ అతడు నిరీక్షించెను, నమ్మెను".** |

12:12లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము. ఈ పదము విశాలమైన లేదా దేవుని వాగ్దానము నందు నిరీక్షణ హెరోల్డ్ కె. మౌల్టన్, 'ది అనలెటికల్ గ్రీకు లెక్సికన్ రివైజ్డ్', పే. 133 అనేక ప్రయోగములను పొందుపరచెను.

1. మూలభావము, నిరీక్షణ (రోమా 5:4, అపొ॥కా॥ 24:15 చూడుము)
2. నిరీక్షణకు, ఆధారము (రోమా 8:24, గలతీ 5:5 చూడుము)
3. ఆధారము లేక కర్త (కొలస్సీ 1:27, 1తిమోతి 1:1 చూడుము)
4. నమ్మకము, విశ్వాసము (1పేతురు 1:21 చూడుము).
5. అభయము (గ్యారంటీ)తో కూడిన భద్రతలు (అపొ॥కా॥ 2:26), రోమా 8:20 చూడుము).

ఈ సందర్భంలో నిరీక్షణ అనునది రెండు వ్యత్యాసమైన పద్ధతులలో వాడబడింది. మానవుల సామర్థ్యము శక్తిపై నిరీక్షణ కలిగి యుండుట (వ. 19-21). దీనికి బదులుగా దేవుని వాగ్దానము నందు నిరీక్షణ యుంచుట (వ.17).

| | |
|---|---|
| ☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి** | **"నీ సంతానము కూడా ఈలాగునుండును"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"అనేకులు నీ సంతానముగా ఉందురు"** |
| **టి.ఇ.వి** | **"నీ సంతానము అనేకమంది అగును"** |
| **జె.బి** | **"నీ సంతానము నక్షత్రముల వలె అగును"** |

ఇది ఆది 15 నుండి తీసుకొనబడినది. దేవుడు అబ్రహాముకు తన కుమారుని విషయంలో చేసిన వాగ్దానము నిజము అనునది ఇక్కడ నొక్కి చెప్పబడినది (వ. 19-22 చూడుము). ఇస్సాకు పుట్టుకను జ్ఞాపకం చేసుకొనుడి.

1. దేవుడు వాగ్దానము చేసిన 13 సం॥రాల తరువాత ఇస్సాకు జన్మించెను.
2. అబ్రహాముకు శారా పిల్లలు కనగలిగిన స్థితి దాటిపోయిన తర్వాత రెండు పర్యాయములు (ఆది 12:10-19; 20:1-7 చూడుము).
3. శారా దాసియైన హగరు అబ్రహాముకు కుమారుని కనిన తరువాత (ఆది.16:1-16).
4. అబ్రహాము మరియు శారా దేవుని వాగ్దానము విని నవ్విన తర్వాత (ఆది 18:12; 17:17 చూడుము).

వారికి సంపూర్ణమైన విశ్వాసం లేదు! దేవునికి స్తోత్రం. రక్షణ సంపూర్ణ విశ్వాసమును ఎదురు చూడలేదు కానీ సరియైన వ్యక్తిపై ఉన్నదా, లేదా అని మాత్రమే చూడబడింది (పాత నిబంధనలో దేవుడు, క్రొత్త నిబంధనలో తన కుమారుడు).

**4:20**. నిజానికి శారా ద్వారా సంతానమును ఇస్తానని చెప్పిన వాగ్దానమును అబ్రహాము పూర్తిగా గ్రహించలేదు. అబ్రహాము యొక్క విశ్వాసము సంపూర్ణమైనది కాదు. అసంపూర్ణమైన విశ్వాసమును దేవుడు అంగీకరిస్తాడు. అట్టివారితో కలిసి పని చేస్తారు. ఎందుకనగా ఆయన అసంపూర్ణులను ప్రేమిస్తాడు.

☐ **"దేవుని వాగ్దానము నందేహింపబడలేదు".** ఇదేవిధమైన క్రియ, డయక్రినో, యేసుక్రీస్తు ద్వారా కూడా ఉపయోగించబడింది. మత్తయి 21:21, మార్కు 11:23 అబ్రహాము విశ్వాసంలో బలపడుటకు బదులుగా శరీర సంబంధమైన కారణాలతో (వ. 19లో దేవుని మాటను ప్రశ్నించుటకు సిద్ధపడెను.

వాడబడిన రెండు క్రియా పదములు (వ. 20) అటోరిస్ట్ పాసివ్ ఇండికేటివ్. ఈ కర్మణి స్థితి దేవుని కార్యాచరణను సూచిస్తుంది. కానీ అబ్రహాము బలము పొందుకొనునట్లు దేవుని శక్తిని అనుమతించవలసి యున్నది.

**"దేవుని మహిమ పరచెను"** (ప్రత్యేకాంశము 3:23లో చూడుము)

| | |
|---|---|
| **4:21. ఎన్.ఎ.ఎస్.బి** | **"రూఢిగా విశ్వసించి"** |
| **ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి** | **"రూఢిగా ఒప్పింపబడి"** |
| **టి.ఇ.వి** | **"ఖచ్చితముగా రూఢి చేయబడి"** |
| **జె.బి** | **"పూర్తిగా ఒప్పింపబడి"** |

ఇది ఒక 'ఆరోయిస్ట్ పాసివ్ పార్టిసిపుల్', ఇది ఒకదాని లేక ఒకదాని యొక్క పూర్తి నిశ్చయతను సూచిస్తుంది. (లూకా 1:1, కొల 4:12, రోమా 4:21, 14:5). కొలస్సీ 2:2 మరియు 1థెస్స 1:5లో ఈ నామవాచకము సంపూర్తి చేయబడిన నిశ్చయతను గూర్చి వాడబడెను. దేవుని చిత్తము మరియు వాక్యము శక్తిలోని నమ్మకము మానవులకు విశ్వాసములో పనిచేయుటకు శక్తిని కలిగిస్తుంది.

☐ **"ఆయన వాగ్దానము చేసినదానిని నెరవేర్చుటకు సమర్థుడు"**. ఇది ఒక 'ప్రజెంట్ మిడిల్ ఇండికేటివ్'. దీని భావము గతంలోని ఒక కార్యము పరిపూర్ణతలోనికి మరియు ప్రస్తుత స్థితిలోనికి వచ్చుట. విశ్వాస ప్రాముఖ్యత అనునది ఒకడు దేవుని వ్యక్తిత్వంలో మరియు వాగ్దానములలో నమ్మకముంచుటైనదిగానీ (16:25 ఎఫెసీ 3:20 యూదా 24) మానవుల ప్రదర్శనలు కాదు. (యెషయా 55:11). విశ్వాసము వాగ్దానములు చేసి దానిని నెరవేర్చు దేవుని యందు నమ్మకముంచును (యెషయా 55:11, ఆది 12:1-3 మరియు 15:6, 12-21, యెహెజ్కేలు 36:22-36).

**4:22** ఇది ఆది 15:6కు నిదర్శనమై ఉన్నది (వ.3). ఇది పాప మానవాళికి దేవుడు తన సొంత నీతిని ఎలా ఇస్తాడన్న పౌలు వాదాంశమునకు వేదాంశ మూలమైయున్నది.

**4:23-25.** ఈ వచనాలు గ్రీకులో ఒకే పద సముదాయము. క్రమమును గమనించుము.

1. అబ్రహాము నిమిత్తమై వ. 23
2. విశ్వాసులందరి నిమిత్తమై వ. 24.
3. యేసును దేవుడు లేపుట చేత వ. 24
4. యేసు మన పాపముల కొరకు అనుగ్రహింపబడెను (యోహాను 3:16). మన పాపములు క్షమింపబడునట్లు యేసు లేపబడెను (నీతిమంతులుగా తీర్చబడుట). వ. 25.

**4:24.** అబ్రహాము విశ్వాసము నిజమైన వారసులందరు అనుసరించుటకై ఒక పద్ధతాయెను. అబ్రహాము ఒక వాగ్దాన పుత్రుని గూర్చి మరియు సంతానమును గూర్చి దేవుని నమ్మెను (4:5లోని ప్రత్యేకాంశము చూడుము). నూతన నిబంధన విశ్వాసులు పతనమైన మానవులందరికి దేవుని యొక్క యేసయ్య వాగ్దానమునకు నెరవేర్పు. యేసుని నమ్ముతారు. సంతానము అను పదము ఏక వచనమును బహు వచనమునై యున్నది (ఒక కుమారుడు, ప్రజలు).

☐ **"లేచెను"** కొరకు 8:11లోని సూచన చూడుము.

4:25 "ఆయన మన అపరాధముల నిమిత్తం అప్పగింపబడి". ఇది ఒక న్యాయశాస్త్ర సంబంధమైన దాని భావము ఒకనిని శిక్ష కొరకు అప్పగించుట 25వ. యెషయా 53:11-12 యొక్క సెప్టుజింటు నుండి ఒక అద్భుతమైన క్రీస్తు సిద్ధాంత సంబంధమైన మాట.

☐ **"మనము నీతిమంతులుగా తీర్చబడుటకే లేపబడితిమి"**. 25వ. యొక్క రెండు వాక్యములు సమానమైనవి (అదే విభక్త్యార్థమైన అవ్యయము మరియు ఇవి రెండును అఓరిస్ట్ పాసివ్ ఇండికేటివ్). ఫ్రాంక్ స్టాగ్స్ యొక్క తర్జుమా (న్యూ టెస్టమెంట్ థియాలజీ పే. 97) "మన దోషములను బట్టి విడిపింపబడితిమి మరియు మనము నీతిమంతులముగా చేయబడునట్లు" లేపబడితిమి. అనునది ఆజ్ఞాపించుటకు ఎక్కువ ఆస్కారం కలిగినది. ఈ తర్జుమా పౌలు నీతిమంతునిగా తీర్చబడుట అను పదము రెండు ఉద్దేశములను కలిగి యున్నది.

(1) న్యాయశాస్త్ర సంబంధమైన ప్రమాణము మరియు (2) దైవ సంబంధమైన క్రీస్తును పోలిన జీవితం.

1:17 లోని ప్రత్యేకాంశము చూడుము.

**చర్చింపదగిన ప్రశ్నలు :**

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావమును బైబిల్ గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి యున్న వెలుగులో నడువవలెను. నీవు బైబిలు మరియు పరిశుద్ధాత్మ దేవుడు ఈ వాక్య భాగమునకు ప్రముఖ వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశమివ్వకూడదు.

చర్చింపదగిన ఈ ప్రశ్నలు పుస్తకములోని ఈ భాగములో ఉన్న ముఖ్యమైన లేదా ప్రాముఖ్యమైన విషయములను గురించి ఆలోచించుటకు సహాయపడును. ఇది ఆలోచనలు ఇచ్చుటకే కానీ ఆలోచనలు కావు.

1. రోమా పత్రికలో ఈ భాగము ఎందుకు ముఖ్యమైనది?
2. ఎందుకు పౌలు అబ్రహామును, దావీదును ఉదాహరణలుగా తీసుకొనెను?
3. ఈ క్రింది ఇవ్వబడిన మూల పదములను నిర్వచింపుము. పౌలు ఉద్దేశం ప్రకారం (మీ నిర్వచనం కాదు).
ఎ. “నీతి”
బి. “ఎంచబడెను”
సి. “విశ్వాసము”
డి. “వాగ్ధానము”
4. యూదులకు సున్నతి ఎందుకు అవసరం (వ. 9-12)?
5. వ. 13 మరియు 16లో సంతానము అనుమాట ఎవరిని సూచించుచున్నది?

**రోమా పత్రిక - 5వ అధ్యాయము**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.[4]** | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| నీతిమంతునిగా తీర్చబడుట వలన లాభములు | విశ్వాసము శ్రమలలో జయం పొందును | నీతిమంతునిగా తీర్చబడుట వలన కలుగు ఫలితములు | దేవుని దృష్టికి నీతిమంతుడగుట | విశ్వాసము రక్షణను గూర్చి అభయమిస్తుంది. |
| 5:1-11 | 5:1-5 | 5:1-5 | 5:1-5 | 5:1-11 |
| | మనస్థానంలో క్రీస్తు | | | |
| | 5:6-11 | 5:6-11 | 5:6-11 | |
| ఆదాము మరియు క్రీస్తు | ఆదాములో మరణము క్రీస్తులో జీవము | ఆదాము మరియు క్రీస్తు; సాదృశ్యము మరియు బేధము | ఆదాము మరియు క్రీస్తు | ఆదాము మరియు యేసుక్రీస్తు |
| 5:12-14 | 5:12-21 | 5:12-14 | 5:12-14బి | 5:12-14 |
| | | | 5:14సి-17 | |
| 5:15-21 | | 5:15-17 | | 5:15-21 |
| | | 5:18-21 | 5:18-19 | |
| | | | 5:20-21 | |

**పఠనా చక్రము మూడు ధ్యానము (పేజి viii చూడుము). పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశమును అనుసరించుట.**

ఇది పఠన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిల్ గూర్చిన మీ వ్యక్తిగత వ్యాఖ్యానమునకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి యున్న వెలుగులో నడువవలెను. నీవు బైబిలు మరియు పరిశుద్ధాత్మ దేవుడు ఈ వ్యాఖ్యానమునకు ప్రముఖ వ్యక్తులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశమివ్వకూడదు.

ఒకే ప్రయత్నములో అధ్యాయం అంతటిని చదువుము. విషయములను గుర్తించుము. మీ విషయముల

విభాగములను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో పోల్చుము. విభజించుట దైవావేశము వలన కలిగినది కాదు. అయితే వ్యాఖ్యానమునకు మూలమైయున్న అసలు రచయిత యొక్క ఉద్దేశమును అనుసరించుటకు ఇవి మూలమైవున్నవి. ప్రతి పారాగ్రాఫ్ ఒకే ఒక్క విషయాన్ని కలిగి వున్నాయి.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగున్నవి.

కాలానుగుణ ఆలోచనలు

ఎ. 1-11 వచనాలు గ్రీకులో ఒకటే పద సముదాయము. "విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట" అను ప్రాముఖ్యమైన అంశమును అవి వృద్ధి చేయుచున్నవి (3:21-4:25).

బి. 1-11 వచనాల సాధ్యమైన ప్రధానంశములు.

| పట్టిక | | |
|---|---|---|
| **వచనములు 1-5** | **6-8** | **9-11** |
| రక్షణ వలన కలుగు ప్రయోజనములు<br>న్యాయ తీర్పు వలన మన వ్యక్తిగత అనుభవము | రక్షణకు మూలములు<br>నీతిమంతునిగా తీర్చబడుటను | రక్షణను గురించిన భవిష్యత్తు నిశ్చయత<br>నీతి మంతుతునిగా తీర్చబడుటను గురించిన భవిష్యత్ నిశ్చయత |
| నీతి మంతులముగా తీర్చబడుట | గుర్తించిన సూత్రాలు<br>కొనసాగు పవిత్రీకరణ | మహిమ పరచబడుట |
| మానవ శాస్త్రం | వేదాంతము | రాబోవు సంగతులను గురించిన శాస్త్రము |

సి. 12-21 వచనాలు యేసు రెండవ ఆదాముగా చెప్పు ఒక చర్చ (1కొరింథీ 15:21-22, 45-49, ఫిలిప్పీ 2:6-8). వ్యక్తిగత పాపము మరియు అందరిలో సంక్రమించిన పాపమను వేదాంత అంశమునకు ఇది బలము చేకూరుస్తుంది. ఆదాములోని మానవాళి పతనము (మరియు సృష్టియొక్క) యొక్క పౌలు అభివర్ణన చాలా ప్రాముఖ్యమైనది మరియు యూదా మత బోధనతో అతని సంక్రమకోణం వరుసలో చాలా ఎక్కువ గనుక యూదా మత బోధకుల నుండి వేరైనది. యెరూషలేములో గమలియేలు వద్ద శిష్యుడుగా ఉన్న సమయంలో అతనికి బోధింపబడిన సత్యాలను ఉపయోగించుటకు లేక వాటిని బలపరచుటకు పౌలు సామర్థ్యాన్ని అది చూపిస్తుంది (అపొ॥కా॥ 22:3).

ఆది కాండము 3వ అధ్యాయము నుండి వాస్తవ పాపం యొక్క ఉజ్జీవ సౌవార్తీకరణ సిద్ధాంతము అగస్టిన్ మరియు కాల్విన్‌ల చేత బలపరచబడెను. సాధారణంగా మానవులు పాపంలో పుట్టినారని ఇది బలంగా చెప్పుచున్నది (పూర్తి దుర్నీతి). తరచుగా కీర్తన 51:5, 58:3, మరియు యోబు 15:14, 25:4లు పాత నిబంధనలో నిరూపణ లేఖన భాగాలుగా వాడబడెను. మానవుల నిర్ణయావకాశాలు మరియు గమ్యము విషయాలలో వారు క్రమంగా నైతికంగాను, ఆత్మీయంగాను బాధ్యులైయున్నారను ప్రత్యామ్నాయ వేదాంత స్థితి 'పెలేజియస్' మరియు 'ఆర్మినస్‌ల' చేత అభివృద్ధి పరచబడెను. వారి కోణమునకు ద్వితీయో 1:39, యెషయా 7:15, మరియు యోనా 4:11, యోహాను 9:41, 15:22,24, అపొ॥కా॥ 17:30, రోమా 4:15లలో కొన్ని ఆధారాలున్నాయి. ఒక నైతికమైన బాధ్యత వచ్చు వరకు పిల్లలు అమాయకులనునది (పాపం లేని వారని) ఈ వేదాంత స్థితికి ముఖ్యాంశమైనది (యూదా బోధకుల ప్రకారం మగ పిల్లలకు 13 సం॥రాలు మరియు ఆడపిల్లలకు 12 సం॥రాలు).

స్వాభావికమైన చెడు అభిలాష మరియు ఒక నైతిక బాధ్యత యొక్క వయస్సు రెండునూ నిజమను మధ్యవర్తిత్వ స్థితి కలదు! చెడు మాత్రమే సంక్రమింపబడినది కాదు కానీ పాపము చేయుటకు వ్యక్తిగతముగా చెడును అభివృద్ధి పరచుటయై యున్నది. దేవుని నుండి వేరుగా మరి ఎక్కువగా జీవితమును క్రమాభివృద్ధి చేసుకొనుట. మానవాళి చెడుతనము

సంగతి కాదుకానీ (ఆది 6:5, 11-12,13, రోమా 3:9-18, 23) పుట్టినప్పుడా లేక జీవితములో తరువాతనా అనునది?

డి. 12వ వచనము యొక్క ఆధారములను గూర్చి వివిధ సిద్ధాంతములు కలవు.

1. ప్రజలందరు పాపము చేయుటను ఎన్నుకొనిరి గనుక ప్రజలందరును చనిపోతున్నారు. (బేజియన్).

2. ఆదాము పాపము సర్వసృష్టిపై ప్రభావము చూపెను. అప్పటినుండి అందరూ చనిపోవుచున్నారు (18-19 వచనాలు, అగస్టీన్).

3. వాస్తవానికి సంక్రమణ పాపము మరియు అతిక్రమ పాపముల కలయిక అయివుండవచ్చు.

ఇ. 12వ వచనంలో ప్రారంభమైన "ఏలాగు" యొక్క పౌలు పోలిక 18వ వచనము వరకు ముగించబడలేదు. 13 నుండి 17 వచనాలు పౌలు రచనల యొక్క స్వభావమునకు ఒక పదమైయున్నది.

ఎఫ్. సువార్త యొక్క పౌలు ప్రదర్శన 1:18-8;39 ఒక బలమైన వాదమని గుర్తుంచుకొనుము. వాక్య భాగములను సరిగా అనువదించుటకు మరియు అభినందించుటకు సమస్తమును కనపడాలి.

జి. పరిశుద్ధ గ్రంథమంతటిలో ఈ విజయవంతమైన ఈ వాక్యభాగమునకు సమానమైన వేరే అధ్యాయం ఉన్నదని 5వ అధ్యాయమును గూర్చి మార్టిన్ లూథర్ చెప్పెను.

**పదము మరియు వాక్యము అధ్యయనము.**

**ఎన్ఎఎస్బి (ప్రస్తుత తర్జుమా) లేఖనభాగము : 5:1-5.**

1. కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము. 2. మరియు ఆయన ద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై, అందులో నిలిచియుండి, దేవుని మహిమను గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయ పడుచున్నాము. 3,4 అంతేకాదు; శ్రమ ఓర్పును, ఓర్పు పరీక్షను, పరీక్ష నిరీక్షణను కలుగజేయవలెనని యెరిగి శ్రమల యందును అతిశయపడుదుము. 5. ఎందుకనగా ఈ నిరీక్షణ మనలను సిగ్గుపరచదు. మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ ద్వారా దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడి యున్నది.

**5:1 "కాబట్టి"** ఈ పదము తరచుగా (1) ఈ అంశముపై వేదాంత వాదపు సంక్షిప్తత, (2) ఈ వేదాంత ప్రదర్శన ఆధార ముగింపులు మరియు (3) నూతన సత్యము యొక్క ప్రదర్శనను (5:1; 8:1; 12:1) సూచిస్తుంది.

☐ "నీతిమంతులుగా తీర్చబడి". ఇది ఒక ఆవోరిస్ట్ పాసివ్; దేవుడు విశ్వాసులను నీతిమంతులుగా తీర్చెను. ఇది బలంగా చెప్పబడుటకు గ్రీకు వాక్యములలో (1-2వ) మొదటనుండెను. 1-11 వచనాలలో కాలక్రమము కనబడు చున్నది: (1) 1-5 వచనాలు, మన ప్రస్తుత కృపా అనభవము; (2) 6-8 వచనాలు మనకు బదులుగా క్రీస్తు ముగింపు కార్యము మరియు (3) 9-11 వచనాలు, మన భవిష్యత్తు నిరీక్షణా మరియు రక్షణ నిశ్చయత. సందర్భాను సారమైన ఆలోచనలలో ప్రధాన అంశములు, 'బి'ని చూడుము.

(డికాయూ) "నీతిమంతులుగా తీర్చబడుట" అను పదము యొక్క పాత నిబంధన నేపథ్యము ఒక "నిలువు కోణం" లేక "కొలమాన బద్ద" అయ్యివుంది. దేవుడు తానే అలంకార రూపముగా దీనిని వాడెను. ప్రత్యేక అంశమును చూడుము. 1:17లో నీతి, తీర్పునకు దేవుని వ్యక్తిత్వము, పరిశుద్ధతలు మాత్రమే ఆధారమై యున్నవి (లేవీ 24:22 యొక్క సెప్టుజింటు; మరియు మత్తయి 5:48లో వేదాంతపరంగా) యేసు బలియాగము, ప్రత్యామ్నాయ మరణమును బట్టి విశ్వాసులు దేవుని ఎదుట నిలువబడు స్థానమును చట్టపరంగా (న్యాయపరంగా) కలిగి యున్నారు (5:2లో ధ్యానమును చూడుము). ఇది విశ్వాసుల పాపరాహిత్యమును సూచించుట లేదు కానీ కొంత సాధారణ క్షమాపణ వంటిది. వేరొక వ్యక్తి పరిహారమును చెల్లించును (2కొరింథీ 5:21) విశ్వాసులు క్షమింపబడ్డారని ప్రకటించబడెను (9,10 వచనాలు).

☐ **"విశ్వాస మూలమున"** విశ్వాసమనునది దేవుని వరమును అంగీకరించు హస్తము (2వ. రోమా 4:1 అనుసరించి). విశ్వాసుల యొక్క సమర్పణ లేక పరిష్కారము యొక్క మనోభావము లేక స్థాయిపై విశ్వాసము కేంద్రీకరించుట లేదు (మత్తయి 17:20), కానీ దేవుని వ్యక్తిత్వము మరియు వాగ్దానములపై (ఎఫెసీ 2:8-9) విశ్వాసము కొరకు పాత నిబంధన పదము వాస్తవంగా నిలకడగా నిలుచు స్థితిలో ఒకనిని సూచిస్తుంది. ఒక వ్యక్తి వినయస్తుడు, ఆధారపడదగినవాడు మరియు నమ్మదగినవాడు అనుటకు ఇది అలంకార రూపముగా వాడబడెను. విశ్వాసము మన విశ్వాశ్యత లేక నమ్మకత్వముపై దృష్టి ఉంచదు, కానీ దేవునియొక్క విశ్వాశ్యత లేక నమ్మకత్వముపై ఉంచును. ప్రత్యేక అంశమును చూడుము. 4:5లో విశ్వాసము.

☐ **"మనము సమాధానము కలిగియుందుము"**. ఇక్కడ గ్రీకు వ్రాతప్రతి ఉదహరించబడింది. ఈ క్రియ ఒక ప్రజెంట్

యాక్టివ్ (ఎ కోమెన్) లేక ఒక ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్ (ఎకొమెన్) అయివున్నది. ఇదే వ్యాకరణ సందిగ్ధత 1,2 మరియు 3వ వచనాలలో కనుగొనబడును. పురాతన గ్రీకు వ్రాత ప్రతులు సబ్జెక్టివ్ (ఎమ్ఎస్ఎస్*, ఎ,బి*,సి,డి)ను బలపరుస్తుంది. అవి సబ్జెక్టివ్ అయితే "సమాధానమును ఆస్వాదించుట, మనము, కొనసాగించువారి లేక "సమాధానమును అస్వాదించుడి" అని అది తర్జుమా చేయబడాలి. ఒకవేళ అవి 'ఇండికేటివ్' అయితే మనము సమాధానము కలిగియున్నాము అని తర్జుమా చేయబడాలి. 1-11 వచనాల సందర్భం హెచ్చరిక కాదుగానీ క్రీస్తు ద్వారా విశ్వాసులు ఇప్పటికే ఏమైయున్నారో మరియు ఏమి కలిగి యున్నారో దాని ప్రకటనైయున్నది. అందుచేత ఆ క్రియ 'ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్' అయి వుండవచ్చు, మనము సమాధానము కలిగియున్నాము. యుఎస్‌బి[4] ఈ నిర్ణయావకాశమును ఒక 'ఎ' తరగతిని (నిశ్చయమైనది) ఇస్తుంది. ఇది ప్రాచీన అనేకమైన గ్రీకు వ్రాత ప్రతులు ఒకే వ్యక్తి భాగమును చదివి అనేకములైన ఇతర కాపీలను చేయుటను బట్టి వచ్చెను. ఈ విధంగా పలుకబడని పదములు తరచుగా తికమక పెడతాయి. గ్రంథకర్త యొక్క రచనా విధానము, మరియు సాధారణ వ్యాకరణ పదాలు కొన్నిసార్లు మరియు సందర్భము నిర్ణయము సులభము అని తర్జుమా చేయుటకు సహాయపడేవి ఇక్కడే.

☐ **"సమాధానము"**. క్రిందనున్న ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశము : సమాధానము.**

ఈ గ్రీకు పదము వాస్తవముగా "విరిగిన దానిని ఒకటిగా కలుపుట అని అర్థమిచ్చును. (యోహాను 14:27, 16:33, ఫిలిప్పీ 4:7) సమాధానమును గూర్చి క్రొత్త నిబంధన 3 విధాలుగా చెప్పుచున్నది.

1. క్రీస్తు ద్వారా దేవుని నుండి కలుగు సమాధానము కలిగి ఉండవలెను. (కొలస్సీ 1:20).
2. దేవునికి తగిన వారుగా ఉండుట మన భాధ్యత అను కోణములో వాడబడెను. (యోహాను 14:27, 16:33, ఫిలిప్పీ 4:7).
3. విశ్వసించిన యూదులు మరియు అన్యులనిద్దరిని క్రీస్తు ద్వారా ఒక నూతన శరీరములోనికి ఏకము చేసి యున్నాడు. (ఎఫెస్సీ 2:14-17, కొలస్సీ 3:15) ఒకసారి మనము దేవునితో సమాధానము కలిగియున్నామంటే ఇతరులతోను సమాధానముగా ఉండవలసిన విషయమిది. హెచ్చు తగ్గులుగా ఉన్నది సమాంతరముగా మారాలి.

'ఎ ట్రాన్స్‌లేటర్స్ హ్యాండ్‌బుక్ ఆన్ పాల్స్ లెటర్స్', పేజి 92లో న్యూమ్యాన్ మరియు నిడాలు "సమాధానము"ను గూర్చి ఒక మంచి వ్యాఖ్యానము కలిగి యున్నారు.

"పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన, రెండింటిలోను "సమాధానం" అను పదము ఒక విశాల అర్థమును కలిగియుంది. మామూలుగా ఒక వ్యక్తి జీవితమును సంపూర్తిగా బాగుందని అది వర్ణిస్తుంది. యూదులు శుభములు తెలుపుటకు కూడా ఈ పదము వారి మధ్య వాడబడెను. మెస్సియ్య రక్షణ వివరణగా యూదులు ఉపయోగించుటకు ఈ పదము ఒక లోతైన అర్థము కలిగియుంది. ఈ సత్యాన్ని బట్టి "దేవునితో మంచి సంబంధాన్ని కలిగి యుండుట" అని గ్రహించు పదముతో పర్యాయ పదముగా వాడబడిన సందర్భాలున్నాయి. దేవుడు తన యెదుట మానవుని సరిగా పెట్టెను అను ఆధారముపై మానవునికిని దేవునికిని మధ్య క్రమమైన సంబంధము ఏర్పరచబడెను అను వివరణ కలిగినదిగా ఇక్కడ ఈ పదము వాడబడినట్లు కనిపించుచున్నది (పే.92).

☐ **"మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో"** దేవునితో సమాధానము తెచ్చిన కార్యాచరణ యేసు క్రీస్తు దేవునితో సమాధానం కలిగియుండుటకు ఒకే ఒక మార్గం యేసు (యోహాను 10:7-8, 14:6, అపొ॥కా॥ 4:12, 1తిమోతి 2:5) యేసు క్రీస్తు నామములోని పదముల కొరకు 1:4లోని ధ్యానమును చూడుము.

**5:2 "మనము ప్రవేశము గలవారమై"** ఇది 'ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్'; సంపూర్తి అయిన ఒక గత కార్యమును మరియు ఇప్పుడు కలిగియున్న స్థితిలో ఫలితాన్నిచ్చిన దాన్ని గూర్చి మాట్లాడుచున్నది. "పరిచయము" అను పదము సాహిత్యపరంగా "ప్రవేశము" లేక "అనుమతి" (ప్రోసగోగ్, ఎఫసీ 2:18, 3:12) అర్థమిస్తుంది. ఇది (1) హుందా దారులకు వ్యక్తిగతంగా పరిచయమగుట లేక (2) ఒక అ:శములోనికి క్షేమంగా తీసుకొనిరాబడుట కొరకు అలంకార రూపముగా వాడబడెను.

ఈ పద సముదాయము ఒక వ్యత్యాసమైన గ్రీకు వ్రాత ప్రతిని కలిగి యుండెను. కొన్ని ప్రాచీన ప్రతులు "విశ్వాసము చేత" అని కలుపబడెను) --- (××2, అదేవిధంగా కొన్ని పాత లాటిన్, వల్గేట్, సిరియాక్ మరియు కొప్టిక్ వర్షన్‌లు) ఇతర వ్రాత ప్రతులు "విశ్వాసము చేత"కు ఒక విభక్తిని చేర్చెను (×[1] ఎ, మరియు కొన్ని వల్గేట్ వర్షన్‌లు). ఎలాగైతేనేమి బి, డి, ఎఫ్ మరియు జి అన్షియల్ ప్రతులన్నీ కలిసి దానిని వదిలివేసెను. ఇది 5:1 మరియు 4:16 (రెండుసార్లు), 19, మరియు 20ల సమమును పూర్తిచేస్తూ రాస్తున్నట్లు కనపడుతుంది. "విశ్వాసము చేత" అనునది మరలా చెప్పు పౌలు అంశము.

☐ **"ఈ కృపయందు"** ఈ పదము (కరిష్మా) ఆశించదగని, నియమాలు చేర్చబడని మరియు ఆక్షేపణ లేని దేవుని ప్రేమ అని (ఎఫెసీ 2:4-9) అర్థమిస్తుంది. పాపులైన మానవాళికి బదులుగా మరణించిన క్రీస్తు మరణంలో ఇది స్పష్టంగా కనపడుతుంది(8వ).

☐ **"అందులో నిలిచియుండి"**. ఇది వేరొక ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్; వాస్తవముగా మనము నిలబడాలి మరియు నిలబడుటను కొనసాగించాలి" అని అర్థం. విశ్వాసులు విశ్వాసంలో నిలిచి యుండుటకు క్రీస్తులోని వారి వేదాంత స్థానమును మరియు వారి సమర్పణను ప్రతిక్షేపిస్తుంది. అది దేవుని సార్వభౌమత్వమును (1కొరింథీ 15:1) మరియు మానవుల స్వచిత్తమును నిర్ణయమును వేదాంత పరంగా కలుపుతుంది (ఎఫెసీ 6:11,13,14).

**ప్రత్యేక అంశము : నిలిచియుండుట (హిస్టీమి).**

ఈ సాధారణంగా వాడబడే పదము క్రొత్త నిబంధనలో వివిధ వేదాంత కోణాలలో వాడబడెను.

1. స్థాపించుట.
   ఎ. పాత నిబంధన ధర్మ శాస్త్రము, రోమా 3:31.
   బి. ఒకని స్వనీతి, రోమా 10:3
   సి. క్రొత్త నిబంధన, హెబ్రీ 10:9
   డి. ఒక హెచ్చరిక, 2కొరింథీ 13:1
   ఇ. దేవుని సత్యము, 2తిమోతి 2:19.
2. ఆత్మీయంగా ఎదుర్కొనుటకు.
   ఎ. దుష్టుడు, ఎఫెసీ 6:11
   బి. తీర్పు దినము, ప్రకటన 6:17
3. ఒకని ప్రదేశములో నిలుచుట చేత ఎదుర్కొనుటకు
   ఎ. సైన్య అలంకార రూపము, ఎఫెసీ 6:14
   బి. న్యాయ అలంకార రూపము, రోమా 14:4
4. సత్యములో ఒక స్థానము, యోహాను 8:44
5. కృపలో ఒక స్థానము
   ఎ. రోమా 5:2
   బి. 1కొరింథీ 15:1
   సి. 1పేతురు 5:12
6. విశ్వాసములో ఒక స్థానము
   ఎ. రోమా 11:20
   బి. 1కొరింథీ 7:37
   సి. 1కొరింథీ 15:1
   డి. 2కొరింథీ 1:24
7. అహంకార స్థితి, 1కొరింథీ 10:12

ఈ పదము నిబంధన సంబంధమైన కృపను మరియు సార్వభౌమాధి కారియైన దేవుని దయను రెండింటినీ కనబరుస్తుంది మరియు విశ్వాసము చేత విశ్వాసులు దానికి స్పందించి, దానిని హత్తుకోవాలనే సత్యమును కనపరుస్తుంది. రెండునూ లేఖనాను సారమైన సత్యాలు. అవి రెండినూ కలిసి జరగాలి.

☐ **"అతిశయపడుతున్నాము"**. ఈ వ్యాకరణ రూపము (1) ఒక ప్రజెంట్ మిడిల్ (డిపోనెంట్) ఇండికేటివ్. "అతిశయపడుతున్నాము" లేక (2) ఒక 'ప్రజెంట్ మిడిల్ సబ్జెక్టివ్' (డిపోనెంట్), మనము "అతిశయ పడుదుము" అని అర్థమవుతుంది. పండితులు ఈ నిర్ణయావకాశముపై అపహాస్యం చేసారు. ఎవరైనా ఒకరు 1వ వచనములోని అతిశయ పడుతున్నామును ఇండికేటివ్‌గా తీసుకుంటే 3వ వచనం ద్వారా ఈ తర్జుమా నిశ్చయింపబడాలి.

గొప్ప చేయబడుట అను పదము యొక్క మూలము "అతిశయించుట"యై యున్నది (ఎన్ఆర్ఎస్వి, జెబి), 2:17లో ప్రత్యేక అంశమును చూడుము. విశ్వాసులు వారిని బట్టి అతిశయించకూడదు (3:27), కానీ ప్రభువు వారి కొరకు ఏమి చేశాడో దాని యందు అతిశయపడాలి. (యిర్మీయా 9:23,24). అదే గ్రీకు మూలము 3 మరియు 11 వచనాలలో మరల

వచ్చెను.

**"నిరీక్షణనుబట్టి"**. పౌలు తరచుగా ఈ పదమును వేర్వేరు కోణాలలో ఉపయోగించెను కానీ, సంబంధిత కోణాలలో వాడెను. 4:18లో అధ్యయనమును చూడుము. తరచుగా ఇది విశ్వాసుల విశ్వాస సంపూర్ణతతో కలిసి యుండెను. ఇది మహిమ, నిత్య జీవము, అంతిమ రక్షణ, రెండవ రాకడ, మొదలగునవిగా కనపర్చబడెను. ఆ సంపూర్ణత నిశ్చయమైనది కానీ సమయ ప్రతిపాదన భవిష్యత్తును గూర్చినది గాను మరియు తెలియనిదిగాను ఉన్నది. తరచుగా ఇది "విశ్వాసము" మరియు "ప్రేమ"లతో కలుపబడి యుండెను (1కొరింథీ 13:13, గలతీ 5:5-6; ఎఫెసీ 4:2-5, 1థెస్స 1:3, 5:8). పౌలు ఉపయోగించిన వాటిలో కొన్ని ఇవ్వబడెను.

1. రెండవ రాకడ, గలతీ 5:5, ఎఫెసీ 1:18, తీతు 2:13.
2. యేసే మన నిరీక్షణ, 1తిమోతి 1:1
3. విశ్వాసి దేవునికి సమర్పించబడాలి, కొలస్సీ 1:22-23, 1థెస్స 2:19.
4. పరలోకమునందు నిరీక్షించుట, కొలస్సీ 1:5
5. అంతిమ రక్షణ, 1థెస్స 4:13
6. దేవుని మహిమ, రోమా 5:2, 2కొరింథీ 3:12, కొలస్సీ 1:27
7. రక్షణ నిశ్చయత, 1థెస్స 5:8-9
8. నిత్య జీవము, తీతు 1:2, 3:7
9. క్రైస్తవ పరిపక్వ ఫలితాలు, రోమా 5:2-5
10. సర్వసృష్టి యొక్క విమోచన, రోమా 8:20-22
11. దేవుని కొరకు ఒక పేరు, రోమా 15:13
12. దత్త స్వీకారము సంపూర్ణత, రోమా 8:23-25
13. క్రొత్త నిబంధన విశ్వాసులకు పాత నిబంధన ఒక సూచికవలె రోమా 15:4

☐ **"దేవుని మహిమ"** ఈ వాక్యము దేవుని వ్యక్తిగత సన్నిధి కొరకు వాడబడిన పాత నిబంధన బాషీయము. పునరుత్థాన దినాన యేసు చేత అందించబడిన విశ్వాస-నీతిలో దేవుని యెదుట విశ్వాసులు నిలువబడుటను సూచిస్తుంది (2కొరింథీ 5:21). ఇది తరచుగా "మహిమ పరచబడుట" అను వేదాంత పదముగా పిలువబడుతుంది (9-10వ; 8-30). విశ్వాసులు యేసు స్వారూప్యాన్ని పంచుకుంటారు (1యోహాను 3:2; 2పేతురు 1:4). ప్రత్యేక అంశమును చూడుము. 3:23లో "మహిమ".

| | | |
|---|---|---|
| **5:3** | **ఎన్.ఎ.ఎస్.బి** | **"మరియు ఇంతకాదు, కాని"** |
| | **ఎన్.కె.జె.వి** | **"మరియు అంతేకాదు, కాని"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"మరియు అంతేకాదు, కాని"** |
| | **టి.ఇ.వి** | **"వదిలివేయబడింది"** |
| | **ఎన్.జె.బి** | **"అంతేకాదు"** |

పౌలు ఈ పదముల కలయికను అనేకసార్లు ఉపయోగించాడు (5:3,11; 8:23; 9:10, మరియు 2కొరింథీ 8:19).

| | | |
|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.బి** | **"మనము మన శ్రమల యందును అతిశయ పడుదుము"** |
| | **ఎన్.కె.జె.వి** | **"మనము శ్రమలలో మహిమ పరచుచున్నాము"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"మనము మన బాధలలోనూ అతిశయించుచున్నాము"** |
| | **టి.ఇ.వి** | **"మనము మన కష్టాలలో కూడా అతిశయించుచున్నాము"** |
| | **ఎన్.జె.బి** | **"మనము మన కష్టాలలో కూడా అతిశయించుదము".** |

ఒక వేళ లోకము యేసును ద్వేషించిన యెడల, అది ఆయన అనుచరులను కూడ ద్వేషించును (మత్తయి 10:22; 24:9; యోహాను 15:18-21). యేసు పరిణితి చెంది, ఆయన శ్రమపడుట చేత మానవరీత్యా మాట్లాడుచున్నాడు. (హెబ్రీ 5:8). శ్రమపడుట నీతిని ప్రసాదించును, అది ప్రతి విశ్వాసి కొరకు దేవుని ప్రణాళికయై యుంది (8:17-19; అపొ॥కా॥ 14:22; యాకోబు 1:2-4; 1పేతురు 4:12-19).

☐ **"యెరిగి"**. ఇది "ఓయ్‌డా" యొక్క 'ప్రజెంట్ పార్టిసిపుల్'. ఇది సంపూర్ణ రూపములోనుండెను కానీ ఇది వర్తమాన కాలమువలె పనిచేస్తుంది. సువార్త సత్యములు శ్రమలకు సంబంధించిన విశ్వాసుల అవగాహన సంతోషముతోను నమ్మకముతోనూ జీవితమును ఎదుర్కొనుటకు అనుమతించును, అది హింస సమయంలో కూడా పరిస్థితులపై అది

ఆధారపడదు (ఫిలిప్పీ 4:4; 1థెస్స 5:16,18).

5:3 **"శ్రమలు"**. క్రిందనున్న ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశము : శ్రమలు.**

ఈ పదము (థ్లిప్సిస్)పై పౌలు మరియు యోహానుల ఉపయోగాల మధ్య వేదాంత తేడాను కనుగొనవలసిన అవసరముంది.

I. పౌలు ఉపయోగము (యేసు ఉపయోగాన్ని ప్రతిక్షేపిస్తుంది).

ఎ. పతన కాలములో సమస్యలు, శ్రమలు, చెడు లోకములో ప్రవేశించెను.

1. మత్తయి 13:21
2. రోమా 5:3
3. 1కొరింథీ 7:28
4. 2కొరింథీ 7:4
5. ఎఫెసీ 3:13

బి. సమస్యలు, శ్రమలు, చెడు అను వాటికి అవిశ్వాసులే కారణం

1. రోమా 5:3, 8:35, 12:12
2. 2కొరింథీ 1:4,8; 6:4; 7:4; 8:12,13
3. ఎఫెసీ 3:13
4. ఫిలిప్పీ 4:14
5. 1థెస్సలోనీ 1:6
6. 2థెస్సలోనీ 1:4

సి. అంత్య కాలపు సమస్యలు, శ్రమలు, చెడు

1. మత్తయి 24:21,29
2. మార్కు 13:19,24
3. 2థెస్సలోనీక 1:6-9

II. యోహాను ఉపయోగించిన వివానము

ఎ. ప్రకన గ్రంథములో యోహాను 'థిప్సిస్' మరియు 'ఆర్జీ లేక తుమోస్' (ఉగ్రత్త) మధ్య ఒక ప్రత్యేక తేడాను చూపిస్తున్నాడు. థ్లిప్సిస్ అనునది అవిశ్వాసులు విశ్వాసులకు చేయునది మరియు ఆర్జీ అనునది అవిశ్వాసులకు దేవుడు చేయునది.

1. థ్లిప్సిస్ - ప్రకటన 1:9; 2:9-10,22; 7:14
2. ఆర్జీ - ప్రకటన 6:16-17; 11:18; 16:19; 19:15
3. తుమోస్ - ప్రకటన 12:12; 14:8,10,19, 15:2,7; 16:1; 18:3.

బి. యోహాను ఈ పదమును అతని సువార్తలో ప్రతి యుగములోను విశ్వాసుల సమస్యలను సూచించుటకు కూడా వాడెను - యోహాను 16:33.

**5:3,4 "ఓర్పు"**. ఈ పదము "నమ్రత", "చురుకుగా", "నిలకడ", "సహనము" అను అర్థమిచ్చును. ప్రజలతోను, అలాగుననే ప్రజలతోను ఓర్పుగా వుండాలని అర్థమిచ్చు పదమిది. 8:25లో ప్రత్యేక అంశమును చూడుము.

**5:4**

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి** | **"యోగ్యమైన ప్రవర్తన"** |
| **ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి** | **"ప్రవర్తన"** |
| **టి.ఇ.వి** | **"దేవుని నిరూపణ"** |
| **ఎన్.జి.బి** | **"పరీక్షింపబడిన ప్రవర్తన"** |

ఆది 23:16; 1రాజులు 10:18, 1దిన 28:18 యొక్క సెప్టుజంటు ఈ పదము వస్తువుల స్వచ్ఛత కొరకు మరియు నిజ స్థితి కొరకు పరీక్షగా వాడబడెను (2కొరింథీ 2:9, 8:2, 9:13, 13:3; ఫిలిప్పీ 2:22; 2తిమోతి 2:15, యాకోబు 1:12). దేవుని పరీక్షలు ఎల్లప్పుడునూ బలపర్చుట కొరకే (హెబ్రీ 12:10-11) ప్రత్యేకాంశము చూడుము. 2:18లో పరీక్షించుట.

**5:5 "దేవుని ప్రేమ మన హృదయములలో కుమ్మరింపబడి యున్నది"**. ఇది 'పర్ఫెక్ట్ పాసివ్ ఇండికేటివ్'; వాస్తవంగా

దేవుని ప్రేమ కుమ్మరింపబడెను మరియు కొనసాగుచుండెను. ఈ క్రియ తరచుగా పరిశుద్ధాత్మను గురించి వాడబడెను. (అపొ॥కా॥ 2:17,18,33; 10:45 మరియు తీతు 3:6) ఇది యోవేలు 2:28-29ను ప్రతిక్షేపిస్తుంది.

షష్ఠీ విభక్తి పద సముదాయము, దేవుని ప్రేమ వ్యాకరణముగా 1. దేవుని కొరకు మన ప్రేమ లేక 2 మన కొరకు దేవుని ప్రేమ (2కొరింథీ 5:14ను సూచించగలదు. రెండవది సందర్భానుసారమైన నిర్ణయావకాశమైయున్నది.

☐ **"మనకు అనుగ్రహింపబడిన పరిశుద్ధాత్మ"** ఇది ఒక 'ఆరోయిస్ట్ పాసివ్ పార్టిసిపుల్'. తరచుగా ఈ కర్మణి స్థితి దేవుని కార్యాచరణను కనపరచుటకు ఉపయోగించబడెను. ఇది విశ్వాసుల పరిశుద్ధాత్మ అవసరతను కలిగిలేరని సూచిస్తుంది. ఒకటి వారు పరిశుద్ధాత్మను కలిగి యుండాలి, లేక వారు క్రైస్తవులు కానివారై యుండాలి (8:9). ఆత్మ అనుగ్రహింపబడుట క్రొత్త యుగానికి (యోవేలు 2:28-29), క్రొత్త నిబంధనకు (యిర్మియా 31:37-34; యెహె 36:22-32)కు సూచనై యున్నది.

☐ **ఈ పేరాలో త్రిత్వములోని ముగ్గురి ప్రత్యక్షతను గమనించుము.**

1. దేవుడు 1,2,5,8,10 వచనాలు
2. యేసు 1,6,8,9,10 వచనాలు
3. పరిశుద్ధాత్ముడు 5వ.

**ప్రత్యేక అంశము చూడుము : 8:11లో "త్రిత్వము"**

**ఎన్ఎఎస్బి (ప్రస్తుత తర్జుమా) లేఖనభాగం 5:6-11.**

6. ఏలయనగా మనమింకను బలహీనులమై యుండగా, క్రీస్తు యుక్త కాలమున భక్తిహీనుల కొరకు చనిపోయెను. 7. నీతిమంతుని కొరకు సహితము ఒకడు చనిపోవుట అరుదు; మంచివాని కొరకు ఎవడైనా ఒకవేళ చనిపోవ తెగింపవచ్చును. 8. అయితే దేవుడు మన యెడల తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మన కొరకు చనిపోయెను. 9. కాబట్టి ఆయన రక్తము వలన ఇప్పుడు నీతిమంతులముగా తీర్చబడి, మరింత నిశ్చయముగా ఆయన ద్వారా ఉగ్రత నుండి రక్షింపబడుదుము. 10. ఏలయనగా శత్రువులమై యుండగా, ఆయన కుమారుని మరణము ద్వారా మనము దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడినవారమై, ఆయన జీవించుట చేత మరి నిశ్చయముగా రక్షించబడుదుము. 11. అంతేకాదు; మన ప్రభువైన యేసు క్రీస్తు ద్వారా మనము దేవుని యందు అతిశయపడుచున్నాము; ఆయన ద్వారానే మనము ఇప్పుడు సమాధాన స్థితి పొందియున్నాము.

**5:6 ఎన్ఎఎస్బి "మనమింకను నిస్సహాయులమై యుండగానే"**
**ఎన్కెజెవి "మనమింకను బలము లేకుండా యుండగానే"**
**ఎన్ఆర్ఎస్వి "మనమింకను బలహీనులమైయుండగానే"**
**టిఇవి "మనమింకను నిస్సహాయులమైయున్నప్పుడు"**
**ఎన్జెబి "మనమింకను నిస్సహాయంగా యున్నప్పుడే"**

ఈ క్రియ ఒక వర్తమాన అసమాపక క్రియ. ఇది మానవాళి యొక్క పతనమైన ఆదాము సంబంధమైన స్వభావమును సూచిస్తుంది. మానవులు పాపము విషయంలో శక్తి హీనులు. "మనము" అను సర్వనామము 6 వ. లోని "భక్తిహీనులు, 8 వ.లోని "పాపులు" 10 విరోదులు అను వర్ణనలను నామవాచకములను వర్ణించుచున్నది మరియు సమము చేస్తుంది. 6 మరియు 8 వచనాలు వేదాంతపరంగాను మరియు నిర్మాణపరం గాను సమమైనవి.

☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి "సరియైన సమయంలో"**
**ఎన్.కె.జె.వి "సమయము ఆసన్నమైనప్పుడు"**
**టి.ఇ.వి "దేవుడు ఎన్నుకొనిన సమయంలో"**
**జె.బి "ఆయన నిర్ణయ కాలమందు"**

ఇది చరిత్రాత్మకంగా (1) రోమా దేశములో శాంతి కలిగి యుండినపుడు ఉచిత ప్రయాణాన్ని అనుమతించుట (2) గ్రీకు భాష ఆయా దేశాల సంస్కృతి సబంధాలను అనుమతించుట, మరియు (3) ఆత్మీయ ఆకలిగల లోకమును, నిరీక్షణను అందించుటలో రోమా మరియు గ్రీకు దేవుళ్ళు వైఫల్యమగుట (మార్కు 1:15, గలతీ 4:4, ఎఫెసీ 1:10, తీతు 1:3)ను సూచిస్తుంది. వేదాంత పరంగా అవతారమెత్తుట ప్రణాళిక పరమైంది మరియు దైవిక సంఘటన (లూకా 22:22, అపొ॥కా॥ 2:23, 3:18, 4:28, ఎఫెసీ 1:11).

**5:6,8,10 "భక్తిహీనుల కొరకు చనిపోయెను"**. ఇది ఒక 'అవోరిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్' యేసు జీవితము మరియు మరణం అనేకుల కొఱకైన ఒక కార్యంగా ఇది చూపిస్తుంది. యేసు ఋణస్తుడు కాకపోయినను ఋణమును చెల్లించెను,

మరియు మనం చెల్లించలేని ఋణమును కలిగి యున్నాము" (గలతీ 3:13, 1యోహాను 4:10).

క్రీస్తు మరణం పౌలు రచనలలో మరల మరలా వచ్చు అంశము. యేసు ప్రత్యామ్నాయ మరణాన్ని సూచించుటకు వివిధ పదములను ఉపయోగించెను.

1. "రక్తము" (3:25; 5:9, 1కొరింథీ 11:25,27, ఎఫెసీ 1:7; 2:13; కొలస్సీ 1:20).
2. "తనను తాను అప్పగించుకొనుట" (ఎఫెసీ 5:2, 25).
3. "అప్పగించుట" (రోమా 4:25; 8:32).
4. "వధింపబడుట" (1కొరింథీ 5:7).
5. "చనిపోవుట" (రోమా 5:6; 8:34; 14:9,15; 1కొరింథీ 8:11; 15:3, 2కొరింథీ 5:15; గలతీ 5:21; 1థెస్సలోనీ 4:14; 5:10).
6. "శిలువ" (1కొరింథీ 1:17-18; గలతీ 5:11; 6:12-14; ఎఫెసీ 2:16; ఫిలిప్పీ 2:8; కొలస్సీ 1:20; 2:14).
7. "శిలువ వేయబడుట" (1కొరింథీ 1:23; 2:2, 2కొరింథీ 13:4; గలతీ 3:1).

ఈ సందర్భములోని హ్యూపర్ అను విభక్త్యార్థకపథము

1. "మనకు బదులుగా" ప్రాతినిధ్యము
2. ప్రత్యామ్నాయముగా, 'మన స్థానములో' అనువాటిని సూచిస్తుందా?

సాధారణంగా షష్టీ విభక్తి హ్యపర్‌తో తలిసి ఉండినపుడు దీని భావము వేరొకరికి బదులుగా (లో మరియు నిడ) అను భావమిస్తుంది. ఇది వ్యక్తులకు సంబంధించు ఆధిక్యతలను కనపరుస్తుంది. (ది న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ థియాలజీ, సంపుటి 3, పేజీ 1196). ఎలాగైతేనేమి, హ్యూపర్ అనునది వ్యతిరేఖ విధానమును కలిగి యుంది. దీని భావము వారి స్థానములో. అందువలన వేదాంత పరంగా ఒక దృష్టాంతపరమైన ప్రత్యామ్నాయ పాప పరిహారార్థ బలిని సూచిస్తుంది (మార్కు 10:45; యోహాను 11:50; 18:14; 2కొరింథీ 5:14; 1తిమోతి 2:6). ఎమ్.జె. హారీస్ (నీడొట్టే, సంపుటి 3, పేజీ 1197) ఇలా చెప్పుచున్నాడు. "కాని పౌలు క్రీస్తు చనిపోయెను (యాంటీ హీమోన్) అని ఎన్నడూ ఎందుకు చెప్పలేదు (1తిమోతి 2:6 ఆయన వస్తున్నాడు - యాంటీలుట్రాన్ హ్యాపర్ పాన్‌టాన్ అనుదానికి సమీపమై యుంది)? బహుశా యాంటీలా కాకుండా హ్యూపర్ అను విభక్తి పర్యాయముగా ప్రాతినిధ్యాన్ని మరియు ప్రత్యామ్నాయాన్ని తెలియపరుస్తుంది కనుక".

"ఎమ్.ఆర్. విన్సెంట్, వార్డ్ స్టడీస్, సంపుటి 2, లో ఇలా చెప్పారు.

"హ్యూపర్, "బదులుగా", అనునది యాంటీ, బదులుగా అను దానికి సమానమైనదో కాదోనను, వాదమాయెను. భాషా పండితులు అర్థములు ఆంతరంగికముగా మార్చబడునట్లు నిదర్శనాలను మెరుగుపరిచారు... ఈ వాక్య భాగపు అర్థము అనిశ్చయమైనది. ఇది హేతువులో అందంగా చేర్చబడదు. ఆ విభక్తి మరణముపై అను స్థానిక అర్థమును కలిగియుండవచ్చు. ఈ భాగములలో ఏదియు నిర్ణయాత్మకమైనదిగా పరిగణింపబడలేదు. ఎక్కువమంది 'హ్యూపర్' అనునది యాంటీని సమీపిస్తుంది. బదులుగా అనునది పెద్దదిగా ఆమోదయోగ్యమైనదిగా ప్రదేశాలలో అడగబడును. అత్యధిక భాగాలలో అది నిమిత్తమై, బదులుగా, అనుస్పష్టమైన కోణంలో వుండెను. నిజమైన వివరణ ఏదనగా భాగాలలో ముఖ్యముగా ప్రశ్నలలో వున్నట్లు కనిపిస్తుంది. అవి నామకార్థంగా గలతీ 3:13, రోమా 14:15, 1పేతురు 3:18 వలె క్రీస్తు మరణమునకు సంబంధించినవి హ్యూపర్ ఎక్కువగా అనిశ్చయ మరియు సాధారణ స్థితిని వ్యక్తీకరిస్తుంది - బదులుగా క్రీస్తు మరణించెను. నిర్ధారణ కాని బదులుగా యొక్క ప్రాముఖ్య అంశమును వదులుట మరియు ఇతర భాగముల చేత స్థిరపరచబడుటకు బదులుగా అను అర్థము దానిలో కలిసివుంది, కానీ సమాచార పరంగా మాత్రమే ("పేజీ 692)

**5:7** ఈ వచనం మానవుని ప్రేమను చూపిస్తుంది. 8వ వచనం దేవుని ప్రేమను చూపిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి**

| | |
|---|---|
| **టి.ఇ.వి** | **"ఒక నీతిమంతుని కొరకు"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"ఒక నీతిమంతుడైన వ్యక్తి కొరకు"** |
| **జె.బి** | **"మంచి మనిషి కొరకు"** |

నోవాహు మరియు యోబుల విషయంలో నీతిమంతులు మరియు నిందారహితులు అని వాడబడినట్లు ఈ

పదము వాడబడెను. వారు వారి రోజుల్లోని మత ఆచారాలను అనుసరించారు. అది పాప రాహిత్యాన్ని సూచించుట లేదు 1:17లో ప్రత్యేక అంశము చూడుము.

**5:8 "దేవుడు తన ప్రేమను వెల్లడి పరచుచున్నాడు"**. ఇది 'ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్' (3:5). తండ్రి ఆయన కుమారుని పంపెను (8:3,32, 2కొరింథీ 5:19). దేవుని ప్రేమ హృద్రోగ్యపరమైనది కాదు, కాని కార్యరూపకమైనది (యోహాను 3:16, 1యోహాను 4:10). మరియు నిర్ధిష్టమైనది.

**5:9 "మరింత నిశ్చయముగా"**. ఇది పౌలు యొక్క ఇష్టమైన వాక్యములలో ఒకటి (10,15,17వ). దేవుడు విశ్వాసులను వారు పాపులుగా యుండగానే ఎక్కువగా ప్రేమిస్తే మరి ఇప్పుడు ఆయన పిల్లలముగా ఎంతగానో ప్రేమిస్తాడు (5:10, 8:22).

☐ "నీతిమంతులముగా తీర్చబడి" ఇది ఒక ఆరోయిస్ట్ పాసివ్ పార్టిసిపుల్, ఇది నీతిమంతులుగా తీర్చబడుట దేవుని చేత పూర్తి చేయబడిన కార్యమని బలంగా చెప్తుతుంది. 1వ. యొక్క సత్యాన్ని పౌలు తిరిగి చెప్పుచున్నాడు. "నీతిమంతులుగా తీర్చబడుట" (9వ) మరియు "సమాధానపరచబడుట" (10-11వ) పదముల మధ్య సమానత్వమును కూడా గమనించుము.

☐ "ఆయన రక్తము వలన" "ఇది క్రీస్తు బలియాగ మరణాన్ని సూచిస్తుంది" (3:5; మార్కు 10:45, 2.కొరిం. 5:21). ఈ బలియాగపు అంశము, పాప జీవితము స్థానంలో పాప రహిత జీవితము ఇవ్వబడెను. లేవి.1-7 మరియు సాధ్యమైన యెడల నిర్గమ 12కు వెనక్కి వెళ్ళుతుంది. (పస్కా గొఱ్ఱెపిల్ల), మరియు యెషయా 53:4-6లో వేదాంత పరంగా యేసుకు సూచించబడెను. ఇది హెబ్రీపత్రికలో క్రీస్తు శాస్త్రకోణంలో బలపరచబడెను. హెబ్రీ పత్రిక అనేక అంశాలలో పాత మరియు క్రొత్త నిబంధనల పోలికపై ప్రభావం చూపును.

☐ "మనము రక్షింపబడుదుము" ఇది భవిష్యత్తు కర్మణి సూచన (10వ). ఇది మహిమ పరచబడుట అని పిలువబడే మన అంతిమ రక్షణను సూచిస్తుంది. (2వ; 8:30; 1యోహా 3:2).

1. ముగింప బడిన కార్యము (ఆరోయిస్ట్), అపొకా॥ 15:11; రోమా 8:24; 2. తిమో 1:9; తిమో 3:5
2. ప్రస్తుత స్థితిలో ఫలితాన్నిచ్చిన గతకార్యం (సంపూర్ణత), ఎఫెసీ 2:5, 8
3. క్రమాభివృద్ధి పద్ధతి (వర్తమానం), 1 కొరిం 1:18; 15:2; 2 కొరిం. 2:15; 1 థెస్స 4:14; 1 పేతురు 3:21
4. భవిష్యత్తులో జరుగు సంపూర్ణత (భవిష్యత్తు) రోమా 5:9; 10, 10:9.

10:13లో ప్రత్యేక అంశమును చూడుము. రక్షణ ప్రారంభ నిర్ణయంతో ప్రారంభించబడి ఒక రోజు పరిపూర్ణమగు వాటిలో చేరుతుంది. ఈ అంశము తరచుగా మూడు వేదాంత పదాల చేత వర్ణింపబడెను : నీతిమంతులుగా తీర్చబడుట, దాని అర్ధం 'పాప పరిహారం చెల్లించు స్థితి నుండి విడుదల పొందుట; పరిశుద్ధులమగుట, దాని అర్ధం "పాప అధికారం నుండి విడుదల పొందుట", మహిమ పరచబడుట, దాని అర్ధం "పాప సన్నిధి నుండి విడుదల పొందుట".

క్రీస్తులో విశ్వాసం ద్వారా విశ్వాసులకియ్యబడిన నీతిమంతులుగా తీర్చబడటం మరియు పరిశుద్ధపరచబడటం రెండును దేవుని మహిమ కార్యాలు. క్రొత్త నిబంధన పరిశుద్ధపరచబడడం క్రీస్తు స్వారూప్యములోని కొనసాగు విధానమని చెప్తుతుంది. ఈ కారణం చేత వేదాంతాలు "స్థాన పరిశుద్ధత" మరియు "క్రమాభివృద్ధి" పరిశుద్ధతను గూర్చి మాట్లాడుతున్నారు. దైవిక జీవితానికి సంబంధించిన ఒక ఉచిత రక్షణ యొక్క మర్మమైయుంది!

☐ **"దేవుని ఉగ్రత నుండి"** ఇది రాకడను గూర్చిన శాస్త్ర సందర్భము. పరిశుద్ధ గ్రంధము. దేవుని గొప్ప, తగని వారికి చూపే, విలువకట్టలేని ప్రేమను గూర్చి చెప్తుతుంది, అంతేకాదు కాని పాపమునకు మరియు తిరుగుబాటును విరుద్ధంగా దేవుని స్థిర తిరుగుబాటును కూడా చెప్పుచుంది. క్రీస్తు ద్వారా దేవుడు రక్షణకు మరియు క్షమాపణకు ఒక మార్గము నందించెను కాని ఆయనను తిరస్కరించినవారు ఆయన ఉగ్రతకు లోనగుదురు. (1:18-3:20). ఇది మానవ శాస్త్ర పద సముదాయము కాని అది ఒక వాస్తవికతను కనపరుస్తుంది. ఉగ్రత గల దేవుని చేతిలో పడుట భయంకరమైన విషయం (హెబ్రీ 10:31).

**5:10 "యెడల"** గ్రంధకర్త కోణంలో నుండి మరియు అతని సాహిత్యం పుద్దేశ్యం కొరకు నిజమని గ్రహించు ఒక మొదటి తరగతి షరతుతో కూడిన పదమిది. మానవాళి, దేవుని అంతిమ సృష్టి శత్రువువాయెను, మానవుడు (ఆది 3:5) మరియు సాతాను కూడా అదే కోరిక కలిగి యున్నారు. (యెష 14:14) యేహె. 28:2, 12-17) స్వాతంత్ర్యము కొరకు ఒక కోరిక, ఆధిపత్యము కొరకు ఒక కోరిక, దేవుళ్ళు కావాలనే ఒక కోరిక.

**"దేవునితో సమాధానపరచబడిన యెడల సమాధానపరచబడినవారమై"** ఇది ఒక 'ఆరోయిస్ట్ పాసివ్ ఇండికేటివ్' మరియు ఒక ఆరోయిస్ట్ పాసివ్ పార్టిసిపుల్ రెండునూ అయివున్నది. "సమాధానపరచబడుట" అను క్రియ

వాస్తవంగా మార్చుకొనుట" అని అర్థం. దేవుడు మన పాపములను యేసు నీతి కొరకు మార్చునను / (యెష 53:4-6). సమాధానము తిరిగి వచ్చెను. (1వ)!

**"ఆయన కుమారుని మరణము ద్వారా"** క్షమాపణ సువార్త (1) దేవుని ప్రేమ (2)క్రీస్తు పని (3)పరిశుద్ధాత్మని ప్రయత్నము మరియు "వ్యక్తి విశ్వాసి / మారుమనస్సుల స్పందనలపై ఆధారపడి యున్నది. దేవునితో సరిగా వుండుటకు వేరే మార్గము లేదు. (యోషయా 14:6). రక్షణ నిశ్చయత త్రియేక దేవుని వ్యక్తిత్వముపై ఆధారపడి యుండును, కావున మానవుల ప్రదర్శన పై కాదు) రక్షణ తర్వాత మానవుని ప్రదర్శన ఒక ఉచిత రక్షణకు ఆధారమైనదనునది విరుద్ధము (యాకోబు మరియు 1 యోహాను పత్రికలు).

**"రక్షింపబడుదుము"** క్రొత్త నిబంధన రక్షణ అనునది భూత, వర్తమాన, భవిష్యత్తు కాలములకు చెందినదని చెప్పుతుంది. ఇక్కడ భవిష్యత్తు అనునది రెండవ రాకడలో మన అంతిమ, సంపూర్ణ రక్షణను సూచిస్తుంది. 9వ వచనలోని అధ్యయనమును మరియు 10:13లోని ప్రత్యే అంశమును చూడుము.

**"ఆయన జీవించుట చేత"** జీవితము అనుదానికి గ్రీకు పదం "ఓయా". ఇది యోహాను రచనలో ఎల్లప్పుడును పునరుత్థాన జీవము, నిత్యజీవము, లేక రాజ్య జీవముగా సూచింపబడెను. పౌలు కూడా ఇదే విధమైన వేదాంత పద్ధతిలో దీనిని వాడెను. విశ్వాసుల పాప క్షమాపణ కొరకు దేవుడు గొప్ప క్రయధనమును చెల్లించాడు గనుక నిశ్చయంగా ఆయన దాని ప్రభావమును కొనసాగించును అను ముఖ్యాంశము ఈ భాగమునకుండెను.

జీవితము అనునది (1) యేసు పునరుత్థానమునకు (8:34; 1కోరిం 15); (2) యేసు విజ్ఞాపన కార్యానికి (8:34; హెబ్రీ 7:25; 1 యోహా 2:1) 3) లేక ఆత్మ మనలో క్రీస్తును ఏర్పరుచుట (రోమా 8:29; గలతి 4:19) ను సూచించగలదు. యేసు భూసంబంధ జీవితము మరియు మరణం అదేవిధంగా హెచ్చింపబడిన ఆయన జీవితం మనము ఆయనతో సమాధనపడుట మూలమని పౌలు గట్టిగా చెప్పుచున్నాడు.

**5.11 "అంతేకాదు, అయితే"** 3 వచనములోని అధ్యయనము చూడుము.

**"అతిశయ పడుచున్నాము"** 5:2లోని అధ్యయనము చూడుము. ఈ సందర్భములో "అతిశయం" యేసు మూడవ వాడక.

1. మహిమని గూర్చిన నిరీక్షణను బట్టి అతిశయపడుచున్నాము, 2వ
2. శ్రమలయందు అతిశయపడుదుము, 3వ
3. సమాధాన పడుట అతిశయపడుచున్నాము, 11వ

2:17 మరియు 23లో విరుద్ధ అతిశయం కనబడుతుంది.

**"ఇప్పుడు మనము సమాధాన స్థితి పొంది యున్నాము."** ఇది ఒక 'ఆరోయిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్', పూర్తయిన ఒక కార్యము. 10వ మరియు 2కోరింథీ 5:18-21; ఎఫెసీ 2:16-22; కొలస్సి 1:19-23లో కూడా విశ్వాసుల సమాధాన స్థితి చర్చించబడిన ఈ సందర్భములో "సమాధాన స్థితి" నీతిమంతులుగా తీర్చబడుటకు" వేదాంత పర్యాయ పదమైయుంది.

**ఎన్.ఎ.ఎస్.బి.** (ప్రస్తుత తర్జుమా) లేఖన భాగం : 5:12-14

12 ఇట్లుండగా మనుష్యుని ద్వారా పాపమును పాపము ద్వారా మరణమును లోకములోనికి ఏలాగు వచ్చెనో అలాగుననే మనుష్యులందరు పాపము చేసినందున మరణము అందరికిని సంప్రాప్తమాయెను 13. ఏలయనగా ధర్మశాస్త్రము వచ్చినదనుక పాపము లోకములో ఉండెను గాని ధర్మశాస్త్రము లేనప్పుడు పాపము ఆరోపింపబడదు.[14]. అయినను ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారి మీదకూడ, ఆదాము మొదలుకొని మోషేవరకు మరణమేలెను. ఆదాము రాబోవు వానికి గురుతై యుండెను.

**5:12 "ఇట్లుండగా",** రోమా పత్రిక "ఇట్లుండగ" అనేక సార్లు ప్రణాళికా బద్ధంగా పెట్టబడెను. (5:1; 8:1; 12:1). అవి వీటికి సూచింపబడతాయి అనునది అనువాద ప్రశ్న. అది పౌలు యొక్క వాదమంతటిని సూచించు ఒక మార్గమె యుండవచ్చు. నిశ్చయముగా ఇది ఆదికాండము 3 అధ్యాయమునకు సంబంధించింది మరియు, అందువలన 1:18-32ను జ్ఞాపకం చేస్తుంది.

**"ఒక మనుష్యుని ద్వారా పాపము ... లోకములోనికి ఏలాగు ప్రవేశించెను"** 12వ వచనములోని మూడు క్రియలు ఆరోయిస్ట్ కాలములో నున్నవి. ఆదాము పతనం మరణాన్ని తెచ్చెను (1 కోరిం. 15:22). పరిశుద్ధగ్రంధము పాపముల యందు నివశించలేదు. దూతల పాలనలోను పాపము సంభవించెను (యెష 14:12-27; యెహె 28:12-19; యోబు 4:18; మత్త 25:41; లూకా 10:18; యోహా 12:31; ప్రకటన 12:7:9).

ఆదాము పాపము రెండు కోణాలను కలిగియుంది (1) ప్రత్యేకమైన ఆజ్ఞకు అవిధేయత (ఆది 2:16-17), మరియు (2) స్వార్థ పూరిత గర్వము (ఆది 3:5-6). ఆదికాండము 3లో ప్రారంభమైన ఉదాహరణను రోమా 1:18-32లో కొనసాగిస్తుంది.

పాపమును గూర్చిన వేదాంతము యుదా మత బోధకుల ఆలోచన నుండి పౌలు ఆలోచనను స్పష్టముగా వేరు చేస్తుంది. యూదా మతబోధకులు ఆదికాండము 3పై దృష్టిపెట్టరు, దీని బదులుగా ప్రతివ్యక్తి రెండు వుద్దేశ్యలమును (యట్జర్స్) కలిగియుంటాడు అని గట్టిగా చెప్పుదురు. యూదా మతబోధకులు చెప్పే ప్రసిద్ధి గాంచిన వాక్యము" ప్రతిమనిషి హృదయంలోను ఒక నల్ల మరియు తెలుపు కుక్కలుంటాయి". ఎక్కువగా నీవు పోషించింది, పెద్దవుతుంది." దేవునికిని మరియు ఆయన సృష్టికి మద్య పాపము ఒక పెద్ద అడ్డుగోడగా పౌలు చూచాడు. పౌలు ఒక క్రమబద్ధమైన వేదాంతి కాదు. (జేమ్స్ స్టీవార్డ్ యొక్క ఏమాన్ ఇన్‌క్రైస్ట్). అతడు అనేక పాపమూలములను ఇచ్చెను. (1) ఆదాము పతనం (2) సాతాను శోధన (3) కొనసాగుతున్న మానవుని తిరుగుబాటు. యేసుకు మరియు ఆదాముకు మధ్య వేదాంత పరమైన తేడాలలో మరియు సమయంలో రెండు సాధ్యమైన సూచనలు ఇవ్వబడెను.

1. ఆదాము వాస్తవ చారిత్రాత్మక వ్యక్తి
2. యేసు నిజముగా ఒక మానవుడు

ఈ రెండు సత్యాలు పరిశుద్ధ గ్రంధాన్ని అబద్ధ బోధనల సమక్షంలో నిర్ధారించుచున్నవి. "ఒక మనిషి" లేక "ఆ మనిషి" పదే పదే ఉపయోగించుటను గమనించుము. ఆదామును, యేసును సూచించు ఈ రెండు విధానాలు ఈ సందర్భంలో పదకొండు పర్యాయములు వాడబడెను.

**"పాపము ద్వారా మరణము"** పరిశుద్ధ గ్రంధము మూడు స్థాయిలలో మరణమును వివరించుచున్నది. (1) ఆత్మీయ మరణం (ఆది 2:17; 3:1-7; ఎఫెసీ 2:1); (2) శారీరక మరణం (ఆది కాండము 5) మరియు (3) నిత్య మరణం (ప్రకటన 2:11; 20:6, 14; 21:8). ఈ భాగములో చెప్పబడింది, ఆదాము ఆత్మీయ మరణము (ఆది 3:14-19) ఆది మానవ జాతి యొక్క శారీరక మరణంలో ఫలితానిచ్చెను (ఆదికాండము 5).

**"మరణము అందరికిని సంప్రాప్తమాయెను"** పాపము మరియు మరణం యొక్క సార్వత్రికత ఈ భాగమునకు ముఖ్యమైన పెద్ద అంశము (16-19వ; 1 కోరిం 15:22; గలతి 1:10).

**"మనుష్యులందరు పాపము చేసినందున"** మనుష్యులందరూ ఆదాములో సామూహికంగా పాపము చేసిరి (పాప స్థితిని మరియు పాప అభిలాషను స్వతంత్రించుకొన్నారు). అందువలన ప్రతివ్యక్తి మరల మరల వ్యక్తిగతముగా పాపము చేయుటకు ఎన్నుకొనెను. మనుష్యులందరు వ్యక్తిగతంగాను, సముదాయముగాను పాపులని పరిశుద్ధ గ్రంధము నొక్కి చెప్పుచుంది (1 రాజులు 8:46; 2 దిన 6:36; కీర్త 14:1-2; 130:3; 143:2; సామె. 20:9; ప్రసలో 7:20; యెషయా 9:17; 53: 6; రోమా 3:9-18; 23; 5:18; 11:32; గలతీ 3:22; 1 యోహాను 1:8-10.

అయినను సందర్భాను సారముగా గట్టిగా చెప్పబడవలసింది (15-19వ) ఒకని పని మరణానికి మరియు (యేసు) మరొకని ప్రతి జీవమునకు కారణమాయెను. ఎలాగైనను దేవుడు ఆయన బంధాన్ని (ఆదిమ) మానవాళితో నిర్మాణాత్మకంగా చేశాడు. అదేమిటంటే మానవుని స్పందన "పోగొట్టుకొన్న స్థితి" మరియు "నీతిమంతులుగా తీర్చబడుట"ల సూచన కోణమైయున్నది. మానవులు స్వతహాగా వారి భవిష్యత్తు గమ్యస్థానాలకూ హేతువయ్యారు. వారు పాపము చేయుటను ఎన్నుకోలేక వారు క్రీస్తును ఎన్నుకొనుట, కొనసాగించారు. వారు ఈ రెండు నిర్ణయవకాశాలపై ప్రభావం చూపరు, కాని వారు స్వతహాగా దేనికి సంబంధించిన వారో చూపిస్తున్నారు.

**"ఎందుకనగా"** తర్జుమా సాధారణమైంది, కాని దాని అర్ధము వాదింపబడుతుంది. పౌలు "ఎందుకనగా" అదే విధానంలో 2. కోరిం 5:4; ఫిలిప్పీ 3:12; మరియు 4:10లో eph' ho వాడాడు. అందువలన ప్రతి మానవుడు దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి పాపము చేయుటలో వ్యక్తిగతంగా పాల్గొనుటకు ఎన్నుకొనెను. కొతమంది ప్రత్యక్షతను తిరస్కరించుట చేత, కాని అందరూ సామాన్య ప్రత్యక్షతను తిరస్కరించుట చేత (1:18-3:20).

**5:13-14** రోమా 4:15 మరియు అపా.కా॥ 17:30లో ఇదే సత్యము బోధింపబడెను. దేవుడు మంచివాడు. మానవులే వారికి అందుబాటులో నున్నదానికి బాధ్యులు. ఈ వచనం ప్రత్యేకించి ప్రత్యేక ప్రత్యక్షతను గూర్చి మాట్లాడుతుంది. (పాత నిబంధన, యేసు, క్రొత్త నిబంధన), సామాన్య ప్రత్యక్షత కాదు (కీర్తన 19; రోమా 1:18-23; 2:11-16).

ఎన్.కె.జె.వి. 12వ వచన పోలికను దాని యొక్క 18-21వ నుండి ఒకపెద్ద అవాంతర వాక్యము. (13-17వ)చేత వేరుగా చూస్తుందని గమనించుము.

**5:14**

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.**

మరణము ఒక రాజువలె పరిపాలించెను. (17 మరియు 21వ). ఈ అధ్యాయము మరియు 6వ అధ్యాయముతో అంతటిలో మరణ, పాపముల అభివర్ణ క్రూర రాజువలె నుండెను. మరణము యొక్క సార్వత్రిక అనుభవము. మానవాళి సార్వత్రిక పాపమును స్థిరపరచెను. 17 మరియు 21 వచనాలలో కృప అభివర్ణింపబడెను. కృప ఏలెను! మానవాళి ఒక నిర్ణయావకాశాన్ని కలిగి యున్నారు. (పాత నిబంధన రెండు మార్గాలు): మరణము లేక జీవము. నీ జీవితములో ఎవరు ఏలుచున్నారు?

"ఆదాము చేసిన అతిక్రమమును బోలి పాపము చేయని వారి మీద కూడ", ఆదాము చెప్పబడిన దేవుని ఆజ్ఞను అతిక్రమించాడు, హవ్వ కూడా ఇదే విధానంలో పాపము చేయలేదు. ఆమె ఆ చెట్టు గురించి నేరుగా దేవుని వద్ద నుండి వినలేదు గాని ఆదాము నుండి వినెను. ఆదాము మొదలుకొని మోషే వరకున్న మనుష్యులు ఆదాము తిరుగుబాటు చేత ప్రభావం చెందారు! వారు దేవుని నుండి ప్రత్యేకమైన ఆజ్ఞను అతిక్రమించలేదు, కాని సృష్టి నుండి వారు కలిగియున్న వెలుగును అతిక్రమించరను సత్యమును కనపరచు 1:18-32 వేదాంత సందర్భములోని భాగమైన దానిని మీరినారు. మరియు అందువలన వారు తిరుగుబాటు / పాపము విషయమై దేవునికి బాధ్యులై ఉన్నారు. ఆదాము సహజ సాసధోరణి అతని పిల్లలవందరికీ వ్యాపించెను.

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"రాబోవు వానికి గురుతై యుండెను"**

**టి.ఇ.వి.** **"ఆదాము రాబోవు వానికి గురుతై యుండెను"**

**జె.బి.** **"ఆదాము రాబోవు వానికి ముంగుర్తై యుండెను"**

ఇది ఆదాము - క్రీస్తుల పోలికా సిద్ధాంతాన్ని ఒక బహుధృఢమైన పద్ధతిలో వ్యక్తపరుస్తుంది. (1కోరింథి 15:21-22, 45-49, ఫిలిప్పీ 2-6-8). వారిరువురు ఒక క్రమములో మొదటి వారు గాను, తరములో మూలముగాలు గానూ (1 కోరింధి 15:45-49) కనబడుచున్నారు. ప్రత్యేకించి పాత నిబంధన నుండి ఆదాము ఒక వ్యక్తి. కొత్త నిబంధన చేత **"ఒక గురుతు "** అని పిలవబడెను. ప్రత్యేక అంశము చూడుము : 6:17లో "రూపము" (టుపోస్)

**పాఠ్య భాగము : 5:15-17**

15. అయితే అపరాధము కలిగినట్టు కృపా వరము కలుగలేదు. ఎట్లనగా ఒకని అపరాధము వలన అనేకులు చనిపోయిన యెడల మరి ఎక్కువగా దేవుని కృపయు, ఏసుక్రీస్లను ఒక మనుష్యుని కృప చేతనైనా దానమును, అనేకులకు విస్తరించెను.

16. మరియు పాపము చేసిన యొకని వలన శిక్షావిధి కలిగినట్లు ఆ దానము కలుగలేదు. ఏలయనగా తీర్పు ఒక్క అపరాధ మూలముగా వచ్చినదై శిక్షావిధికి కారణమాయెను, కృపావరమైతే అనేకమైన అపరాధముల మూలముగా వచ్చినదై మనుష్యులు నీతిమంతులుగా తీర్చబడుటకు కారణమాయెను.

17. మరణము ఒకని అపరాధ మూలమున వచ్చినదై ఆ యొకని ద్వారానే యేలిన యెడల కృపాబాహుళ్యమును నీతి దానమును పొందువారు జీవము గలవారై, మరి నిశ్చయముగా యేసుక్రీస్తును ఒకని ద్వారానే యేలుదురు.

5:15-19 ఇది ఒక సమమైన సముదాయాలను కలియున్న వాదము. ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి, మరియు టి.ఇ.వి.లు ఈ పేరాను 18వ వచనం వద్ద విభజించెను. యు.బి.ఎస్[4], ఎన్.కె.జె.వి.లు దీనిని ఒక ఏక సముదాయముగా అనువదించెను. ప్రతి పేరాకు ఒక ముఖ్య సత్యమున్నదన్న అసలైన రచయిత ఉద్దేశ్యము అనువదించుటకు మూలమైయున్నదని గుర్తుంచుకొనుము. 15 మరియు 19 వచనాలలోని "అనేకులు" అను పదము 12 మరియు 18

వచనాలలోని "అందరు"కు పర్యాయ పదమని గమనించుము. ఇది యెషియా 53:11-12 మరియు 6లో కూ డా సత్యమై యుండెను. ఈ పదముల మీద విధమైన వేదాంత బేధాలు చేయకూడదు. (క్వాలిన్స్ ఎలెక్ట్ వర్సెస్ నాన్ - ఎలెక్ట్)!

**5:15 "ఉచిత బహుమానము"** ఈ సందర్భములో రెండు వేర్వేరు గ్రీకు పదములు వాడబడెను - ఖరిష్మా 15, 16వ (6:23) మరియు డోరియా / డోరమా, 15, 16, 17వ (3:24లోని అధ్యయము చూడుము.) కానీ అవి పర్యాయ పదాలు. ఇది నిజముగా రక్షణ గూర్చిన శుభవార్త. క్రీస్తులో విశ్వాసముంచిన వారందరికి ఇది యేసుక్రీస్తు ద్వారా దేవుని ఉచిత బహుమతియైయుంది. (3:24; 6:23; ఏఫసీ 2:8,9).

"అయితే" ఇది గ్రంధకర్త కోణం లేక అతని సాహిత్యాల ఉద్దేశ్యం నుండి గ్రహింపదగిన మొదటి తరగతి షరతుల పదమై యుంది. ఆదాము పాపము మానవులందరికి మరణము తెచ్చెను. 17వ వచనంలో ఇది సమము చేయబడింది.

**"విస్తరించెను" 15:13లో ప్రత్యేక అంశము చూడుము.**

**5:16 "శిక్షావిధి ... నీతిమంతులుగా తీర్చబడుట"** ఇవి రెండునూ న్యాయసంబంధ, చట్టపరమైన పదాలు. తరచుగా పాత నిబంధన ప్రవక్తల సందేశాన్ని ఒక న్యాయసభా సన్నివేశంలా చూపించెను. పౌలు ఈ పద్ధతిని వాడెను. (రోమా 8:1, 31-34).

**5:17 "యెడల"** ఇది గ్రంధకర్త కోణం లేక అతని సాహిత్యాల ఉద్దేశ్యం నుండి నిజమని గ్రహింపదగిన వేరొక మొదటి తరగతి షరతు పదమై యువది. ఆదాము పాపము మానవులందరి మరణము విషయములో ఫలితాన్నిచ్చింది.

"పొందువారు ... మరి నిశ్చయముగా" 18-19 వచనాలు వేదాంతపరముగా సమతుల్యమైనవి కాదు. ఈ పద సముదాయము రోమ 1-8 సందర్భము నుండి తీసివేయకూడదు. మరియు యూనివర్శలిజమ్‌నకు నిరూపణ - భాగముగా వాడబడును (ఖచ్చితముగా అందరును రక్షింపబడతారు.) మనుష్యులు క్రీస్తులో దేవుని కానుకను పొందుకోవాలి (17 బివ). రక్షణ అందరికి అందుబాటులో వుంది, కాని వ్యక్తిగతముగా అంగీకరింపబడాలి. (యోహా 1:12; 3:16; రోమా 10:9-13).

ఆదాము యొక్క ఒక్క తిరుగుబాటు కార్యము పూర్తిగా మానవాళి అందరి తిరుగుబాటులో కనిపించెను. ఆ ఒక్క పాపకర్యాము ఘనపరచబడెను! కాని క్రీస్తులో ఒక్క నీతి బలియాగము అనేకుల వ్యక్తిగత పాపములను అదే విధంగా సంక్రమించబడిన పాప ప్రభావమును కప్పిపుచ్చుటకు ఘన పరచబడెను. **"మరి నిశ్చయముగా"** క్రీస్తు కార్యము బలముగా చెప్పబడెను (9, 10, 15, 17) కృప విస్తరించెను.

**"నీతిదానము పొందువారు ... నీతి ద్వారానే ఏలుదురు"!**

**5:17, 18 "పడిపోయిన మానవాళి"** అందరి ఆత్మీయ అవసరతలకు యేసు ఒక సదాపాయముగాను, దేవుని వరముగాఉ న్నాడు. (1 కోరింథీ 1:30). ఈ సమమైన పద సముదాయము (1) పాప మానవాళికి క్రీస్తు ముగించిన పని ద్వారా "దైవిక జీవిత ః" ఫలితమైన దేవునితో నిలిచే హక్కు ఇవ్వబడెను లేక (2) ఈ పద సముదామయు "నిత్యజీవము"నకు పర్యాయ పదము అను అర్ధమిచ్చును. ఈ సందర్భము మొదటి ఆలోచనను బలపరుస్తుంది. నీతిపై పద అధ్యయవనము కొరకు 1:17 లో ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశము : దేవుని రాజ్యములో పరిపాలన**

క్రీస్తుతో యేలుట అను అంశము **"దేవుని రాజ్యము"** అని పిలవబడు విశాల వేదాంత కోవలో భాగమై యుంది. పాత నిబంధనలో దేవుడునిశ్రాయేలు నిజమైన రాజుగా నున్న అంశమునకు ఇది కొనసాగింపు (I సమూ 8:7). ఆయన యూదా గోత్రపు వారసునిగా (ఆది 49:10) మరియు యెష్షయి కుటుంబము నుండి (II సమూ 7) సాదృశ్య రూపముగా ఏలెను. (సమూ 8:7; 10:17-191).

పాత నిబంధనలో యేసయ్యకు సంబంధించిన ప్రవచనానికి యేసు వాగ్దాన నెరవేర్పై యున్నాడు. ఆయన బేత్లహేములో ఆయన అవతారముతో దేవుని రాజ్యమును ప్రారంభించెను. దేవుని రాజ్యము యేసు ప్రసంగాలకు మూల స్థంభమాయెను. రాజ్యము ఆయనలో సంపూర్తిగా వచ్చెను. (మత్తయి 10:7; 11:12; 12:28 మార్కు 1:15; లూకా 10:9; 11; 11:20; 16:16; 17:20.21).

ఎలాగైతేనేమి రాజ్యము భవిష్యత్తులో వచ్చునదై కూడా అయి వుంది. (ఎస్కటాలజి). అది తెలియపరచబడెను గాని పూర్తి చేయబడలేదు. (మత్తయి 6:10; 8:11; 16:28; 22:1-14; 26:29; లూకా 9:27; 11:2; 13:29; 14:10-24; 22:16,18), యేసు మొదటిసారి ఒక శ్రమలు పొందు సేవకుని (యెష 52:13 - 53:12) వలె వచ్చెను తగ్గించుకొనెను (జెకర్మ 9:9) కాని ఆయన రాజులకు రాజుగా తిరిగి వచ్చును. (మత్తయి 2:2; 21:5; 27:11-14). నిశ్చయముగా "యేలుట" రాజ్యమును గూర్చిన వేదాంతములో ఒక భాగము. దేవుడు ఆ రాజ్యమును యేసు అనుచరులకిచ్చెను (లూకా 12:32) చూడుము.

క్రీస్తుతో యేలుట అను అంశము వివిధ ప్రశ్నలను మరియు కోణాలను కలిగి యుంది.

1. "ఆ రాజ్యము"ను క్రీస్తు ద్వారా దేవుడు విశ్వాసులకిచ్చెను అని గట్టిగా చెప్పు వాక్య భాగాలు "యేలుటను" సూచిస్తున్నాయా? (మత్త 5:3; 10; లూకా 12:32)?

2. యూదుల విషయంలో మొదటి సందర్భములో యేసు తన అసలైన శిష్యులతో మాట్లాడిన మాటలు విశ్వాసులందరిని సూచించినవా? (మత్త 19:28; లూకా 22: 28:30)?

3. ఈ జీవితంలోనే ఇప్పుడే యేలుట అని పౌలు ధృఢంగా చెప్పుట పై లేఖన భాగాలను చేధిస్తున్నాయి? లేక సమర్ధిస్తున్నాయా? (రోమి 5:17; I కొరింథీ 4:8)?

4. శ్రమలు పడటం మరియు "యేలుట" ఎలా ఒక ఆనితో మరి యొకటి సంబంధాన్ని కలిగి యుంటాయి. (రోమా 8:17; II తిమో 2:11-12, 4:13; ప్రకటన 1:9)?

5. మరల తిరిగివచ్చు ప్రకటన గ్రంథ అంశము మహిమ పరచబడిన క్రీస్తు పరిపాలనను పంచుకొంటుంది.

ఏ. భూసంబంధమైన 5:10

బి. వెయ్యేండ్ల పాలన 20:5,6

సి. నిత్యమైనది, 2:26, 3:21, 22:5 మరియు దాని 7:14; 18, 27;

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 5:18-21**

18 కాబట్టి తీర్పు ఒక్క అపరాధము మూలమున వచ్చినదై, మనుష్యులందరికిని శిక్షా విధి కలుగటకు ఏలాగు కారణమాయెనో, అలాగే ఒక్క పుణ్య కార్యము వలన కృపా దానము మనుష్యలందరికిని జీవ ప్రధమైన నీతి విధింపబడుటకు కారణమాయెను. 19. ఏలయనగా ఒక మనుష్యుని అవిధేయతవలో అనేకులు నీతి మంతులుగా చేయబడుదురు. 20-21 మరియు అపరాధము విస్తరించినట్లు ధర్మ శాస్త్రము ప్రవేశించును. అయినను పాపము మరణమును ఆధారము చేసికొని ఏలాగు ఏలెనో, అలాగే నిత్య జీవము కలుగటకై, నీతి ద్వారా కృపయు మన ప్రభువైన యేసుక్రీస్తు మూలముగా ఏలు సమస్తము పాపము యెక్కగ విస్తరించెనో అక్కడ కృప అపరిమితముగా విస్తరించెను.

**5:18**

**ఎన్.ఎ.ఎస్.బి.** "అలాగే పుణ్యకార్యము వలన మనుష్యులందరికిని జీవ ప్రధమైన నీతి విధింపబడుటకు కారణమాయెను".

**ఎన్.కె.జె.వి.** "అలాగే ఒక్క మనుష్యుని పుణ్యకర్యాము వలన కృపా దానము మనుష్యలందరికిని వచ్చెను"

**ఎన్.ఆర్.ఎస్.వి.** "అలాగే ఒక మనుష్యుని పుణ్యకార్యము మనుష్యలందరి కొరకు నీతికిని మరియు జీవితమును నడిపించెను".

**చి.ఇ.టి.** "అదే విధానంలో ఒక పుణ్యకార్యము మనుష్యలందరిని స్వతంత్రులను చేసి వారికి జీవమిచ్చెను".

**జె.బి** "అందుచేత ఒక మనుష్యుని మంచికార్యము ప్రతివారికి జీవమును తెచ్చి మరియు వారిని నీతిమంతులుగా తీర్చెను.

ఇది ప్రతి ఒక్కరు రక్షింపబడతారని చెప్పుటలేదు (యూనివర్శలిజమ్). రోమా పత్రిక సందేశం నుండి మరియు

నిర్దిష్ట సందర్భం నుండి వేరుగా ఈ పదానికి అర్థం చెప్పుటకు ఇది యేసు జీవిత / మరణ / పునరుత్థానము ద్వారా మానవాళి అంతటి కొరకైన ధృఢమైన రక్షణను సూచిస్తుంది. విశ్వాస, పశ్చాత్తాపముల ద్వారా అందింపబడే సువార్తకు మానవాళి తప్పక స్పందించాలి. (మార్కు 1:15; అ.పొ,కా. 3:16, 19; 20:21). దేవుడు మొదటి అవకాశాన్ని తీసుకొంటాడు. (యోహా 6:44, 65), కాని ప్రతి ఒక్కరును వ్యక్తిగతముగా తప్పక ప్రతిస్పందించుటకు ఎన్నుకొనెను. (మార్కు 1:15, యోహా 2:12 మరియు రోమా 10:9-13). ఆయన కానుక విశ్వావ్యాప్తమైనది (I తిమో 2:4, 6, II పేతు 3:9; యోహా 2:2), కాని దోషము యొక్క మర్మమేమిటంటే "అనేకులు లేదు" అనటం.

పుణ్య కార్యము అనునది 1) యేసు సంపూర్ణ విధేయతా జీవితం మరియు తండ్రి యొక్క ప్రత్యక్షత అయి వుండవచ్చు లేదా 2) ప్రత్యేకించి పాపమును మానవాళి నిమిత్తం ఆయన మరణమై యుండవచ్చు. ఒకని జీవితము అందరిది ఎలా ప్రభావితం చేసిందో అలాగే (యూదుల అవకాశం, యెహోషు వ.7 చూడుము) ఒకని జీవితం కూడా అందరిని ప్రభావితం చేసింది. ఈ రెండు కార్యల సమమైనది కాని సమానమూనవి కాదు. అందరూ ఆదాము పాపమునకు గురయ్యారు కాని కేవలము యేసు జీవితము చేత మాత్రమే ప్రభావితం చేయబడింది. నీతిమంతులుగా తీర్చబడి వరమును పొందుకొనిన విశ్వాసులు. ఆయనను నమ్మి పొందుకొనిన వారి కొరకు మానవాళి అందరి భూత, వర్తమాన మరియు భవిష్యత్తు పాపాలపై యేసు కార్యము కూడా ప్రభావం చూపుతుంది.

**5:18-19 "........... మనుష్యులందరికి శిక్షా విధి .... మనుష్యులందరికి జీవప్రదమైన నీతి"**

అనేకులు పాపులుగా ఏలాగు చేయబడిరో ... అనేకులు నీతిమంతులుగా చేయబడతారు. "అనేకులు" అనే పదము పరిమితమైనది కాదు "కొనసాగింపబడెనని" తెలిపే సమస్తమైన పద సముదాయాలివి. ఇదే పదము యెషయా 53:6 "అందరు" మరియు 53:11.12 "అనేకులు" కనబడును. "అనేకులు" అనే పదము దేవుని రక్షణా కానుక మానవాళి అందరికి అని పరిమితం చేయడానికి పరిమిత పదంగా ఉపయోగించకూడదు. (క్వాలిన్స్ ఎలెక్ట్ వర్సెస్ నాన్ - ఎలెక్ట్)

ఈ రెండు క్రియల కర్మిణిని గమనించండి. అవి దేవుని కార్యకలాపాన్ని సూచిస్తున్నాయి. దేవుని వ్యక్తిత్వానికి సంబంధించిన మానవుల పాపము మరియు ఆయన వ్యక్తిత్వానికి సంబంధించిన వారు నీతిమంతులుగా తీర్చబడుట.

**5:19 "ఒక మనుష్యుని అవిధేయత ............. ఒకని విధేయత"**

పౌలు పాత నిబంధన యొక్క వేదాంత అంశమునుఏ ఉపయోగించుకున్నాడు. ఒక వ్యక్తి కార్యము సర్వసమాజముపై ప్రభావము చూపించినది. (యెహోషువా 7లో ఆకాను) ఆదాము, హవ్వల అవిధైయత సృష్టి యంతటిపై దేవుని తీర్పును తీసుకొని వచ్చింది. (ఆది 3) సర్వ సృష్టి ఆదాము ఆదాము అతిక్రమ దుష్ఫలితాలకు గురయింది. (8:18-25) లోకము ఒకేలా లేదు. మానువులు అలాగే లేరు. మరణము భూసంబంధమైన జీవితమునకు జీవితమునకు ముగింపాయెను (ఆది 5) దేవుడు ఉద్దేశించిన లోకము కాదు ఈ లోకము!

ఇదే సామూహిక పాప సన్నివేశంలో యేసుని యొక్క ఒక్క విధైయతా కల్వరి కార్యము (1) ఒక నూతన యుగము (2) ఒక నూతన ప్రజలు మరియు (3) ఒక నూతన నిబంధన విషయములో ఫలితాన్నిచ్చింది. ఈ చిహ్నపు వేదాంతమును "ఆదాము క్రీస్తు పోలికా సిద్ధాంతము అంటారు. (ఫిలి.2:6) యేసు రెండవ ఆదాము. ఆయన పడిపోయిన మానవ జాతికి నూతన ప్రారంభమైయున్నాడు.

**"నీతిమంతులుగా చేయబడుదురు" 1:17లో ప్రత్యేక అంశమును చూడుము.**

**5:20**

**ఎన్.ఎ.ఎన్.బి** "మరియు అపరాధము విస్తరించినట్లు ధర్మశాస్త్రము వచ్చెను".

**ఎన్.కె.జె.వి** "అదనంగా వ్యతేరేకత ఎక్కువగునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను".

**ఎన్.ఆర్.ఎన్.వి.** "కాని అపరాధము విస్తరించే ఫలితంలో ధర్మశాస్త్రము వచ్చెను."

**జె.ఇ.వి** "తప్పు చేయుటను పెంచునట్లు ధర్మశాస్త్రము పరిచయమాయెను".

**జె.బి** "ధర్మశాస్త్రము వచ్చినప్పుడు పడిపోయే అవకాశాలు పెరిగెను".

ధర్మశాస్త్రము యొక్క ముఖ్య ఉద్దేశ్యము మానవాళిని ఎన్నడూ రక్షించుటకు కాదుగాని, పడిపోయిన మానవుల అవసరతను మరియు నిస్సహాయతను చూపించి (ఎఫెసీ 2:1-3) మరియు అందువలన వారిని క్రీస్తు యొద్దకు పడిపించుటయై యున్నది. (3:20; 4:15; 7:5; గలతీ 3:19; 23-26) ధర్మశాస్త్రము మంచిది కాని మనుష్యులు పాపులు

"కృప అపరిమితముగా విస్తరించెను" ఈ భాగములో ఇది పౌలు యొక్క ముఖ్యాంశమైయున్నది. పాపము భయంకరమును అంతటా వ్యాపించెను, కాని కృప విస్తరించి దాని యొక్క భయంకరమైన ప్రభావము బందించెను! ఇది మొదటి శతాబ్ధము చిన్న సంఘమును ప్రోత్సాహ పరచుకొను మార్గము వారు క్రీస్తులో జయించిన వారు (5:9-11; 8:31-39; I యోహా 5:4) ఇది పాపము ఎక్కువగా చేయుటకు లైసెన్సు కాదు! ప్రత్యేక అంశము చూడుము: 1:30 లో పౌలు ఉపయోగించిన 'హూపర్' మిశ్రమ పదముల సముదాయం.

**5:21 "పాపము" మరియు "కృప"** రెండునూ రాజులవలె అభివర్ణించబడెను. పాపము విశ్వ వ్యాప్తమైన మరణ శక్తితో ఏలెను. (14, 17వ) కృప యేసుక్రీస్తు ముగించిన పని ద్వారా ఆపాదించబడిన నీతి మరియు సువార్తకు విశ్వాసులు స్పందించి వ్యక్తిగతముగా విశ్వసించి పశ్చాత్తాప శక్తి ద్వారా ఏలెను.

దేవుని నూతన ప్రజలుగా క్రీస్తు శరీరముగా క్రైస్తవులు క్రీస్తుతో ఏలుచున్నారు. (5:17; II తిమోతి 2:12; ప్రకటన 22:5). ఇది భూసంబంధమైన లేక వెయ్యేండ్ల పాలనగా చూడవచ్చును ప్రకటన 5:9 - 10;20). పరిశుద్ధ గ్రంధమును ఆ రాజ్యము పరిశుద్ధులకు అని ధృఢపరచడాన్ని బట్టి అదే సత్యమును గూర్చి మాట్లాడుతుంది. (మత్త 5:3, 10; లూకా 12:32; ఎఫెసీ 2:5-6) ప్రత్యేక అంశమును చూడుము! 5:17లో దేవుని రాజ్యములో ఏలుట.

**చర్చించుకొను ప్రశ్నలు :**

ఇది బైబిల్‌ను గూర్చిన నీ స్వంత అవగాహనలో నీకు నీవే బాధ్యుడవని అర్ధమిచ్చు ఒక అధ్యాయన సూచక వ్యాఖ్యానము. మనలో ప్రతివారము మనం కలిగి ఉన్న వెలుగులో తప్పక నడవాలి. నీవు పరిశుద్ధ గ్రంధము, మరియు పరిశుద్ధాత్ముడు అర్ధం చేసుకొను విషయంలో ప్రాధాన్యత కలవారు. నీవు దీనిని ఒక వ్యాఖ్యాతకు వదలకూడదు.

ఈ చర్చాప్రశ్నలు పుస్తకములో ప్రధాన అంశములను గూర్తి ఆలోచించుకొనుటకు సహాయము అందించును. ఇవి ఆలోచన రేకెత్తించుటకున్నవి. ఇవే ఆలోచనలు కావు.

1. దేవుని నీతిని నిర్వచింపుము ?
2. స్థాన శుద్ధతకును మరియు "అభివృద్ధి చెందు స్వాస్థ్యము" నకు మధ్య వేదాంత భేదమేమిటి?
3. మనము విశ్వాసము చేత రక్షింపబడ్డామా? లేక కృపచేతనా? (ఎఫెసీ 2:8-9)?
4. క్రైస్తవులు ఎందుకు శ్రమపడుచున్నారు?
5. మనము రక్షింపబడ్డామా? లేక రక్షింపబడుతున్నామా? లేక రక్షింపబడతామా?
6. మనం పాపం చేశాము గనుక పాపులమా ? లేక పాపులము చేశామా?
7. ఈ అధ్యాయములో "నీతిమంతులుగా తీర్చబడుట", "రక్షింపబడుట" మరియు సమాధాన పరచబడుట అను పదములు సంబంధం కలిగి ఉన్నాయా?
8. ఎన్నో ఏళ్ళ సంవత్సకముల క్రితం నివసించిన వేరొక వ్యక్తి పాపమునకు దేవుడు నన్ను ఎందుకు బాద్యుణ్ణి చేశాడు? (12-21వ)
9. ఆదాము నుండి మోషే కాలం వరకు పాపం లెక్కింపబడక పోయినా ఆ కాలంలో ప్రతి మనిషి ఎందుకు చనిపోయాడు? (13-14వ)?
10. "అందరూ" మరియు "అనేకులు" అనే పదములు సమమౌనవా? (18-19, యోష 53:6; 11-12) ?

## రోమా - 6

| ఆధునిక తర్జుమాల పేరా విభజనలు | | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్.[4] | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి. | టి.ఇ.వి. | జె.బి. |
| పాపము విషయమై మరణం కాని క్రీస్తులో జీవము | పాపము విషయమై మరణం, దేవుని విషయమై జీవము | క్రీస్తులో మరణించుట మరియు లేచుట | పాపము విషయమై మరణం కాని క్రీస్తులో జీవము | బాప్తీస్మము |
| 6:1-11 | 6:1-14 | 6:1-4 | 6:1-4 | 6:1-7 |
| | | 6:5-11 | 6:5-11 | |
| | | | | 6:8-11 పరిశుద్ధత, పాపము |
| | | | | ప్రభువు కాకూడదు |
| 6:12-14 | | 6:12-14 | 6:12-14 | 6:12-14 |
| నీతికి దాసులు | పాపదాసులుగా నుండి దేవునికి దాసులగుట | రెండు దాస్యములు | నీతికి దాసులు | క్రైస్తవుడు పాప దాస్యము నుండి విడుదల పొందెను. |
| 6:15-23 | 6:15-23 | 6:15-19 | 6:15-19 | 6:15-19 |
| | | | | పాప ఫలము మరియు పరిశుద్ధత ఫలము |
| | | 6:20-23 | 6:20-23 | 6:20-23 |

**పఠనా చక్రము మూడు (పేజి చూడుము)**

**పేరా స్థాయిలో అసలు గ్రంధకర్త యొక్క ఉద్దేశ్యాన్ని అనుసరించుట.**

ఇది పరిశుద్ధ గ్రంధమును గూర్చిన నీ స్వంత అవగాహనలో నీకు నీవు బాధ్యుడవని అర్థమిచ్చు ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. మనలో ప్రతివారము మనం కలిగి యున్న వెలుగులో తప్పక నడవాలి. నీవు, పరిశుద్ధ గ్రంధము, మరియు పరిశుద్ధాత్ముడు అర్థం చేసుకొను విషయంలో ప్రాధాన్యత కలవారు. నీవు దీనిని ఒక వ్యాఖ్యాతకు వదలకూడదు.

ఒకే ప్రయత్నములో ఈ అధ్యాయమును చదువుము. అధ్యయన అంశములను గుర్తించుము. నీ అంశ విభజనలను పైనున్న ఐదు తర్జుమాలతో పోల్చుము. పేరాలుగా చేయడం ప్రేరేపించడం కాదు, గాని అవగాహనకు కేంద్రమైయున్న అసలు గ్రంధకర్త ఉద్దేశ్యమును అనుసరించుటకు మూటమైయుంది. ప్రతి పేరా ఒకే ఒక్క అధ్యయన అంశాన్ని కలిగియుంది.

1. మొదటి పేరా
2. రెండవ పేరా
3. మూడవ పేరా
4. మొదలగునవి

ఎ. సంధర్భాను సారమైన ఆలోచనలు 6:1-8:39 ఒక అధ్యయన భాగమై యుండి పాపము విషయములో క్రైస్తవునికి ఉన్న సంబంధంతో వ్యవహరించిన ఏక ఆలోచనను చూడగలము. (వాస్తవిక ఏకత్వము) ఇది చాలా ప్రాముఖ్యమైన అంశము. ఎందుకనగా సుఆర్త అనునవి క్రీస్తు ద్వారా దేవుని ఉచిత కృప మీద ఆధారపడి ఉంది. (3:21 - 5:21) అందుచే, ఒక విశ్వాసి పాప ప్రభావమునకు ఎలా గురియవుతాడు? 6వ అధ్యాయము రెండు ఆలోచించదగిన ప్రశ్నల మీద

ఆధారపడిఉంది. 15వ వచనము 6:14కు సంబంధించి యుండగా 1 మరియు 15వ వచనాలు 5:20కు సంబంధించినవి మొదటిది ఒక జీవన విధానము వలె పాపమునకు సంబంధించి (వర్తమాన కాలము), రెండవది వ్యక్తిగత పాప కార్యములకు సంబంధించినది. (అనిశ్చియ కాలము) 1-14 వచనాలు పాప ఆధిపత్యము నుండి విశ్వాసుల యొక్క స్వతతంత్రంతో వ్యవహరించుచున్నదని స్పష్టమైన దవ్వగా 15-23 విశ్వాసులు గతంలో పాపమునకు పేవ చేసిన విధం గానే దేవునికి సేవ చేయడానికై స్వాతంత్రంతో వ్యవహరించుచున్నవి - సంపూర్తిగా, మొత్తంగా మరియు పూర్ణ హృదయంతో.

బి. పరిశుద్ధపరచడమనేది 2 విధములగా ఉన్నది.

1. ఒక స్థానము (రక్షింపబడేటప్పుడు నీతిమంతులుగా తీర్చబడటం వంటి, 3:21 - 5:21)

2. క్రీస్తు స్వారూప్యములోనికి వృద్ధిచెందటం

ఎ. 6:1 - 8:39 ఈ సత్యమును వేదాంత పూర్వకముగా తెలియజేస్తుంది.

బి. 12:1 - 15:13 క్రియారూపకముగా తెలియజేస్తుంది. (6:4లో ప్రత్యేకాంశము చూడుము)

సి. తరచుగా వ్యాఖ్యతలు నీతిమంతులుగా తీర్చబడుట మరియు స్థాన పరిశుద్ధతలు అను అంశములను వాటి లేఖన అర్థములను గ్రహించుటకు సమాయ పడుటకై వేదాంత పూర్వకముగా విడదీయవలెను. వాస్తవానికి అవి కృప యొక్క అనుకరణా కార్యాలు (స్థితి 1 కొరిం 1:30; 6:11) ఆ రెండింటి యొక్క పనితనము ఒక్కటే - దేవుని యొక్క కృప విశ్వాసము ద్వారా పొందుకొని యున్న యేసు జీవిత మరణాలలో చూపించబడును. (ఎఫెసీ 2: 8-9)

డి. ఈ అధ్యాయము బల సంపూర్తియైన క్రీస్తులో దేవుని పిల్లల పరిపక్వతను బోధిస్తుంది. (పాప రహితము, 1 యోహా 3:6, 9; 5:18) 7వ అధ్యాయము మరియు 1 యోహాను 1:8 - 2:1 విశ్వాసుల పాప జీవిత కొనసాగింపు వాస్తవికతను చూపిస్తున్నాయి.

క్షమాపణ విషయములో పౌలుకోణంపై ఎక్కువైన వ్యతిరేఖత నీతి అంశమునకు పంబంధించంది. యూదులు క్రొత్తగా మారిన వారిని మోషే ధర్మశాస్త్రము ధృఢపరుచుటను బట్టి దైవిక జీవితాన్ని బలపరచాలనుకున్నారు. ఖచ్చితముగా పౌలు కోణాలను కొంత మంది పాపము చేయుటకు అనుమతిగా లౌసెన్సుగా తీసుకుంటున్నారని పరిగణనలోకి తీసుకోవాలి. (1, 15వ ; 2 పేతురు 3:15-16) పౌలు బాహ్య విధులు కాదు గానీ ఆత్మ నింపుదల దైవ సంబంధమైన క్రీస్తును పోలిన అనుచరులను ఉత్పత్తి చేస్తుందని నమ్మాడు. వాస్తవానికి ఇది పాత నిబంధన (ద్వితీయ 27-28) మరియు క్రొత్త నిబంధనల (యిర్మీయా 31:31-34; యేహేజ్కేలు 36:26-27) మధ్య బేధము.

2. బాప్తిస్మము అనునది నీతిమంతులుగా తీర్చబడుట / పరిశుద్ధులుగా చేయబడుట ఆత్మీయ వాస్తవికతకు శారీరక ఉపమానమై యున్నది. రోమా పత్రికలో కవల సిద్ధాంతాలైన స్థాన పరిశుద్ధత (నీతిమింతులుగా తీర్చబడుట) మరియుఅనుభవ పూర్వక పరిశుద్ధతలు (క్రీస్తు స్వరూపము) రెండును ప్రాధాన్యత ఇవ్వబడినది. ఆయనతో పాతి పెట్టడం (4వ) ఆయనతో సిలువ వేయబడటంతో సమమైనది. (6వ).

3. **క్రైస్తవుని జీవితములో పాపమును మరియు శోధనను జయించుటకు సూత్రములు:**

1. క్రీస్తులో నీవెవరో తెలుసుకో, ఆయన నీకోసం ఏమి చేశాడో తెలుసుకో, నీవు పాపం నుండి స్వతంత్రుడువు! నీవు పాపము విషయంలో మరణించావు.

2. నీ అనుదిన జీవిత సంఘటనలలో క్రీస్తులో ఉన్న నీ స్థానము లెక్కించు.

3. మనము మన సొంతం కాదు. మనము మన ప్రభువును సేవించాలి. మనము ప్రేమించేవానికి కృతజ్ఞతా పూర్వకంగాను విధేయత చూపించాలి.

4. క్రైస్తవ జీవితం అసహ్యమైన జీవితం. రక్షణ క్రీస్తులో దేవుని యొక్క వరము. ఆయన దానిని ప్రారంభించి దాని శక్తిని ప్రసాదించుచున్నాడు. మనము తప్పక పశ్చాత్తాపము మరియు విశ్వాసము ద్వారా స్పందించాలి., ప్రారంభించి మరియు కొనసాగించాలి.

5. పాపముతో ఆడుకోవద్దు. అది ఏమైందో అదే విధంగా మూసివెయ్యి. దాని నుండి వెను తిరుగు, దాని నుండి పారిపో, శోధనల స్థానంలోకి నిన్ను నీవు పెట్టుకోవద్దు.

6. పాపము అనునది తొలగింపబడు ఒక వ్యసనము. కాని దానికి సమయము, ప్రయత్నము మరియు ఇష్టపూర్వకమైన ఎంపిక అవసరము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 6:1-7**

1. అలాగైన ఏమందుము? కృప విస్తరించవలెనని పాపమందు నిలిచియుందుమా ? 2. అట్లనరాదు. పాపము విషయమై చనిపోయిన మనము ఇకమీదట ఎలాగు దానిలో జీవించుదము. 3. క్రీస్తు యేసు లోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా! 4. కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడినో అలాగే మనమును నూతన జీవనమును పొందిన వారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మము వలన మరణములో పాలుపొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి. 5. మరియు ఆయన మరణము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమైన యెడల, ఆయన పునరుత్థానము యొక్క సాదృశ్యమందు ఆయనతో ఐక్యము గలవారమె యుందుము. 6. ఏమనగా మనమింకను పాపమునకు దాసులము కాకుండుటకు పాపశరీరము నిరర్ధకమగునట్లు, మన ప్రాజీన స్వభావము ఆయనతో కూడా సిలువ వేయబడినవి యెరుగుదుము. 7. చనిపోయిన వాడు పాప విముక్తుడని తీర్పు పొంది యున్నాడు.

**6:1**

**ఎన్.ఎ.ఎస్.బి.** "కృప విస్తరించవలెనని మనము పాపములో నిలియుందుమా".

**ఎన్.కె.జె.వి** "కృప విస్తరించునట్లు మనము పాపములో కొనసాగుదుమా".

**ఎన్.ఆర్ఎస్.వి.** "కృప విస్తరించునట్లు మనము పాపములో కొనసాగవలసి యున్నదా?

**టి.ఇ.వి** "పాపములో జీవించటను మనము కొనసాగించాలి. అందుచేత దేవుని కృప వృద్ధి చెందును".

**జె.బి.** "కృప దాని యొక్క అవకాశమును కలిగియుండునట్లు మనము పాపములో నిలిచియుండాలని అది కోరుతుందా"?

ఇది ఒక ప్రజెంట్ యాక్టివ్ సబ్జంక్టీవ్ ఇది క్రైస్తవులు పాపముతో "నిలిచి ఉండాలని" లేక "కౌగిలించుకోవాలని" అను ప్రశ్నను వాస్తవికంగా అడుగుతుంది. ఈ ప్రశ్న 5:20నకు తిరిగి చూస్తుంది. పౌలు కృప యొక్క బలమైన నిరుపయోగంతో ఒక ప్రతిపాదించదగిన సిద్ధాంత వ్యతిరేఖిగా వ్యవహరించుచున్నాడు. (తీవ్రమైన విమర్శ) (1 యోహాను 3:6, 9;5:18) దేవుని కృప మరియు దయ తిరుగు బాటు జీవితానికి అనుమతివ్వటానికి కాదు. రక్షణా సువార్త క్రీస్తు ద్వారా దేవుని కృప యొక్క బహుమానం. (3:24; 5:15; 17; 6:23) జీవిత విధాన నీతిని గూర్చి అనేక ప్రశ్నలు రేకెత్తిస్తుంది. ఒక ఉచిత బహుమానము నీతి యదార్ధతను ఎలా ప్రసాదిస్తుంది? నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధులుగా చేయబడుట విడదీయకూడదు (7:24-27; లూకా 8:21; 11:28, యోహాను 13:17; రోమా 2:13; యాకోబు 1:22 - 25; 2:14 - 26).

ఈ అంశంపై పాల్ : అపోస్టల్ ఆఫ్ ద హార్ట్ సెట్ ఫ్రీలో ఎఫ్.ఎఫ్. బ్రూస్ వాక్యాన్ని ప్రస్తావించనియ్యండి. క్రైస్తవుల బాప్తిస్మము వారి మొక్క క్రొత్త జీవితాన్ని ప్రసాదించలేని పాత ఉనికికి మధ్య మరియు క్రీస్తులో నూతన జీవితానికి మధ్య హద్దు ఏర్పరచెను; అది వారి పాత క్రమమునకు వారి మరణాన్ని సూచిస్తుంది. అందుచేత బాప్తిస్మము పొందిన ఒక క్రైస్తవుడు పాపములో కొనసాగడమనేది అర్ధ రహితమైనది. అది విముక్తి పొందినటువంటి బానిస, అతని పూర్వపు యాజమానుని బానిసత్వములో ఉండడం వంటిది (రోమా 6:1-4, 15-23) లేక ఒక విధవరాలు ఆమె భర్త నిబంధనలోనే నిలిచి ఉండడం వంటిది. రోమా 7:1-6 'ఎ మ్యాన్ ఇన్‌క్రైస్ట్' అనే పుస్తకములో జేమ్స్ ఎస్.స్టీవర్ట్ ఇలా రాశాడు. జేమ్స్ ఎస్.స్టీవార్ట్ రచన, "ఎమాన్ ఇన్‌క్రైస్ట్" లో ఇలా వ్రాశాడు. (పే. 281-82).

అపోస్తుల యొక్క ఈ ప్రక్క పూర్తి ఆలోచన రోమా 6లో కనుగొనవలెను. అక్కడ పౌలు మహత్తరమైన శక్తితో మరియు ప్రయత్నంతో హృదయమునకు మరియు మనస్సాక్షికి క్రీస్తు మరణములో ఏకత్వము అనేటువంటి పాఠము ఒక

విశ్వాసికి సంపూర్తియైన మరియు తీవ్రమైన ఎడబాటు కలిగి ఉండాలను అర్ధంతో చెప్పుచున్నాడు. (పే. 187-88)

**6:2 అట్లనరాదు** ఇది అరుదుగా వచ్చు అశీరార్ధికమైన రూపక వ్యాకరణ క్రియా రూపము లేక ఒక కోరిక లేక ప్రార్ధన ఉపయోగ విధానమైయుంది. సిద్ధాంవత వ్యతిరేఖికి సమాధానము ఇచ్చే విషయములో ఇది పౌలు యొక్క విభాగం కృపను గూర్చిన దోషము మరియు అవిశ్వాస మానవాళి యొక్క అవగాహనా లోపంనకు పౌలు యొక్క తీవ్రతయు మరియు కోపమును తెలిచజేస్తుంది. (3:4, 6).

**"పాపము విషయమై చనిపోయిన మనము"** ఇది మనము చనిపోయాము అనే అర్ధమిచ్చే ఒక "ఆవోరిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్". ఈ అధ్యాయమంతా ఎక్కువగా "పాపము" అని ఏకవచనము వాడబడును. ఇవి మనము ఆదాము నుండి పొందుకొనిన "పాప స్వభావమును" సూచిస్తుంది. (రోమా 5:12-21; 1 కొరింధీ 12:21-22). పౌలు ఎక్కువగా మరణాంశాన్ని యేసుతో విశ్వాసులు కలిగియున్న కొత్తబంధాన్ని చూపించుటకు అలంకార రూపముగా వాడెను. పాప యాజమాన్యానికి ఇక ఏ విధమైన విధేయత లేదు.

**"ఇక మీదట ఏలాగు దానిలో జీవించుదుము"** "ఇది వాస్తవంగా నడుచుట". ఈ అలంకార రూపము మన విశ్వాస జీవిత విధానమును (ఎఫెసీ 4:1; 5:2, 15, 15) లేక పాప జీవిత విధానమును 4వ అధ్యాయములో చూపించుటకు వాడబడెను. విశ్వాసులు పాపములో సంతోషముగా ఉండలేరు.

**6:3-4 "బాప్తిస్మము పొందితిమి....పాతిపెట్టబడితిమి"** ఇవి రెండునూ ఈ వ్యాకరణ రూపము ఆత్యయైయున్న ఒక వెలపటి ప్రతినిధి చేత పూర్తిచేయబడిన సంపూర్తి కార్యమును నొక్కి చెప్పుచున్నది. అవి ఈ సందర్భములో సమమైనవి.

**ప్రత్యేక అంశము : బాప్తిస్మము**

కర్టిస్ వాగాన్ యాక్ట్స్ 28వ పేజిలో ఒక ఆసక్తికరమైన అడుగుభాగ వాక్యము నుండి కలిగి యున్నాడు. బాప్తిస్మము పొందుట అను గ్రీకు పదము మూడవ వ్యక్తి ఆదేశము; మారుమనస్సు అనుపదమునకు రెండవ వ్యక్తి ఆదేశము ఎక్కువగా రెండవ వ్యక్తి ప్రత్యక్ష ఆదేశము నుండి మూడవ వ్యక్తి యొక్క "బాప్తిస్మము పొందుట అనే తక్కువ ఆదేశమునకు గల ఈ మార్పు మారుమనస్సు నిమిత్తమైన పేతురు ప్రాధమిక ఆదేశాన్ని సూచిస్తుంది."

ఇది బాప్తిస్మము ఇచ్చు యోహాను యొక్క (మత్తయి 3:2) మరియు యేసు యొక్క (మత్తయి 4:17) ప్రసంగాన్ని అనుసరిస్తుంది. మారుమనస్సు అనేది ఆత్మీయ సూత్రముగాను, మరియు బాప్తిస్మము అనేది ఈ ఆత్మీయ మార్పులో బయటకు కనబడు కార్యముగాను ఉన్నది. క్రొత్త నిబంధనకు బాప్తిస్మము పొందని విశ్వాసుల గురించి ఏమీ తెలియదు.! ఆదిమ సంఘానికి బాప్తిస్మము అనునది బహిర్గత విశ్వాస ప్రకటనయై ఉన్నది. క్రీస్తులో ఉన్న విశ్వాసాన్ని బహిర్గతంగా ఒప్పుకోవడానికి అవకాశము గాని రక్షణ కొరకైన ఆచారము కాదు.! పేతురు యొక్క రెండవ ప్రసంగంలో మారుమనస్సు గురించి ప్రస్తావింపబడినను బాప్తిస్మము ప్రస్తావింపబడలేదని జ్ఞాపకం చేసుకోవాలి. (3:19; లూకా 24, 17). బాప్తిస్మము యేసు చేత ఏర్పాటు చేసిన ఒక మాదిరి (మత్తయి 3:13-18) బాప్తిస్మము యేసు చేత ఆజ్ఞాపింపబడెను. (మత్తయి 28:19). రక్షణ కొరకైన బాప్తిస్మపు అవసరతను గూర్చిన ఆధునిక ప్రశ్నకు కొత్త నిబంధన జవాబు ఇవ్వటంలేదు; విశ్వాసులు అందరును బాప్తిస్మము పొందవలసి యున్నది, అలాగుననే ఒక్కరు ఖచ్చితముగా మతపరమైన ఆచారాలకు వ్యతిరేఖముగా భద్రత పొందవలసి యున్నది. రక్షణ విశ్వాస సమంబంధమైనదిగా ఒక మంచి ప్రదేశము, మంచి మాటలు, మంచి మతపరమైన పనికి సంబంధించింది కాదు.

**"క్రీస్తు యేసులోనికి"** 'eis' (లోనికి) యొక్క ఉపయోగము నూతన విశ్వాసం తండ్రి, కుమారుడు మరియు పరిశుద్ధాత్మ నామము లోనికి (eis) బాప్తీస్మము పొందాలను మత్తయి 28:19లోని గొప్ప ఆజ్ఞకు సమమైంది. 1 కోరింథి 12:13లో విశ్వాసులు క్రీస్తు శరీరములోనికి ఆత్మయందు బాప్తిస్మము పొందుచున్నారని వర్ణించుటకు కూడా "విభక్తి" వాడబడెను. విశ్వాసులను సూచించుటకు పౌలు ఇష్టమైన విధానమైన 11వ లోని en (క్రీస్తులో) ఈ సంధర్భలోని eis తో పర్యాయ పదముగా నున్నది. ఇది ఒక వలయపు సప్తమీ విభక్తియైయుంది. విశ్వాసులు క్రీస్తులో వారిని కలిగి, జీవిస్తూ, మరియు కదులుచున్నారు. ఈ విభక్తులు ఈ అన్యోన్య ఏకత్వము, సహవాస వలయాన్ని, ఈ ద్రాక్షవల్లికి మరియు తీగెల బంధాన్ని కనపరుస్తున్నాయి. విశ్వాసులు క్రీస్తు మరణముతో (6;8:17), పునరాత్థానములో (5వ), దేవునికి ఆయన విధేయతా

సేవలో, మరియు ఆయన రాజ్యములో గుర్తింపబడి ఆయనతో కలుస్తున్నారు.

"మరణములో పాలు పొందుటకై ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి" ముంచుట ద్వారా బాప్తీస్మము మరణము మరియు పాతిపెట్టబెడుటను ఉదహరించుచున్నది (5వ మరియు కొలస్సి 2:12). యేసు బాప్తీస్మము ఆయన మరణమునకు అలంకార రూపముగా వాడెను. (మార్కు 10:38-39; లూకా 12:50).

ఇక్కడ బలముగా చెప్పబడుతుంది బాప్తిస్మ సిద్ధాంతం కాదుగాని క్రీస్తు మరణంతోను మరియు పాతిపెట్టబడడంతో క్రైస్తవుని సన్నిహిత నూతన సంబంధమౌయుంది. విశ్వాసులు క్రీస్తు బాప్తిస్మముతో, ఆయన వ్యక్తిత్వముతో, ఆయన బలియాగముతో, ఆయన సేవతో గుర్తింపబడుతున్నారు. పాపమునకు విశ్వాసులపై ఏ విధమైన అధికారం లేదు!

**6:4 "మనము బాప్తిస్మము వలన మరణములో పాలు పొందుటకై ఆయనతో కకూడ పాతిపెట్టబడితిమి".** ఈ అధ్యాయములో పౌలు అతని రచనా విధానంగా ఎక్కువగా "సన్"(తో) అను రెండు పదముల సమాదాయాలను ఉపయోగించాడు. (ఉదా:- ఎఫె 2:5-6)

1. సన్ + తాప్తో = తో కూడ పాతిపెట్టబడితిమి, 4వ; కొలస్సీ 2:12; 8వ కూడ
2. సన్ + స్టోరూ = తో ఐక్యము గల వారమైన 5వ
3. సన్ + అజో = తో కూడ జీవించుదుము, 8వ; II తిమో 2:11 (తో కూడ చనిపోయెను మరియు ఏలెను).

☐ "మనమును నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు". ఇది ఒక 'ఆరోయిస్ట్ యాక్టివ్ సబ్జక్టివ్' రక్షణ యొక్క ఊహాఫలితం, పరిశుద్ధతై యున్నది. ఎందుకనగా విశ్వాసులకు క్రీస్తు ద్వారా దేవుని కృపయు మరియు వారి జీవితములు ప్రత్యేకముగా ఉండాలని తెలుసు. మన నూతన జీవితం మనకు రక్షణను తీసుకొని రాదు కాని అది రక్షణా ఫలితమై ఉన్నది. (16 19వ మరియు ఎఫెసీ 2:8-9, 10, యాకోబు 2:14-26). ఇది మరియొకటి కాదు, ప్రశ్న కాదు, విశ్వాసము. లేక క్రియలు కాదు కాని ఒక వరుస క్రమమై యుంది.

**ప్రత్యేక అంశము :- పవిత్రీకరణము**

పాపులు పశ్చాత్తాపముతో విశ్వాసము ద్వారా యేసు వైపు తిరిగినప్పుడు వెంటనే వారు నీతిమంతులుగా తీర్చబడతారనియు మరియు పరిశుద్ధ పరచబడతారనియు క్రొత్త నిబంధన బలముగా చెప్పుచున్నది. ఇది క్రీస్తులో వారి నూతన స్థితియైయున్నది. ఆయన నీతి వారికి ఆపాదించబడును (రోమా 4). వారు పరిశుద్ధులు గాను, మంచివారుగాగాను ప్రకటింపబడ్డారు (దేవుని న్యాయ సంబంధ కార్యము).

కాని క్రొత్త నిబంధన పరిశుద్ధతోలను పవిత్రతలోను కొనసాగాలని కొనసాగాలని కోరుకుంటుంది. ఇది ముగించబడిన యేసుక్రీస్తు కార్యములో వేదాంత స్థితియును మరియు అనుదిన జీవితంలో ప్రవర్తనలోను, క్రియలలోను క్రీస్తు స్వారూప్యము లోనికి ఎదుగుటకు పిలుపు అయ్యివున్నది. రక్షణ అనునది ఉచిత వరమును మరియు జీవిత విధానమునకు సంపూర్తి విలువై ఎట్లున్నదో అలాగే పరిశుద్ధత కూడా.

| **ప్రథమ స్పందన** | **క్రీస్తు స్వారూప్యములోనికి క్రమంగా ఎదుగుట** |
| --- | --- |
| అ-పొ.కా.. 20:23; 26:18 | రోమా 6:19 |
| రోమా 15:16 | II కొరిం, 7:1 |
| I కొరిం 1:2 - 3; 6:11 | I థెస్సలో 3:13; 4:3 - 4, 7; 5:23 |
| II థెస్సలో 2:13 | I తిమో 2:15 |
| హెబ్రీ 2:11, 10:10, 14; 13:12 | II తిమో 2:21 |
| I పేతురు 1 : 1 | హెబ్రీ 12: 14 |
| | I పేతురు 1:15-16 |

**"క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడినో"** ఈ సంధర్భములో కుమారుని యొక్క మాటలు మరియు

క్రియల విషయములో తండ్రి అంగీకారము మనము నిర్థారణ రెండు గొప్ప సంఘటనలలో కనబర్చబడుతుంది.

1. మరణము నుండి యేసు పునరుత్థానుడు

2. తండ్రి కుడి పార్శ్వమునకు యేసు ఆరోహణము.

**"తండ్రి మహిమ" "మహిమ"** కొరకు 3:22లో ప్రత్యేక అంశము చూడుము. "తండ్రి" కొరకు 1:7లో ప్రత్యేక అంశము చూడుము.

**6:5 "యెడల"** ఇది రచయిత కోణములో మరియు ఆయన సాహిత్య ఉద్దేశ్యములో నుండి నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతులతో కూడిన పదము అయి వున్నది. పౌలు అతని పాఠకులు విశ్వాసులని గ్రహించాడు.

**"ఆయనతో ఐక్యము గలవారము"** ఇది కూడ కలుపుకొనుచున్నారు. మరియు కొనసాగించుచున్నారు లేక ఐక్యమవుతున్నాము లేక ఐక్యమవుటకు కొనసాగించుచున్నాము అని తర్జుమా చేయదగిన 'వర్తమాన యాక్టివ్ ఇండికేటివ్' అయి వున్నది. ఈ సత్యము యెహాను 15 అధ్యాయములో "నిలిచియుండుటకు" వేదాంత పూర్వకమైన సమాన పోలికలున్నాయి. విశ్వాసులు యేసు మరణంతో -- గుర్తింపబడితే (గలతి 2:19 - 20, కొలస్సీ 2:20, 3:3-5), వేదాంత పూర్వకంగా ఆయన పునరుత్థాన జీవముతోనూ వారు గుర్తింపబడాలి. (10).

బాప్తిస్మము మరణము వంటిదని అలంకార రూపకోణము దాని అక్షరమును ఈ విధంగా చూపించుచున్నది. (1) మనము పాత జీవితము, పాత నిబంధనల విషయములో మరణించరాదు. (2) మనము క్రొత్త నిబంధణ, ఆత్మల విషయంలో బ్రతికి యున్నాము. కనుక క్రైస్తవుని బాప్తీస్మము, పాత నిబంధన ఆఖరి ప్రవక్తయగు బాప్తిస్మమిచ్చు యెహాను బాప్తీస్మము వంటిది కాదు. బాప్తీస్మము అనునది ఆదిమ సంఘవు నూతన విశ్వాసుల బహిరంగ విశ్వాప ప్రకటన యొక్క అవకాశమై యున్నది. వ్యక్తి చేత తిరిగి చెప్పబడవలసిన ఆదిమ బాప్తిస్మపు సూత్రమేమిటంటే నేను యేసును ప్రభువని విశ్వసిస్తున్నారు. (రోమా 10:9-13) అనుభవములో గతములో సంభవించిన మత పరమైన కార్యమునకు ఈ బహిరంగ ప్రకటన సూత్రమై యుంది. బాప్తిస్మము అనునది క్షమాపణనకు, రక్షణకు లేక పాబోవు ఆత్మకు ఆచారము కాదు గాని వారి అవకాశమును కాదు. యేసు దానిని ఆజ్ఞాపించాడు, (మత్తయి 28:19-20).

దాని అనుసరించాడు (మత్త 3, మరియు; మార్కు 1 లూకా 3) మరియు అది అపొస్తులుల ప్రసంగములకు మరియు అపొస్తలుల కార్యముల క్రమమాయెను.

**6:6**

**ఎన్.ఎ.ఎన్.బి.** "మన ప్రాజీన స్వభావం ఆయనతో కూడ సిలువ వేయబడెనని యెరుగుదుము".

**ఎన్.కె.జి.వి.** "ప్రాచీన పురుషుడు ఆయనతో కూడ సిలువ వేయబడెనని మనము యెరిగియున్నాము".

**టి.ఇ.వి.** "మనము ఇది యెరిగియున్నాము : మన ప్రాచీన పురుషుడు సిలువలో క్రీస్తుతో మరణమునకు విధింపబడెను".

**జె.బి.** "మన ప్రాచీన స్వభావాలు ఆయనతో కూడ సిలువ వేయబడెనని మనము తప్పక గ్రహించాలి".

ఇది 'మన ప్రాచీన స్వభావము ఆత్మచేత ఒక్కసారే సిలువ వేయబడెను' అర్థమిచ్చు ఈ సత్యము విజయవంతమైన క్రైస్తవ జీవితానికి కీలకమైనది. విశ్వాసులు పాపము విషయములో వారికున్న క్రొత్త సంబంధాన్ని తప్పక గ్రహించాలి. (గలతీ 2:20 : 6:14) పడిపోయిన మానవాళి ప్రాచీన స్వభావము (ఆదాము స్వభావము) క్రీస్తుతో మరణించెను. (వ. 7 ఎఫెసీ 4:22 మరియు కొలస్సి 3:9). విశ్వాసులమనగా ఆదాము వాస్తవముగా చేసినట్లు పాపము విషయములో నిర్ణయావకాశము మనము కలిగి యున్నాము.

**ఎన్.ఎ.ఎన్బి. ఎన్.కె.జె.వి.** "మన పాప శరీరము దూరమగునట్లు".

**ఎన్.ఆర్.ఎన్.వి.** "అందుచేత మన పాప శరీరము నాశనమగునట్లు"

**టి.ఇ.వి.** "పాప స్వభావము నాశనమగునట్లు".

**జె.బి.** "పాప శరీరమును నాశనం చేయుటకు".

పౌలు "శరీరము" (సొమా) అను పదమును వివిధ షష్టీ విభక్తి పద సముదాయాలతో ఉపయోగించాడు.

1. పాప శరీరము, రోమా 6, 6
2. మరణ శరీరము, రోమా 7:24
3. మాంస శరీరము, కొలస్సీ 2:11

పౌలు పాపము మరియు తారుగుబాటుల యుగమైన శారీరక జీవితమును గూర్చి మాట్లాడుచున్నాడు. యేసు పునరుత్థాన నూతన శరీరము నీతియొక్క నూతన యుగపు శరీరమైయుంది. (II కొరింథి 5:17) శారీరకత్వము సమస్య కాదుగాని (గ్రీకు సిద్ధాంతము) పాపము, తిరుగుబాటు సమస్య, శరీరము చెడ్డది కాదు, నిత్యత్వంలో మాంసశరీరము అను దానిని క్రైస్తవ్యము ధృవపరుస్తుంది. (I కొరింథి 1.5) ఎలాగైతేనేమి మాంస శరీరము శోధన, పాపము మరియు స్వభావముల యుద్ధ రంగమై యుంది.

ఇది ఒక 'అవోరిస్ట్ పాసీవ్ సబ్జక్టివ్' "నిరర్ధకమగునట్లు" అను పదము "పని చేయనదిగా చేయుట" శక్తి హీనముగా చేయుట లేక "ఉత్పత్తి చేయనదిగా" చేయుటై యున్నది. గాని "నాశనము" చేయుట కాదు. ఇది ఇరువది ఐదుసార్లు కంటే ఎక్కువగా ఉపయోగించబడిన పౌలుకు ఇష్టమైన పదము 3:3లో ప్రత్యేక అంశమును చూడుము. మన మాంస శరీరము నైతిక తటస్థతగలది కాని కొనసాగుతున్న ఆత్మీయ పోరాటానికి యుద్ధ రంగముగా కూడా అయి వున్నది. 12-13వ; 5:12-21, 12:1-2).

**6:7 "చనిపోయినవాడు పాపవిముక్తుడు"** ఇది "చనిపోయినవాడు పాపవిముక్తుడయ్యాడు మరియు పాపవిముక్తునిగా కొనసాగించుచున్నాడని" చనిపోయినవాడు అర్ధమిచ్చు 'ఆవోరిస్ట్ యాక్టివ్' మరియు 'పర్ఫెక్ట్ నాసీవ్ ఇండికేటివ్' అయి ఉన్నది. విశ్వాసులు క్రీస్తులో నూతన సృష్టి అయి ఉన్నారు గనుక వారు పాప బానిసత్వము నుండి ఆదాము సతనం నుండి స్వతంత్రంచుకొనిన స్వభావము నుండి విముక్తుడయ్యాగు మరియు కొనసాగుచున్నాడు (7:1-6).

ఇక్కడ తర్జుమా చేయబడిన గ్రీకు పదము "విముక్తుడగుట ఆరంభ అధ్యాయాలలో నీతిమంతుడుగా తీర్చబడుట"గా తర్జుమా చేయబడింది (ఎ.ఎస్.వి.). ఈ సందర్భములో "విముక్తుడగుట" మరియెక్కువ విలువైన అర్ధానిస్తుంది. (అ.కా॥5॥13:39 లోని దాని ఉపయోగానికి సమానంగా ఉంది) ఈ సందర్భము పదము యొక్క అర్ధమును నిర్ధారిస్తుంది. కానీ ఒక నిఘంటువు లేక ముందుగా సమకూర్చబడిన యాంత్రిక నిర్వచనము కాదని గుర్తుంకొనుము. పదములు వాక్యాలలో మాత్రమే కలిగి ఉంటే వాక్యాలు పేలాలలో మాత్రమే అర్ధాన్ని కలిగి ఉంటాయి.

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము : 6-8-11.**

8మనము క్రీస్తుతో కూడ చనిపోయిన యెడల, మృతులలో నుండి లేచిన క్రీస్తు ఇకను చనిపోడనియు, మరణము ఇక ఆయన మీద ప్రభుత్వము తేదనియు ఎరిగి, ఆనతో కూడ జీవించుదుమని నమ్ముచున్నాము, ఏలయనగా ఆయన చనిపోవుట చూడగా, పాపము విషయమై, ఒక్కమారే చనిపోయెనే గాని ఆయన జీవించుట చూడగా దేవుని విషయమై జీవించుచున్నాడు. అటువలె మీరును విషయమై మృతులుగాను, దేవుని విషయమై క్రీస్తు యేసునందు సజీవులుగాను మిమ్మును మీరే యెంచుకొనుడి.

**6:8 "యెడల"** ఇది రచయిత కోణముతో మరియు అతని సాహిత్య ఉద్దేశ్యములో నుండి నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతుతో కూడిన పదము అయి వున్నది. విశ్వాసి బాప్తిస్మము క్రీస్తుతో ఒకని మరణమును దృశ్యరూపకముగా ఉదాహరిస్తుంది.

☐ "ఆయనతో కూడ జీవించుదుమని" ఈ సందర్భము "ఇప్పుడే మరియు ఇక్కడ" అను ఆకర్షణను (I యోహాను 1:7) కోరుకుంటుందిగాని ఒక భవిష్యత్ అద్భుత అమరికను కాదు. 5వ వచనం క్రీస్తు మరణమును పంచుకొనుచుండగా 8వ వచనం ఆయన జీవితాన్ని పంచుకొంటుంది. దేవుని రాజ్యము లేఖనాంశములో ఇదే ఉద్రేకం శాశ్వత లక్షణమై యుంది. ఇది ఇక్కడ మరియు ఇప్పుడే అయినప్పటికిని భవిష్యత్తులో అయి వున్నది. ఉచితమైన కృప తనను తాను స్వాధీనములో

ఉంచుకొను స్థితిని కల్పించాలి. గాని అనుమతిని కాదు.

**6:9 "మృతులలో నుండి లేచుట"** ఇది ఒక ఆరోయిస్ట్ పాస్ట్ పార్టిస్‌పుట్ (ఆరోయిస్ట్ పాసీవ్ ఇండికేటివ్, 6:4 చూడుము).

క్రొత్త నిబంధన యేసు పునరుత్థానములో త్రిత్వలోని అందరు, ముగ్గురు వ్యక్తులు పనిచేశారని నిర్ధారిస్తుంది. (1) ఆత్మ (రోమా 8:11); (2) కుమారుడు (యోహా 2:19-22, 20:17-18); మరియు మరి ఎక్కువగా (3) తండ్రి (అ.పొ.కా. 2:24, 32, 3:15, 26, 4:10, 5:30, 10:40, 13:30, 33, 34, 37; 17:31 రోమా 6:4, 9). తండ్రి కార్యములు యేసు జీవితము, మరణము మరియు భోధల అంగీకారములకు ఆయన నిర్ధారణయై యున్నవి. ఇది అపొస్తులుల ప్రధమ ప్రసంగాలకు మాఖ్యాంశమై యున్నది. ప్రత్యేక అంశము చూడుము : 1:2లో కెరిగ్మా.

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | "మరణము ఇకను ఆయన మీద ప్రభుత్వము చేయదు" |
| **ఎన్.కె.జె.వి. ఎన్.ఆర్.ఎస్.వి.** | "మరణమునకు ఇకను ఆయన మీద ప్రభుత్వము లేదు". |
| **టి.ఇ.వి.** | "మరణమును ఒకమీదట ఆయన మీద పాలన చేయును". |
| **జె.బి.** | "మరణమునకు ఆయన మీద ప్రభావము ఏ మాత్రము లేదు". |

'క్యురియో' అనే క్రియాపదము 'కురియోస్' అనే పదమునుండి వచ్చింది. అది "యజమాని" "అధికారి" "భర్త" లేక "ప్రభువు" అని అర్ధమిచ్చును. ఇప్పుడు యేసు మరణముపై అధికారి (ప్రకటనలు 1:18). మరణపు అధికారమును విరిచిన మొదటివాడు యేసే (I కొరిం 15)!

**6:10 "ఆయన చనిపోవుట చూడగా పాపము విషయమై చనిపోయెను".** "యేసు పాప లోకములో జీవించెను మరియు ఆయన ఎన్నడు పాపము చేయనప్పటికినీ ఈ పాపలోకము ఆయనను సిలువ వేసెను. (హెబ్రీ 10:10).

మానవాళి బదులుగా యేసు యొక్క ప్రత్యామ్నాయ మరణం ధర్మశాస్త్ర అవసరతలను మరియు వారిపై నున్న దుష్ఫలితాలను కొట్టివేసెను /గలతి 3:13, కొలస్సీ 2:13-14).

"ఒక్కమారు"ఈ సందర్భంలో పౌలు యేసు సిలువ యాగాన్ని బలముగా చెప్పుచున్నాడు. ఒక్కోసారి పాపము కొరకైన ఆయన మరణం విషయములో ఆయన అనచరుల మరణముపై ప్రభావం చూపించెను.

ఒకసారి ఇవ్వబడిన యేసు బలియాగ మరటనము యొక్క తుది స్థితిని హెబ్రీ పత్రిక కూడా బలముగా చెప్పుచున్నది. ఒకసారి జరిగిన ఈ రక్షణ మరియు పాప క్షమాపణ నిత్యకాలానికి పూర్తి చేయబడినది ("ఒక్కసారి") (ఎఫాపాక్స్, 7:27, 9:12, 10:10 మరియు "ఒక్కమారే" (హపాక్స్), 6:4;9:7, 26, 27, 28; 10:2, 12:26:, 27). ఇది మరల మరల సంభవించు బలియాగము యొక్క ముగింపు నిర్ధారణ.

**ఆయన జీవించుట చూడగా, దేవుని విషయమై జీవించుచున్నాడు.** 10వ లోని రెండు అనిశ్చియతను తెలుపు క్రియా పదములు 10లోని రెండు 'ప్రెజెంట్ యాక్టివ్ ఇండికేటివ్'తో బేధిస్తున్నాయి. విశ్వాసులు క్రీస్తుతో మరణించెను; విశ్వాసులు క్రీస్తు ద్వారా దేవుని విషయమై జీవిస్తున్నారు. సువార్త యొక్క గురి కేవలము క్షమాపణ (నీతిమంతులు తీర్చబడుట) మాత్రమే కాదుగాని దేవునికి సేవయైయున్నది. (పవిత్రపరచబడుట). విశ్వాసులు సేవించుటకు రక్షింపబడ్డారు.

**6:11 "అటువలె మీరును పాపము విషయమై మృతులుగాను యెంచుకొనుడి"** ఇది ఒక 'ప్రెజెంట్ మిడిల్ ఇంపారిటివ్'. ఇది విశ్వాసుల కొరకు కొనసాగింపబడుతున్న అలవాటు ఆజ్ఞ. క్రైస్తవులకు బదులుగా క్రీస్తు పనిని గూర్చిన వారి జ్ఞానము వారి అనుదిన జీవితంలో కీలకమైంది. "యెంచుకొనుడి" అను పదము "జాగ్రత్తగా కలపండి" మరియు ఆజ్ఞానుసారముగా ప్రవర్తించండి అను అర్ధమిచ్చు సంజాయిషీ పదము (4:4, 9వ) 1-11 వచనాలు క్రీస్తులో ఒకని స్థానాన్ని గుర్తిస్తుండగా (స్థాన పరిశుద్ధత), 12:13 వచనాలు ఆయనలో నడుచుటను బలముగా చెప్పుచున్నవి. (కొనసాగే పరిశుద్ధత) వ4 లో ప్రత్యేక అంశమును చూడుము.

**ఎన్.ఎ.ఎస్.బి, (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 6:12-14**

12) కాబట్టి శరీర దురాశలకు లోబడునట్లుగా చావునకు లోనైన మీ శరీరమందు పాపమును ఏలనియ్యకండి. 13) మరియు మీ అవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపకుడి, అయితే మృతులలో నుండి సజీవులమనుకొని, మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి. మీ అవయవములను నీతి సాధనములుగా దేవునికి అప్పగించుడి; 14) మీరు కృపకే గాని ధర్మ శాస్త్రమునకు లోనైన వారు కారు గనుక పాపము మీ మీద ప్రభుత్వము చేయదు.

6:12 ఇది ఇప్పటికే కొనసాగుతున్న ఒక పనిని నిలిపివేసి అని అర్థమిచ్చే 'నెగెటివ్ పార్టికల్'తో కలిసి ఉన్న 'ప్రజెంట్ యాక్టివ్ ఇంపారిటివ్'. "ఏలుట" అను పదము 5:17-21 మరియు 6:23 సంబంధించినది. పౌలు వివిధ వేదాంత అంశములను అభివర్ణిస్తున్నాడు. : 1) మరణము రాజువలె ఏలెను. (5:14, 17;6:23); (2) కృప రాజువలె ఏలెను (5:21); మరియు (3) పాపము రాజువలె ఏలెను. (6:12, 14). నీ జీవితము ఎవరు ఏలుతున్నారు? అనునది నిజమైన ప్రశ్న. విశ్వాసి ఎన్నుకొనుటకు క్రీస్తులో అధికారము కల్గియున్నాడు. వ్యక్తికి, స్థానిక సంఘానికి, మరియు దేవుని రాజ్యముకు విషాదేమిటంటే ఒక విశ్వాసి కృపను కలిగి యున్నప్పుడు కూడా స్వార్థమును, పాపమును ఎన్నుకొనుట.

6:13 "మీఅవయవములను దుర్నీతి సాధనములుగా పాపమునకు అప్పగింపుకుడి? ఇది ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక పనిని ఆపుట అను అర్థమిచ్చు నెగెటివ్ పార్టికల్‌తో 'ప్రజెంట్ యాక్టివ్ ఇంపారిటివ్'! ఇవి విశ్వాసుల జీవితాలలో పాపము కొరకైన సామర్థ్యమును చూపిస్తుంది. (7:1, 1 యోహా 1:8 - 2:1). కాని క్రీస్తుతో విశ్వాసికి వున్న సంబంధంలో పాప అవసరత తొలగింపబడినది. 1-11వ.

☐ **"సాధనములుగా"** ఈ పదము ఒక సైనికుని ఆయుధములను సూచిస్తుంది. మన మాంస శరీరము శోధన నిమిత్తమైన యుద్ధరంగము (12-13వ 12:1-2; కొరింథీ 6:20; ఫిలిప్పీ 1:20). మన జీవితాలు బహిరంగంగా పువార్తను చూపిస్తుంది.

☐ **"మిమ్మును మీరే దేవునికి అప్పగించుకొనుడి"**. ఇది తీర్మానపు కార్యము కొరకు పిలుపుతో కూడిన 'అవోరిస్ట్ యాక్టివ్ ఇంపారిటివ్' (12:1). విశ్వాసము చేత రక్షణ వద్ద విశ్వాసులు దీనిని చేస్తారు కాని, వారి జీవితాంతము దీనిని తప్పక కొనసాగించాలి.

**ఈ వచనాల పోలికరను గమనించండి.**

1. ఒకే క్రియ మరియు రెండు విధాయకాలు (ఇంపెరటీవ్స్)
2. యుద్ధ అలంకార రూపాలు

   ఎ) అవినీతి సంబంధమైన ఆయుధాలు

   బి) నీతి సబంధమైన ఆయుధాలు

3. విశ్వాసులు వారి శరీరములను పాపమునకు లేక వారిని దేవునికి అప్పగించుకొనగలరు. ఈ వచనం విశ్వాసులను సూచిస్తుందని గుర్తుంచుకొనుము. అవకాశము కొనసాగుతుంది; యుద్ధము కొనసాగుతుంది.!

**6:14 "పాపమునకు మిమ్మును అప్పగించుకొనుడి"** ఇది పాపము నీ మీద ప్రభువు కాకూడదు అను ఫ్యూచర్ యాక్టివ్ ఇండికేటివ్, విధాయకము వలె పని చేయుచున్నది. (కీర్త.9:13) పాపము క్రీస్తు మీద ప్రభువు కాదు గనుక విశ్వాసుల మీదను పాపము అధికారి కాకూడదు (9వ, యోహా 16:13).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 6:15-19**

**15) అట్లయిన యెడల కృపకే గాని ధర్మ శాస్త్రమునకు లోనగువారము కామని పాపము చేయుదుమా? అదెన్నటికిని కూడదు. 16) లోబడుటకు దేనికి మిమ్మును మీరు దాసులుగా అప్పగించుకుందురో, అది చావు నిమిత్తముగా పాపమునకే గాని, నీతి నిమిత్తముగా విధేయతకే గాని దేనికి మీరు లోబడుదురో దానికే దాసులగుదురని**

**మీరెరుగరా ? 17) మీరు పాపమునకు దాసులైయుంటిరి గాని యే ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడిన వారై 18) పాపము నుండి విమోచింపబడి నీతికి దాసులైతిరి, ఇందుకు దేవునికి స్తోత్రము ! 19) మీ శరీర బలహీనతను బట్టి మనుష్య రీతిగా మాటలాడుచున్నారు. ఏమనగా అక్రమము చేయుటకై అపవిత్రతకును అక్రమమునకును మీ అవయవములను దాసులుగా దాసులుగా ఏలాగు అప్పగించితిరో, అలాగే పరిశుద్ధత కలుగుటకై ఇప్పుడు మీ అవయవముకు దాసులుగా అప్పగించుడి.**

**6.15** ఇది దాదాపుగా 6:1వలె రెండవ ఆలోచనా ప్రశ్న (తీవ్ర విమర్శ). పాపము విషయములో క్రైస్తవుని సంబంధాన్ని గూర్చిన ప్రశ్నలకు రెండునూ సమాధానమిస్తున్నాయి. 1వ వచనం, కృప పాపము చేయుటకు అవకాశము ఉపయోగించకూడదని చెప్పుచుండగా 15వ వ్యక్తిగత పాప కార్యముల విషయంలో క్రైస్తవులు పోరాటము లేక ఎదుర్కొనుట అవసరతను గూర్చి చెప్పుచున్నది. అదే సమయములో విశ్వాసి గతంలో తను పాపమునకు ఎంత ఆసక్తితో సేవచేశాడో అలాగే ఇప్పుడు దేవునికి సేవ చేయాలి. (6:14).

☐ **ఎన్.ఎ.ఎన్.బి., ఎన్.కె.జె.వి.**

| | |
|---|---|
| **టి.ఇ.వి.** | "మనము పాపము చేయుదుమా ?" |
| **ఎన్.ఆర్.ఎన్.వి.** | "మనము పాపము చేయవలెనా". |
| **జె.బి.** | "మనము పాపము చేయుటకు స్వతంత్రులము". |

విలియమ్స్ మరియు ఫిలిప్స్ ఇద్దరును 1వ వచనానికి సమానంగా 'ప్రజెంట్ యాక్టివ్ సబ్జక్టివ్' వలె అవోరిస్ట్ యాక్టివ్ సబ్జక్టివ్ తర్జుమా చేశారు. ఇది సరియైన దృష్టి సారింపు కాదు. ఇతర తర్జుమాలను గమనించుము (1) కె.జె.వి., ఎ.ఎస్.వి., ఎన్.ఐ.వి - పాపము చేయుదమా ? (2) సెంటినరీ తర్జుమా "మనము ఒక పాప కార్యమున చేయుటకు తలబడుదామా?" (3) ఆర్.ఎస్.వి - "మనము పాపము చేయవలసియున్నది ?" ఈ ప్రశ్న గ్రీకులో ప్రాధాన్యత కలిగింది. మరియు "ఔను" అను ఒక సమాధానమును ఆశిస్తుంది. ఇది సత్యమును తెలిచజేయు పౌలు తీవ్ర విమర్శ పద్ధతి. ఈ వచనం తప్పుడు వేదాంతమును కనపరుస్తుంది. పౌలు దీనికి అతని ప్రవర్తన చేత "అట్లనరాదు" అంటూ సమాధానమిచ్చాడు. పౌలు దేవుని ఉచిత కృప యొక్క మూల సువార్త అనేక మంది అబద్ధ బోధకుల చేత అపార్థము చేయబడి దూషించబడింది.

**6:16** ఈ ప్రశ్న ఒక "ఔను" అను సమాధానాన్ని ఆశిస్తుంది. మనుష్యులు ఎవరికైన లేక దేనికైనా సేవాస్తారు. నీ జీవితంలో నిన్ను ఎవరు ఏలుచున్నారు ? దేవుడా ? పాపమా ? మానవుల విధేయత ఎవరిని సేవిస్తున్నారో చూపిస్తుంది. (గలతీ 6:7;8).

**6:17 దేవునికి కృతజ్ఞతలు.** పౌలు ఎల్లప్పుడును అకస్మాత్తుగా దేవునికి స్తోత్రము అంటాడు. ఆయన రచనలు అతని ప్రార్ధనల ఉండి, అతని ప్రార్ధనలు అతని సువార్త జ్ఞానము నుండి వెలువడుతాయి. ప్రత్యేక అంశమును చూడుము! 7:25లో పౌలు ప్రార్ధన, స్తుతి మరియు దేవునికి కృతజ్ఞతలు.

☐ **"మీరు దాసులై యుంటిరి ..... మీరు అప్పగింపబడితిరి".** ఇది వారి గత స్థితిని (పాదమునకు దాసులు) వర్ణించే ఆ సంపైర్ణకాలమునకు క్రియను అనుసరించి ఆపివేయబడిన తిరుగుబాటు వారి స్థితిని ధృఢపరచు.

**"ఏ ఉపదేశ క్రమమునకు మీరు అప్పగింపబడితిరో, దానికి హృదయ పూర్వకముగా లోబడినవారై"** ఈ సందర్భములో ఇది అనుదినము క్రీస్తు స్వారూప్యమునకు నడిపించు వారి విశ్వాసము చేత నీతిమంతులుగా తీర్చబడుటను సూచిస్తుంది. 'ఉపదేశము' అను పదము అపొస్తలుల భోధను లేక సువార్తను సూచిస్తుంది.

☐ **"హృదయం"** ప్రత్యేక అంశమును చూడుము. 1:24లో హృదయం

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎన్.బి.** | "మీరు అప్పగింపబడిన ఆ ఉపదేశక్రమము". |
| **ఎన్.కె.జె.వి.** | "మీరు అప్పగింపబడిన ఆ సిద్ధాంతక్రమము". |
| **ఎన్.ఆర్.ఎన్.వి., ఎన్.ఐ.వి.** | "మీరు అప్పగింపబడిన ఆ ఉపదేశ క్రమమునకు". |

**టి.ఇ.వి.** "మీరు పొందుకొనిన ఉపదేశములో ఆ సత్యము కనుగొనబడెను".

**ఎన్.జె.బి.** "మీకు పరిచయమైన ఉపదేశ పద్ధతికి".

**ప్రత్యేక అంశము :- రూపము (టుపోస్)**

రకరకాల ఉపయోగాలు కలిగిన "టుపోస్" అను పదము ఒక సమస్య.

1. మేల్టన్ మిల్లిగన్ అను క్రొత్త నిబంధన గ్రీకు పద జాలము అను పుస్తకము 645వ పేజిలో
   - ఎ. పద్ధతి
   - బి. ప్రణాళికా
   - సి. రచనాశైలి లేక క్రమము
   - డి. ఆదేశము లేక తిరిగి లిఖించుట
   - ఇ. పదముల సముదాయము లేక నిర్ణయము
   - ఎఫ్. మానవ శరీరము ౖఇ శరీరము స్వస్థ పరచు దేవునికి మ్రొక్కుబడి కానుక వలె.
   - జి. చట్ట సంబంధిత నియమాల ఆదేశ కోణంతో ఉపయోగించబడిన క్రియ
2. లౌ అండ్ నీడ, గ్రీకు-నిఘంటువు 2వ సంపుటి 240 పేజి
   - ఎ. గురుతు (యోహా 20:25)
   - బి. ప్రతిమ (అ.పొ.కా॥ 7:43)
   - సి. మాదిరి (హెబ్రీ 8:5)
   - డి. దుష్టాంతము (I కొరింథి 10:6, ఫిలిప్పీ 3:17)
   - ఇ. పోలిక (రోమా 5:14)
   - ఎఫ్. రకము (అపొ: కా॥ 23:25)
   - జి. విషయాలు (అపొ॥కా॥ 23:25)

3) హర్వద్ కె.మేల్టన్, ద అనలిటికిల్ గ్రీకు లెక్సికన్ రివైజ్డు, పే. 411

ఎ. ఒక గుద్దు, ఒక ప్రభావము, ఒక గురుతు (యోహా. 20:25)
బి. ఒక రేఖ
సి. ఒక ప్రతిమ (అపొ.కా॥7: 43)
డి. ఒక సూత్రము, పద్ధతి (రోమా 6:17)
ఇ. రూపము, భావన (అపొ.కా 23:25)
ఎఫ్. ఆకారము, దృష్టాంతము (I కోరింథి 10:6)
జి. ఒక ఉహా ఆకారము, పోలిక (రోమా 5:14: I కోరింథి 10:11)
హెచ్. ఒక మాదిరి పద్ధతి (అపో.కా॥7:44, హెబ్రీ 8:5)
ఐ. ఒక నైతిక పద్ధతి (ఫెలిప్పీ 3:17:I థెస్స 1:7, II థెస్స 3:9 I తిమొ 4:12, I పేతురు 5:3 )

**ఈ సంధర్భములో**

ఉత్తమమైనదిగా కనబడుతుంది. సువార్త సిద్ధాంతము మరియు జీవిత విధాన సూచనలు రెండింటిని సువార్త కలిగియుంది. క్రీస్తులోని ఉచిత వరం క్రీస్తు వంటి జీవితాన్ని ఆశిస్తుంది.

**6:18" పాపము నుండి విమోచింపబడి "**. ఇది ఒక ఆవోరిస్ట్ పాసివ్ పార్టిసిపుల్. ఆ సువార్త క్రీస్తు కార్యము ద్వారా పరిశుద్ధాత్మని సహకారం చేత విశ్వాసులను విముక్తులను చేసెను. విశ్వాసులు పాపశిక్ష (నీతిమంతులుగా తీర్చబడుట) మరియు పాపక్రూరత్వం (పరిశుద్ధత, 7 మరియు 22) ల రెండింటి నుండి విముక్తులయ్యారు.

☐ "నీతికి దాసులైత్తిరి" ఇది మీరు నీతికి కట్టుబానిసలెత్తిరి అను ఆవోరిస్ట్ పాసివ్ పార్టిసిపుల్. 1:7లో ప్రత్యేక అంశమును

చూడుము. విశ్వాసులు దేవుని సేవించుటకు పాపము నుండి విమొంచింపబడ్డారు (14,19,22,7:4,8:2) ఉచిత కృప యొక్క గురి దైవిక జీవితమై యుంది. నీతిమంతులుగా తీర్చబడటం న్యాయసంబంధ ప్రకటన మరియు వ్యక్తిగత నీతి ప్రోత్సాహము రెండును అయివుంది. దేవుడు మనలను రక్షించాలనుకున్నాడు. మరియు మార్చాలనుకున్నాడు. అందుచేత ఇతరులను మన ద్వారా సంపాదించాలను కున్నాడు. కృప మనతో ఆగి పోకూడదు.

**6:19 "మీ శరీర బలహీనతను బట్టి మనుష్యరీతిగా మాట్లాడుచున్నాను"**. పౌలు రోమాలోని విశ్వాసులకు వ్రాయుచున్నాడు. అతడు వినిన దానిని బట్టి స్థానిక సంఘ సమస్య యూదా విశ్వాసులు మరియు అన్యవిశ్వాసుల మధ్య వివాదము గూర్చి వ్రాయుచున్నాడా లేక విశ్వాసులందరిని గూర్చిన సత్యమును ధృడంగా వ్రాస్తున్నడా! పౌలు ఈ పద సముదాయాన్ని ఇంతకు ముందే గలతీ 3:15 లో ప్రస్తావించినట్లు రోమా 3:5లో పుపయోగించాడు.19వ వచనం 16వ వచనానికి సమమైంది. పౌలు నొక్కి చెప్పుటకు పౌలు వేదాంత అంశములను మరల చెప్పుచున్నాడు. ఈ పదసముదాయ అర్థమును పౌలు ఒక బానిస అను అలంకార రూపమును వుపయోగించి నందుకు సమర్థించుకుంటున్నాడని కొంతమంది అనవచ్చు. ఎలాగైతే నేమి, " మీ శరీర బలహీనతను బట్టి అనునది ఈ అనువాదానికి సరిపోలేదు. మొదటి శతాబ్ధంలోప్రత్యేకించి రోమాలో బానిసత్వం ఒక చెడుగా చూడబడలేదు. అది ఆ రోజుల్లో ఒక సంప్రదాయం.

**"శరీరము"1:3లో ప్రత్యేక అంశమును చూడుము .**

☐ **"పరిశుద్ధత కలుగుటకై"** ఇది నీతిమంతులుగా తీర్చబడుట యొక్క గురియై యున్నది (22వ). రక్షణకు సంబంధించి కొత్తనిబంధన ఈ పదమును రెండు వేదాంత కోణాలలో వుపయోగించింది. 1) స్థాన పరిశుద్ధత రక్షింపబడినప్పుడు క్రీస్తులో విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుటతో పాటు ఇవ్వబడిన దేవుని వరము అపో.కా. 26:18, I కొరిం.1:2, 6:11, ఎఫెస్సీ 5:26,27,I థెస్స. 5:23, II థెస్స.2:13 హెబ్రీ 10:10, 13:12,I పేతురు 1:2 మరియు

2) కొనసాగింపబడు పరిశుద్ధత, విశ్వాసి జీవితము క్రీస్తు స్వారూప్య ములోనికి మరియు పరిణితలోనికి మార్పు చెందునట్లు పరిశుద్ధాత్మని ద్వారా దేవుని పనియైయున్నది. (కర్తకోణము) II కొరంథి 7:1, థెస్స.4:3, 7, I తిమో 2:15, తిమో2:21, హెబ్రి 12:10,14). ప్రత్యేక అంశమును చూడుము. 6:4 లో పరిశుద్ధత.

ఇది ఒక వరము మరియు ఒక ఆజ్ఞ రెండును అయివుంది 1 ఇది ఒక స్థితి(కర్మ) మరియు ఒక కార్యము (కర్త). ఇది ఒక సూచన వాక్యము (చెప్పబడిన ఒక వాక్యం). మరియు ఒక విదివాచకము (ఒక ఆజ్ఞ). ఇది ప్రారంభములో వచ్చును కాని అంతము వరకు పరణితి చెందదు. (ఫిలిప్పీ 1:6, 2:12-13)

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా ) లేఖన భాగం 6:20-23**

**[20]పాపమునకు దాసులైయున్నప్పుడు నీతి విషయమై నిర్భంధము లేని వారైయుంటిరి. [21]అప్పటి క్రియలవలన మీకేమి ఫలము కలిగెను? వాటిని గురించి మీకేమి ఫలము కలిగెను? వాటిని గురించి మీరిప్పుడు సిగ్గుపడుచున్నారు కారా? వాటి అంతము మరణమే, [22]అయినను ఇప్పుడు పాపము నుండి విమోంచిపబడి దేవునికి దాసులైనందున పరిశుద్ధత కలుగటయే మీకు ఫలము దాని అంతము నిత్య జీవము [23]ఎలయనగా పాపము వలన వచ్చు జీవితము మరణము అయితే దేవుని కృపా వరము మన ప్రభువైన క్రీస్తుయేసు నందు నిత్యజీవము.**

**6:20-21.** ఇది 18 మరియు 19 వచనాలకు విరుద్ధమైన మాట విశ్వాసులు కేవలము ఒక యజమానుని సేవింపగలరు (లూకా 16:3)

**6:22-23** ఈ వచనాలు ఒకడు సేవించు యజమాని చేత చెల్లింపడిన జీతముల హేతుబద్ధమైన క్రమమును ఏర్పరచు చున్నవి. పాపమును గూర్చిన చెర ముగింపబడి మరియు ఒక విశ్వాసి కృప వద్ద ముగింపుపై దృష్టి సారించినందుకు దేవునికి స్తోత్రము! మొదటిగా రక్షణవరం మన సహకారము ద్వారా, మరియు తదుపరి క్రైస్తవ జీవిత వరము కూడా మన సహకారము ద్వారానే; పొందుకున్న రెండు వరములు విశ్వాస పశ్చాత్తాపములు ద్వారానే కలిగెను.

**6:22 "పరిశుద్ధత కలుగుటయే మీకు ఫలము"**: దాని అంతము నిత్యజీవము "ప్రతిఫలము" అను పదం వాస్తవంగా "ఫలము " అయివుంది. అది 21వ వచనంలో పాప ఫలితాలను చెప్పుటకు ఉపయోగించబడెను, కాని 22వ వచనంలో దేవుని సేవించుట యొక్క ఫలితాలను గూర్చి మాట్లాడుటకు ఉపయోగింపబడింది. విశ్వాసిలో క్రీస్తు స్వారూపము త్వరితఫలమై యుంది. నిత్యము ఆయనతో వుండుట మరియు ఆయన వలె ఉండుట తుది ఫలమై యుంది. (I యోహాను. 3:2) త్వరిత ఫలితము (మారిన జీవితం, యాకోబు 2) లేక తుది ఫలితం ఆమోద యోగ్యమైన ప్రశ్నగా వుండేది. (నిత్యజీవం మత్తయి 7)" వేరు లేకపోతే ఫలముండదు ".

**6:23** ఇది పూర్తి అధ్యాయపు సంక్షిప్తత. పౌలు నిర్ణయ అవకాశములను నలుపు మరియు తెలుపు రంగులుగా చూపించాడు. నిర్ణయము మనది - పాపము మరియు మరణము లేక క్రీస్తు ద్వారా కృప మరియు నిత్య జీవము ఇది పాత నిబంధన కావ్య గ్రంథాలలోని " రెండు మార్గాలను పోలి వుంది (కీర్త 1,సామె4, 10-19, మత్తయి 7:13-14).

☐ **"పాపము వలన వచ్చు జీతము మరణము"** పాపము(1) ఒక బానిసకు యజమానునిగా 2) సైనిక దళ ఆధికారి

లేక 3) జీతములు చెల్లించు రాజువలె వర్ణింపబడింది (3:9, 5:21, 6:9, 14:17).

☐ **" దేవుని కృపావరము నిత్యజీవము"** కృపావరము (ఖరిస్మా) కృప కొరకైన మూలవాక్యంగా తర్జుమా చేయబడింది (ఖరీస్, 3:24, 5:15, 16,17, ఎఫెసీ2 :8-9) 3:24పై అధ్యయమును చూడుము.

**చర్చించుకోదగిన ప్రశ్నలు**

ఇది బైబిల్‌ను గూర్చిన నీ స్వంత అవగాహనలో నీకు నీవే బాధ్యుడవని అర్థమిచ్చు ఒక అధ్యయన మార్గదర్శక వాఖ్యనము. మనలో ప్రతివారము మనం కలిగియున్న వెలుగులో తప్పక నడవాలి. నీవు, పరిశుద్ధగ్రంధము, మరియు పరిశుద్ధాత్మడు తర్జుము చేసుకొను విషయములో ప్రాధాన్యత కలవారు. నీవు దీనిని ఒక వ్యాఖ్యతకు వదులకూడదు.

ఈ చర్చాప్రశ్నలు ఈ పుస్తక భాగములో పెద్ద అంశాలను గూర్చి ఆలోచించుటకు నీకు సహాయాన్ని అందిస్తాయి. ఇవి ఆలోచన రేకెత్తించడానికి గాని అర్ధ వివరణ కాదు.

1. మంచి క్రియలు రక్షణకు ఎలాంటి సంబంధం కలిగి యున్నవి ?(ఎఫె 2:8-9,10)?
2. విశ్వాసి జీవితంలో కొనసాగే పాపమునకు రక్షణకు ఎలాంటి సంబంధం ఉంది?(? యోహా 3:6,9)?
3. ఈ అధ్యాయము " పాప రహిత సంపూర్ణతను " బోధిస్తుందా ?
4. 6వ అధ్యాయము 5 మరియు 7 అధ్యాయములకు ఎలాంటి సంబంధం ఉంది?
5. క్రైస్తవులు వారి ప్రాచీన స్వభావమును జ్ఞాపకం చేసుకొంటున్నారా ? ఎందుకు?
6. బాప్తీస్మమిక్కడ ఎందుకు చర్చించుకొనబడింది ?
7. 1-14 వచనాలకు మరియు 15-23లోని 'ఆవోరిస్ట్' కాల క్రియలను వర్తమాన కాలక్రియలు అధిగమిస్తున్నాయనుటకు సూచనేమిటి ?

**రోమా -7**

**ఆధునిక తర్జుమాల పేరా విభజనలు**

| యు.బి.ఎస్[4] | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి. | టి.ఇ.వి. | జె.బి. |
|---|---|---|---|---|
| వివాహము నుండి ఒక సాధృశ్యము | ధర్మశాస్త్రము నుండి విడుదల | వివాహము నుండి ఒక సాధృశ్యము | వివాహము నుండి ఒక దృష్టాంతము | క్రైస్తవుడు ధర్మశాస్త్రము చేత నిర్భందింపబడ లేదా |
| 7: 1-6 | 7: 1-6 | 7: 1-3 | 7: 1-6 | 7: 1-6 |
| | | 7: 4-6 | | |
| పాపములో జీవించుట వలన సమస్య | పాపమునకు ధర్మశాస్త్రములోని అవకాశము | ధర్మశాస్త్రము మరియు పాపము | ధర్మశాస్త్రము మరియు పాపము | ధర్మశాస్త్రపు పని |
| 7: 7-12 | 7: 7-12 | 7: 7-12 | 7: 7-11 | 7: 7-8 |
| | | | | 7: 9-11 |
| | ధర్మశాస్త్రము పాపము నుండి రక్షించలేదు | | | |
| 7: 13-25 | 7: 13-25 | 7: 13 | 7: 12-13 | 7: 12-13 |
| | | అంతరంగిక పోరాటం | మానవునిలోని పోరాటం | బహుమాన పోరాటం |
| | | 7: 14-20 | 7: 14-20 | 7: 14-20 |
| | | 7: 21-25 | 7: 21-25 | 7: 21-23 |
| | | | | 7: 24-25 |
| | | 7: 25 | 7: 25 | 7: 25 |

**పఠనా చక్రము మూడు (పేజీ VIII చూడుము)**

పేరా స్థాయిలో అసలు గ్రంథకర్త యొక్క ఉద్దేశ్యాన్ని అనుసరించుట.

ఇది పరిశుద్ధ గ్రంధమును గూర్చిన నీ స్వంత అవగాహనలో నీకు నీవే బాధ్యుడవని అర్ధము ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము మనలో ప్రతివారము మనం కల్గి యున్న వెలుగులో తప్పక నడవాలి. నీవు పరిశుద్ధ గ్రంధము మరియు పరిశుద్ధాత్ముడు అర్ధం చేసుకొను విషయంలో ప్రాధాన్యత కలవారు. నీవు దీనిని ఒక వ్యాఖ్యతకు వదల కూడదు

ఒకే ప్రయత్నములో ఈ అధ్యాయనం చదువుము. అధ్యాయన అంశములను గుర్తించుము నీ పేరాగ్రాఫ్‌ల విభజనలను పైనున్న 5 తర్జుమాలతో పొల్చుము. పేరాలుగా చేయడం ప్రేరేపించబడటం కాదుకాని అవగాహనకు కేంద్రమైయున్న అసలు గ్రంధకర్త ఉద్దేశ్యమును అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతి పేరా ఒకే ఒక అధ్యాయన అంశాన్ని కలిగి యుంది.

1. మొదటి పేరా
2. రెండవ పేరా
3. మూడవ పేరా
4. మొదలగునవి

**1-6 వచనాలపై సందర్భాసారామైన ఆలోచనలు**

ఏ). 7వ అధ్యాయమును 1) 6వ అధ్యాయ వెలుగులో, ప్రత్యేకించి 12-14 వచనాలు (3:20,21-31,4:13-16, 5-20 కూడా ) అర్థం చేసుకోవాలి. ఎలాగైతేనేమి, 2) 9-11 అధ్యాయాలలో కనిపిస్తున్న సంఘములో రోమా విశ్వాసులకు మరియు యూదా విశ్వాసులకు మధ్యవున్న మానసిక ఒత్తిడికి సంబంధించినదై యుండాలి. ఆ సమస్య యొక్క ఖచ్చితమైన స్వభావం స్పష్టమైనది కాదు, ఈ క్రింద పేర్కొనవి అయి వుండవచ్చు.

1. మోషే ధర్మ శాస్త్రానికి ఆధారమైన చట్టము
2. మోషేపై తర్వాత క్రీస్తుపై యూదుల ధృఢత్వము.
3. సువార్త యూదులకు ఎలా అన్వయింపబడుతుందో ఆ ఆవగాహన లోపము.
4. పాత నిబంధన, కొత్త నిబంధనల మధ్యగల సంబంధ అవగాహన లోపము.
5. రోమాలో యూదుల మత కార్యకలాపాలను ఆపి-వేసిన, చక్రవర్తి పాలన కాలంలో యూదుల నాయకత్వము అన్యుల నాయకత్వము చేత పూరించబడుతుందేమోనని మత్సరము. విశ్వసించిన చాలా మంది యూదులు వదిలి పెట్టేశారు కూడా.

బి) రోమా 6వ అధ్యాయములోని క్రైస్తవునికి అతని పాత జీవితానికి కలిగి యున్న సంబంధాన్ని గూర్చిన అలంకార భాషను 7:1-6 కొనసాగిస్తుంది. అలంకార రూపాలు ఈ విధంగా వాడబడినవి.

1. వేరొక యజమానుని నిమిత్తం బానిసత్వము నుండి విడుదల మరియు మరణం (6వ అధ్యాయము)
2. వివాహ విధుల నుండి విడుదల మరియు మరణం (7వ అధ్యాయం)

సి) 6 మరియు 7 అధ్యాయాలు సాహిత్య పరంగా సమముగా ఉన్నాయి. 6వ అధ్యాయము విశ్వాసీ పాపమునకు కలిగియున్న సంబంధమును మరియు 7వ అధ్యాయము విశ్వాసి ధర్మశాస్త్రమునకు కలిగియున్న సంబంధమును చెప్పుచున్నవి. మరణము ఒక బానిసను స్వంతత్రున్ని చేయుట అనునది (6:12-23) వివాహ బంధాల నుండి స్వతంత్రాన్నిస్తుందనుటలో సమముగా నున్నవి (7:1-6).

డి) ధర్మశాస్త్రం వాటి శాసనాలతో కూడ ఒక మరణ శిక్ష అయివున్నది. మనుష్యులందరు ధర్మశాస్త్ర ప్రకారం తీర్పులో నిలబడాలి. ( రోమా 6:14, 7:14 గలతీ 3 :13, ఎఫెస్సీ 2:15 కొలస్సీ 2:14) ధర్మశాస్త్రము ఒక శాపం.

| అధ్యాయము-6 | అధ్యాయము-7 |
|---|---|
| 6:1 పాపము | 7:1 ధర్మశాస్త్రము |
| 6:2 పాపము విషయమైన మరణము | 7:4 ధర్మశాస్త్రము విషయమైన మరణము |
| 6:4 మనము నూతన జీవము పొంది నడుచుకొనుట | 7:6 ఆత్మాను-సారమైన నవీన స్థితిగతిగలవారమై సేవ చేయుచున్నాము. |
| 6:7 చనిపోయిన వాడు పాప విముక్తుడు | 7:6 దేని చేత నిర్బంధించబడితిమో దాని విషయమై చనిపోయిన వారమై ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి. |
| 6:18 పాపము నుండి విమోచింపబడి | 7:3 ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి. |

ఇ) 7 అధ్యాయమును అర్థం చేసుకొనుటకు 4 పెద్ద సిద్ధంతాలు వున్నాయి.

1. పౌలు అతనిని గూర్చి తాను మాట్లాడుతున్నాడు (ఆత్మకథ).
2. పౌలు మానవాళికి అందరి ప్రతినిధిగా మాట్లాడుతున్నాడు (ప్రతినిధి)
3. పౌలు ఆదాము అనుభవము గూర్చి మాట్లాడుతున్నాడు
4. పౌలు ఇశ్రాయేలీయుల అనుభవము గూర్చి మాట్లాడుతున్నాడు.

ఎఫ్) అనేక కోణాలలో రోమా 7వ అధ్యాయము ఆదికాండము 5వ అధ్యాయము వలె పనిచేస్తుంది. ఇది తిరుగుబాటు యొక్క దిగజారిన స్థితిని చూపుతుంది, దేవునితో పరిచయం ఉన్నవారు సహితం. జ్ఞానము పడిపోయిన మానవాళిని స్వతంత్రులను చేయలేదు. కేవలము దేవుని కృప, కేవలము ఒక నూతన హృదయము మాత్రమే దానిని చేయగలదు. (కొత్త నిబంధన, యిర్మీయా 31:31-34 యెహెజ్కేలు 36:26-27) మరియు అప్పటికినీ నుండి కొనసాగుతున్న పోరటము ఒకటి ఉన్నది.

**పదము మరియు వాక్యముల అధ్యాయము.**

**[1]ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 7:1-3 "సహోదరులారా మనుష్యుడు బ్రదికి-నంతకాలమే, ధర్మ శాస్త్రమతని మీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా ? [2]ధర్మ శాస్త్రము ఎరిగిన మీతో మాటలాడుచున్నాను. [2]భర్తగల స్త్రీ, భర్త బ్రతికియున్నంతవరకే ధర్మ శాస్త్రమువలన అతనికి బధ్ధురాలు గాని భర్తచనిపోయిన యెడల భర్త విషయమై ధర్మశాస్త్రము నుండి ఆమె విడుదల పొందును [3]కాబట్టి భర్త బ్రతికి యుండగా ఆమె వేరొక పురుషుని చేరిన యెడల వ్యభిచారిణి యన-బడును గాని, భర్త చనిపోయిన యెడల ఆమె ధర్మ శాస్త్రము నుండి విడుదల పొందెను. గనుక వేరొక పురుషుని వివాహము చేసికొనినను వ్యభిచారిణి కాకపోవును".**

**7:1 ("ధర్మ శాస్త్రము ఎరిగిన మీతో మాట్లాడుతున్నాను").** ఇది 1. విశ్వసించిన యూదులకు మాత్రమే. 2. రోమా సంఘములోని నమ్మిని యూదులకు మరియు నమ్మిన అన్యులకు మధ్య సంఘర్షణను 3. మావాళి అందరికి ధర్మశ్వాస్తానికి గల సంబంధాన్ని (2:14-15); లేదా 4 పాత నిబంధన లేఖనముల నుండి నూతనంగా విశ్వసించిన అన్యులు వారియొక్క నూత విశ్వాసము గూర్చి నేర్యుకొనుటలో కల్పించుకొనుటను (మతాన్ని గూర్చిన బోధ) సూచిస్తుంది.

☐ **"ధర్మశాస్త్రము"** ఇది ఈ అధ్యాయంలోని ముఖ్య అంశము (1, 2, 4, 5, 6 వ మొదలగునవి). ఎలాగైతేనేమి, పౌలు ఈ పదమును వివిధ పరిస్థితులల్లో వాడెను. దీనిని చూస్తే పౌలు చర్చకు 6:14 కారణమైనట్లుంది. అతని ప్రదర్శన 6వ అధ్యాయం నిర్మాణానికి సమముగా నున్నది. సందర్భానుసారమైన ఆలోచనలు సి చూడుము. ధర్మశాస్త్రము మరియు క్రీస్తులో క్రొత్త నిబంధనకు గల సంబంధాన్ని 3:21-31 మరియు 4:13-16లో చర్చించబడినవి.

☐ **ఎన్.ఎ.ఎస్.బి.** **"మనుష్యుడు బ్రతికినంత కాలమే ధర్మ శాస్త్రముకు అతని మీద చట్టాన్ని కల్గియున్నది".**
**ఎన్.కె.జె.బి.** **"మనుష్యుడు బ్రతికున్నంత కాలమే ధర్మశాస్త్రము ప్రభుత్వము చేయును.**
**ఎన్.ఆర్.ఎస్.వి.** **"ఒక మనుష్యుడు తన జీవిత కాలములోనే ధర్మశాస్త్రమునకు కట్టుబడి యుండును.**

| | |
|---|---|
| **టి.ఇ.వి.** | **"మనుష్యుడు బ్రతికున్నంత కాలమే ధర్మశాస్త్రము అతనిపై ప్రభుత్వము చేయును.** |
| **జె.వి.** | **"మనుష్యుడు బ్రతికియున్నంత కాలము మాత్రమే ధర్మ శాస్త్రము అతనిపై ప్రభావము చూపున్నది.** |

**"దానిపై ప్రభుత్వము చేయుచున్నది"** (కురియో 6:9,14 చూడుము). మోషే ధర్మశాస్త్రం ఒకగొప్ప ఆశీర్వాదము (కీర్తనలు : 19, 119) మరియు ఒక భయంకర శాపము (గలతి 3:13; ఎఫెసి 2:15; కొలసి 2:14) అయివున్నది. శారీరక మరణంతో ధర్మశాస్త్ర విధులకు ముగింపు. ఇదే విధమైన ఉదాహరణ విశ్వాసుల పాపమును గూర్చిన మరణము విషయంలో 6వ అధ్యాయంలో ఉపయోగించబడింది.

**7:2 "భర్తగల స్త్రీ"** ఇది 1-6 వచనాలలో పౌలు యొక్క పెద్ద ఉపమానము. 6వ అధ్యాయం ఒక వ్యక్తి మరణము బానిసగా అతని విధిని ముగిస్తుంది. ఇక్కడ వివాహము దాని విధులు దృష్టించబడ్డాయి. పౌలు సాదృశ్యములో ఈ ఉపమానము వివరాలు తన భర్త మరణించాడు కనుక తిరిగి వివాహం చేసుకోవచ్చు ఆలాగు ఈ ఉపమానము క్రమము మార్చబడింది.

☐ **"ఆమె విడుదల పొందెను".** "ఇది 6:6 లోని క్రియవలె వున్నది." దాని అర్ధము "పనికి రానిదిగా చేయుట" "నిరుపయోగంగా చేయుట" లేదా "దూరము చేయుట" 6:6లో ఇది సంపూర్ణ కర్మిణి వాచకములో ఇక్కడ 'ఆరోయిస్ట్' 'కర్మిణి వాచకంలో వుండెను. వాటి అర్ధము "విడుదల పొందుచూ ఉండెను. 3:3లో ప్రత్యేక అంశము చూడుము.

☐ **7:3 "ఆమె వ్యభిచారిణియనబడును"** ఈ ద్వితి 24:1-4 పై యూదా బోధన పాఠశాలైన 'షమ్మాయ్' మరియు 'హిల్లెల్' మధ్య యూదా వాదమునకు సంబంధించిన వ్యాఖ్యానము. ప్రత్యేకించి కొంత బహిరంగ వ్యభిచారం. 'హిల్లెల్' పాఠశాల ఏ కారణం చేతనైనను విడాకులు తీసుకోవచ్చు అను స్వాతంత్ర్య గుంపు. 'షమ్మాయ్' పాఠశాల అనునది కేవలము వ్యభిచార కారణము లేక ఇతర లైంగిక అక్రమాలను బట్టి విడాకులకు అనుమతించాలి అను భద్రత గుంపు (మత్తయి 5:32; 19:9).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము 7:4-6**

**4. కావున నా సహోదరులారా, మనము దేవుని కొరకు ఫలము ఫలించునట్లు మృతులలో నుండి లేపబడిన క్రీస్తు అను వేరొకని చేరుటకై మీరును ఆయన శరీరము ద్వారా ధర్మ శాస్త్రము విషయమై మృతులైతిరి.**
**5. ఏలయనగా మనము శరీర సంబంధులమై యుండినప్పుడు మరణార్థమైన ఫలమును ఫలించుటకై, ధర్మశాస్త్రము వలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్య సాధకములై యుండెను. 6. ఇప్పుడైతే దేని చేత నిర్బంధింపబడితమో దాని విషయమై చనిపోయినవారమై ధర్మశాస్త్రమునుండి విడుదల పొందితిమి గనుక మనము అక్షరాను సారమైన ప్రాచీన స్థితి గలవారముకాక ఆత్మాను సారమైన నవీన స్థితి గల వారమై సేవ చేయుచున్నాము.**

**7:4 "మీరును. ...మృతులైతిరి."** ఇది ఈ పేరాలో (6వ అధ్యాయంలో కూడా ) ముఖ్య అంశమైయుంది. ఇది 6వ అధ్యాయములో క్రీస్తు చనిపోయినట్లు క్రైస్తవులు పాపము విషయములో చనిపోయే సాదృశ్యానికి సంబంధించింది (II దిన 5:14:15, గలతీ 2:20) ఈ ఆత్మ యొక్క నూతన యుగంలో విశ్వాసులు క్రీస్తులో నూతన సృష్టయున్నారు (II కొరిం 5:17)

☐ **"ఆయన శరీరము ద్వారా"** ఇది సంఘము క్రీస్తు శరీరమను వేదాంత అంశమును చూచించుట లేదు I కొరి.12:12,27) (గాని 6:3-11లో యేసు మాంసశరీరములతో ఎక్కడ, ఎప్పుడు మరణించాడో, అలాగే విశ్వాసులను బాప్తీస్మము ద్వారా ఆయనతో చనిపోయారను గుర్తును సూచిస్తుంది. ఆయన మరణం వారి మరణం (II కొరింథి 14, గలతీ 2:20) ఆయన పునరుత్థానము దేవుని సేవించుటకు వారిని స్వతంత్రులను చేసెను.

☐ **" మనము దేవుని కొరకు ఫలమును ఫలించునట్లు"** ఇది కూడా 6వ అధ్యాయమునకు సమమైయుంది ప్రత్యేకించి 6:22 విశ్వాసులు క్రీస్తులో కట్టు బడియుండునట్లు ఇప్పుడు క్రీస్తు ద్వారా స్వతంత్రులు. ఇది కొనసాగే వివాహ సాదృశ్యము. క్రీస్తు విశ్వాసుల కొరకు చనిపోయినట్లు వారు ఇప్పుడు పాపము విషయంలో చనిపోవాలని యుంది(II కొరింథీ 5:13,14, గలతీ 2:20). క్రీస్తు తిరిగి లేచినట్లు వారు కూడా దేవునిని సేవించు నూతన ఆత్మీయ జీవితము నిమిత్తం తిరిగి లేవాలి. (రోమా 6:22, ఎఫెసీ 2:5-6).

| | | |
|---|---|---|
| **7:5** | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"మనము శరీర సంబంధులమై యున్నప్పుడే"** |
| | **ఎన్.కె.జె.వి.** | **"మనము శరీర సంబంధులమై యున్నప్పుడు"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"మనము శరీరులుగా జీవిస్తున్నప్పుడు "** |
| | **టి.ఇ.వి.** | **"మనము మన మానవ స్వభావాన్ని అనుసరించి జీవించినప్పుడు"** |
| | **జె.బి.** | **"మనము మారక ముందు"** |

ఈ వచనము 4వ వచనమునకు వ్యతిరేకము. 4వ వచనం 6వ వచనము వలె ఒక విశ్వాసి అనుభవానికి సంబంధించంది 5వ వచనం దేవుని శక్తి లేని జీవిత ఫలమును (గలతీ 5:18-24) వర్ణిస్తుంది. ధర్మశాస్త్రము వారి పాపమును చూపిస్తుంది. (7-9 ద, గలతీ 3: 23-25), కాని దానిని జయించుటకు శక్తి-నివ్వలేదు.

ఈ సంధర్భములో ఇవి విశ్వాసుల పడిపోయిన స్థితిని, ఆదాము నుండి స్వతంత్రించుకొనిన పాప స్వభావమును సూచిస్తుంది (6:19). పౌలు 'సార్క్స్' అను పదమును రెండు విధాలుగా వాడెను 1. పాప స్వభావము, ప్రాచీన పురుషుడు మరియు (2) మాంస శరీరం (1:3, 4:1, 9:3,5) ఇక్కడ ఇది వ్యతిరేఖం కాని రోమా 1:3, 4:1, 9:3,5, గలతీ 2:20 లను గమనించుము మాంసము/ శరీరము (సార్క్స / సోమాలు వాటిలో మరియు వాటికవే చెడ్డవి కావు కాని అవి మనస్సు వంటివి (నాస్). ఈ యుగపు దురాత్మ శక్తులకును పరిశుద్ధాత్మకును మధ్య ఎదుర్కొను యుద్ధ రంగమైయున్నవి. పౌలు ఈ పదములను సెప్టూజెంట్‌తో పొందిక విధానము లో వాడెను కాని గ్రీకు రచనలు కాదు.

☐ **"ధర్మశాస్త్రమువలన కార్యసాధకములై యుండెను"**. ఏ నియమానికైనను క్రమంగా వ్యతిరేఖముగా స్పందించు మానవుల తిరుగు బాటు స్వభావమును ఆదికాండము 3లోనూ మరియు మనుష్యులందరిలోను స్పష్టంగా కనబడుతుంది. ధర్మశాస్త్రము హద్దులను ఏర్పరుస్తుంది (7-8వ). ఈ హద్దులు మానవాళి భద్రతకు గాని మానవాళి వాటిని సంకెళ్ళ వలెను నిర్బంధము గాను చూచెను పాప, స్వతంత్ర ఆత్మ దేవుని ధర్మశాస్త్రము చేత చైతన్యం చేయబడినవి. హద్దులు సమస్య కాదు (12-13వ) కాని మానవుని స్వచిత్తము మరియు స్వేచ్ఛలోనే సమస్యలు

7:6 **"ఇప్పుడైతే" 'నూమ్యాన్' మరియు విడాలు" 'ట్రాన్స్‌లేటర్స్ హాండ్‌బుక్ అన్ పాల్స్ లెటర్ టు ద రోమన్స్'** లో ఆశక్తికరమైన వ్యాఖ్యానము వుండెను.

"5,6 వచనాల మధ్యవున్న సమయములను గమనించబడం ప్రాముఖ్యమైనది. మరియు అదే సమయములో వాటిని అనుసరించి వాటి, సంబంధమును. 5 వచనము క్రైస్తవులు కాక ముందు అనుభవమును వర్ణిస్తుంది. మరియు 7:7-25లో దాని సమయములను కలిగియుండెను, 6వ వచనము దేవుని ఆత్మ నాయకత్వంలో ప్రస్తుత విశ్వాస జీవితాన్ని వివరిస్తుంది. మరియు 8:1-11లో దాని సమయముండెను." (130పేజీ)

☐ **"విడుదల పొందితిమి"** ఇది ఒక ఆవోరిస్ట్ కర్మిణిసూచక వాచకము. ఇది 5వ వచన అసంపూర్ణ మధ్యమ సూచక వాచకము తో ఒక విరుద్ధమైనదై యుంది. ధర్మ శాస్త్రములో పాపము తెలియపర్చబడినందున విశ్వాసులు నిర్బంధింపబడుతున్నారు. కాని ఇప్పుడు సువార్త యొక్క శుభవార్త ద్వారా ఆత్మచేత విడుదల పొందినాము. ఇదే పదము 2వ వచనములో భర్త చనిపోయిన స్త్రీ కొరకు వాడబడెను.

☐ **"ఇప్పుడైతే దేనిచేత నిర్బంధింపబడితిమో దాని విషయమై చనిపోయిన వారమై "** ఇది అసంపూర్ణ కర్మిణి సూచన వాఖ్యముననుసరించిన 'ఆవోరిస్ట్ యాక్టివ్ పార్టిసిపుల్' అయివుంది. దేవుడు విశ్వాసులను క్రీస్తు మరణం ద్వారా 1) పాత నిబంధన శాపము నుండి మరియు 2) వారి అంతరంగ పాప స్వభావాల నుండి వేరుచేసెను. దేవుడు బయలు పరచిన చిత్తము, పడిపోయిన స్వభావము, వ్యక్తిగత పాపము, మరియు అసమానమైన శోధనలకు వ్యతిరేకంగా వారి తిరిగుబాటు చేత వారు నిర్బందించబడుతూనే వున్నారు. (ఎఫెసీ 2:2-3).

☐ **"ప్రాచీన స్థితి... నవీన స్థితి "**ఈ నూతన ఆత్మీయ విధానము క్రొత్త నిబంధనను సూచిస్తుంది. (యిర్మియా 31:31-34, యెహెలత 36:22-32). "నూతనం" (కైనోస్- కైనోటిస్) అను గ్రీకు పదము పౌలు చేత ఈ విధంగా వుపయాగింపబడెను.

1. జీవితము యొక్క నూతన స్థితి, రోమా 6:4
2. ఆత్మ యొక్క నవీన స్థితి, రోమా 7:6
3. కొత్త నిబంధన I కొరిం 11:2, II కొరిం 3:6
4. నూతన సృష్టి, II కొరింథి 5:17, గలతి 6:15
5. నూతన పురుషుడు, ఎఫేసీ 2:15, 4:24.

ప్రాచీనము అను పదము మోషే ధర్మశాస్త్రమునకు పూర్తిగా చెడిపోవుట అని అర్ధమిస్తుంది. పౌలు పాత నిబంధనను మరియు క్రొత్త నిబంధనను హెబ్రీ గ్రంధకర్తవలె బోధిస్తున్నాడు (8:7మరియు 13)

| | |
|---|---|
| ☐**ఎన్.ఎ.ఎస్.బి. ఎన్.కె.జె.వి.** | "నవీన స్థితి గలవారమై సేవ చేయుచున్నాము" |
| **ఎన్ఆర్ఎస్‌వి.** | "అక్షరానుసారమైన ప్రాచీన స్థితికి మనము బానిసలము కాదు కాని ఆత్మానుసారమైన నవీన స్థితి"కి |
| **టి.ఇ.వి.** | "కాని ఆత్మనుసారమైన నవీన మార్గములో" |
| **జె.బి.** | "ఆత్మానుసారమై నవీన మార్గములో సేవ చేయుటకు విడుదల పొందినాము?" |

ఇది సాహిత్యంగా "నవీన స్థితిలో". ఇది మరల వచ్చు మానవుని ఆత్మను సూచిస్తుందో లేక పరిశుద్ధాత్మను

సూచిస్తుందో నిశ్చయింపబడలేదు. ఎక్కువ ఆంగ్లభాష తర్జుమాలో దీనికి పెద్ద అక్షరం వుపయోగించారు. అనగా రోమా 8వ అధ్యాయములో (15 సార్లు) మొదటిగా సందిగ్ధ స్థితిలో ప్రస్తావించిబడిన పరిశుద్ధాత్ముడు. పదము మరల వచ్చి సువార్త మరియు రోమా 1:4,9, 2:29, 7:6;8:15; 11:8, 12:11, I కొరిం 2:11, 4:21, 5:3,4,5, 7: 34, 14:15,16,32, 16:18 లో ఆత్మచేత శక్తి పొందుకొను మానవ ఆత్మను సూచించవచ్చు.

పౌలు రచనలలో "శరీరము" మరియు "ఆత్మ"లు ఆలోచించుట, జీవించుట అను రెండు వేర్వేరు మార్గాలు (7:14, 8:4, గలతి 3:3, 5:16,17,25, 6:8) దేవుడు లేని శారీరక జీవితము. "శరీరము", కాని దేవునితో జీవితము "ఆత్మ" లేక "ఆత్మ" పరిశుద్ధ పరిశుద్ధాత్మలో జీవించడం (8:9,11) విశ్వాసిని క్రీస్తులో నూతన సృష్టిలోనికి మారుస్తుంది. (స్థాన మరియు అనుభవ పూర్వకము )

**7:7-25 పై సందర్భానుసారమైన ఆలోచనలు**

ఎ. రోమా 7:7-25 ఒక మానవ వాస్తవికతను కనపరుస్తుంది. రక్షింపబడిన మరియు నాశనమయిన మనుష్యులందరునూ వారి హృదయాలలో, వారి మనస్సులో మరియు ఈ లోకములో మంచి చెడుల మధ్య సంఘర్షణను అనుభవించారు. ఈ భాగము అర్థమగునట్లు పౌలు ఎలా వ్రాసాడు ? అనునది లేఖన సరియైన విభజనా ప్రశ్న. ఇది సందర్భాన్ని బట్టి 1:18-6:28 మరియు 8:1-39 అధ్యాయాలకు సంబంధించినదై యుండాలి.

ఎ. పౌలు స్వానుభవము ఒక దూత వలె ఈ వ్యాఖ్యానము "జీవిత వృత్తాంత సిద్ధాంతము" అని పిలవబడుతుంది. పౌలు "నేను" అను మాటను I కొరింథీ 13:1-3లో వ్యక్తిగతముగా తనను గూర్చి మాట్లాడినట్లు వాడలేదు. ఈ 'నేను' అను మాట యూదా బోధకుల నుండి గ్రహించబడినది. ఇది నిజమైతే ఈ భాగము మానవుడు నిర్దోషియని తీర్పు ఇచ్చుట ద్వారా అజ్ఞానము నుండి రక్షణలోనికి (8వ అధ్యాయము) ప్రవేశించును. ఇది "ఒకనికి బదులుగా మరియొకరు" సిద్ధాంతము.

అయినప్పటికినీ ఇతరులు దీనిని విశ్వాసి యొక్క పతనమైన మానవ స్వభావము యొక్క భయంకరమైన పోరాటమునకు పోలిక చేయుచున్నారు. వ.24లో వున్న హృదయమును బద్దలు చేయు ఘోష ఈ అంతరంగ పోరాటమును వ్యక్తపరుస్తుంది. వ.7-13ను అవోరిస్ట్ మరియు అనిశ్చియమైన కాలాన్ని, మరియు వ.14-25 ప్రస్తుత కాలాన్ని, మరియు నిశ్చయతను తెలియజేస్తుంది. ఇది పౌలు తన స్వానుభవములో నుండి తన అజ్ఞానమును, నిర్దోషిగా తీర్చబడుట, నీతిమంతునిగా ఆరోపించబడుట మరియు పోరాటముతో నిండుకొని పవిత్రీకరణకు కొనపోయే మార్గాన్ని (ఆటోస్ ఈగో 'నేను నేనే' వ.25 చూడుము) బదులు తెచ్చుకొనిన విశ్వాసమును కనుపరచునట్లున్నది.

ఈ రెండు ఆలోచనలు సరియైనవి కావచ్చును. పౌలు వ.7-13 మరియు 25లో తన జీవిత వృత్తాంతాన్ని గూర్చియు, వ.14-25లో తన అంతరంగములో పాపముతో పోరాడిన అనుభవమును గూర్చియు, విమోచింపబడిన మానవాళికి బదులుగా మాట్లాడుతున్నాడు. అయినప్పటికినీ ఈ పాఠ్యభాగమంతయు, అతని పాత జీవితానికి బదులుగా పౌలు సమర్పించుకొనిన మతాభిమానిగా, అతడు తిరిగి జన్మించక మునుపటి జీవితాన్ని జ్ఞాపకం చేసుకొనవలెను. పౌలు యొక్క జీవితానుభవము ఒక ప్రత్యేకమైనది, అతనికి మాత్రమే సొంతమైనది.

బి. ధర్మశాస్త్రము మంచిదై యున్నది. అది దేవుని నుండి వచ్చినది. అది దేవుని ఉద్దేశ్యమును సేవించినది, సేవించుచూ ఉన్నది. (7:7, 12, 14, 22, 25). అది సమాధానమును గాని, రక్షణను గాని తీసుకొని రాలేదు. జేమ్స్ స్టీవార్ట్, తన గ్రంథం "ఎమాన్ ఉన్ క్రైస్ట్" లో పౌలు యొక్క విరుద్ధమైన ఆలోచనను చూపిస్తూ ఈ విధంగా వ్రాస్తున్నాడు.

నీవు, క్రమమైన ఆలోచనల మరియు సిద్ధాంతాన్ని తన కొరకు నియమించుకుని ఒక వ్యక్తిని, అతడు ఖండితముగా తాను ఏర్పరచుకొని నియమముల భావాన్ని గ్రహించు ఒక వ్యక్తి కొరకు నీవు ఎదురు చూచుచున్నావు. నీవు అతని ఆలోచనలలోని మాటలు సరిగా ఉండాలని తలంచుకొనుచున్నావు. ఒక మాట నీ రచయిత ఒక పర్యాయము ఉపయోగించు యుండిన యెడల అదే ఆలోచన అతని ఆ రచన అంతటిలో ఉండాలని నీవు కోరుచున్నావు. ఈ విధమైన స్వరూపము కొరకు పౌలు ఎదురుచూచుట అతనిని నిరుత్సాహపర్చింది. అతడు వాక్యాలను ఉపయోగించిన విధానము తేలికయైనది, కఠినమైనది కాదు ... ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఇలా వ్రాస్తున్నాడు, నా అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రము నందు నేను ఆనందించుచున్నాను. (7:12-13) కాని ఇది "నోయోస్" యొక్క మరొయొక రూపమైయుండి, మరియొక్క సందర్భములో ఈ క్రింది విధముగా చెప్పునట్లు చేసింది. క్రీస్తు మనలను ధర్మశాస్త్ర శాపము నుండి విడిపించెను. (గల.3:13 చూడుము).

సి. రచనా సంబంధమైన ఆధారము ఈ క్రింది ప్రశ్నను ఉత్పన్నం చేస్తుంది. పౌలు వ.14-25లలో రక్షణ పొందిన వ్యక్తిని గూర్చి మాట్లాడుచున్నాడా? లేక రక్షణ పొందని గూర్చి "మాట్లాడుచున్నాడా?"

1. రక్షింపబడని వ్యక్తి

ఎ. ఇది గ్రీకు భాష మాట్లాడు ఆరంభకాలపు సంఘ పితరుల వివరణ

బి. ఈ క్రింది వాక్యాలు ఈ ఆలోచనను బలపర్చుచున్నవి.

1. శరీర సంబంధివై యున్నారు. వ.14.

2. పాపమునకు అమ్మబడి యున్నాను. వ.14.

3. నా శరీరమందు మంచిదేదియు నివసింపదు. వ.18.

4. నా అవయములలోనున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. వ.23.

5. "నేనెంత దౌర్భాగ్యుడను? ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపించును? వ.24.

సి. ఈ సందర్భము అ.వ. అధ్యాయములో వచ్చు సందర్భము ఏదనగా మనము పాపము యొక్క అధికారము నుండి విడిపింపబడితిమి. అధ్యాయము 8లో "కాబట్టి" ఈను సందర్భముతో ఆరంభమౌతుంది.

డి. ఈ సందర్భము ముగియు వరకు ఆత్మను గూర్చిన మరియు క్రీస్తును గూర్చిన ప్రస్తావన కనబడదు. (వ.25).

2. రక్షింపబడిన వ్యక్తి

ఎ. ఇది అగస్టీన్, కాల్విన్ మరియు పునరోద్ధరణ కాలము నాటి సంఘ పితరుల వివరణ.

బి. ఈ క్రింది వాక్యములు ఈ ఆలోచనను బలపర్చుచున్నవి.

1. "ధర్మ శాస్త్రము ఆత్మ సంబంధమైనదని మనమెరుగుదుము.", వ. 14

2. "ధర్మ శాస్త్రము శ్రేష్టమైనదైనట్టు నేను ఒప్పుకొనుచున్నాను.", వ. 16

3. "నేను చేయగోరు మేలు చేయలేకపోవుచున్నాను.", వ.19

4. "అంతరంగ పురుషుని బట్టి దేవుని ధర్మ శాస్త్రము నందు నేను ఆనందించుచున్నాను.", వ.22

సి. విశాలమైన ఈ సందర్భము 7వ అధ్యాయాన్ని పవిత్రీకరణ గూర్చి ప్రస్తావించే భాగములో ఉంచబడింది.

డి. 7-13 వచనములలో క్రియా కాలములు సంపూర్ణ స్థితి నుండి, మరియు అనిశ్చియమైన స్థితి నుండి 14-24 వచనములలో ప్రస్తుత కాలాన్ని ఏకరీతిగా వాడుట పౌలు జీవితంలోని విభేధమైన నూతన భాగాన్ని సూచిస్తుంది. (అనగా మారుమనస్సు).

డి. క్రీస్తును పోలిన జీవితములోనికి మార్చబడవలెనని ఒక వ్యక్తి యత్నము చేసినకొలది అతడు/ఆమె తన పాప స్వభావాన్ని అంతే పరిమాణంలో అనుభవిస్తాడు. ఈ విరుద్ధమైన పరిస్థితి ఈ సందర్భానికీ పౌలు వ్యక్తిత్వానికినీ సరిపడుతుంది. (మరియు ఈ విషయంలో అనేకమంది విశ్వాసుల విషయంలో కూడా ఇదే జరుగుతుంది.

**హెన్రీ ట్వెల్స్ పాడిన లూథరన్ పాటల పుస్తకము నుండి ఒక పంక్తి:**

"ఒకరికీ లేదు, ఓ దేవా, సంపూర్ణ విశ్రాంతి

ఒక్కడునూ పాపమునుండి సంపూర్ణ విడుదల పొందినవాడు లేడు:

ఎవరు దుర్భలమైన స్థితిలో ఉందురో వారు నిన్ను ఎక్కువగా సేవింతురు.

వారు తమ హృదయమందలి పాపమును గూర్చి ఎక్కువగా పశ్చాత్తాపపడుదురు".

(రచయిత పేరు, పాట పేరు తెలియదు).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము : 7:7-12**

7. కాబట్టి ఏమందుము? ధర్మశాస్త్రము పాపముయేనా? ఎన్నటికినీ అలా అనరాదు. దీనిక బదులుగా ధర్మశాస్త్రము వలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియదు! "అశింపవద్దని" ధర్మశాస్త్రము చెప్పని యెడల దురాశయనగా ఎట్టిదో నాకు తెలియకపోవును. 8.అయితే పాపము ఆజ్ఞను హేతువు చేసుకొని సకల విధములైన దురాశలను నా యందు పుట్టించెను. ధర్మశాస్త్రము లేనపుడు పాపము మృతుము. 9. ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము లేకుండా జీవించుచుంటిని గానీ ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరలా జీవము వచ్చెను, నేనైతే చనిపోతిని. 10. అప్పుడు జీవార్ధమైన ఈ ఆజ్ఞ మరణార్ధమైనట్టు నాకు కనబడెను. 11. ఏలయనగా పాపము ఆజ్ఞను హేతువు చేసుకొని, నన్ను మోసపుచ్చి, దానిచేత నన్ను చంపెను. 12. కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది మరియు ఆజ్ఞ కూడా పరిశుద్ధమైనదియు, నీతిగలదియు, ఉత్తమమైనదియునై యున్నది.

**7:7 "కాబట్టి ఏమందుము"** పౌలు తనకు ఆనవాయితీగా ఉండిన "దూషణము" అను విషయానికి తిరిగి వస్తున్నాడు. (6:1, 15. 7:1, 13 చూడుము).

☐ **"ధర్మశాస్త్రము పాపమాయేనా?"** దేవుడు ప్రత్యక్షతను గూర్చి ఉపయోగించే వాడే విభేదాలలో ఒకటి ఏదనగా ధర్మశాస్త్రము యొక్క పరిశుద్ధత మరియు గొప్పతనము. పాపమును బయలుపరచే అద్దముగాను, పతమైపోయిన మానవాళిని మారుమనస్సు పొందుటకు మరియు విశ్వాసమునకు నడిపించేదిగాను. (వ. 12-13; గల. 3 చూడుము) మరియు ఆశ్చర్యకరముగా ధర్మశాస్త్రము పవిత్రీకరణలో పనిచేస్తుంది. న్యాయతీర్పులో తన ప్రమేయాన్ని కలిగి యుండదు.

☐ **"ఎన్నటికీ అలా అనరాదు"** పౌలు స్వభావపూరితముగా తప్పుడు మాటలను ఖండించుట. (వ. 13, 3:4, 6, 31; 6:2, 15, 9:14; 11:1, 11; గల. 2:17; 3:21).

☐ **"దీనికి బదులుగా"** పౌలు రోమా పత్రికలో ఉపయోగించిన సాహిత్య విధానము తన ఆలోచనలను చెప్పుటకు బలమైన విభేధాలను ఉపయోగించెను. (3:4, 6, 31; 6:2, 15; 7:13; 9:14; 11:1, 11).

☐ **"నేను"** ఈ సందర్భములో వ. 7-25ల మధ్య తనను గూర్చి చెప్పే సర్వనామములు "నేను" "నా యొక్క" "నాకు" "నన్ను" అను మాటలు మీ బైబిల్‌లో ఎన్ని పర్యాయములు వాడబడిందో గుర్తించండి. మీరు ఆశ్చర్యపోతారు. సుమారు 40 పర్యాయములు కన్నా ఎక్కువ వాడబడినది.

☐ **"ధర్మశ్శాస్త్రము వలననే గానీ పాపమనగా ఎట్టిదో నాకు తెలియదు",** వ్యక్తిగత పాపమును చూపుటకు మోషే ధర్మశాస్త్రము అద్దము వలె పనిచేస్తుందను అంశమును వ్యక్తపరచుటకు ఇది ఒక మూల భాగము. (3:20; 4:65? 5:20? గల. 3:14-29 ముఖ్యముగా వ. 24) ధర్మశాస్త్రము నుండి ఒక పర్యాయము తప్పుటయనగా ఒక పర్యాయము ఒడంబడికను మీరుటయని భావము, గనుక దాని ఫలితాన్ని అనుభవించవలెను. (వ. 10 మరియు యాకోబు 2:10 చూడుము).

☐ **"ధర్మశాస్త్రము చెప్పని యెడల"** ఇది రెండవ తరగతి షరతునకు చెందిన వాక్యము. దీని భావము "సత్యమునకు వ్యతిరేఖముగా" పౌలు నిరూపించబడిన నేరస్తుడు. రోమా పత్రికలో వ్యాకరఫముతో కూడిన ఉదాహరణ ఇది ఒక్కటి మాత్రమే. పౌలు ఈ పద్ధతిని గల. 1:10; 3:21లోను, అలాగుననే I కొరి. 2:8; 5:10; 11:31; మరియు 2 కొరి, 12:11లోను ఉపయోగించెను.

☐ **"నీ పొరుగువానిని ఆశింపవద్దు"** ఇది పది ఆజ్ఞలలో చివరి ఆజ్ఞను ఉదాహరించుట. (నిర్గ. 20:17; ద్వితి. 5:21). ఈ చివరి ఆజ్ఞ మనిషి సరియైన ప్రవర్తనను చూపిస్తుంది. ఇది మిగిలిన తొమ్మిది ఆజ్ఞల సారమే. (మత్త 5-7) ధర్మశాస్త్రమును సాధారణంగా "పది ఆజ్ఞలు"' అని సంభోధించబడింది. (వ. 8, 9, 11, 12, 13 చూడుము).

"ఆశింపవద్దు" అను మాటకు భావము "ఒక వ్యక్తి హృదయాన్ని తనది కానిదానిపై నిలుపుట" లేదా "బలముగా

తనది కాని దానిని కోరుకొనుట" దేవుడు సృష్టి ద్వారా మానవునికి (పతనమైన, రక్షణపొందిన) అనేకమైన మంచివాటిని ఇచ్చి యున్నాడు, అయితే మానవుడు దేవుడు ఇచ్చిన హద్దులు దాటి మరి ఎక్కువ బహుమానాలను పొందాలని కోరుకున్నాడు. "ఏ విధంగానైనను నేను అనేకము కలిగి యుండాలి" అనునది మానవుని గురియై యున్నది! వ్యక్తిగతంగా కలిగి యుండాలనునది భయంకరమైన క్రూరత్వము.

**ప్రత్యేకాంశము చూడుము. నిర్గ. 20:17ను గూర్చి 13:8-9లో ఉన్న గుర్తులను చూడుము.**

| | | |
|---|---|---|
| **7:8** | **ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి** | **"పాపమును హేదువుగా చేసుకొని"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"పాపమును హేదువుగా చేసుకొని"** |
| | **టి.ఆర్.వి.** | **"పాపమును హేదువుగా చేసుకొని"** |
| | **జె.బి.** | **"పాపమును హేదువుగా చేసుకొని"** |

ఇది మిలటరీ వారు కార్యనిర్వహణకు ఆధారముగా ఉపయోగించు పదము. (వ. 8,11 చూడుము) ఈ సందర్భములో వ్యక్తిగతంగా తన కొరకు వాడుకొన్నాడు. (వ. 9,11). పాపమనునది మిలటరీ కార్యక్రమముల స్వభావము గలదిగా వర్ణింపబడినది. (వ. 11) ఒక మిలటరీ అధికారి చేత నడిపింపబడినపట్లు, (వ. 11, 17; 6:12, 14, 16) వాడబడినది.

☐ **"ధర్మ శాస్త్రము లేనపుడు పాపము మృతము"** పాపము దేవుని మీద తిరుగుబాటు, (రోమా 4:15; 5:13; I కొరి. 15:56). ఈ వాక్యములో క్రియాపదము లేదు; ఒక క్రియా పదమును చేర్చాలి. ఒకవేళ 'ప్రజెంట్ టెన్స్' చేర్చిన యెడల ఇది సార్వత్రిక నియమాన్ని సూచిస్తుంది. ఒకవేళ ఎవరైనా దీనికి 'అవోరిస్ట్ టెన్స్' కలిపితే ఇది ప్రత్యేకముగా పౌలు యొక్క జీవితాన్ని జ్ఞాపకం చేస్తుంది.

**7:9 "ఒకప్పుడు ధర్మశాస్త్రము లేకుండా జీవించుచుంటిని"** ఇది పౌలును రెండు విధములుగా జ్ఞాపకం చేస్తుంది. (1) అతని అజ్ఞాన కాలంలోని బాల్యదశ లేక (2) సత్యము అతని హృదయంలో ప్రవేశింపకముందు ధృఢమైన సమర్పణ కలిగిన పరిసయ్యుడిగా (అ॥కా. 23:1; ఫిలి. 3:6; 2 తిమో. 1:3), మొదటిది జీవిత వృత్తాంతానుసరించి 7వ అధ్యాయాన్ని వ్యాఖ్యానించుట, రెండవది ఒక రాయబారిగా 7వ అధ్యాయాన్ని వ్యాఖ్యానించుట.

☐ **"ఆజ్ఞ వచ్చిప్పుడు పాపమునకు లేకుండా జీవించుచుంటిని"** మానవుని తిరుగుబాటు ఆత్మ నిషేదాజ్ఞల వలన బలపర్చబడినది. దేవుని ధర్మశాస్త్రములోని "చేయవద్దు" అను ఆజ్ఞలు.

పతనమైన మానవాళి యొక్క వ్యక్తిగత అహంకారాన్ని అదిమి పెట్టింది. (ఆది 2:16-17; 3:1-6) పాపము 5:21లోను మరియు 7:8, 11, 17, 20 లో ఏ విధంగా వర్ణింపబడుతూ వచ్చిందో గమనించండి.

**7:10 "అప్పుడు జీవార్థమైన ఈ ఆజ్ఞ మరణార్థమైనట్లు నాకు కనబడెను"** ఇది లేవీ. 18:5 లో ఉన్న వాగ్ధానానికి సంబంధించినవారై యుండవచ్చును లేదా కనీసం రోమా. 2:13 కు సంబంధించినదై యుండవచ్చును. ధర్మ శాస్త్రము ఏది నెరవేర్చలేదో దానిని వాగ్ధానము చేసింది, దానికి కారణం అది పాపమై యుండినందున కాదు గానీ మానవులు బలహీనులు మరియు తిరుగుబాటు ధోరణి కలిగిన వారైనందున ధర్మశాస్త్రము మరణార్థమైనది. (గల. 3:13; ఎఫే. 2:15. కొల. 2:14).

**7:11 "నన్ను మోసపుచ్చి, దానిచేత నన్ను చంపెను"** ఇవి రెండునూ (అవోరిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్ వెర్బ్స్) అనిశ్చితమైన క్రియారూపకాలను సూచించే క్రియలు. "మోసపుచ్చెను" అనుమాట సెప్టుజింటులో ఆది. 3 హవ్వకు వాడబడింది. పౌలు ఈ పదాన్ని అనేక పర్యాయాలు వాడియున్నాడు. (రోమా. 16:18 I కొరి. 3:18; II కొరి. 11:3; II థెస్స. 2:3; I తిమో. 2:14). ఆదాము, హవ్వల సమస్య కూడా "ఆశించుట" యైయున్నది. (II కొరి. 11:3; I తిమో. 2:14). దేవుని ఆజ్ఞను మీరుట ద్వారా ఆదాము, హవ్వల ఆత్మ సంబంధముగా మరణించారు మరియు పౌలు, మానవాళి అంతయు మరణించారు. (1:18 - 3:20)

**7:12.** ఇది దేవుని ధర్మశాస్త్రము యొక్క గొప్పతనమును పౌలు స్థిరపర్చుకున్నాడు. ఇది సమస్యే కాదు. పౌలు 6వ

అధ్యాయంలో పాపమునకు 7వ అధ్యాయంలోని ధర్మశాస్త్రానికి పోలిక చేసి చూపించుట రోమా సంఘములో ధర్మ శాస్త్రోపదేశకులైన విశ్వాసులను నిరుత్సాహపర్చి ఉంటుంది. (14:1-15 : 13 లోని బలహీనులు).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము: 7-13.**

అయితే ఉత్తమమైనది నాకు మరణకరమాయెనా? అలా ఎన్నటికీ కాదు! అయితే పాపము ఉత్తమమైన దాని మూలముగా నాకు మరణము కలుగజేయును, పాపము పాపమైనట్టు కనబడు నిమిత్తము, అనగా పాపము ఆజ్ఞ మూలముగా అత్యధిక పాపమగు నిమిత్తము, అది నాకు మరణకరమాయెను.

**7:13 "పాపము, పాపమైనట్లు అగుపడు నిమిత్తము, ... అత్యధిక పాపమగు నిమిత్తము"**

**ఎన్.కె.జె.వి. "పాపము, పాపమైనట్లు అగుపడు నిమిత్తము ... అత్యధిక పాపమగు నిమిత్తము"**

**ఎన్.ఆర్.ఎన్.వి. "పాపము దాని స్వరూపములో పాపమైనట్టు అగుపడు నిమిత్తము పాపముగా ప్రత్యక్షమాయెను"**

**జె.బి. "పాపము, దాని నిజ స్వరూపము అగుపడు నిమిత్తము ... దాని పాపపు బలమును ప్రదర్శించుటకు శక్తి గలదిగా ఉన్నది.**

పాపము యొక్క దుష్ట స్వభావము మోషే ధర్మశాస్త్రము వలె మంచిదైనట్టియు, సంపూర్ణమైనట్టియు, దైవ సంబంధమైనట్టిదిగా అగుపర్చుకొనుట కనబడుచున్నది. (కీర్త, 19, 119) మరియు నింద మరియు మరణముగా రూపము దాల్చెను. (ఎఫే. 2:15; కోలో. 2:14) పతనమైన మానవుడు దేవుడు నియమించిన కట్టడాలను దాటి దేవుని బహుమానము పొందియున్నాడు.

రెండు 'హీనా' (ఉద్దేశములను) వాక్యములను చూడుము.

"అత్యధిక పాపమాయెను" ప్రత్యేకాంశము చూడుము : పౌలు 1:30 లో 'హూపర్' మిశ్రమ పదాల వాడకం.

ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము : 7:14-20.

14. ధర్మ శాస్త్రము ఆత్మ సంబంధమైనదని యెరుగుదుము, అయితే నేను శరీర సంబంధినై పాపమునకు అమ్మబడి యున్నాను. 15. నేను చేయునది నేనెరుగను. నేను చేయ నిశ్చయించునది చేయక ద్వేషించునదియే చేయుచున్నాను. 16. అయితే ఇచ్ఛయింపనిది నేను చేసిన యెడల ధర్మశాస్త్రము శ్రేష్ఠమైనదని నేను ఒప్పుకొనుచున్నాను. 17. కావున ఇప్పుడు దానిని చేయునది నా యందు నివసించు పాపమే గాని నేను కాదు. 18. నేనెరుగుదును నా యందు మంచిదేదియు నివసింపదని, అనగా నా శరీరమందు మేలు చేయవలెనని కోరిక కలుగుచున్నది గానీ, దానిని చేయుట నాకు కలుగుట లేదు. 19. నేను చేయగోరు మేలు చేయక నేను చేయగోరని కీడు చేయుచున్నాను. 20. నేను కోరని దానిని చేసిన యెడల, దానిని చేయునది నా యందు నివసించు పాపమే గానీ యికను నేను కాదు.

**7:14 "ధర్మశాస్త్రము ఆత్మ సంబంధమైనది దేవుని ధర్మశాస్త్రము మంచిది, అది ఒక సమస్య కాదు. (వ.12-16)**

"పౌలు ఈ వాక్యమును (1) భౌతికమైన శరీరమనియు (1:3; 2:28; 4:1; 9;3,5) మరియు (2) వ్యతిరేఖ ఉద్దేశ్యముతో ఆదాములో పతనమైన మానవ స్వరూపము అనుభవము వచ్చునట్లు ఉపయోగించాడు. (వ.5). ఇక్కడ దేనిని సూచిస్తుంది. అనునది అస్పష్టము.

**"పాపమునకు అమ్మబడి యున్నాను"** ఈ వాక్యము సంపూర్ణ అకర్మణి క్రియా రూపములో ఉన్నది. దీని భావము నేను పాపమునకు అమ్మబడితిని, అమ్మబడిన స్థితిలోనే యున్నాను". ఇక్కడ పాపము మరలా బానిసకు యజమాని, సొంతదారుడుగా వర్ణింపబడింది. 'పాసీవ్ వాయిస్' యొక్క కర్త ఎవరనునది అస్పష్టం. ఇది సాతానును,

పాపమును, పౌలును లేదా దేవుని సూచించవచ్చును.

పాత నిబంధన గ్రంథములో మానవులను దేవుడు తన యొద్దకు తిరిగి లాగుకొనుటకు "వియోగించుట" లేదా "విడుదల చేయుట" (ఇతర పర్యాయ పదాలు) అను మాటలు వాడబడినవి. దీని అసలు భావము "మరలా కొనుట" లేదా 'తగిన ధనము ఇచ్చి విడిపించుకొనుట' (మరియు దాని పర్యాయ పదములు 3:24లో ప్రత్యేకాంశము చూడుము). ఇక్కడ వాడబడిన వ్యతిరేఖ తలంపును గూర్చిన వాక్యము .... చేతులలోకి అమ్మబడును. (న్యాయ. 4:2; 10:7; I సమూ. 12:9).

7:15-24. దేవుని పిల్లలు దేవుని స్వరూపమును కలిగి వున్నారు. (2. పే. 1:4 చూడుము), మరియు పతనమైన స్వభావమును కూడ కలిగి యున్నారు. (గల. 5:17 చూడుము). జరిగినదేమనగా, పాపము నిష్ఫలమైనది. (రోమా 6:6 చూడుము, అయితే మానవుని స్వానుభవము 7వ అధ్యాయము నుండి కనిపిస్తుంది. ప్రతి మానవుని హృదయములోను తెలుపు మరియు నలుపు రంగుల కుక్కలు ఉన్నవని యూదులు చెప్పుదురు. అతడు దేనిని శ్రద్ధగా పోషిస్తాడో అదిబలమైనదిగా ఉంటుంది.

నేను దీనిని చదువుతూ ఉండినప్పుడు పౌలు తన హృదయంలోని రెండు లక్షణాల మధ్య జరుగుచుండిన అనుదిన పోరాటమును వివరించుట నేను ఆస్వదించుచున్నాను. విశ్వాసులు తమ చెడిపోయిన స్వభావము నుండి విడిపింపబడిరి, దేవుడు దానికి సహాయము చేసాడు, కానీ మనము దానిలో చిక్కుకొనిపోతూనే ఉన్నాము. రక్షణ పొందిన తరువాత ఘోరమైన ఆత్మీయ పోరాటము మొదలౌతుందనునది తరచుగా ఆశ్చర్యాన్ని కలిగించే సత్యము. విశ్వాసములో ఎదుగుటయనగా ఉద్వేగముతో కూడిన, త్రియేక దేవునితోటి అనుదిన సహవాసము మరియు పాపముతో అనుదిన పోరాటము.

**7:16,20 "అయితే"** ఈ రెండునూ మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు. ఇవి రచయిత ఉద్దేశ్యం ప్రకారం సత్యము అని తలంచబడినవి లేదా అతని రచనా సౌకర్యం నిమిత్తం చెప్పబడినది.

**7:18 "నేనెరుగుదును నా యందు మంచిదేదియు నివసింపదని, అనగా, నా శరీరమందు"** భౌతికమైన శరీరము పాప సంబంధమైనదని పౌలు చెప్పుటలేదు గానీ శరీరము పతనమైన స్వరూపానికి, ఆత్మకు మధ్య జరిగే పోరాటానికి నిలయం అని చెప్పుచున్నాడు. గ్రీకుల ఉద్దేశ్యం ప్రకారం శరీరం దానిలోని వాటన్నితో కూడా పాపభరితమైనది. ఇది రెండు తలంపులతో కూడిన తప్పుడు బోధయైన "గోస్టిసిజమ్" గా వ్యాపించినది. (ఎఫెసీ పత్రిక, కొలస్సీ పత్రిక మరియు I యోహాను). గ్రీకులు ఆత్మ సంబంధమైన సమస్యలను గూర్చి శరీరాన్ని నిందించుటకు ప్రేరేపించబడిరి, పౌలు ఈ సందర్భములో ఆత్మీయ పోరాటాన్ని గూర్చి మాట్లాడుటలేదు. అతడు పాపమును వర్ణించాడు, మరియు దేవుని ధర్మశాస్త్రమునకు వ్యతిరేఖముగా మానవుని తిరుగుబాటును, మానవ స్వభావాన్ని పాపము జయించుటకు ఒక అవకాశముగా ఉపయోగించాడు. పౌలు రచనలలో శరీరము అనగా (1) నీతి విషయంలో తటస్థముగా ఉండిన భౌతికమైన శరీరము (1:3; 2:28; 4:1; 9:3, 5 చూడుము) మరియు (2) ఆదాము నుండి సంక్రమించిన పతనమైన పాప స్వభావము. (వ.5).

**7:20 "నా యందు నివసించు పాపము"** రోమా పత్రికలో మానవాళి యొక్క పాపము స్పష్టముగా వివరించబడుట ఆసక్తికరమైన విషయము, అయితే 16:20 వరకూ సాతానును గూర్చిన ప్రస్తావన కనబడదు. పాప సంబంధమైన సమస్యల విషయంలో మానవుల సాతానును నిందించకూడదు. మనకు అవకాశమున్నది. పాపము రాజుగాను, క్రూరశాసనుడు గాను, బానిసల సొంతదారుగుడానూ వర్ణింపబడి యున్నాడు. అది మనలను దేవుని నుండి వేరుగా స్వతంత్రులుగా ఉండునట్లును, స్వతంత్రముగా ప్రవర్తించునట్లు మనలను ప్రేరేపించును, మనలను బంధించును. పౌలు పాపమును వివరించు విధానము మానవుని వ్యక్తిగత ఇచ్ఛకు. ముడివేయును ఆది. 4:7ను జ్ఞాపకం చేస్తుంది.

పౌలు "నివసముండుట" అను పదము ఈ అధ్యాయములో అనేక పర్యాయములు ఉపయోగించాడు. (వ. 17, 18, 20 చూడుము). రక్షణ కార్యము నొద్ద పాపమును నాశనము చేయుట గానీ, తీసివేయుటగానీ చేయలేదు గానీ నిష్ఫలమైనదిగా చేసాడు. అది నిత్యము శక్తిహీనమైనదిగా ఉండుట మనము మనలో నివసించు ఆత్మకు సహకరించుదానిపై ఆధారపడి ఉంటుంది. (8:9, 11 చూడుము) విశ్వాసులు వ్యక్తిగత పాపముతోను, సాతాను మరియు దెయ్యములు కల్పించు

పాపముతోను పోరాడుటకు అవసరమైన శక్తిని దేవుడు విశ్వాసులకు అనుగ్రహించాడు. అదేదనగా పరిశుద్ధాత్మ యొక్క శక్తి మరియు ప్రసన్నత, మనము దేవుడు ఉచితముగా యిచ్చు బహుమానమును అంగీకరించునట్లు ఆయన ఇచ్చు పరిశుద్ధాత్మ కాపుదలను కూడా అంగీకరించవలెను. రక్షణ మరియు క్రైస్తవ జీవితమునునవి వారి అనుదిన జీవితంలో ఆరంభమై ముగిసిపోయే అనుదిన తీర్మానములు. మనకు అవసరమైనవన్నియు ఆయన మనకనుగ్రహించాడు: ఆత్మ (రోమా. 8) ఆత్మీయ ఆయుధము (ఎఫె, 6:11) ప్రత్యేకత (ఎఫే. 6:17) మరియు ప్రార్ధన (ఎఫే. 6:18).

యుద్ధము భయంకరమైనది (రోమా 7) కానీ జయం దొరికింది.(రోమా).

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము 7:21-25.**

21. కాబట్టి మేలు చేయగోరు నాకు కీడు చేయుట కలుగుచున్నదను నియమము నాకు కనబడుచున్నది. 22. అంతరంగ పురుషుని బట్టి దేవుని శాస్త్రము నందు నేను ఆనందించుచున్నాను. 23. గానీ వేరొక నియమము నా అంతరంగములో ఉన్నట్లు నాకు కనబడుతున్నది. అది నా మనసునందున్న ధర్మశాస్త్రముతో పోరాడుచూ నా అవయవములలోనున్న పాప నియమమునకు నన్ను చెరపట్టి లోబరచుకొనుచున్నది. 24. అయ్యో నేనెంత దౌర్భాగ్యుడను! ఇట్టి మరణమునకు లోనగు శరీరము నుండి నన్నెవడు విడిపంచను ? 25. మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. కాగా మనస్సు విషయంలో నేను దైవ నియమమునకును, శరీరము విషయంలో పాప నియమమునకును దాసుడనై యున్నాను.

**7:22 "దేవుని ధర్మశాస్త్రము"** యూదులకు ఇది మోషే ధర్మశాస్త్రము, యూదేతరులకు ఇది (1) స్వభావమును గూర్చిన సాక్ష్యము (రోమా. 1:19-20; కీర్త. 19:1-6) (2) అంతరంగ నీతి మయమైన మనస్సు (రోమా. 2:14-15); మరియు (3) సామాజిక విలువలు మరియు అలవాట్లు.

**ఎన్.ఎ.ఎన్.బి.** "అంతరంగ పురుషునిలో"

**ఎన్.కె.జె.వి.** "అంతరంగ పురుషుని బట్టి"

**ఎన్.ఆర్.ఎన్.వి., ఎన్.జె.బి.** "నా అంతరంగ పురుషుని యందు"

**టి.ఇ.వి.** "నా అంతరంగ పురుషుడు"

పౌలు 2. కొరి. 4:16 బాహ్య పురుషునికి (శరీర సంబంధమైన) అంతరంగ పురుషునికి (ఆత్మ సంబంధమైన) మధ్య విబేధాన్ని చూపిస్తున్నాడు. ఈ సందర్భములో ఈ వాక్యము పౌలు జీవితములోని ఆ స్థితిని లేదా దేవుని చిత్తాన్ని మరియు ధర్మశాస్త్రాన్ని రూఢీ పర్చుకున్న రక్షణ పొందిన మానవాళిని సూచిస్తుంది.

1. "ధర్మ శాస్త్రము ఆత్మ సంబంధమైనది." 7:14
2. "నేను చేయ నిశ్చయించునది." 7:15
3. "ధర్మశాస్త్రము శ్రేష్టమైనదని నేను ఒప్పుకొనుచున్నాను." 7:16
4. "కోరిక నాకు కలుగుచున్నది" 7:18
5. "నేను చేయగోరు మేలు" 7:19
6. "చేయగోరని కీడు చేయుచున్నాను." 7:19
7. "నేను చేయగోరని దానిని చేయుచున్నాను." 7:20
8. "మేలు చేయగోరు నాకు", 7:21
9. "ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను", 7:22

10. “నా మనస్సునందున్న ధర్మశాస్త్రము”, 7:23

11. “నేను నా మనస్సుతో దేవుని ధర్మ శాస్త్రమును సేవించుచున్నాను.” 7:25

7వ అధ్యాయము దేవునిని గూర్చిన జ్ఞానము మరియు ఆయన వాక్యము మాత్రమే సరిపోదు అని చెప్పుచున్నది. విశ్వాసులకు ఆత్మ అవసరమై యున్నది.

7:23 6:2;8:2 మరియు 7:23 ల మధ్య నిజంగా భేదమున్నది. ఈ వచనము పౌలు ధర్మశాస్త్రము (నోమోస్) ను (1) పాప నియమమును (వ. 21, 25 చూడుము) మరియు (2) దేవుని నియమమును (ధర్మశాస్త్రమును) సూచించుటకు వాడెను (వ.22, 25). దీనికి పూర్వము వ. 4, 5, 6, 7, 9 లో ఈ మాటను పాత నిబంధనకు వాడెను. పౌలు క్రమపద్ధతిలో వేదాంత స్థాఇత్యము తెలిసిన వాడు కాడు. ధర్మశాస్త్రము అర్థం చేసుకొను విషయంలో పౌలు సమస్యలను ఎదుర్కొన్నాడు. ఒక విధంగా ఇది దేవుని ప్రత్యక్షత, మానవాళిని దేవుని ఉన్నతమైన బహుమతి, మరొక విధంగా ఇది పాపమగా వివరించబడినది. మరియు పతనమైన మానవుడు పాటించలేని హద్దులు నియమించుట. ఈ హద్దులనేది పాత నిబంధన ప్రత్యక్షత మాత్రమే కాదు గానీ సమస్త విలువలతో కూడిన మార్గదర్శకాలు: సాధారణ ప్రత్యక్షత (కీర్త. 19,.. రోమా. 1:18 - 3:31) చూడుము) లేదా సామాజిక అలవాట్లు మరియు విలువలు. మానవులు తమ జీవితాన్ని పూర్తిగా తమ స్వాధీనములో ఉంచుకొనవలెనని తలంచే తిరుగుబాటు స్వభావము.

7:24 రక్షింపబడిన ఒక వ్యక్తి చెప్పవలసిన మాటేనా ఇది ? కొంతమంది కాదు అంటారు, మరియు గనుక ఈ అధ్యాయము నీతి విలువలు, మతమును సూచిస్తుంది కానీ విమోచించపబడని వ్యక్తులు, ఇతరులు ఔను అంటారు. ఇది సువార్త సంబంధమైన ఉద్రేకము, విశ్వాసుల జీవితాలలో జరిగినది, ఇంకనూ జరగనిది. రాబోవు కాలంలో నెరవేరవలసినవి ఇంకనూ తెలియపర్చబడలేదు. పరిపక్వము చెందిన విశ్వాసులు ఈ వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా గ్రహించుదురు. నెరవేరవలసినవి ఇంకనూ తెలియజర్చబడలేదు. పరిపక్వము చెందిన విశ్వాసులు ఈ వ్యత్యాసాన్ని క్షుణ్ణంగా గ్రహించుదురు.

**ఎన్.ఎ.ఎన్.బి. “ఈ మరణము యొక్క శరీరము”**

**ఎన్.కె.జె.వి., ఎన్.ఆర్.ఎన్.వి. “మరణమగు ఈ శరీరము”**

**టి.ఇ.వి. “నన్ను మరణమునకు నడిపించు ఈ శరీరము”**

**ఎన్.జె.బి. “మరణమునకు లోనగు ఈ శరీరము”**

భౌతికమైన శరీరములో పాపము లేదు, అవి పాప భరితమైనవి కావు. ఈ భూగోళము మీద జీవించుటకునూ, దేవుని సహవాసము కలిగి ఉండుటకును ఆయన ద్వారా సృష్టింపబడినవి. అవి చాలా మంచివిగా సృష్టింపబడినవి. (ఆది. 1:31) అయితే ఆది. మానవాళిని మార్చేసింది, దేవుని ఉద్దేశ్యాన్ని మార్చేసింది. ఇది దేవుడు కోరుకొనిన విధంగా ఉండిన ప్రపంచము కాదు, మనము దేవుని కోరిక చొప్పున ఉండిన ప్రజలము కాదు. పాపము సమూలముగా సృష్టిని ప్రభావితం చేసింది. మంచిదైన దానిని పాపము తీసివేసి పాప భరితమైన స్వచిత్తములోనికి మార్చి వేసింది. శరీరము, మనస్సు పాపమునకు శోధనకు యుద్ధవేదిక అయ్యింది. పౌలు యుద్ధాన్ని గూర్చి తలంచుచున్నాడు. అతడు, నూతన యుగాన్ని శరీరాన్ని మరియు దేవునితో నూతన సహవాసమును ఎదురు చూచుచున్నాడు. (8:23 చూడుము).

7:25. ఇది ఒక సారాంశము మరియు రోమా 8-వ అధ్యాయం ఉన్నతమైన సథలానికి మారుట అయినప్పటికినీ 8వ అధ్యాయములో కూడా ఈ ఉద్దేశ్యాన్ని చూడగలము. (వ.5-11).

వ్యాఖ్యానకర్తలకు పౌలు ఎవరిని గూర్చి మాట్లాడుచున్నాడు అను ప్రశ్న వారి మనసులలో తిరుగులాడుచున్నది.

1. అతనిని గూర్చియు, యూదామతముతో అతని అనుభవమును గూర్చియు మాటలాడుచున్నది.
2. క్రైస్తవులందరినీ గూర్చియు మాట్లాడుచున్నాడు.
3. మానవాళికి ఉదాహరణగా ఆదామును గూర్చి మాటలాడుచున్నాడు.

4. ఇశ్రాయేలీయులను గూర్చియు, వారి ధర్మ శాస్త్ర సంబంధమైన జ్ఞానమును గూర్చియు, అయితే వారు దానికి విధేయత చూపలేదు.

వ్యక్తిగతముగా నేను 1 (వ.7-13, 25) మరియు 2 (వ. 14-25)ను జతచేసితిని.

**రోమా 7:7-25ను గురించిన కాలానుగుణ ఆలోచనలు.**

7 లోని యాతన, వేదన సమాంతరము చేయబడినది మరియు 8వ అధ్యాయములలోని మహిమను దాటి పోయింది!

"దేవునికి కృతజ్ఞతాస్తుతులు" ఈ క్రింది ప్రత్యేకాంశమును చూడుము.

**ప్రత్యేకాంశము దేవునికి పౌలు యొక్క స్తుతి, ప్రార్ధన మరియు కృతజ్ఞతా స్తుతులు**

పౌలు స్తుతించే గుణము కలిగిన వ్యక్తి. అతనికి పాత నిబంధన తెలియును. కీర్తన కారుని యొక్క 4 భాగములు (అనగా పుస్తకములు) స్తుతులతో ముగించబడియున్నది. (కీర్త 41.13; 72:19; 89:52; 106:48). వివిధ పద్ధతులలో అతడు దేవుని స్తుతిస్తూ ఘనపరుస్తూ ఉన్నాడు.

1. అతని పత్రికలలో ప్రారంభ పేరాగ్రాఫ్‌లు.

ఎ. ఆరంభ ఆశీర్వచనములు లేదా శుభములు (రోమా. 1:7: II కొరి. 1:3; 2 కొరి. 1:2)

బి. ఆరంభ దీవెనలు (యూలోగీటోస్ 2. కొరి. 1:3-4; ఎషే. 1:3-14 చూడుము)

2. స్తుతులతో ముగించుట

ఎ. రోమా 1:25; 9:5

బి. 2.కొరి. 11:31

3. ఆశీర్వచనములు (వివరణ ఇచ్చుట ద్వారా) (1) డాక్సా (అనగా "మహిమ" మరియు (2) "యుగయుగములకు"

ఎ. రోమా. 11:36? 16:25-27

బి. ఎఫే. 3:20-21

సి. ఫిలి. 4:20

డి. 1. తిమో 1:17

ఇ. 2. తిమో. 4:18

4. కృతజ్ఞతలు చెల్లించుట (అనగా యుకరిస్టియో)

ఎ. పత్రిక ఆరంభములు (రోమా. 1:8; 1 కొరి. 1:4; 2. కొరి. 1:11 ఎఫే. 1:16; ఫిలి. 1:3, 12; 1 థెస్స. 1:2; 2 థెస్స. 1:3; ఫిలోమోను వ.4; I తిమో. 1:3 చూడుము)

బి. కృతజ్ఞతలు తెల్పుటకు పిలుపు (ఎఫే. 5:4, 20; ఫిలి. 4:6; కొలో. 3:15; 17; 4:2; 1 థెస్స. 5:18)

5. కృతజ్ఞతా స్తుతులతో ముగించుట.

ఎ. రోమా. 6:17; 7:25

బి. 1 కొరి. 15:57

సి. 2 కొరి 2:14; 8:16; 9:15

డి. 1 థెస్స. 2:13

ఇ. 2 థెస్స. 2:13

6. ముగింపు ఆశీర్వచనములు

ఎ. రోమా. 16:20, 24 (?)

బి. 1 కొరి. 16:23-24

సి. 2. కొరి. 13:14

డి. గల. 6:18

ఇ. ఎఫే. 6:24

పౌలుకు దేవుగు వేదాంతపరంగాను, అనుభవపూర్వకముగానూ తెలియును. అతని రచనలు ప్రార్ధనతోను, స్తుతులతోను ఆరంభిస్తాడు. మధ్యలో స్తుతులు, కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తాడు. అతని రచనలలోని అంత్య భాగములో అతడెప్పుడునూ ప్రార్థించుట, స్తుతించుట మరియు కృతజ్ఞతలు చెల్లిస్తాడు. పౌలు రచనలు ప్రార్ధన, స్తుతి, కృతజ్ఞతలతో నిండి ఉంటాయి. అతనికి దేవునిని గూర్చియు తెలియును, అతనిని గూర్చియు తెలియును మరియు సువార్తను గూర్చి తెలియును.

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని, దీని భావము మీ తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగి వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ ఈ తర్జుమాలో ముఖ్యులు. ఇతరులు మిమ్ములను విమర్శించే అవకాశము ఇవ్వకూడదు.

ఈ పుస్తకంలోని ఈ భాగములో ఉన్న ముఖ్యాంశములను గూర్చి ఆలోచింపచేయుటకు చర్చించుకొను ప్రశ్నలు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గానీ, ఇవే ఆలోచనలు కావు.

1. 6వ అధ్యాయం ఎలా 7వ అధ్యాయానికి సంబంధించినదై యున్నది.

2. పాత నిబంధన ధర్మశాస్త్రము క్రొత్త నిబంధన క్రైస్తవులకు ఎలా సంబంధించినదై యున్నది. (2. కొరి. 3:1-11; హెబ్రీ 8:7, 13).

3. మన ప్రాచీన జీవితానికి, మనకు గల సంబంధమును వివరించుటకు 6,7 అధ్యాయాలలో ఉపయోగించిన రెండు ఉదాహరణలేవి?

4. క్రైస్తవుడు ఎలా మోషే ధర్మ శాస్త్రముతో సంబంధమును కలిగి యున్నాడు.

5. రోమా 7:7-25 లో ఉపయోగించిన రెండు సిద్ధాంతములు, జీవిత వృత్తాంతమును గూర్చిన సిద్ధాంతము మరియు రాయబారిగా మాట్లాడే సిద్ధాంతము, మీ సొంతమాటలలో వివరింపుము.

6. రోమా 7 అధ్యాయములో తప్పిపోయిన వ్యక్తిని గూర్చి మాట్లాడుచున్నాడా లేక పరిపక్వము పొందని విశ్వాసిని గూర్చి మాట్లాడుచున్నాడా? లేక విశ్వాసిని గూర్చి మాట్లాడుచున్నాడా?

## రోమా పత్రిక - 8

| ఆధునిక తర్జుమా పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్. 4** | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| ఆత్మలో జీవించుట | అంతరంగములోని పాపము నుండి విడుదల | దేవుని రక్షణ కార్యము | ఆత్మలోనే జీవించుట | ఆత్మీయ జీవితము |
| 8:1-11 | 8:1-11 | 8:1-4 | 8:1-8 | 8:1-4 |
| | | శరీర సంబంధమైన, ఆత్మ సంబంధమైన జీవితము | | |
| | | 8:5-8 | | 8:5-11 |
| | | 8:9-11 | 8:9-11 | |
| | | ఆత్మ మరియు దత్త స్వీకారము | | |
| 8:12-17 | 8:12-17 | 8:12-17 | 8:12-17 | 8:12-13 |
| | | | | దేవుని కుమారులు |
| | | | | 8:14-17 |
| ఆయనకు చెందవలసిన మహిమ | శ్రమల నుండి మహిమకు | నెరవేర్పును గూర్చిన నిరీక్షణ | భవిష్యత్తులో కలుగబోవు మహిమ | కలుగబోవు మహిమ మన గమ్యముగా |
| 8:18-25 | 8:18-30 | 8:18-25 | 8:18-25 | 8:18-25 |
| | | మానవ బలహీనత స్థిర పర్చబడినది | | |
| 8:26-30 | | 8:26-27 | 8:26-27 | 8:26-27 |
| | | | | తన మహిమను మనకు పంచి ఇచ్చుటకు మనలను పిలిచి యున్నాడు. |
| | | 8:28-30 | 8:28-30 | 8:28-30 |
| దేవుని ప్రేమ | దేవుని శాశ్వతమై ప్రేమ | దేవుని ప్రేమలో మన నమ్మకము | యేసుక్రీస్తులో దేవుని ప్రేమ | దేవుని ప్రేమను గూర్చిన గీతము |
| 8:31-39 | 8:31-39 | 8:31-39 | 8:31-39 | 8:31-34 |
| | | | | 8:35-37 |
| | | | | 8:38-39 |

పఠనా చక్రము మూడు (పే. viii చూడుము)

పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట..

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము నీ స్వంత బైబిలు తర్జుమాకు నీవే భ్యాద్యుడవు. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించుటకు వ్యాఖ్యాన కర్తకు అవకాశమివ్వకూడదు.

ఒకే ప్రయత్నములో అధ్యాయము అంతయు చదువుము. అందలి విషయాలను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పై 5 తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగములు విభజించుట ప్రేరేపింపబడినదికాదు గానీ, తర్జుమాకు కేంద్రమైన అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయము కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ
3. మూడవ పేరాగ్రాఫ
4. మొదలగునవి.

**కాలానుగుణ ఆలోచనలు:**

**ఎ.** ఈ అధ్యాయము 1:18లో ఆరంభమైన తర్క వాదమునకు ముగింపు. ఇది "దండనావిది లేదు" (న్యాయపరమైన స్థితి) అనుదానితో ఆరంభమై "దూరసులము కాదు" (వ్యక్తిగత సహవాసము)తో ముగియును. వేదాంత పరంగా ఇది నీతి-మత్వము నుండి పవిత్రీకరణము ద్వారా మహిమ-పరచబడు స్థితి వరకు వెళుతుంది. (వ. 29-30 చూడుము).

**బి.** విశ్వాసులకు దేవుడు తన ఆత్మను యిచ్చుటను గూర్చిన పౌలు వేదాంతము యొక్క అభివృద్ధి. (యోహాను. 14:12-31; 16:7-16 లో యోహాను ప్రస్తావించుట). ఆత్మ, వ. 14లో అకర్మక క్రియ యొక్క గుమస్తాయై యుండి "సువార్త"తో కలిసి పతనమైన మానవుల జీవితాలలో క్రియా రూపము దాల్చింది. ఆత్మ వారితోను, వారిలోను ఉండి వారిలో క్రీస్తు స్వరూపమును రూపించుచున్నది. 8వ అధ్యాయంలో ఆత్మ, (న్యూమా), 21 పర్యాయములు వాడబడింది అయితే ఇది 7వ అధ్యాయములో ఉపయోగింపబడలేదు. (అదే విధంగా 3-6 అధ్యాయములు మరియు 1-2 అధ్యాయాలలో రెండు పర్యాయములు మాత్రమే వాడబడింది).

**సి.** జీవితంలో రెండు విధానములు, (ప్రపంచాన్ని గూర్చిన వ్యక్తిగత ఆలోచనలు), రెండు జీవిత విధానాలు, రెండు ముఖ్యత్వాలు, (విశాల మార్గము, యిరుకు మార్గము) మానవులు వెంబడించు రెండు మార్గాలు. ఇక్కడ శరీరము, మరియు ఆత్మ. ఒకటి మరణానికి నడిపించును, రెండవది జీవమునకు నడిపించును. పారంపర్యాచారంగా దీనిని పాత నిబంధన గ్రంథము యొక్క జ్ఞాన గ్రంథాలలోని రెండు మార్గాలు, ( కీర్త. 1 మరియు సామె. 4:10-19 చూడుము) నిత్యజీవము, ఆత్మసంబంధమైన జీవితము గ్రహించగలిగిన స్వభావములు కలిగి యున్నవి. (అనగా శరీరముతో , ఆత్మతో).

వేదాంతపరమైన ఈ మొత్తం సందర్భములో సాతాను లేకపోవుట స్పష్టముగా కనబడుట గమనించుము. (రోమా. 1-8), రోమా 16:20 వరకు సాతాను ప్రస్తావించబడలేదు. ఇది పతనమైన ఆదాము స్వభావము, దృష్టి దానిపైననే యున్నది. పతనమైన మానవులు దేవునిపై తిరుగుబాటు చేసి దీనికి కారణం అసాదారణమైన శోధన (సాతాను నాతో యిలా చేయించాడు) అను చెప్పు కుంటిసాకును ఇక్కడి పౌలు త్రోసి పుచ్చుచున్నాడు. (దానికి భాద్యులు మానవులే)!

**డి.** ఈ అధ్యాయములోని విషయాల పట్టికను తయారు చేయుట చాలా కష్టతరమైన పని. ఎందుకనగా దానిని గూర్చిన ఆలోచన సత్యము అనేక దారములచే అల్లికయి చేయుమాదిరి అల్లబడింది కానీ సందర్భానుసారమైన భాగములుగా.

**ఇ.** వచనములు 12-17 దృఢమైన విశ్వాసి యొక్క నిరీక్షణను గూర్చి విశ్వాసులకు తెలియచేయుచున్నది.

1. మొట్టమొదటిది మార్పుచెందిన ప్రపంచ ఆలోచన మరియు ఆత్మ ద్వారా సంపూర్తి చేయబడు జీవిత విధానము.
2. రెండవది దేవుని యందలి మన భయము ఆత్మ ద్వారా కలిగిన కుటుంబ సంబంధమైన ప్రేమగా మారింది.
3. మూడవది మనలో నివసించుచున్న ఆత్మ ద్వారో అంతరంగంలో కుమారత్వము నిశ్చయమగుట.
4. నాలుగవది ఈ నిశ్చయత పతనమైన ప్రపంచములో కలుగు సమస్యలలోను, శోదనలలోకూడ నిశ్చయముగా నిలుచును.

**ఎఫ్.** వచనములు 31-39 పాత నిబంధన ప్రవక్తలకు విద్యా సంబంధమైన శాస్త్రీయమైన ఆనవాలుగా ఉన్న న్యాయ సంబంధమైన విధులు. దేవుడు న్యాయాధిపతి; సాతాను ఫిర్యాది, సాతాను ప్రతివాది (పేరాక్లేట్), దూతలు సాక్షులు, మరియు విశ్వసించిన మానవాళి పై సాతాను అపనిందలు మోపుతూ ఉంటుంది.

1. న్యాయ శాస్త్ర సంబంధమైన పదములు
   ఎ. మనకు విరోధముగా (వ.31)
   బి. నేరము మోపబడుట (వ.33)
   సి. నీతిమంతులుగా తీర్చుట (వ.33)
   డి. శిక్ష విధింపబడుట (వ.34)

ఇ. విజ్ఞాపనము చేయుట (వ.34)

2. శ్రమలు, 'ఎవరికి' (వ.31, 33, 34 (మూడు పర్యాయములు), 35)
3. క్రీస్తులో దేవుని అనుగ్రహము (వ. 32, 34)
4. దేవుని నుండి యెడబాపడు

ఎ. భూ సంభంధమైన పరిస్థితులు (వ.35)

బి. కీర్త 44:22 నుండి ఉదాహరించుట (వ.36)

సి. విజయము (వ. 37, 39)

డి. దైవ సంభంధమైన పరిస్థితులు లేక గుమాస్తాలు (వ. 37-39)

## పదము మరియు వాక్యము అధ్యయనము

### ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము: 8:1-8

1. కాబట్టి ఇప్పుడు యేసుక్రీస్తునందున్న వారికి ఏ శిక్షావిధియు లేదు. 2. క్రీస్తు యేసునందు జీవమునిచ్చు ఆత్మయొక్క నియమము పాప మరణముల, నియమము నుండి నన్ను విడిపించెను. 3,4. ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దానిని దేవుడు చేసెను: శరీరము ననుసరింపక ఆత్మననుసరించియే నడుచుకొను మనయందు ధర్మశాస్త్ర సంబంధమైన నీతి విధి నెరవేర్చుబడవలెనని పాపపరిహారము నిమిత్తము దేవుడు తన సొంత కుమారుని పాప శరీరాకారముతో పంపి, ఆయన శరీరమందు పాపమునకు శిక్ష విధించెను. 5. శరీరానుసారులు శరీర విషయముల మీద మనస్సునుంతురు; ఆత్మానుసారులు ఆత్మ విషయముల మీద మనస్సు నుంతురు. శరీరాను సారమైన మనస్సు మరణము, 6. ఆత్మానుసారమైన మనస్సు జీవమును సమాదానమునై యున్నది. 7 ఏలయనగా శరీరాను సారమైన మనస్సు దేవునికి విరోధమై యున్నది. అది దేవుని ధర్మశాస్త్రమునకు లోబడదు, ఏ మాత్రమును లోబడనేరదు. 8. కాగా శరీర స్వభావము గలవారు దేవునిని సంతోషపరచలేరు.

| | |
|---|---|
| **8:1, ఎన్.ఎ.ఎస్.బి.** | **"కాబట్టి, ఇప్పుడు అక్కడ ఉన్నది"** |
| **ఎన్.కె.జె.వి., ఎన్.ఆర్.ఎస్.వి** | **"అక్కడ ఉన్నది, కాబట్టి ఇప్పుడు"** |
| **టి.ఇ.వి.** | **"అక్కడ ఉన్నది"** |
| **జె.బి.** | **"కారణం, కాబట్టి"** |

ఇది దీనికి ముందరి భాగమునకు సంబందించినదై యున్నది. కొంతమంది దీనిని 7:24-25కు సంబందించినదిగా తలంచుచున్నారు కానీ దీని ముందుభాగమైన 3:21-7:25తో కలుపుట మంచిది.

- ☐ **"లేదు"** గ్రీకు బైబిలులో ఈ వాక్యములో "లేదు" అనుమాట ఆరంభంలో ఉంటుంది. ఇది "అపరాధార్థమైనది, "ఏ శిక్షావిధియు లేదు". క్రీస్తులో ఉన్నవారికి (వ. 1-3), మరియు ఆత్మ ద్వారా నడుచుకొనుచున్న వారికి (వ. 4-11). ఇక్కడ నూతన నిబంధనను గూర్చిన రెండు తలంపులునూ ఉన్నవి. (1) ఇది క్రీస్తులో ఉచిత బహుమతియై యున్నది మరియు (2) ఇక్కడ ఒక ప్రత్యేకమైన జీవిత విధానము, ఒప్పందముతో కూడిన స్పంధన అవసరము. న్యాయతీర్పు అనునది విశేషమైన సూచన లేక విశేషమైన అత్యవసరస్థితిని తెలియజేస్తుంది. ఇది ఒక విధమైన స్థితి మరియు జీవిత విధానము.

- ☐ **"శిక్షా విధి"** ఈ పదము "కాటక్రిమ" సెప్టుజింటులో తరచుగా ఉపయోగించబడి యుండలేదు, కానీ ఇది ద్వితి. 27:26లోని ఒప్పుకొనని శాపమును జ్ఞాపకము చేయుచున్నది. దీని భావము న్యాయవిచారణ సంభంధమైన తీర్పును అనుసరించి శిక్ష విదించుట. ఇది శాస్త్రీయమైన, న్యాయ సభా సంబంధమైన వ్యతిరేకముగా న్యాయ తీర్పుచేయుట. ఇది పౌలు రచనలలో అతి తక్కువగా వాడబడిన మాట (5:16,18) మరియు క్రొత్త నిబంధన గ్రంధములో మరి ఎక్కడనూ కన్పించదు.

'కింగ్ జేమ్స్' వర్షన్ 1వ వచనానికి, "శరీర సంబంధముగా జీవించక, ఆత్మ సంభంధముగా జీవించుట" అను వాక్యమును కలిపిరి. ఈ వాక్యము ఆదిమ గ్రీకు ప్రతులలో 1వ వచనంలో కన్పించదు. **యు.బి.ఎస్**[4] దీనిని విడిచిపెట్టుటను "ఎ" తరగతి (వాస్తవము) కి చెందిన అంశముగా గుర్తించారు. ఇది 4వ వచనంలో కనపడుచున్నది. వేదాంత పరంగా ఇది సరియైన పద్ధతికాదు, గానీ అక్కడ 4వ. లో అది సరిపోతుంది. 1-3వ. లు స్థాన సంబంధమైన పవిత్రీకరణను (సూచనప్రాయమైన) సూచించుచుండగ 4-11 అనుభవపూర్వకమైన పవిత్రీకరణ కార్యము లేక క్రీస్తును

పోలిన జీవితము (ఇంపెరటివ్). విలియమ్ ఆర్.న్యూవెల్స్ రోమన్స్ వెర్స్‌బైవెర్స్ పే. 289లోని ఫుట్‌నోట్‌ను గమనించుము (మూడీ, 1938).

**ఆర్.ఎన్.వి. "శరీర సంబంధముగా జీవించక, ఆత్మ సంబంధముగా జీవించుట"** అను వాక్యమును విడిచిపెట్టింది. కె.జె.వి. తర్జుమా కాలము నుండి, 300 సం॥లకు పూర్వము, అనేకమైన, మంచిదియునైన, బహు ఖండితమైన, మనము కలిగియున్న ఆదిమ గ్రీకు ప్రతులలో వాటిని తిరిగి పొందుకోవడమైనది; మరియు అక్కర గల దైవజనులు ప్రక్కకు తొలగిపోకుండా ముందుకు వెళ్ళుచూ ఆయాసపడిరిగానీ ప్రతులను వ్రాయునప్పుడు దానిలో చోటుచేసుకొనిన తప్పులను ఫలవంతముగా సరిచేసిరి. మనమందరము ఎరిగియుండినట్లుగా అసలు గ్రంథకర్తలు వ్రాసిన లేఖన భాగము యొక్క ప్రతులు మనము కలిగియుండలేదు; దేవుడు దీనిని మానవ కుమారులుగా విగ్రహారాధన యందు కోరిక గల జీవుల నుండి వాటిని భద్రపరచాడు.

మొదటి వచనాన్ని నాలుగు కారణాలను బట్టి "యేసుక్రీస్తు నందు" అను మాటతో ముగించవలెను. (1) గ్రీకు ప్రతి ఆధారము "శరీర సంబంధముగా జీవింపక, ఆత్మ సంబంధముగా జీవించుట అను వాక్యము విడిచిపెట్టుట సరియైనదను ఆలోచన కల్గించుచున్నది - ఈ లాగుచేయుట సార్వత్రికంగా దీనిని 4వ వచనంలో చేర్చుటకు ఆదారము. (2) దీనిని గూర్చి 1వ వచనములో చెప్పబడిన పరిచయ వాక్యాలు మన భద్రత అనునది మన నడతపై ఆధారపడియున్న అది దేవుని ఆత్మ మీద ఆధారపడి లేదని ఆత్మ కూడా అంగీకరించుచున్నది. పత్రికలన్నిటిలో వివరముగా చెప్పబడినట్లు క్రీస్తులో సమస్తమును శిక్షనుండి తప్పించుకొని క్షేమకరమైన స్థితిలో ఉన్నాయి. మరియొక విధముగా చెప్పవలెననిన యెడల మన కాపుదల మన నడతపై ఆధారపడి యున్నది గానీ, క్రీస్తులో మన స్థానముపై ఆధారపడి లేదు. (3) ఈ మాట 4వ వచనంలో మానవ నడవడిక విధానమును గూర్చిన వివరణ ఇవ్వబడిన చోట శిక్ష నుండి తప్పించబడుటను గూర్చి కాదు పెట్టబడింది. **4.** కె.జె.వి.లో 1వ వచనం చివరలో ఒక వ్యాఖ్యానము కన్పించును. ఇది ఆ వాక్యభాగమును విడిచిపెట్టిన అన్షియన్ పురాతన ప్రతులు, ఆలెఫ్, ఎ, బి, సి, డి, ఎఫ్, జి; ఎ.డి (COIT); మాత్రమే గాక, కొన్ని మంచి కర్సీవ్ మరియు ఆదిమ తర్జుమాలతో సహా (ఓల్హాసేన్, మేయర్, ఆల్‌ఫోర్డ్, జె.ఎఫ్. మరియు బి. మరియు దెర్బే తన యొక్క సినాప్సస్ మీద చేసిన అద్భుతమైన సంభాషణలో, లోక్‌లో); న్యాయ పరమైన భయముతో చేసిన చేర్పుల వలె ఉండినట్లు ఈ వ్యాఖ్యానము కన్పించును.

దేవుడు ఆయన మాటలు తర్జుమా చేయబడునట్లు కోరుకొనెను మరియు హెబ్రీ పాత నిబంధన గ్రంధము మరియు సెప్టుజింటులు గ్రీకు క్రొత్త నిబంధనలలోనికి తర్జుమా చేయబడినప్పటికినీ అవి అధికారము గలవిగా ఉన్నవి.

దేవుడు మన కొరకు ఉంచిన లేఖన ప్రతులను సమర్ధవంతముగా చదువుటకు తమ జీవితాలను సమర్పించిన భక్తులను బట్టియు, ఆలాగుననే అద్భుతమైన, పరిపూర్ణమైన రీతిలో తర్జుమా చేసిన వారిని బట్టియు మనము దేవునికి కృతజ్ఞతలు చెల్లించాలి. పొగరు పట్టిన ఆధునిక తర్జుమా దారుల నుండి దేవుడు బైబిలు నందు చెప్పమని ఆజ్ఞాపించిన వాటిని మాత్రమే చెప్పు వారిని గుర్తించాలి. (పే.289)

☐ **"యేసుక్రీస్తు నందు ఉన్న వారికి"** పౌలు స్వభావ సిద్దముగా వాడే ఈ వాక్యము (లోకేటివ్ ఆఫ్ స్పేర్) ఆధునిక భావ వ్యక్తీకరణమైన "వ్యక్తిగత సహవాసము" నకు సమానము. పౌలు యెరిగి యున్నాడు, ప్రేమించాడు, సేవించాడు మరియు యేసు నందు సంతోషించాడు. సువార్తయనునది విశ్వసించుటకు ఒక వర్తమానమును, ఆహ్వానించుటకు ఒక వ్యక్తియునై యున్నది. జీవించుటకు శక్తి, దమస్కు మార్గములో అతనిని ఎదుర్కొనిన పునరుతానుడైన యేసుతో కూడ సహవాసము ద్వారా ఇవ్వబడింది. యేసుతో అతనికి కలిగిన అనుభవము యేసును గూర్చిన వేదాంతమునకు నడిపించింది. ఆయనను తెలుసుకొనుటయనగా ఆయనను సేవించుట. పరిపక్వము చెందిన క్రైస్తవ్యమనగా ఒక వర్తమానము, ఒక వ్యక్తి మరియు ఒక ప్రత్యేకమైన జీవిత విధానము (1:5లో ఉన్న వివరణ చూడుము).

**8:2 "జీవమునిచ్చు ఆత్మ యొక్క నియమము .... పాప మరణముల నియమము".** ఇది (1) పాప నియమమునకును, దేవుని క్రొత్త ఆజ్ఞకు మధ్య భేధాన్ని (రోమా. 7:10, 23, 25) మరియు దేవుని క్రొత్త ఆజ్ఞ రోమా. 7:6, 22, 27 (2) ప్రేమించవలెనను ఆజ్ఞ X మోషే ధర్మ శాస్త్రము (యాకో. 1:25; 2:8, 12) బదులుగా మోషే ధర్మశాస్త్రము (7:6-12) (3) గతించిన కాలము X నూతన యుగము (4) పాత నిబంధన X నూతన నిబంధన (యిర్మి 31:31-34; క్రొత్త నిబంధనలోని హెబ్రీ పత్రిక)ను సూచించుచున్నది.

**విభేదించిన విధానాన్ని ఈ విధంగా చూపించబడింది.**

1. జీవము నిచ్చు ఆత్మ యొక్క నియమము X పాప మరణముల నియమము. వ.2
2. శరీరమును బట్టి X ఆత్మను బట్టి వ.4

3. శరీర కార్యాలు X ఆత్మ కార్యాలు, వ. 4 మరియు 5

4. శరీర కార్యముల మీద మనస్సునిలుపుట X ఆత్మ కార్యముల మీద మనస్సు నిలుపుట. వ.5

5. శరీర సంబంధమైన మనస్సు X ఆత్మ సంబంధమైన మనస్సు. వ.6.

6. శరీరములో X ఆత్మలో. వ. 9.

7. శరీరము మృతమైనది X ఆత్మ జీవించుచున్నది. వ.10.

8. మీరు మరణము పొందవలెను. X జీవించవలెను. వ.13.

9. దాస్యపు ఆత్మకాదు X దత్తపుత్రాత్మ. వ. 15.

☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి, జె.బి., "నన్ను విడిపించెను".**
**ఎన్.కె.జె.వి., టి.ఇ.వి. "నన్ను స్వతంత్రునిగా చేసెను"**

వ. 2-3లు 6వ అధ్యాయమునందు ఉన్న వేదాంత పరమైన వర్తమానము. ఆదిమ గ్రీకు ప్రతులలో వివిధ రకములైన సర్వ నామములు కనబడును : ఎ, డి, కె, మరియు పి ప్రతులలో "నన్ను" , బి, ఎఫ్, మరియు జి లలో "నీవు" తరువాత వచ్చిన పురాతన అన్షియల్ ప్రతులు, 4లలో "మనలను" అను సర్వనామము వాడబడింది. యు.బి.ఎస్[4] సంగ్రహ కర్తలు "నీవు" అను "బి" తరగతికి చెందినదిగా గుర్తించారు. (ఇది మిగలిన తర్జుమాలకు సరిసమానమైనదిగా ఉన్నది). యు.బి.ఎస్[3] "డి." తరగతికి చెందినదిగా గుర్తించడమైనది (ఇది చాలా సమస్మాత్మకం).

'న్యూమాన్' మరియు నిడ, 'ట్రాన్స్‌లేటర్స్ హేండ్ బుక్ ఆన్ పౌల్స్ లెటర్స్ టు ద రోమన్స్', ఈ విధంగా చెప్పుచున్నది. "అసలు రచనలో వాడబడిన దానిని ఎక్కువగా అనుమానించుటకు అవకాశమైనదిగా సూచించుచూ యు.బి.ఎస్. గ్రీకు ప్రతి "సి" తరగతికి చెందినదిగా ఉండినప్పటికినీ "నన్ను" అను సర్వనామము వాడియున్నది. (పే. 145-146).

**8:3. "ధర్మ శాస్త్రము నెరవేర్చలేనిది"** మోషే ధర్మ శాస్త్రము మంచిదియు, పరిశుద్ధమైనది అయితే మానవాళి బలహీనమైనదియు, పాపభరితమైనది. (7:12, 66 చూడుము). ఇక్కడ వాడబడిన క్రియ నిజంగా క్రియా విశేణమైన "అదునాతోన్", సాదారణంగా ఇది "అసంభవము" అను భావము నిచ్చుచున్నది. (హెబ్రీ 6:4, 18; 10:4; 11:6), అయితే దీనిని "బలము లేకుండా" (అ.కా. 14:8; రోమా. 15:1) అను భావమిచ్చుచున్నది. ధర్మశాస్త్రము విడుదలను సమకూర్చు సమర్ధత లేనిది. దీనికి బదులుగా ధర్మశాస్త్రము శిక్ష, మరణము మరియు శాపము సమకూర్చింది!

☐ **"శరీరము వలె ధర్మశాస్త్రము బలహీనమైనది"** ఇది 7వ అధ్యాయములోని పౌలు వాదనకు ఆధారము. దేవుని ధర్మశాస్త్రము మంచిది, మరియు పరిశుద్ధమైనది. అయితే పాప భరితమైన, పతనమైన, తిరుగుబాటు దారులైన మానవులు ధర్మశాస్త్ర సంబంధ క్రియలు నెరవేర్చలేకపోయిరి. యూదుల బోధకుల వలె కాక పౌలు 3వ అధ్యాయములో జరిగిన సంఘటన వలన కలుగు ఫలితాన్ని నొక్కి చెప్పుచున్నాడు.

☐ **"దేవుడు చేసెను :** ఆయన తన సొంత కుమారుని పంపుట ద్వారా" పాత నిబంధన ద్వారా మానవులు దేనిని చేయజాలకపోయిరో దానిని క్రొత్త నిబంధన ద్వారా దేవుడు యేసుక్రీస్తు ద్వారా చేసియున్నాడు. (యిర్మి. 31:31-34; యెహె 36:22-36). బాహ్య సంబంధమైన అవసరతలకు బదులు అంతరంగ సంబంధమగు ఆత్మ, మరియు నూతన హృదయమును దేవుడు సమకూర్చాడు. నూత నిబంధన మానవుల క్రియల మీద గాక మారుమనస్సు, విశ్వాసము, మరియు క్రీస్తు చేసిన కార్యముల మీద ఆధారపడి యున్నది.

☐ **"పాప శరీరాకారములో"** ఇదే విధమైన సత్యము ఫిలి. 2:7-8లో ప్రస్తావించబడింది. యేసు నిజమైన మానవ శరీరాన్ని కలిగి యున్నాడు. (కానీ పాప స్వభావము కలదికాదు, ఫిలి. 2:7-8; హెబ్రీ 7:26). ఆయన మనలో ఒకని వంటివాడు. మనవలె ఆయన అన్ని విషయాలలో శోధింపబడి యున్నాడు కానీ పాపము చేయలేదు. (హెబ్రీ 4:15 చూడుము). ఆయన మనలను అర్ధము చేసుకొనగలడు.

☐ **"పాపమునకు పరిహారముగా"** ఇదే విధమైన తలంపు 2.కొరి. 5:21 మరియు 1. పే. 2:24 లోను ప్రస్తావించబడింది. యేసు మరణించుట కొరకు వచ్చి యున్నాడు. (యెష. 53:4-6, 10-12; మార్కు 10:45). పాపము లేని (నేరము మోపబడని) యేసు జీవితము పాప పరిహారార్ధబలంగా మారింది. (యోహాను. 1:29).

☐ **"పాపమునకు శరీరములో శిక్ష విధించెను"** యేసు మరణము నొక్కి చెప్పబడింది, మరియు మానవుల పాప స్వభావమునకు సంబంధించిన సమస్యను పరిష్కరించింది, పాపము యొక్క వ్యక్తిగత క్రియలు కాదు. (మోషే

ధర్మశాస్త్రము చేసియుండినట్లు). దేవుని నిత్య విమోచనా కార్యము యేసు జీవితము, మరణము మరియు పునరుతానము సంపూర్తి చేసింది. (అ.కా. 2:33, 3:18; 4:18; 13:29). అంతేగాక మానవులేమి చేయగలరు మరియు మానవులేమి చేయవలెను అను కార్యములు తెలియజేయుచున్నాడు. (యోహా. 13:15; 1. పే. 2:21).

8:4 ఇది బహుశా నూతన నిబంధనను సూచించుచుండవచ్చును. (యిర్మియా 31:33 మరియు యెహె. 36-26-27). ఇది రక్షణ యొక్క రెండు తలంపులను గూర్చి చెప్పుచున్నది. మొదటిదిగా యేసు పాత నిబంధన సంబంధమైన క్రియలన్నియు నెరవేర్చి యున్నాడు. ఆయన యందు విశ్వాసముంచిన యెడల ఆయన నీతి వ్యక్తిగత యోగ్యతకు అతీతముగా, ఉచిత బహుమతిగా విశ్వాసులకు బదిలీ చేయబడుతుంది. దీనిని 'మనము నీతిమంతులుగా తీర్చుట' లేక 'స్థాన సంబంధమైన పవిత్రీకరణము' అందురు. దేవుడు విశ్వాసులకు నూతన హృదయమును, నూతన ఆత్మయు ఇచ్చియున్నాడు. ఇప్పుడు మనము ఆత్మ యందు నడుచుకొందుము, శరీరమందు నడుచుకొనము. దీనిని కొనసాగుచూ ఉండు పవిత్రీకరణము అందురు. క్రైస్తవ్యమనునది హక్కులు (రక్షణయను బహుమతి) మరియు భాద్యతలు కలిగిన క్రొత్త నిబంధన (క్రీస్తును పోలిన జీవితము 6:13). శోక భరితమైన విషయమేదనగా కొంతమంది విశ్వాసులు ప్రకృతి సంబంధంగాను, విరుద్ధముగానూ జీవించుదురు (1 కొరి. 3:1-3).

☐ **"శరీరమునను సరించి నడుచుకొనక, ఆత్మ ననుసరించియే నడుచుకొను"** ఇదే విధమైన విభేదము గల. 5:16-25లో కనబడును న్యాయ విచారణ సంబంధమైన జీవిత విధానము నీతితో కలిసి యుండవలెను. నూతన నిబంధన సంబంధమైన నూతన హృదయము నూతన మనస్సు మన రక్షణకు ఆధారము కాదు గానీ, దాని ఫలితము నిత్య జీవము అనునది గమనించగలిగిన స్వభావ లక్షణములు!

**8:5** పౌలు ఆత్మలో జీవించుట, మరియు శరీరమందు జీవించుటను విభేదించుచున్నాడు. వ. 5-8. (శరీర కార్యాలు గల. 5:19-21, ఆత్మ ఫలములు 5:22-25).

**8:6 "మనస్సు ఉంచుట"** యూదులు కళ్ళు, చెవులు మనస్సులోనికి ద్వారములని తలంచేవారు. పాపము జీవిత ఆలోచనలలో ఆరంభమౌతుంది. మనము దేనిపైన మన హృదయాన్ని నిలిపియున్నామో దానిపైనే జీవించుదుము. (రోమా. 12:1-2; ఫిలి. 4:8).

పౌలు మానవులు రెండు విధములైన తలంపులు (యెడ్జర్) కలిగియుందురను యూదుల భోదకుల ఆచార సంబంధమైన ఆలోచనతో ఏకీభవించలేదు. పౌలు ఉద్దేశ్యం ప్రకారం పతనమైన మానవుని జీవితంలో మంచి తలంపు అనునది లేదు, కానీ మార్పు పొందిన సందర్భము నుండి అతనికి కలుగుతుంది. పౌలు ఉద్దేశ్యం ప్రకారం హృదయంలో ఉంచబడిన పరిశుద్ధాత్మ అంతరంగములోని ఆత్మీయ పోరాటాన్ని ఆరంభించింది. (యోహాను. 16:7-14).

☐ "జీవము" ఇది నిత్య జీవమునకును, నూతన యుగమందలి జీవమునకును సూచనగా ఉన్నది.

☐ "సమాధానము". ఈ పదము యొక్క అసలు భావము "విడిపోయిన వాటిని ఒకటిగా ముడి వేయుట" (యోహా. 14:27; 16:33; ఫిలి. 4:7). 5:1లో ఉన్న "సమాధానము" అను ప్రత్యేకాంశము చూడుము. సమాధానమును గూర్చి క్రొత్త నిబంధన మూడు విధములుగా మాట్లాడుచున్నది.

1. క్రీస్తు ద్వారా దేవుని నుండి కలుగు విశేషమైన సత్యమునకు ఆధారము.
2. దేవుని దృష్టికి అంగీకారమైన వారమని మన ఆలోచన (యోహాను. 14:27; 16:33; ఫిలి 4-7).
3. దేవుడు, క్రీస్తు ద్వారా యూదులను, అన్యులను ఒకటిగా ఐక్యపర్చుచున్నాడు. (ఎఫే. 2:14-17 కొలో. 3:15).

**8:7-11** దేవుడు వర్ణించినది గాక పౌలు మానవాళిని వివిధ రకములు వర్ణించాడు. (1) దేవుని పై తిరుగుబాటు చేయువారు, (2) అవిధేయులు, వ.7 (3) దేవునిని సంతోష పర్చలేనివారు వ. 8 (4) నిత్య మరణమునకు నడిపించు ఆత్మీయ మరణము పొందిన వారు వ. 10-11, దీనికి సమమైన వర్ణన రోమా 5:6, 8 మరియు 10లో చూడుము.

| | | |
|---|---|---|
| **8.7.** | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి.** | **"శరీరాను సారమైన మనస్సు దేవునికి విరోధము** |
| | **ఎన్.కె.జె.వి.** | **"శరీరాను సారమైన మనస్సు దేవునికి విరోధమై ఉన్నది"** |
| | **టి.ఇ.వి.** | **"ప్రజలు దేవునికి విరోదులైరి"** |
| | **ఎన్.జె.బి.** | **"చెరిగిపోయిన మానవ స్వభావము యొక్క స్వరూపము దేవునిని వ్యతిరేకించినది"** |

ఈ వాక్యము 6వ వచనములో "శరీరానుసారమైన మనస్సు మరణము" వాక్యమునకు, 5వ వచనములోని

"శరీరానుసారముగా జీవించువారు" అను వాక్యమునకు సమానముగా ఉండుటను గమనించుము. పతనమైన మానవుని స్వభావము మనస్సును లోకాను సారమైనదిగా చేయుట (ప్రపంచ పోకడ) మరియు జీవిత విధానము అను విషయమును కూడా గమనించుము. (7:5 చూడుము).

- □ "అది ఏ మాత్రమును లోబడనేరదు" పతనమైన మానవుడు దేవుని వెంబడించుటకు కోరుకొనకపోవుటయే కాదు, కోరుకొనుటకు అవసరమైన సామర్ధ్యము లేదు. పతనమైన మానవుడు ఆత్మీయ విషయాలకు స్పందించలేడు ఎందుకనగా పరిశుద్దాత్మ దేవుడు వారికి సహకరించలేదు. (యెష.53:6; 1. పేతురు. 2:24-25). దేవుడే మొదట ఆరంభము చేయును. (యోహే. 6:44:45).

8:8 "శరీర స్వభావము గలవారు" పౌలు ఈ వాక్యమును రెండు విధములుగా ఉపయోగించాడు. (1) భౌతిక శరీరము (రోమా. 1:3; 2:28;4:1; 9:3, 5); మరియు (2) దేవునికి అతీతముగా మానవ ప్రయత్నములు (రోమా 7:5 : 8:4-5). ఇక్కడ ఇది #2యై ఉన్నది. ఇది తిరుగుబాటును మరియు అవిశ్వాసులైన మానవాళిని సూచించుచున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 8:9-11.**

9 దేవుని ఆత్మ మీలో నివసించియున్న యెడల మీరు ఆత్మ స్వభావము గలవారే గాని శరీర స్వభావం గలవారు కారు. ఎవడైనను క్రీస్తు ఆత్మలేని వాడైతే వాడాయనవాడు కాడు! 10. క్రీస్తు మీలోనున్న యెడల మీ శరీరము పాప విషయమై మృతమైనది గాని మీ ఆత్మ విషయము నీతి విషయమై జీవము కలిగి యున్నది! 11.మృతులలో నుండి క్రీస్తు యేసును లేపినవాడు చావునకు లోనైన మీ శరీరములను కూడా మీలో నివసించుచున్న తన ఆత్మ ద్వారా జీవింపచేయును.

**8:9 "అయితే"** వ. 9, 10,11, 13 (రెండు పర్యాయములు) 17 (రెండు పర్యాయములు)లలో షరతులతో కూడిన వాక్యములు వరుస క్రమములో ఉన్నవి. అవి అన్నియు మొదటి తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యములు. రచయిత ఉద్దేశ్యము ప్రకారము అవి అన్నియు సత్యమే లేదా సాహిత్య పరమైన ప్రయోజనము నిమిత్తము ఉపయోగించి యుండవచ్చును. రోమా సంఘములో ఈ పుస్తకము చదువు వారందరునూ క్రైస్తవులని ఆరోపించుచున్నారు. (వ. 9).

- □ **"క్రీస్తు ఆత్మ"** ఆత్మ కలిగి ఉన్నవారు క్రైస్తవులు, ఆత్మ లేని వారు తప్పిపోయిన వారు, రక్షణ పొందిన సమయంలో మనమందరమును ఆత్మను సంపూర్ణముగా పొందుకొందుము. అటు తరువాత దాని అవసరం ఉండదు. మన అవసరమే ఆయనకు ఉండును.

వ. 9లోని "పరిశుద్దాత్మ ఆత్మ, "దేవుని ఆత్మ", "క్రీస్తు ఆత్మ" అనునవి ఒకే భావము కలిగిన వాక్యాలు.

**ప్రత్యేకాంశము : యేసు మరియు ఆత్మ.**

పరిశుద్దాత్మ యొక్క క్రియలకును, కుమారుని క్రియలకును దైవత్వము కలదు. పరిశుద్దాత్మకు మంచిపేరు "మరియొక క్రీస్తు" అని జి. కాంప్‌బెల్ మోర్గాన్ చెప్పాడు. ఈ క్రింద ఇవ్వబడిన విషయసూచిక క్రీస్తు, మరియు కుమారుని పని మరియు పేర్ల పోలికలు.

(1) ఆత్మ "యేసు ఆత్మ" లేక అదే విధమైన భావ వ్యక్తీకరణ (రోమా 8:9; II కోరింథి 3:17; గలతీ 4:6; I పేతు 1:11)

(2) ఇద్దరూ ఒకే పదముతో పిలువడుట

**ఎ. "సత్యము"**

(1) యేసు (యెహాను 14:6)

(2) ఆత్మ (యెహాను 14:17; 16:13)

**బి. "ఉత్తరవాది"**

(1)యేసు (యోహాను 2:1)

(2)ఆత్మ (యోహాను 14:16,2615:26,16:7)

**సి."పరిశుద్ధత"**

(1) యేసు (లూకా 1:35; 4:34)

(2) ఆత్మ (లూకా 1:35)

(3) హృదయమందు ఈ రెండును కలిగిన విశ్వాసులు.

**ఎ.** యేసు (మత్తయి 28:20; యోహాను 14:20, 23; 15:4-5; రోమా 8:10; II కొరింథి 13:5; గలతీ 2:20; ఎఫే 3:17; కొల్సీ 1:27)

**బి.** ఆత్మ (యోహాను 14:16-17; రోమా 8:9, 11; I కొరింథి 3:6; 6;19; II తిమో 1:14)

**సి.** తండ్రి సయితం (యోహాను 14:23; II కొరింథి 6:16)

**8:10 "క్రీస్తు మీలో"** ఇక్కడ "మీరు" అనునది బహువచనము. క్రీస్తు అను పదము అంతర్యామియైన కుమారుడు / పరిశుద్ధాత్మను సూచించుచున్నది.

కుమారుని / పరిశుద్ధాతమ్మను కలిగి ఉండాలి. (1 యోహాను 5:12) లేని యెడల వారు క్రీస్తు వారు కారు, మనుష్యులు.

పౌలుకు వేదాంత పరంగా క్రీస్తులో ఉండుట అనగా పరిశుద్ధాత్మలో ఉండుటకు సమానము.

☐ **"మన శరీరము పావ విషయమై మృతమైనదైనప్పటికినీ** ఆదాము పాపమును బట్టియు, పతనమైన ప్రపంచమును బట్టియు, వ్యక్తిగత పాపమును బట్టియు క్రైస్తవులు సయితము భౌతికముగా మరణము కాబోవుచున్నారు. (5:12-21). పాపము శాపము వెంబడి పరుగులెడుతూ ఉంటుంది. ఆత్మీయ మరణము (ఆది. 3; ఎఫే. 2:1) ఫలితముగా శారీరక మరణము సంభవించింది (ఆది. 5; హెబ్రీ 9:27). విశ్వాసులు ఆత్మ సంబంధమైన నూతన యుగములోను, పాపము, తిరుగుబాటుతో కూడిన ప్రస్తుత యుగములో కూడ జీవించుదురు. (యోవేలు. 2:28:29; అ.కా. 2:16 వ. 21,35).

☐ **"ఆత్మనీతి విషయమై జీవము కలిగి యున్నది".** ఆత్మ అనగా పరిశుద్ధ ఆత్మయా లేక మనుష్యాత్మయా అను భేదము తర్జుమా చేయువారిలోను, వాఖ్యానకర్తలలోను ఉన్నది. (పరిశుద్ధాత్మ ఎన్.ఎ.ఎస్.బి., ఎ.ఎస్.వి.ఎన్, ఇ వి, విలియమ్స్, జెరూషలేము బైబిలు;) (మనుష్యాత్మ ,: కె.జె.వి; టి.ఇ.వి, ఆర్.ఇ.బి, కార్ల్‌బాత్, సి.కె. బారెట్; జాన్ ముర్రే ఇవరెట్ హలిసన్).

ఈ విశాలమైన సందర్భము ఈ చిన్న వాక్యమును గూర్చిన మన వివేచనను పెంచుతుంది. క్రీస్తు నందు నమ్మిక ఉంచిన వారు కూడా మరణించుదురు. ఎందుకనగా వారు ఈ సజీవమైన లోకములో జీవించుచున్నారు. అయినప్పటికినీ యేసుక్రీస్తు నందు విశ్వాసముంచినందున కలిగిన నీతిని బట్టి వారికి నిత్యజీవము అనుగ్రహించబడింది. (ఎఫే. 2:4-6). ఇది దేవుని రాజ్యము వచ్చియున్నది, ఇంకనూ రాలేదు అను వాటి మధ్య ఉండిన సమస్య. తగిన సమయంలో నూతన యుగము, మరియు పాత యుగము కలుసుకొనును.

☐ **"నీతి" ప్రత్యేకాంశము : 1:17లో చూడుము.**

**8:11 "అయితే" 9వ వచనంలో నోట్ చూడుము.**

☐ **"మృతులలో నుండి యేసును లేపిన వాని ఆత్మ మీలో నివసించిన యెడల"** త్రిత్వములో ఏ వ్యక్తి విశ్వాసులలో నివసిస్తాడు? అనేక మంది క్రైస్తవులు పరిశుద్ధాత్మ అని జవాబిస్తారు. ఇది సత్యమే, అయితే నిజానికి త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులు నివసిస్తారు.

1. ఆత్మ, యోహాను 14:16-17; రోమా 8:11; I కొరింథి 3:16; 6:19; II తిమో 1:14
2. కుమారుడు, మత్తయి 28:20; యోహాను 14:20, 23; 15:4-5, రోమా 8:10; II కొరింథి 13:5; గలతీ 2:20; ఎఫే 3:17; కొల 1:27.
3. తండ్రి, యోహాను 14:23; II కొరింథీ 6:16

ఈ వాక్యము, క్రొత్త నిబంధన గ్రంథము విమోచన సంబంధమైన కార్యములను త్రిత్వములోని ముగ్గురు వ్యక్తులకును అపాదించుచున్నది అనుటకు అద్భుతమైన అవకాశం కలిగించుచున్నది.

1. తండ్రియైన దేవుడు యేసుని లేపెను. (. అ.కా. 2:24; 3:15; 4:10; 5:30; 10:40;13:30; 33, 34, 37; 17:31; రోమా. 6:4, 9; 8:11; 10:9; I కొరింథి 6:14; II కొరింథి 4:14; గలతీ 1:1 ఎఫే1:20; కోల్సీ 2:12; I థెస్స 1:10).
2. కుమారుడైన దేవుడు తనకు తానే మరణము నుండి లేపెను. (యోహాను.2:19-22, 10:17,18)
3. ఆత్మయై యున్న దేవుడు యేసును మరణము నుండి లేచెను. (రోమా 9:11)

9 వచనం నుండి 11 వచనం వరకు త్రిత్వ సిద్ధాంతము నొక్కి చెప్పబడనట్లు గమనించగలము.

**ప్రత్యేకాంశము : త్రిత్వము.**

త్రిత్వములోని ముగ్గురు వ్యక్తుల క్రియలను గమనించుము. "త్రిత్వము" అను పదమును మొట్టమొదటిగా తెర్తూలియన్ అనునతడు ఉపయోగించెను, ఇది బైబిలు సంబంధమైన పదము కాదు కానీ తలంపు మూర్ఖమైనది.

1. సువార్తలు

   ఎ. మత్తయి 3:16-17; 28:19 (మరియు దీనికి సమానమైన పదములు)

   బి. యెహాను 14:26

2. అ..కా - 2:32-33, 38-39.

3. పౌలు

   ఎ. రోమా 4-5; 5:1; 5; 8:1-4, 8-10.

   బి. I కొరింథి 2:8-10; 12:4-6

   సి. II కొరింథి 1:21; 13:14

   డి. గలతీ 4:4-6

   ఇ. ఎఫే 1:3-14; 17; 2:18; 3:14-17; 4:4-6

   ఎఫ్. I థెస్స 1:2-5

   జి. II థెస్స 2:13

   హెచ్. తీతు 3:4-6.

4. పేతురు - I పేతురు 1:2

5. యూదా - యూదా 20-21

పాత నిబంధన గ్రంథంలో దీని ఆనవాలు ఇవ్వబడింది.

1. దేవునికి బహువచనములు వాడబడుట.

   ఎ. ఎలోహిమ్ అనే పేరు బహువచనం, అయితే దేవుడు అని వాడబడిన ప్రతి సందర్భంలో ఏక వచనంగానే వాడబడింది.

   బి. "మన" ఆది. 1:26-27; 3:22; 11:7

2. దృశ్యమైన దేవుని రాయబారిగా ప్రభువు దూత.

   ఎ. ఆది : 16: 7-13; 22:11-15; 31:11; 13,48: 15-16

   బి. నిర్గరు 3:2, 4; 13:21; 14:19.

   సి. న్యాయా. 2:1; 6:22-23; 13:3-22.

   డి. జెకర్యా 3: 1-2

3. దేవుడు మరియు దేవుని ఆత్మ వేరు వేరుగా ఉన్నారు. ఆది: 1:1-2; కీర్తన 104:30; యెష 63 యెహే.37:13-14.

4. దేవుడు (యాహ్వే) మరియు మెస్సయ్య (అదోన్) వేరువేరుగా ఉన్నారు. కీర్తన 45:6-7; 110:1; జెకర్యా 2:8-11; 10:9-12.

5. మెస్సయ్య మరియు ఆత్మ వేరు వేరుగా ఉన్నారు. జెకర్యా 12:10

6. యెష 48:16; 61:1 ముగ్గుర్ని గూర్చియు ప్రస్తావించబడినది.

క్రీస్తులోని దైవత్వము, పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వము, నిష్ఠ కలిగిన ఏక దేవతారికులకు, ఆది సంఘములోని విశ్వాసులకు సమస్యలు సృష్టించింది.

1. తెర్తూలియన్ - కుమారుడు దేవుని కంటే కొంచెము తక్కువ వాడు

2. ఆరిజన్ - కుమారుడు మరియు పరిశుద్ధాత్మ యొక్క దైవత్వము దేవుని కంటే కొంచెము

తక్కువ.

3. ఏరియస్ - కుమారుడు మరియు పరిశుద్ధాత్మ దేవుళ్ళు అను విషయాన్ని త్రోసిపుచ్చెను.

4. మోనార్కియనిజమ్ - దేవుడు తనను తాను బయలు పర్చుకొనుట యందు విశ్వసించిరి.

త్రిత్వము అనునది బైబిలు ఆధారిత సమాచారము ద్వారా చారిత్రాత్మకంగా అభివృద్ధి చెందిన ఒక రూపము.

1. యేసు సంపూర్ణ దైవత్వము కలిగిన వాడని, తండ్రితో సమానుడని కీ.శ.325 నైసియాలో జరిగిన సమావేశములో తీర్మానించబడినది.

2. పరిశుద్ధాత్మ యొక్క వ్యక్తిత్వము మరియు దైవత్వము తండ్రితో సమానమని కీ.శ. 381 లో కానిస్టెంటిన్‌లో జరిగిన సమావేశంలో తీర్మానించుట జరిగినది.

3. త్రిత్వ సిద్దాంతము సంపూర్ణముగా అగస్టీన్ పనియైన De trinitate లో వివరించబడింది.

ఇక్కడ నిజమైన మర్మమున్నది. అయితే క్రొత్త నిబంధన గ్రంధము మూడు నిత్యమైన వేర్వేరు అవతారాలు ఒకే దేవుడై యున్న స్వభావము అని రూఢి పర్చుచున్నది.

"చావునకు లోనైన మీ శరీరములను కూడా జీవింపచేయును" యేసు యొక్క మరియు ఆయన అనుచరుల యొక్క పునరుతానము అతి ముఖ్యమైన సిద్ధాంతము. (1 కొరి 15:1 నుండి; 2 కొరి. 4:14) విశ్వాసులు నిత్యత్వములో శరీరమును కలిగియుందురని క్రైస్తవ్యము రూఢి పర్చుచున్నది. (1.యోహాను 3:2) క్రీస్తు ఆత్మ ద్వారా లేపబడిన యెడల, ఆయన అనుచరులు కూడా లేపబడుదురు (వ.23)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం : 8:12-17**

12. కాబట్టి సహోదరులారా, శరీరానుసారముగా ప్రవర్తించుటకు మనము శరీరమునకు ఋణస్థులము కాము. 13.మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల చావవలసిన వారై యుందురు గాని ఆత్మ చేత శరీర క్రియలను చంపిన యెడల జీవించుదురు ! 14. దేవుని ఆత్మచేత ఎందరు నడిపింపబడుదురో వారందరు దేవుని కుమారులై యుందురు! 15.ఏలయనగా మరల భయపడుటకు మీరు దాస్యపు ఆత్మను పొందలేదు గాని దత్త పుత్రాత్మను పొందితిరి. 16. ఆ ఆత్మ కలిగిన వారమై మనము" అబ్బా"!" తండ్రీ" అని మొఱ పెట్టుచున్నాము! మనము దేవుని పిల్లలమని ఆత్మతానే మన ఆత్మతో కూడా సాక్ష్యమిచ్చుచున్నాడు. 17. మనము పిల్లలమైతే వారసులము అనగా దేవుని వారసులము. క్రీస్తుతో కూడ మహిమ పొందుటకు ఆయనతో శ్రమపడిన యెడల, క్రీస్తుతోడి వారసులము.

**8:12 "కాబట్టి అప్పుడు" పౌలు వ. 1-11లో చెప్పిన విషయముల భావము తీసుకొని వస్తూ వున్నాడు.**

- **"మనము ఋణస్తులమై యున్నాము".** ఇది క్రైస్తవ స్వాతంత్ర్యము యొక్క మరియొక కోణము (14:1-15:13). ఇదీ వ. 1-11లో గల పవిత్రీకరణను గురించిన స్థాన సంబంధమైన, మరియు కొనసాగుచున్న, సంభాషణలో నుండి తీసుకొనబడిన ముగింపు మాటలు. ఇది విశ్వాసులు పాత, పతనమైన స్వభావము వలన పోరాడవలసి యున్నదను విషయాన్ని కూడా స్పష్టముగా చెప్పుచున్నది. (రోమా.7). ఇక్కడ ఒక నిర్ణయమును తీసుకొనుటకు (విశ్వాస ఆరంభము) మరియు దానిలో కొనసాగుటకు (జీవిత విధానములో అనుసంరించవలసిన విశ్వాసము) కూడా అవకాశము ఉన్నది.

**8:13 "అయితే"** వ. 9, 10, 11, 13 (రెండు పర్యాయములు) వ.17 (రెండు పర్యాయములు)లలో షరతులతో కూడిన వాక్యములు వరుస క్రమములో ఉన్నవి. అవి అన్నియు మొదటి తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యములు. రచయిత ఉద్దేశ్యము ప్రకారము అవి అన్నియు సత్యమే లేక రచన ప్రయోజనము నిమిత్తము వాడి యుండవచ్చును. రోమా సంఘములో ఈ పుస్తకము చదువు వారందరును క్రైస్తవులని ఆరోపించుచున్నారు. (వ.9)

- **"మీరు శరీరానుసారముగా ప్రవర్తించిన యెడల, మీరు చావవలసినవారై యుందురు"** వ.13 లో ఉన్న రెండు క్రియలు ప్రస్తుత కాలాన్ని చూపే క్రియలుగా ఉన్నది. అనగా కొనసాగుచూ ఉండే క్రియలను గూర్చి చెప్పుచున్నవి. బైబిలు, మరణము మూడు స్థాయిలలో జరుగునని తెలియజేయుచున్నది. (1) ఆత్మీయ మరణము (ఆది. 2:17; 3:1-7; ఎఫేస్. 2:1) (2) భౌతిక మరణము (ఆది. 5) మరియు (3) నిత్య మరణము (ప్రక. 2:11; 20:6, 14; 21:8). ఇక్కడ ప్రస్తావించబడినది మానవుల శరీర మరణమునకు కారణమైన ఆదాము యొక్క ఆత్మీయ మరణము, మానవాళి (ఆది.3:14-19) శారీరక మరణానికి దారి తీసింది (ఆది.5).

ఆదాము పాపము మానవులను మరణము అనుభవించవలసిన స్థితికి తీసుకొని వచ్చింది. మనలో ప్రతి ఒక్కరు

స్వసంకల్పముతో పాపములో భాగస్తులగుటకు నిశ్చయించుకొంటిమి. మనము దానిలో ఉండుటకే నిశ్చయించుకొనిని యెడల అది మనలను నిత్య మరణమునకు గురి చేస్తుంది. (ప్రక 20:6, 14 "రెండవ మరణము"). క్రైస్తవులముగా మనము మరణము కొఱకు, మన కొఱకు మరణించి దేవుని కొఱకు జీవించాలి. (రోమా. 6).

- ☐ **"ఆత్మ చేత శారీరక క్రియలను చంపినయెడల, మీరు బ్రతుకుదురు"** రక్షణను గూర్చిన నిశ్చయత వారి క్రైస్తవ జీవిత విధానము వలన వెలకట్టబడుతుంది లేక దృష్టాంతపరచబడుతుంది. (క్రొత్త నిబంధన పుస్తకములైన యాకోబు, 1 యోహాను). విశ్వాసులు వారి స్వశక్తి వలన ఈ నూతన జీవితము జీవించలేరు గానీ పరిశుద్ధాత్మయను మంత్రిత్వము ద్వారా జీవించగలరు. (14. వ) అయినప్పటికీ ఆయన ఆధీనములో ఉండుటకు, ప్రతి దినము ఫలించుటకు వారు సిద్ధపడవలెను. (ఎఫే. 5:17-18).

ఈ సందర్భములో 'శరీర క్రియలు అనునవి' పాతయుగపు పాపము జీవితముగా పరిగణింపబడినది. ఇది శరీరములో నిత్యత్వము కలిగియుండుటను గూర్చిన నిశ్చయతకు నిదర్శనము కాదు గానీ (8:23) ఆత్మను కలిగి యుండుటకును (నూతన యుగము) పాపముతో పోరాడుటకును (పాతయుగము) సాదృశ్యమై యున్నది.

**8:14 "దేవుని ఆత్మ చేత ఎందరు నడిపింపబడుదురో"** ఇది ఆత్మ యొక్క నిరంతర నడిపింపును సూచించే 'ప్రజంట్ పాసివ్ పార్టిసిపుల్'. పరిశుద్ధాత్మ మనలను క్రీస్తు దగ్గరకు ఆకర్షించి అటు తరువాత క్రీస్తును మనలో చూపించుచున్నది. (29. వ) క్రైస్తవ్యమనగా కేవలం ఒక తీర్మానం తీసుకొనుట కాదు, ఇంకా చాలా ఉన్నది. ఇది నిజంగా కేవలం ఒక తీర్మానం చేసుకొనుట మాత్రమే కాదు, నిరంతరం కొనసాగే శిష్యరికము. ఇది ప్రత్యేకమైన సంఘటనలను, సమయాన్ని, పరిచర్యలను సూచించదు, కానీ అనుదిన కార్యక్రమాలను సూచించుచున్నది.

- ☐ **"దేవుని కుమారులు".** ఈ బహువచన వాక్యము పాత నిబంధన గ్రంధములో తరచుగా దేవదూతలకును, కొన్ని సందర్భములలో మానవులకును వాడబడింది. ఏక వచనము ఆదామును, ఇశ్రాయేలుకు మరియు మెస్సయ్యకు వాడబడింది. 14.వ లో గ్రీకు పదము 'హుయిమో' (కుమారులు) వాడబడింది, 16.వ లో 'టెక్నా' (పిల్లలు) వాడబడింది. ఈ సంధర్బంలో ఈ మాటలు పర్యాయ పదాలుగా వాడబడినవి.

**8:15 "ఒక ఆత్మ"** ఈ వచనము 10.వ వలె సందిగ్ధమైనది. ఇది విమోచింపబడిన మానవాళి యొక్క, క్రీస్తులో నూతన ఆత్మ, లేక పరిశుద్ధాత్మను సూచించుచున్నది. ఇది రెండునూ వ.16వ వచనంలో చూడగలము. విశ్వాసి యొక్క వ్యక్తిగత జీవితములో పరిశుద్ధాత్మ ఏమి ఉత్పత్తి చేయునో వివరించు ఈ విధమైన వ్యాకరణ నిర్మాణాలను పౌలు రచనలలో అనేక సందర్భాలలో చూడగలము.

1. ఇక్కడ "దాస్యపు ఆత్మ కాదు", "దత్త పుత్రాత్మ" 15.వ
2. "సాత్వికమైన ఆత్మ" I కొరి 4:21
3. "విశ్వాసపు ఆత్మ" (నమ్మకత్వము) II కొరి. 4:13
4. "జ్ఞానమును, ప్రత్యక్షతను గల ఆత్మ" ఎఫే. 1:17

అనేక సందర్భాలలో, ప్రత్యేకముగా I కొరింథీ పత్రికలో అనేక పర్యాయములు పౌలు తనను సూచించుట కొరకు 'న్యూమా' అను మాటను ఉపయోగించుయున్నాడు. (I కొరి. 2:11; 5:3, 14,7:34; 16:8 మరియు కొలో. 2:5). ఈ సంధర్భములో వ. 10, 15 ఈ రకపు వ్యాకరణ వాక్యాలకు ఇది సరిగ్గా సరిపడుతుంది.

"భయపడుటకు దాస్యపు ఆత్మను పొందలేదు". పాత స్వభావము యొక్క లక్షణము భయము. నూతన స్వభావము యొక్క లక్షణాలు వ. 14-17లో వివరించబడినవి.

- ☐ **"కుమారులుగా స్వీకరించుట"** రోమా ధర్మ శాస్త్రము కుమారులుగా స్వీకరించుట కష్టతరమైన పనిగా చేసింది, అయితే ఒక పర్యాయము దత్త పుత్రులుగా చేసుకొనిన యెడల అది నిత్యము కొనసాగుతుంది. (గల. 4:4-6). ఈ ఉదాహరణ విశ్వాసి యొక్క భద్రతను గూర్చిన వేదాంత సత్యాన్ని బలపర్చుచున్నది. వంశ పారంపర్యంగా పుట్టినవాడు స్వతంత్రుడు కాకపోవచ్చును గానీ, దత్తత తీసుకొనబడిన వాడు స్వతంత్రించుకొనును. ఇది రక్షణను వివరించుటకు పౌలుకు ఇష్టమైన కుటుంబ సంబంధమైన ఉదాహరణ (15, 23 వ.) యోహాను మరియు పేతురు ఇదే విధమైన ఉదాహరణ "తిరిగి జన్మించుట" అను కుటుంబ సంబంధమైన పదమును వాడిరి. (యోహాను. 3:3; I పేతురు 1:3, 23).

- ☐ **"తండ్రీ"** ఇది అరమిక పదము, ఇది కుటుంబములో తండ్రిని పిలుచుటకు వాడబడే పదము (డాడీ, "పాపా"). యేసు మరియు శిష్యుడు అరమిక భాషను మాట్లాడేవారు. ఇప్పుడు విశ్వాసులు యేసు క్రీస్తు రక్తము ద్వారాను,

ఆత్మ అంతర్యామిగా మనలో నివసించుట వలనను విశ్వాసము ద్వారాను, కుటుంబ సంబంధమైన దృఢ నిశ్చయత ద్వారాను, పరిశుద్ధ దేవుని వద్దకు రాగలరు. (మార్కు 14:36; గల 4:6). పతనమైన మానవుడు దేవునిని తండ్రీ అని పిలుచుట, నిత్యుడైన దేవుడు అలా మానవులతో పిలిపించుకొనవలెననవి ఆశపడుట ఆశ్చర్యము కాదా?

**ప్రత్యేకాంశము 1:17లో చూడుము.**

**8:16 "ఆత్మ తానే"** పరిశుద్ధాత్మకు గ్రీకు పదము నపుంసక లింగము, గనుక కె.జె.వి, దీనిని "ఆత్మ తానే" అని తర్జుమా చేసింది, అయితే ఆత్మ ఒక వ్యక్తి, అతడు వేదన పడతాడు (ఎఫే.4:30; I థెస్స. 5:19), గనుక" అతడే," "ఆయనే "అనునది మంచి తర్జుమా.

☐ **"మన ఆత్మతో కూడ మనము దేవుని పిల్లలమని సాక్ష్యమిచ్చుచున్నాడు".** 13. వలో చెప్పబడినట్లు విశ్వాసుల నిశ్చయతకు ఒక ఆలోచన ఏదనగా వారి మార్పుచెందిన, మార్పు చెందుచున్న జీవితము (క్రొత్త నిబంధనలోని యాకోబు 1వ యోహాను). మరియొక కోణము ఏదనగా వారిలో నివసించుచున్న ఆత్మ దేవునిని గూర్చిన భయమును తీసివేసి కుటుంబ సంబంధమైన దేవుని ప్రేమను ఉంచుట.

ఆర్.ఎస్.వి, ఎన్.ఆర్.ఎస్.వి. తర్జుమాలు "మనము అబ్బా తండ్రీ అని మొఱ పెట్టినప్పుడు, మనము దేవుని పిల్లలమని ఆత్మ తానే మన ఆత్మతో కూడ సాక్ష్యమిచ్చుచున్నాడు". (గల. 4:6) అని చెప్పుచున్నవి. దీని భావము ఆత్మ ద్వారా విశ్వాసులు తండ్రీ అని దేవునిని పిలిచినప్పుడు మన రక్షణ నిశ్చయమౌతుంది.

అంతరంగములో ఆత్మ చెప్పు సాక్ష్యము వినిపించదు కానీ అనుభవ పూర్వకమైనది.

1. పాపముపై అసహ్యత
2. క్రీస్తు వలె ఉండవలెనను కోరిక కలుగుట
3. దేవుని వాక్యమును గూర్చిన ఆకలి
4. దేవుని కుటుంబముతో ఉండవలెనను కోరిక
5. సువార్త ప్రకటింపవలెనను కోరిక
6. సమర్పణతో కూడిన జీవితము జీవించవలెనను కోరిక కలుగుట

విశ్వాసమునకు ఆధారమైన మారు మనస్సు అనుగ్రహించు కొన్ని రకములైన అంతరంగ కోరికలున్నవి.

రక్షణను గూర్చిన నిశ్చయత, సంస్థ సహవాసము (మిషను) సంబంధమైన సమస్యగా మారింది.

1. రోమను కేతలిక్ సంఘము ఈ లోక జీవితమందు రక్షణ నిశ్చయత కలుగుటను త్రోసి పుచ్చుతుంది కానీ నిజమైన సంఘ సభ్యుడను నమ్మకము నిచ్చుచున్నది.
2. జాన్ కెల్విన్ (పునరోద్ధరణ కాల ఆలోచన) రక్షణ నిశ్చయతకు ఎన్నిక (ముందుగా నిర్ణయింపబడుట) ఆధారమని తలంచాడు, అయితే ఏ వ్యక్తియు, ఆ విషయాన్ని తీర్పు దినము వరకూ తెలుసుకొనలేడు.
3. జాన్ వెస్లీ (మెథడిస్ట్ ఆచారము) రక్షణ నిశ్చయతకు సంపూర్ణమైన ప్రేమ ఆధారమని చెప్పాడు. (తెలియబడిన పాపములో జీవించుట)
4. బాప్టిష్టు సంఘములనేకము రక్షణ నిశ్చయత బైబిలు వాగ్దానములైన ఉచిత బహుమతియనుటకు ప్రేరేపింపబడిరి. (కానీ సమస్త హెచ్చరికలను, ఉపదేశములను అశ్రద్ధ చేయుచున్నారు).

క్రైస్తవ రక్షణ నిశ్చయతను గూర్చిన క్రొత్త నిబంధన విభేదాలను గూర్చిన రెండు ప్రమాదములున్నవి.

5. ఒకసారి రక్షింపబడితే ఇక రక్షింపబడినట్లేయని తీర్మానించుట.
6. రక్షణ నిశ్చయతలో మానవ ప్రమేయాన్ని బలపర్చుట.

హెబ్రీ పత్రిక 6వ అధ్యాయం వివరంగా బోధిస్తుంది. "ఒక పర్యాయము తప్పి పోయిన వారు" ఇక తప్పిపోయిన వారే, మానవ ప్రయత్నములు (మంచి క్రియలు) విశ్వాసులను రక్షింపబడిన వారుగా ఉంచలేవు. (గల. 3:1-14). అయితే మంచి క్రియలు చేయుట క్రైస్తవుల గురియై యున్నది. (ఎఫెన.2:10) అవి దేవుని సంబంధించి యుండుటకునూ, పరిశుద్ధాత్మ మనలో స్థిర నివాసము కలిగి యున్నాడనుటకు సహజంగా కనిపించే ఫలితాలు. ఒకని నిజమైన రక్షణకు ఆధారము.

రక్షణ నిశ్చయతనగా పరిశుద్ధతకు బైబిలు యిచ్చు పిలుపును సౌమ్యపరచుటకు కాదు! వేదాంత పరంగా చెప్పాలంటే, నిశ్చయత అనునది త్రియేక దేవుని స్వభావము మరియు క్రియల మీద ఆధారపడి యున్నది.

1. దేవుని ప్రేమ మరియు దయ

2. కుమారుడు చేసి, ముగించిన ప్రాయశ్చిత్తార్థమైన పని

3. ఆత్మ మారు మనస్సు పొందిన విశ్వాసిని క్రీస్తు వద్దకు లాగి, వారిలో క్రీస్తు రూపమును నిర్మించుచున్నది.

ఈ రక్షణకు ఆధారము మార్పు చెందిన లోకమును గూర్చిన ఆలోచనలో మార్పు చెందిన హృదయములో మార్పు చెందిన జీవిత విధానము మరియు మార్పు చెందిన నిరీక్షణ. ఇది మంచి జీవిత విధానమును గూర్చి సాక్ష్యము లేక జీవితంలో ఉద్రేకముతో తీసుకొనిన నిర్ణయాలపై ఆధారపడి యుండదు. (అనగా ఫలము, మత్త. 7:15-23; 13:20-22. యోహాను 15). నిశ్చయత అనగా రక్షణవలె, క్రైస్తవ జీవితము వలె దేవుని దయకు స్పందించి జీవితాంతము వరకు దానిని కొనసాగించుట వంటిది. ఇది మార్పు చెందిన, జీవితాన్ని మార్చుచున్న విశ్వాసము!

- ☐ **"సాక్ష్యమిచ్చెను"** ఇది మరియొక మిశ్రమ పదము. పరిశుద్ధాత్మ, విశ్వాసుల ఆత్మతో కూడి సాక్ష్యమిచ్చుచున్నది. పౌలు ఈ మిశ్రమ పదాన్ని 2:15; 8:16 మరియు 9:1లో ఉపయోగించుచున్నాడు.

**8:17** "అయితే" వ. 9, 10, 11, 13 (రెండు పర్యాయములు) 17 (రెండు పర్యాయములు)లలో షరతులతో కూడిన వాక్యములు వరుస క్రమములో ఉన్నవి. అవి అన్నియు మొదటి తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యములు. రచయిత ఉద్దేశ్యం ప్రకారము అవి అన్నియు సత్యమే లేక రచనా ప్రయోజనము నిమిత్తము వాడి యుండవచ్చును. రోమా సంఘములో ఈ గ్రంధమును చదువు వారందరును క్రైస్తవులని ఆరోపించుచున్నారు.

- ☐ ఈ వచనములో మూడు మిశ్రమ పదాలు Syn, ను ఉపయోగిస్తున్నవి. దీని భావము "ఒకరితో మరియొకరు ఏకీభవించి పనిచేయుట". విశ్వాసులు వారసత్వమును క్రీస్తుతో కూడా పంచుకొందురు; విశ్వాసులు శ్రమలను క్రీస్తుతో పంచుకొందురు; విశ్వాసులు క్రీస్తుతో కూడా మహిమను పంచుకొందురు. 22 వ. (రెండు పర్యాయములు) 26 మరియు 27 వచనములలో మరి ఎక్కువ Syn మిశ్రమ పదములు ఉన్నవి. ఎఫె. 2:5-6లో కూడా మూడు Syn మిశ్రమ పదములున్నవి అవి క్రీస్తులో విశ్వాసుల జీవితమును వర్ణిస్తూ ఉన్నవి.

- ☐ **"వారసులు"** ఇది విశ్వాసులను గూర్చి వివరించు మరియొక కుటుంబ సంబంధమైన ఉదాహరణ (4:13-14; 9:8; గల 3:29), క్రింద ఇవ్వబడిన ప్రత్యేకాంశమును చూడుము.

### ప్రత్యేకాంశము : విశ్వాసుల స్వాస్థ్యము.

సమస్తమునకు వారసుడైన యేసుక్రీస్తుతో విశ్వాసులు కలిగి ఉన్న బంధమును బట్టి విశ్వాసులు అనేకమైన వాటిని స్వతంత్రించుకొందురని లేఖనము చెప్పుచున్నది (హెబ్రీ. 1:2), మరియు వారు వీటిలో క్రీస్తుతో కూడ ఈ క్రింది వాటిలో సహవారసులు (రోమా. 8:17; గల. 4:7)

1) దేవుని రాజ్యము (మత్తయి 25:34, I కొరింథి 6:9 - 10; 15:50)

2) నిత్య జీవము (మత్తయి 19:29)

3) దేవుని వాగ్దానములు (హెబ్రీ 6:12)

4) దేవుడు తన వాగ్ధానాలను పరిరక్షించు విషయంలో (I పేతు 1:4; 5:10)

☐

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి** | **"మనము నిజముగా ఆయనతో కూడా శ్రమ ననుభవించిన యెడల"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"నిజముగా మనమాయనతో కూడా శ్రమ ననుభవించిన యెడల"** |
| **టి.ఇ.వి.** | **"క్రీస్తు శ్రమలలో మనము పాలి భాగస్తులగుటకు"** |
| **జె.బి.** | **"ఆయన శ్రమలను పంచుకొంటూ"** |

విశ్వాసులకు శ్రమ అనునది పతనమైన ఈ ప్రపంచంలో ఒక నియమము (మత్తయి 5:10-12; యోహాను 15:18-21; 16:1-2; 17:14; అపో.కా. 14:22; రోమా 5:3-4; 8:17; II కొరింథీ 4:16-18; ఫిలి 1:29; I థెస్స 3:3; II తిమో 3:12; యాకోబు 1:2-4; I పేతు 4:12-19).

యేసు ఒక మాదిరిని ఉంచాడు (హెబ్రీ 5:8). ఈ అధ్యాయములోని మిగిలిన భాగము ఈ విషయాన్ని వివరించుచున్నది.

☐ **"క్రీస్తుతో కూడ మహిమ పొందుదము"** యోహాను రచనలలో అతడెప్పుడు యేసుక్రీస్తు మరణము గూర్చి మాట్లాడినను దానిని 'మహిమ పరచబడుటగా పరిగణించాడు.' తాను అనుభవించిన శ్రమల మూలమున మహిమ పరచబడెను. విశ్వాసుల స్థానసంబంధమైన రక్షణ ద్వారాను, యేసు కొనసాగుచుండన రక్షణ ద్వారాను యేసు జీవితంలో జరిగిన సంఘటనలను పంచుకొందురు (రోమా.6). ప్రత్యేకాంశము చూడుము : దేవుని రాజ్యములో పరిపాలన చేయుట. 5:17-18. లో.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము : 8:8-25.**

**[18]మన యెడల ప్రత్యక్షము కాబోవు మహిమ యెదుట ఇప్పటికాలపు శ్రమలు ఎన్నతగినవు కావని యెంచుచున్నాను. [19]దేవుని కుమారుల ప్రత్యక్షత కొరకు సృష్టి మిగుల ఆశతో తేరి చూచుచు కనిపెట్టుచున్నది. [20,21]ఏలయనగా సృష్టి, నాశనమునకు లోనయిన దాస్యములో నుండి విడిపింపబడి, దేవుని పిల్లలు పొందబోవు మహిమ గల స్వాతంత్ర్యము పొందురునను నిరీక్షణ కలదై, స్వేచ్ఛగా కాక దాని లోపరచినవాని మూలముగా వ్యర్థపరచబడెను. [22]సృష్టి యావత్తు ఇది వరకు ఏకగ్రీవంగా మూలుగుచు ప్రసవ వేదన పడుచున్నదని యెఱుగుదుము. [23]అంతేకాదు, ఆత్మ యొక్క ప్రథమ ఫలములు నొందిన మనము కూడ దత్తపుత్రత్వము కొరకు, అనగా మన దేహము యొక్క విమోచనము కొరకు కనిపెట్టుచు మనలో మనము మూలుగుచున్నాము. [24]ఏలయనగా మనము నిరీక్షణ కలిగిన వారమై రక్షింపబడితిమి. నిరీక్షింపబడునది కనబడునప్పుడు నిరీక్షణతో పనియుండదు. తాను చూచుచున్న దానికొరకు ఎవడు నిరీక్షించును? [25] మనము చూడనిదాని కొరకు నిరీక్షించిన యెడల ఓపికతో దాని కొరకు కనిపెట్టుదము.**

**8:18 "యెంచుచున్నాను".** దీని అసలు భావము కలిపివేయుట. ఇది ప్రస్తుతాన్ని గరించి చెప్పే మధ్యస్థ సూచకము. పౌలు క్రైస్తవ శ్రమల భావాన్ని వివరించుటకు ప్రయత్నించుచున్నాడు. సరియైన రీతిలో పరిశోధించబడిన ముగింపునకు చేరుటకు ఉపయోగపడు జమ లెక్కలకు ఉపయోగించు పదమై యున్నది. రోమా పత్రికలో పదే పదే కనిపించు ఒక అంశము ఇది. (2:3లో వివరణ చూడుము). విశ్వాసులు వారు గ్రహించిన ఆత్మీయ సత్యముల వెలుగులో నడువవలెను.

☐ **"శ్రమలు"** క్రీస్తును సేవించుట వలన కలుగు శ్రమలను గూర్చిన కొంత వివరణను మనము ఈ క్రింది వాటిలో చూడగలము. I కొరి. 4:9-12; II కొరి. 4:7-12; 6:4-10; 11:24-27; హెబ్రీ 11:35-38.

☐ **"ఇప్పటి కాలము"** ప్రపంచ చరిత్ర రెండుగా విభజింపబడినదని యూదులు నమ్ముదురు. ఒకటి, ప్రస్తుత పాప సంబంధమైన యుగము, రెండవది రాబోవు నీతి సంబంధమైన యుగము, (మత్త. 12:32; మార్కు 10:30). పాత నిబంధన గ్రంథము మెస్సయ్య వచ్చి నీతి సంబంధమైన నూతన ఏర్పాటు చేయునని ఎదురు చూస్తుంది. ఏమైనప్పటికి యేసుని రెండు రాకడలు, ఒకటి రక్షకునిగా (అవతారము) మరియు రెండవది ప్రభువుగా (రెండవ రాకడ), రెండు యుగాలను కలుపుతుంది. విశ్వాసులు దేవుని రాజ్యము వచ్చియున్నది, రాబోవుచున్నది అను రెండు బోధనల మధ్య తికమక పడుచూ ఉన్నారు. ప్రత్యేకాంశము : ఈ యుగము మరియు రాబోవు యుగము. 12:2.

☐ **"ఎన్నతగని .... మహిమ"** ఈ రెండు పదములు పాత నిబంధనలో భారము - భారమైన అనబడినది బహు విలువైనది. ఎన్నతగిన అనునది వ్యాపార సంబంధమైన పదము దీని భావము "ఎన్నగలిగినంత లెక్కించుట". హెబ్రీ పదము 'మహిమ' కూడా "భారముగా ఉండుట" అను మూల పదము నుండి వచ్చినదే. దీని భావము బంగారము వలె విలువైనది.

**పూర్తి వివరణ 3:23లో చూడుము.**

**"మహిమ"** అను మాట పౌలు రచనలలో భవిష్యత్ సంగతులను గూర్చిన విషయాల పరిచయముగా ఉన్నది. ఇది తిరిగి రాబోవుచున్న, మహిమ పర్చబడిన, హెచ్చరించబడిన క్రీస్తు ప్రకాశము మరియు శక్తిని సూచించుచున్నది. (కొల. 3.4) 3:23లో వున్న "మహిమ" ప్రత్యేకాంశము చూడుము.

☐ **"మన యెడల ప్రత్యక్షము కాబోవు చున్నది"** ఈ 'పాసివ్ (డిపోనెంట్: వాఙ్మూలం ఇచ్చువాడు) వాయిస్' దేవుడు లేక పరిశుద్ధాత్మ యొక్క రాయబారిని సూచించుచున్నది (వ. 20). విశ్వాసులు ఈ లోక జీవితము విశ్వాసమును బట్టి జీవించుదురు, జ్ఞానమును బట్టి కాదు (వ. 24 మరియు 1 కొరి. 2:9; 13:12; II కొరి. 5:7 మరియు హెబ్రీ 11:1).

**8:19 "సృష్టి మిగుల ఆశతో కనిపెట్టుచున్నది"** భౌతికమైన సృష్టి బహుదూరమున ఉన్నవాటిని చూచుటకు తలపైకెత్తి

చూచుచున్న ఒక వ్యక్తి వలె వివరించబడింది. ఆదాము, హవ్వలు దేవునిపై తిరుగుబాటు చేసినపుడు అననుకూలమైన రీతిలో ప్రభావితమైంది (ఆది 3:17-19) సృష్టి అంతయూ నిశ్చయముగా విమోచింపబడుతుంది, (తిరుగుబాటు చేసిన దేవదూతలు, అవిశ్వాసులైన మానవులు మరియు వారి కొరకు ఏర్పాటు చేయబడిన ఏకాంత ప్రదేశము మినహా. బ్రూస్ కోర్లీ మరియు కర్టియస్ వాగన్, రోమన్స్, పే. 95, ఫుట్ నోట్ 45 చూడుము).

**ప్రత్యేకాంశము : ప్రకృతి సంబంధమైన వనరులు.**

**1. పరిచయము:**

ఎ. సృష్టి అంతయు దేవునికి మానవాళితో గల ప్రేమ కార్యానికి ముఖ్య ఘట్టము.

బి. పతనంలో అది పాలిభాగస్తురాలైంది (ఆది. 3:17; 6:1-; రోమా 8:18-20). మరియు అది భవిష్యత్తులో జరుగు విమోచన కార్యములో కూడా భాగస్తురాలైనది (యెష. 11:6-9; రోమా. 8:20-22; ప్రక. 21-22).

సి. పాప భరితమైన, పతనమైన మానవాళి స్వార్థానికి విడిచిపెట్టబడి, ప్రకృతిని భంగపరిచింది. క్రింద ఇవ్వబడినది "ద కెనాల్ ఆఫ్ వెస్ట్ మినిస్టర్" నుండి తీయబడిన ఉదాహరణ.

డి. దేవుని పరిచారకుని వలె మానవాళి అధికారము చేయాలి (హెబ్రీ, నడచుట, అడుగుపెట్టుట) (ఆది 1:28-30; కీర్త 8:3-8; హెబ్రీ 2:6-8) దేవుడు సృష్టి కర్తయును, కొనసాగించువాడును, విమోచకుడును మరియు ప్రభువునై యున్నాడు. (నిర్గ. 19:5; యోబు 37-41; కీర్త. 24:1-2; 95:3-5; 102:25; 115:15; 121:2; 124:8; 134:3; 146:6; యెష 37:16).

ఇ. మానవాళి యొక్క పరిచారకత్వము ఆది-కాండము 2:15లో చూడగలము. పండించి, భూమిని నింపించి దాని కాయవలెను (లేవి. 25:23; I దిన. 29:14)

2. దేవుడు సృష్టిని ప్రేమించుచున్నాడు, ప్రత్యేకముగా జంతువులను ప్రేమించును.

ఎ. జంతువుల విషయంలో తగిన భద్రత తీసుకొనుటకు మోషే ధర్మ-శాస్త్రము సహాయపడుతుంది.

బి. యెహోవా మకరముతో ఆటలాడుచున్నాడు కీర్త 104:26

సి. దేవుడు జంతువులను భద్రపర్చుచున్నాడు (యోనా 4:11)

డి. భవిష్యత్తులో ప్రకృతి యొక్క స్థానము (యెష 11:6-9; ప్రక 21-22)

3. ప్రకృతి కొంతవరకు దేవుని మహిమ పరచుచున్నది.

ఎ. కీర్తన 19:1-6

బి. కీర్తన 29:1-9

సి. యోబు 37-41

4. నిబంధన విషయంలో దేవుని ప్రేమను నమ్మకత్వమును చూపించు ఒక మార్గమే ప్రకృతి.

ఎ. ద్వితి 27-28; I రాజులు 17

బి. ప్రవచన గ్రంథములన్నింటిలో

బి. క్రొత్త నిబంధన

1. దేవుడు సృష్టి కర్తగా తెలియబడెను. సృష్టికర్త ఒక్కడే, త్రిత్వమైయున్న దేవుడు (ఎలోహిమ్, ఆది 1:1; ఆత్మ, ఆది 1:2; మరియు (క్రీస్తు, క్రొత్త నిబంధన) మిగిలినదంతయు సృష్టింపబడెను.

ఎ. అ.కా. 17:24

బి. హెబ్రీ 11:3

సి. ప్రక. 4:11

2. సృష్టి కార్యములో యేసు దేవుని ప్రతినిధియై యున్నాడు.

ఎ. యోహాను 1:3, 10

బి. I కొరింథి 8:6

సి. కొల 1:16

డి. హెబ్రీ 1:2

3. యేసు తన ప్రసంగములలో ప్రకృతి విషయంలో దేవుని కాపుదలను గూర్చి ప్రస్తావించాడు

ఎ. మత్తయి 6:26, 28-30, ఆకాశపక్షులు, అడవి పువ్వులు

బి. మత్తయి 10:29, పిచ్చుకలు

4. సృష్టిని గూర్చిన దేవుని జ్ఞానము విషయంలో మానవులు బాధ్యత వహించవలెనని పౌలు రూఢి పర్చుచున్నాడు.

**III ముగింపు**.

ఎ. మనము ఈ ప్రకృతి క్రమము ద్వారా బంధింపబడితిమి. పాపులైన మానవులు వారికి ఇతర బహుమతులుండినట్లు దేవుడు బహుమతిగా ఇచ్చిన ప్రకృతిని దుర్వినియోగము చేసిరి.

బి. ప్రకృతి క్రమము అనిత్యమైనది. అది గతించిపోతుంది. (II. పేతు. 3:7) దేవుడు ప్రపంచమును చారిత్రాత్మకమైన క్రమములోనికి నడిపించుచున్నాడు.

సి. పాపము తన శాపమును వ్యాపింపజేయుచున్నది, గానీ దేవుడు దానికి హద్దుల ఏర్పరచి యున్నాడు. సృష్టి విమోచింపబడుచున్నది (రోమా. 8:18-25).

☐ **"ప్రత్యక్షత కొరకు"** దీని భావము తెరుచు నిమిత్తము, లేదా తెలియపర్చు నిమిత్తము "అపోకలిప్స్". రెండవ రాకడను సహజంగా దీనిని ప్రత్యక్షతయని, లేక రాకడయని సూచించబడింది (I కొరి. 1:7-8; I పే. 1:7, 13).

☐ **"దేవుని కుమారులు"** ఇది క్రైస్తవులను గూర్చి వివరించుటకు వాడబడిన సాధారణ కుటుంబ పరమైన ఉదాహరణ (8:14,16). ఇది దేవుని తండ్రిగాను, యేసుని ఏకైక కుమారుని గాను ప్రస్తావించుచున్నది (యోహాను.118; 3:16; 18; హెబ్రీ. 1:2; 3:6; 5:8; 7:28; I యోహాను 4:9).

పాత నిబంధన గ్రంథములో ఇశ్రాయేలు దేవుని కుమారుడు (హోషేయ 11:1) మరియు రాజు దేవుని కుమారుడుగా పిలువబడెను (2. సమూ.7). క్రొత్త నిబంధనలో మొట్టమొదటిగా మత్తయి 5:9లో ఈ తలంపు ప్రస్తావించబడింది. (మరియు యోహాను. 1:12; II కొరి. 6:18; గల. 3:26; I యోహాను 3:1,10; ప్రక. 21:7)

**8:20. ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.**

**ఎన్ఆర్ఎస్‌వి.** **"సృష్టి నిరర్థకమునకు లోనయినది"**

**టి.ఇ.వి.** **"సృష్టి, నిరూపయోగముగునట్లు దండించబడింది."**

**జె.బి.** **"సృష్టి తాను సృష్టించబడిన ఉద్దేశ్యమును నెరవేర్చుకోనిదిగా అగుటకు తగిన పొరబాటు ఏమియు అది చేయలేదు."**

దీనిని 'నిరర్ధకము", "నిరుపయోగము" అని తర్జుమా చేయవచ్చును. సెప్టుజింటులో వివిధ రకాలుగా తర్జుమా చేయబడింది - అర్థము లేనిది, విలువలేనిది, ఉపయోగము లేనిది, అబద్దపు దేవుళ్ళు (విగ్రహాలు), మరియు శూన్యము. సృష్టియంతయు దేవుడు ఉద్దేశించిన పనికి ఉపయోగపడనిదిగా మారింది (ఆది. 3:17-9), కానీ ఒక దినాన దేవుడు దాని నాశనానికి సంబంధించిన శాపమును తీసివేస్తాడు (ప్రక. 22:3). దేవుడు కోరుకొనినది ఈ విధమైన ప్రపంచము కాదు.

☐ **"దానిని లోపరిచన వానిద్వారా, నిరీక్షణలో"** ఇక్కడ క్రియ "ఆరోయిస్ట్ పాసీవ్", మరియు ఇది దేవునిని సూచించుచున్నది. (ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, టి.ఇ.వి). ఆయన భౌతికమైన సృష్టిని నిరర్ధకమగునట్లు చేశాడు.

1. మానవుల తిరుగుబాటును బట్టి

2. మానవులు తనవైపునకు తిరుగునట్లు (ద్వితి. 27-29).

ఉద్వేశ్యపూర్వకమైన ఈ వాక్యము ఒకదినాన ముగిసిపోతుంది. విమోచింపబడిన మానవాళికి వాగ్దానము చేయబడి భౌతికమైన భవిష్యత్తు ఉన్నది (శరీరము మరియు ప్రపంచమునకు).

ఆదాము తిరుగు-బాటు దేవునికి ముందుగానే తెలియును. అది జరుగునట్లు దేవుడు అనుమతించాడు మరియు మానవునితో పనిచేయుటకు దేవుడు నిర్ణయించుకొన్నాడు. దేవుడు కోరుకొనిన ప్రపంచము ఈ విధమైనది కాదు. ఒక దినాన నిలిచి ఉండబోవు ప్రపంచము ఇది కాదు (I పేతు.3:10; ప్రక. 21:1-3), 5:2లో ఉన్న "నిరీక్షణ" వివరణ చూడుము.

**8:21 "సృషి, నాశనమునకు లోనయిన దాస్యము నుండి విడిపింపబడి"** ప్రకృతి నిత్యత్వములో భాగమైయున్నది

(యెష. 11:6-10). పరలోకము నూతనముగా రూపించబడిన భూమి యొద్దకు చేరుతుంది (మత్త. 5:18; 24:35; II పేతు. 3:10; ప్రక. 21:1). ఏదేను యొక్క భవిష్యత్తు ఆహ్లాదకరమైనదిగా ఉంటుంది; దేవునికి మానవునికి మధ్య సహవాసము, వ్యక్తికి, వ్యక్తి మధ్య సహవాసము, మానవాళికి జంతువులకు మధ్య సంబంధము, మానవాళికి, భూమికి మధ్య సంబంధము భ్యవిష్యత్తులో ఆహ్లాదకరంగా ఉంటుంది. బైబిలు దేవునితోను, మానవాళితోను, జంతువులతోను ఏదేను తోట అమరికలో వారి మధ్య ఉన్న సహవాసము, అన్యోన్యతను గూర్చిన మాటలతో ఆరంభమౌతుంది (ఆది. 1-2) మరియు దాని ముగింపు కూడా అదే విధంగా ఉంటుంది (ప్రక. 21-22)

- **"దేవుని పిల్లలు పొందబోవు స్వాతంత్ర్యములోనికి"** వ.14లో విశ్వాసులు "దేవుని కుమారులు" గాను, వ. 16లో "దేవుని పిల్లలు" గాను, మరియు వ. 17లో దేవుని వారసులుగాను పిలువబడిరి. వ.18లో భవిష్యత్‌లో కలుగు దేవుని మహిమ విశ్వాసులకు బయలు పర్చబడింది. వ.19లో దేవుని పిల్లలను ప్రత్యక్ష పర్చుటకు సృష్టి మిగుల ఆశతో ఎదురు చూచుచున్నది, ఎందుకనగా భవిష్యత్తులో కలుగు మహిమలో వారు భాగస్తులు కాబోవుచున్నారు (వ. 21). సృష్టి మరలా తన స్థితిలోకి తీసుకొని రాబడుట, ముఖ్యముగా మానవులు, దేవుని అనాది సంకల్పము నెరవేరుటకు అవకాశము కల్పించుచున్నది. దేవుడు, మానవులు సహవాసము కలిగి ఉండు నిమిత్తము దేవుని స్వరూపమందు మానవులు సృష్టింపబడిరి.

**8:22 "సృష్టి యావత్తు మూలుగుచు"** ఇక్కడ పౌలు మరియొక Syn, మిశ్రమ పదాన్ని వాడియున్నాడు. దీని భావము "సృష్టి యావత్తు"; సృష్టిలో ఉన్నవన్నియూ ఒకదానితో మరియొకటి ఏకమై అనేక విషయాలు ఇతడు దీనిలో క్రోడీకరించాడు. బహుశా ఇతడు యిర్మి. 12:4,11 ను సూచించుచుండి యుండవచ్చును (ద్వితి. 27-29). మనుష్యుల పాపము వలన పాడుగా చేయబడిన దానిని బట్టి రోదన పడుచున్న ఇశ్రాయేలు సూచించు చుండవచ్చును.

- **"ప్రసవ వేదన పడుచున్నది"** యూదా ప్రజలలో దీనిని "నూతన యుగపు ప్రసవ వేదన" అని సంబోధించుదురు. (మార్కు 13:8). నీతి యుక్తమైన నూతన దినము యొక్క అరుణోదయము వచ్చుట అనునది సమస్యలు లేకుండా జరుగదు. పతనమైన ఈ భూగోళము మీద విలువలు, ఆత్మీయ పరిస్థితులు చెడిపోయినవి (II థెస్స 2:1-12 మరియు ఏడు ముద్రలు, ఏడు బూరలు, ఏడు పాత్రలు ప్రక. 5-18).

ఈ సందర్భములో మూడు రకములైన "వేదనలు" మనము చూడగలము. (1) సృష్టి (వ. 22) (2) విశ్వాసులు (వ. 23) మరియు (3) విజ్ఞాపన చేయు పరిశుద్ధాత్మ వేదన (వ. 26). ఇవన్నియు ఆది. 3వ అధ్యాయములో జరిగిన సంభవాన్ని బట్టి (ఈ ఉదాహరణ వ. 16 నుండి వచ్చినది)

**8:23 "మనము మనమే .... మనము మన యొక్క ..... మన."** ఈ మూడు సర్వ నామములు నొక్కి చెప్పబడినవి మరియు తిరిగి మరలా చెప్పబడినవి.

- **"ఆత్మ యొక్క మొదటి ఫలములు"** ఈ పదము ఆధునిక గ్రీకు భాషలో వివాహ నిశ్చితార్థమునకు తొడిగే ఉంగరానికి ఉపయోగించబడింది. ఇది II కొరి. 1:22లో "ఆత్మను ముద్రగా" మరియు II కొరి. 5:5లో మరియు ఎఫ. 1:14లో "ఆత్మ సంచకరువుగా" అనువాటికి సంబంధించినదిగా ఉన్నది.

  పాత నిబంధనలోని ప్రథమ ఫలములు రాబోవు పంటను గూర్చిన వాగ్దానము, అవి పంట అంతటికీ దేవున్ని సొంతదారుడు అని చూపించుచున్నది. పునరుతానమునకు యేసు మొదటి ఫలమై యుండినట్లు, ఆత్మ నూతన యుగానికి ప్రథమ ఘనమైయున్నది (I కొరి. 15:20). విశ్వాసులు, దేవుని పిల్లలుగా, ఇప్పుడు కూడా పరిశుద్ధాత్మ వారితోనూ, వారిలో నివసించి యున్నందు వలన పరలోకపు ఆనందాన్ని అనుభవించుచున్నారు. ఇది వచ్చేయున్నది మరియు రాబోవుచున్నది అను యూదుల రెండు యుగములను గురించిన సమస్యయైయున్నది. విశ్వాసులు పరలోక రాజ్య వారసులును, భూలోక నివాసులు యున్నారు.

- **"మనలో మనము మూలుగు చున్నాము"** ఇది యూదుల రెండు యుగములు "వచ్చేయున్నది" మరియు "ఇంకనూ రాని", ఒక దానిలో ఒకటి యిమిడి యున్న యుగముల తార్కికమైన స్థితిని గురించి చెప్పుచున్నది. దేవుని రాజ్యము మన మధ్యలో ఉన్నది కానీ సంపూర్ణముగా లేదు. విశ్వాసులు పునరుద్ధాన జీవమును కలిగి ఉన్నారు, అయినప్పటికినీ భౌతికంగా వారు మరణించబోవు చున్నారు (I కొరి. 5:2-4). మనము రక్షింపబడితిమి కానీ పాపము చేయుచుంటిమి( రోమా - 7).

- **"దత్త పుత్రత్వము కొరకు కనిపెట్టుచున్నాము"** దత్త స్వీకారమనునది పౌలుకు ఇష్టమైన రక్షణను గురించిన కుటుంబపరమైన ఉదాహరణ (వ. 15). "విశ్వాసులు" రక్షణయనునది ఒక తీర్మానముతోను, విశ్వాసముతోను ఆరంభమై క్రీస్తు స్వరూపములోనికి మార్చబడు ఒక క్రమమైయున్నది. పునరుతాన దినము వరకు విశ్వాసులు రక్షణ సంపూర్ణముగా పొందిన వారు కారు. (వ. 30 మరియు I యోహాను. 3:2).

కొన్ని గ్రీకు ప్రతులలో "దత్త స్వీకారము" అను మాట విడిచిపెట్టబడినది. (ఎమ్.ఎస్.ఎస్,పే[46], డి. ఎఫ్.జి) మరియు కొన్ని లాటిన్ ప్రతులు. అయినప్పటికినీ - ఎ, బి, సి కొన్ని ప్రాచీన లాటీను, వల్గేట్, సిరియా మరియు అమెరికా వారి తర్జుమాలలో ఇది చేర్చబడినది. దీనిని చేర్చుటను యు.బి.ఎస్[4] దీని "ఎ" తరగతికి చెందినదిగా (వాస్తవమైనదిగా) పరిగణించింది.

- ☐ **"మన దేహము యొక్క విమోచనము"** దీని భావము "అమ్మిన దానిని తిరిగి కొనుట" పాత నిబంధన గ్రంధములో బానిసత్వములో ఉండిన ఒక వ్యక్తి తన బంధువు (గోఏల్) వలన విడిపింపబడుటను వివరించుటకు పాత నిబంధనలో ఈ తలంపు వాడబడెను. ఇది దేవుడు మానవాళిని పాపపు బానిసత్వం నుండి విడిపించుటకు ఉదాహరణముగా వాడబడెను. ఇక్కడ చెల్లింపబడిన క్రయము పాపరహితుడైన దేవుని కుమారుడు.

  క్రైస్తవ్యము యూదా మతము వలె (యోబు. 14:14-15; 19:25-26 దాని. 12:2) విశ్వాసులు నిత్యత్వములో భౌతికమైన శరీరాన్ని కలిగియుందురు (మానవ శరీరము కాకపోయినప్పటికినీ I కొరి. 15:35-49). విశ్వాసుల ఆత్మ సంబంధమైన శరీరాలు నూతన యుగానికి, దేవునితో సన్నిహిత సంబంధం కలిగి జీవించుటకు అనువైనవిగా సిద్ధపర్చబడును.

**8:24 "మనము నిరీక్షణ గల వారమై రక్షింపబడితిమి"** ఇది అనిశ్చితమైన, నిశ్చేష్టమైన సూచన యిచ్చు కాలములో ఉన్నది. 23 వచనం భవిష్యత్తులో కలుగు రక్షణను సూచించుచుండగా 24 వ వచనం పరిశుద్ధాత్మ యొక్క ప్రాతినిధ్యం ద్వారా రక్షణ కలుగునని సూచించుచున్నది. క్రొత్త నిబంధన గ్రంధము రక్షణను గురించి చెప్పుటకు వివిధ రకములైన క్రియా కాలాలను ఉపయోగించి యున్నది.

1. ఆరోయిస్ట్ అ. కా. 15:11 (రోమా 8:24; 2 తిమో. 1:9; తీతు. 3:5 మరియు రోమా 13:11 భవిష్యత్తును గురించిన పరిచయంతో 'ఆరోయిస్ట్' వాడబడింది.
2. 'పర్ఫెక్ట్' ఎఫ్. 2:5,8. గతించిన కాలంలో సంపూర్తి చేయబడినట్లు చూపించుట.
3. 'ప్రజంట్' 1 కొరి. 1:18; 15:2; 2. కొరి. 2:15; 1పేతు. 3:1; 4:18. ప్రస్తుత కాలమందు జరుగుచుండిన కార్యముగా చూపించబడుట.
4. ఫ్యూచర్, (క్రియా కాలములో లేక దాని సమయంలో), రోమా 5:9, 10; 10:9; 1 కొరి. 3:15; ఫిలి. 1:28; 1 థెస్స. 5:8-9; హెబ్రీ. 1:14; 9:28.

గనుగ రక్షణయనునది విశ్వాస సంబంధమైన ప్రాధమిక తీర్మానముగా ఆరంభమగును, మరియు ఒక దినాన కనబడునట్లు సంపూర్ణమగునట్లు జీవితంలో అనుసరించవలసిన ఒక విధానముగా మారును.

**8:25 "నిరీక్షణ" క్రింద ఇవ్వబడిన ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము : నిరీక్షణ**

పౌలు ఈ పదాన్ని తరచుగా వివిధ సందర్భాలలో ఆయా విషయాలకు సంబంధించినదను ఆలోచనలో వాడెను. తరుచుగా ఇది విశ్వాసుల విశ్వాసం సంపూర్ణమైనదని తెలుపు విషయంలో వాడబడెను (ఉదా: 1తిమోతి 1:1). ఇది "మహిమ" "నిత్యజీవము", "రక్షణ యొక్క కడపటి స్థితి", "రెండవ రాకడ" మొదలగు వాటిగా చెప్పబడింది. సంపూర్ణమగుననునది నిశ్చయము అయితే అది జరుగు కాలము భవిష్యత్తు గాను, తెలియబడనదిగాను చూపబడెను. ఇది సాధారణంగా "విశ్వాసము" "ప్రేమ" అను వాటితో కలిపి ఉపయోగింపబడింది (1 కొరి. 13:13; 1 థెస్స. 1:3 II 2:16) పౌలు ఉపయోగములలో కొన్నింటిని ఈ క్రింది పొందుపర్చుచున్నాము.

1. రెండవ రాకడ, గల. 5.5; ఎఫే. 1:18; 4:4; తీతు 2:13
2. యేసే మన నిరీక్షణ, I తిమోతి 1:1
3. విశ్వాసులు దేవునితో నిలువబడవలెను, కొల. 1:22, 23; I థెస్స. 2:19
4. పరలోకము మీద నిరీక్షణ యుంచుట కొల. 1:5
5. సువార్తయందు నమ్మికయుంచుట కొల. 1:23; I థెస్స 2:19
6. సంపూర్ణమైన రక్షణ, కొలస్సీ. 1:5; I థెస్స, 4:13; 5:8.
7. దేవుని మహిమ, రోమా. 5:2; II కొరి. 3:12; కొల.1:27.
8. క్రీస్తు ద్వారా అన్యులకు రక్షణ కొల. 1:27.
9. రక్షణను గురించిన దేవుని నిశ్చయత, I థెస్స 5:8.
10. నిత్య జీవము, తీతు. 1:2; 3:7.
11. క్రైస్తవ పరిపక్వత యొక్క ఫలితాలు, రోమా 5:2-5.
12. సర్వమానవాళి యొక్క విమోచన, రోమా 8:20, 22.

13. దత్త స్వీకారము సంపూర్తియగుట, రోమా. 8:23-25

14. దేవునికి పేరు రోమా. 15:13.

15. విశ్వాసులను గురించిన పౌలు కోరిక, II కొరి. 1:7.

16. పాత నిబంధన గ్రంధము, క్రొత్త నిబంధన కాలములోని విశ్వాసులకు ఒక మార్గదర్శిని. రోమా. 15:14.

☐ **"ఓపికతో"** హుపోమోనీ అను పదము 5:3 మరియు 15:4-5లో కూడా వాడబడింది. విశ్వాసుల రక్షణ యనునది ఒక క్రమములో జరుగు పరిపక్వత మరియు ఒక దినాన అది సంపూర్ణమగును, స్థిరత్వము (ప్రక. 2:8, 11; 17, 26; 3:5, 12, 21; 21:7) అనునది బాప్తిస్టువారు అత్యధికముగా వ్యాపించు సిద్ధాంతమైన "ఒక పర్యాయము రక్షింపబడిన యెడల", "సంపూర్ణ రక్షణ", నిత్య రక్షణ పొందినట్లే" నకు బైబిలు సమతూకము అవసరమై యున్నది. అనేక బైబిలు సత్యాలు తార్కికమైన, సమస్యలతో కూడిన జతలుగా వివరించబడినవి.

**ప్రత్యేకాంశము : స్థిరముగా ఉండవలసిన ఆవశ్యకత.**

క్రైస్తవ జీవితానికి సంబంధించిన బైబిలు సిద్ధాంతాలు వివరించుటకు చాలా కష్టమైనవి. ఎందుకనగా అవి తూర్పు ప్రాంతపు, తర్కములతో కూడిన జతలుగా ఇవ్వబడినవి. ఈ జతలు ఒక దానితో ఒకటి విభేదించేవిగా ఉంటాయి. అయినప్పటికినీ బైబిలు సంబంధమైనవే. పశ్చిమ ప్రాంతపు క్రైస్తవులు ఒక దానిని అంగీకరించుట, దానికి వ్యతిరేఖమైన రెండవ దానిని చులకన చేయుటకు ప్రేరేపింపబడుతూ ఉంటారు. ఉదాహరణ.

1. రక్షణయనునది క్రీస్తును విశ్వసించుటకు, క్రీస్తు శిష్యత్వమునకు సంపూర్ణముగా సమర్ధించుకొనుటకు చేయు ప్రాధమిక తీర్మానమా?
2. రక్షణ అనునది శక్తిమంతుడైన దేవుడు కృప వలన చేయు ఎన్నికయై యున్నదా? లేక దేవుని అనుగ్రహానికి విశ్వాసముంచిన, మారు మనస్సు పొందిన మానవాళి యొక్క స్పందనయై యున్నదా?
3. రక్షణ యనునది ఒకసారి పొందిన యెడల మరలా పోగొట్టుకొనుట జరుగదా? లేక నిత్యము దాని విషయంలో జాగ్రత్త కలిగియుండవలెనా?

సంఘ చరిత్రలో, ఆరంభము నుండి ఇప్పటి వరకునూ, రక్షణను స్థిరముగా ఉండునట్లు కాపాడుకొను విషయము కలహ ప్రియమైనదిగా ఉన్నది. ఈ సమస్య క్రొత్త నిబంధన గ్రంధములో విభేధమైనవిగా కనిపించే కొన్ని వాక్యభాగాల వలన ఆరంభమైనవి.

1. నిశ్చయతను గూర్చిన లేఖన భాగాలు
   ఎ. యేసు చెప్పిన మాటలు (యోహాను. 6:37; 10:28-29)
   బి. పౌలు చెప్పిన మాటలు (రోమా 8:35-39; ఎఫ్ 1:13; 2:5, 8-9; ఫిలి. 1:6; 2:13; I థెస్స. 3:3; II తిమో. 1:12; 4:18).
   సి. పేతురు చెప్పిన మాటలు (I పే. 1:4-5)
2. ఓపికను గురించి తెలియజేయు లేఖన భాగాలు.
   ఎ. యేసు చెప్పిన మాటలు (మత్త 10:12; 13:1-9; 24-30; 24:13; మార్కు. 13:13; యోహాను. 8:31; 15:4-10; ప్రక. 2:7; 17, 20; 3:5, 12, 21).
   బి. పౌలు చెప్పిన మాటలు (రోమా. 11:22; I కొరి, 15:2; II కొరి. 13:5; గలతి. 1:6; 3:4; 5:4; 6:9; ఫిలి. 2:12; 3:18-20; కొల. 1:23).
   సి. హెబ్రీ పత్రిక రచయిత చెప్పిన మాటలు, (2:1; 3:6, 14, 4:14; 6:11).
   డి. యోహాను చెప్పిన మాటలు (I యోహాను 2:6; II యోహాను. 9)
   ఇ. తండ్రి చెప్పిన మాటలు (ప్రక. 21:7)

బైబిలు పరమైన రక్షణ సర్వ శక్తిమంతుడైన దేవుడు తన ప్రేమ, దయ, కృపల నుండి అనుగ్రహించును. పరిశుద్ధాత్మ ప్రయత్నము లేకుండా ఏ మానవుడునూ రక్షింపబడలేడు (యోహాను. 6:44,65). మొదటగా దేవుడు వచ్చి కార్యాచరణ సిద్ధపర్చును, తదుపరి విశ్వాసులు విశ్వాసముతోను, మారు మనస్సుతోను, స్పందించుట ఆరంభించి, కొనసాగించును. ఒడంబడిక వలన కలిగిన సంబంధమును బట్టి దేవుడు మానవులతో పని చేయును. దీనిలో ఆధిక్యతలు మరియు బాధ్యతలు యిమిడి యున్నవి.

రక్షణ మానవాళికంతటికి వాగ్దానము చేయబడింది. యేసు మరణము పతనమైన సృష్టి యొక్క పాపమును పరిహరించింది. దేవుడు ఒక మార్గాన్ని ప్రసాదించాడు, మరియు ఆయన స్వరూపమందు నిర్మించబడిన మానవాళి ఆయన ప్రేమకును, యేసులో ఆయన అనుగ్రహించిన రక్షణకు సానుకూలంగా స్పందించవలెనని కోరుకొనుచున్నాడు.

నీవు, ఒకవేళ, ఈ పాఠ్యాంశమును గురించి కాల్వినేతర దృష్టితో చదువవలెననిన ఈ క్రింది రచనలు చదువుము.

1. డేల్ మూడీ, ద వర్డ్ ఆఫ్ ట్రూత్, ఈర్డ్ మాన్స్, 1981 (పే. 348-365)
2. హొవార్డ్ మార్షల్, కెప్ట్ బై ద పవర్ ఆఫ్ గాడ్, బేతని ఫెలోషిప్, 1969
3. రాబర్ట్ షాంక్, లైఫ్ ఇన్ ద సన్, వెస్ట్ కోట్, 1961.

ఈ విషయంలో బైబిలు రెండు వేర్వేరు విషయాలను గురించి చెప్పుచున్నది. (1) రక్షణ నిశ్చయతను, ఫలములు లేని జీవితాన్ని జీవించుటకును, స్వార్ధపూరితమైన జీవితాన్ని జీవించుటకునూ ఒక అధికారిక పత్రముగా తీసుకొనుట (2) పరిచర్యలో పోరాటములు ఎదుర్కొను వారిని, వ్యక్తిగత పాపముతో పోరాడు వారిని ధైర్యపర్చుట. ఇక్కడ సమస్య ఏదనగా తప్పుడు ఆలోచనలు గల గుంపులు తప్పుడు వర్తమానమును తీసుకొని, అతి తక్కువ బైబిలు వాక్యములను తీసుకొని వేదాంత క్రమాన్ని తయారు చేయుదురు. కొంత మంది విశ్వాసులు ఖండితముగా నిశ్చయతను గురించిన వర్తమానము అవసరమను రీతిలో ఉన్నారు. కొంతమందికి క్రూరమైన హెచ్చరికలు అవసరమా? నీవు ఏ గుంపులో ఉన్నావు?

**ఎన్.ఏ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా)పాఠ్యాంశము 8:26-27[26]**

**అటువలె ఆత్మయు మన బలహీనతను చూచి సహాయము చేయుచున్నాడు. ఏలయనగా మనము యుక్తముగా ఏలాగు ప్రార్ధన చేయవలెనో మనకు తెలియదు గానీ, ఉచ్చరింపశక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షముగా విజ్ఞాపన చేయుచున్నాడు. 27 హృదయములను పరిశోధించు వాడు ఆత్మ యొక్క మనసు ఏదో యెరుగును; ఏలయనగా ఆయన దేవుని చిత్త ప్రకారము పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు.**

**8:26 "అటువలె"** ఇది ఆత్మయొక్క విజ్ఞాపన పరిచర్యను వ. 23-25లో ప్రస్తావించబడిన "మూలుగులు మరియు నిరీక్షించుట"తో జత చేసి యున్నది.

- **"ఆత్మ కూడా సహాయము చేయుచున్నాడు"** ఇది 'ప్రజంట్ మిడిల్ (డిపోనెంట్) ఇండికేటివ్.' ఇది Syn (వ.28) మరియు 'anti' తో కూడిన రెండు మిశ్రమ పదాల మిశ్రమ పదము. దీనిని "వేరొకరి సహాయము తీసుకొనుట" అని తర్జుమా చేయవచ్చును. ఇది ఈ సంధర్భములోను, మరియు లూకా 10:40 లోను చూడవచ్చును. త్రిత్వములోని దైవమంతయు విశ్వాసుల కోసమే. తండ్రియైన దేవుడు మానవాళి తరపున మరణించుటకు తన కుమారుని పంపెను. మరియు ఎల్లప్పుడు ఆయన మన కొరకు విజ్ఞానము చేయుచున్నాడు (వ. 34. I యోహాను 2:1) ఆత్మ, పతనమైన మానవాళిని, క్రీస్తు యొద్దకు నడిపించును, మరియు వారిలో క్రీస్తు స్వారూప్యమును ఏర్పరచును (యోహాను 16: 8-15). అలాగైన యెడల వేరొకరి సహాయము తీసుకొనుటయను భావమిచ్చు "సహాయము" అను పదము ఆత్మ ఒనరించు సహాయము (విజ్ఞాపనము)లో విశ్వాసులు కూడ పాలి భాగస్తులను ఆలోచనను సూచించుచున్నది.
- **"ఉచ్ఛరింప శక్యము కాని మూలుగులతో ఆ ఆత్మ తానే మన పక్షమున విజ్ఞాపనము చేయుచున్నాడు".** విశ్వాసులు వారు పడిపోయిన స్థితిలో మూలుగుదురు. ఆత్మ వారిని గురించిన విజ్ఞాపనములో మూలుగును. ఆత్మ విమోచింపబడిన వారిలోనే యుండి మూలుగును, యేసు కూడా తండ్రి కుడి పార్శ్వమున కూర్చుండి వారి కొరకు మూలుగును (వ. 27, 34; హెబ్రీ 9:24; I యోహాను 2:1). ఈ విజ్ఞాపనము విశ్వాసులను ప్రార్థించుటకు శక్తివంతులనుగా చేయును (వ. 15. గల. 4:6). ఈ భాగము, ఈ సందర్భములో భాషలలో మాట్లాడు ఆత్మీయ వరములను సూచించుట లేదు గానీ, విశ్వాసులకు బదులుగా ఆత్మ దేవునికి చేయు విజ్ఞానమును సూచించుచున్నది.
- **"విజ్ఞానము చేయుట"** ప్రత్యేకాంశమును చూడుము. పౌలు 'హుపర్' మిశ్రమ పదములు వాడుట. 1:30.

**8:27 "హృదయములను పరిశోధించువాడు".** ఇది పాత నిబంధన గ్రంథములో తరుచుగా తటస్థపడు అంశము (I సమూ. 2:7; 16:7; 1రా.జ. 8:39; I దిన. 28:9; II దిన. 6:30; కీర్త. 7:9; 44:21; సామె. 15:11; 20:27; 21:2; యిర్మి. 11:20; 17: 9-10; 20:12; లూకా. 16:15; అ.కా1:24; 15:8). దేవుడు నిజముగా మనలను ఎరుగును, మరియు ఇంకను మనలను ప్రేమించుచున్నాడు (కీర్త. 139).

- **"ఆయన పరిశుద్ధుల కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు"** ఆత్మ యొక్క పనులు యోహాను 16:2-15లో వివరంగా చెప్పబడినవి.

  **"పరిశుద్ధులు"** అను పదము ఫిలి. 4:21 లో విశ్వాసులందరినీ సూచించుటకు వాడబడినది, అనగా అన్ని సందర్భాలలోనూ బహువచనముగానే వాడబడింది. క్రైస్తవులు దేవుని కుటుంబములోని సభ్యులైయున్నారు, క్రీస్తు శరీరమై యున్నారు, వ్యక్తిగత విశ్వాసుల నుపయోగించి కట్టబడిన దేవాలయమై యున్నారు. వారు దీనికి పశ్చిమ ప్రాంతపు (అమెరికా సంఘ) వ్యక్తిగత స్వాతంత్ర్యమునకు సరిపడునదిగా ఉండవలసిన అవసరత ఉన్నది.

1:7లో ఉన్న "పరిశుద్ధులు" ప్రత్యేకాంశమును చూడుము.

**ప్రత్యేకాంశము : ఆత్మ యొక్క వ్యక్తిత్వము.**

రోమాలో "పరిశుద్ధాత్మని" స్వయంభవునిగా ప్రస్తావించుట ఇది మొదటి పర్యాయము. (ఈ పేరు వాడుట మొదటి పర్యాయము కాదు, 5:5; 9:1; 14:17; 15:13;16). పాత నిబంధన గ్రంధములో "దేవుని ఆత్మ" (అనగా "రువహ్") యెహోవా పనులను జరిగించుటకు కర్తగా ఉన్నాడు. అయితే ఆయన స్వయంభవుడుగా ఉన్నాడు అనుటకు ఆధారములు లేవు (అనగా పాత నిబంధన ఏక దేవతారాధన) అయినప్పటికినీ క్రొత్త నిబంధనలో పూర్తి స్వయంభవుడుగా, మరియు సంపూర్ణమైన వ్యక్తిత్వము కలిగిన వ్యక్తిగా ఆత్మను గురించి వ్రాయబడింది.

1. ఆయన దూషింపబడువాడు (మత్త 12:31; మార్కు 3:29)
2. ఆయన నేర్పించువాడు, బోధకుడు (లూకా. 12:12; యెహాను. 14:26)
3. ఆయన సాక్ష్యమిచ్చువాడు, (యోహాను. 15:26)
4. ఆయన ఒప్పుకొనజేయువాడు, నడిపించువాడు. (యోహాను 16:17-25)
5. "ఎవరు" అని పిలువబడిన వాడు (అనగా, హోస్) (ఎఫే. 1:14)
6. ఆయన వేదన పడువాడు (ఎఫే. 4:30)
7. ఆయన ఆర్పబడేవాడు (I థెస్స. 5:19)

త్రిత్వ సిద్ధాంత కర్తలు ప్రాధాన్యత నిచ్చు వాక్య భాగాలు కూడా త్రిత్వములోని మూడు వ్యక్తులను గూర్చి మాట్లాడుచున్నవి.

1. మత్త. 28:19
2. II కొరి. 13:14
3. I పేతు. 1:2

ఆత్మ మానవ కార్య కలాపాలతో ఐక్యపర్చబడింది.

1. అ. కా. 15:28.
2. రోమా. 8:26
3. I కొరి. 12:21
4. ఎఫె. 4:30
5. I థెస్స 5:15

అపొస్తుల కార్యముల గ్రంధ ఆరంభములోనే ఆత్మ యొక్క కార్యములు నొక్కి చెప్పబడినవి. పెంతెకోస్తు దినము పరిశుద్ధాత్మ కార్యములకు ఆరంభము కాదు గానీ, అది ఒక నూతన అధ్యాయము. యేసు నిత్యము ఆత్మను కలిగియున్నాడు. ఆయన యొక్క బాప్తిస్మము ఆత్మ చేయు కార్యములకు ఆరంభం కాదు, అది ఒక నూతన అధ్యాయము. లూకా బలమైన పరిచర్య చేయుటకు సంఘమును సిద్ధపర్చుచున్నాడు. యేసు ఇప్పుడు కూడా దృష్టి యున్నది. ఆత్మ దేవుని ప్రేమకు, క్షమాపణకు దేవుని స్వరూపములో ఉన్న మానవాళిని తిరిగి దేవునితో ఐక్యపర్చుటకునూ బలమైన సాధనమైయున్నది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము. 8:28-30.**

**"28 దేవుని ప్రేమించు వారికి అనగా ఆయన సంకల్పము చొప్పున పిలువబడిన వారికి మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము 29. ఎందుకనగా తన కుమారుడు అనేక సహోదరులలో జ్యేష్టుడగునట్లు, దేవుడెవరిని ముందుగా ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారగుటకు వారిని ముందుగా నిర్ణయించెను. 30. మరియు ఎవరిని ముందుగా నిర్ణయించెనో వారిని పిలిచెను; ఎవరిని పిలిచెనో వారిని నీతిమంతులుగా తీర్చెను; ఎవరిని నీతిమంతులుగా తీర్చెనో వారిని మహిమపరచెను."**

**8:28 "సమస్త విషయములను"** ప్రాచీన గ్రీకు పురాతన అన్షియల్ ప్రతులు 'ఎ' మరియు 'బి' "దేవుడు కార్యములన్నియు జరిగించెను" అని వ్రాయబడెను. 'పప్పైరె' ప్రతి పి[46] లో "కలిసి కొందరు పనిచేయునట్లును" దానికి "దేవుడు" కర్తయై యుండినట్లును వ్రాయబడెను. వ్యాకరణ సంబంధముగా కూడా వ. 28 లో జరిగిన కార్యానికి ఆత్మ కర్తయై యుండుటకు అవకాశమున్నది (వ. 27 మరియు ఎన్.ఇ.బి., ఆర్.ఇ.బి.) ఈ వచనం వ. 17-18లో ఉన్న "శ్రమలకు"; వ. 23లో ఉన్న "మూలుగు"నకు సంబంధించినదై యున్నది. విశ్వాసులకు సంబంధించి అదృష్ట, దురదృష్టము, అవకాశము అను తలంపులు లేవు.

☐ **"మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరిగించుటకు"** ఇక్కడ 'ప్రజెంట్ యాక్టివ్ ఇండికేటివ్' ఉన్నది. Syn తో మిశ్రమ పదము కూడా ఉన్నది (వ. 26). గనుక దీని భావము "మేలు కలుగుటకై ఒకరితో ఒకరు కలిసి

సహకరించుకొనుచు కార్యములు జరిగించుచున్నారు. ముసుగు వేయబడి యుండిన, శ్రమలతో ఉండిన ఈ లోకములో ఇది కష్టతరమైన అంశమే. (ఈ పాఠ్యాంశముపై సహకరించుటకు రెండు పుస్తకములు. ద గుడ్ నెస్ ఆఫ్ వెన్‌హమ్ మరియు హన్నా విట్ హల్ స్మిత్, ద క్రిష్టియన్స్ సీక్రెట్ ఆఫ్ ఎ. హేపీ లైఫ్). ఇక్కడ “మంచిది” అనునది, వ. 29 లో “ఆయన కుమారుని స్వరూపముగా గుర్తించబడినది” క్రీస్తును పోలి యుండుట యనగా అభివృద్ధి చెందుట కాదు, గొప్పతనము కాదు, ఆరోగ్యము కాదు గానీ ప్రతీ విశ్వాసి పట్ల దేవునికి కలిగిన మారని దేవుని ప్రణాళిక.

☐ **“దేవుని ప్రేమించువారికి, దేవుని సంకల్పము చొప్పున పిలువబడిన వారికి”** ఇవి రెండునూ ‘ప్రజంట్ యాక్టివ్ పార్టిసిపిల్స్.’ ఈ రెండు షరతులును విశ్వాసిని పరిస్థితులను దృష్టిలో పెట్టుకొనక అనుకూలమైన వెలుగులో తన జీవితాన్ని చూచునట్లు నడిపించును. ఒడంబడిక సంబంధమైన కవల ఆలోచనలైన మానవుల స్వాతంత్ర్యము (“ప్రేమ”) మరియు దేవుని సార్వభౌమత్వము (“పిలువబడెను”) గమనించుము.

**8:29-30**. ఈ వచనములో ఉన్న క్రియలన్నియు ‘ఆరోయిస్ట్ యాక్టివ్ ఇండికేటివ్స్.’ ఇవి ముందటి కాలము నుండి ఒక క్రమమున తయారు చేయుచున్నవి, ఎప్పటి వరకు అను విషయం లేదు. దేవుడు మనలను యెరుగును, ఆయన మన కొరకే ఉన్నాడు, మరియు ఆయనతో ఉండవలెనని మనలను కోరుచున్నాడు. ఇది సముదాయ సంబంధమైన సందర్భము, వ్యక్తిగతంగా కొందరి కొరకైనది కాదు. మహిమ యొక్క, తుది కార్యము భవిష్యత్తుకు సంబంధించినది, అయినను ఈ సందర్భములో సంపూర్తి చేయబడిన కార్యముగా చెప్పబడినది.

**8:29. “ముందుగా యెరిగియుండుట”** పౌలు ఈ పదమును రెండు పర్యాయములు ఉపయోగించెను. ఇక్కడ, మరియు 11:2 లోఈ పదము ముందుగానే ఇశ్రాయేలీయులకు వాగ్దానము చేయబడిన దేవుని ఒడంబడిక సంబంధమైన ప్రేమను సూచించుచున్నది. హెబ్రీ భాషలో “తెలుసుకొనుట” అనగా వ్యక్తిగతముగా యెరిగి యుండుట, వ్యక్తిగత సహవాసము, కలిగియుండుట అని భావము గానీ, ఒక వ్యక్తిని గురించిన సత్యాలు తెలుసుకొనుట కాదు (ఆది. 4:1; యిర్మి 1:5). ఇక్కడ ఇవి సంఘటన క్రమములో చేర్చబడింది (వ. 29-30). ఈ పదము ముందుగా యెరిగి యుండుతో జత చేయబడింది. ఏమైనప్పటికినీ, నియామకమునకు (ఎన్నికకు) దేవుడు ముందుగా యెరిగి యుండుట ఆధారం కాదని చెప్పబడవలెను. ఎందుకనగా అలాగైన యెడల నియామకమనునది పతనమైన మానవాళి యొక్క భవిష్యత్తు బాధ్యతపై ఆధారపడియుండును, దానిని బట్టి మానవ ప్రమేయము దానికి ఆధారమైనట్లగును. ఈ పదము అ.కా. 26:5; I పేతు. 1:2,20 మరియు II పేతు. 3:17లో కూడ కనబడును.

☐ **“ముందుగా నిర్ణయింపబడుట”** “ముందుగా యెరిగియుండుట” లేదా ముందుగా “నిర్ణయింపబడుట” అను పదములు రెండు మిశ్రమ పదములునూ వాటికి ముందు “ముందుగా” (ప్రో)) అను భావమిచ్చు విభక్త్యర్థమైన అవ్యయములు ఉపయోగింపబడెను. గనుక దీనిని “ముందుగా యెరిగియుండుట”, “ముందుగా హద్దులు ఏర్పరచుట” లేదా “ముందుగా గుర్తులు వేయుట” అని తర్జుమా చేయబడవలెను.

క్రొత్త నిబంధనలో ముందుగా నిర్ణయింపబడుటను గురించి తెలియజేయ నిర్దిష్టమైన వాక్య భాగాలు రోమా. 8:28-30; ఎఫె. 1:3-14 మరియు రోమా 9. ఈ లేఖన భాగాలు దేవుని సార్వభౌమత్వాన్ని గురించి స్పష్టముగా చెప్పుచున్నవి. మానవ చరిత్రతో సహా సమస్తమును ఆయన ఆధీనములో నున్నవి. ఇక్కడ ముందుగా ఏర్పాటు చేయబడిన దేవుని విమోచనా ప్రణాళిక దాని సమయంలో పని చేయుట ఆరంభించినది. అయినప్పటికినీ ఈ ప్రణాళిక స్వేచ్ఛాయుతమైనదో లేక మానవులు ఎన్నుకొనినదో కాదు. ఇది దేవుడు ముందుగా యెరిగియుండుట మీదను, ఆయన సార్వభౌమత్వము మీద మాత్రమే గాక ఆయన యొక్క మార్పు చెందని ప్రేమ, దయ మరియు ఫలితమాసించని కృపమీదను ఆధారపడియున్నది.

పశ్చిమ దేశాలు (అమెరికా) విశ్వసించే స్వేచ్ఛాస్వాతంత్ర్యము లేక సత్యానికి రకరకాల మెరుగు దిద్దే ఇవాంజికల్స్ విషయాలలో మనము జాగ్రత్త వహించాలి. అంతేకాదు, చారిత్రాత్మకంగాను, వేదాంత పరంగాను అగస్టీన్ అనుచరులకును, పెలెజియస్ అనుచరులకును లేదా కాల్విన్ అనుచరులకును, ఆర్మేనియన్ అనుచరులకును మధ్య చోటుచేసుకొనిన విభేదాలను కేంద్రముగా చేసుకొను విషయంలో కూడా మనము జాగ్రత్తగా ఉండవలెను.

ముందుగా నిర్ణయింపబడుట అనునది దేవుని ప్రేమను, దయను, కృపను హద్దులు నియమించేది కాదు, లేక సువార్తను వినకుండా కొంతమందిని నిరోధించునది కూడా కాదు. ప్రపంచాన్ని గూర్చిన వారి ఆలోచనను మార్చుట ద్వారా విశ్వాసులను బలపర్చుటకు మాత్రమే. దేవుడు అందరి కొరకైన వాడు. (యోహాను 3:16; I తిమో. 2:4; II పేతు. 3:9) దేవుడు సమస్తమును తన స్వాధీనములో ఉంచుకొని యున్నాడు. ఆయన నుండి మనలను ఎవరు, ఏది, వేరు చేయగలదు (రోమా. 8:31-39). ముందుగా నిర్ణయింపబడుటయనునది మానవుని దృష్టించగలిగిన రెండు విధానాలలో ఒక దానిని

చూపించును. దేవుడు చరిత్ర యంతయు ప్రస్తుతమందున్నదిగా చూచును.

జీవితాన్ని చూచుటకైన రెండు మార్గాలలో ముందుగా నిర్ణయింపబడుట ఒక మార్గాన్ని రూపొందించును. మన ప్రయత్నము, మన మానసిక సామర్థ్యము స్వల్పమైనవి. దేవుని సార్వభౌమత్వానికి మానవుని స్వచిత్తానికి మధ్య విభేదమేదియు లేదు. ఇది నిబంధన యొక్క స్వరూపము. న్యాయశాస్త్ర సంబంధమైన ఒత్తిడిలో ఇవ్వబడిన సత్యానికి మరియొక ఉదాహరణ. బైబిలు సిద్ధాంతాలు సాధారణంగా వివిధ రకముల తలంపులలో వివరించబడుతుంది. అవి సహజంగా విరుద్ధమైనవిగా ఉండును. వ్యతిరేఖమైనవిగా కనబడే రెండింటి మధ్య సరి సమానమైనదిగా ఉంటుంది. సత్యములలో ఒక దానిని తీసుకొనుట ద్వారా ఒత్తిడిని తొలగించకూడదు. బైబిలు సత్యాన్ని దేనినైననూ దానికదే ఒంటరిగా ఉండునట్లు చేయకూడదు.

☐ **"తన కుమారునితో సారూప్యము గల వారగుటకు"** ఇది ఈ వాక్య భాగములో ముఖ్య సత్యము. ఇది క్రైస్తవ్యము యొక్క గురియైయున్నది (గల. 4:19; ఎఫె. 4:13). ప్రతి విశ్వాసి పట్ల దేవుని చిత్తము పరిశుద్ధత. దేవుడు నియమించుకొనినది ప్రత్యేకముగా ఉండుట కొరకు కాదు, క్రీస్తును పోలి ఉండుటకు (ఎఫే.1:4). సృష్టిలో దేవుడు మానవునికిచ్చిన దేవుని స్వరూపమునకు మానవుని మరలా తీసుకొని రావలెను (ఆది.1:26; 5:1,3; 9:6; కొల. 3:10). 8:21లో ఉన్న వివరణ మరియు, 1:6 లో ప్రత్యేకాంశము "పిలుపు" చూడుము.

☐ **"తన కుమారుడు అనేక మందిలో జ్యేష్ట కుమారుడగునట్లు"** కీర్త. 89:27లో జ్యేష్ట కుమారుడు అనునది మెస్సయ్య యొక్క పేరు పాత నిబంధనలో జ్యేష్ట కుమారుడు ప్రధానత్వము మరియు అధికారమును కలిగియున్నాడు. కొలస్సీ. 1:15 లో సృష్టిలో ప్రధానముగా సృష్టింపబడినవాడనియు కొలస్సీ. 1:18; మరియు ప్రక. 1:5 పునరుత్థానము పొందిన వారిలో మొదటి వాడనియు చూపుటకు ఈ పదము వాడబడింది. ఈ పాఠ్యభాగములో విశ్వాసులు క్రీస్తు ద్వారా ఆయన ఆధిక్యతలోని తీసుకొనికి రాబడుదురు.

ఈ పదము యేసు యొక్క మానవావతారాన్ని సూచించుట లేదు గానీ, నూతన జనాంగములో మొదటి వాడుగా, వరుసలో మొదటి వాడుగా, విశ్వాసయాత్రలో ఒక జ్వాలగా, విశ్వాసపు గృహమునకు తండ్రి ఆశీర్వాదములు తీసుకొని వచ్చు మార్గముగా ఆయనను సూచించుచున్నది. క్రింది ప్రత్యేకాంశము చూడుము.

**ప్రత్యేకాంశము: జ్యేష్ట కుమారుడు.**

**"జ్యేష్ట కుమారుడు"** (ప్రొటొటోకొస్) అను పదము, బైబిలులో వివిధ రకములైన ప్రత్యేక ఉద్దేశ్యములతో వాడబడింది.

1. పాతనిబంధన పూర్వ ఆలోచనలో కుటుంబములో మొదట జన్మించిన కుమారుని ఆధిక్యతను సూచించుచున్నది. (కీర్త. 89:27; లూకా 2:7; రోమా. 8:29 హెబ్రీ 11:28).
2. కొల. 1:15 లో దీనిని ఉపయోగించుట, పాత నిబంధన గ్రంథములో సామె. 8:22-31 కి సూచనగా ఉండి యేసు సృష్టి క్రమములో మొదటివాడని చెప్పుటకు లేక సృష్టి కార్యములో దేవుని ప్రతినిధి అని చెప్పుటయె యుండవచ్చును. (యోహాను. 1:3; 1 కొరి. 8:6; కొల 1:15-16; హెబ్రీ.1:2)
3. కొల.1:18; 1 కొరి.15:20 (ఈ సంధర్భములో కూడా) ఉపయోగించుట మరణించిన వారిలో యేసు మొదటి వాడు అని చూపుటకు.
4. పాత నిబంధనలో మెస్సయ్యకు పేరుగా ఇది వాడబడింది. (కీర్త. 89:27, హెబ్రీ 1:6; 12:23). ఇది యేసు యొక్క రాజరికము, మధ్య వర్తిత్వమునకు సంబంధించిన అనేక ఆలోచనలను కలుపుతూ ఉపయోగించబడిన పేరుగా వాడబడింది. ఈ సందర్భములో #3 లేక

**4 సరియైనవి.**

**8:30 "మహిమ పర్చబడెను"** దేవుడు అనేక పర్యాయములు "మహిమ" అను పదము ద్వారా వివరించబడెను. ఈ పదము వ్యాపార సంబంధమైన "భారము" అను భావమిచ్చు మూలము నుండి వచ్చినది, గనుక దీని భావము బంగారము వలె విలువైనది 3:23లో ఉన్న ప్రత్యేకాంశమును చూడుము. దేవుడు పతనమైన మానవులను వ.29-30లో వరుసక్రమములో అమర్చబడిన పద్ధతుల ద్వారా విమోచించును.

చివరి మెట్టు "మహిమ పరచబడుట" ఇది విశ్వాసుల సంపూర్ణమైన రక్షణ పొందిన స్థితి. ఇది పునరుత్థాన దినాన ఆత్మీయ శరీరాలు వారికి అనుగ్రహింపబడినప్పుడు కలుగును. (I కొరి.15:50-58) మరియు ప్రతి ఒక్కరు త్రియేక దేవుని చేత ఐక్యపరచబడుదురు. (I థెస్స. 4:13-18; I యోహాను. 3:2)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము: 8:31-39).**

31. ఇట్లుండగా ఏమందుము? దేవుడు మన పక్షమున ఉండగా మనకు విరోధి ఎవడు? 32. తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక మన అందరి కొరకు ఆయనను అప్పగించిన వాడు ఆయనతో పాటు సమస్తమును

మనకెందుకు అనుగ్రహింపడు. 33. దేవుని చేత ఏర్పరచబడిన వారిమీద నేరము మోపు వాడెవడు? నీతిమంతులుగా తీర్చువాడు దేవుడే? 34. శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే; అంతేకాదు; మృతులలో నుండి లేచినవాడును, దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మన కొరకు విజ్ఞాపనము చేయువాడును ఆయనే ! 35. క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపువాడెవడు. శ్రమయైనను, బాధయైనను, హింసయైనను, కరవైనను, వస్త్రహీనతమైనను, ఉపద్రవమైనను, ఖడ్గమైనను మనలను ఎడబాపునా ? 36. ఇందును గూర్చి వ్రాయబడిన దేమనగా "నిన్ను బట్టి దినమెల్ల మేము వధింపబడిన వారము వధకు సిద్ధమైన గొఱ్ఱెలమని మేము ఎంచబడిన వారము. 37. అయినను మనలను ప్రేమించిన వాని ద్వారా వీటన్నిటిలో అత్యధిక విజయము పొందుచున్నాము. 38, 39 మరణమైనను, జీవమైనను, దేవదూతలైనను, ప్రధానులైనను, ఉన్నవియైనను, రాబోవునవియైనను, అధికారులైనను, ఎత్తయినను, లోతైనవియైనను, సృష్టింపబడిన మరి ఏదైనను, మన ప్రభువైన యేసుక్రీస్తునందలి దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను.

**8:31 "ఇట్లుండగా ఏమందుము"** అసహనాన్ని, ఆశ్చర్యాన్ని వ్యక్తపరచే ఈ పథము పౌలుకు ఇష్టమైన పదము. (3:5; 4:1; 6:1; 7:7; 9:14, 30). ఈ ప్రశ్న దీనికి ముందు ఇవ్వబడిన సత్యములకు సంబంధించినది. ఎంతకాలమునకు పూర్వము చెప్పిన విషయాలకు సంబంధించినది అనునది అనిశ్చయము. బహుశా ఇది 3:21-31 లేక 8:1 లేక 8:18లో చెప్పిన సత్యములకు సంబంధించనదై యుండవచ్చును. 8:1లో గనుక అనుమాట వాడి యుండినందున బహుశా 8:18 సరియైన సంధర్భమని తలంచుకొన వచ్చును.

□ **"అయితే"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. గ్రంధకర్త దృష్టికి ఇది సరియైనదిగా కన్పించవచ్చును లేక రచనా ప్రయోజనము నిమిత్తము ఉపయోగించియుండవచ్చును. మనము, పాపము మన యెడల చేయు పోరాటముల మధ్య దేవుడు మనకున్నాడు. ఇది ఆశ్చర్యము!

□ **"మనకు విరోధి ఎవడు"** "ఎవడు" అను సర్వనామము పదే పదే వ.33, 34 మరియు 35 లో వాడబడింది. ఇది సాతానుకు (16:20 వరకు పేరు ప్రస్తావించబడలేదు) ఆపాదించబడింది. ఈ పేరాగ్రాఫ్ విభాగము, 31-39 వచనములు, పాత నిబంధన గ్రంధ ప్రవర్తలు వాడిన సాహిత్య పరమైన ఉపాయమును, న్యాయసభ సంబంధమైన వాటిలో వాడుతుంటారు. (మకా 1-6). యెహోవా తన ప్రజలను ఆత్మీయ వ్యభిచారము గురించి న్యాయసభకు తీసుకొని వెళ్ళాడు. ఇది యెషయా 50:8-9 కి సంబంధించినది.

ఇక్కడ వాడబడిన న్యాయశాస్త్ర సంబంధమైన పదములను గమనించుము. "విరోధి" వ.31 "నేరము" వ.33; తీర్పు తీర్చువాడు. వ.33. శిక్ష విధించుట వ.34, విజ్ఞాపనము వ. 34. దేవుడు న్యాయాధిపతి. క్రీస్తు, నేరస్తుని తరపున వాదించు న్యాయవాది. సాతాను నేరారోపణము చేయు వకీలు (అతడు మౌన స్థితిలో ఉన్నాడు) దూతలు పరిశీలకులుగా న్యాయస్థానము నిండా ఉన్నారు. (I కొరి. 4:9; ఎఫె. 2:7; 3:10).

**8:32 "తన సొంత కుమారుని అనుగ్రహించుటకు వెనుతీయక"** తండ్రియైన దేవుడు పతనమైన మానవాళికి మంచి యీవులనిచ్చాడు. ఆయన తన విశ్వాసులను విడిచిపెట్టడు, వారికి ఏదియూ తక్కువ చేయడు. (యోహాను. 3:16; రోమా 5:8). పగ తీర్చుకొను పాత నిబంధన దేవుని, క్రొత్త నిబంధన యేసు తలంపు, ఎలా ఆగిపోయింది?
అంతము వరకు నిలిచియుండు బహుమానము ఆది. 22:12, 16లో దేవుడు అబ్రహాముతో చెప్పిన మాటలను జ్ఞాపకం చేయుచున్నది. ఈ వాక్యభాగాన్ని, యూదా భోదకులు అబ్రహాము సంతానము కొరకైన ప్రాయశ్చిత్తార్ధ బలిని గూర్చిన సిద్ధాంతమును బలపర్చుటకు ఉపయోగించిరి.

□ **"మనందరి కొరకు ఆయనను అప్పగించెను"** ఈ సందర్భములో "అందరు" అను పదము చాలా ప్రాముఖ్యమైనది. యేసు సర్వమానవాళి పాపము నిమిత్తమై మరణించాడు (లూకా. 2:10, 11; యోహాను 3:16; 4:42; 11:51; I తిమో. 4:10; I యోహా. 2:2; 4:14). ఇది 5:12-21లో ఉన్న ఆదాము - యేసుక్రీస్తుల మాదిరిని జ్ఞాపకము చేయుచున్నది. యేసు మరణము పాపమును గురించిన సమస్యను పరిష్కరించింది. ఇప్పుడు ఇది "విశ్వాసముంచు - పొందుకో" సమస్యయైనది.

□ **"సమస్తమును ఉచితముగా మనకనుగ్రహించువాడు"** ఈ క్రియా పదము "కృప" అను పదమునకు వాడబడిన గ్రీకు మూలము నుండి వచ్చియున్నది. "సమస్తమును" అను మాట వ.17 ను సూచించుచున్నది. 3:24లో వివరణను చూడుము.

**8:33-34 "నేరము ... న్యాయతీర్పు ... శిక్ష విధించుట ... విజ్ఞాపనము"** ఇవి అన్నియు న్యాయశాస్త్ర సంబంధమైన పదములు. వ. 31-39లు పరలోకములోని న్యాయ స్థానములో ఒక ఘట్టము. ఇది బహుశా యెష. 50:8-9 యొక్క జాడయైయుండును.

**8:33. "దేవుని ఏర్పాటు"** యేసు మానవులందరి కొరకైన దేవుని ఏర్పాటు (బార్త్). దీనిని గూర్చిన సంపూర్ణమైన,

స్పష్టమైన క్రొత్త నిబంధన వాక్య భాగాలు ఎఫె. 1:3-4 మరియు 9:14-26. తండ్రియైన దేవుడు మానవాళినంతటిని ఏర్పరచుకొనుటకు యేసును ఏర్పరచుకొనెను. పతనమైన మానవాళి "కాదు" అను జవాబుకు యేసు దేవుని జవాబు అయిన "ఔను" యై యున్నాడు.

**ప్రత్యేకాంశము: ఎన్నిక చేయబడుట / ముందుగా నిర్ణయింపబడుట మరియు వేదాంత పరమైన సమతుల్యత.**

ఎన్నిక అనునది అద్భుతమైన సిద్ధాంతము. ఏది ఏమైనప్పటికినీ ఇది స్వాభిమానము చూపబడుటకైన పిలుపు కాదు, ఒక మార్గముగా ఉండుటకు పిలుపు. ఇతరుల రక్షణార్థమైన సాధనము లేక ఉపాయము. పాత నిబంధన గ్రంథములో ఈ పదము ముఖ్యముగా పరిచర్య కొరకు వాడబడినది; క్రొత్త నిబంధనలో ఇది పరిచర్య ద్వారా కలుగు రక్షణ కొరకు వాడబడింది. బైబిలు దేవుని సార్వభౌమత్వానికి, మానవుని స్వచిత్తానికి మధ్య అగుపడు విరుద్ధమైన స్థితిని సమర్పించుట లేదు గానీ, రెండింటినీ స్థిరపర్చుచున్నది. బైబిలు సంబంధమైన ఈ సమస్యకు మంచి ఉదాహరణ ఏదనగా రోమా 9లో ఉన్న దేవుని సార్వభౌమాధికార అవకాశము మరియు 10 లో ఉన్న మానవుల అవసరమైన స్పంధన (10:11, 13 చూడుము).

ఈ వేదాంతపరమైన సమస్యకు మూలము ఎఫె. 1:4లో చూడగలము. యేసు దేవుని ఏర్పాటైయున్నాడు, మరియు మానవులందరూ ఆయన దేవుని ఏర్పాటు అయ్యిరి. (కార్ల్‌బాత్) పతనమైన మానవాళి అవసరతకు యేసు దేవుని "ఔను" యై యున్నాడు. ఎఫె. 4 అధ్యాయం కూడా ముందుగా నిర్ణయింపబడుట యొక్క గురి పరలోకము కాదు, గాని పరిశుద్ధత (క్రీస్తును పోలి యుండుట) అని చెప్పుట ద్వారా సమస్యను పరిష్కరించుకొనవచ్చునని చెప్పుచున్నది. మనము తరచుగా సువార్త వలన కలుగు ప్రతిఫలము వలన ఆకర్షింపబడుతూ ఉంటాము, మరియు భాద్యతలను మరచిపోతూ ఉంటాము. దేవుని పిలుపు (ఎన్నిక) ఆ సందర్భానికి సంబంధించినది మరియు నిత్యత్వమునకు సంబంధించినది.

సిద్ధాంతాలు ఇతర సత్యములకు సంబంధించి వస్తాయి. సంబంధము లేనిదిగా కాదు, సంబంధము లేని సత్యములకు కాదు. సరియైన సాదృశ్యము ఏదనగా నక్షత్ర సముదాయము × ఒక్క నక్షత్రము. దేవుడు సత్యమును పాశ్చాత్య దేశముల పద్ధతిలో పొందుపరిచాడు గానీ తూర్పు దేశముల పద్ధతిని ఉపయోగించలేదు. శాస్త్రీయమైన (విరుద్ధమైన) రెండు సిద్ధాంతాల సత్యముల వలన సంభవించిన సమస్యను మనము అశ్రద్ధ చేయకూడదు.

1. ముందుగా నిర్ణయింపబడుట × మానవుల స్వచిత్తము
2. విశ్వాసుల కాపుదల × స్థిరముగా ఉండవలసిన ఆవశ్యకత
3. వారసత్వముగా వచ్చిన పాపము × స్వసంకల్పముతో చేసిన పాపము
4. పాప రహిత స్వభావము (సంపూర్ణత) × పాపము చేయకుండుట
5. ప్రస్తుత స్థితిని బట్టి నీతిమంతుడని చెప్పుట మరియు పవిత్రీకరించుట × కొనసాగుచుండు పవిత్రీకరణ
6. క్రైస్తవ స్వాతంత్ర్యము × క్రైస్తవ భాద్యత
7. సర్వోత్కృష్టమైన × సర్వాంతర్యామి
8. దేవుడు కడవరకు తెలియబడడు × దైవ లేఖనాల ద్వారా తెలియబడును
9. దేవుని రాజ్యము ఇప్పుడే వచ్చియున్నట్లు × భవిష్యత్తులో వచ్చును.
10. మారు మనస్సు అనునది దేవుని బహుమానము × నిబంధన నెరవేర్పుకు మానవునికి అవసరమైనది
11. దైవముగా యేసు × మానవుడుగా యేసు
12. యేసు తండ్రితో సమానుడు × యేసు తండ్రికి సహాయకుడు.

వేదాంత పరమైన "నిబంధన" దేవుని సార్వభౌమత్వాన్ని (తానే మొదట పని ఆరంభించి కార్యక్రమముల పట్టిక తయారుచేయు వాడు) ప్రారంభించి, కొనసాగించు మానవ కార్య నిర్వహణతోను, మానవుల నుండి విశ్వాసముతో కూడిన స్పందనతోను ఐక్యపర్చుచున్నది. విరుద్ధమైన రెండు విషయాలలో ఒక దానిని నిరూపణ చేసుకొని రెండవ దానిని చులకన చేయు విషయంలో జాగ్రత వహించవలెను. మీకు ఇష్టమైన, సిద్ధాంతాన్ని, వేదాంత క్రమాన్ని స్థిరపర్చు విషయంలో జాగ్రత్త వహించాలి.

**8:34.** ఈ వచనము యేసు పరిచర్యలోని వివిధ ఆకారములను క్రమ పద్ధతిలో తెలియజేయుచున్నది.

1) ఆయన మరణించెను (2) ఆయన లేచెను (3) ఆయన దేవుని కుడిపార్శ్వమున ఉండెను మరియు (4) ఆయన విశ్వాసుల కొరకు విజ్ఞాపనము చేయుచుండెను.

యేసు మరణము మన పాపమునకు పరిహారము చెల్లించెను. (యెష. 53; మార్కు 10:45; II కొరి. 5:21). యేసు పునరుద్ధానము తండ్రి తన కుమారుని పరిచర్య అంగీకరించాడని తెలియజేయుచున్నది. మరియు శ్రమలలోను,

మరణములోను, మనకు నిరీక్షణను ఇచ్చుచున్నది. యేసు తండ్రి కుడి పార్శ్వమున మహిమ పరచబడుట మరియు విశ్వాసుల కొరకు విజ్ఞాపనము చేయుట, విశ్వాస సంబంధమైన మంచి పోరాటము పోరాడుటకు విశ్వాసులకు ధైర్యము నిచ్చుచున్నది.

☐ **"దేవుని కుడి పార్శ్వమున"** ఇది మానవ జీవితానికి సంబంధించిన ఉదాహరణ. దేవుడు భౌతిక శరీరాన్ని కలిగి యుండలేదు. ఆయన ఆత్మయైయున్నాడు. ఈ ఉదాహరణ శక్తి, అధికారము మరియు ఆధిక్యతల స్థానమును గూర్చి మాటలాడుచున్నది. పౌలు సహజంగా ఈ ఉద్దేశ్యాన్ని వ్యక్తపర్చుటలేదు (ఎఫె. 1:20; కొల. 3:1). పౌలు బహుశా 34వ వచనం నుండి ఆదిమ క్రైస్తవ విశ్వాస ప్రమాణాన్ని ఉదహరించుచుండవచ్చును. (ఫిలి. 2:6; I తిమో. 3:16).

☐ **"విజ్ఞాపనము చేయుట"** యేసు పరిచర్య కొనసాగుచూ ఉన్నది. ఆత్మ మన కొరకు విజ్ఞాపనము చేయుచుండినట్లు (వ.26-27) యేసు మన కొరకు విజ్ఞాపనము చేయుచున్నాడు. ఇది యోహాను 14:16 లో పరిశుద్ధాత్మను, I యోహాను 2:1 లో కుమారునికిని వాడబడిన "పారాక్లీటో" అను పదము. ఇది శ్రమా సేవకుని గీతానికి మరియొక ఉదాహరణ (యెష. 53:12).

**8:35 "క్రీస్తు ప్రేమ"** 'ఇది సబ్జక్టీవ్ జెనిటిక్' (షష్టీ విభక్తి) లేక 'ఆబ్జక్టీవ్ జెనిటివ్.' గనుక ఇది

1) విశ్వాసుల కొరకైన యేసు ప్రేమ లేక (2) క్రీస్తు కొరకైన విశ్వాసుల ప్రేమ. ఈ సంధర్భానికి మొదటిది సరియైనదిగా ఉంటుంది. ఎందుకనగా విశ్వాసుల ప్రేమ స్థిరమైనది కాదు. అది వస్తూ పోతూ ఉంటుంది గానీ క్రీస్తు ప్రేమ నిశ్చయమైనది, స్థిరమైనది.

ఈ వాక్యమును కలిపి వ్రాసిన వేరొక గ్రీకు ప్రతి ఉన్నది. ఒక ప్రాచీన గ్రీకు ప్రతిలో "దేవుని ప్రేమ" (ఎమ్.ఎస్) అని వ్రాయబడియున్నది. ఒక ప్రాచీన గ్రీకు ప్రతిలో ఈ రెండింటిని కలిపి "క్రీస్తులో దేవుని ప్రేమ" అని వ్రాయబడి యున్నది. (ఎమ్.ఎస్.బి), యు.బి.ఎస్[4] గ్రంధకర్తలు "క్రీస్తు ప్రేమ" అని వ్రాసి దీనిని "ఎ" తరగతి (నిశ్చయము)కి చెందినదిగా పరిగణించిరి. ఇది ఎమ్.ఎస్.ఎన్. సి, డి, ఎఫ్, సి మరియు అనేక ప్రాచీన లాటిన్ ప్రతులలో మరియు వల్గేట్, పిషిట్టాలలో కనబడును.

☐ **"శ్రమయైనను, బాధయైనను, హింసయైనను"** క్రైస్తవులకు ఈ లోకములో శ్రమలు కలుగును, కానీ ఆ శ్రమలు గానీ, దుష్ట శక్తులు గానీ వారిని దేవుని నుండి ఎడబాపలేవు.

**ప్రత్యేకాంశము "శ్రమలు" 2:3లో చూడుము.**

**8:36** ఇది కీర్త. 44:22 లో నుండి తీసుకొనిన ఉదాహరణ. ఈ కీర్తనలో దేవుడు బాధింపబడుచున్న తన ప్రజలను విమోచించెదనిన చెప్పుచూ పిలుచుచున్నాడు.

**8:37 ఎన్.ఎ.ఎస్.బి. "అయినను వీటన్నిటిలో మేము అత్యధిక విజయము పొందుచున్నాము"**
**ఎన్.కె.జె.వి. "అయినను వీటన్నిటిలో మేము విజయము పొందిన వారి కంటే ఎక్కువైన వారము"**
**ఎన్.ఆర్.ఎన్.వి. "లేదు, వీటన్నిటిలో మేము విజయము పొందిన వారికంటే ఎక్కువ వారము"**
**జె.బి. "ఇవి అన్నియు శ్రమలు, వీటి ద్వారానే మేము జయము పొందితిమి".**

ఇది విజయమునకు గుర్తింపు పొందని పదము. బహుశా పౌలు ఈ పదమును సృష్టించి యుండవచ్చును '(హూపర్ + నికవో)' ఇది ఒక అద్భుతమైన మిశ్రమము చేయబడిన ఉదాహరణ. గొప్పైలను జయించుట" విశ్వాసులందరూ క్రీస్తు ద్వారా "జయశాలురు" (యోహాను. 16:33; Iయోహాను 2:13-14; 4:4; 5:4).

**ప్రత్యేకాంశము చూడుము: పౌలు హుపర్ మిశ్రమ పదాలు వాడుక. 1:30**

☐ **"మనలను ప్రేమించిన వాని ద్వారా"** ఈ సర్వనామము తండ్రికి లేక కుమారునికి ఆరోపించవచ్చును.

**8:38:** "నేను రూఢిగా నమ్ముచున్నాను" ఇది పర్ఫెక్ట్ పాసివ్ ఇండికేటివ్. దీని భావము నేను నమ్మకములో కొనసాగించుచూ ఉన్నాను.

☐ **"దేవ దూతలు"** యూదా బోధకుల ఉద్దేశ్యం ప్రకారము దేవదూతలు దేవుని ప్రేమ విషయంలో అసూయ పరులును, మానవులు దేవుని ప్రేమను పొందుచుండునట్లు బహు శ్రద్ధతో గమనిస్తూ ఉండే వారని దానిని బట్టి మానవుల పట్ల శత్రుత్వము కలిగి యుండెడివారు. 'గోస్టిసిజమ్' తప్పుడు భోదకులు రక్షణ యనునది దేవదూతల లోకము నుండి రహస్య సంకేతాలను ఉపయోగించుట ద్వారానే పొందగలము అని రూఢిపర్చిరి. (కొల. మరియు ఎఫె.)

జార్జి ఎల్డన్ లాడ్ తాను రచించిన "ఎ థియాలజీ ఆఫ్ ద న్యూ టెస్టమెంట్" లో పౌలు దేవ దూతలకు వాడిన పదముల సారాంశమును పొందుపర్చియున్నాడు.

"పౌలు మంచివియు మరియు చెడ్డవియైన దేవదూతలను గురించి మాత్రమే కాదు, సాతాను మరియు

దయ్యములను గురించి కూడా చెప్పుచున్నాడు; దేవదూతల ఆత్మలను రూపించిన స్థానములను చెప్పుటకు మరియొక పదముల సముదాయాన్ని ఉపయోగించుచున్నాడు. ఆ పరిభాష ఈ క్రింది విధముగా ఉన్నది.

"ఆదిపత్యము" (ఆర్కే) I కొరి. 15:24; ఎఫె. 1:21; కొల. 2:10.

"పరిపాలకులు" (అర్కయి; ఆర్.ఎస్.వి, అధికారులను) ఎపెస్సీ. 3:10; 6:12; కొలస్సీ. 1:16; 2:15; రోమా.8:38.

"అధికారము" (ఎక్స్‌యుసియా) I కొరి. 15:24; ఎఫె. 1:21; కొల. 2:10.

"అధికారులు" (ఎక్సోయుసిఅయి; ఆర్.ఎస్.వి, లోక సంబంధమైన అధికారులు) ఎఫె. 3:10 6:12; కొల. 1:16? 2:15.

"బలము" (డైనమిస్) I కొరి. 15:24; ఎఫె. 1:21

"ప్రధానులైనను" (డైనమెయిన్) రోమా. 8:38

"సింహాసనములు" (త్రోనోస్) కొల. 1:16

"ప్రభుత్వము" (కిరియోటెస్; ఆర్.ఎస్.వి, అధికారము) ఎఫ్. 1:21

"ప్రభుత్వములు" (కిరియోటెటెస్) కొల. 1:16

"అంధకార సంబంధమైన అధికారము; కొల. 1:13

"పేరు పొందిన ప్రతినామము" ఎఫె. 1:21

పరలోకమందును, భూమి యందును భూమి క్రిందనున్న జీవులు; ఫిలి. 2:10; (పే.401).

క్రొత్త నిబంధన గ్రంధములోని దయ్యములు పాత నిబంధనలో గ్రంధములోని పతనమైన దూతలకు ఎలా సంబంధమును కలిగి ఉన్నాయో బైబిలు సరియైన సమాచారము ఇవ్వలేదు. ఈ రెండు ఒకే విధంగా ఉంటాయని అనేక మంది ఆరోపించుచున్నారు. ఏమైనప్పటికినీ యూదుల అప్రమాణిక గ్రంథాలలో దయ్యములు ఆది-కాండము 6వ అధ్యాయములో ఉన్న, సగము మనుష్య రూపము సగము దేవదూతలు రూపమున కలిగి ఉన్న నెఫీలుల ఆత్మలని చెప్పుచున్నది. జల ప్రళయములో వారి శరీరములు నాశనమైనవి; గనుక, వారు శరీరమును పొందవలెనని ఆశించుచున్నవి. ఇది ఒక ఆలోచన మాత్రమే. బైబిలు, ఆరంభమును గూర్చిన మన ప్రశ్నలన్నింటికి జవాబు చెప్పదు; దాని ఉద్దేశ్యమేమనగా మానవ విమోచన వారి పరిశోధన కాదు.

☐ **"ప్రధానులైనను ... అధికారులైనను"** ఇది (1) ఈ యుగ సంబంధమైన దురాత్మలు లేక దయ్యపు శక్తులతోను (ఎఫె. 2:2; 6:12; I కొరి. 15:24; కొల. 1:16) (2) బహుశా మానవులను దేవునికతీతంగా స్వకీయంగా ఉండునట్లు ప్రేరేపించు పతనమైన స్వకీయము కాని నిర్మాణములై (మతము, ప్రభుత్వము, విద్య, ఔషదము మొIIనవి) యుండవచ్చును. (హెన్డ్రిక్స్ బెర్కోఫ్ రచించిన ప్రిన్సిపాలిటీస్ మరియు పవర్స్ చూడుము) 13:1లో ఉన్న వివరణ చూడుము.

**ప్రత్యేకాంశము: అర్చే**

**"రాజ్యము"** పదము, గ్రీకు 'అర్కే' అను పదము. దీని భావము "ఆరంభములు" లేక "పుట్టుక"ల గురించిన విషయాలు.

1. సృష్టి క్రమము యొక్క ఆరంభము (యోహాను. 1:1ఛ I యోహాను. 1:1).
2. సువార్త ఆరంభము (మార్కు 1:1; ఫిలి. 4:15).
3. మొదట కండ్లారా చూచిన సాక్ష్యము (లూకా. 1:2).
4. ఆరంభములో చేసిన సూచిక క్రియలు (అద్భుతములు, యోహాను 2:11).
5. మొదటి భోదనలు (హెబ్రీ 5:12).
6. మొదటి నిశ్చయత / నమ్మకము (హెబ్రీ 3:14).

ఇది పరిపాలన లేక అధికారముగా ఉపయోగించవచ్చును.

1. మానవ సంబంధమైన అధికారములకు సంబంధించినది.
   ఎ. లూకా. 12:10
   బి. లూకా. 20:20
   సి. రోమా. 13:3; తీతూ. 3:1
2. దేవదూతల సంబంధమైన అధికారములు
   ఎ. రోమా. 8:38
   బి. I కొరి. 15:24
   సి. ఎఫె. 1:21? 3:10; 6:10
   డి. కొల. 1:16; 2:10, 15.

తప్పుడు బోధకులు అధికారములన్నిటినీ అలక్ష్యము చేసిరి. భూలోక సంబంధమైనవి, మరియు పరలోక సంబంధమైనవి. వారు మత దూరులైన అనాచారవంతులు. దేవుని కంటెను, దేవదూతల కంటెను,

లోకాధికారులకంటెను, సంఘనాయకుల కంటెను, వారిని, వారి కోరికలను ఎక్కువైనవిగా తలంచుకొనువారు.

**8:39 "ఎత్తైనను, లోతైనను"** ఈ పదము నక్షత్రములలోని 'అపోగీ' మరియు 'పెరిజీ' అను వాటికి వాడబడినవి. ఇవి మనుష్యుల జీవితాలను తమ స్వాధీనమందు ఉంచుకొను దేవుళ్ళుగా పరిగణింపబడినవి. తరువాత కాలములో తప్పుడు మత సిద్ధాంతమైన 'గోస్టిసిజమ్' లోని పరిశుద్ధ దేవునికినీ, పాప ప్రపంచమును సృష్టించిన చిన్న దేవునికినీ (డెమిఅర్జ్) మధ్యనున్న ఎయోన్స్ లేక దూతల స్థానములకు వాడబడిన శాస్త్రీయ పదములు.

☐ **"సృష్టింపబడిన మరి ఏదైనను"** నిజానికి ఇది "మరొక రకపు జీవరాశి" (హెటెరోస్). ఈ సందర్భము ఇది దూతల అధికారమునకు మరియొక ఆలోచనయై యుండవచ్చునని చెప్పుచున్నది. ఇక్కడ వాడబడిన, భేదము కలిగి ఉన్న గ్రీకు ప్రిపోజిషన్ హెటెరోస్, మరొక రకానికి చెందిన ఒక జీవరాశి, మరియు అల్లోస్, అదే రకమునకు చెందిన మరియొక జీవరాశికి వాడబడిన పదములు ఇప్పుడు వాడుక భాషయైన కొయినే గ్రీకులో వాడుకలో లేవు, కానీ ఈ సందర్భము కొంచెము వ్యత్యాసము చూపుచున్నది.

☐ **"అది గానీ .... మరియొకటి గానీ... దేవుని ప్రేమ నుండి మనలను ఎడబాపలేవు"** నిశ్చయతను గూర్చిన ఎంత బ్రహ్మాండమైన వాఙ్మాలము. ఈ అధ్యయము శిక్ష విధింపబడదు అను మాటతో ఆరంభమై ఎడబాపలేవు అనుమాటతో ముగియుచున్నది. విశ్వాసుల రక్షణను ఎవరూ తీసివేయలేరు. అయినప్పటికినీ ప్రతీ ఒక్కరు రక్షణను ప్రాదమికంగా స్పందించాలి మరియు రక్షణలో కొనసాగాలి. (3:21-31; అధ్యా. 4-8). ఆత్మ దానికి ఆధారము, కానీ నిర్ణయింపబడిన నిబంధన సంబంధమైన షరతులకు స్పందించవలసిన బాధ్యత ఉన్నది. విధేయత, స్థిరత్వమునకు వలె మారు మనస్సు, విశ్వాసము ఆవశ్యకము. (మార్కు. 1:15; అ.కా. 3:16, 19:20:21).

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యయన వాఖ్యాన మార్గదర్శిని. దీని భావము నీ బైబిలు తర్జుమాకు నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ఈ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము వాఖ్యాన కర్తకు విడిచిపెట్టకూడదు.

పుస్తకములోని ఈ భాగములో ఉండిన ముఖ్యమైన విషయాలను గురించి ఆలోచింపచేయుటకు సహాయపడునట్లు ఈ చర్చించుకొను ప్రశ్నలు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే గానీ ఇవే ఆలోచనలు కావు.

1. 8వ అధ్యాయము ఏ విధంగా 7వ అధ్యాయానికి సంబంధము కలిగి ఉన్నది.
2. శిక్షా విధి అనునది లేని యెడల పాపము ఏ విధంగా విశ్వాసి జీవితంపై ప్రభావము చూపును.
3. పరిశుద్ధాత్మగానీ, యేసు గానీ విశ్వాసులలో ఉండునా? (వ. 9).
4.మానవుని పాపము ప్రకృతిని ఏ విధంగా ప్రభావితం చేసింది (వ. 19-22) ? ప్రకృతి పరలోకంలో భాగమౌతుందా? (యెష. 11:6-10).
5. పరిశుద్ధాత్మ మన కొరకు ఏ విధంగా ప్రార్థించుచున్నది. (వ. 26-27) ఇది భాషలు మాట్లాడుటకు సమానమా?
6. పాపభరితమైన ఈ లోకములో మేలు కలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని బైబిలు ఎలా చెప్పగలదు (వ. 28)? మేలు (వ.29) అనుమాటను విరించుము.
7. వచనము 30 లో ఉన్న వేదాంత పరమైన పట్టికలో పవిత్రీకరణ ఎందుకు విడిచిపెట్టబడింది?
8. ఎందుకు 31-39 లో ఉన్న వచనాలు న్యాయ స్థానమునకు సంబంధించిన (నాటక) రంగమని చెప్పబడింది?
9. వ. 34లో యేసును గూర్చి రూఢిపర్చబడిన 4 విషయాలను వ్రాయుము?

| ఆధునిక తర్జుమా పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.**[4] | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎన్.వి** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| దేవుని ఏర్పాటు | ఇశ్రాయేలీయులు క్రీస్తును తిరస్కరించుట | ఇశ్రాయేలీయుల అవిశ్వాసము అను సమస్య | దేవుడు మరియు తన ప్రజలు | ఇశ్రాయేలీయుల ఆధిక్యతలు |
| 9:1-5 | 9:1-5 | 9:1-5 | 9:1-5 | 9:1-5 |
| | ఇశ్రాయేలీయులు తిరస్కారము, దేవుని ఉద్దేశ్యము | ఇశ్రాయేలీయులకు దేవుడు చేసిన వాగ్ధానము తప్పిపోలేదు | | దేవుడు తన వాగ్ధానమును కాపాడుకొనెను. |
| 9:6-13 | 9:6-13 | 9:6-13 | 9:6-9 | 9:6-13 |
| | | | 9:10-13 | |
| | ఇశ్రాయేలీయుల తిరస్కారము దేవుని న్యాయవిధి | ఎన్నుకొనుటకు దేవుని అధికారము | | దేవుడు అన్యాయస్తుడు కాదు |
| 9:14-18 | 9:14-29 | 9:14-18 | 9:14-18 | 9:14-18 |
| దేవుని ఉగ్రత మరియు కృప | | | దేవుని కోపము మరియు కృప | |
| 9:19-29 | | 9:19-29 | 9:19-21 | 9:19-21 |
| | | | 9:22-29 | 9:22-24 |
| | | | | ముందుగానే నిబంధనలో సమస్తము చెప్పబడినది. |
| | | | | 9:25-29 |
| | | 9:27-29 | | |
| ఇశ్రాయేలీయులు మరియు సువార్త | ఇశ్రాయేలీయులు ప్రస్తుత పద్ధతి | విశ్వాసము వలననే నిజమైనీతి కలుగును | ఇశ్రాయేలీయులు మరియు సువార్త | |
| 9:30-10:4 | 9:30-33 | 9:30-10:4 | 9:30-10:4 | 9:30-33 |

**పఠనా చక్రము మూడు (పే. viii చూడుము)**

**పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. దీని భావము మీ తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కడు మనకు కలిగిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ దీనిలో ప్రాముఖ్యము. ఇతరులు మిమ్మును విమర్శించుటకు

అవకాశము ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నంలో అధ్యాయం అంతము చదువుము. నీ అంశముల విభాగములను పైన ఇచ్చిన ఐదు తర్జుమాలతో సరిచూడుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపణ కాదు, కానీ తర్జుమాకు కేంద్రమై యున్న అసలతు రచయిత ఆలోచనలు అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతీ పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క అంశమును కలిగి యున్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

1-8 అధ్యాయములతో 9-11 అధ్యాయముల సంబంధము.

**ఎ.** ఈ పాఠ్యభాగమునకు 1-8 అధ్యాయములతో ఉన్న సంబంధమును రెండు విధములుగా అర్థము చేసుకొనవచ్చును.

1. ఇది పూర్తిగా ఒక ప్రత్యేక అంశము, ఒక వేదాంత పరమైన, మధ్య వచ్చిన భాగము.

   ఎ. 8:39 మరియు 9:1 మధ్యలో చురుకైన విభేధము మరియు తర్కపరమైన సంబంధము లేదు.

   బి. రోమా సంఘంలో ఉన్న యూదు విశ్వాసులకు, అన్య విశ్వాసులకు మధ్య చారిత్రాత్మక సమస్యకు ఇది సూటిగా సంబంధము కలిగి ఉన్నది. ఇది సంఘంలో ఇభివృద్ధి చెందుచున్న నాయకత్వానికి సంబంధము కలిగి యుండుటకు అవకాశం ఉన్నది.

   సి. పౌలు అపోస్తలత్వమును గూర్చియు (ఉచితకృపను గూర్చి) ఇశ్రాయేలీయులను గూర్చియు (మరియు ధర్మశాస్త్రము) పౌలు ప్రసంగమును గూర్చియు వారి మధ్యలో తప్పుడు అభిప్రాయమున్నది. గనుక పౌలు ఈ అంశమును గూర్చి మాటలాడుచున్నాడు.

2. పౌలు సుఆర్త ప్రకటనలో ఇది చివరిదశ మరియు తర్కముతో కూడిన ముగింపు.

   ఎ. "దేవుని ప్రేమనుండి ఎవరునూ విడదీయలేరు" అను వాగ్దానముతో పౌలు 8వ అధ్యాయాన్ని ముగించుచున్నాడు. అయితే వాగ్దాన ప్రజల అవిశ్వాస విషయమేమి ?

   బి. రోమా 9-11 ఇశ్రాయేలీయుల అవిశ్వాసమును గూర్చి సుఆర్త విభేధానికి జవాబు ఇచ్చింది.

   సి. ఈ విషయాన్ని గూర్చియే పౌలు ఈ పత్రిక అంతటితో మాట్లాడుచున్నాడు. (1:3, 16; 3:21; మరియు 4:1 చూడుము).

   డి. దేవుడు తాను ఇచ్చిన మాట విషయంలో నమ్మదగిన వాడని పౌలు చెప్పుచున్నాడు. మరి పాత నిబంధనలో ఇశ్రాయేలీయులకు దేవుడిచ్చిన మాట విషయమేమిటి ? ఆ వాగ్దానములన్నియు నిరర్థకము, నిష్ఫలమైనవేనా?

**బి.** ఈ భాగములోని విషయాలను క్రమముగా అమర్చుటకు అనేక మార్గములున్నవి.

1. పౌలు ఉద్దేశించిన ఆక్షేపణను వాడిన విధము (దూషణము)

   ఎ. 9:6

   బి. 9:14

   సి. 9:19

   డి. 9:30

   ఇ. 11:1

   ఎఫ్.11:11

2. రోమా 9-11 విధ్యా సంబంధమైన ఒక భాగము. (అధ్యాయములు, వచనములు ప్రేరేపించబడినవి కావు తరువాత

చేర్చబడినవి). భాగమంతటినీ ఒకటిగానే తర్జుమా చేయవలెను. అయినప్పటికీ, కనీసం మూడు విషయాలు వేర్వేరు భాగములుగా విభజింపబడినవి.

ఎ. 9:1 - 29 (దేవుని సార్వభౌమత్వాన్ని దృష్టించుచున్నది)

బి. 9:30 - 10 : 21 (మానవుని బాధ్యతపై దృష్టి పెట్టింది)

సి. 11: 1-32 (దేవుని సమమైన, నిత్యమైన, విమోచనను గూర్చిన ఉద్దేశ్యము)

3. ముఖ్యాంశముల ద్వారా : రోమా పత్రికలోని ఈ భాగము యొక్క సరియైన విషయసూచిక 'థామస్ నెల్సన్' ప్రచురణలోని పేరాగ్రాఫ్ విభాగాలలో కనుగొనగలము.

ఎ. ఇశ్రాయేలీయులు క్రీస్తును తిరస్కరించుట, 9:1-5

బి. ఇశ్రాయేలీయులు దేవుని ఉద్దేశమును తిరస్కరించుట, 9:6-13

సి. ఇశ్రాయేలీయుల దేవుని న్యాయవిధిని తిరస్కరించుట, 9:14-29

డి. ఇశ్రాయేలీయుల ప్రస్తుత పరిస్థితి, 9:30-33

ఇ. ఇశ్రాయేలీయులు మరియు సువార్త, 10:1-13

ఎఫ్. ఇశ్రాయేలీయులు సువార్తను త్రోసివేయుట 10:14-21

జి. ఇశ్రాయేలీయులందరు తిరస్కరింపబడలేదు 11:1-10

హెచ్. ఇశ్రాయేలీయుల తిరస్కారము అంతిమం కాదు 11:11-36

**సి.** ఈ భాగము మనస్సు (తర్కముతో కూడిన విషయ సూచిక) హృదయము నుండి ఎంతటి వేదనను బయలుపరచుగలదో అంతటి ఆవేదన. దాని ఆవేదన హోషేయ గ్రంథములో తిరుగుబాటు దారులైన ఇశ్రాయేలీయులపై దేవుని హృదయములో నుండి వచ్చిన కోపము. 11:1-4, 8, 9.)

వివిధ రీతులలో 7వ అధ్యాయములోని ధర్మశాస్త్రము యొక్క మంచితనము మరియు చెడుతనము 9-10 అధ్యాయములో సరిపోల్చబడినది. ఈ రెండింటిలోను జీవమునకు బదులుగా మరణమును తెచ్చు దేవుని నుండి వచ్చిన ధర్మశాస్త్రమును గూర్చిన వక్రోక్తి విషయములో పౌలు హృదయము పగిలిపోయినది.

**డి.** పౌలు 9-11 అధ్యాయములలో 25 పర్యాయములు పాత నిబంధన వచనములు వాడుక పాత నిబంధన వచనముల నుండి ఇశ్రాయేలీయుల విరుద్ధమైన భావమును చూపించుటకే. 4వ అధ్యాయములో చూపించినట్లు తన ప్రస్తుత అనుభవము కాదు. భౌతికంగా అబ్రహాము వారసులైన వారనేకమంది దేవుని తిరస్కరించారు. గత కాలంలో కూడాను. (అ.కా. 7; నెహె. 9)

**ఇ.** ఎఫె. 13 - 14 వలె ఈ పాఠ్యభాగము కూడ సమస్త మానవాళికి విమోచనను గూర్చిన దేవుని నిత్య సంకల్పమును గూర్చి చెప్పుచున్నది. మొదటిగా ఇది దేవుడు కొందరిని ఎన్నుకొనినట్లును, కొందరిని త్రోసివేసినట్లును వివరించుచుండినట్లు కనబడుచున్నది. 'సుప్రాలేప్సేరియన్ కల్వినిజమ్' ఏమైనప్పటికినీ దృష్టి వ్యక్తులపై కాదు గానీ దేవుని నిత్య విమోచనా సంకల్పము పైన అని తలంచుచున్నాను. (ఆది. 3:15; అ.కా. 2:23; 3:18; 4:28 మరియు 13:29 చూడుము).

జెరోమ్ బిబ్లికల్ కామెంట్రీ, సంపుటి. 2, "ద న్యూ టెస్టమెంట్", ప్రచురణ: జోసఫ్. ఎ.ఫిట్జ్మియర్ మరియు రేమండ్ ఇ. బ్రౌన్ ఇలా చెప్పుచున్నారు. బాహ్యముగా పౌలు ఆలోచన సార్వత్రికము అని గ్రహించవలసిన అవసరమున్నది; అతడు వ్యక్తిగతముగా మానవుల బాధ్యతను గూర్చి చర్చించుటలేదు. ఒకవేళ అతడు దైవ సంబంధమైన, ముందుగా నిర్ణయింపబడుటయను ప్రశ్న తీసుకొని వచ్చిన యెడల కొంతమంది వ్యక్తులను మహిమ నిమిత్తం ముందుగా ఏర్పాటు చేయబడుట అనునది అర్థరహితమౌతుంది. (పే. 318).

**9 వ అధ్యాయముపై కాలానుగణ ఆలోచనలు.**

ఎ. 8 మరియు 9 అధ్యాయాలకు మధ్య ప్రవర్తనలో ఎంత ఆకస్మికంగా మార్పు సంభవించింది.

బి. ఈ విధ్యా సంబంధమైన భాగము (9-11) వేదాంత పరంగా (1) రక్షణకు ఆధారము (2) ఎన్నికలోని దేవుని ఉద్దేశ్యము (3) అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులకు, యెహోవా అపనమ్మకత్వమునకు మధ్యగల నమ్మకము మరియు (4) యేసు ద్వారా కలుగు విమోచన కర్యాములో మానవాళి అంతయూ చేర్చబడుట అను విషయాలపై దృష్టియుంచింది.

సి. 9వ అధ్యాయము క్రొత్త నిబంధన గ్రంథములో దేవుని సార్వ భౌమత్వమును గూర్చి మాట్లాడే ఒక బలమైన వాక్య భాగము (అనగా ఇతర జీవులు ఎఫే. 1:3-14) అయితే 10వ అధ్యాయము మానవుని స్వచిత్తాన్ని గూర్చి స్పష్టముగాను మరలా మరలా మాట్లాడుచున్నది. ("ప్రతి ఒక్కరు" వ.4 "ఎవరైనప్పటికీ" వ.11, 13; "అందరు" వ.12 (రెండు పర్యాయములు) వేదాంత పరమైన ఈ సమస్య విషయంలో పౌలు ఎన్నడునూ సమాధాన పడలేదు. అవి రెండునూ సత్యమే! బైబిలు సిద్ధాంతములలో అనేకము విరుద్ధమైన తార్కికమైన జతలుగానే సమర్పించబడినవి. వేదాంత పద్ధతులనేకము తర్కముతో కూడినవి, అయితే బైబిలు సత్యములోని ఒక ఆలోచనకే ఆధారము. 'అగస్టనీయనిజమ్', మరియు 'కాల్వినిజమ్' వెర్సస్ సెమీ - పెలేజియనిజమ్ మరియు ఆర్మోనియానిజమ్ సత్యములైన విషయములు మరియు పొరపాట్లు కలిగి యున్నవి. సిద్ధాంతముల నడుమ బైబిలు సంబంధమైన సమస్యలు అనునవి బైబిలును ముందుగా తోచిన వ్యాకరణానుకూలమైన రూపములోని నడిపించగల ఆధారముగా నియమించబడిన పాఠ్య భాగము. సిద్ధాంతములు, విమోచన, వేదాంత పరమైన పద్ధతి అవశ్యకము.

డి. 9:30-33, 9వ అధ్యాయము యొక్క సారాంశము మరియు 10వ అధ్యాయము యొక్క అంశము.

### పదము మరియు వాక్యము ధ్యానము

### ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము : 9:1-5

1. "నాకు బహుదుఃఖమును, నా హృదయములో మానని వేదనయు కలవు! 2. క్రీస్తు నందు నిజమే చెప్పుచున్నాను. అబద్ధమాడుటలేదు. 3. పరిశుద్ధాత్మ యందు నా మనస్సాక్షి నాతో కూడా సాక్ష్యమిచ్చుచున్నది. సాధ్యమైన యెడల, దేహ సంబంధమైన నా సహోదరుల కొరకు నేను క్రీస్తు నుండి వేరై శాపగ్రస్తుడనై యుండగోరుదును. 4. వీరు ఇశ్రాయేలీయులు; దత్తపుత్రత్వమును, మహిమయు, నిబంధనలును, ధర్మశాస్త్ర ప్రధానమును, అర్చనారాదులును, వాగ్దానములను, వీరివి. 5. ఇతరులు వీరివారు; శరీరము బట్టి క్రీస్తు వీరిలో పుట్టెను. ఈయన సర్వాధికారియైన దేవుడైయుండి నిరంతరము స్తోత్రార్హుడైయున్నాడు. ఆమేన్.

**9:1-2.** వ. 1, 2 గ్రీ కులో ఒకే వాక్యముగా ఉన్నది. పౌలు తాను సత్యమును చెప్పుచున్నాడను విషయము వారు (రోమా సంఘము) గ్రహించునట్లు అనేక ఆధారములు చూపుచున్నాడు. 1. క్రీస్తులో కూడా ఐక్యత వ.1 (2) ఆత్మ చేత నడిపింపబడుతున్న అతని మనస్సాక్షి వ.1, మరియు (3) ఇశ్రాయేలీయులను గూర్చిన అతని ఆలోచన వ.2.

**9:1 "క్రీస్తు నందు నిజమే చెప్పుచున్నాను, నేను అబద్ధమాడుటలేదు". పౌలు తరచుగా దేవుని గూర్చి సాక్ష్యమిచ్చుటకు ఈ మాటగానీ (2 కొరి. 11:10; గల. 1:20; 1 తిమో. 2:7) లేదా ఇదే విధమైన మాటగానీ (రో. 1:9; 2 కొరి. 1:23; 11:31; ఫిలి. 1:8; 1 థెస్స. 2:5, 10) వాడి యున్నాడు. ఇది అతని ఉపదేశములోను, ప్రసంగములలో నమ్మకత్వమును చూపించు అతని విధానము.**

☐ "నా మనస్సాక్షి" ఇది విశ్వాసులకు దేవుడిచ్చిన, ఆత్మచేత నడిపించబడు విలువలతో కూడిన మనస్సును సూచిస్తుంది. ఒక విధంగా చెప్పాలంటే ఇది దేవుడిచ్చిన అధికారానికి మూలధారము. ఇది దేవుని పరిశుద్ధాత్మ వలన అర్థం చేసుకొనబడి, మన మనస్సులకు చేర్చబడిన దేవుని వాక్యము. (1.తిమో. 1:5, 19). ఆ విషయానికొస్తే అవిశ్వాసులతో సహా, విశ్వాసులు దేవుని వాక్యము దేవుని ఆత్మను తిరస్కరిస్తూ ఉంటే సమస్యలు ఉత్పన్నమౌతాయి, అప్పుడు ఒకని పాపమును గ్రహించుట తేలికగా ఉంటుంది. (1తిమో. 4:2 చూడుము). మన మనస్సాక్షి సాంస్కృకముగా, అనుభవపూర్వకముగా స్థిరపర్చవచ్చును.

☐ **ఎన్.ఎ.ఎన్.బి.** "పరిశుద్ధాత్మ యందు నాతోకూడా సాక్ష్యమిచ్చుచున్నాను."

**ఎన్.ఆర్.ఎన్.వి.** "పరిశుద్ధాత్మ యందు రూఢీ పర్చుచున్నది."

**టి.ఇ.వి.** "పరిశుద్ధాత్మ ద్వారా పాలింపబడుచున్నది."

**జె.బి.** "పరిశుద్ధాత్మ ఐక్యతతో ఆరోపించుచున్నది."

పౌలు తనకు ప్రత్యేకమైన పిలుపు, ఆజ్ఞ ఉన్నదని విశ్వసించాడు. (అ.కా. 9:1-22; గల. 1:1). అతడు అపోస్తులుడు మరియు దేవుని అధికరముతో మాట్లాడాడు. (1 కొరి. 7:25, 40) ఇశ్రాయేలీయులు అవిశ్వాసమును బట్టి దేవునికి కలిగిన వేదన అతడు పంచుకొని యున్నాడు. (వ.2). వారికి అనేక ఆధిక్యతలు యున్నవి. (వ.4-5).

**9:3**

**ఎన్.ఎ.ఎస్., ఎన్.కె.జె.వి.**

**ఎన్.ఆర్.ఎస్.వి.** "నేను కోరుకొనుచున్నాను"

**టి.ఇ.వి.** "వారి కొరకు కోరుకొనుచున్నాను"

**జె.బి.** "నేను కోరుకొనబోవుచున్నాను"

పౌలు తన ప్రజలైన ఇశ్రాయేలీయుల నిమిత్తం ఎక్కువగా ఆలోచించుచున్నాడు, ఒకవేళ తాను క్రీస్తు నుండి వేరగుట ద్వారా వారు ఆయనతో ఏకమగుట సాధ్యమైతే దానినతడు కోరుకొనుచున్నాడు. వ.3. ఈ వచనము అంతటి బలమైన, ప్రాముఖ్యమైన వ్యాకరణ కూర్పును కలిగి యున్నది. ('ఆటోస్' మరియు 'ఈగో' లతో అసంపూర్ణమైన మధ్యస్థ సూచిక మరియు ప్రస్తుత కాలంలో జరుగుదానిని సూచించే ద్వాత్వర్థపదము). ఈ ప్రార్థనలో విలువ మరియు భావము నిర్గమ. 32:30-35 లో మోషే పాపులైన ఇశ్రాయేలీయులను గూర్చి చేసిన విజ్ఞాపన ప్రార్థనకు సమానమైనది. ఇది సత్యమైనదిగా కాక కోరికతో కూడిన సాక్ష్యముగా అర్థము చేసుకొనడమైనది. ఇది గల.4:20లో ఉపయోగించిన అసంపూర్ణతను తెలియచేసే కాలములో చెప్పబడునట్లు ఉపయోగింపబడింది.

**ఈ క్రింది ప్రత్యేకాంశాన్ని చూడుము.**

**ప్రత్యేకాంశము : విజ్ఞాపన ప్రార్థన.**

1. పరిచయము.

ఎ. యేసు ఉంచిన మాదిరిని బట్టి ప్రార్థన ప్రాముఖ్యమైనది.

1. వ్యక్తిగత ప్రార్థన, మార్కు 1:35; లూకా 3:21; 6:12; 9:29; 22:29-46.
2. దేవాలయ పవిత్రీకరణము మత్త.21:31; మార్కు 11:17; లూకా. 19:46.
3. మాదిరి ప్రార్థన. మత్త.6:5-13; లూకా. 11:2-4.

బి. ప్రార్థన అనగా మన గ్రాహ్యమైన క్రియలను స్వకీయమైన, మన సమీపమున ఉండి, మనలను భద్రపర్చే, భద్రపర్చుటకు ఇష్టపడే, కంఆల్యము చేయగల సమర్థునికి మనలను గూర్చియు, ఇతరులను గూర్చి చేయునది.

సి. అనేక విషయములలో తన పిల్లల ప్రార్థనలకు స్పందించుటలో దేవుడు తన స్వకీయతలో కొన్ని హద్దులు నియమించుకొని యున్నాడు. (యాకో. 4:2 చూడుము).

డి. ప్రార్థన యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యమేమనగా త్రియేక దేవుని సహవాసము కలిగి యుండుటకు మరియు ఆయనతో సమయాన్ని గడుపుటకు.

ఇ. ప్రార్థనకు మూలమేదనగా విశ్వాసులకు అవపరమైనదేదైనను, విశ్వాసులెవరైనను నము ఒక పర్యాయము ప్రార్థించవచ్చును, జ్ఞాపకము వచ్చిన యెడల మరలా ప్రార్థించవచ్చును.

ఎఫ్. ప్రార్థనలో అనేక విషయములుండును.

1. త్రియేక దేవునికి స్తుతి, మరియు ఆరాధన.
2. ఆయన ప్రసన్నత కొరకు, సహవాసము, అనుగ్రహము కొరకు కృతజ్ఞతలు చెల్లించుట.
3. మన పూర్వపు, ప్రస్తుత పాపములను ఒప్పుకొనుట.
4. మన మనస్సులోనికి వచ్చిన అవసరములు, కోరికలు ఆయనకు అప్పగించుట.

5. ఇతరుల అవసరతలను బట్టి దేవుని ఎదుట విజ్ఞపనము చేయుట.

✓.**జి.** విజ్ఞాపన ఒక పహస్యము, మనము ఎవరి కొచేస్తున్నామో వారిని దేవుడు, మనకంటే ఎక్కువగా ప్రేమించుచున్నాడు. అయినప్పటికినీ మన ప్రార్థనలు తరచుగా మార్పును, స్పందనను, అవసరతను మనలో మాత్రమే కాకుండా వారి జీవితాలలో కూడా తీసుకు వస్తాయి.

**2. బైబిలు మూలములు**

**ఎ. పాత నిబంధన గ్రంథము**

**1. విజ్ఞాపన ప్రార్థనకు కొన్ని ఉదాహరణలు**

ఎ. సొదొమును గూర్చి అబ్రహాము విజ్ఞాపనము చేయుట ఆది. 18:22 నుండి.

బి. ఇశ్రాయేలీయుల కొరకు మోషే ప్రార్థనలు

1. నిర్గమ 5:22-23

2. నిర్గమ 32:31 నుండి

3. ద్వితి 5:5

4. ద్వితి 9:18, 25 నుండి

సి. ఇశ్రాయేలీయులు కొరకు సమూయేలు ప్రార్థించెను.

1. 1 సమూ 7:5-6, 8-9

2. 1 సమూ 12:16-23

3. 1 సమూ 15:11

**ఎఫ్.** దావీదు అతని కుమారుని కొరకు ప్రార్థించెను. 2. సమూ 12: 16-18.

**2.** విజ్ఞాపన ప్రార్థనలు చేసేవారి కొరకు దేవుడు చూచుచున్నాడు, యోషియా 59:16.

**3.** యెఱిగి యుండియు ఒప్పుకొనని పాపము లేక మారు మనస్సు పొందని ప్రవర్తన మన ప్రార్థనలపై ప్రభావం కలిగి యుంటుంది.

ఎ. కీర్తన 66:18

బి. సామె 28:9

సి. యెషియా 59:1-2; 64:7

**బి. క్రొత్త నిబంధన**

1. కుమారుని మరియు ఆత్మ యొక్క విజ్ఞాపన పరిచర్య

ఎ. క్రీస్తు

1. రోమా 8:34

2. హెబ్రీ 7:25

3. 1 యోహాను 2:1

బి. పరిశుద్ధాత్మ 8:26-27

**2. పౌలు విజ్ఞాపన పరిచర్య**

ఎ. యూదుల కొకు ప్రార్థించుట

1. రోమా 9:1 నుండి

2. రోమా 10:1

బి. సంఘముల కొరకు ప్రార్థించుట

1. రోమా 1:9

2. ఎఫే 1:16

3. ఫిలి 1:3 - 4, 9

4.కొలో 1:3, 9

5. 1 థెస్స 1:2అ3

6. 2. థెస్స 1:11

7. 2. తిమోతీ 1:3

8. ఫిలేమోను, వ. 4

సి. పౌలు తన కరొకు ప్రార్థించుమని సంఘములను కోరెను

1. రోమా 15:30

2. 2.కొరింధి 1:11

3. ఎఫే 6:19

4. కొలో 4:3

5. 1. థెస్స 5:25

6. 2. థెస్స 3:1

**2. సంఘముల విజ్ఞాపన పరిచర్య**

**ఎ. ఒకరికొకరు ఒకరు చేయుడి.**

1. ఎఫే 6:18

2. 1 తిమో. 2:1

3. యాకోబు 5:16

**బి. ప్రత్యేకమైన గుంపుల కొరకు ప్రార్థనా విన్నపములు కోరెను**

1. మన శత్రువులు, మత్తయి. 5:44

2. క్రైస్తవ పరిచారకులు, హెబ్రీ 13:18

3. వ్యాధిగ్రస్తుల కొరకు, యాకోబు 5:13-16

4. అధికారులు, 1 తిమోతీ 2:2

5. భక్తీహీనుల కొరకు, 1 యోహాను 5:16

**సి. జనులందరి కొరకు ప్రార్థన, 1 తిమోతీ 2:1**

**III. జవాబు ఇవ్వబడిన ప్రార్థనల కొరకైన షరతులు**

**ఎ. క్రీస్తుతోను మరియు ఆత్మతోను మనకు గల సంబంధం.**

1. ఆయన యందు నిలిచి యుండుట, యోహాను 15:7

2. ఆయన నామము నందు నిలిచి యుండుట, యోహాను 14:13, 14; 15:16; 16:23-24.

**3. ఆత్మ యందు, ఎఫే 6:18; యూదా 20.**

**4.** దేవుని చిత్త ప్రకారం, మత్తయి 6:10; 1 యోహాను 3:22; 5:14-15

బి. అభిప్రాయములు

1. సందేహ పడకుండ, మత్తయి 21:22; యాకోబు 1:6-7
2. తగ్గించుకొనుట మరియు మారు మనస్సు, లూకా 18:9-14.
3. దురుద్దేశంతో అడుగుట, యాకోబు 4:3
4. స్వార్థం, యాకోబు 4:2-3.

**సి. ఇతర ఆలోచనలు.**

**1. స్థిరత్వం**

ఎ. లూకా 18:1-8
బి. కొలో 4:2
సి. యాకోబు 5:16

**2. అడుగుతూ వుండుట**

ఎ. మత్తయి 7:7-8
బి. లూకా 11:5-13
సి. యాకోబు 1:5

**3. కుటుంబములో జ్ఞానంతో మెలగవలెను. I పేతురు 3:7**

**4. తెలియబడిన పాపము నుండి విడుదల**

ఎ. కీర్తన 66:18
బి. సామె 28:9
సి. యెషయా 59:1-2
డి. యెషయా 64:7

**IV. వేదాంత పరమైన ముగింపు**

ఎ. ఏమిధన్యత? ఎంత మంచి తరుణము? ఎంత మంచి పని, ఎంత మంచి భాద్యత?
బి. యేసు మనకు మాదిరి. పరిశుద్ధాత్మ మనకు మార్గదర్శిని. తండ్రి ఆశతో ఎదురు చూస్తున్నాడు.
సి. అది నిన్ను, నీ కుటుంబాన్ని, నీ స్నేహితులను, ప్రపంచాన్ని మార్చును.

| | | |
|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"శాపగ్రస్తుడనై, క్రీస్తు నుండి వేరై"** |
| | **ఎన్.కె.జె.వి.** | **"క్రీస్తు నుండి శాపగ్రస్తుడనైతిని"** |
| | **టి.ఇ.వి.** | **"దేవుని శాపమును పొందితిని, క్రీస్తుకు వేరైతిని"** |
| | **జె.టి.** | **"ఇష్ట పూర్వకముగా శాపగ్రస్తుడగుటకు, క్రీస్తుకు వేరగుటకు".** |

**"పరిశుద్ధత"** అను మాటకు మూల పదములు దేవుడు తన కొరకు ఉపయోగించుకొనుటకు ప్రత్యేకముగా ఉంచుకొని యున్నాడు. ఇవే విధమైన తలంపు "శాపము" నకు ఉపయోగించి యుండెను. ఇది అనుకూల అనుభవము కావచ్చును (లేవీ. 27:28; లూకా. 21:5) లేక వ్యతిరేఖతతో కూడిన అనుభవము కావచ్చును (యెహో. 6-7; రోమా 9:3 చూడుము, అది సందర్భముపై ఆధారపడి ఉంటుంది.

**ప్రత్యేకాంశము: శాపము (అనతెమ)**

హెబ్రీ భాషలో 'శాపము' అనుదానికి అనేక పదములు ఉపయోగించబడినవి. 'హెరెమ్' అనే పదము దేవునికి సమర్పించిన దానికి (Lxx 'అనాతెమ' వలె. లేవి.27:28) మరియు సర్వ సాధారణంగా నాశనం (C.ద్వితీ.7.26, యెహో. 6:17-18, 17:12) కొరకు ఉపయోగించబడినది .ఈ పదము 'పవిత్రయుద్ధమను' దృక్పధములో వాడ బడినది. దేవుడు కనానీయులను, యెరికోను నాశనము చేయమని చెప్పింది 'మొదటి అవకాశము', 'మొదటి ఫలములు'.

క్రొత్త నిబంధనలో శాపము దాని సంబంధిత రూపాలు వేరు వేరు భావములలో ఉపయోగించబడినవి.

1. దేవునికి ఒక బహుమానము లేక సమర్పణము వలె (లూకా. 21:5)
2. ఒట్టు పెట్టుకొనుట వలె, (అ.కా.23:14)
3. శపించుటకును, ప్రమాణము చేయుటకును (మార్కు.14:71)
4. యేసుకు సంబంధించిన శాప సిద్ధాంతము (I కొరి. 12:3)
5. ఒకనిని గాని, ఒకదానిని గాని దేవుని తీర్పునకు లేక నాశనమునకు అప్పగించుట.(రోమా. 9:3, Iకొరిం .16:22, గల. 1:89).

**9:4-5** ఈ నామవాచక వాక్యములు ఇశ్రాయేలీయుల యొక్క ప్రత్యేకతల గురించి వర్ణించు చున్నవి. ఇన్ని ఆధిక్యతలు వారికున్నప్పటికీ వారిని వారి అవిశ్వాసము నిందా రూపాలుగా చూపుచున్నది. ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద క్కువగా

తీయజూతురు.(లూకా.12:48)

**9:4** ఇశ్రాయేలీయులు, ఇది పాత నిబంధనలో అబ్రహాము సంతానమునకు ఇవ్వబడిన పేరు. దేవునితో యాకోబు పెనుగులాడిన మూలమున అతని పేరు ఇశ్రాయేలుగా మార్చబడినది (ఆది.32:28) తరువాత అది యూదా జాతి కంతటికి చెందిన పేరుగా మారినది. ఈ పద ఆవిర్భావము దేవునితో పట్టుదల కలిగి ఉండుట అయి ఉండవచ్చు, యాకోబు యొక్క మోసము కాదు.

☐ **"దత్తపుత్రత్వము ఎవరికి చెందినదో"** పాత నిబంధనలో కుమారులు అనే బహువచనము దేవదూతలను సూచించవచ్చును. (యోబు .1:6,2:1, 38:7, దాని. 3:25, కీర్త 29:1, 89:6-7). ఏకవచనము క్రింది వారిని సూచించవచ్చును.

1. ఇశ్రాయేలు రాజు (II సమూ. 7 :14)
2. రాజ్యము (నిర్గ.4:22,23; ద్వితీ .14:1, హోషే. 11:1)
3. మెస్సయ (కీర్త. 2:7)
4. మానవులకు కూడ ఉపయోగింపబడినది. అస్పష్టముగ, వేరొక రీతిని ఉపయోగించబడినది (ద్వితీ. 32:5, కీర్త 73:15; యెషె. 2:1, హోషేయా. 1:10, ఆది 6:2). కొత్త నిబంధనలో దేవుని కుటుంబానికి చెందిన వారికి సూచించబడినది.

రక్షణ అనేదానికి పౌలు 'దత్త స్వీకారము' గా వర్ణించాడు. అయితే పేతురు యోహానులు దానిని 'తిరిగి జన్మించుట' గా వర్ణించారు. ఈ రెండునూ కుటుంబ పరమైన ఉదాహరణలు. ఇది యూదులకు సంబంధించింది కాదు గాని రోమీయులకు సంబంధించిన ఉదాహరణ. రోమా శాసనముల ప్రకారము 'దత్త స్వీకారము' చాలా వ్యయముతోను, ఆలస్యముతోను కూడిన చట్టపరమైన విధానము, ఒకసారి దత్తత తీసికొనబడిన వ్యక్తి క్రొత్త వ్యక్తిగా పరిగణింపబడతాడు. అతన్ని దత్తత తీసుకొన్న తండ్రి అతనిని విడిచిపెట్టటం గాని, చంపటం గాని చట్టరీత్యా చేయజాలడు.

**"మహిమ"** హెబ్రీ మూలపదము 'భారముగా నుండుట' అనునది చాలా విలువైనది అని చెప్పటానికి ఒక ఉదాహరణ. ఇక్కడ ఇది 1. దేవుడు సీనాయి పర్వతముపై తనను తాను బయలు పర్చుకొనుట (నిర్గమ .19:18-19) (2) షెకీనా: ఇశ్రాయేలీయుల అరణ్య యాత్రలో వారిని నడిపించిన 'మహిమ' మేఘమును సూచించుచున్నది. (నిర్గ 40:34-38) యెహోవా ఇశ్రాయేలీయులకు మాత్రమే తనను ప్రత్యక్షపరచుకొన్నాడు. యెహోవా యొక్క సన్నిధి ఆయన మహిమ వలె పేర్కొనబడినది. (Iరాజు 8 : 10-11, యెహె 1:28,) (3:2లో ప్రత్యేక అంశమును చూడుము).

☐ **"నిబంధనలు"** పురాతన గ్రీకు ప్రతులలో (పి46.బి. మరియు డి) 'నిబంధన' అనుపదము ఏకవచనముగా ఉపయోగించబడినది. అయినప్పటికినీ కొన్ని పాత 'లాటిన్,' 'వల్గేట్,' మరియు 'కాప్టిక్' ప్రతులలో బహువచనముగా ఉన్నది. (మెజోరిట్ టెక్స్ట్, - , సి) యుబిఎస్[4] బహువచనమునకు బి తరగతికి చెందినదిగాను గుర్తించింది. (దాదాపు ఖచ్చితము) అయినప్పటికీ బహువచనము పాతనిబంధనలో ఎప్పుడూ వాడబడలేదు. పాతనిబంధనలో చాలా ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. ఆదాము, నోవహు, అబ్రహాము, మోషే, దావీదు, పౌలు పునాదిగా పరిగణించి, అనేక పర్యాయములు ప్రస్తావించిన నిబంధన, ధర్మ శాస్త్రము ఇవ్వబడుటకు పూర్వమే ప్రస్తావించబడినది గనుక, ఇది అబ్రహాము నిబంధనయై యుండును. దానిని బట్టి పితరులందరికీ ఆపాదించబడి యుండును. (4:1-25; గల. 3:16-17; ఆది. 12, 15, 17).

**ప్రత్యేకాంశము : నిబంధన**

పాతనిబంధన పదము 'బెరీత్,' "నిబంధన" ను వివరించుట తేలిక కాదు. దీనికి సరియైన క్రియాపదము హెబ్రి భాషలో లేదు. ఈ పదమునకు సంబంధించిన ఉత్పత్తిని బట్టి నిర్వచించటానికి చేసిన ప్రయత్నాలు సంతృప్తికరమైన ఫలితాన్నివ్వలేదు. అయినప్పటికీ విద్వావేత్తలు ఈ పదము ఏపనిని చూచిస్తూ ఉపయోగించబడినదో దానిని పరీక్షించి దానియొక్క మూల భావమును నిర్ణయించినారు.

నిబంధన అనునది ఒక నిజదేవుడు తన సృష్టియైన మానవుని విషయంలో స్పందించు మార్గమై యున్నది. నిబంధన సంధి, ఒప్పందము - అనునవి బైబిలు, ప్రత్యేకతను గ్రహించుటకు చాలా అవసరమైనది. దేవుని సార్వభౌమత్వమునకును మానవుని స్వేచ్ఛా చిత్తమునకును మధ్య ఉన్న ఒత్తిడి నిబంధన యొక్క తలంపు నందు కన్పించును. కొన్ని నిబంధనలు దేవునీతి, క్రియలు, మరియు ఉద్దేశములపై ఆధారపడి ఉంటాయి.

1. సృష్టి (ఆది. 1-2)
2. అబ్రహాము పిలుపు (ఆది.12)
3. అబ్రహాముతో నిబంధన (ఆది.15)
4. నోవహును భద్రపర్చుట, వాగ్దానము చేయుట ( ఆది.6-9)

అయినప్పటికి ప్రతి నిబంధన ఒక జవాబును కోరుతుంది.

1. విశ్వాసమును బట్టి ఆదాము తప్పక విధేయుడై ఏదెను మధ్యనున్న చెట్టు ఫలములు తినకూడదు (ఆది.2)
2. విశ్వాసమును బట్టి అబ్రహాము తప్పక తన కుటుంబాన్ని విడిచిపెట్టి, దేవుని వెంబడించి, ముందు పొందబోయే వారసుల విషయంలో దేవుని యందు నమ్మికయుంచాలి. (ఆది. 12, 15)

3. విశ్వాసమును బట్టి నోవహు నీటికి వెలుపల పెద్ద ఓడను నిర్మించి జంతువులను పోగుచేయాలి. (ఆది. 6-9)

4. విశ్వాసమును బట్టి మోషే ఇశ్రాయేలీయులను ఐగుప్తు నుండి బయటకు తీసుకొని వచ్చి, ప్రత్యేక మతపరమైన, సామాజిక జీవితానికి సంబంధించిన వాగ్ధానములు పొందాడు. మరియు ఆశీర్వాదములును, శాపములును (ద్వితీ. 27-28) పొందాడు.

మానవజాతితో దేవునికిగల బాంధవ్యానికి సంబంధించిన సందిగ్ధత నూతన నిబంధనలో చెప్పబడింది. ఈ సందిగ్ధత యెహే. 18 అ. యెహే. 36:27-37 తో పోల్చినపుడు చూడగలము. నిబంధన దేవుని కృపా కార్యముల పైన లేక ఆజ్ఞాపించబడిన మానవుని ప్రతిస్పందన పైనా ఆధారపడియున్నదా?

ఇది పాత, క్రొత్త నిబంధనల అతి ప్రాముఖ్యమైన అంశము. ఈ రెండింటి గమ్యములు ఒకటే.

1. ఆది. 3. లో కోల్పోయిన సహవాసము తిరిగి పొందుట. మరియు

2. దేవుని పరిశుద్ధతను ప్రతిభింబించే నీతిగల ప్రజలను స్థాపించుట.

యిర్మియా. 31:31-34 లోని నూతన నిబంధన దేవుని చేత అంగీకరింపబడటానికి మానవుని నడవడిక ఆధారమనే దానిని తొలగించుట ద్వారా ఈ ఒత్తిడిని పరిష్కరించింది. దేవుని ధర్మశాస్త్రము బాహ్య నడవడికగా ఉండక అంతరంగ ఆసక్తిగా మారుతుంది. విధివిధానంగా మారుతుంది గాని దేవునికి సంబంధించిన, నీతిమంతులైన ప్రజల గమ్యం అదే విధంగా ఉంటుంది. పడిపోయిన మనవజాతి దేవుని స్వరూపమును ప్రతిభింబించలేదని నిరూపణ జరిగింది (రోమా 3:9-18) దీనికి సమస్య నిబంధన కాదు గాని మానవుని పాప స్వభావము మరియు బలహీనత (రోమా 7, గలతి 3).

పాత నిబంధనలో షరతులు లేని, షరతులుగల నిబంధన మధ్యగల ఒత్తిడి ఏ రీతిగ ఉందో క్రొ.ని లో కూడా అదే రీతిగా ఉంది. యేసుక్రీస్తు సంపూర్తిచేసిన కార్యమును బట్టి రక్షణ ఉచితమే, కాని పశ్చాత్తాపము, విశ్వాసము అనేవి (ప్రారంభంలోను, కొనసాగింపులోను) అవసరము. ఇది న్యాయ బద్ధమైన ప్రకటన మరియు క్రీస్తువలె ఉండుటకు పిలుపు, అంగీకరించబడిన దానిని తెలియజేయు ప్రకటన మరియు పరిశుద్ధమైన ఆదేశము. విశ్వాసులు వారి క్రియల మూలముగ రక్షింపబడలేదు గాని విధేయులగుట వలన రక్షింపబడిరి, (ఎఫెస్సి 2:8-10). దైవ భక్తి గల జీవితము రక్షింపబడినదానికి సాక్ష్యము, గాని రక్షింపబడటానికి మార్గం కాదు.

☐ **"ధర్మశాస్త్రము నిచ్చుట మరియు దేవాలయ సేవ"** ఇది మొదటిగా 1. మోషే సీనాయి పర్వతముపై ధర్మశాస్త్రమును పొందుట (నిర్గ. 19-20) మరియు దావీదు దేవాలయ సేవ అభివృద్ధిపరచుట లేక (2) అరణ్యయాత్ర కాలములో ఉన్న ప్రత్యక్షగుడారము (నిర్గ. 25-40) నకు సంబంధించినది.

☐ **"వాగ్ధానములు"** దేవుడు తన భవిష్యత్తు ప్రణాళికలను పా.ని. ద్వారా బయలుపర్చెను. (1:2; అపొ.కా.13:32, తీతు 1:2; హెబ్రి 1:1)

'నిబంధనలు' ముందుగానే ప్రస్తావించబడ్డాయి. గనుక ఈ 'వాగ్ధానములు' బహుశా మెస్సయకు సంబంధించినవి(వ.5 ఆది. 3:15, 49:10; ద్వితీ. 18:15, 18-19; II సమూ, 7; కీర్త. 16:10, 118:22; యెష. 7:14; 9:6, 11:1-5, దాని. 7:13,27; మీకా. 5:2-5, జెకర్యా 2:6-13, 6:12-13, 9:9, 11:2)

ఈ వాగ్ధానములు (నిబంధనలు) షరతులు లేనివి, షరతులతో కూడినవి. దేవుని కార్యమునకు సంబంధించినంత వరకు అవి షరతులు లేనివి (ఆది. 15:12-21) కాని మానవుని విశ్వాసము విధేయతకు సంబంధించి అవి షరతులుగలవి. (ఆది. 15:6 మరియు. రోమా 4) యేసుక్రీస్తు రాకడకు ముందు ఇశ్రాయేలీయులు మాత్రమే దైవ ప్రత్యేక్షత కలిగిన వారిగా ఉన్నారు.

**9:5 "తండ్రులు"** ఆదికాండము. 12-50. లో చెప్పబడిన అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబులకు చెందినది(రోమా. 11:28, ద్వితీ. 7:8, 10:15)

☐ **"శరీరమును బట్టి క్రీస్తు వీరిలో పుట్టెను"**. ఇది మెస్సయ భౌతిక వంశావళికి చెందినది. 1:3. ఈ అభిషిక్తుడు, దేవుడు ఏర్పరచుకొన్న ప్రత్యేక సేవకుడు దేవుని వాగ్ధానములు ప్రణాళికలు నేరవేర్చును.(10:6)

'క్రీస్తు' అనుగ్రీకు పదము 'అభిషిక్తుడు ' అను హెబ్రీపదమునకు తర్జుమా. పా.ని.లో మూడు గుంపుల నాయకులు ప్రత్యేక పరిశుద్ధ నూనెతో అభిషేకించబడినారు.

1. ఇశ్రాయేలు రాజులు, 2. ఇశ్రాయేలు ప్రధాన యాజకులు 3. ఇశ్రాయేలు ప్రవక్తలు.

ఇది దేవుడు ఎన్నిక చేసుకొని తన సేవకు సిద్దపరచిన దానికి గుర్తు. యేసు క్రీస్తు ఈ మూడు రకములైన అభిషిక్తుల బాధ్యతలను సంపూర్తి చేశాడు (హెబ్రి1:2-3) ఆయన దేవుని సంపూర్ణ ప్రత్యక్షత, ఎందుకనగా ఆయన శరీరధారుడై యున్నాడు. (యెష.7:14,9:6; మీకా.5:2-5; కొలస్సి1:13-20)

**ఎన్.ఎ.ఎస్.బి. "శరీరధారియైన క్రీస్తు అన్నిటిపైన ఉన్నవాడు, శాశ్వతకాలము స్తుతింపదగిన దేవుడు"**
**ఎన్.కె.జె.వి. "అందరిపైనున్నవాడు, శాశ్వత కాలము స్తుతినొందు దేవుడు".**

**ఎన్.ఆర్.ఎస్.వి. " క్రీస్తు వచ్చెను, అన్నిటిపైన ఉన్నవాడు మెస్సయ్యగా వచ్చాడు ఎల్లప్పుడు స్తుతినొందు దేవుడు"**
**టి.ఇ.వి. "మరియు క్రీస్తు నరమాత్రునిగ, వారి గోత్రమునకు చెందినవాడు. అందరి పైగా పరిపాలించుచున్న దేవుడు ఎప్పుడు స్తుతింపబడును గాక".**
**జె.బి. "అందరిపైన నున్న వాడైన క్రీస్తు వచ్చెను, ఆయన ఎల్లప్పుడు స్తుతి నొందు దేవుడు"**

వ్యాకరణ రీత్యా ఇది తండ్రికి స్తుతి చెల్లించుట, (టి.ఇ.వి.) కానీ, ఈ సందర్భము పౌలు యేసు దైవత్యము నిరూపించుటను సూచించుచున్నది .'దైవము' అను పదమును పౌలు యేసునకు తరచుగా వాడ లేదు, కాని (అపొ.కా.20:28. తీతు.2:13, ఫిలి.2:6) లో దీనిని వాడినాడు. ప్రారంభంలో సంఘ పితరులు ఈ వాక్య భాగములు యేసునకు చెందినవిగ అర్థము చెప్పారు.

☐ **"అందరికి పైనున్న వాడు"** ఈ పదము కూడా తండ్రియైన దేవుని లేక కుమారుడైన యేసును వర్ణించుచున్నది. ఇది మత్త.28:19 లోని యేసు మాటలు, కొలస్సీ1:15:20 లోని పౌలు వివరణలను ప్రతిబింబించుచున్నవి. ఈ గొప్ప పద సముదాయము నజరేయుడైన యేసును తిరస్కరించుట లోని ఇశ్రాయేలీయుల గొప్ప తప్పిదమును సూచించుచున్నది.

☐ **"నిరంతరము"** "యుగముల వరకు" అనే గ్రీకు పదమునకు చెందినది (లూకా.1:33: రోమా1:25; 11:36; గలతి1:5 Iతి.1:17) దీనికి సంబంధించిన అనేక పదములలో ఇది ఒకటి (1) 'ఎల్లకాలము' (మత్త.21:19, (మార్కు11:14,) లూకా1:55 యోహా.6:5,58, 8:35, 12:34, 13:8: 14:16 IIకొరిం.9:9) లేక (2) సదాకాలము (ఎఫెసి. 3:21). 'నిరంతరము'నకు చెందిన పదజాలముల మధ్య తేడా గమనించలేము. 'యుగములు' అనే పదము గొప్పతనము తెలియజేయు బహువచనముగా వ్యాకరణముగ యూదా బోధకులు వాడిరి. ఇది యూదులు లిఖించినట్లు అనేక యుగములను అనగా "అజ్ఞాన యుగము", "దుష్ట యుగము" " రాబోవు యుగము " "నీతి యుగములను" సూచించుచున్నది.

**" ఆమెన్"** ప్రత్యేక అంశము 1:25 లో చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా), పాఠ్యభాగము9:6-13**

**"6. అయితే దేవుని మాట తప్పిపోయినట్లు కాదు; ఇశ్రాయేలు సంబంధులందరును ఇశ్రాయేలీయులు కారు. 7.అబ్రహాము సంతానమైనంత మాత్రము చేత అందరును పిల్లలు కారు గాని 'ఇస్సాకు వలన కలిగినదే నీ సంతానమనబడును'. 8. అనగా శరీర సంబంధులైన పిల్లలు దేవుని పిల్లలుకారు గాని వాగ్దాన సంబంధులైన పిల్లలు సంతానమని యెంచబడుదురు. 9. వాగ్దానరూపమైన వాక్యమిదే మీదటికి ఈ సమయమునకు వచ్చెదను; అప్పుడు శారాకు కుమారుడు కలుగును.10-12 అంతే కాదు; రిబ్కా, వాని తండ్రియైన ఇస్సాకు అను ఒకని వలన గర్భవతియైనపుడు ఏర్పాటును అనుసరించిన దేవుని సంకల్పము, క్రియల మూలముగా కాక పిలుచు వాని మూలముగాను నిలుకడగా ఉండు నిమిత్తము, పిల్లలింక పుట్టిమేలైనను,కీడైనను చేయకముందే, పెద్దవాడు చిన్నవానికి దాసుడగును' అని ఆమెతో చెప్పబడెను. 12 ఇందును గూర్చి నేను యాకోబును ప్రేమించితిని, ఏశావును ద్వేషించితిని అని వ్రాయబడియున్నది".**

**9:6 "దేవుని మాట "** ఈ సంధర్భముగా ఈ పద సముదాయము పాత నిబంధనలో నిర్ధిష్టమైన వాగ్దానములను సూచిస్తుంది. దేవుని వాగ్దానములు తప్పనివి ( సంఖ్యా 23:19, యెష. 40:8, 55:11, 59 :21).

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి. జె.బి. "తప్పిపోయినవి."**

☐ **ఎన్.కె.జె.వి. "ప్రభావము లేనివి".**

('ఎక్పిప్టో') అనేపదము యూదుల తర్జుమాలో చాలా సార్లు ఎవరైనా (యెష 6:13) ఎదైనా పడిపోవుటకు (యెష 14:12) వాడబడెను. దీర్ఘకాలిక ఫలితాన్నిచ్చే పరిపూర్ణమైన కర్మపర సూచినను తెలియజేస్తుంది. కాని వ్యతిరేక భావములో చెప్పబడింది). తప్పిపోని దేవుని మాటను గూర్చి పై వివరణను చూడండి.

☐ **ఎన్.ఎ.ఎస్.బి. "ఇశ్రాయేలు సంబంధికులందరు ఇశ్రాయేలీయుకారు".**
**ఎన్.కె.జె.వి. "ఇశ్రాయేలు సంబంధికులందరు ఇశ్రాయేలీయుకారు".**
**ఎన్.ఆర్.ఎస్.వి. "ఇశ్రాయేలీయులందరు నిజముగా ఇశ్రాయేలుకు సంబంధించినవారు కారు".**
**టి.ఇ.వి. "ఇశ్రాయేలీయులందరు దేవుని ప్రజలు కారు".**
**జె.బి. "ఇశ్రాయేలు నుండి వచ్చిన వారందరు ఇశ్రాయేలీయులు కారు".**

వివిధ అర్ధములు కలిగిన ఈ వాక్యములు బైబిలులో ఇశ్రాయేలు, అను పదములో చెప్పబడిన వేరువేరు అర్ధములను తెలియజేస్తాయి. 1) ఇశ్రాయేలు అనగా యాకోబు సంతానము (ఆది. 32:22-32) (2) ఇశ్రాయేలు అనగా దేవుని చేత ఎన్నుకోనబడిన ప్రజలు లేక (3) ఆత్మీయ ఇశ్రాయేలు, ఇశ్రాయేలు అనగా సంఘము (గలతీ. 6:16; I పేతు. 2:8,9; ప్రకటన.1:6) విరుద్ధంగా సహజ ఇశ్రాయేలు (3-6వ). అబ్రహాము యొక్క కొంత మంది పిల్లలు వాగ్దాన పిల్లలు (7.వ.) యూదులు కూడ వంశావళికి చెందిన వారైనప్పటికి దేవునికి అనుకూలులు కారు (7వ); కాని వారు విశ్వాసమును బట్టి అంగీకరించ బడ్డారు (2:28,29 ;4:1. యోహా.8:31-59; గలతి. 3:7-9,4:23.). విశ్వాసులలో కొద్దిమంది మాత్రము దేవుని వాగ్దానములు పొందిరి. వాటియందు విశ్వాసముతో

నడిచిరి. (9:27; 11:5)

అనేక అభ్యంతరాలుగా చెప్పబడిన వాటితో 6వ వచనము ప్రారంభమగును(9:14,19,30;11:1). పౌలు యొక్క తీవ్ర విమర్శలను ఇది కొనసాగిస్తుంది. వ్యతిరేకత ద్వారా సత్యమును అది తెలియజేస్తుంది. (మలాకీ.1:2,6,7 (రెండుసార్లు) 12,13; 2:14,17 (రెండుసార్లు); 3:7,13,14).

**9:7.** ఈ వచనంలో రెండవ అర్ధ భాగము ఆది. 21:12 నుండి చెప్పబడింది. అబ్రహాము పిల్లలందరు దేవుని నిబంధన వాగ్దాన పిల్లలు కారు (ఆది. 12:1-3; 15:1 -11; 17:1-21; 18:1-15; గలతి 4:23 ). 8,9 వచనాలలో ఇష్మాయేలు మరియు ఇస్సాకుల మధ్య గల తేడాను, 10,11 వచనములలో యాకోబు ఏశావుల మధ్యగల తేడాను తెలియజేస్తుంది.

**9:8.** ఇక్కడ పౌలు 'శరీరము' అనే పదము వారి జాతికి సంబంధించిన వారసులను గూర్చి తెలియజేస్తున్నాడు (1:3;4:1; 9:3,5) అబ్రహామునయొక్క శరీరసంబంధమైన పిల్లలకును (9:3లో చెప్పబడిన యూదులు), ఆత్మసంబంధమైన (వాగ్దాన పిల్లలు అబ్రహాము సంతానము (దేవుని వాగ్దానము నమ్మి మెస్సియ యందు విశ్వాసముంచు వారు) మధ్య గల వ్యత్యాసమును తెలియజేయుచున్నాడు. పతనమయిన మానవులు,విమోచించబడిన మానవులు అని 8:4-11లో చెప్పబడిన వ్యత్యాసము ఈ వ్యత్యాసము ఒకటికాదు.

**9:9**. ఇది ఆది.18:10,14 లో నుండి చెప్పబడింది. దైవ సంకల్పము చొప్పున వాగ్దాన కుమారుడు (సంతానము) శారా నుండి వచ్చును. ఇది చివరకు మెస్సియ జన్మమునకు దారితీయును. పదమూడు సంవత్సరములు ముందుగ, అబ్రహామునకు దేవుడు ఆది.12 :1-3 లో చేసిన వాగ్దానమునకు ఇస్సాకు నెరవేర్పై యున్నాడు.

**9:10** : అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబుల భార్యలు గొడ్రాండ్రు ; వారు గర్భము ధరించలేకపోయారు. వారు బిడ్డలను కనలేకపోవుట అనేది దేవుడు నిబంధన వాగ్దానములను నెరవేర్చుట. మెస్సియ వంశావళిని తన స్వాధీన మందుంచు కొనియున్నాడని తెలియజేస్తుంది.

ఇంకొక రీతిగ నిజమైన మెస్సియ వంశావళి పితరులయొక్క జ్యేష్టసంతానము ద్వారా (సాంప్రదాయంగా ఎదురుచూచినట్లు) రాలేదు. ఇందుకు మూలము దేవుని నిర్ణయము (11,12వ.)

**9:11-12:** 11-12 వచనాలు గ్రీకు భాషలో ఒకే వాక్యముగా ఉన్నవి. ఈ భాగము ఆది. 25:19-34 నుండి తీసుకొనినది. ఈ ఉదాహరణ దేవుని ఉద్దేశ్యమును నిరూపించుకొనుటకు ఉపయోగించబడింది గానీ (వ. 16) (1) మానవుని వంశమును (లేక) (2) మానవుని గొప్పతనము లేక క్రియలు నిరూపించుకొనుటకు కాదు. (వ.16). ఇది సువార్తకు, నూతన నిబంధనకు కేంద్రమైయున్నది. (యిర్మీ. 31:31-34; యెహే.36:22-36) ఏమైనప్పటికినీ దేవుని కోరిక కొందరిని తప్పించుటకు కాదు గానీ అందరినీ రక్షణ భాగ్యములో చేర్చుటయే! నియమించబడిన వంశము నుండి మెస్సయ్య వస్తాడు, కానీ అందరి కొఱకు వస్తాడు. (విశ్వాసమును కొనసాగించు వారి కొరకు 2:28, 29; 4:3, 22-25, 10వ అధ్యాయం)

**9:11. "సంకల్పము"** ఇది అనేక పదముల వాక్యము లాటిన్ 'ప్రో' మరియు 'టిత్తేమి' అనేక ఉద్దేశములు కలిగినది.

1. రోమా. 3:25లో ఎ) బహిరంగముగా ఎన్నుకొనబడినది.

బి) అనుగ్రహము ద్వారా పొందే బహుమానము.

2. ముందుగా నిర్ణయించబడిన ప్రణాళిక.

ఎ) పౌలు సంకల్పము. రోమా 1:13.

బి) దేవుని సంకల్పము : ఎఫెస్సీ. 1:9.

ఇక్కడ వాడబడిన నామమాచకము 'ప్రొతిసిస్' "ముందుగ నిర్ణయించుట" అను అర్ధములో వాడబడినది.

1. దేవాలయములో సముఖపు రొట్టె వాడుట. (మత్త :12:4, మార్కు 2:26 లూకా.6:4.).

2. ముందుగా నిర్ణయించబడిన, విమోచించు దేవుని ఉద్ధేశ్యముగా ఉపయోగించబడినది (రోమా8:28;9:11;ఎఫెసి.1:5;11:3:10. II తి.1:9,3:10)

విభక్తి ప్రత్యయము 'Pro' ('ముందుగ')తో అనేక సంయుక్త పదములు రోమా 8,9 అధ్యాయాలలో ఎఫెసి.1లో పౌలు వాడినాడు.

1. ప్రొజినోస్కో (ముందుగ ఎఱిగిన) రోమా8:29.
2. ప్రోరిజో (ముందుగ తీర్చిన) రోమా 8:29, (ఎఫెస్సీ 1:5,11) (ఎఫెస్సీ1:9)
3. ప్రోపర్టీస్ (ముందుగ సంకల్పిచి యుండుట) రోమా 9:11
4. ప్రొయ్‌టోయ్‌మజో (ముందుగ సిద్దపరచుట) రోమా 9:23
5. ప్రొలగో(ముందుగచెప్పబడిన) రోమా9:29
6. ప్రొయిల్పిజో (ముందుగ నిర్ణయించుట)ఎఫెసి1:12

9:12. ఇది ఆది. 25:23లోని ఏశావు మరియు యాకోబులను గురించిన ప్రవచనము. దీవెనల విషయంలో వీరు ప్రవచనాన్ని

నెరవేర్చుటకు ఆ విధంగా ప్రవర్తించిరి గానీ, వ్యక్తిగత లాభము కొరకు కాదు.

**9:13 "ఏశావును ద్వేషించితిని".** ఇది మాలాకి 1:2-3 నుండి తీయబడినది. 'ద్వేషము' అనే హెబ్రీ పదము పోల్చుటకు వాడు భాషీయము. ఇంగ్లీషు భాషలో ఇది కఠినంగా ఉంటుంది, కాని ఆది. 29:31-33, ద్వితి 21:15, మత్త10:37,38 లూకా 14:26 మరియు యోహాను1 2:25తో పోల్చబడి, మానవ నైజమును దేవునికి ఆపాదించే పదాలు 'ప్రేమ' మరియు 'ద్వేషము' వ్యక్తుల పట్ల దేవుని ఉద్రేకములుకు సంబంధించనవి కావు కానీ మెస్సీయ వంశావాళికి మరియు వాగ్దానమునకు కట్టుబడినవిగా ఉంటాయి. ఆది. 25:25 ప్రవచనం ప్రకారము యాకోబు వాగ్దాన కుమారుడు. మలాకి 1:2-3లో ఏశావు ఎదోము జాతిగ చూపబడింది (ఎదోము ఏశావు వంశీయుడు).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా ) పాఠ్య భాగము:9:14-18**

**"14. కాబట్టి యేమందుము? దేవుని యందు అన్యాయము కలదా? అట్లనరాదు. 15. అందుకు మోషేతో ఈలాగు చెప్పుచున్నాడు- ఎవనిని కరుణింతునో వానిని కరుణింతును, ఎవని యెడల జాలి చూపుదునో వానియెడల జలి చూపుదును. 16. వాగ్దానము పొందగోరు వాని వలననైనను, ప్రయాస పడువాని వలననైనను కాదుగాని, కరుణించు దేవుని వలననే అగును. 17. మరియు లేఖనము ఫరోతో ఆలాగు చెప్పెను-నేను నీయందు నా బలము చూపుటకును, నామము భూలోకమందంతట ప్రచురమగుటకును, అందు నిమిత్తము నిన్ను నియమించితిని. 18. కావున ఆయన ఎవనిని కరుణింపగోరునో వానిని కరుణించును; ఎవనిని కఠిన పరచగోరునో వాని కఠినపరచును".**

**9:14 "కాబట్టి యేమందుము"** పౌలు తరచుగా ఇలాంటి పరుషపదాలు వాడాడు, (3:5; 4:1; 6:1; 7:7; 8:31; 9:14,19,30)

☐ **"దేవునియందు అన్యాయము కలదా, ఉన్నదా"** దేవుని సార్వభౌమత్వమే నిర్ణయించుసత్యమైతే మానవులను దేవుడు ఏవిధంగా బాధ్యులను చేయగలడు (19వ)? ఇది ఎన్నిక యొక్క మర్మము. ఈ సంధర్భముగ ముఖ్య విషయమేమంటే దేవుడు మానవులను (తిరుగుబాటు చేయువారిని)తన ఇష్టప్రకారము చేయుట అయితే తన సార్వభౌమత్వము కృప చూపుటలో బయలు పడింది (15.వచనం వివరణ చూడండి) గాని పక్షపాతంలో కూడినది కాదు.

దేవుని సార్వభౌమాధికార నిర్ణయాలు మానవులు భవిష్యత్తులో ఏమి నిర్ణయిస్తారు మరియు ఏమి చేస్తారు అనే దేవుని భవిష్యత్ జ్ఞానాన్ని అనుసరించి యుండవని ఖచ్చితంగా చెప్పాలి. ఇది నిజమైతే మానవుని అంతిమ నిర్ణయాలు, చర్యలు మరియు గొప్పతనము దేవుని నిర్ణయాలపైనే ఆధారపడి ఉంటుంది (16వ. Iపే1:2). దీనికి వెనుక నీతిమంతులకు సమృద్ధి అనే యూదుల దృక్పధము ఉన్నది (ద్వితీ.27-28, యోబు మరియు కీర్త.73). కాని విశ్వాసము ద్వారా అయోగ్యులను ఆశీర్వదించటానికి దేవుడు ఏర్పాటు చేసుకుంటాడు. (వారి క్రియలను బట్టి కాదు.5:8) దేవునికి అన్ని తెలియును కాని తన అధికారాలను (1) కృపలోను (2) వాగ్దానములోను పరిధులు కల్పిస్తాడు. మానవుడు స్పందించవలసిన అవసరత ఉంది, కాని అది కొనసాగి, అంతిమంగా జీవితాలను మార్చు దేవుని ఎన్నికావకాశాన్ని నిర్ధారిస్తుంది.

☐ **"అలాకాకుండునుగాక"** అరుదుగా తన అసమ్మతిని తెలియజేస్తూ పరుష పదాలతో ప్రశ్నించే వారిపై పౌలు ఈ మాట ఉపయోగించాడు (3:4,6,31; 6:12,15; 7:7,13, 11:1,11 మరియు I కొరిం6:15, గలతి 2:17,3:21; 6:14)

**9:15** ఇది నిర్గమ. 33:19 నుండి ఉదహరించబడింది తన సొంత విమోచన కార్యముల నిమిత్తము దేవుడు పనిచేయుటకు స్వేచ్ఛ కలిగి ఉంటాడు. మోషే కూడ దేవుని యెదుట యోగ్యత పొందలేదు (నిర్గ.33:20). అతడు నరహంతకుడు (నిర్గ.2:11-15, దేవుని కరుణ పొందటం మీదనే సమస్తము ఆధారపడి ఉంది. (వచనాలు.16,18-23:11:30,31,32).

**9:15-16 "కనికరము"** 'హెసెద్' అనే ప్రత్యేక హెబ్రీ పదమును తర్జుమా చేయటానికి ఈ పదమును (elseo,15,16,18,23 వచనాలు;11:30,31,32) సెప్టుజింట్‌లో వాడిరి (కొత్త నింబంధన రచయితలు హెబ్రీ ఆలోనచ కర్తలైయుండి వాడుక గ్రీకు భాషలో వ్రాశారని గుర్తుంచుకోవాలి).ఈ పదానికి అర్ధము "స్థిరులు, నిబంధనకు విధేయులు." దేవుని కరుణ మరియు ఎన్నిక. అవి బహువచనములు, గుంపు, యూదులు (ఇసాకు), అరబీయులు కాదు (ఇష్మాయేలు); ఇశ్రాయేలు(యాకోబు), ఎదోము కాదు(ఏశావు) గాని విశ్వసించుచున్న యూదులు మరియు విశ్వసించుచున్న అన్యజనులు 24వ). మరియు వ్యక్తులు. ఈ సత్యము 'ముందుగా నిర్ణయించుట' (సార్వత్రిక విమోచన) అనే సిద్ధాంతపు మర్మమును తెలిసికొనుటకు ఆధారములలో ఇది ఒకటి. 9-11 అధ్యాయాలలోని మారని దేవుని వ్యక్తిత్వమను సంధర్భంలో వేరొక మూలముండెను-కనికరము (9:15,16,18,23, 11:30,31,32), మరియు మానవ ప్రదర్శన కాదు. కనికరము ఎన్నిక ద్వారా నిశ్చయముగా క్రీస్తులో విశ్వాసముంచు వారందరిని చేరును. విశ్వాసపు తలుపులు తెరచిన వారికందరికీ (5:18-19).

**9:17-18** 17వ వచనము నిర్గమ 9:16 నుండి తీసుకొనబడిన శక్తివంతమైన మాట; 18వ వచనం ఈ మాట నుండి తీసుకొనబడిన ముగింపు మాట. ఫరో తన హృదయంలో కఠినత్వం కలిగి యున్నాడని నిర్గమ 8:15,32; 9:34 లో చెప్పబడెను. దేవుడతని హృదయమును కఠిన పరిచాడని నిర్గమ 4:21, 7:3, 9:12, 10:20,27, 11:10). ఫరోయొక్క తలబిరుసు, మొండి వ్యక్తిత్వాన్ని

ఇశ్రాయేలీయుల పట్ల తన చిత్తము నెరవేర్చటానికి ఉపయోగించాడు.(18.వ).
ఫరోయెడల దేవుని చర్యల యొక్క ఉద్దేశము విమోచించటానికని గుర్తించాలి; మరియు అవసరమైనవి వీటి ఉద్దేశము :
1. దేవుని శక్తిని చూపుటకు (జెనిసిస్ I బబులోనియుల నక్షత్రదేవతలకు చేసినట్లు, ఐగుప్తీయుల ప్రకృతి మరియు జంతు దేవుళ్లకు వ్యతిరేకంగా)
2.దేవుడు ఐగుప్తునకు, తద్వారా, యావత్తు ప్రపంచానికి బయలు పర్చటానికీ (17వ)

పాశ్చాత్య ఆలోచన (ఆమెరికా), వ్యక్తిని అత్యధికం చేసి చూపుతుంది, కాని తూర్పువారి ఆలోచన సమాజమంతటి మీద దృష్టి నిలుపుతుంది. అవసరతలో ఉన్నావారికి తానేమై యున్నాడో తెలియజేయటానికి దేవుడు ఫరోను వాడుకున్నాడు. నమ్మిక లేని ఇశ్రాయేలు పట్ల కూడ దేవుడు అదే చేస్తాడు (11వ అధ్యా) ఈ సంధర్భంగా ఒకని హక్కులు అనేక మంది అవసరతల నిమిత్తము తొలగించబడతాయి. పా.ని. లో అనేక మందిని (గుంపు యొక్క మాదిరిలు) జ్ఞాపకం చేసుకొవాలి:
1. సాతానుతో దేవుని వాదననుబట్టి యోబు యొక్క మొదట పిల్లలందరు చనిపోయారు. (యోబు. 1-2)
2.ఆకాను పాపమును బట్టి ఇశ్రాయేలు సైనికులు చనిపోయారు (యెహో 7)
3. బెత్సెబ ద్వారా కలిగిన దావీదు మొదటి బిడ్డ చినిపోయాడు.
ఇతరుల నిర్ణయాల (IIసమా. 12:15) ప్రభావం మనందరి మీదపడింది. ఈ సమాజత్వము క్రొ.ని.లోనూ అపో.కా. 5:12 -21 లో చూడగలము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగము : 9 :19-26.**

**19."నీవు నాతో చెప్పవచ్చు "ఆయన ఇకను ఎందుకు నేరం మోపాలి? ఎవరు ఆయన చిత్తమును ఎదిరించగలరు?" 20. దీనికి వేరుగా ఓ మనుష్యుడా దేవునికి తిరిగి జవాబు చెప్పగలవాడెవడు? రూపించబడినది రూపించిన వానికి చెప్పునా? నన్నెందు కిలాగు చేసితివని? 21. ఒక ముద్దలో నుండి కుమ్మరి ఘనమైన రీతిగ వాడబడుటకు ఒక పాత్రను సామాన్య రీతిగ వాడబడుటకు వేరొక పాత్రను చేయుటకు అధికారము లేదా? 22. అలాగే తన ఉగ్రతను కనుపరచటానికి, తన ప్రభావము చూపుటకు, కోరినవాడై, నాశనమునకు సిద్ధపడి ఉగ్రతాపాత్రమైన పాత్రలను దేవుడు తన బహు దీర్ఘశాంతముతో సహించిననేమి? 23. మరియు మహిమ పొందుటకు ఆయన ముందుగా సిద్ధపరచిన కరుణాపాత్ర ఘటముల యెడల, 24. అనగా యుదుల నుండి మాత్రము కాక, అన్యజనులలో నుండియు ఆయన పిలిచిన యెడల తన మహిమైశ్వర్యము కనుపరచవలెనని యున్ననేమి? 25. ఆయన హోషేయలో కూడా ఈ రీతిగ చెప్పుచున్నాడు:" నా ప్రజలు కాని వారిని నా ప్రజలనియు, ప్రియురాలు కానిదానిని, ప్రియురాలనియు, పేరు పెట్టుదును. 26. మరియు జరుగునదేయనగా, మీరు నా ప్రజలు కారని యే చోటను వారితో చెప్పబడెనో, ఆ చోటనే జీవముగల దేవుని కుమారులని వారికి పేరు పెట్టబడును"**

**<u>9:19. ఆయన చిత్తమును ఎదురించు వాడెవడు?.</u>** స్థిరపరచబడి కొనసాగుచున్న ఫలితాలుగల ఈ వాస్తవము పరిపూర్ణమైన క్రియాశీలతను చూపించుచున్నది (IIదిన .20:6; యోబు. 9:12; కీర్త. 135:6, దాని. 4:35) పరుష పదాలు కొనసాగుతున్నాయి. తార్కికంగ, పౌలు యొక్క తీవ్ర విమర్శ పౌలు యొక్క ఆలోచనను గ్రహించటానికి క్రోడీకరించటానికి ఉత్తమ మార్గం. అధ్యాయం యొక్క ఉపోద్ఘాతము చూడండి, B., 1. రెండు స్థాయిలలో దేవుని చిత్తము చూడగలము.
మొదటిది పడిపోయిన మానవజాతి అంతటికి చెందిన ఆయన రక్షణ (ప్రణాళిక ఆది3:15). వ్యక్తిగత మానవ నిర్ణయం బట్టి ఈ ప్రణాళికలు ఫలించలేదు. కాని రెండవ స్థాయిలో, దేవుడు మానవ సాధనను ఉపయోగించటానికి కోరుకొన్నాడు. (నిర్గ.3:7-9 మరియు10. ఆయన ప్రణాళికలు నెరవేరటానికి ప్రజలు ఏర్పరచుకొనబడ్డారు. మోషేను అనుకూలంగాను, ఫరోను వ్యతిరేకంగాను)
**9:20-21.** ఈ ఊహచిత్రము యెష. 29:16; 45:9-13; 64:8 మరియు యిర్మియా 18:1-12 నుంచి సేకరించబడినది. యెహోవాను కుమ్మరిగా వర్ణించే యీ రూపకాలంకారము దేవుణ్ణి సృష్టికర్తగ చూపటానికి ఉపయోగించబడినది, మానవ జాతి మట్టి నుండి వచ్చినది (ఆది.2:7) దేవుని సర్వాధికారమును గూర్చి తెలియజేస్తూ పౌలు తన అంశమును తెలపటానికి ఇంకా మూడు ప్రశ్నలు ఉపయోగిస్తున్నాడు- మొదటి రెండు 20వ. వచనంలో మరియు మూడవది 21.వ వచనంలో. చివరి ప్రశ్న మోషే పట్ల అనుకూల ఏర్పాటు మరియు ఫరో యెడల ప్రతికూల ఏర్పాటు చూపిన దేవుని సారూప్యము లోనికి తిరిగి వస్తుంది. ఇదే వ్యతిరేకత(1) ఇస్సాకు-ఇష్మాయేలు8,9 వచనాలు; (2) యాకోబు- ఏశావు 10-12వ.లో మరియు (3) ఇశ్రాయేలు జాతి మరియు ఎదోము జాతి 13.వ లో చూడగలము. ఇదే సాదృశ్యమును పౌలు అధికంచేసి ప్రస్తుత విశ్వాసులైన మరియు అవిశ్వాసులైన యూదుల స్థితిని ప్రతిబింబింపచేస్తున్నాడు. దేవుని అనుకూల ఏర్పాటు చిట్టచివరగ నమ్మిన అన్యజనులను చేర్చుకొనుటలో తెలియ పర్చబడింది.(24-29వ. మరియు 30-33).
**9:22 "అయితే"** ఇది కొంత వరకు మొదటి తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము. రచయిత యొక్క దూరదృష్టితో కూడిన సూక్ష్మ బుద్ధిని బట్టి కలిగిన సత్యము. దీనిలో వ్యాకరణ సంబంధమైన నిర్ణయంలేదు. 22-24 వచనాలు గ్రీకులో ఒకే వాక్యము 22 వచనము దేవుని విమోచించు గుణమును తెలియ చేస్తుంది. దేవుడు న్యాయవంతుడైన దేవుడు. ఆయన మానవులను తమ క్రియలకు బాధ్యులను చేస్తాడు. అయినప్పటికి ఆయన కరుణ గల దేవుడు. మానవులందరు మరణానికి పాత్రులు.(1:18-

3:21) న్యాయము అనేది మంచి వార్త కాదు! దేవుని గుణము ప్రాధాన్యంగ కరుణ, ఉగ్రతకాదు(దాని 5:9-10;7:9, హోషే.1 1:8,9). ఆయన నిర్ణయాలు విమోచన కొరకైనవి, (యెహె.36:22-33). పాపులైన మానవుల యెడల ఆయన ఓర్పుగలవాడు (యెహె.18) తన విమోచన కార్యము నిమిత్తము దుష్టులను కూడా వాడుకుంటాడు (ఉదా:సాతాను, ఫరో, ఎండోరుకు చెందిన శకుని గత్తె, అష్షూరు, నెబుకద్నెజరు, కోరేషు, మరియు 11వ అధ్యాయంలో అవిశ్వాసులైన ఇశ్రాయేలు)!

- **ఎన్.ఎ.ఎస్.బి. "ఆయన ఉగ్రతను కనపర్చుటకు ఇష్టపడినాడు".**
  **ఎన్.కె.జె.వి. "ఆయన ఉగ్రతను కనపర్చుటకు కోరుచున్నాడు".**
  **ఎన్.ఆర్.ఎస్.వి. "ఆయన ఉగ్రతను కనపర్చుటకు ఆశించుచున్నాడు".**
  **టి.ఇ.వి. "తన కోపమును చూపగోరుచున్నాడు.**
  **ఎన్.జె.బి. "తన కోపము చూపుటకు సిద్ధపడి యున్నాడు".**

దేవుడు తన శక్తిని (22.వ) మరియు ఆయన మహిమైశ్వర్యములను(23.వ) తెలియజేయుటకు తన ఉగ్రతను ప్రదర్శించుచున్నాడు. దేవుని కార్యములు ఎల్లప్పుడు విమోచనను ఉద్దేశించినవి. (చిట్టచివరిగా కఠినమైన అవిశ్వాసము, పాపములను విడదీసి యుంచు పాతాళము మినహ).

- **"ఉగ్రత పాత్రలు"** 20,21 వచనములలో పౌలు మట్టి రూపకాలంకారముగ చెప్పబడిన పదమునకు కొనసాగింపు. వారు స్పష్టంగా అవిశ్వాసులైన మానవులకు చెందినవారు. దేవుడు వారిని ఇంక తన విమోచన ప్రణాళికకు ఉపయోగించు కొంటాడు.

- **ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.కె.జె.వి. "సిద్ధపర్చబడిరి"**
  **ఎన్.ఆర్.ఎస్.వి. " నిర్మించబడిరి"**
  **టి.ఇ.వి. "నశించిరి"**
  **ఎన్.జె.బి. "రూపించబడిరి"**

ఇది ఖచ్చితమైన అనుభావత్మమైన క్రియా వాచకము. బెరడు మీద వ్రాయబడిన వ్రాతలలో పూర్ణ గమ్యానికి సిద్ధపరచిన దానిని గూర్చి ఈ పదము ఉపయోగించారు. తిరిగుబాటుతో కూడిన అవిశ్వాసమునకు ఒక దినమున న్యాయము తీర్చబడుతుంది మరియు పర్యవసానాలు ఉంటాయి. అయినప్పటికి దేవుడు అవిశ్వాసులను తన విశాలమైన, అంగీకరించే, విమోచన ఉద్ధేశములను, సాధించటానికి ఉపయోగించుకొనుచున్నాడు.

ఎం.ఆర్.విన్‌సెంట్, **Word studies** 2వ సంపుటిలో ఇలా చెప్పాడు; "దేవుని చేత నాశనమునకు నిర్ణయించబడలేదు, కాని విశేషణ భావములో నాశనమునకు 'సిద్ధము', 'పరిపక్వము' ఈ క్రియా వాచకము ముందే ఏర్పడిన ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తుంది, అయితే అలా ఎందుకు ఏర్పడింది అనే వివరము ఇవ్వటం లేదు,(716పేజ)

**"నాశనము" 3:3 లోని ప్రత్యేక అంశమును చూడండి.**

**9:23 మహిమ పొందుటకు ముందుగా సిద్ధపరచినది** "ఇదే సత్యము రోమా8:29-30 మరియు ఎపెసీ. 1:4,11 లోను చెప్పబడింది. దేవుని యొక్క సర్వాధికారము క్రొత్త నిబంధనలోని ఈ అధ్యాయమందు బలముగా చెప్పబడింది. దేవుడు సృష్టి యంతటి మీద విమోచన మీద సంపూర్ణ నియంత్రణ కలిగియున్నాడని నిర్వివాదంగ చెప్పవచ్చు. ఈ గొప్ప సత్యమును ఎప్పుడూ మెతక చేయకూడదు లేదా మెరుగు చేయుకూడదు. కాని తన పోలికలో నున్న మానవ సృష్టికి సంబంధించిన ఏర్పాటు దేవుని నిబంధన ఏర్పాటు సమతుల్యంగా ఉండాలి. ఆది9:8-17 మరియు 15:12-21లో చెప్పబడిన పాత నిబంధన నిబంధనలు షరతులు లేనివని మానవుని ప్రతిస్పందనకు సంబంధించినవి కావనుట ఖచ్చితంగా సత్యము, కాని ఇతర నిబంధనలు మానవుని ప్రతిస్పందనతో కూడిన షరతులు కలవి. (ఉదా:ఏదెను, నోవహు, మోషే, దావీదు). దేవుడు ఒక విమోచన ప్రణాళిక కలిగి యున్నాడు, ఏ నరుడు దీనిని మార్చలేడు. వ్యక్తులు తన ప్రణాళికల్లో పాలొందేటట్లు దేవుడు కోరుకున్నాడు.ఈ పాలు పొందే అవకాశము సర్వాధికారము (రోమా9) మరియు మానవ స్వేచ్ఛ (రోమా10) మధ్య ఒక వేదాంత పరమైన ఒత్తిడి అయివుంది.

బైబిలు చెప్పే విషయాలలో ఒక దానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఇంకొక దానిని రీతిగ ఎంచుకోవటం సరియైనదికాదు. సిద్ధాంతముల మధ్య ఒత్తిడి ఉంది, ఎందు చేతనంటే తూర్పు దేశాల ప్రజలు ఈ సత్యాన్ని తీవ్రంగాను ఒత్తిడితో నిండినదిగాను పరిగణిస్తారు. సిద్ధాంతములను ఇతర సిద్ధాంతముల సంబంధములో అంగీకరించాలి. సత్యము అనేక సత్యముల మేళవింపు.

ఇక్కడ మర్మము ఉన్నది. అవిశ్వాసులైన వారు ఉగ్రతకు (కాటాప్టిజో) సిద్ధపర్చబడ్డారని (22వ) విశ్వాసులు మహిమకు సిద్ధపర్చబడ్డారని (23వ) పౌలు తర్కముతో ఈ నిర్ణయమునకు రాలేదు. దేవుని ఎన్నిక అనే ఒకే అంశము నిర్ణయించేది (ప్రొయిటోయ్‌మజో) లేక అందరి యెడల ఆయన కరుణ చూపుచున్నాడు, కాని కొందరు దానిని తిరస్కరించుచున్నారు అనేదానిపైన దేవుని ఎన్నిక ఆధారపడి ఉంది? మానవులకు వారి సొంత భవిష్యత్తులో వారి భాగం ఏమైన ఉందా (9:30-10:21)? రెండువైపుల చాలా ప్రకటనలు ఉన్నాయి (అగస్టీన్-పెలెజియస్) నాకైతే నిబంధన దృక్పదము దేవునిపై ఆధారపడుటలో ఈ రెండిటిని కలుపుతుంది. దేవుడు సిద్ధపరచిన వాటికి మాత్రమే మానవులు స్పందించాలి. (ఉదా:యోహా6:44,65). నాకైతే దేవుని గుణము అస్థిరమైనది కాదు, కాని కృపాసహితము. తన పోలికలో నిర్మించబడిన స్పృహకలిగిన మానవులనందరిని ఆయన చేర్చుకుంటాడు (ఆది:1: 26,27). సంధర్భాన్ని బట్టి నేను పెనుగులాడతాను. ఇది చాలా శక్తి గలది, అయినప్పటికి అది తెలుపు, నలుపులను చిత్రిస్తుంది. అన్యజనులను కలుపుకొనుట అనే ఫలితాన్ని ఇచ్చిన యూదుల అవిశ్వాసముపై గురి నిల్పుతుంది (11వ. అధ్యాయం)! కాని దేవుని

గుణమును గూర్చి ఇది ఒకటే పాఠ్యాంశము కాదు!

☐ **"మహిమ"** 3:23లోని వివరణ చూడండి.

**9:24** ఈ వచనము దేవుని వాగ్దానము యొక్క గురి ఇశ్రాయేలు జాతికి సంబంధించినదాని కంటే విశాలమైనది. తన ఎన్నిక చూపున మానవజాతిపై ఆయన కరుణ చూపించాడు. ఆది.3:15 లోని దేవుని వాగ్దానము మానవజాతి అంతటికి సంబంధించినది (ఎందుచేతనంటే 12వ. అధ్యాయం వరకు యూదులు లేరు). అబ్రహాము పిలుపు మానవులందరికి సంబంధించినది, ఆది12:3. యాజక రాజ్యముగ ఇశ్రాయేలును పిల్చుట మానవాళికంతటికి చెందినది (నిర్గ.19:5-6)! ఇది దాచబడిన దేవుని మర్మము, కాని ఇప్పుడు పూర్తిగా బయలుపర్చబడింది (ఎఫే. 2:11-3:13; గలతి. 3:28; కొల. 3:11).

24.వ వచనములోని పౌలు నిరూపణ పా.ని.యొక్క అనేక వాక్యాల ఉదాహరణ ద్వారా నిరూపించబడుతుంది.(25-29 వచనాలు)

1. 25వచనం, హోషేయా. 2:23
2. 26వచనం, హోషేయా.1:10బి
3. 27వచనం, యెషయా.10:22 మరియు/లేక హోషేయా. 1:10ఎ.
4. 28వచనం, యెషయా.10:23
5. 29వచనం, యెషయా.1:9

**9:25-26** ఈ సందర్భంలో ఈ వాక్య భాగము 'సెప్టుజింటు' యొక్క హోషేయా 2:23 (కొన్ని మార్పులతో) మరియు 1:10 నుండి సేకరించబడినది. ఇక్కడ ఇది ఉత్తరాది పది తెగలకు సంబంధించిది, కాని పౌలు దీనిని అన్యజనులకు ఆపాదిస్తున్నాడు. ఇది కొత్త నిబంధన రచయితలు పాత నిబంధనను ఉపయోగించిన విధానము. వారు సంఘమును ఇశ్రాయేలుకు ఇవ్వబడిన వాగ్దానముల నెరవేర్పుగా చూశారు (IIకొరిం.6:16; తీతు.2:14;I పేతురు.2:5-9). ఈ సంధర్భములో హోషేయాలోని వాక్యభాగము విశ్వాసము లేని ఇశ్రాయులును సూచిస్తుంది. విగ్రహారాధకులైన ఉత్తరాది పది గోత్రముల వారిని దేవుడు తిరిగి చేర్చుకొనగలిగితే దీనిని పౌలు తన ప్రేమకు మరియు క్షమాపణకు ఋజువుగా విగ్రహారాధికులై దేవుడు లేని వారిని (అన్యుజనులగు) కలుపుకొనుటగా చూచెను.

**ఎన్.ఎ.ఎస్.బి. ప్రస్తుత తర్జుమా పాఠ్యభాగం: 9:27-29**

**"27 యెషయా ఇశ్రాయేలును గూర్చి బిగ్గరగ పలుకు చున్నాడు" ఇశ్రాయేలు కుమారుల సంఖ్య సముద్రపు ఇసుకవలె ఉన్నప్పటికీ, శేషమే రక్షింపబడుతుంది, 28 ఎందుకనగా ప్రభువు తన మాట చొప్పున భూమి మీద సమస్తము చేసి క్లుప్తపరచి దానిని నెరవేర్చును". 29 మరియు యెషయ చెప్పిన రీతిగానే, "విశ్రాంతి దినమునకు ప్రభువు మనకు సంతానము శేషింపక పోయిన యెడల మనము సొదొమ వలె నగుదుము, గొమొఱ్ఱా వలె యుందుము."**

**9:27**

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి, ఎన్.జె.బి. "అయినను"**

**టి.ఇ.వి. "అయినప్పటికి"**

ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము (ean షరతులతో కూడిన స్థితి) ఇది శక్తి గల చర్యను తెలియజేస్తుంది.

**9:27-28** ఇది సెప్టుజింటు లోని యెషయా 10:22-23 నుండి తీయబడిన ఒక పదునైన విషయము.! 'సెప్టుజింటు' యొక్క యెషయా 10.23 ముగింపు వాక్యమునకు మెరుగైన అంగీకృత భావము కలుపబడింది. పురాతన గ్రీకు వ్రాత ప్రతుల్లో ఇది లేదు వ. 46, ఎ. మరియు బి. తెలిపేదేమంటే తర్వాత ఒక కాపరైటర్ దీనిని కలిపాడు. **UBS** 4 ఈ తీసివేతను "తప్పనిసరి" అనే నిర్ధారణకు వచ్చింది.

☐ **"సముద్రపు ఇసుక వలె"** అబ్రహాముకు దేవుని యొక్క వాగ్దానము వలన కలిగే అనేక ఫలితాలను తెలియజేస్తున్న రూపాలంకార భాష ఈ భాగము (ఆది.15:5; 22:17; 26:4).

☐ **"శేషమే రక్షించబడును".** శేషము అనే మాట పాత నిబంధనలో తరచుగా వాడబడింది. చెరలోనికి కొని పోబడి దేవుని చేత వాగ్దాన భూమిలోనికి తిరిగి తీసుకొని రాబడిన వారిని సూచిస్తూ ప్రవక్తలు ఈ మాట వాడినారు. పౌలు ఈ పదాన్ని విశ్వాస సంబంధము దేవునిలో గల యూదులకు మరియు సువార్తనువిని విశ్వాసము ద్వారా క్రీస్తును అంగీకరించిన వారికి వాడాడు. నిబంధన సంబంధమైన ఇశ్రాయేలులో కూడ కొద్దిమంది దేవునితో సరియైన సంబంధం కలిగియున్నారు, ఆత్మీయ ప్రత్యేకత సంభవించిది. ఇశ్రాయేలు యొక్క ఏర్పాటు వ్యక్తిగతముగ విశ్వసించినవారిని తీసివేయటం కాదు(యెష.1:16-20) చెదరిపోయిన ఇశ్రాయలీయులకు వాడబడిన పాత నిబంధన పదమును పౌలు ఉపయోగించాడు. వీరిలో కొందరు పాలస్తీనా తిరిగి వచ్చారు. సువార్తను వినని వారిని ఇది సూచిస్తుంది. అయితే అనేక మంది విశ్వసించలేదు, క్రీస్తును స్వీకరించలేదు. మొదటి శతాబ్దమునకు చెందిన యూదులు అన్యజనులలో కొద్ది శాతము మంది మాత్రమే సువార్త వర్తమామును అంగీకరించారు. ఈ రీతిగా చేసిన వారిని పౌలు శేషము అని పిలుస్తున్నారు.

**ప్రత్యేక అంశము: శేషము, మూడు తలపులు:**

1. 'విశ్వాస శేషము' అనేది ప్రవక్తలు తిరిగి వాడిన పాత నిబంధన దృక్పదము (ఎక్కువగా ఎనిమిదవ శతాబ్దమునకు చెందిన

ప్రవక్తలు మరియు యిర్మియా). ఇది మూడు ఉద్దేశ్యములతో వాడబడినది.

1. చెరలో ప్రవాసములో సజీవులుగా ఉన్నవారు (ఉదా: యెష10:20-23; 17:4-6; 37:31-32; యిర్మియా.42:15,19: 44:12,14,28, ఆమోసు 1:8)

2. యెహోవాకు నమ్మకస్తులుగా నిలిచిన వారు (ఉదా: యెష 4:1-5; 11:11, 16; 28:5; యోవేలు2:32; ఆమోసు 5:14-15; మీకా 2:12-13; 4:6-7; 5:7-9; 7:18-20)

3. అంత్య దినములలో నూతన పర్చబడిన వారు, సృష్టించబడిన వారు. (ఉదా: ఆమోసు 9:11-15) ఈ సంధర్భములో దేవుడు కొంతమందిని (విశ్వాస ఆసక్తి గలవారు) శేషముగ (ప్రవాసములో బ్రతికియున్నవారిని) యూదయకు తిరిగి రావటానికి కోరుకుంటాడు. ఇశ్రాయేలు యొక్క గతము తిరిగి సంభవించిన ధోరణి ఈ అధ్యాయములో ఇదివరకు చూశాము. (6.వ.) దేవుడు తన శక్తిని, అనుగ్రహమును మరియు ఆసక్తిని చూపుటకు సంఖ్యలను తగ్గించుచున్నాడు (ఉదా: గిద్యోను. న్యాయ.6-7)

**9:29** ఇశ్రాయేలు జాతీయ పాప స్థితిని ఖండిస్తూ 'సెప్టుజింటు' లోని యెష.1:9 లో చెప్పబడింది.

☐ **"విశ్రాంతి దినమునకు ప్రభువు"** ఇది పా.ని.లో యెహోవా కొరకు వాడబడిన పేరు సామాన్యముగ "సైన్యములకు అధిపతియగు ప్రభువు" అని తర్జుమా చేసిరి (యాకోబు5:4). సంధర్భానుసారముగ సైనిక భావముతో వాడబడింది "పరలోక సైన్యము యొక్క అధిపతి" (యెహో.5:13-15), లేక పరిపాలనా భావము, సామన్యంగా ఆకాశ శక్తులను ఆరాధించే బహుదేవతారాధన కలిగిన బబులోనుకు సంబంధించినది "ఆకాశ శక్తుల ప్రభువు". నక్షత్రములు సృష్టించబడినవి, దేవుళ్ళుకాదు; అవి కార్యములను అదుపు చేయలేవు లేక మార్చలేవు (ఆది.1:16 కీర్త 8:3; 147:4; యెష.40:26).

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | **"రాబోయే తరమును మనకు మిగల్చ .... నట్లయితే"** |
| **ఎన్.కె.జె.బి.** | **"మనకు ఒక బీజమును మిగల్చ .... నట్లయితే"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"బ్రతికి యున్నవారిని మిగల్చక పోయినట్లయితే"** |
| **టి.ఇ.వి.** | **"మనకు కొందరు వారసులను మిగల్చనట్లయితే"** |
| **ఎన్.జె.బి.** | **"కొద్ది సజీవులను మనకకొరకు విడిచిపెట్టక(పోతే)"** |

యెష1:9 హెబ్రీ పాఠ్యాంశములో "శేషము", కాని సెప్టుజింటు తర్జుమాలో అది "విత్తనము" (ఎన్.కె.జె.వి.) ఇశ్రాయేలు యొక్క దేవుని తీర్పు ఎల్లప్పుడు వదిలివేసింది(1) విశ్వాసులైన శేషము లేక (2) మెస్సీయ వంశావళిని. దేవుడు అనేకులను చేరుకొనునట్లు కొద్దిమందిని వదిలివేశాడు.

☐ **"సొదొమ.. గొమొఱ్ఱా"** 28వ వచనము దేవుని తీర్పునకు చెందినది. ఆది.19:24-26, వచనములు రెండు విగ్రహారాధికులైన వారి పట్టణములను దేవుడు నాశనము చేయుట స్పష్టముగ తెలియజేస్తున్నవి. కాని అది దేవుని తీర్పుని గూర్చిన ఒక పద వాక్యముగా మారింది (ద్వితీ.29:34; యెష.13:19; యిర్మీ20:16, 49:18; 50:40; ఆమోసు.4:11).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా), పాఠ్యభాగం: 9:30-33**

**"30 అపుడు మనమేమందుము? నీతిని వెంటాడని అన్యజనులు, నీతిని పొందిరి, అది విశ్వాసము వలననైన నీతి; 31 కాని ఇశ్రాయేలు నీతికి కారణమైన ధర్మశాస్త్రమును వెంటాడి ఆ నియమమును చేరలేకపోయారు. 32. ఎందుచేత? ఎందుకనగా వారు విశ్వాసము ద్వారా దానిని వెంటాడలేదు, కాని క్రియల మూలముగా నైనట్లు దానిని వెంటాడిరి. ఇదిగో నేను సియోనులో ఒక అడ్డురాతిని మరియు ఒక అభ్యంతరపు రాతిని ఉంచుచున్నాను. మరియు ఆయన యందు విశ్వాసముంచువాడు నిరుత్సాహ పర్చబడడు"**

**9:30-31** ఇది ఆశ్చర్యం కలిగించే దేవుని ఏర్పాటును గూర్చిన ఉద్దేశపు తుది నిర్ణయము. 30-33 వచనాలు 9వ అధ్యాయము యొక్క సారాంశము మరియు 10వ అధ్యాయము యొక్క పరిచయము. నమ్ముచున్న అన్యజనులు దేవునిచే అంగీకరించబడిరి, కాని యూదులు అందరూ అంగీకరించబడ లేదు!

దేవుడు మానవ జాతి అంతటిలో నిబంధన మార్గమున నడచుకొంటున్నాడు. ఎల్లప్పుడు దేవుడే పూనుకొని షరతులు నియమిస్తున్నాడు. వ్యక్తులు పశ్చాత్తాపము మరియ విశ్వాసము, విధేయత, మరియ ఓపికతో తప్పక స్పందించాలి. మనుష్యులు (1) దేవుని సర్వాధికారం; (2) మెస్సీయా ద్వారా పూర్తి చేయబడిన కార్యమందు విశ్వాస ముంచి దేవుని కృపద్వారా లేక

(3) వ్యక్తిగత విశ్వాస క్రియ ద్వారా రక్షింపబడుచున్నారా? అవునా!

**"వెంటాడు"** కొఱకు 14:19 వద్ద సారాంశము చూడండి.

☐ **"నీతి"** 1:17 లో ప్రత్యేక అంశము చూడండి.

**9:32 "క్రియల మూలమున"** విపులార్ధమిచ్చే ఆలోచన "ధర్మశాస్త్రమ యొక్క" అనే దానిని కలిపింది. ఇది తర్వాత కాపీ రైటర్ కలిపాడు. పౌలు తరుచుగా "ధర్మశాస్త్ర క్రియలు" అనే వాక్యం ఉపయోగిస్తాడు (3:20,28; గలతి. 2:16; 3:2,5,10) అయినను పురాతన గ్రీకు చేవ్రాత ప్రతులు ఈ వాక్యములు ఈ పదాన్ని విడిచి పెట్టినవి (పి.46 ఎన్.ఎ.బి.ఎఫ్ మరియు జి) యు.ఎస్.బి. 4 క్లుప్తభాగము 'బి' తరగతినిగా నిర్ధారించింది.

దేవుని నీతికి మానవుని క్రియలు మూలము కాదు గాని క్రీస్తు ద్వారా కలుగు దేవుని స్వభావము మరియు బహుమానము. పతనమైన మానవాళి నీతిని పొందుకొనుట అసాధ్యము, కాని యేసు క్రీస్తు నందు విశ్వాసము ద్వారా ఉచితముగా ఇవ్వబడిన

బహుమానము (3:21-31). అయినప్పటికీ దానిని స్వీకరించాలి (వ. 33, యోహా. 1:12, 3:16,రోమా 4:1; 10:9-13 ఎఫెస్సి2:8-9). ఇది యదార్ధమైన, మాహాసక్తి గల, నీతిమంతులైన యూదులు (మరియు చట్టమునను సరించు వారందరు) పోగొట్టుకొనుచున్న ధృఢమైన సత్యము.

జార్జి ఎల్‌డన్ లడ్ "ఎ తియాలజీ ఆఫ్ న్యూ టెస్ట్‌మెంట్" అనే తన పుస్తకంలో ఒక మంచి విషయం చెప్పాడు:

"పౌలు ధర్మశాస్త్రమును బోధించుట తరచుగా భవిష్యత్తు అంచనా వేసే చారిత్రక అనుభవం ద్వారా జరిగేది; యూదా బోధకుడిగా అది తనదే గాని, లేక ధర్మశాస్త్రము క్రింద ఉన్న మొదటి శతాబ్దపు యూదునికి చెందిన ఒక మాదిరి వానిదే గాని అయినప్పటికి పౌలు యొక్క ఆలోచనను తన ఆత్మ సంబంధమైన సొంత జీవితము నిమిత్తము పశ్చాత్తాపపబడిన వానిగాను, మొదటి శతాబ్ధము చెందిన ధర్మశాస్త్రానుసారియైన పరిసయ్యునిగా గాని చూడకూడదు, గాని "ధర్మశాస్త్రము మరియు "విశ్వాసము" అనే నీతికి రెండు మార్గములను ఒక క్రైస్తవ ఆలోచన కర్త చెప్పిన వేదాంత పరమైన అర్ధమును చూడాలి (పే. 495).

**9:33** "అది అడ్డుపడునది మరియు అభ్యంతరకరమైన రాయి" 28:16 అభ్యంతరము కలిగించు బండరాయి. 8:14 "ఆయన యందు విశ్వాసముంచువాడు నిరుత్సాహపర్చబడడు" 28:16బి.

ఈ మార్గం ( యూదా బోధకుల యాంత్రిక నైపుణ్యము) ద్వారా ఈ వచనములను కలిపితే అతడు యెష. 28:16 లోని అర్ధమును అనుకూలమైన స్థితి నుండి ప్రతికూలమైనదిగా మారుస్తున్నాడు, పౌలు పాత నిబంధనను తన సొంత ప్రయోజనాలకు అనుకూలంగ తారుమారు చేసాడు

1.అతడు ఏ తర్జుమా ఎన్నిక చేసుకుంటాడు ( LXX,MT, లేక తన సొంతది)

2.అతడు సంబంధాలు మారుస్తాడు.( ప్రవాసుల నుండి అన్యులకు)

3.పాఠ్యాంశములను కలుపుతాడు.

4.యెహోవాకు చెందిన పేరులను సర్వనామములను యేసునకు చెందినవిగా మారుస్తాడు.

☐ **"ఆయిన యందు విశ్వానముంచువాడు నిరుత్సాహ-పర్చబడడు"** ఇది యెష. 28:16 లోనిది. ఇది రోమా. 10:11 లో కూడ చెప్పబడింది. మరియ యోవేలు 2:32 లాంటిది రోమా 10:13లో చెప్పబడింది. రక్షణకు ఆధారములు రెండు (1)ఎదురుగ ఉన్నది (మూలరాయి) మరియ (2) వ్యక్తి యొక్క స్వంత స్వీకారము (ఆయన యందు విశ్వాసము). 4:5 వద్ద నమ్ముము అను ప్రతేకాంశమును చూడుము.

☐ **"ఒకరాయి"** ఆరంభములో ఇది దేవునికి ఒక పేరు (కీర్త. 18:1,2,31,46 ;ద్వితీ.32:18; I సమూ 2:2, కీర్త.28:1; 31:3; 42:9; 71:3; 78:35) కాని యిది మెస్సీయ్య నామముగా వచ్చింది. ఆది49:24; కీర్త. 118:22; యెష,8:14; 28:16; దాని.2:34-35, 44-45; మత్త. 21:42-44) దేవుని నిబంధన వాగ్ధానమునకు మూలమైన మెస్సీయ్య అపార్ధము చేఎకొనబడినాడు మరి వారు దేవుని నిబంధనకు కావలసిన మూల ఆధారమును అపార్ధము చేసుకొనిరి. క్రీస్తు యూదులకు విరోధి అయ్యెను, (యెష. 8:14; లూకా. 2:34) కాని విశ్వసించిన యూదులకు మరియు అన్యజనులకు, ఆయన మూలరాయి అయ్యాడు (యెష. 28:16, Iపేతు. 2:6-10) I కొరి.1:23

**ప్రత్యేకాంశము: మూలరాయి.**

**1.పాతనిబంధన ఉపయోగములు**

ఎ. గట్టిగా నిలిచి ఉండేదిగా, మంచి పునాదినిచ్చె ఒక రాయిని యెహోవా వర్ణించటానికి వాడారు( కీర్త. 18:1)

బి.తర్వాత అది మెస్సియ నామముగ వృద్ధి పర్చబడింది(ఆది. 49:24; కీర్త: 118:22, యెష.28:16)

సి.అది మెస్సీయ ద్వారా యెహోవా తీర్పును తెలియ జేస్తుంది (యెష. 8:14; దాని.2;34,35,44-45).

డి. ఒక కట్టడమునకు సంబంధించిన ఉదాహరణముగా వృద్ధి చెందింది.

1.ఒక పునాదిరాయి, మొదట ఉంచబడింది, భద్రమైనది, భవనమంతా ఆధారపడటానికి కోణములు సరిచేయబడినది, "మూలరాయి" అని పిలువబడింది.

2.గోడలను ఒకటిగా పెట్టి యుంచే మూలరాయి ఉంచబడె చివరి రాయిగ కూడ చెప్పబడింది.(జెకర్యా4:7; ఎఫెస్సి. 2:20,21). హెబ్రీ భాషలో 'రుష్' (అనగా శిరస్సు) నుండి వచ్చిన "టోపీరాయి" అని పిలువబడుతుంది.

3. ఇది "ప్రధాన రాయి"గ చెప్పబడుతుంది. వృత్తాకారపు తలుపు మధ్యలో ఉంచబడి గోడ బరువంతటిని పట్టి ఉంచునదిగ ఉంది.

**II. క్రొత్త నిబంధన ఉపయోగములు.**

ఎ. యేసు చాలసార్లు కీర్త 118ను తనను గురించి తెలియజేస్తూ ఎత్తి చెప్పాడు (మత్త 21:41-46, మార్కు12:10-11; లూకా20:17)

బి. విశ్వాసములేని, తిరుగుబాటు చేయు ఇశ్రాయేలు (రోమా.9:33) యెహోవాను తిరస్కరించిన సందర్భముగా పౌలు కీర్త. 118ను ఉపయోగించాడు !

సి. ఎఫెస్సీ 2:20-22 లో పౌలు క్రీస్తును గూర్చి "టోపీరాయి" అను దృక్పదమును వాడాడు.

డి. యేసును గూర్చిన ఈ దృక్పధము పేతురు Iపేతు2:1-10 లో వాడాడు. యేసు మూల రాయి మరియు విశ్వాసులు సజీవమైన రాళ్ళు (ఉదా: విశ్వాసులు ఆలయములు: Iకొరిం. 6:19) ఆయన మీద కట్టబడుచున్నారు (యేసు నూతన దేవాలయము. మార్కు 14:58; మత్త.12:6; యోహాను 2:19-20) యేసును మెస్సియ్యగా తృణీకరించుట ద్వారా యూదులు తమ నిరీక్షణకు పునాదినే

తిరస్కరించారు.

## III వేదాంత వాంగ్మూలములు

ఎ. దావీదు/సొలోమోనును దేవాలయము కట్టుటకు యెహోవా అనుమతించాడు. వారు నిబంధనను అనుసరించినట్లయితే వారిని ఆశీర్వదిస్తానని మరియు వారితో ఉంటానని, అలా చేయకపోతే దేవాలయము శిథిలమై పోంతుందని ఆయన వారితో చెప్పెను (Iకొరిం 9:1-9)!

బి. బోధకుల ఆధిపత్యము కలిగిన యూదా మతము ఏర్పాటు మరియు కర్మకాండలపై దృష్టి నిలిపింది మరియు వ్యక్తిగత విశ్వాసము అనే అంశమును నిర్లక్ష్యపెట్టినది (ఇది అంతటికి సంబంధించిన మాట కాదు; కొందరు దేవుని కిష్టులైన బోధకులు ఉన్నారు) దేవుడు,తన రూపమున సృష్టింపబడిన వారు ప్రతి రోజు వ్యక్తిగతముగా, దేవునితో సంబంధము కలిగి ఉండాలని ఆశిస్తున్నాడు (ఆది1:26-27). లూకా20:17-18 భయము కలిగించే తీర్పును గూర్చిన మాటలు కలిగి ఉంది.

సి. యేసు దేవాలయము అనే దృక్పదాన్ని తన శరీరమునకు తెలియజేసేదిగా వాడాడు. వ్యక్తిత్వము యొక్క దృక్పధమును ఇది కొనసాగించును. మరియు విస్తరింప జేయును. యేసు మెస్సీయగా విశ్వసించటం యెహోవాతో సంబంధం కలిగి యుండుటకు మూలము.

డి. రక్షణ అనగా అర్ధము మానవులలో దేవుని పోలికను తిరిగి సమకూర్చి దేవునితో సహవాసమునకు అర్హులుగా చేయుట.

ఇ. యేసు మన విశ్వాసమునకు పునాదియు, మూలరాయియై యున్నాడు. (అల్ఫా మరియు ఒమేగ) అయినప్పటికినీ మనకు అభ్యంతరము కలిగించు బండ రాయియై యున్నాడు. ఆయనను కోల్పోవుట సమస్తమును కోల్పోవుటతో సమానము. ఇక్కడ మరొక ఆలోచనయే లేదు.

## చర్చించుకోదగిన ప్రశ్నలు

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని అర్ధము బైబిలుకు నీ సొంత తర్జుమాలలో నీవే బాధ్యుడు. మనలో ప్రతి ఒక్కరము మనము కలిగియున్న వెలుగులో నడవాలి. నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ఈ తర్జుమాలో ప్రాముఖ్యము. ఇది నీవు వ్యాఖ్యాన కర్తకు వదిలి వేయకూడదు.

ఈ పుస్తక భాగములోని ప్రధాన అంశములను గూర్చి క్షుణంగ ఆలోచించటానికి నీకు ఈ చర్చించుకొను ప్రశ్నలు సహాయపడతాయి. అవి ఆలోచనను రేకెత్తించటానికే గానీ ఇవే ఆలోచనలు కావు.

1. 9వ అధ్యాయము (ముందుగా నిర్ణయించుట) ఏవిధముగ 10వ అధ్యాయము (మానవ స్వేచ్ఛా చిత్తము)నకు సంబంధించి ఉంది?
2. అధ్యాయము 9:1-29 యొక్క ముఖ్య మూల భావమేమిటి?
3. ఇశ్రాయేలుకు దేవుడు తన వాగ్దానము భంగపరిచెనా?
4. ఇశ్రాయేలు జాతి అనుభవించిన మేలులు వ్రాయుము?(9:4-5)
5. యూదులందరు దేవునితో సమానులుగా ఉన్నారా? ఎందుకు లేక ఎందుకు కాదు(9:6)?
6. మానవుడు దేవుని చిత్తం చేయటానికి బలవంతపర్చబడితే అతడు నైతికంగా బాధ్యుడేనా?
7. కనికరము అనునది "ముందుగా నిర్ణయింపబడుట" అను దానికి ఏ విధంగా సంబంధము కలిగి యున్నది. (15,16,18,23; 11:30-32)?

### రోమీయులకు 10

| ఆధునిక తర్జుమాల యొక్క పేరాగ్రాఫ్ విభజనలు | | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్[4] | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి | టి.ఇ.వి. | జె.బి |
| ఇశ్రాయేలు మరియు సువార్త | ఇశ్రాయేలు సువార్త అవసరము | నిజమైన నీతి విశ్వాసము ద్వారా కలుగుతుంది | ఇశ్రాయేలు మరియు సువార్త | దేవుడు పరిశుద్ధుడని చూచుటలో ఇశ్రాయేలు తప్పిపోయినది. |
| 9:30-10:4 | | 9:30-10:4 | 9:30-10:4 | |
| | 10:1-13 | | | 10:1-4 |
| అందరికీ రక్షణ | | | రక్షణ అందరి కొరకు | |
| 10:5-13 | | 10:5-13 | 10:5-13 | 10:5-13 |
| | ఇశ్రాయేలు సువార్త తిరస్కరించును | ఇశ్రాయేలు తన పాపాలకు బాధ్యురాలు | 10:14-17 | మోషే యొక్క సాక్ష్యము |
| 10:14-21 | 10:14-21 | 10:14-17 | 10:14-17 | 10:14-17 |
| | | 10:18-21 | 10:18-21 | 10:18-21 |

మూడవ పఠన చక్రము (పేజి చూడుము)

అసలైన రచయిత ఉద్దేశ్యమును పేరాగ్రాఫ్ స్థాయిలో అనుసరించుట

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని అర్ధము బైబిలుకు నీ సొంత తర్జుమాలో నీవే బాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరము మనకు కలిగియున్న వెలుగులో నడవాలి. నీవు బైబిలు మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రధానులు. ఇది నీవు ఒక వ్యాఖ్యాన కర్తకు వదిలివేయకూడదు.

ఈ అధ్యాయమంతయు ఒకే ప్రయత్నము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించి విషయాలు పైనున్న 5 తర్జుమాలతో పోల్చిచూడుము. పేరాలుగా విభజించుట ప్రేరేపింపబడినదికాదు, గానీ రచయిత ఉద్దేశ్యమును గ్రహించుటకు కేంద్రమై యున్నది.

1. మొదటి పేరా

2. రెండవ పేరా

3. మూడవ పేరా

4. మొదలైనవి.

## సందర్భానుసారమైన అంతర్గత నిజాలు

ఎ. పదవ అధ్యాయము యెహోవా కృప చేత రక్షణ పొందడానికి ఇశ్రాయేలుకు ఇచ్చిన అవకాశాలకు వారు ఏ రీతిగా స్పందించారనే దానిపై దృష్టించింది. 9.వ అధ్యాయము లోకమును ఏర్పాటుకు చేసుకొనే ఉద్దేశ్యముతో యూదులను దేవుని ఎన్నికలను హత్తుకోవటానికి తిరస్కరించారు (నిబంధనకు విధేయత విషయం).

బి. పౌలు సువార్త విషయంలో తన వాదనను పాత నిబంధన ఉపయోగిస్తు కొనసాగిస్తున్నాడు. అపోస్తులుల కార్యములలో అపోస్తులుల వర్తమానముల యొక్క తీరు ఇలాగ ఉంది. ఇది కెరిగ్మా అని తెలియబడుతుంది ( అనగా ప్రకటింపబడినది). ప్రత్యేక అంశము: కెరిగ్మా 1:2 లో చూడండి.

సి. 9:30-10:4 లోని ముఖ్య సత్యములు:

1. క్రీస్తు నందు విశ్వాసము ద్వారా అన్యజనులు దేవుని నీతిని కలిగి యున్నారు.
2. క్రీస్తు నందు విశ్వాసము లేకపోవుట చేత యూదులు దేవుని నీతిని పొందలేరు
3. ధర్మాశాస్త్రము నీతిని ఇవ్వలేకపోయింది. క్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా అది దేవుని బహుమానము, మానవక్రియల ద్వారా దానిని సంపాదించుకొలేము.(3:21-31)

డి. బ్రూస్‌కార్లి మరియు కర్టిస్ వాఘన్ వ్రాసిన "ఎ స్టడీ గైడ్ కామెంటరీ, రోమన్స్" జోండెర్వాన్ వారి ముద్రణ. 115,116 పేజీలలో సహాయకరమైన యూదుల పాపముల జాబితా వుండెను .

1. మత గర్వము, 10:2
2. ఆత్మీయ గ్రుడ్డితనము,10:2బి,3ఎ
3. స్వనీతి, 10:3బి
4. లోబడని మొండితనము, 10:4

పదవ అధ్యాయము గురించి 9వ అధ్యాయము చివరిలో వారి ముగింపు మాటలు నేను ఇష్టపడతాను. "సిలువను బోధించుట" లో ఎన్నిక సంభవిస్తుంది (1థెస్స 1:4-10). దీనిలో దేవుని సర్వాధికారము ఉత్తమైన రీతిగా కాపాడబడటం వివరించబడింది (9:6-29). పౌలు యొక్క పత్రికలలో గొప్ప సేవా వాక్యభాగాలుండెను. ఆది దేవుడు క్రీస్తు నందు తన ఎన్నిక ఉద్ధేశమును కొనసాగించుట విశ్వసనీయుడ అనే జ్ఞానము కలిగి యుండును. (114పేజీ)

## పదము మరియు వాక్యము ధ్యానము.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రసుత్త తర్జుమా) పాఠ్యభాగం: 10:1-4**

**"1.సహోదరులారా నా హృదయకోర్కె మరియు దేవునికి వారి నిమిత్తము నా ప్రార్ధన వారు రక్షణ పొందాలని 2. వారు దేవుని కొరకు ఆసక్తి గలవారని వారి గూర్చి నేను సాక్ష్యం చెప్పగలను గాని అది జ్ఞానానుసారమైంది కాదు 3. ఏలయనగ వారు దేవుని నీతిని తెలిసికొనక మరియు సొంత నీతిని వెదకుచు దేవుని నీతికి లోబడుటలేదు. 4. నమ్ము ప్రతివానికి నీతికలుగుటకై క్రీస్తు ధర్మశాస్త్రమునకు ముగింపునై యున్నాడు."**

**10:1 "సహోదరులారా"** ఒక కొత్త అంశమును పరిచయం చేయటానికి పౌలు తరచుగా ఈ పదము వాడాడు (1:13 7:1,4 8:12)

☐ **"నాహృదయ కోర్కె మరియు వారి నిమిత్తము దేవునికి నా ప్రార్ధన యూదులు రక్షణ పొందగలరని"** వారి నిమిత్తము అతని ప్రార్ధన వ్యత్యాసము కలిగించిందని పౌలు నమ్మాడు. ఇది ఆశ్చర్యం కలిగిస్తూ ముందుగానే యేర్పరుచుకోనుట అనే దానికి వ్యతిరేక అంశమై యుంది. ప్రత్యేక అంశము : "విజ్ఞాపన ప్రార్ధన" 9:3 లో చూడండి. "వారి కొరకు" అనే దానికి గ్రీకు వ్రాత ప్రతిలో తేడా ఉంది. మెరుగు పర్చు పునరాలోచన "ఇశ్రాయేలు కొరకు" అని ప్రతిగా చెప్పంది. అయినప్పటికి వ్రాతప్రతి ఆధారము "వారికొరకు" (ఎమ్.ఎస్.ఎస్. పి.. 46, బి, సి, డి, ఎఫ్, జి. దీనికి 'ఏ' వెలనిచ్చింది (నిశ్చయము).

**10:2 "వారు దేవుని కొరకు ఆసక్తి గలిగియున్నారు"** యధార్థత మరియు ఉత్సాహము సరిపోవు(3-4 వచనాలు) పౌలు వారిని బాగుగా ఎరుగును(అపొ.కా. 9:1 గలతి 1:4 ఫిలిప్పి.3:6)

**10:2-3 "కాని జ్ఞానానుసారమైనదికాదు, దేవుని నీతిని ఎరుగకుండుట వలన"** "ఎరుగుట" అనే పదము ( 2వ ఎపిజినోస్కో రెండు విధాలుగా పని చేస్తుంది. (1) యూదులు ఉచిత సువార్తను అర్ధం చేసుకోలేదు. ("ఎరుగుట" అనేదానికి గ్రీకుభావన): (2) యూదులు దేవునితో విశ్వాస సంబంధమైన సంబంధము కలిగి ("ఎరుగట" అనే దానికి హెబ్రి భావన ఆది 4:1 యిర్మీ 1:5 ) దేవునితో ప్రతిస్పందించాలనే అవసరత యూదులు తెలియని వారు కారు(16,18,19 వచనాలు), కాని వారు విశ్వాసమునకు ప్రతిగా మానవ క్రియలను బదులుగా ఉంచారు. ఇది గర్వానికి తలబిరుసుతనానికి , మరియు వదిలి వేయనానికి దారి తీసింది. (3వ.).

**10:3 "దేవుని నీతి"**

9-11 అధ్యాయముల దృక్పదంలో ఈ పద సముదాయం దేవుని యొక్క సరియైన నిలకడలో ఆపాదించబడింది. ఆయన యొక్క కరుణ క్రీస్తు నందు సమాప్తమైన కార్యము, ఆత్మ ప్రోత్సాహము మరియు పాపియైన మనుష్యుని పశ్చాత్తాపము, విశ్వాసముతో స్పంధించుట మరియు విధేయత, సహనముల కొనసాగింపు అను వాటినే ఆధారాలుగా కలిగియున్నాడు.

యూదులు దేవుని నీతిని ఏ రీతిగ అపార్ధము చేసికొనిరో ఒకరు తప్పక గ్రహించగలరు. పా.ని ధర్మశాస్త్రమునకు విధేయులైయుండుటకు నొక్కి చెప్తుంది. (ద్వితి. 4:28-6:3, 17, 24-25) విశ్వాసము మరియు పశ్చాత్తపము అనువాటి సమతుల్యం అవసరత గుర్తించుటలో వారు తప్పిపోయారు, (ద్వితీ. 5:29-30; 6:5). దేవుడు వారి పక్షముగ కార్యములు జరిగించినది వారి నీతిని బట్టి కాదు, గాని తన యొక్క స్వభావమును (9:6,7,13,24,27 10:12-22: యెహె. 36:22-38) బట్టి మాత్రమే జరిగించాడని ద్వితీయోపదేశకాండం స్పష్టంగా తెలియజేస్తుంది. కనానీయులు కూడా తమ పాపమును బట్టి తొలగించబడ్డారు గాని ఇశ్రాయేలు యొక్క నీతిని బట్టి కాదు. (9:4-6 ఆది 15:16) 1:17 లో ప్రత్యేఅంశము చూడుము

☐ **"వారు దేవుని నీతికి తమను తాము లోపరుచుకొన లేదు"** క్రియ పరోక్షంగా అందిస్తున్న దాన్ని చూపుచున్నది గాని ఇది మధ్య స్వరముగా తర్జుమా చేయబండింది (టి.ఇ.వి). మధ్య స్వరము యొక్క కార్యము కొయినె గ్రీకు భాషలో పరోక్ష స్వరముగా తీసికోన బడుతుంది. సంధర్బం నిర్ణయించే అంశమైయున్నది. వాస్తవానికి "అప్పగించుకొనుట" ఆజ్ఞ సంకెళ్లుకు వాడేటువంటి సైనిక పదమైయుంది. యూదులు దేవుని నీతిని సంపాదించుకొనుటకు ప్రయత్నించారు కాని ఇది ఒక వరము (3:24,5:15 6:23 ఎఫెస్సీ 2:8-9) పౌలు ఆ సత్యము స్పష్టముగా దమస్కు మార్గములో చూశాడు.

**ప్రత్యేకాంశము: లోబడుట (హపొటాస్కో)**

సెప్టుజింటు ఆ పదమును తర్జుమా చేయుటకు పది వేర్వేరు హెబ్రీ మాటలను వాడింది. పా.ని యొక్క మూలార్ధము "ఆజ్ఞకు " లేక సరియైన ఆజ్ఞ ఇది సెప్టుజింటులో పేర్కొనబడింది.

1. దేవుడు ఆజ్ఞాపించెను (లేవి. 10:1 యోనా 2:1; 4:6-8)
2. మోషే ఆజ్ఞాపించెను (నిర్గ 36:6 ద్వితీ 27:1)
3. రాజుల ఆజ్ఞ (దిన 31:13)

క్రొత్త నిబంధనలో ఈ భావము అపోస్తులుల ఆజ్ఞల వలె అ.కా 10:48లో కొనసాగుతుంది. అయినను, క్రొత్త నింబధనలో క్రొత్త విశేష అర్ధములు పైకి వచ్చినవి.

1. ఒక స్వశ్ఛంద దృక్పధము అభివృద్ధి చెందింది (తరచుగా మధ్య స్వరములు)
2. తనను తాను అదుపు చేసికొను కార్యము యేసు తండ్రికి అప్పగించుకొనుటలో చూడగలము(లూకా: 2:51)
3. సువార్త ప్రతికూలత రాకుండునట్లు విశ్వాసుల సాంస్కృతిక దృక్పధానికి తలొగ్గుచున్నారు.
   ఎ. విశ్వాసులందరు (ఎఫె 5:21)
   బి. విశ్వసించున్న భార్యలు (కొల.3:18; ఎఫె. 5:22-24 తీతు 2:5 I పేతురు 3:1)
   సి. అన్య ప్రభుత్వాలు విశ్వాసులు (రోమా 13:1-7 I పేతురు 2:13)

విశ్వాసులు, క్రియలు ప్రేమను బట్టి, దేవుని విషయంలో, క్రీస్తు విషయంలో, దేవుని రాజ్యము విషయంలో మరియు

మంచి సహోదరుల విషయంలో.

"అగాపే" వలె సంఘము ఈ పదాన్ని దేవుని రాజ్య అవసరతలు, ఇతరుల అవసరతలపై ఆధార పడిన క్రొత్త భావనతో నింపివేసింది. ఈ పదము నిస్వార్థము యొక్క నూతన గొప్పతనమును స్వీకరిస్తుంది. ఇది ఆజ్ఞను బట్టి కాదు గాని తనను అప్పగించు కొన్న దేవుడు మరియు మెస్సీయ్య తో నూతన సంబంధము కలిగి యుండుట ద్వారా అందరి మేలు కొరకును మరియు దేవుని కుటుంబము యొక్క ఆశీర్వాదము కొరకును విశ్వాసులు విధేయులై అప్పగించుకొనుచున్నారు.

**10:4 ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి. "క్రీస్తు ధర్మశాస్త్రమునకు సమాప్తి"**

**టి.ఇ.వి. "క్రీస్తు ధర్మశాస్త్రమును ముగింపునకు తెచ్చాడు"**

**జె.బి. "క్రీస్తు తో ధర్మశాస్త్రము ముగింపునకు వచ్చినది"**

ఈ వాక్యము మత్తయి 5:17-48కి సరిపోతుంది. ధర్మశాస్త్రము యొక్క ఉద్దేశము గురి, గమ్యము (టెలోస్) రక్షణ కాదు గాని నేరారోపణ చేయడం, మరియు ఈ ఉద్దేశం కొనసాగుతుంది. గలతి 3:24-25 నూతన నిబంధనలో ఉత్తమ పాఠ్యాంశము. గలతి3:1-29.

ఈ విషయాన్ని తర్కించేటప్పుడు సంధర్భము క్లిష్టంగా ఉంటుంది. మరియు ఇది జరిగిపోయిన కార్యము. పౌలు పా.ని.ను అనేక వేరు వేరు రీతులుగా వాడాడు. క్రైస్తవ జీవితమును తర్కించేటప్పుడు పా.ని దేవుడు ప్రత్యక్షత (రోమా 15:4 I కొరింథి 10:6,11) కాని రక్షణ గురించి తర్కించేటపుడు ఇది చెల్లనిది మరియు గతించినది. (హెబ్రి 8:13) ఎందుకనగా ఇది పాతకాలనికి ఒక రూపకాలంకారము. యేసు నందలి విశ్వాస సువార్త ఆత్మ యొక్క నూతన శకము. ధర్మశాస్త్రకాలము ముగిసినది! ప్రత్యేక అంశము మోషే ధర్మశాస్త్రము పౌలు అభిప్రాయము 13:9 లో చూడండి.

- ☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి "విశ్వసించిన ప్రతివారి యందు నీతికొరకై"**
  - **ఎన్.ఆర్.ఎస్.వి. "విశ్వసించిన ప్రతివారి యందు నీతియందునట్లు"**
  - **టి.ఇ.వి "నమ్మిన ప్రతివారు దేవునితో సరిగా ఉంచబడునట్లు"**
  - **జె.బి. "విశ్వాసం కలవారందరు అంగీకరించబడునట్లు"**

9-11 అధ్యాయములు అన్ని కలిపి అర్థం చెప్పాలి 9 అధ్యాయములో దేవుని యొక్క సర్వాధికారం యొక్క ప్రాముఖ్యత చాలా బలముగా చెప్పబడలం 10వ అధ్యాయంలోని నమ్మిన ప్రతివాని కొరకు పిలుపు అనే ఒత్తిడిలో పట్టియుంచాలి (4,9,11,13 వచనాలు 3:22, 4:11,16).

దేవుని యొక్క సార్వత్రికత మరియు విమోచన ఉద్దేశ్యము ఆది 3:15 లో చెప్పబడింది. మరియు ఆది12:3 మరియు నిర్గ 19:5-6 లో బలముగా గుర్తించబడుతుంది. ప్రవక్తలు తరచుగా దేవుని సార్వత్రిక ప్రేమ మరియు మాన జాతినంతటిని ఐక్యపరుచు ప్రణాళిక గా ప్రకటించారు. ఒక్కడే దేవుడు ఉన్నాడు. ఆయన మానవులందరిని తన పోలికలో చేశాడనే సత్యము రక్షంపబడుటకు సార్వత్రికమైన ఆహ్వానాన్ని అందిస్తుంది. అయినను మర్మము ఏమనగా ఆత్మయొక్క మధ్యవర్తిత్వము లేకుండా ఏ ఒక్కరు స్పందించ లేరు. (యోహాను 6:44,65) అప్పుడు ఆ ప్రశ్న వస్తుంది." దేవుడు మానవులందిరిని రక్షణకు ఆకర్షించునా? జావాబు

తప్పకుండా "అవును" ! (యోహా 3:16 4:42, I యోహా 2:2 4:14 II తిమో2:4 II పేతురు 3:9) మనస్సు లోనికి తరచుగా వచ్చు పాపమును గూర్చి ద్వంద్వవైకరి , పతనము మరియు సాతాను కొందరు చెప్పినట్లు "కాదు". పౌలు బోధించునప్పుడు కొందరు యూదులు స్పందించారు కొందరు స్పందించలేదు కొందరు అన్యులు స్పందించారు, కొందరు స్పందించలేదు.

"నమ్మకము" (***pisteuo***) అనే పదం ఇంగ్లీషులో " నమ్మకము", "విశ్వాసము" మరియు "ఆనుకొనుట" అను మూడు పదములుగా తర్జుమాచేయబడినది. కొనసాగుచున్న విశ్వాసమును గూర్చి చెప్పేది వర్తమానకాలము. కొన్ని సత్యముల (వేదాంతము, చారిత్రాత్మక వివరాలు సువార్త సమాచారము) అంగీరికంచుట ద్వారా క్రీస్తు ద్వారా దేవుని బహుమానము పొందటం కాదు, క్రొ.ని ఒక నిబంధన. దేవుడు కార్యచరణ ప్రణాళికను ఏర్పాటు చేస్తాడు మరియు అవసరమయిన స్పందనను ప్రారంభిస్తాడు. కాని వ్యక్తి తప్పక ప్రారంభ విశ్వాసము మరియు పశ్చాత్తాపముతో స్పందించాలి, మరియు విశ్వాసము, పశ్చాత్తాపము కొనసాగుతూ ఉండాలి విధేయత మరియు సహనము ముఖ్యమైనవి. క్రీస్తు స్వారూప్యము మరియు పరిచర్యలు గురియైయున్నవి!

### ప్రత్యేకాంశము : రక్షణ కొరకు ఉపయోగించబడిన గ్రీకు క్రియాకాలములు

రక్షణ ఒక ఉత్పత్తి కాదు, కాని ఒక సంబంధము ఒకరు క్రీస్తును నమ్మగానే ముగియలేదు గాని, అది ప్రారంభించబదింది! అది భీమా పాలసి కాదు, పరలోకానికి టికెట్ కాదు గాని క్రీస్తు సారూప్యములోని ఎదుగుచున్న జీవితం .

## రక్షణ ముగిసిన పని వంటిది.

అ.కా 15:11

రోమా 8:24

2తిమో 1:9

తీతు 3:5

రోమా 13:11 (ప్రస్తుతము భవిష్యత్తును కలుపుచున్నది)

### రక్షణ అనునది ఒక స్థితి (సంపూర్ణమైనది).

ఎఫెస్సీ 2:5,8

**రక్షణ ఒక కొనసాగుచున్న ప్రక్రియ వంటిది (వర్తమానము)**

I కొరింధి 1:18 , 15:2

II కొరింధి 2:15

**రక్షణ ఒక భవిష్యత్తు వంటిది (భవిష్యత్తు అనేది క్రియా వాచకము లో గాని లేక సంధర్భానుసారంగగాని)**

రోమా 5:9, 10:9,13

I కొరిం 3:15, 5:5

ఫిలిప్పీ 1:28, I థెస్స 5:8-7

హెబ్రీ 1:14, 9:28

(మత్తయి 10:22,24:13 మార్కు 13:13లలో అర్ధమగుచున్నది.).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం 10:5-13.**

"5 ధర్మ శాస్త్రము వలన నీతిని జరిగించువాడు దాని వలననే బ్రతుకునని మోషే వ్రాసెను. 6. విశ్వాస ఆధారమైన నీతి అలా చెప్పుచున్నది. ఎవడు పరలోకమునకు ఎక్కిపోవును? (అనగా క్రీస్తును మృతులలో నుండి పైకి తెచ్చుటకు) 8 అయితే అది ఏమి చెప్పుచున్నది? వాక్యము నీకు దగ్గరగా ఉంది నీ నోటను మరియు నీ హృదయములో నున్నది." అదే మేము ప్రకటించుచున్న విశ్వాస వాక్యము 9. యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొనిన యెడల ఆయనను దేవుడు మృతులలో నుండి లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింపబడుదువు. 10. ఎందుకనగా ఒక వ్యక్తి హృదయమున నమ్ముతాడు దాని ఫలితముగా నీతి కలుగుతుంది. తన నోటితో ఒప్పుకుంటాడు. దాని ఫలితంగా రక్షణ కలుగుతుంది. "ఆయన యందు ఎవరు విశ్వాసముంచుతారో వారు నిరుత్సాహపడరని లేఖనము చెప్పుచున్నది. 12 యూదుడని గ్రీకు దేశస్తుడని ఏ భేదము లేదు ఒకే ప్రభువు అందరికి ప్రభువై తనకు ప్రార్ధన చేయువారందరి యెడల కృపచూపటానికి ఐశ్వర్యవంతుడై యున్నాడు. 13. ఎందుకనగా ప్రభువు నామమును బట్టి ప్రార్ధన చేయువాడెవడో వాడు రక్షింపబడును".

**10:5** ఈ వచనం లేవి. 18:5 కు ఒక ఉదాహరణ. దీని వాగ్దానము తప్పక నెరవేరేది. ఒకడు ధర్మ శాస్త్రమును నెరవేర్చ గలిగితే అతడు దేవునికి అంగీకారంగా ఉంటాడు (లూకా 10:28 గలతి 3:12). సమస్య యేమంటే రోమా 3:9, 10, 10-18, 19, 23, 5:18, 11:32 వాస్తవాన్ని తెలియజేస్తున్నవి. అందరూ పాపము చేశారు. పాపము చేయు మనస్సు చావాలి (ఆది 2:17 ద్వితీ 30:18 యెహె 18:4,

20). ఈ పాత నిబంధన త్రోవ మూసి వేయబడినది. అది మరణ శాసనము గాను శాపముగాను మారింది (7:10 గలతి 3:13 కొల 2:14).

**10:6-8** ఇది సెప్టుజింటులోని ద్వితీ 30:11-14నకు ఒక ఉదాహరణ, దీనిని పౌలు తన ఉద్దేశ్యాలకు అనుకూలంగా మార్పు చేశాడు. ఈ వాక్య భాగము వాస్తవానికి మోషే చేత చెప్పబడిన ధర్మ శాస్త్రమును సూచిస్తుంది. కాని ఇక్కడ ఇది యేసు యొక్క మానవ తరమునకు, మరియు పునరుత్థానమునకు అన్వయించబడింది (వ. 9, ఎఫె 4:9-10). పౌలు ఉద్దేశ్యమేమనగా రక్షణ క్రీస్తు నందు విశ్వాసము ద్వారా సిద్ధపర్చబడి యుంది (ద్వితీ 30:15-20). మోషే ధర్మ శాస్త్ర విధులకు వేరుగా రక్షణ సులువు, అందరి కొరకు ఇది అందుబాటులో యుంది.

**"కాని విశ్వాసము వలనను నీతి మాట్లాడును"** ముందుగా పౌలు "పాపము" మరియు "కృప" లను అభివర్ణించాడు, ఇప్పుడు విశ్వాసము వలనైన నీతిని అభివర్ణిస్తున్నాడు. అది పాత నిబంధనలో 6,7 మరియు 8 వచనాలు ద్వారా చెప్పబడుతుంది.

**"పైకి ఎక్కుట.... క్రిందకి దిగుట"** క్రీస్తును వెదకుచు మనుష్యులు వెళ్ళనక్కర లేదు, బహిరంగంగా దేవుడు ఆయనను అందరి కొరకు పంపాడు. ఇకను మానవ వెతుకులాట అవసరంలేదు.

**"హృదయము"** ప్రతిబింబిస్తున్న వ్యక్తిత్వానికి హృదయం నిలబడుతుంది. 1:24 లో ప్రత్యేక అంశము చూడుము.

**10:6 "అయితే"** ఇది శక్తివంతమైన భవిష్యత్తు చర్యను తెలియజేసే మూడవ తరగతి షరతుయై యుంది. 9 వచనము విశ్వాసము యొక్క వర్తమానమునకు మూలాంశము.

**"ఒప్పుకొనుట"** ఈ పద గుచ్ఛము, "హోమోలోగియో" అక్షరానుసారముగా "బహిరంగంగా ఒప్పుకొనుట, "ఇతరులు వినేటట్లుగా బిగ్గరగా మాట్లాడుట" అనే దానిని చేస్తూ " చెప్పటకు" మరియు "దానినే" అయి వున్నది. ముందుగా క్రీస్తు నందు విశ్వాసమును బహిరంగంగా ఒప్పుకొనుట చాల ప్రాముఖ్యము (మత్త 10:32, లూకా 12:8, యోహా 9:22; 12:42; I తిమోతి 6:12 I యోహా 2:23, 4:15) ప్రారంభ సంఘము యొక్క బహిరంగ ఒప్పుకోలు బాప్తిస్మము" యేసు ప్రభువని నేను నమ్ముచున్నాను అని క్రీస్తు లో విశ్వాసమును ప్రకటిస్తాడు.

**క్రింది ప్రతేక అంశమును చూడండి.**

## ప్రత్యేకాంశము: ఒప్పుకోలు

ఒప్పుకొనుట లేక ప్రకటించుట అను ఒకే గ్రీకు మూలముకు రెండు రూపాలు ఉన్నాయి, 'హోమోలోగియో' మరియు 'ఎక్స్‌మోలోగియో'. ***homo*** నుండి అదే ***lego*** మాట్లాడుటకు మరియు ***ex*** నుండి ఈ పద గుచ్ఛమును యేసు ఉపయోగించెను. మూలా భావము అదే చెప్పుట దానితో అంగీరించుట ఎక్స్ (బయటకు) జోడించటం బహిరంగ ప్రకటన యొక్క భావము.

బి. ఈ మిశ్రమ పదము యొక్క ఇంగ్లీషు తర్జుమాలు:

1. స్తుతించుట
2. సమ్మతించుట
3. ప్రకటించుట
4. ప్రచురించుట
5. ఒప్పుకొనుట

సి. ఈ మిశ్రమ పదము ఒకే రీతిగా అనిపించే రెండు వ్యతిరేఖ ప్రయోగాలను కలిగి ఉన్నవి.

1. (దేవున్ని) స్తుతించుటకు
2. పాపమును ఒప్పుకొనుటకు

మనుష్యుని యొక్క దేవుని పరిశుదాత్మను గూర్చిన ఇంగిత జ్ఞానము మరియు సొంత పాప స్థితి వీటి నుండి అభివృద్ధి చెందియుండవచ్చు . ఒక సత్యమును అంగీకరించినట్లయితే రెండింటిని అంగీకరించినట్లే.

డి. క్రొత్త నిబంధన పద సముదాయము యొక్క ప్రయోగములు

1. వాగ్ధానము చేయుటకు (మత్తయి. 14:7; అపొ.కా 7:17)
2. ఒక దానికి అంగీకరించుటకు లేక సమ్మతించుటకు (యోహా 1:20, లూకా: 22:6; , అ.పొ.కా.24:14; హెబ్రి. 11:13)
3. స్తుతించుటకు (మత్త 11:25; లూకా 10:21; రోమా 14:11; 15:9)
4. వీటికి సమ్మతి తెలియజేయుటకు

   ఎ) ఒక వ్యక్తికి (మత్త 10:32, లూకా 12:8 యోహ 9:22 12:42; రోమా 10:9; ఫిలిప్పి 2:11; Iయోహా 2:23; ప్రకటన 3:5)

   బి) ఒక సత్యమునకు (అ.కా 23:8, IIకొరింథి 11:13, Iయోహా 4:2)

5.ఒక బహిరంగ ప్రకటన చేయుటకు (న్యాయ స్థాన ప్రక్రియ మత సంబంధమైనవవి స్థిరపరచటలోనికి అభివృద్ధి చెందినది. అ.కా.24:14

I తిమోతి.6:13).

ఎ. నేరమును ఒప్పుకొనకుండ (I తిమో 6:12 హెబ్రీ 10:23)

బి. నేరమును ఒప్పుకొనుచు ( మత్త 3:6 అ.కా 19:18 హెబ్రీ 4:14 యాకోబు 5:16 Iయోహా 1:9).

☐ **ఎన్.ఎ.ఎన్.బి.** "యేసు ను ప్రభువువలె"

**ఎన్.కె.జె.వి.** "ప్రభువైన యేసు"

**ఎన్.ఆర్.ఎన్.వి.** "యేసు ప్రభువైయున్నాడు"

ఇది ప్రారంభ సంఘము యొక్క విశ్వాస ప్రకటన మరియు సంఘము వెలుపల బాప్తిస్మ కార్యము "ప్రభువు" అనే ప్రయోగము యేసు యొక్క దైవత్వమును బలపరుస్తుంది. (యోవేలు 2:32; అ.కా2:32-33,36; ఫిలిప్పీ 2:6-11).
"యేసు " అ ఇవ్వబడిన నామము ఆయన యొక్క చరిత్రాత్మక మానవతను ఋజువుచేస్తుంది. ( ıయోహా 4:1-6).

## ప్రత్యేకాంశము, ప్రభువు నామము

వ్యక్తిగత సన్నిధి మరియు సంఘములో త్రియేక దేవుని యొక్క క్రియా శక్తిని తేలిజేస్తు క్రొ.ని లో వాడబడిన సహజ పదము. ఇది ఒక గమ్మత్తుగా యాంత్రికంగా పలికే మాటకాదు , గాని దేవుని స్వభావమునకు ఒక అభ్యర్ధన. తరచుగా ఈ పదము ప్రభువగు యేసునకు అన్వయిస్తుంది(ఫిలిపీ 2:11)

1. బాప్తిస్మము ద్వారా యేసు నందు విశ్వాసమును ఒకరు ప్రకటిస్తున్నప్పుడు (రోమా10:9-13; అ.కా 2:38, 8:12,16, 10:48 19:5, 22:16; I కొరింథి 1:13,15, యాకోబు 2:7).
2. దురాత్మలను పారద్రోలుట ద్వారా (మత్త 7:22; మార్కు 9:38; లూకా 9:49 ,10:17; అ.కా19:13).
3. స్వస్థపరుచు సందర్భములో (అ.కా 3:6,16; 4:10, 9:34; యాకోబు5:14).
4. ఒక పరిచర్య కార్యము వద్ద (మత్త 10:42; 18:5; లూకా9:48).
5. సంఘ క్రమశిక్షణ సమయమున (మత్త18:15, 15-20).
6. అన్యజనులకు బోధించునపుడు (లూకా 24:47; అ.కా 9:15, 15:17; రోమా. 1:5).
7. ప్రార్ధనలో (యోహా 14:13-14; 15:2,16; 16:23 I కొరింథి 1:2)
8. క్రైస్తవ్యమును గూర్చి చెప్పే ఒక మార్గము ( ఆకా 26:9; I కొరింథి 1:10; II తిమోతి. 2:19, యాకోబు 2:7; I పేతురు 4:14)

ప్రకటించువారిగ పరిచారకులుగా సహాయకులగా, స్వస్థపర్చువారిగా దయ్యములును వెళ్ళగొట్టువారుగా మొదలయిన వారుగా మనము ఏది చేసినా ఆయన స్వభావములో ఆయన శక్తిలో ఆయన అనుగ్రహించునవి-ఆయన నామమున మనం చేస్తున్నాం.

☐ **"నీ హృదయములో విశ్వసించుము"** ఈ వాక్యము ఒప్పుకొనుటకు సమాంతరము అందుచేత విశ్వాసము యొక్క రెండు దృక్పదములను ఇస్తుంది. నమ్ముము అనే బైబిలు పదము యొక్క జోక్యము (1) వ్యక్తిగత నమ్మిక (హెబ్రీ) (2) జ్ఞానపూరిత తృప్తి (గ్రీకు) మరియు (3) ఇష్టపూర్వకమైన నిర్ణయ కొనసాగింపు (ద్వితి 30:20)

"హృదయం" అనే పదము పా.ని పూర్తి వ్యక్తిత్వ విధానంలో వాడబడింది. పౌలు ఈ సంధర్భంగా ద్వితీ 30:14 ను 8వ వచనములో ఉద్ఘాటిస్తూ నోరు మరియు హృదయము అని ప్రస్తావించాడు. ఇది ఒకడు రక్షింపబడాలంటే తప్పక బిగ్గరగా ప్రార్ధన చేయాలి అనే అర్ధమివ్వటానికి కాదు.

**10:10 "నీతి కలుగునట్లు"**

దేవుని యొక్క గమ్యము ప్రతి విశ్వాసి ఒక దినమున పరలోకం చేరటమే కాదు గాని ఇపుడు క్రీస్తును పోలి యుండాలని ఎఫెసి 1:3-14 ముందుగా నిర్ణయించుటవలన బలమైన వాక్య భాగము ఆ సత్యమును శక్తివంతముగా 4వ వచనములో చెప్తుంది. విశ్వాసులు పరిశుద్ధులుగా నిందారహితులుగా ఉండటానికి ఏర్పరచబడ్డారు. ఎన్నిక ఒక సిద్దాంతమే కాదు గాని అది జీవిత విధానము (ద్వితీ 30:15-20).

10 వచనము గొప్ప ఆజ్ఞ యొక్క ప్రాధాన్యతను రెండు విధములుగా తిరిగి ప్రకాశింపజేస్తుంది. (మత్త 28:19-20) రక్షణ (శిష్యులుగా చేయుట మరియు), నీతి (నేను మీకు బోధించిన వన్నియుపాటించాలని నేర్పుట) ఇదే తూకము ఎఫెసీ2:8-9 లో కనబడుతుంది. (యేసు క్రీస్తు ద్వారా దేవుని కృపవలన ఒక ఉచిత రక్షణ ) మరియు ఎఫెసీ 2:10 లో మంచి దేవుని కృప వలన ఒక ఉచిత రక్షణ) మరియు ఎఫెసి 2:10 లో మంచి కార్యముల చేయాటానికి పిలుపు. తన సొంత పోలికలోని ప్రజలు అనేది ఎల్లప్పడు దేవుని కోరిక.

**10:11** ఇది యెషయా 28:16 నుండి తీయబడింది. దీనికి పౌలు "ఎవరైనా " అనేది కలిపాడు యెషయలో దేవుని మూలార్ధము (9:32-33) అయిన మెస్సీయ యందు విశ్వాసమును తెలుపుతుంది. రోమా 9 దేవుని సార్వభౌమత్వము ను తెలిపినట్లు 10వ అధ్యాయము ఏ వ్యక్తియైనా మరియు ప్రతి వ్యక్తి క్రీస్తుకు స్పందిచాల్సిన అవసరమును ఎక్కవ చేస్తుంది. సార్వత్రిక అవకాశము 4వ

వచనంలో ప్రతివారు, మరియు 11,13 వచనాలలో ఎవరైనను, మరియు 12 వచనంలో రెండుసార్లు అందురు అని స్పష్టంగా కనబడుతుంది. నిర్ణయించుట (ముందుగా నిర్ణయించుట) అనుదానికి 9వ అధ్యామయులోని ప్రాముఖ్యత వేదాంతపర సమతూకము.

☐ **"ఆయన యందు విశ్వాసముంచి"** ఇది 'epi' అనే విభక్తి ప్రత్యయముతో కూడిన వర్తమాన ప్రత్యక్ష క్రియాశీల వాచకము (4:24, 9:33, Iతి 1:1,6). నమ్మట ప్రారంభములోని స్పందన మాత్రమే కాదు,గాని ఇది రక్షణ కొరకు కొనసాగించవలసిన అవసరత. సరియైన వేదాంతము (సువార్త సత్యములు) మాత్రమే రక్షించదు, గాని దైవిక జీవిత విధానంలో సువార్త జీవనమునకు నడిపే వ్యక్తి గత సంబంధము (సువార్త వ్యక్తి) రక్షిస్తుంది.

సత్యమును, జీవితమును వేరు చేసే తేలికైన విశ్వాస సిద్ధాంతము గూర్చి జాగ్రత్త పడుము రక్షించే విశ్వాసము అంటి పెట్టుకుని యుంటుంది. మరియు మార్పులు కలుగజేసేవి, విశ్వాసమై ఉంది. నిత్యజీవము గమనించగల గుణ గణములు కలదిగా ఉంటుంది. ప్రత్యేకాంశము 4:5 లోని "నమ్మటను" చూడుము.

☐ **ఎన్.ఎ.ఎస్.బి, టి.ఇ.వి. "నిరుత్సాహవర్చబడుటకు కాదు"**
**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి. "అవమానవర్చబడడు"**
**జె.బి. "అవమానమునకు కారణంలేదు"**

క్రీస్తు నందు నమ్మిక "విశ్వాసం" ఉంచువారు త్రోసి వేయబడరు. ఇది యెష 28:16 లోనిది. 9:33 లో పౌలు యొక్క వాదనకు మూల వాక్యము

**10:12 "యూదుడని మరియు గ్రీకు దేశస్తుడని బేధము లేదు"** (రోమా 3:22,29; గలతీ 3:28; ఎఫెస్సీ 2:11-3:11) ఒకే దేవుడు తప్పిపోయిన తన సృష్టిని తన సొంత కార్యముల ద్వారా విమోచించినాడు తన స్వరూపములో చేయబడిన మానవులందరు తన యొద్దకు రావాలని, మరియు తన వలెయుండవలెనని కోరుచున్నాడు ! అందరు ఆయన యొద్దకు రావాచ్చునా!

సువార్త యొక్క సార్వత్రిక స్వభావము ( 12వ వచనములో "అందరు" రెండుసార్లు ఉపయోగించబడింది) రెండు మార్గములను భేదిస్తుంది (1) యూదులకు మరియు అన్యులకు మధ్య ఏ భేదము లేదు అందరు తప్పిపోయారు (3:9,19,22-23; 11:32) మరియు (2)యూదులకు మరియు అన్యజనులకు మధ్య ఏ బేధముల లేదు.. అందరు రక్షణ పొందగలరు. సువార్త అన్ని మానవ అడ్డులను తొలగిస్తుంది. (యేవేలు 2:28-29; I కొరింథి 12:13; గలతి 3:28; కొలస్సి 3:11) కనీసం రక్షణ విషయంలో.

☐ **"ఐశ్వర్యములలో నమృద్ధి"** దేవుని కృపను గూర్చి ఆలోచించేటప్పుడు తరచుగా పౌలు "ఐశ్వర్యములు" అనే మాట వాడతాడు (2:4,9:23 తరుచుగా 11:12 (రెండుసార్లు), 33, Iకొరింథి 1:5 II కొరింథి 8:9 ఎఫెస్సీ 1:7,18; 2:7 3:8,16; ఫిలిప్పీ 4:19; కొలస్సి 1:27 2:2).

**10:13** యోవేలు 2:32 నుండి చెప్పబడిన ఈ ఉదాహరణలు పౌలు ప్రయోగంలో రెండుసార్లు నూతన ప్రాధాన్యతలు కలిగియుంది. (1)యోవేలులో యెహోవా పేరు వాడబడింది. రోమా పత్రిక మరియు అ.కా. 2:21 లో పేతురు, యేసు నామమును బదులుగా వాడారు (ఇంకా గమనించండి. యోహా 12:41 మరియు యెష 6:9-10, ఫిలి 2:9 మరియు యెష 45:22-25, రోమా 9:33 మరియు యెష 8:13-14 మరియు (2) యోవేలు లో "రక్షించబడెను" భౌతిక విడుదలను తెలియజేస్తుంది. రోమాలో అది ఆత్మీయ క్షమాపణగా మరియు శాశ్వత రక్షణగా ప్రస్తావించబడింది.

పాత నిబంధన ధృక్పదములో "నామమున ప్రార్ధన చేయట" ఒక ఆరాధన ఏర్పాటులో బహిరంగ విశ్వాసపు ఒప్పకొలుగా ప్రతిబింబిస్తుంది ఇదే ధృక్పదము అ.కా. 7:59, 9:14,21, 22:16; Iకొరింథి 1:2; IIతిమోతి 2:22 లో చూడగలము 1:16 లో "పిలువబడెను" అనే ప్రత్యేకాంశము చూడండి.

**ప్రత్యేకాంశము నజరేయుడైన యేసు.**

యేసును గూర్చి స్పష్టంగా తెలుసుకోవడానికి కొ.ని లో చాలా వేరువేరు గ్రీకు పదాలు ఉన్నవి.

ఎ. నూతన నిబంధన పదములు

1 నజరేతు - గలిలయులో ఒక నగరము (లూకా 1:26 2:4,39,51, 4:16; , అ.కా10:38) సమాకాలీన ఆధారాలలో ఈ నగరము ప్రస్తావించబడ లేదు గాని తరువాతి శిలా శాసనములలో కనబడుతుంది.

నజరేతును నందు యేసు రావడం అధిక్యకాదు (యోహా1:46) యేసు సిలువ పై స్థలము పేరు కలపటం యూదుడని దానికి గుర్తు.

2. నజరేనస్ భూగోళ సంబంధమైనా స్థలముగా కూడా చెప్పబడుచున్నట్లుంది. (లూకా 4:34 24:19).

3. నాజోరాయియోస్ ఒక నగరానికి చెందింది కావచ్చు కానీ హెబ్రీలో మెస్సీయ పదమైన "కొమ్మ" పాత్ర కలిగియుంది.

యెష 4:2, 11:1 53:2; యిర్మి 23:5 33:15; జెక 3:8 6:12) లూకా దీనిని 18:37లో మరియు అ.కా 2:22 3:6 4:10 6:14; 22:8; 24:5; 26:9 లో యేసుకు ఉపయోగించాడు.

బి. నూతన నిబంధన వెలుపల చరిత్రాత్మాక ప్రయెగములు ఆ ప్రస్థావన ఇతర చారిత్రత్మాక ప్రయెగముల కలిగియుంది.

1. ఇది (క్రీస్తుకు ముందున్న) వ్యతిరేక భావములు గల యూదా గుంపును సూచిస్తుంది.
2. క్రీస్తును నమ్మిన వారిని వర్ణించడానికి యూదుల వధనంలో ఇది వాడబడింది. (అ.కా 24:5,14; 28:22).
3. సిరియన్ (అరావిక్ ) సంఘములలో విశ్వాసులను గుర్తించటానికి ఇది వాడుక పదముగా మారింది. "క్రైస్తవుడు " అనేది విశ్వాసులును పేర్కొనటానికి గ్రీకు సంఘములోని ఉపయోగించబడింది.
4.యోరుషలేము పతనము తర్వాత కొద్దికాలనికి పరిసయ్యులు జామ్నియా వద్ద తిరిగి సమకుడారు మరియు సమాజమందిరము వ్యవస్తీకరించారు. శాపకరమైన పరిష్కారములకు ఒక మాదిరిగా క్రైస్తవులకు వ్యతిరేఖముగా ద 18 ఆశీర్వచనములు Berakoth నుండి 28బి- 29లో కనడుతుంది. ఇది విశ్వాసులను "నజరేనీయులు" అని పిలుస్తుంది. "నజరేనీయులు మరియు యూదా వ్యతిరేకీయులు ఒక క్షణంలో అధృశ్యమగుదురుగాక జీవగ్రంధంలో వారి పేరు చెరిపివేయబడును మరియు విశ్వాసులతో వ్రాయబడకుందురు".
సి. రచయిత అభిప్రాయము
ఈ పదానికి అనేక విధాలుగా అక్షరములుండుట నాకు ఆశ్చర్యం కలిగింది. యోహోషువ అను హెబ్రీ పేరుకు అనేక రీతులుగా అక్షరములుండుట పా.ని లో నాకు తెలుసును అయినప్పటికీ ఎందుచేతననగా (1) "కొమ్మ" మెస్సీయ పదములో దగ్గర సంబంధం (2) వ్యతిరిక్తమైన విశేష అర్ధంతో కలిసి ఉంది. (3) గలిలయలోని నజరేతునగరంకు కొద్ది లేక సమకాలీన రుజువు లేకపోవుట నాకు ఖచ్చితమైన అర్ధములోనికి రాలేక పోవటానికి కారణము మరియు (4) ఇది ఒక దయ్యము నోట నుండి భవిష్యత్ సంభవానికి సంబంధించినదిగా రావడం (అనగా "మమ్ము నశింపజేయ వచ్చితావా?")
ఈ పద సముదాయాన్ని పరిశీలించేందుకు గ్రంథాల జాబితాలో పండితులు కాలిన్ బ్రౌన్ గారు న్యూ ఇంటర్నేషనల్ డిక్షనరీ ఆఫ్ న్యూ టెస్టమెంట్ తియాలజీ (ప్రచురితం) 2పేజీ 346 చూడుము.

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం 10:14-15**

**14 విశ్వసించని వారికి వారు ఎట్లు ప్రార్థన చేయుదురు? వినని వారిని ఎట్లు నమ్మగలరు? బోధించువాడు లేకుండా వారెట్లు వినగలరు? 15 ప్రకటించువారు ఇందు విషయమై ఉత్తమమైన వాటిని గూర్చిన సువార్త ప్రకటించు వారి పాదములు ఎంతో సుందరమైనవి - అని వ్రాయబడిఉన్నది.**

**10:14-15** యెహోవా యొక్క సందేశాలకు లేక సందేశములకు ఇశ్రాయేలు ఎన్నడు స్పందిచలేదు అనే అంశముకు చెందిన పా.ని లో ప్రాస్తావిచంబడిన ప్రశ్నల పరంపరలు ఉన్నవి. (నే,హే 9 అ.కా 7) దేవుడు వర్తమానికులను పంపాడు (ప్రవక్తలు, అపొస్తులు, బోధకులు ఉపదేశకులు సువార్తికులు) ఈ వర్తమానికులు అవసరతో ఉన్న లోకానికి దేవుని ఆశీర్వాదాలు. దేవుడు కరుణతో సువార్త వర్తమానికులను పంపుచుండగ వినువారు తగిన రీతిగ వారి వర్తమానములకు స్పందించాలి. యెష 5,2.7ను ఎత్తి వ్రాయుట ద్వారా పౌలు ఆలోచనకు బద్దుడైయున్నాడు . ఈ పా.ని వచనము సువార్త బోధకులకు అన్వయిపంజేస్తు పౌలు దీనిని పొడిగిస్తున్నాడు .
రక్షించే విశ్వాసములో అనేక మూలకములు కలవు (1) నమ్మటానికి ఒక సందేశము (2) పొందుకొనుటకు ఒక వ్యక్తి (3) ప్రారంభించబడి కొనసాగుతున్న పశ్చాత్తాపము మరియు విశ్వాస స్పందన (4) విధేయతతో కూడిన జీవితము (5) ఓపికతో కొనసాగుట (1:5వద్ద లో వివరణ చూడండి.)

**10:15** ఇది రోమా పత్రికలోని గొప్ప ఆజ్ఞ రక్షణ సువార్తను వినుట ద్వారా స్వీకరించుట ద్వారా వస్తుంది. సువార్తికులు "అందరు రక్షంపబడునట్లు పంపబడిరి".

**10:16** ఇశ్రాయేలీయులకు మెస్సియ యైన యేసును గూర్చిన సువార్తను సంబంధించిన యెహోవా పాతనిబంధన ప్రవక్తలు ప్రకటనలను మరల పౌలు ఉపయోగిస్తున్నాడు . పా.ని కాలంనాటి యూదులు దేవుని వర్తమానమును తృణీకరించినట్లు గానే పౌలు కాలపు యూదులు దానిని తిరస్కరించిరి. ఇది యెష 53:1 నుండి పేర్కొనబడినది. కానీ ఇది యెష 6:9-13 లోని దేవుని వర్తమనమును ఇశ్రాయేలు తిరస్కరించుట వేధాంత పరముగా సంబంధిచినదిగా కూడా ఉన్నది.

**10:17** సువార్త మొదటిగా ఒక వర్తమానము (గలతి 3:2 ) కానీ ఆ వర్తమానములు వ్యక్తిగత మాటగా మారుతుంది" క్రీస్తు యొక్క మాట" (కొలస్సీ 3:15-16)

☐**"క్రీస్తు యొక్క మాట"** "సధర్భ కారణాన్ని బట్టి ఇది ప్రకటించబడిన క్రీస్తును గూర్చిన వర్తమానమునకు" తప్పక చెందుతుంది. సువార్త ప్రకటన క్రీస్తు నందు లోకానికి తాను అందించే దేవుని యొక్క మార్గము (1) ఎమ్.ఎస్.ఎస్. పి$^4$ $x^*$ బి, సి, డి 'క్రీస్తు మాట' అని ఉన్నది. ఈ విషయం పురాతన గ్రీకు చే వ్రాత ప్రతులలో తేడా ఉన్నది. (2) ఎమ్.ఎస్.ఎస్. పి$^{46}$, సి, బి, సి, డి "దేవుని మాట" కలదు మొదటిది చాలా అసాధారణమైనది (కొలస్సి 3:16) మరియు అందుచేత బాష అసలైనది (పాఠ్యాంశము విమర్శ యొక్క మూల అంశములలో ఇది ఒకటి UBS4 దీనికి 'ఎ' విలువ (తప్పకుండా ఇస్తుంది. క్రొత్త నిబంధనలో కనిపించే ఒకే ఇతర రెండవది స్థానము ఇది. "దేవుని మాట" చాలసార్లు కన్పిస్తుంది. (లూకా 3:2 యోహాను.3:34, ఎఫెసి 6:17 హెబ్రీ 6:5 మరియు 11:3).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం 10:18-21**

**18 అయినను నేనే చెప్పునదేమనగా వారు వినలేదా ? విన్నారుగా ? వారి స్వరము భులోకమంతటికిని వారి మాటలు భూదిగంతముల వరకును బయలువెళ్ళెను . 19 మరియు నేను చెప్పునదేమనగా ఇశ్రాయేలునకు అవివేకమైన జనము వలన మీకు ఆగ్రహము కలుగ జేతును అని మోషే మొదట చెప్పుచున్నాడు. 20 మరియు యెషయా తెగించి నన్ను వెదకని వారికి నేను దొరికితిని నన్ను విచారింపని వారికి ప్రత్యక్షమైతిని అని చెప్పుచున్నాడు 21 ఇశ్రాయేలు విషయమైతే అవిధేయులైన ఎదరాడు ప్రజలకు నేను దినమంతయు నాచేతులు చాచితిని అని చెప్పుచున్నాడు.**

**10:18** ఈ వచనం ఖచ్చితంగా చేప్పేదేమంటే చాలమంది యూదులు వర్తమానము విన్నారు . మరియు దానిని తిరస్కరించటానికి వారు బాధ్యత వహించాలి. గ్రీకులో నొక్కి, చేప్పే ద్వంద వ్యతిరేక పదము సమస్య అమాయకత్వము కాదు కాని అపనమ్మిక! పౌలు కీర్త రోహ. 11:4 ఎత్తి వ్రాస్తున్నాడు. దీనిలో 1 నుండి 6 వచానాలలో దేవుడు తన సృష్టి ద్వారా మాట్లాడుచున్నాడు. అనేది ప్రకృతి ప్రత్యక్షకు సంభందించినది (రోమా పత్రిక 1-2 పౌలు దీనిని మార్చుచున్నాడు. (1) సార్వత్రిక సాక్ష్యము (చూచు జనులందరికి) (2) దీని అర్థము సృష్టి యొక్క మౌనస్వరము నుండి వర్తమానము బోదకులకు (అపోస్తులు, ప్రవక్తలు, సువార్తికులు సంఘకాపరులు మరియు ఉపదేశకులకు ఎఫెసీ 4:11 అందించుట) ఏమనగా ఇది ప్రత్యేక ప్రత్యక్షతకు చెందినది (కీర్త 19:8-4. ముఖ్య ఆలోచన ఏమనగా సువార్త సందేశము పౌలు దినములలో తెలియబడిన లోకమంతటికి వెళ్ళింది (గ్రీకు రోమా ప్రపంచము) పౌలు బోధకు గ్రహింపు వేదాంత, వాదములు నిమిత్తము మార్చుచేస్తున్నాడు మరియు స్పష్టముగా చెప్పగలిగెదేమంటే ఇతర అపోస్తులు వలె పాత నిబంధన కాలంమును పౌలు అసాధరణ రీతిగా పరిశుద్ధత్మా మార్గదర్శకులుగా వాడాడు. (IIపేతురు 1:20-21) ఈ రోజుల్లో విశ్వాసులు పరిశుదాత్మ వెలుగు కాని రచయితల పద్ధతిలో తిరిగి భాష్యం చెప్పజాలరు.

**10:19-20** మోషే యొద్ద నుండి యూదులు వర్తమానము విన్నారు. అందరూ దేవునితో సరిగా ఉండుట అను స్వీకరించు విశ్వాస వర్తమానములు యూదులు విన్నారు. మరియు గ్రహించు శక్తి గలవారై యున్నారు.

ఈ వాక్యములలలో దేవుడు తన వాగ్దాన ప్రజలతో అన్యజనులను కలుపుకోనుటకు గూర్చి చెప్పాడు ద్వితీ 32:21 లో 19 వచనములు మరియు యెష 65:1-2లో 20-21 వచనాలు ఎత్తి చూపుట ద్వార దీనిని విశ్వాసమును పురికోల్పుటకై యున్నది.(11,11,14).

**10:21** నిబంధన జనులు యెహోవాను తిరస్కరించుటను గూర్చిన ఈ వాజ్ఞ్మాలము సెప్టుజింటులోని యెష. 65:2 నుండి తీసుకొనబడిన ఉదాహరణ. (యెష. 65:1-7). దేవుడు నమ్మకస్తుడుగా ఉన్నాడు. ఇశ్రాయేలీయులు అపనమ్మకస్తులుగా ఉండి వారి అపనమ్మకత్వము వ్యక్తుల పైననూ, రాజ్యముపైననూ అనిత్యమైన న్యాయ తీర్పును తీసుకు వచ్చినది. కానీ వారు దేవుని నీతిని తిరస్కరించుట క్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా నిత్యమైన న్యాయ తీర్పునకు తీసుకొని పోయినది.

## చర్చించుకొను ప్రశ్నలు:

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. దీని భావము నీ బైబిలు తర్జుమాకు నీవే భాద్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము వ్యాఖ్యాన కర్తకు ఇవ్వకూడదు.

చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలో ఈ భాగములో ఉన్న ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు సహాయపడునట్లు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు ఇచ్చుటకే ఉన్నవి గానీ ఇవే ఆలోచనలు కావు.

1. దేవుని చిత్తము ఇశ్రాయేలీయులు జీవితంలో ప్రాముఖ్యమైనదైన యెడల 10:1 లో వారి కొరకు పౌలు ప్రార్థన ఎందుకు చేసెను? 10:9-13 మానవుల స్పందన విషయంలో ఎందుకు బలమైనవి.
2. వ. 4 యొక్క భావమేమి? యేసు ధర్మ శాస్త్రమునకు ముగింపు పలికాడా?
3. 10: 9-10 ఆధారముగా విశ్వాసములో యిమిడియున్న మూలము లేవి?
4. పౌలు ఎందుకు తరుచుగా పాత నిబంధన గ్రంథము నుండి ఉదాహరించాడు? ఇది ముఖ్యముగా రోమాలో ఉన్న అన్యక్రైస్తవ సంఘాలకు ఏ విధంగా సంబంధాన్ని కలిగి ఉన్నది?
5. 11-13 వచనాలు ఏ విధంగా 9వ. అధ్యాయానికి సంబంధము కలిగి ఉన్నది?
6. 14-15 వ.లు ఏ విధంగా ప్రపంచ సేవా సంస్థలకు సంబంధము కలిగి ఉన్నది?
7. మానవుల స్వచిత్తము మానవుల రక్షణలో భాగమని 10వ అధ్యాయంలో ఏ విధంగా చెప్పబడింది.

## రోమా పత్రిక - 11

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్**[4]<br>ఇశ్రాయేలియులలో మిగిలిన శేషం | **ఎన్.కె.జె.వి.**<br>ఇశ్రాయేలియులు అందరును తిరస్కరింపబడలేదా | **ఎన్.ఆర్.ఎస్.వి.**<br>ఇశ్రాయేలీయులు అంతిమం కాదు తిరస్కారం | **టి.ఇ.వి**<br>ఇశ్రాయేలీయుల మీద దేవుని దయ | **జె.వి.**<br>ఇశ్రాయేలీయుల శేషము |
| 11:1-10 | 11:1-10 | 11:1-10 | 11:1-6 | 11:1-10 |
| | | | 11:7-10 | |
| అన్యులు రక్షింపబడుట | ఇశ్రాయేలీయుల తిరస్కారం అంతిమం కాదు | | | యూదులు భవిష్యత్తులో తిరిగి చేర్చుకొనబడుదురు. |
| 11:11-12 | 11:11-36 | 11:11-12 | 11:11-12 | 11:11-15 |
| | | | అన్యుల రక్షణ | |
| 11:13-16 | | 11:13-16 | 11:13-15 | ఇప్పటికినీ యూదులు ఎన్నుకొనబడిన ప్రజలే. |
| | | ఒలీవ చెట్టును గూర్చిన ఉపమానము | 11:16-18 | 11:16-24 |
| 11:17-24 | | 11:17-24 | | |
| | | | 11:19-24 | |
| ఇశ్రాయేలీయులు తిరిగి చేర్చుకొనబడును | | ఇశ్రాయేలీయులందరూ రక్షింపబడుదురు | అందరి మీద దేవుని దయ | యూదులు మారు మనస్సు పొందుట |
| 11:25-32 | | 11:25-32 | 11:25-32 | 11:25-27 |
| | | | | 11:28-29 |
| | | | | 11:30-32 |
| | | | దేవునికి స్తోత్రము | దేవుని దయ జ్ఞానముల మీద ఒక గీతము |
| 11:33-36 | 11:33-36 | 11:33-36 | 11:33-36 | 11:33-36 |

**పఠనా చక్రము మూడు (పే. Viii చూడుము)**

పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము మీ సొంత బైబిలు తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కడు మనకు కలిగిన వెలుగులో నడవాలి. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ దీనిలో ప్రాముఖ్యము. ఇతరులు మిమ్ములను విమర్శించుటకు అవకాశం ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నంలో అధ్యాయం అంతము చదువుము. నీ అంశముల విభాగములను పైన ఇచ్చిన ఐదు తర్జుమాలతో సరిచూడుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపణ కాదు, కానీ తర్జుమాకు కేంద్రమై యున్న అసలు రచయిత ఆలోచనలు అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతీ పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క అంశమును కలిగియున్నది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ

4. మొదలగునవి.

**కాలానుగుణ ఆలోచనలు:**

ఎ. 11 వ అధ్యాయములో కూడ ఎన్నికకు సువార్తకు మధ్య ఉన్న విభేదానికి సంబంధించిన సంబంధము కొనసాగుచూ ఉన్నది. పాత నిబంధన గ్రంధములోని ఎన్నిక రక్షణ కొరకై యున్నది. ఒక విధంగా చెప్పాలంటే విశ్వాసులు దేవుని కుటుంబముగా ఉండుటకునూ (క్రొత్త నిబంధన) మరియు సేవకులుగా ఉండుటకు (పాత నిబంధన). పిలువబడిరి. ఎన్నిక అనునది వ్యక్తిగతమైనది మరియు సముదాయ సంబంధమైనది, అనుకూలమైనది, అననుకూలమైనది (యాకోబు - ఇశ్రాయేలు - ఏశావు/ఎదోము; మోషే/ఫరో). తుదకు సమస్య దేవుని సార్వభౌమత్వానికి, మానవుని స్వచిత్తానికి మధ్య కాదు గానీ, దేవుని స్వభావమునకు సంబంధించినది అవుతుంది. అధ్యాయములు 9-11 దేవుని దయను, పతనమైన మానవుని తిరుగుబాటును పదేపదే ప్రస్తావించుచున్నవి.

ఎన్నిక అనునది కొంతమందిని ప్రక్కకు త్రోసివేయు సిద్ధాంతము కాదు గానీ నిరీక్షణకు, కాపుదలకు పునాది మరియు దేవుని వాగ్దానములకు, నిబంధన స్థిరపర్చు దేవుని కుమారుని యందు నమ్మకముతో స్పందించు వారి నమ్మకమైయున్నది.

బి. 9 వ అధ్యాయములో పౌలు దేవుని సార్వభౌమత్వాన్ని మరియు దేవుడిచ్చు స్వాతంత్ర్యాన్ని స్థిరపర్చుచున్నాడు. నిబంధన సంబంధమైన బంధుత్వములో సయితము దేవుడు స్వతంత్ర్యానిచ్చాడు. 10 వ అధ్యాయములో దేవుని వాగ్దానములను, నిబంధనలను అంగీకరించుటకును, తిరస్కరించుటకును యూదులకు స్వాతంత్ర్యమున్నదను విషయాన్ని పౌలు రూఢి పర్చుచున్నాడు. ఒక విధంగా చెప్పిన యెడల వారు అపనమ్మకస్తులనియు మరియు దేవుని వాగ్దానములను నిబంధనను తిరస్కరించిన వారని నిరూపింపబడి యుండినందున వారు దేవుని చేత తిరస్కరించబడిరి. అయినప్పటికినీ, ఇశ్రాయేలీయులు అప నమ్మకస్తులైనప్పటికినీ దేవుడు నమ్మకస్తుడను విషయాన్ని 11 వ అధ్యాయంలో స్థిరపచ్చుచున్నాడు. (ద్వితి. 8)

సి. పూర్వ కాలమందున, ప్రస్తుత కాలములో వలె ఇశ్రాయేలీయులలోని శేషము దేవుని మెస్సీయ్య నందు విశ్వాసముంచిరి, మరియు విశ్వాసములో కొనసాగుచుండిరి. కొంతమంది అవిశ్వాసులు దేవుని తిరస్కరించుట విశ్వసించిన అన్యులు చేర్చబడుటకు అవకాశమిచ్చి యున్నది. అన్యుల చేరిక (1) మానవులందరూ దేవుని ప్రజలగుట (2) దేవుడు ఎన్నిక యొక్క సంపూర్ణ సంఖ్య, యూదులు మరియు అన్యులు యగుట. ఈ అన్యుల చేరిక ఇశ్రాయేలీయులు దేవుని మెస్సీయ్య యైన యేసు నందు విశ్వాసముంచుటను పురికొల్పింది.

**పదము మరియు వాక్యము అధ్యయనము.**

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 11:1-6.**

1 అలాగైన యెడల నేనడుగున దేమనగా, దేవుడు తన ప్రజలను విసర్జించెనా? అట్లనరాదు. నేను ఇశ్రాయేలీయుడను, అబ్రహాము సంతానమందలి బెన్యామీను గోత్రమందు పుట్టిన వాడను ! 2. తాను ముందెరిగిన తన ప్రజలను దేవుడు విసర్జించలేదు, ఏలియాను గూర్చిన భాగములో లేఖనము చెప్పుచున్నది. మీరెరుగరా ? 3. ప్రభువా వారు నీ ప్రవక్తలను చంపిరి, నీ బలిపీఠములను పడగొట్టిరి, నేనొక్కడనే మిగిలి యున్నాను. నా ప్రాణము తీయజూచుచున్నారు, అని ఇశ్రాయేలునకు విరోదముగా దేవుని యెదుట అతడు వాదించుచున్నాడు. 4. అయితే దేవోక్తి అతనితో ఏమి చెప్పుచున్నది? బయలుకు మోకాళ్ళూనని ఏడు వేలమంది పురుషులను నేను శేషముగా నుంచుకొని యున్నాను. 5. ఆలాగుననే అప్పటి కాలమందు సయితము కృప యొక్క ఏర్పాటు చొప్పున శేషము మిగిలి యున్నది. 6. అది కృపచేతనైన యెడల ఇకను క్రియల మూలమైనది కాదు; కాని యెడల కృప ఇకను కృప కాకపోవును.

**11:1 "దేవుడు తన ప్రజలను విసర్జించలేదు విసర్జించెనా!"** ఈ ప్రశ్న "లేదు" అను జవాబును ఎదురు చూస్తున్నది. 1-10 వచనాలలో పౌలు ఈ ప్రశ్నకు జవాబు చెప్పుచున్నాడు. ఈ భాగము పౌలు యొక్క ముందటి వివాదానికి సంబంధించినదై యుండవచ్చును. 9-11 అధ్యాయులు ఒక సాహిత్య పరమైన భాగము, బలపర్చబడిన వాగ్వాదము.

ఆదిమ గ్రీకు 'పప్పీరస్' ప్రతి పి[46] మరియు పురాతన ప్రతులు 'ఎఫ్' మరియు 'జి' ప్రజలకు బదులుగా స్వాస్థ్యము అను మాటను వాడుట చాలా ఆశక్తికరంగా ఉంటుంది. ఇది బహుశా సెప్టుజింటులోని కీర్త. 94:14 నుండి తీసుకొని

యుండవచ్చును.

☐ **"అలాగున ఎన్నటికినీ జరుగదు"** పౌలు ఊహాజనితమైన ఆక్షేపణలకు సంబంధించిన ప్రశ్నలను తిరస్కరించు స్వభావ సిద్ధమైన పద్ధతి ఇది. (దూషణము. 3:4; 6, 31; 6:2, 15; 7:7; 13; 9:14; 11:1, 11).

☐ **"నేను కూడా ఇశ్రాయేలీయుడను"** పౌలు, తాను యూదులలో శేషముగా ఉన్న, విశ్వసించిన ఇశ్రాయేలీయులలో నుండి వచ్చిన వాడనని ఋజువు చేసుకొనుచుండెను. పౌలు యూదా గోత్రమునకు చెందిన వాడను పూర్వ చరిత్ర వివరణ ఫిలి. 3:5లో చూడుము.

☐ **"11:2 "దేవుడు తన ప్రజలను విసర్జించలేదు".** ఇది బహుశా కీర్త. 94:14కు సూచనయై యుండవచ్చును. (ద్వితి. 31:6; I సమూ. 12:22; I రా॥6:13; విలా. 3:31-32). ఇది వ. 1లో ఉన్న ప్రశ్నకు సరియైన జవాబు.

☐ **"తాను ముందుగా యెరిగిన ప్రజలు"** ఇది దేవుడు ఇశ్రాయేలు ప్రజలను ఎన్నుకొనిన దానికి స్పష్టమైన ఆధారము. 8:29లో వున్న వివరణ చూడుము. వ. 4-6లో చేసియున్నట్లు ఇది వివాదాన్ని 9వ అధ్యాయానికి తీసుకొని వెళ్ళుచున్నది. ఇక్కడ మూలము ఇశ్రాయేలీయుల క్రియలు కాదుగానీ దేవుని చిత్తము. దేవుడు తానేమైయుండెనో దానిని బట్టి తన వాగ్దానాల విషయంలో ఆయన నమ్మకస్తుడై యుండెను గానీ, ఇశ్రాయేలీయుల క్రియలను బట్టికాదు. (యెహె. 36:22-32).

☐ **"లేఖనము చెప్పుచున్నది".** ఇది వ. 3లో ఉదహరించిన I రా॥ 19:10 లోని ఏలియా యెజెబేలు యొద్ద నుండి పారిపోవుటకు సంబంధించినది.

**11:4 "నా కొఱకు, నేను ఏడు వేలమందిని"** నా కొరకు అను మాట మోజోరిటిక్ హెబ్రీ బైబిలులోని I రా॥ 19:18లో లేదు. (పౌలు మెజారిట్ ప్రతినిగానీ, సెప్టుజింటును గానీ ఉపయోగించలేదు), కానీ దేవుని ఉద్దేశ్యాన్ని నొక్కి చెప్పుటకు దీనిని జతచేసాడు. I రా॥ 19:18లోని మిగిలిన యూదా శేషము యొక్క విశ్వాసాన్ని దేవుని ఉద్దేశ్యాన్ని దృష్టిలో ఉంచుకొని చూడవలెను గాని వారు బయలు దేవత ఆరాధనను తిరస్కరించినందువలన కాదు.

ఇక్కడ పౌలు చెప్పుచుండిన విషయమేదనగా ఏలియా దినములలో అపనమ్మకస్తులైన, విగ్రహారాధకులైన ఇశ్రాయేలీయులతో పాటు చిన్న విశ్వాసుల గుంపు కూడ ఉన్నది. పౌలు దినములలో కూడ ఇశ్రాయేలీయులలో మిగిలి శేషములో దేవుని యందు విశ్వాసముంచిన వారున్నారు. ప్రతి యుగములోను వారి క్రియలను బట్టి గాక విశ్వాసము వలన దేవుని పట్ల స్పందించి యున్నారు. విశ్వసించిన యూదులు దేవుని దయ వలనను, కృపమునను బలపర్చబడిరని పౌలు రూఢి పర్చుచున్నాడు. (వ. 5-6)

☐ **"బయలు దేవతకు"** ఇది ఒక 'మేస్కులిన్ ఆర్టికల్' తో కూడిన 'ఫెమినిన్ ఆర్టికల్.' దీనికి కారణము యూదులు ఫెమినిన్ హెబ్రీపదమైన "షేమ్" (బోషేత్) నుండి వచ్చిన వోవల్స్. నవ్వు కొనుటకు అనువుగా ఉండునట్లు అన్య దేవతల పేర్లలో వాడబడిన హల్లులలో క్రమముగా పొందిక చేయుచున్నారు.

**11:5-6 "ఇవి మూల వచనాలు".** ఇవి పాత నిబంధనలోని దేవుని క్రియలను ప్రస్తుత సంధర్భముతో ముడివేయుచున్నవి. ఈ సంబంధము దయవలననైన దేవుని ఎన్నిక. (9:15, 16, 18; 11:30, 31, 32). దేవుని కృప ప్రాముఖ్యమైనదే కానీ మానవుల విశ్వాసముతో కూడిన స్పంధన ఆవశ్యకము. (మార్కు. 1:15; అ.కా.3:16, 19: 20:21), అయినప్పటికినీ, మానవుల గొప్ప తనముపై ఆధారపడి యుండలేదు. (ఎఫ్. 2:8-9; II తిమో 1:9; తీతు. 3:5) అధ్యాయములు 9-11 లలో పౌలు వాదానికి ఈ సత్యములు చాలా ప్రాముఖ్యము.

**11:6 "అయితే"** ఇది మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము. గ్రంధకర్త దృష్టికి ఇది సత్యమై యుండవచ్చును లేదా సాహిత్య పరమైన ఉపయోగము కొరకై యుండవచ్చును. రక్షణ దేవుని కృప ద్వారా మాత్రమే (3:24లో ఉన్న వివరణ చూడుము, 6:23, ఎఫె. 2:8-9).

☐ **"కె.జె.వి 6. వ వచనంలో ముగింపు వాక్యము"** "అలాగైన యెడల", "కృప నిష్ప్రయోజనమగును: లేని యెడల క్రియ ఇంకను క్రియయై యుండదు". చేర్చెను. ప్రాచీన గ్రీకు ప్రతులైన పి[46],_ ఎ, సి, డి, జి లేక పి మరియు పాత లాటీను ప్రతులలోను ఈ వాక్యమును చేర్చలేదు, కానీ రెండు వేర్వేరు విధాలైన వాక్యములు 'మరియు బి లలో కనబడును. ఈ వాక్యమును విడిచి పెట్టుట యు.బి.ఎస్[4] "ఎ" తరగతి (ఆవశ్యకము) గా గుర్తించింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం :11:7-10[7]**

ఆలాగైన ఏమగును? ఇశ్రేయేలు వెదకునది ఏదో అది వారికి దొరకలేదు. ఏర్పాటు నొందినవారికి అది దొరికెను: తక్కిన వారు కఠిన చిత్తులైరి. 8. ఇందు విషయమై - నేటి వరకు దేవుడు వారికి నిద్రమత్తు గల మనసును, చూడలేని కన్నులును, వినలేని చెవులను ఇచ్చియున్నాడని వ్రాయబడి యున్నది. 9. మరియు వారి భోజనము వారికి ఉరిగాను,

బోనుగాను, ఆటంకముగాను వారి క్రియలను ప్రతిఫలముగాను ఉండును గాక. 10. వారు చూడకుండునట్లు వారి కన్నులకు చీకటి కమ్మును గాక. వారి వీపును ఎల్లప్పుడును వంగిపోవునట్లు చేయుము అని దావీదు చెప్పుచున్నాడు.

**11:7 "ఇశ్రాయేలు వెదకునది ఏదో అది వారికి దొరకలేదు"** గ్రీకు వాక్యములో పౌలు చెప్పిన దానిని నొక్కి చెప్పుటకు దీనిని ఆరంభంలో ఉంచిరి. అనేక మంది యూదులు దేవుని దృష్టికి మంచివారుగా ఉండవలెనని కోరుకొనెడివారు గనుక వారు మతాచారములలోను, వారి జాతియందును, వ్యక్తిగత క్రియల చేయుట ద్వారాను అట్టి స్థితి పొందుకొనవలెనని చూచెడివారు.

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | **"అయితే ఏర్పాటు చేయబడిన వారు దానిని పొందిరి"** |
| **ఎన్.కె.జె.వి.** | **"అయితే ఎన్నుకొనబడిన వారు దానిని పొందిరి"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"ఎన్నుకొనబడిన వారు దానిని పొందిరి"** |
| **టి.ఇ.వి.** | **"దేవుని చేత ఎన్నుకొనబడిన ఒక చిన్ని గుంపు మాత్రమే దానిని పొందెను"** |
| **జె.బి.** | **"కొద్ది మంది ఎన్నుకొనబడిన వారు మాత్రమే"** |

ఇది యూదులలో మిగిలిన శేషమును గూర్చిన పాత నిబంధన తలంపు. ఇక్కడ ఇది I రా॥ 19:18లో ఉన్న 7,000 మందిని సూచించుచున్నది. కొంతమంది యూదులు శేషముగా మిగులుటకు కారణం మానవ ప్రయత్నం గానీ, వారి జాతి గానీ, వారి మతాచారములు గానీ కాదు (వ. 6), వారి ఎన్నికకు కారణమైన దేవుని కృప మాత్రమే (ఎఫె. 1:3-14).

☐ **"తక్కిన వారు కఠిన పర్చబడిరి"** ఇది ఒక 'ఆవోరిస్ట్ పాసివ్ ఇండికేటివ్.' (I కొరి. 3:14). ఇక్కడ భావమేమనగా దేవుడు వారి హృదయాలను కఠిన పర్చెను. (వ. 8-10). వారి హృదయములు కఠినపర్చు ప్రతినిధి ఎవరనగా దోషము. (II కొరి. 4:4). కఠిన పర్చబడుట (పోరో) యనునది గ్రుడ్డి తనమునకు లేక మొండి తనమునకు శాస్త్రీయ నామము. (రోమా. 11:25; II కొరి. 3:14; ఎఫె. 4:18). మార్కు 6:52 లో అపోస్తలులు ఇదే పదాన్ని వాడియున్నారు. దయకు వ్యతిరేఖమైన మరియొక గ్రీకు పదము (స్కెలేరునో) 9:18లో వాడబడింది. (హెబ్రీ 3:8, 15; 4:7).

ఈ వచనం స్పష్టమైనదై యుండి 11:1-6 కు సారాంశమై యున్నది. ఎన్నుకొనబడిన కొద్ది మంది విశ్వసించిరి, ఎన్నుకొనబడని కొద్ది మంది కఠినపర్చబడిరి. అయినప్పటికినీ ఈ వచనము వేరుగా వేదాంత పరమైన వాడుక పదముగా వ్రాయబడలేదు. ఇది ఒక నిరూపించబడిన వేదాంత పరమైన వివాదము. ఈ వచనములో వివరముగా చెప్పబడిన సత్యానికి 10వ అధ్యాయంలోని సార్వత్రిక ఆహ్వానములకు మధ్య సమస్య ఉన్నది. ఇక్కడ ఒక రహస్యమున్నది. దీనికి పరిష్కారము, సందేహానికి కారణమైన రెండు కోణములలో, విరుద్ధమైన స్థంభములలో ఒక దానిని తప్పుగా పరిగణించుటయో లేక చులకన చేయుటయో కాదు.

**10:8-10.** ఈ వచనాలు యెష 29:10 (వ. 8ఎ) ద్వితి. 29:4 (వ. 8బి, కానీ మెజారిటిక్ ప్రతి నుండి గానీ, సెప్టుజింటు నుండి గానీ కాదు) మరియు కీర్త. 69:22-23 నుండి తీసుకొనిన ఉదాహరణలు. ఇది నిజముగా తిరుగుబాటు దారులైన ఇశ్రాయేలీయుల నిమిత్తమైన యెషయా యొక్క పిలుపు మరియు పనియై యున్నది. యెషయా దేవుని మాటను వారికి ప్రకటించెను, అయితే దేవుని ప్రజలు స్పందించలేదు, స్పందించలేరు. పౌలు పాత నిబంధన గ్రంథములో కొంతమందికి ఈ విధముగా చేసి యుండినట్లు 9:13, 15, 17లో గుర్తించుచున్నాడు.

| | | |
|---|---|---|
| **11:8** | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** | **"దేవుడు వారికి నిద్ర మత్తును కలుగుజేసి యున్నాడు"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి, జె.బి.** | **"దేవుడు వారికి సోమరియైన మనస్సును కలుగజేసియున్నాడు"** |
| | **టి.ఇ.వి.** | **"దేవుడు వారి మనస్సులను, హృదయాలను బలహీన పర్చెను"** |

క్రొత్త నిబంధనలో ఇక్కడ మాత్రమే వాడబడిన (కాటనుక్సిస్). ఈ గ్రీకు పదము, సహజంగా స్మరణలో లేకుండా చేయు కీటకము కాటుకు వాడబడింది.

**11:10 "వారు చూడకుండునట్లు వారి కన్నులకు చీకటి కమ్మును గాక! వారి వీపును ఎల్లప్పుడును వంగిపోవునట్లు చేయుము".** ఇది 'ఆవోరిస్ట్ యాక్టివ్ ఇంపెరటివ్'తో కూడ ఒక 'ఆవోరిస్ట్ పాసివ్ ఇంపెరటివ్.' ఇది దేవుని సార్వభౌమత్వము, మరియు మానవ ఆవశ్యకమైన స్పందనకు సంబంధించిన మర్మము. దేవుడు సమస్తమునకు ఆధారభూతుడును, అన్నింటికి ఆరంభికుడునై యున్నాడు, అయినప్పటికినీ ఆయన మానవుల నందరికినీ, ఆయన సృష్టి

అంతటికినీ ఆయనకు బదులు పలుకుటకు స్వేచ్ఛ నిచ్చెను. ఎవరు విశ్వాసముతో బదులు పలుకరో వారు అవిశ్వాసముతో కఠిన పర్చబడుదురు.

ఈ సందర్భములో దేవుని విమోచనార్థమైన నిత్య ప్రణాళిక ఆదాము సంతతి అంతటికినీ అని రూఢి పర్చుచున్నాడు. యూదుల అవిశ్వాసము అన్యులు ఆయన యందు విశ్వాసముంచుటకు ద్వారము తెరచెను మరియు వారిని గూర్చిన రోషము ఇశ్రాయేలీయులు తిరిగి దేవుని యొద్దకు వచ్చుటకు కారణమైనది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం (11:11-16)[11]**

కాబట్టి నేనడుగునది ఏమనగా, వారు పడిపోవునట్లుగా తొట్రిల్లిరా? అట్లనరాదు. 12. వారికి రోషము పుట్టించుటకై వారి తొట్రుపాటు వలన అన్య జనులకు రక్షణ కలిగెను. వారి తొట్రుపాటు లోకమునకు రక్షణను, వారి క్షీణ దశ అన్యులకు ఐశ్వర్యమును అయిన యెడల వారి పరిపూర్ణత ఎంత ఎక్కువగా ఐశ్వర్యమగును. 13. అన్యజనులగు మీతో నేను మాటలాడుచున్నాను. 14. నేను అన్య జనులకు అపొస్తలుడనై యున్నాను. గనుక ఏ విధముగానైనను నా రక్త సంబంధులకు రోషము పుట్టించి, వారిలో కొందరినైనను రక్షింపవలెనని నా పరిచర్యను ఘన పర్చుచున్నాను. 15. వారిని విసర్జించుట లోకమును దేవునితో సమాధాన పర్చుటయైన యెడల, వారిని చేర్చుకొనుట మేలగును? మృతులు సజీవులైనట్టు అగును గదా? 16. ముద్దలో మొదటి పిడికెడు పరిశుద్ధయైనదైతే ముద్దంతయు పరిశుద్ధమే: వేరు పరిశుద్ధమైనదైతే కొమ్మలను పరిశుద్ధములే.

**11:11 "కాబట్టి నేనడుగున దేమనగా"** 11:1లో వలె ఇది ప్రసంగ సంబంధమైన వాక్యమే. ఇది పౌలు యొక్క వేదాంత పరమైన వాదనను మరియొక రీతిలో కొనసాగించుచున్నది. 1-10 వచనాలలో ఇశ్రాయేలీయులందరును దేవుని చేత తిరస్కరించబడలేదు అని చెప్పబడింది; 11-24 వచనాలలో ఇశ్రాయేలీయులపై దేవుని తిరస్కారము నిత్యమైనది కాదని, ఉద్దేశ్యపూర్వకమైనదని చెప్పబడింది. దీని ద్వారా అన్యులు చేర్చబడిరి.

- **ఎన్.ఎ.ఎస్.బి.** **"వారు పడిపోవునట్లుగా త్రొట్టిల్లలేదు, ఆ విధముగా త్రొట్టిల్లిరా"**
  - **ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి.** **"వారు పడిపోవునట్లుగా త్రొట్టిల్లిరా?"**
  - **టి.ఇ.వి.** **"యూదులు పడిపోయినపుడు, వారు నాశనమై పోవునట్లు పడిపోయిరా?"**
  - **జె.బి.** **"వారు లేవలేనట్లుగా పతనమైపోయారా? లేక కేవలం పడిపోవుట మాత్రమే జరిగిందా?**

ఈ ప్రశ్నలేదు అను జవాబును కోరుకొను చున్నది. ఇశ్రేయేలీయుల అవిశ్వాసము నత్యమైనది కాదు.

- **ఎన్.ఎ.ఎఫ్.బి.** **"వారు అపరాధముల వలన"**
  - **ఎన్.కె.జె.వి.** **"వారు పతనమగుటను బట్టి"**
  - **ఎన్.ఆర్.ఎస్.వి.** **"వారు పడిపోయినందు వలన"**
  - **టి.ఇ.వి.** **"వారు పాపము చేసినందు వలన"**
  - **జె.బి.** **"వారి పతనము".**

ఈ సందర్భములో ఈ వాక్యము యూదులు యేసు మెస్సీయ్య అను విషయాన్ని తిరస్కరించుటను సూచించుచున్నది. (వ. 12).

- **"రక్షణ అన్యుల యొద్దకు వచ్చెను"** మొదటి శతాబ్దములో ఉండిన యూదులకు ఎంతటి ఘోరమైన ప్రకటన. (వ. 12; అ.కా. 13:46; 18:6; 22:21; 28:28).

- **"వారికి రోషము పుట్టించుటకై"** అన్యు జనులను రక్షణలో చేర్చు దేవుని ప్రణాళిక రెండు ఉద్దేశ్యాలను నెరవేర్చింది. (1) మానవాళి అంతటి కొరకైన దేవుని విమోచన కార్యము మరియు (2) యూదులలో శేషించిన వారి యొక్క మారు మనస్సును గూర్చి దేవుడు వారిని తిరిగి తనతో ఐక్య పర్చుకొనుట, వారు వ్యక్తిగత విశ్వాసము కలిగియుండుటకు నడిపించింది. వ్యక్తిగతంగా నాకు ఆశ్చర్యం కలిగించిన విషయం, ఒకవేళ రెండవది అంత్య కాలములో యూదులు తిరిగి దేవుని వద్దకు వచ్చుట లేక ఆధునిక సునగోగులే వాగ్దానము యొక్క నెరవేర్పైన యెడల (జెక. 12:10).

**11:12-14.** ఈ వచనాలలో అన్యుల విశ్వాసమునకు సంబంధించిన యూదులు అవిశ్వాసమునకు సంబంధించిన

షరతులతో కూడిన 10 వాక్యములు ఉన్నవి. 12, 14, 15, 16, 17, 18, 21, 24 వచనములు మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములు. గ్రంథకర్త ఉద్దేశ్యం ప్రకారం ఇవి అన్నియు సత్యములే లేక ఇవి రచనా ప్రయోజనము నిమిత్తము కావచ్చును. వ. 22, 23 మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యములు, ఇవి నిర్ధిష్టమైన భవిష్యత్తు కార్యాచరణను సూచించుచున్నవి.

| | | |
|---|---|---|
| **11:12** | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"వారి పరిపూర్ణత ఎంత ఎక్కువగా ఐశ్వర్యమగును"** |
| | **ఎన్.కె.జె.వి.** | **"వారి పరిపూర్ణత ఎంత ఎక్కువగా ఐశ్వర్యమగును"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"వారు సంపూర్ణముగా చేర్చబడుట ఎంత ఎక్కువ ఐశ్వర్యమగును."** |
| | **టి.ఇ.వి.** | **"అప్పుడు, యూదులందరూ చేర్చబడిన యెడల, అది ఎంత ఎక్కువ ఆశీర్వాదమగును"** |
| | **జె.బి.** | **"వారందరూ మార్పు పొందిన యెడల ఎంత ఎక్కువ ప్రయోజనకరమో ఆలోచించుము"** |

"వారి పరిపూర్ణత" అను మాట యొక్క భావము వివరించుట చాలా కష్టముతో కూడిన పని. ఇది (1) యూదులు రక్షింపబడుతూ ఉండుటతో సంబంధము కలిగిన వ. 14, 26 లేక (2) అంత్య కాలములో ఎన్నుకొనబడిన యూదులు మరియు అన్యులకు సంబంధించినదై యున్నది?

**11:13 "అన్యులగు మీతో నేను మాటలాడుచున్నాను"** యూదుల చేత మెస్సీయ్య ఎందుకు తిరస్కరింపబడెను? అను ప్రశ్నకు 9-11 అధ్యాయాలు పాఠ్యభాగము జవాబు చెప్పుచున్నది. ఏమైనప్పటికినీ, పౌలు ఎందుకు ఈ విషయాన్ని ప్రస్తావించవలసి వచ్చింది అను ప్రశ్న ఆలాగుననే మిగిలిపోయింది, అయితే ఈ సంధర్భము ఆ ప్రశ్నకు సమాధానము చెప్పబడింది.

13-24 వచనాలు రోమాలో ఉండిన యూదులకు, అన్యులకు మధ్య సంఘములో ఉన్న సమస్యను జ్ఞాపకము చేయుచున్నది. ఇది విశ్వసించిన యూదులకు, విశ్వసించిన అన్యులకు మధ్య ఉన్న సమస్యయా? లేక విశ్వసించని యూదులకు, విశ్వసించిన అన్యులకు మధ్య ఉన్న సమస్యయా అనునది అనిశ్చయము.

**"నేను అన్యులకు అపోస్తులుడనై యున్నాను"** పౌలు తాను ప్రత్యేకముగా అన్య ప్రపంచము కొఱకు పిలువబడెనని తలంచెను. (అ.కా. 9:15; 22:21; 26:17; రోమా. 1:5; 15:16; గల. 1:16; 2:7, 9; I తిమో. 4:17).

| | | |
|---|---|---|
| ☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** | **"నా పరిచర్యను నేను ఘన పరచుచున్నాను".** | |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"నా పరిచర్యను నేను మహిమ పర్చుచున్నాను"** | |
| **టి.ఇ.వి** | **"నా పనిని బట్టి నేను గర్వపడుచున్నాను".** | |
| **జె.బి.** | **"మరియు నేను పంపబడుటను బట్టి గర్వపడుచున్నాను"** | |

**"ఘన పర్చుట"** అను మాట యొక్క భావము (1) కృతజ్ఞతా భావము (2) గర్వపడుట లేక ఆ విధమైన భావము వచ్చునట్లు (3) కొంచెములో ఎక్కువ పనిని పూర్తి చేయుట, ఇది రోమా పట్టణములోని సంఘములో ఉన్న సమస్యను కూడ జ్ఞాపకము చేయుచున్నది! పౌలు (1) అన్యులకు సువార్తను ప్రకటించుటలో సంతోషించాడు లేక (2) యూదుల రక్షణకు దారితీసిన యూదుల పౌరుషానికి కారణమైనదిగా తన పరిచర్యను తాను చూచాడు (వ. 11, 14 మరియు 9:1-13).

**11:14 "వారిలో కొందరినైనను రక్షింపవలెనని"** ఇది పౌలు యొక్క సువార్తీకరణ కొరకైన పిలుపు. సువార్త ప్రకటనకు కొంతమంది స్పందించక పోయిననూ కొద్దిమంది అయిననూ స్పందించుదురని పౌలుకు తెలియును (I కొరి1:21; I కొరి. 9:22). ఇదే ఎన్నిక యొక్క మర్మము (పాత, కొత్త నిబంధనలు).

**11:15** పాత నిబంధనలో దేవునిని తిరస్కరించిన ఇశ్రాయేలీయులు దేవుని మానవాళి విమోచన కొరకైన ప్రణాళికలో భాగమై యున్నారు. (కాస్మోస్). యూదుల స్వనీతి, జాత్యాహంకారము, మరియు చట్టములు విశ్వాసము అవసరమని స్పష్టముగా చెప్పుచున్నవి. (9:30-33). దేవునితో సమానులగుటకు మానవుల మత సంబంధమైన ఆచారములు ఆచరించుట కాదు గానీ, యెహోవా యందును, ఆయన మెస్సీయ్య యందు విశ్వాసముంచుటకు మూలమై యున్నది. అయితే, ఇశ్రాయేలీయులు తిరస్కరించుట సమస్త మానవాళి యొక్క రక్షణ సాధ్యమవుట కొరకే అను విషయమును జ్ఞాపకముంచుకొనుము. యూదులు కానీ, అన్యులు గానీ గర్వపడుటకు అవకాశము లేదు. ఇది రోమా సంఘము

వినవలసిన ఒక ప్రసంగము వలె కనబడుచున్నది.

☐ **"లోకమును దేవునితో సమాధాన పర్చుట"** ఇది వేదాంత పరంగా "దేవుని నీతి"కి సమానమైనది. ఈ పదములు కాటా మరియు అలస్సో (మార్చుటకు, సరిచేయుటకు, రూపాంతరము) అను పదముల నుండి వచ్చినవి. ఇవి శత్రుత్వము నుండి, సమాధానమునకు మారుటను చూపుచున్నది, గనుక తిరిగి ఐక్యపర్చబడుటకు అనుకూలత చూపుచున్నది. (రోమా. 5:11; 11:15; I కొరి. 5:18,19). దేవుడు ఏదేను సహవాసమును తిరిగి పొందవలెనని కోరుకొనుచున్నాడు. పాపము ఆ సహవాసమును పాడు చేసినది, అయితే క్రీస్తు విశ్వాసములో కొనసాగుచున్న వారిలో పతనమైన దేవుని స్వరూపమును తిరిగి రూపించాడు. వారు సమాధాన పర్చబడిరి, అంగీకరించబడిరి. (వ. 15లో ఉన్న సరిపోల్చబడుట)

**11:16 "ముద్దలో మొదటి పిడికెడు పరిశుద్ధమైనదైతే"** ఇది రచయిత దృష్టికి సరియైనదిగా కన్పించు మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము, లేక రచనా ప్రయోజనము నిమిత్తము ఉపయోగించి యుండవచ్చును. ఇది సంఖ్యా. 15:17-21కి సూచనయై యున్నది. ఇది, ఫలమంతయు దేవునికి సంబంధించినదని తెలియజేయుటకు దేవునికి సమర్పించిన ప్రథమ ఫలములను గూర్చిన పాత నిబంధన తలంపుకు సమానమైన ఉదాహరణ.

ప్రాచీన కాలపు, యూదులలో మిగిలిన శేషముగా భావింపబడిన యూదుల ప్రభావము దేశమంతటి మీద ఉన్నది. (ఆది. 18:27-33; II దిన. 7:14). "మొదటి ముద్ద" ను గూర్చిన ఉదాహరణ "వేరు"కు సమానమైనదిగా ఉన్నది, (యిర్మీ. 11:16-17), రెండునూ ఇశ్రాయేలీయులలో నమ్మకస్తులైన వారిని, ముఖ్యముగా పాత నిబంధనలోని పితరులను సూచించుచున్నది (వ. 28).

### ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం : 11:17-24

[17]అయితే కొమ్మలలో కొన్ని, విరిచివేయబడి, అడవి ఒలీవ కొమ్మవైయున్న నీవు వాటి మధ్యన అంటుకట్టబడి, ఒలీవ చెట్టు యొక్క సారవంతమైన వేరులో వాటితో కలిపి పాలు పొందిన యెడల, ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము. నీవు అతిశయించితివా, వేరు నిన్ను బరించుచున్నది గానీ నీవు వేరును భరించుట లేదు. [19]అందుకు నేను అంటుకట్టబడు నిమిత్తము కొమ్మలు విరిచి వేయబడినవని నీవు చెప్పుదువు. [20]మంచిది; వారు అవిశ్వాసమును బట్టి విరిచివేయబడిరి, నీవైతే విశ్వాసమును బట్టి నిలిచియున్నావు; గర్వింపక భయపడుము; [21]దేవుడు స్వాభావికమైన కొమ్మలను విడిచిపెట్టని యెడల నిన్నును విడిచిపెట్టడు. [22] కాబట్టి దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడిపోయిన వారిమీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్న యెడల నీ మీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము: అట్లు నిలువని యెడల నీవును నరికి వేయబడుదువు. [23]వారును తమ అవిశ్వాసములో నిలువకపోయిన యెడల అంటుకట్టబడుదురు; దేవుడు వారిని మరల అంటుకట్టుటకు శక్తి గలవాడు. [24]ఎట్లనగా నీవు స్వభావ విరుద్ధముగా మంచి ఒలీవ చెట్టున అంటు కట్టబడిన యెడల స్వాభావికమైన కొమ్మలను వారు మరి నిశ్చయముగా తమ సొంత ఒలీవ చెట్టును అంటుకట్టబడరా?

**11:17 "అయితే"** 11:12-24లో వున్న వివరణ చూడుము.

☐ **"కొమ్మలు విరిచి వేయబడి"** ఇది అవిశ్వాసులైన, ఇశ్రాయేలీయులను సూచించుచున్నది (వ. 18, 19, "సహజ కొమ్మలు", వ. 21)

☐ **"అడవి ఒలీవ కొమ్మ"** ఇది సువార్తకు స్పందించిన విశ్వాసులైన అన్యులను సూచించుచున్నది.

☐ **"అంటు కట్టబడి"** పౌలు 16వ వచనములో ఆరంభమైన వ్యవసాయ సంబంధమైన ఉదాహరణను కొనసాగించుచున్నాడు. అడవి ఒలీవ కొమ్మ బాగుగా ఉన్న ఒలీవ చెట్టు మధ్యలో అంటు కట్టబడుట ఫలములు అధికముగా కాయుటకు సహాయపడును (వ. 24).

☐ **"ఒలీవ చెట్టు"** ఇది ఇశ్రాయేల రాజ్యమునకు గుర్తు (వ. 24, కీర్త. 52:8, 128:3; యిర్మీ. 11:16; హోషేయ. 14:6). పౌలు యూదులకు, అన్యులను మధ్య ఉన్న సంబంధమును వివరించుటకు ఉపయోగించిన రెండవ పాత నిబంధన ఉదాహరణ.

**11:18 "ఆ కొమ్మలపైన నీవు అతిశయింపకుము"** ఇది 'నెగెటివ్ పార్టికల్'తో కూడిన 'ప్రజంట్ ఇంపెరిటివ్'. దీని భావము ఆరంభించి కొనసాగించుచున్న పనిని ఆపివేయుట. ఈ వచనము, మరియు 13, 20, 25లు రోమా సంఘములో యూదులకు, అన్యులకు మధ్య విభేదమున్నదని తెలియ జేయుచున్నది.

**19:20.** 19వ వచనము మరియొక దూషణమైయున్నది. (ఇది ఒక ఆక్షేపణము). యూదులు ఎందుకు తిరస్కరించబడిరో పౌలు వివరించుచున్నాడు, అన్యులు ఎక్కువగా ప్రేమింపబడుటను బట్టి కాదు, యూదుల అవిశ్వాసము

బట్టి కేవలము దేవుని ప్రేమను బట్టియు, వారి విశ్వాసమును బట్టి మాత్రమే అన్యులు చేర్చబడిరి (ఆది. 3:15). అన్యులు, యూదుల పౌరుషమును బట్టి దేవుని యొద్దకు వచ్చుటకు కారణమైరి.

**11:20.** **ఎన్.ఎ.ఎన్.బి.** **"నీవైతే నీ విశ్వాసమును బట్టి నిలుచున్నావు"**

**ఎన్.కె.జె.వి.** **"మరియు విశ్వాసమును బట్టి నీవు నిలుచున్నావు"**

**ఎన్.ఆర్.ఎన్.వి.** **"కానీ నీవు విశ్వాసము ద్వారా నిలుచున్నావు"**

**టి.ఇ.వి** **"నీవు విశ్వసించియుండినందుననే నీవు నిలిచియున్నావు"**

**జె.బి.** **"నీవు గట్టిగా పట్టుకొనిన యెడల, నీ విశ్వాసమునకు కృతజ్ఞతలు"**

ఇది ఒక 'పర్ఫెక్ట్ యాక్టివ్ ఇండికేటివ్'. ఏమైనప్పటికినీ, ఇది. షరతులతో కూడిన పది వాక్యముల సందర్భములో ఉన్నది. మనము దేవుని ఎదుట నిలబడాలి, మరియు విశ్వాసములో కొనసాగాలి. మనలో విశ్వాసము కొరవడిన యెడల మనము ఆయనతో నిలబడేది కూడ కొరవడుతుంది. రక్షణ అనునది (1) ప్రాథమికమైన విశ్వాసముతో కూడిన స్పంధన (2) విశ్వాసిగా ఉండుట; (3) విశ్వాసములో కొనసాగు ప్రక్రియ; మరియు (4) విశ్వాసిగా మారిపోవుట. వీటిలో ఏదో ఒక దానిపైన మాత్రమే దృష్టిని సారించే వేదాంత క్రమాల విషయంలో జాగ్రత్త కలిగియుండుము.

**10:4లోని ప్రత్యేకాంశము చూడుము.**

☐ **ఎన్.ఎ.ఎన్.బి.** **"గర్వ పడకుము, భయపడుము"**

**ఎన్.కె.జె.వి.** **"గర్వ పడకుము, భయపడుము"**

**ఎన్.ఆర్.ఎన్.వి** **"గర్వాంధుడవు కాక, భయము కలిగియుండుము"**

**టి.ఇ.వి.** **"అయితే దానిని బట్టి గర్వ పడకు, దానికి బదులుగా, భయము కలిగి యుండుము"**

**జె.బి.** **"అది నిన్ను గర్వాందుడుగా చేయక, భయపడువానిగా చేయవలెను"**

ఈ రెండునూ 'ప్రజెంట్ ఇంపెరిటీవ్స్'. మొదటి దానికి 'నెగెటివ్ పార్టికల్' ఉన్నది. సహజంగా దీని భావము ఎప్పుడో ఆరంభమై కొనసాగుచుండిన పనిని ఆపుట. ఇది రోమా సంఘంలోని సమస్యను బయలుపర్చుచున్నది. భయమునకు కారణము 21వ వచనములో చెప్పబడింది.

**11:21 "నిన్ను విచిడిపెట్టడు"** ఇశ్రాయేలు మత భ్రష్టులైరి, గర్వముతో కూడిన అవిశ్వాసము వలన యెహోవాకు దూరస్తులైరి, దేవుని నుండి విడిపోయిరి, ఆలాగుననే స్వనీతిని ఆధారము చేసుకొని, క్రీస్తునందలి విశ్వాసము విడిచిన యెడల సంఘము దేవుని నుండి విడిపోతుంది. ప్రాథమిక విశ్వాసము విశ్వాస జీవితంలో కొనసాగుటకు నడిపించిరి. (మత్త 13:1-23; మార్కు 4:1-12; లూకా. 4-10). గర్వము ప్రతిక్షణము అడ్డగింపబడుతూనే ఉండాలి. మనమేమైయున్నామో అది దేవుని వలనై యున్నాము, మరియు క్రీస్తు నందు విశ్వాసముంచిన వారందరితో కూడ సహోదరులము.

**11:22 "దేవుని అనుగ్రహమును, కాఠిన్యమును"**, పతనమైన మానవాళి విషయంలో దేవుని క్రియలు ఎప్పుడూ నిరర్దకమైనవిగా ఉంటాయి. (యెష. 55:8-11). మన కోరికలకు తగిన ఫలితాలుంటాయి. దేవుని ఎన్నిక మానవుల భాద్యతలను విస్మరించలేదు. ఇశ్రాయేలు రాజ్యమును దేవుడు ఎన్నుకొనుట ఇశ్రాయేలీయుల వ్యక్తిగత రక్షణకు అధికారిక ప్రత్రము కాదు.

☐ **"నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచిన యెడల"** ఇది 'ప్రజంట్ సబ్జెంక్టివ్'తో కూడిన, మూడవ తరగతికి చెందిన షరతులతో కూడిన వాక్యము. ఈ వాక్య నిర్మాణము యొక్క భావమేమనగా విశ్వాసముంచిన అన్యుల ప్రవర్తన షరతులతో కూడినది (రోమా 9వ అధ్యాయములో ఉన్న దేవుని సార్వభౌమత్వము యొక్క బలహీనమైన రెండవ కోణము); మనము మన విశ్వాసమును కాపాడుకొను విషయంలో జాగ్రత్త వహించాలి. (ఫిలి. 2:12-13). ఇది సముదాయముగాను, వ్యక్తిగతముగాను కడవరకు స్థిరత్వాన్ని కలిగి యుండాలి. (గల 6:9; ప్రక. 2:7, 17; 3:6, 13, 22). ఇది బైబిలులోని సముదాయ సంబంధమైన, వ్యక్తిగత సంబంధమైన మర్మము మరియు ఒత్తిడి (సమస్యకు)యై యున్నది. ఇక్కడ వాగ్దానములు, (దేవుని స్వభావము ఆధారంగా) మరియు నిబంధన షరతులు (మానవ స్పంధన ఆధారంగా) ఉన్నవి.

**ప్రత్యేకాంశము చూడుము:**

స్థిరముగా ఉండవలసిన ఆవశ్యకత 8:25.

**11:23** ఈ వచనము 22వ వచనము యొక్క వ్యాకరణము మరియు క్రమాన్ని అనుసరించుచున్నది. యూదులు

మారు మనస్సు పొంది విశ్వాసముంచిన యెడల వారు చేర్చబడుదురు. అన్యులు విశ్వాసమును కోల్పోయిన యెడల వారు తిరస్కరించబడుదురు (వ. 20). ప్రాథమిక విశ్వాసమును కొనసాగు విశ్వాసమును యేసు నందుంచుట చాలా ప్రాముఖ్యము.

### ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం: 11:25-32.

[25]సహోదరులారా, మీ దృష్టికి మీరే బుద్ధిమంతులమని అనుకొనకుండునట్లు ఈ మర్మము మీరు తెలుసుకొనగోరుచున్నాను. అదేమనగా అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగు వరకు ఇశ్రాయేలునకు కఠిన మనస్సు కొంత మట్టుకు కలిగెను. [26, 27]వారు ప్రవేశించునప్పుడు విమోచకుడు సీయోనులో నుండి వచ్చి యాకోబులో నుండి భక్తిహీనతను తొలగించును; నేను వారి పాపములను పరిహరించినపుడు నా వలన వారికి కలుగు నిబంధన ఇదియే అని వ్రాయబడినట్టు ఇశ్రాయేలు జనులందరును రక్షింపబడుదురు. [28]సువార్త విషయమైతే వారు మిమ్మును బట్టి శత్రువులు గాని, యేర్పాటు విషయమైతే పితరులను బట్టి ప్రియులై యున్నారు. [29] ఏలయనగా, దేవుడు తన కృపావరముల విషయములోను, పిలుపు విషయములోను పశ్చాత్తపడడు. [30, 31]మీరు గత కాలమందు దేవునికి అవిధేయులై యుండి, ఇప్పుడు వారి అవిధేయతను బట్టి కరుణింపబడితిరి. అటువలెనే వారి యెడల చూపబడిన కరుణను బట్టి వారును ఇప్పుడు కరుణ పొందు నిమిత్తము, ఇప్పుడు వారు అవిధేయులై యున్నారు. [32]అందరి యెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయ స్థితిలో మూసివేసి బంధించియున్నాడు.

**11:25 "సహోదరులారా మీ దృష్టికి మీరే బుద్ధిమంతులని అనుకొనవద్దు"** ఇది పౌలు యొక్క స్వభావ సిద్ధమైన భాషీయము (1:13; I కొరి. 10:1; 12:1; II కొరి. 1:8; II థెస్స. 4:13). ఇది సాధారణంగా ప్రాముఖ్యమైన సంభాషణను ఆరంభించును. ఇది యేసు ప్రారంభించు ఈ విధమైన "ఆమెన్" వలె పనిచేయును. పౌలు తరచుగా దీనిని ఒక క్రొత్త అంశాన్ని ఆరంభించుటకు సంజ్ఞగా వాడుచూ ఉంటాడు.

| | | |
|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఎ.ఎస్.బి.** | |
| | **ఎన్.ఆర్.ఎస్.వి** | **"మర్మము"** |
| | **టి.ఇ.వి.** | **"రహస్యముగా ఉన్న సత్యము"** |
| | **జె.బి.** | **"దీని కంతటికి సంబంధించిన దాచబడిన తర్కవాద సంబంధమైన విషయం"** |

### ప్రత్యేకాంశము : మర్మము

దేవుడు మానవుల విమోచనను గూర్చి ఆది నుండి ఒకే ఉద్దేశ్యాని కలిగియున్నాడు, పతనానికి పూర్వము కూడా ఇదే ఉద్దేశ్యము కొనసాగింది (ఆది. 3). ఈ ఉద్దేశ్యానికి సంబంధించిన సూచనలు పాత నిబంధన గ్రంథములో బయలు పర్చబడినవి (ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6 మరియు ప్రవర్తల గ్రంథములలోని సార్వత్రిక అభిప్రాయాన్ని వ్యక్తపర్చే వాక్య భాగాలలో కూడ). ఏది ఏమైనప్పటికినీ, చేయవలసిన కార్యముల పట్టిక స్పష్టముగా లేదు. (I కొరి. 2:6-8). యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మల రాకతో బహు స్పష్టమైనది. పౌలు మర్మము అను మాటను విమోచనా ప్రణాళిక మొత్తాన్ని వివరించుటకు ఉపయోగించి యున్నాడు. (I కొరి. 4:1; ఎఫ్ 6:19; కొలో. 4:3; I తిమో. 1:9). ఏది ఏమైనప్పటికినీ పౌలు ఈ మాటను అనేక రకములైన ఆలోచనలతో ఉపయోగించియున్నాడు:

1. అన్యులు చేర్చబడునట్లు ఇశ్రాయేలీయుల హృదయాలను కొంత మట్టుగా కఠినపర్చెను. అన్యులు చేసిన ఈ అభిమోగము అనేక మంది యూదులు యేసును ముందుగా ప్రవచించబడిన క్రీస్తుగా అంగీకరించుటకు యంత్రముగా పనిచేసింది (రోమా. 11:25-32)
2. క్రీస్తు ద్వారా, క్రీస్తులోనికి చేర్చబడిన అనేక మందికి సువార్త తెలియజేయబడింది (రోమా. 16:25-27; కొల. 2:2).
3. రెండవ రాకడలో విశ్వాసుల నూతన శరీరాలు (I కొరి. 15:5-57; I థెస్స. 4:13-18).
4. యేసు క్రీస్తులో సమస్తమును కేంద్రీకరించుట (ఎఫె. 1:8-11)
5. అన్యులు, యూదులు సహవారసులు (ఎఫె. 2:11-3:13).
6. క్రీస్తుకు, సంఘమునకు మధ్య ఉన్న బంధుత్వము యొక్క అన్యోన్యతను వివాహ వ్యవస్థకు సంబంధించి పదముల ద్వారా వివరించాడు. (ఎఫె. 5:22-23).

7. అన్యులు వాగ్దానము పొందిన ప్రజలలో చేర్చబడి, మరియు క్రీస్తును పోలిన వారిని ఉత్పత్తి చేయుట కొరకు అనగా పతనమైన మానవాళిలో చెరిగిపోయిన క్రీస్తు సారూప్యమును తిరిగి తీసుకొని వచ్చుటకు క్రీస్తు ఆత్మ వలన వాగ్దానములో నిలిచిరి. (ఆది. 6:5, 11-13; 8:21; 1:26-27; 5:1; 9:6; కొల.1:26-28)

8. అంత్య దినముల క్రీస్తు విరోధి (I థెస్స 2:1-11).

9. ఆదిమ సంఘము మర్మమును గూర్చి చెప్పిన సారాంశము I తిమో. 3:16 లో చూడగలము.

☐ **"మీ దృష్టికి మీరే బుద్ధిమంతులను కొను విషయంలో జాగ్రత్త పడుట"** రోమా సంఘములో ఉన్న సమస్యకు ఇది మరియొక గుర్తు (వ. 18)

☐ **ఎన్.ఎ.ఎస్.బి. "ఇశ్రాయేలుకు కొంత మట్టుకు కఠిన మనసు కలిగెను"**

**ఎన్.కె.జె.వి "ఇశ్రాయేలుకు కఠినర మనస్సు కొంతమట్టుకు కలిగెను"**

**ఎన్.ఆర్.ఎస్.వి "కఠిన మనస్సు కొంత మంది ఇశ్రాయేలీయులకు కలిగెను"**

**టి.ఇ.వి. "ఇశ్రాయేలీయు మొండితనము శాశ్వతము కాదు"**

జె.బి. "ఇశ్రాయేలీయులలోని ఒక భాగము గ్రుడ్డిదై యున్నది".

ఈ మాటలు 11వ అధ్యాయమంతటికి సంబంధించి యున్నవి. అక్కడ విశ్వసించిన యూదులు తప్పక కొందరైనను ఉండియుందురు, ఉండబోవుచున్నారు. యూదులు యేసుని తిరస్కరించుట వల్ల దేవుడు వారిలో కనుగొనిన కొద్దిపాటి గ్రుడ్డితనము మానవుల విమోచనార్ధమైన దేవుని ప్రణాళికకు సరిపోయింది. (వ.8-10) దేవుడు రక్షణను అందరికీ వాగ్దానం చేసారు. (ఆది. 3:15). అందరినీ రక్షణతో సమీపించుటకు అబ్రహామును ఎన్నుకొని యున్నాడు. అందరినీ శిక్షించుటకు ఇశ్రాయేలును ఎన్నుకొన్నారు (ఆది.5:15) (నిర్గ. 19:5-6). ఇశ్రాయేలియులు వారి గర్వమును బట్టియు, అపనమ్మకత్వమును, బట్టియు, మరియు అవిశ్వాసమును బట్టియు వారి కర్తవ్యము నెరవేర్పులో తప్పిపోయారు. ఇశ్రాయేలీయులకు అనుగ్రహించు ఆశీర్వాదముల ద్వారా అన్యప్రజలను చేరాలని కోరుకొన్నాడు (ద్వితి. 27-29) చూడుము). ఇశ్రాయేలీయులు ఒడంబడికను నిలుపుకొనలేకపోయారు గనుక దేవుని అనిత్యమైన న్యాయతీర్పు దానిమీదికి వచ్చింది. ఇప్పుడు దేవుడు ఆ న్యాయ తీర్పును తీసుకొని దానినుపయోగించి తన అనాది సంకల్పమైన విశ్వాసము ద్వారా మనవాళిని రక్షించు కార్యమును సఫలము చేసెను. (వ. 30-31; యెహే.36:22-38).

☐ **"అన్యజనుల ప్రవేశము సంపూర్ణమగువరకు"** ఇదే విధమైన పదము (ప్లీరోమా) యూదులకు 12వచనంలో వాడబడింది. ఈ రెండు వచనములును దేవుడు ముందుగా యెఱిగి యుండుటను గూర్చియు దేవుని ఎన్నికను గూర్చియు చెప్పుచున్నవి. "వరకు" అను మాట అన్యరాజ్యముల కాలము యొక్క అంతమును గూర్చి మాటలాడుచున్నది. (లూకా. 21:24).

**11:26 "ఇశ్రాయేలీయులందరును రక్షింపబడుదురు"** దీనిని రెండు రకములుగా వ్యాఖ్యానించవచ్చును. (1) ఇది ఇశ్రాయేలీయుల రాజ్యమును సూచించుచున్నది. - ఇది యూదులందరినీ సూచించుట లేదు గానీ వారి చరిత్రలో ఒక సమయాన్ని సూచించుచున్నది. (2) ఇది ఒక విధంగా ఆత్మ సంబంధముగా ఇశ్రాయేలీయులైన వారిని, సంఘమును సూచిస్తుంది. పౌలు ఈ తలంపును రోమా. 2:28-29; గల 6:16; 1 పే.2:5,9; ప్రక.1:6లో ఉపయోగించాడు. 12వ వచనంలోని ఇశ్రాయేలీయులందరు, మరియు 25వ వచనంలోని అన్యులందరు అనుమాటల సమాంతరమైన సంబందమును కలిగి ఉన్నాము. దేవుని ఎన్నిక దృష్టిలో అందరూ అనగా ప్రతి ఒక్కరు అని భావము కాదు. ఒలీవ చెట్టు గూర్చిన వాగ్దానము ఒక రోజున నెరవేరుతుంది.

కొందరు వాఖ్యాన కర్తలు ఇది కేవలము ఇశ్రాయేలు రాజ్యమును మాత్రమే సూచించుచున్నదని తలంచిరి. ఎందుకనగా (1) 9-11 అధ్యాయములోని సందర్భము (2)వ. 26-27లలోని పాత నిబంధన ఉదాహరణలు మరియు (3) వ.28లో ఉన్న స్పష్టమైన మాటలు. అబ్రహాము యొక్క శరీర సంబంధమైన సంతానము నిమిత్తమైన ప్రేమ, దానిని రక్షింపవలెనను కోరిక ఇంకను దేవుడు కలిగియున్నాడు! విశ్వాసము ద్వారా వారు దేవుని వద్దకు రావలెను (జెక్. 12:10).

ఈ పాఠ్య భాగము నుండి లేదా మరి ఏదేని పాఠ్యభాగము నుండి హృదయమును కఠిన పర్చుకొనిన యూదులు చివరి పర్యాయముగా మారు మనస్సు పొందుటకు ఇవ్వబడిన అవకాశమును సద్వినియోగపర్చుకొందురో అనునది ప్రశ్న? అమెరికా దేశస్తుల వలె వ్యక్తిగతమైన ప్రశ్నలడుగుటకు స్వాభావికముగా సిద్ధమే అయితే బైబిలు సార్వజనీన ప్రశ్నలమీద దృష్టిపెడుతుంది. ఈ ప్రశ్నవలె ప్రతీప్రశ్న దేవునికే విడిచి పెట్టవలెను. ఆయన ప్రేమించుచ్చు తన సృష్టి

విషయంలో ఆయన న్యాయవంతుడు.

- **"వ్రాయబడినట్లు"** ఇది సెప్టుజింటులోని రెండు ఉదాహరణలను యెష.59:20-21 (వ.26) మరియు 27:9 (వ.27)ను సూచిస్తుంది. రక్షణను గూర్చిన శాస్త్రమేమనగా మెస్సీయ్య అనబడిన యేసు నందలి విశ్వాసము ద్వారా మాత్రమే. ఇక్కడ "ప్లాన్" బి కి స్థానము లేదు కేవలము ప్లాన్ "ఎ" మాత్రమే. రక్షింపబడుటకు ఇక్కడ ఒకే ఒక్క మార్గము కలదు (యోహాను. 10:7-18; 11:25-29; 14:6).

**11:27**, వ.27లో ఉదాహరింపబడిన యెష.27:9 ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చుటను, సంప్రదాయంగా తరతరాలుగా విరోధులైన అన్యులను ఆహ్వానించుటతో సహా ఇశ్రాయేలీయులు వాగ్దాన భూమిలో చేరుటను ఐక్యపర్చింది. (వ. 1-11) (వ. 12-13). ఇశ్రాయేలీయులు తిరిగి వచ్చుట సాధ్యమైన యెడల వెయ్యేండ్ల పరిపాలన ఈ ప్రవచనాన్ని నెరవేర్చుతుంది. ఒకవేళ ఇది ఉపమానార్ధమైన యెడల దేవుని మెస్సీయ్య నందు విశ్వాసముంచుట ద్వారా యూదులను సమకూర్చే సువార్త రహస్యము, నూతన నిబంధనయే గురియగుచున్నది. (ఎఫ్. 2:11-3:13). ఇది తీర్మానించుట అసాధ్యము. కొన్ని పాత నిబంధన ప్రవచనాలు క్రొత్త నిబంధన సంఘానికి సరిపడుచున్నవి. మానవులు నమ్మకస్తులు కాకపోయినప్పటికినీ దేవుడు తన వాగ్ధానముల పట్ల ఆయన నమ్మదగినవాడు (యెహె. 36:22-36).

**11:28.** ఈ వచనం ఎన్నికను గూర్చిన జంట ఆలోచనలను జ్ఞాపకం చేస్తుంది (1) పాత నిబంధన గ్రంథము ఎన్నిక అనునది సేవ చేయుట కొఱకు. దేవుడు మానవులను మానవాళి విమోచనార్ధమై ఆయుదములుగా నియమించుకొన్నాడు. (2) క్రొత్త నిబంధన గ్రంథములో ఎన్నిక అనునది సువార్తకును, నిత్యరక్షణకును ముడిపడి ఉన్నది. దేవుని స్వరూపము నిర్మింపబడిన మానవాళి యొక్క రక్షణయే నిత్యము గురియై యున్నది. (ఆది. 3:15).

దేవుడు తన వాగ్దానాల విషయంలో నమ్మకస్తుడు. ఇది పాత నిబంధన విశ్వాసుల విషయంలోను, క్రొత్త నిబంధన పరిశుద్ధుల విషయంలోను సత్యమై యున్నది. దీనికి మూలము దేవుని నమ్మకత్వము, మానవుల నమ్మకత్వము కాదు, దేవుని కృప, మనుష్యుల పనితనము కాదు. ఎన్నిక ఆశీర్వాదములు పొందుటకు ఎడబాపుటకు కాదు.

- **"పితరులను బట్టి ప్రియులైయున్నారు"**. ఇది నిర్గ. 20:5-6 మరియు ద్వితి. 5:9-10 మరియు 7:9లో ప్రస్తావించబడిన ఆశీర్వాదము. ముందటి తరముల వారి విశ్వాసము వలన కుటుంబములు ఆశీర్వాదములు పొందుచున్నవి. ఇశ్రాయేలీయులు ఆశీర్వదింపబడిరి ఎందుకనగా పితరుల విశ్వాసము (ద్వితి. 4:37; 7:8: 10:15) యూదా గోత్రములో నుండి మెస్సయ్య వచ్చుననునది దావీదుకు ఇవ్వబడిన వాగ్దానము (2. సమూ 7 చూడుము). అయినప్పటికీ విశ్వాసముంచినప్పటికినీ వారు ధర్మశాస్త్రమును పరిపూర్ణముగా వెంబడించలేదను విషయం చెప్పబడవలెను. (యెహెజ్కేలు 36:22-36). విశ్వాసము - వ్యక్తిగత విశ్వాసము, కుటుంబ విశ్వాసము, కానీ సంపూర్ణ విశ్వాసము కాదు - దేవునికి అంగీకారమైనది మరియు కుటుంబముల ద్వారా బలముగా వ్యాపించింది. (1కొరి. 7: 8-16).

| | |
|---|---|
| **11:29, ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి. ఎన్.ఆర్.ఎస్.వి.** | **"దేవుడు తన కృపా వరముల విషయంలోను, పిలుపు విషయంలోను పశ్చాత్తాపపడడు.** |
| **టి.ఇ.వి.** | **"దేవుడు తాను ఎన్నుకొనిన విషయంలోను, ఆశీర్వదించు విషయంలోను తన మనసును మార్చుకొనడు"** |
| **జె.బి.** | **"దేవుడు ఎన్నడునూ తానిచ్చిన కృపా వరములు తీసుకొనడు, తన పిలుపు విషయంలో పశ్చాత్తాపబడడు".** |

ఇది వ్యక్తిగతంగా ఇవ్వబడిన ఆత్మీయ వరములను సూచించుట లేదు (1కొరి. 12), కానీ దేవుని వాగ్దానములు, రక్షణ, పాత నిబంధన మరియు క్రొత్త నిబధనను సూచించుచున్నది. ఎన్నిక అనునది చాలా బలమైంది. దేవుని నమ్మకత్వము ఇశ్రాయేలీయుల నిరీక్షణయైయున్నది. (మలాకి. 3:6) చూడుము)! 11:30-32. ఈ వచనాలు దేవుని ప్రణాళికల, ఉద్దేశ్యముల సారాంశము (1) అవి ఎప్పుడూ ఆయన దయ మీద ఆధారపడి యున్నవి, (9:15-16లో వున్న సూచన చూడుము) నిరంకుశమైన నిర్ణయాలపై ఆధారపడియుండలేదు. ఈ సందర్భములో నాలుగు పర్యాయాలు "దయ" అనుమాట వాడబడినది. (9:15, 16, 18, 23). (2) దేవుడు మానవులందరికీ న్యాయ తీర్పు చేశాడు. యూదులు, అన్యులు అందరునూ పాపులే. (3:9, 19, 23; 5:11) (3) దేవుడు మానవాళి యొక్క అవసరతను, అసమర్ధతను మానవాళికంతటికీ దయ చూపించుటకు అవకాశంగా ఉపయోగించుకొన్నాడు. (వ.22). మరలా ఈ సందర్భంలో "అందరూ" అనుమాట వ.12 మరియు 25-26ల వెలుగులో చూడాలి. వ్యక్తిగతంగా అందరూ దేవుని ఉచిత కృపను పొందుకోలేదు, కానీ అందరూ విమోచన కార్యములో చేర్చబడిరి. (5:12-21; యోహా. 3:16). ఓ,

దేవుడా, ఆలాగుననే జరుగును గాక !!!

**11:30 మరియు 31 "అయితే ఇప్పుడు"** ఇది ఇశ్రాయేలు రాజ్యము క్రీస్తు నందు విశ్వాసముంచుట ద్వారా ఆత్మ సంబంధమైన మారు మనస్సు పొందుటను సూచిస్తుంది. దేవుని కృప అన్యుల అవిశ్వాసము దాటి వచ్చినట్లు యూదుల "అవిశ్వాసమును" జయించింది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 11:33-36.**

33. ఆహా, దేవుని బుద్ధి జ్ఞానముల బాహుళ్యము ఎంత గంభీరము; ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు. 34. ప్రభువు మనసును తెలుసుకొనిన వాడెవడు, ఆయనకు ఆలోచన కర్తయైన వాడెవడు? 35. లేదా తిరిగి తీసుకొనునట్లు ముందుగా ఆయనకిచ్చిన వాడెవడు? 36ఆయన మూలమునను ఆయన ద్వారాను ఆయన నిమిత్తమును సమస్తమును కలిగి యున్నది. యుగ యుగముల వరకు ఆయనకు మహిమ కలుగును గాక, ఆమెన్.

**11:33-36.** ఇది పౌలు అప్రయత్నముగా చేసిన అద్భుతమైన స్తుతి. పౌలు దేవుని మార్గముల వలన బలవంతము చేయబడెను: ఒడంబడిక యొక్క నమ్మదగిన స్థితి, ఒడంబడికలో ఇతరులు చేర్చబడుట, ఒడంబడిక ముగింపు.

**11:33 "గంభీరము"** ఇది పౌలుకు ప్రియమైన బాషీయము (2:4; 9:23; 10:12; 11:12, 33; ఎఫే. 1:7, 8:2:7; 3:8, 16; ఫిలి. 4:19; కొలో 1:27) సువార్తను గూర్చిన దాహము మరియు మానవాళి యొక్క నిరీక్షణ దేవుని స్వభావము మరియు ప్రణాళిక యొక్క దయా సమృద్ధి (యెష. 55:1-7).

- **"ఆయన తీర్పులు శోధింపనెంతో అశక్యములు; ఆయన మార్గములెంతో అగమ్యములు".** ఇది అధ్యాయము 9-11లో వున్న విరుద్ధమైన సత్యములకు సరియైన స్తుతి (యెష. 55:8-11).

11:34: దేవుడు తన ప్రజలను చెఱ నుండి విడిపించుట ద్వారా వెనుకకు తీసుకొని వచ్చిన విషయం ప్రస్తావించబడిన యెష. 40:13-14 (సెప్టుజింటు) భాగము నుండి తీసుకొనబడిన ఉదాహరణ. 1 కొరి. 2:16 ఇదే వాక్యభాగాన్ని ఉదహరిస్తున్నాడు. అయితే అక్కడ యేసుకు "ప్రభువు" అను బిరుదును ఆపాదించుచున్నాడు.

11:35 ఇది యోబు గ్రంథము 35:7 లేదా 41:11 నుండి ఉపయోగించిన సందర్భానికి సరిపడని ఉదాహరణ.

11:36 "ఆయన మూలమునను, ఆయన ద్వారాను, ఆయన నిమిత్తమును సమస్తమును కలిగియున్నవి". ఈ వాక్యములో ఈ సందర్భములో తండ్రియైన దేవుని సూచించుచున్నది (1 కొరి. 11:12) అయితే ఇవి కుమారుడైన దేవుని సూచించే క్రొత్త నిబంధన వాక్యాలకు సమానమైనవిగా ఉన్నవి. (1 కొరి. 8:6; కొలో. 1:16; హెబ్రీ 2:10). సమస్తమును దేవుని నుండి కలుగును, తిరిగి దేవుని వద్దకు చేరునని పౌలు రూఢీపర్చుచున్నాడు.

- **"యుగయుగముల వరకు ఆయనకు మహిమ కలుగునుగాక"** ఇది క్రొత్త నిబంధన గ్రంథములో దేవుని ఆశీర్వాదములు ఆపాదించు విధానము. (1) ఇది కొన్ని సందర్భములలో తండ్రిని (16:27; ఎఫ్. 3:21; ఫిలి. 4:20; 1పేతు. 4:11; 5:11; యూదా 25; ప్రక. 5:13; 7:12) మరియు (2) కొన్ని సందర్భాలలో కుమారుని (1తిమో. 1:17; 2 తిమో. 4:18; 2. పేతు. 3:18; ప్రక. 1:16) సూచించుచున్నది. పూర్తి వివరణ 3:23లో చూడుము.

- **"ఆమేన్"** 1:25లో ప్రత్యేకాంశము చూడుము.

**చర్చింపదగిన ప్రశ్నలు:**

ఇది అధ్యాయన మార్గదర్శక వాఖ్యానము. దీని భావము మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి యున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, మరియు పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ప్రముఖులు. మిమ్మును విమర్శించే అవకాశము ఇతరులకివ్వకూడదు.

చర్చించుకొను ప్రశ్నలు పుస్తకములో ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు సహాయపడుట కొరకు ఇవ్వబడినది. ఇవి మీకు ఆలోచనలు ఇచ్చుటకే గానీ ఇవే ఆలోచనలు కావు.

1. దేవుని రక్షణ మార్గాన్ని ఇశ్రాయేలీయులు ఎలా పోగొట్టుకొన్నారు.
2. దేవుడు ఇశ్రాయేలీయులను తిరస్కరించలేదు అని నిరూపించుటకు పౌలు ఇచ్చు రెండు కారణాలేమిటి?
3. దేవుడు యూదుల హృదయాలను ఎందుకు కఠిన పరిచాడు? ఎలా?
4. యూదాలో "శేషము" అను తలంపుకు భావమేమి? (వ. 2-5)
5. క్రొత్త నిబంధన గ్రంథములోని పదము "రహస్యము"ను వివరింపుము.
6. 11:26 భావమేమైయున్నది? ఎందుకు? అది ఏ విధంగా 9:6తో సంబంధాన్ని కలిగియున్నది.
7. అన్యులలో నుండి వచ్చిన విశ్వాసులకు పౌలు ఏ హెచ్చరిక ఇచ్చి యున్నాడు. (వ. 17-24)?

**రోమీయులకు వ్రాసిన పత్రిక 12**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.[4]** | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| క్రీస్తులో నూతన జీవితము | దేవునికి సజీవమైన బలులు | పవిత్రీకరింపబడిన జీవితము | దేవుని సేవలో జీవితము | ఆత్మీయ ఆరాధన |
| 12: 1-2 | 12: 1-8 | 12:1-2 | 12:1-2 | 12:1-2 |
| | | | | వినయము, దాతృత్వము |
| 12:3-8 | | 12:3-8 | 12:3-8 | 12:3-8 |
| క్రైస్తవ జీవిత నియమాలు | క్రైస్తవునిగా ప్రవర్తించు | భోదనలు | | విరోదులతో సహా అందరికీ సహాయము |
| 12:9-21 | 12:9-21 | 12:9-13 | 12:9-13 | 12:9-13 |
| | | 12:14-21 | 12:14-16 | 12:14-21 |
| | | | 12:17-21 | |

పఠనా చక్రము మూడు (పే. viii చూడుము).

పేరాగ్రాఫ్ పరిదిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ వ్యక్తిగత తర్జుమాకు మీరే భాధ్య0యలు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగి యున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు మరియు పరిశుద్ధాత్మ ఈ తర్జుమాలో ముఖ్యులు. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశం ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నములో అధ్యాయమును చదువుము. విషయాలను గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలలో పోల్చి చూడుము. పేరాగ్రాఫ్ విభాగాలుగా చేయుట ప్రేరేపింపబడినది కాదు, గానీ తర్జుమాకు కేంద్రముగా ఉన్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారము. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

ఎ. రోమా పత్రికలో ఆచరణీయ భాగమును ఇది ప్రారంభించును (రోమా 12:1-15:13). పౌలు పత్రికలు ఎక్కువగా సందర్భానుసారమైన పత్రములు అందుచేత అవి సిద్ధాంత పూర్వక మరియు అన్వయ భాగములను రెండింటిని కలిగి యుండును. ఒక స్థానిక సమస్యను లేక వివాదమును సూచిస్తూ పౌలు వ్రాసెను. రోమా 1-8 ఒక అద్భుతమైన సిద్ధాంత సంక్షిప్తత కనుక దాని నైతిక మరియు ఆచరణ భాగము సమముగా శక్తివంతమైనది.

బి. దేవునిది జీవితానికి అన్వయించుకొనుటకు ఉపయోగపడని వేదాంతము కాదు. (మత్తయి 7:24-27 యోహా 13:17; రోమా 2:13; యాకోబు 1:22, 25; 2:14-26) యేసు నందు విశ్వాసముంచుట ద్వారా దేవుని కృప వలన కలుగు ఉచిత రక్షణను పౌలు స్పష్టంగా బోధిస్తున్నాడు. కాని ఈ ఉచిత వరం మన జీవితాలను సమూలంగా మార్చునను భావమిస్తుంది. రక్షణ ఉచిత మైంది కాని క్రీస్తు ప్రాథమిక స్వారూపతను అనుసరించాలి.

సి. పూర్తి ఆచరణీయ భాగమునకు1-2 వచనాలు ఒక పరిచయాన్ని రూపొందించుచున్నవి. ఇది ఆత్మ నడిపించు జీవితానికి ఒక ఆధారం (అనగా 8వ అధ్యాయము)

డి. 3-8 వచనాలు ఆత్మీయ వరమివ్వబడుటను చర్చిస్తున్నాయి. క్రీస్తునొద్దకు పూర్తిగా నడిపింపబడుట దేవుని (ద్వితియో 6:4-5 మత్తయి 22:37) మరియు ఇతరుల కొరకు(లేవి 19:18 మత్తయి 19:19) పరిచర్యలో కన్పించును. ఈ వరములు క్రీస్తులో మన ఐక్యతను వివిధ రకముల వరములివ్వబడుటను నొక్కి చెప్పుచున్నవి (ఎఫె 4:1-10). విశ్వాసులు తప్పక ఐక్యత కొరకు పాటుపడాలి. మనము ఒకరికొకరం పరిచర్య చేసుకొనుటకు దేవుని చేత సంసిద్ధం చేయబడ్డాము (I కొరిం 12:7,11, ఎఫె 4:11-13).

**పదము మరియు వాక్యముల అధ్యాయనము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం:12-1-2)**

**1"కాబట్టి సహోదరులారా, పరిశుద్ధమును దేవునికి అనుకూలమునైన సజీవ యాగముగా శరీరములను ఆయనకు సమర్పించుకొనుడని దేవుని వాత్సల్యమును బట్టి మిమ్ములను బతిమాలు కొనుచున్నాను. ఇట్టి సేవ మీకు యుక్త మైనది. 2 మీరు ఈ లోక మర్యాదను అనుసరింపక ఉత్తమమును అనుకూలమును సంపూర్ణమునై యున్న దేవుని చిత్తమేదో పరీక్షించి తెలిసికొనునట్లు మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరము పొందుడి."**

☐ **"కాబట్టి"** రోమా పత్రికలోని సువార్త సత్యములను గూర్చిన పౌలు ప్రదర్శనలో సూచన ప్రాయమైన మార్పుకలిగించు అంశముల కొరకు అతడు ఈ పదమును వాడెను. 5:1 లో "విశ్వాసము చేత నీతి మంతులుగా తీర్చబడుట" గా సంక్షిప్త పరచబడెను. 8:1 లో పరిశుద్ధత అని పిలువబడుతున్న పాపం పట్ల విశ్వాసుల సంబంధం సంక్షిప్త పరచబడెను. మరియు 12:1 లో విశ్వాసుల అనుదిన జీవితంలో నీతి మరియు పరిశుద్ధతల బహిరంగ ఆచరణ స్థితికి సంబంధించింది.

**12:1**

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | **" నేను మిమ్ముగు వేడుకొనుచున్నాను"** |
| **ఎన్.కె.జె.వి.** | **"నేను మిమ్మును బతిమాలు కొనుచున్నాను"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి.** | **"నేను మీకు విన్నపము చేయుచున్నాను"** |
| **జె.బి.** | **"నేను మిమ్మును అడుగుచున్నాను"** |

ఈ పద సముదాయము కట్టుబాటును మరియు క్లిష్టమైనదియునై యున్నది. ఇది సరియైన జీవనానికి ఒక పిలుపు. పౌలు ఈ పదమును తరుచుగా వుపయోగించాడు (12:1,15:30,16:17,I కొరిం1:10,4:16,16:15,II కొరిం 2:8, 5:20, 6:1, 10:1, 12:8, ఎఫెసీ 4:1, ఫిలిప్పీ 4:2, I థెస్స 4:10, I తిమో 1:3, ఫిలె 9-10వ).

☐ **"సహోదరులారా"** ఒక క్రొత్త అంశమును పరిచయం చేయుటకు పౌలు ఈ పదమును తరుచుగా వుపయోగిస్తున్నాడు.

☐ **"దేవుని వాత్సల్యమును బట్టి"** సెప్టుజింటు లో ఇది దేవుని కనికర స్వభావమును వివరిస్తుంది (నిర్గమ 34:6) ఇక్కడ 1-11 అధ్యాయాల సిద్ధాంత క్రమాభివృద్ధిని ఇది సూచిస్తుంది. పతనమైన మానవాళితో వ్యవహరించుటలో దేవుని వాత్సల్యము" పై రోమా పత్రికలో ఒక స్పష్టమైన ఒక్కానింపు వుంది (9:15,16,18,23,11:30,31,32,12:8,15:9). దేవుని కృప మరియు వాత్సల్యతము ఉచితంగా అనుగ్రహింపబడెను గనుక మెప్పును బట్టి గాక కృతజ్ఞతా భావంతో విశ్వాసులు దైవిక జీవితాలను జీవించాలి (ఎఫెసీ 1:4,2:10,2:8-9).

☐ **"సమర్పించుకొనుడి"** ఇది ఒక 'ఆవోరిస్ట్' సూచికమైయుంది ఈ సందర్భంలో వాడబడిన అనేక త్యాగపూరిత పదాలలో ఒకటి. సమర్పణ వ.1. పరిశుద్ధత 1వ అనుకూలము వ.1 ఇదే అంశము 6:13,16,19లో చెప్పబడెను. మనుష్యులు వారిని దేవునికి లేక సాతానుకు సమర్పించుకొనును. క్రీస్తు సిలువలో మరణమగు వరకు దేవుని చిత్తమును జరిగించుటకు తనను తాను సమర్పిచుకొనునట్లు, ఆయన అనుచరులు ఆయన స్వార్ధ రహిత జీవనాన్ని ఇచ్ఛయించాలి (II కొరిం 5:14-15, గలతి 2:20, I యోహా 3:16).

☐ **"మీ శరీరములను"** మాంస శరీరము చెడ్డదను గ్రీకు తత్వశాస్త్రమునకు క్రైస్తవ్యం చాలా వ్యత్యాసమైంది. అది శోధనకు యుద్ధ రంగము కాని నైతికంగా తటస్థమైంది. "శరీరము" అను పదము వ.2 లోని "మనస్సు"కు సమానంగా కన్పిస్తుంది. విశ్వాసులు వారు గతంలో పాపంకు సమర్పించుకొనినట్లు (రోమా 6) వారి పూర్తి జీవితాన్ని దేవునికి సమర్పించుకోవాలి (ద్వితియో 6:5,I కొరిం 6:20).

☐ **"సజీవమైన"** యూదుల లేక అన్య దేవాలయ మృత్య బలుల నుండి ఇది ప్రాధమికంగా వ్యతిరేకమైంది. (6:13, గలతీ 2:20). ఇది కఠోర నియమము (మత వుద్దేశాల కొరకు మాంస శరీరము కఠినంగా వ్యవహరించుట) నుండి విభేదించబడవలసివుంది. ఇది శరీరం యొక్క ఒంటరి తనం, శిక్ష లేక సమర్ధించబడిన బ్రహ్మచ్చర్యము కాదు కాని ఒక సేవా మరియు క్రీస్తు పోలిన ప్రేమ యొక్క ఉత్సాహ జీవితమైవుంది.

☐ **"పరిశుద్ధమైన బలి"** పరిశుద్ధము అను పదము "దేవుని సేవ కొరకు ప్రత్యేకించుటయను అర్ధమిచ్చును. ఈ సందర్భంలో ఈ పదము దృష్టి కేంద్రము దేవుని ఉద్దేశ్యముల కొరకు ఆయన చేత వాడబడుటకు విశ్వాసుల సమర్పణ మరియు అందుబాటులో ఉండుటయై యున్నది.

**ప్రత్యేక అంశం: పరిశుద్ధత**

1. పాత నిబంధన ఉపయోగించు విధానము

ఎ. ఆ పదము (కాదోష్) యొక్క మాటల ఉత్పత్తి శాస్త్రం అనిశ్చయము, బహుశా కానాను ఉత్పత్తియైయుంటుంది. ఆ భాగము యొక్క మూలార్థము (అనగా కె.డి) " విభజించుటకు " అనునది స్పష్టమైనది. " దేవుని ఉపయోగము కొరకు వేరుచేయబడుట (కానానీయ సంస్కృతి నుండి, ద్వితీయో 7:6, 14:2,21, 26:19)" అను ప్రసిద్ధ నిర్వచనం మూలమైనది.

బి. ఇది సాంస్కృతిక విషయాలను, ప్రదేశాలను, సమయములను మరియు వ్యక్తులను సూచిస్తుంది. ఇది ఆది కాండములో ఉపయోగించబడలేదు. కాని నిర్గమకాండము, లేవీకాండము మరియు ద్వితీయోపదేశకాండములో సాధారణమాయెను.

సి. ముందుగా తెలపబడు వ్యక్తిగత భాగం ప్రవచన కావ్యాలలో ప్రత్యేకించి యెషయా మరియు హోషేయలలో నొక్కి చెప్పబడలేదు కాని ముందు భాగాన్న వచ్చెను. ఇది దేవుని ప్రాముఖ్యతకు హోదా కల్పించుటకు ఒక విధానమాయెను. (యెషయా 6:3), దేవుడు పరిశుద్ధుడు ఆయన నామము ఆయన వ్యక్తిత్వము పరిశుద్ధమైనదని చూపిస్తుంది. అవసరతలో వున్న లోకానికి ఆయన వ్యక్తిత్వాన్ని ప్రత్యక్ష పరుచు ఆయన ప్రజలు పరిశుద్ధులు (విశ్వాసంగా నిబంధనకు వారు లోబడితే)

డి. నిబంధన, న్యాయము మరియు ప్రాముఖ్య వ్యక్తిత్వాల వేదాంత అంశాలనుండి దేవుని దయ మరియు ప్రేమలు విడదీయరానివి. అపరిశుద్ధమైన, పతనమైన, తిరుగుబాటుకు మానవాళి పట్ల దేవునికి సందిగ్ధత వుంది. రాబర్ట్ బి.గర్డిల్ స్టోన్, సినానిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్టమెంట్, పేజి 112-113 లో దేవుడు దయామయుడు మరియు దేవుడు పరిశుద్ధుడు మధ్య ఒక ఆసక్తికరమైన సంబంధమై యున్నది.

II. **క్రొత్తనిబంధన**

ఎ. క్రొత్త నిబంధన గ్రంధకర్తలు హీబ్రూ ఆలోచనపరులు (లూకా తప్ప), కాని వారు కోయినే గ్రీకు (అనగా సెప్టాజెంట్) చేత ప్రభావితం చేయబడిరి. వారి పదజాలమును ఆధీన పరుచుకొనునది పాత నిబంధన యొక్క గ్రీకు తర్జమా అయి వున్నది , కాని శాస్త్రీయ గ్రీకు సాహిత్యము, ఆలోచన, లేక మతము కాదు.

బి. యేసు దేవుని వాడును, దేవుని వంటి వాడును గనుక ఆయన పరిశుద్ధుడు (లూకా 1:35: 4:34: అపొ.కా. 3:14; 4:27,30) ఆయన పరిశుద్ధుడును నీతిమంతుడై యున్నాడు (అపొ.కా 3:14, 22:14). యేసు పాపరహితుడు గనుక ఆయన పరిశుద్ధుడు (యోహాను 8:46, II కొరిం 5:21, హెబ్రీ 4:15, 7:26, I పేతురు 1:19, 2:22, I యోహాను 3:5).

సి. దేవుడు పరిశుద్ధుడు గనుక ఆయన పిల్లలును పరిశుద్ధులై యుండాలి (లేవి 11:44-45,19:2, 20:7,26: మత్త 5:48: I పేతు 1:16) యేసు పరిశుద్ధుడు గనుక ఆయన అనుచరులు పరిశుద్ధులై యుండాలి (రోమా 8:28:29: II కొరిం 3:18, గలతీ 4:19, ఎఫే. 1:4, I థెస్స 3:13,4:3, I పేతు 1:15) క్రీస్తు సారూప్యము లోనికి సేవ చేయుటకు క్రైస్తవులు రక్షింపబడిరి.

దేవునికి అనుకూలమునైన పాత నిబంధనలో సరియైన ఒక బలిని ఇది సూచిస్తుంది.(2వ)."నిందారహితం " అను అంశాన్నికి ఇది సమమైంది. ఇది ప్రజలను సూచించుటకు వాడబడింది (ఆది 6.9, 17:1, ద్వితి 18:13: యోబు 1:1).

**ఎన్.ఎ.ఎస్.బి. "మీ ఆత్మీయ ఆరాధన యొక్క సేవయైయుంది."**

**ఎన్.కె.జె.వి. "ఇట్టి సేవ మీకు యుక్త మైనది "**

**ఎన్.ఆర్.ఎస్.వి. "మీ ఆత్మీయ ఆరాధనైయుంది"**

**టి.ఇ.వి. "నీవర్పించవలసిన నిజమైన ఆరాధానది"**

**జె.బి. " ఆలోచపరుల వలె యుక్తముగా నుండి "**

ఈ (లోగికోస్) పదము 'లోగిజోమయ్' నుండి తీసికొనబడెను. దాని అర్థం "హేతుబద్ధమైన" (మార్కు 11:31; I కొరిం 13:11; ఫిలిప్పీ 4:8). ఈ సందర్భంలో అది హేతుబద్ధమైన లేక కారణమైన అను అర్థములనిచ్చును. కాని ఆ పదము I పేతు 2:2లో "ఆత్మీయ" విధానంలో కూడా దీన్ని వాడబడిన భావము ఏమనగా మరణమునకు ప్రతికూలంగా ఒక నిజమైన జ్ఞానయుక్త బలిగా లేక మృత్య-జంతు బలి యొక్క మత బలి. ఆయన పట్ల ప్రేమతో మరియు సేవతో మన జీవితాలను దేవుడు కోరుకొనుచున్నాడు కాని అనుదిన జీవితాన్ని ప్రభావితం చేయలేని ఆచార విధానాలను కాదు.

**12:2 "మర్యాదను అనుసరింపక"** ఇది నెగటివ్ పార్టికల్తో ఒక వర్తమాన కర్మణి విధ్ధివాచకమై యుంది (లేక సంపూర్ణ మధ్యమం) ఇప్పటికే కొనసాగుతున్న ఒక పనిని ఆపుట అను అర్థమిస్తుంది. ఫిలిప్పీ 2:6-8లోని మార్పునొందుచున్న వెలుపటి రూపానికి (స్కెమా, 2:8) మరియు మార్పులేని అంతర్గత సారానికి(మోర్ఫి 2:6) మధ్య విభేధమునట్లు 2వ వచనానికి యుండెను. ఇంకను వారు శారీరక భాగమునై యున్నటువంటి మారుచున్న, పతనమైన లోక పద్ధతి (తిరుగుబాటు ప్రాచీన యుగము)వలె వుండవద్దని విశ్వాసులకు హెచ్చరింపబడెను, కాని క్రీస్తు స్వారూపంలోనికి మౌలికంగా మారాలి

(ఆత్మయొక్క నూతన యుగం).

☐ **"ఈలోకమునకు"** ఇది వాస్తవంగా "యుగం"అను పదం. యేసు రెండు యుగాలను చూచెను (మత్త 12:32; మార్కు10:30; లూకా 20:34-35), ప్రస్తుత అంధకార యుగం(గలతి 1:4, II కొరిం 4:4; ఎఫెస్సీ 2:2) మరియు రాబోవుచున్న యుగం (మత్తయి 28:20; హెబ్రీ 1:3 ; I యోహా 2:15-17). ఈ యుగాలు ఆశ్చర్యంగా కలసియున్న ఒత్తిడి నింపబడిన కాలంలో విశ్వాసులు జీవిస్తున్నారు. క్రీస్తు రెండు రాకడలను బట్టి దేవుని రాజ్యం వర్తమానం మరియు ఇంకను రావలసిన భవిష్యత్తు అయివుంది కనుక విశ్వాసులు "ఇప్పటికే మరియు ఇంకను" అను సందిగ్ధకాలంలో నివసిస్తున్నారు.

**ప్రత్యేకాంశము : ఈ యుగము మరియు రాబోవు యుగము**

పాత నిబంధన ప్రవక్తలు భవిష్యత్తును వర్తమానానికి కొనసాగింపుగా చూసారు. వారికి భవిష్యత్తు అనునది భూభాగపరంగా ఇశ్రాయేలు యొక్క పునఃస్థాపనై యుంది. ఎలాగైతేనేమి వారు క్రొత్త దినాన్ని కూడా చూశారు(యెష 65:17; 66:22). అబ్రహాము సంతతి చేత యెహోవా పట్ల మనఃపూర్వక తిరస్కార కొనసాగింపుతో (చెర తర్వాత కూడను), ప్రపంచం అంతమొందుతుందను ఆసక్తికరమైన యూదా సాహిత్యంలో (అనగా I హనోకు, IV ఎజ్రా, II బారూకు), ఒక మాదిరి అభివృద్ధి చెందెను. ఈ రచనలు రెండు యుగాల మధ్య తేడాను చూచుటకు ప్రారంభించెను. ఈ ప్రస్తుత దుష్టయుగం సాతాను చేత పాలించబడును మరియు రాబోవు నీతి యుగము మెస్సీయ్య చేత స్థాపించబడి ఆత్మచేత పాలించబడును (ఎప్పుడును ఒక మహోన్నత యుద్ధ ముండును).

ఈ వేదాంతం (చివరి దినాలకు గూర్చిన శాస్త్రం) విషయంలో ఒక స్పష్టమైన అభివృద్ధి వుండెను. వేదాంతులు దీనిని"అభివృద్ధి నొందుచున్న ప్రత్యక్షత" అంటారు. ఈ రెండు యుగాల నూతన ప్రాపంచక వాస్తవికతను క్రొత్త నిబంధన నిర్ధారిస్తుంది.

| యేసు | పౌలు | హెబ్రీయులు |
|---|---|---|
| మత్తయి 12:32 | రోమా 12:2 | 1:2 |
| మత్తయి 13:22&29 | I కొరిం 1:20, 2:6,8 | |
| | 3:18 | 6:5 |
| మార్కు 10:30 | II కొరిం 4:4 | 11:3 |
| లూకా 16:8 | గలతీ 1:4 | |
| లూకా 18:30 | ఎఫెసీ 1:21;2:1;7,6:12 | |
| లూకా 20:34-35 | I తిమో 6:17 | |
| | II తిమోతి 4:10 | |
| | తీతు 2:12 | |

క్రొత్త నిబంధన వేదాంతములో ఈ యూదా ప్రస్తావించు రెండు యుగాలు కలిసి యున్నవి. ఎందుకనగా మెస్సియా యొక్క ఈ రెండు రాకడలు ఆశించని మరియు గమనించకపోయిన ప్రవచనాలను బట్టి. యేసు యొక్క మానవ జన్మ నూతన యుగపు ప్రారంభం యొక్క పాత నిబంధన ప్రవచనాలను నెరవేర్చును. ఎలాగైతేనేమి పాత నిబంధన న్యాయాధిపతివలె మరియు జయించినవానివలె ఆయన ఆగమనాన్ని కూడా చూచెను. మొదటిసారి ఆయన శ్రమలుపొందు పరిచారకునిగా (యెష 53), తగ్గించుకొనిన వానిగా మరియు సాత్వికునిగా (జెకర్యా 9:9) వచ్చెను. పాతనిబంధన ప్రవచించినట్లే శక్తితో ఆయన మరల వచ్చును(ప్రకటన 19). నెరవేర్చబడిన ఈ రెండు స్థితులు రాజ్యము వర్తమానమగుటకు (ప్రారంభం) కారణమాయెను, కాని భవిష్యత్తు సంబంధించినదై యున్నది (పూర్తిగా వినియోగించబడలేదు). ఇప్పటికే వచ్చియున్నది, ఇంకనూ రాలేదు అనునవి క్రొత్త నిబంధన సంబంధమైన సందిగ్ధతయై యున్నది.

☐ **"రూపాంతరము పొందుడి"** విశ్వాసులు కేవలము సమాచారం ఇవ్వబడుటయే కాదు, కాని రూపాంతరం పొందాలి. ఈ పదం యొక్క వ్యాకరణ రూపము "మీరు రూపొందునట్లు కొనసాగించుడి"అను అర్థమిచ్చు వర్తమాన మధ్యమ విధ్ధివాచకము లేక "రూపాంతరమగుటకు కొనసాగించుడి" అను అర్థమిచ్చు వర్తమాన కర్మణి విద్ధివాచకము అయివుంది. 2వ వచనములోని "మర్యాదను అనుసరింపక " కు కూడా ఇది వాస్తవమైయుంది. అదే విధమైన వ్యత్యాసం కొరకు యెహే 36:26-27 (దైవిక వరం) తో యోహా 18:31ను (మానవ సమర్పణ మరియు కార్యము) పోల్చుము. రెండును అవసరమైనవే.

'రూపింపబడుట' కొరకు అదే పదం యొక్క రూపం యేసు రూపాంతరం పొందుట వద్ద వాడబడెను (మత్త 17:2), అక్కడ ఆయన నిజ అంతర్గత స్థితి ప్రత్యక్ష పరచబడెను. ఈ నిజమైన దైవిక స్థితి ప్రతి విశ్వాసిలోను రూపింపబడాలి. (II కొరింథి 3:18; ఎఫెస్సీ 4:13, II పేతురు 1:3-4)

☐ **"మీ మనస్సుమారి"** ఇది గ్రీకు మూలాధారం నుండి నాణ్యతలో నూతనత్వం (కొయ్‌నోస్) కొరకు కాని సమయంలో నూతనత్వం (క్రోనోస్) కాదు. యూదుల కొరకు దృష్టి మరియు వినికిడి జ్ఞానాలు ఆత్మకు కిటికీల వంటివి. ఒకడు దేనిని గూర్చి ఆలోచిస్తాడో అలా అవుతాడు రక్షణ తరువాత విశ్వాసులలో ఆత్మ నివసించుటను బట్టి వారు ఒక నూతన కోణాన్ని కలిగి వున్నారు. (ఎఫెస్సీ 4:13,23; తీతు 3:5), ఆత్మనివసించుటతోపాటు ఈ నూతన వాక్యపు లోక కోణము నూతన విశ్వాసము యొక్క మనస్సు మరియు జీవన విధానము రూపాంతరము పొందుటైయున్నది. ఆత్మచేత విశ్వాసుల మనస్సులు బలము పొందుచున్నవి కాబట్టి వారు వాస్తవాన్ని ఒక పూర్తి వ్యతిరేఖ కోణంలో చూస్తారు. విమోచించబడిన, ఆత్మనడిపించు ఒక నూతన మనస్సు ఒక నూతన జీవన విధానంలో ఫలితాన్నిస్తుంది.

**ప్రత్యేక అంశం : నూతనపరచబడుట (అనకాయ్‌నోసిస్)**

ఈ గ్రీకు పదము దాని యొక్క వివిధ రూపాలలో రెండు మూలార్థాలను కలిగివుంది అనకాయ్‌నూ, అనకైనిజో.

1. "ఏదైనా ఒకటి నూతనముగాను మరియు వ్యత్యాసముగాను అగుటకు కారణమగుట (అనగా ఉత్తమము):- రోమా 12:2, కొలస్సి 3:10

2. ప్రతిపాదింపబడిన మునుపటి స్థితికి మార్పునొందుటకు కారణమగుట - II కొరింథి 4:16, హెబ్రి 6:4-6 (లో మరియు నిడ గ్రీకు ఇంగ్లీషు లెక్సికన్) పేజి 157,594 నుండి తీసుకొనబడెను.

మౌల్టన్ మరియు మిల్లిగన్‌లు "ద ఒకాబ్‌లరీ ఆఫ్ ద న్యూటెస్టమెంట్" లో ఈ పదము పౌలు కంటే మునుపటి గ్రీకు సాహిత్యంలో కనుగొనబడినదని చెప్పిరి. పౌలు అతని కొరకు ఈ పదమును కనిపెట్టి యుంటాడు (పేజి 34)

"న్యూ టెస్టమెంట్ తియాలజి) లో ఫ్రాంక్ స్ట్యాగ్ ఒక ఆసక్తికరమైన వ్యాఖ్యానం చేసెను.

నూతన జీవితం మరియు నూతనత్వం దేవునికి మాత్రమే సంబంధించినవి నూతనత్వం కొరకు అనకోయ్‌నోసిస్ అను పదం ఒక క్రియ నామవాచకమైయున్నది. అది నూతనత్వాన్ని వివరిస్తుంది. రోమా 12:2లో "మనస్సు మారి నూతనమగుటవలన రూపాంతరం పొందుడి" వలెను,మరియు II కొరింది 4:16లో "ఆంతర్య పురుషుడు దినదినము నూతన పరచబడుచున్నాడు" వలెనున్నది కొలస్సి 3:10 చొప్పున నూతన పరచబడుచున్న నవీన స్వభావమును ధరించుకొని యున్నారు" గా వర్ణిస్తుంది. అందువలన నూతన పురుషుడు, జీవిత నూతనత్వం, నూతన జీవితం లేక నూతనత్వం నిర్ధిష్ఠంగా నిర్ణయించబడినను, అది నిత్య జీవమును ఇచ్చువానిగాను మరియు భధ్రపరచువాని గాను దేవుని యొక్క కొనసాగింపు కార్యక్రమానికి మరియు ప్రథమ కార్యమునకు గుర్తించబడినది". (పేజీ118)

☐ **"దేవుని చిత్తమేదో పరీక్షించి తెలుసుకొనునట్లు"** ఇది ఒక ప్రజంట్ ఇన్ఫినిటివ్. ఈ పదము (దోకిమాజో) "నిరూపించి తెలుసుకొను కోణములో పరీక్షించుట" యొక్క నిగూఢ అర్థముతో ఉపయోగించబడెను. 2:18లో ప్రత్యేక అంశమును చూడుము.

మనము క్రీస్తు ద్వారా రక్షించబడి (యోహాను 6:39-40) మరియు క్రీస్తువలె జీవించుట (రోమా 8:28-29 గలతీ 4:19, ఎఫెస్సి 1:4,4:13,15,5:17-18) దేవుని చిత్తమైయున్నది. క్రైస్తవ నిశ్చయత ఆధారపడిన విషయాలు:

1. నమ్మదగినదేవుని యొక్క వాగ్దానములు

2. మనలోనివసిస్తున్న పరిశుద్ధాత్ముడు (రోమా 8:14-16)

3. మారిన మరియు మారుతున్న విశ్వాసుల జీవితం (యాకోబు మరియు Iయోహాను) "ఫలము లేదు" వేరు లేదు (మత్తయి 13:1-9,19-23)

☐ **"దేవుని చిత్తమేదో" క్రిందినున్న ప్రత్యేకాంశమును చూడుము.**

**ప్రత్యేకాంశము: దేవునిచిత్తము (తేలేమా)**

**యెహాను సువార్త**

☐ తండ్రి చిత్తమును జరిగించుటకు యేసు వచ్చెను (4:34, 5:30, 6:38)

☐ తండ్రి కుమారునుకి అనుగ్రహించిన వారినందరిని అంత్యదినమున లేపుటకు (6:39)

☐ కుమారుని యందు విశ్వాసముంచు వారినందరిని (6:29,40)

☐ దేవుని చిత్తాన్ని జరిగించుటకు సంబంధించిన ప్రార్ధనకు జవాబిచ్చుట (9:31 మరియు Iయోహాను 5:14)

**సమదృక్పద సువార్తలు**

☐ దేవుని చిత్తాన్ని జరిగించుట ప్రాముఖ్యమైనది. (మత్తయి 7:21)

☐ దేవుని చిత్తాన్ని జరిగించుట ఒకనిని యేసుతో సహోదరుని గాను, సహోదరి గాను చేయును (మత్త 12:50, మార్కు3:35)

☐ ఎవరును నశించుట దేవుని చిత్తంకాదు (మత్తయి 18:14, Iతిమోతి 2:4, IIపేతు 3:9)

☐ యేసు యొక్క కల్వరి యాగము తండ్రి చిత్తమై యున్నది (మత్తయి 26:42, లూకా 22:42)

**పౌలు పత్రికలు**

☐ విశ్వాసులదరి పరిపక్వత మరియు పరిచారము (రోమా 12:1,2)

☐ విశ్వాసులు ఈ దుష్టయుగము నుండి విడిపింపబడ్డారు (గలతీ 1:4)

☐ దేవుని విమోచన ప్రణాళిక ఆయన చిత్తమైయుంది (ఎఫెస్సీ 1:5,9,11)

☐ విశ్వాసులు ఆత్మ నింపుదల జీవితాన్ని జీవించుట మరియు అనుభవించుట (ఎఫెస్సీ 5:17-18)

☐ విశ్వాసులు దేవుని జ్ఞానంతో నింపబడుట (కొలస్సి 1:9)

☐ విశ్వాసులు సరిగాను, సంపూర్ణం గాను చేయబడుట (కొలస్సి 4:12)

☐ విశ్వాసులు శుద్ధిచేయబడుట (I థెస్స 4:3)

☐ అన్ని విషయములలో విశ్వాసులు కృతజ్ఞతలు తెలుపుట (I థెస్స 5:18)

**పేతురు పత్రికలు :**

☐ విశ్వాసులు మంచిని జరిగించుట (అనగా ప్రభుత్వ అధికారమునకు లోబడుచు) అందువలన అజ్ఞానులైన బుద్ధిహీనుల నోరుమూయించుట (I పేతురు 2:15)

☐ విశ్వాసులు శ్రమలు పొందుట (I పేతురు 3:17,4:19)

☐ విశ్వాసులు స్వార్ధపూరిత జీవితాన్ని జీవించకుండుట (I పేతురు 4:2)

**యోహాను పత్రికలు:**

☐ విశ్వాసులు ఎల్లప్పుడునూ నిలిచి ఉండుట (I యోహాను 2:17)

☐ జవాబు ఇవ్వబడిన ప్రార్ధనలకు విశ్వాసుల తాళము (I యోహాను 5:14)

**"ఉత్తమమును, అనుకూలమును, సంపూర్ణమైయున్న".** రక్షింపబడిన తరువాత విశ్వాసుల కొరకు దేవుని చిత్తాన్ని ఇవి చూపిస్తున్నాయి(ఫిలిప్పీ 4:4-9) ప్రతి విశ్వాసి నిమిత్తమై దేవుని యొక్క గురి ప్రస్తుతము క్రీస్తు స్వారూప్యత పరిపక్వమైయున్నది (మత్తయి 5:48)

☐ **సంపూర్ణమును:** "అప్పగించబడిన ఒక పనిని, పరిపక్వతను, సంపూర్ణతను ముగించుటకు పూర్తిగా సంసిద్ధంచేయు పరిపక్వత" అను అర్ధం ఈ పదం యిస్తుంది. 'పాప రహితము' అనునది దీని అర్ధం కాదు.

ఇది 1. కాళ్ళు, చేతులు విరిగెను కాని ఉపయోగకరంగా వుండుటకు స్వస్థత పొందెను మరియు తిరిగి అనుగ్రహింపబడెను.

2. చేపలు పట్టు వలలు తెగిపోయి మరల చేపలు పట్టుట కొరకు ఉపయోగ కరంగా వుండుటకై బాగుచేయబడుట.

3. కోడిపిల్లలు ఇప్పుడు మార్కెట్‌కు వెళ్లి వేయించుకొనుటకు సిద్ధంగా వుండుట మరియు

4. "ఓడలు ప్రయాణమునకు సిద్ధమగుట" కొరకు వాడబడెను.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం 12:3-8**

**3 "తనను తాను ఎంచుకొనతగిన దానికంటె ఎక్కువ ఎంచుకొనక, దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన విశ్వాన పరిమాణ ప్రకారము తాను స్వస్థబుద్ధిగల వాడగుటకై తగినరీతిగా తన్ను ఎంచుకొనవలెనని,నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను. 4ఒక్క శరీరములో మనకు అనేక**
**5అవయవములుండినను, ఈ అవయవములన్నింటికిని ఒక్కటే పని యేలాగు ఉండదో, అలాగే అనేకులమైన మనము క్రీస్తులో ఒక్క శరీరముగా ఉండి, ఒకనికొకరము ప్రత్యేకముగా అవయవములై యున్నాము. 6,7 మన**
**కనుగ్రహింపబడిన కృపచొప్పున వేర్వేరు కృపా వరములు కలిగిన వారమై యున్నాము. గనుక, ప్రవచనవరమైతే**

**విశ్వాస పరిమాణము చొప్పున ప్రవచింతుము. పరిచర్యయైతే పరిచర్యలోను, [8]బోధించు వాడైతే బోధించుటలోను, హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోను పని కలిగియుండము. పంచి పెట్టువాడు శుద్ధమనస్సుతోను, పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను, కరుణించువాడు సంతోషముతోను పని జరిగింపవలెను".**

**12:3** ఒక "నూతన మనస్సు" కొరకైన అవసరతకు 1,2 వచనములు ఎక్కువగా ప్రాధాన్యతనిచ్చాయి. 3వ వచనములో "ఆలోచన" అను పదముపై నాలుగు రకముల ఆట వుండెను. "ద జాందర్‌వేన్ స్టడీ గైడ్ కామెంట్రీ, రోమన్స్" లో బ్రూస్‌కోర్లీ మరియు కర్టీస్‌వాన్ ఈ పరిశీలనను చేసెను.

"అతిశయోక్తి ఆలోచన... సరియైన ఆలోచన... ఉద్దేశ్య పూర్వకమైన ఆలోచన... ప్రశాంతమైన ఆలోచన... (పేజీ 138. ) ఈ వ్యక్తీకరణ సహాయకరమైనది.

ఈ వచనం, 11:13-24 వంటి వచనాలు, (1) రోమా సంఘములో విశ్వసించిన యూదులకు మరియు విశ్వసించిన అన్యులకు మధ్య సంఘర్షణను లేక (2)పౌలు కొరింథి నుండి అహంకారులైన, విర్రవీగుచున్న విశ్వాసులను ఎదుర్కొనటను ప్రతిబింబిస్తున్నాయి.

☐ **"నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి"** ఇది ఒక ఆవోరిస్ట్ పాసివ్ ఇండికేటివ్. గతంలోఒక సంపూర్ణమైన సంఘటనలో దేవుని నుండి కృప అనుగ్రహింపబడెను అనగా దమస్కురోడ్డు మీద ఎదుర్కొనుట ఈ సందర్భంలో "కృప"ఆత్మీయవరమియ్యబడుటను సూచిస్తుంది. (15:15, Iకొరింథి 3:10,15:10, గలతీ 2:9, ఎఫెస్సి 3:7-8), నీతివరమును కాదు (రోమా 4). ఇది పౌలు మార్పు చెందుటను మరియు అన్యుజనులకు అపోస్తలునిగా నుండుటకును, పిలువబడుటను సూచిస్తుంది. (అపొ.కా 9:15,రోమా 1:1,5; గలతీ 1:15-16,2:78, ఎఫెస్సి 3:1-2,8; Iతిమోతి 2:7, IIతిమోతి 4:17)

☐ **"మీలోనున్న ప్రతివానితోను చెప్పుచున్నాను"** 3వ వచనము యొక్క హెచ్చరిక క్రైస్తవులందరి కొరకు, కేవలం నాయకులకు కాదు".

☐ **"తన్నుతాను ఎంచుకొనిన దానికంటె ఎక్కువగా ఎంచుకొనక"** ప్రత్యేకాంశం చూడుము: 1:30లో హుపర్ మిశ్రమాల పౌలు వాడుక.

☐ **"దేవుడు ఒక్కొకనికి విభజించి యిచ్చిన"** ఇది ఒక ఆవోరిస్ట్ కర్తృపర సూచనైయుంది. విశ్వాసులు వారి ఆత్మీయ వరములను ఎంచుకొనరు (I కొరిం 12:11, ఎఫెస్సి 4:7), పరిశుద్ధాత్మ చేత అందరి మంచి కొరకు రక్షణ పొందినప్పుడు వారికి ఇవ్వబడెను (I కొరిం 12:7). ఆత్మీయ వరములు ఒక వ్యక్తిని హెచ్చించు అభినందన చిహ్నాలు కాదు కాని సేవకుని తువాళ్ళు. అందుచేత ప్రతి విశ్వాసి క్రీస్తు శరీరానికి, సంఘానికి సేవచేయాలి.

☐ **"విశ్వాస పరిమాణ ప్రకారము"** వారి యొక్క ఆత్మీయవరము ఉపయోగించుటలో ప్రతిభావంతముగా పనిచేయుటలోను ఒకని సామర్థ్యాన్ని ఇది సూచిస్తుంది(6వ). ఆరోగ్యంగానుండుటకు, ఆత్మీయ వరమందింపబడటం ఆత్మ ఫలము ఫలించుట ద్వారా అభ్యసించబడాలి (9-12వ, గలతీ 5:22-23). వరములనునవి యేసు అనుచరులలో విభజించబడిన ఆయన సేవాకార్యక్రమాలు, ఫలమనగా క్రీస్తు మనస్సు, ప్రభావవంతమైన సేవకు రెండును అవసరమైనవి.

**12:4** పౌలు రచనలలో ఒక సామాన్యమైన అలంకార రూపముండెను. మానవ శరీరం ఒకదానిపై మరొకటి ఆధారపడుట సంఘము యొక్క వరమివ్వబడుటను వివరిస్తుంది (I కొరిం 12:12-27, ఎఫెస్సి 1:23,4:4,12,16,5:30; కొలస్సి 1:18,24, 2:19). క్రైస్తవ్యం సముదాయ సంబంధమైనది మరియు వ్యక్తిగతమైంది.

**12:5"అనేకులమైన మనము క్రీస్తులో ఒక శరీరముగా ఉండి"** ఈ వచనం విశ్వాసుల ఐక్యతను, భిన్నత్వాన్ని నొక్కిచెప్పుతుంది. ఇది సంఘంలోని ఆత్మీయ వరమనుగ్రహింపబడుట యొక్క భిన్నత్వ సందిగ్ధత. I కొరింథి 13 యొక్క ప్రేమ అధ్యాయం వరమనుగ్రహింపడుట యొక్క భిన్నత్వ సందిగ్ధతను చర్చిస్తుంది.(I కొరిం 12 మరియు 14). క్రైస్తవులు పోటీలో వుండకూడదు కాని సహకారంలో వుండాలి.

**12:6-8** ఈ వచనాలు రెండు క్రియావిశేషణములతో గ్రీకులో ఒక వాక్యమును ఏర్పర్చును కాని ముఖ్యమైన (Main Verb) క్రియా పదము వుండదు. "మనము ఉపయోగించుకొందాం" అను మూడవ వ్యక్తి విధ్ధివాచకమువలె ఇది సర్వసాధారణంగా తర్జుమాచేయబడెను.

**12:6 "కృప... కృపావరాలు..."** వరములు (Charisma) మరియు "కృప" (Charis) అను పదములు "ఉచితంగా ఇవ్వబడెను" అను అక్షరమునకు ఒకే గ్రీకు మూలపదాన్ని కలిగియుండెను. 3:24లోని వివరణ చూడుము. ఈ ఆత్మవరములు I కొరింథి 12, రోమా 12, ఎఫెస్సి 4 మరియు I పేతురు 4ల లో క్రమంగా అమర్చబడెను. ఆ జాబితాలు మరియు వాటి క్రమం ఒకే మాదిరిగా లేవు అందుచేత అవి వైశిష్ట్యమును తెలుపునవి కాని సంపూర్ణమైనవి కావు. విశ్వాసులు వారి ఆత్మ వరములు ఎలా గుర్తించాలో బైబిలు ఎన్నడూ సమాచారమందించలేదు. ఈ విషయంపై

ఉత్తమమైన పరిశుద్ధ గ్రంధేతర క్రైస్తవ జ్ఞానము, Affirming the will of God అను పిలువబడు 'పాల్ లిటిల్' చేత వ్రాయబడిన 'ఇంటర్ వర్సిటి ప్రెస్ బుక్‌లెట్' లో కలిగియున్న నియమాలలో కనుగొనబడును. దేవుని చిత్తాన్ని తెలుసుకొనుటకు ఇవే మార్గదర్శకాలు, ఒక ప్రభావవంతమైన సేవా ప్రాంతమును తెలుసుకొనుటలో పని చేయును. విశ్వాసులకు వరమివ్వబడుటయను సంగతి స్పష్టంగా తెలుసుకొనుట, వారికి ఎలా వరమివ్వబడెను లేక ఏ ప్రత్యకమైన వరమివ్వబడెను అను దాని కంటె చాలా ప్రాముఖ్యమైంది.

☐ **"ఐతే"** ఇది ఐతే (6,7 రెండుసార్లు,8వ), ఇది 'ఐతే..ఐతే' లేక యెడల...యెడల అని తర్జుమా చేయబడెను. ఈ వచనంలో ఇది ఏ క్రియను అనుసరించి లేదు (I కొరిం 3:22,8:5,IIకొరింథి 5:10),కాని తరుచుగా వర్తమాన సూచికను అనుసరిస్తుంది (I కొరిం 12:26,II కొరిం 1:6). అందువలన ఇది ఒక మొదటి తరగతి షరతుతోకూడిన, ఈ ఆత్మీయవరముల ఉనికిని గ్రహిస్తుంది.

☐ **"ప్రవచనం"** ఇది దేవుని నుండి ప్రత్యక్ష (సేకరించబడి) సందేశాలుగా సేకరించబడిన పాత నిబంధన ప్రవచనానికి సంబంధించినది కాదు. పాత నిబంధనలో ప్రవక్తలు లేఖనముల (ప్రేరేపణ)ను వ్రాసిరి. క్రొత్త నిబంధనలో ఇది దేవుని సత్యమును ప్రకటించు కార్యము. ఇది జోస్యమును కూడా కల్గివుంది (అపొ.కా॥ 11:27-28,21:10-11). నూతన విషయముపై దృష్టి కాదుగాని ఈ దినాల్లో సువార్త సందేశం ఎలా అన్వయించబడుతుందో వివరించుటైయుంది. ఈ పదములో అస్థిరతవుంది. విశ్వాసులచేత అభ్యాసము చేయబడు ఒక పనిని (Iకొరింథి 14:1,39) మరియు ఒక నిర్ధిష్టమైన ఆత్మీయవరమును (I కొరిం 12:28,14:29; ఎఫెస్సీ 4:11) సూచిస్తుంది. అదే సమయంలో కొరింథీయులకు వ్రాయబడిన పౌలు పత్రికలలో ఇదే అస్థిరత్వం కనపడగలదు (I కొరిం12:10,12; 13:8, 14:1,5,29,39).

**ప్రత్యేకాంశం: క్రొత్త నిబంధన ప్రవచనం**

I. యెహోవా నుండి ప్రేరేపింపబడిన ప్రత్యక్షతల యొక్క యూదా మత బోధకుల నిగూఢ అర్థాన్ని కలిగియున్న పాతనిబంధన ప్రవచనం వంటిది కాదిది(అపొ.కా 3:18,21, రోమా 16:26). కేవలం ప్రవక్తలు మాత్రమే లేఖనములను వ్రాయగలిగారు.

ఎ. మోషే ఒక ప్రవక్తగా పిలువబడెను (ద్వితి 18:15-21)

బి. చరిత్ర పుస్తకాలు (యెహోషువా నుండి రాజులు వరుకు (రూతు తప్ప) "మునుపటి ప్రవక్తలు" అంటారు. (అపొ.కా. 3:24).

సి. దేవుని నుండి సమాచారం పొందుకొనుటకు ఒక ఆధారంగా ప్రధానయాజకుని స్థానాన్ని ప్రవక్తలు భర్తీ చేశారు (యెషయా - మలాకీ).

డి. హీబ్రూ ప్రమాణాల రెండవ భాగము "ప్రవక్తలు" (మత్త 5:17,22:40, లూకా 16:16, 24:25,27,రోమా 3:21).

II. క్రొత్తనిబంధనలో ఈ అంశం వివిధ కోణాలలో వాడబడెను.

ఎ. పాతనిబంధన ప్రవక్తలను మరియు వారి ప్రేరేపిత సందేశాన్ని సూచిస్తుంది (మత్త 2:23, 5:12, 11:13, 13:14, రోమా 1:2).

బి. ఒక సమూహిక జనానికంటె ఒక వ్యక్తికి సందేశాన్ని సూచిస్తుంది (పాత నిబంధన ప్రవక్తలు ముఖ్యంగా ఇశ్రాయేలీలకు చెప్పిరి)

సి. బాప్తీస్మమిచ్చు యోహాను (మత్త 11:9,14:5,21:26, లూకా 1:76) మరియు యేసు, ఇద్దరును దేవుని రాజ్యమును (మత్త 13:57,21:11,46, లూకా 4:24,7:16,13:33,24:19) ప్రకటించు వారుగా సూచిస్తుంది. ప్రవక్తల కంటె యేసు గొప్పవానిగా చెప్పబడెను (మత్త 11:9,12:41, లూకా 7:26).

డి. క్రొత్త నిబంధనలో ఇతర ప్రవక్తలు

1. యేసు ప్రారంభ జీవితమును గూర్చి లూకా లూకా సువార్తలో వ్రాయబడింది. (మరియ జ్ఞాపకాలు గ్రంధంలో)
   ఎ. ఎలిజబెత్ (లూకా 1:41-42).
   బి. జెకర్యా (లూకా 1:67,69).
   సి. సుమియోను (లూకా 2:25-35).
   డి. అన్న (లూకా 2:36).
2. వ్యంగ్యమైన జోస్యాలు (కయిప, యోహాను 11:51).

ఇ. సువార్తను ప్రకటించు వానిని సూచిస్తుంది (I కొరిం 12:28-29, ఎఫెసీ 4:11లోని ప్రకటించు వరముల జాబితాలు)

ఎఫ్. సంఘంలో కొనసాగుతున్న ఒక వరమును సూచిస్తుంది (మత్త 23:34,అపొ.కా 13:1,15:32,రోమా12:6,I కొరిం 12:10,28-29,13:2, ఎఫెసీ4:11). కొన్ని సార్లు ఇది స్త్రీలను సూచిస్తుంది (లూకా 2:36, అపొ.కా 2:17,21:9,I కొరిం 11:4-5).

జి. ప్రకటన గ్రంథం యొక్క దైవ ప్రత్యక్షత పుస్తకాన్ని సూచిస్తుంది (ప్రకటన 1:3,22:7,10,18,19)

## III క్రొత్త నిబంధన ప్రవక్తలు

ఎ. పాత నిబంధన ప్రవక్తలు చేసిన విధానంలో వారు ప్రేరేపిత ప్రత్యక్షతను ఇవ్వలేదు అనగా లేఖనము) (అపొ.కా 6:7,13:8,14:22, గలతి 1:23,3:23,6:10, ఫిలిప్పీ 1:27, యూదా 3,20లో వాడబడిన "విశ్వాసము" అనగా సంపూర్ణమైన సువార్త విధానంలో) అను పదసముదాయ వాడుకనుబట్టి ఈ వాక్యము సాధ్యమైంది.

యూదా 3లో వాడబడిన పూర్తి పదబంధం నుండి ఈ అంశం స్పష్టమైంది,"పరిశుద్ధులకు ఒక్కసారి అప్పగింపబడిన బోధ" ఆ "ఒక్కసారే"బోధ క్రైస్తవ సత్యాలను, సిద్ధాంతాలను, అంశాలను, ప్రాపంచిక కోణాల బోధలను సూచిస్తుంది. ఒక్కసారే అప్పగింపబడుట యొక్క నొక్కిచెప్పబడుట క్రొత్త నిబంధన రచనలకు వేదాంత పరంగా పరిమిత ప్రేరణ కొరకు బైబిలు ఆధారమగుటయును మరియు తరువాతను లేక ప్రత్యక్షతల పరిగణించబడు ఇతర రచనలను అనుమతించక పోవుటైయుంది. క్రొత్త నిబంధనలో ఎన్నో సందిగ్ధ, అనిశ్చయ, మరియు ఆలోచనా హీనమైన కోణాలున్నవి కాని విశ్వాసము చేత నిర్ధారింపబడిన విశ్వాసులు, విశ్వాసము మరియు ఆచరణల కొరకు "అవసరమైన"అని పిలువబడుదానిలో ఈ అంశం చిత్రీకరించబడెను.

1. దేవుడు తననుతాను కాల పరిమితి చరిత్రలో ప్రత్యక్షపరుచుకొనెను (ప్రత్యక్షత).

2. ఆయన కార్యములను వ్రాసి,వివరించుటకు మానవ రచయితలను ఆయన ఎన్నుకొనెను (ప్రేరణ).

3. ఈ రచనలను అర్ధంచేసు కొనుట మానవ మనస్సులను మరియు హృదయాలను తెరచుటకు ఆయన ఆత్మనిచ్చెను - ఖచ్చితంగా కాదు కాని, రక్షణ మరియు ప్రభావవంతమైన ఒక క్రైస్తవ జీవితం కొరకు స్పష్టమైంది (గ్రహింపు).

లేఖనముల గ్రంధకర్తలకు ప్రేరణ పరిమితమైందనునది ఈ అంశమైయుంది. ఇక ఏ విధమైన అధికార రచనలు, దర్శనాలు, లేక ప్రత్యక్షతలు లేవు. దైవ ప్రేరణ ముగిసెను. దేవునికి మనము సరిగా స్పందించుటకు కావలసిన సత్యములన్నియు కలిగియున్నాము.

బైబిలు గ్రంధకర్తల ఒప్పందానికి ప్రతికూలంగా ఖచ్చితమైన, దైవికమైన విశ్వాసుల ఒప్పుకొనకపోవడానికి మధ్య సత్యం కనబడుతుంది. లేఖనాల గ్రంధకర్తలు కలిగి యున్నట్లు ఏ ఆధునిక గ్రంధకర్త లేక ప్రసంగీకుడు దైవిక నాయకత్వ స్థాయిని కలిగిలేడు.

బి. కొన్ని విధానాల్లో క్రొత్త నిబంధన ప్రవక్తలు, పాతనిబంధన ప్రవక్తలను పోలియున్నారు.

1. భవిష్యత్తు సంఘటనలను గూర్చిన ప్రవచనాలు(పౌలు, అపొ.కా 27:22, అగబు, అపొ.కా. 11:27-28, 21:10-11, పేరు ఇవ్వబడని ఇతర ప్రవక్తలు,(అపొ.కా 20:23).

2. తీర్పును ప్రకటించుట(పౌలు,అపొ.కా 13:11,28:25-28).

3. ఒక సంఘటనను స్పష్టంగా వర్ణించిన పోలికల కార్యాలు(అగబు,అపొ.కా. 21:11).

సి. కొన్ని సార్లు వారు సువార్త సత్యాలను ప్రవచనాల విధానాల్లో ప్రకటించెను(అపొ.కా. 11:27-28, 20:23, 21:10-11) కాని అది వారి ముఖ్యమైన గురికాదు. I కొరింథి పత్రికలో ప్రవచించుట సాధారణంగా సువార్త చెప్పుటైయుంది.(14:24,39).

డి. ప్రతి నూతన సందర్భానికి, సంస్కృతికి లేక కాలపరిమితికి సమకాలీన మరియు ఆచరణీయమైన దేవుని సత్య అవయములకు అది ఆత్మయొక్క సమకాలీన ఆధారాలైయున్నవి. (I కొరిం 14:3).

ఇ. అవి ఆదిమ పౌలు సంఘాలలో (I కొరిం11:4-5, 12:28-29, 13:29, 14:1,3,4,5,6,22,24,29,31,32,37,39; ఎఫెసీ 2:20,3:5,4:11, I థెస్స 5:20) అనుసరింపబడ్డాయి. మరియు అవి 'డిడాకే' లో మొదటి శతాబ్దపు చివరిలో లేక రెండవ శతాబ్దంలో వ్రాయబడెను, కాలము అనిశ్చయమైంది, మరియు ఉత్తర ఆఫ్రికలో రెండు, మూడు శతాబ్దాలలోని మోనాటిజమ్‌లో ప్రస్తావించబడెను.

## IV. క్రొత్త నిబంధన వరములు ఆపివేయబడినవా?

ఎ. ఈ ప్రశ్నకు సమాధానమిచ్చుట కష్టం. వరముల ఉద్దేశ్యాన్ని నిర్వచించుటను బట్టి ఈ అంశాన్ని స్పష్టం చేయుటకు

అది సహాయపడుతుంది. సువార్త యొక్క ప్రాథమిక ప్రసంగాన్ని నిర్ధారించుటకు అవి వున్నవి, లేక అవి సంఘమునకు సేవ చేయుటకు మరియు నశించిపోయిన లోకానికి సేవ చేయుటకు కొనసాగుచున్న విధానాలు.

బి. ఈ ప్రశ్నలకు సమాధానం కొరకు ఒక సంఘ చరిత్రను చూడాలా? లేక క్రొత్త నిబంధననే చూడాలా? ఆత్మీయ వరములు తాత్కాలికమైనవగుటకు క్రొత్త నిబంధనలో ఏ విధమైన సూచన లేదు.

ప్రేమ తప్ప అన్నియు గతించును అని బలంగా చెప్పు Iకొరింథి 13:8-13ను వుపయోగించువారు ఈ విషయాన్ని సూచించుటకు ఆ భాగము యొక్క అధికారిక ఉద్దేశ్యాన్ని దుర్వినియోగం చేస్తున్నారు.

సి. సంఘ చరిత్ర కాక క్రొత్త నిబంధనయే అధికారాన్ని కలిగియుంది కనుక వరములు కొనసాగుతున్నాయని విశ్వాసులు నిర్ధారించుకోవాలని చెప్పుటకు నేను శోధింపబడుచున్నాను. ఎలాగైతేనేమి అనువాదంపై సంస్కృతి ప్రభావం చూపుతుంది. కొన్ని స్పష్టమైన వాక్యభాగాలు కొన్ని సంస్కృతులలో ఏ మాత్రమును అన్వయింపడవు (అనగా పరిశుద్ధమైన ముద్దు, స్త్రీలు ముసుగులు ధరించుట, సంఘాలు గృహాలలో కూడుకొనుట, మొదలగునవి). సంస్కృతి వాక్యభాగలపై ప్రభావం చూపితే, సంఘచరిత్రపై ఎందుకు చూపకూడదు.

డి. ఖచ్చితంగా జవాబు ఇవ్వలేని ఒక సాధారణ ప్రశ్న ఇది. కొంత మంది విశ్వాసులు "తాత్కాలిక విరమణ"అని ఇతరులు "తాత్కాలిక విరమణకానిది" అని సమర్ధిస్తారు. ఈ విషయంలో అనేక అనువాద విషయాలను బట్టి విశ్వాసి యొక్క హృదయం మూలమైంది. క్రొత్త నిబంధన సందిగ్ధమైంది మరియు సాంస్కృతికమైంది. సంస్కృతి, చరిత్ర చేత ప్రభావం చూపబడు భాగాలేవో మరియు నిత్యత్వమైనవేవో నిర్ణయించుట కష్టమైయుంది (ఫీ మరియు స్టువార్ట్ యొక్క 'హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్' పేజీ 14-19 మరియు 69-77). రోమా 14:1-15:13 మరియు Iకొరింథి 8-10లోని కనుగొను స్వేచ్ఛా మరియు బాధ్యతల చర్చలు ఇక్కడ క్లిష్టమైనవి. మనం రెండు పద్ధతుల్లో ఆ ప్రశ్నకు ఎలా మనం సమాధానమిస్తామనునది ప్రాముఖ్యము.

1. ప్రతి విశ్వాసీ వారు కల్గిన వెలుగులో నడవాలి. దేవుడు మన హృదయాలను ఉద్దేశాలను చూస్తున్నాడు.

2. ప్రతి విశ్వాసీ ఇతర విశ్వాసులు వారి యొక్క విశ్వాస అవగాహనలో నడుచుటకు అనుమతించాలి. బైబిలు పరిధులలో సహనముండాలి. దేవుడు ప్రేమించిన విధంగా మనము ఒకరినొకరం ప్రేమించుకోవాలని ఆయన కోరుకుంటున్నాడు.

ఇ. ఈ విషయాన్ని క్లుప్తీకరించుటకు, క్రైస్తవ్యం అనునది విశ్వాసము మరియు ప్రేమల జీవితం కాని, ఒక సంపూర్ణమైన వేదాంతం కాదు. ఖచ్చితమైన సమాచారం లేక మత విశ్వాసాల సంపూర్ణతకంటె ఇతరులతో మన సంబంధాన్ని ప్రభావితంచేయు ఆయనతో సంబంధం ప్రాముఖ్యమైంది.

☐ **"విశ్వాస పరిమాణము చొప్పున"** ఇది 3వ వచనానికి నేరుగా సంబంధాన్ని కలిగి ఉంది. దేవుడు ఒక్కొకనికి విభజించియిచ్చిన విశ్వాస పరిమాణ ప్రకారము"(ఎఫెస్సీ 4:7). విశ్వాసులు వారికి వరమివ్వబడినప్పుడు వాటితో ఏమి చేయాలో చెప్పు పెద్ద భాగాలకును ఇది సూచించబడాలి. దేవుడు విశ్వాసులకిచ్చిన వ్యక్తిగత సేవలో పనిచేయుటకు వారి లక్షణాలను, ఉద్దేశ్యాలను మరియు శక్తిని ఇది సూచిస్తుంది. అవి సాధారణంగా గలతీ 5:22-23లో జాబితా చేయబడిన ఆత్మ ఫలమై యుంది.

| | | |
|---|---|---|
| **12:7** | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"పరిచర్యయైతే"** |
| | **ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి.** | **"లేక సేవ, దానిని మనం మన సేవలో ఉపయోగించుకొందాం"** |
| | **టి.ఇ.వి.** | **"పరిచర్య చేయవలసివస్తే, మనం పరిచర్య చేయాలి"** |
| | **జె.బి.** | **"ప్రభుత్వము చేయుటైతే, ప్రభుత్వము చేయుటకు దానిని ఉపయోగించు"** |

ఈ గ్రీకు పదానికి (డయకోనియ) సరియైన ఆంగ్ల పదము లేదు గనుక ఆధునిక తర్జుమాలు వేరుగా నున్నవి. ఇది (1) ఆచరణ పరిచర్య లేక (2) ప్రభుత్వము చేయుట (అపొ.కా॥ 6:1, I కొరింథి 12:5,28) అను అర్థమిచ్చును. 'అనలిటికల్ గ్రీకు లెక్సికన్ రివైజ్డ్,' రచన: 'హెరాల్డ్ కుముల్టన్' రోమా 12:7,Iకొరింథి 12:5,కొలస్సీ 4:17, IIతిమో 4:5లో దీనిని "ఒక కార్య నిర్వాహకత్వం, సేవ, లేక కార్యాలయము అని నిర్వచించెను (పేజీ 92). సందర్భాను సారమైన ఆలోచన ఇతర విశ్వాసులకు సహాయం చేయటం పై ఉన్నది.

☐ **"బోధించువాడైతే బోధించుటలోను"** ఈ వరము (డిడాస్కో) Iకొరిం 12:28, మరియు 14:26లో ఇవ్వబడెను. అపొకా॥ 13:1లోని ప్రవక్తలతో మరియు ఎఫెస్సీ 4:11లోని కాపరులతో ఇది సంబంధాన్ని కలిగి యుంది. ఈ వరమివ్వబడిన ప్రజలు కలసియున్న విధానాల్లో పని చేయుటను ఆదిమ సంఘం చూచెను. ప్రసంగించుట, ప్రవచించుట, సువార్తీకరణ

మరియు బోధించుట అన్నియు సువార్తను పంచుకొనును కాని వేరు వేరు పద్ధతుల్లో మరియు నొక్కి చెప్పుటలో.

☐ **12:8 "హెచ్చరించువాడైతే హెచ్చరించుటలోనూ"** ఈ పదము పారాకలియో బోధించుటకు సంబంధించింది. (Iతిమో 4:13). సాధ్యమైనంత వరకు సత్యము జీవితానికి అన్వయించు ఒక కళయై యుంది. ఇది ఎఫెసీ 4:15,16 కు సంబంధించింది "ప్రేమ కలిగి సత్యము చెప్పుచు....... ప్రేమ యందు తనకు క్షేమాభివృద్ధి కలుగునట్లు".

☐ **"పంచిపెట్టువాడు శుద్ధ మనస్సుతోను" క్రిందనున్న ప్రత్యేక అంశం చూడుము.**

### ప్రత్యేకాంశము: సిద్ధ మనస్సు (హప్‌లోట్స్)

ఈ పదం (haplotes) రెండు నిగూఢ అర్థాలను కలిగియుంది, "దానగుణము" లేక "నిజాయితీగల". ఇది దర్శనముకు సంబంధించిన ఒక అలంకార రూపము. పాత నిబంధనలోకన్నా రెండు విధానాల ఉద్దేశ్యంతో ఒక అలంకార రూపంగా వాడబడెను (1) చెడ్డకన్ను (పిసినారియైన, ద్వితి 15:9 మరియు సామె. 23:6, 28:22), మరియు మంచి కన్ను (దయగల, సామె 22:9). యేసు ఈ ఉపయోగాన్ని అనుసరించెను (మత్త 6:22-23, 20:15). పౌలు ఈ పదమును రెండు విధాలుగా వాడెను (1) నిష్కాపట్యము, భయము, పవిత్రత" (IIకొరిం 1:12,11:3, ఎఫెసీ 6:5, కొలస్సీ 3:22) మరియు "ఔదార్యము" (రోమా 12:8, II కొరిం 8:2,9:11,13).

☐ **"పై విచారణ చేయువాడు జాగ్రత్తతోను"** ఇది క్రైస్తవ నాయకత్వాన్ని సూచిస్తుంది. వివిధ ప్రదేశాలలోనైన కావచ్చు స్థానికమైన కావచ్చు.

☐ **"కరుణించువాడు సంతోషముతోను"** ఇది బలహీనమైన వారికి మరియు అవసరత కల్గిన వారికి సహాయం చేయుటను సూచిస్తుంది. విశ్వసించు సమాజము యొక్క సిద్ధాంత ప్రసంగం మరియు సాంఘిక బాధ్యతల మధ్య బేధముండకూడదు. అవి ఒక నాణెము యొక్క రెండు ప్రక్కలు. "సాంఘిక సువార్త" లేదు, సువార్త మాత్రమే.

### పై1-8వ వచనాలకు చర్చించుకోదగిన ప్రశ్నలు

ఇది బైబిలును గూర్చిన నీ స్వంత తర్జుమాకు నీవే బాధ్యుడవని అర్థమిచ్చు అధ్యయన మార్గదర్శక వ్యాఖ్యానము. మనలో ప్రతి ఒక్కరం మనం కలిగియున్న వెలుగులో నడవాలి. నీవు, పరశుద్ధ గ్రంథం, పరిశుద్ధాత్మలు అనువదించు విషయంలో ప్రాముఖ్యత కలవారు. నీవు దానిని ఒక వ్యాఖ్యాతకు వదులకూడదు.

ఈ పుస్తక భాగంలోని పెద్ద విషయాలను నీవు ఆలోచించుటకు ఈ చర్చించుకోదగిన ప్రశ్నలు సహాయమును అందించును. అవి ఆలోచనను రేకెత్తించునవే కాని, ఆలోచనలు కావు

1. మీ శరీరములను సజీవ యాగముగా సమర్పించుటలో ఏది నిమగ్నమై యుంది (1వ).
2. ప్రతి విశ్వాసీ ఒక ఆత్మీయ వరమును కలిగి యుంటాడా (3-8వ,Iకొరిం 12:7)? కలిగి యుంటే, అతడు లేక ఆమె వారు కావాలనుకొనిన దానిని పొందుకోగలరా?
3. ఆత్మీయ వరముల ఉద్దేశ్యమేమిటి?
4. బైబిల్లో నిర్థిష్టమైన వరముల జాబితా ఉన్నదా?
5. ఒకడు తన వరమును ఎలా గుర్తిస్తాడు?

### 9-21 వచనాలకు కాలానుగునమైన ఆలోచనలు

ఎ. ఈ భాగానికి "ఆంతరంగిక వ్యక్తిగత సంబంధాల కొరకు క్రైస్తవుని సూచనలు" అను ఉత్తమైన పేరు ఇవ్వబడగలదు. ఇది ప్రేమ యొక్క ఆచరణీయ చర్చ (మత్త 5-7, Iకొరిం 13 మరియు Iయోహా 3:18, 4:7-21).

బి. రోమా 12వ అధ్యాయము Iకొరిం 12-13కి ఒకే విధమైన విషయ సూచిక మరియు నిర్మాణం వుంది. ఆత్మవరముల చర్చ తరువాత వెంటనే గర్వము గూర్చి ఒక హెచ్చరిక మరియు ఆచార శాశ్వత ప్రేమతో కూడిన జీవిత విధానము.

సి. ఆ సందర్భం వీటిలో వ్యవహరిస్తుంది.

1. ఇతర క్రైస్తవులతో మన సంబంధాన్ని (12:9-13). 14:1-15:13 మరియు Iకొరిం 8:11, 10:23-33లో ఇది కూడా వివరంగా చర్చించబడెను.
2. అవిశ్వాసులతో లేక సాధ్యమగు వరకు వివాదములు కలిగి యున్న ఇతర క్రైస్తవులతో (12:14-21) మన సంబంధాన్ని ఈ భాగము కొండపై యేసు ప్రసంగాన్ని ప్రతి ఫలిస్తున్నట్లు కన్పిస్తుంది. (మత్తయి 5-7).
3. ఈ భాగము యొక్క విభాగం మానవ కల్పితమైనట్లున్నది, ఎందుకనగా ఈ విషయాలు (సంబంధాలు) కలిసియున్నవి.

డి. కొనసాగుతున్న, జీవిత విధానాల చేత ఈ భాగము తగ్గించబడెను వర్తమాన కర్త్రుపర విద్ధి వాచకాలు 4వ (మూడుసార్లు),16,20వ (రెండుసార్లు), 21వ (రెండుసార్లు) మరియు విద్ధివాచకాలు యొక్క విధానం పదిహేడుసార్లు వాడబడిన వర్తమాన కర్మరూప క్రియా విశేషణం చేత. ముగించబడిన క్రీస్తు పని మరియు ఆత్మ యొక్క ప్రయత్నం ద్వారా దేవుని కృప యొక్క ఉచిత వరమే రక్షణై యుంది. కాని ఒక్కసారి పొందుకొంటె, సమర్పణ మరియు జీవిత విధానాలకు పూర్తి విలువ అవుతుంది. యేసును "ప్రభువు" అని పిలుచుట అలంకార రూపము కాదు (లూకా 6:46) !

ఇ. ఈ భాగము కూడా ఇప్పటికే కొనసాగింపులోనున్న ఒక కార్యమును ఆపుట అను అర్థమిచ్చు 'నెగెటివ్ పార్టికల్'తో విద్ధివాచకల విధానంలో వాడబడిన అనేక క్రియా విశేషణాలను కల్గివుంది,14,16వ (రెండుసార్లు), 17,19 మరియు 21. క్రైస్తవులు ఇప్పటికే పరిధుల బయట మించి జీవిస్తున్నారు. మరో కోణంలో పాపం అంటే దేవుని యొక్క వరములను వారి యొక్క దేవుని పరిధులను మించి వాడుకోవటమని నిర్వచించబడగలదు.

ఎఫ్. క్రైస్తవుడు అనుకూలంగా వుండాలి - మంచి అభిప్రాయం కలిగియుండుట, దాపరికం లేని మనస్సు, మంచి ఔదార్యం, మరియు ఇతరులను అనుమతించుట (యాకోబు 2).

**పదము మరియు వాక్యముల అధ్యాయనము**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం: 12:9-13**

**"9. మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను. చెడ్డదానినసహ్యించుకొని మంచి దానిని హత్తుకొని యుండుడి. 10. సహోదర ప్రేమ విషయంలో ఒకనియందొకడు అనురాగము గలవారై, ఘనత విషయములో ఒకనినొకడు గొప్పగా ఎంచుకొనుడి. ఆసక్తి విషయంలో మాంద్యులు కాక, ఆత్మ యందు తీవ్రత గలవారై ప్రభువును సేవించుడి. 12. నిరీక్షణ గలవారై సంతోషించుచు, శ్రమ యందు ఓర్పు గలవారై, ప్రార్థనయందు పట్టుదల కలిగి యుండుడి. 13. పరిశుద్ధుల అవసరములలో పాలు పొందుచు, శ్రద్ధగా ఆతిథ్యము ఇచ్చుచుండుడి".**

**12:9 "మీ ప్రేమ నిష్కపటమైనదై యుండవలెను"** కొయినే గ్రీకులో సాధారణమైనది. అది ఈ సందర్భంలో గ్రీకు లేఖనభాగాలలో సంబంధం కలిగిన పదాలు లేవు (అసిండిటోన్) మత్తయి 5లోని ధన్యతల వెనుక హీబ్రూ వ్యాకరణ రూపాన్ని ఇది ప్రతిబింబజేయవచ్చు. ఈ వ్యాకరణ రూపము ప్రతి పద సముదాయాన్ని ఒక్కటిగా నిలబడిన ఒక సత్యముగా నొక్కిచెప్పవచ్చు.

"వేషధారణ" అనునది "మనకు వెనుక నుండి మాట్లాడుట" కొరకు ఒక రంగస్థల పదమై యుంది. ప్రేమ ఆడుకొను కార్యము లేక నకిలీ వస్తువు కాకూడదు IIకొరిం 6:6). ప్రేమ దేవుని వ్యక్తిత్వము గనుక ప్రేమ విశ్వాసుల వ్యక్తిత్వమైయుంది (యోహా 13:34-35,15:12,17, I యోహా 3:11,18,4:7-21).

☐ **"చెడ్డదాని నసహ్యించుకొనిడి"** ఇది ఒక విద్ధివాచక విధానంలో వాడబడిన ఒక వర్తమాన కర్మరూప క్రియా విశేషణం అయివుంది. విశ్వాసులు దుష్టత్వము చేత ఆశ్చర్యపరచబడి, తిరగబడవలసి యుంది. (Iథెస్స 5:21-22) మన జీవితాలను నేరుగా ప్రభావితం చేయు దుష్ఫలితాల చేత మాత్రమే మనము తరుచుగా ఆశ్చర్య పరచబడుచున్నారు.

**ఎన్.ఎ.ఎస్.బి. "మంచిదానిని హత్తుకొని యుండుడి"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "మంచిదానిని పట్టుకొని యుండుడి"**

**టి.ఇ.వి. "మంచిదాని యందు నిలచియుండుడి"**

**జె.బి. "మంచిదానిని కట్టుబడి యుండుడి"**

ఒక విద్ధివాచక విధానంలో వాడబడిన వర్తమాన కర్మణి వాచకమై యుంది. (కాని ఒక మధ్యమ విధానంలో వాడబడెను) క్రియావిషేషణం అయివున్నది - "అంటుకొనియుండుడి" (ఆది 2:24,అపొ.కా॥ 8:29 మరియు ఫిలిప్పీ 4:8, I థెస్స 5:21-22 సెప్టుజింటు).

**12:10 ఎన్.ఎ.ఎస్.బి. "సహోదర ప్రేమ విషయంలో ఒకనియందొకడు భక్తిగలవారై"**

**ఎన్.కె.జె.వి. "సహోదర ప్రేమ విషయంలో ఒకనియందొకడు అనురాగము గలవారై"**

**ఎన్.ఆర్.ఎస్.వి. "అనురాగ ప్రేమలతో ఒకనినొకడు ప్రేమించుకొనుడి"**

**టి.ఇ.వి. "క్రైస్తవులుగా ఒకనినొకడు గాఢంగా ప్రేమించుకొనుడి"**

**జె.బి. "ఒక సహోదరుడు ప్రేమించు విధంగా ఒకరినొకరు ప్రేమించుకొనుడి".**

"సహోదర ప్రేమ" ను "కుటుంబప్రేమ" తో కలిపిన ఒక సముదాయ గ్రీకు పదమిది (ఫిలియో + స్టోర్జీ). ఇది కేవలము క్రొత్తనిబంధనలోనే వాడబడెను. ఒకరినొకరు ప్రేమించుకోవాలని మనకు ఆజ్ఞాపింపబడెను (I థెస్స 4:9). నొక్కి

చెప్పబడుటకై గ్రీకు వాక్యములో మొదట వచ్చిన పరోక్ష కర్మల క్రమాల మొదటి స్థితియై యుంది.

**ఎన్.ఎ.ఎస్.బి.** **"ఘనత విషయంలో ఒకనికొకడు ప్రాధాన్యత నియ్యుడి"**

**ఎన్.కె.జె.వి.** **"ఘనత విషయంలో ఒకనికొకడు గొప్పగా ఎంచుకొనుడి"**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"ఘనతను చూపించుటలో ఒకనికొకడు ఎక్కువగానుండుడి"**

**టి.ఇ.వి.** **"ఒకనినొకడు గౌరవించుకొనుటకు ఆసక్తులైయుండుడి"**

**జె.బి.** **"ప్రతి వానికొరకు అమితమైన గౌరవాన్ని కలిగియుండుడి".**

ఇది విద్దివాచక విధానంలో వాడబడిన వర్తమాన మధ్యమ (డిపోనెంటు) క్రియా విశేషణం అయి వుంది. ఇతర నిబంధన భాగస్వాములను వారికంటే ఎక్కువ ప్రాముఖ్యమైన వారిగా విశ్వాసులు భావించాలి (ఎఫెస్సీ 4:2, ఫిలిప్పీ 2:3).

**12:11** **ఎన్.ఎ.ఎస్.బి.** **"ఆసక్తి విషయంలో మాంద్యులు కాక"**

**ఎన్.కె.జె.వి.** **"ఆసక్తి విషయంలో మాంద్యులు"**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"ఉత్సాహము విషయంలో మందముగా వుండవద్దు"**

**టి.ఇ.వి.** **"కష్టపడుడి, బద్దకంగా ఉండవద్దు"**

**జె.బి.** **"అలసిపోని ప్రయత్నంతో ప్రభువు కొరకు పనిచేయుడి".**

☐ నిజమైన ప్రేమే గొప్ప శక్తినిస్తుంది (గలతి 6:9)

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** **"ఆత్మయందు తీవ్రత గలవారై"**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"ఆత్మయందు ఉత్సాహ పూర్వకంగా ఉండండి"**

**టి.ఇ.వి.** **"మనః పూర్వకమైన ధ్యానముతో"**

**జె.బి.** **"ఆత్మయొక్క గొప్ప ఆసక్తితో"**

ఇది విద్దివాచక విధానంలో వాడబడిన వర్తమాన కర్తృపర క్రియా విశేషణం అయివున్నది. ఇది నిజంగా "ఉడుకుట" అయివుంది. 'మానవ ఆత్మను ఉద్భవింపజేయుట' లేక 'పరిశుద్ధాత్ముడు నివసించుటను' ఇది సూచిస్తుంది (ఆర్.ఎస్.వి, అపొకా॥ 18:25, ప్రకటన 3:15-16)

**"ప్రభువును సేవించుడి"** ఒక విద్దివాచక విధానంలో ఇది వర్తమాన కర్తృపర క్రియా విషేషణం గా వాడబడెను. ఇక్కడ ప్రాచీన ప్రతి యొక్క మార్పు వుండెను. కొన్ని గ్రీకు ప్రాచీన ప్రతుల (ఎమ్.ఎస్.ఎస్.డి, ఎఫ్ మరియు జి పాశ్చాత్య దేశాల కుటుంబాలు "ప్రభువులో" (కురియోస్) కు బదులుగా "సమయంలో" (కురియోస్) అని చదువుతారు. అవకాశాలు పెరిగినకొద్ది ప్రభువును, ఆయన సంఘాన్ని సేవించుటను ఈ మార్పు నొక్కి చెప్పుచున్నది. (యోహా 9:4, ఎఫెసీ 5:16).

కురియోస్ అపార్ధము చేయబడుట లేక తప్పుగా చదువబడింది గనుక అన్ని వాస్తవాలలో సందిగ్దత సంభవించెను. ఉత్తమమును మరియు ప్రాచీనమైన గ్రీకు ప్రతులు P - 46, A, మరియు B లు "ప్రభువును సేవించుడి"ను కల్గియుండెను. USB 4 "ప్రభువు" ను "నిశ్చయముగా" వలె అంచనావేసెను (A).

**12:12 "నిరీక్షణ గలవారై సంతోషించుచు"** ఒక విద్దివాచక విధానంలో ఇది వర్తమాన కర్తృపర క్రియా విషేషణం గా వాడబడెను. "నిరీక్షణ" అను పదం రెండవ రాకడతో (5:2) సంబంధంలో తరుచుగా వాడబడెను. ఒక కోరిక యొక్క క్రొత్తనిబంధన విధానంలోని నిరీక్షణై యుంది. 4:18 మరియు 5:2లోని అధ్యయనమును చూడుము.

☐ **"ఓర్పుగలవారై "** ఒక విద్దివాచక విధానంలో ఇది వర్తమాన కర్తృపర క్రియా విషేషణం గా వాడబడెను. ఈ పదము " చురుకు, సహాయపడడం, నిలకడైన పట్టుదల " అను అర్ధమిస్తుంది.

☐ **" శ్రమ యందు "** 5:3,5లో వలె "నిరీక్షణ ' శ్రమలకు త్లిప్సిస్ సంబంధాన్ని కల్గివుంది. పతనమైన లోకంలో క్రీస్తు అనుచరుల కొరకు ఇది ఒక ప్రమాణమై యుంది (మత్త 5:10-6, అపో.కా॥14:22; రోమా 8:17, II తిమో 3:12, II పేతురు 4:12). మనము దానిని వెదుకకూడదు, దానికి ప్రక్కకు తప్పకో కూడదు. ప్రత్యేక అంశమును చూడుము. 5:3లోని శ్రమలు.

☐ **"ప్రార్ధనల యందు పట్టుదల కలిగియుండుడి "** ఒక విద్దివాచక విధానంలో ఇది వర్తమాన కర్తృపరంగా వాడబడెను. చరిత్రలోని కార్యములు జరిగించు దేవుని హస్తమును గుర్తించుటకు ప్రార్ధన ఒక ఆత్మీయ క్రమ శిక్షణగాను, వరముగాను వుండెను. విశ్వాసులు ప్రేమించు పరలోకపు తండ్రిని ఇష్టపడగలరు దేవుడు ఆయన పిల్లల ప్రార్ధనలకు ఆయనను పరిమితం చేసుకొనుటకు ఎన్నుకొనెను (అపొ.కా॥1:14, 2:42, 6:4, ఎఫెస్సీ 6:18-19, కొలస్సీ 4:2) ఇది ప్రార్ధనను ఒక గొప్ప

బాధ్యతగా తయారు చేస్తుంది. Three crucial Questions About Sporitual Warfare by Clinton Arnold, పేజి 43-44, 187-188లను చూడుము.

**12:13 ఎన్.ఎ.ఎస్.బి. "పరిశుద్ధుల అవసరములలో పాలుపొందుచు"**
**ఎన్.కె.జె.వి. "పరిశుద్ధుల అవసరములను పంచుకొంటూ"**
**టి.ఇ.వి. "అవసరతలో వున్న నీ తోటి క్రైస్తవులతో మీ వాటిని పంచుకొండి"**
**జె.బి. "అవసరతలో వున్న దేవుని పరిశుద్ధప్రజలతో పంచుకొనుము."**

గ్రీకు క్రియమైన కోయ్‌నోనియో " నీతో సహవాసం " అని అర్ధమిచ్చును. ఈ పదము పౌలు కొరకు ఒక విశాల ధృక్పద అర్ధమును కల్గియుంది. ఇది సువార్త మరియు శారీరక అవసరతలు రెండిటిలో సహవాసమును కల్గి వుంది(గలతీ 6:6). ఇది క్రీస్తు శ్రమలను (ఫిలిప్పీ 3:8-10, I పేతురు 4:13) మరియు పౌలు శ్రమలను (ఫిలిప్పీ 4:14) పంచుకొనుటకు కూడా వాడబడెను. క్రీస్తుతో ఏకమైయుండుట అంటే ప్రతి స్థాయిలోను ఆయన ప్రజలతో ఏకమై యుండుట అని అర్ధమిచ్చును . ప్రత్యేక అంశమును చూడుము 1:7 లోని "పరిశుద్ధులు".

విధ్దివాచక విధానంలో ఇది వర్తమాన కర్తృపర క్రియా విషేషణం గా వాడబడెను (సామె 3:27, గలతీ 6:10) విశ్వాసులు ఇతరుల కొరకు ఎక్కువగా కలిగి యుండుటకు యేసు నామములో కష్టపడవలసియుంది (II కొరింథి 8:11-12, ఎఫెస్సీ 4:28)

**ప్రత్యేక అంశం : కోయ్‌నోనియ**

" సహవాసము " **(కోయ్‌నోనియో)** అను పదము యొక్క అర్ధము.

1. ఒక వ్యక్తితో "సన్నిహితంగా కలసియుండుట

ఎ.కుమారునితో (I యోహాను 1:6, I కొరిం 1:9)

బి.అత్మతో(II కొరిం 13:13,ఫిలిప్పీ 2:1)

సి.తండ్రి మరియు కుమారునితో (I యోహాను 1:3)

డి.ఇతర నిబంధన సోదరులు/ సోదరీలతో (I యోహా 1:7, అపో.కా.2:42, గలతీ 2:9, ఫిలేమోను 17)

2. విషయాలు లేక గుంపులతో సన్నిహితంగా కలిసియండుట

ఎ.సువార్తతో (ఫిలిప్పీ 1:5, ఫిలేమోను 6)

బి.క్రీస్తు రక్తంతో (I కొరిం 10:16)

సి.అంధకారంతో కాదు(II కొరిం 6:14)

డి.శ్రమతో (ఫిలిప్పీ 3:10, 4:14, I పేతు 4:13)

3. ధాతృత్వ విధానంలో ఇవ్వబడిన కానుక లేక చందా (రోమా 12:13, 15:26, II కొరిం 8:4. 9:13, ఫిలిప్పీ 4:15, హెబ్రీ 13:16)

4. దేవునితో మరియు అతని సహోదరులు మరియు సహోదరీలతో మానవాళి సహవాసమును పున:స్థాపించు క్రీస్తు ద్వారా దేవుని కృపావరము.

హెచ్చు, తగ్గుల (మనుష్యుని నుండి సృష్టికర్తకు) సంబంధం సమాంతర ( మనిషి నుండి మనిషికి ) సంబంధంగా మారుటను సూచించుచున్నది. క్రైస్తవసమాజం యొక్క అనుభవాన్ని ప్రారంభించుట మరియు కొనసాగించుటను ఈ క్రియా కాలము నొక్కి చెప్పుచున్నది (1:3(2సార్లు),6,7) క్రైస్తవ్యము సహకరించుకొనునది!

☐ **" శ్రద్ధగా ఆధిత్యము ఇచ్చు చుండుడి"** ఇది ఒక విధ్దివాచక విధానంలో వాడబడిన వర్తమాన కర్తృపర క్రియా విషేషణం ఇది వాస్తవానికి "అతిధ్యమును వెంటాడుము" అయి వున్నది (14:19లోని అధ్యాయనము చూడుము, I తిమోతి 3:2, తీతు 1:8, హెబ్రీ 13:2, I పేతురు 4:9) 'సత్రములు' అపకీర్తిని బట్టి ఆసేవ ఆదిమ సంఘములో బహు ప్రాముఖ్యమైనది. ఇది ప్రాముఖ్యంగా ఇల్లు కట్టించు మరియు పోషించు సందర్శక క్రైస్తవ పరిచర్యలను చూచిస్తుంది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా)** పాఠ్య భాగం : 12:14-21.

14. మిమ్మును హింసించు వారిని దీవించండి. దీవించుడి గాని శపింపవద్దు. 15. సంతోషించు వారితో సంతోషించుడి. ఏడ్చువారితో ఏడువుడి 16. ఒకనితో నొకడు మనస్సు కలిపి యుండుడి. హెచ్చు వాటియందు మనస్సుంచక తగ్గువాటియందు ఆసక్తులై యుండుడి. మీకు మీరే బుద్ధిమంతులమని అనుకొనవద్దు. 17. కీడుకు ప్రతి కీడెవనికిని చేయవద్దు.

మనుష్యులందరి దృష్టికి యోగ్యమైన వాటిని గూర్చి ఆలోచన కలిగి యండుడి. 18. శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి. 19. ప్రియులారా మీకు మీరే పగ తీర్చుకొనక, దేవుని ఉగ్రతకు చోటియ్యుడి. పగతీర్చుట నాపని, నేనే ప్రతిఫలమునిత్తును అని ప్రభువు చెప్పుచున్నాడని వ్రాయబడి యున్నది. 20. కాబట్టి నీ శత్రువు ఆకలిగొని యుంటే అతనికి భోజనము పెట్టుము దప్పిగొని యుంటే ధాహమిమ్ము ఆలాగు చేయుటవలన అతని తలమీద నిప్పులు కుప్పగా పోయుదువు. [21]కీడు వలన జయింప బడక, మేలుచేత, కీడును జయించుము.

**12:14 "మిమ్మును హింసించువారిని దీవించుడి"** ఈ వచనంలో రెండు సార్లు వాడబడిన వర్తమాన కర్తృపర విద్దిచాకముమిధి 'పొగడ్త ' అను ఆంగ్లపదమును "దీవేన" పదమునుండి మనము పొందుకున్నాము (మత్తయి 5:44, లూకా 6:28, I కొరింధి 4:12, యాకో 3:9-12, I పేతురు 3:9) 46వ పేజీలో (The Chester Beatty Papyri) మరియు ప్రాచీన ప్రతులు B ఒక సర్వసాధారణమైన నిర్వచానాన్ని ఇంకా ఎక్కువ ప్రత్యేకంగా చేయుటకు లేక వేరేవిధానంలో పెట్టుటకు " నీవు " అనుమాటను తీసివేశారు. " హింస" కొరకు 14:9లోని అధ్యయనమును చూడుము.

☐ "శపింపవద్దు" ఇది ఇప్పటికే కొనసాగుతున్న ఒక పనిని ఆపుట అను అర్థమిచ్చు నెగెటివ్ పార్టికల్‌తో వర్తమాన మధ్యమ (డిపొనెంట్)విద్దివాచకమైయున్నది. ప్రతీకారము కొరకు ప్రార్ధనలో దేవుని నామమును అడుగుటను ఇది సూచిస్తుంది. (శాపములకు సమానమైనది I కొరిం 12:3) దూషణ సూచించుట లేదు (ఎఫే.4:29; I పే.3:9).

**12:15 "సంతోషించువారితో సంతోషించుడి, ఏడ్చువారితో ఏడ్వుడి** " ఈ రెండు వర్తమాన సూచక విద్దివాచకముల విధానంలో వాడబడెను. క్రైస్తవులు ఒక కుటుంబమైవున్నారు. విశ్వాసులు ఒక పోటిలో లేరు కాని తప్పక ఒకరితోనొకరు కుటుంబ ప్రేమలో వుండాలి. 14:21 వచనాల సందర్భమును బట్టి సాంస్కృతిక అవకాశాలను లేక సువార్తీకరణ అవకాశాల కొరకు పరిస్తులను ఉపయోగించి విశ్వసించని సమాజంలో విశ్వాసియొక్క స్పందనపై ఇది ప్రతిబింబించుట కూడా సాధ్యమే.

| | | |
|---|---|---|
| **12:16** | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** | **"ఒకని తో ఒకడు ఏక మనస్సు కలిగి వుండుడి"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"ఒకనితో ఒకడు ఏక తాత్పర్యం కలిగి జీవించుడి"** |
| | **టి.ఇ.వి.** | **"ప్రతి ఒక్కరికొరకు ఆశక్తి కలిగివుండుడి"** |
| | **జె.బి.** | **"ప్రతి ఒక్కరి విషయంలో సమాన దయతో వ్యవహరించండి"** |

ఇది ఒక విద్దివాచకపు విదానంలో వాడబడిన 'ప్రెజెంట్ యాక్టివ్ పార్టిసిపుల్' అయి వున్నది. (15:5, II కొరిం 13:11, ఫిలిప్పీ :2:2) 16వ వచనం అని 1) రోమా సంఘములోని విశ్వసించిన యూదులు మరియు విశ్వసించిన అన్యుల మధ్య వివాదమునకు (11:13-24) 2) ఆర్థిక స్థితి గతుల మధ్య వ్యత్యాస విభేదాలను 3) ఆత్మీయ వరములను విభేదించుటకు లేక 4) వంశపారంపర్య సంప్రదాయాలు మరియు వ్యక్తిగత ప్రాధాన్యత మధ్య వున్న విధానాలకు మధ్య సంబంధం వున్నట్లు చూడబడెను.

**"హెచ్చు వాటి యందు మనస్సుంచక, తగ్గువాటియందు ఆసక్తి కలవారై యుండుడి"** ఇది ఇప్పటికే కొనసాగుతున్న ఒక పనిని ఆపుట అని అర్థమిచ్చు 'నెగెటివ్ పార్టికల్'లో వర్తమాన మధ్యమ వర్తృపర విద్ది వాచకమై యున్నది. ప్రతీకారము కొరకు ప్రార్ధనలో దేవుని నామమును అడుగుటకు ఇది సూచిస్తుంది.

తగ్గువాటియందు అనుపదమును పుఃలింగమైనను లేక మిశ్రమలింగమైనను కాగలదు ఒక వేళ అది మిశ్రమలింగమైతే ఆ తర్జుమా "తగ్గింపు భాధ్యతలను అంగీకరించు" అని చదవాలి. "ఒక వేళ పుఃలింగమైతే" "బీదలతో "లేదా" నిరుపేదలతో" అని చదవాలి.

**"మీకు మీరే బుద్ధిమంతులని అనుకోవద్దు."** ఇది ఇప్పటికే కొనసాగుతున్న ఒకపనిని ఆపుట అని అర్థమిచ్చు నెగెటివ్ పార్టికల్‌తో వర్తమాన మధ్యమ డిపొనెంట్ ఇంపారిటివ్ అయి వున్నది. సామెతలు 3:7, యెషయా. 5:21, I కొరిం 10:12, గలతీ 6:3) ఒకరికంటే ఒకరు ఎక్కువైన వారిగాను లేక అవిశ్వాసపు సమాజం వారి పట్ల అహంకారులు గాను విశ్వాసులు ప్రవర్తించకూడదు.

**12:17 " కీడుకు ప్రతికీడు ఎవ్వనికిని చేయవద్దు "** ఇది 'నెగెటివ్ పార్టికల్'తో ఒక విద్దివాచకపు విధానంలో వాడబడిన వర్తమాన క్రియా విశేషమై వున్నది. దాని భావం ఇప్పటికే కొనసాగింపులో వున్న ఒక పనిని ఆపుట. పరిస్థితులను సమము చేయుట దేవుని వంతు, విశ్వాసులది కాదు (సామె 20:22, 24:29, మత్తయి 5:38-48, లూకా 6:27, I థెస్స 5:15, I పేతు 3:9)

**"మనుష్యులందరి దృష్టికి యోగ్యమైన వాటిని గూర్చి ఆలోచన కలిగివుండుడి"** ఇది ఒక విద్దివాచకపు విధానంలో వాడబడిన వర్తమాన మధ్యమ క్రియా విశేషణమై వున్నది (II కొరిం.8:21, I థెస్స 5:22 మరియు I తిమో 3: 7) యూదా తర్జుమా (LXX )లో సామెతలు 3,4 కు ఇది ఒక వుదాహరణ కావచ్చు అవిశ్వాసము సువార్తికరించుటకు విశ్వాసులు

ఎల్లప్పుడు ఒక దృష్టితో స్వీకరించాలి. ఒక విశ్వాసిని అడ్డుకొనునది లేక ఇతర మైనదాని విషయంలో మనం ఏమీయు చేయకూడదు. (I కొరిం 9:19,23) మనలో తైన నమ్మకాలు కూడ ప్రేమించు విధానంలో కనపర్చబడాలి.

**12:18 "శక్యమైతే మీ చేతనైనంత మట్టుకు సమస్త మనుష్యులతో సమాధానముగా ఉండుడి"**. గ్రంథకర్త కోణములో నుండి లేక అతని రచనల ఉద్దేశ్యాల నుండి నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యమిది. ఒక విధ్దివాచకపు విధానంలో వాడబడిన ఒక వర్తమాన క్రియా విశేషణము చేత తదుపరి కర్త, కర్మల వాక్యములో అనుసరింపబడింది. ఇది ఎల్లప్పుడు విశ్వాసుల నిర్ణయావకాశము కాదు కాని భాషా వ్యాకరణము, అది తరచుగా సాధ్యమని సూచిస్తుంది (మార్కు 9:50, II కొరిం 13:11, I థెస్స 5:13).

**12:19 "ప్రియులారా మీకు మీరే పగతీర్చుకొనక "** ఒక విధ్దివాచకపు విధానంలో 'నెగిటివ్ పార్టికల్' తో వాడబడిన వర్తమాన క్రియావిశ్లేషణమిది. ఇప్పటికే కొనసాగుతున్న పనిని ఆపుట దాని భావమైయుంది. ఒక దినానా దేవుడు దానిని సక్రమ పరుస్తాడు.

☐ **"వ్రాయబడియున్నది"** ప్రేరేపిత లేఖనాలను సూచించు హీబ్రూ బాషా స్థానిక వాడక విధానమైన సంపూర్ణ కర్మిణి సూచన వాక్యమిది. ఈ ప్రేరణ యొక్క జీవము "ప్రభువు సెలవిచ్చు చున్నాడు" కు సమముగా నుండెను (I కొరిం 14:21 మరియు II కొరిం 6:17) ఇది ద్వితియో 32.35 నుండి తీసుకొనబడిన వాక్యం.

**12:20 "కాబట్టి, నీ శత్రువు"** ఇది ఒక మూడవ తరగతి షరతుతో కూడిన వాక్యము. దీని భావము భవిష్యత్తుకు సబంధించిన బలమైన క్రియలు. విరోధులు వచ్చుదురు.

☐ **"అతని తలమీద నిప్పులు కుప్పలుగా పోయుదువు"** ఇది. సామె. 25:21-22నకు ఉదాహరణ. తర్జుమా సిద్ధాంతము ఈ క్రింది విధముగా ఉండును.

1. ఇది సంస్కృతికి సంబంధించిన బాషీయము. బహుశా ఇది ఐగుప్తు దేశమునకు సంబందించినదై యుండవచ్చును. దీని భావము శత్రువును స్నేహితునిగా మార్చుకొనుటకు దయచూపుట మంచి మార్గము. కీడును కందకములో పాతి పెట్టుట క్రైస్తవుని భాద్యత. (మత్త.5:44)

2.**" కాలుచున్న నిప్పులు"** అనగా ఒకరి తప్పడు క్రియలు మరియొకరి ప్రేమ, దయాగుణముల వెలుతురులో బహిర్గతమై, అతడు వాని క్రియలను బట్టి సిగ్గుపడుట. (అంబ్రాసియేస్టర్, అగస్టీన్, జెరొమ్).

3. ఆరిజన్ మరియు క్రిసోస్టమ్ ఉద్దేశ్యం ప్రకారం ఇది మారు మనస్సు పొందిన వారికి మరి కఠినమైన న్యాయ తీర్పుకు కారణమైన క్రైస్తవ దయాగుణమును సూచించుచున్నది. (జెరొమ్ బిబ్లికల్ కామెంట్రీ, సంపుటి2,సే,326).

పైన ఇవ్వబడిన సిద్ధాంతములన్నియు దానిని గూర్చి చెప్పచున్నవి, దీనికి మూలము వ.21లో ఉన్న పౌలు సారాంశ సందేశములో ఉన్నది.

**12:21 "కీడువలన జయింపబడక, మేలుచేత కీడును జయించుము"** ఇది ప్రస్తుత కాలాన్ని చూచించే విశ్చేష్టమైన, ఆజ్ఞార్ధమైన మరియు ప్రస్తుత కాలాన్ని చూచించే ఆజ్ఞార్ధమైన కర్మణిగాను ఉన్నది. ఈ అనిశ్చయమైన స్థితిపట్ల మన స్పందన ఏమి అనునది తీర్మానించబడాలి మరియు మన అంతరంగములో ఉన్న సమాదానము, సంతోషము యొక్క స్థితిని ఫలవంత మైనదిగా చేయాలి. వైరము అనునది ఆత్మ సంబంధమైన కేన్సర్. విశ్వాసులు ఆస్థితిని దేవునికి అప్పగించాలి.

☐ **"కీడు"** ఇది పుఃలింగము కావచ్చును మరియు గనుక చెడు దానిని చూచించవచ్చును, లేదా నపుఃసక లింగము కావచ్చును గనుక సహజముగా "కీడు" కావచ్చును. ఇది క్రొత్త నిబందన గ్రంథములో కనిపించే అర్ధ సందిగ్దత (మత్త. 5:37, 6:13, 13:19,28,యోహాను.17:15; 2. థెస్స 3:3; 1 యోహాను 2:13-14; 3:12; 5:18-19 చూడుము).

**వచనములు 9-21 కి చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ వ్యక్తిగత తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువ వలెను, నీవు,బైబిలు,పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ముఖ్యులు. ఇతరులు మిమ్ముకు విమర్శించుటకు అవకాశం ఇవ్వకూడదు.

ఈ పుస్తకంలోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుకొనుటకు సహాయపడుట కొరకు చర్చించుకొను ప్రశ్నలు ఇవ్వబడినవి. ఇవి ఆలోచన కలిగించుటకే ఇవ్వబడినవి కానీ, ఇవే ఆలోచనలు కావు.

1. ఎందుకు అనేక 'ప్రజంట్ ఇంపెరెటివ్స్', 'నెగెటివ్ పార్టికల్స్'తో 9-21లో ఉపయోగించబడినవి.

2. వరుసగా ఈ వచనాలలో ఉన్న ఆజ్ఞలను విడివిడిగా వ్రాయుము. అవి భయమును కలిగించే అనుదిన జీవన

విధులు, క్రీస్తును పోలిన జీవితమును గూర్చిన విషయాలు.

3. ఏ వచనము విశ్వాసుల పట్ల ఎలా ఉండాలో, అవిశ్వాసుల పట్ల ఎలా ఉండాలో తెలియజేయుచున్నదో తెలుసుకొనుట ఎందుకు కష్టం.

**రోమీయులకు వ్రాసిన పత్రిక 13**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.**[4] | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| నిబంధనలకు విధేయత | ప్రభుత్వానికి అప్పగించుకొనుట | క్రైస్తవుడు మరియు దేశము | దేశ అధికారుల విషయంలో చేయవలసిన విధులు | అధికారులకు విదేయులగుట |
| 13:1-7 | 13:1-7 | 13:1-7 | 13:1-5 | 13:1-7 |
| | | | 13: 6-7 | |
| సహోదర ప్రేమ | పొరుగువానిని ప్రేమించుము | ప్రేమ ధర్మశాస్త్రమును నెరవేర్చును | ఒకరి యెడల ఒకరు నిర్వర్తించవలసిన విధులు | ప్రేమ, ధర్మ శాస్త్రము |
| 13:8-10 | 13:8-10 | 13:8-10 | 13:8-10 | 13:8-10 |
| క్రీస్తు రాకడను ఎదుర్కొను విధము | క్రీస్తుపై భారము వేయుము | క్రీస్తు రెండవ రాకడ ఆసన్నమగుట | | వెలుగు కుమారులు |
| 13:11-14 | 13:11-14 | 13:11-14 | 13:11-13 | 13:11-14 |
| | | | 13:14 | |

**పఠనా చక్రము మూడు (పే. viii చూడుము).**

**పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుట.**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. దీని భావము బైబిలును గూర్చిన నీ వ్యక్తి గత తర్జుమాకు నీవే భాద్యుడివి. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, నీ బైబిలు, మరియు పరిశుద్ధాత్మ తర్జుమాలో ముఖ్యులు. నిన్ను విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఒకే ప్రయత్నములో అధ్యాయము చదువుము. విషయములను గుర్తించుము. నీవు గుర్తించిన విషయ విభాగాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్ విభాగాలు ప్రేరేపింపబడినవి కావు, కానీ తర్జుమాకు కేంద్రమై యున్న అసలు రచయిత ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నవి. ప్రతీ పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయాన్ని కలిగి ఉన్నది. 1. మొదటి పేరా గ్రాఫ్ 2. రెండవ పేరాగ్రాఫ్ 3. మూడవ పేరాగ్రాఫ్ 4. మొదలగునవి.

**1-7 వచానాలపై కాలానుగుణమైన ఆలోచనలు**

ఎ. 12వ అధ్యాయము ప్రాముఖ్యంగా క్రైస్తవుడు మరియు అతని తోటి విశ్వాసులు(19-13) మరియు సమాజంలోని ఇతరులను గూర్చి చెప్పినట్లు (14-21) 13:1-7 అధ్యాయము ప్రాముఖ్యంగా క్రైస్తవుడు మరియు ప్రభుత్వం చట్టముల గూర్చి మాట్లాడుచుంది. ఎలాగైతేనేమి ఈ పాఠ్యాంశముల మధ్య సందర్భాను సారమైన విభజనలు లేవు పౌలు వాటిని ఒకేలా చూసాడు. పవిత్రమైన మరియు లౌకికమైన విశ్వాసాలు లేవు. జీవితం అంతయు దేవునికి ప్రతి విషయంలోనూ విశ్వాసులు పరిచారకులు! ఈ రెండు అధ్యాయముల మధ్య సంబంధాన్ని 12:18లో చూడవచ్చు .

బి. చట్టముల ప్రభుత్వములపై విశ్వాసుల అవగాహన అనేక రకములు. పాత నిబంధనలో కయీను వంశంలోనే ప్రభుత్వము అభివృద్ధి చెందెను(ఆది 4:16-22). బాబేలు గోపురం ఆది. 11 దేవుని నుండి వేరై స్వపరిపాలన మానవుల ప్రయత్నానికి సంబంధించి ఉంది. ఆది ఇశ్రాయేలులోని రాజరికము దైవిక చట్టం ద్వారా మరియు గొఱ్ఱెల కాపరికి పదవి నిచ్చుట ద్వారా దేవుని పరిపాలన నిమిత్తమై యుండెను కాని మానవాళి పాపమును బట్టి అది విజయ వంతం కాలేదు. మత్తయి. 22:21 మరియు మార్కు 12:17 లోని ప్రభుత్వం యొక్క సరియైన స్థానమును గూర్చి యేసు చర్చ ప్రాముఖ్య మైంది ఈ సందర్భంలో

పౌలు యేసు మాటలను ప్రస్తావించక పోవడం ఆశ్చర్యమేస్తుంది. (1-7 వచనాలు మరియు 11వ, మత్తయి 22:15-22 మరియు 39 లకు సమముగా కన్పించినప్పటకి) ఈ పతనమైన లోకంలో ప్రభుత్వం కొరకు దేవుడిచ్చిన సరియైన పాత్ర యుండెను. చట్టముల మరియు మతపరమైన రెండు అధికారాలకు సంబంధం కలుపు విషయంలో కష్టపడుటకై అపోస్తులులు తరుచుగా బలవంతము చేయబడిరి. మానవ అధికార కార్యములపై అధారపడుతూ ఒక అనుకూల మరియు విరుద్ధమైన పనిగా ఉండుటను అది నిరూపిస్తుంది. ప్రభుత్వం చేత పౌలు బధ్రపరచబడుట మరియు హింసించ బడుట రెండును జరిగెను. ఎలాగైతేనేమి ప్రకటన గ్రంథంలో యోహాను ప్రభుత్వంను గూర్చి ఒక గొప్ప వేశ్యగా చెప్పుచున్నాడు. (ప్రకటన 17)!

మనము తప్పక ప్రభుత్వమునకు సహకరించాలి, లేకపోతే అది మన ఆత్మ నడిపింపు నైతిక జ్ఞానమును భంగము చేస్తే తప్ప పూర్తి అస్తవ్యస్త స్థితికి చట్టమల క్రమము ఎన్నుకొనదగినది (II థెస్స 2:6-7).

సి. ఇదే పాఠ్యాంశములు తీతు 3:1 మరియు I పేతురు 2:13-17 లో చెప్పబడెను

డి. మొదటి శతాబ్ధపు రోమా ఆధీనంలో యూదామతము ఒక చట్ట పరమైన మతంగా నుండెను. అనేక సంవత్సరాలకు గాను క్రైస్తవ్యం ఒక తెగగా అందరిలోను భావించబడెను (అపొ.కా. 18:12-16). ఈ మొదటి సంవత్సరములలో సేవా వాతవరణమునకు ఇది చట్టపరమైనా భధ్రత ఇచ్చెను. రోమా ప్రభుత్వానికి క్రైస్తవ్యం ఒక రాజకీయ బెదిరింపు కాదని చెప్పుట అపోస్తులలు కార్యాలు యొక్క ఉద్దేశ్యలలో ఒక్కటై యుందని చూపుతుంది. ఎలాగైతేనేమి సమాధానమును మరియు స్థిరత్వాన్ని ప్రసాదిస్తుంది(Iతిమో 2:1-2).

ఇ. అధికారులతో పౌలు వ్యక్తి గత అనుభవాల వెలుగులో ఈ భాగము తీవ్రం చేయబడింది. ఎందుకనగా ఈ భాగము (1) ప్రభుత్వ పరమైన శాసనాలకు సంబంధించిన ఒత్తిడులు రోమా సంఘంలో వున్నాయి. గనుక (ఉదా: యూదా మతాచారాలను అడ్డుకొనుట)

విశ్వసించిన యూదులు కొంతమంది రాజధానిని విడిచిపెట్టుటకు ఇదే కారణం అయి ఉండవచ్చు(ఉదా:అకుల మరియు ప్రిస్కిల్లా. అపొ.కా. 18:2). వారు అక్కడ లేకపోవుటను బట్టి విశ్వసించిన అన్యుల నాయకత్వం అభివృద్ధి చెందెను. (2) రోమాలోని పెద్దదైన యూదా సమాజంలో సువార్తను ప్రకటించుట చేత రోమాలో కారణమైన ఒత్తిడులను బట్టి ఒక "క్రైస్టస్" చేత తిరిగి సంభవించు గందరగోళానికి కారణమగుటను బట్టి క్రీ.శ 49లో చక్రవర్తి రాజధాని నుండి యూదులను చెరగొని పోయాడని ***The life of Claudius*** 25:2లో చరిత్ర కారుడైన స్యూటోనియస్ వ్రాసెను. లాటిన్ లో (**christos**) క్రీస్తు అను పదముకు ఇది భిన్నమైన ఒక గుణింతము.

**పదము మరియు వాక్యము అధ్యాయనము**

**ఎన్.ఎ.ఎస్.బి. (పస్తుత తర్జుమా) పాఠ్య భాగం 13:1-7**

**[1] "ప్రతివాడునూ పై అధికారులకు లోబడి వుండవలెను ఏలయనగా దేవుని వలన కలిగినది తప్ప మరి ఏ అధికారమును లేదు. ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడి యున్నవి. 2 కాబట్టి అధికారమును ఎదిరించువాడు దేవుని నియమమును ఎదిరించుచున్నాడు. ఎదిరించువాడు తన మీదికి తామే శిక్ష తెచ్చుకొందురు 3 ప్రభుత్వం చేయువారు చెడ్డ కార్యములకే గాని మంచి కార్యములకు భయంకరులు కారు 4 నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు వారికి భయపడక వుండగోరితిమా మేలు చేయుము అప్పుడు వారి చేత మెప్పు పొందుదువు. నీవు చెడ్డది చేసిన యెడల భయపడు . వారు ఊరకయే ఖడ్గము ధరింపరు! కీడు చేయువాని మీద ఆగ్రహం చూపుటకై మాత్రము కాక మనస్సాక్షిని బట్టియు లోబడియుండుట అవశ్యకము 6 ఏలయనగా వారు దేవుని సేవకులై యుండి ఎల్లప్పుడు ఈ సేవయందే పని కలిగియుందురు. [7]ఇందుకే గదా మీరు పన్ను కూడా చెల్లించుచున్నారు కాబట్టి యెవనికి పన్నో వానికి పన్నును, ఎవనికి సుంకమో వానికి సుంకమును చెల్లించుడి. ఎవని యెడల భయముండవలెనో వాని ఎడల భయమును ఎవని యెడల సన్మాన ముండవలెనో వాని యెడల సన్మానమును కలిగి యుండి. అందరికి వారి వారి - ఋణములను తీర్చుడి".**

**13:1 "ప్రతివాడును లోబడియుండ వలెను"** ఇది ఒక వర్తమాన కర్మిణి విద్ధివాచకము " లోబడియుండటకు కొనసాగించుమ" ని దాని భావము (తీతు 3:1 I పేతురు 2:13). "లోబడుట" అనునది ఆజ్ఞ యొక్క గొలుసును వివరించుటకు వాడబడిన ఒక సైనిక పదము. ఈ సందర్భంలో పౌలు విశ్వాసులందరికి సూచిస్తున్నాడు(ఎఫెస్సీ 5:21). ఇక్కడ పౌలు విశ్వాసులు ఒకరినొకరు లోబడి యుండాలని నొక్కి చెప్పి యున్నాడు.

మన రోజుల్లో లోబడుట ఒక విరుద్ధ పదముగా నున్నది. తగ్గింపును మరియు దేవుని లోకము మరియు దానిలో మన స్థానమును గూర్చిన లోతైన అవగాహనను రెండిటిని వర్ణిస్తున్న తండ్రికి (I కొరింథి 15:28) లోబడియుండెనని చెప్పబడెను.

ఈ విషయంలో ఆయనే మన మార్గదర్శకుడు! (లూకా.2:51)

**"పై అధికారులకు"** పౌలు ఇతర సందర్భాలలో ఈ పదము (***exousia***) ను దేవదూతల అధికారము ముఖ్యంగా దయ్యాల అధికారమును (8:38, కొలస్సి 1:16 2:10,15 ఎఫెస్సీ 1:21, 3:10 6:12) సూచించుటకు వాడినప్పటికి, ఇక్కడ ఈ సందర్భం "చట్టపరమైన అధికారులను" (I కొరింథి 2:6,8 తీతు 3:1 I పేతురు 2:13) కోరుచున్నది. మానవ ప్రభుత్వాల వెనుక దేవదూతల అధికారాలున్నవని బైబిలు సూచిస్తున్నట్లు కన్పిస్తుంది. (దానియేలు 10 మరియు ద్వితీయో 32:8 యొక్క సెప్టుజింటు "మహోన్నతుడు జనములకు వారి స్వాస్థ్యములను విభాగించినప్పుడు, నరజాతులను ప్రత్యేకించినప్పుడు ఇశ్రాయేలీయుల లెక్కను బట్టి ప్రజలకు సరిహద్దులను నియమించెను") కాని ప్రభుత్వ అధికారులు ఇంకను దేవుని అధీనంలోనే పని చేస్తున్నారు (1,4 మరియు 6,వ).

క్రింది ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేక అంశం: మానవ ప్రభుత్వము**

1 పరిచయం

ఎ. నిర్వచనం -శారీరక కనీస అవసరతలను ప్రసాదించుటకు మరియు భద్రపరుచుటకు మానవాళి వారికి వారే వ్యవస్థీకరించుటయే ప్రభుత్వము.

బి. ఉద్దేశ్యము - అచారానికి క్రమము ఎన్నుకొనదగినదని దేవుడు తలంచెను.

1. మోషే న్యాయ చట్టము ప్రత్యేకించి 10 ఆజ్ఞలు ఆ సమాజంలోని మానవాళి కొరకై దేవుని చిత్తమై యుంది. అది ఆరాధనను మరియు జీవితాన్ని సమతూకం చేస్తుంది.

2.పూర్వపు ఇశ్రాయేలులో పరలోకం నుండి దైవిక పరిపాలన అశింపబడినా, ఏ విధమైన ప్రభుత్వ రూపమును లేక నిర్మాణమును లేఖనములో సమర్ధించబడలేదు. ప్రజాస్వామ్యము గానీ, జమీందారి తనము గానీ లేఖన సత్యం కాదు. క్రైస్తవులు వారి కొరకు వారు కనుగొనిన ఏ ప్రభుత్వం పద్దతుల్లోనైన వారు సరిపడు రీతుల్లో వ్యవహరించాలి. క్రైస్తవుని ఉద్దేశ్యం సౌవార్తీకరణ మరియు పరిచర్యయై వుంది, కాని తిరుగబాటుకాదు.

సి. మానవ ప్రభుత్వం యొక్క మూలము.

1 మానవ ప్రభుత్వాన్ని గూర్చి పతానానికి ముందు కుడా స్వభావంలో ఇమిడి యున్న ఒక అవసరతని రోమన్ కేథోలిక్ బలంగా చెప్పెను. ఈ తర్కపు కథనాన్ని 'అరిస్టాటిల్' అంగీకరించినట్టు కన్పిస్తుంది. "మానవుడు ఒక రాజకీయ జంతువని" చెప్పతూ దీని చేత ప్రభుత్వం మంచి జీవితపు ఉన్నత స్థితి కల్పించుటకు ఉండెనని అతడు భావిస్తున్నాడు.

2. మానవ ప్రభుత్వంలో పతనం స్వభావ సిద్దంగా వచ్చెను . రోమన్ చర్చి నుండి విడిపోయిన వారు, ప్రత్యేకించి మార్టిన్ లూథర్ నొక్కి చెప్పాడు. " దేవుని ఎడమ చెయ్యి రాజ్యమని" అతడు దానిని పిలుస్తాడు. దుష్ట మానవులు ఆధీనంలో పెట్టుకొనుటకు వారినే అధికారంలో వుంచుట దేవుని విధానమై వుంది." అని అతడు చెప్పెను.

3. ప్రభుత్వమనునది. సముహములను కొంత మంది విజ్ఞుల ఆధీనంలో పెట్టుకొనుటకు ఆధారములని 'కార్ల్‌మార్క్స్' నొక్కి చెప్పాడు.. అతని దృష్టిలో ప్రభుత్వము మరియు మతము ఒకే విధమైన పాత్రను పోషిస్తున్నాయి.

**బైబిలు సరంజామ**

ఎ. పాత నిబంధన

1 పరలోకంలో ఇశ్రాయేలీయుల పద్ధతి వుపయోగింపబడును. పురాతాన ఇశ్రాయేలు లో యెహోవా రాజు. దేవుని ప్రత్యక్ష పరిపాలనను వివరించుటకు వాడబడిన పదం థియోక్రసీ (సమూ 8:4-9).

2. మానవ ప్రభుత్వంలో దేవుని సార్వభౌమత్వాన్ని వీటిలో స్పష్టంగా చూడగలం:

ఎ. యిర్మీయా 27:6 ఎజ్రా 1:1

బి. 2దినవృత్తాంతము 36:22

సి. యెషయా 44:28

డి. దానియేలు 2:21

ఇ. దానియేలు 2:44

**ఎఫ్.** దానియేలు 4:17,25

**జి.** దానియేలు 5:28

3. దేవుని ప్రజలు దాడిచేయు మరియు ఆక్రమించు ప్రభుత్వములకు కూడ లోబడ వలసియుంది, మరియు గౌరవించ వలసి ఉంది.

ఎ. దానియేలు 1-4, నెబుకద్నెజరు

బి. దానియేలు 5, బెల్షాజరు

సి. దానియేలు 6, దపెవేషు

డి ఎజ్రా మరియు నెహెమ్యా

4. దేవుని ప్రజలు అధికారుల కొరకు ప్రార్థించాలి.

ఎ. యిర్మీయా 28:7

బి. మిష్న అవోట్ 3:2

బి. కొత్త నిబంధన

1. మానవ ప్రభుత్వాలను యేసు గౌరవించెను

ఎ. మత్తయి 17:24-27, దేవాలయ సుంకము చెల్లించెను.

బి. మత్తయి 22:15-22, రోమా పన్నుల కొరకు ఒక ప్రధాన్యత ఇవ్వబడెను, అప్పటి నుండి రోమా చట్ట అధికారముండెను.

సి. యోహాను 19:11, దేవుడు న్యాయ సంబధమైన అధికార మిచ్చుచుండెను.

2. పౌలు మాటలు మానవ ప్రభుత్వమునకు సంబంధించి యున్నవి.

ఎ. రోమా 13:1-7, న్యాయ సంబంధ అధికారులకు విశ్వాసులు లోబడి వారి కొరకు ప్రార్థించాలి

బి. I తిమోతి 2:1-3, న్యాయ సంబంధ అధికారుల కొరకు విశ్వాసులు తప్పక ప్రార్థించాలి.

సి. తీతు 3:1, న్యాయ సంబంధ అధికారులకు విశ్వాసులు కట్టుబడి యుండాలి

3. మానవ ప్రభుత్వమునకు సంబంధించిన పేతురు మాటలు

డి. అపో.కా 4:1-31, 5:29 పేతురు మరియు యోహానులు యూదా అధిపతుల ముందు నిలబడుట (ఇది చట్టమునకు విరుద్ధంగా వారి అవిధేయతను చూపిస్తుంది)

ఈ.I పేతురు 2:13-17, న్యాయ సంబంధ అధికారులకు విశ్వాసులు తప్పక లోబడాలి.

4. మానవ ప్రభుత్వమునకు సంబంధిచిన యోహాను మాటలు

ఎఫ్. ప్రకటన 17, బబులోను వేశ్య దేవునికి విరుద్ధమైనదిగా మానవ ప్రభుత్వంను ఉదాహరణగా ఉన్నది.

ముగింపు

ఎ. మానవ ప్రభుత్వము దేవుని చేత నియమింపబడెను. ఇది రాజుల యొక్క దైవిక హక్కు కాదు కాని ప్రభుత్వపు దైవిక స్థానమై యుంది. ఏ ఒక్క విధానమును ఇతరములపై గొప్పగా సమర్థింపడే లేదు.

బి. ఒక సరియైన గౌరవ లక్షణముతో చట్ట ప్రభుత్వమునకు లోబడుట విశ్వాసుల నిమిత్తం మతపరమైన బాధ్యతై యుంది.

సి. పన్నుల ద్వారాను మరియు ప్రార్థనల ద్వారాను మానవ ప్రభుత్వమను బలపర్చటం విశ్వాసులకు తగినది.

డి. మానవ ప్రభుత్వం క్రమపరుచు ఉద్దేశంతో వుండెను ఈ పని విషయంలో వారు దేవుని సేవకులు.

ఇ. మానవ ప్రభుత్వం అంతిమమైనది కాదు. దాని అధికారం విషయంలో అది పరిమితమైంది. నియమిత దైవిక హద్దులను అది అధిగమించినప్పుడు విశ్వాసులు వారి అంతరాత్మ విషయంలో చట్ట అధికారానికి తిరస్కార ప్రాయంగా ప్రవర్తించాలి. ది సిటి ఆఫ్ గాడ్ లో ఆగస్టీన్ చెప్పినట్లు మనము రెండు పాలనలకు పౌరులం ఒకటి తాత్కాలిక మైనది మరోకటి నిత్యమైనది. మనము రెండిటి విషయంలో బాధ్యత కలిగియున్నాము. కాని దేవుని రాజ్యము అంతిమమైంది. దేవునికి సంబంధించిన మన బాధ్యత విషయంలో వ్యక్తిగతమును మరియు సహకార దృష్టి యుండాలి.

**ఎఫ్**. సాధ్యమైనప్పుడు లేఖనముల బోధల ద్వారా ప్రభుత్వ విధానాలలో ఉత్సాహంగా పాల్గొనుటకు మరియు నెరవేర్చుటకు ప్రజాస్వామ్య విధానంలో విశ్వాసులను మనం ప్రోత్సాహించాలి.

**జి.** వ్యక్తిగత మార్పు చేత సాంఘికమైన మార్పు సంభవించాలి. నిలిచిపోయేటువంటి, చివరి దినాల నిరీక్షణ ప్రభుత్వంలో లేదు . మానవ ప్రభుత్వంలన్నియు దేవుని చిత్తమై ఆయన చేత వాడబడుతున్న దేవుని నుండి వేరై పాప పూరిత సాధకాలైన

మానవ వ్యవస్థ యున్నది. "లోకము" ను గూర్చిన యోహాను వాడుకలో ఈ అంశముల కనబర్చబడెను.

**ఎన్.ఎ.ఎస్.బి.** **"ఏ అధికారములు ఉన్నవో అవి దేవుని వలననే స్థాపింప బడినవి."**

**ఎన్.కె.జె.వి.** **"ఉన్న అధికారములు దేవుని వలననే నియమింపబడినవి."**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"దేవుని వలననే ప్రారంభించబడినవి."**

**టి.ఇ.వి.** **"దేవుని వలననే ఉండినవి"**

**ఎన్.జె.బి.** **"దేవుని వలననే ఏర్పర్చబడినవి"**

మానవ అధికారములన్నింటి వెనుక దేవుడున్నాడని ఇది బలంగా చెప్పుచున్నది (యోహా 19:11). "రాజుల యొక్క దైవిక హక్కు" ను ఇది సూచించుటలేదు కానీ ఒక క్రమము కొరకైన దైవిక చిత్తమును సూచిస్తుంది. ఇది ఒక నిర్దిష్ట మైన ప్రభుత్వ విధానాన్ని గూర్చి బలంగా చెప్పుట లేదు కానీ ప్రభుత్వం గూర్చియే చెప్పబడుతుంది. పూర్తి అస్థవ్యస్థ పరిస్థితి కంటె చట్ట క్రమము మంచిది, (వ. 6)

**13.2 " అధికారమును ఎదురించువాడు"** ఇది వర్తమాన మధ్యమ క్రియ విశేషణమై యున్నది. స్థాపింపబడిన ఒక క్రమమునకు వ్యతిరేఖంగా అలవాటుగా చేయు వ్యక్తిగత తిరుగుబాటును ఇది సూచిస్తుంది. సాహిత్యపరంగా చెప్పాలంటే "ప్రతిపక్షంలో ఒకని చేర్చుట " అని వస్తుంది. (అపో.కా 18:6 యాకోబు 5:6) మార్కు 12:17 సంఘము మరియు ప్రభుత్వము రెండింటి పాలన గూర్చి యేసు స్పష్టంగా ప్రస్తావించాడు. అధికారి వారి హద్దులను మీరినప్పుడు ఏం జరుగుతుందో అపోకా 5:25-32లో మనం చూస్తున్నాము.

**"ఎదురించువాడు .... ఎదురించువారు"** ఇది ఒక కర్మిణి పదమైన సంపూర్ణ సూచకము. ఒక కర్తవ్య పరమైన సంపూర్ణ క్రియ విశేషణమౌతుంది. స్థిరపరచబడిన లేక స్థాపించబడిన తిరుగుబాటును గూర్చి మాట్లాడుచున్నది. పతనమైన ఈ లోకములోని ఒక క్రమాన్ని దేవుడు అందించాడు(4,6వ). దేవుడిచ్చిన హద్దులను చట్టపరమైన అధికారులు మీరినప్పుడు తప్ప క్రమమును ఎదిరిస్తే దేవున్ని ఎదిరించినట్టే. అధికారమునకు లోబడుట నిజమైన ఆత్మీయ స్థితియై యుంది. పతన మైన మానవాళి స్వపరిపాలనను కోరుకుంటుంది.

**"తమ మీదికి తామే శిక్ష తెచ్చు కొందరు" కె.జె.వి.** తర్జుమా కోపాన్ని సూచించే ఆశ్చర్యర్థకం పదమును కలిగియుంది. క్రీ.శ 1611 నుండి ఈ పదము ఆంగ్లబాషలో దాని అర్థం తీవ్రమైంది. ఎన్.కె.జె.వి. దానిని " తీర్పు"గా తర్జుమా చేసింది. ఈ సందర్భంలో ఇది (1) దేవుని తీర్పును లేక (2) చట్టపరమైన శిక్షను (4వ) సూచిస్తుంది. అధికారమునకు వ్యతిరేఖంగా వారి యొక్క లక్షణాలు మరియు కార్యములను బట్టి ఈ ప్రజలు వారి మిదికి వారే తీర్పును తెచ్చుకుంటున్నారు. (యోహా 3:17)

**13:3 1పేతురు 2:14 లో సమాన వాఖ్యానాన్ని చూడుము**

☐ "అధికారము" ప్రత్యేకాంశము చూడుము: 8:38 లోని *'Arche'*

**13:4 "నీకు మేలు కలుగుటకు అధికారులు దేవుని పరిచారకులు"** విశ్వాసీ అతని వ్యక్తిగత సంబంధంలో నిర్భందింపబడిన స్థితిని బట్టి చట్ట విరుద్ధంగా చెడును చేసే వారికి వ్యతిరేఖంగా ప్రభుత్వ అధికారాలు పని చేస్తున్నాయి(12:17-19) "దుష్ట ప్రజలను ఆధీనపరుచుటకు దుష్ట మనుష్యులను అధికారంలో వుంచుట దేవుని మార్గమై యున్నది" అని లూథర్ చెప్పెను.

**"యెడల "** సాధ్యమయ్యే భవిష్యత్తు కార్యము అను అర్ధమిచ్చు మూడవ తరగతి షరతులో కూడిన వాక్యమిది.

**ఎన్.ఎ.ఎస్.బి.** **" వారు ఉరకయే ఖడ్గము ధరింపరు"**

**ఎన్.కె.జె.బి.** **" అతడు వ్యర్ధముగా ఖడ్గము ధరింపడు"**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **" అధికారము వ్యర్ధముగా ఖడ్గము ధరింపదు"**

**టి.ఇ.వి.** **" శిక్షించుటకు వారి అధికారము వాస్తవమైనది"**

**ఎన్.జె.బి.** **"వారి అధికారము ఖడ్గమునకు సూచనగా ఉండుట వ్యర్థమైనదికాదు"**

"ఖడ్గము" అను (మకయిర) పదము ఉన్నత శిక్ష కొరకు ఉపయోగించు రోమా ఖడ్గమును సూచిస్తుంది. (అపొ.కా 12:2, రోమా 8:35) ఈ వాక్య భాగము మరియు అపొ.కా 25:11 ఉన్నత శిక్ష కొరకు కొత్త నిబంధనను ఆధారమును ఇచ్చుచుండగా, ఆది9:6 పాత నిబంధన కోణమును స్పష్టంగా తెలియ జేస్తుంది. భయము అస్తవ్యస్త స్థితికి ఒక ప్రభావవంతమైనా నిరోధకము!

**"వారు ప్రతీకారము చేయు దేవుని పరిచారకులు"** ప్రతీకారము (ఎక్డికోస్) అను పదము పాత నిబంధనలో అనేక మార్లు వాడబడెను లేవి. 19:18 యొక్క మొదటి భాగంలో కూడా ఇది వాడబడెను పాత నిబంధనలో ఒక వ్యక్తి అనుకోకుండానైనాను వేరొక వ్యక్తిని చంపితే, చంపబడిన వాని కుటుంబీకులు "కంటికి కన్ను" అను ప్రతీకారం తీర్చుకొనుటకు హక్కు కలిగి యున్నారు. (కర్త ప్రతీకారము) చట్టప్రభుత్వ అధికారమును పాత నిబంధన ఆచారానికి పౌలు సూచిస్తున్నట్లు కన్పిస్తుంది.

**13:5 "లోబడియుండుట ఆవశ్యకము"** ఇక్కడ రెండు కారణాలు ప్రస్తావించబడెను (1) దేవుని నుండి లేక పరిపాలిస్తున్న చట్ట అధికారుల నుండి వచ్చే శిక్షను తప్పించుకొనుటకు, మరియు (2) విశ్వాసుల మనస్సాక్షి కొరకు విశ్వాసము.

**"మనస్సాక్షిని బట్టియు"** భావవేశము కల హృదయము అను హీబ్రు పదము ఒకని జ్ఞానము మరియు దాని ఉద్దేశములను సూచించక పోతే "మనస్సాక్షి " అను గ్రీకు పదమునకు పాత నిబంధన అనుకరణ ఉండదు . వాస్తవంగా మనసాక్షి అను గ్రీకు పదము ఐదు ఆలోచనలను గూర్చిన మనస్సాక్షిని సూచించుచున్నది. (రోమా.2:15). పౌలు తన యొక్క శ్రమలలో రెండు పర్యాయములు దీనిని వాడెను. (23:1; 24:16). ఇది తనకు తెలియకుండా దేవుని విషయంలో మత సంబంధమైన ఆచారాలను అశ్రద్ధచేయుట (I కొరి. 4:4).

మనస్సాక్షి అనునది విశ్వాసుల వృద్ధి చెందుచున్న వివేచన. అది ఈ క్రింది వాటిపై ఆధారపడి ఉంటుంది.

(1) ప్రపంచాన్ని గురించిన బైబిలు ఉద్దేశ్యము (2) హృదయములో పరిశుద్ధాత్మ నివసించుట వలన

(3) దేవుని వాక్యాధారమైన జీవిత విధానానికి సంబంధించిన జ్ఞానము. సువార్తకు విధేయత చూపుట వలన మాత్రమే సాధ్యమగును.

**13:6 "ఇందుకే గదా మీరు పన్నుకూడా చెల్లించుచున్నారు"** ఇది దాని రూపము విషయంలో వర్తమాన కర్తృ పరమైన విధ్దివాచక మైనప్పటికీ ఇది వర్తమాన కర్తృపరమైన సూచనై యుంది. (**జెబి**) ప్రభుత్వ అధికారులు దేవుని సేవకులై యున్నారు కనుక స్పష్టంగా చట్టపరమైన అధికారలకు క్రైస్తవ బాధ్యతను గూర్చిన ఒక ఉదాహరణ ఇది.

**13:7 ఎన్.ఎ.ఎస్.బి.** **"వారికి చెందవలసినవన్నియు ఇయ్యుడి. పన్ను, సుంకము, భయము, సన్మానము"**

**ఎన్.కె.జె.బి.** **"పన్ను, సుంకము, భయము, సన్మానము, అందరికిని వారి వారి ఋణములను తీర్చుడి"**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"వారికి చెల్లించవలసినవన్నియు చెల్లించుట పన్ను .. ఆదాయము, గౌరవము, సన్మానము"**

**టి.ఇ.వి.** **"నీవు వారికి ఋణపడియున్నవన్నియు చెల్లించుము. నీ వ్యక్తిగత మరియు ఆస్తిపన్నులను చెల్లించుము మరియు వారినందరిని గౌరవించుము, సన్మానాలు జేయుము"**

**జెబి. పరోక్ష** **"అడుగుటకు హక్కు కల్గిన ప్రతి ప్రభుత్వ అధికారునికి చెల్లించుము ప్రత్యక్ష లేక పన్నైనను భయము లేక సన్మానమైనను"**

ఇది రెండు వేర్వేరు గుంపుల ప్రభుత్వ అధికారాలను సూచిస్తుంది. (**ఆర్.ఎస్.వి.**)కాని వారు దేవుని సేవకులుగా పని చేస్తున్నారు గనుక (1,4 (రెండు సార్లు) మత్తయి 22:15-22) ప్రభుత్వ అధికారులకు క్రైస్తవులు పన్నులు చెల్లించుట మరియు సన్మానించుటను రెండు అర్ధములనిచ్చుచున్నది.

"పన్ను" మరియు "సుంకము" అను రెండు పదముల ఇక్కడ పర్యాయ పదములు వాడబడినను (**టి.ఇ.వి.**) తర్జుమా ఒక వత్యాసమును ఏర్పరచినప్పటికీ మాటల ఉత్పత్తి శాస్త్రాన్ని విశ్లేషిస్తే (మూలర్ధాము) మొదటది జయిపంబడిన దేశము చేత పన్నులు చెల్లింపబడుటను (లూకా 20:22) మరియు రెండవది వ్యక్తిగత పన్నులను సూచిస్తుంది. (మత్తయి 17:25; 22:17, 19)

**రోమా 13:8-4 పై కాలానుగుణమైన ఆలోచనలు**

ఎ. 1-7 వచనాలు సాహిత్య భాగముగా అర్ధం చేసుకొనుట సాధ్యమవుతుంది. ఎలాగైతేనేమి 7వ వచనంలోని "ఋణము" అను అంశము 8 వచనములో వేరే విధానంలో కొనసాగింపబడును. విశ్వాసులు రాష్ట్రానికి ఒక బాధ్యతకు ఋుణపడి యున్నారు. విశ్వాసులు ఇతర మానవుల విషయంలో కుడా ఒక బాధ్యతకు ఋుణపడి యున్నారు .

బి. 11-14 వచానల వలె 8-10 వచనాలు ఒక ఏక ఆలోచనైయున్నవి. ఇతరులను ప్రేమించే విషయంలో క్రైస్తవ బాధ్యతను 12వ అధ్యాయం నుండి చర్చను వారు కొనసాగిస్తున్నారు.

సి. క్రొత్త నిబంధన విశ్వాసులకు ఒక నైతిక మార్గదర్శకంగా వుండు పాత నిబంధన పది ఆజ్ఞలను పౌలు ఉపయోగించిన తీరు దైవికంగా జీవించు విషయంలో పాత నిబంధనను గూర్చిన భయమును కొనసాగించుటను(పరిశుద్ధపరచబడుట)

చూపిస్తుంది. కాని రక్షణను (నీతిమంతులుగా తీర్చబడుట, గలతీ 3) కాదు అతని నైతిక సలహాలను నిర్మించుకొనుటకు అనే ఆధారాలను పౌలు కలుపుతున్నట్లు కన్పిస్తుంది.

1. యేసుని మాటలు

2. పరిశుద్ధాత్ముని నడిపింపు

3. పాత నిబంధన

4. యూదా బోధనల శిక్షణ

5. గ్రీకు ఆలోచన పరులను గూర్చిన అతని జ్ఞానము (ప్రత్యేకించి సహనపరులను)

"ప్రేమ నియమాన్ని" ఇది వ్యక్తీకరిస్తుంది - దేవుని కొరకు ప్రేమ. మానవాళి కొరకు ప్రేమ, దేవుని సేవజేయుట, మానవాళి సేవచేయుట!

డి. 11-14 వచనాలు ఆఖరి దినముల (కాలంతము) సంబంధాన్ని కలిగియుంది. అధికారము మరియు వెలుగుల మధ్య వ్యత్యాసము యూదా రచనల శైలి అయివున్నది. మృత సముద్రపు చుట్టతో సహా యోహాను మరియు పౌలుల రచనలలో కుడా ఇది సాధారణమైంది. "ఇప్పటికే" "ఇంకను" అను విరుద్ధ క్రైస్తవ జీవితపు సందిగ్ధత, దైవిక జీవితం కొరకు ఉత్తేజితమైంది. నూతన యుగము (దేవుని రాజ్యము) స్థాపింపబడెను. తర్వలోనే పూర్తియగును. ఈ వాక్యభాగము 1. థెస్స కు 5:1-11 చాల సమానమైనది.

ఈ. క్రీ.శ 386 వేసవి కాలంలో అగస్టీన్ జీవితం పై 13-14 వచానాలు జీవితాన్ని మార్చే ప్రభావాన్ని చూపాయి. అతని రచనకై అంగీకారములు 8:29లో ఈవిధంగా చెప్పాడు. "తదుపరి వాటిని నేను చదువ లేదు, చదవాలనే ఆలోచనే లేదు ఈవాక్యము పూర్తయిన వెంటనే ఒక స్పష్టమైన వెలుగు నా హృదయంలో ప్రవహించెను. అనుమానపు అంధకారమంతయు తుడిచిపెట్టబడెను.

**పదము మరియు వాక్యము అధ్యాయనము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమ) పాఠ్య భాగం 13:8-10**

**8 ఒకనినొకడు ప్రేమించుట విషయములో తప్ప మరేమియు ఎవనికిని అచ్చియుండవద్దు పొరుగువానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రము నెరవేర్చినవాడు? 9 ఏలయనగా వ్యభిచరివంవద్దు, నరహత్య చేయవద్దు, దొంగిలింపవద్దు, ఆశింపవద్దు అనువవియు, మరి ఆజ్ఞ ఏదైన ఉన్న యెడల అదియు నిన్ను వలే నీ పొరుగువారిని ప్రేమింపవలెనను వాక్యములో సంక్షేపముగా ఇమిడియున్నవి 10 ప్రేమ పొరుగువానికి కీడు చేయదు కనుక ప్రేమ కలిగియుండుట ధర్మశాస్త్రము నెరవేర్చుటయే."**

**13:8 "ఎవనికిని అచ్చియుండ వద్దు "** ఇది ఇప్పటికే కొనసాగింపులో వున్న ఒక పనిని ఆపుట అను అర్ధమిచ్చు 'నెగిటివ్ పార్టికల్' తో వర్తమాన కర్మరూప విధి వాచకమైయుంది. ఈ నొక్కి చెప్పబడిన వాక్యము రెండు వ్యతిరేకతలను కల్గియున్నది. ఇది పన్నులు చెల్లించు విషయములకు సంబంధించినదై యుండవచ్చు(6-7 వచనాలు). ఆర్ధిక పరమైన ఋణము ఎల్లప్పుడును ఒక ఉద్రేకమైన మరియు బలమైన ఆత్మీయతను బలపర్చుటకు విశ్వాసుల యొక్క సామర్ధ్యతను అది దోచుకొంటుంది. ఎలాగైతే నేమి, ఏ వినియోగ ఋణము లేదను దాని కొరకు ఈ వచనం ఒక నిరూపణ భాగంగా వాడ బడకూడదు. పరిశుద్ధ గ్రంథం దాని దినపు వెలుగులో అర్ధం చెప్పబడాలి అది ఒక ఉదయకాల వార్తా పత్రిక కాదు ! 8-10 వచనాలు ఒకరినొకరు (1) నిబంధన సహొదరుల వలె (మత్త 22:39-40) యోహాను 13:34-35) మరియు (2) తోటి మానవులుగా (మత్త 5:42, గలతీ 6:10) మన ప్రేమను గూర్చిన ప్రాధాన్యతను నొక్కిచెప్పుచున్నవి.

**"ఒకరి నొకడు ప్రేమించు విషయములో తప్ప"** 8-10 వచనాలు ఇది మూలమైన ఆలోచనై యుంది. (యోహాను 13:34, 15:12 రోమా 12:10, I కొరింథి 13, ఫిలిప్పీ 2:3-4 I థెస్స 4:9 హెబ్రీ 13:1 II పేతురు 1:7 I యోహాను 3:11, 4:7, 11-12)

**"పొరుగువానిని ప్రేమించువాడా"** ఈ క్రియ వర్తమాన కర్తపర క్రియా విశేణమై యుంది. ఇది ఒంటరి జీవితాన్ని లేక సందార్భనుసారమైన ప్రేమ కార్యలను సూచించుట లేదు, కాని క్రీస్తు ప్రేమను పోలిన జీవితాన్ని విధానాన్ని సూచిస్తుంది. కోయినే గ్రీకులో ***'Hetero'*** మరియు ***'allos'*** (అదే విధమైన వేరొక వ్యక్తి) బేధము పాడైపోయినప్పటికి వాస్తవంగా "పొరుగువాడు" అను పదము "వేరే విధమైన వేరోక వ్యక్తి" అయి యున్నది. ఈ సందర్భంలో ఒకని పొరుగు వాడు అను మాట సాధ్యమగు విశాల దృక్పధంలోని పదాలు విశ్వాసిని లేక విశ్వాసికాని వాడిని సూచిస్తుంది( (లూకా 12:14-21, 10:25-37) ఏలాగైతేనేమి లేవి 19:18 నుండి తీసుకొబడిన వాక్యం ఈ సందర్భంలో మరో నిబంధన భాగస్వామిని (తోటి ఇశ్రాయేలీయుని) సూచిస్తుంది.

ఇతర క్రైస్తవులను సహోదరులవలెను మరియు నశించిన ప్రజలను ఉపయోగకరమైన సోదరులుగాను క్రైస్తవులు ప్రేమించాలి. క్రైస్తవ్యం ఒక కుటుంబం వంటిది. ప్రతి సభ్యుడును పూర్తి ఆరోగ్యం మరియు ఎదుగుదల కొరకు జీవిస్తున్నాడు, సేవిస్తున్నాడు (1కొరింథి 12:7).

**ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ధర్మశాస్త్రమును నెరవేర్చెను"**

**టి.ఇ.వి. "ధర్మశాస్త్రమునకు లోబడెను"**

**జె.బి. "నీ బాధ్యతను నెరవేరుస్తున్నావు"**

ఈ సాధారణ గ్రీకు క్రియ (***Pleroo***) పదము అనేక రీతులుగా అనువదించబడును. "ఇది నెరవేర్చబడి కొనసాగుచున్నద"ను అనువాదం కలిగిన వర్తమాన కర్తరూప సూచనిది. రాబర్టుహాన్నా, 'ఎ గ్రామటికల్ ఎయిడ్ టు ద గ్రీకు న్యూటెస్టమెంట్' లో 'ఎ.టి. రాబర్ట్సన్' దానిని ప్రస్తావించి ఇలా పిలిచాడు."నీతి సూత్ర సంబంధమైన ఒక సంపూర్ణత (పొందుకొనిన వారి చేత బాగా తెలిసిన ఒక సాంప్రదాయ సత్యము)" (పేజి 28). 10 వ వచనంలో అది తిరిగి చెప్పబడెను ( గలతి 5:14, 6:2 ).

**13:9** క్రొత్త నిబంధన విశ్వాసులను పురిగొల్పుటకు మోషే ధర్మశాస్త్రమును ఉపయోగించుట ( నిర్గమ 20:13-17 లేక ద్వితీ 5:17-21 మరియు లేవి 19:18) పౌలుకు సాధారణమైన విషయం. ఎఫెస్సీ 6:2-3 లో క్రైస్తవుల కొరకు ఒక ప్రేరణగా 10 ఆజ్ఞలలో ఒక దానిని పౌలు ఉపయోగించాడు (Iతిమోతి 1:9-10). ఈ పాతనిబంధన వాక్య భాగము రక్షణ కొరకు అధారములు కాదు గాని దేవుని విషయంలో, ఇతరుల విషయంలో మానవులు ఎలా వ్యవహరించాలో తెలుపబడిన దేవుని చిత్తమై యున్నది. (రోమా 15:4, Iకొరింథి 10:6-11). సాధ్యమైనంతగా పాత నిబంధన నుండి ప్రస్తావించడం రోమా సంఘంలోని యూదా మరియు అన్య విశ్వాసులను సూచించుటకు పౌలు విధానమై యుంది. "నెరవేర్చబడును" అను పద ప్రయోగము మత్తయి 5:17 లో ధర్మశాస్త్రముపై యేసు చర్చకు సంబంధించినదైయుంది.

ఇది కేవలం ప్రత్యేకించి మోషే ధర్మశాస్త్రాన్ని సూచించుట లేదు గాని సాధారణమైన చట్టమును, అలాగే సాంఘిక విధుల వలె ధర్మశాస్త్రమును సూచిస్తుంది(**అజె**). ఎలాగైతేనేమి, 9వ వచనంలోని పౌలు పాత నిబంధన నుండి తీసుకువచ్చిన వాక్యం మోషే ధర్మశాస్త్ర ఆధారమును సూచిస్తుంది. నిజముగా ప్రేమ మాత్రమే నెరవేర్చగలదు కాని మానవ పాలనను అనుసరించుట కాదని గమనించుము! క్రింది ప్రత్యేక అంశమును చూడుము.

**ప్రత్యేకాంశము:- మోషే ధర్మశాస్త్రముపై పౌలు దృక్పధాలు.**

ఎ. ఇది మంచిదియు దేవుని నుండి వచ్చినదై యుంది (రోమా 7:12,16)

బి. నీతికి మరియు దేవుని చేత అంగీకారమునకు ఇది మార్గము కాదు (అది ఒక శాపము కూడా కాగలదు, గలతి 3)

సి. ఇది దేవుని స్వయం ప్రత్యక్షత కనుక ఇంకను విశ్వాసులకొరకు ఇది దేవుని చిత్తమై యున్నది. (విశ్వాసులను ఒప్పించుట మరియు లేక ప్రోత్సాహించుటకు పౌలు తరచుగా పాత నిబంధన వాక్యములను ప్రస్తావించెను)

డి. విశ్వాసులకు పాత నిబంధన చేత సమచారం అందిచబడెను (రోమా 4:23-24, 15:4 , 1కొరింథి 10:6-11) కాని పాతనిబంధన చేత రక్షింపబడలేదు. (అపో.కా. 15, రోమా 4, గలతి 3, హెబ్రీ )

ఇ. ఇది క్రొత్త నింబధనలో ఈ పని చేస్తుంది.

1. పాపజీవితాన్ని చూపించుటకు (గలతీ 3:15-29)
2. సమాజంలోని విమోచింపబడిన మానవాళిని నడిపించుటకు
3. క్రైస్తవ నైతిక నిర్ణయాలను తెలియ జేస్తుంది.

ఇది శాపము నుండి దీవెనకు మరియు శాశ్వత స్థితికి పయనించు వేదాంత ప్రతిబింబమై యుంది. మోషే ధర్మ శాస్త్రం పౌలు దృక్పదాలను అర్థం చేసుకొనుటకు ప్రయత్నించుటలో సమస్యకు కారణమవుతుంది."***A man in christ***" అనే పుస్తకంలో జేమ్స్ స్టీవార్ట్ విపరీతార్థపు ఆలోచనను మరియు రచనలను చూపెను.

" ఒక వ్యక్తి తాను వినియోగించు కొను పదములను సాధ్యమైనంతగా మార్పులేని విధంగా కూర్చుటకు ఒక ఆలోచన విధానమును మరియు సిద్ధాంతమును నిర్మించుటకు తనను తాను కూర్చోను వ్యక్తిని నీవు సాధారణంగా ఆశించవచ్చు ప్రాధాన్యత కల్గిన అతని ఆలోచనలు పద సముదాయాల శాస్త్రంలోని సంక్షిప్తత వద్ద గురి కలిగి యుండుటను నీవు అతని నుండి అశింపవచ్చు. ఒక నిర్దిష్ట విధానంలో నీ గ్రంధకర్త చేత ఒక్కసారి వుపయోగించబడిన పదము, ఆ విధానము రచనంతటిలో వుండాలని నీవు కోరుకుంటావు కానీ పౌలు నుండి దాని కొరకు చూస్తే నిరుత్సాహం

మొదలవుతుంది. అతని పద సముదాయ శ్రాస్తంలో ఎక్కువగా అస్థిరమైనవి కావు " ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది. అని అతడు అంటూ "అంత రంగ పురుషుని బట్టి దేవుని ధర్మశాస్త్రము నందు నేనానందిస్తున్నాను. " అంటున్నాడు. (రోమా 7:12, 22) కాని అతడు మరొక చోట చెప్పుచున్న ***'nomos'*** యొక్క శాపము నుండి అను కోణము దానిని స్పష్టంచేయుచున్నది. క్రీస్తు ధర్మశాస్త్రం యొక్క శాపము నుండి మనలను విమోచించెను. (గలతీ 3:13) అని అనుచున్నాడు. (పేజి26)

## ప్రత్యేకాంశము నిర్గమకాండము 20 పై అధ్యాయనము

నిర్గమ 20:13, నరహత్య

### 1. సందర్భము

ఎ.సాంఘిక పరమైనవిగా కనబడు ఆజ్ఞలు కూడా వాస్తవానికి ఆత్మ సంబంధమైనవని మనం గుర్తించుకోవాలి. స్పష్టంగా మరియు విమోచనకైన దేవుని సార్వభౌమత్వం ఈ ఆజ్ఞలలో ప్రతిబింబిస్తుంది. సరియైన దృక్పదంలో నరహత్య చేయవద్దు అను ఆజ్ఞను ప్రతి మనిషిలోని దేవుని స్వరూపమును మరియు మానవ జీవితాల కొరకైన దేవుని శ్రద్ధలను గూర్చిన వాక్యమైయుంది.

బి. ప్రతి ఆజ్ఞ విశ్వాసపు సమాజమును ప్రతిబింబింప చేస్తుందని గుర్తించు కొనవలసి యున్నది. విశ్వాస సమాజంలో, చట్ట విరుద్ధంగా ఒకని జీవితాన్ని గూర్చి మాట్లాడుకోవడంపై నిషేధం ప్రాముఖ్యం గాను మరియు వాస్తవం గాను దృష్టి పెట్టబడింది.

**II.** సూచనప్రాయ పదముల, పద అధ్యాయనము

ఎ. 'నరహత్య'

1. ఒక ప్రాణాన్ని తీయుటకు అరుదుగా వాడబడిన పదమిది (రాసహ్), పాత నిబంధనలో 46సార్లు మాత్రమే వాడబడెను.ఇంకను రెండు అదనపు పదములుండెను.

ఎ. హరాగ్, 165 సార్లు వాడబడెను.

బి. హేమిట్, 201 సార్లు వాడబడెను.

2. ఆ పదము (రాసాహ్) వాస్తవమైన ఒక పరిమిత అర్థమును మరియు ఒక విశాలమైన అర్థమును కలిగి యుండినట్లు కన్పిస్తుంది.

ఎ. 'విడిపించు సమీప బంధువు' లేక **'go'el** తో తరుచుగా సంబంధం కలిగి, ముందుగానే ధ్యానించిన విధానంలో చట్టరీత్యా ఒక నిబంధన భాగస్వామి ప్రాణమును తీసివేయుటకు, నిజంగా ఇది సంబంధం కలిగి యుంది. ఈ వాడుక ముందు ప్రణాళికను కల్గియుండెను కాని చట్టపరమైన ప్రతీకార విధానంలో నుండెను (సంఖ్యా 35ః30-34; లేవి 24ః13-23). వాస్తవానికి **Lex Taionis** అయిన 'కంటికి కన్ను' (ఆది 9:5-6) ప్రతీకారమును పరిమితం చేయు ఒక విధానము తరువాత, ఆశ్రయ పురములు (ద్వితి 4ః41; యెహోషువా20ః3) స్థాపించబడెను, అందుచేత అనుకోకుండానో లేక ఉద్దేశ్య పూర్వకంగానో సమాజంలోని వేరొక సభ్యుని చంపిన సభ్యుడు భాదిత కుటుంబీకుల ఉగ్రతను నుండి పారిపోగలడు.

బి. ఒక ప్రాణమును తీయుట వెనుక ఉద్దేశ్యమును లేక లక్షణమును సూచించుటకు ఈ పదము తరువాత వాడుకలోనికి వచ్చెను. 'ఉద్దేశ పూర్వకంగా' అను అంశము 'అత్యధిక ప్రాధాన్యత' కలది (నిర్గమ 21ః12-14; సంఖ్యా 35ః11-22; ద్వితీ 28ః24).

సి. ఈ ఆజ్ఞలో ఈ ప్రత్యేకత చాలా ప్రాముఖ్యమైనదాయెను. ఈ సందర్భంలో, కట్టుబాటు కల్గిన సమాజంలో ఇతరులను మాత్రమే ఇది సూచిస్తుంది. ఇది 'విమోచించ గల్గిన సమీప బంధువుకు' లేక రక్త ప్రతీకారానికి సంబంధించింది. ఎలాగైతేనేమి ఒక హంతకున్ని సూచించుటకు తర్వాతి వాక్య భాగములైన హోషెయా 4ః2 మరియు యిర్మియా 7ః9 లో ఈ పదము వాడబడెను. అవి పది అజ్ఞలను ప్రతిబింబిస్తున్నాయి. ఈ పదము ధర్మశాస్త్రమును మాత్రమే కాదు కాని ఆ ఉద్దేశాన్ని కూడా సూచిస్తుంది. అది పొరుగువాని నుండి తోటి మానవుని వద్దకు విస్తరిస్తుంది.

3. ఈ పదము ఆధునిక నీతి నియమాలకు సంబంధించిన మరణశిక్షకు, యుద్ధానికి సంబంధించినవి కావు అనునది స్పష్టము. పవిత్ర యుద్ధంతో లేక సమాజపు మరణశిక్షలతో యూదులకెన్నడునూ సమస్య లేదు (లేక, ఆ విషయనికొస్తే, అపవిత్ర యుద్ధం).

4. మన ఆధునిక సంస్కృతి కొరకు ఉత్తమమైన తర్జుమా 'ముందుగా నిర్ణయించుకొనిన హత్య' అయివుంది.

### III సంధర్భానుసారమైన ఆలోచనలు

ఎ. రెండు హీబ్రూ పదములచేత మాత్రమే ఆరవ, ఏడవ మరియు ఎనిమిదవ ఆజ్ఞలు తయారైనవి. అవి అంశమునకు చాలా చిన్నవి.

బి. అందరి జీవితం వలే ప్రాణము దేవునికి సంబంధించినది. ఇతరుల పట్ల మన వ్యవహారము దేవుని గూర్చిన మన ఆలోచనలను ప్రతిబింబిస్తుంది.

**IV.** క్రొత్త నిబంధన పోలికలు

ఎ. యేసు

1. మన దినములలో ఈ వాక్యభాగము ఎలా అన్వయింపబడుతుందో దానిని గూర్చిన మన ఆధునిక చర్చకు సరియైన నిర్ధారణను ఈ ఆజ్ఞపై యేసు వివరణ (మత్తయి 5:21-26) యిస్తుంది.

2. క్రియల యుగములో నుండి ఆలోచనల యుగములోనికి పది ఆజ్ఞలను యేసు స్పష్టంగా కదిలించెను. మనము ఏది ఆలోచిస్తున్నామో అదే అయి ఉండెను. 'ఒక మనిషి తన హృదయములో ఏమి ఆలోచిస్తున్నాడో అతడు అదే అయి ఉన్నాడు. 'మనము సాధారణంగా యిచ్చే కీర్తి కంటే జీవితము గూర్చిన ఆలోచన మరి ఎక్కువగా విశేషమైనది మరియు ప్రత్యేకమైనది.

బి. యోహాను

1. I యోహాను 3.15 కోపము అను ఇదే అంశము నరహత్యగా భావించి ప్రస్తావించబడెను.

2. మత్తయి 5.21 మరియు I యోహాను 3.15 లో వేరు వేరు గ్రీకు పదములను వాడినను, వాటి అర్థము ప్రాముఖ్యంగా ఒకటే అయి ఉన్నది.

3. I యోహాను 4.19-21 అనుకూల ధృక్పదమును గమనించుము.

**V.** అన్వయ సత్యాలు

ఎ. అనుకోకుండా నరహత్య చేసినవాడు ఆశ్రయ పురములకు పారిపోవుటను బట్టి రక్త ప్రతీకారమును తప్పించుకొనగల్గినను ప్రధాన యాజకుని మరణము వరకు ఆ పట్టణములో బంధీగా ఉండుటకు అతడు జరీమాన కట్టవలసి యుంది. (సంఖ్యా35, యెహోషువ 20) అతని పని యొక్క దుష్ఫలితము నిలిచే వుంటుంది.

బి. పూర్వికులు ఆత్మహత్య అను సంఘటనను ఆలోచించక పోయినా ఈ వచనం నేరుగా ఆత్మహత్యను సూచించుట లేదు. కాని దేవుడు మానవుని జీవితాన్ని ఆయన స్వరూపంలో సృజించుటలో ఉన్న ఆయన ఉద్దేశ్యము మరియు ఆయన సర్వాధికారము మరియు మానవ జీవితపు పరిశుద్ధతను గూర్చిన ఆత్మీయ నియమాన్ని ఈ వాక్య భాగము అందిస్తుంది. ఈ విషయములో మన దినములకు ఒక బలమైన మాటను ఈ వాక్య భాగము మాట్లాడుచున్నది.

సి. ఎలాగైతేనేమి ఈ వాక్యభాగము ఆధునిక ప్రశ్నలైన 1. ఉన్నత శిక్ష లేక, 2. యుద్ధములను గూర్చి ఒక నిర్దిష్టమైన మాటను మాట్లాడలేదు. ఇశ్రాయేలుకు ఇవి వారిలో చెడు విషయాలు కావు. ఇశ్రాయేలీలు ఈ రెండు కార్యములలో పాల్గొంటారు. **జీవితపు సూచన నియమం దేవుని స్వరూపంలో చేయబడి ఆయన ఆధీనంలో ఉందనునది ఈ విషయంలో ఒక ప్రాముఖ్యమైన సత్యము.**

డి. మానవ జీవితపు హుందాతనము మరియు పవిత్రతను గూర్చిన అవసరమైన మాటను ఈ వాక్యభాగము మాట్లాడలేదు. విశ్వసించు సమాజములో ఉన్న మనము మన సొంత కార్యముల విషయములలో మాత్రమే కాక సమాజపు విషయాలలో కూడా పరిచారకులమై ఉన్నాము. జీవితము అను కానుక వ్యక్తి గతమును, సహకారమును అయి ఉన్నది.

మన స్వంత శరీరముల విషయంలో శారీరక, సాంఘిక మరియు మానసిక దూషణము విషయంలో మనం బాధ్యులమై యున్నాము. అంతేకాక మన సమాజంలోని యితరులకు మనము శారీరక, సాంఘిక మరియు మానసిక దూషణయై యున్నాము. మనము మాట్లాడుటకు మరియు పద్ధతిని మార్చుటకు అనుమతించిన మన సంస్కృతి వంటి సంస్కృతిలో ఇది ప్రత్యేకించి నిజమై యుంది. మనము మన సహోదరులకు కావలివారము!

## నిర్గమకాండము 20:14, వ్యభిచారము

1. సంధర్భము

ఎ. ఒకని పొరుగువాని జీవితము, భార్య మరియు ఆస్తి పట్ల గౌరవాన్ని బట్టి దేవుని పట్ల ఒకని గౌరవానికి సంబంధించిన ఆజ్ఞ ఇదియని స్పష్టమగుచున్నది. (యిర్మి 5:8). 'సెప్టాజెంట్'లోని ఈ ఆజ్ఞల ప్రత్యేక క్రమాన్ని బట్టి ఇది నిర్ధారింపబడెను.

బి. ద్వితియోప దేశ కాండము యొక్క సమానత ఈ పూర్వపు సత్యం మన సంస్కృతికి స్వీకరించుటకు సరిపోయిన స్థితిని చూపిస్తుంది.

సి. తల్లిదండ్రులను గౌరవించుట ఒక స్థిర సమాజానికి మూలముగా కన్పించినట్లు, ఈ ఆజ్ఞ కూడా దాని వలె నున్నది.

డి. మన కుటుంబ జీవితాలు మరియు లైంగిక జీవితాలపై దేవుని యాజమాన్యాన్ని మరియు ఆధీనమును కూడా ఈ ఆజ్ఞ సూచిస్తుంది.

ఇ. 4వ ఆజ్ఞ ఆదికాండము 2:1-3 పై ఆధారపడి యుండినట్లు ఈ ఆజ్ఞ ఆదికాండము 2:24 పై ఆధారపడి యుండినట్లు కన్పిస్తుంది.

**II.** పదముల అధ్యాయనము

ఎ. ఈ భాగములో పెద్ద పదం 'వ్యభిచారం'. ప్రాచీన హెబ్రీ సంస్కృతి యొక్క వెలుగులో ఒకడు ఈ పదమును అర్థం చేసుకొనుట క్లిష్టమైనది.

1. 'జారత్వము' అను పదము పాత నిబంధన సంధర్భంలో ఒక ప్రత్యేకమైన పదమిది. లైంగిక సంబంధం విషయంలో కనీసం ఒక వ్యక్తి వివాహితుడై యుండిన యెడల దానిని వ్యభిచారం అంటారు. ఇద్దరు వ్యక్తులూ వివాహం కానివారైతే దానిని 'జారత్వము' అంటారు.(సామె 29:3, 31:3). క్రొత్త నిబంధన గ్రీకు పదములలో ఈ తేడా కన్పించలేదు.

2. 'భూమి' యొక్క దేవుని వాగ్ధానములో నిక్షిప్తమైయున్న స్వాధీనపు హక్కుల ప్రాముఖ్యతకు ఇది సంబంధించింది కనుక వివాహ స్థితిపై నొక్కి చెప్పబడుట యొక్క కారణమును సాధ్యమైనంతగా ఇది వివరిస్తుంది. ప్రతి 50 సంవత్సరాలకు (జూబ్లీ) భూమి అంతయు నిజమైన గోత్ర కర్తలకు తిరిగి ఇవ్వబడును.

3. మోషే శాసనాల ముందు వ్యభిచారం సాంస్కృతిక పరంగా ఖండించబడింది (ఆది 12:10; 26:7; 39:9).

4. వ్యభిచారం వీరికి విరుద్ధమైన పాపముగా కన్పిస్తుంది.

ఎ.పొరుగువానికి - నిర్గమ 20:14; ద్వితియో 5:18

బి.వివాహమునకు - లేవికాండము 18:20

సి.దేవునికి - ఆదికాండము 20:1-13; 26:7-11

5. ఇద్దరు వ్యక్తుల మరణం చేత ఇది శిక్షింపబడుతుంది.

ఎ.లేవీకాండము 20:10

బి.ద్వితియోపదేశకాండము22:22-24

సి.యెహెజ్కేలు 16:40 (అలంకార రూపము)

డి.సామెతలు 1-9 లో బలమైన హెచ్చరికలను కనుగొంటాము.

**III.** క్రొత్త నిబంధనకు గల సంబంధము

ఎ. లేవీ కాండము 19:18ను పాత ప్రత్యక్షతకు సంక్షిప్తతగా యేసు వుపయోగించాడు(లూకా10:27). ఇది పది ఆజ్ఞలు ఇతరుల పట్ల స్పందనకు సంబంధించినది అని దృఢపరుస్తుంది.

బి. మత్తయి 5:28లో యేసు ఈ ఆజ్ఞను తీవ్రతరం చేస్తున్నాడు. క్రియ కంటే ఉద్దేశ్యముపై నొక్కి చెప్పబడటానికి ప్రాధాన్యత ఇచ్చెను. మనస్సును ప్రాణమునకు మూలముగా యూదులు చూశారు. హృదయంలో ఆలోచన ఏదైయుందో అదే వాస్తవము (సామె 23:7). పలుకబడిన పది మాటలను జరిగించుటకు ఇది దాదాపుగా అసాధ్యం చేస్తుంది-అది ఉద్దేశ్యమై యుంది (గలతీ 2:15-3:29).

**IV.** ఆధునిక అన్వయము

ఎ. దేవుని నామములో జీవితకాలపు విశ్వాస సమర్పణ కొరకు వివాహము సాధ్యమైనంతగా ఒక ఉత్తమమైన ఆధునిక సాదృశ్యముగా నున్నది. పా.ని.లోని నిబంధనా అంశాల వాస్తవాలను అర్థంచేసుకొనుటకు ఇది మనకు మంచి అవకాశము (మలాకీ2:14). మానవ లైంగిక విషయాలతో కలిపి మన సహచరుల యొక్క అన్ని విషయాలలో మన గౌరవం ఈ వచనం యొక్క ముఖ్యాంశాన్ని అవగాహన చేసుకొనుటకు మనకు సహాయం చేస్తుంది.

బి. తల్లిదండ్రులను గౌరవించుట వలె వివాహ స్థిరత్వము మరియు గౌరవములు సాంఘిక బలమును మరియు ఆయుర్దాయములై యున్నవి.

సి. మానవ లైంగికత్వము దేవుని నుండి వరమై యున్నదని నొక్కి చెప్పవలసి యుంది. ఆది మానవుల కొరకు ఆయన ఆలోచనయు మరియు చిత్తమునై యున్నది. ఈ సలహాలు మానవుని స్వేచ్ఛను లేక ఆనందాన్ని నిరోధించుటకు కాదు గాని పతనమైన మానవుని కొరకు దైవిక నడిపింపైయున్నది. మన దీర్ఘకాల ప్రతిఫలం మరియు సంతోషం కొరకు హద్దులు

తెలుపబడెను. మానవుడు దేవుని యొక్క అన్ని వరములను కల్గియుండినప్పటికీ, లైంగికత్వమును అతడు దూషించినను, దేవుని ఆధీనము మరియు నడిపింపు క్రింద ఉండిన మానవకోటిలోనే అది ఒక శక్తివంతమైన నడిపింపైయుంది.

డి. మానవులు దేవుని స్వరూపంలో సృజింపబడినారు కనుక లైంగిక జీవితం కాపాడబడాలి. అందువలన ఆ వ్యక్తి (పురుషుడు లేక స్త్రీ) యొక్క పవిత్రత కొనియాడబడును. మన పతనమైన దృష్టి 'నా' మీద ఈ విషయంలో పూర్తిగా స్పష్టమైంది.

నిర్గమ 20:15, దొంగిలించుట

**I.** సాధారణ సమాచారము

ఎ. పది ఆజ్ఞలలోని ఇతర క్రమాలవలె, మన విశ్వాసము, ప్రేమ మరియు దేవుని కొరకు గౌరవము మన అనుదిన జీవితాల పవిత్ర మరియు లౌకిక కోణాలలో కనబడాలి. మనం దేవుని ఎరిగియున్నామని చెప్పుతూ తదుపరి మన నిబంధన భాగస్వామిని కొల్లగొట్టుట ఒక అసహ్యామైన కార్యము (1యోహా 4:20-21; 2:7-11).

బి. కట్టుబాటు సమాజపు సహవాసాన్ని కలిగియుండుటకు సహాయం చేయుటకు ఈ ఆజ్ఞ యుండెను. అయోమయ మరియు వెదుకులాడుతున్న లోకాన్ని మన దేవుని యొద్దకు మన ఆత్మీయ సహవాసపు నాణ్యత ఆకర్షిస్తుంది. ఇది లేఖనాల ఉద్దేశ్యమైయుంది.

సి. మన జీవితమంతటిపై దేవుని యాజమాన్యాన్ని ఇతర ఆజ్ఞలు దృష్టి ఎలా పెట్టినవో ఈ ఆజ్ఞ కూడా పెట్టెను. మనం పరిచారకులం, యజమానులం కాదు. ఆస్తుల వైపు మన పతన నడిపింపు ఖర్చు లేకుండా నిషేధింప బడుటయే దీని వెనుక కారణం. (కీర్త. 50:10-12)

**II.** పదము మరియు వాక్యము అధ్యాయనము

ఎ. హీబ్రులోని రెండు పదముల చేత తయారు చేయబడిన పది ఆజ్ఞల యొక్క రెండవ సగంలో మూడవ ఆజ్ఞ ఇది.

బి. నిషేధం యొక్క అభ్యంతరము కనిపించుట లేదు. ఇది సాధారణంగా వీటి చేత బలపరచబడెను.

1. మునుపటి రెండు ఆజ్ఞల సందర్భము ఉత్తమ చట్ట విరుద్ధములను సూచిస్తుంది.

2. దీనికి సంబంధించిన రెండు పాఠ్య భాగములు వెంటనే జరుగు (నిర్గమ 21:16) మరియు బహుదూరమైనదియు అయివున్నది. (ద్వితీయో 24:7) ఆది 37 కూడా చూడుము.

సి. ఎలాగైతేనేమి, సులభస్థితి కూడా సమర్పించదగినది.

1. ప్రేరణ చేత ఇది మన కొరకు వ్రాయబడెను.

2. నిషేధపు ఉత్తర్వు యొక్క పరిధిని ఇది విశాల పరుస్తుంది.

3. దొంగతనమునకు సంబంధించిన తదుపరి సందర్భంలో కూడా ఇది ఒక సమమైన వాక్య భాగమై ఉంది నిర్గమ 22:1

4. దొంగతనమును సూచించుటకు యేసు ఈ భాగమును స్పష్టంగా ప్రస్తావించెను. (మత్త. 19:18).

డి. ఇతర ప్రాచీన చట్ట నిబంధనలలో దొంగతనము కూడా ప్రస్తావించబడెను. కాని సాధారణంగా మరణము, ఇష్టమొచ్చిన రీతిలో భాదటం, లేక పరిహారం దానికి శిక్షయై ఉన్నది.

ఇ. ఈ సత్యమును నిర్వచించు మరియు వివరించు కొన్ని ప్రత్యేకమైన సమాన భాగములు ఉండెను.

1. లేవికాండం.19:1-18 - 'మీ దేవుడైన యెహోవానగు నేను పరిశుద్ధుడనై యున్నాను. కనుక మీరు పరిశుద్ధులై యుండుడి".

ఎ. మన దేవుడు మరియు మన తండ్రి యొక్క కుటుంబ వ్యక్తిత్వాలను మన జీవిత విధానం ప్రతిబింబించాలి(18వ).

బి. మన అనుకూల కార్యములను మరియు విరుద్ధ నిషేధాలు రెండింటి విషయంలో మన విశ్వాసం అనుదినము మన జీవితాలను ప్రభావితం చేస్తూ సరియైన ఉద్దేశముల చేత రెండింటికి సమాచార మివ్వాలి(17వ).

సి. అవసరతలో ఉన్న మరియు అంటరాని వారి పట్ల కనికరము, 9-10వ. పొరుగు వారి పట్ల ఉన్న తిరస్కారాన్ని చీల్చివేయుటకు ఒక సూచనైయున్నది (11వ).

2. ఆమోసు 8:4-7 దేవుడు అణచివేతను అసహ్యించుకొనును.

3. మీకా.6:6-8 దేవుడు మన క్రియలన్నిటిలో సరియైన ఉద్దేశాలను కోరుకొనుచున్నాడు. మనము ఎందుకు దొంగతనము చేయము అనునదియే సమస్యయైయున్నది.

4. నిర్గమ. 22:1 తరచుగా దొంగతనమును గూర్చిన సత్యము మన ఆధునిక చర్చలో లేకపోవుట పరిహారమై ఉన్నది; పాపము ఎల్లప్పుడును వెలకట్టబడును.

**III.** అన్వయ సత్యాలు

ఎ. జాయ్ డేవిడ్ మేన్ భార్యయైన సి.యస్.లేవి పది ఆజ్ఞల పై ఒక సంతోషకరమైన పుస్తకమును రాసెను. "దేనిని వ్యర్థంగా సంపాదించుటకు మీరు ప్రయత్నించవద్దు" అని ఈ ఆజ్ఞను ఆమె తర్జుమా చేసెను. ఇది నిశ్చయముగా ఆస్తులను మించిన అవకాశమును కల్పించుచున్నది. ఆమె ఈ విధంగా చెప్పెను. "ఆస్తి అనునది పాపము కాదు లేక విడదీయ లేనిది కాదు, కాని రొఖ్ఖమును, దేవుని నుండి ఒక నమ్మకమును అయి ఉన్నది.

బి. పతనమైన హృదయం యొక్క అన్ని ఇతర పాపముల వలె దొంగతనము ఒక నూతన హృదయం సమర్పింపబడుతుంది. ఎఫెస్సీ 4:28. "తీసుకొనుట" అను పాత స్వభావం "పంచుకొనుట" అను క్రొత్త స్వభావం లోనికి ఎలా మార్చబడుతుందో అది ఆశ్చర్యకరమైనది.

సి. దేవుని పట్ల మనకు ఉన్న గౌరవం ఇతర నిబంధన భాగస్వాముల పట్ల మన గౌరవంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ సత్యము పది ఆజ్ఞల యొక్క ప్రాముఖ్యతను తగ్గిస్తుంది.

డి. ఆధునిక వ్యక్తి అనేక రీతులుగా దొంగిలిస్తున్నాడు.

చర్చించుకోదగిన ప్రశ్నలు:-

1. ఆధునిక వ్యక్తి దొంగతనము చేయుటను ఎలా ఆచరిస్తున్నాడు?

2. మారు మనస్సుకు పరిహారము ఎలా సంబంధము కలిగియున్నది?

3. ఆస్తి యొక్క స్వలాభ దృక్పథంతో ఈ వచనం ఎలా సంబంధము కలిగియున్నది?

నిర్గమకాండం.20:17, ఆశించుట

1. పరిచయం:-

ఎ. కడపటి అయిదు ఆజ్ఞలకు మధ్య ఉన్న సంబంధాన్ని క్రింది వాటిలో చూడగలము.

1. 6,7, మరియు 8ఆజ్ఞలు ఒక బాహాటపు క్రియలో ఒక నిబంధన భాగస్వామి యొక్క నామమును నిషేధిస్తున్నది.

2.9వ ఆజ్ఞ ఒక నిబంధన భాగస్వామిని మాటల ద్వారా గాయపరచుట నిషేధిస్తుంది.

3.10వ ఆజ్ఞ ఒక నిబంధన భాగస్వామిని ఆలోచన ద్వారా గాయ పరచుటను నిషేధిస్తుంది.

బి. లోభత్వ కార్యము దురాశపడు వ్యక్తిని విచ్ఛిన్నము చేస్తుంది కాని పొరుగు వానిని కాదు. అయినను ఆలోచనల క్రియలను ప్రోత్సహించునని ఈ ఆజ్ఞ యొక్క ఉద్దేశ్యము.

సి. ఇశ్రాయేలు యొక్క ప్రాచీన చట్ట నిబంధనలలో కనిపించి సమీప ప్రాచీన తూర్పు తీర ప్రాంతం ఇతర చట్ట నిబంధనలలో కనిపించని ఒక ప్రత్యేక అంశముగా ఈ ఆజ్ఞను కొంతమంది చూస్తారు. ఈ నూతన అంశము ఆలోచనలకు నిషేధము కాగలదు. ఆలోచనా జీవితము దుష్ట కార్యములకు మూలము కాగలదని ఇశ్రాయేలీయులు గ్రహించుట వాస్తవమైనది (సామెతలు 23:7, యాకోబు1:14-15). ఇంకను ఈ వచనం క్రియలలో, చూపించబడు ఆలోచనలకు సంబంధించునట్లు కనిపిస్తుంది. అనేక వాక్య భాగాలు ఒక ఫలితపు క్రియతో సంబంధము ఉన్నట్లుగా దురాశ అను పదమును చూపిస్తాయి. (ద్వితియో 7:25, యెహోషువా 7:21, మీకా 2:2).

డి. మొదటిదియు మరియు ఆఖరిదిగా జాబితాను తయారుచేయుటపై నొక్కిచెప్పబడుట నిజమైతే ఈ ఆజ్ఞ యొక్క ప్రత్యేకత కన్పించును. దేవుని పట్ల ప్రత్యేకమైన ఆరాధన మొదటిది, కాని దేవుని పట్ల మన నిజ ధ్యానముపై లోక సంబంధమైన విషయాల పట్ల మన లక్షణాలు మరియు ఉద్దేశాలు ప్రభావాన్ని చూపును. రెండు సార్లు నొక్కి చెప్పబడిన ఈ స్థితి కొండ మీద యేసు ప్రసంగములో కూడా కనపడును, మత్తయి 6:33 - "కాబట్టి మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి; అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును"(19-32వ).

**II.** పదము మరియు వాక్యము అధ్యాయనము

ఎ. సాధారణంగా నిర్గమ 20:17 మరియు ద్వితియో 5:21లు ఒకటే అయినప్పటికి ప్రాముఖ్యంగా అనేక తేడాలను కలిగి ఉన్నవి.

1. భార్య నిర్గమా 20 లో "ఇల్లు" అను పెద్ద అంశములో లేక ఒక వ్యక్తి ఆస్తిలో భాగముగా చేర్చబడెను. ద్వితియోపదేశ కాండం 5 లోని విభాగంలో ఆమె ఒక ప్రత్యేకమైన స్థానం ఇవ్వబడునట్లు, ప్రాధాన్యత కలిగి యుండినట్లు కనిపిస్తుంది.

2.నిర్గమ 20 లోని వాక్యభాగము "పొందుకొనుటకు ఆశించుట" అను అర్థమిచ్చు "లోభత్వము' అను హీబ్రు పదమును కలిగి ఉన్నది. కాని ద్వితియోపదేశకాండము 5 లో రెండవ పదమును, "ఆశించుట" అదే విధంగా "దురాశ"ను కలిగి

ఉన్నది. కోరిక యొక్క ఫలమైన దానిని పొందుకొనుటకు చేయు కార్యమై యున్నది. కాని "కోరిక" కేవలం లక్షణమైయున్నది.

3. ఇశ్రాయేలు సంతానపు వారు అరణ్యంలో సంచరిస్తున్న సమయంలో నిర్గమకాండము 20 వారికి వ్రాయబడెను, వారి ఆస్థుల జాబితాలో "పొలము"ను గూర్చిన ప్రస్థావన లేదు. ద్వితియోపదేశకాండము 5 వాగ్ధాన దేశంలో స్థిరపరచబడిన ఒక సమాజానికి అవే ఆజ్ఞలను చెప్పుచున్నది.

బి. "ఆశించుట" అను పదము ఒక తటస్థపదం. మంచి వాటిని కోరుకొనుటకును ఇది సూచిస్తుంది (కీర్తన 19:10; I కొరిం 12:31)

సి. సాతాను, ఆదాము మరియు హవ్వలు మరియు మనందరి పతనానికి, సరియైనది కాని కోరిక మూల కారణమైయుంది. రోమా 7:7-8లో పౌలు దురాశతో అతని వ్యక్తిగత సమస్యను నొక్కి చెప్పుచున్నాడు. దురాశ అనునది దేవుని కాపుదల మరియు సదుపాయాలలో నమ్మకం యొక్క కొదువయు మరియు అసంతృప్తియునై యున్నది.

డి. ఆశించుటకు సంబంధించి అనేక క్రొత్త నిబంధన భాగాలు:

I. అసంతృప్తి మరియు అత్యాశల విషయంలో మానవుని సమస్య (లూకా 12:15 ; I తిమో 6:8-10)

1. యేసు చెప్పిన అపవిత్ర పాపముల జాబితాలో కూడా ఉండెను (మార్కు 7:17-23; I కొరిం 5:10; ఎఫె 5:5; కొలస్సీ 3:5)

**III.అన్వయ సత్యాలు:**

ఎ. పాపం అత్యాశ మరియు అసంతృప్తికి సమాధానం

1. ప్రేమ - రోమా 13:8-10
2. సంతృప్తి - హెబ్రీ 13:5; ఫిలి 4:11-13 (మరియు పంచుకొనుట, ఫిలిప్పీ 4:14).

బి. ఈ ఆజ్ఞ "ఆపు" అని చెపుతుంది కాని ఆపుటకు మార్గములను క్రీస్తు మాత్రమే మనకిచ్చును! ఆయనలో కొంత మేరకు మన ఆలోచనల జీవితాన్ని ఆధీనంలో ఉంచుకొనవచ్చు.

**సి. మన హృదయాలు మరియు మనస్సులు దేవునికి తెలును.**

1 దినవృత్తాంతములు 28:9

2 సామెతలు 20:27

3 కీర్తనలు 139:1,23

4 యిర్మియా 17:10

5 రోమా 8:27

6 ప్రకటన 2:23

డి. వస్తువులు చెడ్డవి కావు, కాని వాటికి ప్రాధాన్యత యిచ్చినపుడు అవి పాపమగును. వస్తువులు అంతిమమైనవి లేక నిత్యమైనవి కావు; దేవుని స్వరూపంలో సృష్టించబడ్డవారు, ప్రజలై యున్నారు ! లోభత్వము నిబంధన సమాజంపై నాశన కరమైన విధానలలో ప్రభావం చూపును.

**చర్చించుకొను ప్రశ్నలు**

1. ఆశించుట అంటే ఏమిటి?
2. ఆధునిక మనిషి లోభత్వమును ఎలా కలిగియుండెను?
3. మన ఆలోచనలు పాపములా?
4. క్రైస్తవుని జీవితంలో ఆలోచనలు ఎందుకు చాలా ప్రాముఖ్యము?
5. నిర్గమకాండము 20:17 లోని ఆజ్ఞ ద్వితియోపదేశకాండము 5:21 లో దానికి ఎందుకు వ్యత్యాసమైనది?

☐ **"అనునవియు"** పది ఆజ్ఞలకు ఇది ఒక సూచనై యుంది. పది ఆజ్ఞల రెండవ సగం యొక్క జాబితా యొక్క క్రమము 'వాటికానస్' అని పిలువబడు గ్రీకు ప్రాచీన ప్రతిని అనుసరించి యున్నవి. నిర్గమకాండము 20 మరియు ద్వితియోపదేశకాండం 5ల మెజారిటిక్ హీబ్రు లేఖన భాగము నుండి ఇది కొద్దిగా వ్యత్యాసమైనది. పది ఆజ్ఞల యొక్క రెండవ సగం యెహోవాతో వారి సంబంధాన్ని ఆధారం చేసికొని ఇశ్రాయేలీయులు ఒకరితోనొకరి సంబంధంతో వ్యవహరిస్తుంది.

☐ **"మరి ఏ ఆజ్ఞయైనను ఉన్న యెడల"** గ్రంధకర్త కోణములో నుండి లేక అతని రచనల ఉద్దేశాల నుండి నిజమని గ్రహించదగిన మొదటి తరగతి షరతులతో కూడిన వాఖ్యమిది. వేరే ఇతర ఆజ్ఞలును ఉన్నవి. ఈ పది ఆజ్ఞలు

కాక మరి యే ఇతర ఆజ్ఞలు ఉన్న యెడల అనునది ఈ పద సముదాయము భావము. మరోమాటలో, మోషే ధర్మశాస్త్రాన్ని ఇది సంక్షిప్త పరుస్తుంది లేక సాధారణ "చట్టాన్ని" సూచిస్తుంది.

ఎన్ని ఆజ్ఞలున్నాయో, మరియు ఆ పది ఆజ్ఞలు ఎలాంటి క్రమంలో జాబితా చేయబడినవో, ఆ విషమయులలో గ్రీకు ప్రాచీన ప్రతుల సాంప్రదాయాలలో అభిప్రాయ బేధమున్నది. యూదా మతము ఒక సంఖ్యా క్రమము కలిగి ఉంది. కేథలిక్కులు మరియు ప్రొటెస్టంట్‌లు కూడా వేరే సంఖ్యా విధానాన్ని కల్గియున్నారు.

ప్రాచీన ప్రతులపై భిన్నాభిప్రాయాలలో ఎక్కువ సంఖ్యలో నిజమైన ఈ భిన్నాభిప్రాయం చేత ప్రభావితం చేయబడినది అనునది ఈ వాక్యభాగ భావం కాదు.

☐ **"సంక్షేపముగా ఇమిడియున్నది"** ఇది లేవి 19:18 నుండి చెప్పబడింది. సువార్తలలో అనేక సార్లు ఇది ప్రస్తావించబడినది(మత్తయి 5:43; 19:19; 22:39; మార్కు 12:31 మరియు లూకా 10:27). యేసు దీనిని రెండవ గొప్ప లేక అన్నిటికన్నా ముఖ్యమైన ఆజ్ఞగా పిలిచాడు. గలతీ 5:14 మరియు యాకోబు 2:8 లో కూడా ఇది ప్రస్తావించబడింది. ఒకడు దేవునిని ప్రేమిస్తున్నప్పుడు, దేవుడు వేటిని ప్రేమిస్తాడో వాడు వాటినే ప్రేమిస్తాడు - మానవులు ఆయన స్వరూపంలో సృజింపబడ్డారు.

☐ **"నిన్ను వలె నీ పొరుగు వానిని ప్రేమింపవలెను"** విశ్వాసులు ఇతరులను ప్రేమించి, అంగీకరించక ముందు దేవుడు వారిని ఎలా ప్రేమిస్తున్నాడో అలాగే వారిని ప్రేమించవలెను. వాస్తవానికి తనను తాను ప్రేమించుకోవటం పాపం కాదు. ఈ భాగంలోని పెద్ద సత్యం స్పష్టంగా తెలుపబడెను. ఇతరులను ప్రేమించుడి(10వ). దేవుడు తనను తాను సమర్పించుకొనిన, త్యాగపూరిత ప్రేమ చేత తాకబడినవారు అదే విధానంలో ఇతరులను ప్రేమిస్తారు. ఇది క్రీస్తు స్వారూప్యం యొక్క కీలకమైన భాగము (తిరిగి పొందుకొనిన దేవుని స్వరూపము). ఈ విధమైన ప్రేమ ఉన్న చోట ఏ విధమైన ధర్మశాస్త్రం అక్కర్లేదు.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం 13:11-14**

**"11. మరియు మీరు కాలమునెరిగి, నిద్రమేలుకోను వేళయైనదని తెలిసికొని, అలాగు చేయుడి. మనము విశ్వాసులమైనప్పటి కంటె, ఇప్పుడు రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది. 12.రాత్రి చాలా గడచి పగలు సమీపముగా ఉన్నది. గనుక మనము అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు ధరించుకొందము. 13.అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు, కామ విలాసములైనను, పోకిరి చేష్టలైనను లేకయు, కలహమైనను మత్సరమైనను, లేకయు పగటి యందు నడుచుకొన్నట్టు మర్యాదగా నడచుకొందము. 14.మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనినవారై, శరీరేచ్ఛలను నెరవేర్చుకొనుటకు శరీరము విషయమై ఆలోచన చేసికొనకుడి".**

| | |
|---|---|
| **13:11 ఎన్.ఎ.ఎస్.బి.** | **"అలాగు చేయుడి"** |
| **ఎన్.కె.జె.వి.** | **"మరియు ఆలాగు చేయుడి"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"ఇది కాక"** |
| **టి.ఇ.వి.** | **"మీరు దీనిని తప్పక చేయాలి"** |
| **ఎన్.జె.బి.** | **"ఇది మాత్రమే కాక"** |

ముందు సంభవించిన దాని (9 - 10) తో ఏది అనుసరిస్తుందో (11 - 14వ) కలుపు విధానమిది. వాక్య ప్రకారము ప్రవర్తించు వారైయుండుడి కాని కేవలము వినువారై యుండవద్దు। ప్రేమ క్రియలలోనికి రావాలి.

☐ **"కాలము నెరిగి"** ఇది సంపూర్ణ కర్తృపరమైన క్రియా విశ్లేషణమై యుంది. కాలము (కైరోస్) అను పదము ఒక ప్రత్యేక సమయం కొరకు వాడబడెను. కాని క్రమమైన కాలాలను సూచిస్తుంది, సమయం (క్రోనోస్) కొరకు కాదు. ఏ సమయంలోనైన కలుగు క్రీస్తు రాకడ వెలుగు లో విశ్వాసులు జీవించాలి.

☐ **"వేళ అయినదని తెలిసికొని"** ఇది అలంకార రూపము. "ఘడియ" (యోహాను లో తరచుగా వాడబడెను) దేవుని విమోచన ప్రణాళికలో ఒక ప్రత్యేకమైన సమయాన్ని (కైనోస్‌కు సమానమైనది) సూచిస్తుంది(3:26, Iకొరిం 7:29, 10:11; యాకోబు 5:8; I పేతురు 4:7, II పేతురు 3:9-13, I యోహాను 2:18; ప్రకటన 1:3; 22:10). యేసు సిలువ యాగము మరియు రాకడల సమయముల కొరకు ఇది వాడబడెను.

☐ **"నిద్ర"** నైతిక మరియు ఆత్మీయ అశ్రద్ధకు అలంకార రూపముగా ఈ పదము ఇక్కడ వాడబడెను(ఎఫెసి 5:8-14, I థెస్స 5:6). ఈ పదమును ఒక ప్రత్యేక సంధర్భములో మాత్రమే అను భావనను కలిగి ఉన్నది. నిర్ణయించబడిన

ఒక నిర్వచనం నిమిత్తమైన జాగ్రత్త. అన్ని పదములును సాధ్యమైనన్ని అర్థములను కలిగి యున్నవి. (భాషాశాస్త్రపు విభాగము).

☐ **"రక్షణ మనకు మరి సమీపముగా ఉన్నది"** రక్షణ అనునది ఒక ప్రాథమిక నిర్ణయము మరియు ఒక పద్ధతినై యున్నది. 10:14 లోని ప్రత్యేక అంశమును చూడుము. విశ్వాసులు వారి నూతన శరీరములను కలిగి ఉండేంత వరకు రక్షణ సంపూర్ణం కాదు. (I యోహాను 3:2, I థెస్సలో 4:13 నుండి 18, హెబ్రీ 9:28, I పేతురు 1:5). వేదాంత పరంగా ఇది **"మహిమ పరచబడుట"** అని పిలవబడుతుంది(రోమా 8:30). అతని లేక ఆమె జీవిత కాలంలోనే ప్రభువు తిరిగి రావాలని ఆశించేటి వంటి ప్రతి క్రైస్తవ తరం యొక్క నిరీక్షణయైయున్నది(లూకా 21:28). పౌలు మినహాయింపు కాదు(Iథెస్స 4:15).

☐ **"మనము విశ్వాసులమైనప్పటి కంటే"** క్రైస్తవ్యము ఒక నిర్ణయంతో ప్రారంభమౌతుంది (తక్షణమే నీతిమంతులుగా తీర్చబడుట మరియు పరిశుద్ధపరచబడుట) మరియు కాని దైవిక జీవిత విధానంలో ఫలితాన్ని ఇస్తుంది. (క్రమాభివృద్ధి పరిశుద్ధత) మరియు క్రీస్తు స్వారుప్యంలో **("మహిమ పరచబడుట")** ముగుస్తుంది. క్రీస్తులో దేవుని కానుకను ఒకడు తప్పక అంగీకరించాలి, (యోహాను 1:12; 3:16 రోమా 10:9-13) ఈ ప్రాథమిక నిర్ణయం ముగింపు కాదు గాని ప్రారంభమైయున్నది.

☐ **13:12** రాత్రి చాలా గడచి ఇప్పటికే నాశనమైపోయి స్థానం మార్చబడిన ప్రస్తుత దుష్ట యుగాన్ని ఇది సూచిస్తుంది. (Iకొరిం 7:29-31; 10:11, యాకోబు 5:8 ఎఫెస్సీ 5:8-14 Iయోహాను 4:7, IIయోహాను 2:17-18; ప్రకటన 1:3, 22:10) 12:2 లోని ప్రత్యేక అంశమును చూడుము.

☐ **"పగలు సమీపముగా నున్నది"** ఇది వర్తమాన కర్తృపర సూచన. ఇవి ఆఖరి దినాలు(ఫిలిప్పీ 4:5,యాకోబు 5: 9) యేసు ఆగమనం నుండి మనం ఆఖరి దినాలలో వున్నాము. ఆయన మహిమా రాకడ వరకు అవి నిలిచియుండును. మొదటి శతాబ్దం నుండి విశ్వాసులందరూ క్రీస్తు రాకడ యొక్క దీర్ఘకాల ఆలస్యాన్ని బట్టి ఆశ్చర్యపడుతూనే వున్నారు. ఎలాగైతేనేమి, నూతన యుగము క్రీస్తులో ప్రారంభమవుతుంది.

☐ **"విసర్జించి...ధరించుకొందము"**ఇవి 'ఆరోయిస్ట్ మిడిల్ సబ్జన్క్టివ్'లు, అవి యాధృశ్చికపు ధ్యానమును ఇచ్చును. మిమ్మును మీరు విసర్జించుకొని...ఒక్కసారే ధరించుకోనుడి లేక నిర్ధిష్టంగా అను సూచనైయుంది. నీతిమంతులుగా తీర్చబడుట (మారుమనస్సు మరియు విశ్వాసము) మరియు పరిశుద్ధ పరచబడుట (దైవికంగా జీవించుట) రెండిటిలో దేవుడును మానవాళియును పని చేయుచున్నారు. పౌలు రచనలలో ఈ ధరించుట అను అలంకారరూపము సర్వసాధారణమైంది. నిద్రిస్తున్న విశ్వాసులు వారి దుస్తులను విడచి యుద్ధోపకరణాలను ధరించాలి(ఎఫెస్సీ 4.22.25, కొలస్సి 3:10,12,14) అనుదిన ఆత్మీయ పోరాటానికి సన్నద్ధమవుతున్న క్రైస్తవ సైనికులం మనం(ఎఫెసీ 6:10,18)

☐ **"తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు"** యెష 59.17కు బహుశా ఇది ఒక నిదర్శనమై యుండవచ్చు. విశ్వాసులు ఖచ్చితంగా నీతియను కవచమును మరియు ఆయుధాలు ధరించాలి (IIకొరిం 6:7, 10:4,ఎఫెస్సీ 6:11,13, Iథెస్స 5.8) దేవుని కవచము విశ్వాసులకు అందుబాటులో వుంది, కాని వారు (1) వాటి అవసరతను గుర్తించాలి (2) దేవుని సదుపాయన్ని గుర్తించాలి. (3) వారి అనుదిన జీవితంలో మరియు ఆలోచనలలో దానిని వ్యక్తిగతం గాను, మనఃపూర్వకం గాను నెరవేర్చాలి. అనుదిన ఆత్మీయ యుద్ధముండెను

☐ **13:13"మర్యాదగా నడుచుకొందము"** వాస్తవానికి ఇది "నడుచుట"యను ఒక ఆవోరిస్ట్ యాక్టివ్ సబ్జన్క్టివ్ అయి వున్నది. జీవిత విధానము కొరకు ఇది ఒక హీబ్రూ బాషీయము. 33 పర్యాయాలకు పైగా దానిని వాడబడినది.

రెండు పర్యాయములు మూడు జతలతో ఈ వచనంలోని పాపముల జాబితా తయారయ్యెను. ఈ పదములలో కొన్ని భాషా శాస్త్రపు కలయికలుండెను. అవి పర్యాయపదాల ఆర్ధమిస్తుందని చెప్పవచ్చును. ప్రత్యేక అంశము: 1:28-32 లోని "చెడు అలవాట్లు మరియు మంచి గుణాలు".

రోమా సంఘము లోని విశ్వసించిన యూదులు మరియు విశ్వసించిన అన్యుల మధ్య సందిగ్ధతను ఈ పదములు సూచిస్తున్నాయి. నూతనంగా విశ్వసించిన అన్యులు (1) వారి అన్య ఆరాధన ఆచారాలు కొన్నింటిని కొనసాగిస్తుండ వచ్చు లేక (2) రోమాలో యూదులు వారి ఆచారాలను అపి వేయాలనే నీరో అదేశాన్ని బట్టి కొంత కాలము విడిచి వెళ్ళిన యూదులు తిరిగి వచ్చినప్పుడు వారికి వ్యతిరేకంగా అహంకారంగా ప్రవర్తించి వుంటారు.

☐ **"అల్లరితో కూడిన ఆటపాటలైనను మత్తయినను లేకయు"** త్రాగుడుకు సంబంధించి అన్యమతాచారాలలో సంబంధమున్న లైంగిక జారత్వమును ఇది సూచిస్తుంది. గలతీ 5:21 లో శరీర కార్యముల పాపపు జాబితాలో ఈ పదములు ప్రక్క ప్రక్కనే వుండెను.

☐ **"కామవిలాసములైనను పోకిరి చేష్టలైనను లేకయు"** ఈ జత మొదటి జతకు కలసి యుండినట్లు కన్పిస్తుంది. క్రొత్త నిబంధనలో ఈ రెండవ పదము విస్తారముగా వాడబడెను (మార్కు 7:22; II కొరిం 12:21; గలతీ 5:19; ఎఫెస్సీ 4:19; I పేతురు 4:3; II పేతురు 2:7) మొదటి జత మద్యం పై కేంద్రీకరించబడితే ఈ జత లైంగిక జారత్వముపై కేంద్రీకరించబడెను.

☐ **"కలహమైనను మత్సరమైనను లేకయు"** ఈ పదములు ప్రజల్లోని కలహాలను గూర్చి మాట్లాడుచున్నవి (గలతీ 5:20). ఇది మొదటి రెండు జతల అసంబద్ధ ప్రవర్తన యొక్క ఫలితం కావచ్చు. ఇది క్రైస్తవులకు వ్రాయబడితే (I కొరిం 3:3 కొలస్సి 3:8 ) విశ్వాసుల జీవితాలలో మానవలసిన కొన్ని అన్యాచారాలను సూచిస్తుంది. అయినప్పటికినీ, ఈ సందర్భములో ఈ వచనం విశ్వాసులకు విరుద్ధమైనది. కాబట్టి ఇది వారికి ఒక హెచ్చరిక కాగలదు.

**13:14 "మెట్టుకు ప్రభువైన యేసుక్రీస్తును ధరించుకొనిన వారై"** విశ్వాసుల భుజములపై యేసు క్రీస్తును ఒక హుందా వస్త్రంగా ధరించుటను ఈ అలంకారరూపము సూచిస్తుంది(స్థాన పరిశుద్ధత). బాప్తీస్మపు వస్త్రముగా దీనిని కొంత మంది పండితులు చూస్తారు. 12వ వచనంలో ధరించుట అను ఈ అలంకారము మొదటిగా వాడబడెను. క్రీస్తులో విశ్వాసుల యొక్క నూతన స్థితిని (కొలస్సి 3:8) వారి యొక్క నూతన జీవిత విధాన అవకాశాలను నెరవేర్చాలను సత్యాన్ని కూడా ఇది నొక్కి చెపుతుంది (క్రమాభివృద్ధి పరిశుద్ధత). గలతీ 3:27 లో ఈ సత్యం వాస్తవ వాక్యముగా కనపరచబడెను. ఇక్కడ ఒక ఆదేశ పూర్వకమైన మాటగా, ఒక అజ్ఞగా కనబర్చబడెను, (ఎఫెస్సీ 4:22, 24)

సూచన వాక్యము మరియు ఆదేశపూర్వకమైన వాక్యము మధ్య సందిగ్ధత, క్రీస్తులో మన స్థానము మరియు ఆ స్థానము పొందుకొనుటకు మన పోరాటము మధ్య సందిగ్ధతైయున్నది. రక్షణ పొందుకొనినప్పుడు మనము "పరిశుద్ధులము" కాని పరిశుద్ధముగా వుండుటకు హెచ్చరించబడ్డాము. క్రీస్తులోని ఉచిత, సంపూర్ణత మరియు క్రీస్తు స్వారూపము కొరకు బాకానాదము యొక్క లేఖనాల విపరీతార్థమైయుంది.

☐ **"ఆలోచన చేసికొనకుడి"** నెగిటివ్ పార్టికల్ తో వర్తమాన మధ్యమ విద్దివాచకమిది. ఇప్పటికే కొనసాగింపు లో నున్న ఒక కార్యమును ఆపుట అను అర్థమును ఆ వ్యాకరణ రూపమిస్తుంది. రోమాలోని కొంతమంది క్రైస్తవులు అసంబద్ధ నైతిక జీవితాలను జీవిస్తున్నట్లు సూచించబడుతుంది. యిది వారి అన్య ఆరాధనల ఆచారాల నుండి ఒక కొనసాగింపై వుండవచ్చు.

నామకార్థ క్రైస్తవ్యం గూర్చి క్రొత్త నిబంధన బోధలను వివరించుట కష్టమైంది. నలుపు మరియు తెలుపు అను పదములతో మానవాళి స్థితిని క్రొత్త నిబంధన గ్రంథకర్తలు తెలియపరిచారు. ఒక నామకార్థ క్రైస్తవుడు అనునది పదములలో భేధం కలిగినది. "ఇప్పటికే" జీవిస్తున్న కాని "ఇంకను" జీవించాల్సిన దాని యొక్క వాస్తవికతై యుంది. మూడు గుంపులలోని మానవాళిని పౌలు ఈ విధంగా విభాగించాడు(I కొరిం 2:14-3:1).

1. ప్రకృతి సంబంధియైన మనుష్యుడు (నశించిన మానవాళి) 2:14
2. ఆత్మ సంబంధమైన మనుష్యుడు (రక్షింపబడిన మానవళి) 3:1
3. శరీర సంబధమైన మనుష్యులు (నామకార్థ క్రైస్తవులు లేక పిల్లలైన క్రైస్తవులు),3:1

☐ **"శరీరేచ్ఛలను"** పతనమైన మన ఆదామియ స్వభావము యొక్క కొనసాగింపు ప్రమాదాలన్ని కూడా పౌలుకు బాగా తెలుసు (రోమా 7; ఎఫెస్సీ 2:3), కాని దేవుని కొరకు జీవించటానికి కోరికను, శక్తిని మనకు యేసు ఇస్తున్నాడు (రోమా 6) ఇది కొనసాగుతున్న ఒక పోరాటము (8:5-7, I యోహా 3:6-9).

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము మీ తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ తర్జుమాలో ముఖ్యులు. మిమ్ములను విమర్శించే అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచింపచేయుటకు ఇవ్వబడినవి. అవి ఆలోచనలు ఇచ్చుటకే గానీ, అవే ఆలోచనలు కావు.

1. ప్రభుత్వమును గూర్చి పౌలు చెప్పిన మాటలు ఆది సంఘానికి ఎందుకు విప్లవాత్మకమైనవిగా కనిపించినది.
2. ప్రతి విధమైన ప్రభుత్వానికి క్రైస్తవులు విధేయులు కావాలా?
3. ప్రభుత్వంలోని న్యాయపరమైన ప్రతిదానికి క్రైస్తవులు విధేయులు కావాలా?
4. మొదటి వచనము రాజులకు ఇవ్వబడిన దైవ సంబంధమైన అధికారమును గూర్చి మాట్లాడుచున్నదా?

5. పౌలు వేదాంత పరంగా నూతన పునాదిని వేయుచున్నాడా? లేక మత్త 22:21 లోని యేసు మాటలలో ముందుగానే చెప్పబడిందా?

6. క్రైస్తవులు న్యాయపోరాటము చేయుట న్యాయబద్ధమని చెప్పబడిందా? (అ.కా. 5:25-32)

7. 4వ వచనము ఏ విధంగా మరణ శిక్షకు సంబంధించినదై యున్నది?

8. క్రైస్తవుని ఆలోచన ఎప్పుడూ సరియైనదేనా? (వ.5 చూడుము)

9. 8వ వచనాన్ని ఆధారం చేసుకొని క్రైస్తవులు క్రెడిట్ కార్డులు కలిగి ఉండకూడదా?

10.8వ వచనము ఇతర క్రైస్తవుల పట్ల, ఇతరులందరి పట్ల మన ప్రేమను గూర్చి చెప్పుచున్నదా?

11.క్రొత్త నిబంధన క్రైస్తవులకు బహుమతిగా పౌలు ఎందుకు 10 ఆజ్ఞలను వాడెను?

12.విశ్వాసుల విషయంలో పౌలు ఎందుకు అంతటి భయంకరమైన పాపములను వ్రాసాడు.

13.ఒక వ్యక్తి ఎందుకు "ప్రభువైన యేసు క్రీస్తు మీద ఆధారపడాలి".

**రోమీయులకు వ్రాసిన పత్రిక 14**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.**[4] | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎన్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| నీ సహోదరునికి తీర్పు తీర్చవద్దు | స్వాతంత్రమును గూర్చిన ధర్మశాస్త్రము | ప్రేమ ఇతరుల సందేహాలను గౌరవిస్తుంది | ఇతరులకు న్యాయ తీర్పు చేయవద్దు | సందేహముతో ఉన్నవారి పట్ల దయకలిగి ఉండవలెను. |
| 14:1-12 | 14:1-13 | 14:1-4 | 14:1-4 | 14:1-12 |
| | | 14:5-6 | 14:5-12 | |
| | | 14:7-9 | | |
| | | 14:10-12 | | |
| మీ స్నేహితునికి ఆటంకము కలిగించకుము | ప్రేమను గూర్చిన ధర్మశాస్త్రము | | ఇతరులు తప్పి పోవునట్లు చేయకుము | |
| 14: 13-23 | | 14:13-23 | 14:13-18 | 14:13-15 |
| | 14:14-23 | | | |
| | | | | 14:16-21 |
| | | | 14:19-23 | |
| | | | | (14:22-15:6) |
| | | | | 14:22-23 |

**పఠనా చక్రము మూడు (పేజి. viii చూడుము).**

పేరాగ్రాఫ్ విభాగాల పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. దీని భావము బైబిలును గూర్చిన మీ స్వంత తర్జుమాకు మీరే బాధ్యులు.

3. మూడవ పేరా

4. మొదలగునవి

**1-12 వచనాలపై కాలాను ఆలోచనలు**

ఎ. క్రైస్తవుని స్వేచ్ఛ మరియు బాధ్యతల విపరీతార్థమును సమతుల్యం చేయుటకు ఈ అధ్యాయం ప్రయత్నిస్తుంది. సాహిత్య సంపూర్ణత 15:13 గుండా వచిస్తుంది.

బి. ఈ అధ్యాయమును ప్రమాదకరంగా నుంచిన సమస్య బహుశా రోమా సంఘంలోని విశ్వసించిన అన్యులకు మరియు

యూదా విశ్వాసులకు మధ్య సందిగ్ధతమై వుండవచ్చు (లేక కొరింథిలో ప్రస్తుత పౌలు సమస్య అయివుండవచ్చు). మార్పు నొందకముందు యూదుల న్యాయ పరమైన వారుగా ఉద్దేశింపబడేవారు. మరియు అన్యులు అవినీతి పరులుగా ఉద్దేశింపబడేవారు. ఈ అధ్యాయము నిక్కచ్చియైన యేసు అనుచరులకు వ్రాయబడెనని గుర్తించుకొనుము. ఈ అధ్యాయము నామకార్ధ క్రైస్తవులను సూచించుట లేదు (I కొరిం 3:1). రెండు గుంపులు తమను తాము గొప్పగా ఎంచుకొనుట ప్రమాదం ఉన్నది. ఈ చర్చ విశ్రవీగు చర్చ కొరకు కాదు.

పౌలు రోమీయులకు కొరింథి నుండి వ్రాయుచున్నాడని గుర్తించుకొనుము. అక్కడ అభిమాన సమస్య, ఇక్కడ రకరకాలైన విశ్వాసుల సమస్య.

సి. విశ్వాసులు వారి వేదాంతమును లేక నైతిక నియమాలను ఇతర విశ్వాసులందరి కొరకు ప్రమాణముగా చేయకుండునట్లు జాగ్రత్త పడాలి (II కొరిం 10:12). విశ్వాసులందరూ వారు కలిగి యున్న వెలుగులో నడవాలి, కాని వారి వేదాంతము దాని కదే దేవుని వేదాంతము కాదని అర్థం చేసుకోవాలి. విశ్వాసులు ఇంకను పాపమునకు లోనగుచున్నారు. లేఖనాలు, విమర్శ, మరియు అనుభవాల నుండి మనం ఒకరినొకరం ప్రోత్సాహించుకోవాలి, హెచ్చరించుకోవాలి, మరియు బోధించు కోవాలి, కాని ఎల్లప్పుడు ప్రేమతోనే. ఒకడు ఎక్కువగా తెలుసుకుంటే అతని కేమియు తెలియదు అని భావము. (I కొరిం 13:12).

డి. దేవుని యెదుట ఒకని లక్షణాలు, ఉద్దేశ్యాలు ఇతర విశ్వాస క్రియల విలువ కట్టే విషయంలో నిజమైన ఆధారాలు ఇతరుల పట్ల ఎలా వ్యవహరిస్తున్నారో దాని విషయమై తీర్పునకు విశ్వాసులు క్రీస్తు యెదుట నిలబడతారు (10,12వ మరియు II కొరిం 5:10).

ఇ. 'ఒక క్రైస్తవ వ్యక్తి అన్నింటిలో స్వేచ్ఛా యజమానుడు, ఎవరికి లోబడడు; నిజమైన క్రైస్తవుడు అన్నిటిలో బాధ్యత గల సేవకుడు, అందరికి లోబడును'', అని లూథర్ చెప్పెను. బైబిలు సత్యము తరుచుగా ఒత్తిడితో నింపబడిన విపరీతార్థంలో యుంది.

ఎఫ్. ఇది కష్టమైనది, కాని రోమా 14:1-15:13 మరియు I కొరింథి 8-10 మరియు కొల. 2:8-23ల పూర్తి రచనా భాగంలో క్లిష్ట పాఠ్యాంశం వ్యవహరించబడెను.

జి. అయినప్పటికినీ, సరియైన విశ్వాసులలో బహుతత్వము చెడ్డవిషయం కాదని ప్రస్తావించవలసి యుంది. ప్రతి విశ్వాసీ బలములను మరియు బలహీనతలను కల్గియున్నాడు. ప్రతి ఒక్కరూ, ఆమె, అతను కల్గిన వెలుగులో నడవాలి, ఎల్లప్పుడును ఎక్కువ వెలుగు కొరకు పరిశుద్ధాత్మునికి మరియు పరిశుద్ధ గ్రంధానికి జీవితాలు తెరువబడి యుండాలి. ఒక అద్దం గుండా చీకటిగా చూసే ఈ కాలంలో (I కొరిం 13:8-13) పరస్పర అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కడు ప్రేమలో (15వ), మరియు సమాధానములో (17,19వ) నడవాలి.

హెచ్. ఈ గుంపులకు పౌలు ఇస్తున్న "బలవంతులు"మరియు"బలహీనులు" అను పేర్లు మనకు హాని కల్గించునవై యున్నవి. ఖచ్చితంగా ఇది పౌలు ఉద్దేశ్యమైయుండదు. రెండు గుంపుల వారును నిఖచ్చియైన విశ్వాసులు. ఇతర క్రైస్తవులను మనలోనికి మరల్చుకోవటానికి మనం ప్రయత్నించకూడదు. మనం క్రీస్తులో ఒకరినొకరం అంగీకరించుకొన్నాము!

I. ఈ పూర్తి వాదము ప్రత్యేక అంశాలుగా చేయబడెను.

1. క్రీస్తులో మనలను దేవుడు అంగీకరిస్తున్నాడు గనుక ఒకరినొకరు అంగీకరించాలి (14:1,3,15:7).
2. క్రీస్తే మన ప్రభువును, న్యాయాధిపతియై యున్నాడు గనుక ఒకరినొకరు తీర్పు తీర్చుకొనకూడదు (14:3-12).
3. వ్యక్తిగత స్వేచ్ఛ కంటె ప్రేమ ఎక్కువ ప్రాముఖ్యత గలది (14:13-23).
4. క్రీస్తు మాదిరిని అనుసరిస్తూ ఇతరుల క్షేమాభి వృద్ధి మరియు మంచి కొరకు నీ హక్కులను ఉపయోగించుకొనుము (15:1-13).

**పదము మరియు వాక్యము అధ్యయనము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం: 14:1-4**

"1. **విశ్వాసము విషయమై బలహీనుడైన వానిని చేర్చుకొనుడి, అయినను సంశయములను తీర్చుటకు వాదములను పెట్టుకొనవద్దు.** 2. **ఒకడు సమస్తమును తిన వచ్చునని నమ్ముచున్నాడు, మరియొకడు బలహీనుడైయుండి, కూర గాయనే తినుచున్నాడు.** 3. **తినువాడు తిననివాని తృణీకరింప కూడదు, తినువాడు తిననివానికి తీర్పు తీర్చకూడదు. ఏలయనగా దేవుడతనిని చేర్చుకొనెను.** 4. **పరుని సేవకుని తీర్పు తీర్చుటకు నీవెవడవు? అతడు నిలిచియుండుటయైనను పడియుండుటనైనను అతని సొంత యజమాని పనియే, అతడు**

**నిలుచును. ప్రభువు అతనిని నిలువ బెట్టుటకు శక్తి గలవాడు".**

| | | |
|---|---|---|
| 14:1 | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"ఇప్పుడు అంగీకరించుము"** |
| | **ఎన్.కె.జె.వి.** | **"స్వీకరించుము"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి.** | **"స్వాగతించుము"** |
| | **ఎన్.జె.బి.** | **"ఒక స్వాగతానిమ్ము"** |

ఇది ఒక వర్తమాన మధ్యమ విద్ధి వాచకము (15:1). పాఠ్యాంశంపై నొక్కి చెప్పబడటంతో కొనసాగుతున్న ఒక ఆజ్ఞ ఇది. గ్రీకు క్రియలోని "నీవు" అను సర్వనామము ఇది, కాని ఇది ఆంగ్లంలో "బలమైన" క్రైస్తవులను సూచిస్తుంది (15:1). రోమాలోని సంఘంలో రెండు గుంపులను ఇది సూచిస్తుంది. ఇది (1) విశ్వసించిన యూదులకు, అన్యులకు మధ్య సందిగ్ధతకు (15:7-21) లేక (2) శరీరాకారాలను వ్యత్యాసించుటకు సంబంధించినదై యుండవచ్చును. ఈ పూర్తి వాక్యభాగము నిజమైన, నిఖచ్చియైన విశ్వాసులను గూర్చి మాట్లాడుతుంది. కొంత మంది వారి విశ్వాసంలో బలంగా వుంటారు. కొంత మంది బలహీనంగా వుంటారు. ఇక్కడ విశ్వాసము సువార్త యొక్క అవగాహన మరియు దాని యొక్క నూతన, స్వేచ్ఛ ప్రాధమిక సూచనల విధానంలో వాడబడెను.

| | | |
|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** | **"విశ్వాసము విషయమై బలహీనుడైన వానిని".** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి.** | **"విశ్వాసములో బలహీనులైన వారిని"** |
| | **జె.బి.** | **"ఒక వ్యక్తి విశ్వాసంలో చాలినంత బలము కలిగి లేకపోతే"** |

ఈ పద సముదాయము గ్రీకు వాక్యభాగములో ముందు పెట్టబడుటచేత నొక్కిచెప్పబడెను. వాస్తవానికి ఇది "విశ్వాసములో బలహీనత" వర్తమాన కాలము ఇది ఒక జీవిత విధాన లక్షణమను సత్యముపై దృష్టి సారించింది. ఇది న్యాయబద్ధ మనస్సును సూచిస్తుంది. నైతిక సంపూర్ణత కలిగిన క్రైస్తవ సహోదరుడు ఈ అధ్యాయంలో మూడు విధాలుగా వర్ణింపబడెను. 1. భోజన నిషేధము (14:2,6,21) 2. ప్రత్యేక దినములుపై నొక్కి చెప్పబడుట. (14:5-6) మరియు 3. మద్యము నిషేధించుట. (14:17-21) రోమా 15:1 మరియు I కొరింథి 8:9-13,9:22లలో ఇదే విధమైన వ్యక్తి ప్రస్తావించబడెను. త్వరితంగా నీవు బలహీనమైన క్రైస్తవుడవో లేదో విభాగించుకొనుటకు ప్రయత్నించకుము. తరుచుగా విశ్వాసులు ఒక విషయములో బలహీనులు మరియు మరో విషయంలో బలవంతులు.

గలతీ 4:9,10 మరియు కొలస్సీ 2:16-23లో ఈ విషయాల పట్ల పౌలు స్వభావం చాలా విరుద్ధమైనది. ఈ వాక్య భాగములు అబద్ధ బోధకుల లక్షణాలను బోధలను ప్రతిబింబిస్తున్నాయి. రోమాలో వీరు నైతిక సంపూర్ణ మనస్సాక్షి కలిగిన నిఖచ్చియైన విశ్వాసులు.

**ప్రత్యేకాంశము: బలహీనత**

ఇక్కడ విభేదముండెను. అబద్ధ బోధకులు వారి యొక్క అధికార పత్రములలో మరియు అలంకార శాస్త్రవిధానంలో అతిశయించుచున్నారు, కాని "బలహీనత" (అస్తినియో) యొక్క విలువ పౌలుకు తెలుసు. I మరియు II కొరింథి పత్రికలలో ఈ పదములు (లేక వాటి వివిధ రూపాలలో) తరుచుగా ఎలా వాడబడెనో గమనించుము.

| అతిశయము | బలహీనము |
|---|---|
| I కొరింథీ 1:29,31 | I కొరింథీ 1:25,27 |
| 3:21 | 2:3 |
| 4:7 | 4:10 |
| 5:6 | 8:7,9,10,11,12 |
| 9:15,16 | 9:22 |
| II కొరింథీ 1:12,14 | 11:30 |
| 5:12(రెండుసార్లు) | 12:22 |
| 7:4,14(రెండుసార్లు) | 15:43 |
| 8:24 | II కొరింథీ 10:10 |
| 9:2,3 | 11:21,29,30 |
| 10:8,13,15,16,17 | 12:5,9,10,(రెండుసార్లు) |

11:12,16,17,18,30 13:3,4(రెండుసార్లు ,9)

12:1, 5, 6, 9

**బలహీనత అను అంశమును పౌలు వివిధ విధాలుగా వుపయోగించెను.**

1. దేవుని బలహీనత, I కొరిం 1:25
2. లోకంలో బలహీనత, I కొరిం 1:27
3. పౌలు బలహీనత మరియు భయము, I కొరి. 2:3, 9:22, II కొరి. 11:29,30, 12:5
4. పౌలు మరియు అతని సేవాదళం, I కొరి. 4:10, II కొరి. 11:21
5. బలహీనమైన విశ్వాసి (రోమా 14:1-15:13), I కొరి. 8:7,9,10,11,12, 9:22
6. శారీరక రోగము, I కొరి. 11:30
7. మానవ శరీర భాగాలు, I కొరి. 12:22
8. మాంస శరీరం, I కొరి. 15:43
9. పౌలు శారీరక ప్రత్యక్షత లేక అతని అలంకార శాస్త్రపు కళలు, II కొరి. 10:10
10. పౌలు బలహీనత దేవుని బలాన్ని పెద్దదిగా చేస్తుంది, II కొరి. 12:9, 10, 13:4,9
11. పౌలు ద్వారా క్రీస్తు సందేశము , II కొరి. 13:3
12. క్రీస్తు మాంస శరీరము, II కొరి. 13:4

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | **"అయినను అతని ఉద్దేశ్యాలపై తీర్పును జారీ చేయు ఉద్దేశ్యం కొరకు కాదు"** |
| **ఎన్.కె.జె.వి.** | **"అయినను సంశయములను బట్టి వాదముల కొరకు కాదు"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"అయినను సంశయములను తీర్చుటకు వాదములను పెట్టుకొనవద్దు"** |
| **టి.ఇ.వి.** | **"అయినను వారి వ్యక్తిగత అభిప్రాయాలను గూర్చి వారితో వాదమాడవద్దు"** |
| **జె.బి.** | **"వాదమును ప్రారంభించకుండా".** |

ఇతర విశ్వాసులను మార్చుటకు ప్రయత్నించకుండా వారిని అంగీకరించువారితో విశ్వాసులు సంపూర్తిగా అంగీకరించాలి. ఇది సహవాసపు ఆధారంగా మనస్సాక్షి స్వేచ్ఛను కోరుకుంటుంది, కాని బలవంతపు ఐక్యతను కాదు. విశ్వాసులందరూ విశ్వాసములో ఉన్నారు. ప్రతి ఒక్కరిని పరిణితి లోనికి మరల్చుటకు మరియు పని చేయుటకు ప్రేరణ సమయాన్ని వారు ఇవ్వాలి, కాని పరిణితిలో కూడా వారు అన్నిటిని అంగీకరించారు.

**14:2** ఈ వచనంలోని భోజనం మతపరమైన ఉద్దేశాలను సూచిస్తుంది, ఆరోగ్యానికి కాదు. సాధ్యమైనంతగా ఈ ఆహార సమస్య రెండు ఆధారల నుండి లేవనెత్తబడెను (1)యూదా ఆహార నియమాలు (లేవికాండము 11) లేక (2) అన్య విగ్రహాలకు బలిచ్చిన మాంసం (I కొరిం 8-10). మనుష్యుని అపవిత్ర పరచునది ఆహారము కాదని యేసు స్పష్టంగా బోధించాడు (మత్త 15:10-20, మార్కు 7:14-23) అపొకా. 10లో కొర్నేలిని గూర్చిన పేతురు దర్శనము చేత ఈ సత్యము ఉదహరింపబడెను.

**14:3 "తినువాడు తినని వాని తృణీకరింప వద్దు"** "తృణీకరింప వద్దు" అది ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక కార్యమును ఆపుట అని అర్ధమిస్తుంది. అనునది 'నెగిటివ్ పార్టికల్' తో 'ఇజోఉతినియో' యొక్క వర్తమాన కర్తృపర విద్దివాచకమైయుంది. "తృణీకరించవద్దు" అనునది వాస్తవానికి " తేలిక చేయుట" "ఏమీ లేనిదిగా చేయుట" లేక 'విలువ లేనిదిగా లెక్కించుట' అయి వుంది. (14:10, లూకా. 18:9, I కొరి. 6:4, 16:11, II కొరి. 10:10,గల. 4:14, I థెస్స. 5:20) ఒప్పుకొనబడిన స్వనీతికి విరుద్ధంగా విశ్వాసులు కాపుదలను కలిగి యుండాలి. విశ్వాసంలో బలవంతులు విశ్వాసంలో బలహీనులైన వారిని తృణీకరించకూడదు.

☐ **"తీర్పు"** ఇది నెగిటివ్ పార్టికల్‌తో వర్తమాన కర్తృపర విద్దివాచకమై యుంది. ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక పనిని ఆపుట అని అది అర్ధాన్నిస్తుంది. విశ్వాసం విషయమై బలహీనులైన వారు వారితో అంగీకరించని సహోదరులు /సహోదరీల పనులను బట్టి తీర్పు తీర్చడం ఆపాలి.

☐ **"ఏలయనగా దేవుడతనిని చేర్చుకొనెను"** ఇది ఒక 'ఆరోయిస్ట్ మిడిల్ ఇండికేటివ్'. ఇదే పదము 1వ వచనంలో "చేర్చుకొనుము" అని తర్జుమా చేయబడెను. విశ్వాసులు ఒకరికొకరు అంగీకరించుకొనుటకు ఆధారము క్రీస్తు ద్వారా దేవుడు వారిని అంగీకరించుటయి ఉన్నది (15:7). ఈ సంధర్భంలో 3వ వచనం నేరుగా నైతిక సంపూర్ణతలతోను, విశ్వాసంతో బలహీనలైన వారితోను మాట్లాడుచున్నది.

**14:4 "నీవెవడవు?"** బలహీనులైన సహోదరులను మరియు సహోదరీలను సూచించుటకు గ్రీకులో నొక్కి చెప్పబడిన మాటయిది.

☐ "**సేవకుడు**", "ఇల్లు" అని అర్ధమిచ్చు 'okios' అను పదము నుండి రూపింపబడిన 'okietes' పదమిది. అందువలన ఇది గృహ సేవకుడు లేక బానిస (లూకా 16:13,అపొ.కా 10:7,రోమా 14:4, I పేతు 2:18). సెప్టుజింటులో ఈ విధానంలో ఇది వాడబడెను (ఆది 9:25,27:37,44:16,33,50:18). క్రొత్త నిబంధనలో బానిస లేక సేవకుడుల కొరకు ఆధిక్య పదముగా ఇది వాడబడలేదు.ఇది గ్రీకులో 'డులోన్' అయి వున్నది. ఇది గృహసేవకులు లేక బానిసలను కూడా సూచింపబడుతుంది. ప్రతి విశ్వాసి క్రీస్తుకు బానిస లేక సేవకుడు అనునది ఇక్కడ పౌలు వాదమై యున్నది. ఆయన వారి ప్రభువు మరియు వారి క్రియలు మరియు ఉద్దేశములు కొరకు లెక్కచెప్పవలసిన వారిగా చేసి ఆయన మాత్రమే వారిని నడిపిస్తున్నాడు (II కొరి. 5:10).

☐ "**అతడు నిలిచియుండుటయైనను పడియుండుటయైనను అతని సొంత యజమాని పనియే**" ఈ సందర్భంలో పౌలు సంపూర్ణనైతికత గల వారికి వ్రాయుచున్నాడు. కాని ఈ ప్రస్థావన స్పష్టంగా రెండు గుంపులను సూచిస్తుంది. విశ్వాసులు వారి సొంత కన్నులలో నుండి నలుసును తీసి వేసుకొనుటకు ఇంకా కష్టపడాలి(మత్తయి 7:1-15).

☐ "**అతడునిలుచును కాగా ప్రభువు అతనిని నిలువబెట్టుటకు శక్తిగలవాడు**". ఇది గొప్ప ఆజ్ఞ (5:1-2,యూదా 24-25) ఇది ప్రతి విశ్వాసి సహకారాన్ని కూడా కలిగి యున్నది (I కొరింథి 15:1-2). ప్రత్యేక అంశము చూడుము: 5:2 లో "నిలువబడుట".

ఈ అంశంలో గ్రీకు ప్రాచీనప్రతులలో మార్పు ఉండెను, ఎన్.కె.జె.వి., డి,ఎఫ్,జి. 048 మరియు 0150 అనధికార ప్రతులను అలాగుననే వల్గేట్‌ను వాడెను. అందులో దేవుడు ('థియోన్')గా ఉండెను. ఏలాగైతేనేమి ఎమ్.ఎస్.ఎస్,పి[46], ఎ,బి,సి,పి. లు "ప్రభువు"(కురియోస్)ను కలిగియుండెను. 317వ పేజీ

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) వాక్యభాగం:14:5-9**

**"5.ఒకడు ఒక దినము కంటె మరియొక దినము మంచి దినమని యెంచుచున్నాడు. మరియొకడు. ప్రతి దినమును సమానముగా ఎంచుకున్నాడు, ప్రతివాడు, తనమట్టుకు తానే తన మనస్సులో రూఢిపరుచుకోవలెను. 6.దినమును లక్ష్యపెట్టుచున్నాడు. తినువాడు దేవునికి కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాడు. 7.మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు, ఎవడును తన కోసమే చనిపోడు. 8.మనము బ్రతికినను ప్రభువు కోసమే బ్రతుకుచున్నాము. చనిపోయినను ప్రభువు కోసమే చనిపోవుచున్నాము.కాబట్టి మనము బ్రతికినను చనిపోయినను ప్రభువు కోసమే యున్నాము. 9.తాను మృతులకును సజీవులకును ప్రభువై యుండుటకు ఇందు నిమిత్తమేగదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను".**

**14:5 "ఒకడు ఒక దినముకంటె మరియొక దినము మంచి దినమని ఎంచుకున్నాడు"** కొంత మంది ప్రజలు ఇంకను మతమును గూర్చి కేలండర్ మీద ఆధారపడుచున్నారు. (గలతి 4:10, కొలస్సీ 2:16-17). అన్ని దినములు దేవునికి సమానమైనవి. ప్రత్యేక దినాలేవియు లేవు. "లౌకికత్వము" వర్సెస్ "పవిత్రము" అనునది లేదు.అంతయు పవిత్రమైనది.?

**"ప్రతివాడు తనమట్టుకు తానే రూఢి పర్చుకొనవలెను".** ఇది వర్తమాన కర్మణి విధ్దివాచకము. ఈ విషయంలో సమాధానమునకు కొరకు ఇది మూలమైయున్నది. విశ్వాసుల వ్యక్తిగత నిర్ధారణ పద్ధతులు వారి స్వంత క్రియలకు ప్రాధాన్యతలు (23వ), కానీ విశ్వాసులందరి కొరకు కాదు. దేవుడు నా వేదాంత పరిధిలో నివసించుటలేదు. నా వేదాంతము దేవుని వేదాంతము కానక్కరలేదు.

**14:6"ప్రభువు కోసమే"** ఈ పరోక్ష పదసముదాయము 6 వ లో మూడుసార్లు మరియు 8 వ లో 2సార్లు వాడబడెను. సరియైన విశ్వాసుల చేత ఎన్నుకొనబడు జీవిత విధాన కోరికలు దేవుని కొరకే చెయ్యబడవలసి యున్నది (ఎఫెస్సీ 6:7 మరియు కొలస్సీ 3:23) కేవలము వ్యక్తిగత ప్రాధాన్యత కొరకు కాదు.

**14:7 "మనలో ఎవడును తన కోసమే బ్రదుకడు"** ఏ క్రైస్తవుడును ఒక ఒంటరివాడు కాదు. క్రైస్తవులు ప్రభువు కొరకు ప్రధమంగాను, ముఖ్యంగాను జీవిస్తున్నారు (8వ). విశ్వాసుల క్రియలు ఇతరులపై ప్రభావం చూపాలి. ఒక పెద్ద ఆత్మీయ కుటుంబమునకు వారు భాగమైయున్నారు. అందుచేత వారి స్వేచ్ఛను ప్రేమలో పరిధిని ఏర్పరచాలి (I కొరిం 10:24,27-33). ఇతరులు వ్యక్తిగత స్వేచ్ఛలోకి ఎదుగున్నట్లు వారు అనుమతించాలి. చట్టబద్ధత దేవునిది కాని స్వనీతి ఏకత్వమునకు నడిపిస్తుంది. యేసు కఠినమైన మాటలు మరియు తీర్పులు స్వనీతిపరులైన పరిసయ్యులకు నేరుగా వెళ్ళెను.

**14:8 "బ్రతికనను చనిపోయినను"** మూడవ తరగతి షరతుతో కూడిన వాక్యములివి.ఇవి సాధ్యమగు భవిష్యత్తు కార్యములను సూచించెను. విశ్వాసులు సాధ్యమగు ప్రతి పరిస్థితిలో మరి అన్నిటిలో ప్రభువును సేవించాలి(ఎఫెస్సీ 6:7, కొలస్సీ 3:23).

**14:9"తాను మృతులకును,సజీవులకును ప్రభువై "** ఇది ఈ పదముల అసాధారణమైన క్రమము. యేసు మరణము మరియు పునరుత్థానములను ఈ క్రమము ప్రతిబింబించవచ్చు. ఆయన ఈ రెండు సామ్రాజ్యముల సార్వభౌమాధికారి క్రైస్తవులు వారి కొరకు మాత్రమే కాక ఇతర విశ్వాసులకు కూడా ఎందుకు జీవించాలో ఆ వేదాంత కారణమును ఇది ఏర్పరుస్తుంది. వారు వారి సొంతము కాదు వారు విలువపెట్టి కొనబడినవారు. ఇకను పాపమునకు బానిసగా ఉండక దేవునికి దాసులుగా ఉండుటకు వారి పాపముల కొరకు చనిపోయిన యేసునకు వారు దాసులు(రోమా6). విశ్వాసులు వారి యొక్క స్వార్థపూరిత కోరికల నిమిత్తమై చనిపోవుటకు యేసు జీవితపు సేవా ప్రేమను మాదిరిగా తీసుకోవాలి.(**II** కొరింథి 5:14-15,గలతీ 2:20, **I** యోహా 3:16).

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం : 14:10-12**

**"10 అయితే నీవు నీ సహోదరునికి తీర్పు తీర్చనేల ? నీ సహోదరుని నిరాకరింపనేల ? మనమందరము దేవుని న్యాయపీఠము ఎదుట నిలుతుము. 11.నాతోడు ప్రతిమోకాలును నాయెదుట వంగును 12.ప్రతి నాలుకయు దేవుని స్తుతించును అని ప్రభువు చెప్పుచున్నాడు అని వ్రాయబడి యున్నది. గనుక మనలో ప్రతివాడును తన్ను గురించి దేవునికి లెక్క యొప్పగింపవలెను".**

**14:10 "అయితే నీవు"** నొక్కి చెప్పబడుటకు గుర్తులు పెట్టబడెను.

☐ 10వ లోని రెండు ప్రశ్నలు 1-12 వచానాల సారమై యున్నది. ఈ రెండు గుంపులు 3 వ లో సూచించబడి, మరల విభేదించుకొనెను. ఒక గుంపు "తీర్పరులు " రెండవ గుంపు " నిరాకరించువారు"గా సూచించబడ్డారు. రెండు లక్షణాలు " సేవకునికి " సరియైనవి కావు. "విమర్శించుటకైనను" లేక "స్వల్పంగా చూచుటకైనను" వారి యజమానుడైన యేసు క్రీస్తు మాత్రమే హక్కు కలిగి యుండెను. విశ్వాసులు తీర్పు తీర్చుకార్యము 1) అన్యాయంగా దేవుని స్థానాన్ని తీసుకొనుటయు 2) సంసిద్ధ కార్యమును మరియు అసంపూర్ణతయై యుంది.

☐ **"మనమందరము దేవుని న్యాయ పీఠము ఎదుట నిలుతుము"** ఇదే సత్యము II కొరిం 5:10లో వ్యక్తమాయెను. విశ్వాసులు ఒకరియెడల మరోకరు ఎలా వున్నారో దానిని ప్రభువు ఎదుట వివరిస్తారు. యేసు దైవిక న్యాయాధిపతిగా వ్యవహరిస్తాడు (మత్త 25:31-46) .

ఎన్.కె.జె.వి. లో "క్రీస్తు న్యాయ పీఠము" అనియుండెను. కె.జె.వి. ను బలపరుచు గ్రీకు ప్రాచీన ప్రతులు ప్రాచీన గ్రీకు ప్రతులైన $X^2$, మరియు $C^2$ ల ఆదిమ దిద్దుబాటులై యున్నవి. ఎమ్,ఎస్,ఎస్, బి, సి, డి. ఎఫ్ మరియు జి లో తియోస్ ఉండెను. " స్వీకృతము " అను పిలువబడి క్రీస్తు కోణాన్ని వ్యతిరేకించుటకు వాక్య అభిప్రాయ అనుబంధాలుండెను (Bart.D. Ehrman's the Orthodex Corruption of Scripture) Published by Oxford University pres, 1993) ." వ్రాయుబడి యున్నది "

**14:11** ఇది సంపూర్ణ కర్మణి సూచనయై యుంది. ప్రేరేపిత పా.ని. వాక్యములను వర్ణించుటకు పుపయోగించు ప్రత్యేక బాషీయము. ఇది యెష 45:23కు ఒక ఉదాహరణ, ఇది ఫిలిప్పీ 2:10-11 లో కూడా ప్రస్తావించబడెను.

☐ "నాతోడు" యెహోవా (YHWH) అను దేవుని నిబంధన నామముపై ఇది ఒక ప్రమాణా రూప పదజాలమై యుంది. YHWH హీబ్రూ క్రియ యొక్క కారణ రూపము నుండి వచ్చెను (నిర్గమ 3:14). ఆయన ఎల్లప్పుడును జీవించువాడు, ఆయనే జీవించు దేవుడు. అందువలన అయన తన స్వంత ఉనికిని బట్టి ప్రమాణము చేయుచున్నాడు.

**14:12 "మనలో ప్రతి వాడును తన్ను గురించి దేవునికి లెక్కయొప్పగింపవలెను".** క్రైస్తవులు తీర్పు తీర్చబడతారు (II కొరిం 5:10). మరియు ఆ అనుభవంలో సహోదరులను విమర్శించుట ఒక భాగమై యుంటుంది. కొన్ని ప్రాచీన గ్రీకు ప్రతులు 'దేవునికి' ని విడిచిపెట్టాయి. ఈ సంధర్భం చేత ఇది స్పష్టంగా సూచించబడెను. వ. 10 లోని అభిప్రాయ భేధం చేత ఈ అభిప్రాయ బేధం ప్రభావితం చేయబడియుంటుంది.

**రోమా 14:13-23 పై కాలానుగునమైన ఆలోచనలు.**

ఎ. క్రైస్తవులు ఒకరికొకరు ఎలా వ్యవహరించుకోవాలను పాఠ్యాంశము 1-12 వచనములలోప్రారంభమాయెను. వారి యజమానుడును మరియు న్యాయాధిపతియైన క్రీస్తు రెండు గుంపులను సంపూర్తిగా అంగీకరించును గనుక వారు అన్ని రకాల క్రైస్తవులకు సంపూర్తిగా అంగీకరించాలను సత్యముపై ఇది ఆధార పడియుండెను. వారి గతము, వారి శారీరాకృతి, వారి తల్లిదండ్రులు, వారి వ్యక్తిగత అభిప్రాయాలు మొదలగునవి ఒక గుంపు ఆత్మీయ విషయంగా చూస్తారు కాని దేవుడు వాటిని సూచనప్రాయాలుగా చూడడు.

బి. క్రైస్తవుని స్వేచ్ఛ మరియు బాధ్యతల చర్చా రెండవ భాగము ఒక ప్రత్యేక కోణం నుండి పాఠ్యాంశాన్ని అభివృద్ధి చేస్తుంది.ఈ వచనాలలో అది క్రీస్తులో దేవునికొరకు విశ్వాసుల ప్రేమయై యున్నది. అది వేర్వేరు క్రైస్తవ సహోదరులను

ప్రేమించుటకు పురికొల్పుతుంది. విశ్వాసుల కొరకు యేసు తన ప్రాణములను వదులుకొనినట్లు,ఆయన మరణించిన వారి కొరకు వారు వారి స్వేచ్ఛను వదులుకోవాలి (II కొరిం 5:13-14, I యోహా 3:16). క్రైస్తవ జీవితానికి మూల ఉద్దేశ్యంగా ప్రేమపై నొక్కి చెప్పబడటం 13:8-10 లోని అవిశ్వాసులతో విశ్వాసుల సంబంధాలతో కూడా కనబడును.

సి. ఈ శారీరక ప్రపంచంలోని పదార్ధాలన్ని పవిత్రమైనవను సత్యం కొంతమంది క్రైస్తవులు అంగీకరించుట చాలా కష్టం. తరచుగా క్రైస్తవులు పాప నేరారోపణకు వారిపై కాకుండా "పదార్ధాల" పై వేస్తారు (అనగా దయ్యపు వింత). పౌలు మరల మరల పదార్ధములన్నియు పవిత్రములని చెప్పుచున్నాడు (14:14,20, I కొరిం 6:12,10:25-26, I తిమో4:4, తీతు 1:15). అతని మాటలు మార్కు 7:18-23 లో భోజనాన్ని గూర్చిన యేసు బోధననుసరించి యుండును. అ.పొ.కా. 10:15 లో కొర్నేలీని దేవుడు అంగీకరించాడని పేతురుకు ఉదహరించుటకు పవిత్ర మరియు అపవిత్ర భోజనం వాడబడెను.

డి. ఈ భాగం ప్రాథమికంగా " బలమైన సహోదరులకు వ్రాయబడెను." పదార్ధములన్నియు పవిత్రములు అను వాక్యపు సగం సత్యాన్ని పౌలు, కాని పదార్ధములన్నియు దేవుని కుటుంబాన్ని కట్టవు లేక క్షేమాభివృద్ధిని కలిగించవు అని చేర్చుచున్నాడు (I కొరిం 6:12, 10:23) బలవంతుడైన సహోదరుని స్వేచ్ఛ ఇతర క్రైస్తవ సహోదరులను పతనం చేయగలదు. క్రీస్తు ద్వారా, క్రీస్తు కొరకు విశ్వాసులు వారి సోదరుల కాపరులు.

ఇ. "బలహీనుడైన సహోదరుడు" ఆత్మీయ విధానంలో ఒక "బలమైన సహోదరుడగుతాడని" పౌలు ప్రస్తావించకపోవడం చాలా ఆశ్చర్యము. ఈ చర్చంతయు కృపతో ఎదుగుటను గూర్చి మాట్లాడుట లేదు గాని విబేధించు క్రైస్తవ అవగాహనలో ప్రేమ యొక్క ప్రాధాన్యతను రెండు గుంపులలో ఒక దానిలోని విశ్వాసుల 'ఒప్పు' లేక 'తప్పు' కంటే వ్యక్తిత్వ విధానము, మత శిక్షణ మరియు వ్యక్తిగత అనుభవాల పై ఎక్కువ ఆధారపడుతుంది.

విశ్వాసుల పని యితర విశ్వాసులను మార్చుట కాదు, కాని ఇతర గుంపును ప్రేమించి, గౌరరవించుటై యుంది. ఇది హృదయానికి సంబంధించిన విషయం, మనస్సుది కాదు. దేవుడు రెండు గుంపుల వారిని ప్రేమించి, అంగీకరిస్తున్నాడు మరియు మానివాళి అందరి కొరకు ఆయన కుమారుని అనుగ్రహించెను.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం :14:13-23**

**"13. కాగా మనమిక మీదట ఒకని ఒకడు తీర్పు తీర్చకయుందుము. ఇదియుగాక, సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగ జేయకుందుమని మీరు నిశ్చయించకొనుడి. 14. సహజముగా ఏదియు నిషిద్ధము కాదని నేను ప్రభువైన యేసు నందు ఎరిగి రూఢిగా నమ్ముచున్నాను. అయితే ఏదైనను నిషిద్ధమని యెంచకొను వాడికి అది నిషిద్ధమే. 16. నీ సహోదరుడు నీ భోజనము మూలముగా దు:ఖించిన యెడల నీవికను ప్రేమకలిగి నడుచుకొను వాడవు కావు. ఎవనికొరకు క్రీస్తు చనిపోయెనో వానిని నీ భోజనము చేత పాడుచేయకుము. మీకున్న మేలైనది దూషణపాలు కానియకుడి". 17.దేవుని రాజ్యము భోజనమును పానమును కాదుగాని, నీతియు సమాధానమును పరిశుద్ధాత్మయందలి ఆనందమునై యున్నది. 18. ఈ విషయమందు క్రీస్తుకు దాసుడైన వాడు దేవునికి ఇష్టుడును మనుష్యుల దృష్టికి యోగ్యుడునై యున్నాడు. 19. కాబట్టి సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయువాటినే ఆసక్తితో అనుసరింతుము. 20. భోజనము నిమిత్తము దేవుని పనిని పాడు చేయకుడి, సమస్త పదార్ధములు పవిత్రములేగాని అనుమానముతో తినువానిని అది దోషము. 21. మాంసము తినుటగాని, ద్రాక్షారసము త్రాగుటగాని, నీసహోదరుని కడ్డము కలుగజేయునది మరేదియుగాని మానివేయుట మంచిది. 22. నీకున్న విశ్వాసము దేవుని యెదుట నీ మట్టుకు నీవే యుంచుకొనుము. 23. తాను సమ్మతించిన విషయములో తనకు తానే తీర్పు తీర్చుకొనిన వాడు ధన్యుడు. అనుమానించినవాడు తినిన యెడల విశ్వాసము లేకుండ తినును గనుక దోషియని తీర్పునొందును. విశ్వాసమూలము కానిది ఏదో అది పాపము.**

**14:13 "ఒకొనికొకడు తీర్పు తీర్చుకుందము"** ఇది 'నెగెటివ్ పార్టికల్' తో 'ప్రజంట్ యాక్టివ్ సబ్జంగ్‌టివ్' అయివున్నది. ఇప్పటికే కొనసాగింపులో ఉన్న ఒక పనిని ఆపుటను ఇది సూచిస్తుంది. ఇది ఒక హెచ్చరిక కాదు, గాని ఒక నిషేధమై యున్నది. ఇది 16వ వచానానికి చాలా సమానమైనది. 1-12 వచనాలలో పౌలు చేత "తీర్పు" అను పదము ఇప్పటికే 5 సార్లు వాడబడెను, మరియు ఇప్పుడు 13-23 వచనాలలో మరి 4 సార్లు వాడబడెను.

**ప్రత్యేకాంశము : క్రైస్తవులు ఒకరినొకరు తీర్పు తీర్చుకోవాలా?**

ఈ విషయము రెండు విధాలుగా వ్యవహరింపబడాలి. మొదటిగా విశ్వాసము ఒకరినొకరు తీర్పుతీర్చుకోకూడదని మందలింపబడ్డారు (మత్తయి 7:1-5, లూకా 6:37, 42, రోమా 2:1-11, యాకో 4:11-12). అయినప్పటికినీ, నాయకులు గౌరవింపబడునట్లు విశ్వాసులు మందలింపబడ్డారు(మత్తయి 7:6, 15-16, 1 కొరిం 14:29, 1థెస్స 5:21, 1 తిమో 3:1-13, మరియు 1 యోహాను 4:1-6).

**సరిగా గౌరవింపబడుటకు సహాయంగా కొన్ని ప్రమాణాలు.**

1. గౌరవింపబడుటట, నిర్ధారించుకొను ఉద్దేశముతో ఉండాలి (I యోహా 4:1-నిరూపణ కోణముతో "పరీక్ష").

2. గౌరవింపబడుట, తగ్గింపుతోను మర్యాదతోను ఉండాలి. (గలతి 6:1).

3. గౌరవింపబడుట, వ్యక్తిగత ప్రాధాన్యతా విషయాలపై ఉండకూడదు. (రోమా 14:1-23, I కొరిం 8:1-13,10:23-33)

4. గౌరవం, సంఘములోని లేక సమాజములోని విమర్శకులను పట్టించుకొనని నాయకులను గుర్తించాలి. (I తిమోతి 3).

☐ **"సహోదరునికి అడ్డమైనను ఆటంకమైనను కలుగజేయకుందుమని మీరు నిర్ణయించుకొనుడి".** ఇది 'నెగటివ్ పార్టికల్'తో వర్తమాన కర్తృపర అనంత వాక్యమిది.ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక పనిని ఆపుట దాని భావమైయుంది. 21వ మరియు I కొరిం 8:9 లో ఇదే సత్యము తెలుపబడెను.

"అడ్డు" అను పదము,రోడ్డు మార్గములో ఒక వ్యక్తి భయపడుటకు కారణమైన దానిని సూచిస్తుంది. "ఆటంకపరుచుట" అనునది వాస్తవంగా,జంతువులను పట్టుకొను ఉచ్చులో ఎరపై యాంత్రిక ట్రిగరును సూచిస్తుంది.

క్రైస్తవ్యంలో సహకార కోణముండెను. మనము మన సహోదరులకు కాపరులము, ప్రోత్సాహించువారము, మరియు స్నేహితులం విశ్వాసం అనునది కుటుంబమైయుంది.

| | | |
|---|---|---|
| **14:14** | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"నేను ఎరిగి,ప్రభువైన యేసును రూఢిగా నమ్ముచున్నాను."** |
| | **ఎన్.కె.జెవి.** | **"నేను ప్రభువైన యేసును ఎరిగి రూఢిగా నమ్ముచున్నాను."** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"నేను ప్రభువైన యేసును ఎరిగి ధృఢంగా నమ్ముచున్నాను."** |
| | **టి.ఇ.వి.** | **"ప్రభువైన యేసు నందు నా ఏకత్వము నన్ను రూఢిపరచెను."** |
| | **జె.వి.** | **"నేను ప్రభువైన యేసు నందు మాట్లాడుచున్నాను,నేను ఇప్పుడు సంపూర్ణంగా జ్ఞానం కలిగియున్నాను."** |

ఇది **oida** యొక్క సంపూర్ణకృపరమైంది. సంపూర్ణ కర్మణి సూచనలతో సహ వర్తమాన కాలంలో ఇది వాడబడెను.వాస్తవానికి ఇది "నేను ఎరిగియుండుటకు కొనసాగిస్తున్నాను, ఎరిగి యున్నాను, మరియు రూఢియగుటకు కొనసాగిస్తున్నాను" అని భావమై యున్నది. 5 వ. మరియు 22-23 లోని సత్యము ఇక్కడ మరలా చెప్పబడెను. విశ్వాసులు ఆత్మీయ విషయాలను అర్థం చేసుకొనుటకు, పరిశుద్ధాత్మ ద్వారా యేసుతో వారి సహవానం నుండి వచ్చెను. వారు కలిగియున్న వెలుగులో వారు నివసించాలి.

☐ **"సహజంగా ఏదియు నిషిద్ధము కాదు"** ఇదే సత్యము అపొ.కా.10:9-16లో ఉదహరింపబడెను.పదార్థాలు చెడ్డవి కావు,మనుష్యులే చెడ్డవారు.సృష్టిలో ఏదియు మరియు దానికదే చెడ్డది కాదు(20వ,మార్కు 7:18-23, I కొరిం 10:25-26, I తిమోతి 4:4 మరియు తీతు 1:15).

☐ **"అయితే ఏదైనను నిషిద్ధమని యెంచుకొనువానికి అది నిషిద్ధమే"** మత విధానంలో నిషిద్ధమని ఇది అర్థమైంది. విశ్వాసులు వారి మనస్సాక్షి చేత వారి క్రియలను లెక్క కట్టుకోవాలి (5,22-23వ). ఒక పనిని లేక కార్యమును గూర్చి వారికి తప్పుగా తెలువ బడినా, దేవుని యెదుట వారు కలిగియున్న వెలుగులో వారు నడవాలి.ప్రత్యేకించి కొన్ని నిర్ధిష్ట విషయాలలో వారు కలిగియున్న వెలుగును బట్టి ఇతర విశ్వాసులను తీర్పు తీర్చకూడదు (14:1,3,4,10,13).

**14:15 "నీ సహోదరుడు నీ భోజన మూలముగా దు:ఖించిన యెడల"** గ్రంధకర్త కోణములో నుండి లేక అతని రచనల ఉద్దేశాలలోనుండి నిజమని గ్రహించుకోదగిన మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యమిది. హక్కులు లేని ప్రేమ,స్వేచ్ఛలేని భాధ్యత మన జీవిత విధానాన్ని నిర్ధారిస్తుంది.

ఇది(1) యూదా ఆహర చట్టాలనైన(లేవి) లేక (2) విగ్రహములకు బలిచ్చిన మాంసమునైనా (I కొరిం 8-10) సూచిస్తుంది. 20వ వచనం ఈ సత్యాన్ని చాలా స్పష్టంగా కనబరుస్తుంది.

☐ **"నీవికను ప్రేమ కలిగి నడుచుకొను వాడవు కావు"** ఇది తరచుగా స్వేచ్ఛా నియమము" (యాకోబు 1:25, 3:12), లేక "హుందా నియమము" (యాకోబు 2:8) లేక "క్రీస్తు నియమము" (గలతీ 6:2) అని పిలువబడుతుంది. క్రొత్త నిబంధన బాధ్యతలు మరియు మార్గదర్శక సూత్రములు.

| | | |
|---|---|---|
| ☐ | **ఎన్.ఎ.ఎస్.వి, ఎన్.కె.జె.వి.** | **"ఎవరి కొరకు క్రీస్తు చనిపోయెనో వానిని నీ భోజనము చేత పాడు చేయకుము."** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"నీవు తినునది క్రీస్తు ఎవని కొరకు చనిపోయెనో వానిని** |

పాడు చేయనీయకుము."

| | |
|---|---|
| టి.ఇ.వి. | "ఎవని కొరకు క్రీస్తు చనిపోయెనో వానిని నీ భోజనము పాడు చేయనీయకుము." |
| జె.బి. | "ఎవని కొరకు క్రీస్తు చనిపోయెనో వారు పడిపోవుటకు కారణమయ్యే ఆహారం తినుటకు నీవు స్వతంత్రుడవు కావు." |

ఇది 'నెగటివ్ పార్టికల్'తో వర్తమాన విధ్దివాచకమై యుంది. ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక పనిని ఆపుట అని అది అర్థాన్నిస్తుంది. ఇది చాలా బలమైన పదసముదాయము. కొంతమంది క్రైస్తవుల స్వేచ్ఛ ఇతర క్రైస్తవుల నాశనానికి కారణం కాకూడదు. ఇది రక్షణను పోగొట్టుకొనుట కాదు కాని శాంతి, నిశ్చయత మరియు ప్రభావంతమైన సేవయైయున్నది.

"పాడు చేయుట"కు గ్రీకు పదం **lupeo** అయివుంది. దీని భావం"దు:ఖానికి, బాధకు, లేక నొప్పికి కారణమగుటకై యుంది సెప్టుజింటులోనూ అదే). పౌలు ఈ పదమును II కొరింథీలో ఎక్కువగా ఉపయోగించాడు (2:2,4,5,6:10, 7:8,9,11). పాడుచేయుట చాలా బలమైన తర్జుమా. ఇది రక్షణను పోగొట్టుకొనుటను సూచించుట లేదు, కాని ఒక వ్యక్తిగత నేర స్థాపనలను కొట్టివేయు పరిశుద్ధాత్ముని నమ్మకాలను, విశ్వాసులు వారి క్రియలు పాపములు కాదు అను విశ్వాసము నుండి ప్రవర్తించాలి (23వ).

| | | |
|---|---|---|
| 14:16 | ఎన్.ఎ.ఎస్.బి. | "మీకున్న మేలైనది చెడుగా మాట్లాడుకోనివ్వకుడి" |
| | ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి. | "మీకున్న మేలైనది దూషణ పాలు కానియ్యకుడి" |
| | టి.ఇ.వి. | "మీరు మంచిది అనుకొనిన దానికి చెడ్డ పేరు రానియ్యకుడి" |
| | జె.బి. | "నీవు నీ మంచిని బట్టి రాజీ పడకుము" |

ఇది 'నెగటివ్ పార్టికల్'తో వర్తమాన కర్మణి విధ్దివాచకమై యుంది. ఇప్పటికే కొనసాగింపులో నున్న ఒక పనిని ఆపుట అని అర్థాన్నిస్తుంది.స్వేచ్ఛ సులభంగా ఒక అనుమతిగా మారగలదు.

"**మేలైనది**" అను ఈ వచనములోని పదము బలమైన సహోదరుని క్రియలను తెలుపుతుంది. బలమైన క్రైస్తవుడు తన స్వేచ్ఛను బట్టి బలహీనమైన విశ్వాసులకు ప్రతికూలం గాను, ఆత్మీయ నష్టం కలిగించేవారు గాను ప్రవర్తించినట్లయితే ,"మేలయినది" దుష్టునికి ఒక అవకాశంగా మారుతుంది.

క్రైస్తవులయిన వారు ఒకరికి ఒకరు సాధ్యమయినంత వరుకు విశ్వాసులు కాని వారి పట్ల ఎంతో శ్రద్ధ చూపాలి అనే దాని నుండి దృష్టిని మార్చినట్లుగా కన్పిస్తుంది (వ.18బి). ఈ క్రియ "దేవదూషణ" (చెప్పబడింది) నుండి కలిగింది. ఇది సామాన్యంగా అవిశ్వాసులకు వాడతారు.

**14:17."దేవుని రాజ్యము"** రోమా పత్రికలో ఈ పదసముదాయం వాడటం ఇక్కడే. యేసు తరుచుగా వాడిన అంశము ఇది. ఇది ఇక్కడ మరియు ఇప్పుడు ఒక వాస్తవము మరియు ఒక భవిష్యత్తు సమగ్రత (మత్త 6:10)

క్రీస్తు శరీరము యొక్క కుటుంబ జీవితము వ్యక్తిగత స్వాతంత్రములు అనుభవించటం కంటే విలువైనది! ఈ క్రింది ప్రత్యేక అంశము చూడండి:

### ప్రత్యేక అంశము: దేవుని రాజ్యము

పా.ని.లో యెహోవా ఇశ్రాయేలు రాజుగా తలంచ బడ్డాడు.(I సమూ. 8:7, కీర్త.10:16, 24:7-9 29:10 44:4 89:18 95:3: యెష. 43:15 44:4,6) మరియు మెస్సీయ ఒక సాధారణ రాజు వలెను (కీర్త .2:6). యేసు బేత్లెహేములో జన్మించుట (6-4 B.C), నూతన శక్తి మరియు విమోచన (క్రొత్త నిబంధన, యిర్మి. 31:31-34 యెహె. 36:27-36) తో దేవునిరాజ్యము చరిత్రలోనికి ప్రవేశించింది. దేవుని రాజ్య సమీపమును గూర్చి బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించాడు (మత్త 3:2, మార్కు 1:15). యేసు స్పష్టముగా ఆ రాజ్యము ఆయనలోను ఆయన బోధనలలోను ఉన్నది అని బోధించాడు. (మత్త. 4:17, 23, 9:35, 10:7, 11: 11-12, 12:28, 16:19, మార్కు. 12:34, లూకా. 10:9,11, 11:20, 20:31-32, 16:16, 17:21) అయినను రాజ్యము భవిష్యత్తుకు సంబంధించినది కూడా అయి వుండీ. (మత్త 16:28, 24:14, 26:29, మార్కు 9:1 లూకా 21:31, 22:16,18)

సమదృక్పద సువార్తలైన మార్కు మరియు లూకాలలో "దేవుని రాజ్యము" అనే పదసముదాయము సమాంతరంగ ఉండటం కనుగొంటాము. యేసు బోధనలో ఈ సామాన్య అంశము ప్రస్తుతము మానవ హృదయాలలో భూమి అంతట ఒక రోజు సమగ్రంగ జరుగబోయే దేవుని పాలనను సూచిస్తుంది. ఇది మత్తయి 6:10లోని యేసు ప్రార్థనలో ప్రతిబింబిస్తుంది. యూదుల నుద్దేశించి వ్రాసిన మత్తయి దేవుని రాజ్యమును గూర్చిన పద సముదాయం వాడటానికి దేవుని పేరు

వాడటానికి (పరలోక రాజ్యము) మొగ్గుచూపలేదు, మార్కు మరియు లూకా అన్య జనులకు వ్రాస్తూ సామాన్య హోదాను వాడుతూ దేవుని పేరు కూడా ప్రయోగించారు.

సమదృక్పద సువార్తలలో ఇది మూల పదసముదాయము. యేసు యొక్క మొదటి మరియు చివరి ప్రసంగములు, ఆయన ఉపమానములలో ఎక్కువ ఈ అంశము గూర్చినవై యున్నవి. ఇది ప్రస్తుతము మానవ హృదయములో దేవుని పాలన గురించినది! యోహాను ఈ పద సముదాయం రెండుసార్లు మాత్రమే ఉపయోగించటం ఆశ్చర్యం కలిగిస్తుంది (యేసు ఉపమానములలో అసలు వాడలేదు). యోహాను సువార్తలో "నిత్య జీవము"ఒక మూల పదము మరియు రూపకాలంకారము.

ఈ సమస్య యేసుక్రీస్తు రెండు రాకడల వలన ఉత్పన్నమైంది. పాత నిబంధన గ్రంథము ఒక రాకడనే ప్రస్తావిస్తుంది. సైన్యాధిపతిగా, న్యాయాధిపతిగా మహోన్నతమైన రాక - కానీ క్రొత్త నిబంధనలో ఆయన మొదటి రాక యెష. 53లోని శ్రమా సేవకుని గాను, జెకర్యా 9:9 లో దీన మనస్కుడైన రాజుగా చూపిస్తాయి. యూదుల రెండు యుగాలు, దుష్ట యుగము, నూతన నీతియుగము ఒక దానితో ఒకటి కలిసిపోయినవి. యేసు ప్రస్తుతము క్రైస్తవుల హృదయాలను పరిపాలించుచున్నాడు, ఒకానొక దినాన సమస్త సృష్టిని పరిపాలించును. పాత నిబంధన ప్రవచించిన రీతిగా ఆయన వస్తాడు! విశ్వాసులు ఇప్పడే వచ్చియున్న X రాబోవుచున్న దేవుని రాజ్యములో జీవిస్తారు. (గోర్డోన్. డి.ఫీ మరియు డగ్లస్ సాట్ వ్రాసిన హౌ అండ్ రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్, పే. 131[134 చూడుము).

☐ **"కాని నీతి మరియు సమాధానము మరియు పరిశుద్ధాత్మ యందలి ఆనందం"** వ్యక్తిగతముగ విశ్వాసులకు మరియు విశ్వాస సమాజమునకు ఈ గుణములను ఇచ్చేది ఆత్మ. ఇవి బయట మరియు లోపట, దేవుని కుటుంబం యొక్క గుణములు.

**'నీతి'** అనే పదము ఇక్కడ పౌలు ఒక ప్రత్యేక భావముతో వాడాడు. 1:17 వద్ద ప్రత్యేక అంశము చూడుము. సామాన్యంగా ఇతరులకు చెందిన నీతిగా అది అతనికి వర్తిస్తుంది, ఒక న్యాయపరమైన (నేర పరిశోధన), దేవుడు విశ్వాసులకు ఇచ్చే పాప క్షమాపణ మరియు క్రీస్తులో నిలిచియుంటను గూర్చిన ప్రకటనగా (3:21-31:4). పాపియైన మనుష్యులు నీతి మంతులుగా లెక్కించబడటం మాత్రమే కాదు గాని వారు నీతిమంతులవుతారు. ఇది ఒక బహుమానము మరియు ఒక గర్వ కారణము, ఒక సూచన మరియు ఒక ఆదేశము,ఒక నిలబడేది మరియు నిచ్చెన, ఒక విశ్వాస క్రియ మరియు విశ్వాస జీవితము అయివుంది. 16:4 వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

**14:18** విశ్వాసులు బలహీన విశ్వాసుల కొఱకు మరియు తమ స్వేచ్ఛను అదుపు చేసికొనుట క్రీస్తు కొఱకు చేసే ఒక పని. క్రీస్తు ఎవరి కొఱకు చనిపోయాడో వారిని ప్రేమించటం, శ్రద్ధ తీసుకోవటం మరియు కాపాడుటను మించిన క్రీస్తు కొరకైన మన ప్రేమను తెలియజేసేటువంటి శక్తి గల మార్గము వేరొకటి లేదు.

**"మనుష్యుల దృష్టికి యోగ్యుడు"** ఇతరుల కొఱకైన క్రైస్తవుని ప్రేమ పరిచర్య ద్వారా తెలుస్తుందని మరియు అవిశ్వాస సమాజమునకు సాక్ష్యము అని నొక్కి చెప్పటానికి ఇది ఒక మార్గము కావచ్చు. విశ్వాస సమాజములో మనము ఒకరి యెడల ఒకరము ఎలా ఉన్నామో అనేది, మంచిగా కాని చెడుగా, కాని, ఒక శక్తివంతమైన సాక్ష్యము. (16;2. కొరి. 8:21; I పేతు.2:12)

**14:19."వెంటాడుదము"** '(diokio) డైయోకో' ఈ పదము, పా.ని.యొక్క సెప్టుజింట్‌లోని సామాన్య పద బంధము "ఆసక్తితో అనుసరించ లేక "పొందటానికి ఆసక్తితో కృషిచేయి" అనే అర్థమిచ్చేటట్లుగా పలు రచనలలో కూడా ఇది సమానముగా ఉపయోగించబడింది. 'వెంటాడుము' అనే భావనతో .రోమా. 9:30,31, 12:13లోనూ విశ్వాసులను హింసించే వారి నిమిత్తము 12:14 లోనూ పౌలు ఈపదము వాడాడు (Iకొరిం. 4:12, అతను సహితము 15:9, IIకొరిం. 4:9, గలతీ. 1:13,23, ఫిలి.3:6) ఇది ఆదేశపూర్వకమైన అర్థమిచ్చే ఒక వర్తమాన క్రియా సూచిక (ఎమ్,ఎస్,ఎస్, ఎ, బి, ఎఫ్, జి, ఎల్, క్యు, మరియు పి) గాని లేక వర్తమాన క్రియాశీల షరతులలో కూడినది (MSS C, D) గాని అయి ఉంది. UBS4 షరతులలో కూడినదిగా తన పాఠ్యాంశములో ఉంచింది, కాని అది దీనికి 'D' విలువను (చాలా కష్టం మీద) ఇస్తుంది.

**క్రైస్తవులు వెంటాడవలసిన విషయాలు పరిశీలించండి.**

1.ఆతిధ్యము,12:13

2.సమాధానపర్చి ఒకరితోనొకరిని కట్టే విషయాలు,14:19

3.ప్రేమ,I కొరిం.14:1.

4.క్రీస్తు సారూప్యము, ఫిలి. 3:12,14

5.ఒకరికి ఒకరు, అందరికి, మేలైనవి. I థెస్స.5:15.

6.నీతి, దైవభక్తి, విశ్వాసము, ప్రేమ, ఓర్పు, మరియు సాత్వికము. I తిమో. 6:11

7.పవిత్ర హృదయులై ప్రభువునకు ప్రార్ధన చేయువారితో కూడా నీతిని , విశ్వాసమును, ప్రేమను , సమాధానమును (II తిమో. 2:22).

☐ **"సమాధానము మరియు పరస్పర క్షేమాభివృద్ధి కొరకు"** అన్ని విషయములలో విశ్వాసికి ఇది గురియై యుండాలి (కీర్త. 34:14,హెబ్రీ. 12:14). క్రీస్తు శరీరము బలపరచబడుటకు మరియు ఎదుగుదల కొరకును ఒకని వ్యక్తిగత స్వాతంత్ర్యము ఆధ్యాత్మిక గ్రహింపుకు తప్పక దారి తీయాలి.(15:2, I కొరింథీ.6:12,14:26, ఎఫెస్సీ 4:12). ఇంకా వివరణ కొరకు 15:2 లోని ప్రత్యేక అంశమును చూడండి.

**14:20 "దేవుని పనిని పాడుచేయకుడి"** ప్రతికూల భాగముతో ఇది ఒక వర్తమాన క్రియాశీల ఆదేశము. సామాన్యంగా దీని అర్ధము కొనసాగుచున్న ఒక పనిని ఆపుటయై యుంది. ఇది బలమైన మిశ్రమ క్రియ. ఇది పౌలు రచనలలో మూడు సార్లు మాత్రమే ఉపయోగించబడింది. (II కొరిం.5:1. చావు నిమిత్తము మరియు గలతి.2:18 లో నాశనము చేయు అనే భావముతో). 19వ వచనములోని 'క్షేమాభివృద్ధి" కిని ఈ మాటకు మధ్య ఒక క్రీడ ఉన్నది,అక్షరార్ధంగా "పాడుచేయు"అని అర్ధము.ె ండు కూడా నిర్మాణ రూపాంతరములు.

ఈ సంధర్భములో "దేవుని పని" ఏమిటి? ఇది పరిపూర్ణతను గూర్చి చెప్పజాలదు, గాని "బలహీన" విశ్వాసుల జీవితంలో ఆత్మకార్యమును గూర్చి చెప్తుంది.ఈ సంధర్భంగా కాని లేక Iకొరింథీ.8-10లో గాని ఒక గుంపు ఇంకొక గుంపుకు సహాయం చేయాలని గాని, కట్టుబడి లేక మార్పు చెందాలని గాని పౌలు చెప్పటం లేదు.

☐ **"సమస్త పదార్ధములు పవిత్రములే"**. 14వ వచనము వద్ద వివరణ చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. "అయితే తిని అభ్యంతర పడువానికి అవి దోషములు."**

**ఎన్.కె.జె.వి. "అయితే అనుమానముతో తినువానికి అది దోషమును."**

**ఎన్.ఆర్.ఎస్.వి. "అయితే నీవు తినిని దానిని బట్టి ఇతరులు పడి పోయేటట్లు నీవు చేసిన యెడల అది నీకు తప్పు."**

**టి.ఇ.వి. "ఎవరో ఒకరు పాపములో పడుటకు కారణమయ్యే దానిని తినుట తప్పు."**

**జె.బి. "నీవు తినిన దానిని బట్టి ఒకరు పడిపోయిన యెడల అది దోషమగును"**

ఈ వాక్యము ఈ అధ్యాయానికి (I కొరిం. 10:25-26, తీతు 1:15) కేంద్రమైయున్న సత్యము. ఇది విగ్రహమునకు అర్పించిన మాంసమునకు సంబంధించినది. (I కొరిం.8-10). మాంసము మంచిది కాదు లేక చెడ్డది కాదు. మాంసం తినటం వేరే క్రైస్తవుడు చూచి తాను కూడా తిని, ఇది భావ్యము కాదని ఆలోచించి నైతికంగా శోధనలో పడుదురు. ఎందుకనగా దేవుని చిత్తమును గూర్చి అతని లేక ఆమె వ్యక్తిగత మనస్సాక్షి దోష భరితంగ మారుతుంది.

చాలా ఇంగ్లీషు తర్జుమాలలో ఈ వాక్యభాగం "బలమైన సోదరుడును" తినువానికిని, ప్రభావితుడైన వానిని ఒక "బలహీన సోదరుని"కిని పోలుస్తుంది. కెథలిక్ తర్జుమా అయిన "న్యూ అమెరికా బైబిలు" వేరొక వివరణ ఇస్తుంది. "బలహీన సోదరుడు" అనే దానిని ఈ రీతిగ తర్జుమా చేసింది. "ఒకనికి మనస్సాక్షి నేరారోపణ చేసిన యెడల ఆహారము తినుట తప్పు". ఈ సందర్భంగా మొదటి ఎన్నిక అత్యుత్తమముగ అనిపిస్తుంది. కాని అస్పష్టత ప్రయోజనకరమును మరియు 22-23 వచనములలో వలె రెంటికి చెందినదై వుండవచ్చు.

**14:21**.ఇది **"బలమైన సహోదరులు"**కు చెందిన మాట. బైబిలులో కొన్ని ఆహారములు లేక పానీయములు "పూర్తి ఆహార నియమము" యొక్క వేదాంత దృక్పధమునకు ఒకే ఆధారము. బలమైన క్రైస్తవులు, వారి క్రైస్తవ సహోదరులు/ సహోదరీలు మరియు వెదుకులాడుచున్న (తప్పిపోయిన ప్రజలు) వారి యెడల ప్రేమతో తమను తాము నియంత్రించు కోవాలి. తనను తాను హద్దులలో ఉంచుకొనుటయనునది సాంస్కృతిక, ప్రాంతము మరియు / లేక శాఖాపరమైనదిగా ఉన్నది.

కార్యము చేయుట ఆరంభించవద్దు అని తెలియజేసే రెండు ఏవోరిస్ట్ యాక్టివ్ ఇన్ఫినిట్‌లు నెగిటివ్ పార్టికల్స్‌లో ఉన్నది. కొంతమంది వీటిని కొన్ని ముఖ్యమైన సందర్భాలలో మాత్రమే వాడియున్నారు. (1 కొరి. 8:10) స్పష్టముగా చెప్పిన యెడల తినుట, త్రాగుట నిషేదింపబడలేదు.

14:22 **ఎన్.ఎ.ఎస్.బి. "నీకున్న విశ్వాసము దేవుని యెదుట నీ మట్టుకునీవే యుంచు కొనుము. తాను సమ్మతించిన విషయములో తనకుతానే తీర్పు తీర్చుకొననివాడు ధన్యుడు."**

**ఎన్.కె.జె.వి. "నీవు విశ్వాసము కలిగి యున్నావా? దేవుని యెదుట నీకునీవే కలిగి యుండుము.**

**తాను ఒప్పుకొనిన దాని విషయంలో తనను తాను ఖండించుకొననివాడు సంతోషంగా ఉంటాడు."**

**ఎన్.ఆర్.ఎన్.వి. "నీవు కలిగి వున్న విశ్వాసము దేవుని యెదుట నీ సొంత తీర్మానమువలే కలిగియుండుము. తమంత తామే తాము అంగీకరించిన దాని విషయంలో ఖండించుకొనుటకు ఏ కారణం లేనివాడు ధన్యుడు."**

**టి.ఇ.వి "ఈ విషయం గురించి నీవు ఏమి నమ్ముతావో దానిని నీకు మరియు దేవునికి మధ్య నిలబెట్టుకొనుము. సరియైనదని దేని నిమిత్తము వారు తీర్పు తీరుస్తారో దాని నిమిత్తము నేర భావము లేని వారు సంతోష భరితులు."**

**జె.బి. "నీకును మరియు దేవునికిని మధ్యవలె నీ సొంత నమ్మికను నిలబెట్టుకొనుము. తన మనస్సాక్షికి వ్యతిరేఖముగా లేని తన నిర్ణయము చేసుకొనగలిగిన మనుష్యుడు అదృష్ట వంతుడని పరిగణించుము."**

ఒక విశ్వాసి పరిశుద్ధాత్మ నడిపింపు వలని సొంత వెలుగులో బైబిలు బయలు పర్చిన మనస్సాక్షితో తప్పక జీవించాలని ఇది ఖాయపరుస్తుంది(5.వ). అతడు కలిగి యున్న వెలుగులో నడవాలి, కాని తనతోటి విశ్వాసుల విశ్వాసమును దుర్వినియోగపరచడం కాదు. 22వ. వచనము "బలమైన సోదరుడు" కు సంబంధించినది 23.వ వచనం "బలహీన సోదరునికి" కి సంబంధించినది.

22.వ. వచనము వేరొక చేతివ్రాత ప్రతిలో ఈ విధంగా ప్రారంభమవుతుంది. ఇది ప్రశ్నగానో (ఎన్.కె.జె.వి.) లేక ఒక వాంగ్మూలముగానో అయి ఉంటుంది. (ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి, టి.ఇ.వి, మరియు జె.బి.)

☐ "**నమ్మతించుట**" 2:18లో ప్రత్యేకాంశం చూడుము.

**14:23 "అయితే ఎవ్వరు సందేహించునో"** ఇది ఒక వర్తమాన మధ్యస్థ చిన్న భాగం. 3వ వచనంలోని మితిమీరిన నిస్సంకోసిని చూపును.

☐ "**తప్పుచేసినట్లు నిర్ధారించబడును**" ఇది కాటా + క్రీనో నుండి సంపూర్ణ పరోక్ష సూచిక దీనర్థము : (1). "సరిపోల్చి చూచుట ద్వారా ఒక నేర సంబంధమైన వెలుగులో ఉంచబడింది". (హెరాల్డ్ కె. మౌల్టన్, 'ద అనలిటికల్ గ్రీకు లెక్సికన్ రివైజ్డ్' 216 పేజీ). లేక (2) "నేర నిర్ధారణ కాదు, గాని తీర్పు ద్వారా శిక్ష" (రోమా 5:16,18,8:1) (మౌల్టన్ అండ్ మిల్లిగన్, ద వకాబులరీ ఆఫ్ ద గ్రీక్ టెస్టిమెంట్ 328 పేజీ). ఒకని మనస్సాక్షిని మీరుటగా ఇక్కడ ఇది తెలుపుతుంది మరియు పరిశుద్ధాత్మ నేర ఋజువు చేయుటతో బాధతో కూడిన ఫలితం వస్తుంది.

☐ **"తినిన యెడల"** ఇది మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము.

☐ **"విశ్వాసము కానిది ఏదో అది పాపము"**-------బైబిలు సంబంధ విషయాలలో, పాపమనునది ధర్మశాస్త్రమును మీరుట కాదుగానీ, మనస్సు యొక్క చిత్తమును త్రోసిపుచ్చుట. మనము మనకు కలిగిన వెలుగులో నడువవలెను - బైబిలు నుండి మరియు ఆత్మ నుండి ఎక్కువ వెలుగు కలుగునట్లు నిత్యము అవకాశమివ్వవలెను.

విశ్వాసులు దేవుని చిత్తమును గ్రహించిన దానిని బట్టి వారి క్రియలు స్థిరపరచబడును. పరిపక్వము చెందిన విశ్వాసులు బైబిలు పరంగా సందిగ్ధమైన వివిధ తలంపులు కలిగి యుండుట మరియు దేవుని చిత్తము విషయంలో రెండును జరుగుట సాధ్యము.

☐ కొన్ని గ్రీకు ప్రతులు 14వ అధ్యాయము చివరి భాగము 16:27-27లో ఆలపించిన ధ్యానము మాదిరి ధ్యానాలు ఉన్నవి. కొన్ని ప్రతులలో రెండింటిలోను కనబడుచున్నది. ఒక పప్పిరి ప్రతి 46 పేజీలలో 15 అధ్యాయము చివరి భాగములో ఉన్నది. రోమా పత్రిక యొక్క గ్రీకు ప్రతులలో సుమారు 6 ప్రాంతములలో స్తుతి చెల్లించుట ఉన్నది. పూర్తి వివరణకు యునైటెడ్ బైబిలు సొసైటీ వారు ప్రచురించిన బ్రూస్ ఎమ్. మెట్జర్ రచించిన, ఏ టెక్స్టువల్ కామెంట్రీ ఆఫ్ ద గ్రీకు న్యూటెస్టిమెంట్; పే. 533-536 చూడుము. సిద్ధాంతముల సారాంశము క్రింద ఇవ్వబడినది: (1) ప్రాచీన కాలము నాటి తప్పుడు బోధకుడు, మార్షియన్, రోమా పత్రికలోని చివరి రెండు అధ్యాయాలను తీసివేశాడు. ఈ విషయాన్ని 14వ అధ్యాయంలోని చివరలో ఉన్న ధ్యానము వివరించుచున్నది. (2) ఇతర వేదాంత పండితులు రోమా పంపించుటకు పౌలు ఒక రూపము కలిగిన రోమా పత్రికను వలసి యున్నాడనియు అధ్యా.1-14 తరువాత అదే పత్రికను ఎఫేస్సీ సంఘమునకు పంపించవలసిన అవసరముండుట వలన 1-16 వరకు వ్రాసి యున్నాడనియు తలంచుదురు. పొడవైన శుభముల జాబితా (16) ఎఫేస్సీ సంఘాన్ని సూచించుచున్నది గానీ రోమా సంఘాన్ని కాదు (3) 16వ అధ్యాయములో ఉన్న శుభములు రోము వెళ్ళుచుండిన విశ్వాసులకు ఎందుకనగా అకుల, ప్రిస్కిల్ల

అనువారు ఎఫేస్సులో ఉన్నారు వారు రోమా వెళ్లినట్లు ఎక్కడనూ వ్రాయబడలేదు. మరియు (4) ధ్యానము అనునది పత్రికలలో ఆరంభములో వ్రాయబడలేదు. బహింరంగ ఆధారం కొరకు శాస్త్రులు తరువాత కాలంలో చేర్చియున్నారు.

ఎమ్.ఆర్.విన్సెంట్, వర్డ్ స్టడీ, సంపుటి 2 చాలా ఆశక్తికరంగా ఉంటుంది.

ఈ సిద్ధాంతాలకు బదులుగా బలమైన సత్యమేదనగా తెలిసినంతవరకు పౌలు యొక్క ఎమ్.ఎస్.ఎస్(మూడవ శతాబ్దములో) ఇంకా చెప్పవలెననిన మందటి ఎమ్.ఎస్.ఎస్, ముఖ్యమైన ప్రతులన్నిటితో సహా, ధ్యానము మినహా (పే.750) మిగిలినదంతయు వారు అందుకొనిన విధముననే, అదే క్రమములో ఉన్నది.

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము మీ స్వంత బైబిలు తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగమందలి ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుటకు మీకు సహాయపడునట్లు ఇవ్వబడినది. అవి ఆలోచనలు కలుగ చేయుటకు ఇవ్వబడినవే గానీ అవే ఆలోచనలు కావు.

1. "బలహీనుడైన" సహోదరుడు వివరింపుము? వీరు పరిపక్వము పొందని వారు అని పౌలు చెప్పుచున్నాడా?
2. క్రైస్తవుని యొక్క స్వేచ్ఛ ఏ విధంగా క్రైస్తవుని బాధ్యతకు సంబంధము కలిగి ఉన్నది.
3. ప్రకృతిలో ఉన్నది అంతయు పవిత్రమైనదేనా? లేక తటస్థంగా ఉన్నదా?
4. కొరింథీ సంఘములో ఆహారమును గురించిన ప్రశ్న ఎందుకు ముఖ్యమైనదిగా పరిగణింపబడినది. (1కొరి. 8, 10)? పౌలు రోమా పత్రికను కొరింథు నుండి వ్రాయుచున్నాడను విషయాన్ని జ్ఞాపకం చేసుకొనండి?
5. ఈ అధ్యాయములో ఉన్న జ్ఞానము, స్వాతంత్ర్యము మరియు ప్రేమ అను మాటలను వివరింపుము.
6. సంఘములో సహవాసమునకు దేనిని ఆధారము చేసుకొనవలెను?
7. మన వ్యక్తిగత అవకాశములు, క్రియలకు దేనిని ఆధారము చేసుకొనవలెను?
8. మన క్రియలు ఎదుటి వారిని ఎలా ప్రభావితం చేయును? మన నుండి ఇది ఏమి కోరుతుంది?
9. సరియైన క్రైస్తవ విలువలను ఎలా తీర్మానించవలెను?
10. పరిపక్వత పొందిన క్రైస్తవుడు మరియొకనితో ఏకీభవించకుండా ఉండగలడా? ఆలాగున, జరిగిన యెడల వారిద్దరు దేవుని దృష్టికి అంగీకారమగుదురా?

**రోమీయులకు వ్రాసిన పత్రిక 15**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగాలు | | | | |
|---|---|---|---|---|
| **యు.బి.ఎస్.**[4] | **ఎన్.కె.జె.వి.** | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **టి.ఇ.వి.** | **జె.బి.** |
| నిన్ను నీవే సంతోష పర్చుకొనక ఇతరులను సంతోషర్చుము | ఇతరుల భారమును మోయుము | బలము కలవారు బలహీనులకు సహాయము చేయవలెను | నిన్ను నీవే సంతోషపర్చు కొనక ఇతరులను సంతోషపర్చుము | (14:22:15:6) |
| 15:1-6 | 15:1-6 | 15:1-6 | 15:1-6 | |
| సువార్త అన్యులకును ఆలాగుననే యూదులకును | ఐక్యతతో దేవుని మహిమ పర్చుట | | అన్యజనులకు సువార్త | ఐక్యతను గూర్చి వేడుకొనుట |
| 15:7-13 | 15:7-13 | 15:7-13 | 15:7-12 | 15:7-12 |
| | | | 15:13 | 15:13 |
| సువార్తను గూర్చిన పౌలు ఆజ్ఞ | యెరుషలేము నుండి ఇల్లూరికు | వ్యక్తిగత సూచనలు | పౌలు ధైర్యముగా వ్రాయుటకు కారణములు | ముగింపు |
| 15:14-21 | 15:14-21 | 15:14-21 | 15:14-21 | 15:14-16 |
| | | | | 15:17-21 |
| రోము సందర్శించవలె ననిన పౌలు ప్రణాళిక | రోము దర్శించుటకు పౌలు ప్రణాళిక | | రోము సందర్శించ వలెనని పౌలు ప్రణాళిక | పౌలు ప్రణాళికలు |
| 15:22-29 | 15:22-23 | 15:22-29 | 15:22-29 | 15:22-29 |
| 15:30-33 | | 15:30-33 | 15:30-33 | 15:30-33 |

**పఠనా చక్రము మూడు (పేజీ.viii చూడుము)**

**పేరాగ్రాఫ్ పరిధిలో అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుట.**

ఇది ఒక అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము బైబిలును గూర్చిన మీ సొంత తర్జుమాకు మీరే బాధ్యులు. మనలో ప్రతి ఒక్కరు మనకు కలిగిన వెలుగులో నడువలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ మీ తర్జుమాలో ప్రాముఖ్యము. మిమ్మును విమర్శించు అవకాశము ఇతరులకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయూ ఒకే ప్రయత్నములో చదువుము. విషయములు గుర్తించుము. నీవు గుర్తించిన విషయాలను పైన ఇవ్వబడిన ఐదు తర్జుమాలతో సరిపోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపింపబడినది కాదు గానీ తర్జుమాకు కేంద్రమై యున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యమును అనుసరించుటకు ఆధారమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ ఒకే ఒక్క విషయమును కలిగి ఉన్నది.

1. మొదటి పేరాగ్రాఫ్
2. రెండవ పేరాగ్రాఫ్
3. మూడవ పేరాగ్రాఫ్
4. మొదలగునవి.

**1-13 వచనములకు కాలానుగుణ ఆలోచనలు.**

ఎ. 14వ అధ్యాయంలో ఆరంభమైన క్రైస్తవ స్వాతంత్ర్యము మరియు క్రైస్తవుల బాధ్యత 15:1-13 లో కూడ కొనసాగుచున్నది.

బి. 14: 1-15:13లో వున్న తర్కమంతయు ఈ క్రింది విధముగా విభజింపవచ్చును.

1. ఒకనినొకడు అంగీకరించుడి. ఎందుకనగా క్రీస్తులో దేవుడు మనలను అంగీకరించి యున్నాడు. (14:1,3; 15:7)
2. ఒకరికొకరు న్యాయతీర్పు చేయకుడి ఎందుకనగా క్రీస్తే మన నాయకుడును, న్యాయాధిపతియై యున్నాడు.

(14:3-12)

3. వ్యక్తిగత స్వాతంత్ర్యము కంటే ప్రేమ చాలా ముఖ్యమైనది. (14:13-23)

4. క్రీస్తు ఉంచిన మాదిరిని అనుసరించుడి మరియు నీ అర్హతలను ఇతరుల క్షేమమును మరియు మంచి నిమిత్తము. (15:1-13)

సి. 15:5-6 లోని భాగము 14:1-15:13 యొక్క మూడు విధములైన ఉద్దేశ్యమును జ్ఞాపకము చేయుచున్నది.

1. ఒకరితో ఒకరు ఐక్యమత్యమును కలిగియుండుడి.

2. క్రీస్తు మాదిరి అనుసరించి నడుచుకొనుడి.

3. ఐక్యమత్యము కలిగిన హృదయములు మరియు పెదవులు కలిగి ఒకే ఆత్మతో దేవునికి స్తుతి చెల్లించుడి.

డి. వ్యక్తిగత స్వాతంత్ర్యము మరియు సభా సంభందమైన భాద్యతను గూర్చిన సమస్యే 1కొరి. 8-10లో ప్రస్తావించబడింది.

**పదము మరియు వాక్యము అధ్యాయనము.**

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 15:1-6.**

1 కాగా బలవంతులమైన మనము, మనలను మనమే సంతోషపరచుకొనక, బలహీనుల దౌర్భల్యములను భరించుటకు బద్ధులమై యున్నాము. 2. తన పొరుగువానికి క్షేమాభివృద్ధి కలుగునట్లు మనలో ప్రతి వాడును మేలైన దానియందు అతనిని సంతోషపరచవలెను. 3. క్రీస్తు కూడ తన్నుతాను సంతోషపరచుకొనలేదు గానీ - నిన్ను నిందించువారి నిందలు నామీద పడెను అని వ్రాయబడియున్నట్లు ఆయనకు సంభవించెను. 4 ఏలయనగా ఓర్పువలనను, లేఖనముల వలనైన ఆదరణ వలనను మనకు నిరీక్షణ కలుగుటకై పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు భోధ కలుగు నిమిత్తము వ్రాయబడి యున్నవి. 5. మీ ఏక భావము గలవారై యేకగ్రీవముగా 6. మన ప్రభువైన యేసుక్రీస్తు తండ్రియగు దేవుని మహిమ పరుచు నిమిత్తము, క్రీస్తు యేసు చిత్తము ప్రకారము ఒకరితో నొకడు మనస్సు కలిసినవారై యుండునట్లు ఓర్పును ఆదరణకును కర్తయగు దేవుడు మీకను గ్రహించునుగాక.

15:1 **ఎన్.ఎ.ఎస్.బి.** **"ఇప్పుడు బలవంతులమైన మనము బలము లేనివారి బలహీనతను తప్పక భరించవలెను."**

**ఎన్.కె.జె.వి.** **"బలవంతులమైన మనము బలహీనుల యొక్క సంకోచములను భరించవలెను."**

**ఎన్.ఆర్.ఎస్.వి.** **"బలముగా ఉన్న మనము బలహీనుల ఓటములను తొలగించాలి"**.

**టి.ఇ.వి.** **"విశ్వాసములో బలముగా ఉన్న మనము బలహీనులు తమ భారములను మోయుటలో సహాయము చేయవలెను"**.

**జె.బి.** **"బలముగా ఉన్న మనము బలహీనుల యొక్క ఇబ్బంధులను తొలగించాలి"**.

ఇవి ఆదేశపూర్వకంగా ఉపయోగించబడిన రెండు వర్తమాన అనంతములు, ప్రస్తావించుట 14:1 లో ప్రారంభించబడిన చర్చ బలవంతులు మరియు బలహీనులను 15వ అధ్యాయములో కొనసాగించుటను తెలుపుతుంది. ఇది రోమా సంఘంలో నున్న ఆందోళనను, మరియు అన్ని సంఘములు, ఆ మార్గాన అస్పష్టమైన బైబిలు సంబంధముగా హృదయములో నివసించు క్రైస్తవుల జీవితములను ప్రతిబింబిస్తుంది. పౌలు తనను బలమైన" గుంపులో గుర్తించుకొంటున్నాడు.

ఆధునిక ఆంగ్లేయ పాఠకులకు, "బలమైన" మరియు "బలహీనమైన" అను వాటిని అంచనా వేయటం వారి అపరిపక్వ నిర్ణయాలు అవుతాయి. ఇది పౌలు ఉద్దేశ్యము కాదు. బలమైన గుంపు అనేది ఒక నిబంధన లేక కర్మకాండలతో కూడిన మత జీవితము నుండి విడుదల పొందిన వారిని సూచిస్తుంది. దేవునితో వారి సంబంధము సందేహా స్పదమైనదిగా కొన్ని పనులుచేయుట మీద గాని లేక కొన్ని మత పరమైన సాంప్రదాయాలను మానివేయుట ద్వారా గాని కాదు. వేరొక గుంపు కూడా సంపూర్ణ క్రైస్తవ్యము, మరియు సంపూర్ణముగా అంకితమైన విశ్వాసుల గుంపు అయినను, వారు తమ విశ్వాసమును వారి గతానుభవాల ద్వారా మత భావనల ద్వారా చూస్తున్నారు. యూదా విశ్వాసులు తమ పాత నిబంధన ఆచారములను విడిచిపెట్టలేదు. అన్య జనులలో నుండి వచ్చిన వారు తమ పాతమత (అన్యమత) భావములను ఆచారములను ఉంచుకోవడానికే ఇష్టపడ్డారు. కాని పౌలు ఇలాంటి భావములను విశ్వాసుల మధ్య "పాపము" పిలువలేదు. ఎప్పుడైతే వారి మనస్సాక్షిని మీరినారో అప్పుడే అది పాపం అవుతుంది (23.వ).

"బలహీనులు" అనే పదము ('Adunates', బలము లేకుండుట, రోమా 8:3,14:1,21లో 'Astheneo' పదమునకు వేరయినది (I కొరింథి 8:7, 10,11,12:9:22). దీని అర్ధం కూడా బలములేకుండుట.

ఈ పాఠ్యాంశ ఉద్దేశ్యము క్రైస్తవులు పగతో ఒకరినొకరు ఓర్చుకోవాలని కాదు, కాని ప్రేమతో ఒకరికొకరు "శ్రద్ధతో" మరియు "కలిసి పని చేస్తు" ఉండాలని. "భరించు" అనే పదము యోహాను 19:17, మరియు లూకా 14:27లో యేసు శిలువ భరించుటకు వాడబడింది. మత నిష్ఠగల ప్రజల మధ్య సంభవించ్చే ఉద్రేకాలు పౌలుకు తెలుసును. 'హిల్లేల్ లిబరల్' పాఠశాల భోదకుడైన గమలియేలు క్రింద పౌలు తర్ఫీదు అయ్యాడు.

☐ **"మరియు మనలను మనకు సంతోష పరుచుకొనక"** ఇది వ్యతిరేక వాక్యభాగంలో వర్తమాన ఆదేశ పూర్వక క్రియా పదము, సామాన్యంగా కొనసాగుతున్న కార్యక్రమమును ఆపుటను సూచిస్తుంది. కేంద్రీకృతమైన స్వార్ధ స్వభావము అపరిపక్వతకు ఒక ఖచ్చితమైన గుర్తు, క్రీస్తు మాదిరిని అనుసరించుట పరిపూర్ణతకు చిహ్నము. (3వ. ఫిలి. 2:1-11) మరల ఇది బలమైన వారికే చెప్పబడింది. (14:1,14,16,21,27), దీని అర్ధము సహవాసము కొనసాగించుటలో వారిదే పూర్తి బాధ్యత అని కాదు. బలహీనులు 14:3, 20,23,15:5-6,7. లలో హెచ్చరించబడ్డారు.

**15:2 "మనలో ప్రతి ఒక్కరు తన పొరుగువానిని సంతోష పరచవలెను".** ఇక్కడ "పొరుగు వాడు" అనగా తోటి క్రైస్తవుడు అనే భావము. ఇది వ్యక్తిగత రాజీ ఒప్పుకోలును సూచించుట లేదు, గాని అస్పష్టమైన విషయాలను ఒకడు తన వ్యక్తి గత ఉద్దేశాన్ని గాని ప్రాముఖ్యతను గానీ ఇతరులపై పెట్టకూడదు. క్రీస్తు శరీరము యొక్క ఐక్యత మరియు అభివృద్ధి గాని సర్వోన్నతమైనది వ్యక్తి స్వేచ్ఛ కాదు (I కొరి. 9:19-23, 10:24-33 ఎఫె. 4:1-16).

**ఎన్.ఎ.ఎస్.బి. "వాని క్షేమాభివృద్ధి కొరకు"**

**ఎన్.కె.జె.వి. "క్షేమాభివృద్ధికి నడిపించు"**

**ఎన్.ఎ.ఎస్.వి. "పొరుగువానిని బలపరుచు సదుద్దేశము"**

**టి.ఇ.వి. "విశ్వాసములో వారిని బయలపర్చుటకు"**

**జె.బి. "బలమైన క్రైస్తవులగుటకు వారికి సహాయము చేయుము"**

ఇది 14వ అధ్యాయములో ప్రధానాంశము(14:16,19). **I** కొరిం.10:23, 12:7, 14:26, ఎఫె 4:29 లో ఉండిన ఆత్మవరములకు పరీక్ష.

తోటి క్రైస్తవుడు విశ్వాసంలో ఎదుగుటకు సహాయపడుటకు బలమైన విశ్వాసి అతడు/ఆమె స్వేచ్ఛను ప్రేమలో అదుపులో పెట్టుకోవాలని ఇది సూచిస్తుంది. "ద జెరోమ్ బిబ్లికల్ కామెంటరీ", 2వ సంపుటిలో జోసఫ్ ఏ ఫిట్జ్మర్ మరియు రేమాండ్ ఏ బ్రౌను లు ఈ వచనము మీద చాలా ఆసక్తికరమైన వ్యాఖ్యానం చేశారు.

" ఈ పద సముదాయము అతని(పొరుగువాని) క్షేమాభివృద్ధికి అనే అర్థంలో తరచుగా తీసికొనబడింది, ఇది తోటి క్రైస్తవుని వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించినది. కాని పౌలు తరచుగా నిర్మాణము అనే రూపకాలంకారాన్ని తన పత్రికలలో గుంపు భావనలో ఉపయోగిస్తాడు. ఇక్కడ కూడా ఈ పదము సందేహము లేకుండా ఒక సాంఘిక, గుంపు భావనలో ఉపయోగించబడింది.( I కొరి.14:12, ఎఫెస్సీ 4:12, రోమా.14:19) (328పేజి)

**ప్రత్యేకాంశము: క్షేమాభివృది.**

ఈ పదము **'Oikodomeo'** మరియు దాని ఇతర రూపములను తరచుగా పౌలు ఉపయోగించాడు. అక్షరానుసారంగ దీని అర్ధము "ఒక ఇల్లు కట్టుటకు" అయి వుంది (మత్త 7:24), కాని ఇది రూపకాలంకారముగ వీటి కొఱకు వాడారు.

1. క్రీస్తు శరీరము, సంఘము, I కొరి. 3:9, ఎఫెస్సీ. 2:21, 4:16

2. నిర్మించుట

ఎ. బలహీన సోదరులు,రోమా 15:1

బి. పొరుగువారు, రోమా. 15:2

సి. ఒకనికొకరు, ఎఫె. 4:29, I థెస్స. 5:11

డి. పరిశుద్ధులు పరిచర్యకు, ఎఫె. 4:11

3. మనము నిర్మిస్తాము లేక మెరుగుపరుస్తాము, వీటి ద్వారా:

ఎ. ప్రేమ, I కొరి. 8:1, ఎఫె. 4:16

బి. వ్యక్తిగత స్వేచ్ఛను అదుపు చేసికొనుట, I కొరి. 10:23-24.

సి. వదంతులను విసర్జించుట, I తిమో. 1:4

డి. ఆరాధన కార్యక్రమాలను ప్రసంగీకులను తగ్గించుట (గాయకులు, బోధకులు, ప్రవక్తలు, భాషలు మాట్లాడువారు, మరియు అనువాదకులు) I కొరి. 14:3-4,12.

4. అన్ని విషయాలు మెరుగుపర్చాలి

ఇ. పౌలు యొక్క అధికారము, II కొరి. 10:8, 12:19, 13:10.

ఎఫ్. రోమా. 14:19, మరియు I కొరి. 14:26లోని సారాంశ ప్రకటనలు

**15:3 "క్రీస్తు కూడా"** క్రీస్తు మనకు అనుసరణ మరియు మాదిరి. ఈ సత్యము 5వ, ఫిలిప్పి 2:1-11, I పేతు. 2:21, I యోహా 3:16 లలోకూడా గట్టిగా చెప్పబడింది.

☐ **"ఈలాగు వ్రాయుబడెను"** ఇది పా.ని. లేఖనముకైన ఒక వర్తమాన పరోక్ష సూచన . ఇది కీర్త. 69:9లో మరియు 7 నుండి ఎత్తి వ్రాయ బడింది. క్రీస్తు మాదిరిని సూచిస్తు(తనకు కాదు ఫిలి 2:5-8)పా.ని. వాక్యానికి కలుపుతు, పౌలు ఆదిమ సంఘములోని రెండు చాలా ప్రాముఖ్యమైన అధికార ఆధారములను ఉపయోగించాడు (New man and Nida, A Traslator's Hand book on paul's Letter to the Romans, 271పేజీ) ప్రపంచ మంతటి పాపమును భరించిన నిస్వార్థమైన క్రీస్తు మనకు మాదిరి (I యోహా 3:16).

**15:4" పూర్వమందు వ్రాయబడినవన్నియు మనకు భోధ కలుగు నిమిత్తము వ్రాయబడెను"** క్రొత్త నిబంధన విశ్వాసులకు కూడ పా.ని. వ్రాయబడెను (రోమా. 4:23-24, 15:4, I కొరిం. 9:10, 10:6,11). ఇది క్రొత్త నిబంధన విశ్వాసులకు సంబంధించినదై ఉంది (II తిమో. 2:15, 3:16-17). పాత, క్రొత్త నిబంధనల మధ్య ఒక కొనసాగింపు ఉంది, కొనసాగించకపోవుట కూడా ఉంది.

☐ **"ఏలయనగా ఓర్పు వలనను, లేఖనముల వలని ఆదరణ వలనను"** దేవుని యొక్క వాక్య సత్యము, విశ్వాసి జీవిత స్పందన దానికి ఏలాగు ముడిపడి వుందో గుర్తించండి. విశ్వాసము మరియు అనుసరణ ఒకటిగా బంధించబడినవి (5వ). జీవితములో మరియు మరణములో క్రీస్తు రాకడ యొక్క వాగ్దానము చేయబడిన నిరీక్షణలో అది ఫలితాన్నిస్తుంది.

☐ **"మనకు నిరీక్షణ కలుగునట్లు"** ఇది షరతులతో కూడిన వర్తమాన కార్యము, ముందుగా 4వ వచనములో ప్రస్తావించబడిన క్రియల మీద ఆధారపడిన నిరీక్షణకు వర్తిస్తుంది. (క్రొ.ని.లో "నిరీక్షణ" తరచుగా రెండవ రాకడకు చెందింది, అప్పుడు మన రక్షణ సమగ్ర వంతమవుతుంది. (రోమా. 8:30 I యోహా. 3:2). ఈ గ్రీకు పదము ఇంగ్లీషు పదము వలె అస్పష్టమైన విశేషార్థమును కలిగిలేదు. రెండవ రాకడ నిర్ణయ కాలము చెప్పబడి తప్పక జరిగే కార్యము.

పౌలు ఈ పదాన్ని సంబంధం కలిగియున్న భావముతో అనేక సార్లు వాడాడు. తరచుగ ఇది విశ్వాసి యొక్క సమగ్రతతో కలసి ఉంది. ఇది మహిమ, నిత్యజీవము, అంతిమ రక్షణ, రెండవ రాకడ మొదలగు వాటి వలె చెప్పవచ్చును. సమగ్రత నిశ్చయమైంది గాని, దాని కాలాంశము భవిష్యత్తును మరియు తెలియనిది. ఇది "విశ్వాసము" మరియు "ప్రేమ" లలో తరచుగా కలిసి ఉంటుంది. (I కొరిం. 13:13, I థెస్స 1:3, II థెస్స 2:16) పౌలు ఉపయోగించిన వాటిలో కొన్ని:

1. రెండవ రాకడ, గల. 5:5, ఎఫె. 1:18, 4:4, తీతు 2:13
2. యేసే మన నిరీక్షణ, I తిమో. 1:1
3. సువార్త యందు నమ్మిక, కొలస్సి 1:23
4. అంతిమ రక్షణ, కొలస్సి,1:5, I థెస్స 4:13, 5:8
5. దేవుని మహిమ, రోమా. 5:2, II కొరిం. 3:12, కొలస్సి.1:27.
6. రక్షణ నిశ్చయత, I థెస్స. 5:8.
7. నిత్యజీవము, తీతు. రోమా. 1:2, 3:7.
8. సర్వసృష్టికి విమోచన, రోమా 8:20.
9. విశ్వాసము, రోమా 8:23-25, 15:4.
10. దేవుని పేరు, రోమా 15:13.
11. విశ్వాసుల నిమిత్తము పౌలు కోరిక, II కొరిం. 1:7.

**15:5 "దేవుడు...... అనుగ్రహించును గాక".** ఇది ఒక కోరిక లేక ప్రార్ధనను తెలుపు అరుదైన క్రియాత్మక కోరికను కనపరుచునది. 5,6 వచనములలో పౌలు ప్రార్ధనలో రెండు అభ్యర్ధనలు ఉన్నాయి. (1) ఏక మనస్సుతో ఉండుట(12:16, II కొరింథి. 13:11, ఫిలి. 2:2) మరియు (2) ఏక స్వరముతో స్తుతించుచుండుట (6,7,9 వచనాలు).

**"ఓర్పును మరియు ఆదరణను అనుగ్రహించు దేవుడు"** ఇది దాదాపు దేవుని వర్ణించు పేరు (15:3, I కొరి..1:3). లేఖనముల ద్వారా దేవుని ఈ గుణాతిశయములు విశ్వాసులకు వస్తాయి. 8:25 వద్ద 'ఓర్పు అవసరత' ప్రత్యేక అంశము చూడండి.

**15:6" మన ప్రభువైన యేసు క్రీస్తు యొక్క తండ్రియైన దేవుడు".** ఇది నిబంధనలోని దైవత్వము యొక్క నూతన పూర్తి నామము(II కొరి. 1:3,ఎఫె. 1:3, I పే. 1:3). ఇది దేవుని గూర్చి వేదాంత పరమైన అవసరత కాదు గాని, ఒక ప్రత్యక్షత. 5,6 వచనాల్లోని దేవుని రెండు పేరులు గమనించండి (1) ఓర్పును మరియు ప్రోత్సాహమును అనుగ్రహించు దేవుడు, మరియు (2) మన ప్రభువైన యేసు క్రీస్తు తండ్రియైన దేవుడు 8:25 వద్ద ఓర్పును గూర్చి 1:7 వద్ద తండ్రిని గూర్చి ప్రత్యేక అంశముచూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగం: 15:7-13**

**"7.కాబట్టి క్రీస్తు మిమ్మును చేర్చుకొనిన ప్రకారము దేవునికి మహిమ కలుగునట్లు మీరును ఒకనినొకడు చేర్చుకొనుడి. 8 నేను చెప్పునదేమనగా, ఇతరులకు చేయబడిన వాగ్దానముల విషయములో దేవుడు సత్యవంతుడని స్థాపించుటకును 9. అన్యజనులు ఆయన కనికరమును గూర్చి దేవుని మహిమ పర్చుటకు క్రీస్తు సున్నతి గలవారికి పరిచారకుడాయెను. అందు విషయమై ఈ హేతువు చేతను ఆన్యజనులలో నేను నిన్ను స్తుతింతును, నీ నామ సంకీర్తనము చేయుదునా" అని వ్రాయబడి యున్నది. 10. మరియు "అన్యజనులారా, ఆయన ప్రజలతో సంతోషించుడి" అనియు 11. మరియు" సమస్త అన్యజనులారా, ప్రభువును స్తుతించుడి సకలజనులు ఆయనను కొనియాడుదురు గాక" అనియు చెప్పియున్నది. 12 మరియు యోషయా ఈలాగు చెప్పుచున్నాడు-యెష్షయ్ యొద్ద నుండి వేరు చిగురు, అనగా అన్యజనుల నేలుటకు లేచువాడు వచ్చును. ఆయన యందు అన్యజనులు నిరీక్షణ యుంచుదురు". 13. కాగా మీరు పరిశుద్ధాత్మ శక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణ కర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను, సమాధానముతోను మిమ్మును నింపునుగాక.**

| | | |
|---|---|---|
| **15:7** | **ఎన్.ఎ.ఎస్.బి.** | **"ఒకరి నొకరు అంగీకరించుడి"** |
| | **ఎన్.కె.జె.వి.** | **"ఒకరి నొకరు చేర్చుకొనుడి"** |
| | **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"ఒకరి నొకరు స్వాగతించుకొనడి"** |
| | **జె.బి.** | **"అదే స్నేహమార్గములో మీరు ఒకని యెడల ఒకరు జరిగించండి"** |

ఇది వర్తమాన మధ్యస్త ఆదేశము. క్రీస్తు మనలను అంగీకరించాడు గనుక విశ్వాసులు ఒకరినొకరు అంగీకరించుకొనవలెను. రోమా. 14:1లో ఈ సత్యము కనబడుచున్నది. అయినను, దేవుడు అన్యజనులను అంగీకరించినట్లు చెప్పబడుచున్నా అనేక వాక్య భాగములను ఇక్కడ ప్రస్తావించబడింది(9-12 వచనాలు). ఇది రోమా సంఘములో ఉన్న అలజడిని తెలియజేస్తుంది.

క్రైస్తవ్యము, విశ్వాసులు స్వార్ధరహితులై ఒకరికొకరుగా జీవించుట ద్వారా తెలియబడుతుంది (1:12, 12:5, 10,6, 13:8, 14:13,19, 15:5,7,14, 16:16).

**"క్రీస్తు మనలను అంగీకరించిన రీతిగా"** ఇది ఒక మధ్యస్థ సూచిక సమకూర్పు. ఇది ఇతరుల యెడల విశ్వాస క్రియలను తెలియజేసే ఉద్దేశము మరియు ఇతరుల గురించినది. (14:3). 14వ అధ్యాయములో (1) క్రీస్తు యజమానునిగాను మరియు న్యాయాధిపతి గాను (1-12 వాక్యాలు) మరియు (2) మనకు మాదిరిగా క్రీస్తు తనను తాను సమర్పించుకొను ప్రేమగా గుర్తించింది (13-23 వ). క్రీస్తు మనలను అంగీకరించెను, మనము ఒకరినొకరు అంగీకరించుకొనవలెను.

**"దేవునికి మహిమ కలుగునట్లు"** 3:23 వద్ద వివరణ చూడండి.

**15:8 "క్రీస్తు సున్నతికి పరిచారకుడాయెనా"** దేవుని పాత నిబంధన ప్రవచనమునకు యేసు నెరవేర్పు (మత్త. 15:24). దీనిని రోమా సంఘములో ఉన్న యూదా విశ్వాసములకు, అన్య విశ్వాసులకు మధ్య గల సమస్య వైపు మళ్ళించుచున్నది..

**ఎన్.ఎ.ఎస్.బి. "దేవుని సత్యము పక్షముగా పితరులకు ఇవ్వబడిన వాగ్దానములు స్థిరపరచుటకు".**

**ఎన్.కె.జె.వి. " దేవుని సత్యము కొఱకు, పితరులకు దేవుని వాగ్దానములను స్థిరపరచుటకు'.'**

**ఎన్.ఆర్.ఎస్.వి. "ఆయన పితరులకు ఇచ్చిన వాగ్దానములను స్థిరపరచునట్లు దేవుని సత్యము తరుపున"**

**టి.ఇ.వి.** **"యూదుల పక్షముగ, దేవుడు నమ్మదగిన వాడని కనుపర్చుటకు, వారి పితరులకు ఆయన చేసిన వాగ్దానములు సత్యములగునట్లు"**

**జె.బి.** **"దేవుడు పితరులకు చేసిన వాగ్దానములు నమ్మకముగా నెరవేర్చగలుగునట్లు"**

ఇది ఇశ్రాయేలీయులకు దేవుడు చేసిన పా.ని. వాగ్దానములకు సంబంధించనదై యుండవచ్చు (4:16). అయినను ఇది దేవుడు మానవజాతి అంతటికి విమోచన వాగ్దానమునకు సంబంధించనదిగా సూచన (ఆది. 3:15, 12:3, నిర్గ 19:5-6, యెష. 2:2-4, 56:7, 66:18-24). సువార్త మర్మమేనగా క్రీస్తు ద్వారా యూదులను మరియు అన్య జనులను ఐక్యపరచు దేవుని ప్రణాళిక (ఎఫె. 2:11-3:13) కొత్త నిబంధన వర్తమానము పాత నిబంధన నిరీక్షణను సంపూర్తిచేయుటయే గాని, సంపూర్ణముగా క్రొత్తది కాదు. క్రీస్తు గొప్ప కార్యాచరణ: (1) వాగ్దానము చేయబడిన నిరీక్షణ ఇశ్రాయేలీయులకు నెరవేర్చుట, మరియు (2) అన్య జనులకు ద్వారము తెరచుట (రోమా 3:29-30, 9:30,10:11-12,16-20, 11:25,32, 16:25.ఎఫెస్సీ 2:11-3:21). విశ్వాసికి దేవునిని బయలు పర్చటానికి, అన్య జనులను ఆకర్షించటానికి ఇశ్రాయేలీయులు తమ సువార్తీకరణ బాధ్యతలో ఓటమి చెందారు. ఈ సార్వత్రిక కార్యమును పూర్తి చేయునట్లు యేసు ఒక నూతన ఆత్మీయ ఇశ్రాయేలును (గలతి. 6:16) బలపర్చును (మత్త. 28:19-20, యోహా. 3:16).

**"ధృడపరుచు"** 4:16 వద్ద ప్రత్యేక అంశము చూడుము.

**15:9-12.** అన్యజనులు ఎల్లప్పుడును దేవుని భాగములో ఒక భాగమని చూపించు పా.ని. ప్రస్తావనలు (10:16-20). కీర్త. 18:49 లేక II సమూ .22:50, ద్వితీ. 32:43, కీర్త. 117:1, యెష. 11:1,10. ఇవన్ని పా.ని. ప్రస్తావనలు. హెబ్రీ వ్రాతల నుండి ఒక్కొక్క విభాగం నుండి ప్రస్తావించబడటం గమనించండి: ధర్మశాస్త్రము, ప్రవక్తలు మరియు చరిత్ర గ్రంధాలు.

**15:9"ఆయన కృప కొరకు దేవుని మహిమపర్చుట"** ముందుగా నిర్ణయించబడుట (9:15,16,18,23,) మరియు అన్యజనులను చేర్చుకొనుట (11:30,31,32,15:9) అను రోమాపత్రిక వేదాంత ఆధారము దేవుని కృప. ఇశ్రాయేలును రక్షించినది దేవుని కరుణ. విశ్వాసముంచిన అన్యజనులను రక్షించునది దేవుని కరుణ. క్రియ జరిగించేది మానవ కార్యాచరణ (రోమా9.) కాదు గాని, దయగల, మార్పులేని దేవుని గుణము (నిర్గ.34:6, నెహె.9:17, కీర్త.103:8,4, యోవేలు. 2:13) మరియు మెస్సియ యొక్క వాగ్ధానము (యెష. 11:1,10).

**15:13. "నిరీక్షణ కర్తయగు దేవుడు"** 14:1లో ప్రారంభమయిన అక్షర భాగానికి ఇది ముగింపుగా దేవుని స్తుతించుభాగము. దేవునికి ఇది మరి యొక అద్భుతమైన పేరు- నిరీక్షణ కర్తయగు దేవుడు.

**15:13. "సంపూర్ణానందముతోను మరియు సమాధానముతోను మిమ్ములను నింపును"** ఇది రోమాలో ఉన్న విశ్వాసుల నిమిత్తము పౌలు చేయు ప్రార్ధనను తెలియజేయు క్రియాశీలక సమకూర్పుయైన ఆశ. "అందరు" అనే మాట కన్పించటం గమనించండి (5:1-2,14:17).

☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి** **"విశ్వసించుటలో"**

**టి.ఇ.వి.** **"ఆయన యందలి నీ విశ్వాసము ద్వారా"**

**జె.బి.** **"నీ విశ్వాసములో"**

ఇది ఒక వర్తమాన అనంత క్రియాశీలకము, కొనసాగుచున్న క్రీస్తునందు విశ్వాసము, పరిశుద్ధాత్మ శక్తిలో, వ్యక్తిగతముగా సంతోష సమాధానములలో సేదదీరుట అను మార్గముల ఓర్పునందలి విశ్వాసము బయలుపడుతుంది. క్రీస్తు నందు విశ్వాసము ప్రారంభములోని స్పందన మాత్రమే కాదు గాని, జీవిత విధానముగా మారుట.

☐ **"నిస్వార్ధముగా నిరీక్షణ గలవారుగ ఉండునట్లు' Perissevo** యొక్క వర్తమాన ప్రత్యక్ష అనంతము. దీని అర్ధము "ఎక్కువ మరియు పైన"

**ప్రత్యేక అంశము: విస్తారము (PERISSEVO) పౌలు ఈ మాట తరుచుగా ఉపయోగిస్తాడు.**

1. ఆయన మహిమ కొఱకు దేవుని సత్యము సమృద్ధి యాయెను, రోమా 3:7

2.ఒక్కడే మనిషైయున్న యేసుక్రీస్తు కృపలో ఉచిత వరం సమృద్ధియైనది, రోమా 5:15.

3.విశ్వాసుల నిరీక్షణలో సమృద్ధియగుట, రోమా 15:13.

4.కొన్ని నిర్ధిష్టమైన భోజన పదార్ధాలు తినుట చేత,తినకపోవుట చేత, విశ్వాసులు పొగడబడరు, I కొరి. 8:8.

5.సంఘమును కట్టుటలో విశ్వాసులు సమృద్ధి పొందాలి, I కొరి. 14:12.

6.ప్రభువు పనిలో విశ్వాసులు సమృద్ధిగుండాలి, I కొరి. 15:58.

7. విశ్వాసులు క్రీస్తు శ్రమలోను,మరియు క్రీస్తు ఆదరణలోను సమృద్ధిగా పంచుకొన్నారు, II కొరి. 1:5.

8. నీతిమంతుల ఈ సేవ మహిమలో సమృద్ధి అగుచున్నది, II కొరి. 3:9.

9. దేవుని మహిమ కొరకు విశ్వాసుల కృతజ్ఞతలు సమృద్ధి అవ్వాలి, II కొరి. 4:15.

10. విశ్వాసుల సమృద్ధియైన ఆనందము, II కొరి. 8:2.

11. విశ్వాసులు సమస్త విషయాలలో సమృద్ధియగుట (విశ్వాసము, మాటలు, జ్ఞానము, పట్టుదల మరియు ప్రేమ యెరుషలేము సంఘం కొరకు వరములో కూడా), II కొరి. 8:7.

12. కృపయంతయు విశ్వాసులకు సమృద్ధియాయెను, II కొరి. 9:8.

13. దేవునికి కృతజ్ఞతలు చెల్లించుటకై విశ్వాసులు సమృద్ధియగుట, II కొరి. 9:12.

14. దేవుని కృపామహిమాశ్చర్యము విశ్వాసులపై వ్యయమగుట, ఎఫె. 1:8.

15. విశ్వాసుల ప్రేమ ఇంకను ఎక్కువగా సమృద్ధియగుట, ఫిలిప్పీ 1:9.

16. పౌలు క్రీస్తులో సమృద్ధియగుటపై విశ్వాసుల నమ్మకము, ఫిలి. 1:26.

17. సమృద్ధిని కలిగియుండుట, కొల. 2:7.

18. విశ్వాసులు ఒకరికొకరు ప్రేమ విషయంలో అభివృద్ధి చెందుట మరియు సమృద్ధియగుట, I థెస్స 3:12.

19. దైవిక జీవిత విధానంలో సమృద్ధియగుట, I థెస్స 4:1.

20. విశ్వాసులు కృతజ్ఞతాభావంతో ముందు కొనసాగుట,కొలస్సీ 2:7.

21. తోటి విశ్వాసుల కొరకు ప్రేమ విషయంలో సమృద్ధియగుట, I థెస్స 4:10.

☐ క్రీస్తులో దేవుని కృపను గూర్చిన పౌలు అవగాహన “ఎక్కువైనది మరియు పైనున్నది”, కనుక విశ్వాసులు వారి అనుదిన జీవితంలో ఈ “ఎక్కువై మరియు పైనున్న” కృపలో మరియు ప్రేమలో నడవవలసియుంది.

☐ **“పరిశుద్ధాత్మ శక్తిపొంది”** పరిశుద్ధాత్ముడు ఈ నూతన యుగమందు పని చేస్తున్న త్రిత్వంలోని వ్యక్తి.ఆయన లేకుండా నిరంతరముండు విలువ లేక ప్రభావముండదు(15:19,I కొరి. 2:4,I థెస్స. 1:5).8:9 మరియు 8:11 లో ప్రత్యేకాంశాలు చూడుము.

ఇది అధ్యాయన మార్గదర్శక వ్యాఖ్యానము. దీని భావము మీ సొంత బైబిలు తర్జుమాకు మీరే భాద్యులు. మనలో ప్రతి ఒక్కరు మనము కలిగి ఉన్న వెలుగులో నడువవలెను. నీవు బైబిలు పరిశుద్ధాత్మ. మీ తర్జుమాలో ప్రాముఖ్యము. ఇతరులు మిమ్మును విమర్శించుటకు అవకాశము ఇవ్వకూడదు.

ఈ చర్చింకొను ప్రశ్నలు పుస్తకంలోని ఈ భాగములో ఉన్న ముఖ్య విషయములను గూర్చి ఆలోచింప చేయుటకు ఇవ్వబడినవి. ఇవి ఆలోచనలు రేకెత్తించుటకే గాని, ఇవే ఆలోచనలు కావు.

**14-33వచనముల కాలానుగుణ ఆలోచనలు:**

ఎ. అనేక విషయాలలో ఈ పత్రిక ముగింపు దీని ఆరంభానికి సమముగా ఉన్నది; 1. 8-15లో.

1. ఇది విశ్వాసమును గూర్చి చెప్పుచున్నది.
2. పౌలు యొక్క అపోస్తలత్వము అన్యుల కొరకైనదను విషయాన్ని దృఢ పరచుచున్నది. (1:13,14)
3. పౌలు వారిని దర్శించుట దీనిని బలపరచుచున్నది. (1:10,13)
4. పౌలు సువార్త అందని స్థలాలకు వెళ్ళుటకు వారు పౌలుకు సహాయపడతారను పౌలు విశ్వాసమును వ్యక్త పరచుచున్నది.

బి. అంతేగాక, యేసును విశ్వసించిన యూదులకును, అన్యులకును మధ్య ఉన్న సమస్యను గూర్చిన ఆలోచన ఈ పత్రిక అంతటిలో మనకు జ్ఞాపకం చేస్తుంది, మరి ముఖ్యముగా అధ్యాయములు 9-11, 14:1-15:3.

సి. ఆది సంఘములో పౌలు యొక్క అపోస్తలత్వమును గూర్చిన ప్రశ్నను గురించిన ఆలోచన. అది అతడు బలపర్చుకొనినట్లు కనబడుచున్నది. వ.1-19; 1:2,5.

డి. ఈ రచనా భాగము రెండు అంశాలను కలిగి యున్నది.

1. పౌలు యొక్క అపోస్తలత్వము, సువార్తీకరణ, అన్యుల కొరకైన పరిచర్య (వ. 14-21).

2. ఈ ఉద్దేశ్యమును నెరవేర్చుట కొరకైన పౌలు ప్రయాణ ప్రణాళిక అతనిని రోముకు తీసుకువెళ్ళింది. (వ. 22-33)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం 15:14-21**

**14. నా సహోదరులారా, మీరు కేవలము మంచివారును, సమస్త జ్ఞానసంపూర్ణతను, ఒకరికి ఒకరు బుద్ధి చెప్పుటకు సమర్థులునై యున్నారని నా మట్టుకు నేను మిమ్మును గూర్చి రూఢిగా నమ్ముచున్నారు. 15-16 అయినను అన్యజనులు అను అర్పణ పరిశుద్ధాత్మవలన పరిశుద్ధపరచబడి ప్రీతికరమగునట్లు నేను సువార్త విషయమై యాజకధర్మము జరిగించుచు, దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి, అన్యజనుల నిమిత్తము యేసు క్రీస్తు పరిచారకుడనైతిని. ఇది హేతువు చేసికొని మీకు జ్ఞాపకము చేయవలెనని యుండి యెక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా మీకు వ్రాయుచున్నాను. 17. కాగా క్రీస్తుయేసును బట్టి దేవుని విషయమైన సంగతులలో నాకు అతిశయకారణము కలదు. 18-19. ఏలాగనగా అన్యజనులు విధేయులగునట్లు, వాక్యము చేతను, క్రియచేతను, గురుతుల బలము చేతను, మహత్కార్యముల బలము చేతను, పరిశుద్ధాత్మ చేతను క్రీస్తు నా ద్వారా చేయించిన వాటిని గూర్చియే గాని మరి దేనిని గూర్చియు మాటలాడ తెగింపను. కాబట్టి యొరుషలేము మొదలుకొని చుట్టుపట్లనున్న ప్రదేశములందు ఇల్లూరికు ప్రాంతమువరకు క్రీస్తు సువార్తను పూర్ణముగా ప్రకటించియున్నాను. 20-21 నేనైతే మరియొకని పునాది మీద కట్టకుండు నిమిత్తము ఆయనను గూర్చిన సమాచార మెవరికి తెలియజేయబడలేదో వారు చూతురనియు, విననివారు గ్రహింతురనియు, వ్రాయబడిన ప్రకారము క్రీస్తు నామమెరుగని చోట్ల సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశ గలవాడనై యుండి ఆలాగున ప్రకటించితిని.**

| | |
|---|---|
| **15:14 ఎన్.ఎ.ఎస్.బి.** | **"నా సహోదరులారా, మిమ్మును గూర్చి నా మట్టుకు నేను ఒప్పింపబడ్డాను"** |
| **ఎన్.కె.జె.వి.** | **"నా సహోదరులారా, మిమ్మును గూర్చి నా మట్టుకు నేను రూఢిగా నమ్ముచున్నాను"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి.** | **"నా సహోదర, సహోదరులార మిమ్మును గూర్చి నేను రూఢిగా భావిస్తున్నాను."** |
| **టి.ఇ.వి.** | **"నా స్నేహితులారా : నా మట్టుకు నేను మిమ్మును నిశ్చయము చేసుకొనుచున్నాను"** |
| **జె.బి.** | **"నా సహోదరులారా, నేను మిమ్మును బట్టి ఏ అనుమానం కలిగి యుండుటను బట్టి కాదు గాని, దాని విరుద్ధంగా మిమ్మును బట్టి నేను నిశ్చయముగా నున్నాను."** |

గ్రీకులో "నేను" (auto ego) చాలా బలమైన మాట. నిజముగా ఈ సంఘాన్ని పౌలు అభినందిస్తున్నాడు (ఒప్పుకొనుట, సంపూర్ణ కర్మణి సూచన)

14వ లో పౌలు ఈ రోమా క్రైస్తవులను గూర్చి మూడు విషయాలు బలంగా చెప్పుచున్నాడు. 1) వారు మంచితనం కల్గిన వారు, (వర్తమాన కర్తృపర సూచన). 2) వారు సమస్త జ్ఞాన సంపూర్ణులు (సంపూర్ణ కర్మణి విశేషణం) మరియు 3) వారు ఒకరికి ఒకరు బుద్ధి చెప్ప సమర్ధులై యున్నారు. తీసుకొని వస్తున్నట్టు ఈ వచనం సూచింట్లేదు కాని వారు ఇప్పటికే దీని అంగికరించిన సువార్తను వివరించి, స్పష్టం చేయుచున్నాడు (15)

మీరు కేవలము మంచివారను మొదటి పదసముదాయంలో "నామట్టుకు నేను" నొక్కి చెప్పబడినట్టు, ఇక్కడ "మీరు కేవలము" నొక్కి చెప్పబడెను. "సమస్త" అను పదం "సంపూర్ణ" లేక నిండియున్న అని అర్థము. పౌలు ఈ పదమును రెండుసార్లు మాత్రమే వాడెను, రెండుసార్లు రోమాలోనే వాడెను (1:29, 15:14). నింపబడుట అనుపదము సంపూర్ణ కర్మణి విశేషణమైయున్నది. పౌలు ఈ పదమును రోమా పత్రికలో తరచుగా వాడెను. (1:29, 8:4, 13:8, 15:13,14,19) అతడు రోమా పత్రికలో ప్లీరోమా అను సర్వనామమును తరచుగా వాడెను. (11:12,25, 13:10, 15:29) కాని అతని రచనలలో దేనిలోనూ విశేషణమును వాడలేదు.

ప్రేమా పరిచర్యలో విశ్వాసులు ఉప్పొంగుటకు సంపూర్ణ సువార్త వారిని పూర్తిగా నింపాలనునది పౌలు కోరికయై యున్నది. విశ్వాసులు వారికి అవసరమైనవి అన్నియు క్రీస్తులో కలిగి యున్నారు. ఈ నిశ్చయతను వారు సంపూర్తిగా అంగీకరించి పొందుకోవలసియున్నది.

**"మంచివారును, సమస్త జ్ఞాన సంపూర్ణులును"** ఈ పదములను అర్థం చేసికొనుటకు రెండు విధానములుండెను. (1) వెంటనే వచ్చు 14:1-15:13 యొక్క సాహిత్య మొత్తమునకు ఇవి సంధర్భానుసారమైన సంబంధం కలిగి ఉండెను. క్రైస్తవుల మధ్యలో ఉన్న భేదములు బైబిల్ సంబంధమైన విషయాలలో విరుద్ధమైన ఆలోచనలు ఉన్నప్పటికినీ విశ్వాసులు ఒకరి పట్ల మరియొకరు ప్రేమ కలిగి యుండ వలెను. 14:16; 15:2 లేక (2) విశ్వాసము మరియు ఆచరణ సాంప్రదాయ

సిద్ధమైన మరియు స్వభావ సిద్ధమైన సంపూర్ణ సువార్తను ఇవి సంబంధం కలిగి ఉండవచ్చు.

**15:15 "ఎక్కువ ధైర్యము కలిగి సంక్షేపముగా మీకు వ్రాయుచున్నాను"** పౌలు కొరింథి నుండి ఈ పత్రికను రోమీయులకు వ్రాస్తున్నాడు. ఆయన పత్రికలో ధైర్యంగా నుండుటకు ఆ సంఘములోని ఒక దళము చేత ఎదుర్కొనబడ్డాడు, కాని వ్యక్తిగా బలహీనుడు కాదు. ధైర్యముగా అను క్రియారూపము II కొరిం 10:2;12; 11:21లో కనుగొనబడెను. పౌలు ధైర్యము అతని మార్పు, పిలుపు, మరియు సువార్తా జ్ఞానముల నుండి వచ్చెను.

**"దేవుని చేత నాకు అనుగ్రహింపబడిన కృపను బట్టి"** పౌలును పిలిచి, రక్షించి, వరములిచ్చి, అన్యుల వద్దకు అతనిని పంపిన (11:13,15:16) దేవుని కృపను (1:5,12:3, I కొరిం3:10,15:10, గలతీ 2:9, మరియు ఎఫె 3:7-8) అతడు ధైర్యంగా నుండుటను సూచిస్తున్నది. అతని అపొస్తలత్వమును మరియు అధికారమును బలముగా చెప్పు విధానమిది(1:1,5).

**15:16"అర్పణ-ప్రీతికరమగునట్లు - యాజకధర్మము - పరిచారకుడనైతినా"** 16 మరియు 17 వచనాలు అనేక యాజక పదములను మరియు పదసముదాయాలను కలిగియుండెను. "పరిచారకుడు" అనునది 27వ లో యాజకధర్మము కొరకు ఉపయోగించెను. ఇది హెబ్రీ 8:2 లో క్రీస్తు సేవకు వాడబడెను. అన్యులను దేవునికి సమర్పించు ఒక యాజకునిగా పౌలు తనను తాను చూచుకొనెను. (ఫిలి.2:17)

(ఫిలిప్పీ 2:17), అది ఇశ్రాయేలీయుల పనియైయుంది (నిర్గమ 19:5-6; యెష 66:20). ఈ సువార్త పనికి సంఘము ఇవ్వబడెను

(మత్తయి 28:18-20; లూకా24:47). I పేతు2:5,9 మరియు ప్రకటన 1:6లో పా.ని.యాజకత్వ పదములతో సంఘము పిలువబడెను.

**"పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి"** ఇది సంపూర్ణ కర్మణి క్రియాశీలతయై వున్నది. దీని భావం "పరిశుద్ధాత్మ వలన పరిశుద్ధపరచబడి, కొనసాగుటైయుంది." ఇది మరొకసారి రోమా సంఘంలోని విశ్వసించిన అన్యులు మరియు యూదుల మధ్య సందిగ్ధతను ప్రతిబింబిస్తుంది. దేశములన్నియు (అన్యులు) పరిశుద్ధాత్మ చేత పూర్తిగా అంగీకరించబడి పవిత్రపరచబడిరని పౌలు స్పష్టంగా ప్రస్తావించాడు (I కొరిం 6:11).

**15:17-19** త్రిత్వంలోని ముగ్గురి ఐక్య పనిని గమనించుము: క్రీస్తులో (17వ)పరిశుద్ధాత్మ శక్తి ద్వారా మరియు (19వ) దేవునికి (17వ). వ. 30 లో దేవత్వములోని ముగ్గురి వ్యక్తులను కూడా గమనించుము. "త్రిత్వం" అనే పదం బైబిలు పరమైంది కానప్పటికి, అంశము మాత్రము ఉండెను (మత్త 3:16-17, 28:19, అపొ.కా.2:33-34, రోమా 8:9-10, I కొరి. 12:4-6, II కొరి. 1:21, 13:14; ఎఫెస్సీ. 1:3-14, 4:4-6, తీతు. 3:4-6, I పేతురు 1:2). ప్రత్యేక అంశం చూడుము:8:11లో "త్రిత్వము".

**15:18-19** పౌలు (1)వాక్యము చేత, (2) క్రియ చేత, (3) సూచక క్రియల చేత, (4) అద్భుతములలో మరియు (5) ఆత్మ యొక్క శక్తి అంతటి ద్వారా అన్యుల కొరకైన అతని సేవను ప్రభావితం చేసుకొనుటకు వివిధ విధానాల జాబితాను కల్గిఉండెను.5, "ఆత్మ" కు సంబంధించిన ఒక ప్రాచీన ప్రతియొక్క భిన్నాభిప్రాయం గురించి ఒక మాట: కొన్ని గ్రీకు వాక్యభాగాలు "పరిశుద్ధాత్మ", మరికొంత మంది "దేవుని ఆత్మ"గా చేర్చారు. ఈ విధములైన ఎన్నో భిన్నాభిప్రాయాలను బట్టి ఈ చేరికలు, లేక ప్రేరితం కాని స్పష్టతలు, ఈ భాగం యొక్క సత్యంపై ప్రభావం చూపవు. తరువాత ఈ భాగాలను కాపీ చేసిన రచయితల చేత క్రొ.ని.యొక్క పద సముదాయాలను నిలకడ చేయటానికి ఇది ఒక ప్రయత్నం అయివుంది.

**15:18** దేవుని వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించే ప్రజల మీదనే ఆయన గురి ఎల్లప్పుడు వుంటుంది. ఆదికాండము 3లోని పతనంలో పోగొట్టుకొనిన దేవుని స్వరూపాన్ని యేసు సువార్త తిరిగి అనుగ్రహిస్తుంది. దేవునితో అంతిమ సహవాసం దైవిక ప్రవర్తనకు హేతువాయెను. దేవునితో సహవాసమును, క్రీస్తు స్వారూప్యమును ఇప్పుడు క్రైస్తవ్యం యొక్క గురియాయెను.

- **"మాట ద్వారాను, క్రియ ద్వారాను"** "ఇది పౌలు పరిచర్యను సూచిస్తుంది. కాని రోమాలోని క్రైస్తవుల విధేయతను కాదు. 19వ లోని ఆత్మ శక్తికి ఇది స్పష్టంగా సంబంధం కలిగి యుండెను.

**"15:19 అద్భుతములు సూచనల శక్తితో"** ఒకదానితో ఒకటి కలసి ఎక్కువ సార్లు కన్పిస్తున్నాయి (14:8-10, 16:16-18, 25-26, 20:9-12, 28:8,9) అవి పర్యాయపదాలుగా కన్పిస్తున్నాయి. ఇది ఖచ్చితంగా అద్భుతాలకు సూచిస్తుందో లేక మార్పుకు సూచిస్తుందో అనిశ్చయము. ఇక్కడ మరోసారి, పౌలు అపొస్తులత్వముపై సందిగ్ధత విషయంలో ఇది ఒక సూచనై యుండవచ్చు. యెరూషలేములో పండ్రెడు మంది పనిని నిర్ధారించినట్లు, పాటించదగిన సూచనల చేత అన్యుల మధ్య పౌలు పనిని కూడా ఆయన నిర్ధారించెను. (2 కొరి.12:12)

- **"సంపూర్ణముగా నేను క్రీస్తు సువార్తను ప్రకటించితిని"** ఇది సంపూర్ణ కర్తృపర సూచనైయుంది వ.14 తూర్పు మధ్యధర ప్రాంతంలోని పౌలు ప్రసంగపు పనిని అతడు పూర్తి చేసినట్లు అతడు నమ్ముటను ఇది సూచిస్తుంది వ.23.

☐ **"ఇల్లూరిక వరకు"** "గ్రేషియల్ ద్వీపపు నైరుతి భాగాన్ని అడ్రియాటిక సముద్రపు తూర్పు భాగాన వున్న రోమా ప్రాంతమిది. ఇది దాల్మితియా అని కూడా పిలువబడుతుంది. పౌలు ఈ ప్రాంతంలో ప్రసంగించినట్లు అపొ.కా లో ఎక్కడ వ్రాయబడ లేదు గాని, అక్కడ వుండినట్లు వ్రాయబడింది. (20:1-2) అనగా "సరిహద్దు వద్ద" లేక "ప్రాంతంలో" అని అర్ధమిచ్చును..

**15:20** ఇది పౌలు యొక్క పరిచర్యల ధృఢ ప్రణాళిక (కొరిం 3:10, కొరిం 10:15-16) ఎన్నడూ సువార్తనువిని, పొందుకొనని అన్యులను అతడు చేరుకొవాలను కొన్నాడు. రోమా సామ్రాజ్యంలోని పట్టణ ప్రాంతాలను ప్రణాళికగా అతడు ఎన్నుకొనెను, అందుచేత స్థాపించబడిన సంఘం వారి ప్రాంతాలను సువార్తీకరణ చేసి శిష్యులను చేయగలిగింది.

**15:21** అన్యజనులు దేవుని గూర్చి వింటారనని చెప్పుచున్న సెప్టుజింటు లోని యెషయా 52:15 నుండి ఒక వాక్యమిది. ఈ ప్రవచనాన్ని పౌలు తన పరిచర్య ప్రణాళికగా ఎన్నుకొన్నాడు.

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగము : 15: 22-29**

22. **ఈ హేతువు చేతను మీ యొద్దకు రాకుండ నాకు అనేక పర్యామములు ఆటంకము కలిగెను. 23.ఇప్పుడైతే ఈ ప్రదేశములలో సంచరింపవలసిన భాగము లేదు గనుక, అనేక సంత్సరముల 24. నుండి మీ యొద్దకు రావలెనని మిక్కిలి అపేక్షకలిగి, నేను స్పెయిన్ దేశమునము వెళ్లునప్పుడు మార్గములో మిమ్మును చూచి, మొదట మీ సహవాసము వలన కొంత మట్టుకు సంతృప్తి పొంది. మీ చేత అక్కడికి సాగనంపబడునని నిరీక్షించుచున్నాను 25. అయితే ఇప్పుడు పరిశుద్ధుల కొరకు పరిచర్య చేయుచు యెరుషలేమునకు వెళ్లుచున్నాను 26. ఏలయనగా యెరుషలేములో ఉన్న పరిశుద్ధులతో బీదలైన వారి నిమిత్తము మాసిదోనియ వారును అకయ వారును కొంత సొమ్ము చందా వేయ నిష్టపడిరి. 27. అవును వారిష్టపడి దానిని చేసిరి. వారు వీరికి ఋణస్థులు ఎట్లనగా అన్యజనులు వీరి ఆత్మ సంబంధమైన విషయములలో పాలివారై యున్నారు గనుక శరీర సంబంధమైన విషయములలో వీరికి సహాయము చేయబద్ధులై యున్నారు. 28. ఈ పనిని ముగించి యీ ఫలమును వారికప్పగించి, నేను మీ పట్టణము మీదుగా స్పెయినునకు ప్రయాణము చేతును. 29. నేను మీ యొద్దకు వచ్చునప్పుడు, క్రీస్తు యొక్క ఆశీర్వాద సంపూర్ణముతో వత్తునని యెరుగుదును".**

**15:22 "ఈ హేతువు చేతను"** 20వ వచనంలో ఈ హేతువు వివరింపబడెను.

**"నాకు అనేక పర్యాయయములు ఆటంకము కలిగెను"** ఇది అసంపూర్ణమైన కర్మిణి సూచన. మరల మరల అతడు ఆటంకపరచబడెను (1:13) ఆ వ్యవస్థ ప్రారంభించబడలేదు. అది దేవుడు, సాతాను, దుష్ట ప్రజలు లేక ఇతర సువార్త అవకాశాలు కావచ్చు.

పౌలు కొరింథిలో నున్నప్పుడు రోమీయులకు వ్రాస్తున్నాడని గుర్తించుకొనుము. కొరింథీ సంఘంలో నుండి ఆటంకముల చేత అతడు నిశ్చయముగా దాడి చేయబడెను. అతని ప్రయాణ ప్రణాళికలు మరల మరల నిరోధించబడినవని అతడు ప్రస్తావించవచ్చు.

**15:23 "ఇప్పుడైతే ఈ ప్రదేశములలో నేనిక సంచరించవలసిన భాగము లేదు, గనుక"** తూర్పు మధ్యదరా ప్రాంతంలో లేక ఆసియా ఖండపు భూగోళ పరిమిత విధానంలో ఈ వచనం తీసుకొనబడాలి. ఈ ప్రాంతంలో ఎక్కడను, ఎవరికిని పౌలు ప్రసంగించ లేదు కాని కొంతమందికి మాత్రమే.

**"అనేక సంవత్సరముల నుండి మీ యొద్దకు రావలెనని అపేక్ష కలిగి"** రోమాను దర్శించవలెనను పౌలు కోరికను అతడు తరుచుగా కనపరిచెను (1:10-15, అపొ.కా. 19:21, 23:11).

యుబిఎస్[4] లోని ప్రాముఖ్య భాగాలలో ప్రస్తావించబడని గ్రీకు ప్రాచీన ప్రతియొక్క విపరీతార్థమిది. 22లో వాడబడిన "అనేక" (పొలస్) ప్రాచీన గ్రీకు ప్రతులైన ఎమ్.ఎస్.ఎస్, పి[46] - ఎ, డి, ఎఫ్, జి మరియు ఎల్ లు కలిగివుండెను, కాని ఎమ్.ఎస్.ఎస్.బి, సి. లు "వివిధ" అను మాటను 1 కలిగియుండెను. పౌలు ప్రస్తావన చేత శాస్త్రులు తొందరపడిరి.

**15:24 "నేను స్పెయిన్ దేశమునకు వెళ్లునప్పుడు"** రోమా సామ్రాజ్యంలోని పడమర ప్రాంతానికి వెళ్లాలనుకున్నాడు (కొరింథి 10:16) అపొస్తులుల కార్యముల గ్రంథం ముగింపులో రోమా జైలు నుండి అతడు విడిపింపబడెను తరువాత నాలుగవ సేవా ప్రయాణానికి వెళ్లెను. కాపరి పత్రికలు (I తిమో, II తిమో మరియు తీతు) అతని నాల్గవ ప్రయాణంలో వ్రాయబడెను. కొన్ని గ్రీకు అనధికార ప్రాచీన ప్రతులైన × సి మరియు లాటిన్ వల్గేట్ మరియు కాప్టిక్ తర్జుమాలు "గౌల్" ను కల్గియుండిన తిమో 4:10 లో దీనికి ఒక సూచనను కల్గివుంది. మొదటి శతాబ్ధపు అంతమునకు మునుపు రోమాకు చెందిన క్లెమెంట్ అతని కొరింథి పత్రిక 5:7 లో పౌలు "పశ్చిమ సరిహద్దులకు' ప్రయాణించాడని గట్టిగా చెప్పాడు.

**15:25 "పరిశుద్ధులకు పరిచర్య చేయుచు"** ఈ పదము తరచుగా ధనమును సమకూర్చేటప్పుడు వాడారు(31 వచనం; I కొ.16:15; II కొ.8:4; 9:1). 1:7 వద్ద గల ప్రత్యేక అంశము చూడుము.

**15:26 "యెరుషలేములో ఉన్న కొమ్‌నోనియా పరిశుద్ధులలో బీదలైన వారి కొరకు చందా"** పౌలు చాలా సంవత్సరముల నుండి చందాను (ప్రత్యేక అంశము: **'Koinonia'** 12:13 వద్ద చూడుము) (1) గలతీయ మరియు చిన్న ఆసియా (I కొరి.16:1-4) మరియు (2) మాసిదోనియా మరియు అకయ వారియొద్ద నుండి అందుకుంటున్నాడు. (II కొ.8-9). అంతి యొకయ సంఘము నుండి ఈ ప్రేరేపణ పొందాడు (అ.కా.11:30; 12:25). ఆదిమ సంఘంలోని రెండు సంఘ విభాగములు అనగా యూదులు మరియు అన్యజనుల సంఘములు ఈ కార్యమును చేయటానికి సంతోషించినట్లు వర్ణించబడింది(26,27వ.). క్రింది ప్రత్యేక అంశము చూడుము.

**ప్రత్యేక అంశము: క్రైస్తవుడు మరియు ఆకలి.**

**1. పరిచయము.**

ఎ. పడిపోయిన మానవాళికి మరియు సృష్టికి ఆకలి నిత్యము తన స్థితిని జ్ఞాపకం చేస్తుంటాడు.

బి. చెడును, బాధను తెలియజేయు సమస్య ఒక రూపము ఆకలి. ఇది తిన్నగ మానవునికే ఆపాదించబడింది, దేవునికి కాదు. తన నిబంధన జనులకు వ్యవసాయానికి ఆశీర్వాదంగా గాని, శాపంగా గాని ఒక బహుమానము మరియు శిక్షగా దేవుడు దీనిని ఉపయోగించినప్పటికీ (ద్వితీ.27-28), సామాన్యంగా ఇది అన్యజనుల విషయంలో సత్యము కాదు. పిసినారితనము, స్వార్థము, భౌతిక వస్తు సంపదపై ఆశలతో కూడిన మానవతకు ఆకలి మరో ఉదాహరణ. ఆకలి సమస్యకు ఆహారం ఒకటే కాదు, గాని మానవ ప్రేరణ మరియు ప్రాధాన్యతలు సమస్యయై యున్నది. (మత్తయి. 5:45)

సి. విమోచించబడిన మానవులు దేవుని ప్రేమను చూపించటానికి ఆకలి ఒక అవకాశము. సంఘములోను, ప్రపంచంలోను ఉన్న భౌతిక అవసరతల నిమిత్తము మనము స్పందించటం నిజముగ మనమేమైయున్నామో కనపరుస్తుంది.

**II. బైబిలు అంశములు**

**ఎ. పాత నిబంధన**

**1. మోషే**

ఎ.మూడు సంవత్సరములకొకసారి తీసే దశమ భాగములు పేదల కొరకు (ద్వితి. 14:28-29).

బి. బీదలు తినటానికి ప్రత్యేక ఏర్పాట్లను ధర్మశాస్త్రం కలిగించింది. (నిర్గ 23:11; లేవి.19:10; 23:22; ద్వి.24:19-22).

సి. ధర్మశాస్త్రము పేదవారికి ప్రత్యేకమైన, ఖరీదైన బలులను సమకూర్చింది. (లేవి.14:21).

డి. ఇశ్రాయేలు బీదలు మరియు అవసరతలలో ఉన్నవారి యెడల దయగల మరియు ధారాళముగ ఇచ్చే దృష్టి కలిగి యున్నారు.

(ద్వితి. 15:7-11; యోబు. 29:16, 30:25; 31:16-23).

**2. జ్ఞాన సాహిత్యము.**

ఎ. బీదలకు సహాయము చేసెడివారికి ప్రత్యేక ఆశీర్వాదములు కలవు (కీర్త.41:1).

బి. బీదలకు సహాయము చేయుట దేవునికి సహాయము చేయుటైయుంది (సామె.14:31, 17:5, 19:17).

**3. ప్రవక్తలు.**

ఎ. సాంఘిక న్యాయము మరియు అవసరతలలో ఉన్నవారి యెడల దయ రూపములో తనను ఆరాధించాలని దేవుడు సెలవిచ్చాడు. (యెష. 58:6-7; మీకా.6:8).

బి.దేవుని వర్తమానము యొక్క ఒక గుర్తు అది బీదలకు మరియు అవసరతలలో ఉన్నవారికి ప్రకటించబడింది (యెష.61:1-2).

సి. దేవుని ప్రవక్తలు సామాజిక దోపిడికి వ్యతిరేకంగా నిలిచారు. (ఆమోసు.2:6-8; 5:10-13; మీకా).

**బి. క్రొత్త నిబంధన.**

**1. సువార్తలు**

ఎ. బీదలకు సహాయం చేయటం సున్నితంగా ఖండించబడింది (మార్కు.10:21, లూకా.3:11).

బి. యేసు నామమున మనము ఇతరుల పట్ల చూపే సాంఘిక ప్రేమ మీద తీర్పు ఆధారపడి యుంటుంది. నిజముగ,

ఇతరులకు  సహాయము చేయుట యేసుకు సహాయము చేయుట (మత్త.25:31-46).

సి.  యేసునకు బీదల మీద శ్రద్ధ లేదనే అపార్థము భావనలో మార్కు 14:7 తప్పుగా అర్ధం చేసికొనబడుతుంది. ఈ వచనము తన సాటిలేని స్థాయిని గట్టిగా చెప్పటానికే గాని బీదలను తక్కువ చేయటానికి కాదు.

డి.  యెషయ. 61:1-2 దేవుని వర్తమానమును స్వీకరించువారు సాంఘికంగా బహిష్కరించబడిన వారిని తెలుపుతుంది (లూకా.4:18; 7:22; 14:21).

**2. పౌలు.**

ఎ.  సిరియాలోని అంతియొకయ వారు యెరుషలేము సంఘములోని పేదవారి నిమిత్తము ప్రేమ కానుకలను సమకూర్చుట ద్వారా నేర్చుకొన్నాడు. (రోమా.15:26; I కొరిం.16:1; II కొరిం. 8:4,6,19; గలతి. 2).

బి.  పౌలు కృప, విశ్వాసము, మరియు క్రియలకు ప్రాధాన్యత ఇచ్చాడు. (ఎఫె.2:8-10).

**3. యాకోబు (క్రొ.ని.జ్ఞాన సాహిత్యము)**

ఎ.  క్రీస్తు ద్వారా దేవుని యందు సాంఘిక దృష్టి లేని విశ్వాసము బలహీనము (యాకో. 2:14-17).

బి.  క్రియలు లేని విశ్వాసము మృతము అని కూడా అతడు చెప్పుచున్నాడు.

**4. యోహాను**

ఎ.  మార్పు చెందిన విశ్వాస జీవితము మరియు పరిచర్యల మీద  క్రైస్తవ నిశ్చయత ఆధారపడియున్నదని I యోహాను పత్రిక గట్టిగా తెలుపుతుంది (I యోహా 3:17-18).

**III.** సారాంశము:

ఎ.  మానవ దౌర్భల్యం, కొదువ, మానవ పాపమునకు సంబంధించినది.  ఆకలికి అనేక కారణాలున్నాయి.

1. అవివేక ప్రవర్తన (సామె. 19:15)
2. దేవుని శిక్ష (ద్వితీ. 27,28)
3. ఆత్మీయ పరిచర్యకు సంబంధించినది (II కొరి. 11:27)
4. సాంఘీక పరిస్థితులు (లోభత్వము, దృఢత్వము మొ॥)
5. భౌతిక పరిస్థితులు (కరువు, బాధలు, వడగండ్లు మొ॥)

బి.  దేవుడు నిజముగా ప్రజల కొఱకు శ్రద్ధ తీసుకుంటాడు. అసమాన్యమైన మార్గాన అవసరతలలో ఉన్న వారిని ప్రేమిస్తున్నాడు!

సి.  పని చేయుచున్న సంఘము మానవ అవసరతకు దేవుని జవాబు (భౌతికంగా మరియు ఆత్మీయంగా)

1. నేరుగా, వ్యక్తి చర్య
2. సంఘ గుంపుగా / సంఘచర్య
3. మార్పు కోసం రాజకీయ సంస్థ

డి.  లేఖనాల వెలుగు (II కొరింథి 8-9) మన సాంస్కృతిక, మరియు వ్యక్తిగత ప్రయోజనాలను క్షుణ్ణంగా విశ్లేషించాలి.

ఇ.  మన నేత్రములు, హృదయములు మరియు మానవ అవసరతల నిమిత్తము గృహములోను మరియు

ఎఫ్.  దేవుని గొప్ప ఆజ్ఞ వెలుగులో క్రీస్తునందు మనమేమై యున్నామో దానికి సంబందించినదిగ మన సహాయము ఉండాలి. (మత్త.28:18-20) సహాయము భౌతికము గాను, ఆత్మీయము గాను తప్పక ఉండాలి.

**15:27 "అయితే"** ఇది మొదటి తరగతి షరతుతో కూడిన వాక్యము.  రచయిత ఉద్దేశ్యం ప్రకారం ఇది సత్యమై యుండవచ్చును.  లేదా రచనా ప్రయోజనం నిమిత్తము వాడి యుండవచ్చును.  యూదుల యొక్క ఆత్మీయ ఆశీర్వాదములలో (రోమా 10-11) అన్యజనులు పాలిభాగస్తులయితే యెరూషలేములోని తల్లి సంఘము యొక్క భౌతిక అవసరముల నిమిత్తము వారు సహయము చేయవలెను.

**15:28** ఎన్.ఎ.ఎస్.బి.  "నేను దీనిని ముగించినపుడు, మరియు వారి ఫలితముపై నాముద్రను ఉంచినపుడు"

ఎన్.కె.జె.వి.  "నేను దీనిని జరిగించి మరియు ఈ ఫలమును వారికి ముద్రించినపుడు"

ఎన్.ఆర్.ఎస్.వి.  "నేను దీనిని ముగించినపుడు, నేను సమకూర్చినది వారికి అప్పగించినపుడు"

టి.ఇ.వి. "నేను దీనిని ముగించి వారి యొద్దకు వెళ్ళి వారి కొరకు సమకూర్చినది వారికి అప్పగించి"

జె.బి. "కాబట్టి నేను దీనిని చేసి మరియు అధికారికంగా నేను సమకూర్చినది వారికి అప్పగించి"

ఇది ఒక సంధాన ప్రత్యక్ష క్రియా వాచకము మరియు సంధాన మధ్యక్రియావాచకము. ఇది సాహిత్య రీత్యా ఒక కట్టకు దానిలోని వస్తువుల భద్రత నిమిత్తము సామాన్యముగా చేసే ముద్రను సూచిస్తుంది. ఇది పౌలు తనకు అందిన ధనమంతయు భద్రముగ పంపుట ను గూర్చి చెప్పటం దీనిని నిర్ధారించటానికి కానుకలు ఇచ్చిన సంఘ ప్రతినిధులను తనతో కూడా తీసుకున్నాడు(అపొ.కా. 20:4).

**"ముద్ర"** కొఱకు 4:11 వద్ద ప్రత్యేక అంశమును చూడండి.

**15:29**. 'ప్లీరూ'/'ప్లీరోమా' అనుమాట మరియొకసారి ఉపయోగించటం గమనించండి. 14 వ వచనం వివరణ చూడండి.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్య భాగము: 15:30-33.**

**"30-32. సహోదరులారా, యూదయలోనున్న అవిధేయుల చేతులలో నుండి తప్పింపబడి యెరూషలేములో చేయవలసియున్న యీ పరిచర్య పరిశుద్ధులకు ప్రీతికరమగునట్లును, నేను దేవుని చిత్తము వలన సంతోషముతో మీ యొద్దకు వచ్చి, మీతో కలిసి విశ్రాంతి పొందునట్లు, మీరు నాకొరకు దేవునికి చేయు ప్రార్థనల యందు నాతో కలిసి పోరాడవలెనని, మన ప్రభువైన యేసు క్రీస్తును బట్టియు, ఆత్మ వలని ప్రేమను బట్టియు మిమ్మును బతిమాలుకొను చున్నాను. 33 సమాధాన కర్తయగు దేవుడు మీకందరికి తోడై యుండును గాక. ఆమేన్"**

**15:30 "నాతో కలసి పోరాడవలెనని ... బతిమాలుకొనుచున్నాను"** ఇవి బలమైన గ్రీకు పదములు. రెండవది 12:1 లో ప్రయోగించబడింది. మొదటిది గెత్సెమనెలో యేసు పోరాటముకు వాడబడింది. పౌలు తన నిమిత్తము మరియు తన సువార్త సేవ నిమిత్తము ప్రార్థన యొక్క అవసరతను గుర్తించినాడు. (II కొరిం,1:11; ఎఫెస్సీ 6:18-20; కొలస్సీ 4:3; I థెస్స. 5:25; II థెస్స 3:1). అతని యెరుషలేములోని అనుభవము కష్టమయినదిగ నిరూపించబడింది(31వ). అతడు రోముకు వచ్చాడు, కాని తాను ఊహించిన విధముగా కాదు. 9:3 వద్ద మధ్యవర్తిత్వ ప్రార్థన - ప్రత్యేక అంశమును చూడండి.

**15:30-33**. పౌలు విజ్ఞాపనలో మూడు కోరికలు కన్పిస్తున్నాయి.

1. యూదాలోనున్న తన శత్రువుల నుండి తప్పించబడాలి (అపొ.కా. 20:22-23);

2. అన్యజనుల సంఘముల నుండి లభించిన బహుమానము యెరుషలేములోని సంఘమునకు అందాలి (అపొ.కా.15:1; 21:17) మరియు

3. అతడు స్పెయినుకు వెళుతు రోముకు వచ్చునట్లు.

**15:30. "నాతో కలిసి పోరాడుటకు"** ఈ పదము క్రొ.ని.లో ఇక్కడనే వాడబడింది. ఇది **'Sun'** తో (కలసి) మరియు **'agonizomai'** ల మిశ్రమ పదము (పోటీ చేయుట, పోరాడుట, బలముగా కృషి చేయుటకు. I కొరిం.9:25; కొల.1:29; 4:12; I తిమో. 4:10; 6:12). రోమా సంఘమునకు పౌలు బలముగ చేయుచున్న ఈ అనంత పిలుపు యెరుషలేములో ఉన్న తల్లి సంఘము అన్యజనుల కానుకను అంగీకరించే విషయములోని అతని ఆవేదన.

**5:31 "ఎవరు అవిధేయులై యున్నారో"** ఇది యూదుల వ్యతిరేకతను లేక యూదా మతమునకు చెందినదై యున్నది, గాని సామాన్య సంఘమునకు కాదు. (11:30,31).

**15:32.** పౌలు ప్రార్థన మరి ఇంకా రెండు విజ్ఞప్తులతో ముగుస్తుంది.

1. వారి యొద్దకు సంతోషముతో వచ్చునట్లు.

2. వారితో విశ్రాంతి లభించునట్లు (సంఘం మధ్య) (వ్రాతపూర్వక సాక్ష్యం) షరతుల సహితమైన **'Sunanapauomai**, క్రొ.ని.లో ఇక్కడ మాత్రమే వాడబడినది, యెష.11:6లో ఉపయోగించబడినది. పౌలు యెష.11:10 ని 12 వచనములో ప్రస్తావించాడు. పౌలుకు ప్రశాంతమైన విశ్రాంతి, పరిపూర్ణులైన విశ్వాసుల మధ్య వ్యాధి నుండి కోలుకొనుట అవసరము. (II కొరిం.4:7-12; 6:3-10; 11:23-33)! అతడు దానిని పొందలేదు. బంధకాలు మరియు విచారణలు మరియు సంవత్సరాల తరబడి చెఱసాల అతని కొరకు పాలస్తీనాలో కాచుకుని యున్నవి.

**15:33 "సమాధాన కర్తయగు దేవుడు"** ఇది దేవుని అద్భుతమైన పేరు (6:20; II కొరి. 13:11; ఫిలి. 4:9; I థెస్స. 5:23; II థెస్స. 3:16; హెబ్రీ 13:20).

☐ **"ఆమేన్". 1:25లోని ప్రత్యేకాంశము చూడుము.**

**చర్చించుకొను ప్రశ్నలు.**

ఇది ఒక అధ్యాయన వాఖ్యాన మార్గదర్శిని. దీని భావము నీ సొంత బైబిలు తర్జుమాకు నీవే భాద్యుడవు.

మనలో ప్రతి ఒక్కరం మనకు కలిగిన వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము వ్యాఖ్యాన కర్తకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు పుస్తకములోని ఈ భాగమందలి ముఖ్య విషయాలను గూర్చి ఆలోచించుకొనుటకు సహాయపడునట్లు ఇవ్వబడినవి. అవి ఆలోచనలు ఇచ్చుటకే గానీ, అవే ఆలోచనలు కావు.

1. క్రొత్త నిబంధన విశ్వాసులకు పాత నిబంధన ఏ విధముగా ప్రయోజన కరమైనది. (వ. 4, 5; I కొరి. 10:6,11).

2. 9-12 వచనాలలో పౌలు ఎందుకు పాత నిబంధనను ఉదాహరించాడు? ఏ గొప్పసత్యము ఆ వచనాలు బోధించుచున్నవి.

3. రోమా పత్రికలోని ఈ భాగములో యూదులకును, అన్యులకును మధ్యనున్న సమస్య కనబడుచున్నది.

4. పౌలు యొక్క అపోస్తలత్వమును గూర్చిన సమస్య రోమా పత్రికలోని ఈ భాగములో ఎక్కడ కనబడుచున్నది?

5. యెరూషలేములో ఉన్న సంఘములకు సహాయము చేయమని అన్యుల సంఘములను అడుగుటకు పౌలుకు గల కారణమేమి? (వ.15-28)

6. పౌలు సువార్త పని యొక్క ప్రణాళిక ఏమిటి?

7. పౌలు ఎలా మరియు ఎందుకు తన పరిచర్యను, ఇశ్రాయేలీయులు పరలోక రాజ్య సంబంధమైన యాజకులైన విషయానికి (నిర్గ. 19:5-6) లేక సంఘమునకు (I పే. 2:5,9; ప్రక.1:6) పోల్చుతూ యాజక పరిచర్య అని చెప్పుచున్నాడు.

8. వచనములు 30-33లోని పౌలు ప్రార్థనకు దేవుడు జవాబు ఇచ్చి యున్నాడా?

**రోమీయులకు - 16**

| ఆధునిక తర్జుమాల పేరాగ్రాఫ్ విభాగములు | | | | |
|---|---|---|---|---|
| యు.బి.ఎస్[4] | ఎన్.కె.జె.వి. | ఎన్.ఆర్.ఎస్.వి. | టి.ఇ.వి | జె.వి. |
| వ్యక్తిగత శుభములు | సహో॥ఫోబే సిఫారసు చేసింది | శుభములు | వ్యక్తిగత శుభములు | శుభములు |
| 16:1-2 | 16:1-2 | 16:1-2 | 16:1-2 | 16:1-2 |
| | రోములోని పరిశుద్ధులకు శుభములు | | | |
| 16:3-16 | 16:3-16 | 16:3-16 | 16:3-5 | 16:3-5 |
| | | | 16:5-7 | 16:5-16 |
| | | | 16:8-11 | |
| | | | 16:12-15 | |
| | | | 16:16 | |
| | ఆటంకములు కల్పించు వారిని కనిపెట్టుట | | చివరి హెచ్చరికలు | హెచ్చరిక మరియు మొదటి తలంపు |
| 16:17-20 | 16:17-20 | 16:17-20 | 16:17-20ఎ | 16:17-20 |
| | | | 16:20బి-21 | |
| | పౌలు స్నేహితుల నుండి శుభములు | | | చివరి శుభములు మరియు రెండవ తలంపు |
| 16:21-23 | 16:21-24 | 16:21 | | 16:21-23 |
| | | 16:22 | 16:22 | |
| | | 16:23 | 16:23 | |
| ధ్యానము | ఆశీర్వచనములు | | ముగింపు ప్రార్థన మరియు స్తుతి | ధ్యానము |
| 16:25-27 | 16:25-27 | 16:25-27 | 16:25-26 | 16:25-27 |
| | | | 16:27 | |

**పఠనా చక్రము మూడు (పే. Vii చూడుము)**

**పేరాగ్రాఫ్ పరిధిలో అసలు గ్రంధకర్త ఉద్దేశ్యమును అనుసరించుట.**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని., దీని భావము బైబిలును గూర్చిన నీ సొంత తర్జుమాకు నీవే భాద్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగి యున్న వెలుగులో నడువలెను, నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ ఈ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము వ్యాఖ్యాన కర్తకు ఇవ్వకూడదు.

అధ్యాయము అంతయు ఒకే ప్రయత్నములో చదువుము. విషయాలను గుర్తించుము. నీ విషయ విభాగాలను పైన ఉన్న ఐదు తర్జుమాలతో పోల్చుము. పేరాగ్రాఫ్‌లుగా విభజించుట ప్రేరేపించబడినదికాదు, గానీ తర్జుమాకు కేంద్రమై యున్న అసలు రచయిత యొక్క ఉద్దేశ్యాన్ని అనుసరించుటకు మూలమై యున్నది. ప్రతి పేరాగ్రాఫ్ విభాగము ఒకే ఒక్క విషయాన్ని కలిగి యున్నది.

1. మొదటి పేరాగ్రాఫ్

2. రెండవ పేరాగ్రాఫ్

3. మూడవ పేరాగ్రాఫ

4. మొదలగునవి.

1 **1-27 వచనముల యొక్క కాలానుగుణ ఆలోచనలు**

ఎ. ఈ భాగములో ప్రస్తావించబడిన స్త్రీలందరును సువార్త పనిలో పౌలుతో కూడ జతపని వారు అను విషయాన్ని గమనించుము (ఫిలి. 4:3); ప్రీబే. వ. 1, ప్రిస్కిల్ల, వ.3, మరియ వ.6, యూనీయ (యూనియస్ - ఇలా అయితే అతడు పురుషుడు) వ.7, త్రుఫెనా, త్రుపోసో, వ.6, పెర్సిసు, వ.12, "అతని తల్లి". వ.13, యూలియా. వ.15, మరియు "అతని సహోదరి" వ.15. పరిచర్యలో స్త్రీల పాత్ర విషయంలో మతాచారములను గూర్చి జాగ్రత్త పడుము. విశ్వాసులందరూ వరములు కలిగిన (I కొరి. 12:7, 11) సంపూర్ణ సేవకులు, సేవకు-రాండ్రు (ఎఫె. 4:12). పురుషనాయకత్వం దేవుని చిత్తమని బైబిలు సూచించుచున్నది. ఇక్కడ ప్రస్తావించబడిన వారిలో స్త్రీ పరిచారకురాలు ఫోబే, స్త్రీ అపోస్తలురాలు యూనీయ (యోవేలు 2:28; అ.కా. 2:16-21) లు ఉన్నారు. బైబిలు సంబంధంగా ఈ సమస్యను పరిష్కరించుట ఎలా? అనునది తెలుసుకొనుట చాలా కష్టము. ఎందుకనగా పౌలు I కొరి. 11:4-5ను 14:34లో ఉన్న పౌలు మాటలు చూచుటకు విరుద్ధమైనదిగా కనబడుచున్నవి.

బి. పైన ప్రస్తావించబడిన పేర్ల జాతి యొక్క పూర్వ చరిత్రను గమనించుము.

1. విశ్వసించిన యూదులు: అకుల, ప్రిస్కిల్ల, ఆంద్రోనీకు, యూనియస్, మరియు (కొన్ని ఎమ్.ఎస్.ఎస్.లలో మిరియాము అని వ్రాయబడింది).

2. రోమా సంపన్న కుటుంబముల నుండి: ప్రిస్కిల్లా, అంప్లియతు, అపెల్లె, నార్కిస్సు, యూలియ, పిలోలోగు

3. యూదా సంపన్న కుటుంబము నుండి: అదిస్టోబూలు, హెరోదియోను.

సి. వచనములు 1-16 పౌలు వ్యక్తిగత శుభములై యుండగా, వచనములు 17-20 అబద్ధ బోధకులకు ముగింపు హెచ్చరికలు. వచనములు 21-23లో సువార్త దళము శుభములు పంపిచుచున్నది.

డి. అధ్యాయము 16ను గూర్చి ఎఫ్.ఎఫ్. బ్రూస్ వ్రాసిన, 'టెండిల్ నూ టెస్ట్మెంట్ కామెంటరీ'లోని సంభాషణ చాలా సహాయకరంగా ఉంటుంది. ఈ అధ్యాయములో పొందు పర్చబడిన విశదీకరణ యందు మీకు ఆశక్తి ఉన్నయెడల 266-284 పేజీలు చదువవలెను.

ఇ. ఈ పత్రిక ఎక్కడ ముగించబడింది అను విషయంలో ఒక సందేహము ఉన్నది. ఆదిమ గ్రీకు ప్రతులలో 14, 15 (ఎమ్.ఎస్, పి[46]) మరియు 16 అధ్యాయములలో అనేక పర్యాయములు ముగించినట్లు కనపడుచున్నది. అయినప్పటికినీ పారంపర్యాచారంగా అంగీకరింపబడిన ముగింపు 16:25-27లో ఎం.ఎస్.ఎస్.పి[61], _, బి, సి మరియు డి అదే విధంగా రోము వాడైన క్లెమెంటో (క్రీ.శ. 95) వాడిన ప్రాచీన గ్రీకు ప్రతులలో కూడా కనబడును.

ప్రాచీన గ్రీకు ప్రతులైన పి[46], పి.[61], _, ఎ, బి, సి, లో గానీ, లాటిన్ వల్గేట్లో గానీ, అలెగ్జాండ్రియా వాడైన 'ఆరిజన్' వాడిన గ్రీకు ప్రతిలో గానీ 24వ వచనం కనబడదు. ఈ వ్యత్యాసాలను గురించిన పూర్తి వివరణ బ్రూస్ ఎమ్ మెట్జర్ రచించిన, ఎ టెక్ష్టువల్ కామెంటరీ ఆన్ ద గ్రీకు న్యూ టెస్ట్మెంట్, ఫే. 533-536లో చూడుము.

## పదము మరియు వాక్యము అధ్యాయనము

### ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం : 16:1-2

1. కెంక్రేయలో ఉన్న సంఘ పరిచారకురాలగు ఫీబే అను మన సహోదరి, పరిశుద్ధులకు తగినట్లుగా ప్రభువునందు చేర్చుకొని; 2. ఆమెకు మీ వలన కావలసినది ఏదైన ఉన్నయెడల సహాయము చేయవలెనని ఆమెను గూర్చి మీకు సిఫారసు చేయుచున్నాను: ఆమె అనేకులకు నాకును సహాయకురాలై యుండెను.

☐ **16:1 "మీకు సిఫారసు చేయుచున్నాను".** ఇది పరిచారకురాలగు ఫీబేను గూర్చిన సిఫారసు పత్రము. బహుశా ఈమె పౌలు పత్రికను రోమా పట్టణము తీసుకొని వెళ్ళుచుండ వచ్చును. ఈ విధంగా పరిచయం, లేక సిఫారసు చేయు అనేక ఇతర ఉదాహరణలు క్రొత్త నిబంధన గ్రంధములో ఉన్నవి. (అ.కా. 18:27; I కొరి. 16:3; II కొరి. 3:1; 8:18-24; మరియు ఫిలి. 2:19-30)

☐ **"ఫీబే"** ఈమె పేరుకు భావము "కాంతి గల", లేక "ప్రకాశమానమైన"

☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** **"సంఘ సేవకురాలగు**

**ఎన్.ఆర్.ఎస్.వి** **"సంఘ పరిచారకుడగు"**

**టి.ఇ.వి.** **"సంఘమును సేవించువారు"**

**జె.బి.** **"సంఘ పరిచారకురాలగు"**

ఇది 'డయాకోనోస్' అను పదము. ఇది ఒక అక్యుజేటివ్ సింగులర్ ఫెమినిన్ రూపము. ఇది మంత్రి/సేవకుడు కు గ్రీకు పదము. ఇది 15:8లోను, ఎఫె, 3:7; కొల. 1:23, 25లో యేసుకు వాడబడింది. క్రొత్త నిబంధన గ్రంథములోను, ప్రాచీన సంఘ రచనలలోను పరిచారకురాలు పనిని గురించిన ఆధారములున్నవి. క్రొత్త నిబంధనలో సంఘములో స్త్రీ పరిచర్యను గూర్చిన మరొక ఉదాహరణ సంఘ పరిచర్యలో "విధవరాలి పాత్ర" (I తిమో. 3:11; 5:3-16). ఆర్.ఎస్.వి. మరియు ఆంప్లిఫైడ్, మరియు ఫిలిప్స్ తర్జుమాలో 16:1లో పరిచారకురాలు అని వ్రాయబడి ఉన్నది. ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఇ.వి. అడుగు భాగములో ఇవ్వబడిన గుర్తులలో వ్రాయబడి ఉన్నాయి. ఎన్.ఇ.బిలో "ఎవరు ఉద్యోగమును కలిగియుందురో" అని వ్రాయబడి ఉన్నది. విశ్వాసులందరునూ వరములు పొందుకొనిన సంపూర్ణ సేవకులై యున్నారు. కొంతమంది నాయకత్వపు పని కొరకు పిలువబడిరి. మన ఆచారములు దైవ లేఖనమునకు నడిపించవలెను. ఆదిమ సంఘములో పరిచారకులు, పరిచారకురాండ్రు, సేవకులై యున్నారు, అధికారులై యుండలేదు. (ఎఫె.4:12)

ఎమ్.ఆర్.విన్సెంట్ వ్రాసిన వర్డ్ స్టడీస్, సంపుటి 2, పే. 752 మరియు 1196లో ఈ విధంగా చెప్పబడింది. రెండవ లేక మూడవ శతాబ్దములో వ్రాయబడి యుండవచ్చునని చెప్పబడుచున్న 'అపోస్టలికల్ కానిస్టిట్యూషన్స్' అను గ్రంథము సంఘములో స్త్రీ సహాయకుల పరిచర్యలు మరియు అభిషేకముల మధ్య వ్యత్యాసమును తెలియజేయుచున్నది.

1. పరిచారకులు
2. విధవరాండ్రు (I తిమో. 3:11; 5:9-10)
3. కన్యకలు (అ.కా. 21:9; బహుశా I కొరి. 7:34)

**వారి ఉద్యోగములు**

1. వ్యాధిగ్రస్తులను పరామర్శించుట
2. భౌతికంగా హింసింపబడువారిని పరిమర్శించుట
3. చరసాలలో ఉన్న వారిని వారి విశ్వాసమును బట్టి పరామర్శించుట
4. క్రొత్తగా సంఘములో చేర్చబడిన వారికి ఉపదేశించుట
5. స్త్రీల బాప్తిస్మ సమయంలో సహకరించుట
6. సంఘ స్త్రీలను గమనించుట

**ప్రత్యేక అంశము: బైబిలులో స్త్రీలు**

1. పాత నిబంధన గ్రంథము

ఎ. సాంప్రదాయకంగా స్త్రీలు సొత్తుగా పరిగణింపబడిరి.

1. ఆస్తి పట్టికలో చేర్చబడిరి (నిర్గ. 20:17).

2. స్త్రీ దాసి విషయంలో చేయవలసినది (నిర్గ 21:7-11).

3. స్త్రీ అచ్చియున్న వాటిని, సామాజికంగా ఆమె భాధ్యతను తీసుకొనిన బంధువు రద్దు చేయవచ్చును. (సంఖ్యా 30).

4. యుద్దములో కొలపెట్టబడిన వస్తువుగా స్త్రీ (ద్వితి. 20:10-14; 21:10-14).

బి. ఆచరణ పరంగా అన్యోన్యత ఉన్నది.

1. స్త్రీ, పురుషులు దేవుని స్వరూపములో సృష్టించబడిరి, (ఆది. 1:26-27).

2. నీ తల్లిని, తండ్రిని సన్మానింపుము, (నిర్గ. 20:12 (ద్వితి. 5:16).

3. తల్లికి, తండ్రికి భయపడవలెను (లేవి. 19:3; 20:9)

4. స్త్రీ, పురుషులు నాజీరగుట (సంఖ్యా 6:1-2)

5. స్వాస్థ్యమును పొందు అధికారము కుమార్తెలు కలిగియున్నారు (సంఖ్యా 27:1-11)

6. నిబంధనలో భాగమై యున్నారు (ద్వితి. 29:10-12)

7. తల్లి, తండ్రి భోధలను ఆలకించుము (సామె. 1:8; 6:20)

8. హేమాను కుమారులు, కుమార్తెలు యెహోవా ఆలయములో సంగీతములు వాయించిరి (I దిన. 25:5-6) ఇది లేవీయుల కుటుంబము.

9. నూతన యుగములో మీ కుమారులు, కుమార్తెలు ప్రవచించుదురు, (యోవేలు. 2:28-29).

సి. నాయకత్వపు భాద్యతలతో స్త్రీలు

1, మోషే సహోదరి, మిరియాము, ప్రవక్తగా పిలువబడింది, (నిర్గ.15:20-21).

2. గుడారములు నిర్మించుటకైన దేవుని వరములతో స్త్రీలు నింపబడిరి. (నిర్గ.35:25-26).

3. స్త్రీ అయిన దెబోరా, ప్రవక్త్రియై యున్నది. (న్యాయా. 4:4), ఆమె ఇశ్రాయేలీయుల గోత్రములన్నింటినీ నడిపించినది, (న్యాయా. 4:4-5; 5:7).

4. హుల్దా ప్రవక్త్రియైయున్నది. క్రొత్తగా కనుగొనబడిన “ధర్మశాస్త్రపు గ్రంధాన్ని వివరించుటకు రాజైన యోషియా చేత పిలువబడింది. (II రా॥ 22:14; II దిన.34:22-27).

5. రూతు, దైవ భక్తి గలిగిన స్త్రీ, దావీదు సంతతికి చెందిన స్త్రీ యై యున్నది.

6. రాణియైన ఎస్తేరు దైవభక్తి గల స్త్రీ, పర్షియా దేశము నుండి యూదులను రక్షించింది.

## II. క్రొత్త నిబంధన గ్రంధము

ఎ. సాంప్రదాయకంగా, యూదా మతములోను, గ్రీకు - రోమా ప్రపంచంలోను, స్త్రీలు కొద్దిపాటి హక్కులు, ఆదిక్యతలు కలిగిన రెండవ తరగతికి చెందిన పౌరులు.

బి. నాయకత్వపు భాద్యతలతో స్త్రీలు

1. దైవభక్తి కలిగిన స్త్రీలు ఎలిజబెత్, మరియ నిత్యము దేవునికి అందుబాటులో ఉండేవారు (లూకా. 1-2)

2. దైవభక్తి కలిగిన స్త్రీ అన్నా దేవాలయములో పరిచర్య చేయుచుండెడిది (లూకా. 2:36)

3. లూదియ, విశ్వాసియును, కుటుంబ సహవాసమునకు నాయకురాలు (అ.కా. 16:14,40)

4. ఫిలిప్పు యొక్క నలుగురు కుమార్తెలు ప్రవక్త్రిలు, (అ.కా. 21:8-9)

5. ఫీబే, కెంక్రేయలో ఉన్న సంఘములో పరిచారకురాలు (రోమా 16:1)

6. ప్రిస్కా (ప్రిస్కిల్లా) పౌలు యొక్క జత పనిగత్తె మరియు అపోల్లో యొక్క బోధకురాలు (అ.కా. 18:26); రోమా. 16:3)

7. మరియు, త్రుఫైనా, తుప్రోసా, పెర్సిసు, యూలియ, నేరియకు సహోదరి, ఇంకా అనేకమంది జతపని వారైన స్త్రీలు. (రోమా. 16:6-16).

8. యూనియ (కెజెవి) బహుశా స్త్రీ అపోస్తులురాలై యుండవచ్చును. (రోమా. 16:7).

9. యువోదియ మరియు సుంటుకే పౌలుతో కూడా జతపనివారు (ఫిలి. 4:2-3)

## III. వేర్వేరు రీతులుగా ఉన్న బైబిలు ఉదాహరణలను ఆధునిక విశ్వాసి ఎలా అవగాహన చేసుకొనగలడు.

ఎ. ఒక వ్యక్తి, అన్ని సంఘములు, అన్ని యుగములలోని విశ్వాసులకు విలువైనవిగా భావించే సత్యాలను అసలు సంధర్భాన్ని చూపించే చారిత్రాత్మక, సాంప్రదాయక సత్యాల నుండి ఎలా వేరు పర్చగలడు?

1. ప్రేరేపించబడిన అసలు రచయిత యొక్క ఉద్దేశ్యాన్ని మనము ప్రాముఖ్యమైనదిగా తీసుకొనవలెను. బైబిలు దేవుని గ్రంధమై యున్నది. మన విశ్వాసమునకు, ఆచరణకు ఆధారమైయున్నది.

2. స్పష్టమైన రీతిలో చారిత్రాత్మకంగా పొందిక కలిగిన, ప్రేరేపింపచబడిన లేఖనములను మాత్రమే పరిగణనలోనికి

తీసుకొనవలెను.

ఏ. ఇశ్రాయేలీయుల ఆచారములు (కర్మ కాండలు, ఆరాధనాక్రమములు) (అ.కా. 15; గల.3)

బి. పౌలు 1 కొరింథి గ్రంథములో చెప్పిన స్పష్టమైన చారిత్రాత్మకంగా పొందిక కలిగిన మాటలు.

1. అన్యదేశమైన రోమా న్యాయ విధి. (I కొరి. 6)
2. బానిసగా ఉండిపోవుట (I కొరి. 7:20-24)
3. సన్యాసి (I కొరి. 7:1-35)
4. కన్యత్వము (I కొరి. 7:36-38)
5. విగ్రహమును అర్పించిన ఆహారము (I కొరి. 10:23-33)
6. ప్రభు రాత్రి భోజన సమయంలో అయోగ్యమైన పనులు చేయుట (I కొరి. 11)

3. ఒక ప్రత్యేక దినాన ఒక ప్రత్యేక జనాంగానికి తనను తాను స్పష్టంగా బయలు పర్చుకొనెను. ప్రత్యక్షతకు ప్రాముఖ్యతను ఇవ్వవలెను, కానీ చరిత్రలో కనిపించు ప్రతి ఆలోచనకు ప్రాధాన్యత ఇవ్వకూడదు. ఒక ప్రత్యేకులైన సమయంలో ప్రత్యేకమైన జనాంగానికి దేవుడు తన యొక్క మాటలలోనే వ్రాసి యున్నాడు.

బి. బైబిలు వ్యాఖ్యానము అసలు రచయిత యొక్క ఆలోచనను కోరుకొనవలెను. అతని దినములలోని ప్రజలకు అతడేమి చెప్పుచున్నాడు. సరియైన వ్యాఖ్యానానికి ఇది ఆధారమును, ప్రాముఖ్యమునై యున్నది. అప్పుడు దానిని మనము జీవించుచున్న దినములకు ఆపాదించాలి. ఈ దినాలలో స్త్రీల యొక్క నాయకత్వాన్ని గురించిన ఒక సమస్య ఉన్నది. (వ్యాఖ్యాన సంబంధమైన అసలు సమస్య ఈ పదము బహుశా వివరించవచ్చును.) నాయకులుగా చూడబడిన సంఘ కాపరుల కంటే ఎక్కువ మంది పరిచారకులున్నారా? పరిచారకురాండ్రు (రోమా16:1) నాయకులుగా పరిగణించడిరా? పౌలు I కొరి. 14:34-35 మరియు I తిమో. 2:9-15 లో స్త్రీలు బహిరంగ సభలో మాట్లాడకూడదని పౌలు చెప్పుచున్నాడనునది స్పష్టము.

ఇది ఎలా ఈ దినాలలో నేను చెప్పగలను? నా సాంప్రదాయముగానీ, పౌలు సాంప్రదాయము గానీ, దేవుని వాక్యాన్ని, చిత్తాన్ని మౌనస్థితిలోనికి నెట్టకూడదు. బహుశా పౌలు కాలంలో అవకాశం చాలా తక్కువ కావచ్చును. నా కాలంలో అవకాశం ఎక్కువగా ఉండ వచ్చును. పౌలు మాటలు, భోదనలు షరతులతో కూడినవి, మొదటి శతాబ్దానికి సంబంధించినవి, స్థానికంగా జరిగిన సందర్భానుసారమైన సత్యాలు అని చెప్పుటకు నాకు చాలా యిబ్బంది కరంగా ఉంటుంది. ప్రేరేపించబడి వ్రాసిన గ్రంథకర్తను వ్యతిరేఖించుటకు నా మనస్సుకు, నా సాంప్రదాయానికి అవకాశమిచ్చుటకు నేనెవరిని?

ఏమైనప్పటికినీ స్త్రీల నాయకత్వాన్ని గురించిన ఉదాహరణలు బైబిలులో ఉండగా నేనేమి చేయగలను. (పౌలు రచనలలో సయితము, రోమా.16)? దీనిని గూర్చిన ఒక మంచి ఉదాహరణ I కొరి. 11-14 అధ్యాయాలలోని, బహిరంగ ఆరాధనను గూర్చిన పౌలు సంభాషణ. 11:5లో వారి తలల మీద ముసుగు వేసుకొనినచో బహిరంగ సభలలో వారు ప్రార్ధించవచ్చును, ప్రసంగించవచ్చును, అయినప్పటికినీ 14:34-35లో వారు మౌనముగా ఉండవలెనని చెప్పుచున్నాడు. స్త్రీలలో పరిచారకులున్నారు. (రోమా.16:1) మరియు ప్రవక్త్రిలున్నారు (అ.కా21:9). ఈ వ్యత్యాసములే పౌలు సంభాషణలను మొదటి శతాబ్దమునకు సంబంధించినవిగాను, కొరింథి, ఎఫెస్సీ సంఘములకు సంబంధించినవి గాను పరిగణించుటకు నాకు అవకాశము కల్పించినవి. ఈ రెండు సంఘములలోను స్త్రీలకు క్రొత్తగా కలిగిన స్వాతంత్ర్యమును ఉపయోగించుటలో సమస్యలు ఉత్పన్నమైనవి, ఆ సమస్య సంఘము సమాజాన్ని ఎదుర్కొనుటలో సమస్యలు ఎదుర్కొనుటకు కారణమైనది (కొరి. ఆఫ్టర్ పాల్ లెఫ్ట్, రచన బ్రూస్ మింటర్ చూడుము.) వారి స్వేచ్ఛకు హద్దులు నియమించబడాలి, అప్పుడు సువార్త బహు బలముగా ముందుకు సాగుతుంది.

నా కాలము పౌలు కాలానికి భిన్నమైనది. నా దినములలో తర్ఫీదు పొందిన స్త్రీలను, ప్రకటించగలిగిన స్త్రీలను సువార్త పంచుకొనుటకు అంగీకరించకపోయిన యెడల, నడిపించుటకు అంగీకరించకపోయిన యెడల సువార్త, వ్యాప్తి బహు తక్కువగా జరుగును. బహిరంగ ఆరాధన యొక్క అంతిమ గురి ఏమిటి? సువార్తీకరణ, యేసు కొరకు శిష్యులను తయారు చేయుట కాదా? దేవుడు స్త్రీల చేత గౌరవింపబడుచున్నాడా? స్త్రీ నాయకత్వమును బట్టి సంతోషించుచున్నాడా? బైబిలు మొత్తముగా చూచిన యెడల "ఔను" అని జవాబు చెప్పును.

నేను పౌలుకు నమస్కరించాలని కోరుకొనుచున్నాను: నా వేదాంతము ముఖ్యముగా పౌలు వేదాంతమే. ఆధునిక స్త్రీ వాదము వలన ప్రభావితుడను కాను, కదల్చబడను. ఏమైనప్పటికినీ, బానిసత్వమును గూర్చిన విరుద్ధమైన ప్రకటనలు, జాతి సంబంధ సమస్యలు, పుట్టుక, మొదలగు బైబిలు సత్యాలకు తగిన విధంగా స్పందించుటలో సంఘము చాలా మౌనాన్ని వహించుచున్నది. అణచివేత విషయంలో తగిన విధంగా స్పందిచుటలో మౌనము

వహించుచున్నది. క్రీస్తులో దేవుడు బానిసలకు, స్త్రీలకు విడుదల కలుగజేసియున్నాడు.

మరియొక విషయము: ఒక వ్యాఖ్యాన కర్తగా, కొరింథు సంఘము భంగపడిన సంఘమనునది నాకు తెలియును. కారిస్మాటిక్ విశ్వాసుల వరములు గొప్పగా యెంచుకొనబడినవి, డంభమైనవి. దీనిలో స్త్రీలు బంధింపబడిరి. ఎఫెసీ సంఘము అబద్ధపు భోధకుల వలన ప్రభావితం చేయబడింది. వారు స్త్రీలను అలుసుగా తీసుకొని వారిని ఎఫెస్సీ సంఘములోని గృహ సంఘాలలో ప్రసంగీకుల న్యాయాధిపతులుగా వాడుకొనెడివారు. (I తిమో మరియు II తిమోతి).

సి. ఈ అంశమును గూర్చిన ఇతర సమాచారం కొఱకు.

1. 'గోర్డోన్ ఫీ మరియు డోగ్ స్టార్ట్ ప్రచురించిన హవ్ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్' (పే. 61-77)

2. 'గాస్పిల్ అండ్ స్పిరిట్: ఇష్యుస్ ఇన్ న్యూటెస్టమెంట్ హెర్మానుటిక్స్', రచన: గోర్డోన్ ఫీ.

3. 'హర్డ్ సేవింగ్స్ ఆఫ్ ద బైబిలు', రచన : సి.కైసిర్, సీటర్ హెచ్. డేవిడ్స్, ఎఫ్.ఎఫ్. బ్రూస్, మరియు మేన్ ఫ్రెడ్.టి. బ్రాంచ్ (పే. 613-616; 665-667).

☐ **"సంఘము" ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము : సంఘము (ఎక్లీషియా)**

గ్రీకు పదము "ఎక్లీషియా" రెండు పదుముల నుండి వచ్చినది. 'ఔట్ ఆఫ్' (బయటకు) మరియు "కొల్డ్" (పిలువబడుట) గనుక ఈ పదానికి భావము దైవ సంబంధముగా 'బయటకు పిలువబడినవారు' అని సూచించుచున్నది. ఆదిమ సంఘము ఈ పదము లోక సంబంధమైన ఉపయోగము నిమిత్తము తీసుకొనిరి (అ.కా. 19:32, 39, 41) మరియు ఎందుకనగా సెప్టుజింటు దీనిని ఇశ్రాయేలీయుల "సమాజం"నకు ఉపయోగించినది (సంఖ్యా 16:3; 20:4). ఇశ్రాయేలీయులు ఈ పదమును వారి కొరకే దేవుని ప్రజలుగా కొనసాగుచుండుటకు వాడుకొని యున్నారు. వారు నూతన ఇశ్రాయేలు, రోమా. 2:28-29; గల. 6:16; I పే. 2:5, 9; ప్రక. 1:6), ప్రపంచ సంబంధమైన దేవుని ఉద్దేశ్యము యొక్క నెరవేర్పు (ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6; మత్త. 28:18-20; లూకా 24:47; అ.కా. 1:8).

సువార్తలలోను, అపోస్తలుల కార్యములలోను వివిధ రకములైన ఆలోచనలతో ఈ పదము వాడబడింది.

22. సమాజ సంబంధమైన పట్టణ సమావేశము. (అ.కా: 19:32, 39, 41)

23. క్రీస్తులో సార్వత్రిక ప్రజానీకం, మత్త. 16:18; మరియు ఎఫెస్సీ పత్రిక.

24. క్రీస్తు నందు విశ్వాసముంచిన ఒక సమూహము. మత్త. 18:17; అ.కా. 5:11 (ఈ వచనములలో యెరూషలేములోని సంఘము.

25. ఇశ్రాయేలీయులు అందరికీ వాడబడినది, అ.కా. 7:38లో సైఫెను ప్రసంగములో.

26. ఒక ప్రాంతములో నివసించుచున్న దేవుని ప్రజలు, అ.కా. 8:3 (యూదా, పాలస్తీనా)

☐ **"కెంక్రేయ"** ఇది కొరింథీలో ఉన్న ఓడల రేవులలో ఒకటి. ఇది పట్టణానికి తూర్పు ప్రాంతములో ఉన్నది (అ.కా. 18:18).

**16:2. "తగినట్టు ప్రభువు నందు మీరు ఆమెను చేర్చుకొని"** ఇది 'ప్రొసెడెకోమయ్' యొక్క 'ఆవోరిస్ట్ మిడిల్ (డిపోనెంట్) సబ్జెక్టీవ్.' దీని భావము ఈ 'అతిథి'ని దయతో చేర్చుకొనుము.

(ఫిలి. 2:29). పౌలు ఈ స్త్రీని నమ్మాడు మరియు ఆయన తరపున ఆమెను చేర్చుకొని, ఆమెకు సహాయము చేయమని సంఘమును కోరుచున్నాడు.

☐ **"పరిశుద్ధులు"** ఈ పదమునకు భావము "పరిశుద్ధమైన వారు". ఇది కేవలము విశ్వాసుల స్థానమును మాత్రమే గాక వారిదైవ సంబంధమైన జీవితాలను, క్రీస్తులో వారి పరిశుద్ధ స్థితి యొక్క స్వభావము వృద్ధి యగుటను సూచించుచున్నది. ఈ పదము ఫిలి. 4:21లో మినహా ప్రతి పర్యాయము బహువచనముగా వాడబడినది, అయితే ఈ సంధర్భములో సయితము ఒక సమూహము అను భావము వచ్చునట్లు వాడబడింది. క్రైస్తవుడుగా ఉండుటయనగా విశ్వాసించిన ఒక సమాజములో, ఒక కటుంబములో, ఒక శరీరములో భాగముగా ఉండుట. పశ్చిమ ప్రాంతాలలోని కొన్ని ఆధునిక సంఘాలు సమాజమునకు సంబంధించినదను బైబిలు విశ్వాసాన్ని చులకన చేయుచున్నారు. పే.350.

☐ **"ఆమెకు మీ వలన కావలసినది ఏదైన ఉన్న యెడల సహాయము చేయవలెను"** ఇక్కడ రెండు 'సబ్జెంక్టీవ్స్' ఉన్నవి. మొదటిది పరిస్టీమి (ఆవోరిస్ట్ యాక్టివ్), దీని భావము "సహాయము చేయుటకు పూనుకొనుట", రెండవది 'క్రెజో' (ప్రజంట్ యాక్టివ్), దీని భావము "అవసరమైన రీతిలో సహాయపడుట" (II కొరి. 3:1). ఇది ఆయా ప్రాంతాలు తిరుగుతూ సువార్త ప్రకటించే వారికి వస్తు సంబంధమైన సామాగ్రి అవసరమని సూచించుచున్నది. ఇదే ఈ సిఫారసు పత్రానికి కారణమైయున్నది.

☐ **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.కె.జె.వి.** **"అనేకులకు సహాయకురాలైయుండెను"**
**ఎన్.ఆర్.ఎస్.వి.** **"అనేక మందికి ఉపకారియై ఉండెను"**
**టి.ఇ.వి** **"ఆమె తనకు తానే అనేక మందికి మంచి స్నేహితురాలుగా ఉండెను"**
**జె.బి.** **"ఆమె అనేక మందికి సహాయపడెను"**

ఈ పదము, ప్రోయిస్టాటిస్, క్రొత్త నిబంధన గ్రంధములో ఇక్కడ మాత్రమే వాడబడింది. ఇది బహుశా భౌతికమైన లేక ధన సంబంధమైన సహాయమునకై వాడియుండవచ్చును. ఇది ధన సంపన్నులైన ఉపకారులను సూచించుచున్నది. ఫీబే రోమాకు ప్రయాణించుచుండినందునను, (వ.1) ఆమె అనేక మందికి సహాయము చేసియుండినందునను (వ.2). ఆమె విషయంలో చారిత్రాత్మకంగా ఇది సత్యమై యుండవచ్చును.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా): 16: 3-16**

3 క్రీస్తు యేసు నందు నా జతపనివారైన ప్రిస్కిల్లకును, అకులకును నా వందనములు చెప్పుడి. 4వారు నా ప్రాణము
కొరకు తమ ప్రాణమును ఇచ్చుటకైనను తెగించిరి. మరియు వారి ఇంట ఉన్న సంఘమునకును వందనములు
చెప్పుడి; నేను మాత్రము కాదు అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు. 5ఆసియాలో
క్రీస్తుకు ప్రథమ ఫలమై యున్న నా ప్రియుడగు ఎపైనెటుకు వందనములు. 6మీ కొరకు బహుశా ప్రయాస పడిన
మరియకు వందనములు. 7నాకు బంధువులును నా తోడి ఖైదీలునైన అంద్రోనీకును, యూనీయకును వందనములు;
వీరు అపొస్తులలో ప్రసిద్ధికెక్కినవారై, నా కంటే ముందుగా క్రీస్తు నందున్నారు. 8ప్రభువు నందు నాకు ప్రియుడగు
అంప్లీయతునకు వందనములు. 9క్రీస్తు నందు మన జత పనివాడగు ఊర్బామకును, నా ప్రియుడగు స్టాకునకును
వందనములు. 10క్రీస్తు నందు యోగ్యుడైన అపెల్లెకు వందనములు, అరిస్టోబూలు ఇంటి వారికి వందనములు.
11నా బంధువుడగు హెరోదీయోనుకు వందనములు. నార్కిస్సు ఇంటి వారిలో ప్రభువు నందున్న వారికి వందనములు.
12ప్రభువు నందు ప్రయాసపడు త్రుపైనాకును, త్రుఫోసాకును వందనములు. ప్రియురాలగు పెర్సిసునకు
వందనములు; ఆమె ప్రభువు నందు బహుగా ప్రయాస పడెను. 13ప్రభువు నందు ఏర్పరచబడిన రూపునకు
వందనములు; అతని తల్లికి వందనములు; ఆమె నాకును తల్లి. 14అసుంక్రితుకును ప్లెగోనుకును, హెర్మేకును,
పత్రోబకును, హెర్మాకును, వారితో కూడా ఉన్న సహోదరులకును వందనములు. 15పిలోలొగుకును, యూలియాకును,
నేరియకును, అతని సహోదరికిని ఒలుంపాకును వారితో కూడ ఉన్న పరిశుద్ధులందరికిని వందనములు. 16పవిత్రమైన
ముద్దుపెట్టుకొని యొకని కొకడు వందనములు చేయుడి. క్రీస్తు సంఘములన్నియు మీకు వందనములు
చెప్పుచున్నవి.

**16:3 "ప్రిస్కిల్లకును అకులకును"** లూకా ఆమెను "ప్రిస్కిల్ల" అని పిలుచుచాన్నాడు. ఆమె పేరు సహజంగా ఆమె భర్త పేరుకు ముందు ఉంటుంది. ఇది అసహజమైన పద్ధతి (అ.కా. 18:18, 26); (I కొరి. 16:19; II తిమో. 4:19). బహుశా ఈమె రోము దేశపు సంపన్న కుటుంబానికి చెందినదై యుండును, లేక వారిద్దరు అజమాయిషీ కొనసాగించే కుటుంబమై యుండవచ్చును. వీరిద్దరు గుడారాలు తయారు చేయువారు, లేక చర్మపు పని చేయువారు. పౌలు వారిని క్రీస్తుతో "జతపనివారు అని పిలుచుచున్నాడు". బహుశా పౌలు రోమా సంఘము యొక్క బలము, బలహీనతలను వీరి నుండి తెలుసుకొని యుండవచ్చును.

**16:4 "వారి ప్రాణములనిచ్చుటకైనను తెగించిరి"** ఇది ఒక భాషీయము. ఇది "ఉరి తీయువాని గొడ్డలి" అను మాట నుండి వచ్చినది. ఈ మాటకు పౌలు యొక్క భావమేమిటో బైబిలు వివరించలేదు.

☐ **"నేను మాత్రము కాదు, అన్యజనులలోని సంఘముల వారందరు వీరికి కృతజ్ఞులై యున్నారు"** పౌలు వీరి స్నేహమును బట్టియు, ఉత్సాహమును బట్టియు వారికి కృతజ్ఞతలు చెప్పుచున్నాడు. వారి పరిచర్యను అన్య విశ్వాసుల సంఘములన్నిటికి విస్తరింపజేయుచున్నాడు. ఎంతగొప్ప తీర్మానము, ఎంత గొప్ప అభిమానము. ఇది బహుశా వారిని చైతన్య పర్చుటకు లేక అపోల్లోకు తెలియజేయుటకై యుంటుంది. (అ.కా. 18:24-28).

**16:5 "సంఘము"** ఇది ప్రజలను సూచించుచున్నది, "కట్టడము"ను కాదు. ఈ పదమునకు భావము "బయటకు పిలివబడిన వారు". గ్రీకు పాత నిబంధన గ్రంధములోను, సెప్టుజింటు (ఎల్ఎక్స్ఎక్స్) లోని ఈ పదాన్ని "సముదాయము" అని తర్జుమా చేయబడు హెబ్రీ పదము "ఖహల్" గా తర్జుమా చేయుటకు వాడబడింది. ఆది సంఘము తమను తాము పాత నిబంధన గ్రంథమందలి ఇశ్రాయేలీయుల సర్వ సమాజము యొక్క వారసులుగాను, నెరవేర్పుగాను పరిగణించుకొనేవారు గానీ, ఏదో ఒక తెగ నుండి ముక్కలైపోయిన గుంపుగా పరిగణించుకొనేవారు కాదు.

**(16:1లో ఉన్న ప్రత్యేకాంశము చూడుము.)**

☐ **"వారి యింటిలో"** ఆది క్రైస్తవులు గృహములలో కూడుకొనెడివారు. (16:23; అ.కా. 12:12; I కొరి. 16:19; కొలో.

4:15 మరియు ఫిలొ. 2) క్రీ.శ. 3వ శతాబ్దము వరకు ఆలయ నిర్మాణములు కనబడవు.

- ☐ **"ఎపైనెటు"** ఈ పేరుకు భావము "స్తుతించుట"
- ☐ **"ప్రధమ ఫలమైయున్న"** ఇతడు I కొరి.16:15లో చెప్పబడినట్లు స్తెపన్నాహన్ కుటుంబములో ప్రధమ ఫలమై యుండవచ్చును.
- ☐ **"ఆసియా నుండి"** ఇది రోము సామ్రాజ్యములోని, పశ్చిమ ప్రాంతములో అధునాతన టర్కీయై యుండవచ్చును.

**16:6 "మీ కొఱకు బహుగా ప్రయాసపడిన మరియకు వందనములు".** ఈ వ్యక్తి గురించి మనకు ఏ విధమైన సమాచారము లేదు. ఈమె రోమా సంఘము నుండి మిషనరీ కావచ్చును. చాలా మంచి గొప్పవ్యక్తులు, దైవభక్తి గలిగిన విశ్వాసులను గూర్చి మనకు తెలియదు కానీ, దేవునికి బాగుగా తెలియును.

**16:7 "నా తోడి ఖైదీలు"** ఆధునిక కాలానికి సంబంధించిన పండితులకు ఈ చెఱసాలవాసాన్ని గూర్చిన స్పష్టత లేదు. పౌలు తన విశ్వాసాన్ని గురించి చాలా శ్రమలు అనుభవించాడు. (II కొరి. 4:8-11; 6:4-10; 11:25-28). పౌలు పిలిప్పీలోను, కైసరు, రోము పట్టణాలలో బహుశా ఇంకా ఇతర పట్టణాలలో కూడా బంధీగా చెరసాలలో ఉండియుండవచ్చును. (ఎఫెసీ పట్టణము, I కొరి. 15:32; II కొరి. 1:8).

- ☐ **"యూనీయు"** ఇది స్త్రీయై యుండవచ్చును, పురుషుడై యుండవచ్చును, స్వర గుర్తులను బట్టి నిర్ధారించవలసియుండును. వివిధ గ్రీకు ప్రతులలో వివిధ రకములుగా ఉన్నది, ఎమ్ఎస్ఎస్, ఎ, బి,సి, డి, ఇ, ఎఫ్, జి మరియు పి లలో ఐయూనీయ అని వ్రాయబడి యున్నది. కానీ స్వర గుర్తులు లేవు. స్వర గుర్తులతో కూడి ఉన్న స్త్రీ నామ రూపము ఎమ్.ఎస్.ఎస్. బి$^2$, డి$^2$ మరియు 0150లోను కనిపించును. ప్రాచీన పప్పీరస్ ప్రతి పి$^{46}$ మరియు కొన్ని వల్గేట్, మరియు కొన్ని కాప్టిక్ తర్జుమాలు అదేవిధముగా జెరోమ్ ఉపయోగించిన గ్రీకు ప్రతితో సయితము 'ఐయొలియన్' అని వ్రాయబడి యున్నది, ఇది స్త్రీ లింగమునకు సంబంధించినది. కొంత మంది వేదాంత పండితులు ఇది శాస్త్రుల వలన జరిగిన పొరపాటు అని తలంచుచున్నారు. 16:15లో ఈ స్త్రీ లింగమునకు సంబంధించిన పేరు కనిపించును. వ. 7లో ప్రస్తావించబడిన ఇద్దరు వ్యక్తులు (1) పౌలుతో కూడ చెరసాలలో వేయబడిన యూద విశ్వాసులు (2) ఒక సహోదరి, ఆమె యొక్క సహోదరుడు లేక (3) భార్యాభర్తలు యై యుండవచ్చును. ఇది స్త్రీ లింగమై యుండిన యెడల, ఈ వాక్యము "అపొస్తలులు" "12 మంది శిష్యుల కంటే ఎక్కువైన వారు" అను ఉద్దేశ్యముతో వాడబడిన యెడల ఆమె స్త్రీ అపోస్తలుడై యుండవచ్చును.

  మరియొక ఆశక్తికరమైన విషయమేమనగా రోమా సాహిత్యములో గానీ, శాసనములో గానీ "Junias" (యూనీయ) అను ఉచ్ఛరణ కన్పించదు, గానీ "Junia" (యూనీయ) అనునది సాధారణంగా కనబడు పేరు. ఇది రోమా దేశపు కుటుంబ నామధేయం. స్త్రీల పరిచర్యను గురించిన ఇతర సమాచారము కొరకు, లిన్డ్ ఎల్. బెల్లి విల్లి వ్రాసిన "వుమన్ లీడర్స్ అండ్ ద చర్చ్, పే.188లో ఫుట్‌నోట్ 42 చూడుము.

- ☐ **ఎన్.ఎ.ఎస్.బి. "అపోస్తలులలో ఉన్నతమైన వారు"**

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి.** | **"అపోస్తలులలో ఉన్నతమైన వారు"** |
| **ఎన్.కె.జె.వి.** | **"అపోస్తలులలో గుర్తింపబడిన వారు"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"వారు అపోస్తలులలో ముఖ్యమైన వారు"** |
| **టి.ఇ.వి.** | **"అపోస్తలులలో వారు పేరొందిన వారు"** |
| **జె.బి.** | **"ముఖ్యత్వము పొందిన ఆ అపోస్తలులు"** |

ఇది 12 మంది అపోస్తలులను సూచించ వచ్చును, అలాగైన యెడల ఈ ఇద్దరూ వారికి బాగుగా తెలిసియుండ వచ్చును, లేక సువార్తికులలో అనేక మంది "అపోస్తలులుగా" పిలువబడి యుండ వచ్చును. (అ.కా.14:4, 14, 18:5; I కొరి. 4:9; గల. 1:19; ఫిలి. 2:25; I థెస్స. 2:6). ఎఫె. 4:11లో వలె ఈ సంధర్భములో విశాల దృక్పధముతో వాడబడినదని సూచించుచున్నది. కానీ 'డెఫినెట్ ఆర్టికల్' 12 మందిని సూచించుచున్నది.

**ప్రత్యేకాంశము చూడుము. పంపబడుట (అపోస్తల్లో) 1:1**

- ☐ **"నా కంటే ముందుగా క్రీస్తునందున్న వారు"** పౌలు దమస్కు అనుభవము పొందక ముందే వారు రక్షించబడి, క్రీస్తు పరిచర్యలో కొనసాగించుచుండిరను విషయము స్పష్టముగా తెలియుచున్నది.

16:8-16. ఈ భాగములో వున్న వ్యక్తులను గూర్చి వేదాంత పండితులకు తెలియదు. వారు దేవునిని, పౌలును ప్రేమించారు, కానీ వారిని గూర్చి గానీ, వారి పరిచర్యను గురించి గానీ క్రొత్త నిబంధన గ్రంధములో వ్రాయబడలేదు. ఇక్కడ గుర్తించవలసిన విషయమేమిటనగా సాధారణ బానిసల పేర్లు, యూదా సంపన్నుల పేర్లు మరియు అన్యుల సంపన్నుల పేర్లు మిశ్రమమై యున్నవి. వీరిలో స్త్రీలు, పురుషులు కూడా ఉన్నారు. అక్కడ సంపన్నులైన స్వతంత్రులు మరియు సంచార సువార్తికుల ఉన్నారు. పర్షియా దేశము నుండి వచ్చిన విదేశీయులు కూడా ఉన్నారు. యేసు క్రీస్తు సంఘములో భేదములన్నియు తొలగిపోయినవి. (3:22; 10:12; యోవేలు 2:28-32 (అ.కా. 2:14-21) I కొరి.

12:11; గల.3:28; కొల. 3:11).

**16:8 "అంప్లీయతు"** ఈ పేరు, ప్రిస్కిల్ల, యూనీయ వలె అందరికీ తెలిసిన రోమా దేశపు కుటుంబ నామము".

- **"ప్రభువునందు నాకు ప్రియుడగు" "ప్రియుడు"** అను పదము తండ్రియైన దేవుని వలన కుమారుడైన యేసుకు మత్త. 3:17 మరియు 17:5లో వాడబడింది. ఇది యెషయాలోని శ్రమా సేవకుని గీతము నుండి సంగ్రహించిన పేరుయై యుండవచ్చును (మత్త. 12:18; యెష 42:1 ఉదహరించెను). ఏది ఏమైనప్పటికీ పౌలు విశ్వాసులను గురించి చెప్పుటకు వాడెను. (1:7; 16:8, 9; I కొరి. 4:14, 17; 15:58; ఎఫె. 6:21: ఫిలి 2:12; కొల. 4: 7,9, 14; I తిమో. 6:2; ఫిలోమోను వ. 16).

**16:9 "ఉర్బాను"** ఈ పేరుకు భావము "పట్టణమందు నివసించువాడు", లేక "పట్టణమందు పుట్టినవాడు".

- **"క్రీస్తులో ఈ అధ్యాయమంతటిలో "ప్రభువునందు"** అను వాక్యముతో కూడ మరలా మరలా వాడబడింది. ఈ క్రైస్తవ పని వారలందరూ ఒకే కుటుంబములోనూ ఒకే రక్షకునిలోని భాగస్తులై యున్నారు.
- **"స్టాకు"** ఇది అసాధారణంగా అగుపడు పేరు దీని భావము "దున్నుట", "వ్యవసాయము చేయుట" (ధాన్యము కొరకు) పురావస్తు పరిశోధకులు ఈ పేరు కైసరు కుటుంబమునకు సంబంధించనదైనట్టు కనుగొనిరి.

**16:10 "క్రీస్తు నందు యోగ్యుడు"** ఆయా భాషలలో వాడబడే ఈ వాక్యము శ్రమలు కలిగినప్పటికినీ విశ్వాసమును కాపాడుకొనుటను సూచించుచున్నది. 2:18లో ఉన్న ప్రత్యేకాంశమును చూడుము.

- **"ఇంటి వారికి వందనములు"** కొంతమంది పండితులు ఇది అరిస్టోబూలు ఇంటిలో పనిచేయు సేవకులను సూచించుచున్నది, అతని కుటుంబం వారిని సూచించుట లేదు అని అభిప్రాయ పడుచున్నారు. 11వ వచనం విషయంలో కూడా ఇదే జరిగినది, "నార్కిస్సు ఇంటి వారికి"
- **"అరిస్టోబూలుకు"** కొంతమంది పండితులు (లైట్‌ఫూట్), ఇతడు మొదటి హేరోదు అగ్రిప్ప కు సహోదరుడని తలంచుచున్నారు (అ.కా. 12వ అధ్యాయములో అపోస్తలుడైన యాకోబును చంపినవాడు). ఒకవేళ ఆలాగు జరిగియుండిన యెడల సువార్త ఈ సంపన్నమైన యిదూమయుని కుటుంబాన్ని ఏ విధముగా కదిలించగలిగినది.

**16:11 "హేరోదియోను"** ఇతడు హేరోదు ఇంటిలో ఒక బానిస యై యుండవచ్చును. "నార్కిస్సు ఇంటి వారికి" ఇది బహుశా అందరికీ సుపరిచితుడైన క్లౌదియ చక్రవర్తి యొక్క బానిసయై యుండవచ్చును. ఒకవేళ ఆలాగున జరిగియుండిన యెడల రోమా సంపన్న కుటుంబాన్ని సువార్త ఏ విధంగా కదిలించినదో తెలుపుచున్నది.

**16:12 "త్రుఫైనా".** దీని భావము "రుచియైన".

- **"త్రుఫెనా"** దీని భావము 'బలహీనమైన' బహుశా వీరిద్దరు సహోదరిలై యుండవచ్చును, లేక కవలలై యుండవచ్చును.
- **"బహుగా ప్రయాసపడెను"** ఈ పదము పనిని గూర్చి, పని "చాలా వరకు తరిగిపోయింది" అని చెప్పుటకు ఉపయోగించబడింది.
- **"పెర్సిస్సు"** దీని భావము పర్షియా దేశమునకు చెందినది.

**16:13 "రూఫు"** దీని భావము "ఎఱ్ఱని" లేక "రోమా దేశములోని ప్రధాన మత గురువు కార్యాలయము" రూఫు రోమా పట్టణములో అందరికీ పరిచయస్తుడై యుండవచ్చును. (మార్కు 15:21). రూఫు అను వాడు ఇతడో కాదో అనునది అనిశ్చయము కానీ అవకాశము కలదు.

- **ఎన్.ఎ.ఎస్.బి.** **"ప్రభువునందు శ్రేష్ఠమైన వ్యక్తి"**

**ఎన్.కె.జె.వి, ఎన్.ఆర్.ఎస్.వి.** **"ప్రభువు నందు ఏర్పరచడిన"**
**టి.ఇ.వి.** **"ప్రభువు పనిలో గుర్తింపు పొందిన పనివాడు"**
**జె.బి.** **"ప్రభువు నందు ఎన్నుకొనబడిన సేవకుడు"**

దీని భావము "ఎన్నిక చేయబడిన వ్యక్తి". ఇక్కడ ఈ పదము దేవుని పిలుపునకు మాత్రమే గాక, జీవిత విధానము అను పరిచర్యకు కూడా సంబంధించినది. అతని తల్లి కూడా పౌలును ఎంతో ఆప్యాయతతో గమనించేది.

**16:14 "హెర్మా"** ఇది అదృష్ట దేవత యొక్క పేరు. ఇది గ్రీకు - రోమా ప్రపంచములో మొదటి శతాబ్దములో సాధారణ బానిసలకు ఇచ్చు పేరు.

**16:15 "పరిశుద్ధులందరు"** 1:7లో ఉన్న ప్రత్యేకాంశము "పరిశుద్ధులు" చూడుము.

**16:16 "పవిత్రమైన ముద్దు"** ఎవరు ఎవరిని, ఎక్కడ, ఎప్పుడు ముద్దుపెట్టుకొనిరి అను ప్రాధమిక ఆధారమేమియు లేదు. సునగోగులలో ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేయు సంధర్భములో స్త్రీలకు స్త్రీలు, పురుషులకు పురుషులు బుగ్గపై ముద్దుపెట్టుకొను ఆచారము కొనసాగుచూ ఉండినది. (I కొరి. 16:20; II కొరి. 13:12; I థెస్స. 5:26; I పే.5:14). ఈ విధంగా శుభాకాంక్షలు తెలియజేయు పద్ధతి సంఘములో సమస్యాత్మకంగా మారినది. అవిశ్వాసుల

వలన పొరపాటుగా అర్థము చేసుకొనబడినది, గనుక నిలిపి వేయబడినది.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా పాఠ్యభాగం. 16:17-20.**

17. సహోదరులారా, మీరు నేర్చుకొనిన బోధకు వ్యతిరేఖముగా భేదములను ఆటంకములను కలుగజేయు వారిని కనిపెట్టియుండునని మిమ్మును బతిమాలుకొనుచున్నాను. వారిలో నుండి తొలగిపోవుడి. 18. అట్టి వారు మన ప్రభువైన క్రీస్తుకు కాక తమ కడుపునకే దాసులు; వారు ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చుదురు. 19. మీ విధేయత అందరికిని ప్రచురమైనది గనుక మిమ్మును గూర్చి సంతోషించుచున్నాను. మీరు మేలు విషయమై జ్ఞానులను, కీడు విషయమై నిష్కపటులునై యుండవలెనని కోరుచున్నాను. 20. సమాధాన కర్తయగు దేవుడు సాతానును మీ కాళ్ళ క్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును.

16:17 అకస్మాత్తుగా ఈ హెచ్చరిక సందర్భములో ప్రవేశించినట్లు కనబడుచున్నది. అబద్దపు బోధకులు ఏమి చేయుచుంటిరో ఆ కార్యములు 17-18 వచనాలలో ప్రస్తావించబడినవి.

1. వారు భేదములను కలుగజేసిరి.
2. విశ్వాసుల జీవితాలలో ఆటంకములను కలుగజేసిరి.
3. సంఘము బోధించుచున్న బోధకు వ్యతిరేఖముగా బోధించిరి.
4. కడుపు నింపుకొనుటకు మాత్రమే ప్రయాసపడిరి.
5. ఇంపైన మాటల వలనను ఇచ్చకముల వలనను నిష్కపటుల మనస్సులను మోసపుచ్చిరి.

ఈ పట్టిక 14:1-15:13లోని బలహీనమైన, బలమైన విశ్వాసులకు సంబంధించినది కాదు.

☐ **"వారి నుండి తొలగిపోవుడి"** ఇది ఒక 'ప్రజంట్ యాక్టివ్ ఇంపెరటీవ్'. ఇది మరలా మరలా సంభవించు అంశము (గల. 1:8-9; II థెస్స.3:6, 14; II యోహాను 10).

**16:18**

| | |
|---|---|
| **ఎన్.ఎ.ఎస్.బి, ఎన్.ఆర్.ఎస్.వి.** | |
| **టి.ఇ.వి.** | **"తమ సొంత కడుపు కొరకు"** |
| **ఎన్.కె.జె.వి.** | **"తమ సొంత కడుపు కొరకు"** |
| **ఎన్.జె.బి.** | **"వారు తమ ఆశ తీర్చుకొనుటకు"** |

దీని అసలు భావము "కడుపులు" (ఫిలి. 3:19, తీతు 1:12). అబద్దపు బోధకులు సమస్తమును ప్రాథమిక కోరికలను తీర్చుకొనుటకు మార్చివేసిరి.

☐ **"వారి ఇంపైన ఇచ్చకపు మాటల వలన"** అబద్దపు బోధకులు సహజంగా ఆకర్షణీయంగాను, యాంత్రికమైన స్వభావము కలిగి యుంటారు (కొల. 2:4). వారు చెప్పు మాటల విషయంలో తార్కికంగా ఆలోచిస్తారు. జాగ్రత్త కలిగి యుండుము! అబద్ధ బోధకులను గుర్తించుటకు అనుకూలమగు కొన్ని బైబిలు వచనాలు. ద్వితీ. 13:1-5; 18:22; మత్త. 7; ఫిలి. 3:2-3; 18-19; I యోహాను 4:1-6.

☐ **"నిష్కపటుల మనస్సులను మోస పుచ్చుదురు"** ఇది ఒక 'ప్రజంట్ యాక్టివ్ ఇండికేటివ్.' ఇది కొనసాగుచూ ఉండిన మోసము. ఇది చూపుకు క్రొత్తదిగా ఉన్నది, లేక సాధువులుగా ఉండు విశ్వాసులు మోసపోవుదురు. (పాపము చేయుట అలవాటు లేనివారు).

**16:19 "మీ విధేయతను గూర్చిన సమాచారము అందరికీ ప్రచురితమైనది".** ఇది 1:8ను ఉదహరించుచున్నది. ఇది పౌలు యొక్క అతిశయోక్తులలో ఒకటి.

☐ **"మీరు ...... మేలు విషయమై జ్ఞానులును, కీడు విషయమై నిష్కపటులునై యుండుడి".** ఇది యేసుక్రీస్తు బోధలను జ్ఞాపకము చేయుచున్నది. (మత్త. 10:6; లూకా. 10:3)

**16:20 "సమాధానకర్తయైన దేవుడు"** ఇది ఒక అతిశయమైన దేవుని పేరు (15:33; II కొరి. 13:16; ఫిలి. 4:9; I థెస్స. 5:23 మరియు హెబ్రీ 13:20).

☐ **"సాతానును కాళ్ళ క్రింద శీఘ్రముగా చితుక త్రొక్కించును".** ఇది 3:15కు ఒక ఉదాహరణ. మెస్సయ్యతో కూడ విశ్వాసుల సహవాసము విజయాన్ని కూడ ఇచ్చింది (I యోహాను 5:18-20). ఇది భక్తితో కూడిన ఒక వాగ్దానము మరియు భాద్యత. ఈ సందర్భములో సాతాను, సంఘము దాని గొప్ప భాద్యతను మరిచిపోవుటకు కారణమైన అబద్ద బోధకులు కల్పించిన విభేదములను, తత్తరపాటును సంక్షిప్తపర్చుచున్నాడు. అబద్దబోధకుల వెనుక సాతాను క్రియలున్నవి! అయినప్పటికినీ సువార్త, దానిని హత్తుకొని జీవించువారి కొరకు చీకటిని, పాపమును చెదరగొట్టింది. దీనిని గూర్చిన ఒక మంచి పాఠము క్లింటన్ ఇ. ఆర్నాల్డ్ వ్రాసిన "త్రీ క్రూషియల్ క్వచ్చన్స్ అబౌట్ స్పిరిచువల్ వార్ఫేర్".

**ప్రత్యేకాంశము: వ్యక్తిగత దుష్టత్వము.**

వివిధ కారణాలను బట్టి ఇది చాలా సమస్యాత్మకమైన విషయము.

1. పాత నిబంధన గ్రంథము మంచికి ప్రధాన శత్రువు ఎవరు అనునది బయలుపర్చలేదు గానీ, దానికి బదులుగా మానవునికి రక్షణ అనుగ్రహించిన యెహోవా సేవకుని అనుగ్రహించింది, మరియు మానవాళి యొక్క అవినీతి విషయమై నింద మోపింది.

2. దేవుని ప్రధాన శత్రువును గురించిన తలంపు పర్షియా మత ప్రభావము (జొరాష్ట్రియన్ మతము) వలన చీకటి కాలములోని రచనలలో (నాన్-కెనానికల్) అభివృద్ధియై యున్నది. ఇది దానికి బదులుగా యూదా భోధలలో మరి ఎక్కువగా ప్రభావితం చేయబడింది.

3. పాత నిబంధన తలంపులు ఆశ్చర్యకరముగా క్రొత్త నిబంధనలో శుద్ధమైనవిగా వృద్ధి చేయబడిన విషయాలు అయినప్పటికినీ శ్రేష్ఠమైనది.

ఒక వ్యక్తి బైబిలు వేదాంతము ప్రకారము (బైబిలులోని పుస్తకం, గ్రంధకర్త, రచనా విధానం చదివి, విషయాలను వేర్వేరుగా పట్టిక రూపములో పెట్టి) పాపమును గూర్చి చదువనారంభించిన యెడల, పాపమును గురించిన వివిధ ఆలోచనలు బహిర్గతమౌను.

ఎవడైనను అప్రమాణిక గ్రంధముల ఆధారంగా గానీ, ఇతర మతాల గ్రంధాల ఆధారంగా గానీ, లేక పశ్చిమ దేశాల మతాల ఆధారంగా గానీ దుష్టత్వము చేయ ప్రయత్నించిన యెడల క్రొత్త నిబంధనలో ఆయా తలంపులను గురించిన వృద్ధి పర్షియనుల ద్వైత్య సిద్ధాంతము మరియు గ్రీకు - రోమా మతముల ఆత్మల శాస్త్రములోను చూడగలము.

ఎవడైనను, ముందుగానే దైవాధికారము కలిగిన లేఖనాలకు లోబడుటకు నిశ్చయించుకొనిన యెడల క్రొత్త నిబంధనలోని వృద్ధిని కొనసాగుచూ ఉన్న ప్రత్యక్షీకరణగా చూడవలెను. బైబిలు అంశములను వివరించుచున్నప్పుడు యూదుల పారంపర్యాచార కథలు, పశ్చిమ దేశాల సాహిత్యం ఆధారం చేసుకొనకుండా చూచుకొనవలెను, (డాంటే, మిల్టన్). ఈ విషయాన్ని గూర్చిన ప్రత్యక్షతలో ఏదో మర్మము దాగియున్నది. దేవుడు దుష్టత్వము యొక్క రూపములన్నియు, దాని పుట్టుక, దాని ఉద్దేశ్యము బయలుపర్చవలెనని కోరుకొనలేదు గానీ దాని అపజయాన్ని బయలుపర్చవలెనని కోరుకొన్నాడు.

పాత నిబంధన గ్రంధములో సాతాను లేక పిర్యాదిని ఈ క్రింది మూడు గుంపులకు సంబంధించనిదిగా దృష్టించబడింది.

1. మానవ ఫిర్యాదిలు (1 సమూ. 29:4; II సమూ. 19:22. I రా.11:14, 23, 25; కీర్త. 109:6)

2. దూతల ఫిర్యాదిలు (సంఖ్యా. 22:22-23; జెక. 3:1)

3. సాతాను ఫిర్యాదిలు (1దిన. 21:1; I రా॥ 22:21; జెక. 13:2).

తరువాత కాలములో, చీకటి కాలమనుబడిన కాలములో మాత్రమే ఆది. 3లోని సర్పమును సాతానుగా గుర్తించుట జరిగింది. (జ్ఞాన గ్రంధము. 2:23-24; II హనోకు. 31:3) మరియు దాని తరువాత కాలములో కూడా యూదా మత భోదకులు దీనిని అంగీకరించలేదు. (సోట్ 98బి మరియు సనహే. 29ఎ). ఆది. 6లోని దేవుని కుమారులు Iహనోకు.54:6లో దేవదూతలుగా పరిగణింపబడిరి. నేను దీనిని ప్రస్తావించేది, దాని వేదాంత పరమైన నిరూపణకు కాదు, అది ఏ విధంగా వృద్ధి చెందుతూ వచ్చినదో తెలియజేయుటకు మాత్రము. క్రొత్త నిబంధన గ్రంధములో పాత నిబంధన గ్రంధములోని కార్యములన్నియు (II కొరి. 11:3; ప్రక. 12:9) దేవదూతలకు దుష్ట స్వభావము (సాతాను) ఆపాదించబడినది.

పాత నిబంధన గ్రంధము నుండి దుష్టత్వముకు బదులుగా ఉన్న సాతాను పుట్టుకను గురించి తెలుసుకొనుట చాలా కష్టము. దీనికి ఒక కారణము ఇశ్రాయేలీయుల ఏక దేవతా భావము. (I రా. 22:20-22; ప్రస. 7:14; యెష. 45:7; ఆమో. 3:6). యెహోవా గొప్పతనమును, రాజ గురుత్వమును ప్రదర్శించుటకు, సమస్త దైవత్వము ఆయనకే ఆరోపింపబడినది. (యెష. 43:11; 44:6, 8, 24; 45:5-6, 14, 18, 21, 22)

అందుబాటులో ఉన్న సమాచారమునకు ఆధారము (1) దేవుని కుమారులలో ఒకడుగా సాతాను, యోబు. 1,2 (అనగా దూతలు) లేక సాతాను గర్వమును ఉదహరించుటకు యెష. 14, యెహే. 28లో గర్వాందులైన బబులోను, తూర్పు రాజులను ఉదహరించుటలో చూడగలము. (I తిమో. 3:6). ఈ విషయాన్ని గురించి నాకు మిశ్రమ ఆలోచన ఉన్నది. యెహేజ్కేలు ఏదేను తోట ఉదాహరణలను తూరు రాజును సాతానుగా చూపించుట మాత్రమే గాక (యెహే. 28:12-16), ఐగుప్తు రాజును మంచి చెడులను గురించిన జ్ఞానము కలిగిన చెట్టుగా చూపుటకు ఉదహరించాడు (యెహే. 31). అయినప్పటికినీ యెష.14, ముఖ్యముగా 12-14 వచనాలు గర్వము వలననైన దేవదూతల తిరుగుబాటును గురించి వివరించుచుండినట్లు కనబడుచున్నది. ఒకవేళ దేవుడు సాతాను యొక్క స్వభావాన్ని దాని పుట్టుకను వివరించాలని కోరుకొనిన యెడల ఇది ఒక మంచి మార్గము, మంచి ప్రదేశము. స్వల్పమైన, వివాదాస్పదమైన వివిధ వాజ్మాలాలు, రచయితలు, గ్రంధములు, మరియు వారి రచనా విధానాలు ఒక దానితో ఒకటి కలిపి దైవ సంబంధమైన చిక్కు లేక కలవరపర్చే సమస్యగా పరిగణించుచున్న వేదాంత ధోరణి నుండి మనలను మనము కాచుకొనవలెను.

ఆల్ఫ్రెడ్ ఈడర్‌షీమ్ (ద లైఫ్ అండ్ టైమ్స్ ఆఫ్ జీసస్ ద మెస్సీయ్యా, సంపుటి 2, అనుబంధము XIII పే. 748-763)

మరియు XVI(పే 770-776) యూదా భోధకుల భోధనలు పర్షియా ద్వైత్వ సిద్ధాంతాల వలనను, దయ్యముల గురించిన నిరాధారమైన ఆలోచనల వలనను ప్రభావితం చేయబడియున్నారు. ఈ విషయంలో యూదా భోధకులు సత్యమునకు సరియైన ఆధారము కాదు. యేసు విప్లవాత్మకంగా సునగోను భోధలకు దూరముగా ఉన్నాడు. యూదా భోధకుల దేవదూతలను గూర్చిన ఆలోచన, మోషే ధర్మ శాస్త్రము ఇచ్చుట పట్ల వారి వ్యతిరేఖత దేవునికి, మానవునికి దూత ప్రధాన శత్రువు అను తలంపు వచ్చి యుండెనేమో అని నా అభిప్రాయము. ఐరేనియన్ ద్వైత్వ సిద్ధాంత సంబంధమైన ఇద్దరు ఉన్నతమైన దేవుళ్ళు (జొరాష్ట్రియన్), అకిమాన్ మరియు ఒర్మాజా, మంచి మరియు చెడు , అను ద్వైత్వ సిద్ధాంతము యూదా ద్వైత్వ సిద్ధాంతమైన యెహోవా మరియు సాతానుగా వృద్ధి చెందింది.

నిశ్చయముగా క్రొత్త నిబంధన గ్రంథములో దుష్టత్వమును గూర్చిన, వృద్ధి చెందుచున్న ప్రత్యక్షత యనునది ఉన్నది గానీ యూదా భోదకులు భోదించినంత మేరకు లేదు. దీనికి ఒక మంచి ఉదాహరణ పరలోకములో యుద్ధము. సాతాను పతనము తార్కికముగా అవసరము, కానీ నిర్దిష్టత లేదు. ఇవ్వబడిన సమాచారము సయితము ప్రవచనా గ్రంథాల రచనా విధానములో ముసుగు వేయబడి ఉన్నది. (ప్రక.12:4, 7, 12-13). సాతాను ఓడిపోయినప్పటికినీ, భూమి మీదకు నెట్టివేయబడినప్పటికినీ, యెహోవా, సేవకునిగా పని చేయుచునే యున్నాడు. (మత్త. 4:1; లూకా 22:31, 32; I కొరి. 5:5; I తిమో. 1:20))

ఈ విషయంలో మన పరిశోధనా యిచ్చుకు కొంచెం కళ్ళెం వేయాలి. ఇక్కడ శోధన, దుష్టత్వముల ద్వారా కలుగు వ్యక్తిగత ఉద్రేకం ఉన్నది, అయితే ఇప్పటికినీ ఒకే ఒక్క దేవుడున్నాడు. మానవుడు అప్పటికినీ తన కోరికల విషయంలోను, జవాబు దారీయై యున్నాడు. త్రియేక దేవుని ద్వారానే విజయము కలుగుతుంది, ఆయన ద్వారానే నిలుస్తుంది. దుష్టత్వము జయించబడింది, అది తుడిచిపెట్టబడబోవుచున్నది.

□ **"మన ప్రభువైన యేసుక్రీస్తు కృప మీకు తోడై యుండును గాక"**. ఇది పౌలు యొక్క సాధారణ ముగింపు. (I కొరి. 16:23; II కొరి.13:14; గల. 6:18; ఫిలి. 4:23; కొల. 4:18; I థెస్స. 5:28; IIథెస్స. 3:18; మరియు ప్రక. 22:11). ఇది బహుశా తానే స్వయంగా వ్రాసి యుండవచ్చును. ఇది పౌలు తన పత్రికలను పరిశీలన చేసుకొను విధానము. (II థెస్స. 3:17; I కొరి. 16:21; కొల. 4:18).

**ఎన్.ఎ.ఎస్.బి (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం: 16:21**

16:21. నా జతపనివాడగు తిమోతి, నా బంధువులగు లూకియ, యాసోను, సోసిపత్రు అనువారును మీకు వందనములు చెప్పుచున్నారు.

16:21-23. ఈ వచనాలు ముగింపు పలుకులు. కొరింథీలోని పౌలు జత పనివారు శుభములు పంపుచున్నారు.

16:21. లూకియ. (1) ఇది బహుశా (వైధ్యుడైన లూకా (కొల. 4:14), ఉన్నత విధ్యను అభ్యసించిన ఒక వ్యక్తికి వాడే పదము యై యుండవచ్చును. (2) కురేనీయుడైన లూకియ (అ.కా. 13:1) లేక (3) తెలియబడని క్రైస్తవుడై యుండవచ్చును.

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం 16:22.**

22 ఈ పత్రిక వ్రాసిన తెర్తియు అను నేను ప్రభువు నందు వందనముల తెలియజేయుచున్నాను.

**16:22, "నేను, ఈ** పత్రిక వ్రాసిన తెర్తియు" ఈ పత్రిక వ్రాయుటకు పౌలు ఒక శాస్త్రుని (అమనుయన్సిస్) (రచయితను) ఉపయోగించుకొని యున్నాడు. (I కొరి. 16:21; గల. 6:11; కొల. 4:18; II థెస్స. 3:17) బహుశా పౌలు చూపు మందగించి యుండవచ్చును. పప్పీరస్ లేక చర్మము కాగితాలపై చిన్న అక్షరములు వ్రాయుట, వరసల మధ్యలో అవసరమైనంత ఖాళీ యిచ్చుట కష్టమై యుండియుండవచ్చును. (గల. 6:18)

**ఎన్.ఎ.ఎస్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం. 16:23-24.**

23 నాకును, యావత్సంఘమునకును ఆధిక్యమిచ్చు గాయియు మీకు వందనము చెప్పుచున్నాడు. ఈ పట్టణపు ఖజానా దారుడగు ఎరస్తుకు సహోదరుడగు క్వర్తును మీకు వందనములు చెప్పుచున్నాడు. 24 మన ప్రభువైన యేసు క్రీస్తు కృప మీకు తోడైయుండును గాక.

**6:23 "గాయి"** (1) ఇతడు అ.కా.18:7లో ప్రస్తావించబడిన తీతియు యూస్తు గానీ (2) దెర్బేవాడైన గాయి గానీ (అ.కా. 19:29; 20:4; I కొరి. 1:14) లేక (3)III యోహాను వ.1లో చెప్పబడిన గాయి యై యుండవచ్చును.

□ **"యావత్సంఘమునకు ఆతిధ్యమిచ్చుచున్నాడు"** సంఘములో ఈ విధమైన ఆతిధ్యము అవసరము. కొంత మంది విశ్వాసులు వారికి కలిగిన వనరులతో ఇతర ప్రాంతములలో, నిరూపించుచున్న ప్రాంతములోను సువార్త కొరకైన ప్రయాణపు ఖర్చులను భరించుదురు. కొంత మంది, ఇతని వలె ఆరాధన నిమిత్తము కూడుకొనుటకు విశ్వాసులకు తన యింటిని ఇచ్చుదురు. గత 100 సం॥ల నుండి గృహ ఆరాధనలు సాధారణమైనవి. ప్రత్యేకాంశము : సంఘము 16:1లో చూడుము.

□ **"ఎరస్తును, పట్టణ ఖజానా దారుడు"** అ.కా. 19:22; II తిమో. 4:20లో కూడా ఇతనిని గూర్చి ప్రస్తావించబడింది.

ఇతను పౌలుతో కూడా ఆయా ప్రాంతాలకు తిరిగి పరిచర్యచేసేవాడు.

☐ **"క్వర్తు"** ఇది లాటిను పేరు. దీని భావము "4వ". ఇతడు బహుశా తెర్తియు సహోదరుడై యుండవచ్చును. లాటీను భాషలో తెర్తియు అను మాటకు "3వ" అని భావము. (వ.22)

16:24. ఈ వచనము ప్రాచీన గ్రీకు ప్రతులైన పి[46, 61] -- ఎ, బి, సి మరియు 0150లలో లేదు. కొన్ని గ్రీకు ప్రతులలో ఇది 16:23కు తరువాతను మరికొన్నింటిలో ఇది 16:27కు తరువాతను చూడగలము. ఇది పౌలు వ్రాసాడనుటకు స్పష్టమైన ఆధారము లేదు. కొన్ని తర్జుమాలలో, ఎన్.ఎ.ఎస్.బి., ఎన్.ఆర్.ఎస్,వి. టి.ఇ.వి. మరియు ఎన్.జె.బి.లలో ఈ వచనం లేదు. యు.బి.ఎస్[4] ఈ విధముగా విడిపెట్టుటను 'ఎ' తరగతికి (నిశ్చయంగా అవసరం) చెందినదిగా పరిగణించింది. ఈ పత్రికకు ఇది నిర్ణయింపబడిన, ముగింపు మరియు వివిధ గ్రీకు ప్రతులలో వ.14, 15 మరియు 16లలో ముగింపులో ఉన్న ధ్యానమును గూర్చిన ఉద్రిక్తతకు సంబంధించినది.

**ఎన్.ఎ.ఎన్.బి. (ప్రస్తుత తర్జుమా) పాఠ్యభాగం: 16:25-27**

25-27 సమస్తమైన అన్యజనులు విశ్వాసమునకు విధేయులగునట్లు, అనాది నుండి రహస్యముగా ఉంచబడి యిప్పుడు ప్రత్యక్షపర్చబడిన మర్మము, నిత్య దేవుని ఆజ్ఞ ప్రకారము ప్రవక్తల, లేఖనాల ద్వారా వారికి తెలుపబడియున్నది. ఈ మర్మమును అనుసరించియున్న నా సువార్త ప్రకారము గాను, యేసుక్రీస్తును గూర్చిన ప్రకటన ప్రకారము గాను, మిమ్మును స్థిరపర్చుటకు శక్తిమంతుడును, అద్వితీయ జ్ఞానవంతుడునైన దేవునికి, యేసుక్రీస్తు ద్వారా, నిరంతరము మహిమ కలుగునుగాక. ఆమేన్.

16:25-27. గ్రీకు భాషలో ఇదంతయు ఒకే వాక్యముగా ఉన్నది. ఈ ఆశీర్వచనములు 14వ అధ్యాయము 15వ అధ్యాయము చివరలోను చూడగలము. ఈ సంఘము పౌలు తానే స్వయంగా వ్రాసిన పుస్తకములలోని ముఖ్య అంశములను మరలా మరలా చెప్పు సందర్భము.

1. ఎఫేసి సంఘమునకు వ్రాసిన పత్రికకు ఇది ముగింపు యై యుండవచ్చును.
2. రోమా ప్రయాణములో ఉన్న వారి కొరకు ఎందుకనగా
   ఎ. పౌలు ఎన్నడు రోమా పట్టణమును దర్శించలేదు, అయినప్పటికినీ 26 మందికి శుభములు తెలియజేయుచున్నాడు.
   బి. 16వ అధ్యాయములో మొట్టమొదటగా అబద్ధ భోదకులను గూర్చి ప్రస్తావించబడింది.
   సి. ధ్యాన భాగము గ్రీకు ప్రతులలో అనేక పర్యాయములు వివిధ భాగములలో ప్రస్తావించబడినది.

పౌలు బహుశా రెండు భాగాలుగా దీనిని వ్రాసియుండవచ్చును. అధ్యాయములు 1-14 రోమా సంఘమునకును, 1-16 ఎఫెసీ సంఘమునకుకును, సాధారణంగా ఈ విధంగా చెప్పబడిన మాటలకు వీటి వలన జవాబు చెప్పవచ్చును. (1) ఈ క్రైస్తవ సేవకులలో అనేక మంది ప్రయాణించిరి, అనుసత్యము: (2) రోమా గ్రంధము గ్రీకు ప్రతులలో 16వ అధ్యాయము లేకుండా ఏదియు లేదను సత్యము; లేక (3) బహుశా 14:1-15:13 వరకు అబద్ధ భోదకులను గురించి చెప్పబడింది.

**16:25 "శక్తిమంతుడైన ఆయనకు"** ఇది దైవునికైన మరియొక్క అద్భుతమైన పేరు. క్రొత్త నిబంధనలో మూడు పర్యాయాలు ఉపయోగించబడింది. (ఎఫే. 3:20 యూదా 24).

దేవుడు విశ్వాసులను ఏ విధంగా బలపర్చాడో గమనింపుము.

1. పౌలు సువార్త ద్వారా
2. యేసు క్రీస్తును గూర్చి భోదించుట ద్వారా
3. రహస్యముగా ఉంచబడిన, రక్షణను గూర్చిన దేవుని నిత్య ప్రణాళికను (మర్మము), ప్రత్యక్షపర్చుట ద్వారా.

విశ్వాసులు సువార్తను గూర్చిన జ్ఞానము ద్వారా బలపర్చబడుదురు. ఇప్పుడు సువార్త అందరికీ అందుబాటులో ఉంచబడింది.

☐ **ప్రత్యేకాంశము: "మర్మము"** దేవుడు మానవుల విమోచనను గూర్చి ఆది నుండి ఒకే ఉద్దేశ్యాని కలిగియున్నాడు, పతనానికి పూర్వము కూడా ఇదే ఉద్దేశ్యము కొనసాగింది (ఆది. 3). ఈ ఉద్దేశ్యానికి సంబంధించిన సూచనలు పాత నిబంధన గ్రంథములో బయలు పర్చబడినవి (ఆది. 3:15; 12:3; నిర్గ. 19:5-6 మరియు ప్రవక్తల గ్రంథములలోని సార్వత్రిక అభిప్రాయాన్ని వ్యక్తపర్చే వాక్య భాగాలలో కూడ). ఏది ఏమైనప్పటికినీ, చేయవలసిన కార్యముల పట్టిక స్పష్టముగా లేదు. (I కొరి. 2:6-8). యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మల రాకతో బహు స్పష్టమైనది. పౌలు మర్మము అను మాటను విమోచనా ప్రణాళిక మొత్తాన్ని వివరించుటకు ఉపయోగించి యున్నాడు. (I కొరి. 4:1; ఎఫె 6:19; కొలో. 4:3; I తిమో. 1:9). ఏది ఏమైనప్పటికినీ పౌలు ఈ మాటను అనేక రకములైన ఆలోచనలతో ఉపయోగించి యున్నాడు:

1. అన్యులు చేర్చబడునట్లు ఇశ్రాయేలీయుల హృదయాలను కొంత మట్టుగా కఠినపర్చెను. అన్యులు చేసిన ఈ అభియోగము అనేక మంది యూదులు యేసును ముందుగా ప్రవచించబడిన క్రీస్తుగా అంగీకరించుటకు యంత్రముగా పనిచేసింది (రోమా. 11:25-32)

2. క్రీస్తు ద్వారా, క్రీస్తులోనికి చేర్చబడిన అనేక మందికి సువార్త తెలియ జేయబడింది (రోమా. 16:25-27; కొల. 2:2).

3. రెండవ రాకడలో విశ్వాసుల నూతన శరీరాలు (I కొరి. 15:5-57; I థెస్స. 4:13-18).

4. యేసు క్రీస్తులో సమస్తమును కేంద్రీకరించుట (ఎఫె. 1:8-11)

5. అన్యులు, యూదులు సహవారసులు (ఎఫె. 2:11-3:13).

6. క్రీస్తుకు, సంఘమునకు మధ్య ఉన్న బంధుత్వము యొక్క అన్యోన్యతను వివాహ వ్యవస్థకు సంబంధించి పదముల ద్వారా వివరించాడు. (ఎఫె. 5:22-23).

7. అన్యులు వాగ్దానము పొందిన ప్రజలలో చేర్చబడి, మరియు క్రీస్తును పోలిన వారిని ఉత్పత్తి చేయుట కొరకు అనగా పతనమైన మానవాళిలో చెరిగిపోయిన క్రీస్తు సారూప్యమును తిరిగి తీసుకొని వచ్చుటకు క్రీస్తు ఆత్మ వలన వాగ్దానములో నిలిచిరి. (ఆది. 6:5, 11-13; 8:21; 1:26-27; 5:1; 9:6; కొల.1:26-28)

8. అంత్య దినముల క్రీస్తు విరోధి (I థెస్స 2:1-11).

9. ఆదిమ సంఘము మర్మమును గూర్చి చెప్పిన సారాంశము I తిమో. 3:16 లో చూడగలము.

**16:26 "ఇప్పుడు ప్రత్యక్షపర్చబడినది"** ఈ మర్మము లేక దేవుని ప్రణాళిక మానవాళికంతటికి ప్రత్యక్ష పర్చబడినది. అది ఏదనగా యేసు క్రీస్తును గూర్చిన సువార్త (ఎఫె. 2:11-3:13).

☐ **"లేఖనాల ద్వారా"** దేవుడు ఈ మర్మమును క్రీస్తు యొక్క వ్యక్తిత్వము, పరిచర్య ద్వారా ప్రత్యక్ష పర్చాడు. ఇది పాత నిబంధన ప్రవక్తల ద్వారా ముందుగా చెప్పబడింది. విశ్వసించిన యూదుల, మరియు అన్యులతో కట్టబడిన క్రొత్త నిబంధన సంఘ ఆవిర్భావము దేవుని యొక్క ప్రణాళికయై యున్నది. (ఆది. 3:15; 12:3 నిర్గ. 19:5-6; యిర్మి. 31:31-34).

☐ **"నిత్యుడైన దేవుడు" క్రింద ప్రత్యేకాంశము చూడుము.**

**ప్రత్యేకాంశము: నిత్యత్వము**

'రాబర్ట్ బి, గర్డిల్ స్టోన్,' తన యొక్క గ్రంథము, 'సినానిమ్స్ ఆఫ్ ద ఓల్డ్ టెస్ట్మెంట్లో' "నిత్యత్వము" గురించి ఒక ఆశక్తికరమైన విషయము వ్రాసాడు;

క్రియా విశేషణమైన ఐయోనియోస్ అను పదము క్రొత్త నిబంధన గ్రంథములో 40 కంటే ఎక్కువ పర్యాయములు నిత్య జీవమునకు సంబంధించి వాడబడింది. దీనిలో కొంత భాగము ప్రస్తుతము ఇవ్వబడు బహుమతిగాను, మిగిలిన భాగము భవిష్యత్ కాలములో ఇవ్వబడు వాగ్దానముగాను చెప్పబడింది. ఇది అంతముకాని దేవుని ఉనికిని గురించి, రోమా 16:26; , అంతము కాని క్రీస్తు యొక్క నిత్య ప్రయోజన కరమైన ప్రాయశ్చిత్తార్ధ బలిని గురించి, హెబ్రీ 9:12, 13:30;, మరియు గతించిన యుగములకు సంబంధించి రోమా. 16:25; 2 తిమో. 1:9; తీతు. 1:2 వాడబడింది.

ఈ పదము నిత్య జీవమును గురించి మత్త. 18:8, 25, 41; యూదా 7లోను, నిత్య శిక్షను గురించి మత్త 25:46; నిత్య న్యాయ తీర్పు శిక్షావిధి, మార్కు 3:29; హెబ్రీ. 6:2; నిత్య నాశనము 2 థెస్స. 1:9లోను వాడబడింది. ఈ పదము ఈ వచనాలలో అంతమును గురించి, మరియు అన్యాయ తీర్పులు ఎప్పుడు జరుగును., దాని వివరణ, దాని మార్పు లేక ఆ విధమైన అదృష్టమును పొందుకొను పద్ధతి మొదలగునవి ఆవశ్యకముగా నిత్యత్వమునకు జరుగునట్లు రూఢిపర్చుచున్నది. మనము భవిష్యత్తును గురించి, మిగిలిన జీవ రాసులతో మన సంబంధమెట్టిదో, అవిశ్వాసుల నైతిక స్థితి, నిత్యత్వము వెలుగులో ఎలా ఉంటాయో కొద్దిగా మత్రమే గ్రహించగలము. ఒకవేళ, ఒక విధంగా దేవుని వాక్యం చేర్చుట పొరపాటు, మరియొక విధంగా మనము దాని నుండి దూరమై పోకూడదు; మరియు లేఖనాలలో ముందుగా చెప్పబడిన ప్రకారము మనము నిత్యశిక్షయను సిద్ధాంతము క్రింద నిలువబడక, మనము గ్రహించలేని చీకటి ఉన్నదని చెప్పబడి యుండగా మనము క్రీస్తులో దేవుని ప్రేమ యందు ప్రవేసించి నిత్య జీవము కొరకు ఎదురు చూస్తూ నిలకడగా ఉండవలెను. (పే. 318-319).

☐ **"సమస్తమైన అన్యజనులకు తెలుపబడియున్నది".** ఇది ఒక 'ఆవోరిస్ట్ పాసివ్ పార్టిసిపుల్.' దాని ముఖ్యత్వాన్ని తెలియజేయుటకు గ్రీకు బైబిలులో ఈ వాక్యము చివరలో ఉంచబడింది. ఆయన నిత్య ఉద్దేశ్యమైన సమస్త జనులకు సువార్త అందించబడుటయనునది దేవుడు పొందుపర్చాడు. (ఆది. 3:15)

| | |
|---|---|
| ☐ **ఎన్.ఎ.ఎస్.బి.** | **"విశ్వాసమునకు విధేయులగుటకు నడిపింపబడునట్లు"** |
| **ఎన్.కె.జె.వి** | **"విశ్వాసమునకు విధేయులగుటకు"** |
| **ఎన్.ఆర్.ఎస్.వి** | **"విశ్వాసమునకు విధేయుడగుటకు తీసుకొని రాబడునట్లు"** |
| **టి.ఇ.వి.** | **"విశ్వాసమునకు విధేయులగుటకు నడిపింపబడునట్లు"** |
| **జె.బి.** | **"విశ్వాసమునకు విధేయులగుటకు తీసుకొని రాబడునట్లు"** |

ఈ వాక్యమును అర్ధము చేసుకొనుటకు వివిధ మార్గములున్నవి. ఇది (1) క్రీస్తును గురించిన సిద్ధాంతము; (2) క్రీస్తు

నందు నమ్మకము లేక (3) సువార్తకు ప్రాథమికంగా విధేయుడగుట, విధేయతలో కొనసాగుటను సూచించుచున్నది. వేదాంత పరంగా విధేయత, మారు మనస్సు మరియు విశ్వాసములు ఒక దానితో ఒకటి కలుపబడినవిగా ఉండాలి. (మార్కు. 1:15; అ.కా. 3:16, 19, 20:21).

**16:27 "జ్ఞానవంతుడైన దేవుడు"** ఇది ఏక దేవతారాధనకు ఉదాహరణ (ద్వితి. 6:4-5). క్రైస్తవ్యము యూదా మతము వలె ఒకే ఒక్క దేవుణ్ణి కలిగి ఉన్నది. అయినప్పటికినీ యేసు యొక్క పూర్తి దైవత్వము మరియు పరిశుద్ధాత్మ యొక్క పూర్తి స్వభావము మనలను "ముగ్గురు - ఒక్కటైయున్న", "త్రిత్వము" లోనికి నడుపును.

☐ **"నిరంతరము మహిమ కల్గును గాక"** 3:23లోని ప్రత్యేకాంశమును చూడుము.

☐ **"ఆమేన్"** 1:25లో ఉన్న ప్రత్యేకాంశమును చూడుము.

**చర్చించుకొను ప్రశ్నలు:**

ఇది ఒక అధ్యాయన వ్యాఖ్యాన మార్గదర్శిని. దీని భావము నీ సొంతబైబిలు తర్జుమాకు నీవే భాధ్యుడవు. మనలో ప్రతి ఒక్కరం మనము కలిగియున్న వెలుగులో నడువవలెను. నీవు, బైబిలు, పరిశుద్ధాత్మ నీ తర్జుమాలో ప్రాముఖ్యము. నిన్ను విమర్శించు అవకాశము ఒక వ్యాఖ్యానకర్తకు ఇవ్వకూడదు.

ఈ చర్చించుకొను ప్రశ్నలు గ్రంథములోని ముఖ్య విషయాలను గూర్చి ఆలోచింప చేయుటకు ఇవ్వబడినవి. ఇది ఆలోచనలు కలిగించుటకే గానీ, ఇవే ఆలోచనలు కావు.

1. పౌలు రోమా సంఘమునకు వెళ్ళక పోయినప్పటికినీ పౌలుకు వారందరూ ఎలా తెలియును.
2. స్త్రీ పరిచారకురాండ్రను గురించిన లేఖనాదారాలు ఏవైనా ఉన్నవా? (16:1; I తిమో . 3:11, 5:3-16)?
3. ఈ అధ్యాయములో అనేక మంది స్త్రీలను గూర్చి ప్రస్తావించుటలో ఉన్న ఉద్దేశ్యమేమిటి?
4. అబద్ధ భోధకుల భోధనలు మరియు వారు అనుసరించిన విధానమును వివరించుము.

## అనుబంధము ఒకటి

## గ్రీకు వ్యాకరణ పదాలకు క్లుప్త వివరణ

హెల్లీనీయుల గ్రీకు అనబడే, కోయినే గ్రీకు, మహా అల్లెగ్జాండర్ (క్రీ.పూ. 336-323) మధ్యధరా ప్రాంతమును జయించిన నాటి నుండి 800 యేండ్లు (క్రీ.పూ.300- క్రీ.శ. 500) వరకు ఆ ప్రాంతపు వాడుక భాషగా ఉండినది. ఇది కేవలము విశదీకరించబడిన శాస్త్రీయమైన భాషకాదు, గానీ చిన్న ఆసియా ప్రాంతముల యందును, మధ్యధరా ప్రాంతములయందును రెండవ జాతీయ భాషగా ఉపయోగించబడిన, ఎన్నో విధములుగా క్రొత్తదైన భాష.

క్రొత్త నిబంధన రచనలలో వాడబడిన గ్రీకు భాష దానిని ఉపయోగించిన రచయితలకు ప్రత్యేకమైనది, (లూకా మరియు హెబ్రీ పత్రిక రచయితలకు ఎందుకనగా వారు అరామిక భాషను ఉపయోగించిరి. గనుక వారి రచనలు అరమిక భాషీయముల ద్వారాను, నిర్మాణ రూపముల ద్వారాను ప్రభావితం చేయబడి ఉంటుంది. అయినప్పటికినీ, కోయినే గ్రీకు భాషలో వ్రాసిన సెప్టుజింటు (పాత నిబంధన గ్రీకు తర్జుమా) చదివి, ఉదాహరించిరి. సెప్టుజింటు కూడా మాతృభాష గ్రీకు భాష కాని పండితుల వలన వ్రాయబడింది.

ఇది క్రొత్త నిబంధన గ్రంథములో సరియైన వ్యాకరణ నిర్మాణము మనము ఎదురుచూడకూడదు విషయాన్ని జ్ఞాపకం చేయుచున్నది. ఇది ప్రత్యేకమైనది, అయినప్పటికినీ ఈ క్రింది వాటిలో సమమైనదిగా ఉన్నది. (1) సెప్టుజింటు (2) యూదుల రచనలైన యెబూసియస్ మరియు (3) ఐగుప్తు దేశములో కనుగొనబడిన పప్పిరి. ఈ విధమైన పరిస్థితులలో క్రొత్త నిబంధనలో విభజనాత్మకమైన వ్యాకరణన్ని ఎదురు చూడగలమా?

కోయినే గ్రీకు భాష యొక్క వ్యాకరణ లక్షణాలు, క్రొత్త నిబంధన కొయినే గ్రీకు భాష, ఒక ద్రవ పదార్ధము వంటిది. అనేక విధములుగా అది వ్యాకరణాన్ని విశదపర్చు సమయము. సంధర్భము మనకు పెద్ద మార్గదర్శిని. పదములు విశాలమైన సంధర్భాన్ని కలిగి ఉన్నాయి, గనుక వ్యాకరణ నిర్మాణము (1) ఒక వ్యక్తి యొక్క వ్యాకరణ పద్ధతి మరియు (2) ఒక ప్రత్యేక సంధర్భము వెలుగులోనే గ్రహించగలము. గ్రీకు వ్యాకరణ రూపములకును, నిర్మాణములకును, ముగింపు వివరణలు యిచ్చుట సాధ్యము కాదు.

కొయినే గ్రీకు ముఖ్యముగా మాట్లాడుటకు ఉపయోగపడు భాష. తరచుగా దీని వ్యాఖ్యానమునకు మూలము మాటల యొక్క రూపము మరియు రకము. అనేక ముఖ్య వాక్యాలలో క్రియా పదము మొదట వచ్చుట ద్వారా దాని ఆధిక్యతను కనుపర్చబడుతుంది. గ్రీకు క్రియా పదము యొక్క ముఖ్యత్వాన్ని గుర్తించుటకు మూడు ముక్కల సమాచారము చాలా ఆవశ్యకము (1) కాలము, స్వరము, భావముల ప్రాధమిక ప్రాధాన్యత (2) క్రియా పదము యొక్క ప్రాధమిక భావము. (నిఘంటువు చేయుట) మరియు (3) సందర్భము యొక్క ఒరవడి. (వాక్య విన్యాస క్రమము).

ఎ. కాలము మరియు ఉద్దేశ్యము ముగిసిపోయిన కార్యము లేక ముగింపు కాని కార్యమునకు క్రియా పదముతో ఉండిన సందర్భమునకు సంబంధించినదై యుంటుంది. ఇది సాధారణంగా "సంపూర్ణమైన" మరియు "అసంపూర్ణమైన" అని పిలువబడుతుంది.

1. సంపూర్ణమైన అను కాలము కార్యము సంభవం మీద దృష్టి పెట్టును. ఏదో జరిగింది అని చెప్పెను, గానీ దానిని మించి మరేమియూ చెప్పదు. దాని ఆరంభము, కొసాగుచున్న కార్యము, దాని ముగింపు చెప్పబడదు.

2. అసంపూర్ణమైన కాలము ఒక కార్యము ఆరంభమై కొనసాగుచుండుట మీద దృష్టి పెట్టును. ఇది శాఖలుగా జరుగు కార్యము, కొనసాగుచూ ఉండు కార్యము, వృద్ధి చెందుచున్న కార్యము అను పదముల ద్వారా దీనిని వివరించవచ్చును.

బి. గ్రంథకర్త జరుగుచున్న కార్యాన్ని ఏ విధంగా చూస్తున్నాడు అను దానిని ఆధారము చేసుకొని దాని కాలాన్ని గుర్తించవచ్చును.

1. అది సంభందించినది = ఆరోయిస్ట్
2. అది సంభవించినది మరియు ప్రతిఫలము దానిలో యిమిడి యున్నది. = సంపూర్ణమైన (పర్ఫెక్ట్)
3. అది పూర్వము సంభవించింది, దానిలో ప్రతి ఫలము దాగి యున్నది, కానీ ఇప్పుడు = (ప్లూ పర్ఫెక్ట్)
4. అది సంభవించుచున్నది = వర్తమాన కాలము
5. అది ఇంతకు పూర్వము సంభవించుచున్నది = అసంపూర్ణమైన కాలము
6. భవిష్యత్తులో అది సంభవించును = భవిష్యత్తు కాలము.

ఈ కాలాలు వ్యాఖ్యానములో ఏ విధముగా ఉపయోగపడును అను విషయాలను తెలుసుకొనుటకు ఒక బలమైన ఉదాహరణ పదము "రక్షణ". ఇది అనేక విధములైన కాలాలలో, దాని గమనము మరియు ముగింపు చూపుటకు ఇది ఉపయోగించబడింది.

1. ఆవోరిస్ట్ - "రక్షించబడెను" (రోమా 8:24)

2. పర్ఫెక్ట్ (సంపూర్ణమైన) - రక్షింపబడితిరి, మరియు ప్రతిఫలము కొనసాగుచూ ఉన్నది (ఎఫ్. 2:5, 8)

3. వర్తమాన కాలము - "రక్షింపబడుచూ ఉన్నాము" (I కొరి. 1:18; 15:2)

4. భవిష్యత్ కాలము - నిశ్చయముగా రక్షింపబడుదురు (రోమా. 5:9, 10; 10:9).

సి. క్రియా కాలాలపై దృష్టిని నిలుపుటలో, వ్యాఖాన కర్తలు అసలు రచయిత తన భావాన్ని వ్యక్తపర్చుటకు ఒక నిర్దిష్టమైన కాలాన్ని ఎన్నుకొనుట కారణాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించేవారు. ఏ విధమైన తర్కము లేని స్థితి ఆరోయిస్ట్ కాలము. ఇది సహజంగా నిర్దేశింపబడని, గుర్తులు లేని, అలసిపోని క్రియా రూపము. ఇది సంధర్భమును స్పష్టముగా తెలియజేయునట్లు వివిధ పద్ధతులలో ఉపయోగింపబడింది. ఇది కేవలం ఒక కార్యము సంభవించింది అని మాత్రమే చెప్పును. గత కాలంలో జరిగిన కార్యాన్ని సూచనాత్మక భావములో మాత్రమే దృష్టించబడుతుంది. ఏదైనా ఇతర కాలము వాడబడిన యెడల ఏదో నిర్దిష్టమైన కార్యాన్ని నొక్కి చెప్ప బడుచున్నదని భావము. అయితే వీటి భావమేమిటి?

1. **పర్ఫెక్ట్ టెన్స్ :** ఇది జరిగిపోయిన కాలాన్ని గూర్చియు, దాని ఫలితాన్ని గూర్చియు చెప్పును. కొన్ని మార్గాలలో ఇది ఆవోరిస్ట్ మరియు వర్తమాన కాలముల కలయిక. సాధారణంగా, ఆ కార్యము వలననైన ఫలితము లేక కార్యము ముగింపుపై దృష్టి నిలుపుతుంది. ఉదా: ఎఫే. 2:5 మరియు 8, "రక్షింపబడి యున్నారు, మరియు రక్షింపబడుచూ ఉన్నారు".

2. **ప్లూ పర్ఫెక్ట్ టెన్స్:** ఇది పర్ఫెక్ట్ టెన్స్ వంటిదై యున్నది. అయితే దీనిలో ఫలితాన్ని గురించిన ప్రస్తావన ఉండదు. ఉదా: "పేతురు ద్వారమునొద్ద బయట నిలుచుండెను" (యోహాను. 18:16)

**3. ప్రజంట్ టెన్స్ (వర్తమాన కాలము):** ఇది అసంపూర్ణమైన కార్యాన్ని గురించి చెప్పును. సాధారణంగా దీని దృష్టి కొనసాగుచూ ఉండు సంఘటన మీద ఉంటుంది. ఉదా: "ఆయన యందు నిలిచి యుండు వాడెవడునూ పాపము చేయడు, దేవుని మూలముగా పుట్టినవాడు పాపము చేయజాలడు" (I యోహాను 3:6,9)

4. **ఇంపర్ఫెక్ట్ టెన్స్:** (అసంపూర్ణతను సూచించు కాలము). ఈ క్రియా కాలములో వర్తమాన కాలంతో దీనిక గల సంభందము, 'పర్ఫెక్ట్' మరియు 'ప్లూ పర్ఫెక్ట్' కాలాలకు మధ్య ఉన్న సంబంధము వంటిది. 'ఇంపర్ఫెక్ట్' ఇంతకు

ముందు ఆరంభమై ఇప్పుడు ఆగిపోయిన అసంపూర్ణమైన కార్యాన్ని, లేక పూర్వమే ఆరంభమైన కార్య ఆరంభాన్ని సూచించుచున్నది. ఉదా: "అప్పుడు యెరూషలేము వారందరునూ ఆయన యొద్దకు బయటకు వచ్చుచూ ఉండిరి; లేక యెరూషలేము అంతయూ ఆయన యొద్దకు వెళ్ళుట ఆరంభించిరి". (మ్తు. 3:5)

5. **'ఫ్యూచర్ టెన్స్' (భవిష్యత్ కాలము):** ఇది భవిష్యత్ కాలములో జరుగు కార్యముపై దృష్టిని నిలుపుట సూచించుచున్నది. ఇది సంభవముపై దృష్టి నిలుపక సంభవము జరుగుటకు అవకాశమున్నదా? అను కోణములో చూచును. సంఘటన యొక్క నిశ్చయతను గూర్చి మాట్లాడును. ఉదా: "వారు ధన్యులు, వారు..." (మత్త. 5:4-9)

## II. వాయిస్ (క్రియా పదము రూపము)

ఎ. వాయిస్ అనునది క్రియా పదము యొక్క క్రియకు దాని కర్తకు మధ్య ఉన్న సంబంధాన్ని వివరిస్తుంది.

బి. యాక్టివ్ వాయిస్ (క్రియగల క్రియా పదము రూపము) సాధారణమైనది, ఎదురు చూచునది, క్రియా పదము యొక్క కార్యము కర్త ద్వారా జరుగుచున్నదని నొక్కి చెప్పబడని రీతిలో రూఢిగా చెప్పుట.

సి. పాసివ్ వాయిస్ (కర్మణి ప్రయోగము) 'పాసివ్ వాయిస్' అనగా వెలుపలి ప్రతినిధి వలన సంభవించిన క్రియా పదము యొక్క కార్యాన్ని కర్త పొందుకొనుట. ఈ వెలుపలి ప్రతినిధి వలన నిర్వర్తించబడిన కార్యాన్ని కర్త పొందుకొనుట. ఈ వెలుపలి ప్రతినిధి వలన నిర్వర్తించబడిన కార్యాన్ని గ్రీకు క్రొత్త నిబంధనలో ఈ క్రింద ఇవ్వబడిన 'ప్రెపోజిషన్' (విభక్త్యర్థకమైన అధ్యాయము) ద్వారాను, 'కేసెస్' (విభక్తి)ల ద్వారాను సూచించబడుతుంది.

1. hupo ద్వారా స్వకీయమైన ప్రతినిధి అబ్లేటివ్ కేస్ (విభక్తి)తో కలిసి చేయుపని (మత్త. 1:22; అ.కా. 22:30).

2. dia ద్వారా స్వకీయమైన మధ్యవర్తిత్వ ప్రతినిధి, 'అబ్లేటివ్ కేస్' (విభక్తి)తో కలిసి చేయుపని (మత్త. 1:22).

3. సాధారణంగా en ద్వారా ఒక పురుష హీనమైన ప్రతినిధి 'ఇనుస్ట్రుమెంటల్ కేస్' సాధకముగా ఉండే (విభక్తి)తో కలిసి చేయు పని.

4. కొన్ని సందర్భాలతో స్వకీయమైన ప్రతినిధి గానీ, పురుషహీనమైన ప్రతినిధి గానీ 'ఇన్‌స్ట్రుమెంటల్ కేస్' (సాధకముగా ఉండే విభక్తి) తో కలిసి చేయు పని.

డి. 'మిడిల్ వాయిస్' (క్రియ యొక్క మధ్య రూపము). దీని భావము క్రియా పదము యొక్క పనిని కర్త చేయుట మరియు క్రియా పదము యొక్క పనిలో నేరుగా పాల్గొనుట. తరుచుగా ఇది వ్యక్తిగత శ్రద్ధ ఎక్కువ చేయు క్రియా రూపము అని సంభోదించబడింది. ఈ నిర్మాణము ఏదో ఒక మార్గములో వాక్యములోని కర్తను గురించి నొక్కి చెప్పింది. గ్రీకులో దీనికి వివిధ రకాలైన భావాలు, అనువాదములు కలవు. ఈ రూపము యొక్క కొన్ని ఉదాహరణలు ఇక్కడ ఇవ్వబడినవి.

1. 'రిఫ్లెక్సీవ్': (కర్త యొద్దకు, వెనక్కి మళ్ళుకొను) - కర్త తనపై తాను నేరుగా చేసుకొను కార్యము ఉదా: "తనకు తానే ఉరిపెట్టుకొనెను" (మత్త. 27:5).

2. 'ఇంటేన్సీవ్': కర్త తన పైనే తాను పని చేయుట. ఉదా: సాతాను తానే వెలుగు దూత వేషము ధరించుకొనెను. (II కొరి. 11:14).

3. 'రెసిప్రోకల్ ': రెండు (ఇద్దరు) కర్తలు ఒకరిపై ఒకరు కర్తవ్యాన్ని నిర్వహించుట / పని చేయుట. ఉదా: "వారేకమై ఆలోచన చేసిరి".

## III. మూడ్ (లేక "మోడ్") : భావము.

ఎ. కొయినే గ్రీకు భాషలో 4 "మూడ్"లు (భావము) ఉన్నవి. వాస్తవంతో "క్రియాపధానికి" ఉన్న సంబంధాన్ని ఇది సూచిస్తుంది, కనీసం రచయిత ఉద్దేశ్యం ప్రకారం. మూడ్స్ (భావాలు) రెండు విశాలమైన రకములుగా విభజింపబడినవి. ఈ రెండింటిలో ఒకటి వాస్తవాన్ని (రియాలిటీ), రెండవది సాధ్యా, అసాధ్యాలను (పొటెన్షియాలిటీ (సంబ్జంక్టీవ్, ఇంపెరటీవ్ మరియు ఆప్టేటివ్) సూచించును.

బి. వాస్తవాన్ని తెలియజేయు భావము (ఇండికేటివ్ మూడ్), సామాన్యమైనదై యుండి, కార్య సంభవాన్ని, (సంభవించింది, సంభవించుచున్నది) తెలియజేయును. ఇది చరిత్ర ఆధారంగా కాకపోయినను, రచయిత ఉద్దేశ్యం ప్రకారము దాని సంభవం. గ్రీకు వ్యాకరణంలోని భావాలు (మూడ్)లలో ఇది ఒక్కటే కార్యము సంభవించిన సమయాన్ని

గురించి స్పష్టంగా చెప్పుచున్నది, అయినప్పటికీ ఇక్కడ దీని తలంపు ముఖ్యమైనది కాదు.

సి. 'సబ్జంక్టీవ్' మూడ్ భవిష్యత్తులో జరుగబోవు కార్యాన్ని వ్యక్తపర్చును. ఒక కార్యము జరగలేదు, కానీ ఆ విధంగా జరుగుటకు అవకాశములున్నవి. ఇది సాధారణంగా భవిష్యత్తును గురించి తెలుపుటకు ఉపయోగించుదురు. ఇక్కడ ఈ రెండింటికీ వ్యత్యాసమేమంటే, 'సబ్జంక్టీవ్' కొంత అనుమాన్నాన్ని వ్యక్తపర్చును. ఇది సాధారణంగా ఆంగ్లములో **"could" "would" "may",** లేక **"might",** అను పదములతో సూచిస్తారు.

డి. 'ఆప్టేటివ్ మూడ్' అనునది సిద్ధాంతపరంగా సాధ్యమను కోరికను వ్యక్తపర్చును. ఇది 'సబ్జంక్టీవ్' కంటే కొంచెం ఎక్కువగా వాస్తవానికి దగ్గరగా ఉంటుంది. 'ఆప్టేటివ్' కొన్ని షరతులను బట్టి సాధ్యమను విషయాన్ని తెలియజేయును. క్రొత్త నిబంధన ఆప్టేటివ్ తక్కువగా ఉపయోగించబడింది. ఇది ఎక్కువగా పౌలు సాధారణంగా వాడే వాక్యాలలో వాడబడింది. "అట్లనరాదు" (దేవుడు ఆ విధంగా చేయడు, కె.జె.వి.) అను వాక్యము 15 పర్యాయములు వాడబడింది. (రోమా. 3:4, 6, 31; 6:1, 15; 7:7, 13; 9:14; 11:1, 11; I కొరి. 6:15; గల. 2:17; 3:21; 6:14). ఇతర ఉదాహరణలు I థెస్స. 1:38; 20:16, అ.కా. 8:20 మరియు I థెస్స 3:11లో చూడగలము.

ఇ. 'ఇంపెరటీవ్' మూడ్ సాధ్యతను సూచించు ఆజ్ఞ, అయితే ఇక్కడ మాత్రము ప్రకటించు వాని యొక్క అభిప్రాయము ప్రాముఖ్యము. ఇది ఒక వ్యక్తికి కలిగిన స్వేచ్ఛ వలన సాధ్యము అనునది సూచించును, మరియు ఇది మరియొక వ్యక్తికి కలిగిన అవకాశములతో కూడిన షరతు వలన సాధ్యము. ఈ విధమైన ఆజ్ఞలు క్రొత్త నిబంధనలోని వర్తమానకాలములోను, 'ఆరోయిస్ట్' కాలమును సూచించు వాటిలోను కనబడును.

ఎఫ్. కొన్ని వ్యాకరణాలు పార్టిసిపుల్ (అసమాపక క్రియల)ని మరియొక రకమైన (మూడ్) భావముగా చెప్పుదురు. ఇది క్రొత్త నిబంధన గ్రీకులో సర్వసాధారణం, దీనికి సాధారణంగా వెర్బల్ యాడ్జక్టీవ్ (Verbal Adjective) అని అంటారు. ఇవి దేనికి సంబంధించి యున్నవో ఆ ముఖ్య క్రియా పదము (Main Verb)తో కూడా తర్జుమా చేయబడును. ఈ అసమాన క్రియలను (పార్టిసిపుల్స్) వివిధ రకాలుగా తర్జుమా చేయుదురు. ఈ విషయంలో సాధ్యమైనన్ని ఇంగ్లీషు తర్జుమాలను పరిశీలించుట మంచిది. బేకర్ రచించిన "ద బైబిల్ ఇన్ ట్వంటీ సిక్స్ ట్రాన్స్‌లేషన్స్" అత్యధికంగా సహకారముగా ఉంటుంది.

జి. కార్యము సంభవించిన కాలాన్ని ఏదియు గుర్తించలేని విధంగా 'ఆరోయిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్' (Aorist Active Indicative) గుర్తిస్తుంది. ఏ ఇతర కాలము గానీ, 'వాయిస్' (Voice) గానీ అసలు రచయిత వ్యక్తపర్చవలెనని కోరుకొనిన ప్రత్యేకమైన, వ్యాఖ్యాన సంబంధమైన ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది.

**IV.** గ్రీకు భాషా పరిజ్ఞానము లేని వారికి ఈ క్రింద ఇవ్వబడిన పాఠ్యపుస్తకాలు అవసరమైన సమాచారము అందించును.

A. Friberg, Bargara and thimothy, Analytical Greek New Testment, Grand Rapids : Baker, 1988.

B. Marshall, Alfred. Interlinear Greek-English New Testment, Grand Rapids; Zondervan, 1976.

C. Mounce, William D. The Analytical Lescicon to the Greek New Testment; Grand Rapids; Zandervan, 1993.

D. Summers, Ray, Essentials of New Testment Greek, Nashville; Broadman, 1950.

E. Accademically accredited Koine Greek Correspondance course available through Moody Bible - Institute in Chicago, IL.

**V. నామవాచకములు (Nouns) :**

ఎ. వాక్యములోని ఇతర భాగాలలో నామవాచకానికుండే సంబంధాన్ని బట్టి నామవాచకముల రూపము (Case) ని బట్టి ఆయా రకములుగా విభజించిరి. రూపము అనునది పరిస్థితిని బట్టి నామ వాచకములో జరుగు రూప మార్పు. ఇది వాక్యములోని ఇతర భాగములతో నామవాచకానికి గల సంబంధాన్ని బట్టి మారును. కొయినే గ్రీకు భాషలో నామవాచకముల ఆయా రూపములలోని పనులను విభక్త్యర్థకమైన అవ్యయముల (Preposition) ద్వారా సూచించబడును. నామవాచకము యొక్క స్థితి యొక్క రూపము ఆయా సంబంధాల వలన గుర్తింపబడవచ్చును. గనుక విభక్త్యర్థకమైన అవ్యయములు (Prepositions) ఈ పనులను (ఈ స్థితులను) స్పష్టముగా విభజించగల స్థాయికి వృద్ధి చెందినవి.

బి. గ్రీకు రూపములు (స్థితులు, Cases) ఈ క్రింద ఇవ్వబడిన 8 రకములుగా విభజింపబడినవి.

1. ప్రథమా విభక్తి (Nominative Case) (రూపము) పేరు పెట్టుటకును, సహజంగా ఇది వాక్యములోని లేక వాక్య భాగములోని కర్తను గురించి చెప్పుటకు ఉపయోగింపబడుతుంది. ఇది క్రియా పదముతో కూడ స్థిరముగా ఉండు నామవాచకములకును, క్రియా విశేషణములకును కూడా కలిపి "అలా జరుగవచ్చు", "అలా మారవచ్చు" అని (to be, become) వాడబడినవి.

2. Genitive Case : ఇది వర్ణనకు ఉపయోగించబడింది మరియు అది ఏ పదానికి సంబంధించినదై యున్నదో దాని యొక్క విలువ దీనికి ఇవ్వబడుతుంది. ఇది "ఏ రకము" అను ప్రశ్నలకు జవాబు చెప్పింది. సాధారణంగా ఇది ఆంగ్లములో Preposition (విభక్త్యర్థకమైన అవ్యయము యొక్క) "of" ద్వారా వ్యక్తపర్చబడుతుంది.

3. Ablative Case : 'జెనిటివ్ కేస్' వలె ఇది ఆ వాక్యములో జరుగు మార్పును తెలియజేయును, కానీ ఇది విడిపోవుటను వివరించును. ఇది సాధారణంగా సమయము, కాలము, ఆధారము మరియు స్థాయిని ప్రత్యేకమగుటను వివరించును. ఇది తరచుగా ఆంగ్లములో "from" (నుండి) అను విభక్త్యర్థక అవ్యయము ద్వారా తెలియజేయును.

4. Dative Case : వ్యక్తిగత ఆశక్తిని గురించి వివరణ యిచ్చును. ఇది వ్యతిరేఖముగా కావచ్చును లేక అనుకూలముగా ఉండవచ్చును. తరచుగా ఇది అస్పష్టమైన కర్మణి ప్రయోగము. ఇది తరచుగా ఇంగ్లీషు Preposition "to" (కొరకు) ద్వారా తెలియజేయును.

5. Locative Case : ఇది కూడా Dative Case వలె పనిచేయును, అయితే దాని సమయంలో, కాలంలో లేక కర్మ సంబంధమైన హద్దులలో విరించును. ఇది సాధారణంగా ఆంగ్ల Prepositions is, on, at, among, during, by, upon and beside (లోపల, మీద, వద్ద, మధ్యలో, ఆ కాలంలో, పైన మరియు ప్రక్కన) అను వాటి ద్వారా తెలియచేయబడుతుంది.

6. Instrumental Case : ఇది కూడా Dative Case మరియు Locative Case లలో వలె పనిచేయును. ఇది మార్గాన్ని లేక సమాజమును తెలియజేయును. ఇది ఆంగ్ల Preposition "by" or with (ద్వారా, తో) అను పదముల ద్వారా తెలియజేయబడును.

7. Accusative Case : ఒక కార్యము యొక్క ముగింపును గురించి తెలియ జేయును. ఇది దాని మితిని గురించి తెలియజేయును. ఇది ముఖ్యముగా ఉపయోగించుకొనునది Main Object. ఇది "How far"? లేక "To What extent" (ఎంత వరకు, ఎంతకాలము) అను వాటి ద్వారా జవాబు చెప్తుంది.

8. Vocative Case: ఇది నేరుగా ఒక దానిని గురించి చెప్పుటకు ఉపయోగింపబడినది.

## VI. CONJECTIONS AND CONNECTORS

ఎ. గ్రీకు భాష అతి సంక్షేమమైన భాష, ఎందుకనగా అది అనేక Connectors (సంధి చేయు పదములు) కలిగియున్నది. అవి ఆలోచనలను కలుపును (వాక్య భాగములు, వాక్యములు మరియు పేరేగ్రాఫ్ విభాగములు). అవి లేకపోవుట అనునది తరచుగా వివరణాత్మకంగా ప్రాముఖ్యము. నిజానికి ఈ సంధి చేయు పదములు రచయిత మనసును గ్రహించుటకు దారి చూపును. రచయిత ఏమి తెలియజేయవలెనని ఆశపడుచున్నాడో అది తీర్మానించుటకు ఇది చాలా ప్రాముఖ్యము.

బి. ఇక్కడ కొన్ని Conjunction మరియు Connections, మరియు వాటి భావము ఇవ్వబడినవి. (ఈ సమాచారము H.E. Dana మరియు Juliank. Mantey వ్రాసిన 'ఏ మాన్యువల్ గ్రామర్ ఆఫ్ ద గ్రీకు న్యూ టెస్టమెంట్' నుండి గ్రహించినది).

1. Time Connectors (సమయాన్ని తెలియజేయు పదములు) When "ఎప్పుడు"

ఎ. ఎపెయి, ఎపియిడ్ఈ, హొపాటె, హోస్, హొటె, హొటన్ (కర్త) "When" (ఎప్పుడు).

బి. హెవోస్ - While (ఎప్పుడైతే)

సి. హోటాన్, ఎపన్ (కర్త) "Whenever"

డి. హెవోస్, అక్రి, మెక్రి (కర్త) "Until" (వరకు)

1) ప్రివ్ (ఇన్ఫినిటివ్) - "before"

1) హోస్ - "Since, "When", "as"

2. Logical Connections

ఎ. ఉద్దేశ్యము:

1. హిన (కర్త), హోపోస్ (కర్త), హోస్ - "in order that", "that"

2. హోస్ట్ (articular accuative infenitive) - "that"

3. ప్రోస్ (articular accusative infinitive) లేక "ఎయిస్" (articular accusative infinitive) - "that"

బి. ప్రతిఫలము (ఉద్దేశ్యమునకు, ప్రతిఫలానికి వ్యాకరణములో అతి దగ్గర సంబంధమున్నది)

1. హోస్టే (infinitive, ఇది చాలా సహజం) "in order that", "thus"

2. హివ (కర్త) - "అందును బట్టి" (so that)

3. అర - "so" (కాబట్టి)

సి. కారణము లేక సాధారణము

1. గర్ (కారణము / ప్రభావము లేక దారి తీసిన పరిస్థితి / ముగింపు) "కొరకు" "ఎందుకనగా"

డి. అనుమేయమైన (ఊహించతగిన)

1. అర, పోయినన్, హోస్‌టే - "అందును బట్టి"

2. డైవో, (Strongest in ferential conjuction) - "on which account, "where-fore" "there-fore"

3. ఓయిన్ - "అటు తరువాత", "గనుక", అప్పుడు", "బదులుగా"

4. టాయ్‌నోయాన్ - "ఆ ప్రకారముగా"

ఇ. విరోధముగా లేక విభేదముగా

1. అల్ల (బలమైన విరోధము) - "కానీ", "తప్ప" (except)

2. డె - "కానీ" "ఏ విధముగానైనను", "అయినప్పటికినీ", on the other hand,

3. కాయ్ - "కానీ"

4. మోటోయి, ఓయున్ - "ఎలాగైనను"

5. ప్లేన్ - దానికి బదులుగా (ఎక్కువగా లూకా సువార్తలో)

6. ఓయున్ - "ఎలాగైనను"

ఎఫ్. పోల్చుట

1. హోస్, కాతోస్ (introduce comparitive clauses)

2. కాటా (in compounds, కాతో, కాతోటి, కాతోస్పర్, కాతాపర్)

3. హోసోస్ (హెబ్రీ పత్రికలో)

4. ఈ - "కంటే"

జి. కొనసాగించుటకు చేయు లేక వరస

1. డే - "మరియు" "ఇప్పుడు"

2. కాయ్ - "మరియు"

3. దేమ్ - "మరియు"

4. హిన - ఓయున్ - "అది"

5. ఓయున్ - "అప్పుడు" (యోహానులో)

హెచ్. నొక్కి చెప్పుటకు ఉపయోగించునవి.

1. అల్ల - "నిశ్చయమైన", "ఔను", "నిజానికి"

2. అర - "నిజముగా" "నిశ్చయముగా" ' 'స్పష్టముగా"

3. గర్ - "కానీ నిజంగా", "నిశ్చయముగా", "నిజముగా"

4. డె - "నిజముగా"

5. ఇయన - "కూడ"

6. కాయ్ - "కూడ", "నిజముగా", "స్పష్టముగా"

7. మెంటోయ్ - "నిజముగా"

8. ఓయున్ - "నిజముగా, "వీటన్నిటిని బట్టి"

**VII. షరతులతో కూడిన వాక్యములు**

ఎ. షరతులతో కూడిన వాక్యమనగా ఒకటి లేక దానికంటే ఎక్కువ షరతులు ఉన్న వాక్యమని భావము. ఈ వ్యాకరణ నిర్మాణము వాఖ్యానమునకు సహాయపడుతుంది, ఎందుకనగా వాక్యములోని క్రియ పని చేయుటకు లేక చేయక పోవుటకు కారణాలను, షరతులను మరియు పరిస్థితులను తెలియ జేయును. 4 రకముల షరతులు ఉన్నవి. గ్రంధకర్త ఉద్దేశ్యము ప్రకారము నిజమని ఆరోపించ తగిన స్థితి నుండి లేక రచనా ప్రయోజనము నిమిత్తమైన పరిస్థితి నుండి కేవలము కోరికయగు స్థితి వరకు కొనసాగును.

బి. మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యము "అయితే" (if) అను పదముతో కూడ వ్యక్తీకరించబడినప్పటికినీ గ్రంధకర్త ఉద్దేశ్యం ప్రకారం నిజమని ఆరోపించుతుంది, లేక రచనా ప్రయోజనము నిమిత్తము అని చెప్పును. అనేక సంధర్భాలలో ఇది (Since) "అందువలన" అని తర్జుమా చేయబడింది. ఏది ఏమైనప్పటికినీ మొదటి తరగతి షరతులతో కూడిన వాక్యములన్నీ సత్యమని చెప్పుట లేదు. తరచుగా వీటిని వాదించుటకు, లేక పొరపాటును ఎత్తి చూపుటకు ఉపయోగించిరి. (మత్త. 12:27).

సి. రెండవ తరగతి షరతులతో కూడిన వాక్యము సర్వ సాధారణంగా సత్యానికి వ్యతిరేఖముగా ఉంటుంది. సత్య దూరమైన విషయాలను గురించి చెప్పును.

ఉదా: 1. ఈయన ప్రవక్తయైన యెడల తన్ను ముట్టుకొనిన ఈ స్త్రీ యెవతెయో, ఎటువంటిదో యెరిగియుడును. (లూకా 7:39).

2. "మీరు మోషేను నమ్మినట్టయిన నన్నును నమ్ముదురు. మీరతని లేఖనములు నమ్మని యెడల నా మాటలు ఏలాగు నమ్ముదురు" (యోహాను 5:49)

3. "నేనిప్పటికినీ మనుష్యులను సంతోషపెట్ట గోరుచుండిన యెడల, క్రీస్తు దాసుడను కాకయే పోవుదును" గల. 1:10.

డి. మూడవ తరగతి షరతులతో కూడిన వాక్యము సాధారణంగా భవిష్యత్తులో జరుగు కార్యములను గురించి చెప్పును. ఆ కార్యము జరుగుటకు ఉన్న అవకాశమును గురించి చెప్పును. ఇది సాధారణంగా సంభవించుటను గూర్చి చెప్పును. వాక్యములో అది లేక ఇది అను పదము మీద ప్రధాన క్రియా పదము యొక్క పని అనిశ్చయము. మొదటి యోహాను నుండి ఉదాహరణలు : 1-6-10; 2:4, 6, 9, 15, 20, 21, 24, 29, 29: 3:21, 4:20; 5:14, 16;

ఇ. నాల్గవ షరతులతో కూడిన వాక్యము జరుగునని చెప్పుటకు అవకాశము లేనిదిగా ఉంటుంది. క్రొత్త నిబంధనలో ఇది అసాధారణము. నిజానికి సంపూర్ణమైన 4వ తరగతి షరతులతో కూడిన వాక్యము లేదు. దీనిలో రెండు భాగములు వివరణకు సరి పడునట్లు లేవు. 4వ తరగతి షరతులతో కూడిన సగము వాక్యము (ప్రారంభ భాగము)నకు ఉదాహరణ I పే. 3:14. రెండవ సగము భాగము (ముగింపు భాగము)నకు ఉదాహరణ అ.కా. 8:31.

**VIII. నిషేదములు:**

ఎ. Me అను పార్టికల్‌తో కూడా Present Insparitive (ఒంటరిగా మాత్రము కాదు) కూడ కొనసాగుచుండిన

కార్యము ఆపివేయబడుటను నొక్కి చెప్పును. కొన్ని ఉదాహరణలు : "భూమి మీద ధనము సమకూర్చుకొనవద్దు..." (మత్త. 6:19); "మీ ప్రాణమును గూర్చి చింత పడవద్దు" (మత్త. 6:25). "మీ అవయములను దుర్నీతి సాధనముగా పాపమునకు అప్పగింపకుడి..." (రోమా. 6:13). "దేవుని పరిశుద్ధాత్మను దుఃఖ పర్చుకుడి...." (ఎఫే. 4:30); మరియు "మధ్యముతో మత్తులై యుండకుడి..." (ఎఫే. 5:18).

బి. Me పార్టికల్‌తో కూడ ఆవోరిస్ట్ సబ్జంక్టీవ్ "కనీసం ప్రారంభం కాని విషయాన్ని" నొక్కి చెప్పుచున్నది. కొన్ని ఉదాహరణలు: '.... అని తలంచవద్దు" (మత్త. 5:17); "... చింతించ వద్దు" (మత్త. 6:31) "... సిగ్గు పడవద్దు" (II తిమోతి. 1:8).

సి. Subjective Mood తో Double negative అనునది చాలా బలముగా వ్యతిరేఖతను తెల్పుటకు ఉపయోగించుదురు. "కాదు, అలా ఎన్నటికి కాదు" లేక "ఏ పరిస్థితులలోను అలా జరగదు". కొన్ని ఉదాహరకణలు: "అతడెన్నటికినీ మరణము పొందడు" (యోహాను. 8:51) : "కలుగ జేయుకుండుటకై నేనిన్నటికినీ..." (I కొరి. 8:13).

## IX. ఆర్టికల్ (ARTICLE)

కోయినే గ్రీకు భాషలో Definite Article (నిర్దిష్టోప పదము) "the" ఆంగ్లములో వలెనే పని చేయును. దీని ముఖ్యమైన పని ఏదనగా వేటగాని కుక్కవలె ఆనవాలు చూపుట. పదము, పేరు లేక వాక్యముపైకి ఒకని దృష్టిని మళ్ళించుట దీని పని. క్రొత్త నిబంధన గ్రంథము ఒక్కొక్క రచయిత ఒక్కొక్క విధంగా వాడి యున్నాడు. Definite article ఈ క్రింది విధంగా కూడా పని చేయును.

1. దృష్టాంతము కనుపరుచు సాధనము వలె విభేదించు సాధనముగా పని చేయును.

2. ఇంతకు పూర్వమే పరిచయము చేయబడిన విషయము లేక వ్యక్తికి సూచనగా చూపించుటకు పనిచేయును.

3. క్రియా పదముతో కూడియున్న వాక్యములో కర్తను గుర్తించు మార్గముగా పనిచేయును.

ఉదా: "దేవుడు ఆత్మయై యున్నాడు" యోహాను. 4:24; "దేవుడు వెలుగైయున్నాడు" I యోహాను. 1:5; "దేవుడు ప్రేమయై యున్నాడు" 4:8,16.

బి. ఆంగ్లములోని 'x' లేక 'xn' వలె కొయినే గ్రీకు భాషలో Definete Article లేదు.

Indefinite Article లేకపోవుట వలన దాని భావము.

1. ఒక విషయం యొక్క స్వభావము లేక విలువ మీద దృష్టి ఉండుట.

2. ఒక విషయము యొక్క రకముల మీద దృష్టి యుండుట

సి. Article యొక్క పని ఏమిటో తెలుసుకొనుటకు క్రొత్త నిబంధన పండితులు విశాలమైన ప్రయత్నములు చేసిరి.

## X. గ్రీకు క్రొత్త నిబంధన గ్రంధములో ప్రాధాన్యత చూపించుటకు మార్గములు:

ఎ. క్రొత్త నిబంధన గ్రంధములో ఒక విషయాన్ని నొక్కి చెప్పుటకు ఉపయోగించిన సాంకేతిక విధానాలు. పొందికగా, పద్ధతి ప్రకారము ఉపయోగించు రచయితలు లూకా మరియు హెబ్రీ పత్రిక గ్రంధ రచయితలు.

బి. ఇంతకు ముందే నేను చెప్పినట్లుగా 'ఆవోరిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్' నొక్కి చెప్పుటకు "గుర్తు" గాను, స్థిరంగా ఉపయోగింపబడినదిగా ఉన్నది, కానీ ఏ ఇతర Voice గానీ కాలము గానీ, లేక Mood వ్యాఖ్యాన ప్రాముఖ్య ప్రయోజనము కొఱకు ఉన్నది. దీని భావము అవోరిస్ట్ యాక్టీవ్ ఇండికేటివ్ ప్రాముఖ్యత వ్యాకరణ సంబంధమైన ఆలోచనలలో తరచుగా వాడబడలేదు. ఉదా: రోమా. 6:10 (రెండు పర్యాయాలు)

సి. కొయినే గ్రీకు భాషలో పద క్రమము.

1. కొయినే గ్రీకు ఇంగ్లీషు వలె పద క్రమములో వేరొక భాషపై ఆధారపడునది కాక ఒక ప్రత్యేక రూపమై యున్నది. గనుక రచయిత పద క్రమమును చూపుటకు సాధారణ పద క్రమాన్ని ఉపయోగించవచ్చును.

ఎ. రచయిత, చదువుచున్న వ్యక్తికి నొక్కి చెప్పవలెననుకొనిన విషయము

బి. చదువుచున్న వ్యక్తిని ఆశ్చర్యపర్చు విషయం.

సి. రచయిత లోతుగా ఆలోచించే విషయం.

2. గ్రీకులో సాధారణ పదక్రమము సరి చేయబడని సమస్య. అయినప్పటికినీ, ఉపయోగములో ఉన్న పదక్రమము ఈ విధంగా ఉంటుంది.

ఎ. క్రియా పదములు చేర్పుటకు

1. క్రియా పదము

2. కర్త

3. పూర్తి చేయు భాగము (Complement)

బి. సకర్మకమైన క్రియ (Transitive Verb)

1. క్రియ

2. కర్త

3. కర్మ

4. Indirect Object

5. విభక్తర్థకమైన అవ్యయముతో కూడిన వాక్యము.

సి. నామవాచక వాక్యాలు.

1. నామవాచకము

2. Modifier

3. విభక్త్యర్థకమైన అవ్యయముతో కూడిన వాక్యము

3. పద క్రమము భాష్యము చెప్పు విషయంలో ఒక ముఖ్యమైన సంగతిగా ఉంటుంది. ఉదా:

ఎ. "తమతో పాలివారమనుటకు సూచనగా నాకును, బర్నబాకును కుడిచేతిని ఇచ్చిరి" (గల. 2:9). "పాత వారమనుటకు సూచనగా కుడిచేతిని ఇచ్చిరి" అను వాక్య భాగమును విభజించి దాని ప్రాధాన్యతను నొక్కి చెప్పిరి.

బి. "క్రీస్తుతో కూడ" అను భాగాన్ని ప్రారంభ భాగములో ఉంచిరి. మరణము కేంద్రమైయున్నది.

సి. "నానా సమయములలోను, నానా విధములుగా" (హెబ్రీ. 1:1) అను వాక్య భాగము వచనములో మొదటి భాగములో ఉంచబడింది. విభేధముగా కనిపించు ఈ రీతిలో దేవుడు తనను తాను బయలుపర్చుకొనెను, ఇది ప్రత్యక్షతకు నిదర్శనముగా లేదు.

డి. సాధారణంగా నొక్కి చెప్పబడు విధానము కొంత మేరకు ఈ క్రింది వాటి ద్వారా కనపరచబడింది.

1. క్రియ యొక్క మరియొక రూపములో ముందుగానే కనబడిన సర్వనామము మరలా మరలా ప్రస్తావించబడుట. ఉదా: "యుగ సమాప్తి వరకు మీతో ఉందును" (మత్తయి. 28:20)

2. అవసరమగు Conjunction లేక ఒక మాట, పదము, వాక్య భాగము, లేక వాక్యమును ఇతరములతో కలుపుటకు అవసరమైన సాధనము లేకపోవుట. దీనిని సంధి చేయక విడిచి పెట్టబడుట (కలుపబడని) అని అందురు. వీటిలో ఒక దానిని మరియొక దానితో చేర్చు సాధనము అవసరమైనది, కానీ అది లేకపోవుట దృష్టిని ఆకర్షించింది: ఉదాహరణలు :

ఎ. ధన్యతలు, మత్త. 5:3 - (పట్టిక నొక్కి చెప్పబడింది).

బి. యోహాను. 14:1 (క్రొత్త అంశము).

సి. రోమా 9:1 (క్రొత్త విభాగము).

డి. II కొరి. 12:20 (పట్టిక నొక్కి చెప్పబడింది).

3. ఇవ్వబడిన వాక్యభాగములో పదములు, వాక్య భాగములు మరలా మరలా చెప్పబడుట. ఉదాహరణలు:

"దేవుని మహిమకు కీర్తి కలుగుటకై" (ఎఫే. 1:6, 12, 14). ఈ వాక్య భాగము త్రిత్వములోని ముగ్గురు వ్యక్తుల పనిని తెలియజేయుచున్నది.

4. పదముల మధ్యలో జాతీయములు లేక పద విన్యాసములు (స్వరం) వాడుక.

ఎ. తేలికగా చెప్పే మాటలు euphemisms - మరణము అను నిసస్త్రదించు మాటలకు బదులుగా నిద్ర అను మాట వాడబడుట. యోహాను (11:11-14) లేక పాదములు అను మాటను పురుషుల అంగములకు వాడుట (రూతు. 3:7-8; I సమూ. 24:3).

బి. దేవునికి బదులుగా వాడు మాటలు Circumslocutions - దేవుని పేరుకు బదులుగా వాడబడిన పదములు, "పరలోక రాజ్యము" (మత్త. 3:21) లేక "పరలోకము నుండి ఒక స్వరము" (మత్త. 3:17)

సి. మాటల రూపాలు

1. విస్తరించి చెప్పుటకసాధ్యమైన (మత్త. 3:9; 5:29-30; 19:24)

2. శాంతముగా చెప్ప వార్ఖ్యాలాలు. (మత్త. 3:5; అ.కా. 2:36).

3. అచేతనమందు చేతనత్వారోపణము Personification (I కొరి. 15:55)

4. వక్రోక్తి (గల. 5:12)

5. పద్యభాగ పఠన భాగాలు (ఫిలి. 2:6-11)

6. పదముల మధ్య స్వర విన్యాసములు

ఎ. "సంఘము"

I) "సంఘము" (ఎఫే. 3:21)

II) "పిలుపు" (ఎఫే. 4:1,4)

III) "పిలువబడెను" (ఎఫే. 4:1,4)

బి. "స్వతంత్రులు"

I) "దాసి" (గల. 4:31)

II) "స్వాతంత్ర్యము" (గల. 5:1)

III) "స్వతంత్రులు" (గల. 5:1)

డి. సహజమైన భాష - సంస్కృతికి సంబంధించిన మరియు ప్రాముఖ్యమైన భాష.

1. "ఆహారము"నకు గుర్తుగా వాడబడినది (యోహాను. 4:31-34)

2. దేవాలయమునకు గుర్తుగా వాడబడినది (మోహాను. 2:19; మత్త. 26:61)

3. "ద్వేషము" అనునది "దయ"కు హెబ్రీ భాషలోని జాతీయము (ఆది. 29:31; ద్వితి. 21:15; లూకా 14:36; యోహాను. 12:25; రోమా.9:13).

4. అందరు × అనేకులు. యెషయా 53:6 ("all అందరు") ను 53:11 మరియు 12 ("many సమస్త జనులు") పోల్చి చూడుము. రోమా 5:18 మరియు 19లో ఇవి పర్యాయపదాలు.

5. ఒక ఏకైక పదముగా వాడుటకు బదులుగా సంపూర్ణమైన భాషా వాక్యముగా వాడుట. ఉదా: "ప్రభుమైన యేసుక్రీస్తు".

6. autos ప్రత్యేక రీతిలోవాడబడుట.

ఎ. ఇది ఆర్టికల్ (attributive position) ఆరోపించదగిన స్థితితో కూడా యుండినపుడు ఇది ఆయనవలె అని తర్జుమా చేయబడును.

బి. ఆర్టికల్ లేని స్థితిలో (Predicative position) Intensive reflective pronoun వలె స్థిరమని రూఢిపర్చునట్లు "తానే" "ఆమెయే" లేక "అదే" అని తర్జుమా చేయవచ్చును.

ఇ. మాతృభాష గ్రీకు భాష కాని బైబిలు విద్యార్థులు నొక్కి చెప్పబడిన (ప్రాముఖ్యత ఇవ్వబడిన విషయాలు) విషయాలను వివిధ మార్గాలలో గుర్తించవచ్చును.

1. అనలిటికల్ లెక్సికన్ మరియు ఇంటర్ లీనియర్ గ్రీకు / ఆంగ్లము నిఘంటువు ఉపయోగించుట ద్వారాను.

2. ఆంగ్ల తర్జుమాలు ఒక దానితో ఒకటి పోల్చి చూచుకొనుట ద్వారాను, ముఖ్యముగా తర్జుమాల సిద్ధాంతాల ద్వారాను. ఉదా: "word for word" తర్జుమాను (కె.జె.వి, ఎన్.కె.జె.వి, ఎ.ఎస్.వి, ఎన్.ఎ.ఎస్.బి, ఆర్.ఎస్.వి, ఎన్.ఆర్.ఎస్.వి) డైనమిక్ ఈక్వలెంట్"తో (విలియమ్స్, ఎన్.ఇ.వి, ఎన్.ఇ.బి, ఆర్.ఇ.బి, జె.బి, ఎన్.జె.బి, టి.ఇ.వి). ఇక్కడ ఒక మంచి సహాయకారి. బేకర్ ప్రచురించిన, ద బైబిల్ ఇన్ ట్వంటీ సిక్స్ లాంగ్వేజెస్.

3. Joseph Bryant rotherhan రచించిన, the Emphasised Bible, (Kreegel, 1994).

4. రాబర్ట్ యంగ్ రచించిన, యంగ్స్ లిటరల్ ట్రాన్స్‌లేషన్ ఆఫ్ ద బైబిల్ (గార్డియన్ ప్రెస్, 1976).

వ్యాకరము అధ్యయనము చేయుట విసుకు పుట్టించును గానీ సక్రమమైన వ్యాఖ్యానానికి ఇది అవసరము. ఈ క్లుప్త వివరణలు, వ్యాఖ్యానాలు, ఉదాహరణలు ఈ సంపుటిలో ఇవ్వబడిన వ్యాకరణ సంబంధమైన సూచనలను ఉపయోగించునట్లు గ్రీకు భాష తెలియని వారిని చైతన్య పర్చుటకును, ధైర్యపర్చుటకును ఇవ్వబడినవి. నిజముగా ఈ వివరణలు చాలా విపులముగా విశదీకరించబడినవి. వీటిని క్రొత్త నిబంధన శబ్ద లక్షణాలను బాగుగా అర్థము చేసుకొనుటకు మెట్లుగా ఉపయోగించుకొనవలెనే గానీ మూర్ఖమైన, కఠినమైన విదానములో ఉపయోగించకూడదు. ఈ వివరణలు చదువరులు ఇతర క్రొత్త నిబంధన వ్యాఖ్యానాలు అనగా శాస్త్రీయ వ్యాఖ్యాలను అర్థము చేసుకొనునట్లు బలపర్చును.

మనము మన తర్జుమాను బైబిలు లేఖన భాగాలలో ఉన్న సమాచార భాగాల ఆధారంగా పరిశీలన చేయాలి. వీటికి వ్యాకరణము దీనికి చాలా సహాయపడుతుంది; ఇతర చరిత్ర నిర్మాణము, వాక్య సందర్భము, వాడుకలో ఉన్న పదాలు, మరియు సమాంతర పాఠ్యభాగాలు కూడా ఉపయోగపడును.

## అనుబంధము రెండు

## సాహిత్యపరమైన విమర్శ

ఈ వ్యాఖ్యానములో కనుగొనబడిన సాహిత్యపరమైన విషయాలను వివరించు రీతిలో ఈ విషయం పట్ల స్పందింపవలెను. ఈ క్రింద ఇవ్వబడిన అంశముల పట్టిక ఉపయోగించుకొనవచ్చును.

**I**. మన ఆంగ్త బైబిలులోని సాహిత్య పరమైన ఆధారములు

ఎ. పాత నిబంధన గ్రంధము

బి. క్రొత్త నిబంధన గ్రంధము

**II**. "క్రింది స్థాయి విమర్శ" (సాహిత్య విమర్శ) యొక్క సమస్యల మరియు సిద్ధాంతాల క్లుప్త వివరణ.

**III**. సహాయకరమైన పఠనకు సూచింపబడిన ఆదారములు.

1. మన ఆంగ్ల బైబిలులోని సాహిత్యపరమైన ఆధారములు

**ఎ. పాత నిబంధన గ్రంధము**:

1. మెజోరిటిక్ టెక్స్ట్(ఎమ్‌టి) - క్రీ.శ. 100వ సం॥లో యూదు భోదకుడైన అఖీభ ద్వారా హెబ్రీ హల్లులతో వాక్యము తయారు చేయబడింది. అచ్చుల గుర్తులు, ఉచ్చరణలు, విరణలు, విరామ చిహ్నాలు, మరియు ఉపకరణాంశాలు 6వ శతాబ్దంలో ఆరంభమై 9వ శతాబ్దంలో ముగిసెను. మెజోరేట్స్ అనబడిన ఒక కుటుంబం ద్వారా ఇది జరిగినది. వారు ఉపయోగించిన వాక్య రూపములు మిష్న, తాల్మూద్, లూర్గమ్స్, ఫిషిట్టా మరియు వల్లేట్‌వాడిన వాక్యముల రూపములు వంటివి.

2. సెప్టుజింటు (LXX) - రెండవ టోలమీ (క్రీ.పూ. 285-246) ఆర్థిక సహాయంతో అలెగ్జాండ్రియా పుస్తక శాల కోసము 70 మంది పండితుల ద్వారా 70 దినములలో సెప్టుజింటు తయారు చేయబడినదని సాంప్రదాయము చెప్పుచున్నది. వాస్తవానికి ఈ తర్జుమా అలెగ్జాండ్రియా పట్టణములో నివసించుచున్న యూదా నాయకుని కోరిక మేరకు తయారు

చేయబడినది. ఈ సాంప్రదాయము అరిస్తీయస్ అను పత్రిక ద్వారా తెలియబడింది. భోదకుడు అఖ్బీబ (ఎమ్‌టి) ప్రతి నుండి వచ్చిన వివిధ హెబ్రీ సాహిత్య సాంప్రదాయముల పై సెప్టుజింటు తరచుగా ఆధారపడియున్నది.

3. మృత సముద్రపు చుట్టలు (DSS). ఏస్సెనీయులు అని పిలువబడిన యూదులలో నుండి విభజన పొందిన ఒక తెగ వలన రోమా పరిపాలన కాలంలో (క్రీ.పూ. 200- క్రీ.శ. 70) మృత సముద్రపు చుట్టలు వ్రాయబడినవి. మృత సముద్రపు చుట్టుప్రక్కల ఆయా ప్రాంతాలలో కనుగొనబడిన హెబ్రీ ప్రతులు, హెబ్రీ సాహిత్యానికి సంబంధించిన ప్రతులు (MT) మరియు LXX కుటుంబానికి కొద్దిపాటి వ్యత్యాసమున్నట్లు కనిపించును.

4. పాత నిబంధన గ్రంథము యొక్క తర్జుమాకు ఈ ప్రతుల పోలిక ఏ విధంగా ఉపయోగపడింది అను విషయాలకు సంబంధించిన కొన్ని నిర్దిష్టమైన ఉదాహరణలు.

ఎ. సెప్టుజింటు, మెజోరిటిక్‌ను అర్థము చేసుకొనుటకును, తర్జుమా దారులకును, పండితులకును సహాయపడుతుంది.

1. సెప్టుజింటులో యెషయా 52:14. "అలాగే అనేకులు నిన్ను చూచి విస్మయ మొందుదురు"

2. మెజోరిటిక్ ప్రతిలో యెషయా 52:14 "అలాగే నిన్ను బట్టి అనేకులు ఆశ్చర్యపడుదురు"

3. యెషయా 52:15లో సెప్టుజింటులోని సర్వనామము వాడకము స్థిరపర్చబడెను.

ఎ. సెప్టుజింటు, "అలాగే అనేక జనములు నిన్ను చూచి విస్మయ మొందుదురు".

బి. మెజారిటిక్ ప్రతి "అలాగే అతడు అనేక జనములను చిలకరించును"

బి. డి.యస్.యస్, మెజారిటిక్ లేఖనాలను గ్రహించుటకు అనువాదకులకు పండితులకు సహాయపడింది.

1. డి.యస్.యస్ లో యోషయా 21:8 "నా యేలిన వాడా, పగటివేళ నిత్యమును కావలి బురుజు మీద నిలుచున్నాను"

సి. యెషయా 53:11 వచనాన్ని గూర్చిన సమస్యను పరిష్కరించుటకు సెప్టుజింటు మరియు డి.ఎస్.ఎస్ సహాయపడినవి.

1. సెప్టుజింటు, డి.యస్.యస్, "అతని ఆత్మకు వేదన కలిగిన తరువాత, అతడు వెలుగు చూచును, అతడు తృప్తి పొందును"

2. మెజారిటిక్ లేఖన భాగము, "అతడు తనకు కలిగిన వేదనను చూచి తృప్తి నొందును"

**బి. క్రొత్త నిబంధన గ్రంథము:**

1. 5, 300 ప్రతులు లేక గ్రీకు క్రొత్త నిబంధన ప్రతులు ఇప్పటికినీ నిలిచి యున్నవి. 85 ప్రతులు పప్పిరి బెరడు పైననూ, మరియు 268 ప్రతులు మొత్తం భాగాలు పెద్ద అచ్చు అక్షరములలో (అన్షియల్) వ్రాయబడినవి. తదుపరి, క్రీ.శ. 18వ శతాబ్ద కాలములో ప్రస్తుతమున్న అచ్చులోనికి (చిన్న అక్షరములోనికి) మార్చి వ్రాయబడినవి. చేతి వ్రాతలో వ్రాయబడిన గ్రీకు వ్రాత ప్రతులు 2,700. మనము ఆరాధనలో పఠనకు ఉపయోగించు లేఖన ప్రతులు 2,100 కూడా మనము కలిగియున్నాము.

2. పప్పీరస్ బెరడు పైన వ్రాయబడిన క్రొత్త నిబంధన వాక్య భాగాలను కలిగిన 85 గ్రీకు వ్రాత ప్రతులు వస్తు ప్రదర్శశాలలో భద్ర పరచబడినవి. వాటిలో కొన్నింటిపై క్రీ.శ. రెండవ శతాబ్దము, మిగిలిన వాటిపై క్రీ.శ. మూడవ, నాల్గవ శతాబ్దపు తేదీలు కనుగొనబడినవి. వీనిలో ఏ ఒక్క ఎమ్.ఎస్.ఎస్. కూడా పూర్తి క్రొత్త నిబంధన లేఖ భాగాలను కలిగియుండలేదు. కేవలము ఇవి ప్రాచీన కాలమునాటి గ్రీకు క్రొత్త నిబంధన గ్రంథములు గనుక వాటిలో అనేక భేదాభిప్రాయాలున్నవని తీర్మానించలేము. స్థానికులు ఉపయోగించు నిమిత్తము అత్యవసరంగా వ్రాయించబడినవి. ఈ విధంగా వ్రాయించినపుడు ప్రత్యేక శ్రద్ధ ఏమియు తీసుకొనలేదు. దీనిని బట్టి అనేక భేధాభిప్రాయాలు కలిగి యున్నవి.

3. హెబ్రీ అక్షరము -- (అలెఫ్) లేక (01) అను పేరుతో పిలువబడే 'కోడెక్స్‌సైనైటికస్,' 'టిస్కెండర్' అనునతని ద్వారా సీనాయ్ పర్వతముపైన ఉన్న పరిశుద్ధ కేతరిన్ సన్యాస గృహములో కనుగొనబడినది. ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి సంబంధించినది, ఇది క్రొత్త నిబంధన మరియు పాత నిబంధనలు ఉండిన సెప్టుజింటు. ఇది "అలెగ్జాండర్ లేఖనము" వంటిది.

4. "ఎ" లేక (02) గా పిలువబడు 5వ శతాబ్దపు గ్రీకు వ్రాతప్రతి, కోడెక్స్ అలెగ్జాంద్రినస్, ఐగుప్తులోని అలెగ్జాంద్రియాలో కనుగొనబడినది.

5. "బి" లేక (03) అనబడే 'కోడెక్స్ వాటికానస్,' రోమ్ నందలి వాటికన్ లైబ్రరీలో కనుగొనబడినది. ఇది. 4వ, లేక 5వ శతాబ్దానికి సంబంధించినది. ఇది పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన కలిగిన సెప్టుజింటు. ఇది "అలెగ్జాంద్రియా లేఖనము" వంటిది.

6. "సి" లేక (04) అని పిలువబడే 5వ శతాబ్దానికి సంబంధించిన కోడెక్స్ ఎఫ్రాయిమి కొంతభాగము చిదిలమైపోయింది.

7. కోడెక్స్ బేజ. దీనిని 'డి' లేక (05) అని పిలుచుదురు. ఇది క్రీ.శ 5వ శతాబ్దానికి చెందిన గ్రీకు వ్రాతప్రతి. "ఇది వెస్టర్న్ టెక్ట్" అని పిలువబడు లేఖన భాగాలకు ముఖ్యమైన ఆధారము. దీనికి అనేక చేర్పులు జరిగినవి, కింగ్ జేమ్స్ వర్షన్‌కు ఇది ముఖ్య ఆధారము.

8. క్రొత్త నిబంధన ఎం.ఎస్.ఎస్ మూడు, లేక నాలుగు ప్రతులు కలిపి కొన్ని నిర్ధిష్ట స్వభావాలు కలిగి ఉన్న ఒక కుటుంబముగా చేయవచ్చును.

ఎ. ఐగుప్తులోని అలెగ్జాంఢ్రియా లేఖనము.

(1) సువార్తలు కలిగియున్న పి$^{75}$, పి$^{66}$ (క్రీ.శ 200)

(2) పౌలు పత్రికలు కలిగిఉన్న పి$^{46}$ (క్రీ.శ. 225)

(3) పేతురు, యూదు వ్రాయబడియున్న పి$^{72}$ (225-250)

(4) క్రొత్త నిబంధన మరియు పాత నిబంధన గ్రంథములను కలిగి యున్న, 'వాటికానస్' అని పిలువడే కోడెక్స్ బి.

(5) ఆరిజన్ ఈ లేఖనమునకు మాదిరి నుండి ఉదహరించుచున్నాడు.

(6) ఈ "లేఖనమునకు మాదిరి" చూపించు ఇతర ఎమ్.ఎస్.ఎస్ ప్రతులు. -- సి, ఎల్, డబ్ల్యూ, 33.

28... దక్షిణాఫ్రికాలోని వెసెర్న్ టెక్ట్స్

(1) దక్షిణ ఆఫ్రికాలో సంఘపితరులైన 'తెర్తూలియన్,' ' సిప్రియన్' మరియు ప్రాచీన కాలము నాటి లాటీను తర్జుమాల నుండి తీసుకొని ఉదాహరణలు.

(2) ఐరేనియస్ ఉదాహరణలు

(3) టాటియ మరియు ప్రాచీన కాలము నాటి ఫిలియన్ అనువాదముల నుండి ఉదాహరణలు

(4) కోడెక్స్ డి "బెజా" ఈ లేఖన మాదిరిని అనుసరించుచున్నది.

సి. కానిస్టెంటిన్ పట్టణములోని 'ఈస్టెర్న్ బైజంటైన్.'

(1) 5,300 ఎమ్.ఎస్.ఎఫలలో 80% ప్రతులలో ఈ లేఖన మాదిరి కనిపించును.

(2) అంతియొకయ సంఘ పితరులైన కప్పజోకియులు, 'క్రిసోస్టమ్,' మరియు 'తిరోడోరెట్'లు ఉదాహరించినది.

(3) కోడిక్స్ ఎ, సువార్తలలో మాత్రమే.

(4) కోడెక్స్ ఇ, (8వ శతాబ్దపు కాలము నాటికి). క్రొత్త నిబంధన గ్రంధమంతటికి.

డి. నాల్గవ లేఖన రకము సిజేరియన్. ఇది పాలస్తీనాకు సంబంధించినది.

(1) ఇది ముఖ్యముగా మార్కు సువార్తలో చూడగలము.

(2) వీటికి కొన్ని ఆధారములు పి$^{46}$, మరియు డబ్ల్యూ.

**II** "క్రిందిస్థాయి విమర్శ" లేక "సాహిత్యపరమైన" విమర్శల వలన సమస్యలు, మరియు సిద్ధాంతాలు.

ఎ. విభేదాలు ఏ విధంగా సంబంధించినవి.

1. పరాకు, యాధృచ్ఛికముగా (ఎక్కువ సంధర్భాలలో)

ఎ. ఒకే విధముగా నున్న రెండు మాటలలో కనుచూపు, చేవ్రాత సంధర్భములో ఒకదాని నుండి అదే విధమైన రెండవ దాని మీదకు, పోవుట వలన ఒకే విధమైన ఆ రెండు మాటల మధ్యలో ఉండిన వాక్యము తరచుగా వదిలివేయబడింది.

(1) ఒకే విధమైన రెండు పదములు లేక వాక్యములలో ఒక దాని నుండి కనుచూపు దొర్లిపోవుట వలన విడిచి పెట్టబడుట (ఒకే పదము రెండు పర్యాయములు సంభవించినపుడు పొరపాటున ఒక దానిని విడిచి వేయుట)

(2) మనస్సు దొర్లిపోవుట వలన గ్రీకు లేఖన భాగములో వాక్యములు లేక వరుసలు రెండవ పర్యాయము వ్రాయుట (చూచి వ్రాసేవారు పొరపాటున వ్రాసిన దానిని మరలా వ్రాయుట)

బి. ఒకరు చెప్పుచుండగా మరియొకరు వ్రాయు సందర్భములో చెవి వినికిడి దొర్లిపోవుట ద్వారా స్పెల్లింగ్ సమస్యలు చోటు చేసుకుంటాయి. తరచుగా స్పెల్లింగ్ పొరపాట్లు సంభవించుట, గ్రీకు మాటకు సంబంధించిన ఒకే విధమైన

శబ్దాలు వచ్చుట జరుగుతుంది.

సి. ప్రాచీన గ్రీకు ప్రతులలో వచన విభాగాలు, అధ్యాయము విభాగాలు లేవు, స్వర గుర్తులు లేవు, మాటకు మాటకు మధ్య ఖాళీ కూడా లేదు. కొన్ని సంధర్భాలలో కొన్ని పదాలు నిర్మించుటకు మాటలను విడదీయుట సాధ్యమే.

2. ఉద్దేశ్యపూర్వకముగా.

ఎ. వ్రాయబడిన లేఖన భాగాల వ్యాకరణ రూపాన్ని సరిచేయుటకు చేసిన మార్పులు.

బి. ఇతర లేఖన భాగాలతో అర్ధవంతముగా కలుపబడునట్లు సరిచేయుటకు చేయబడిన మార్పులు. (సమాంతర వాక్య భాగాల మధ్య సమన్వయము).

సి. విడివిడిగా ఉన్న వాక్యభాగాలు ఒక పొడవైన వాక్యముగా కలుపుటకు చేసిన మార్పులు (వ్యత్యాసముగా ఉన్న రెండింటిని ఒకటిగా కలుపుట)

డి. లేఖనాలలో వారు గ్రహించిన సమస్యలు పరిష్కరించుటకు చేసిన మార్పులు. (I కొరి. 11:27 మరియు I యోహాను. 5:7-8).

ఇ. కొన్ని సందర్భాలలో సంధర్భాన్ని స్థిరపర్చుటకు, సరియైన అనువాదమునకు అనుకూలముగా ఉండుటకు ఒక రచయిత (శాస్త్రి) కొంత సమాచారమను అడుగు భాగములో వ్రాయుట దానిని రెండవ రచయిత (రెండవ శాస్త్రి) వాక్యము మధ్య భాగములో పెట్టుట ద్వారా కొంత సమాచారము కలుపబడింది.

బి. టెక్చువల్ క్రిటిసిజమ్ కు ఆధారమైన అభిప్రాయాలు (ఆయా సాహిత్య పరమైన విభేదాల నడుమ అసలు భావాన్ని నిర్దేశించుటకు ఇవ్వబడిన తార్కిక సూచనలు).

1. అతి వికారమైన, వ్యాకరణ విషయంలో అసహజమైన లేఖనము బహుశా మొట్టమొదటి (మూలమైన, ఆదిమ) ప్రతి.

2. అతి పొట్టిదైన ప్రతి, ఆదిమ ప్రతి.

3. ప్రాచీన ప్రతికే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది. ఎందుకనగా ఆదిమ ప్రతికి ఇది సమమైనదిగా ఉండుట వలనను, మిగిలిన అన్ని విషయాలలోను దానికి సమముగా ఉండుట వలనను దానికి ఆ విలువ ఇవ్వబడింది.

4. భౌగోళికంగా విభేదాలున్న ఎమ్.ఎస్.ఎస్ ఆదిమ ప్రతికి సమానమైనదిగా ఉన్నది.

5. సిద్ధాంతపరంగా బలహీనమైన ప్రతులు, చేవ్రాత ప్రతులు మార్చి వ్రాయు కాలానికి వేదాంత పరమైన సమస్యలు, ఉదా: త్రిత్వము I యోహాను. 5:7-8. మొదలగు వాటికి ప్రాధాన్యత ఇవ్వబడాలి.

6. ఇతర విపరీతార్ధములకు కారణాలను వివరించగల ఉత్తమమైన ప్రతి.

7. అభ్యంతర పర్చే ఈ విపరీతార్థాలను సమతుల్య పర్చేందుకు సహాయపడే రెండు ఉదాహరణలు.

'ఎ. జె. హెరాల్డ్ గ్రీన్‌లీస్, ఇంటర్డక్షన్ టు న్యూ టెస్ట్‌మెంట్ టెక్చువల్ క్రిటిసిజమ్'. అను తన గ్రంధములో ఈ విధంగా చెప్పాడు.

"క్రైస్తవ సిద్ధాంతమేదియు సమస్యాత్మకమైన లేఖన భాగముపై ఆధారపడలేదు. క్రొత్త నిబంధన విద్యార్ధి ప్రేరేపింపబడి వ్రాయబడిన అసలు (ఆదిమ) లేఖనాలను విడిచిపెట్టి బలమైన భక్తితోను, సిద్ధాంత పరంగా బలముగాను ఉండవలెనని కోరుకొను విషయంలో జాగ్రత్త వహించాలి". (పే. 68)

'బి. డబ్ల్యూ. ఎ.క్రిస్‌వెల్, గ్రేగ్ గేలిసన్ గ్రంధమైన ద బ్రిమింగ్ హోమ్ న్యూస్'లో ఇలా చెప్పాడు. బైబిలులో ఉన్న ప్రతీమాట ప్రేరేపించబడినదని నేను నమ్ముట లేదు, "కనీసం వందల సంఖ్యలో ఉన్న తర్జుమాల ద్వారా ఆధునిక ప్రపంచంలోని ప్రజలకు అందించబడు మాటలలోని ప్రతీమాట ప్రేరేపణ వలన కలిగినదని నేను నమ్ముట లేదు". క్రిస్ ఇలా చెప్పాడు: సాహిత్యపరమైన విమర్శయందు నమ్మిక యుంచిన వ్యక్తిని. అదేవిధంగా, 16వ అధ్యాయములో రెండవ సగము అబద్ధపు భోద అని నేను నమ్ముచున్నాను, అది ప్రేరేపింపబడినది కాదు, అది కేవలము చేర్చబడింది... మీరు ఈ వ్రాత ప్రతులను ఇతర వ్రాత ప్రతులలో పోల్చిచూచిన యెడల మార్కు సువార్తలో ఈ విధమైన ముగింపు లేదు. ఎవరో దీనిని చేర్చి ఉంటారు"...

ఎస్.బి.సి.లో పొరపాటులను గుర్తించు సభకు మూల పురుషుడు కూడా యోహాను 5వ అధ్యాయము బెతేస్థా కోనేరు వద్ద యేసును గూర్చిన సమాచారములో క్రొత్తగా కల్పించి చేర్పించిన విషయాలు ఉన్నవనుటకు ఆధారమని చెప్పెను. మరియు యూదా ఇస్కరియోతు మరణాన్ని గూర్చిన ఇద్దరి సమాచారాన్ని చర్చించాడు. (మత్త. 27; అ.కా.1). "ఇది

కేవలము ఆత్మహత్యను గూర్చిన మరియొక ఆలోచన", ఒక వేళ ఇది బైబిలు గ్రంథములో ఉన్న యెడల దానిని గురించిన వివరణ తప్పక దానిలో ఉండును" అని క్రిస్‌వెల్ చెప్పాడు. ఇస్కరియోతు యూదా ఆత్మహత్యను గురించిన రెండు విధములైన సమాచారములు బైబిలులో ఉన్నది", అని కూడా క్రిస్‌వెల్ అన్నాడు. "టెక్చువల్ క్రిటిసిజమ్" ఒక అద్భుతమైన విజ్ఞానము. ఇది ఒక నాటితో తీరే సమస్యకాదు, ఇది అధిక ప్రసంగము కూడా కాదు. ఇది శక్తివంతమైనది మరియు కేంద్రమునైయున్నది.

**III.** చేతివ్రాత ప్రతుల సమస్యలు (టెక్చువల్ క్రిటిసిజమ్ సాహిత్యపరమైన విమర్శ)

ఎ. తదుపరి పఠనానికి సూచించబడిన ఆధారములు

1. 'బిబ్లికల్ క్రిటిసిజమ్': ఆర్.హెచ్, 'హేరిసన్' రచించిన 'హిస్టారికల్,' లిటరరీ మరియు 'టెక్స్‌టువల్.'

2. ద టెక్ట్స్ ఆఫ ద న్యూ టెస్టమెంట్ : ఇట్స్ ట్రాన్స్‌మిషన్, కరప్షన్ మరియు రిస్టోరేషన్, రచన : బ్రూస్ ఎమ్. మెట్జర్.

3. 'ఇంటర్డక్షన్ టు న్యూ టెస్టమెంట్ టెక్స్‌టువల్ క్రిటిసిజమ్', రచన, జె.హెచ్. గ్రీన్‌లీ.

## అనుబంధము మూడు

## పదకోశము

**దత్త స్వీకారము:** ఇది యేసుకు దైవత్వమునకు గల సంబంధాన్ని గురించిన ప్రాథమిక ఆలోచనలలో ఒకటి. యేసు అన్ని విషయాలలోనూ మానవుడనియు, బాప్తిస్మము సమయంలో ప్రత్యేకమైన మార్గములో ఆయన దత్తత చేసుకొనబడెను అను విషయం ప్రాథమికంగా ఉద్దేశింపబడింది. (మత్త. 3:17; మార్కు 1:11), లేక ఆయన పునరుద్ధాన సంధర్భములో (రోమా. 1:14) యేసు మాదికరమైన జీవితాన్ని జీవించాడు, ఒక సంధర్భములో (బాప్తిస్మము, పునరుద్ధానము) ఆయన తన కుమారునిగా దత్త స్వీకారము చేసుకొనెను. (రోమా 1:4; ఫిలి. 2:9). ఇది ఆదిమ సంఘాలలోను, 8వ శాతాబ్దములోను అతి కొద్దిమంది నమ్మిన ఆలోచన దేవుడు మానవుడుగా వచ్చుటకు బదులు మానవుడు దేవుడుగా మారాడు. (అవతారము).

కుమారుడైన దేవుడు ఆది యందే ఉండిన దైవము, మాదిరి కరమైన జీవితము జీవించుటకు హెచ్చరించబడుట, బహుమానము పొందుట యనునది మాటలలో చెప్పుట చాలా కష్టతరమైన విషయము. ఒకవేళ ముందుగానే దేవుడై యుండినట్లైతే ఆయన ఎలా బహుమానము పొందును? ఆయన ముందుగానే దైవ సంబంధమైన మహిమ కలిగియుండినట్లైతే మరలా ఎలా అధికంగా గౌరవము పొందును? ఇది సంగ్రహించుట చాలా కష్టము. ఏదో విధంగా, దేవుని చిత్తాన్ని నెరవేర్చినందుకు ఒక ప్రత్యేకమైన రీతిలో తండ్రి యేసును ఘనపర్చాడు.

**అలెగ్జాండ్రియా పాఠశాల :** బైబిలు తనదైన శైలిలో వ్యాఖ్యానించు ఈ పాఠశాల క్రీ.శ. 2వ శతాబ్దములో అలెగ్జాండ్రియాలో వృద్ధి చెందింది. ఈ పాఠశాల ప్లేటో అనుచరుడైన ఫీలో యొక్క వ్యాఖ్యాన నియమాలను అనుసరించును. ఇది తరచుగా 'రూపకాలంకార నియమము' అని పిలువబడుతుంది. పునరోద్ధరణ కాలము వరకు దీనిని అధికారికమైన నియమముగా పరిగణించిరి. దీనికి తగిన సిద్ధాంత కర్తలు ఆరిజన్ మరియు 'అగస్టీన్.' మోజెస్ సిల్వా రచించిన, 'హేజ్ ద చర్చ్ మిస్‌రెడ్ ద బైబిలు' చూడుము. (అకడమిక్, 1987).

**అలెగ్జాండ్రినస్:** ఐగుప్తులోని అలెగ్జాండ్రియానందు గల, 5వ శతాబ్దానికి సంబంధించిన గ్రీకు వ్రాత ప్రతిలో పాత నిబంధన గ్రంథము, అప్రమాణిక గ్రంధాలు మరియు క్రొత్త నిబంధన గ్రంథములోని అనేక భాగాలు ఉన్నవి. మన క్రొత్త నిబంధన గ్రంథము మొత్తానికి ఇది ఒక ముఖ్య ఆధారము. (మత్తయి, యోహాను, మరియు II కొరింథి పత్రికలోని కొన్ని భాగములు మినహా). ఎప్పుడైతే ఈ వ్రాత ప్రతి, 'ఏ' అని పిలువబడినది, మరియు "బి" అని పిలువబడిన వ్రాత ప్రతి (వాటికానస్) ఒక దానితో ఒకటి ఏకీభవించినదో, అప్పుడది అన్ని భాషలలోని లేఖనాలకు ఆధారమని పండితులు అంగీకరించిన సందర్భములనేకములున్నవి.

**రూపకాలంకారము:** ఇది ప్రాథమికంగా అలెగ్జాండ్రియా యూదా మతములో వృద్ధి చెందిన ఒక విధమైన బైబిలు వ్యాఖ్యానము. అలెగ్జాండ్రియా వాడైన ఫీలో అనునతని ద్వారా ఇది వ్యాప్తి చెందింది. ఈ సిద్ధాంతము యొక్క ఉద్దేశ్యమేమనగా బైబిలు నందలి చారిత్రాత్మక నిర్మాణాన్ని, రచనాపరమైన సంబంధాన్ని, విడిచిపెట్టి లేఖనాన్ని ఒక వ్యక్తి యొక్క సంస్కృతికి, తాత్విక నియమావళికి తగినట్లుగా మల్చుట. లేఖనములోని ప్రతీ పాఠ్యాంశములో దాగివున్న ఆత్మీయ భావాన్ని బయటకు తీయుటయే ఇది కోరుకొనును. మత్తయి సువార్త 13, యేసు, గలతీ పత్రిక 4లో పౌలు పోల్చుట ద్వారా సత్యమును ప్రజలకు అందించారు. ఇది పూర్తిగా రూపకాలంకారములో లేదు గానీ వేరొక దానితో పోల్చి చెప్పు విధానము.

అనలిటికల్ (పరిశీలన) నిఘంటువు. ఇది ఒక వ్యక్తికి క్రొత్త నిబంధనలోని ప్రతీ గ్రీకు వ్యాకరణ రూపాన్ని గుర్తించుచుటకు సహాయపడు ఒక పరిశోధనా విధానము. ఇది గ్రీకు అక్షరముల క్రమములో, గ్రీకు రూపములు,

ప్రాథమిక వివరణలను సమకూర్చుట.

లేఖన భాగాల మధ్య సమతుల్యత. ఇది, బైబిలు అంతయు దేవుని ప్రేరేపణతో వ్రాయబడింది గనుక విభేదించే నియమాలు ఏమియు ఉండవుగానీ అదే భావమునిచ్చు లేదా సమీప భావమిచ్చు మాటలు అను ఆలోచనను వివరించుటకు ఉపయోగించు ఒక వాక్యము. ఇది ముందటి వాక్యానికి సరిపడు భావమును కలిగియున్నది అను ముందటి అంగీకారమే బైబిలు వాక్య భాగాలను విరించుటకు సమాన భావము గల వాక్య భాగాలను ఎన్నుకొనుటకు ఆధారము.

**సందేహము:** ఇది అనిశ్చయతను సూచించుచున్నది. ఇది సాధారణంగా వ్రాయబడిన మాటలకు రెండు లేక దానికంటే ఎక్కువ భావములు ఉండినపుడు లేక ఒక సందర్భములో రెండు లేక ఎక్కువ విషయాలను గురించి చెప్పినపుడు ఈ సమస్య ఏర్పడును. ఉద్దేశ్యపూర్వకముగానే యోహాను ఈ విధమైన సందిగ్ధమైన పదాలను (రెండు భావాలను యిచ్చు మాట లేక వాక్యము) ఉపయోగించి యుండవచ్చును.

**మానవ గుణ లక్షణములు:** దీని భావము "మానవులు కలిగియుండు లక్షణములు కలిగియుండుట". ఈ పదము యొక్క భావము దేవునిని గూర్చిన మన మత భాషను వివరించుట. ఇది మానవులకు ఉపయోగించిన గ్రీకు పదము నుండి వచ్చినది. దీని భావము దేవుడు మానవుడైనట్టు మనము మాట్లాడుదుము. దేవునిని మానవులకు సంబంధించిన భౌతికమైన, సాంస్కృతిక, మానసిక లక్షణాలలో వివరించుట. (ఆది. 3:8; I రా. 22:19-23). ఇది కేవలము పోల్చి చెప్పుట మాత్రమే, ఏది ఏమైనప్పటికినీ దేవునిని గూర్చి చెప్పుటకు మానవ గుణ లక్షణాలు మినహా వేరే మార్గముగానీ, పదములు గానీ లేవు. గనుక, దేవుని గూర్చిన మన జ్ఞానము, సత్యమైనప్పటికినీ, అతి స్వల్పము.

**అంతియొకయ పాఠశాల:** ఇది బైబిలు వ్యాఖ్యానము చేయు ఒక పాఠశాల. ఇది సిరియాలో ఉన్న అంతిమొకయలో క్రీ.శ.మూడవ శతాబ్దంలో వృద్ధి చెందింది. ఇది ఐగుప్తులోని అలెగ్జాండ్రియా యొక్క రూపకాలంకార విధానానికి వ్యతిరేఖమైనది. ప్రాథమికంగా దీని దృష్టి బైబిలు యొక్క చారిత్రాత్మక భావము మీద ఉంటుంది. ఈ సిద్ధాంతము బైబిలును సాధారణమైన, మాన సంబంధమైన సాహిత్యముగా వ్యాఖ్యానించుచున్నది. ఈ పాఠశాల క్రీస్తుకు రెండు స్వభావాలు ఉన్నవాడి (నెస్టోరియనిజమ్) లేక ఒక స్వభావము (సంపూర్ణ దేవుడు, సంపూర్ణ మానవుడు) ఉన్నదా? యను సమస్యాత్మకమైన ఆలోచనను కలిగి ఉన్నది. రోమన్ కేతోలిక్ సంఘము దీనికి తప్పుడు భోద అను పేరు పెట్టింది, ఆ పాఠశాల పర్షియా దేశానికి మార్చబడింది, తరుపరి దానికి ప్రాధాన్యత తగ్గిపోయింది. ప్రాథమికంగా దీని విమర్శనా నియమాలు తరువాత కాలంలో శాస్త్రీయమైన ప్రోటస్టెంట్ సంస్కర్తల వ్యాఖ్యాన నియమాలుగా మారినవి. (లూదర్, కాల్విన్).

**ఏంటీ థీటికల్:** హెబ్రీ పద్యభాగములోని వరుసల మధ్యలో ఉన్న సంబంధాన్ని వివరించు మూడు పదములలో ఇది ఒక పదము. ఒక దానికొకటి వ్యతిరేఖమైన భావమునిచ్చు పద్యభాగములోని రెండు వరుసలకు సబంధించినది. (సామె. 10:1; 15:1)

భవిష్యత్ సంబంధమైన సాహిత్యము (అపోకలిప్టిక్ లిటరేచర్). ఇది ఒక ప్రధానమైన, కొన్ని సందర్భాలలో ప్రత్యేకమైన యూదుల ఒక రకపు సాహిత్యము. యూదులన ఇతర ప్రపంచ శక్తులు జయించినప్పుడు, ఆక్రమించుకొనినప్పుడు, ఉపయోగించబడిన రహస్యపువ్రాత. ఇది, స్వకీయమైన, విమోచకుడైన దేవుడు ప్రపంచాన్ని సృష్టించాడని, తన ఆధీనమందు ఉంచుకొన్నాడని రూఢిపర్చుచున్నది, మరియు ఇశ్రాయేలీయుల పట్ల ప్రత్యేకరమైన ఆశక్తి ఉన్నదనియు, ప్రత్యేక భద్రత కల్పించుచున్నాడనియు రూఢి పర్చుచున్నది. దేవుని ప్రత్యేకమైన ప్రయత్నము వలన మానవులకు అంతిమ విజయం దక్కుతుందని ఈ రచనలు చెప్పుచున్నవి.

ఇది అధికముగా గుర్తులలోను, అలంకరణలలోను ఉండి రహస్య భాషలో వ్రాయబడి ఉంటుంది. ఇది తరచుగా సత్యాన్ని రంగులలోను, సంఖ్యలలోను, దర్శనాలలోను, కలలలోను, దేవదూతల మధ్యవర్తిత్వములోను, రహస్య పదముల ద్వారాను మరియు మంచికి చెడుకు మధ్యగల వాడియైన ద్వైత్వ స్థితిని వ్యక్తపర్చుచున్నది.

ఈ రకపు రచనలకు కొన్ని ఉదాహరణలు (1) పాత నిబంధన గ్రంధములో యెహేజ్కేలు (అధ్యాయాలు 36:48), (దానియేలు 7:12), జెకర్యా; మరియు (2) క్రొత్త నిబంధనలో మత్త. 24, మార్కు 13; II థెస్సలోని కయులకు 2 మరియు ప్రకటన.

అపోలజిస్ట్ (అపోలజిటిక్స్) ఉత్తరవాది. "న్యాయశాస్త్ర సంబంధమైన ఉత్తరవాదము" అను గ్రీకు పదము నుండి వచ్చిన పదము ఇది. క్రైస్తవ విశ్వాసమునకు ఆధారము, మరియు విశిష్టమైన వాదములు ఇవ్వజూచు, క్రైస్తవ వేదాంతములో, ఒక ప్రత్యేక విభాగము. ఎ ప్రియోరి. ఇది ముందుగా "తలంపు కలిగియుండుట"కు పర్యాయపదము. ముందుగానే సత్యమని నిర్ధారించబడిన, ముందుగానే అంగీకరించబడిన వివరణల నుండి, నియమాల నుండి మరియు స్థితుల నుండి కారణాన్ని కనుగొనుటతో కూడి ఉంటుంది. ఏ విధమైన పరిక్ష, పరిశీలన లేకుండగానే ఇది అంగీకరింపబడుతుంది.

**ఏరియనిజమ్:** ఇది ఏరియస్ అనునతడు ప్రతిపాదించిన సిద్ధాంతము. ఏరియస్ అనునతడు ఐగుప్తులోని అలెగ్జాండ్రియా పట్టణమందు 3, 4 శతాబ్దాలలో నివసించిన ఒక సంఘపెద్ద. ఇతడు, యేసు - ఈ లోకములో జన్మించక మునుపే ఉనికిని కలిగియున్నాడనియు, కానీ దేవుడు కాడనియు (దేవునితో సమానుడు కాడు) ప్రతిపాదించాడు. బహుశా ఇతడు సామె. 8:22-31లో నుండి ఈ ఆలోచనను గ్రహించియుండవచ్చును. అలెగ్జాండ్రియా బిషప్పు దీనిని వ్యతిరేఖించాడు. ఈ వివాదాన్ని క్రీ.శ. 318లో ఆరంభించాడు. ఇది అనేక సంవత్సరములు కొనసాగింది. తూర్పు ప్రాంతపు సంఘాలలో ఏరియస్ ప్రతిపాదించిన సిద్ధాంతము అధికారిక విశ్వాస ప్రమాణమైంది. క్రీ.శ. 325లో నైసియా సమావేశము ఏరియస్‌ను అతని సిద్ధాంతాన్ని ఖండించింది, మరియు కుమారుడు తండ్రితో సమానుడని రూఢిపర్చింది.

**అరిస్టాటిల్:** ప్రాచీన గ్రీసు పట్టణంలోని తత్వ శాస్త్రజ్ఞులలో ఇతడు ఒకడు. ప్లేటోకును, మహా అలెగ్జాండరు యొక్క ఉపాధ్యాయునికినీ ఇతడొక విద్యార్థి. ఇతని ప్రభావము, ఈనాడు కూడా ఆధునిక విధ్యలోని వివిధ శాఖలకు ప్రాముఖ్యమైనదిగా ఉన్నది. ఎందుకనగా పరిశీలించుట ద్వారా, తరగతులుగా విభజించి గ్రహించుట ద్వారా జ్ఞానమును పెంపొందించుకొనవలెనని ఉద్ఘాటించాడు. ఇది శాస్త్రీయమైన సిద్ధాంతాలలో ఒకటి.

స్వహస్తాక్షరములు: ఇది బైబిలు మూల రచనలకు (అసలు రచనలకు) ఇవ్వబడిన ఒక పేరు. ఈ మూలములైన, చేతితో వ్రాయబడిన ప్రతులు పోగొట్టుకొనబడినవి. వాటి నుండి వ్రాయబడిన వాటినుండి వ్రాయబడినవి మాత్రమే నిలిచియున్నవి. ఇది హెబ్రీ, గ్రీకు, ప్రతులలోను, ప్రాచీన గ్రంధాలలోని లేఖన భాగాల మధ్య వ్యత్యాసాలలో అనేక వ్యత్యాసాలకు ఆధారమైనవి.

**బెజాయె:** ఇది 6వ శతాబ్దానికి చెందిన గ్రీకు, లాటీను వ్రాతప్రతి. ఇది "డి" అను పేరుతో పిలువబడుచున్నది. ఇది సువార్తలు, అ॥కార్యములు మరియు కొన్ని సాధారణ పత్రికలను కలిగిఉన్నది. ఇది అనేక మంది శాస్త్రుల (రచయితలు) చేత చేర్చబడిన భాగాలతో కూడియున్నది. ఇది కింగ్ జేమ్స్ వర్షన్ వెనుక ఉన్న అతి పెద్ద గ్రీకు వ్రాతప్రతి సాంప్రదాయమైన "టెక్సస్ రెసెప్టస్" నిర్మింపబడుటకు ఆధారమైయున్నది.

**పక్షపాతము (BIAS):** ఇది ఏదైనా ఒక విషయాన్ని గానీ, ఆ విషయాన్ని గూర్చి గానీ, దానిని చూచు విధానమును గూర్చిగానీ ముందుగా కలిగియున్న ఉద్దేశ్యాన్ని వివరించుటకు ఉపయోగించు పదము. ఏదైనా విషయాన్ని గురించిగాని, దానిని దృష్టించు విధానాన్ని గురించి గానీ మనస్సు పక్షపాతంగా ఆలోచించుట అసాధ్యము. కేవలము దురభిమానము పక్షపాత వైఖరికి నడిపించును.

**బైబిలు అధికారము:** ఈ పదము ఒక ప్రత్యేకమైన రీతిలో వాడబడింది. దీని భావము అసలు గ్రంధకర్త తాను ఏ కాలపు ప్రజలకు రచించాడో, ఆ కాలపు ప్రజలకు తానేమి చెప్పియున్నాడో దానిని గ్రహించుట మరియు దానిని మన కాలపు ప్రజలకు అన్వయించుట. బైబిలు అధికారమును, సాధారణంగా బైబిలును మన ఒకే ఒక్క అధికారిక మార్గదర్శినిగా చూచుటయని వివరిస్తారు. ఏది ఏమైనప్పటికినీ, ప్రస్తత కాలపు వెలుగులో సరియైనవి కాని వ్యాఖ్యానాల నడుమ, నేను బైబిలు తర్జుమాను గురించిన తలంపు స్థితిని కొంచెం తగ్గించి, చారిత్రాత్మక, వ్యాకరణాత్మక సిద్ధాంతాల పద్దతి అని చెప్పుదును.

**కేనాన్:** ఈ పదము దేవుని వలన ప్రేరేపింపబడి వ్రాయబడినవని నమ్మబడిన వాటిని గురించి చెప్పుటకు ఉపయోగించు పదము. ఇది క్రొత్త నిబంధన గ్రంధము మరియు పాత నిబంధన గ్రంధములను గురించి చెప్పుటకు ఉపయోగించబడినది.

**క్రీస్తును కేంద్రముగా కలిగియుండుట:** క్రీస్తు కేంద్రమై యుండుటను గురించి చెప్పుటకు ఈ పదము ఉపయోగింపబడినది. యేసు బైబిలు అంతటికీ ప్రభువు అని చెప్పుటకు ఈ పదమును నేను ఉపయోగించుదును. పాత నిబంధన గ్రంధము ఆయనను చూపించుచున్నది, మరియు ఆయనే దాని నెరవేర్పును మరియు గురియై యున్నాడు.

**వ్యాఖ్యానము:** ఇది ఒక విశేషమైన రీతిలో ఉన్న పరిశోధనా గ్రంధము. ఇది బైబిలు సంబంధమైన గ్రంధముల పూర్వ చరిత్రను ఇచ్చును. తదుపరి, బైబిలులోని ప్రతి భాగము యొక్క భావమును వివరించును. కొంత వరకు అన్వయించుకొనుట మీద దృష్టి యుంచును గానీ ఎక్కువ శాతము గ్రంధమందలి పాఠ్య భాగాలను శాస్త్రీయమైన పద్ధతిలో వివరించుటకు ప్రయత్నించును. ఈ గ్రంధములు సహాయకరమైనవే కానీ ప్రాధమికంగా పాఠ్యభాగాన్ని చదివిన తరువాత గానీ ఈ వ్యాఖ్యాన గ్రంధాన్ని చదవకూడదు. వ్యాఖ్యానకర్తల వ్యాఖ్యానము ఖచ్చితమైనది కానిదిగా ఎప్పుడునూ ఉండకూడదు. వివిధ రకాల వేదాంతపరమైన తలంపులతో వ్రాయబడిన ఆయా వ్యాఖ్యానాలను ఒక దానితో ఒకటి పోల్చి చూచుట సహాయకరంగా ఉండును.

**పదకోశము:** బైబిలు అధ్యయనానికి ఇది ఒక విధమైన పరిశోధనా సాధనము. ఇది పాత నిబంధన మరియు క్రొత్త

నిబంధన గ్రంథములలోని ప్రతీ పదము యొక్క ప్రతీ స్పందనను పట్టిక రూపములో కలిగి ఉంటుంది. ఇది వివిధ రకములుగా ఉపయోగపడును. (1) ఏదైన ఒక ఆంగ్ల పదము వెనక, ఏ హెబ్రీ లేదా గ్రీకు పదము ఉన్నదను విషయాన్ని నిర్ధారించును; (2) అదే హెబ్రీ లేదా గ్రీకు పదము ఉన్న ఇతర పాఠ్యభాగాలతో సరిపోల్చుతుంది. (3) ఒకే ఆంగ్ల పదములోనికి తర్జుమా చేయబడిన వేర్వేరు హెబ్రీ మరియు గ్రీకు పదాలను చూపించును. (4) ఆయా పుస్తకాలలో, ఆయా రచయితల వలన ఒకే పదము తరుచుగా వాడబడుటను చూపించును, (5) బైబిలులో ఒక పాఠ్యభాగము ఎక్కడ ఉన్నదో చూపించును.

**డిడక్టీవ్:** ఈ పద్ధతి, తర్కము లేక కారణాన్ని వెతుకుట అనునది, కారణాలను వెదుకుట ద్వారా సాధారణ నియమ నిబంధనల నుండి ప్రత్యేకమైన అన్వయింపులకు ప్రయాణము చేయును. ఇది ప్రత్యేక విధానాలతో ఆరంభమై సాధారణ ముగింపు (సిద్ధాంతాలు) నిచ్చు సాంకేతిక పద్ధతియైన ఇండక్టీవ్ పద్ధతిలో కారణాలను వెతుకు పద్ధతికి వ్యతిరేఖమైనది.

**డైయలెక్టిక్:** ఇది విభేదించుకొనునట్లు కన్పించు లేక వ్యతిరేఖమైన తలంపులను ఒక చోట పెట్టి రెండింటిలో సరిపడు జవాబును వెతుకు పద్ధతిని డైయలెక్టిక్ అందురు. బైబిలులోని అనేక సిద్ధాంతాలు విభేదించుకొను జతలైయున్నవి. ముందుగా నిర్ణయింపబడుట - స్వచిత్తము; భద్రత - అంతము వరకు స్థిరముగా ఉండుట; విశ్వాసము - క్రియలు; నిర్ణయము - శిష్యత్వము; క్రైస్తవ స్వేచ్ఛ - క్రైస్తవ భాధ్యత.

**డైయస్పోర:** ఇది వాగ్దాన దేశానికి వెలుపల నివసించు చుండిన యూదులను గూర్చి చెప్పుటకు పాలస్తీ యూదులు వాడిన గ్రీకు సాంకేతిక పదము.

**డైనమిక్ ఈక్వలెంట్:** See Page 395 - Paraphrase.

**ఎలక్టిక్:** టెక్ష్చువల్ క్రిటిసిజమ్‌కు సంబంధించి ఉపయోగించు పదము. ఇది అసలు వ్రాత ప్రతికి సమీప భావము నిచ్చు గ్రీకు ప్రతులను ఎన్నుకొను ఉద్దేశ్యముతో వాడబడుటను సూచించుచున్నది. ఏ కుటుంబానికి చెందిన గ్రీకు ప్రతులైనను అసలు వ్రాత ప్రతికి సమానమైనదను సిద్ధాంతాన్ని ఇది త్రోసిపుచ్చుతుంది. (వాల్టర్ క్లార్క్ రచించిన హౌ టు యూజ్ గ్రీక్ టెస్టమెంట్ స్టడీ ఎయిడ్స్, పే. 54-55).

**మృత సముద్రపు చుట్టలు:** ఇవి 1947లో మృత సముద్రపు పరిసరాలలో కనుగొనబడిన హెబ్రీ, గ్రీకు ప్రతులను సూచించుచున్నది. ఇవి మొదటి శతాబ్దములోని యూదా మతములోని ఒక మత గ్రంథాలయముగా ఉండినవి. క్రీ.శ. 60లలో రోమీయులు ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకొనుట వలనను, జెలోయుల యుద్ధా వలనను కలిగిన ఒత్తిడిని బట్టి ఈ ప్రతులను గుర్తింపబడ గలుగునట్టి మట్టి కుండలలో పెట్టి, గుహలలోను, బిలములలోను భద్రపర్చిరి.

Exegesis (భాష్యము) నిర్ధిష్టమైన పాఠ్యభాగాన్ని వ్యాఖ్యానించుటను గురించి చెప్పుటకు ఉపయోగించు ఒక సాంకేతిక పదము. దీని భావము "బయటకు నడిపించు" (పాఠ్యభాగము నుండి). ఇది పాఠ్యభాగాన్ని ధ్యానించుటలోని ఉద్దేశ్యాన్ని తెలియజేయును. ఈ విధంగా వ్యాఖ్యానించుటలోని ఉద్దేశ్యమేమనగా, వ్రాయబడిన కాలము, సాహిత్య రూపము, శబ్ద ప్రయోగాల క్షణములు, మరియు ఆ మాటల యొక్క ప్రస్తుత భావము ఆధారంగా అసలు రచయిత మనస్సును గ్రహించుట.

జనర్ (రకము) వివిధ రకాల సాహిత్య లక్షణాలను గురించి తెలియజేయు ఒక ఫ్రెంచి పదము. ఒకే విధమైన సాహిత్య లక్షణాలు కలిగిన ఆయా సాహిత్య రూపముల రకములను భాగములుగా విభజించుట దీని ఉద్దేశ్యము. ఉదా: చరిత్ర కథలు, పధ్యభాగము, సామెతలు, ప్రవచన సాహిత్యం, మరియు శాసనాలు.

**నాస్టిసిజమ్:** ఇది ఒక తప్పుడు సిద్ధాంతము. ఇది క్రీ.శ. 2వ శతాబ్దములో నాస్టిసిజమ్ అను సిద్ధాంత కర్తలు వ్రాసిన సిద్ధాంతాల వలన ఆవిర్భవించింది. అయినప్పటికినీ దీని తాలుకు ఆలోచన మొదటి శతాబ్దం నుండే యున్నవి. (దానికి పూర్వము కూడా).

రెండవ శతాబ్ద కాలపు వేలంటియన్ మరియు కెరింథియన్ నాస్టిసిజానికి సంబంధించినవిగా చెప్పబడు కొన్ని సిద్ధాంతాలు (1) శరీరము, ఆత్మ నిత్యత్వము గలవి (ఓంటోలాజికల్ నాస్టిసిజమ్). శరీరము పాప భరితమైనది, ఆత్మ పరిశుద్ధమైనది. ఆత్మయైయున్న దేవుడు పాపభరితమైన శరీరాన్ని (లోకాన్ని) సృష్టించు పనిలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. (2) దేవునికిని లోకమునకు మధ్య కొన్ని శక్తులు (అయానులు, లేక దూతల రకాలు) ఉన్నవి. వీటిలో చివరిది, అతి తక్కువ శక్తిగలది పాత నిబంధన గ్రంథమందలి, ప్రపంచాన్ని సృష్టించిన యెహోవా. (3) యెహోవా వలె యేసు కూడా ఒక శక్తి, అయితే కొలతలో అన్నిటికంటే పై వాడు, సత్యానికి అతి దగ్గర ఉన్నవాడు. కొంత మంది ఆయనను అందరికంటే పైనున్న వాడుగా లెక్కించుదురు గానీ, ఆయన, దేవుని కంటే కొంచెం తక్కువ వాడు; మరియు నిశ్చయముగా మానవావతారమెత్తిన దేవుడు కాడు (యోహాను 1:14). శరీరము పాప భరితమైనది గనుక, ఆయన పాప స్వభావము

దరించుకొనజాలడు, మరియు ఆయన దేవుడై యున్నాడు. ఆయన ఒక ఆత్మ స్వరూపియైయున్నాడు. (I యోహాను.1:1-3); మరియు (4) రక్షణయనునది విశ్వాసము ద్వారా, నియమింపబడిన వారికి అనుగ్రహింపబడు ప్రత్యేక జ్ఞానము ద్వారా కలుగును. పరలోకములో ప్రవేశించుటకు జ్ఞానము అవసరమైయున్నది. యూదా ధర్మ శాస్త్రము కూడా దేవనిని, చేరుటకు జ్ఞానమవసరమని భోదించుచున్నది.

నాస్టిసిజమ్ తప్పుడు భోదకులు రెండు వ్యతిరేఖ నియమాలు కలిగిన సామాజిక విధులను ప్రతిపాదించారు. (1) కొందరి ఉద్దేశ్యం ప్రకారము రక్షణకు జీవిత విధానముతో ఏ విధమైన సంబంధము లేదు. వారి దృష్టికి రక్షణ మరియు ఆత్మీయత అనునవి ప్రత్యేక, రహస్యమైన జ్ఞానములో యిమిడి యుండి, దేవదూతలు (అయానులు) సంచరించు స్థలాలలో ఉంచబడియున్నవి లేక (2) ఇతరుల ఉద్దేశ్యం ప్రకారం రక్షణకు జీవిత విధానము చాలా ప్రాముఖ్యము నిజమైన ఆత్మీయ జీవితానికి గుర్తుగా పరిశుద్ధ జీవిత ప్రతిపాదించుదురు.

**హెర్మేనిటిక్స్ :** ఇది వ్యాఖ్యానించుటకు ఉపయోగపడు నియమ నిబంధనలను గురించి చెప్పుటకు ఉపయోగించు సాంకేతిక పదము. ఇది నిర్థిష్టమైన నియమ నిబంధనలకు, ఒక కళయునైయున్నది. హెర్మేనిటిక్స్ బైబిలు పరంగాను, దైవ సంబంధంగాను, సాధారణంగా రెండు రకాలుగా విభజింపబడింది: సాధారణ నియమాలు, ప్రత్యేక నియమాలు. ఇవి బైబిలు నందు కనబడు వివిధ సాహిత్య రకములకు సంబంధించినది. ప్రతి సాహిత్య రకము ప్రత్యేక నియమ నిబంధనలను కలిగి యున్నప్పటికినీ వ్యాఖ్యాన సంబంధమైన కొన్ని సహజ ఆలోచనలు నియమాలు కలిగియున్నవి.

**హయ్యర్ క్రిటిసిజమ్ (Higher Criticism):** ఇది ఒక ఉన్నత స్థాయి బైబిలు వ్యాఖ్యాన విధానము. ఇది బైబిలులోని ఒక పుస్తకము యొక్క కాలమునాటి చరిత్ర మరియు ఆ పుస్తకం సాహిత్య నిర్మాణముపై ప్రభావము చూపును.

భాషీయము/జాతీయము (ఇడియం). ఈ పదము కొన్ని దేశాల సంస్కృతిలో ఒక వాక్యానికి బదులుగా వాడుతుంటాడు. ఈ వాక్యానికి, సాధారణ వాడుకలో వచ్చు భావానికి భిన్నమైన, ప్రత్యేక భావము ఉంటుంది. ఆధునిక కాలానికి సంబంధించిన కొన్ని ఉదాహరణలు : "చచ్చేంత మంచిది; లేక "నన్ను చంపెయ్యరా". బైబిలు కూడా ఈ విధమైన వాఖ్యాలను కలిగియున్నది.

**ప్రకాశించుట (Illumination) :** దేవుడు మానవాళితో మాట్లాడెను అని చెప్పుటకు ఉపయోగించు తలంపుకు ఇవ్వబడిన పేరు ఇది. ఈ తలంపు మొత్తాన్ని వ్యక్తపర్చుటకు మూడు పదములు ఉపయోగించుదురు. (1) ప్రత్యక్షీకరణము - దేవుడు మానవాళి జీవితములో కార్య నిర్వాహకుడు (2) ప్రేరేపింపబడుట ఇతర మానవుల నిమిత్తము వ్రాసి భద్రపర్చుట కొరకు, నియమింపబడిన కొంతమందికి, ఆ కార్యములను, వాటి భావాన్ని గూర్చిన గ్రహింపును కలుగజేసెను. మరియు (3) ప్రకాశించుట మానవులు ఆయన మర్మములను గ్రహించుటకు సహాయపడునట్లు తన జ్ఞానమును వారికి అనుగ్రహించెను.

**అనుమేయమైన (Inductive) :** ఇది వ్యక్తిగతమైన సమస్య నుండి లేక పరిస్థితుల నుండి సార్వత్రిక సమస్యకు లేక పరిస్థితికి కొనిపోవు తార్కిక విధానము. ఇది ఆధునిక విజ్ఞానానికి సంబంధించిన అశాస్త్రీయమైన విధానము. ఇది ప్రాధమికంగా అరిస్టాటిల్ అనుసరించిన విధానము.

**Inter Linear (వరుసల మధ్యలో వ్రాయుట) :** ఒక వాక్యము యొక్క నిర్మాణము, భావము గ్రహించుటకు బైబిలు భాషలు చదువుట తెలియని వారికి సమాయపడు ఒక రకమైన పరిశోధనా సాధనము. ఆదిమ బైబిలు భాషలలో నుండి ఆంగ్లములోనికి తర్జుమా చేసిన వాటిలో మాటకు మాట స్థాయిలో వ్రాయుట జరిగింది. ఈ సాధనము, (అనలికల్ లెక్సికన్) విడివిడిగా పరిశోధించే నిఘంటువుతో కలిసి హెబ్రీ, గ్రీకు భాషల రూపములు, ప్రాధమిక వివరణలు ఇచ్చును.

ప్రేరేపణ (Inspiration) ఇది బైబిలు రచయితలు, దేవుని నడిపింపు ద్వారా ఆయన దేవుని ప్రత్యక్షతను, ఖండితముగానూ, తేటగానూ వ్రాయబడిన లేఖనాల ద్వారా తన జనులతో మాట్లాడెను అని చెప్పుటకు ఉపయోగించు తలంపు. ఈ తలంపు మొత్తాన్ని వివరించుటకు మూడు పదములు వాడబడినవి (1) ప్రత్యక్షీకరణము - దేవుడు మానవాళి జీవితములో కార్య నిర్వాహకుడు (2) ప్రేరేపింపబడుట - ఇతర మానవుల నిమిత్తము, వ్రాసి భద్రపర్చుట కొరకు, నియమింపబడిన కొంతమందికి ఆ కార్యములను, వాటి భావాన్ని గూర్చిన గ్రహింపును కలుగజేసెను. మరియు (3) ప్రకాశించుట మానవులు ఆయన మర్మములను గ్రహించుటకు సహాయపడునట్లు తన జ్ఞానమును వారికి అనుగ్రహించెను.

**వివరణ భాష** (Language of description) : పాత నిబంధన వ్రాయబడిన జాతీయములకు సంబంధించి ఈ పదము వాడబడింది. ఇది మన ఐదు గుణాలకు సంబంధించి ప్రపంచము మనకు అగుపడు విధానాల గురించి ఇది మాట్లాడును. ఇది సాంకేతికమైన వివరణ గానీ, ఆ విధంగా ఉండవలసిన ఆవశ్యకత కలదిగానీ కాదు.

**న్యాయశాస్త్రము:** ఈ విధానాన్ని నియమ నిబంధనలను, ఆచార ఖర్మకాండాలను నొక్కి వొక్కానించు స్వభావముగలదిగా చెప్పుదురు. ఇది దేవుని వలన అంగీకరింపబడుటకు మానవులు వారి నియంత్రణ కలిగిన క్రియల మీద ఆధారపడుటకు ప్రేరేపించును. ఇది పరిశుద్ధుడైన దేవునికి, పాపియైన మానవునికి మధ్య నిబంధన సంబంధమైన బంధమునకు అవసరమైన రెండు కార్యములలో ఒకటైన బంధాన్ని తక్కువ చేసి క్రియలకు అధిక ప్రాధాన్యత నిచ్చునట్లు బలవంతం చేయును.

**Literal :** ఇది అంతిమొకయ నుండి వచ్చిన, పాఠ్యాంశముపై దృష్టియుంచి చేయు చారిత్రాత్మక వ్యాఖ్యాన విధానానికి మరియొక పేరు. దీని భావము ఇది ఉపమాన వాచకములలో ఉండియున్నప్పటికినీ, సాధారణమైన, స్పష్టమైన, మానవుల అనుదిన వాడుక భాషలో వ్యాఖ్యానించుటయని భావము.

**సాహిత్య రకము:** ఇది మానవులు తమ భావాలను ఇతరులకు వ్యక్తపర్చుటకు ఉపయోగించు వివిధ రకాలైన ప్రసార సాధనాలైన పద్యభాగము, చరిత్ర సంఘటనలను సూచించుచున్నది. వ్రాయబడిన సాహిత్య రకములన్నిటికీ వివిధ సాధారణ నియమాలు కలిగి ఉండుటతో పాటు ప్రతీ రకానికి ప్రత్యేకమైన నియమాలు కూడా ఉండును.

**సాహిత్య విభాగము:** బైబిలు గ్రంథములోని ఆయా పుస్తకాలలో ఉన్న వివిధ తలంపులను గురించి చెప్పే భాగాలను ఇది సూచించుచున్నది. ఇది కొన్ని వచనాలను, పేరాగ్రాఫ్ విభాగాలను అధ్యాయాలను కలిగి ఉంటుంది. కేంద్రమైయున్న తలంపును కలిగి ఉన్న వ్యక్తిగత విభాగము.

**Lower Criticious: "టెక్స్చువల్ క్రిటిసిజమ్" చూడుము.**

**వ్రాతప్రతి:** ఇది గ్రీకు క్రొత్త నిబంధనకు సంబంధించిన గ్రీకు ప్రతులు. సాధారణంగా వీటిని వివిధ రకాలుగా విభజించిరి. (1) వాటిని వేటి మీద వ్రాసిరో దానిని బట్టి (పప్పీరస్, చర్మము) (లేక) రచనల రూపమును బట్టి (అచ్చు అక్షరములు, లేక దీనిని ఎమ్.ఎస్ (Ms. ఏక వచనము) లేక "ఎమ్.ఎస్.ఎస్. (Mss బహువచనం)గా గుర్తించిరి.

**మెజోరిటిక్ టెక్స్ట్:** ఇది అచ్చులును, ఇతర రచనా పరమైన గుర్తులను కలిగియుండిన, వేదాంత పండితుల సంతానము ద్వారా తయారు చేయబడిన 9వ శతాబ్దపు కాలము నాటి పాత నిబంధన హెబ్రీ బైబిలు యొక్క వ్రాత ప్రతిని సూచించుచున్నది. మన పాత నిబంధన ఆంగ్ల ప్రతికి ఇది ఆధారమైయున్నది. మృత సముద్రములో కనుగొనబడిన వ్రాత ప్రతికి సమానమైనది, ముఖ్యముగా యెషయా గ్రంథముగా గుర్తించడమైనది. ఇది ఎమ్.టి. (MT) గా పిలవబడింది.

**ఉత్ప్రేక్షాలంకారము (Metonymy)** : ఇది ఒక వస్తువు యొక్క పేరును, దానితో కూడ ఉన్న మరియొక దానిని గురించి వివరించుటకు ఉపయోగించు ఒక వాక్యరూపము. ఉదా: "నీటి పాత్ర కాగుచున్నది" దీని అసలు భావము "పాత్రలోని నీళ్ళు కాగుచున్నవి.

**మురటోరియన్ వ్రాత ప్రతులు (Muratorian Fragments):** ఇది క్రొత్త నిబంధన గ్రంథమందలి ప్రామాణిక గ్రంథాలను (పుస్తకాలను) సూచించుచున్నది. ఇది క్రీ.శ 200 సం॥లో వ్రాయబడింది. ఇది ప్రొటెస్టెంటు సంఘములు ఉపయోగించుచున్న 27 పుస్తకముల బైబిలును పోలి ఉంటుంది. ఇది 4వ శతాబ్దానికి ముందే రోమా సామ్రాజ్యములోని ఆయా ప్రాంతాలలో ఉన్న సంఘాలన్నీ కూడి దీనిని తయారుచేసినవి అని స్పష్టంగా తెలియజేయుచున్నది.

**సాధారణ ప్రత్యక్షత:** దేవుడు తనను తాను మానవులకు ప్రత్యక్ష పర్చుకొను విధానాలలో ఇది ఒకటి. ఇది సాధారణ క్రమము (రోమా 1:19, 20) మరియు నీతి యుక్తమైన మనస్సాక్షిని (రోమా 2:14-15) కలిగి ఉంటుంది. దీనిని గూర్చి కీర్త. 19:1-6 మరియు రోమా 1-2లో ప్రస్తావించబడింది. ఇది బైబిలు ద్వారాను, నజరేయుడైన యేసుక్రీస్తు ద్వారాను తనను తాను బయలు పర్చుకున్న ప్రత్యేక ప్రత్యక్షతను విభేదిస్తుంది.

ఈ వేదాంతపరమైన విధానము "Old Earth" అను ఉద్యమం ద్వారా క్రైస్తవ శాస్త్రవేత్తల ద్వారా మరలా నొక్కి వక్కాణించబడింది. (హు రోస్, రచనలు). సత్యమంతము దేవుని సత్యము అని సూచించుటకు ఈ విధానమును వారు ఉపయోగించిరి. ప్రకృతి దేవునిని గురించిన జ్ఞానమునకు తెరచిన పుస్తకం వంటిది; ఇది ప్రత్యేక ప్రత్యక్షతకు వ్యత్యాసమైనది (బైబిలు). ప్రకృతి క్రమాన్ని గురించి పరిశోధించు స్వాతంత్రాన్ని ఇది శాస్త్రవేత్తలకు కలిగిస్తుంది. ఇది సాంకేతికమైన ప్రాశ్చాత్య ప్రపంచాన్ని గురించి చెప్పుటకు శాస్త్రవేత్తలకు ఒక మంచి అవకాశమని నా అభిప్రాయము.

**నెస్టోరియన్ సిద్ధాంతము:** నెస్టోరియస్ అనునతడు, కానిస్టెంటిన్ నోపుల్ పట్టణంలో 5వ శతాబ్ద కాలములో జీవించిన ప్రధాన బిషప్. ఇతడు సిరియా దేశంలోని అంతియొకయలో తర్ఫీదు పొందిన వాడు, ఇతడు ఏసుక్రీస్తుకు రెండు స్వభావములున్నవని, ఒకటి మానవ స్వభావము, రెండు దైవ స్వభావము. అవి సంపూర్ణముగా ఉన్నవని ప్రతిపాదించాడు. అలెగ్జాండ్రియా సిద్ధాంతమైన ఒకే ఒక్క స్వభావము కలవాడు అను సిద్ధాంతాన్ని ఉల్లంఘించింది. నెస్టోరియన్ యొక్క

ముఖ్య ఉద్దేశ్యము మరియ "దేవుని తల్లి" అను బిరుదు ఇచ్చుట. అలెగ్జాండియా వాడైన సిరిల్, అంతియొకయలోని అదే శిక్షణ వలన ప్రభావితుడై నెస్టోరియస్ సిద్దాంతాన్ని వ్యతిరేఖించాడు. అంతియొకరు చరిత్రా ఆధారంగా వ్యాకరణ పరంగా, సాహిత్య నియమాల వెలుగులో వ్యాఖ్యానము చేయుచుండెడిది, అయితే అలెగ్జాండ్రియా, నాలుగు విధాలైన (రూపాలంకారాల ఆధారంగా వ్యాఖ్యానించుట) వ్యాఖ్యానాలకు ముఖ్య పట్టణమై యున్నది. నెస్టోరియస్ ఉద్యోగము నుండి తొలగింపబడి చెరసాలలో వేయబడెను.

అసలు రచయిత (Original Author) ఇది ఆదిలో లేఖనాలను వ్రాసిన గ్రంధకర్తలను / రచయితలను సూచించుచున్నది.

**పప్పిరి:** ఐగుప్తు దేశమునకు సంబంధించిన, వ్రాయుటకు ఉపయోగించు ఒక విధమైన మొక్కల బెరడు. ఇది నదులలో ఉండు రీడ్స్ అను మొక్కల నుండి తీయబడుతుంది. వీటి మీదనే మన ప్రాచీన గ్రీకు క్రొత్త నిబంధన ప్రతులు వ్రాయబడినవి.

**సమాంతర వాక్య భాగాలు** (Parallel Passages)**:** ఇవి బైబిలు అంతయు దేవుని వలన ఇవ్వబడినది అను తలంపును వ్యక్తపర్చేభాగాలు. మరియు, అందునుబట్టి విబేదించే పాఠ్యభాగాలను ఇవి ఐక్య భావమునకు తీసుకొని వచ్చును మరియు సరియైన రీతిలో వ్యాఖ్యానించును. అస్పష్టమైన, విభేదించే అంశాలను వ్యాఖ్యానించు సందర్భములో కూడా ఆ విధమైన ప్రయత్నం చేయు వారికి ఇది సహాయపడును. ఇవ్వబడిన పాఠ్యాంశానికి అవసరమైన స్పష్టమైన వాక్యభాగము, అదే విధంగా ఇతర అంశములకు అవసరమైన పాఠ్యభాగాలు కనుగొనుటకు కూడా ఇది సహాయపడును.

Paraphrase : ఇది బైబిలు తర్జుమాలకు సంబంధించిన ఒక సిద్ధాంతము. బైబిలు తర్జుమాలో ప్రతి పదము ఒక దానితో ఒకటి సంబంధాన్ని కలిగియున్నదను విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతీ హెబ్రీ, గ్రీకు పదాలకు ఏ భాషలో తర్జుమా చేయుచున్నవో ఆ భాషలో వాటి భావమును ప్రతి పదానికి అందించాలి. పదాలను, వాక్యాలను విడిచిపెట్టి కేవలం దాని భావాన్ని మాత్రము వ్యక్తపర్చే విధానాన్ని అవలంబింపకూడదని ఇది చెప్తుంది. ఈ రెండు సిద్ధాంతాల నడుమ అద్భుతమైన మరియొక విధానమేమనగా అసలు పాఠ్యభాగానికి ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి ప్రస్తుత కాలము నాటి వ్యాకరణ సంబంధమైన భాషీయము, జాతీయముల రూపములలోనికి తర్జుమా చేయబడవలెను. ఈ సంభాషణను గురించిన, స్పష్టమైన వివిధ రకముల సిద్ధాంతములను 'ఫీ' మరియు 'స్టూవర్ట్స్' రచించిన, 'హౌ టు రీడ్ ద బైబిల్ ఫర్ ఆల్ ఇట్స్ వర్త్,' పే.35లో చూడుము.

**పేరాగ్రాఫ్ విభాగము:** ఇది గద్య భాగములో వ్యాఖ్యానానికి అనువుగా ఉండే పాఠ్యభాగము. ఇది ఒకే ఒక్క ముఖ్య ఆలోచన మరియు దానికి సంబంధించిన ఇతర వివరణ ఉంటుంది. మనము ఈ విధమైన ముఖ్యాంశాలపై దృష్టి నిలిపిన యెడల చిన్న విషయాలను గానీ, అసలు రచయిత ఉద్దేశ్యమును గానీ అశ్రద్ధ చేయుము.

పరోకియలిజం (Parochialism) : ఇది ప్రాంతీయ వేదాంత / సాంస్కృతిక పరిస్థితులలో చొచ్చుకొని పోయిన పక్షపాత ధోరణి. ఇది బైబిలులో ఆయా రకముల ప్రజల సంస్కృతి మిళితమైయున్నదను సత్యాన్ని అంగకరించదు, లేక అన్వయించుకొనదు.

**'విభేదము'** (Paradex) **:** ఇది ఒక దానితో మరియొకటి విభేదించుకొను రెండు సత్యములను సూచించుచున్నది. రెండింటి మధ్యలో ఒక విధమైన ఒత్తిడి ఉండినప్పటికినీ రెండునూ సత్యములే. బైబిలులోని అనేక సత్యాలు విభేదించుకొను సత్యములుగానే పొందు పర్చబడినవి. బైబిలు సత్యాలు ఒంటరిగా అక్కడక్కడా ఉండు నక్షత్రములు కాదు, నక్షత్ర సమూహముల వలె ఉంచబడినవి.

**'ప్లేటో':** ఇతడు ప్రాచీన గ్రీసులోని తత్వవేత్తలలో ఒకరు. ఇతని తత్వము ప్రారంభ కాలము నాటి అలెగ్జాండ్రియా, ఐగుప్తులోని అనేక మంది పండితులను తదుపరి అగస్టీన్‌ను ప్రభావితం చేసింది. అతడు భూమి మీద మనకు కనిపించునదంతయు కేవలం ఊహ మరియు ఆత్మీయ మూల మూర్తి యొక్క నమూనాగా తలంచాడు. వేదాంత పండితులు తరువాత కాలములో ప్లేటో యొక్క సిద్దాంతాలు / ప్రయోగాలు ఆత్మీయ పరిధిలో సరిపోల్చి చూచిరి.

**ప్రాథమిక ఉద్దేశ్యము:** ఇది ఒక విషయాన్ని గురించి ముందుగానే మనము అర్థము చేసుకొని విధానమును సూచించుచున్నది. సాధారణంగా మనము వాక్యభాగాన్ని చదువక మునుపే దానిని గురించి నిర్ణయాలు, న్యాయ తీర్పులు చేస్తుంటాము. దీనిని పక్షపాతము, ముందుగానే నిర్ణయాలు తీసుకొనుట, ముందుగానే తలంచుట అని అందురు.

**'ప్రూఫ్ - టెక్స్టింగ్':** ఒక పాఠ్యభాగములోని లేఖనాన్ని, దాని వెను వెంటనే సంభవించు సందర్భము గానీ, తరువాత వచ్చు సందర్భము గానీ దృష్టిలో ఉంచుకొనకుండా ఇతర వచనాలను ఉదహరిస్తూ వ్యాఖ్యానించు విధానాన్ని ప్రూఫ్ - టెక్స్టింగ్ అని అందురు. ఇది అసలు రచయిత యొక్క ఉద్దేశ్యము నుండి వచనాలను తీసివేసి వ్యక్తిగత ఉద్దేశ్యాన్ని

రూఢీపర్చుటకు ఇతర వచనాలను అక్కడ ఉంచుట ద్వారా బైబిలు అధికారమును చూపించుటకు ప్రయత్నించుట.

**యూదు బోధకుల ఉద్దేశ్యములో యూదామతము:** యూదుల జీవితాలలో ఈ ఘట్టము బబులోను బానిసత్వము (క్రీ.పూ. 586-538)లో ఆరంభమైంది. యూదా యాజకుల, దేవాలయాల ప్రభావం తగ్గిపోయింది, యూదుల జీవితాలలో సునగోగుల పాత్ర అధికమైనది. యూదుల మతాతీత జీవితంలో యూద సంస్కృతి, సహవాసము, ఆరాధన, బైబిలు పఠనము ప్రాముఖ్యమును సంతరించుకొనినవి. ఇది యేసు కాలములో "శాస్త్రుల మతాని" కి 'యాజకుల మతాని'కి సరిసమానమైనదిగా ఉన్నది. క్రీ.శ. 70లో యెరూషలేము పతనము కాలములో శాస్త్రుల మతాచారములు పనిసయ్యుల మతాచారములను యేలుబడి చేయుటతో పాటు యూదుల మత సంబంధమైన జీవిత విధానాన్ని నిర్దేశించింది. ఇది ఆచరణ రీతిగానూ 'తాల్మూద్'లో వివరించిన విధానంలో ధర్మశాస్త్రమును విరించుట ద్వారాను వివరించవచ్చును.

ప్రత్యక్షత ఇది మానవులతో దేవుడు మాటలాడు తలంపునకు ఇవ్వబడిన పేరు. See Page 393.

Semantic Field : ఇది ఒక పదానికి సంబంధించిన భావములన్నింటిని సూచించును. ఇది నిజానికి ఆయా సందర్భాలలో ఆయా పదములు ఉపయోగించు విధానానికి సంబంధించినది.

**సెప్టుజింటు:** ఇది గ్రీకు భాషలోనికి తర్జుమా చేయబడిన పాత నిబంధన గ్రంధమునకు పెట్టబడిన పేరు. ఇది ఐగుప్తు దేశములోని అలెగ్జాంధ్రియా పట్టణములో ఉన్న పుస్తకశాల నిమిత్తము 70 దినాలలో 70 మంది యూదా పండితుల ద్వారా వ్రాయించబడినదని సాంప్రదాయము చెప్పుచున్నది. ఇది బహుశా క్రీ.శ. 250 వ్రాయబడి యుండవచ్చునని సాంప్రదాయము చెప్పుచున్నది. (నిజానికి ఇది వ్రాయుటకు సుమారు 100 సం॥ల కంటే ఎక్కువ సమయం అయ్యింది). ఈ తర్జుమా చాలా ప్రాముఖ్యమైనది. ఎందుకనగా (1) ఇది మెజోరిటిక్ ప్రతికి పోల్చిచూచుటకు ఆదిమ ప్రతిని మనకు యిచ్చుచున్నది; (2) ఇది 2వ మరియు 3వ శతాబ్దాలలోని యూదుల తర్జుమా స్థితిని మనకు తెలియజేయుచున్నది. (3) యేసు క్రీస్తును యూదులు తిరస్కరించుటకు మందు మెస్సను గురించిన వారి అభిప్రాయం మనకు తెలియ జేయుచున్నది. దీనిని "LXX" అని పిలుతురు.

**సైనాయ్‌టిక్:** ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి చెందిన గ్రీకు వ్రాతప్రతి. ఇది సీనాయి పర్వత ప్రాంతంగా చెప్పబడుచున్న "జెబెల్ మూస" అను ప్రదేశములో ఉన్న 'ప॥కేతరిన్' సన్యాస ఆశ్రమములో జర్మను దేశ పండితుడైన సండార్స్ అనునతని ద్వారా కనుగొనబడినది. ఇది హెబ్రీ వర్ణమాలలోని మొదటి అక్షరమైన ఆలెఫ్ తో ఆరంభించబడిన వ్రాతప్రతి. ఇది పాత, మరియు క్రొత్త నిబంధనలోని భాగములన్నింటిని కలిగి యున్నది. ఇది ప్రాచీన అన్షియల్ ఎమ్.ఎస్.ఎస్‌లలో ఒకటి.

**స్పిరుచవలైజింగ్:** ఇది ఉపమాలంకారమునుపయోగించి సత్యాన్ని వివరించుటకు సమానము. ఇది చరిత్ర, సాహిత్య సందర్భాన్ని విడిచిపెట్టి ఇతర పద్దతుల ద్వారా పాఠ్యభాగాన్ని వివరించుటను సూచించుచున్నది. (సాధారణంగా ఏ రెండు పదాలు ఒకే భావాన్ని కలిగి ఉండవు). సాధారణంగా వాటిలో ఏ ఒకటి ఉన్నప్పటికినీ వాక్యము యొక్క భావము మాత్రము మారదు. ఇది హెబ్రీ పద్యభాగములోని మూడు సమాంతర రూపములను కూడా సూచించుచున్నది. ఇది నిజమైన యెడల పద్యము భాగములో ఒకే భావాన్ని వ్యక్తపర్చే రెండు పంక్తులను సూచించుచున్నది. (కీర్త. 103:3).

**'శబ్ద ప్రయోగ లక్షణము' (Syntax):** ఇది గ్రీకు భాషలోని వాక్యము యొక్క నిర్మాణాన్ని సూచించుచున్నది. ఇది తలంపు యొక్క భావమంతటిని వ్యక్తపర్చునట్లు ఆయా వాక్య భాగాలను ఒక వాక్యముగా అమర్చుటకు సంబంధించనదై యున్నది.

**'సింథటికల్' :** ఇది హెబ్రీ పద్యభాగమునకు సంబంధించిన మూడు పదములలో ఒకటి. ఒక దానిపై మరియొకటిగా నిర్మించబడిన హెబ్రీ పద్యములలోని పంక్తులను గురించి చెప్పుచున్నది. కొన్ని సంధర్భాలలో దీనిని "కైమాటిక్" అని కూడా సంబోదించుదురు. (కీర్త. 19:7-9)

**'సిస్టమేటిక్ తియాలజి':** ఇది బైబిలు వ్యాఖ్యానములో ఒక భాగము. ఇది బైబిలు సత్యాలను, ఒకే విధంగా ఉండునట్టును, జ్ఞానయుక్తమైన రీతిలోను ఒక దానితో ఒకటి జతచేయుటకు ప్రయత్నించును. ఇది చారిత్రాత్మకమైనది కాక, తార్కికమైనదియు, వివిధ రకాలుగా క్రైస్తవ మత వేదాంతమును చెప్పుటయై యున్నది. (దేవుడు, మనిషి, పాపము, రక్షణ మొ॥).

**'తాల్మూద్':** యూదుల ఆచార వ్యవహారాలను ఒక క్రమ పద్ధతిలో అమర్చుటను తాల్మూద్ అందురు. ఈ ఆచార వ్యవహారాలు సీనాయి పర్వతము మీద మోషేకు దేవుని వలన ఇవ్వబడినవని యూదులు విశ్వసించుదురు. నిజానికి శతాబ్దాలుగా యూదా భోధకుల జ్ఞానపలుకులుగా భావించుదురు. రెండు వేర్వేరు 'తాల్మూదు' ప్రతులు కలవు. ఒకటి బబులోనుకు సంబంధించినది. రెండవది చిన్నది, సంపూర్తికానిది, పాలస్తీనాకు చెందినది.

**'టెక్ష్చువల్ క్రిటిసిజమ్':** ఇది బైబిలు సంబంధమైన వ్రాత ప్రతులను గురించిన అధ్యాయనము. 'టెక్ష్టువల్ క్రిటిసిజమ్'

అవసరము, ఎందుకనగా అసలు రచనలు ఉనికిలో లేవు, వ్రాత ప్రతుల నుండి వ్రాయబడిన ప్రతులు ఒకదానికొకటి వ్యత్యాసమైనవిగా వున్నవి. ఇది ప్రతుల మధ్యలో ఉన్న వ్యత్యాసాలను వివరించుటతో ఆరంభించి పాత, క్రొత్త నిబంధనల అసలు రచయితలు ఉపయోగించిన మాటల వరకు వెళుతుంది. ఇది సాధారణంగా 'లోయర్ క్రిటిసిజమ్' (క్రింది స్థాయి క్రిటిసిజమ్) అని పిలువబడుతుంది.

**టెక్టస్ రిసెప్టస్:** ఇది క్రీ.శ. 1633లోని "ఎల్జీవీర్ ప్రతి"గా వృద్ధి చెందింది. ప్రాధమికంగా ఇది తరువాతి కాలములోని గ్రీకు ప్రతులలో నుండి, 'ఎరాస్మసు' (1570-1535), 'స్టెఫీనాస్' (1546-1559) మరియు 'ఎల్జీవీర్' (1624-1678)ల లాటీను ప్రతుల నుండి ఉత్పత్తి చేయబడిన గ్రీకు ప్రతి యొక్క రూపము. An introduction to the textual criticism of the New Testment, పే.27లో A.T. రాబర్ట్సన్, బైజంటైన్ లేఖనము టెక్టస్ రిసెప్టస్ అని చెప్పాడు. బైజెంటైన్ లేఖనము మూడు గ్రీకు వ్రాతప్రతి కుటుంబాలలో తక్కువ ప్రాధాన్యత కలది. (పశ్చిమ ప్రాంతపు, అలెగ్జాండ్రియ, బైజంటైన్). ఇది అనేక శతాబ్దాలుగా చేతితో వ్రాయబడిన వ్రాతల వలన వచ్చిన పొరపాటులు కలిగి ఉన్నది. ఏది ఏమైనప్పటికినీ 'టెక్టస్ రిసెప్టస్' మన కొరకు బదులుగా భద్రపర్చబడిన ప్రత్యామ్నాయ ప్రతి అని A.T. రాబర్ట్సన్ చెప్పెను. ఈ గ్రీకు వ్రాత ప్రతి సాంప్రదాయము (ప్రత్యేకంగా 1522లోని ఎరాస్మస్ మూడవ ప్రచురణ) 1611లోని 'కింగ్ జేమ్స్ వర్షన్'కు ఆధారమును రూపించుచున్నది.

**తోరా:** ఇది "ఉపన్యాసము" అను మాటకు హెబ్రీ పదము. ఇది మోషే రచనలకు అధికారిక పేరుగా మారింది. (ఆదికాండము నుండి ద్వితియోప దేశకాండము వరకు). ఇది, యూదులకు, హెబ్రీ బైబిలులో అత్యదిక ప్రాముఖ్యము గల విభాగము.

**టైపోలజీ:** ఒక ప్రత్యేక విధానములో వ్యాఖ్యానించుట. ఇది క్రొత్త నిబంధన సత్యము. పాత నిబంధన వాక్యాభాగాలలో ఆయా గుర్తులలో రూపములలో కనుగొనబడుట. అలెగ్జాండ్రియా పాఠశాలలో వ్యాఖ్యానాల నిమిత్తం ఉపయోగించు ఒక ముఖ్య మూల సూత్రము. ఈ విధమైన వ్యాఖ్యానములో పొరపాట్లు దొర్లుతున్నందు వలన క్రొత్త నిబంధన గ్రంధములలో వ్రాయబడిన ఉదాహరణలు మాత్రమే ఉపయోగించుట మంచిది.

**వాటికానస్:** ఇది క్రీ.శ. 4వ శతాబ్దానికి సంబంధించిన గ్రీకు వ్రాత ప్రతి, వాటికన్ లైబ్రరీలో కనుగొనబడినది. ప్రారంభంలో ఇది, పాత నిబంధన, అపోక్రిఫా మరియు క్రొత్త నిబంధనను కలిగి యున్నది. తరువాత కాలములో కొన్ని భాగములు కోల్పోయింది (ఆదికాండము, కీర్తనలు, హెబ్రీ పత్రిక, కాపరి పత్రికలు, ఫిలోమోనుకు వ్రాసిన పత్రిక మరియు ప్రకటన గ్రంధము). అసలు రచయితల మాటలను నిర్దేశించుటకు ఇది సహాయ పడుతుంది. దీనిని మొదటి అచ్చులోని అక్షరము "బి" గుర్తు దీనికి పెట్టిరి.

**వల్గేట్:** జెరోమ్ యొక్క లాటీను తర్జుమాను వల్గేట్ అని పిలుతురు. రోమన్ కతోలిక సంఘము యొక్క తర్జుమాకు ఆధారము అయ్యింది. ఇది క్రీ.శ 380లో జరిగింది.

**జ్ఞాన సాహిత్యము:** ఇది చిన్న ఆసియా ప్రాంతానికి (మరియు ఆధునిక ప్రపంచానికి) అతి సాధారణమైన సాహిత్య రకము. ప్రాధమికంగా ఇది పద్యభాగము, సామెతలు, వ్యాసముల ద్వారా, ఫలభరితమైన జీవనానికి అవసరమైన నియమ నిబంధనలను భోధించుటకు చేయు ఒక ప్రయత్నము. వీటిలో ఎక్కువ భాగము, సముదాయానికి గాక, వ్యక్తిగతంగా ఆచరించుటకు భోధించినవి అధికము. ఇది చరిత్రకు ఉదాహరణలు ఉపయోగించ లేదు గానీ, జీవితానుభవము మరియు పరిశీలనపై ఆధారపడియున్నది. బైబిలులో, యోబు, పరమగీతములు ద్వారా దేవుని ప్రసన్నతను అనుభవించి, దేవుని ఆరాధించాడు, అయితే మతపరమైన ప్రపంచ దృక్పధము ప్రతీ వ్యక్తినీ, ప్రతీ కాలంలోను ఒకే విధంగా ఉండదు.

ఒక సాహిత్య రకముగా ఇది సాధారణ సత్యాలను తెలియ పర్చును. ఏది ఏమైనప్పటికినీ ఈ రకపు సాహిత్యము అన్ని సంధర్భములలో ఉపయోగపడదు. ఇవి ప్రతీ వ్యక్తిగత సంధర్భాలకు సరిపడని సాధారణ వార్ఘ్యూలాలు.

ఈ పండితులు జీవితానికి సంబంధించిన అతి కష్టమైన ప్రశ్న అడుగుటకు పూనుకొనిరి. తరచుగా సాంప్రదాయ, మతపరమైన సిద్ధాంతాలను (యోబు, ప్రసంగి) ప్రశ్నించేవారు. జీవితంలో సంభవించు శోక భరితమైన పరిస్థితులకు సంబంధించి తేలికపాటి జవాబులకు సమతుల్యమైన, ఉద్రేకమైన, స్థితిని కల్పించారు.

**ప్రపంచ చిత్రము మరియు ప్రపంచ ఉద్దేశ్యము:** ఇవి రెండూ ఒక దానితో ఒక కలిసియుండు పదాలు. ఇవి రెండునూ సృష్టికి సంబంధించిన తాత్విక తలంపులు. "ప్రపంచ చిత్రము" అనునది "ఇది ఎలా" అనియు, "ప్రపంచ ఉద్దేశ్యము" అనునది "ఎవరు" అనియు భావము. ఈ రెండు పదములను ఎవరు సృష్టించారు అను ప్రశ్నను వేయు (ఎలా అని కాదు) ఆదికాండము 1-2 అధ్యాయాల వ్యాఖ్యానానికి సంబంధించినవి.

**యెహోవా:** ఇది పాత నిబంధనలోని నిబంధనకు సంబంధించిన పేరు. ఇది నిర్గ 3:14లో వివరించబడింది. దీని భావము "ఉన్నది; ఉన్న వాడు". యూదులు ఈ మాటను ఉచ్చరించుటకు భయపడేవారు, వ్యర్ధముగా పలుక కూడదు,

గనుక దీనికి బదులుగా హెబ్రీ పదమైన "అదోనాయ్" భావము, "ప్రభువు" అని పిలిచేవారు. ఈ విధంగా, ఈ నిబంధన నామము ఆంగ్లములో తర్జుమా చేయబడింది.

## అనుబంధము నాలుగు

## సిద్ధాంతమును గురించిన వాఙ్మూలము

విశ్వాసమును గురించిన, లేక మతమును గురించిన వాఙ్మూలము విషయంలో నేను ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకొనను. అయినప్పటికినీ, నన్నెరుగని వారు, మత పరమైన నా ఉద్దేశ్యాన్ని అంచనా వేయుటకు నా వాఙ్మూలము సహాయపడుతుందని తలంచుచున్నాను. వేదాంత పరమైన అనేక రకములైన పొరపాట్లు, మోసము చోటు చేసుకొనుచున్న మన దినాలలో, నా వేదాంతాన్ని గురించిన ఈ క్రింది సారాంశము ఇవ్వబడింది.

1. బైబిలు, పాత నిబంధన, మరియు క్రొత్త నిబంధన గ్రంథములు, ప్రేరేపింపబడినది, పొరపాటు లేనిది, అధికారముగలది, నిత్యత్వము గల దేవుని మాట. ఇది దేవుని వలన ప్రేరేపింపబడి, అసాధారణమైన నాయకత్వములో మానవుల చేత వ్రాయబడినది. దేవునిని గూర్చియు, ఆయన సంకల్పమును గురించిన స్పష్టమైన సత్యమునకు ఆధారము. తన సంఘము యొక్క విశ్వాసమునకును, ఆచరణకు కూడా ఆధారమై యున్నది.

2. దేవుడు ఒక్కడే, ఆయన నిత్యుడు, సృష్టికర్త, విమోచకుడు. దృశ్యమైన వాటికినీ, దృశ్యము కాని వాటికినీ, సమస్తమునకును సృష్టికర్త ఆయనే. ఆయన న్యాయాధిపతి, నీతిమంతుడైన, ప్రేమించువాడు మరియు కాయు దేవుడు. ఆయన తనను తాను మూడు వ్యక్తిత్వములలో బయల్పర్చుకొన్నాడు; తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు; వేర్వేరుగా ఉన్నారు, అయినప్పటికినీ ఒక్కడై యున్నారు.

3. దేవుడు తాను సృష్టించిన ప్రపంచాన్ని తన స్వాధీనములో ఉంచుకొని యున్నాడు. తన సృష్టిని గురించిన మార్పులేని ప్రణాళిక తనకున్నది మరియు వ్యక్తిగతంగా ప్రతీ మానవుని స్వచిత్తముపైననూ తన దృష్టి యున్నది. దేవునికి తెలియకుండా, దేవుని అనుమతి లేకుండా ఏదియు జరుగదు, అయినప్పటికినీ మానవుల విషయంలోను దేవదూతల విషయంలోను స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకొను అవకాశము ఇవ్వబడింది. యేసు దేవుని ఎన్నికయైన మానవుడు, ఆయనలో మానవులందరూ ఎన్నుకొనబడుదురు. ఆయా సంఘటనలను గురించిన దేవుని భవిష్యత్ జ్ఞానము మానవులను నిర్దేశించబడిన, ముందుగా వ్రాయబడిన లేఖనముల ప్రకారము నడుచుకొనునట్లు బలవంతము చేయదు. మనలో ప్రతీ ఒక్కరం మన ఆలోచనలకును, మన క్రియలకును మనమే భాద్యులము.

4. మానవాళి, దేవుని స్వరూప మందు, పాపము లేనిదిగా సృజింపబడినప్పటికినీ దేవుని మీద తిరుగుబాటు చేసిరి. ఒక అసాధారణమైన ప్రతినిధి వలన శోధింపబడినప్పటికినీ, ఆదాము, హవ్వలు ఇష్టపూర్వకముగా పాపము చేసినందుకు వారే భాధ్యులు. వారి యొక్క తిరుగుబాటు, మానవాళిపైనను, సృష్టిపైనను ప్రభావము చూపింది. ఆదాము ద్వారా అందరికి సంక్రమించిన పాప స్థితినుండి విడిపింపబడుటకును, స్వసంకల్పము వలన వ్యక్తిగతంగా చేసిన పాపము నుండి విడుదల కొఱకు మనకు దేవుని కృప, మరియు దయ అవసరమై యున్నవి.

5. దేవుడు, పతనమైన మానవాళికి, పాపక్షమాపణయు, మరియు దేవునితో తిరిగి ఐక్య పర్చబడుటకును అవకాశము ఇచ్చియున్నాడు. యేసుక్రీస్తు, దేవుని ఒకే ఒక్క కుమారుడు, మానవావతారానికి వచ్చి, పాపము లేని జీవితము జీవించి, తన ప్రాయశ్చిత్తార్ధ మరణము ద్వారా, మానవాళి పాపము నిమిత్తమైన పరిహారము చెల్లించెను. దేవునితో ఐక్యపర్చబడుటకును, ఆయనతో సహవాసము కలిగి యుండుటకునూ యేసే మార్గము. ఆయన చేసి, ముగించిన కార్యము నందు విశ్వాసముంచుట ద్వారానే తప్ప రక్షణకు మరొక మార్గము లేదు.

6. యేసుక్రీస్తు నందు మనకు అనుగ్రహించబడిన పాప క్షమాపణ మరియు విమోచన మనలో ప్రతి ఒక్కరు వ్యక్తిగతంగా పొందుకొనవలెను. యేసుక్రీస్తులో దేవుడు మనకనుగ్రహింపబడిన దేవుని వాగ్దానాల యందు స్వచిత్తంగా నమ్మిక యుంచుట ద్వారాను, పాపము నుండి మరలుట ద్వారాను ఈ కార్యము సంపూర్తి చేయబడుతుంది.

7. పాపము నుండి మారు మనస్సు పొందుట వలనను, క్రీస్తు నందు విశ్వాసముంచుట వలనను మనలో ప్రతి ఒక్కరు క్షమింపబడితిమి, మరియు విమోచింపబడితిమి. ఈ నూతన సహవాసమునకు ఆధారము, మన మారిన, మారుచుండిన జీవితము. మానవులను గురించిన దేవుని గురి ఏదో ఒక దినాన పరలోకము వెళ్ళుట కాదు గానీ, ఇప్పుడు క్రీస్తును పోలిన జీవితము జీవించుట.

8. పరిశుద్ధాత్ముడు "మరియొక యేసు", ఆయన తప్పిపోయిన వారిని క్రీస్తు యొద్దకు నడిపించుటకును, వారు

క్రీస్తును పోలిన జీవితములో ఎదుగుటకును సహాయము చేయుటకు ప్రస్తుతము లోకములో ఉన్నాడు. రక్షణ పొందిన సమయంలో ఆత్మ ఫలాలు ఇవ్వబడినవి. అవి మనము జీవించుచున్న జీవితము మరియు ఆయన శరీరమైన సంఘములో సభ్యులకు అప్పగింప బడిన పరిచర్య ప్రాధమికంగా యేసుక్రీస్తు క్రియలు, ఉద్దేశ్యములు అనబడు వరములు ఆత్మ ఫలములు ఫలించునట్లు నడిపించాలి. బైబిలు కాలములో కార్యములను కొనసాగించినట్లు మన దినములలో కూడా ఆ ఆత్మ పనిచేయుచున్నది.

9. తండ్రి పునరుద్ధానుడైన యేసుని సమస్తము మీదను న్యాయాధిపతిగా చేసాడు. సమస్త మానవాళికి న్యాయతీర్పు చేయుటకై తిరిగి భూలోకానికి రానైయున్నాడు. ఎవరు యేసుక్రీస్తు నందు విశ్వాసముంచిరో, ఎవరి పేరు గొఱ్ఱెపిల్ల జీవ గ్రంధమందు వ్రాయబడియున్నదో వారు, ఆయన తిరిగి వచ్చినప్పుడు మహిమ శరీరాలను ధరించుకొందురు. నిత్య నిత్యము వారాయనతో ఉందురు. అయితే, ఆయన సత్యమునకు ఎవరు స్పందించరో వారు త్రియేక దేవుని సహవాసమందలి ఆనందమునకు దూరము చేయబడుదురు. వారు సాతానుతోను, వాని దూతలతో కూడా శిక్షింపబడుదురు.